AOUA105B155

శ్రీరస్తు



బమ్మెర పోతరాజ

ప్రణీతంబైన

శ్రీమదాంధ్ర భాగవతము.



NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.
10103

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స

వారిచే ప్రకటితము.

All Rights Reserved

Vavilla Press, Madras.

T
894.8271
POT



I—Title.



శ్రీ సరస్వతీ ప్రార్థన

ఉ. శ్రోణితలంబునన్ నుదురు సోకఁగ మ్రొక్కి నుతింతు నైకత
శ్రోణికిఁ జంచరీకచయసుందరవేణికి రక్తతామర
శ్రోణికిఁ దోయజాతభవచిత్తవశీకరణైకవాణికిన్
వాణికి నక్షదామశుకవారిజపుస్తకరమ్యపాణికిన్.

శా. తల్లీ నిన్నుఁ దలంచి పుస్తకము చేతం బూనితిన్ నీవు నా
యుల్లంబందున నిల్చి జృంభణముగా నుక్తుల్ సుశబ్దంబు శో
భిల్లం బల్కుము నాదువాక్కునను సంప్రీతిన్ జగన్మోహినీ
ఫుల్లాబ్జాక్షిసరస్వతీ భగవతీ పూర్ణేందుబింబాననా.

శ్రీమద్భాగవతగ్రంథప్రణేత యగువ్యాసమహర్షి ప్రార్థన

ఉ. ప్రాంశుపయోదనీలతనుభాసితు నుజ్జ్వలదండధారుఁ బిం
గాంశుసటాచ్ఛటాభరణు నాగమపుంజపదార్థతత్త్వని
స్సంశయకారుఁ గృష్ణమృగచర్మకృతాంబరకృత్యు భారతీ
వంశవివర్ధనుం ద్రిదశవందితు సాత్యవతేయుఁ గొల్చెదన్.

శ్రీమద్భాగవతార్థోపదేష్ట యగుశుకమహర్షి ప్రార్థన

మ. సముఁ డై యెవ్వఁడు ముక్తకర్తచయుఁ డై సన్న్యాసి యై యొంటి వో
వ మహాభీతి నొహోకుమార యనుచున్ వ్యాసుండు సీరంగ వృ
క్షములుం దన్మయతం బ్రతిధ్వనులు సక్కం జేసె మున్నట్టిభూ
తమయున్ మ్రొక్కెద బాదరాయణిఁ దపోధన్యాగ్రణిన్ ధీమణిన్.

శ్రీమద్భాగవత ప్రార్థన

ఆ. వేదకల్పవృక్షవిగళిత మై శుక, ముఖసుధాద్రవమున మొనసి యున్న
భాగవతపురాణఫలరసాస్వాదన, పదవిఁ గనుఁడు రసికభావవిదులు.

మ. లలితస్కంధముఁ గృష్ణమూలము శుకాలాపాభిరామంబు మం
జులతాశోభితమున్ సువర్ణసుమనస్సుజ్ఞేయమున్ సుందరో
జ్జ్వలవృత్తంబు మహాఫలంబు విమలవ్యాసాలవాలంబు నై
వెలయున్ భాగవతాఖ్యకల్పతరు పూర్వి సద్ద్విజశ్రేయ మై.

క. నిగమములు వేయి చదివిన, సుగమంబులు గావు ముక్తిసుభగత్వంబుల్
సుగమంబు భాగవత మను, నిగమంబుఁ బఠింప ముక్తినివసనము బుధా.

ఆ. అతిరహస్య మైనహరిజన్మకథనంబు, మనుజుఁ డెవ్వఁడేని మాపు రేపుఁ
జాల భక్తితోడఁ జదువుఁ దా సంసార, దుఃఖరాశి బాసి తొలఁగి పోవు.

శ్రీభాగవతగ్రంథప్రతిపాద్యశ్రీకృష్ణమూర్తి ప్రార్థన

మ. తరుణాబ్జారుణలోచనద్వయి కృపాధారేయ మై యొప్పసా
గరకన్యాకుచకుంభపాళిఁ బులకల్ గన్పట్టి మౌనీంద్రహృ
త్సరసీజంబులు సంచలింప మురళీసంజాతగీతామృత
స్ఫురణ న్రాల్ గరఁగం జరించుహరికైశోరంబు భావించెదన్.

చ. జలనిధికన్యకాఘనకుచస్థలిపచ్చలతాళి గోపికా
విలసితహారమధ్యమణి విశ్వజగద్వలయప్రకాశకో
జ్జ్వలమహనీయరత్న మనివారితకాళియభోగిభోగమం
డలగిరివజ్ర మై వెలయునందతనూజు భజింతు నామదిన్.

గ్రంథనాయకుం డగుశ్రీరామమూర్తిప్రార్థన

క. శ్రీకంఠచాపఖండన, పాకారిప్రముఖవినుతభండన విలస
ద్రాకుత్స్థవంశమండన, రాకేందుయశోవిశాల రామనృపాలా.

ఆంధ్రభాగవతరచనానుక్రమము

పైఁ దెలిపినపోతనామాత్యవిరచితం బగు నీయాంధ్రభాగవతంబునం గల గ్రంథసంఖ్య ససాకల్యంబుగా గణింప సరాసరి ముప్పదివే లగుచున్నది. ఈగ్రంథంబునకు మూలభూతం బగుసంస్కృతభాగవతంబునం గలగ్రంథసంఖ్య రమారమి యిరువదిరెండువేలు. ఈమీఁదఁజెప్పినక్రమమున మూలగ్రంథము నతిక్రమించెడి గ్రంథసంఖ్య గలదిగా నీగ్రంథము రచియింపఁబడుటకుఁ గారణం బెయ్యది యనిన, బ్రాహ్మాదష్టాదశపురాణంబులలో నుత్తమం బగునీపురాణం బత్యంతరహస్యార్థ ప్రతిపాదకంబును బరమవేదాంతప్రతిపాద్యభగవద్గుణగణాపాదకంబును నైనయు త్తమగ్రంథం బగుటఁబట్టి యిట్టిగూఢం బైనగ్రంథార్థంబు దేటపఱుప వ్యాఖ్యాన రూపముగా నభివర్ణించుట, భగవద్గుణవర్ణనాదిఘట్టంబులందు సంస్కృతభాగవత ప్రతిపాదితక్రమమున నభివర్ణించి స్వకీయభగవద్భక్త్యతిశయమున స్వానవద్యకవి త్వవిద్యాచాతురీసంప్రాప్తనిరంకుశస్వాతంత్ర్యము సకలవిద్వజ్జనంబులకుం దెలుప భగవద్గుణాదులను విశేషముగా వర్ణించుట, *భాగవతగ్రంథప్రతిపాదితం బై కాక విశిష్టశిష్టజనాంగీకార్యంబు లగువిష్ణుపురాణహరివంశాదిగ్రంథప్రతిపాదితంబు లగు కథావిశేషంబులం గొన్నిటిం దెలుపుట, యనునీహేతుత్రయంబువలనను నాంధ్ర భాగవతంబునందు సరాసరి యష్టసహస్రగ్రంథసంఖ్య యధికం బై యున్నది. కాన సంరక్షితసకలార్థంబులు గలథనికునకు నధికార్థంబు చేకూడుటచే నతనిసంపద యతిశ్లాఘ్యంబుగా నుండురీతి సంస్కృతభాగవతగ్రంథప్రతిపాదితార్థావిరుద్ధభగవ ద్గుణ వర్ణనాదులు గలయీగ్రంథం బతిపూజ్యంబుగా సకలవిద్వజ్జనంబులచే నంగీక రింపంబడఁదగినది గా నున్నయది.

ఇవియునుం గాక భారతరామాయణవిష్ణుపురాణస్కాందాద్యుత్తమ గ్రంథంబులఁ దెనుంగున గద్యపద్యాత్మకంబులుగాఁ జేసిననన్నయభట్టారకాదు

*ఇందలి సత్యభామయుద్ధము మున్నగునవి కొన్ని సంస్కృతమునఁ గానరావు.

లయినమహాకవు లాయాగ్రంథస్థితకథాంశానుక్రమణికామాత్రము వదలక తమకు
దోఁచినట్లు గ్రంథరచన గావించినందున సపాదలక్షగ్రంథపరిమితం బగు మహాభార
తం బొండ్రంబున సరాసరి పంచాశత్సహస్రసంఖ్యాకగ్రంథవిస్తృతంబైయున్నది. ఈ
తీరుననే చతుర్వింశత్సహస్రగ్రంథపరిమితం బై పటాఁకండములు గలశ్రీమద్రామా
యణాము తెలుంగునందు మొదట చెప్పినచొప్పున భాస్కరకవి పంచదశ సహస్రగ్రం
థవిస్తృతంబుగా నొనర్చె. ఇట్లు మూలగ్రథార్థం బతిసంగ్రహంబుచేసి స్వేచ్ఛ
ననుసరించి గ్రంథంబుల రచియించుటవలన వ్యాసవాల్మీక్యాదిమహర్షులయథోక్తా
ర్థంబు సమగ్రంబుగాఁ దెలుపఁబడక కేవలకథాంశానుక్రమవర్ణనపరంబులుగా నుం
డుటవలన ఋషిప్రోక్తసంస్కృతగ్రంథంబులవలె నత్యాదరణీయములు గానేరవు.
కావున బూర్వోక్తక్రమంబున నీభాగవతము వ్యాసప్రోక్తభాగవత గ్రంథార్థమున
నీషన్మాత్రం బయినం బొరపాటులేకయుండుటయకాక యాయాసందర్భములకుఁదగి
నట్లు హరిగుణవర్ణనాధిక్యాదులుం గలిగియుండుటవలన సమగ్రభగవద్గుణప్రతిపాదక
గ్రంథమగుచున్నది. కాబట్టి భగవద్వ్యాసప్రణీతభాగవతమువలెఁ బోతనామాత్యఁ
డరచితం బగుసీయాంధ్రభాగవతమును బఠియించునట్టినిఖిలజనులకు నైహికా
ముష్మికఫలప్రదం బగు నని నిశ్చయింప నించుకయు సందియంబు పనిలేదు.

శ్రీకృష్ణావతారకాలనిర్ణయవిచారఘట్టము

శ్రీమదాశ్రితజనాపన్నివారణైకపరాయణుం డగునాదినారాయణుండు భూ
భారావతరణార్థంబు బ్రహ్మరుద్రేంద్రాదినిఖలదేవగణంబులచే సంప్రార్థితుం డై శ్రీ
కృష్ణావతారంబు నొంది యఖిలదుష్టజననిబర్హణశిష్టజనపరిరక్షణాదికృత్యంబులుసలిపి
యమానుషంబు లగువిచిత్రచరిత్రంబులచే నపరిమేయమహిమ నశేషభక్తజనాళి
కిం దెలిపి మరలబ్రహ్మాది దేవగణప్రార్థితుండై స్వధామం బగువైకుంఠధామంబునకరి
గె. అట్టి యపరిమేయానన్యాద్భుతానవద్యగుణగణప్రభావవినుతుం డగుభగవంతుని
యవతారకాలనిర్ణయంబు ననూనాతిరిక్తం బగునట్లు సాకల్యంబుగాఁ దెలిపెడు
భాగవతవిష్ణుపురాణహరివంశాదిగ్రంథంబులలోఁ గొన్నిటియందు శ్రీకృష్ణావతార
ఘట్టంబునఁ దజ్జననసూత్రమును దదావిర్భావప్రతిపాదకనిశీథకాలవిశేషమునుమా
త్రము దెలియుంచున్నవి. ఋతీకొన్నిగ్రంథంబులయందు మాస-ఋతు-పక్ష-నక్షత్ర-
ముహూర్తమాత్రము దెలుపఁబడి యున్నవిగాని యట్టియభ్యుదయకాలంబు
నిఖిలభక్తజను లత్యంతానందంబున నిదానించి తెలిసికొనుటకు నుపయుక్తం బగు
నట్లు యుగవర్షాదినిర్ణయం బాయవతారఘట్టంబునఁ గంఠోక్తిగా నెందుం దెలుపఁ
బడలేదు. అయినను దదితరఘట్టంబులయందు నాయుగవర్షాదినిర్ణయంబు విద్వజ్జ
నైకవేద్యం బగునట్లు వివిధవచనంబులచే సూచితం బైయున్నది. అట్టిసూచితార్థం
బఖిలభక్తజనగ్రాహ్యంబు గానియెడల నాకృష్ణపరబ్రహ్మమూర్తి యేయుగంబున
నేవర్షంబున నవతరించె ననియు, అట్టికాలంబు గణింప నిప్పటికి గతసంవత్సరములిన్ని
యయ్యె ననియు, నమ్మహాత్ముండు భూలోకంబున లీలామానుషవిగ్రహంబు దాల్చి
యుండినవర్షంబు లిన్ని యనియుఁ, దెలియక భగవద్భక్తు లెల్లవారును సందిగ్ధమా

నసు లగుచున్నారు. కాఁబట్టి యట్టిసందేహనివృత్తి చేయుటచే నఖలాస్తదీయజనుల నుల్లసింపఁ జేయం దలంచి శ్రీకృష్ణావతారకాలనిర్ణయప్రతిపాదకగ్రంథంబులఁ దెలుపఁ బడి యుండెడు ప్రమాణవచనాభిప్రాయములఁబట్టి సర్వగ్రంథసామరస్యంబు గలుగునట్లు విశదముగా నీదిగువఁ దెలుపుచున్నాము.

శ్రీకృష్ణావతారకాలనిర్ణాయకప్రమాణవచనార్థవిచారము

శ్రీమద్భాగవతమునందు దశమంబునం గలతృతీయాధ్యాయమునందుఁ దెలుపఁబడి యుండెడు శ్రీకృష్ణమూర్త్యవిర్భావకాలప్రతిపాదకప్రమాణవచనములు.

శ్లో. అథ సర్వగుణోపేతః కాలఃపరమశోభనః, యర్క్షే హాజనజన్మర్క్షం శాంతర్గ్రహతారకమ్.
మందం మందం జలధరా జగర్జు రనుసాగరమ్, నిశీథే తమ ఉద్భూతే జాయమానే జనార్దనే.

ఈశ్లోకద్వయమునందు ప్రథమశ్లోకంబున "అజనజన్మర్క్షమ్" అనుటచేత రోహిణీనక్షత్రమనియు, రెండవశ్లోకమున "నిశీథేతమ ఉద్భూతే" అనుటచేతఁజీకటితోఁ జేరియుండెడు నిశీథకాలమనియుఁ దెలియబడుచున్నది. ఈమీఁదఁ జెప్పిన రోహిణీనక్షత్రనిశీథకాలములు గాక తక్కినయుగ వర్షఋతు మాస పక్ష తిథులు మొదలయినవి యేమియు నీభాగవతమున నుండునారాయణావతారఘట్టంబునఁ దెలుపఁబడియుండ లేదు.

హరివంశమునందుఁ బూర్వభాగములోగలఁ శివ యథ్యాయమునందలి

ప్రమాణవచనములు

యోగమాయాంప్రతి విష్ణూక్తిః.

శ్లో. తతోఽహం సంభవిష్యామి దేవకీజఠరే శుభే, గర్భే త్వయా యశోదాయా గంతవ్య మవలంబి తమ్. ప్రావృట్కాలే చ నభసి కృష్ణాష్టమ్యా మహం నిశి, ఉత్పత్స్యామి వచమ్యాంచ ప్రసూతిం త్వ మవాప్స్యసి.

ఈశ్లోకద్వయంబునందు "ప్రావృట్కాలే"అనుదానివలన వర్షర్తువనియు "నభసి" అనుదానివలన శ్రావణమాస మనియు "గృష్ణాష్టమ్యాం నిశి" అనుటవలనఁ గృష్ణపక్షాష్టమినాఁటిరాత్రివూఁట యనియు దెలియబడుచున్నది. మఱియు "నవమ్యాంచ ప్రసూతిం త్వ మవాప్స్యసి" అనువాక్యార్థమును వక్ష్యమాణహరివంశ గ్రంథోదాహృతప్రమాణవచనస్థ మగు "యా మేవ రజనీ కృష్ణా జజ్ఞే వృష్ణికులే ప్రభుఃా, తా మేవరజనీంకన్యాం యశోదాదేవ్యజాయత" అనువచనార్థంబును సమరసపెట్టి యాలోచింపఁగా నవమీవిద్ధ గల యష్టమి శ్రీకృష్ణజననతిథి యనితెలియఁబడుచున్నది.

తస్మి న్నే వాధ్యాయే—యోగనిద్రాంప్రతి శ్రీమన్నారాయణోక్తిః.

శ్లో. ఆర్ధరాత్రేకరిష్యామిగర్భ మోక్షంయథాసుఖమ్, అష్టమస్యతుమాసస్య బాలా వావాంతత స్సమమ్.
అహంయశోదాంయాస్యామిత్వందేవీంయాహిదేవకీమ్, ఆపన్నోర్భవ్యాత్యాసేకంసోగర్భమితిమూఢ
[తాక్ష్మ.

శివ-అధ్యాయే.—

శ్లో. యస్మి న్నహని దేవేశం గర్భే చాధత్త దేవకీ, యశోదాసి సమాదత్తగర్భం తదహ రేవ హి.
విష్ణోశ్శరీరతాంనిద్రాం విష్ణోర్నిద్రేశకారిణీమ్, గర్భకాలేత్వసంపూర్ణే వ్యక్తమే మాసి లేస్త్రియా.

శ్లో. దేవకీ చ యశోదాచ సుషువాతే సమం తదా, యా మేవ రజనీం కృష్ణో జజ్ఞే వృష్ణికులేప్రభుః
తామేవ రజనీం కన్యాం యశోదాదే వ్యజాయత,అష్టమ్యాం శ్రావణే మాసికృష్ణపక్షేమహాతిథౌ.
రోహిణ్యామర్ధరాత్రే చసుధాంశావుదయోన్ముఖే, దేవక్యజనయద్విష్ణుం యశోదాతాన్తుకన్యకామ్.
ముహూర్తేఽభిజితి ప్రాప్తే హ్యర్ధరాత్రే సుఖావహే.

తస్మిన్నే వాధ్యాయే.—

శ్లో. వసుదేవ స్తతో గత్వా దేవకీగర్భవేశ్మతత్, దదర్శ దేవదేవేశం రాత్రౌ జాత మధోక్షజమ్.
శయాన మంబుజే పత్రే వటపత్రే యథా పురా, ప్రాచీనశిరసం దేవం పశ్చిమన్యస్తపాదకమ్.

ఈవచనార్థపర్యాలోచన సమగ్రముగా జేయుటవలన భాగవత విష్ణుపురాణ ప్రతిపాదిత మాస ఋతు పక్ష నక్షత్ర తిథి రాత్ర్యాదులు మాత్రమే కాక జననము హూర్తము అభిజిత్తనియు, దేవకీయశోదలగర్భంబులం దేకరాత్రియందే శ్రీకృష్ణ యోగమాయ లుద్భవించిరనియు, అట్టియుద్భవకాల మసంపూర్ణముగు నష్టమ మాసముగా నుండె ననియు, అ ట్లసంపూర్ణకాలంబున జనియించినందుననే శ్రీకృ ష్ణమూ ర్తి యతని జననో త్తరకాలంబున లోకుల వాడుకప్రకారము పద్మపత్రముల నుంపఁబడియుండెననియు, అత్తటి సూతికాగృహంబునఁ దేజరిల్లెడు నాశ్రీకృ ష్ణుండు ప్రాగ్దిఙ్ముఖమితశిరస్కుండును, పశ్చిమదిగ్వ్యస్తపాదయుగళుండు నై యుండె ననియు నిట్టివిశేషార్థంబులు దెలియఁబడుచున్నవి.

శ్రీమద్భాగవతైకాదశస్కంధంబునం గలషష్ఠాధ్యాయమున నుండు శ్రీకృష్ణమూర్తి జీవిత కాలనిర్ణాయకప్రమాణవచనము శ్రీకృష్ణంప్రతి బ్రహ్మాదిదేవోక్తిః.

శ్లో. యదునంశేఽవతీర్ణస్య భవతః పురుషోత్తమ, శరచ్ఛతం వ్యతీయాయ పంచవింశాధికం విభో.

ఈవచనమునందుండు "భవతః పంచవింశాధికం, శరచ్ఛతం, వ్యతీయాయ" అనుపదములచేత బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణుని వైకుంఠమునకు రమ్మని పిలువవచ్చిన కాలమునందు నమ్మహాపురుషునికి జనన ప్రభృతిగతసంవత్సరములు ౧౨౫ అని తెలియఁ బడుచున్నది. విష్ణుపురాణమునందు నీక్రమంబుననే చెప్పఁబడియున్నది. అదెట్లనిన-

విష్ణుపురాణము, అంశము-౫-అధ్యాయము-౩౭-శ్రీకృష్ణంప్రతిఇంద్రప్రేషితదేవదూతోక్తిః.

శ్లో. వస్వశ్విమరుదాదిత్యరుద్ర సాధ్యాదిభిస్సహ, విజ్ఞాపయతి శక్రస్త్వాం తదిదం శ్రూయతే ప్రభో.
దుర్వృత్తానిహతాదైత్యా భువో భారోఽవతారితః, త్వయా సనాథా స్త్రిదశాభవన్తుత్రిదివే పునః. పంచవింశత్యుత్తరకం శతంతు శరదాం గతమ్, ఇదానీం గమ్యతాం స్వర్గో భవతే యది రోచతే.

ఈవచనములయందుఁ దెలుపఁబడిన "పంచవింశత్యుత్తరకం శతంతు శర దాంగతమ్" అనువాక్యముచేత ౧౨౫ సంవత్సరములు జరిగినవి యని తెలియఁబడు చున్నది. హరివంశాదిగ్రంథములయం దీక్రమంబుననే తెలుపఁబడియున్నది. గ్రంథ విస్తరభీతిచేత నాగ్రంథస్థప్రమాణవచనంబుల నిచ్చటఁ బ్రకాశపఱుపలేదు.

శ్రీమద్భాగవతైకాదశస్కంధమునం గలసప్తమాధ్యాయములో నుండు

శ్రీకృష్ణమూర్తినిర్యాణకాలప్రతిపాదక ప్రమాణవచనములు.

శ్లో. ఉత్తరార్ధమారభ్య.—సముద్ర స్సప్తమేఽహ్న్యాతాం పురీ మాప్లావయిష్యతి. యస్మిన్ వాయంమయాత్యక్తో లోకోఽయంనష్టమంగళః, భవిష్యత్యచిరాత్సాధో కలినాఽపినిరాకృతః,

ఈ ప్రమాణవచనార్థపర్యాలోచనవలనం దెలియఁబడిన దేమనిన, బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణమూర్తిని వైకుంఠమునకు రమ్మని విన్నవించి వారివారిలోకములకుఁ బోయినతోడనే శ్రీకృష్ణుం డుద్ధవునితో నీద్వారకాపట్టణము నేటి కేడవదినమునందు సముద్రునిచే నావరింపఁబడును. నేను భూలోకమును వదలఁగానే కలి ప్రవేశించును. అట్టికాల మతిత్వరగానే సంభవించును. అనిచెప్పినందున శ్రీకృష్ణనిర్యాణకాలము కలియుగప్రవేశదిన మనియు, అట్టికలియుగాదిదివసమునకు నవ్యవహితపూర్వమాసంబుననే బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణాహ్వానము సేయ వచ్చి రనియు సూచనఁగాఁ దెలియఁ బడుచున్నది. ఈయర్థము విష్ణుపురాణమునందు స్పష్టముగాఁ దెలుఁపఁబడియున్నది. అదెట్లు లనిన:—

విష్ణుపురాణము, అంశము-౫, అధ్యాయము-౩౮.

క్లో. యస్మిన్ కృష్ణోదివంయాత స్తస్మి న్నేవతదాహని, ప్రతిపన్నం కలియుగం తస్య సంఖ్యాం నిబోధత.

ఈవచనార్థపర్యాలోచనమువలన శ్రీకృష్ణనిర్యాణదినసమునందే యీభూలోకమునందుఁ గలి ప్రవేశ మాయెను. అని దృఢముగాఁ దెలియఁబడుచున్నది. కాన మీఁదఁ దెలుపఁబడినభాగవతవచనసూచితార్థమునకు సామరస్యము లెస్సగాఁ గలుగుచున్న దని తెలియఁదగినది బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణాహ్వానమునందుఁ దెలియఁజేసిన ౧౭౩౫-సంవత్సరములు దైవసంవత్సరము లని చెప్పెడు దురాక్షేపపరిహారవిచారము.

విష్ణుపురాణము, అంశము-౫, అధ్యాయము-౩౭

—శ్రీకృష్ణంప్రతి ముచికుందోక్తి—

క్లో. ముచికుందశ్చతత్రాదౌ వృద్ధగార్యవచస్స్మరన్, సంస్మృత్యప్రణిపత్యైనం పరంసశ్వేశ్వరం హరిమ్,
ప్రాహ జాతో భవా న్విష్ణు రంశ కృత్స్నం పరమేశ్వర, పురా గర్గేణ కథిత మష్టావింశ కృత్తమే
యుగే. ద్వాపరాంతే హరే ర్జన్మ యదువంశే భవిష్యతి.

ఈవచనార్థపర్యాలోచనవలన శ్రీకృష్ణావతారము జగత్సృష్టి మొదలుకొని జరిగెడి యిరువదెనిమిదవమహాయుగమునందు తటస్థించునట్టి ద్వాపరయుగంబునంతిమభాగములో యదువంశమునందు శ్రీకృష్ణమూర్తి యవతరింపఁబోవుచున్నాఁడని తొల్లి వృద్ధగార్గ్యులు చెప్పినట్లు ముచుకుందమహారాజు శ్రీకృష్ణునితో విన్నపముసేసె నని తెలుపఁబడినందున ముందుదాహరించిన ప్రమాణవచనములలో శ్రీకృష్ణునితో బ్రహ్మాదిదేవతలు తెలిపినసంవత్సరపరిగణనము, ఐహికవ్యవహారోపయుక్తాస్మత్ప్రభవాదిసంవత్సరములే కాని యాముష్మికలోకవ్యవహార్యమాణదైవసంవత్సరంబులు గావు. కావున మీఁదఁ జెప్పినముచుకుందోక్తిచొప్పున నిరువదెనిమిదవమహాయుగంబునఁ దటస్థించినద్వాపరయుగం బీకలియుగంబునకు నవ్యవహితపూర్వంబయినద్వాపరయుగమే కాని వేఱొకద్వాపరయుగము కానేరదు. అదెట్లనిన:—

సూర్యసిద్ధాంతము - అధ్యాయము-౧

క్లో. ఆయుషోఽర్ధంగతంతస్యశేషాత్కల్పోఽయమాదిమః, కల్పాదస్యాచ్చమనవస్షడ్వ్యతీతాస్సనం
భయః. అష్టావింశయుగా దస్యా ద్యాత మేత త్కృతంయుగమ్, అస్మా త్కాలం ప్రసంఖ్యాయ
సంఖ్యా మేకత్ర పిండయేత్.

ఈవచనములయందుఁ దెలిపిన "అష్టాంవింశేయుగాదస్తాత్" అనుదానివలన నిది యిరువదెనిమిదవమహాయుగ మని తెలియనాయెను. ఇచ్చట యుగశబ్దము వ్యాఖ్యాత్రభిప్రాయానుసారముగా మహాయుగపర మని తెలియఁదగినది. అట్లుకానిపక్షమం దీవచనములోనే "యాత మేత తృతం యుగం" అనువచనమువలనఁగృతయుగంబునకు నష్టావింశమహాయుగాంతఃపాతిత్వము ఘటింపక పోవును. కాఁగా నా క్రమంబుననే క్రిందటజరిగినకృతయుగము మొదలుకొని యిప్పుడు జరగెడికలియుగపర్యంతముఁ గలయుగచతుష్టయము నిరువదెనిమిదవమహాయుగంబునఁ జేరినవిగాన ముందు విష్ణుపురాణోదాహృతముగు "ద్వాపరాంతేహరేర్జన్మయదువంశేభవిష్యతి" అనువచనమువలనఁ దెలిపినయుగ మీకలియుగావ్యవహితపూర్వాయుగం బగుద్వాపరయుగంబే యనుట సూర్యసిద్ధాంతాదినిఖిలసిద్ధాంతగ్రంథప్రతిపాదితసిద్ధాంతముతో నత్యంతసామరస్యము నొంది యున్నదిగాన మీఁదఁ దెలిపినసంవత్సరనిర్ణయము దైవసంవత్సర మని కుశంకలు సేయుపురుషులపలుకుల కెంతమాత్రము నవకాశము గలుగనేరదు. అదియునుంగాక మీఁద నుదాహరించినగర్గవాక్యానుస్మృతశ్రీకృష్ణజననకాలనిర్ణయవిషయము శ్రీమద్భాగవతమునందును సూచనగాఁ దెలుపఁబడియున్నది. అ దెట్టు లనిన:—

భాగవతము - దశమస్కంధము - అధ్యాయము-౫౧

శ్లో. ఇత్యుక్తస్తం ప్రణమ్యాహ ముచికుందో ముదాన్వితః,
జ్ఞాత్వా నారాయణం దేవం గర్గవాక్య మనుస్మరన్.

ఇచ్చట "గర్గవాక్యమనుస్మరన్" అనుటకు భాగవతవ్యాఖ్యానకర్తలును సర్వజ్ఞులు నగుశ్రీధరాచార్యులవారు "అష్టావింశతితమేమహాయుగేయదువంశే భగవానవతరిష్యతీతి గార్గ్యవాక్య మనుస్మర న్నిత్యర్థః" అని చెప్పియున్నారు. మఱియునాంధ్రభాగవతకర్త యగుబమ్మెరపోతనయును దశమస్కంధపూర్వభాగములో ముచికుందపూర్వకథాభివర్ణనఘట్టమునందు నంతిమవచనాంతములో "హరికి ముచికుందుండు నమస్కరించినారాయణదేవుం డగుట యెఱింగి యిరువదెనిమిదవమహాయుగంబునందు నారాయణుం డవతరించు నని మున్ను గర్గుండు చెప్పుట తలంచి" అనివ్యాఖ్యాత్రభిప్రాయానుసారముగానే తెలిపియున్నాఁడుగాన యష్టావింశమహాయుగాంతఃపతితం బగుద్వాపరయుగం బీకలియుగావ్యవహితపూర్వవృత్తియుగమే యని దృఢముగా నఖిలజనులకుఁ దెలుపుటయం దత్యంతానందంబు నొందుచున్నాము. కాఁగా శ్రీమద్భాగవత, విష్ణుపురాణ, హరివంశానిశిష్టజనాంగీకార్యంబు లగువిషయముల ససాకల్యముగా సంప్రదాయార్థమునకుఁ బొరపాటు రానటులు పరిశీలించినయెడ నఖిలసందేహంబులకు సామరస్యం బతిశ్లాఘ్యతమంబుగాఁ గలుగు ననుటయం దేమియు సందేహము లేదు. కాన నిఖిలచరాచరపోషణైకాయత్తచిత్తుం డగుభగవంతుని యవతారాదికృత్యములనుగుఱించి కుమతప్రవిష్టు లగుకుజనులు సేయుకుత్సితాక్షేపణము లన్నియు నసంప్రదాయాధీతాపరిపూర్ణగ్రంథార్థపరిజ్ఞానప్రయుక్తావివేకమూలకము లని దృఢముగా నమ్ముచున్నారము.

నిష్కృష్టాభిప్రాయవివేచనము.—మీఁదఁదెలిపినక్రమంబున భాగవత, విష్ణు పురాణ, హరివంశాదిగ్రంథప్రతిపాదితప్రమాణవచనార్థపర్యాలోచనచేఁ గలిగెడు నిష్కృష్టాభిప్రాయం బఖిలజనులకుఁ గరతలామలకముగాఁ దెలియఁబడున ట్లీదిగువ వివరించుచున్నాము.

ద్వాపరయుగపరిమిత సంవత్సరములు ౮౬౪౦౦ లలో ౮౬౩౮౪ సంవ త్సరములు, ౪ నెలలు, ౨౧ దినము, గత మయినకాలమునందలి శ్రీముఖసంవ త్సరశ్రావణబహుళనవమీవిద్ధాష్టమియందు రాత్రి నిశీథకాలంబున వృషభలగ్న మునందు సంభవించిన సరోత్తమం దగునభిజిన్ముహూర్తంబున శ్రీమదాదినారా యణపరబ్రహ్మమూర్తి లీలాగృహీతశరీరుం డయి దేవకీదేవిగర్భంబున నర్భకుం డయి యుదయించెను. అట్టియుదయకాలంబునఁ బ్రాగ్దిజ్ముయమితశిరస్కుండును, బద్మ దిగ్విన్యస్తపాదయుగళుండును, జంతుర్భాహుండును, శంఖచక్రాద్యాయుధధరుం డును, నధికతేజఃపుంజదీపితసూతికాగృహుండును నై పద్మపత్త్రంబుల శయనించి తేజరిల్లుచుండెను.అమ్మహాత్ముం డావిర్భావంబు నొందిన మీఁదఁదెలిపినశ్రీముఖసంవ త్సరశ్రావణబహుళాష్టమి మొదలుకొని లీలామానుషవిగ్రహంబుఁ దాల్చి భూలో కంబుననుండిన సంవత్సరంబులు ౧౫౫౫ ను, నెలలు ౭ ను, దినములు ౮ యును గా నున్నవి. అప్పురుషోత్తముండు లీలామానుషవిగ్రహంబు వదలి మరల వైకుంఠంబు ప్రవేశించినకాలంబు కలియుగాదినామసంవత్సరం బగుప్రమాదిసంవత్సరచైత్ర శుద్ధ ప్రతిపద్భృగువాసర మగుచున్నది. బార్హస్పత్యమానరీతిని శ్రీకృష్ణావతారసంవత్స రము పార్థివ; నిర్వాణసంవత్సరము ఖర. అట్టిజగదీశ్వరునినిర్వాణానంతరము గత సంవత్సరంబులపరిమితి శంకర గా నున్నవి. శ్రీకృష్ణమూర్త్యావిర్భవదినంబునందే నవమీఘటికలలో యశోదాదేవిగర్భంబున యోగమాయ జనించెను గానయోగ మాయ శ్రీకృష్ణానుజన్మ యని తెలియందగినది.

ఇదియునుంగాక నిఖలాస్మదీయజనులకు నిత్యక్షేమము గలుగఁ జేసెడుసద్వి ద్యాభివృద్ధి నొందుటకు ముఖ్యసాధనంబులుగా నుండుసద్గ్రంథపరిష్కరణతత్ప్ర కాశనాదిసత్క్రియలయందుఁ బ్రవర్తించి యుండెడునస్మత్సజాతీయు లగుజనులచే నత్యంతపరిశ్రమంబునం బరిష్కరింపం బడెడునస్మద్గ్రంథంబులఁ బఠించుటవలనఁ గలిగెడునానందంబు ననుభవించుసత్పురుషులు కృతజ్ఞులై యీక్రమంబుననే యస్మ దీయసద్గ్రంథంబులభివృద్ధినొందుట కత్యంతసాహాయ్యంబు సేయుటయం దపరిమితా సక్తి నొంది యుండవలయు. నని నిఖిలసజ్జనసద్విద్యావైదుష్యాభివర్ధనైకపరాయ ణుం డగునారాయణుని నిరంతరంబు ప్రార్థించుచున్నారము.

ఇట్లు,

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

విషయసూచిక

ప్రథమస్కంధము

విషయము.		పుటసంఖ్య.
ఇష్టదేవతాది ప్రార్థనము	...	1
కృతిపతినిర్ణయము	...	3
గ్రంథకర్తృవంశవర్ణనము	...	4
షష్ట్యంతములు	...	4
కథాప్రారంభము	...	5
సూతుండు నారాయణకథాప్రశంస సేయుట	...	8
భగవంతుని యేకవింశత్యవతారములు	...	10
శ్రీమహాభాగవతరచనాదివృత్తాంతము	...	13
వ్యాసుండు వ్యాకులచిత్తుం డై చింతించుట	...	14
వ్యాసునికడకు నారదుండు వచ్చుట	...	15
నారదుని పూర్వజన్మవృత్తాంతము	...	18
అర్జునుండు పుత్రశోకాతి యగునశ్వత్థామ నవమానించుట	...	22
ద్రౌపది యశ్వత్థామను జూచి సంభాషించుట	...	24
శ్రీకృష్ణుఁ డుత్తరాగర్భస్థుం డగుసర్భకుని రక్షించుట	...	26
కుంతీదేవి శ్రీకృష్ణుని నుతించుట	...	27
ధర్మజుఁడు శ్రీకృష్ణసహితుం డై శరతల్పగతు డైనభీష్మునికడ కేఁగుట	...	30
భీష్ముఁడు శ్రీకృష్ణుని స్తుతించుట	...	32
శ్రీకృష్ణుండు ద్వారకానగరంబున కరుగుట	...	34
శ్రీకృష్ణుండు ద్వారకానగరంబు ప్రవేశించుట	...	36
శ్రీకృష్ణుం డంతఃపురకాంతలం జూడఁ బోవుట	...	38
ఉత్తరకుఁ బరీక్షిత్తు జనించుట	...	40
విదురుఁడుతీర్థయాత్రలజేసి కరిపురంబునకు వచ్చుట	...	43
గాంధారీధృతరాష్ట్రులు దేహత్యాగము సేసికొనుట	...	44
ధర్మజుఁడు దుర్నిమిత్తంబులం గని చింతించుట	...	47
అర్జునుండు ద్వారకనుండి వచ్చి కృష్ణనిర్యాణంబు చెల్వాట	...	48
ధర్మరాజు పరీక్షితునకుఁ బట్టముఁగట్టి మహాప్రస్థానంబున కేఁగుట	...	53
కలిపురుషుఁడు ధర్మదేవతను దన్నుట	...	56
పరీక్షిన్మహారాజు కలిని నిగ్రహించి ధర్మపరిపాలనము సేయుట	...	59

విషయము.		పుటసంఖ్య.
పరీక్షితుఁడు వేఁటాడి శమీకునిపై మృతసర్పము నెత్తిపై చుట	...	61
శమీకపుత్రుం డగుశృంగి పరీక్షితుని శపించుట	...	62
పరీక్షితుఁడు విప్రశాపం బెఱింగి ప్రాయోపవిష్టు డగుట	...	65
శుకమహర్షి పరీక్షిన్మహారాజునొద్ద కేతెంచుట	...	67
ద్వి తీ య స్క ం ధ ము		
శుకుఁడు పరీక్షితునకు ముక్తిమార్గంబు చెల్పుట	...	70
శుకుఁడు పరీక్షితునకు భక్తిమార్గంబె ముఖ్యం బని తెలుపుట	...	77
నారదుండు బ్రహ్మను బ్రపంచప్రకారంబు నడుగుట	...	81
వెలిగందల నారయకవిత్వప్రారంభము	...	86
శ్రీమన్నారాయణుని లీలావతారంబుల యభివర్ణనము	...	89
పరీక్షితుఁడు శుకునిఁ బ్రపంచోద్భవాదికంబు నడుగుట	...	99
నారాయణుండు బ్రహ్మతపంబునకు మెచ్చి వరంబు లిచ్చుట	...	102
తృ తీ య స్క ం ధ ము		
విదురుండు తీర్థయాత్ర సేయుట	...	113
విదురుం డుద్ధవుం గని కృష్ణాదులవృత్తాంతం బడుగుట	...	117
విదురమైత్రేయసంవాదము	...	131
స్వాయంభువమనువు ప్రజావృద్ధి సేయుట	...	161
శ్రీయజ్ఞవరాహావతారాభివర్ణనము	...	162
శ్రీయజ్ఞవరాహమూర్తిని బ్రహ్మాదులు స్తుతియించుట	...	164
మైత్రేయమహాముని విదురునకు హిరణ్యాక్షహిరణ్యకశిపుల వత్తాంతం బెఱింగించుట		167
సనకసనందనాదులు వైకుంఠమున కరుగుట	...	172
సనకాదులు నారాయణదేవుని స్తుతించుట	...	178
జయవిజయులు దితియందు హిరణ్యకశిపు లైపుట్టుట	...	183
హిరణ్యాక్షుఁడు యజ్ఞవరాహం బగుహరి నెదిరించి పోరుట	...	186
చతుర్ముఖుం డొనర్చుయక్షాదిదేవతాగణసృష్టిఁ దెలుపుట	...	194
కర్దముఁడు భగవదనుజ్ఞ పడసి దేవహూతిని బెండ్లియాడుట	...	198
కర్దమప్రజాపతి యోగప్రభావంబుచే విమానంబు గల్పించి భార్యతోఁగూడఁదాను విహరించుట		204
దేవహూతిగర్భంబున విష్ణుండు గపిలాచార్యుండుగాఁ బుట్టుట	...	208
దేవహూతి పుత్రుండైనకపిలునిచేఁ దత్త్వజ్ఞానంబు వడయుట	...	211
కపిలుండు దేవహూతికి భక్తియోగమును దెలియఁజేయుట	...	226
కపిలుండు దేవహూతికిఁ బిండోత్పత్తిక్రమంబుఁ దెలుపుట	...	231
గర్భస్థుం డగుజీవుండు భగవంతుని స్తుతియించుట	...	232

చతుర్థస్కంధము

విషయము		పుటసంఖ్య.
కర్దమప్రజాపతిసంతతిని దెలుపుట	...	244
దక్షప్రజాపతిసంతతిని దెలియఁజేయుట	...	247
ఈశ్వరునకును దక్షప్రజాపతికిని విరోధము సంభవించుట	...	248
దక్షప్రజాపతియజ్ఞమునకు దాక్షాయణి వోఁ గోరుట	...	250
శివుఁడు వీరభద్రునిచే దక్షయజ్ఞంబు ధ్వంసంబు సేయించుట	...	257
దేవతలు వీరభద్రాదులచేఁ బరాజితు లై బ్రహ్మతో విన్నవించుట	...	259
బ్రహ్మాదులు దక్షిణామూర్తిరూపుం డగునీశ్వరుని స్తుతియించుట	...	261
శివుఁడు బ్రహ్మాదులచేఁ బ్రార్థితుం డై దక్షాదుల ననుగ్రహించుట	...	263
దక్షాదులు విష్ణువును స్తుతించుట	...	265
ధ్రువోపాఖ్యానము	...	270
ధ్రువుఁడు నారదోపదేశంబు వడసి తపంబు సేయుట	...	271
సాక్షాత్కరించినభగవంతుని ధ్రువుండు స్తుతించుట	...	276
ధ్రువుండు మరలఁ దనపురంబునకు వచ్చుట	...	280
ధ్రువుండు కుబేరానుచరు లైనగుహ్యకులతో యుద్ధము సేయుట	...	283
అంగపుత్రుం డగువేనునిచరిత్రము	...	292
పృథుచక్రవర్తి గోరూపిణి యగుభూమివలన నోషధులఁ బిదుకుట	...	302
పృథుచక్రవర్తియశ్వమేధంబున నింద్రుం డశ్వము నపహరించుట	...	307
నారాయణుండు పృథుచక్రవర్తి ననుగ్రహించుట	...	310
పృథుచక్రవర్తిసభాసదులకు సద్ధర్ముల నుపదేశించి బ్రాహ్మణప్రశంససేయుట	...	314
పృథుచక్రవర్తియొద్దకు సనకాదు లరుగుదెంచుట	...	319
పృథుచక్రవర్తి జ్ఞానవైరాగ్యవంతుం డై ముక్తి నొందుట	...	324
రుద్రుండు ప్రచేతసులకు యోగాదేశ మనుస్తోత్రముం దెల్పుట	...	330
పురంజనోపాఖ్యానము	...	336
ప్రచేతసులతపంబునకు భగవంతుండు మెచ్చి వరంబులిచ్చుట	...	357

పంచమస్కంధము, ప్రథమాశ్వాసము

ప్రియవ్రతునిచరిత్రము	...	367
భగవతుం డగునారాయణుండు ఋషభావతార మెత్తుట	...	373
ఋషభుండు పుత్రులకునీతి యుపదేశించుట	...	376
భరతోపాఖ్యానము	...	382
భరతుండు హరిణజన్మంబు విడిచి బ్రాహ్మణుం డై జనించుట	...	386
వృషలరాజభృత్యులు కాళిబలికి భరతునిఁ గొంపోవుట	...	388
భరతుండు రహూగణునిమాటలకుఁ బ్రత్యుత్తరంబు లిచ్చుట	...	389

ద్వితీయాశ్వాసము

విషయము.		పుటసంఖ్య.
శుకయోగి యుపదేశరూపమునఁ దెల్పుభూగోళనిర్ణయము	...	399
భగణవిషయము	...	410
శుకయోగి పరీక్షిత్తునకుఁ దెలిపెడి నరకలోకవర్ణనము	...	419

షష్ఠస్కంధము

ఇష్టదేవతాది ప్రార్థనము	...	424
షష్ట్యంతములు	...	427
అజామిళోపాఖ్యానము	...	429
విష్ణుదూతయమదూతలసంవాదము	...	431
దక్షకృతహంసగుహ్యస్తవరాజము	...	445
నారదుఁడు కబళాశ్వులకు నివృత్తిమార్గంబు నుపదేశించుట	...	450
దక్షుండు నారదుని శపియించి ప్రజాసర్గం బొనరించుట	...	451
దానవులు దేవతలతో యుద్ధము సేసి దేవతల నోడించుట	...	456
శ్రీమన్నారాయణకవచము	...	458
వృత్రాసురవృత్తాంతము	...	463
చిత్రకేతూపాఖ్యానము	...	481
చిత్రకేతుండు దపం బాచరించి భగవత్ప్రసాదంబు నొందుట	...	485
చిత్రకేతుం డీశ్వరధిక్కారంబున గౌరిచే శాప మొందుట	...	488
సవిత్రవంశప్రవచనాదికథ	...	491

సప్తమస్కంధము

నారాయణునివైషమ్యాభావమును దెల్పుట	...	498
శ్రీహరిద్వారపాలకులకు సనకాదులవలన శాపంబు గల్గుట	...	500
బాలవేషము దాల్చినయముండు దెలిపెడుసుయజ్ఞోపాఖ్యానము	...	503
బ్రహ్మదేవుండు హిరణ్యకశిపునకు వరంబు లిచ్చుట	...	507
ప్రహ్లాదచరిత్రము	...	511
హిరణ్యకశిపుండు ప్రహ్లాదుని వివిధోపాయంబుల హింసించుట	...	519
శ్రీహరి నరసింహరూపమున స్తంభంబునం దావిర్భవించుట	...	531
నృసింహమూర్తి హిరణ్యకశిపుతోఁ బోరి వధించుట	...	533
బ్రహ్మాదిదేవతలు శ్రీనృసింహదేవుని వేర్వేఱ స్తుతించుట	...	535
ప్రహ్లాదుఁడు నరసింహమూర్తిని స్తుతించుట	...	539
త్రిపురాసురసంహారము	...	545
నారదుండు ధర్మరాజునకు వర్ణాశ్రమధర్మంబు దెలుపుట	...	547
ప్రహ్లాదాజగరసంవాదము	...	552
నారదునిపూర్వజన్మవృత్తాంతము	...	562

భాగవతప్రశంస

శ్రీమత్సకలభూతాంతరాత్మ యై యొక్కరూపంబున దీపించువాఁ డయ్యు, సాధుజనరక్షణార్థంబును, దుర్జనశిక్షణార్థంబును, శ్రీమన్నారాయణుండు బహు లీలావతార ధారణ పరాయణుం డై విలసిల్లు. అట్టియవతారంబుల నేకవింశ త్యవతారంబులు మిక్కిలి ప్రథానంబులు. అందుఁ బదునేడవరూపంబునఁ బరాశరమహర్షికి సత్యవతియందు జనియించి, కృష్ణద్వైపాయనుం డన ఖ్యాతి గాంచి, మంద బుద్ధులు, నల్పాయువులు నగుపురుషుల ననుగ్రహించుపొంకె నేకం బై యున్న వేదంబును ఋగ్యజుస్సామాథర్వణంబు లనునాలుగు నామంబుల విభాగించి వ్యాసుం డనఁ బ్రసిద్ధి వహించి, యితిహాసపురాణంబు లన్నియుఁ బంచమవేదం బని వచియించె.

అట్టివేదంబులు మేధావిహీను లైనపూరుషులచే బ్రాహ్మణనికరమందు ధరియింపఁబడు. వెండియు దీనరక్షణకరణకరుణావిన్యాసుం డగువేదవ్యాసుండు స్త్రీశూద్రులకుఁ ద్రైవర్ణికాథములకు వేదంబు లాకర్ణింప నర్హంబులు గావు గావున మూఢుల కెల్ల మే లగు నని భారతాఖ్యానంబు గావించియు భూతహితంబునందుఁ దనస్వాంతంబు సంతసింప కున్న నత్యంతచింతాక్రాంతుం డై సరస్వతీతటంబున నొంటియుండి నారదోపదేశంబునఁ బురాణగుహ్యం బై విష్ణుభక్తిసంజనకం బై జ్ఞానవైరాగ్యసాధనం బైన శ్రీమహాభాగవతంబు రచియించె.

పూర్వంబున శౌనకుండు సూతు నవలోకించి కర్ణరసాయనం బగుకథాసారం బానతిండు భక్తిజ్ఞానవిరాగయుక్తం బగువివేకం బెట్లు వర్ధిల్లు? మాయామోహనిరసనంబు వైష్ణవులచే నెట్లు నేయంబడు? అత్యంతఘోరం బయినయీకలియుగంబున జీవకోటి ప్రాయికంబుగ నాసురతం బొంది క్లేశాక్రాంతంబై యుండవానిం గడతేర్ప నెయ్యది యోపు? పావనంబులయందుఁ బరమపావనం బైనది యేది? కృష్ణప్రాప్తికరం బైనసాధనం బేది? అని యడిగెను. సూతుం డవ్వచనంబు లాలించి నీమనస్సునందుఁ గలకోర్కిని నెఱవేర్పఁ జక్కఁగా విచారించి తెల్పెద వినుము. సర్వసిద్ధాంతనిష్పన్నంబును సంసారభయనాశనంబును భక్తిజ్ఞానవిరాగవర్ధనంబును గృష్ణసంతోషహేతుకంబును నగుశ్రీమద్భాగవతం బనుశాస్త్రంబు గాలవ్యాళముఖగ్రాసత్రాసనిరాసార్థంబు పూర్వంబు శుకునిచేఁ దెల్పంబడియె. మనశ్శుద్ధినేయుపొంకె దీనికంటెఁ బరమ మైనశాస్త్రం బెయ్యదియు లేదు. జన్మాంతరం

బున మహాపుణ్యంబు లాచరించినజీవునకుం గాని భాగవతంబు దొరకొనదు. పరీక్షితునకు భాగవతకథను వచియింప శుకుం డుపక్రమించుటయు నత్తఱి వేల్పులమృతకుంభంబును గొని సభ కరుదెంచి శుకుం గాంచి నమస్కరించి 'కథాసుధను మా కిచ్చి యీసుధను మీరు పరిగ్రహించి యమృతంబు రాజునకుఁ ద్రావ నిండు. ఏము భాగవతామృతంబును బానంబు నేనెదము.' అని నుడివిరి. అంత శుకుండు వారిమాటలచే దేవతలను భక్తులు గా రని తెలిసికొని వారికిఁ గథామృతంబు నొసంగఁ డయ్యె. కావున భాగవతకథామృతంబు దేవతలకేని దుర్లభంబు. అట్లు భాగవతకథామృతపానంబునం జేసి పరీక్షిన్మహారాజునకు మోక్షంబు లభింపఁగనుంగొని పద్మభవుండు విస్తితుం డై భాగవతసారంబును దదన్యసాధనంబులచేఁ దూఁచి చూచెను. భాగవతసారం బన్నిటికంటె నెక్కువయ్యె. ఋషులెల్లరును నత్యంతవిస్మయావిష్టమనస్కు లైరి. భగవద్రూప మైనభాగవతశాస్త్రమును గలియుగంబునఁ బఠించుటచేతను, వినుటచేతను, దోష్టోన ముక్తిదాయకం బని భావించిరి. సప్తాహంబున దీనిని వినినచో, ముక్తిప్రదం బగు ఇది సనకాదులచేఁబూర్వము నారదునికొఱకు నుపదేశింపఁబడియె. సప్తాహశ్రవణవిధియు వారిచేఁ దెల్పఁబడియె. మఱియు సనకాదులు నారదునకు భాగవతమాహాత్మ్యంబు సవిస్తరంబుగా నెఱింగించిరి. వేదాంతశ్రవణంబుచేతను భగవద్గీతాపఠనంబుచేతను లభింపని భక్తిజ్ఞానవైరాగ్యములు శ్రీమద్భాగవతపఠనంబుచే లభించి ముక్తిప్రదాయకంబు లై విలసిల్లు నని భాగవతమాహాత్మ్యంబునందు మిక్కిలి స్పష్టముగాఁ జెప్పఁబడియున్నది. ఇమ్మాహాత్మ్యము శ్రీపాద్మపురాణోత్తరఖండంబున మొదటియాఱధ్యాయంబులందుఁ జక్కఁగా వివరింపఁబడినది.

పోతనవంశము

అట్లు సుప్రసిద్ధమై మోక్షదాయకం బైనసంస్కృతభాగవతము నాంధ్రీకరించినమహాకవిబమ్మెర-పోతనామాత్యుఁడు. ఇతఁడు కౌండిన్యసగోత్రుడు. ఆపస్తంబసూత్రుఁడు. భీమనమంత్రికిఁ బ్రియపుత్రుఁ డైనయన్నయకును, గౌరమాంబకును బుత్రుఁడు సోమనమంత్రి; సోమనమంత్రిభార్య మల్లమ. వారితనయుఁ డెల్లన. ఎల్లనామాత్యునకు మాచమయం దుదయించినవాఁడు కేసన. కేసనకు లక్కమాంబయందు నీశ్వరసేవాకాముఁ డైనతిప్పనయు, మహాకవీశ్వరుఁ డైనపోతనయు జన్మించిరి. కవిశిఖామణి యగునీపోతనామాత్యుఁ డేకశిలానగరమం దుండినవాఁడు. అమాత్యశబ్దంబుచే నీతఁడు నియోగిబ్రాహ్మణుం డని యూహింప నగు.

పోతనకవినివాసస్థానము

ఏకశిలానగర మనునది కడపమండలములోని యొంటిమిట్టకు నామ మని కొందఱును, ప్రతాపరుద్రదేవునిరాజ్యమున ముఖ్యపట్టణ మగు నోరుగంటికి నామాంతర మని కొందఱును జెప్పుదురు.

బమ్మెర పోతనామాత్యుఁ డందఱివలె గురువులచెంతఁ బఠింపక స్వతస్సిద్ధ ముగఁ బాండిత్యము నొందినట్లు సహజపాండిత్యపోతనామాత్య యనుగద్యములోని సమాసముంబట్టి యూహింపఁదగి యున్నది. ఇతఁడు దనబాల్యంబున గోవులను మేపఁ దనగ్రామముదాపున నున్న యడవికిఁ బోయి యుండ నందుఁ జిదానందుం డనుయోగీశ్వరుం డాతనికి రామ మంత్రం బుపదేశింప దానంజేసి యాతనికి నఖండ పాండిత్యంబు ననవద్యకవిత్వంబును లభించినట్లు కొందఱు నుడువుదురుగాని గద్యము నందలి శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర యను మాటలచే నితనికిఁ బరమేశ్వరానుగ్రహంబున నఖండకవిత్వధార యుదయించినట్లు స్పష్ట ముగఁ జెలియవచ్చెడిని.

పోతనామాత్యుని పేదఱికము

ఇతఁడు పుట్టినకోలె మహాదారిద్ర్య మనుభవించినవాఁడు. మహాకవు లందుఁ బెక్కండ్రు దారిద్ర్యపీడితు లయ్యు మహాధనికుల నాశ్రయించి, ధనసం పన్నులై నిశ్చింతంబుగఁ దమకాలంబు గడపుచు వచ్చిరి. ఆంధ్రకవుల కెల్ల శిరో మణులై కవిత్రయం బని పేరు వడసిన నన్నయ తిక్కన శంభుదాసులును రాజమ హేంద్రవరాధీశుం డగు రాజరాజనరేంద్రుని, నెల్లూరిప్రభు వగుమనుమసిద్ధిరాజును, గొండవీటిప్రభువైన యనవేమారెడ్డిని నాశ్రయించి, వారివలన ధనకనకవస్తువాహ నాదిసంపదలం బడసి, కవిత్వసంపదయందు లోకవిశ్రుతకీర్తులై యుండిరి. రామా యణముఁ దెలిఁగించినభాస్కరుఁడును సాహిణిమారనవలన సమస్తసంపదలఁ బరి గ్రహించి సుఖజీవి యయ్యె. అట్లే కావ్యాలంకారచూడామణికర్త యగువిన్న కోట - పెద్దనయు విశ్వేశ్వరమహారాజు ప్రాపు గాంచి మహాసంపన్నుం డయ్యె. మఱియుఁ బోతనబావ యగు శ్రీనాథమహాకవియును, దనగ్రంథముల ననేకు లకుఁ గృతు లొసంగి కొఱవడని సంపద ననుభవించె. కృష్ణదేవరాయలయాస్థాన కవీశ్వరులై యష్టదిగ్గజము లని ప్రసిద్ధి వడసిన యల్లసాని - పెద్దనాదులు సర్వ విధముల సంపదలం బడసి, సాళ్వాబ్ధి నోలలాడు చుండిరి. సంస్కృతకవు లగు కాళిదాసాదులును నెవరినే నొకరి నాశ్రయించి శ్రీమంతులైరి. మఱి యాంధ్ర భాగవతకర్త యగు పోతనామాత్యుఁ డంటిమా యొంతపేదఱికంబున మునింగినను ధనార్జనమున్కై రాజులం బొగడ నొల్లక కేవలకర్షకుం డై తనకాల మంతయుఁ గడపెను. ఈవిషయము బమ్మెర - పోతనయే భాగవతప్రథమస్కంధమున నిట్లు నుడివె.

ఉ. ఇమ్మనుజేశ్వరాధముల కిచ్చి పురంబులు వాహనంబులున్
సొమ్ములు గొన్ని పుచ్చుకొని చొక్కి శరీరము వాసి కాలుచే
సమ్మెటపోటులం బడక సమ్మతితో హరి కిచ్చి చెప్పె నీ
బమ్మెరపోతరా జొకఁడు భాగవతంబు జగద్ధితంబుగన్.

ఇట్లు మహాదారిద్ర్యంబు ననుభవింప దాని నపనయింప నతనిబావ యగు శ్రీనాథుండు భాగవతంబును దనప్రభువైనకర్ణాటప్రభువునకు నంకితము సేయింప నెంచి పల్లకిపై నొంటిమిట్టకు రా నయ్యారివెలుపల మడక గట్టించి పోతన తన కుమారునిచేఁ బొలమును దున్నించు చుండెను. శ్రీనాథుండు దనమహిమ వారికిం దెలుపఁగోరి యాందోళికావాహకులను నొకకొమ్ము విడువుం డని యాన తిచ్చె నఁట. ఒకవైపున మోయువారు లేకయే యందలము నడవంజూచి పోతనకుమారుం డైన మల్లన దనతండ్రితో నాచిత్రముం జెప్పఁగా నాతండు నాఁగటికాఁడికిఁ గట్టిన యొకదున్నను వదలు మని యాజ్ఞాపించెనఁట. దున్న యొకండు లేకయే నాఁగలి సాగుచుండుటఁ జూచి శ్రీనాథుండు తనయందలపు రెండవకొమ్మునుగూడ విడువఁ బోయలకు నుత్తరువు సేయ వారు నట్ల చేసిరి. అందలంబు నెప్పటియట్ల నడచు చుండె. పోతనయుఁ దనకుమారునిచే నాఁగటికి మఱియొక ప్రక్కసున్నదున్నను విడువ నియోగించెను. అరకయు పశువులు లేకయే నడచుచుండెను. శ్రీనాథుండు తనకుంబోలె నాతనికిని సామర్థ్యంబు గల దని తెలిసికొని పోతనను సమీపించి హాలికులు సుఖ మున్నారా? యని పరిహాసపూర్వంబుగఁ గుశలప్రశ్నంబు సేయ

ఉ. బాలరసాలసాలనవపల్లవకోమలకావ్యకన్యకం
గూళల కిచ్చి యప్పడుపుఁగూడు భుజించుటకంటె సత్కవుల్
హాలికులైన నేమి గహనాంతరసీమలఁ గందమూలకా
ద్యాలికు లైన నేమి నిజదారసుతోదరపోషణార్థమై.

అని యుల్లకుట్టుమాట లాడె ననియు నంత శ్రీనాథుం డాతని దనబిగికౌఁగిటం గ్రుచ్చి, బావా వేడుకకై మేల మాడినఁ గినియ నగునే యని యాతని నూరార్చి,

క. కమ్మనిగ్రంథం బొక్కటి, యిమ్ముగ నేనృపతి కైనఁ గృతి యిచ్చినచోఁ
గొమ్మని యియ్యకె వెయ్యా, రిమ్మహి దున్నంగ నేల యిట్టిమహాత్మున్.

అని నరాంకితంబు నేయఁ బురిగొల్పుచు వారిం గూడి యింటి కేఁగె. బమ్మెరపోతన దనయింటఁ బాకసామగ్రి యేమియు లేమిం జేసి తనపుత్రుం డగుమల్లన నెటకేని నప్పు దేరం బనుప నతండు ఋణం బెందును లభింప నోపక మగిడి గృహంబున కరుదెంచుటయుఁ బోతన యిందఱికిని నేఁ డెప్పగిది నోరెంబు సమకట్టువాఁడ నని కొండొక వగచి యెట్టకేలకు దిట్టతనం బవలంబించి బావను దక్కుం గలవారలను స్నానంబు సేసి రాఁ బంచి సరస్వతీదేవిని నిజస్వాంతంబున నత్యంత భక్తియుక్తుం డై ధ్యానింప నమ్మహాదేవియు నాతనికి సాక్షాత్కరించి, బానసం బున నొకతెర గట్ట నాజ్ఞాపించి యాతం డట్లుసేయ నే నెల్లను సమకూర్చెద వగవ వలదని యనునయించె. పదంపడి శ్రీనాథుండు సుస్నాతుండై తనవారినెల్ల వెంటఁ బెట్టుకొని పోతనామాత్యగృహంబునకు వచ్చి యచ్చటఁ బాక కార్యము లేవియు నొనరింపకుండుట కచ్చెరువడి తానును దనవారలును భుజింప వరుసలు

దిరి కూర్చుండిరి. అప్పుడు తెరమాటున నున్న సరస్వతీదేవి తన కందీయ పోతనా మాత్యునిభార్య పంచభక్ష్యపరమాన్నయు క్తంబు లగుచతుర్విధాహారంబులం దెచ్చి తెచ్చి తనియునట్లు వారికందజుకు వడ్డించెను. శ్రీనాథుండు లోనగువారు తదీయమాహాత్మ్యంబున కబ్బురపడిరి. భోజనానంతరము శ్రీనాథుండు తనబావ దెసం గనుంగొని కవిరత్నంబ వగునీ విట్టినిప్పచ్చరంబునం దొప్పదోఁగ నేల? నీ రచియించుభాగవతంబు నేరాజునకేని నంకితం బొనరించి సమస్తసంపద లార్జించి సుఖం బుండరాదే? ఆముష్మికసుఖంబుపై నాశచే నైహికసుఖంబు గోలు పుచ్చనేల! యని పలుమఱు బోధించుచు నాతనిం బట్టువఱుప నంతలో భారతి యాతని యెట్టయెదుటఁ బొడకట్టి వలవల నేడ్చువఁగాఁ బోతనయు

ఉ. కాటుకకంటినీరు చనుఁగట్టుపయిం బడ నేల యేడ్చె దో
కైటభదైత్యమర్దనుని గాదిలికోడల యోమదంబ యో
హాటకగర్భరాణి నిను నాఁకటికిం గొనిపోయి యల్లక
ర్ణాటకిరాటకీచకుల కమ్మఁ ద్రిశుద్ధిగ నమ్ము భారతీ.

యని సరస్వతి నూరార్చెనఁట. ఆకాలమునం దాంధ్రరాజులనే కర్ణాటరాజు లనుచు వచ్చిరి. అంత శ్రీనాథుండు విఫలమనోరథుం డై తనయూరు సేరెనఁట.

గ్రంథపాతవివేచనము

వ్యాసవిరచితభాగవతంబును బమ్మెరపోతరా జాంధ్రీకరించె నన్నవార్తను సర్వజ్ఞసింగభూపాలుఁ డాకర్ణించి యాకవీంద్రుఁ దనయాస్థానంబునకు రావించి తదీయగ్రంథమును జదివించి దన కాగ్రంథంబు గృతి యిమ్మని యడిగె ననియు నతఁడు తనగ్రంథంబు నరాంకితంబు సేయ నొల్లనని తెలుప రాజు నత్యంతకుపి తాంతరంగుఁ డై యాతనిగ్రంథమును నేలం బాఁతిపెట్టించె ననియు శ్రీరామ మూర్తి యారాజుభార్యకు స్వప్నంబునం దోఁచి భర్తను వేఁడుకొని భాగవతంబు లోకంబున వ్యాపింపఁజేయ నీయఁగొలుపు మని యాయమతోఁ జెప్పి పోయె ననియు నాసతి నిజస్వప్నవృత్తాంతంబు దనభర్తకు నివేదించి పాఁతిపెట్టినగ్రంథంబు వెలికిఁ దీయింప నందలి తాళపత్రంబులు పురుగులు దిని పెక్కుభాగములు శిథిలము లై పోయె ననియు వానినెల్ల గంగనాదికవులు పూరించి రనియుఁ గొందఱు నుడువుదురు. లక్షణసారసంగ్రహంబందుఁ గూచిమంచి లిమ్మకవి రచియించిన యీ క్రిందిపద్యము పైవృత్తాంతమునకు సమర్థక మై యున్నది.

సీ. ఘనుఁడు పోతనమంత్రి మును భాగవతము రచించి చక్రికి సమర్పించునెడల
సర్వజ్ఞసింగయక్షాపరుం డది తన కిమ్మని వేఁడఁగా నీయ కున్న
నలిగి యాపుస్తకం బవనిఁ బాఁతించినఁ జివికి యం దొకకొంత శిథిలమయ్యెఁ
గ్రమ్మఱ నది వెలిగందలసారపరాజును మఱిబొప్పరాజు గంగ

తే. రాజు మొదలగుకవివరుల్ లేజ మెసఁగఁ, జెప్పి రాగ్రంథమూలయుం దె లేప్ప లొదవెఁ
గాని పోతకవీంద్రునికవితయందు, లక్షణం బెందుఁ దప్పునా దక్షహరణ.

అట్లు లుత్సన్నంబు లైనభాగంబులు పోతనశిష్యవర్గములోనివా రగు వెలిగందల-నారయమొదలగువారిచేఁ బూరింపఁబడినవి. కాని ఏయేభాగము లేయే కవులచే రచియింపఁబడెనో దాని నిర్ణయింప వలయు నాధారము లెందును గానము. ద్వితీయస్కంధమున బ్రహ్మ నారదునకుఁ దత్త్వోపదేశంబు సేయుఘట్టమున

ఉ. ఆట్టియనంతశక్తి జగదాత్తునినాభిసరోజమంమనేఁ
బుట్టి ... ... నామనంబులన్. స్కం. 2. ప. 93

అను పద్యము మొదలుకొని వెలిగందల - నారయ చెప్పినకవిత్వ మని పూర్వ ముద్రితభాగవతగ్రంథములలో లిఖింపఁబడి యున్నది. ద్వితీయస్కంధాంతమున గద్యముం జూడఁ బోతనామాత్యరచితం బనియే యున్నది. తృతీయ చతుర్థ స్కంధంబులును బోతనామాత్యప్రణీతము లనియే యున్నది. పంచమస్కంధాంత గద్యమున గంగనార్యప్రణీతం బనియు షష్ఠస్కంధాంతగద్యమున సింగయనామ ధేయప్రణీతం బనియు నున్నది. సప్తమాష్టమనవమస్కంధంబులును దశమస్కంధ పూర్వభాగమును బోతనామాత్యప్రణీతము లని యున్నది. దశమస్కంధోత్తర భాగంబున శ్రీకృష్ణుఁడు కేళీగృహమునందు రుక్మిణీదేవితో విరసోక్తులాడుట అను ఘట్టమున

సీ. కాటుక నెఱయంగఁ గన్నీరు వఱవ లై కుచకుంభయుగళకుంకుమము దడియ
... ... పువ్వుఁబోలె. 237

అను సీసపద్యము మొదలు వెలిగందల - నారయకవివిరచిత మని ప్రాచీనపండితజన లిఖితపుస్తకములయందుఁ జెప్పఁబడియున్న దని పూర్వముద్రితగ్రంథపీఠికయందుఁ దెల్పఁబడి యున్నది. ఏకాదశద్వాదశస్కంధాంతగద్యములయందు వెలిగందల నారాయణనామధేయప్రణీతం బని యున్నది. ఇంతియకాక పోతనామాత్యవిరచి తము లని గద్యము లున్నస్కంధములలో నేయే స్థలంబుల నేయే పద్యముల నేయేకవు లెంతెంత భాగములు రచియించిరో నిర్ణయింప రాకున్నది. శైలిభేదంబుల వలనఁ గొంత కొంత యూహింపవచ్చును గాని కలరూపు నిశ్చయింప దురవ గాహంబు.

పోషకకాలము

మీఁదఁ జర్చింపఁబడిన విషయములం బట్టి బమ్మెర-పోతరాజు శ్రీనాథమహా కవికిని సర్వజ్ఞసింగభూపాలునకును సమకాలికుఁడు. శ్రీనాథుఁడును, సింగమనాయ నికి సమకాలికుఁ డైన ట్ల్రీక్రిందిపద్యమువలనఁ దెలియ వచ్చెడిని.

సీ. దీనారటంకాలఁ దీర్థమాడించితి దక్షిణాధీశుముత్యాలశాలఁ
బలుకుఁదోడై తాంధ్రభాపామహాకావ్యనైషధగ్రంథసందర్భమునకుఁ
బగులఁ గొట్టించి తుద్భటవివాదపౌఢి గౌడడిండిమభట్టుకంచుఢక్కఁ
జంద్రశేఖరక్రియాశక్తిరాయలయొద్దఁ బాదుగొల్పి సార్వభౌమబిరుద

తే. మెటుల మెప్పించెదో నన్ను నింక మీఁద, రావుసింగమహీపాలు ధీవిశాలు
నిండుకొలువున నెలకొనియుండి నీవు, సరససద్గుణనికురుంబ శారదాంబ.

అని వేంకటగిరి యంధ్రండి సమస్తవిద్యలయందు నిరుపమానపాండిత్యంబు గలిగి సర్వజ్ఞుఁ డని వాసికెక్కినరావుసింగభూపతియాస్థానంబున కేగుతఱి నెక్కడ నేనిఁ దప్పులు కలుగునో యని భయంపడి చింతామణిమంత్రరాజమునఁ దనకుఁ బ్రసన్నురాలైనసరస్వతీదేవిని సంస్తుతించె నఁట.

శ్రీనాథుఁడు సింగభూపతిని దర్శించినవెనుక సింగభూపతియాస్థానమందలి యొక బట్టురాజు శ్రీనాథుని వంచించుటకై హాస్యవ్యాజంబున 'కుక్కవో నక్కవో ఘణివో క్రోఁతివో పిల్లివో భూతపిల్లివో' యని సమస్య నీయఁగా శ్రీనాథుఁడు

ఉ. తక్కక రావుసింగధరణీశ్వరుఁ డర్థుల కిచ్చు చున్నచో
దిక్కుల లేనికర్ణుని డధీచిని ఖేచరు వేల్పుమ్రానిఁ బెం
పెక్కినకామధేనువు శిబింద్రుని నెన్నెదు బట్ట దిట్ట వై
కుక్కవో ... ... పిల్లివో.

అని పూరించె నఁట. (ఈపద్యమున మొదటిపాదమునందు యతిభంగము. కావున నిది శ్రీనాథవిరచితము కాదని తోఁచెడిని. 'తక్కక' అనునది 'ఇక్కడ' అని యుండిన మేలు.)

మఱియు బమ్మెరపోతరాజు వేంకటగిరి సంస్థానమునకుఁ బ్రభువైన సర్వజ్ఞ సింగ భూపాలుని యాస్థానపండితుఁడై యుండుటకుఁ బోతరాజప్రణీతమైన భోగినీ దండకము తారాణమై యున్నది. ఈదండకము సర్వజ్ఞసింగమనాయఁ డుంచు కొన్న వేశ్యావిషయమయి రచియింపఁబడినది. దానికవిత్వ మించుమించుగా భాగ వతమును బోలి యుండును ఈదండకము తుది నీక్రిందిపద్యము గూర్పఁబడి యున్నది.

ఉ. పండితకీర్తనీయుఁ డగుబమ్మెరపోతనయాసుధాంశుమా
ర్తాండకులాచలాంబునిధితారక మై విలసిల్ల భోగినీ
దండకము ప్రచించె బహుదానవిహర్తకు రావుసింగభూ
మండలభర్తకు న్వివిధమానవనాథమదాపహర్తకున్.

కావున, శ్రీనాథుఁడును సర్వజ్ఞసింగభూపాలుఁడును బమ్మెరపోతరాజును సమకాలికులు.

సర్వజ్ఞసింగమనాయఁడు 1422 సం. మొదలు 1447 సం. దాఁక రాజ్యమును పాలించెను. ఇతఁడు ప్రౌఢదేవరాయలకు సమకాలికుఁడు. సింగభూపతి రసార్ణవ సుధాకర మను నామాంతరంబు గల సింగభూపాలీయనామకాలంకారశాస్త్రమును సంగీతరత్నాకరవ్యాఖ్యను మఱికొన్ని సంస్కృతగ్రంథములను రచించి, సర్వజ్ఞ

బిరుదమును వహించినవాఁడు. వీనియందు గసార్ణవసుధాకర మనుగ్రంథము రసనాటకాదివిషయమై మూఁడుల్లాసములుగ రచియింపఁబడినది. ఇది యత్యుత్తమ గ్రంథము. కావ్యపంచకమునకు వ్యాఖ్య యొనరించి మహామహోపాధ్యాయుఁ డనుఖ్యాతి వహించిన మల్లినాథసూరిచేఁ దనవ్యాఖ్యలయం దచ్చటచ్చట నుదా హరింపఁబడినది. రఘువంశషష్ఠసర్గమందు నిందుమతీపరిణయఘట్టమున 'తాం ప్రత్యభివ్యక్తమనోరథానాం' అను శ్లోకవ్యాఖ్యానమందు "తత్ర శృఙ్గారలక్షణం రసార్ణవసుధాకరే—విభావై రనుభావై శ్చ సాత్త్వికై ర్వ్యభిచారిభిః" అనునది లోనుగా శృంగారలక్షణము రతిలక్షణము అనుభావలక్షణము సింగభూపాలీయం బున నుండి యుదాహరింపఁబడియె.

మైసూరియందు ముద్రించిన రసార్ణవసుధాకరంబు నుపోద్ఘాతమునను "మల్లినాథేన చ బహవోఽస్మాద్గ్రంథా త్సముద్ధృతా రఘువంశాదివ్యాఖ్యానేషు లిఖితా దృశ్యంతే" అని వ్రాయఁబడినది. అలంకారశిరోమణియందుఁ బ్రతాపరుద్రీ యవ్యాఖ్యయందును శాకుంతల బాలరామాయణాదినాటకవ్యాఖ్యలు లోనగు ననేకగ్రంథములయందు నీగ్రంథము ప్రమాణముగాఁ బరిగ్రహింపఁబడినది. హూణ శకము పదునాల్గవశతాబ్దమునుత్తరభాగమున నీగ్రంథమును రచియించినట్లున్నది. కాన 1) వ తరము సింగమనాయఁడే రసార్ణవసుధాకరకర్త యని యింతదాఁక వ్రాయఁబడినగ్రంథములలోఁ గాన్పించుచున్నది. కాని యది సరికాదు. రసార్ణవ సుధాకరగ్రంథసందర్భముచేతను మఱికొన్ని కారణములచేతను నేడవతరముసింగ భూపతియే రసార్ణవసుధాకరకర్తగాని పదవతరమువాఁడు కాఁడు. ఈవల చెన్నపురి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున దొరకినప్రౌఢదేవరాయలవారిశాసనము (స్వస్తి శ్రీవిజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు 1380 అగు నేటిబహుధాన్యసంవ త్సర మాఘ బ. 30 సోమవారము సూర్యోపరాగ పుణ్యకాలమునందు ఆత్రేయస గోత్రోద్భవు లైన శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర రాజశ్రీ ప్రౌఢదేవరాయలు విద్యానగరమందు వజ్రసింహాసనారూఢు లై పృథివీరాజ్యంబు చేయుచును శ్రీశైల మునకు తులాభారము తూఁగను వచ్చి బహుధాన్య సం. మాఘ బ. 30 సోమ వారము సూర్యగ్రహణపుణ్యకాలమందు స్వాతీనక్షత్రమందు సిద్ధాపురము సీమ లోనికి చెల్లివచ్చే చిన్న అనంతాపురగ్రామము గార్గేయసగోత్ర ఆపస్తంబసూత్ర యజుశ్శాఖాధ్యాయులైన నిడిచెన మెట్ల తిరుమలభట్లు గంగావజ్ఝులు అన్నావజ్ఝులు గారికిన్ని భారద్వాజసగోత్రులైన ఆపస్తంబసూత్రులైన బొందలపాటి తిరుమల భట్లువారికి నగ్రహారముగ నిచ్చిరి) న నారాజు శాలివాహనశకము 1380 అనఁగా హూణశకము 1458 సంవత్సరము తులాభారము దూఁగుటకై శ్రీశైలంబునకుఁ బోయినట్లు దెల్పఁబడి యున్నది గాన యంతకుమున్న యీతఁడు రాజ్య మేలు చున్నట్లు స్పష్టపడుచున్నది. కాఁబట్టి దీనింబట్టి ప్రౌఢదేవరాయలు 1458 సంవత్సర

మునకుఁ బూర్వమే యెప్పుడో రాజ్యారంభము సేసినట్లు తోఁచెడిని. శ్రీనాథుఁడు కొండవీటి కైఫీయత్తులో నున్నప్రకారము కోమటివెంకారెడ్డి యాస్థానకవిగా నున్నవాఁడు. కోమటివెంకారెడ్డి 1395 సం. మొదలు 1423 సం. దాఁక రాజ్యము చేసినాఁడు. 1379 సం. మొదలు 1401 సం. దాఁక రాజ్యముచేసిన హరిహరరాయలు ఒంటిస్తంభపుమేడ కట్టింప దలఁచి సభయందుఁ గూర్చుండి యెవరైన నొంటిస్తంభపుమేడ యింతకుఁ బూర్వము కట్టినారా యని యడుగ నచ్చట నున్న శ్రీనాథుఁడు లేచి కోమటివెంకారెడ్డి కొండవీటిలోఁ గట్టించు చుండె నని చెప్పెను. హరవిలాసమును గృతినొందినతిప్పయ్య కొండవీటి కుమారగిరిభూపాలునకు సుగంధద్రవ్యము లిచ్చువాఁడు. కుమారగిరి భూపాలుఁడు 1381 సం. మొదలు 1395 సం. దాఁక రాజ్యము చేసినవాఁడు. వీరభద్రారెడ్డిపేరున 1415 సంవత్సరమునకుఁ బూర్వమే రాజ్యమునకు వచ్చి 1436 సం. దాఁక రాజ్యము చేసినట్లు దృష్టాంతములు గల యల్లాడ-వేమారెడ్డియొద్ద నతఁ డాస్థానకవీశ్వరుఁడుగా నుండెను.

మఱియు భీమేశ్వరపురాణములోని

ఉ. అన్నయమంత్రిశేఖరుఁ డహమ్మదుశాసనదానభూమిభృ
త్సన్నిధికిన్ మదిన్ సముచితంబుగ వేమమహీసురేంద్రరా
జ్యోన్నతి సంతతాభ్యుదయ మొందఁగఁ బారసిభాష వ్రాసినం
గన్నులపండు వై యమరుఁ గాకిశమందలివర్ణపద్ధతుల్.

అనుపద్యమువలన నహమ్మదుషా రాజ్యమునకు వచ్చినతరువాతనే భీమఖండము రచియింపఁబడినట్లు తేలుచున్నది. ఈతఁడు కల్బర్గ (Kulburga) రాజధానిగఁ బరిపాలించెను. ఖామినీరాజులలో నహమ్మదుషా యొకఁడు. ఈయన క్రీ. శ. 1422 సం మొదలు 1435 సం. దాఁక రాజ్య చేసెను. నీనినిబట్టి భీమఖండము 1421 సం. ప్రాంతమున శ్రీనాథుఁడు రచించి యుండు నని చెప్పనగును. కావున నితఁడు క్రీ .శ. 1384 సం. ప్రాంతమున జన్మించి. 1404 సం. న నైషధము, 1424 సం ప్రాంతమున భీమఖండము, 1432 ప్రాంతమునఁ గాశీఖండము నాంధ్రీకరించి యుండును. కావున శ్రీనాథుఁడు 1384 సం. న జన్మించి 1422 సం. లకుమీఁద జీవించినవాఁడు. సర్వజ్ఞసింగమనాయఁడు 1422 మొదలు 1447 వఱకు పాలించినవాఁడు. వైఁగనిన యిద్దఱి కాలమునుబట్టి చూడఁగా బమ్మెర - పోతరాజు పదునేనవ శతాబ్దపు మొదటియర్ధభాగమున నున్నవాఁ డని తోఁచుచున్నది.

కవిత్వ ప్రశంస

ఇమ్మహామహానికవిత్వ మతిమృదులపదఘటితంబు గావునఁ గర్ణరసాయనంబై శబ్దార్థాలంకారభాసమానంబు గావునఁ బండితపామరజనమనోరంజనంబై యొల్లవారిహృదయారవిందంబుల కమందానందం బొసంగక మానదు. అర్థమాపాతస్ఫూర్తి గలిగి యుండుఁ గావునఁ గేవలము ద్రాక్షాపాకం బై యుండును. సమతా

ప్రసాదమాధుర్యాదికావ్యగుణంబులు నెల్లెడఁ జూపట్టు. తత్తద్రసానుగుణం బుగ శైలియు సముచితవృత్తిరీతులును గూర్చి రసపోషణంబు గావించుటయం దీకవి యత్యంతసమర్థుఁడు. బహువిధవర్ణనంబులచే నొప్పారి, తత్తార్థవివృతిచే నెంతయు భాసిల్లి నిరుపమానమధురవాఙ్మయమాధురీధురీణకవిత్వధారాపూరంబు పోతన రచనయం దెల్లెడ నమృతవాహినియుంబోలె మానసోల్లాసజనకం బై శ్రోతల నితాంతసంతోషపారావారంబున నోలలార్చు. అర్థసారస్యం బంతగాఁ బాటింప కున్నను పదవాక్యగ్రథనంబునం దనురూపపాటవంబు గలిగి రసానురూపరచనా నియమంబున విలసిల్లునట్లు పోతనామాత్యుండు గృతి సేయ సమర్థుం డసి గ్రంథభాగంబులయందు నేర్పరులకుఁ దెల్లంబుగఁ దెలియవచ్చు. ఏరసమును వర్ణించి నను భక్తిసముద్దీపనం బించుకయైనను గొఱవడక యుండు. రసపుష్టియందును శబ్దా లంకారవైచిత్రియందును నీకవికి సంపూర్ణదృష్టియుండుటంబట్టియే యితనికవిత్వం బునం దచ్చటచ్చటఁ బదాడంబరంబు వ్యర్థపూరణపదంబు ప్రయోగింపఁబడినను వీనులకు విందై యుండు. విష్ణుభక్తి యెంతయు భక్తులమనంబులం బాదుకొనునట్లు హరిమహిమంబుల నానావిధంబుల వర్ణించియుండుటంజేసి భాగవతంబు చదువం జదువ భక్తులకు మేను పులకరించి మఱపు గలుగు. ఇక్కవిపుంగవుండు సింగ భూపాలుని గుఱించి భోగినీదండకమును రచియింప నారాజశిఖామణి యాదండక మాలించి తా నొకవారకాంతకు లోఁగినకతంబున నత్యంతలజ్జాభరితాంతఃకరణుం డైనం దనమనంబున నెఱింగి,

ఆ. "రసికు లైనవారు రమణుల కొకవేళ, పంగు టెల్ల ధర్మపర్తనంబు
ఈరసమున విల్లు నారికి వంగదా, చిత్తజాతరూప సింగభూప."

అనుపద్యములు దోడ్తోన చెప్పి తనచమత్కృతి చూపినట్లే భాగవతంబున నయ్యెడల మిక్కిలి పొంకముగా శృంగారరసమును బోషించుటయందు నెం తయు వలంతి. ఐనను దక్కుంగలరసంబులును సందర్భానుసారిగఁ గూర్ప మిక్కిలి నేర్పరి. ఏవిషయ మెట్లు వర్ణించినను భక్తులభక్తి యంతకంతకు నగ్గలం బై యభి వృద్ధి గాంచునట్లు నుడికారం బింపెసలార గ్రంథంబు రచియింప నోపు ననుట కించుకేని సందియంబు లేదు.

శబ్దాలంకారంబులం దంత్యప్రాసనియమంబు పాటించుట కవుల కందఱికి సామాన్యమైయున్నను నీకవి యెంతయు హృదయంగమంబుగఁ దనగ్రంథంబునం బెక్కుచోట్లఁ బ్రయోగించియున్నాఁడు. దీని కుదాహరణంబులఁ గొన్నింటిఁ దెల్పెద. విషయ మొకటియే యయ్యెనేనిఁ బదము లన్నియు నించుమించుగ నొక్కటిగనే యుండును. పరికించునది.

ఉ. ఆతతసేవఁ జేసెద సమస్తచరాచరభూతసృష్టిని
జ్ఞాతకు భారతీహృదయసౌఖ్యవిధాతకు వేదరాశిని

క్షేతకు దేవతానికరనేతకుఁ గల్మష జేతకుఁ నత
త్రాతకు ధాతకుఁ నిఖిలతాపసలోకశుభప్రదాతకుఁ. స్కం. 1. ప. 8

ఉ. ధాతవు భారత శ్రుతివిధాతవు వేదపదార్థజాలవి
జ్ఞాతవు కామముఖ్యరిపుషట్కవిజేతవు బ్రహ్మతత్త్వని
క్షేతవు యోగినేతవు ఘనీతుఁడ వీవు చలించి చెల్లరే
కాతరుకైవడిఁ వగపఁ గారణ మేమి పరాశరాత్మజా. స్కం. 1. ప. 89

ఇందిపద్యమునే సింగయ షష్ఠస్కంధమందు నిట్లు వ్రాసి యున్నాడు.

ఉ. ధాతకు దేవతావిభవధాతకుఁ బుణ్యజనానురాగసం
ధాతకు సర్వలోకహితధాతకు వైదికధర్మమార్గని
క్షేతకు నుల్ల సద్విభవనేతకు సర్వజగజ్జయాంగజ
భ్రాతకుఁ బుణ్యయోగిజనభావవిజేతకు మ్రొక్కి రయ్యెడన్. స్కం. 6. ప. 278

క. రామున్ మేచకజలద, శ్యామున్ సుగుణాభిరాము సద్వైభవసు
త్రామున్ దుష్టనిశాటవి, రాముం బొమ్మసియెఁ బంక్తిరథుఁ డడవులకున్. స్కం 2. ప. 160

(ఈపద్యమును భాస్కరరామాయణములోని బాలకాండమందలి

క. రాముఁడు మేచకజలద, శ్యాముఁడు సుగుణప్రభావసంయమివినుతి
స్తోముఁడు గిరిజాధిపనుత, నాముఁడు వాక్కుచ్చెఁ గుశికనందనుతోడన్.

అను 339 వ పద్యముతోఁ బోల్చి చూచునది.)

క. చనిచని ముందట గనుఁగొనె, ఘనపాపతమఃపతంగఁ గరుణాపాంగం
గనదుత్తుంగతరంగన్, జనవరనుతబహుళపుణ్యసంగన్ గంగన్. స్కం. 3. ప. 178

(మహాప్రస్థర. ఘను లారాజన్యసూనుల్ గని రెదురఁ గృతాకాశగంగాపరిష్వం
గను రంగత్తుంగభంగం గలితజలవిహంగన్ సదాశంభుసంగన్
మునిగేహోపాంతరంగన్ మురహరపదసంభూతపూతాంబుసంగన్
జనితాంహోభంగచంగన్ నగరన్యపసుతస్వర్గసోపానగంగన్.

అనుభాస్కరరామాయణబాలకాండమందలి 343 వ పద్యముతోఁ బోల్చునది.)

(ఈక్రిందిపద్యము లన్నియు నొకతీరుననే యున్నవి. పోల్చి చూచునది.

క. చని ముందటఁ గనుఁగొనె మధు, వనమును మునిదేవయోగివర్ణితగుణపా
వనమును దుర్భవజలదప, వనమును నిఖలైకపుణ్యవరభవనంబున్. స్కం. 4 ప. 269

మ. ఆటఁ గాంచెం గరిణీవిభుండు నవఫుల్లాంభోజకల్హారముల్
నటదిందీవరవారముం గమఠమీనగ్రాహదుర్వారముల్
వటహింతాలరసాలసాలసుమనోవల్లీకుటీతీరముం
జటులోద్ధూతమరాళచక్రబకసంచారంబుఁ గాసారమున్. స్కం. 8. ప. 42

మ. కనియెం బుణ్యజనోకముల్ విగతరోగస్వప్నపీడాన్నశో
దనసంలోకముఁ బుష్పపల్లవఫలోద్దామద్రుమానీకముల్

ప్వనీతో ద్ధూతపతాకము బ్రవిచరద్వైమానికానీకమున్
ఘనగంగాసలిలైకమున్ మఘవయుక్తక్రీకమున్ నాకమున్. స్కం. 8. ప. 446

శా. చండస్ఫూర్తి వటుండు గాంచె బహుధాజల్పన్నిశాటంబు ను
ద్దండాహూతమునీభ్యబిభ్యదమృతాంధస్సిద్ధకూటంబు వే
దండాశ్వధ్వజినీకవాటము మహోద్యద్ధూమసంఛన్నమా
ర్తండస్యందనఘోటమున్ బలిమఖాంతశ్వేదికావాటమున్. స్కం. 8. ప. 531

ఉ. పుణ్యుఁడు రామచంద్రుఁ డట వోయి ముదంబునఁ గాంచె దండకా
రణ్యముఁ దాపసోత్తమశరణ్యము నుద్ధతబర్హిబర్హ్యా
వణ్యము గౌతమీవిమలవాగ్ఝరణపర్యటనప్రభూతసా
ద్రుణ్యము నుల్లసత్తరునికుంజవరేణ్యము నగ్రగణ్యమున్. స్కం. 9. ప. 268

శా. ఆరాజేంద్రుఁడు గాంచె భూరివిధరత్నాగారముఁ మీనకుం
భీరగ్రాహకఠోరముఁ విపులగంభీరంబు నభ్రభ్రమ
ద్ఘోరానోన్యవిభిన్నభంగభవనిర్ఘోషచ్ఛటాంభఃకణ
ప్రారుద్ధాంబరపారముఁ లవణపారావారముం జేరువన్. స్కం. 9. ప. 279

మ. కనియెం గృష్ణుఁడు సాధునీరము మహాగంభీరముం బద్మకో
కనదాస్యాదవినోదమోదమదభృంగద్వంద్వఝుంకారముఁ
ఘనకల్లోలలతావితానవిహరత్కాదంబకోలాహల
స్వనవిస్ఫారము మందవాయుజకణాసారంబుఁ గాసారమున్. స్కం. 10. పూ. భా. ప. 491

ఉ. అసమయంబునఁ విభుఁ డనంతుఁడు గృష్ణుఁడు చిత్రమూర్తి యై
చేసెను మండలభ్రమణశీలపరస్పరబద్ధబాహుకాం
తానువిలాసముఁ బహువిధస్ఫురితాననహస్తపాదవి
న్యాసము రాసముం గృతవియచ్చరనేత్రమనోవికాసమున్.
స్కం. 10. పూర్వ. భా. ప. 1081

ఉ. రాఁ గొమరుల్ గనుంగొనిరి రమ్యగుహాగతకిన్నరీకముఁ
స్వీకృతనాకసింధుజలసేకము సంకులదంతిదంతిభీ
ద్భీకరపుండరీకమును దీపితసంయమివేదనాదజ
ల్పాకము సిద్ధసేవితతపఃపరిపాకము ఋశ్యమూకమున్.

అను భాస్కరరామాయణారణ్యకాండములోని 435 వ పద్యమునందలి యనుప్రాసమును జూచునది.)

ఇట్లే సింగయయును బ్రయోగించినాఁడు.

క. కింకరుల ధర్మరాజవ, శంకరుల దురంతదురితసమధికజననా
శంకరుల సకలలోకభ, యంకరులం గనియె నింద్రియూకులుఁ డగుచున్. స్కం. 6. ప. 68

మ. కనియెఁ బ్రాహ్మణుఁ డంత్యకాలమున వీఁకఁ రోషనిష్ఠ్యూతులఁ
ఘనపీనోష్ఠవికారవక్త్రవిలసద్దంష్ట్రాకరాళోపేతులఁ

జనసంత్రాసకరోద్యతాయతసుపాశశ్రేణికాహేతులన్
హననవ్యాప్తివిభీతులన్ మువుర నాత్మానేతలన్ దూతలన్. స్కం. 6. ప. 70

క. భటునిన్ రతిశాస్త్రకళా,ర్భటునిన్ వరయౌవనానుభవమదవిభవో
ద్భటునిన్ సురతేచ్ఛాసం,ఘటునిన్ విగతాంబరోరుకటునిన్ వీటునిన్. స్కం. 6. ప. 97

నాచనసోమనాథమహాకవియు నిక్కరణిన యంత్యానుప్రాసమును దనహారి వంశంబునఁ బ్రయోగించినాఁడు. ఉదాహరణము:

చ. భయరసమగ్నులం బ్రళనభగ్నుల దుర్భరదైన్యభగ్నులన్
నయనవిలగ్నుల న్నివసనాయితనిర్వృతనగ్నులం బరా
జయపరివిగ్నులం బ్రణతసారవలగ్నుల నగ్నులం బిలే
శయశయనుండు సూచి చన సాగె గిరివ్రజరాజధానికిన్. ఆశ్వా. 6. 48

మఱియు ననుప్రాసంబు లనేకవిధంబుల నతిచిత్రముగ నీకవి ప్రయోగించి యున్నాఁడు. క్రిందివానిం బరికించునది.

నామవాచకములయందుఁ జిత్రము

క. చిత్రంబులు త్రైలోక్యప,విత్రంబులు భవలతాలవిత్రంబులు స
న్మిత్రంబులు మునిజనవన, చైత్రంబులు విష్ణుదేవుచారిత్రంబుల్. స్కం. 7. ప. 6

క. పరిభూతవ్యథనంబులు, నిరుపమసంసారజలధినిర్మథనంబుల్
నరకేసరికథనంబులు, పరిరక్షితదేవయక్షఫణిమిథునంబుల్. స్కం. 7. ప. 28

మీఁదిపద్యమునందలి యనుప్రాసంబులం గడపలిదానియందుఁ బ్రక్రమ విరోధం బున్నది.

శా. సూనున్ శాంతగుణప్రధాను నతిసంశుద్ధాంచితజ్ఞాను న
జ్ఞానారణ్యకృశాను నంజలిపుటీసంభ్రాజమానున్ సదా
శ్రీనారాయణపాదపద్మయుగళీచింతామృతాస్వాదనా
ధీనున్ ధిక్కరణంబు సేసి పలికెన్ దేవాహితుం డుగ్రతన్. స్కం. 7. ప. 256

పాదపాదంబునకు వేర్వేఱుగా నంత్యానుప్రాసంబు లున్నికి నుదాహరణము.

సీ. కమనీయశుభగాత్రుఁ గంజాతదళనేత్రు వసుధాకళత్రుఁ బావనచరిత్రు
సత్యసంకల్పు నిశాచరోగ్రవికల్పు నతపన్నగాకల్పు నాగతల్పుఁ
గౌస్తుభమణిభూషు గంభీరమృదుభాషు శ్రితజనపోషు సంచితవిశేషు
నీలనీరదకాయు నిర్జితశ్వైతేయు ధృతకపీతకాశేయు నతవిధేయు
తే. నఘుమహాగదవైద్యు వేదాంతవేద్యు, దివ్యమునిసన్నుతామోదుఁ దీర్థపాదు
జిష్ణు వరసద్గుణాలంకరిష్ణుఁగృష్ణు, జూడు శ్వైతేయకులబాల సుభగలీల.
స్కం. 10. ఉ-భా. ప. 358

క. భూషణములు వాణికి నఘ, పేషణములు మృత్యుచిత్తభీషణములు హృ
త్తోషణములు గల్యాణవి, శేషణములు హరిగుణోపచితభాషణముల్. స్కం. 1. ప. 46

క. అనుదినసంతోషణములు, జనితశ్రమతాపదుఃఖసంశోషణముల్
తనయులసంభాషణములు, జనకులకుం గర్ణయుగళసద్భూషణముల్. స్కం. 7. ప. 140

క. భూషణములు సెవులకు బుధతోషణము లనేకజన్మదురితౌఘవిని
శ్శోషణములు మంగళతర, ఘోషణములు గరుడగమనగుణభాషణముల్.
స్కం. 10. పూ-భా. ప. 1683

పై మూఁడుపద్యములం దంత్యానుప్రాసంబులం బరికించునది. మఱియు నీక్రింది పద్యప్రాసములయందు నొక్కవిధముగ వినఁబడుపదములఁ బ్రయోగించి నాఁడు. దీనికి నిదర్శనములు:

క. శ్రీపంబులు ఖండితసం, తాపంబులు గల్మషాంధతమసమహోద్య
ద్దీపంబులు పాషండదు, రాపంబులు విష్ణువందనాలాపంబుల్. స్కం. 1. ప. 445

క. పావనములు దురితలతా, లావనములు నిత్యమంగళప్రాభవసం
జీవనములు లక్ష్మీసం, భావనములు వాసుదేవపదసేవనముల్. స్కం. 1. ప. 446

క. పుట్టితి వజుతనువునఁ జే, పట్టితివి పురాణపురుషభజనము పదముల్
మెట్టితివి దిక్కులం దుది, ముట్టితివి మహాప్రబోధమున మునినాథా. స్కం. 1. ప. 91

చ. వెఱిచినవాని వైన్యమున వేఁదుఱు నొందినవాని నిద్ర మై
మఱచినవాని సౌఖ్యమున మద్యముఁ ద్రావినవాని భగ్నుఁ డై
పఱిచినవాని సాధుజడభావమువానిని గావు మంచు వా
చఱిచినవానిఁ గామినులఁ జంపుట ధర్మము గాదు ఫల్గునా. స్కం. 1. ప. 155

క. ఉన్నారము సౌఖ్యంబున, విన్నారము నీప్రతాపవిక్రమకథలన్
మన్నారము ధనికుల మై, కన్నారము తావకాంఘ్రికమలములు హరీ. స్కం. 1. ప. 250

క. విన్నారమె యీచెలువముఁ, గన్నారమె యిట్టిశౌర్యగాంభీర్యంబుల్
మన్నార మింతకాలముఁ, గొన్నారమె యెన్నఁడైనఁ గూరిమి చిక్కన్.
స్కం. 10. ఉత్తరభా. ప. 211

క. గురువులు దమకును లోఁబడు, తెరువులు సెప్పెదరు విష్ణుదివ్యపదవికిం
దెరువులు సెప్పరు చీకటిఁ, బరువులు పెట్టంగ నేల బొలకుమారా. స్కం. 7. ప. 246

క. తెం డెల్లపుస్తకంబులు, సిం డాచార్యునకు మరల నేకతనునకున్
రండు విశేషము సెప్పెదఁ, బొం డొల్లనివారు కర్మపుంజముపాలై. స్కం. 7. ప. 247

క. ఆపదము మనము హరిరతిఁ, బాపద మే ప్రొద్దు విష్ణుభద్రయశంబుల్
వీపదము దనుజసంగతిఁ, గూపదము ముకుందభక్తకోటికిఁ సూటిన్. స్కం. 7. ప. 248

క. చిత్తము సంసృతిపటలము, ప్రత్తము కామాదివైరిమార్గంబుల నేఁ
డిత్తము చిత్తము హరికిని, జొత్తము నిర్వాణపదము శుభమగు మనమున్. స్కం. 7. ప. 249

ఉ. చంపుదుమే నిలింపులను జంకెల బొంకెలఁ దాపసావలిం
బంపుదుమే కృతాంతకునిపాలికిఁ గ్రేపులతోడ గోవులం

ద్రుంపుదుమే ధరానురులఁ దోలుదుమే నిగమంబులక్ విదా
రింపుదుమే వసుంధర హరింపుదుమే జననాథ పూపుమా. స్కం. 10. పూ-భా. ప. 170

ఇటులే నాచనసోమనాథుని హరివంశమందు

చ. కొలువఁగ నేర నిన్ను శతకోటివిభాకరతేజు డగ్గఱక్
బిలువఁగ నేర నిన్ను ముసిబృందవివేకవిమర్శదూరునిక్
విలువఁగ నేర నిన్నుఁ బృథివీవియదంతరభిన్ను నేమిటక్
నిలువఁగదయ్య నాహృదయనీరజకర్ణికపై మహేశ్వరా.

చ. ఒరసిరి నిన్నుఁ దర్కనికషోపలధారల వన్నెఁ గాన రె
త్తరసిరి విశ్వముం గపిల యైనను నీదెస ముల్లు సూపఁగా
బెరసిరి బ్రహ్మముఖ్యు లగుపెద్దలు బచ్చులుఁబోలె నెల్లచో
నెరసిరిగాని ని న్నెఱుఁగ నేరరు నాపశమే మహేశ్వరా. ఆశ్వా. 5 ప. 10.

ఉ. నెయ్యము లేనిసంగతియు నిక్కము లేనివచోవిలాసమున్
వియ్యము లేనివైభవము విందులసందడి లేనిముంగిలిం
దియ్యము లేసిచాగమును ధీరత లేనియమాత్యకృత్యముం
గయ్యము లేనిశూరతయుఁ గైకొని యూరక పెచ్చవచ్చునే. ఆశ్వా. 5. ప. 27

ఇట్లే యెట్టిప్రౌఢహరివంశము ఉత్తరభాగము.

క. క్షణమాత్రము చిత్రరణ, క్షణము ననుభవించి పిదపఁ గాశిపుఁ గమలే
క్షణుఁడు శిరశ్ఛేదవిచ, క్షణుఁ డై వీరజనయోగ్యగతులకు ననిచెన్. ఆశ్వా.

రెండేసిపదంబులకు నంత్యప్రాసనియమంబు వాటించుటయుఁ గలదు ఉదా:

సీ. దరదరవిందసుందరపత్త్రరుచిరాక్షు సలితశ్రీవత్సకలితవక్షు
నీలనీరదనీలనీలోత్పలశ్యాము నలికులాకులమాలికాభిరాముఁ
గౌస్తుభరుచిరముక్తాహారయుతకంధు యోగిమానసపంకజోపకంధు
సతతప్రసన్నసస్మితవదనాంభోజు దినకరకోటిసందీప్తతేజు

తే. సలితానర్ఘ్యరత్నకుండలకిరీట, హారకంకణకటకకేయూరముద్రి
కాతులాకోటిభూషుఁ, భక్తప్రపోషు గింకిణీయుతమేఖలాకీర్ణజఘను. స్కం. 3. ప. 922

సీ. జలధరదేహు నాజానుచతుర్బాహు సరసీరుహాక్షుఁ విశాలవక్షుఁ
జారుగదాశంఖచక్రపద్మవిలాసుఁ గంఠకౌస్తుభమణికాంతిభాసుఁ
గమనీయకటిసూత్రకంకణకేయూరు శ్రీవత్సలాంఛనాంచితవిహారు
నురుకుండలప్రభాయుతకుంతలలలాటు వైడూర్యమణిగణవరకిరీటు

తే. బాలుఁ బూర్ణేందురుచిజాలు భక్తలోక, పాలు సుగుణాలవాలుఁ గృపావిశాలుఁ
జూచి తిలకించి పులకించి చోద్య మంది, యుబ్బి చెలరేఁగి వసుదేవుఁ డుత్సహించె.
స్కం. 10. పూ-భా. ప. 112

సీ. ఇందీవరశ్యాము వందితసుత్రాముఁ గరుణాలవాలు భాసురకపోలుఁ
గౌస్తుభాలంకారుఁ గామితమందారు సురుచిరలావణ్యు సురశరణ్యు

హార్యక్షనిభమధ్య నఖిలలో కారాధ్య ఘనచక్రహస్తు జగత్పో షస్తు
ఖగకులాధిపయానుఁ గౌశేయపరిధానుఁ బన్నగశయను నబ్జాతనయను
తే. మకరకుండలసదూష్ణు మంజుభాషు, నిరుపమాకారు దుగ్ధసాగరవిహారు
భూరిగుణసాంద్రు యదుకులాంభోధిచంద్రు, విష్ణు రోచిష్ణు జిష్ణు సహిష్ణుఁ గృష్ణు.

స్క. 10. ఉత్తరభా. ప. 979

ఇట్టియను ప్రాసములు ప్రాయికంబుగా నీతనికిఁ బూర్వమం దున్నకవులు విశేషించి ప్రయోగింప లేదు. కవిత్రయములవారియందు నెట్టిప్రాగ్గడమాత్ర మించుక ప్రయోగించియున్నాఁడు. నాచనసోమనాథుఁడు దనయుత్తరహరివంశము నందు భాస్కరాదులు రామాయణమునందు నీయలంకారము ననేకవిధములఁ జిత్రముగా నచ్చటచ్చటఁ బ్రయోగించి యున్నారు. వీరె యీతనికి మార్గదర్శకులని తోఁచెడిని.

ఉత్తరహరివంశమునందు

సీ. అభ్రంకషం బైనయాలపోతు నితండు త్రుంచినాఁ డీతండు వెంచినాఁడు
సాధుసమ్మతముగా సామజంబు నితండు గాచినాఁ డీతండు ద్రోచినాఁడు
బర్హ్యార్హఖార్థమై పర్వలేశు నితండు దాల్చినాఁ డీతండు వ్రాల్చినాఁడు
ఫణపరంపరతోడిపన్న గేంద్రు నితండు మెట్టినాఁ డీతండు సుట్టినాఁడు
తే. నేఁడు నాఁడును నాఁడును నేఁడు మనకు, జూపఁ జెప్పంగఁ జెప్పంగఁ జూపఁగలిగె
ననుచుఁ గొనియాడుసంయమిజనుల కొదవె, రజతగిరిమీఁద హరిహరారాధనంబు.

ఆశ్వా. 2. పద్య. 180

సీ. సారసంబున లేవ నీరసంబునఁ జావఁ బద్మాసనుఁడు వీరిపాలఁ గనియె
రూపు గంటఁ జెలంగఁ జూపుఁ మంట నలంగఁ బంచబాణుఁడు వీరిపాలఁ గనియె
వరములు వడయంగ శిరములు గెడయంగఁ బాక్తికంతుఁడు వీరిపాలఁ గనియె
దేహరక్ష కటింప దేహశిక్ష ఘటింప బాణాసురుఁడు వీరిపాలఁ గనియెఁ
తే. గనియెఁ జిత్రంబులకు వీరు గలసి యుండి, మనుపఁ జెఱుపంగఁ జెఱుపంగ మనుప నేర్తు
రెల్లలోకంబులకు దైవ మేక మగుట, హరిహరాత్మక మెఱిఁగితి మనిరి సురలు.

ఆశ్వా. 2. పద్య 181

మఱియు లాటానుప్రాసాదిశబ్దాలంకారములు నక్కడక్కడఁగలవు. ఉదా:—

సీ. కమలాక్షు నర్చించుకరములు కరములు శ్రీనాథు వర్ణించుజిహ్వా జిహ్వా
సురరక్షకునిఁ జూచుచూడ్కులు చూడ్కులు శేషశాయికి మ్రొక్కుశిరము శిరము
విష్ణు నాకర్ణించువీనులు వీనులు మధుపైరిఁ దగిలినమనము మనము
భగవంతు వలగొనుపదములు పదములు పురుషోత్తమునిమీఁదిబుద్ధి బుద్ధి
తే. దేవదేవునిఁ జింతించుదినము దినము, చక్రహస్తునిఁ బ్రకటించుచదువు చదువు
కుంభినీధవుఁ జెప్పెసిగురుఁడుగురుఁడు, తండ్రి హరిఁ జేరు మనియెడితండ్రి తండ్రి.

స్కం. 7. ప. 169

ఖిట్లు ప్రాసంబు లనేకవిధంబులు గర్ణసుఖావహాంబులుగ సముచితసరణిని బ్రయుక్తము లై యున్నవి.

మఱియు నచ్చ తెనుఁగుపదములచేఁ బెక్కుపద్యములు మిక్కిలి సొంపుగాఁ గూర్పఁబడినవి. ఉదా:—

క. క్రొక్కారుమెఱుఁగు మేనులుఁ, గ్రిక్కిఱిసినచన్నుఁగవలు గ్రిస్సినసడుముల్
పిక్కటిలి యున్నతుఱుములుఁ, జక్కనిచూపులును దివిజసతులకు నొప్పున్.

స్కం. 8. ప. 263

క. తొలుకారుమెఱుఁగుకైవడి, తళతళ మని మేను మెఱయ ధగధగ మనుచుం
గలుముల నీనెడు చూపులఁ, జెలువంబుల మొదలిటెంకి సిరి వుట్టె నృపా.స్కం. 8. ప. 865

సీ. పాలమున్నీటిలోపలిమోఁదిమోఁగడమిసిమిజిడ్డునఁజేసి మేను వడసి
క్రొక్కారుమెఱుఁగులకొలన క్రొత్తఱుకుల మేనిచేఁ గలనిగ్గు మెఱుఁగు నేసి
నాఁటినాఁటికిఁ బ్రోదినవకంపుఁ దీవలనునుబోదనెయ్యంబు నూలుకొలిపి
క్రొవ్వారుకెందమ్మికొలఁకునఁ బ్రొద్దునఁ బొలసినవలపులఁ బ్రోదిఁజెట్టి

తే. పసిఁడిచంపకదామంబు బాగుఁ గూర్చి, వాలు క్రొన్నెలచెలువున వాఁడిదీరి
బాణాతనమునఁ జేతులజడ్డు విడిచి, నలువ యీకొమ్మ నొగిఁ జేసినాఁడు, నేఁడు.

స్కం. 8. ప. 266

క. కెం పారెడునధరంబులు, జం పారెడినడుమఁ సతికి శంపారుచులన్
సొంపారుమోముఁ గన్నులుఁ, బెం పారుచు నొప్పుగొప్పపిఱుఁదును గుచముల్.

స్కం. 8. ప. 267

కొన్నిచోట్ల మానసంబున కెంతయు సంతసంబు గల్పించువిధంబున సుకుమారశైలిం గూర్పఁబడి యీతనికవిత్వం బతిరమ్యంబై యున్నది. దీనికిఁ దారాక్షణంబులుగా

సీ. కుప్పించి యెగసినఁ గుండలంబులకాంతి గగనభాగం బెల్లఁ గప్పికొనఁగ
నుఱికిన నోర్వక యుదరంబుఁగో నున్న జగములవ్రేఁగున జగతి గదలఁ
జక్రంబుఁ జేఁపట్టి చనుదెంచురయమునఁ బై నున్నపచ్చనిపటము జాఱ
నమ్మితి నాలావు నగుఁబాటు సేయఁడు మన్నింపు మని క్రీడి మరలఁ దిగువఁ

తే. గరికి లంఘించుసింహంబుకరణి మెఱసి, నేఁడు భీష్మునిఁ జంపుదు నిన్నుఁ గాతు
విడువు మర్జున యనుచు మద్విశిఖవృష్టిఁ, దెరలి చనుదెంచుదేవుండు దిక్కు నాకు.

స్కం. 1. ప. 222

సీ. చెలికాఁడ రమ్మని చీరు న న్నొకవేళ మన్నించు నొకవేళ మఱఁది యనుచు
బంధుభావంబునఁ బాటించు నొకవేళ దాత యై యొకవేళ ధనము లిచ్చు
మంత్రి యై యొకవేళ మంత్ర మాదేశించు బోధి యై యొకవేళ బుద్ధి సెప్పు
సారథ్య మొనరించుఁ జనఁబిచ్చి యొకవేళఁ గ్రీడించు నొకవేళ గేలిసేయు

తే. నొక్కశయ్యాసనంబున నుండుఁ గన్నఁ, తండ్రి కైవడిఁ జేసినతప్పుఁ గాచు
హస్తములు వట్టి పొత్తున నారగించు, మనుజవల్లభ మాధవుమఱపురాదు. స్కం 1.ప.369

శా. నాకుం జూడఁగఁ జోద్య మయ్యెడిఁగదా నాతండ్రి యీబుద్ధి దా
నీకుఁ లోపలఁ దోఁచెనో పరులు దుర్మీతుల్ పలింపించిరో
యేకాంతంబున భార్గవుల్ వలికిరో యీదానవశ్రేణికిఁ
బైకుంఠుండు గృతాపరాధుఁ డతనిఁ బర్ణింప నీ కేటికిఁ. స్కం. 7. ప. 145

సీ, మందారమకరందమాధుర్యమునఁ దేలుమధుపంబు వోవునే మదనములకు
నిర్మలమందాకినీపీఠికలఁ దూఁగురాయంచ సనునె తరంగిణులకు
లలితరసాలపల్లవఖాది యై చొక్కుకోయిల సేరునే కుటజములకుఁ
బూర్ణేందుచంద్రికాస్ఫురితచకోరకం బరుగునే సాంద్రనీహారములకు
తే. నంబుజోదరదివ్యపాదారవింద, చింతనామృతపానవిశేషమత్త
చిత్త మేరీతి నితరంబుఁ జేరనేర్చు, వినుతగుణశీల మాటలు వేయునేల. స్కం.7. ప. 150

భాషాంతరీకరణపద్ధతి.

పోతనామాత్యుఁడు సంస్కృతము నాంధ్రీకరించుచోఁ దత్తత్సందర్భాను గుణంబులుగ వినువారి కెంతయు నానందంబు గలిగించునట్లు కొన్ని చోట్ల మూలము ననుసరించియుఁ గొన్ని యెడల శ్రీధరవ్యాఖ్య ననుసరించియుఁ గొన్ని తావుల మూలమునకంటె నధికంబుగాఁ బెంచియు వర్ణనంబు లెక్కువ చేసియుఁ గొన్ని చోట్ల మూలవ్యాఖ్యలరెంటి ననుసరించియుఁ గొన్నిపట్టుల నింపు గాకుండెనేని వదలియు నిట్లు పలువిధంబుల రచనానైపుణిం జూపి యున్నాఁడు. మూలము ననుసరించి యుండుటకు నిదర్శనములు.

శ్లో. సత్త్వం రజ స్తమ ఇతి ప్రకృతే ర్గుణా స్తై ర్యుక్తః పరః పురుష ఏక ఇహాస్య ధత్తే,
స్థిత్యాదయే హరివిరించి హరేతిసంజ్ఞాః శ్రేయాంసి తత్ర ఖలు సత్త్వతనోర్నృణాంస్యుః.
స్కం. 1. అ. 2. శ్లో. 24

పైశ్లోకమునకుఁ దెలుఁగు.

తరలము. పరమపూరుషుఁ డొక్కఁ డాద్యుఁడు పాలనోద్భవనాశముల్
సారిడిఁ జేయ ముకుందపద్మజశూలిసంజ్ఞలఁ బ్రాకృత
స్ఫురితసత్త్వరజస్తమంబులఁ బొందు నందు శుభస్థితుల్
హరి చరాచరకోటి కిచ్చు ననంతసత్త్వనిరూఢుఁ డై. స్కం. 1. ప. 60

శ్లో. భూయా ననుగ్రహ అహో భవతా కృతో మే
దండ స్త్వయా మయి భృతో యదపి ప్రలబ్ధుః,
న బ్రహ్మబంధుషు చ వాం భగవ న్నవజ్ఞా
తుభ్యం హరే శ్చ కుత ఏవ ధృతవ్రతేషు. స్కం. 4, అ. 7. శ్లో. 13

శ్లో. విద్యాతపోవ్రతపరాజ్ముఖతస్తు విప్రా న్బిభ్యత్తతత్త్వ మవితుం ప్రథనం త్వమస్రాక్
తద్బ్రహ్మణాఁ పరమ సర్వవిపత్ను పాసి పాలః పణూనివ విభో ప్రగృహీతదండః.
స్కం. 4. అ. 7. శ్లో. 14

పైశ్లోకములకుఁ దెలుఁగుపద్యములు.

క. విను నీ కపరాధుఁడ నగు, నను దండించు టిది దండనము గాదు మది
న్నను రక్షించుటగా మన,మునఁ దలఁతును దేవ యభవ పురహర రుద్రా.
స్కం. 4. ప. 159

సీ. అనఘాత్మ తగ నీవు నబ్జనాభుండును బరికింప బ్రాహ్మణాభాసు లైన
వారలయెడల నెవ్వలన నుపేక్షింప రఁట దృఢవ్రతచర్య లైనవారి
యెడ నీ కుపేక్ష యెక్కడిది సర్గాదిని నామ్నాయసంప్రదాయప్రవర్త
నము నెఱిఁగించుట కమర విద్యాతపోవ్రతపరాయణు లైనబ్రాహ్మణులను

తే. వరుసఁ బుట్టించితివి కాన వారి నెపుడుఁ, గేల దండంబుఁ బూని గోపాలకుండు
బలసి-గోవుల రక్షించుపగిది నీవు, నరసి రక్షించు చుందు గదయ్య రుద్ర.
స్కం. 4. ప. 160

శ్లో. యస్య భాసా సర్వ మిదం విభాతి సచరాచరమ్. స్కం. 10. ఆ. 13. శ్లో. 55

శ్లో. తతోఽతికుతుకో ద్వృత్యస్తిమితైకాదశేంద్రియః,
తద్ధామ్నాభూ దజ స్తూష్ణీం పూర్దేవ్యం తీవ పుత్రికా.స్కం. 10. ఆ. 12. శ్లో. 56

చ. ఏపరమేశు తేజమున నీసచరాచర మైనలోక ము
ద్దీపిత మయ్యె నట్టివిభు తేజముఁ గన్నులఁ జక్కఁ జూడఁగా
నోపక పారవశ్యమును నొందుచు సంస్తిమితాఖిలేంద్రియుం
డై పరమేష్టి యై మఱిచె నప్పుడు చిత్రపురూపుకైవడిన్. స్కం. 10. పూ. 540

శ్లో. అమ్బామ్బ హే వధూః పుత్రా వీరం మార్ష్ఠ శోచితుమ్,
రిపో రభిముఖే శ్లాఘ్యాః శూరాణాం వధ ఈప్సితః. స్కం. 7. అ. 2. శ్లో. 20

శ్లో. భూతానా మిహ సంవాసః ప్రపాయామివ సువ్రతే,
దైవే నైకత్ర నీతానా మున్మీ తానాం స్వకర్మభిః. స్కం. 7. అ. 2. శ్లో. 21

శా. నీరాగారనివిష్టపాంథులక్రియన్ నిక్కంబు సంసారసం
చారుల్ వత్తురు గూడి విత్తురు సదాసంగంబు లే దొక్కచో
శూరుల్ పోయెడిత్రోవఁ బోయెను భవత్సూనుండు దల్లీ మహా
శూరుం డాతఁడు తద్వియోగమునకున్ శోకింప నీ కేటికిన్. స్కం. 7. ప. 38

ఈక్రిందిశ్లోకములను నింపు నింపుటకై యెట్లు పెంచినాఁడో పరికించునది.

శ్లో. యతో న కశ్చి త్క్వచ కుత్ర విద్వాన్ దీన స్య వా త్రాన మలం సమర్థః,
విమోచితుం కామదృశాం విహార్క్రీడామృగో య న్నిగళో విసర్గః.
స్కం. 7. అ. 6. శ్లో. 25

శా. హాలాపానవిజృంభమాణమదగర్వాతీతదేహోల్లస
ద్బాలాలోకనశృంఖలానిచయసంబద్ధాత్ముఁ డై లేశమున్
వేలానిస్సరణంబు గానక మహావిద్వాఁసుఁడుం గామినీ
హేలాకృష్టకురంగశాబక మగున్ హీనస్థితిన్ వింటిరే. స్కం. 7. ప. 215

శ్లో. హిరణ్యకశిపుః—ప్రహ్లాద ఉచ్యతాం తాత స్వధీతం కించి దుత్తమమ్,
కాలే నైతావ తాయుష్మన్ య దశిష ద్గురో ర్భవాన్. స్కం. 7. అ. 5. శ్లో. 22

శ్లో. ప్రహ్లాదుః—శ్రవణం కీర్తనం విష్ణో స్మరణం పాదసేవనమ్,
అర్చనం వందనం దాస్యం సఖ్య మాత్మనివేదనమ్. స్కం. 7. అ. 5. శ్లో. 23

శ్లో ఇతి పుం సార్పితా విష్ణా భక్తి శ్చే న్నవలక్షణా,
క్రియతే భగవ త్యద్ధా త న్మన్యే ఒధీత ముత్తమమ్. స్కం. 7. అ. 5. శ్లో. 24

తెలుఁగున విస్తరింపఁబడి యెంతసొంపుగా వ్రాయఁబడినదో చూచునది

శా. చోద్యం బయ్యెడి నింతకాల మరిగెఁ శోధించి యే మేమి నం
వేద్యాంశంబులు సెప్పిరో గురువు లేవెంటం బఠింపించిరో
విద్యాసార మెఱుంగఁ గోరెద భవద్విజ్ఞాతశాస్త్రంబులో
బద్యం బొక్కటి సెప్పి సార్థముగఁ చాత్పర్యంబు భాషింపుమా. స్కం. 7. ప. 163

శా. నిన్నున్ మెచ్చురు నీతిపాఠమహిమన్ నీతోడిదైత్యార్భకుల్
గన్నా రన్నియఁ జెప్పనేర్తురు గదా గ్రంథార్థముల్ దమ్ములై
యన్నా యెన్నఁడు నీవు నీతివిదుఁ డౌ దంచున్ మహోవాంఛతో
నున్నాఁడన్ ననుఁ గన్నతండ్రి భవదీయోత్కర్షము ం జూపవే. స్కం. 7. ప. 164

శ. చదివించిరి నను గురువులు, చదివితి ధర్మార్థముఖ్యశాస్త్రంబులు నేఁ
జదివినవి గలవు పెక్కులు, చదువులలో మర్మ మెల్లఁ జదివితిఁ దండ్రీ.స్కం. 7. ప. 166

మ. తనుహృద్వాభషల సఖ్యమున్ శ్రవణమున్ దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం
బనునీతొమ్మిదిభక్తిమార్గముల సర్వాత్మున్ హరిన్ నమ్మి స
జ్జనుఁడై యుండుట భద్రమంచుఁ దలఁతున్ సత్యంబు దైతేయోత్తమా.స్కం. 7.ప.167

శా. అంభోదూయముల్ మహాబధిరశంఖారావముల్ మూకస
ద్బంధాఖ్యానముల్ నపుంసకవధూకాంక్షల్ గృతఘ్నావలీ
బాంధవ్యంబులు భస్మహవ్యములు లబ్ధద్రవ్యముల్ క్రోడస
ద్బంధంబుల్ హరిభక్తిపర్జితులకిక్తవ్యర్థసంసారముల్. స్కం. 7. ప. 168

సీ. కమలాక్షు నర్చించుకరములు కరములు శ్రీనాథువర్ణించుజిహ్వా జిహ్వా
... ...
కుంభీసిధవుఁ జెప్పెడిగురుఁడు గురుఁడు, తండ్రి హరిఁ జేరు మనియెడితండ్రి తండ్రి.
స్కం. 7. ప. 169

సీ. కంజాక్షునకుఁ గానికాయంబు కాయమే పవనగుంభితచర్మ భస్త్రి గాక
వైకుంఠుఁ బొగడని వక్త్రంబు వక్త్రమే ధుమధుమధ్వనితోడిఢక్క గాక
హరిపూజనము లేనిహస్తంబు హస్తమే తరుశాఖనిర్మితదర్వి గాక
కమలేశుఁ జూడనికన్నులు కన్నులే తనుకుడ్యజాలరంధ్రములు గాక
ఆ. చక్రిచింత లేనిజన్మంబు జన్మమే, తరళసలిలబుద్బుదంబు గాక
విష్ణుభక్తి లేనివిబుధుండు విబుధుఁడే, పాదయుగముతోడిపశువు గాక.స్కం. 7. ప. 170

సీ. సంసారదీమాతసంఘంబు విచ్చునే చక్రిదాస్యప్రభంజనము లేక
తాపత్రయాభీలదావాగ్ని లాఱునే విష్ణుసేవామృతవృష్టి లేక
సర్వంకషాఘౌఘజలరాసు లింకునే హరిమనీషాబడబాగ్ని లేక
ఘనవిపద్ధ్వాంతకారంబు లడఁగునే పద్మాక్షునుతిరవి ప్రభలు లేక
తే. నిరుపమాపునరావృత్తినిష్కలంక, ముక్తిసిధిఁ గానవచ్చునే ముఖ్యమైన
కార్ముకోదండచింతనాంజనము లేక, తామరసగర్భనకుమైన దానవేంద్ర. స్కం 7. ప.171

శ్లో. ఏతస్మి న్నంతరే విష్ణు స్సర్వోపాయవి దీశ్వరః,
యోషిద్రూప మనిర్దేశ్యం దధార పరమాద్భుతమ్. స్కం. 8. అ. 8. శ్లో. 40

శ్లో. ప్రేక్షణీయోత్పలశ్యామం సర్వావయవసుందరమ్,
సమానకర్ణాభరణం సుకపోలోన్న తాననమ్. స్కం. 8. అ. 8. శ్లో. 41

శ్లో. నవయౌవననిర్వృత్త స్తనభారకృశోదరమ్,
ముఖామోదానురక్తాళిహుంకారోద్విగ్న లోచనమ్. స్కం. 8. అ. 8. శ్లో. 42

శ్లో. బిభ్రత్పద్మకేశభారేణ మాలా ముత్ఫుల్లమల్లికామ్,
సుగ్రీవకంఠాభరణం సుభుజాంగదభూషణమ్. స్కం. 8. అ. 8. శ్లో. 43

శ్లో. విరజాంబరసంనీతనితంబద్వీపశోభయా,
కాఞ్చ్యా కపోల్లసద్వల్గుచలచ్చరణనూపురమ్. స్కం. 8. అ. 8. శ్లో. 44

శ్లో. సవ్రీడస్మితవిక్షిప్తభ్రూనిలాసావలోకనైః,
దైత్యయూథపచేతస్సు కామ ముద్దీపయ న్ముహుః. స్కం. 8. అ. 8. శ్లో. 45

సీ. మెత్తనియడుగుల మెఱుఁగారుజానువు లరఁటికంబములదో ర్మైనతొడలు
ఘన మగుజఘనంబుఁ గడులేఁతనడుమును బల్లవారుణకాంతిపాణియుగముఁ
గడుదొడ్డపాలిండ్లుఁ గంబుకంఠంబును బింబాధరముఁ జంద్రబింబముఖముఁ
దెలిగన్నుఁగవయును నలికుంతలంబులు బాలేందుసన్నిభఫాలతలము
తే. నమరఁ గుండలకేయూరహారకంక, ణాదులేపార మంజీరనాద మొప్ప
పల్లనవ్వులఁ బద్మదళాక్షుఁ డసుర, పతుల నడఁగింప నాఁడురూపంబుఁ దాల్చి.

స్కం. 8. ప. 301

సీ. పాలిండ్లపై నున్నపయ్యెద జాఱించు జాఱించి మెల్లన చక్క నొత్తుఁ
దళుక్కుదళుక్కునగండఫలకంబు లొలయించు నొలయించి కెంగేల నుజ్జగించుఁ
గడుమెఱుంగులు వాఱుకడకన్ను లల్లార్చు నల్లార్చి తెప్పల నండ గొలుపు
సవరనిదరహాసచంద్రికఁ జిలికించుఁ జిలికించి కెమ్మోవిఁ జిక్కుపఱచు
తే. దళితధమ్మిల్లకుసుమగంధమ్ము నెఱపుఁ, గంకణాదిఝణంకృతుల్ గడలుకొలుపు
నొడలికాంతులు పట్టు లే కులుకఁబాఱు, పన్నవలిపంపుఁబయ్యెద సొకళింప.

స్కం. 8. ప. 303

శ్లో. శ్రీశుకః—ఏవం గజేంద్రముపవర్ణితనిర్విశేషం బ్రహ్మాదయో వివిధలింగభిదాభిమానాః,
నైతే యదోపసృపు ర్నిఖిలాత్మకత్వా త్తత్రాఖిలామరమయో హరి రావిరాసీత్.

స్కం. 8. అ. 3. శ్లో. 30

శ్లో. తం తద్వ దా ర్త ముపలభ్య జగన్ని వాసః స్తోత్రం నిగమ్య దివిజైస్సహ సంస్తువద్భిః,
ఛందోమయేన గరుడేన స ఊహ్యమానశ్చక్రాయుధో ఒభ్యగమ దాశుయతో గజేన్ద్రమ్.

స్కం. 8. అ. 3 శ్లో. 31

శ్లో. సోఒన్తస్సరస్యురుబలేన గృహీత ఆర్తో దృష్ట్వా గరుత్మతివారిం ఖ ఉపాత్తచక్రమ్,
ఉత్క్షిప్య సాంబుజకరం గిర మాహ కృచ్ఛ్రా న్నారాయణాఖిలగురో భగవ న్నమస్తే.

స్కం. 8. అ. 3. శ్లో. 32

శ్లో. తం వీక్ష్య పీడిత మజ స్సహ సావతీర్య సగ్రాహ మాశు సరసః కృప యోజ్జహార,
గ్రాహాద్వి పాటితముఖాదరిణా గజేంద్రం సంపశ్యతాం హరిరమూముచదు స్రియాణామ్.

స్కం. 8. అ. 3. శ్లో. 33

పై శ్లోకములకు స్కం. 8. 93 వ పద్యము మొదలు 112 వ పద్యము దాక నత్యంతమనోహరంబుగ వ్రాయఁబడినది. వానియందుఁ గొన్ని

ఆ. విశ్వమయత లేమి వినయు నూరక యుండి, రంబుజాసనాదు లడ్డపడక
విశ్వమయుఁడు విభుఁడు విష్ణుండు జిష్ణుండు, భక్తియుతున కడ్డపడఁ దలంచె.

స్కం. 8. ప. 94

మ. అలవైకుంఠపురంబులో నగరిలో నామూలసౌధంబుదా
పల మందారవనాంతరామృతరసగ్రాహ్యం లేందుకాంతోపలా
త్పలపర్యంకరమావినోది యగునాపన్నప్రసన్నుండు వి
హ్వలనాగేంద్రము పాహి పాహి యనఁ గుయ్యాలించి సంరంభియై. స్కం. 8. ప. 95

మ. సిరికిం జెప్పఁడు శంఖచక్రయుగముం జేదోయి సంధింపఁ డే
పరివారంబును జీరఁ డభ్రగపతిం బన్నింపఁ డాకర్ణికా
తరధమ్మిల్లముఁ జక్క నొత్తఁడు వివాదప్రోత్థిక్షశ్రీకుచో
పరిచేలాంచల మైన వీడఁడు గజప్రాణావనోత్సాహి యై. ప. 96

శా. తాటంకాచలనంబులో భుజనటద్ధమ్మిల్లబంధంబులో
శాటీముక్తకుచంబులో నదృఢచంచత్కాంచిలో గీర్ణలా
లాటాలేపములో మనోహరకరాలగ్నోత్తరీయంబులో
గోటీందుప్రభలో నురోజభరసంకోచద్వలగ్నంబులోన్. ప. 102

క. అడిగెద ననిఁ కడువడిఁ జను, నడిగినఁ దను మగుడ నుడుగఁ డని నెడ నుడుగున్
ఎడవెడ చిడిముడి తడఁబడ, నడుగిడు నడుగిడదు జడిమ నడుగిడు నెడలన్. ప. 103

సీ. నిటలాలకము లంటనిపుర జుంజు మ్మని ముఖసరోజము నిండ ముసరుఁ దేంట్లు
నళులఁ జోపఁగఁ జిల్క లల్లనల్లన చేరి యోష్ఠబింబద్యుతు లూడియ నుఱుకు
శుకములఁ దోలఁ జక్రీ నములకు మందాకినీపాతీనలోక మెసఁగు
మీనపంక్తుల దాఁట మెయిదీఁగతో రాయశంపాలతలు మింట సరణిగట్టు

ఆ. శంపలను జయింప జక్రవాకంబుల్, కుచయుగంబుఁ దాఁకి క్రొవ్వ సూపు
మెఱత మొగిలుపిలిఁది మెఱుఁగుదీవయుఁబోలె, జలదవర్ణవేనుకఁ జనెదుసపుడు. ప.104

శ్లో. యజంతి యజ్ఞైః క్రతుభి ర్య మాదృతా భవంత ఆమ్నాయవిధానకోవిదాః,
స ఏష విష్ణు ర్వరదోఽస్తువా పున ర్దాస్యా మ్యుపై తీతి మోహితాం మునే.
స్కం. 8. అ. 20. శ్లో. 11

శ్లో. య ద వ్యసా వధత్రేణ మాం బధ్నీయా దనాగసమ్,
తథా వ్యేనం న హింసిష్యే ధృతబ్రహ్మతనుం హరిమ్. స్కం. 8. అ. 20. శ్లో. 12

మీఁది శ్లోకంబులకు నెంతసొంపుగాఁ బెంచి వ్రాసినాఁడో కనుంగొనునది.

క. ఉడుగనిక్రతువుల వ్రతములఁ, బొడగనఁ జననట్టిపొడవు పొడవునఁ గుఱు చై
యడిగెడి నఁట ననుబోఁటికి, నిడరాదె మహానుభావ యిష్టార్థంబుల్. స్కం. 8. ప. 591

కా.ఆదిక్ శ్రీసతికొప్పువైఁ దనువుపై నంసోత్తరీయంబువైఁ
బాదాబ్జంబులవైఁ గపోలతటివైఁ బాలిండ్లపై నూత్న మ
ర్యాదు జెందుకరంబు గ్రిందగుట మీఁ దై నాకరం బంట మేల్
గాదే రాజ్యము గీజ్యముక్ సతతమే కాయంబు నాపాయమే. స్కం. 8. ప. 592

మ. నిరయం బైన నిబంధమైన ధరణీనిర్మూలనం బైన దు
ర్మరణం బైనఁ గులాంత మైన నిజముక్ రానిమ్ము కానిమ్ము పో
హరుఁ డైనక్ హరి యైన నీరజభవుం డభ్యాగతుం డైన నౌఁ
దిరగక్ నేరమ నామజిహ్వ వినుమా ధీవర్య వే యేటికిన్. స్కం. 8. ప. 593

ఆ. నొడివినంతవట్టు నుసలక యిచ్చుచో, నేల కట్టు విష్ణుఁ డేటిమాట
కట్టెనేనిఁ దాన కరుణించి విడుచును, విడువకుండ నిమ్ము విమలచరిత.స్కం. 8. ప. 594

క. మేరువు దలక్రిం దైనను, భారావారంబు లింకఁ బాఱిన లోఁగో
ధారుణి రజ మై పోయినఁ, దారాధ్వము బద్ధ మైనఁ దప్పకయిత్తున్.స్కం. 8. ప. 595

మత్తకోకిలము. ఎన్నఁడుం బరు వేఁడఁ బోఁ డఁట యేకలుం డఁట కన్నవా
రన్నదమ్ములు నైన లే రఁట యన్నివిద్యలమూలగో
ష్ఠి న్నెఱింగిన ప్రౌఢగు జ్ఞఁట చేఁతు లొగ్గి వసింప నీ
చిన్నపాపని ద్రోసి పుచ్చుఁగఁ జిత్త మొల్లదు సత్తమా. స్కం. 8. ప. 596

శ్లో. ఏకాయనోఽసౌ ద్విఫల స్త్రిమూల శ్చతూరసగ పంచశిఫ ష్షడాత్మా,
సప్తత్వ గష్టవిటపో నవాక్షో దశచ్ఛదో ద్విఖగో హ్యాదివృక్షః.
స్కం. 10. అ. 2. శ్లో. 29

శ్లో. త్వ మేక ఏ వాస్య సతశ్చ ప్రసూతి శ్చ్వం సన్నిధానం త్వ మనుగ్రహశ్చ,
త్వన్మాయయా సంవృతచేతస స్త్వాం పశ్యంతి నానా న విపశ్చితో యే.
స్కం. 10. అ. 2. శ్లో. 30

సీ. ప్రకృతి యొక్కటి పాదు ఫలములు సుఖదుఃఖములు రెండుగుణములు మూఁడు వేళ్లు
తగురసంబులు నాల్గు ధర్మార్థముఖరంబు లెఱిఁగెడివిధము లై దింద్రియంబు
లాఱు స్వభావంబు లాఱోకమోహాదు లూర్తులు ధాతువు లొక్కయేడు
పైకొన లెనిమిది ప్రంగలు భూతంబు లైదు బుద్ధియు మనోహంకృతులును

తే. రంధ్రములు దొమ్మిదియుఁ గోటరములు ప్రాణ, పత్త్రదశకంబు దీవేళపక్షియుంగముఁ
గలుగుసంసారవృక్షంబు గలుగఁ జేయఁ, గావ నడఁగింప రాజ వొక్కఁడఁ బీవ.

స్కం. 10. పూ. ప. 91

శ్లో. దిశః ప్రసేదు ర్గగనం నిర్మ్మలోడుగణోదయమ్,
మహీమంగళభూయిష్ఠపుర్గ్రామ ప్రజాకరా. స్కం. 10. అ. 3. శ్లో. 2

శ్లో. నద్యః ప్రసన్నసలిలా హ్రదా జలరుహశ్రియః,
ద్విజాళికులసన్నాదస్తబకా వనరాజయః. స్కం. 10. అ. 3. శ్లో. 3

శ్లో. ననౌ వాయు స్సుఖస్పర్శః పుణ్యగంధవహ శ్శుచిః,
అగ్నయశ్చ ద్విజాతీనాం శాంతా స్తత్ర సమేధితాః. స్కం. 10. అ. 3. శ్లో. 4

శ్లో. మనాం స్యాసన్ ప్రసన్నాని సాధూనా మసురద్రుహామ్,
జాయమానే జనే తస్మి న్నేదు ర్దుందుభయో దివి. స్కం. 10. అ. 3. శ్లో. 5

సీ. స్వచ్ఛంబు లై పొంగె జలరాసు లేడును గలఘోషణముల మేఘుంబు లుఱమె
గ్రహతారకలతోడ గగనంబు రాజిల్లె దిక్కులు మిక్కిలి తెలివిఁ దాల్చెఁ
గమ్మని చల్లనిగాలి మెల్లన వీచె హోమానలంబు సెన్నొందె వెలిఁగెఁ
గొలఁకులు కమలాళికులము లై సిరినొప్పెఁ బ్రవిమలతోయ లై పాఱె నదులు

తే. వరపుర్గ్రామఘోష లై వసుధ యొప్పె, విహగరవపుష్పఫలముల వెలసె వనము
లలరసోనలు గురిసి రయ్యమరవరులు, దేవదేవుని దేవకీదేవి గనఁగ.

స్కం. 10. పూ. ప. 106

శ్లో. కాలేన వ్రజతా తాత గోకులే రామకేశవౌ,
జానుభ్యాం సహ పాణిభ్యాం రమమాణౌవిజహ్రతుః. స్క.ం.10. అ. 8 శ్లో. 22 మొదలు

శ్లో. గోప్యః కదాచన పృథక్పృథ గూహ్యాకృష్ణ మేత్యైకతైవ గదితుం ప్రసృతాస్తదాగాః,
దృష్ట్వాతదన్త్యథ తమేవ నిజా నదృష్ట్వా సర్వాశ్చతా నివవృతుః స్వగృహాక పలఙ్గాః.

స్కం. 10. అ. 8. శ్లో. 33 దాఁక కల

12 శ్లోకములకు మిక్కిలివిపులముగా నెంతయు మనోజ్ఞం బగునట్లు కల్పించి 46 పద్యముల వ్రాసియున్నాఁడు. వానియందుఁ గొన్ని యిటఁ దెల్పెదఁ:—

క. తడ వాడిరి బలకృష్ణులు, దడ వాడిరి వారిఁ జూచితగ రంభాదుల్
దడవాడి రయలు భయమునఁ, దడ వాడిరి మంతనమువఁ దపసులు కేడ్కొ.

స్కం. 10. పూ. ప. 290

సీ. తనువున నంటినధరణీపరాగంబు పూసినసెలిభూతిపూఁత గాఁగ
ముందఱి వెలుఁగొందుముక్తాలలామంబు తొగలసంగడికాని తునుక గాఁగ
ఫాలభాగంబుపైఁ బరఁగుకావిరిబొట్టు కామిని గెల్చినకన్ను గాఁగఁ
గంఠమాలికలోని ఘననీలరత్నంబు గమనీయమగు మెడకప్పు గాఁగ

ఆ. హారవల్లు లురగహారవల్లులు గాఁగ, బాలలీలఁ బ్రౌఢబాలకుండు
శివునిపగిది నొప్పె శివునికిఁ దనకును, భేదు లేమిఁ దెల్ప వెలయునట్లు. ప. 297

సీ. గోవల్లభుఁడ నేను గోవులు మీరని వడి అంకైవైచుచు వంగి యాడు
రాజ నే భటులు మీరలు రండు రండని ప్రార్థవంబునఁ బెక్కుపనులు వనుచు
నేఁ దప్కరుండ మీ రింటివారని నిద్ర వుచ్చి సొమ్ములు గొనిపోయి డాఁగు
నే సూత్రధారి మీ రిందఱు బహురూపు లని చెలంగుచు నాట లాడఁ బెట్టు
తే. మూల లుఱుకును దాఁగిలిమూఁత లాడు, నుయ్యెలల నూఁగుఁ బేబంతు లొనర వైచు
జారచోరులజాడలఁ జాల నిగుడు, శౌరి బాలురతో నాడుసమయమందు. ప. 305

క. ఆడం జని పీరలపెరుఁ, గోడక నీసుతుఁడు ద్రావి యొకయించుక తాఁ
గోడలిమూఁతిం జరిమినఁ, గోడలు మ్రుచ్చునుచు నత్త గొట్టె లతాంగీ. ప. 311

క. వేలుపులటె నాకంటెను, వేలుపు మఱి యెవ్వఁ డనుచు వికవిక నగి మా
వేలుపులగోడపై నో, హేలావతి నీతనూజుఁ డెంగిలిఁ జేసెన్. ప. 313

క. తెఱవ యొకతె నిద్రింపఁగ, నెఱిఁ గట్టినవలువ వీడ్చి నేటగుతేలుం
గఱిపించి నీకుమారుఁడు, వెఱచుచు నది పఱువ నగియె విహితమె సాధ్వీ. ప. 324

సీ. కలకంఠి మావాడ గరితల మెల్ల నీపట్టి రాఁ గలఁ డని పాలుపెరుఁగు
లిండ్లలోపల నిడి యే మెల్లఁ దనత్రోవఁ జూచుచో నెప్పుడు సొచ్చినాఁడొ
తలుపులముద్రలుఁ దాళంబులును బెట్టి యున్నచందంబున నున్న వరయ
నొకయింటిలో నాడు నొకయింటిలోఁ బాడు నొకయింటిలో నవ్వు నొకటఁ దిట్టు
ఆ. నొకట వెక్కరించు నొగ్గొకచో మృగ, పక్షిఘోషణములు పరఁగఁ జేయు
నిట్టు సేసి వెనుక నెక్కడఁ బోవునో, కానరాఁడు రిత్తకడవ లుండు. ప. 327

క. ఓయమ్మ నీకుమారుఁడు, మాయిండ్లను బాలుఁ బెరుఁగు మననీఁ డమ్మా
పోయెద మెక్కడికైనను, మాయన్నలసురభు లావ మంఱులవాణీ. ప. 329

శ్లో. అంతర్హితే భగవతి సహసైవ వ్రజాంగనాః,
అతప్యంస్తమచక్షాణాః కరిణ్య ఇవ యూథపమ్. శ్లో. 1

శ్లో. గత్యానురాగస్మితవిభ్రమేక్షితై ర్మనోరమాలాపవిహారవిభ్రమైః,
ఆక్షిప్తచిత్తాః ప్రమదా రమాపతే స్తాస్తా విచేష్టా జగృహు స్తదాత్మికాః. శ్లో. 2

... ...

శ్లో. పునః పులిన మాగత్య కాళింద్యాః కృష్ణభావితాః,
సమవేతా జగుః కృష్ణం తదాగమనకాంక్షితాః. స్కం. 10. అ. 30. శ్లో. 46

మీఁదియధ్యాయములోని 46 శ్లోకములను 1006 మొదలు 1030 దాఁకఁ బద్యములు మిక్కిలి హృద్యంబులుగా రచియింపఁబడినవి. అందుఁ గొన్ని యిచ్చట నుదాహరించెద.

సీ. పున్నాగ కానవే పున్నాగవందితుఁ దిలకంబ కానవే తిలకనిటలు
ఘనసార కానవే ఘనసారశోభితు బంధూక కానవే బంధుమిత్రు
మన్మథ కానవే మన్మథాకారుని వంశంబ కానవే వంశధరునిఁ
జందన కానవే చరణసరసిజులుఁ గుంకుమ కానవే కుచదరథను

తే. నింద్రభూజమ కానవే యింద్రవిభవుఁ, గువలవృక్షమ కానవే కువలయేశుఁ
బ్రియకపాదప కానవే ప్రియహారు, ననుచుఁ గృష్ణుని వెదకి రయ్యబ్జముఖులు.
స్కం. 10. పూ. ప. 1008

(మీఁదిపద్యము నన్నయభట్టు రచియించినభారత మారణ్యపర్వము ద్వితీయాశ్వాసములోని యీక్రింది పద్యము ననుకరించుచ ట్లున్నది.

సీ. సహకార మల్పియసహకారుఁ బున్నాగ పున్నాగుఁ దిలక భూభువనతిలకుఁ
జందన బుష్పహరిచందనుఁ బుష్పితాశోక సుహ్యాజ్జనశోకదమను
వకుళ కుబ్జకదీపకు విభీతక భయభీతార్తిహరు నలుఁ బ్రీతితోడఁ
గానరే కానరే కాన లాకోత్తరు నని మ్రానిమ్రానికి నరిగి యరిగి

ఆ. యడుగు నడుగు లెండవడిఁ బురపురఁ బొక్క, సిర్ష్టరాంతరముల నిలుచుఁ బొలుచుఁ
దరుల గిరులయెడల నురుగుహాంతరములఁ, దొంగి తొంగి చూచుఁ దోయజాక్షి. ప. 49)

ఉ. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు కృపారసంబు వైఁ
జల్లెడువాఁడు మ్రోలిపరిసర్పితపింఛమువాఁడు నవ్వు రా
జిల్లెడుమోమువాఁ డొకఁడు చెల్వలమానధనంబుఁ దెచ్చెనో
మల్లియలార మీపొదలమాటున లేఁడుగదమ్మ చెప్పరే. స్కం. పూ. ప. 1010

సీ. మాసివీమన్మథు మాధవుఁ గానరే సలితోదారవత్సకములార
సలితోదారవత్సకవైరిఁ గానరే సుందరోన్నతలతార్జునములార
సుందరోన్నతలతార్జునభంజుఁ గానరే ఘనతరలసదశోకంబులార
ఘనతరలసదశోకమూర్ధ్నిఁ గానరే నవ్యరుచిరకాంచనంబులార

ఆ. నవ్యరుచిరకాంచనకిరీటుఁ గానరే, గహనపదవికురవకంబులార
గహనపదవికురవకనివాసిఁ గానరే, గణికలార చారుగణికలార. ప. 1012

సీ. అజ వందనందనుం డంతర్హితుం డయ్యెఁ బాటలీతరులార పట్టరమ్మ
హేలావతులఁ గృష్ణ యేల పాసితి వని యైలేయలతలార యడుగరమ్మ
వనజాతుఁ డిచటికి వచ్చి ఱాఁగఁడుగదా చూతమంజరులార చూడరమ్మ
మానినీమదనుతో మారాక యెఱిఁగించి మాధవీలతలార మనుపరమ్మ

ఆ. జాతిసతులఁ బాయ నీతియే హరి కని, జాతులార దిశలఁ జాటరమ్మ
కదళులార పోయి కదలించి శిఖిపించ, జూటుఁ దెచ్చి కరుణఁ జూపరమ్మ. ప. 1013

సీ. పూతన యై యొక్కపొలఁతి చరింపంగ శౌరి యై యొకకాంతచన్ను గుడుచు
బాలుఁ డై యొకభామ పాలకు నేడ్చుచో బండి నే ననులేమఁ బాఱఁదన్ను
నుడిగాలి నని యొక్కసుందరి గొనిపోవ హరి నని వర్తించు నబ్జముఖియు
ఱువఁడ నే నని యొక్క పడఁతి సంరంభింపఁ బద్మాక్షుఁ డనుకొమ్మ పరిభవించు

ఆ. నెలమి రామకృష్ణ లింతు లిద్దఱు గాఁగ, గోపవత్సగణము గొండ అగుదు
రసురవైరి ననుచు నబల యొక్కతె చీరుఁ, బసుల మనెడిసతుల భరతముఖ్య. ప. 1019

సీ. కొమ్మకుఁ బువ్వులు గోసినాఁ డిక్కడ మొనసి పాదాగ్రంబు మోపినాఁడు
బలి నెత్తుకొని వేడ్క జరిగినాఁ డిక్కడఁ దృణములోఁ దోఁపదు తెలివళాడ

ప్రియకు ధమ్మిల్లంబు పెట్టినాఁ డిక్కడఁ గూర్చున్నచో టిదె కోమరుమిగులు
వింతికిఁ గెమ్మోవి యిచ్చినాఁ డిక్కడ వెలఁది నిక్కినగతి విశద మయ్యె
ఆ. సుధతితోడ నీరు సొచ్చినాఁ డిక్కడఁ, బొచ్చి తా వెడలినచోటు లమరెఁ
దరుణిఁ గాముకేళిఁ దనిపినాఁ డిక్కడ, వనఁగి పెనఁగి యున్నయంద మొప్పె. ప. 1026

పీ. ఈచరణంబులే యిందుమనిభానన సనకాదిమునియోగసరణి నొప్పు
నీపాదతలములే యెలనాఁగ శ్రుతివధూసీమంతవీథులఁ జెన్నుమిగులు
నీపదాబ్జంబులే యిభకులో త్తమయాన పాలేటిరాచూలిపట్టుఁగొమ్మ
లీసుందరాంఘ్రులే యిందీవరేక్షణ ముక్తికాంతామనో మోహనంబు

ఆ. లీయడుగులరజమె యింతి బ్రహ్మేశాది, దివిజవరులు మూలిదిశలఁ దాల్తు
రనుచుఁ గొంద ఱబల లజ్జాక్షుఁ డేఁగిన, క్రమముఁ గనియు నతనిఁ గానరైరి. ప. 1029

పీ. ఈపాదరింటిలో నిందాఁక గృష్ణుండు నాతోడ మన్మథనటన మాడె
నియ్యాల మగుచోట నిందాఁక జెలువుండు గాఢంబుగా నన్నుఁ గ్రోఁగిలించె
నీమహీజమునీడ నిందాఁక సుభగుండు జిట్టంటుచేఁతల సిగ్గుగొనిమె
నీపుష్పలతపొంత నిందాఁక దయితుండు ననుఁ డాసి యధరపానంబు సేసె

ఆ. నీప్రసూనవేది నిందాఁక రమణుండు, గుసుమదామములను గొప్పుఁ దీర్చె
ననుచుఁ గొంద ఱతివ లంభోజనయనుని, పూర్వలీలఁ దలఁచి పొగడి రధిప. ప. 1033

శ్లో. విషజలాశయా ద్వ్యాళరాక్షసా ద్వర్షమారుతా ద్వైద్యుతానలాత్,
వృషమయాత్మజా ద్విశ్వతోభయా దృషభ తే వయం రక్షితా ముహుఃి.
స్కం. 10. అ. 31. శ్లో. 3

ఆ. విషజలంబువలన విషధరదానవు, వలన కాలవానవలన వహ్ని
వలన మున్న వానివలనను రక్షించి, కుసుమశరునిచారిఁ గూల్పుఁ దగున. ప. 1038

శ్లో. విరచితాభయం వృష్ణిధుర్యతే శరణ మీయుషాం సంసృతే ర్భయాత్,
కరసరోరుహం కాంతకామదం శిరసి ధేహిన శ్శ్రీకరగ్రహమ్. స్కం. 10. అ. 31. శ్లో. 5.

ఆ. చరణసేవకులకు సంసారభయమును, బాపి శ్రీకరంబు పట్టు గలిగి
కామదాయి యయినకరసరోజంబు మా, మస్తకముల నునిచి మనుపు మీశ. ప. 1040

శ్లో. దినపరిక్షయే నీలకుంతలై ర్వనరుహాననం బిభ్ర దావృతం,
ఘనరజస్వలం దర్శయ న్ముహు ర్మనసి న స్మరం వీర యచ్ఛసి.
స్కం. 10. అ. 31. శ్లో. 12

ఉ. మాపటివేళ నీవు వనమధ్యము వెల్వడి వచ్చి గోప్పుద
ప్రాపితధూళిధూసరితభాసితకుంతల మై సరోరుహో
ద్దీపిత మైననీమొగము ధీరభనో త్తమ మాకు వేడ్కతోఁ
జూపి మనంబులఁ మరునిఁ జూపుదు గాదె క్రమక్రమంబునఁ. ప. 1047

శ్లో. శ్రీశుకః.—రా జాసీ ద్భీష్మకో నామ విదర్భాధిపతి ర్మహాఁ,
తస్య పఞ్చాభవ న్పుత్రాః కన్యైకా చ వరాననా. స్కం. 10. అ. 52. శ్లో. 21

... ...

బ్రాహ్మణుఁ—ఇ ల్యేతే గుహ్యాసందేశా యదుదేవ మ యాహృతాఃి,
విమృశ్య కృత్యం యచ్చాత్ర క్రియతాఁ తదనంతరమ్. స్క్రం. ౧౦. అ. 52. శ్లో. 46
మీఁది యిరువదియాఁటశ్లోకములకు వీనుల విందుగాఁ జిత్రకల్పనలతోఁ
భద్యంబులు వ్రాయఁబడి యున్నవి. చూడుఁడు.

సీ. చేర్చోర బొమ్మలచెండ్లిండ్లు సేయుఁచు నబలలతోడ వియ్యంబు లందు
గుజ్జెనగూళ్ళను గొమరొప్ప వండించి చెలులకుఁ బెట్టించుఁ జేలువు మెఱసి
రమణీయమందిరారామదేశంబులఁ బువ్వుదీఁగెలకును బ్రోది వెట్టు
సదమలమణిమయసౌధభాగంబుల లీలతో భర్మడోలికల నూఁగు
తే. బాలికలతోడఁ జెలరేఁగి బంతు లాడు, శారికాకీరపం క్తికిఁ జదువు నెప్పు
బర్హిసంఘములకు మురిపములు గఱపు, మదమరాళంబులకుఁ జూపు మందగతులు. ప. 1688

సీ. దేవకీసుతుకోర్కి తీఁగెలు వీడంగ వెలఁదికి మైదీఁగ వీడఁ దొడఁగెఁ
గమలనాభునిచిత్తకమలంబు వికసింపఁ గాంతి నింతికి ముఖకమల మొప్పె
మధువిరోధికి లోన మదనాగ్ని పొడచూపఁ బొలఁతికిఁ జనుదోయి పొడవుసూపె
శౌరికి ధైర్యంబు సన్న మై డయ్యంగ జలజాక్షి మధ్యంబు సన్నమయ్యె
ఆ. హరికిఁ బ్రేమబంధ మధికంబు గాఁ గేశ, బంధ మధిక మగుచు బాల కమరెఁ
బద్మనయనువలనఁ బ్రమదంబు నిండార, నెలఁత యౌవనంబు నిండి యుండె. వ. 1690

సీ. ఏనీగుణములు గర్జేంద్రియంబులు సోఁక దేహతాపంబులు దీటి పోవు
నేవిశుభాకార మీక్షింపఁ గన్నుల కఖిలార్థలాభంబు గలుగు చుండు
నేనీచరణసేవ లేప్రొద్దుఁ జేసిన భువనోన్నతత్వంబుఁ బొందఁ గలుగు
నేనీలవన్నామ మేప్రొద్దు భక్తితోఁ దడవిన బంధసంతతులు వాయు
తే. నట్టినీయందు నాచిత్త మనవరతము, నచ్చియున్నది నీయాన నాన లేదు
కరుణఁ జూడుము కంసారి ఖలవిదారి, శ్రీయుతాకార మానినీచిత్తచోర. ప. 1702

సీ. లోపలిసౌధంబులోన వర్తింపంగఁ దే వచ్చునే నిన్నుఁ జెత్తునేనిఁ
గావలివారలఁ గలబంధువులఁ జంపి కాని తేరా దని కమలనయన
భావించితేని నుపాయంబు సెప్పెద నాలింపు కులదేవయాత్రఁ జేసి
వగరంబు వెలువడి నగజాతకును మ్రొక్కఁ బెండ్లికి మునుపడఁ బెండ్లికూఁతు
తే. నెలమి మావారుఁ బంపుదు రేను నట్ల, పురము వెలువడి యేతెంచి భూతనాథు
పతికి మ్రొక్కుంగ నీవు నాసమయమందు, వచ్చి కొనిపొమ్ము నన్ను నవార్యచరిత. ప. 1707

సీ. ప్రాణేశ నీమంజుభాషలు వినలేనికర్ణరంధ్రంబులకలిమి యేల
పురుషరత్నము నీవు భోగింపఁగా లేనితనులతపలనిసౌందర్య మేల
భువనమోహన నిన్నుఁ బొడగానఁగా లేనిచక్షురింద్రియములసత్త్వ మేల
దయిత నీయధరామృతం బానఁగా లేనిజిహ్వకు ఫలరససిద్ధి యేల
ఆ. నీరజాతనయన నీవనమాలికా, గంధ మబ్బ లేనిఘ్రాణ మేల
భవ్యచరిత నీకు హాస్యంబు సేయని, జన్మ మేల యెన్నిజన్మములకు. ప. 1709

సీ. పల్లవవైభవాస్పదములు పదములు గనకరంభాతిరస్కారు లూరు.
లరుణప్రభామనోహరములు గరములు గంబుసౌందర్యమంగళము గళము
మహితభావాభావమధ్యంబు మధ్యంబు చక్షురుత్సవదాయి చన్నుదోయి
పరిహసితార్ధేందుపటలంబు నిటలంబు జితమత్తమధుకరశ్రేణి వేణి
ఆ. భావజాశుగములప్రాపులు చూపులు, కుసుమశరునివింటికొమలు బొమలు
చిత్తతోషణములు చెలువభాషణములు, జలజనయనముఖము చంద్రసఖము ప. 1711
ఉ. ఆయెలనాఁగ నీకుఁ దగు నంగనకుం దగు దీవు మాయుపా
ధ్యాయులయాన పెండ్లి యగుఁ దప్పదు జాడ్యము లేల నీవు నీ
తోయముపారిఁ గూడుకొని తోయరుహాననఁ జెత్తుగాని వి
చ్ఛేయము శత్రులక్ నుఱుము సేయము సేయము శోభనం బిలన్. ప. 1712

శ్లో. తం విలోక్యాచ్యుతో దూరాత్ప్రేమాపర్యంక మాస్థితః,
సహసోత్థాయ చాభ్యేత్య దోర్భ్యాం పర్యగ్రహీన్ముదా. స్కం. 10. ఆ. 80. శ్లో. 18

పై శ్లోకమునకుఁ దెనుఁగున నెంతవిపులముగా వ్రాసియున్నాఁడో చూచునది.

మ. కని డాయం జనునంతఁ గృష్ణుఁడు దళత్కంజాక్షుఁ డప్పేదవి
ప్రుని న్శ్రాంతదరిద్రపీడితుఁ గృశీభూతాంగు జీర్ణాంబర్
ఘనతృష్ణాతురఁ జిత్తు హాస్యనిలయుఁ ఖండోత్తరీయుం గుచే
లుని నల్లంతనె చూచి సంభ్రమవిలోలుం డై దిగెం దల్వమున్. స్కం. 10. ప.980
క. కర మర్థి నెమరుగాఁ జని, పరిరంభణ మాచరించి బంధుస్నేహ
స్ఫురణం దోడ్తెచ్చి సమా, దరమునఁ గూర్చుండఁ బెట్టెఁ దనతల్పమునన్. స్కం. 10. 981

శ్లో. అపి న స్మనర్యతే బ్రహ్మ న్వ్యత్తం నివసతాం గురౌ,
గురుదారై శ్చోదితానా మింధనాయ వనే క్వచిత్. స్కం. 10. ఆ. 80. శ్లో. 35

శ్లో. ప్రవిష్టానాం మహారణ్య మపర్తౌ సుమహా ద్విజ,
వాతవర్ష మభూ త్తీవ్రం నిష్ఠురా స్మనయిత్నవః. స్కం. 10. ఆ. 80. శ్లో. 36

శ్లో. సూర్య శ్చాస్తంగత స్తావ త్తమసా చావృతా దిశః,
నిమ్నం కూలం జలమయం న ప్రాజ్ఞాయత కించన. స్కం. 10. ఆ. 80. శ్లో. 37

శ్లో. వయం భృశం తత్ర మహానిలాంబుభి ర్నిహన్యమానా ముహు రంబుసంప్లవే,
దిశో విదంతో ఒథ పరస్పరం వనే గృహీతహస్తాః పరిబభ్రి మాతురాః.
స్కం. 10. ఆ. 80. శ్లో. 38

శ్లో. ఏత ద్విదిత్వా ఉదితే రవౌ సాందీపని ర్గురుః,
అన్వేషమాణో న శ్శిష్యా నాచార్యోఒపశ్య దాతురాన్. స్కం. 10. ఆ. 80. శ్లో. 39

పై శ్లోకములవిషయ మెంతవిరివిగా వర్ణింపఁబడినదో కనుంగొనునది.

సీ. ఘుమఘుమారావసంకులఘోరజీమూతపటలసంఛన్నాభ్రభాగ మగుచుఁ
బటులఝంఝూనిలోత్కటసముద్భూతనానావిధజంతుసంతాన మగుచుఁ
జండదిగ్వేదండతుండనిభాఖండవారిధారాపూర్ణవసుధ యగుచు
విద్యోతమానోగ్రఖద్యోతకిరణజిద్విద్యుద్ద్యుతిచ్ఛటావిభవ మగుచు

తే. నడరి జడి గురియఁగ నిసుఁ డస్తమింప, భూరిసీరంధ్రనిబిడాంధకార మేచి
సూచికాభేద్య మై వస్తుగోచరంబు, కాసియ ట్లుండ మనము నవ్వానఁ దడిసి.

స్కం. 10. ఉ. ప. 999

తే. బయలు గొందియఁ బెనుమిట్టు పల్ల మంబు, రహితసహితస్థలంబు లేర్పఱుప రాక
యున్నయత్తఱి మనము నొండొరులచేతు, లూఁతగాఁ గొని నడచుచు నుండు నంత.

స్కం. ఉ. ప. 1000

క. బిసబిస నెప్పుడు నుడుగక, విసరెడివలిచేత వడఁకు విడువక మనమం
బస చెడి మార్గముఁ గానక, మసలితి మంతటను నంతమంతుఁడు దోఁచెన్.

స్కం. 10. ఉ. ప. 1001

క. తెలతెలవాజొడివేళం, గలకల మని పలికెఁ బక్షిగణ మెల్లెడలన్
మిలమిలని ప్రొద్దుపొడుపున, ధళధళ మనుమెఱుఁగు దిగ్వితానము నిండెన్.

స్కం. 10. ఉ. ప. 1002

క. అప్పుడు సాందీపని మన, చొప్పరయుచు వచ్చి వానసోఁకునను వలిం
దెప్పిలిలుటఁ గని ఖేదం, బుప్పతిలం బలికె నకట యోపటులారా.

స్కం. 10. ఉ. ప. 1003

ఇట్లు భాషాంతరీకరణ మెంతయు మనోజ్ఞ మై సొంపారు చుండు.

ఇప్పోతన సహజపాండిత్యం డగుటంజేసి లక్షణగతదోషంబులు గొన్ని తమయంతన గ్రంథమునందుఁ బ్రయుక్తము లై యుండవచ్చును. లఘ్వులఘురేఫ మైత్రియు నితఁడు సమ్మతింపఁ డని కూచిమంచితిమ్మకవి యట్లు మనమునఁ దలంప వచ్చునుగాని యూరసి చూచిన నాతండు రెండును గలిపియే యుండు నని పండితు లకుఁ గొందఱకుఁ దోఁపక మానదు. కూచిమంచితిమ్మకవి,

సీ. అఖిలవేదాంతవిద్యారహస్యవిదుండు సహజపాండిత్యవిశారదుండు
మత్తక్షితీశాధమస్తోత్రవిముఖుండు శంభుపదాబ్జపూజారతుండు
పటుతరకవితావిభాసితప్రముఖుండు సకలాంధ్రలక్షణచక్రవర్తి
రఘుకులేశనిదేశరచితమహాభాగవతపురాణుఁడు పుణ్యవర్ధనుండు

తే. బుధజనసహితుండు బమ్మెరపోతనకవి, యెన్న రేఫఱకారంబు లెఱుఁగఁ డనుచు
నజ్ఞు లూకగొంద ప్రాడుదు రామహాత్ము, కవిత కెందును లోపంబు గలుగ దధిప.

ఆ. కామనూరి యప్పకవి యహోబలపతి, ముద్దురాజురామముఖ్యు లెల్లఁ
బోతరాజుకబ్బమున ప్రాలు రేఫలుఁ, గడిసె నంచుఁ జెప్పి రది హుళిక్కి.

అని సిద్ధాంతీకరించినప్రకార మితఁడు కొన్ని చోట్ల లఘ్వులఘురేఫములు గలుపక ప్రాసాదులఁ గూర్చియున్నాఁడు. అయ్యాది ప్రాసములందు నితనికి మిక్కిలి యభి రుచి గలిమిఁజేసి యట్లు రెంటిని గలుపక వ్రాసినాఁడే గాని రెంటిని గలుపఁగూడ

దనునియతిం జేసి కాదు. కావునసే యక్కడక్కడ రెంటిని గలిపియున్నాఁడు. ఈయభిప్రాయమే సూచించునట్లు కాకునూరి యప్పకవి దనగ్రంథమందు,

ఉ. బమ్మెరపోతరాజకృతభాగవతంబు సలక్షణంబు గా
కిమ్మ హి నేమిటం గొదవ యెంతయు నారసి చూడఁగాను రే
ఫమ్ములు లాలునుం గలిసి ప్రాసము లైనకతంబునంగదా
యిమ్ముల నాదిలాక్షణికులెల్లరు మాని రుదాహరింపఁగన్.

అని యుదాహరించి యున్నాఁడు. లఘ్వలఘురేఫములు గలుప కుండుటకు నెన్నియే నుదాహరణములు గలవు. కలిపి యుండుటకుఁ గొన్నిపద్యముల నిందుదాహరించెద.

చ. హరిఁ బరమాత్మ నచ్యుతు ననంతునిఁ జిత్తములం దలంచి సు
స్థిరత వివేకసౌఖ్యములఁ జెందినధీనిధు లన్యకృత్యము
ల్మఱచియుఁ జేయ నొల్లరు తలంచిన నట్టిద యీ సురేంద్రుఁడుం
బరువడి నుయ్యి ద్రవ్వనె పిపాసితుఁ డై సలిలాభిలాషతన్. స్కం. 2. ప. 209

చ. నరవర వేణుజానలవినష్టమహాటవిమాడ్కిఁ బాండుభూ
వరధృతరాష్ట్రసూను లనివార్యనిరూఢి విరోధ మెత్తి యొ
డొరుల జయింపఁ గోరి కదనోర్వీఁ గురుక్షితిపాలముఖ్యు లం
దఱు మృతు లాటయుఁ విని ఘనంబుగ శోకనిమగ్నచిత్తుఁ డై. స్కం. 3. ప. 43

క. మఱునాఁడు రేపకడ భా,సురపుణ్యుఁడు ఘనుఁడు మధునిషూదనచరణ
స్మరణక్రీడాకలితుఁడు, దరియించెం గలుషగహనదహనన్ యమునన్. స్కం. 3. ప. 170

క. తెఱఁగొప్ప నఖిలవిశ్వముఁ, బురుషోత్తముమాయచేతఁ బుట్టుం బెరుఁగున్,
విరతిం బొందుచు నుండుం, గరమర్థిన్ భూతభావికాలములందున్. స్కం. 3. ప. 43

మ. చిరభాగ్యోదయ దేవదేవ లలితశ్రీవక్షలక్ష్మాంగ యీ
వరవిప్రానుపదైకపుణ్యరజమే వర్ణింప నీమేని కా
భరణం బంటివి సర్వలోకులకు విప్రశ్రేణిమాహాత్మ్య మీ
వెఱుఁగం జెప్పుటకై ధరించితిగదా యెన్నం బవిత్రాకృతిన్. స్కం. 3. ప. 574

క. నెఱి నట్టిజలజభవునకుఁ, గర మంతఃకరణగాత్రకము లై వరుసం
బరఁగిన బ్రహ్మకవిత్రము, లరయ రమాధీశ్వరునకు నవసీయంబుల్. స్కం. 3. ప. 779

ఇవి గాక తృతీయస్కంధమునందు 33, 68, 809, 973, పద్యములలో నిట్టి ప్రాసములు గలవు.

క. మఱియును నమ్మహితాత్మని, చరణసరోజాతయుగము సకలజగంబుల్
నెఱిఁ గొలువఁ గోరకోర్కలు, దరమిడివర్షించు నతనిఁ దగునే తెగడన్. స్కం. 4. ప. 88

క. కరమనురక్తిని మోము ని,విరి తద్వ్యాత్తాంత మెల్ల వెలఁదులు నంతఁ
బురవాసులుఁ జెప్పిన విని, పఱపుగ నిట్టూర్పు లెసఁగ బాష్పాకుల యై. స్కం. 4. ప. 225

చ. పరువడి నష్టలోకపరిపాలకముఖ్యవిభూతియుక్తుఁ డై
పరఁగి నృపాసనంబున విభాసితుఁ డౌట స్వభావసిద్ధ మై
వఱలుమహావలేపమున వారక సంతతమాననీయస
త్పురుషులనెల్ల నెందుఁ బరిభూతులఁ జేయించు నుండె నిచ్చలున్. స్కం. 4. వ. 411

చ. మఱియును నతండు భూగగనమార్గములం దొకవేళ నొక్కఁడే
యరదము నెక్కి త్రుమ్మరు నిరంకుశవృత్తిఁ జరించు మత్తసిం
ధురవిభుపోల్కి సత్పురుషదూషితవర్తన నొప్పుచున్ నిరం
తరసుజనాపరాధకృతితత్పరమానసుఁ డై క్రమంబునన్. స్కం. 4. ప. 412

ఇవిగాక చతుర్థస్కంధమునందు 75, 95, 112. 195, 284, 285, 416, 520, 651, 924 పద్యములలో నిట్టి ప్రాసములు గలవు.

క. పురిలోన వృషలపతి దా, నరుదుగ సంతానకాముఁ డై వేడుకతోఁ
బురుషుఁ డగుపశువుఁ గాళికిఁ, దఱుముక కొని పోవఁ బశువు దలఁగిన భృత్యుల్.
స్కం. 5. ఆ. 1. ప. 129

సీ. మఱియంను నామేరుగిరి లక్షయోజనోన్నత మగుచుండి యానడిమిదళము...
స్కం. 5. ఆ. 2. ప. 19

ఇందు బ్రథమపాదార్థమందు ప్రాసయతి.

క. కర మనురాగంబున నీ,ధరణీమండలముసంవిధానం బెల్ల
న్నెఱిఁగించితి నింతియ కా, దెఱిఁగించెద సర్గమానమెల్ల నరేంద్రా. స్కం.5.ఆ.2.ప.:76

ఇవి గాక పంచమస్కంధమునందు ఆ. 2 లో 5, 103 పద్యములలో నిట్టి ప్రాసంబులు గానంబడును.

చ. సురవరు లేయంబాణములు సూడ్కి కగోచర మై నభస్థ్సలం
బఱిమఱిఁ గప్పి రేసి దివసాంతముఁ జేసినలీల నాసురీ
శ్వరబలయూథవీరులును సాయకపంక్తులచేత వాని రూ
పఱి శతధూళి జేసి పఱి పైనతమం బొనరించి రార్చుచున్. స్కం. 6. ప. 364

క. దురమునఁ గైదువు వదలిన, శర ణన్నను వైరిజనులఁ జంపరు వీరుల్
వెఱఁగంద నేల కులిశము, కర మరుదుగఁ బుచ్చికొనుము కాచితి నిం ద్రా: స్కం.6.ప.410

ఇవికాక షష్ఠస్కంధమునందు 57, 265 పద్యములలో నిట్టిప్రాసములు గనఁ బడుచున్నవి.

ఉ. పాఱఁడు లేచి దిక్కులకు బాహువు లొడ్డఁడు బంధురాజిలోఁ
దూఱఁడు ఘోరకృత్య మని దూఱఁడు తండ్రిని మిత్రవర్గమున్
బీరఁడు మాత్సర్యసంఘము వసించుసువర్ణగృహంబులోనికిం
దాఱఁడు కావరే యనఁడు తాపము నొందఁడు కంటగింపఁడున్. స్కం. 7. ప. 194

చ. ఎఱుఁగఁడు జీవనౌషధము లెవ్వరు భర్తలు లేరు బాధలం
బరలఁడు సైజతేజమునఁ దథ్యము జాడ్యము లేదు మిక్కిలిన్

మెఱయఁచు నున్నవాఁ డొకఁ డేషము చైన్యము నొందఁ డింక నే
తెఱఁగునఁ ద్రుంతు వేసరితి దివ్యము పిన్నిప్రభావ మెట్టిదో. స్కం. 7. ప. 202

క. మఱియఁను జల ముడుగక వెసఁ, దరుచరుఁ డొకతరుఁవు వ్రేయఁ దాలాంకుం డా
తరువును దునిమిన వెండియఁ, దొరఁగించెఁ గుజంబు లతఁడు దోడ్తోఁ దునుమన్.
స్కం. 10. ఉ. ప. 553

క. హరిరాక యెఱిఁగి ధర్మజుఁ, డఱలేని ముదంబుతోడ ననుజులు బంధుల్
గురుజనసచివపురోహిత, పరిచారకకరిరథాశ్వభటయఁతుఁడగుచున్. స్కం. 10.ఉ.ప.685

క. నరగంధర్వసురాసుర, వరులకు నిర్జింప రానివాఁడు బలుం డే
మఱి కరయ హీనబలుచేఁ, బరికింపఁగ నెట్లు పట్టువడె నొకో యనుచున్.
స్కం. 10. ఉ. ప. 902

చ. హరి దనమోఁద ఘోరనిశితాశుగజాలము లేయఁసాల్వభూ
వరు వధియింపఁ గోరి బహువారిదనిర్గతభూరివృష్టిని
స్ఫురణ ననూనతీవ్రశరపుంజములఁ గగనంబుఁ గప్పి క్ర
చ్చఱి రిపుమూకరక్షణము జాపము వర్షముఁ ద్రుంచి వెండియఁన్.స్కం. 10. ఉ. ప.908

ఇవిగాక యీ యు త్తరభాగమందు 4 5, 430, 43 , 99 , 10 4, 1157 మొదలగువానియం దిట్టిప్రాసములు గలవు.

ప్రథమాష్టమనవమస్కంధములయందును దశమస్కంధపూర్వభాగమునందును లఘ్వేలఘురేఫపిరోధనియతి గల దని యెల్లకుఁ దెల్లం బగు. ఈస్కంధంబులం దీఘురేఫప్రాసపద్యములు, లఘురేఫప్రాసపద్యము లేర్పోఅ కీవు గాని యేకపద్యమునందే యుభయసాంకర్యము గనుపట్టదు కావునఁ జేకూచిమంచి తిమ్మన లోనగువారు రెండురేఫములుఁ గలుపఁబడ వయ్యో ననియుఁ దక్కుఁగల యప్పకవి లోనగువారు గలుపంబడియె ననియుఁ జెప్పుదురు. ఈవిషయ మిట్లని నిర్ణయింపం దగినయాధారంబు లేవియుఁ గానము. రెండును గొన్నియెడలఁ గలిపి యుండుటచే లాక్షణికు లుదాహరింప మాని రనుట యట్లుండ నీభాగవతగ్రంథమందు వ్యాకరణదుష్టంబు లగుప్రయోగంబులును గొన్ని గన్పట్టెడి.

ఉదాహరణములు.

1. క్త్వార్థకేత్తునకు సంధి లోనగుదుష్టసంధులు సేయుటయు,

2. హ్రస్వంబుమీఁది నకారంబున కచ్చు పరంబగునపుడు సంస్కృతంబునం బోలె ద్విత్వంబు వచ్చుటయు,

3. ఉకారాంతశబ్దమునకు కువర్ణకంబు పరంబగుచో నగాగమంబు రామియు, మొదలుగాఁ గొన్నిదోషంబులు చంద్రబింబంబునం గళంకంబునుం బోలె నీభాగవతగ్రంథంబునఁ జూపట్టుచున్నను నయ్యది యొకకొఅంతగా నెవ్వ రును భావింపరు.

క్త్వార్థకేక్తుసంధి కుదాహరణము.

ఎఱిఁగెఱిఁగి బ్రహ్మహత్యాదురితంబు. స్కం. 10. ఉ. ప. 931

హ్రస్వంబుమీఁది నకారంబునకు అచ్చు పరం బగునప్పుడు ద్విత్వంబు వచ్చుటకు,

"నీటిపోరాట నోనెటమిపాటుఁ జూపుట కరణ్యాటంబు వాచాటమై" స్కం. 8. ప. 57
"వింటి స్నన్నముఁ గొంటి నీగృహమునఁ వేడ్కఁ ఫలం బబ్బె" స్కం. 9. ప. 146

ఉకారాంతశబ్దమునకు కువర్ణకంబు పరంబగుచో నగాగమంబు రామికి

1. భాగవతసంగలవభాగ్యఫలము కీడె. స్కం. 1. ప. 444
2. రూఢినమ్మనువుకుశతరూపవలన, భూనుతులగు ప్రియవ్రతోత్తానపాదు. స్కం.4.ప.217

ఇట్టివాని కుదాహరణంబు లనేకములు గలవు కాని వానిని గ్రంథవిస్తరభీతిచేఁ దెలుప నైతి గాదయ్యె.

ఈతనికవిత్వంబు తిక్కనసోమయాజి రచియించిన

సీ. నెత్తమ్మిఱేకుల మెత్తఁదనముఁ దెచ్చి యచ్చునఁ బెట్టిన ట్లుండ మొందిచక్రవాకంబులచందంబు గొనివచ్చి కుప్పలు సేసిన ట్లొప్పు మెఱసిచందురునునుఁగాంతికం జేర్చి కూర్చి భాగునకుఁ దెచ్చినయట్లు గొమరు మిగిలియళికులంబులకప్ప గలయంతయుఁ బుచ్చి నారువోసినభంగి నవక మెక్కి

తే. యంఘ్రితలములుఁ గుచములు నాననంబుఁ, గచభరంబును బిట్లన్నిరుచిరమూర్తి
యనుపమానభోగములకు నాస్పదంబు, గాదెయీ త్రిస్వలేటికిఁ గమలవదన. విరా.ఆ.2.ప.52

సీ. గండుమీలకుఁ బుట్టి కామబాణములలోఁ గలసి యూడెఁనట్టికన్నుఁగవయుంబిసకాండమునశిఖిఁ బెరిఁగి లేఁదీఁగల మెచ్చక యున్నట్టిమృదుకరములుఁజిగురులతోసంధి సేసి యంబుజములపై నెత్తి చనునట్టిపదతలములుఁగలకంఠములచేతఁ గఱచినవిద్య వీణల కిచ్చునట్టితిన్నసియెలుంగు

తే. నత్తెఱంగున శేఖయు నవ్విధంబు, గరువచంపంబు నమ్మెయికలికితనము
నట్టిచెన్నును సైరంధ్రియంద కాక, కలవె యొరులకు నెఱుఁగకపలికితబల. విరా.ఆ.2.ప.67

శా. దుర్వారోద్యమబాహువిక్రమరసాస్తోకప్రతాపస్ఫుర
ద్దుర్వాంధప్రతిపీరనిర్మథనవిద్యాపారగుల్ మత్పతు
ర్దుర్వాణాకృతు లేవు రిష్ణు నిను దోర్లీలఁ వెసం గిట్టి గం
ధర్వుల్ మానముఁ బ్రాణముం గొనుట తథ్యంబెమ్మెయిం గీచకా. విరా. ఆ. 2. ప. 172

సీ. నడిసివియలు సేసె నగరికి మాణిక్యమకుటముల్ పూనినమనుజపతులఁదగునాజ్ఞ సూయాణముగ నొనరించె మంచిగ సేలనాలుఁగునెఱుఁగులకును
బ్రీతార్థినుల సచేతనత్యాగధ్వజములుగా నన్నిదేశములఁ బఱపెదిక్కు లన్నింటను దెలుపారుపూఁత గావించె నజ్జ్వలయశోవిభ్రమంబు

తే. రాజసూయాధ్వరప్రవర్తకుఁడు నిత్య, సత్యభాషామహావ్రతశాలి పాండు
రాజదుగ్ధపయోనిధిరాజుధర్మ, రాజసుమ్ము మత్స్యావనీరమణ యితఁడు.విరా.ఆ.5.ప.320

మ. ధృతరాష్ట్రుండును బుత్రులుఁ వనము గుంతీనందనుల్ సింహముల్
మతి నూహింప నసింహమైనవనముఁ మర్దింతు రెందుఁ వనా
వృతవృత్తంబులు గానిసింహములకుఁ వేగంబ చే బొందుఁ గా
న తగం బొందుట గార్య మాయుభయము న్సంతుష్టిమై నున్కిఁకిన్. ఉద్యో.ఆ.1.ప.359

ఇని లోనగువానియందుంబోలె భావంబునను బదసారస్యంబునను గవిత్వం బత్యంతప్రౌఢంబు గాక మిక్కిలి సుకుమార మై యుండును. ఈతనిగ్రంథము ప్రాయికంబుగా మూలంబునట్లు సంక్షిప్తముగా నుండక మూలనివరణంబుకైవడి నొంతయు విపులమై చక్కఁగాఁ దెలియ వచ్చుచుండు. ఇందలి ప్రహ్లాదచరిత్రము, గజేంద్రమోక్షము, రుక్మిణీకళ్యాణము మొదలగుకథల నెల్లజనులును బరంపరా గతాచారంబుగఁ బఠించుచుండ నియ్యది సర్వజనచిత్తాకర్షకం బని వేఱి చెప్పవల యునే? ఇం దున్ననరకాసురయుద్ధము, ఉషాపరిణయము లోనగుకొన్నిటియందుఁ గ్రొత్తవిషయములు హరివంశము, విష్ణుపురాణము మొదలగుగ్రంథములం దుండి గ్రహింపఁబడినది. ఈపోతనామాత్యుండు భాగవతచతుర్థస్కంధంబున దక్షయాగ ప్రసక్తిం జేసి పరమేశ్వరుం డైనశివుని దూషించినమహాపాతకంబు పరిహరించు కొఱకు వీరభద్రవిజయ మనునొకగ్రంథము రచియించియున్నాఁడు. అందును గొన్నిదోషంబులు గలవు ఉన్నను నార్యులు గుణగ్రాహులు గావుటంజేసి యది యొకలోపంబుగా భావింపరు. ఇమ్మహాత్మునిగుఱించి యెంతవ్రాసినను మనంబు దని వోదు గాని గ్రంథవిస్తరభయంబునంజేసి మానవలసె.

సింగన

ఇతనికవిత్వము కోమలపదగుంభితం బై యనుప్రాసభాసురం బై కొంతవట్టు పోతనకవిత్వంబు ననుసరించి యున్నది. దీని కుదాహరణంబు లితఁడు తెనిఁగించిన షష్ఠస్కంధమందుఁ గొన్ని ముందే తెలుపఁబడినవి. మూలము ననుసరించి, సరిగా నాంధ్రీకరించినవాఁడు గాఁడు. కొన్నిచోట్ల స్వకపోలకల్పితంబు లగువర్ణనంబులం జేసి శ్రోతలకు మిక్కిలి శ్రవణానందంబు గావించి యున్నాఁడు. కొన్నిచోట్ల మూలమునం దున్నవిషయములు మిగుల సంక్షేపించి వ్రాసినాఁడు.

గంగయనారాయణకవులు

సింగనకవిత్వముకంటె వీరికవిత్వ మన్నివిషయములఁ గొఱవడి యుండు. నారయకవిత గంగయకవిత్వముకంటె యించుక సరసమై యున్నట్టు చూపట్టు. నారయ సంస్కృతము నాంధ్రీకరించుటయం దేకాదశద్వాదశస్కంధములందు మిక్కిలి సంగ్రహపటిచియున్నాఁడు.

అన్నిటిని జక్కఁగాఁ బరిశీలింపఁ బోతనకవిత్వమే సర్వవిధముల శ్లాఘనీయమై భక్తిరసంబు వెల్లిగొల్పుచు మృదుపదభూయిష్ఠం బై యలంకారసమన్వితంబై భాసిల్లెఁ. ఇతనికిఁ గలలోకానుభవం బగ్గలంబు. ఇట్టివారికీర్తి యాచంద్రతారార్కమై లోకంబున నెగడ నీగ్రంథంబు పండితపామరజనులచే నిరంతరముఁ బఠింపంబడి తదీయరసాస్వాదనసుఖం బనుభవింపం బఁగాక యని పరమేశ్వరు నాంధ్రభాషాభిమాను లందఱుఁ బ్రార్థింతురుగాత.

గ్రంథముద్రణోద్యమహేతువు

ఈపురాణరత్నంబించుమించుగ ననూనూటయఱువదియేండ్లకుమున్ను బమ్మెర పోతనామాత్యునిచే గీర్వాణభాషనుండి యాంధ్రంబున వ్రాయఁబడినది. ఇయ్యది లేఖకు లెందఱిచేతనో తాళపత్త్రంబులందు నాత్మీయపాండిత్యానుగుణంబుగ లిఖితమై కొన్నియెడల మార్పులుఁ గొన్నియెడలఁ గూర్పులుఁ గలిగియే యుండవచ్చును. ఆధునికులు ముద్రించుగ్రంథములయందే యెన్నియేనిమార్పులుఁ గూర్పులు నేర్పఱుచు డ లేఖకులగ్రంథములం దట్టిని లేక పోవునా? ఉండు ననియే చెప్పనలయు. లేఖకు లందఱుం బండితులై యుండ వల నగునే? కొందఱు గమయజ్ఞానబునంజేసి తప్పిదములు దమయంతన బొంతరలుగ దొరలుచుండ వానికి లోఁబడుదురు. మఱికొందఱు దమకుఁ గలయర్థవైదుష్యంబున స్వమతానుసారిగ సవరింతురు. కైత లల్లనేర్పిన మఱికొందఱేని స్వప్రయోగానురోధంబుగఁ దమ పరిష్కరించుగ్రంథములం దతినిపుణంబుగ మార్చియు, గూర్చియు స్వాభిమతంబు వడయనోపుదురు. ఇట్లుండ లేఖకులం దెవ రెవ రేమేమి సేసిరో యెఱుంగరాదు. అందు విశేషించి తాళపత్త్రగ్రంథములందు నిరంకుశంబుగ నేమి సేసినను మానుపందుమా? ఇక్కాలంబున ముద్రింపఁబడుగ్రంథములందే వెల్లడి యగునని తెలిసియు నాలోచింపక విచ్చలవిడి సవరించుచుండ నయ్యది మానుప నలవిగానిచోఁ బెక్కురకుఁ దెలియ కుండునట్లు లొక్కరొకరు వ్రాసినగ్రంథములను గుఱించి వాక్రువ్వవలయునే! ఇట్టిలేఖకులతాళపత్త్రగ్రంథములం గొన్నింటినే ప్రమాణంబుగాఁ బరిగ్రహించి ముద్రితగ్రంథముల నిగ్రహించి భాగవతంబును సవరించిన సూరులకుం గలధీరత యతిమాత్రంబు శ్లాఘాపాత్రం బగఁ జెలుఁ గాదె? ఏతాదృశసూరులలో నొక్కరుఁ డయినయాధునికశోధకుఁడు దనకు మున్ను ముద్రించినవారిని తాత లని హేళనంబు సేయుచు వారిచేఁ బరిష్కరింపఁబడి యనవద్యములై'యున్నప్రయోగంబులం గొన్నింటిని సంస్కృతమూలానుసారులై యున్నను దద్విరుద్ధములుగాను, మఱికొన్నింటిని ఛందోవ్యాకరణసమ్మతము లై యున్నను లక్షణదూషితంబులుగాను మార్చి గ్రంథమును బూర్వస్థితికంటె నపకృష్ట దశకుం దెచ్చియుఁ బెచ్చు పెఱిగి పెద్దలఁ దద్దయు గర్హించుట చూడ నెంతయు సంతాపావహం బై యున్నది. ఈపరిష్కర్త గొన్ని చోట్ల మిక్కిలి చక్కఁగ దిద్దినాఁ డనుట

కించుకయు సందియంబులేదు. ఇట్టివిషయంబునం బ్రాజ్ఞు లీయనయెడఁ గృతజ్ఞులై యుందురు. సూరిజనాగ్రేసరుఁ డైన యియ్యన తన యన్యసామాన్యవైదగ్ధ్యంబు గలిగి పూర్వకవిప్రకర్తలఁదెఱఁగు దాన మిన్నయని యెన్నికొని వారల నభిగరించుట సజ్జనబృందంబున కెల్లు దోచు? అయ్యది న్యాయ్యమా? పూర్వులచేఁ బ్రపక్వంబులగు విషయంబులనయాఁ ధ్రభాగవతగ్రంథమునందు నిర్దోషంబులుగా నున్నవిషయంబుల సదోషంబులం గావించి యుస్కృతిఁ గొన్నియదాహారంబు స్థాలీపులాకన్యాయంబుగఁ దెల్పెద. ఆర్యుల కిట్టి పరిచార్యం బైనదిగాన విన్నపంబు కుండుట యనర్హంబని దోషంబులఁ దెల్పెదం గాని స్వయప్రకర్షంబు ప్రకటింపఁ గాదు. మఱియిందు దోషంబు లున్నను సాధుజనసందోహంబులు నన్ను మన్నించి నాదెసం గారుణ్యంబు సేయుదురుగాత మని యత్యర్థంబు నభ్యర్థించెద.

1. కా. 'స్వప్రాణంబుల నెవ్వఁడేఁ గరుణాసంగంబు' సాలించి యన్యప్రాణంబులచేత రక్షణము సేయఁ వాఁడధోలోకదుఃఖప్రాప్తుఁ డగు' (స్కం-1-ప-136) దీనికి సంస్కృతంబు 'స్వప్రాణాన్ యః పరప్రాణైః ప్రపుష్ణా త్యఘృణాఃఖలః, తద్వధ స్తస్య హి శ్రేయో యద్దోషా ద్యాత్యధఃపుమాన్.' (స్కం-1-అ-7-శ్లో-37) వైపద్యమందలి వాఁడధోలోకదుఃఖప్రాప్తుఁ డగు అనునది జూచువాఁడన్యలోకప్రాప్తుఁ డగు. అని *మార్పఁ బడినది.

2. 'సర్వగుణోత్తరఫలసూచకంబు' (స్కం- -ప-288) అనునది వ్యతిరేకోత్తర ఫలసూచకంబు అని మా. దీనికి సంస్కృతము 'తత స్సర్వగుణోదర్కే సాధుకూలగ్రహోదయే.' స్కం-1-అ-12 శ్లో-12

3. 'అశ్వమేధయాగంబు సేయం దలంచి బ్రజలవలన' (స్కం-1-ప-293) అనునది అశ్వమేధయాగంబు సేయుచుఁ బ్రజలవలన అని మా. దీనికి సంస్కృతము. 'యత్క్ష్మయ ణోఽశ్వమేధే క్ష్మాతి ర్దోహిఁఛమాఁసయా.' (స్కం-1-అ-13-శ్లో-32) యత్క్ష్మాణాఃఅనఁదానికి యజ్ఞము సేయఁబోవుచు (అనఁగా తలంచి) అని గాని యజ్ఞముసేయుచుఁ బ్రజలవలన సముపాత్తం బైనవిత్తంబు చాలక అనుట సరిగాదు. యజ్ఞముచేయుటకు ముందే విత్తమును గూర్పవలయుంగాని చేయుచు గాదు. కావున చేయం దలంచి యనునదియే సరి.

4. 'స్వర్గమేనిని నపవర్గమేని భాగవతసంగలవభాగ్యఫలము కిడె.' (స్కం-1-ప-444) అనునది జన్మాంతరము లేనిస్వర్గమైన, కృష్ణభక్తులసంగంబు వెలుకరాదు. అని మా. పైరెంటియందు ఏది సంస్కృతమునకు సరిగా నున్నదో విమర్శించునది. సంస్కృతము. 'తులయామ లవే నాపి న స్వర్గంగా పునర్భవం, భగవత్సంగిసంగస్య మర్త్యానాం కిము తాశిషః.' (స్కం-1-అ-18-శ్లో-13.)

5. 'కాల దేవ సత్త్వరజస్తమో గుణాహంకార మహత్తత్త్వప్రధానంబులకుఁ బ్రభుత్వంబు లేదు.' (స్కం-2-ప-28.) అనుదానికి కాలదేశ...లేను. అని యున్నది. దీనికి సంస్కృతమున 'నయత్ర కాలోఽమిహాం పరఃప్రభుఃకుతో ను దేవా జగతాం య ఈశిరే' (స్కం-2-అ-2-శ్లో 17) ఇందు 'దేవాఃఅని ఉన్నప్పఁగాని 'దేశాఃఅని లేదు.

6. 'ద్వితీయం బండసంస్థితం బనం దగుఁ దృతీయంబు సర్వభూతస్థం బన వొప్పు' (స్కం-2-ప-112)అనునది, ద్వితీయం బభండసంస్థితంబును దృతీయంబు సర్వభూతజననంబును గలిగియుండు

* (మార్పఁబడినది. అనుదానికి మాఱుగా మా. అని మార్చఁబడును.)

అని. మా. సంస్కృతము. (స్కం-1-అ-6-శ్లో-42) శ్లోకవ్యాఖ్యానమందు. 'విష్ణోస్తు త్రీణి రూపాణి పురుషాఖ్యా న్యదో విదుః, ప్రథమం మహత స్సృష్టిః ద్వితీయం త్వండసన్నిభమ్, తృతీయం సర్వ భూతస్థం తాని జ్ఞాత్వా విముచ్యతే' అని యున్నది గావున రెండవసవరణ తప్పు.

7. క్రూరాత్ము లగుచు లాక్షా, గారంబున వారు నిద్ర గైకొని యుండ్ర, దారుణశిఖ దరి కొలిపిరి, మారణకర్ముల కప్రమత్తతవెలయ్ర. (స్కం-3-ప-14) అనుపద్యమునందలి, అప్రమత్తత వెలయ్ర అనుదానిని అప్రమత్తత వెలయ్ర అని మా. ఇం దన్వయ మెట్లు?

8. అవిశృత్తేక్షణధీసమాహితతపోవ్యాసంగు లైనట్టి (స్కం-3-ప-88) ఇందు అవిశృత్తేక్షణ అనునది అవిశృత్తవ్రత అని మా. సంస్కృతమున, ప్రదర్శ్యతత్తతపసా మవిశృత్తవృశాంస్మృణామ్ (స్కం-3-అ-2-శ్లో-11) అనియుండుటచే అవిశృత్తవృశాం అనుటకు అవిశృత్తేక్షణ అనుటయే సరి.

9. తే. హరియు నెపుడు నివృత్తుఁ డత్యంతతృప్తుఁ, డగుట వర్తించు టెట్లు క్రీడాసులందు, మఱియుఁ ద్రిగుణాత్మకం బైనమాయఁ గూడి, యఖిలజగములఁ గల్పించె ననుట యెట్లు? (స్కం-3-ప-232) అనునది తే. దనుజభేదనుఁ డెట్లు స్వతంత్రవృత్తి వెలయ వర్తించె నేరీతి విక్రమించె, మఱియుఁ ద్రిగుణాత్మకం బైనమాయఁ గూడి, యఖిలజగములఁ గల్పించి యంతమోఁద. అని మా. సం. స్వత స్తృప్తస్య చ కథం నివృత్తస్య స దాన్యతః, అస్రాక్షీ ద్భగవాన్ విశ్వం గుణమయ్యాత్మ మాయయా, తయా సంస్థాపయ త్యేత ద్భూయః ప్రత్యభిధాస్యతి. (స్కం-3-అ-7-శ్లో-3-1) అని యున్నదికాన నివృత్తుఁ డత్యంతతృప్తుఁడు, అనుటయే సరి. స్వతంత్రవృత్తి వెలయ వర్తించె, ననుట నిర్మూలము. ఓలిని జరించుట, అనునది సమాపకక్రియ. ధాతుజవిశేషణంబుగ గ్రహింపరాదు. ఓలిని జరించుఁగాన హరియు నెపుడు...యెట్లు. అని గ్రహింపవలయు.

10. మాయఁ గూడి యఖిలజగములఁ గల్పించె ననుట యెట్లు. (స్కం-3-ప-232) సీ. అమ్లాయ చేత నీయఖలంబు సృజియించి పాలించి పొలియించి పరమపురుషుఁడు (స్కం-3-ప-233) అనునది మాయఁ గూడి యఖిలజగములఁ గల్పించి యంతమోఁద. సీ. అమ్లాయచేత నీయఖలంబు ద్రుంచిన శశ్వత్ప్రకాశుఁ డీశ్వరుఁడు పరుఁడు. అని మా. సం. అస్రాక్షీ ద్భగవాన్విశ్వం గుణమయ్యాత్మ మాయయా, తయాసంస్థాపయ త్యేత ద్భూయః ప్రత్యభిధాస్యతి. (శ్లో-4) దేశతః కాలతోయోఽసా వవస్థాతః స్వతోఽన్యతః, అవిలుప్తావబోధాత్మా సయుజ్యే తాజయా కథమ్. (స్కం-3-అ-7-శ్లో-5) అని యున్నది. కాన మొదట మాయఁగూడి...గల్పించె ననుట యెట్లు అని సంక్షిప్తవాక్యముఁ దదాశ్రిత వివరణవాక్యమును వ్రాయంబడియె. ఇం దర్థము మూలానుసారి. రెండవదానియందుఁ మాయఁ గూడి యఖిలజగములఁ గల్పించి, యంతమోఁద అమ్లాయచేఁ...పరుఁడు అని యేకవాక్యమందే అమ్లాయచేత ననుటయు నీయఖలంబు ననుటయుఁ బునరుక్తములు. వ్యాఖ్యయందలి సంస్థాపయతి=పాలయతి యనుదానికిఁ దెలుఁగు లేదు. లేకున్నను జింత లేదు. శశ్వత్ప్రకాశుఁ డీశ్వరుఁడు పరుఁడుట. అనునది నిర్మూలము. ఇందలి కడపటి వికారమునకుఁ బ్రయోజన మేమి? ప్రకాశమనుదానికి బోధ మని చెప్పవత్తు రేమో, అట్లయిన జ్ఞానస్వభావంబుఁ బాసి అనునది అవిలుప్తావబోధాత్మా అనుదానిని సమానార్థకమై యుండఁగా శశ్వత్ప్రకాశుఁడు అనునది యేల? మోదివిషయమంతయుం జూరయ మొదటిపాఠమే యుక్త మనవలయు.

11. జీవునకు దుర్భగక్లేశసిద్ధి యెట్లి, కర్మమున సంభవించెను గడఁగి కాదు, చిత్తమజ్ఞానదుర్గమ స్థితిఁ గలంగి, యధికభేదంబు నొందెడు ననఘచంత. (స్కం-3-ప-233) అనునది జీవుని దగువిభూతి

ప్రసిద్ధి యేమి, కర్మమున సంభవించెను గడఁగి నాదు. చిత్త మజ్ఞానదుర్గమస్థితిఁ గలంగి, యదృష్టం బునఁ బొందెడు నసఘుచరిత. ఆని మా. సం అముష్య దుర్భగత్వం వా క్లేశ వా కర్మభిః కృతః, ఏతస్మిన్నే మనో విద్వ ఖిద్యతే జ్ఞానసంకటే, తన్నే పరాణుద విభో కశ్మలం మానసం మహత్. (స్కం-3. అ-7-శ్లో-5-6) అని యున్నది. దీనికి సరియైన తెలుఁగు మొదటిపద్యముగాని రెండవ పద్యము కాదు.

12. నలినభవసూతి యైనసనత్కుమారుఁడునకు నెఱిఁగించె సాంఖ్యాయనునకు నతఁడు (స్కం-3-ప-268) అనునది "నలినభవసూతి యైనసనత్కుమార, కునకు నెఱిఁగించె నతఁడు సాంఖ్యునకుఁ దగను. అని మా. దీనికి సంస్కృతము. సనత్కుమారాయ స దాహ పృష్ట స్సాంఖ్యాయనా యాథ భృతవ్రతాయ, సాంఖ్యాయనః పారమహంస్యమృఖ్యో విపక్వమాణో భగవద్విభూతిః. (స్కం-3-అ-ర1-శ్లో-7-8) ఇక్కడ పేరుగూడ మార్చుట చూడఁగా బరిష్కర్త కతిసాహస మని తోఁచెడి.

13. మహత్తత్త్వంబు ప్రథమసర్గం బది...ద్రవ్యజ్ఞానక్రియాత్మకం బైనయహంకార తత్త్వంబు ద్వితీయసర్గంబు (స్కం-3-ప-344) అనునది మహత్తత్త్వగుణాశ్రయంబు ప్రథమసర్గం బది...క్రియోదయం బైనయహంకారతత్త్వంబు ద్వితీయసర్గంబు అని మా. దీనికి సంస్కృతము. ఆద్యస్తు మహతస్సర్గో గుణవైషమ్య మాత్మనః, ద్వితీయ స్త్వహమో యస్తు ద్రవ్యజ్ఞానక్రియాత్మకః, భూతసర్గస్తృతీయ స్తు తన్మాత్రద్రవ్యశక్తిమాన్, చతుర్థ ఐంద్రియ స్సర్గో యస్తు జ్ఞానక్రియాత్మకః. (స్కం-3-అ-10-శ్లో-14.15-16. ఇందు ద్రవ్యజ్ఞానక్రియాత్మకఃఅనుదానికిద్రవ్యజ్ఞానక్రియోదయఃఅని భోంబాయిప్రతిలోనిపాఠము.) అయినను మహత్తత్త్వగుణాశ్రయం బనుట యెల? మహత్తత్త్వ మనుటయ చాలదా? రెండవదానియం దుపక్రమము చూడఁగా, క్రియాత్మకః అనుటయె సరి యనియు నీదేశపాఠమందుఁ గ్రియాత్మకః అని యున్నదిగాన దాని ననుసరించియే పోతన వ్రాసియుండు నని యుఁ దోఁపక మానదు.

14. జననం బందిననీలలోహితుఁడు గంజాతాసనుం జూచి యి, ట్లను నోదేవ మదాఖ్య నెట్టివి మదీయావాసముల్ వీఁక నా, కనయంబు న్నెఱిఁగింపవే. (స్కం-3-ప-363) అనునది జననంబందిన నీలలోహితుఁడు గంజాతాసనుం జూచి యి,ట్లను నోదేవ మదాఖ్య యెట్టిది మదీయావాస మెచ్చోటు నా, కనయంబు న్నెఱిఁగింపవే. అని మా. దీనికి సంస్కృతము. స వై రురోద దేవానాం పూర్వజో భగవాన్ భవః, నామాని కురు మే ధాతః స్థానానిచ జగద్గురో (స్కం-3-అ-12-శ్లో-5) ఇందు నామాని స్థానాని అని బహువచనము లున్నవిగాన తెలుఁగునను నట్లే యుండవలయును.

15. ఉ. కైకొని యిట్లు పంకరుహగర్భనియంత్రితు లై (స్కం-3-ప-375) అనుదానియందలి నియంత్రితు లై అనునది నిమంత్రితులై అనిమా. దీనికి సంస్కృతము ఏవం పద్మభు వాదిష్టః పరిక్రమ్య గిరాఁపతిమ్(స్కం-3-అ-12-శ్లో-20) ఆదిష్టః-1. ఆదేశింపఁబడినవాఁడు, 2. నియమింపఁబడినవాఁడు. రెండుపాఠంబుల నేది సరియో యార్యులు పర్యాలోచించునది.

16. దుహితృస్నేహపరిక్లిష్టాంతఃకరణుండ నై (స్కం-3-ప-780) అనుదానికి దుహితృస్నేహ దుఃఖపరిచ్ఛిన్నాంతఃకరణుండ నై అని యున్నది. దీనికి సంస్కృతము. సభ ఏ దుహితుస్నేహ పరిక్లిష్టాత్మనో మమ. (స్కం-3-అ-22-శ్లో-8) ఇం దేపాఠము సంస్కృతమునకు సరిగా మున్నదో పండితు లూహించునది.

17. భక్తితాత్పర్యస్నేహంబులు నెట్టింపం (స్కం-3-ప-803) అనునది భక్తితాత్పర్యస్నేహ భయంబులు నెట్టింప అని మా. దీనికి సంస్కృతము. తథ్యోవా మద్య తవ మానవితా యాతి భయము (స్కం-3-అ-24-శ్లో-6) ఇందు భయ మనుమాట లేదు

18. ఇతనికి నస్మత్తనూజను విధిప్రేరితుండ నైయిచ్చితి (స్క-ం-4-ప-44) అనునది ఇతనికి వస్మత్తనూజను విధివత్ప్రకారంబున నిచ్చితి అనిమా. దీనికి సంస్కృతము. దత్తా బల మయా సాధ్వీ యోనా త్పరమేష్ఠినకి (స్క-ం-4-అ-2-శ్లో-15) ఇంకు ప్రేరితుండ నై అనునదియే సరి.

19 సిద్ధగణమహర్షి జనంబులు (స్క-ం-4-ప-144) అనునది సిద్ధదేవమహాఋషి జనములు అని మా. దీనికి సంస్కృతము. తథా. పరా సిద్ధగణామహర్షిభి ర్యే వై సమంతా దను నీలలోహితమ్ (స్క-ం-4-అ-6-శ్లో-41)

20. జగములకు నెల్ల యోనిబీజంబు లైన, శక్తిశివకారణుండ వై జగతి నిర్వి, కారబ్రహ్మాబ వనునిన్నుఁ గడఁగి విశ్వ, నాథుఁగా నెఱిఁగెద నామనమున నభవ. (స్క-ం-4-ప-141) అనుదాని యందలి నిర్వికారబ్రహ్మంబ వనునిన్ను అనునది నిర్వికారతత్త్వంబ వనునిన్ను అని మా. సంస్కృతము. జానే త్వా మిహ విశ్వస్య జగతో యోనిబీజయోనిం, శక్తేః శివస్యచ పరం యత్త ద్బ్రహ్మనిరన్తరమ్ (స్క-ం-4-అ-6-శ్లో-42)

21. త్వదీయపాదారవిందనిహితచిత్తులై (స్క-ం-4-ప-148) అనునది త్వదీయపాదారవింద భజను లై అని మా. దీనికి సం. న వై సతాం త్వచ్చరణాశ్చితాత్మనామ్ (స్క-ం-4-అ-6-శ్లో-46) అని యున్నది కాన పాదారవిందసహిత చిత్తులై అనుటయే సరి.

22 ఉండియుఁ గృతాపగ్రహనిగ్రహుండు (స్క-ం-4-ప-170) అనునది ఉండియు భక్తానుగ్రహనిగ్రహుండగుటుజేసి అని మా. సం. యథామతి గృహంతి స్మ కృతానుగ్రహనిగ్రహమ్ (స్క-ం-4-అ-7-శ్లో-14)

23. కానంగ నోపరు బ్రహ్మాశరీరు లజ్ఞులయి యోపద్మాక్ష భక్తార్తిసం, హరణా లోకన నన్నుఁ గానఁ దగు నిత్యానంవసుధాయి వై (స్క-ం-4-ప-177) అనుదానియందలి బ్రహ్మాశరీరులజ్ఞులయి అనునది బ్రహ్మాశరీరధాయలును అని మా. సం. బ్రహ్మాయి స్తరుభృక స్తనుసి స్వపన్తఃకి (స్క-ం-4-అ-7-శ్లో-30) అందలి తనుసి స్వపన్తఃకి అనుదానికిఁ దెలుఁ గుండఁగా నది వదలఁబడి వేఱుగా మార్పఁబడినది. అది సరికాదు.

24. అనఘా యేమను బ్రహ్మయు శివుండును నీజగంబులకుఁ గారణభూతుల మందు నీశ్వరుం డగు నుపద్రష్టను స్వయంప్రకాశకుండును నై (స్క-ం-4-ప-207) అనునది అనఘా కారణభూ తుండును నీశ్వరుండును ద్రష్టయును స్వయంప్రకాశకుండును నైరయేను అని మా. సం. అహం బ్రహ్మాచ శర్వశ్చ జగతఃి పరమకారణం, ఆత్మేశ్వర ఉపద్రష్టా స్వయం దృగవిశేషణఃి (స్క-ం-4-అ-7-శ్లో-50) ఈశ్లోకమం దున్నవిషయ మెంత రెండవదానియందు విమువఁబడినదో చూచునది.

25. విహతయోగీంద్రసకరగవేష్యమాణ (స్క-ం-4-ప-233) అనునది విహతయోగీంద్రకరసం వేష్యమాణ అని మా. సం. ముముక్షుభిర్మృగ్యపదాబ్జపద్ధతిమ్ (స్క-ం-4-అ-8-శ్లో-23) మృగ్య అను దానికి గవేష్యమాణ అనునదియే సరియైనది.

26. ఘోరవృకాహిభల్లముఖసత్త్వవ్రజే భక్షించెనో (స్క-ం-4-ప-261) అనుదానియందలి భక్షించెనో అనుదానికి గర్జించెనో అని మా. సం. అ థ్యనాథం వనే బ్రహ్మ మాస్తాదంత్యర్భకం వృకాఃి (స్క-ం-4-అ-8-శ్లో-68) బొంబాయి ముద్రణమందు 66 - వ శ్లోకముగా నున్నది. ఇందు అదస్తి అనుదానికి భక్షించెనో అనునదియే సరియైనది.

27. నిత్యముక్తుండవును బరిశుద్ధుండవును సర్వజ్ఞుండవును నాత్మవును (స్కం-4-ప-288) అను పది నిత్యముక్తుండవును బరిశుద్ధుండవును చిద్రూపకుండవును నాత్మవును. అని మా. సం. త్వం నిత్య ముక్త పరిశుద్ధ విబుద్ధ ఆత్మా(స్కం-4-శ-9-శ్లో-15) వ్యాఖ్యయును విబుద్ధః = సర్వజ్ఞః అని యున్నది. కావున సర్వజ్ఞుండను అనునదియే సరి.

28. భార్యాకురుణంబు విని కోపామర్షశోక వ్యాకులితచిత్తుడై (స్కం-4-ప-322) అను దానిని భార్యాకురుణంబు విని శోకవ్యాకులితచిత్తుడై అని మా. సం. ధుంధో భార్యావధం శ్రుత్వా కోపామర్షసుచార్పితః (స్కం-4-శ-10-శ్లో-4) శ్లోకమందును ముందటి ముద్రణమందును మున్నకోపామర్ష అనునది విడువఁబడినది.

29. శ్రద్ధాయుక్తులై ధృతవ్రతులై(స్కం-4-ప-395) ఇందలి ధృతవ్రతులైఅనునది దృఢ వ్రతులై అని మా. సం. యోజితాని ధృతవ్రతైః (స్కం-4-అ-13-శ్లో-27)

30. ఆరసి సునీథయు శోకా, తురయై తనసుతుఁడు దనువుఁ దొఱఁగినఁ దడవం, తరమునను యోగశక్తిం, బరువడి నిజతనయుంతనువుఁ బరిపాలించెన్ (స్కం-4-ప-429) ఇందలి నిజతనయుంతను వుఁ బరిపాలించెన్ అనునది నిజరాజ్య మరసి పరిపాలించెన్ అని మా. సంస్కృతము. ఋషిభిః స్వాశ్రమపదం గతే పుత్రకళేబరమ్, సునీథా పాలయామాస విద్యాయోగేన శోచతీ (స్కం-4-అ-4-శ్లో-35) అని యున్నది కాన నిజతనయుంతనువు అనునదియే సరి.

31. ఈవైన్యుఁ డఖిలలోకావలి ధర్మానువర్తనముల నెడ్డు పఱిలఁ జేసి, ఘనధర్మమార్గవర్తులలో ధన్యుఁ డై(స్కం-4-ప-434) ఇందలి ఘనధర్మమార్గవర్తులలో ధన్యుఁ డై అనునది వర్తను లనుఁ దుల్యుఁడై అని మా. సం. ఏష ధర్మభృతాం శ్రేష్ఠో లోకం ధర్మేణువర్తయన్ (స్కం-4-అ-16-శ్లో-1 శ్రేష్ఠః అనుదానికి తుల్యుఁ డని కాదు. ధన్యుఁ డనునదియే సరి.

32. ఆష్టసిద్ధ్యాలకమూర్తి సంకలితుఁ డగుచు (స్కం-4-ప-434)ఇందలి మూర్తి అనుదానికి అవయవ అని మా. సం. ఏషవైలోకపాలానాంభిభర్త్యేకస్తనౌతనూఃస్కం. 4. అ. 16. శ్లో. 5) తనూః అనుదానికి మూర్తి యనునదియే సరియైనది. అవయవ అనునది తప్పు.

33. ఆత్మస్తుతినిందలవలన నుదాసీనుం డగుచు (స్కం. 4. ప. 457) అనునది ఆత్మస్తుతి పర నిందలవలన నుదాసీనుం డగుచు అని మా. సం. అంత ర్బహిశ్చ భూతానాం పశ్యన్ కర్మాణి చారకైః, ఉదాసీన ఇవాధ్యక్షో వాయు రాత్మేవ దేహినామ్ (స్కం.4. అ. 16.శ్లో.12)ఈశ్లోకమునకు వ్యాఖ్యలో చారకైః గుప్తభృత్యైః పశ్యన్నపిస్తుతినిందాది షూదాసీనఇవ వర్తిష్యతే అని యున్నది. కావున పరనిందలవలన అనిచెప్పుట సరిగాదు. ఆత్మనింద యనుటయే సరి.

34. మేరువుపోలికి సత్త్వవంతుండును (స్కం.4.ప.642) అనునది మేరువుపోలికి ధైర్యవం తుండును. అని మా. సం. సముద్ర ఇవ దుర్ధర్షః సుస్థైర్యే నాచలరాడివ (స్కం.4అ.22 శ్లో.58) ఇందలి వ్యాఖ్యయందు అచలరాట్ మేరురివ అని యున్నది గాని మొదటిపాఠమే సరి. మార్పు తప్పు.

35. కీర్తిపూరము సుధీజనకర్ణములందు నించి (స్కం. 4. ప. 614) అనునది కీర్తిపూరముల దిగ్జ నకర్ణములందు నించి అని మా. సం. కీర్త్యోరుగీతయాపూర్ణై స్త్రైలోక్యే తత్ర తత్ర ప్రవిష్టో కర్ణరంధ్రేషు స్త్రీణాం రామః సతామివ (స్కం. 4. అ. 22. శ్లో. 63,ఇందలి సతాం కర్ణరంధ్రేషు అనుదానికి సుధీజనకర్ణములందు అనుటయే సరి.

36. క్రమానుసిద్ధం బయినకపంబున (స్కం.4.ప 649) అనునది క్రమానిరుద్ధం బయినకపం బున అని మా. సం. తేన క్రమానసిద్ధేన ధ్వస్తకర్మాశయాః (స్కం, 4. అ. 23. శ్లో.8) ఇందు క్రమానుసిద్ధంబు అనుపాఠమే సరి.

37. దాని జపధ్యానపూజానియమంబుల సేవించుచు (స్కం. 4. ప. 684) అనునది దానివల్ల ధ్యానపూజానియమంబునఁ దపంబుసేయుచుండ అని మా. సం. తద్ధ్యాయంతో జపన్తశ్చ పూజ యంతశ్చ సాయతాః (స్కం. 4 అ. 24. శ్లో. 15) అనియున్నది గాన మొదట నున్నదే సరి.

38. భూమి యధార్మికరాజచోరపీడానిరతిం (స్కం. 4.ప. 843) అనునది భూతల మెల్ల నుగ్రచోరపీడానిరతిం అని మా. సం. ఉత్తిష్ఠోత్తిష్ఠ రాజన్నే ఇమా ముదధి మేఖలామ్, దస్యుభ్యఃక్షత్రబంధుభ్యో బిభ్యతీం పాతు మర్హసి. (స్కం.4.అ.28.శ్లో48) అని యున్నదిగాన మొదటి పాఠమే సరి.

39. ఏయే తెఱంగుల నింద్రియములు, వికృతిని బొందు నావిధమున (స్కం-4-ప-85) అను నది ఏయే తెఱంగుల నింద్రియములు, వికసించు నాయాయివిధమున అని మా. సం. యథా యథా విక్రియతే గుణాళ్తో వికరోతిహా, తథా తథోపద్రష్టాత్మా తద్వృత్తీరనుకార్యతే (స్కం-4-అ-29-శ్లో-20) బొంబాయి ముద్రణమందు శ్లో-17 అని యున్నది గాన వికసించు అనునది తప్పు. వికృతి బొందు అనునది సరి.

40. అతిమనోహరవనితాజనాలాప (స్కం-44-ప-88) అనునది అతిమనోహరవాంఛితవనితా జనాలాప. అని మా. సం. అతిమనోహరవనితాజనాలాపే ష్వతితరాం ప్రలోభితకర్ణం (స్కం-4-అ-29-శ్లో-54) అని యున్నది కావున వాంఛిత అనుమాట యావశ్యకము గాదు.

41. అనఘాత్ములారా యభిన్నధర్మశీలు రయినమీకు నందఱకు (స్కం-44-ప-911) అనునది అనఘాత్ములారా యభిన్నధర్మశీలనాములయినమీకు నందఱకు అని మా. సం. అపృథగ్ధర్మశీలానాం సర్వేషాం వస్సమధ్యమా (స్కం-4-అ-30--శ్లో-16) కాన నాముల రనుమాట యనావశ్యకము.

42. పరుండవు శుద్ధుండవు (స్కం. 4.ప. 936) అనునది పరుండవు బుద్ధుండవు అని మా. సం. సమ స్సకూయ శుద్ధాయ పురుషాయ పరాయచ (స్కం-4-అ-30-శ్లో-42) బొంబాయి ముద్రణమందును ఇట్లే ఉన్నది. కావున బుద్ధుండవు అనుమాట సరికాదు.

43. యోగవీర్యజ్ఞానార్థధర్మంబులను (స్కం-5-అ-1-ప-11)అనునది యోగజ్ఞానదానార్థ ధర్మంబులను అని మా. సం. యోగవీర్యేణ మనీషయావా (స్కం-5-అ-1-శ్లో-12) అని యున్నది గావ మొదటిపాఠమే సంస్కృతము ననుసరించి యున్నది.

44. ధవళకాంతియుక్తిఁ దనరుదేహంబును,(స్కం-5-అ-1-ప-56 అనునది అతనికాంతియుక్త మయిన దేహంబును అని మా. సం శుక్లయా తను వావతతార (స్కం-5-అ-3-శ్లో-19) కావున ధవళ అనుమాటయే సరి.

45. లోకానుశాసనార్థం బాచారంబు (స్కం-5-అ-1-ప-78) అనునది లోకప్రదర్శనార్థం బాచారంబు అని మా. సం. లోకానుశాసనార్థం (స్కం-5-అ-5-శ్లో-28)

46. కలిగి సుఖదుఃఖంబులయందు (స్కం-5-అ-1-ప-128)అనునది కలిగి యిహసుఖదుఃఖం బులయందు అని మా. సం. సుఖదుఃఖయో ర్ద్వంద్వనిమిత్తయో రసంభావితదేహాభిమానః (స్కం-5-అ-9-శ్లో-9) ఇందు ఇహ అనుమాట లేదు. కాన యది యనావశ్యకము.

45. భక్తియోగంబున నిమీలితనేత్రుఁడై (స్కం. 5. అ. 2. ప. 32) అనునది భక్తి నిలిపిపి యోగంబున నిమీలితనేత్రుఁడై అని మా. సం. అస్మత్కులదేవతాచరణారవిందోదకం భక్తి యోగేన.....శిరసా బిభర్తి (స్కం. 5. అ. 17. శ్లో. 3) పోలిపోల్చి చూచునది.

48. విశేష పాదపం, కరుహముఁ బూజసేయక యకర్మముఁ జేసితి నల్పబుద్ధి నై (స్కం. 6. ప. 265) అనునది విశేషపాదపం, కరుహముఁ బూజసేయక యకర్మముఁ జేసితి నప్రబుద్ధినై అని మా. సం. అహో బత మయా సాధు కృతం వై దభ్రబుద్ధినా (స్కం. 6. అ. 7. శ్లో. 11) దభ్ర బుద్ధినా అనుదానికి అల్పబుద్ధి నై అనునదియే సరి.

49. మురరిపుకడకుం, గునుకుచుఁ గునుకుచు నేఁగిరి (స్కం. 6. ప. 325) అనునది మురరిపు సభకుఁ, గునుకుచుఁ గునుకుచు నేఁగిరి అని మా. సం. ప్రత్యుచ్చ మాదిపురుష మపతస్థు స్సమా హితాఃఁ (స్కం. 6. అ. 9. శ్లో 19) ఉపతస్థుఃఁ అనుదానికి కడకు నేఁగిరి అని చెప్పవలయుఁ గాని సభకు నేఁగిరి అని కాదు.

60. కమనీయమాణిక్యఘనకిరీటమువాని దివ్యవిభూషణదీప్తివాని, మండితకేయూరకుండ లంబులవాని (స్కం. 6. ప. 332) అనునది కమనీయమాణిక్యఘనకిరీటమువాని దివ్యవిభూషణదీప్తి వాని, మండితకోటీరకుండలంబులవాని అని మా. రెండవదానియందు గల కిరీటకోటీరశబ్దములకు అర్థ మొక్కటే కోటీర మనఁగా గిరీట మని హేమచంద్రుఁడు. కోటీరమునకు జట యని యర్థము గలదు గాని యది యిందుఁ బొసఁగదు. కాన కోటీరశబ్దము యుక్తము కాదు. కేయూరశబ్దమే సరి అని తోఁచెడిని.

51. హరికథాతత్పరత్వంబును వాసుదేవునియందలి ప్రేమయు నారాయణగుణకర్మనామ కీర్తనంబును (స్కం. 7. ప. 239) అనునది హరికథాతత్పరత్వంబును వాసుదేవునియందలి ప్రేమయుం నారాయణగుణకర్మకథానామకీర్తనంబును అని మా. సం. శ్రద్ధయా తత్కథాయాంచ కీర్తనై ర్గుణ కర్మణాం, తత్పాదాంబురుహధ్యానా త్తల్లింగేక్షార్హణాదిభిః (స్కం. 7. అ. 7. శ్లో. 33) (బొంబాయిముద్రణమందు 31) హరికథాతత్పరత్వంబును అని మొదలనే యున్నదిగాన కర్మ అనుదానికి తర్వాత కథా అనునది పునరుక్తమై యనావశ్యకమై యున్నది.

52. బ్రహ్మమైనవానిఁ బరుని నతీంద్రియు నీశు దూరు సూక్ష్మునే భజింతు (స్కం. 8. ప. 83) అనునది బ్రహ్మమైనవానిఁ బరుని నతీంద్రియు నీశు స్థూలు సూక్ష్మునే భజింతు అని మా. సత మక్షరం బ్రహ్మ పరం పరేశ మవ్యక్త మాధ్యాత్మికయోగగమ్యం, అతీంద్రియం సూక్ష్మ మివాతిదూర మనంత (మాద్యం) మాద్యం పురాణ మాడే (స్కం. 8. అ. 3. శ్లో. 21. చన్నపురీ బొంబాయీ ముద్రణములు రెండు సిట్లే) అని యున్నది గాన స్థూలు అను మాటకంటె దూరు అను మాటయే సంగతము. ఈపరిష్కర్తం బోలినవారే యొకరు స్థూలు అనునది సూక్ష్మ అను దానికి విరుద్ధము గాన సరి యని తాళపత్రగ్రంథములో మార్చి యుండవలయు. అది నిర్మూలము.

56. ప్రణతుఁడై సంఫుల్ల, పద్మవదనుఁ డగుచుఁ బలికెఁ దెలియ (స్కం. 8. ప. 149) అను నది ప్రణతుఁడై సంఫుల్ల, పద్మనయనుఁ డగుచుఁ బలికెఁ దెలియ అని మా. సం. ఉవా చోత్ఫుల్ల వదనో దేవ్యా స భగవాన్ పరః (స్కం. 8. అ. 5. శ్లో. 20. చన్నపురీ బొంబాయి ముద్రణ ములు రెండు సిట్లే) అని యున్కించేసి సంఫుల్లపద్మవదనుఁ డగుచు అనుటయే సరి. సంఫుల్లపద్మ నయనుఁ డనుట నిర్మూలము.

54. మోహరించి బలితో నింద్రుండును దారకునితో గుహుండును హేతితో వరుణుండును స్కం. 8 ప. 334) అనునది మోహరించి బలియు నింద్రుండును దారకుండు గుహుండును హేతియు వరుణుండును అని మా. సం. యుయోధ బలి రిద్దేణ తారకేణ గుహస్తథా, వరుణో హేతినా. (స్కం. 8. అ. 10. శ్లో 18) సంస్కృతము ననుసరించి (మొదట దప్పి యిన్నను) తెలుగున రాక్షసనామములకు ద్వితీయావిభక్తియు దేవనామములకు బ్రథమయుఁ గూర్చి సమాన పద్ధతితో రమ్యముగా ప్రాయఁబడియున్నది. తనకు రిద్ధి పేరు రాపలయునని రెండును బ్రథిమాంత ములుగా మార్చుట యెంత భా) తిజనకఁబో సూరులు విచారించునది.

55. హతశేషులైన దైత్యదానవులు విపన్నుం డైనబలిం దోడ్కొని పశ్చిమశిఖరిశిఖరంబుఁ జేరి. (స్కం. 8. ప.376) అను దానియండలి విపన్నుండైన యనునది విషణ్ణుండైన అని మా. సం. బలిం విపన్నమాదాయ హ్యస్తం గిరి ముపాగమత్ (స్కం. 8. అ. 11. శ్లో. 46. చన్నపురీ బొంబాయి ముద్రణములు రెండు నిట్లే) కావున విపన్నుండైన అనునదియే సరి. విషణ్ణుండైన అనునది నిర్మూలము. బలిచక్రవర్తికి విషాదంబు వారోపించుట యతిమాత్రంబుఁ జిత్రంబు. శ్రీమహాభారతము వందలి యింద్రబలిచక్రవర్తిసంవాదమునందలి విషయ మెట్లున్నదో చూచునది.

క. పొరి నర్థ ము ననర్థము, మరణము జీవితము సుఖసమాగమమును దు
స్తరదుఃఖసంగమంబును, దొరకొన దేనెఱుఁగు సమతతోడనె నిలుతున్.

చ. బలమును జెలుపు బుద్ధియును బౌరుషయుం గలవారు లేనివా
ర లనక యొక్కనింగఁ దటిరాకయ చూచి హరించుచుండు వి
చ్చలవిడిఁ గాలుఁ డట్లగుట సారమతిం గని యున్న వాఁడ ను
న్మలికయు నుబ్బు నాదుమది మందున కైనను లేను వాసవా.

ఉ. గాడిదరూపు దాల్చి యిముకం డిను చుండఁగఁ జూచి యుల్లసం
బాడెదు శక్ర శాంతిసమయం బగుటఁ దిను మింకఁ గొన్ని నీ
వాడిన నాదుచిత్తమున నల్క యొకింతయుఁ బుట్ట దిట్టు నీ
వాడితె మున్ను నిన్నెఱుఁగనా పలదా ననునీ వెఱుంగఁగన్.

క. ఎలమియు వాడుటయును దన, పలచినయట్టిదె యెఱుంగవా విధిచరితం
బులు బలవంతంబు లగుట, వలదె వివేకంబు పెద్దవారికి నింద్రా,
ఇట్టి సుగుణములుగల మహాదాతరయై తనపదవి దొలంగినను సరకు సేయక వామనునకుఁ దన
వైభవమునెల్ల నొసంగిన మహామహుఁడైన బలిచక్రవర్తియందు విషణ్ణత్వంబు నారోపించుట
మార్యుల కెల్ల నత్యంతవిషాదావహంబై యున్నది.

56. లోకతత్త్వవిచక్షణుండగుటంజేసి దుఃఖింపకయుండె (స్కం. 8. ప. 383) అనునది లోకకాలవిచక్షణుండగుటంజేసి దుఃఖపడకయుండె అని మా. సం. పరాజితోఽసి నాఖిద్యల్లోక తత్త్వవిచక్షణఃి (స్కం. 8. అ. 21. శ్లో. 43. రెండుముద్రణములు నిట్లే) కావున లోకతత్త్వ విచక్షణుం డగుటయే మూలానుసారి.

57. నానావిధములైననామరూపంబులఁ గర్మలోచనులకుఁ గానఁబడఁడు (స్కం. 8. ప.435) అనునది నానావిధాకారనామగుణంబులఁ గర్మలోచనులకుఁ గలఁడు లేఁడు అని మా. సం. స్తూయ మానో జన్మై రేభిః మాయయా నామరూపయా, విమోహితాత్మభి ర్నానాదర్శనై ర్నస దృశ్యతే.

(స్క-ం-8-అ-14-శ్లో-10 ముద్రణములు రెండు నిట్లే) గుణంబు లనుమాట మూలమందు లేదు. కాన బడఁడు అనుటయే మూలానుసారి గాన యుక్తము.

58. వైదికజ్ఞానయుక్తికుఁ వైరిజయము, నిన్నఁ గొలువనివారులకు నెఱియఁగలదె (స్క-ం-8-ప-483) అనునది వైదికజ్ఞానమును ముక్తి వైరిజయము, నిన్నఁ గొలువనివారులకు నెఱియఁగలదె అని మా. సం. ఆయుః పరం వపు రభీష్ట మతుల్యలక్ష్మీ ర్వీర్య ర్ఘారసా స్సకలయోగగుణా స్త్రివర్గః, జ్ఞానంచ కేవల మనంత భవంతి తుష్టా స్త్వత్తో నృణాం కిము సపత్నజయాదికాశిః (స్క-ం-8-అ17-శ్లో-10) ఇందు ముక్తి అనుమాట లేదు. కాన యది యనావశ్యకము.

59. అంత హరిహృదయంజెఱిగి తార్క్ష్యనందనుఁడు యాగసుత్యాహంబున వారుణపాశం బుల నసురవల్లభునిబంధించె నంత (స్క-ం-8-ప--638) ఇందున్న హరిహృదయంబు అనుదానియందు హరి అనుమాట పదలఁబడినది. సం. అథ తార్క్ష్యసుతో జ్ఞాత్వా విరాట్పు)ంషుఁకీర్షితమ్, బబన్ధ వారుణైఃపాశైఃస్క-ం-8-అ-22-శ్లో-27) ఇందలి ప్రభుచికీర్షితమ్ అనుదానికి హరిహృదయంబు వ్రాయఁబడినది. హరి అనుమాట లేకున్న నర్థము చక్కఁగా స్ఫురింపదు.

60. ఉ. కన్నులు గల్గువాఁడు మఱి కాననివానికిఁ ద్రోవఁ జూపఁగాఁ
జన్న తెఱంగు మూఢునకు సన్మతి దా గురుఁ డౌట సూర్యుఁడే
కన్నులు గాఁగ భూతములఁ గాంచుచు నుండురమేశ మాకు ను
ద్యన్నయమూ ర్తి వై గురువ వై యఁసద్గతిఁజూడఁ జూపవే. (స్క-ం-8-ప-722) అనునది
ఉ. కన్నులు లేనివాఁడు మఱి కాననివానికిఁ ద్రోవఁ జూపఁగాఁ
జన్న తెఱంగు మూఢున కసన్మతి దా గురుఁ డౌట సూర్యుఁడే
కన్నులు గాఁగ భూతములఁ గాంచుచు నుండురమేశ మాకు ను
ద్యన్నయమూ ర్తి వై గురువ వై యఁసద్గతిఁజూడఁ జూపవే. అని మా.

చన్నపురీ ముద్రణమందు సం. సచక్షు రంధస్య యథాగ్రణీఃకృత స్తథా జన స్యావిదుషో బుధో గురుఃత్వమర్కదృ క్సర్వదృశాం సమీక్షణో వృతో గురు ర్న స్సుగతిం బుభూషతామ్. బొంబాయీ ముద్రణమందు, అచక్షు రంధస్య యథాగ్రణీఃకృత స్తథా జనస్యావిదుషోఽబుధో గురుఃత్వమర్కదృ క్సర్వదృశాం సమీక్షణో వృతో గురు ర్నఃస్వగతిం బుభూషతామ్. అని యున్నది. పైరెండుపాఠంబులయం దేపాఠము సమీచీనమో విద్వాంసులే పర్యాలోచింపవలయు. శ్లోక ప్రథమార్ధము ద్వితీయార్ధమునకు దృష్టాంతముగా నున్నది. అచక్షుఃఅని యీపాఠ ముండుట యాలోచనీయము. గ్రుడ్డివానికి గ్రుడ్డివాఁడు దారి సూపుట కెట్లు పలుకుబడు. వ్యాఖ్యానమందు పూర్వభాగము దృష్టాంతమని స్పష్టముగా వ్రాయఁబడినది. ఈశ్వరుని గ్రుడ్డివానినిగాఁ జేయుట కేవలమఁ చింత్యము. ఆట్లుఘటం జేసి చన్నపురీ ముద్రణమునందలి పాఠమే యార్యసమ్మత మనవలయు. కావున నిట్లు కన్నులు లేనివాఁడు.....జూడఁ జూపవే. అని మార్పుట సాధుసమ్మత మగునా, పర్యాలోచించునది.

61. కొందఱు మంత్రులుగూడ రా సైంధవంబయిన గుట్టుమునెక్కి యందమైన (స్క-ం-8-ప-16) ఇందలి కొందఱు మంత్రులు అనునది కొందఱుభృత్యులు అని మా. సం. స ఏకదా మహారాజ విచరన్ మృగయాం వనే, వృతఃకతిపయామాత్యై ర్వశ్వ మారుహ్య సైంధవమ్ (స్క-ం.-9-అ-1-శ్లో-23. రెండుముద్రణములు నిట్లే) అనియున్నది గాన మంత్రు లనుటయే మూలానుయాయి.

62. ఉత్తరాపథంబునకు రక్షకులైరి (స్కం. 9. ప. 42) అనునది ఉత్తరాపథంబునకు రాజులైరి అని మా. సం. ఉత్తరాపథగోప్తారో బ్రహ్మణ్యా ధర్మవత్సలాః (స్కం. 9. అ. 2. శ్లో. 16. రెండు ముద్రణములు నిచ్చే) అని యున్నది కాన గోప్తారః అనుటకు రక్షకులు అనుటయే మేలు.

63. ధృష్టుఁడవలన ధార్ష్టం బను వంశంబు గలిగి భూతలంబున బ్రహ్మభూయంబు నొంది నెగడె. (స్కం-9-ప-42) ఇందలి భూతలంబున బ్రహ్మభూయంబు నొంది నెగడె అనునది భూతలంబున బ్రహ్మణ్యంబై నెగడె అని మా. సం. ధృష్టా ధార్ష్ట మభూత్ క్షత్రం బ్రహ్మభూయం గతం క్షితౌ (స్కం. 9. అ. 2. శ్లో. 17) అని యున్నది కాన బ్రహ్మభూయంబునొంది నెగడె అనునదియే మేలు.

64. మీర లియ్యాశ్రమదూషణంబు సేయ నోపుము రది (స్కం. 9. ప. 53) అనునది మీర లియ్యాశ్రమంబున నకృత్యంబు సేయ నోపుదురు అని మా. సం. వ్యక్తం కేనాపి నస్తస్య కృత మాశ్రమదూషణం (స్కం. 9. అ. 3. శ్లో. 6) అనియున్నది కాన యాశ్రమదూషణంబు అనుటయే యుక్తమము.

65. సూర్యతేజంబున సొంపారునదుఁ గని వీఁ డెవ్వఁడో దీనివిభుఁడు గాఁడు (స్కం. 9. ప. 62) ఇందలి నరుగని అనునది వరుఁగని అని మా. సం. దదర్శ దుహితుఃపార్శ్వే పురుషం సూర్య వర్చసం (స్కం. 9. అ. 3. శ్లో. 18) పురుషం అని మూల మందున్నది కాన నరుఁగని అనుటయే మేలు.

66. క్రేపులయట్లు నాఁకుచును రంగచ్ఛేల లై యున్నమం, దాల్ (స్కం. 6. ప. 92) ఇందలి రంగచ్ఛేలలై యనునది రంగచ్ఛాయలై అని మా. సం. గవాం రుక్మవిషాణానాం రూప్యాం ప్రీణాం సువాససాం (స్కం-9-అ-4-శ్లో-36. బొంబాయి ముద్రణమందు 33 వ శ్లోకము) సువాస సాం అని యున్నది గాన రంగచ్ఛాయలై అనునది నిర్మూలము.

67. ఆఁకట మలమల మాడుచు, వీఁక నతం డడవి నున్న విప్రమిథునమ్ (స్కం-9-ప-241) అను దానియందలి అడవినున్న విప్రమిథునమ్ అనునది అడవిఁ దిరుగు విప్రమిథునమ్ అని మా. సం. వ్యాయకాలే దదృశే వనౌకో దంపతీ ద్విజౌ (స్కం-9-అ-9-శ్లో-26) బొంబాయి ముద్రణమందు 25 వ శ్లో) ఇందలి వనౌకః అనుదానికి అడవినున్న యనుటయే రమ్యము.

68. ప్రస్కందుండు మొదలగు బ్రాహ్మణులును జన్మించిరి. (స్కం-9-వ-593) అనునది ప్రస్కందుండు మొదలగు బ్రాహ్మణజాతులును జన్మించిరి. అని మా. సం. తస్య మేధాతిథి స్తస్మా త్ప్రస్కణ్వా)ద్యా ద్విజాతయః (స్కం-9-అ-20-శ్లో-7) ఇందలి ద్విజాతయః అనుదానికి బ్రాహ్మ ణులు అని యర్థమేగాని బ్రాహ్మణజాతులు అని కాదు. ఇట్లు సవరించుట ఎట్లు లించును.

69. ధనములనొంది యుదారవృత్తి (స్కం-9-ప-702) అనునది ధనముల నమ్మకుదారవృత్తి అని మా. సం. ఆనష్టవిత్తస్మరణో బుభుజేఽక్షయ్యషడ్వసు (స్కం-9-అ-23-శ్లో-26) అనష్టవిత్త స్మరణః అనుదానికి ధనస్మరణంబు నశింపక అని అర్థము. అనఁగా ధనముల నొంది అని చెప్పవలయుంనే గాని ధనముల నమ్మక అని చెప్పఁగాదు.

70. వారలకు ధృతదేవయుం శాంతిదేవయుం నుపదేవయుం శ్రీదేవయుం దేవరక్షితయుం సహా దేవయుం దేవకియుం ననఁ దోఁబుట్టువు లేడ్వురు గలిగిరి పినుము. (స్కం-9-ప-712) అను దాని యందలి ననఁ దోఁబుట్టువు లేడ్వురు గలిగిరి అనునది అనఁ బరఁగినసూఁతు లేడ్వురు గలిగిరి అని మా. ఇందుఁ దోఁబుట్టువులఁ గూఁతులనుగా గ్రహించుట యాచారంబు గాఁదోలు. ఇది యెంతయుం

వింత దీనికి సంస్కృతము. తేషాం స్వసార స్స ప్తాసక్ ధృతదేవాదయో నృప (స్కం-9-అ-24-శ్లో-23) ఇందు స్వస అనుటకుఁ దోఁబుట్టువే కాని కూఁతురు కాదు.

71. అని మఱియుం సామరూపంబు లగుపలుకులు వలికిన (స్కం-10-పూ-ప-35) అనునది అని మఱియుం సాముభేదంబు లగుపలుకులు వలికిన అని మా. సం. సాంత్వయామాస వై కౌ గృహు మానపురస్సరమ్ (స్కం-10-అ-1-శ్లో-12) అనుటకు సామరూపంబు లగుపలుకులు వలికిన అనుటయే సరి.

72. అని యిట్లు కీర్తించినగుహ్యకులం జూచి నగుచు (స్కం-10-పూ-ప-409) అనునది అని యిట్లు కీర్తించి నమస్కరించిన గుహ్యకులం జూచి నగుచు అని మా. సం. ఇత్థం సంకీర్తిత స్తాభ్యాం భగవాన్ గోపతీశ్వరః (స్కం-10-అ-10-శ్లో40) ఇందు నమస్కరించిన అని యర్థ మిచ్చుమాట లేదు.

73. అబ్బాలకులు మేఘశ్యాములును హార కుండల కిరీట వనమాలికాభిరాములును శ్రీవత్స మంగళాంగద నూపురకనకకటకకంకణకటిసూత్ర కాంచీగుణోద్దామములును (స్కం-10-పూ-ప-336) అనునది అబ్బాలకులు మేఘశ్యాములును హారకుండల కేయూర కిరీట వనమాలికాభిరాములును శ్రీవత్స మంగళాంగదనూపుర కనకకటకకంకణకటిసూత్ర కాంచీగుణోద్దామములును అని మా. సం. వ్యదృశ్యంత ఘనశ్యామాః పీతకౌశేయవాససః. 46. చతుర్భుజా శ్శంఖచక్రగదారాజీవపాణయః కిరీటినః కుండ లినో హారిణో వనమాలినః. 47. శ్రీవత్సాంగద దోరత్నకంబుకంకణపాణయః, నూపురైః కటకైర్భా జత్కటిసూత్రా జ్జ్వలీయకైః. 48. అంఘ్రిపద్మ స్తవక మాపూర్ణ తులసీనవదామభిః. 49. (స్కం-10-అ-13-శ్లో-46-47-48-49) ఇందు కిరీటినః అని యుండుతావులో కేయూర అని మార్పఁబడినది. మార్పఁ బడినను చింత లేదు. మరల మంగళాంగద అని చెప్పుటచే అంగదశబ్దము గ్రహింపఁబడినది. కావున కేయూరాంగదశబ్దములు రెండును గ్రహింపఁబడినవి. రెండు (కేయూరమఙ్గదం తుల్యే అని నిఘుం టువు) నేకార్థంబులే కావున పునరుక్తము. ఇది సంస్కృతమున లేదు. ఇట్లు మార్పు పరిష్కర్తకుం గలనేర్పు.

74. విషజలంబువలన విషధరదానవువలన (స్కం-12-పూ-ప-1038) అనునది విషజలంబువలన విషధరదానవివలన అని మా. సం. విషజలాశయా ద్వ్యాళరాక్షసాత్ (స్కం-10-అ-31-శ్లో-3)అని యున్నది. కాన వ్యాళరాక్షసాత్ అనఁగా విషధరదానవి కాదు. పుంలింగశబ్దమైన విషధరదానవునినియే గ్రహింపవలయుం. అఘాసురుఁ డజగరరూపమున వ్రేల మ్రింగునట్టివిషయము దశమస్కంధ పూర్వ భాగమందు 468 మొదలు 484 దాఁక గలపద్యములలోఁ దెలుపఁబడియున్నది.

75. మొదటిమేను గాంచెదవు మూఢుఁడ పొమ్మని రాదయానిధుల్ (స్కం-10-పూ-ప-1116) అనునది మొనలిటిమేను గాంచెదవు మూఢుఁడ పొమ్మని రోదయానిధీ. అని. మా.సం. శాపో మేఽనుగ్రహాయైవ కృత స్తైః కరుణాత్మభిః (స్కం-10-అ-34-శ్లో-14 రెండు ముద్రణములు నిట్లే) కావున పొమ్మని రాదయానిధుల్ అనుటయే సరి.

76. అభ్యజ్యమాన లై జలంబు లాడకయు అనుదానికి అభ్యంజమాన లై జలంబు లాడకయు అనియున్నవి. సం. అభ్యజ్యమానా అకృతోపమజ్జనాః (స్కం-10-అ-11-శ్లో.26, కావున మొదటిదే సరి, రెండవది తప్పు.

77. వచ్చురాగకారుం డగునొక్కరజకుం గని (స్కం-10-పూ-ప-1253) అనునది వచ్చు వాని నొక్కరజకుం గని అని మా. సం. రజకం కంచి దాయాంతం రంగకారం గదాగ్రజః (స్కం-10-

అ-4'-శ్లో-32) వ్యాఖ్యయందు వస్త్రాణాం రాగ మపి కుర్వన్ రంగకారః అనియంన్నది. కావున రాగ కారుం డనుమాట వదలుట బేలతనము.

78. కర్ణిక దేశంబుల నలుపు గలిగి మనోజవంబులును శుక్లవర్ణంబులు నైనతురంగంబుల వరుణుం డొసగె (స్కం-10-పూ-ప-16(1) ఆనుదానియందలి శుక్లవర్ణంబులు అనునది శుక్లారుణ వర్ణంబులు అని మా. సు. శ్యామైకకర్ణాశ్ వరుణో హయాం చుక్లాశ్ మనోజవాశ్ (స్కం-10-అ-50-శ్లో-54) బొంబాయిముద్రణమందు 56) ఈశ్లోకమందు శుక్లవర్ణము చెప్పబడినదేగాని శుక్లారుణవర్ణంబులు చెప్పబడవయ్యె. ఆరుణవర్ణంబు గ్రంథపరిష్కర్తకు నెట్లు స్ఫురించెనో విస్మయావహం బై యున్నది.

79. గ్రాహ్య గ్రాహక గ్రహణంబు లనుత్రివిధభేదంబులుం గలిగిన (స్కం-11-ప-52) అనునది గ్రాహ్య గ్రాహక గ్రాహిత్వంబు లనుత్రివిధభేదంబులు గలిగి అని మా. సం. విశుద్ధం జ్ఞాన మేవైకం మాయయా భాసతే ద్వితా, గ్రాహ్యాద్యై ర్వ్యథా స్వప్నే యత్ర సంవిత్క్రియాఫలమ్. (స్కం-11-అ-3-శ్లో-5) వ్యాఖ్యయందు గ్రాహకగ్రహణగ్రాహ్యాణి. స్వప్నే స్వప్నావస్థా సంవేత్తీతి సంశ్ సంవేత్తా. క్రియాసంవేదనం ఫలా సంవేద్యా ఈప్సితతమత్వాత్. అని యున్నది కావున మొదటిదానియం దుండునదే సరి.

80 చతుర్థస్కంధమందు గిరీవ సంఖ్య గలవచనంబున నీవ బంతికిం దర్వాత "స్తంబు ననుభవించు చంద బున బురుషుం డేరింగశరీరంబునంజేసి కర్తృంబు" అనుబంతి ముద్రింపఁ బడదయ్యె ఇట్లు బతి యొకండు ముద్రింప బడకుండుట చూడఁగాఁ బరిష్కర్తకుం గలజాగరూకత యింతన ట్టని తెలియ వచ్చు.

మీఁద వివరింపఁబడినవే కాక ఛందోవిషయంబు లైనస్ఖాలిత్యంబులు వ్యాకరణ విరుద్ధప్రయోగంబులు గలుగున లైన్ని యెడలనో మార్పఁబడినవి. అదోషములుగా నున్నను సదోషములుగా గ్రంథముల మార్పుట యనపేక్షణీయంబు. ఈవిషయంబునకుఁ గొన్నియుదాహరణంబులు దెలుపఁబడియెడు.

ప్రారంభంగమున కుదాహరణములు.—

81. క. ఒకవృక్షమూలతలమున, నకలంకగుణాభిరామఁ డాసీనుం డై
యకుటిలమతి బదరీవని, కిఁక నీ వరుగు మని మొఱఁగి యేఁగిరి నేనుక్.

స్కం. 3. ప. 141 అనునది

క. ఒకవృక్షమూలతలమున, నకలంకగుణాభిరామఁ డాసీనుం డై
యకుటిలమతి బదరీవన, మునకును బొమ్మనుచు మొఱఁగి పోయిన నేనున్. అనిమార్పఁబడినది.

82. ఉ. తెంపరి వై పొరింబొరిని దేవకిబిడ్డలఁ జిన్నికుట్టిలం, జంపితి వంత నైన నుపశాంతి వహింపక కాలమోఁద నో, ప్పింపఁగ నిస్సిరో యిదియు బీరమె నాసరసక్ జనించి నిక్, జంపెడి వీరుఁ డొక్కఁడెస సత్కృతి నొందెడువాఁడు దుర్మతీ. (స్కం-10-పూ-ప 154) అనునది. ఉ. తెంపరివై పొరింబొరిని దేవకిబిడ్డలఁ జిన్నికుట్టిలం, జంపితి వంతనైన నుపశాంతి వహింపక కాలమోఁద నో,ప్పించితి విస్సిరో యిదియు బీరమె నాసరసక్ జనించి నిక్, జంపెడివీరుఁ డొక్కఁడెస సత్కృతి నొందెడువాఁడు దుర్మతీ. అని మార్పఁబడినది.

గణభంగమున కుదాహరణములు:—

83. తే. ఇన్నియుఁ దెలియ నానతి యిచ్చి నన్ను, నర్థి రక్షింపు యజ్ఞదానాదిపుణ్య (స్క-ం-3-ప-260) అనునది తే. ఇన్నియును దెలియ నానతి యిచ్చి నన్ను, నర్థి రక్షింపు యజ్ఞదానాది పుణ్య, అని మార్పఁబడినది.

84. తే. రూఢి నమ్మకువుకు శతరూపవలన, భూనుతు లగుప్రియవ్రతోత్తానపాదు (స్క-ం-4-ప-217) అనునది తే. రూఢి నమ్మకువునకు శతరూపవలన, భూనుతు లగుప్రియవ్రతోత్తానపాదు, అని మార్పఁబడినది.

85. తే. సాధనాయ పురాపురుషాయ యజ్ఞ, రేతసే జీవతృప్తాయ పృథ్వీరూప (స్క-ం-4-ప-702) అనునది తే. సాధనాయ పురాణపురుషాయ యజ్ఞ, రేతసే జీవతృప్తాయ పృథ్వీరూప, అని మార్పఁబడినది.

86. తే. పరమునికి వందన మొనర్తుఁ బరిధవించి, మున్నవితథానుభూతికి మ్రొక్కికొందు (స్క-ం-6-ప-213) అనునది తే. పరమునికి వందనము సేతుఁ బరిధనించి, మున్నవితథానుభూతికి మ్రొక్కికొందు, అని మార్పఁబడినది.

87. తే. లలితరేఖలు ధరణి నలంకరింప, నుద్ధవునికరతల మూని యొయ్య నడచి (స్క-ం-10-ఉ-భా-ప-639) అనునది తే. లలితరేఖలు ధరణి నలంకరింప, నుద్ధవునికరతలం బూని యొయ్య నడచి, అని మార్పఁబడినది.

యతిభంగమున కుదాహరణము:—

88. సీ. మనుట నిత్యము గాదు మరణంబు నిజమని యెఱిఁగి మోక్షస్థితి నిచ్చగించు (స్క-ం-1-ప-393) అనునది సీ. మనువు నిత్యము గాదు మరణంబు నిజ మని,యెఱిఁగి మోక్షస్థితినిశ్చయించు అని మార్పఁబడినది.

వ్యాకరణవిరుద్ధప్రయోగముల కుదాహరణములు:—

89. మొనసి నిరాహార భావమున దేవనదీ (స్క-ం-1-ప-204) అనునది మొనసి నిరాహారి భావమున దేవనదీ, అని మార్పఁబడినది. నిరాహారి యనురూప మెట్లువచ్చె ?

90. అమ్మేధాత్మకు లొకయితయుఁ, గ్రోధముఁ దేరైరి సత్త్వగుణసంగతులై (స్క-ం-2-ప-130) అనునది అమ్మేధాత్మకు లొకయితయుఁ, గ్రోధముఁ దేరైరి సత్త్వగుణయుక్తులలై, అని మార్పఁబడినది. ఇందలి సత్త్వగుణయుక్తులు అనుప్రథమపురుషాంతవిశేషణమునకు అనై అనునది యెట్లు చేర్పఁబడియె ?

91. చేయవలయునంటివె యనయంబును (స్క-ం-1-ప-572) అనుదానికి మాఱు చేయవలయునంటివి యనయంబును అని యుండుటచే మధ్యమపురుషక్రియాంతిమేత్తునకు సంధి లే దయ్యెఁగదా. ఇది యెట్లు పొసఁగు ?

92. బలి నంభోరుహనేత్రుఁ డేమిటికినై పాదత్రయిఁ బేఁడె (స్క-ం-8-ప-137) అనునది బలి నంభోరుహనేత్రుఁ డేమిటికినై పాదత్రయిఁ బేఁడె, అని మార్పఁబడినది. ఇది యనౌపవిభక్తికాంతముగా నెప్పుడైనఁ బ్రయోగంబులం జూపట్టెడినే?

93. ఆ. వికచకమలనయన వేఱొకయిటిలో, వెలయ తోలు దిరుగ వేసి యొక్కి (స్కం-10-పూభా-ప-36) అనునది ఆ. వికచకమలనేత్రి వేఱొకయిటిలో, వెలయ తోలు దిరుగ వేసి యొక్కి, అని మార్పఁబడినది. వికచకమలనేత్రి యనురూపము సాధు వా?

94. అభ్యజ్యమాన లై జలంబు లాడకయు (స్కం-10-పూభా-ప-1247) అనుదానికి మాఱు అభ్యంజమానలై జలంబు లాడకయు అని యున్నది. అభ్యంజమాన అనురూపమెట్లు గలిగె ? అర్థము పొసఁగియున్నే ?

95. సీ. పరమబంధుఁడుగాని పగయ కాఁడు (స్కం-10-శుభా-ప-751) అనుదానికి మాఱు సీ. పరమబంధుఁడు కాని పగఱ కాఁడు అని యున్నది. ఏకవచనమున పగఱ అనునది వ్యాకరణసమ్మతమా? పగ=పగవాఁడు, విరోధి.

ఉదా.— మనకుం బగ యింద్రుఁడ కాఁడె యొల్లభంగులఁ దలఁపన్.

(నిర్వచనోత్తరరామాయణము.)

మీఁద నుదహరింపఁబడినవి గాక ముద్రణస్ఖాలిత్యము లెన్నియేనిఁ గలవు. అవి యంతగాఁ బాటింపఁ దగినవి కావు కావున వాని నింపుఁ దెలుప మానుకొంటిని. 'ప్రమాదో ధీమతా మపి'యనున్యాయము ననుసరించి యొట్టివారికేనిఁ బ్రమాదంబు గలుగవచ్చుఁగాని వలయు నని మార్చినకతంబున నే నింతలుగఁ దెలుపవలసె. ఇదియ యీగ్రంథంబు నచ్చొత్తింపం గలప్రధానకారణంబు.

ఏను సర్వకళాశాలను వదలి పోవలసియుఁ గార్యాంతరవ్యాసక్తి యని వార్యంబుగ సంభవించియు నాకు వలసినంతయవకాశంబు లేమిఁజేసి యీగ్రంథము మిక్కిలిచక్కఁగా శోధింపఁగానీ పీఠిక విరివిగ లిఖింపంగాని వలనుపడదయ్యె.

ఈగ్రంథంబు నొక్కపర్యాయమే సవరించి యిచ్చితిని గాని ముద్రించునప్పుడేమి శోధించినవాఁడంగాను. అతివేగముగాముద్రింపఁబడినదిగాన ఇందును గొన్ని తప్పిదంబు లుండవచ్చును. ఉన్నను నార్యులు గుణగ్రహణంబుగావించి మించినకరుణమై ననున్ను మన్నించి కవికిం గలనిరతిశయభక్త్యుద్దీపకకవిత్వమహత్త్వంబు మథించి తదాస్వాదనంబు గాంచి పరమానందంబునం బొందుదురు గాక !

అని ప్రశ్రయంబుగ విన్నవించు

రాయదుర్గము, నరసయ్యశాస్త్రి

క్రైస్తవ సర్వకళాశాలా ప్రధానాంధ్రపండితుఁడు

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

ఆంధ్ర భాగవత విమర్శము

అభిరూపశేఖరులారా !

మహాకవి యగుబమ్మెరపోతరాజుకవితాప్రాగల్భ్య మాబాలవేద్యంబు ఇమ్మహా నీయునివలె భక్తిరసోద్బోధకముగ నుద్గ్రంథము వ్రాసినపరమార్థాకాంక్షి యాంధ్ర వాఙ్మయమున వే ఱొక్కండు లేడు ఆంధ్రవాఙ్మయమున గలగ్రంథములలో భారతభాగవతరామాయణము లుత్తమోత్తమగ్రంథములు. అందు భాగవతము త్యాగశీలుఁడు సహజపండితుఁడు నగుపోతరాజుసాకవిచే నాంధ్రీకృతంబైనది. ఈకవి స్వతంత్రశీలుఁడు. వాఙ్మయరహస్యవేత్త. రసపోషణంబున నాఱితేఱినవాఁడు. ఉభయవాఙ్మయముల మేళవించి కూర్పుల గూర్చుటయం దసమానుఁడు. సమకాలికులగు రాజన్యులకు లోనయి స్వతంత్రజీవనమున కంతరాయము గలిగించుకొనుటకుఁ బ్రతిఘటించిన జీవన్ముక్తుఁడు. ఇట్టిలోకోత్తరునిపవిత్రగ్రంథము పఠించి కృతార్థతనొందినందులకుఁగృతజ్ఞతాసూచకముగఁ గొండొకపీఠిక వ్రాసి యాధునికపరిశీలనమున లభించినయాధారములతోఁ గవికాలము నివాసాదికము కవితావిమర్శము నించుకఁ జేయ సాహసించుచున్నారము.

పోతరాజుకాలనిరూపణముఁ జేయుటలోఁ జరిత్రకారులు తలకొకత్రోవఁ ద్రొక్కియున్నారు. కవికాలనిరూపణమున కను వగుశాసనాదాద్యాధారములు నేటివఱకు లభింపకుంటచే నీయూహానిర్ణయమునందెంతవఱకుఁ గృతార్థులము కాఁగలమో తెలుపఁజాలము. చిరకాలపరిశ్రమముచే మేము సత్యమని విశ్వసించిన యంశ మించుక వాకొని ప్రకృత మనుసరింతుము.

పూర్వపీఠికాకారులు పోతరాజుజీవితకాలము క్రీ. శ. ౧౪౫౦ ప్రాంతమని నిరూపించిరి. కీర్తిశేషు లగువీరేశలింగంపంతులవారు ౧౪౭౫ న కావలివాఁడని క్రొత్తకూర్పులో సవరించియున్నారు. చిలుకూరివీరభద్రరావుపంతులవారు వేఱొక విధముగ వ్రాసిరి. పోతరాజు వీరలంద ఉదాహరించినంతకంఁటె బూర్వకాలమున నున్నటులఁ గొన్నియాధారములు కానవచ్చుచున్నవి. పోతరా జాంధ్రకవులలో నన్నయభట్టారకుని దిక్కనసోమయాజినిమాత్ర మెప్రశంసఁ జేసెను. శంభుదాసుని ప్రశంసఁ గావింపఁకుంటచే నాతనికి సమకాలికుఁడో యాతనిరచఁము వెల్లడికానం తటిసమీపకాలమునకో యుండి యుండు నని విశ్వసింపవలయును. లేకున్న కవిద్వ యమునె ప్రశంసింపవలసినప్రశస్తి తటస్థింపఁజాలదు. ఇంతియగాక పోతరాజు కవి

చక్రవర్తి యనఁదగునాచనసోమనాథునకించుక యూవలివాఁడు. సుప్రసిద్ధకవి యగు మడికి సింగనకవికిఁ బైకాలమువాఁడునైయుండెను. కాన నీయుభయకవులకుమధ్య కాలమున నున్నటుల, స్థూలదృష్టిచేతను నుపలబ్ధము లగునాధారములచేతను గూడ నిరూపింప నగును.

నాచనసోమనాథుని యుత్తరహరివంశములోనిపద్యములఁ గొన్నింటిని పోత రా జనుకరించుటయేగాక మూలగ్రంథములో లేనిభత్కభామాసంగ్రామమునుగూడ భాగవతమునఁ జేర్చికొనెను. ఉత్తరహరివంశకవితాచ్ఛాయలు భాగవతమున నందందుఁగలవు. దీనివలనఁ బోతరాజు నాచనసోమనాథునకావలివాఁడనుట నిక్కువము నాచనసోమనాథునిజీవితకాలము క్రీ. శ ౧౩౭౦ ప్రాంతము.

పోతరాజు ననుకరించిన ప్రాచీనకవి మడికిసింగరాజు ఇతఁడు పోతరాజుభాగవతములో ఖిలమైనదశమస్కంధకథను ద్విపద కావ్యముగవ్రాసియున్నాఁడు. భాగవతములోనిపద్యముల ననుకరించి సింగన పద్మపురాణములోఁ బెక్కుపద్యములువ్రాసియున్నాఁడు. వాని నుదాహరించుటచే గ్రంథవిస్తర మగును. సింగన పద్మపురాణములోని "మడికిసింగన తెనుంగున రచించెఁ దగఁ బద్మపురాణం బాకమలమిత్రశిశిరాంశువు" అనుపద్యభాగముచే క్రీ. శ. ౧౪౭౦ ప్రాంతమున నుండెను. పోతరాజో-ఈయిరువురుకవులకు మధ్యకాల మగు క్రీ. శ. ౧౪౦౦ ప్రాంతములోఁ బ్రౌఢవయస్కుఁడై యుండి యుండును. ఈనిర్ణయముచేఁ బోతరాజు సర్వజ్ఞసింగభూపాలునకు శ్రీనాథమహాకవికి సమకాలికుఁడగుట తటస్థింపఁగలదు. పోతరాజు వలన భోగినీదండకము కృతినొందినవాఁడును భాగవతాంకిత మభిలషించిన వాఁడు నగుసర్వజ్ఞసింగభూపాలుఁడు పిల్లలమఱ్ఱి బేతాళనాయని కేడవపుత్రుఁడు సోమకులపతిరామాదిబిరుదాంకితుఁడగుననపోతరాజున కాత్మజుఁడు. ఇతఁడును క్రీ. శ. ౧౪౦౦ ప్రాంతమున నుండెను. సమకాలికుఁడని చెప్పఁబడుశ్రీనాథమహాకవిసైతము క్రీ. శ. ౧౪౦౮ నాటికి వేమభూపాలునివద్ద విద్యాధికారిగ నున్నట్లు, పొన్నుపల్లి తామ్రశాసనములోని "విద్యాధికారీ శ్రీనాథో వీరశ్రీవేమభూపతేః" అనువాక్యముచే వ్యక్త మగుచున్నది. ఇన్నింటిని సమన్వయించి పోతరాజు క్రీ. శ. ౧౪౦౦లో భాగవతము రచించియుండు ననియు భాగవతపూర్వముద్రాపకులు నిర్ణయించినటులఁ బోతరాజు క్రీ. శ. ౧౩౭౮ ప్రాంతములలో జనించి యుండె ననుటయె సమంజసము కవికాలనిరూపణమున కింతకంటెఁ బ్రబలాధారములు ప్రకృతము లభించుటలేదు.

ఈకవి నివాసస్థలమునుగూర్చి చర్చలు బయలుదేరినవి ఒకపక్షమువారికవి దత్తమండలములలోని కడపజిల్లా ఒంటిమిట్టనివాసి యని శాసించుచున్నారు. మఱి యొకపక్షమువారు నిజామురాష్ట్రములోని ఒరంగల్లుప్రాంతవాసి యని శాసించుచున్నారు. మతికొందఱుతోచినతమయభిప్రాయమునెఱింగింపక కావ్యము విమర్శనీయముగాని నివాసస్థానము జీవితచరిత్రము విమర్శనీయము కాదనుచున్నారు.

విశ్వాస్యజీవితము రోసి సహజదరిద్రజీవితమే వాంఛించి మదమత్తు లగుసకాలిక రాజన్యులపంచలలోఁబడి దేఁరిపక యున్నంతలోఁ దృష్టినొంది భాగవతమువంటి యుత్కృష్టగ్రంథము తెలుఁగుచేసిన పోతరాజు గౌరవార్హుఁడనుట నిర్వివాదాంశము. ఇట్టిమహానుభావుని పాదధూళిచేఁ బునీతమైన యీపుణ్యక్షేత్రము-ఆపవిత్ర భూమి-ఆవాజ్ఞ యరంగస్థలము దివ్యస్థలమువలె భాషాసేవకులకు దర్శనీయ మనుట లో సాహసములేదు. మహాత్ముల జీవితములచేఁ బునీతము లైన పథుగ-అయోధ్య హస్తినలవలెఁ గవులజీవితముల కాధారభూతము లగునివాసస్థలములు సైత మొక ప్పుడు యాత్రాస్థలములు కాఁగలవు. అట్టి పవిత్రస్థలముల నిరూపింప నవకాశమును గలవారైపరిశీలకులు నిరుత్సాహు లయ్యెదరేని భవిష్యదాంధ్రలోకమున కాపరి శీలకులు తీరనియాందోళనము గూర్చినవా రగుదురు కాన లభ్యమానము లగుకవి నివాసాదికాధారములు ముఖ్యముగఁ జర్చనీయము లని మామతము.

పోతనామాత్యుని నివాసస్థలనిరూపణమునకుఁ జాలినన్నియాధారములు లేవు. భాగవతములోన నీవివాదమును బరిష్కరింపఁదగినన్ని చరిత్రాంశములు కానరావు. ప్రధానగ్రంథమగుభాగవతమును ముందుఁ జర్చించి పిమ్మట గ్రంథాంతరముల కేగుట యుక్తము.

భాగవతములో "మఱలి కొన్నిదినంబులకు నేకశిలానగరంబునకు వచ్చి" అని యేకశిలానగరము ప్రశంసింపఁబడి యున్నది. ఇదియొ ఒంటిమిట్ట యని కొందఱు వివరించుచున్నారు. ఏకశిలానగరపదము ఒంటిమిట్ట యనుతెనుఁగుఁబదమునకు సంస్కృతీకరణము కాఁజాలదు. అయ్యలరాజురామభద్రుఁడు, అయ్యలభాస్కరకవులు లోన గువారు ఒంటిమిట్ట యనియే తమతమగ్రంథములలోవ్యవహరించియున్నారు.ప్రాచీన శాసనములయందు గ్రంథములయందు ఒంటిమిట్టను ఏకశిలానగర మని వ్యవహరించి నటుల నాధారములు కానరాకుంటచే నీయేకశిలానగరము తద్భిన్నస్థలముగ నిశ్చయించి తీఱవలయును. కాకతీయచక్రవర్తులనాఁటిశాసనములు ప్రతాపరుద్రయశోభూషణము, క్రీడాభిరామము లోనగుగ్రంథములవలన ఒరంగల్లునకు ఏకశిలానగర మనుసంస్కృతనామ మున్నటుల సువ్యక్తమగుచున్నది. చిరకాలమునుండి ఒరంగల్లునకు ఏకశిలానగర మనునామముగ్రంథస్థమై సుప్రసిద్ధమై యున్నది. ఒరంగల్లు అనుపదమునకు ఏకశిలానగర మనుసంస్కృతీకరణమెంతయు నొప్పియున్నది. పోతరాజికాలమునాఁటికి థారాళముగ నొరంగల్లు ఏకశిలానగర మని వ్యవహరింపఁబడుచున్నది. అంతకుమున్ను మహాకవులు రాజులు నానామమునె వ్యవహరించియున్నారు. ఒంటిమిట్టను బోతరాజుసమకాలికులుగాని యంతకుఁ బూర్వులుగాని యంతదనుక నేల ఒకశతాబ్దమునకుఁ బూర్వమున నున్నవారుగాని యేకశిలానగర మని వ్యవహరించి యుండలేదు. "అప్రయుక్తత్వాత్ దోషః" అనునియమము ననుసరించియు నంతకుము న్నట్టినామాంతరవ్యాప్తి లేకపోవుటంబట్టియుఁ బోతననివాసనిరూపణమునకు బలయునన్ని యాధారములు సిజాముర ాష్ట్రమునందె ఒరంగల్లుచట్టుపట్ల

లనె లభించుటచే బోతరాజు పేరొక్కనిన ఏకశిలానగరము ఒరంగల్లె యని నిశ్చ
యించుట ప్రమాదము కాఁజాలదు. ఈయూహతో సుప్రసిద్ధపరిశోధకు లగురావు
బహామూరు వీరేశలింగముపంతులవారు చిలుకూరి వీరభద్రరావుపంతులవారు
జయంతి రామయ్యపంతులవారు కే వి లక్ష్మణరావుపంతులవారు వారువీ రన
నేల సుప్రసిద్ధులగు నాంధ్రులందఱు నేకీభవించియే యున్నారు.

ఒరంగల్లుచెంత బమ్మెర యనునొకగ్రామము కలదు. ఆగ్రామమునందుఁ గౌండి
న్యసగోత్రులగునియోగులకుటుంబ మొక్కటి కలదు. వారు పోతనామాత్యుఁడు
తమవంశీయుఁ డని చెప్పుకొనుచున్నారు. ఈబమ్మెరలోఁ బోతరాజుగద్దె యని నాలు
గుఱాళ్లుప్రాఁతిన యొకస్థలము కలదు. అది ప్రకృతము జీర్ణమై నామమాత్రావశిష్ట
ముగ నున్నయొకరామాలయమునకెదురుగనున్నది. దానిముందుగఁ ద్రోవకడ్డముగ
నొకశిల పడియున్నది. దానినె యచటివారు బమ్మెరపోతరా జని వ్యవహరించి
యున్నారు. నేఁటికి బమ్మెరలో నున్నకౌండిన్యసగోత్రులాశిలను శుభావసరములలోఁ
బూజించుచు నది పోతనరూపవిగ్రహ మనియుఁ బోతరాజాగ్రామములోనిభూముల
దున్నె ననియుఁ దెలుపుచున్నారు. ఆబాలగోపాల మచటివారు పోతరాజాబమ్మెరలో
నుండెనని విశ్వసించి పరంపరగఁ జెప్పుకొనుచున్నారు. ఇవి యన్నియు సత్యేతరము
లనుటకంటె సాహస ముండదు. ఇంతియకాక ఒరంగల్లుప్రా తములలో బమ్మెరవా
రను నియోగులు కౌండిన్యగోత్రులు కలరు. వారందఱు పోతరాజు తమపూర్వుఁడని
చెప్పుకొనుచున్నారు. భాగవతములోని స్కంధములు పూర్తిగావించిన యితరకవు
లుగూడ నొరంగల్లుప్రాంతమువారె. పోతరాజుప్రియశిష్యుఁ డగువెలిగందలనారయ
కవియచటకునై దాఁపామడలదూరమునసున్న వెలిగందలనివాసి. ఈవెలిగందలచరిత్ర
ప్రసిద్ధమై కొండొకకాలమున నాంధ్రరాజ్యమునకు ముఖ్యపట్టణము గూడ నై
యున్నది. భాగవతషష్ఠస్కంధము పూర్తిచేసినటుల గద్యమునలనఁ దెలియును.
ఏర్చూరుసింగన యచటికిఁ గొలఁదిదూరములో నున్నయేర్చూరునివాసి. ఏకాదశ
ద్వాదశ స్కంధములు వెలిగందలనారయకవి పూర్తిచేసినటులఁ దెలిసియో తెలి
యక యో క్రమ్మర రచించిశంకరిభట్టారకుఁడు నిజామురాష్ట్రములోని కంభము మె
ట్టునివాసి యని యాతని వరాహపురాణమువలన సువ్యక్త మగుచున్నది. వెలిగం
దలనారయకు ముందు దశమస్కంధభాగమును ద్విపదగ వ్రాసిన మడకిసింగన ఒరం
గల్లున కాఁపామడలదూరములో నున్న రామగిరిలో నుండెను. దీనిచే భాగవతము
రచించినకవియు భ్రష్టభాగములు పూర్తిచేసినవారును ఒరంగల్లుప్రాంతములవా రని
సువ్యక్త మగుచున్నది. పోతరాజు భోగినీదండకము రచించి సర్వజ్ఞసింగభూపా
లున కంకితము గావించినటుల దండకాంత్యమునఁ గల యీక్రిందిపద్యమువలనఁ
దెలియుచున్నది.

"ఉ. పండితకీర్తనీయుఁ డగుబమ్మెరపోతన యాసుధాంశుమా
ర్తాండకులాచలాంబునిధితారకమై విలసిల్ల భోగినీ

దండకముక్ రచించె బహుదానవిహర్తకు రావుసింగ భూ
మండలభర్తకున్ విమతమానవనాథమదాపహర్తకున్."

ఈసర్వజ్ఞసింగభూపాలుఁడు పిల్లలమఱ్ఱిపేతాళనాయని కేడవతరమువాఁడు. ఈతఁడు సోమకులపరశురామాదిబిరుదాంకితుఁడగు అనపోతనాయనికుమారుఁడు. ఈయనపోతనాయఁడు రాచకొండ రాజధాని గావించికొని యందు నివసించినటుల రాచకొండశాసనములలో నీయంశమువలన స్పష్టమగుచున్నది. ఇంతియగాక సింగభూపాలకృత మగురసార్ణవసుధాకరములోఁ గూడ

"రాజా సరాజాచలనామధేయా, మధ్యాస్తవంశక్రమరాజధానీం
సతాం చ రక్షా మసతాం చ శిక్షాం, న్యాయానురోధా దనుసందధానః."

నిట్లు తాను రాచకొండలో నివసించుచున్నటులఁ జెప్పుకొని యున్నాఁడు. ఈరాచకొండ బమ్మెరకును ఓరుగల్లునకొకదినములోఁ బ్రయాణము జేయఁదగినంతదగ్గఱలో నున్నది. ఈసర్వజ్ఞసింగభూపాలుఁడే పోతనామాత్యునిభాగవతము నంకితము కావలయు ననికోరినటులను బోతన నిరాకరించుటచే నాతఁడు దౌర్జన్యముగఁ గృతి నాఁచికొని పూడ్చివేయుటచే నది జీర్ణించినటుల నొకప్రవాదము గలదు. దానినె ఇప్పటికి శతాబ్దమునకుఁ బైకాలమున నున్న కూచిమంచి తిమ్మకవి సర్వలక్షణసార సంగ్రహములో నీవిధముగ గ్రంథస్థము గావించియున్నాఁడు.

"సీ. ఘనుఁడు పోతనమంత్రి మును భాగవతము రచించి చక్రికి సమర్పించునెడల
సర్వజ్ఞసింగయక్ష్మావరుం డది తన కిమ్మని వేఁడఁగా నీయకున్న
నలిగి యాపుస్తకం బవనిఁ బాతించినఁ జివికి యం దొకకొంత జీర్ణమయ్యెఁ
గ్రమ్మఱి నది వెలిగందలనారపరాజును మఱి బొప్పరాజు గంగ
తే. రాజు మొదలగుకవివరుల్ తేజ మెసఁగఁ, జెప్పి రాగ్రంథములయందె తప్ప లొదవేఁ
గాని పోతకవీంద్రునికవితయందు, లక్షణం బెందుఁ దప్పునా దక్షహరణ."

దీనిని బట్టిచూడఁ బ్రవాదములను భోగినీదండకమును బట్టిచూడఁ బోతరాజునకు సర్వజ్ఞసింగభూపాలునకు సంబంధ మున్నదనుట సత్య మని తోఁచును. సర్వజ్ఞసింగభూపాలుఁడును పోతరాజును సమీపప్రాంతములలో నుండియుందురు లేకున్నఁ బరాశ్రయవిముఖుఁ డగుపోతరాజును నిర్బంధింపవలసినయవసరము సింగభూపాలునకుఁ దటస్థింపఁజాలదు. పోతరాజే యొంటిమిట్టకుఁ జెందినవాఁ డైనచో నోరుగంటిచెంతనున్న సర్వజ్ఞసింగభూపతి కృతినొంద నెంచుటయు నోరుగంటిప్రాంతవాసు లగునితరకవులు భ్రష్టభాగములు పూర్తిచేయుటయుఁ గౌండిన్యసగోత్రులగుబమ్మెరవారు ఓరుగంటిప్రాంతములలో నుంటయుఁ దటస్థింపఁజాలదు. ఈవిషయము నిర్ధారణముచేయ నింకఁ గొన్నిసాధనములు కలవు.

పోతరాజు బమ్మెరలో నివసించియుండి మోరుగల్లున భాగవతరచనమునకుఁ బండితోత్తములచే ననుజ్ఞాతుఁ డై నటుల భాగవతమువలనఁ దెలియవచ్చుచున్నది

"వ. .....శ్రీమన్నారాయణ కథాప్రపంచవిరచనాకుతూహలుండ నై యొక్కరాకా
నిశాకాలంబున సోమోపరాగంబు రాకం గని సజ్జనానుమతంబున నభ్రంకషశుభ్రసము

త్తుంగభంగ యగుగంగకుం జని క్రుంకు లిడి వెడలి మహనీయపులినకలమంటపమధ్యం
బున మహేశ్వరధ్యానంబుఁ జేసి....." భాగ-ప్ర-15.

ఇట్లు పోతరాజు సోమోపరాగంబున గంగకేగినటులఁ జెప్పికొనియున్నాఁడు. పోతన చంద్రగ్రహణము లక్ష్మనునం దుంచుకొని కాశి కేఁగె నని మనము నిశ్చయించుట యుక్తముకాదు. దీనికిఁ గొన్ని బాధకములు కలవు. ఎట్టిప్రయాణసౌకర్యములులేని యాకాలమునఁ బాదచారి యై చంద్రగ్రహణముకొఱకుఁ గాశి కేఁగెనను టుపపొసఁగదు. దూరదేశ మగుటచే గమ్యస్థానముఁ జేరఁముందె యొకపుడు గ్రహణము మార్గమధ్యమున గడచిపోవచ్చును. ఇవియుఁగాక గ్రహణముకొఱకుఁ గాశీగంగాస్నానమున కేఁగువారు సర్వసౌకర్యములు గలయాకాలముననె లేరు గానఁ బోతరా జేగినది భాగీరథి కని నిరూపింప వీలులేదు. సమీపమున నున్నయొక జీవనది కేగియుండును. గోదావరికి గంగాపదము రూఢమై యున్నది. ప్రాచీనకవి పుంగవులు గోదావరిని గంగ యని వ్యవహరించియే యున్నారు గ్రహణాదులలోఁ గృష్ణాగోదావరులకు సమీపవాసు లేఁగునాచారము నాఁటనుండి నేఁటివఱకు కలదు. బ్రహ్మపురాణములోని గోదావరీమాహాత్మ్యముఘట్టమున గోదావరికి గంగ యనునామాంతర మున్నట్లును గ్రహణకాలమున గోదావరిస్నానము పుణ్యప్రద మనియును జెప్పఁబడియున్నది.

"మహేశ్వరజటాస్థాయా ఆపోదేవ్యో మహామతే
గౌతమేన శివం పూజ్యం ఆహూతో లోకవిశ్రుతః
భగీరథేన భూమేన ఆహూతోంఽపరస్తథా
ఏవం ద్వైరూప్య మభవ ద్గంగాయాః మునిసత్తమ
బ్రహ్మహత్యాదిపాపాని మనోవాక్కాయికానిచ
స్నానమాత్రేణ సర్వాణి విజయం యాంతు శంకర
చంద్రసూర్యోపరాగేచ....."
ప్రాంతేస్థితస్థిత యైనభవజ్జాటవాహిని" కావ్యాలంకారచూడామణి.

"క. మందాకిని కేఁగి మహీ, నందన కమలములు గోసి నలువున లీలం
జేందఁగ నున్నది లక్ష్మణ, పొందుగ నీ వచటికేఁగు భూమిజఁ జూడన్."
భాస్కరరామాయణము. ఆర. 307

"క్ష్మో. శిఖ్రి లక్ష్మణ జూసిహి, గత్వా గోదావరీం నదీం
అపి గోదావరీం సీతాం....."

అనుబాల్మీకిరామాయణమాతృకనుబట్టి చూడ భాస్కరరామాయణమునందలి మందాకినియే గోదావరి యని తేలుచున్నది. గంగను మందాకిని యందురు గనుక గంగాగోదావరిపదములు భాస్కరరామాయణమతానుసారమున సమార్థకములు.

"కీ. అహహ జానకి నా కిపు డబ్బెనేని, యాజనస్థా మందాకినీజలములఁ
బ్రసవనగిరిఁ గేల్కొల రాజిలుంగ, నేఁకటులు వాయఁ దిరుగనే యింతితోడ."
ఆంధ్రవాల్మీకిరామాయణము. (అర్ణ్య-1082.)

ఇందు మందాకినీశబ్దము గంగార్థమున రూఢమైనను గోదావరికిఁ బర్యాయ పదముగ నుపయోగింపఁబడియున్నది.

"చంద్రోపరాగసమయమునందు స్నానమొనర్చి దానంబు సేయువారు కిల్బిషహీనులై."

"యోజనాయుతమయి పరఁగుగంగ" తాడూరి కృష్ణకవి ప్రణీత గౌతమీమాహాత్మ్యము.

(ఈకవి గోదావరిని యథేచ్ఛముగ గంగ యని వ్యవహరించి యున్నాఁడు. ఇది ప్రాచ్యాఖిత గ్రంథాలయమునఁ గలదు)

శ్రీరాముఁడు గోదావరిని శపించి యనుగ్రహించినకథాంశము గల ఘట్టమునందు గంగా పదము గోదావరికిఁ బర్యాయపదముగ మడికిసింగన ప్రయోగించి యున్నాఁడు. చూడుఁడు.

"గంగాప్రవాహంబునుగూర్చి యత్తీర్థస్నాతులకుం బునరావృత్తిలేని విష్ణుపదంబుఁబొందుటకు సంశయింపవల దని గంగాశబరీసంగమస్నానవిశేషంబుఁ జెప్పి మునిగణంబువీడ్కొని గంగ ననూనయించి యచ్చటువాసి చని" (పద్మ - అష్టమాశ్వాసము.)

సీ. "అట్టిమహాగంగ నఖిలహితార్థమై యవని భగీరథుం డనునృపాలుఁ
డును గౌతముం డనుమునియును జనుదెంచి యతిసిష్ఠతోఁ దప మాచరించి
నను వేడుకొని గంగఁ గొనిపోయి రర్వికి గౌతమాన్విత యయ్యెఁ బూత యైన
యమ్మహానదియును నతిపుణ్యమూర్తి యై తనరియుం గౌతమి యనఁగఁ బరఁగె

తే. గీ. మఱి భగీరథుచేత దేఁబడినగంగ, యల్ల భాగీరథీఖ్యాత యయ్యె ధాత్రి
నవిద యిట్టివి గంగాసముద్భవంబు, వింటిగద దీని నాచేత వివిధగతుల."

పద్మపురాణము - సప్తమాశ్వాసము.

(మడికిసింగన ఓరుగల్లుచెంతనున్న రామగిరిలో నున్నవాఁడు; రామగిరిగోదావరీతీరమున నున్నది. నిజాము దేశమున గంగ యని గోదావరిని వ్యవహరించుటఁ బట్టియు సమార్థకము లగుటఁబట్టియు నిటుల ప్రాసియున్నాఁ డనుట నిక్కువము)

సీ. "ప్రవహించు నేవీటిపశ్చిమప్రాకార మొరసి గంగమ్మ సాగరముఁ గొమ్మ." కాశీఖండము.

(రాజమహేంద్రపురవర్ణనసందర్భమున)

సీ. "రాపూర్ణచంద్రిక రాగౌతమీగంగ రమ్ము భగీరథరాజతనయ."

భాగవతము - దశమస్కంధము.

ఇటుల మహాకవు లనేకులుగోదావరిని గంగ యని వ్యవహరించియున్నారు. నిజాము రాష్ట్ర(ట్ర) వాసులు గోదావరిని గంగ యని వ్యవహరించుట మేము స్వయముగా నెఱింగియున్నారము. పోతరాజు స్నానార్థ మేఁగినది సమీపమున నున్న గోదావరీతీరమున కనుట నిక్కువము. కాశి కేఁగియున్నచో నేమహేశ్వరునో ఏవిశ్వేశ్వరునో ధ్యానించి యుండునుగదా! ఇంతియగాక,

"భాగవతపురాణ పారిజాత పాదపసమాశ్రయంబునను హరికరుణావిశేషంబునను గృతార్థత్వంబు సిద్ధించె నని బుద్ధి నెఱింగి మఱి నొన్నిదినంబులకు నేకశిలానగరంబునకుఁ జనుదెంచి గురుపృథ్వీసురపూజనానుజ్ఞాతుండ నై....." భాగ. ప్రథ. 23.

అను నీవచనముగూడ. పోతనామాత్యుని బమ్మెరనివాసమున కనుకూలముగ నున్నది పోతరాజు కాలమునాఁటికి ఇంచుమించుగ నఱువదియేఁబదిసంవత్సరముల క్రింద విద్యాపీఠమనఁదగు కాకతీయసామ్రాజ్య మస్తమించెను. కాని విద్యానంతులకుఁ గవులకుఁ బండితులకు ఏకశిలానగరమున నాకాలమునఁ గఱవు లేకుండెను. అది నగరముగాన మహాజనపూరిత మై యుండెను. పోతరాజు గోదావరిస్నానము గావించి మఱలి బమ్మెరకు వచ్చునపుడు ఏకశిలానగరమునకు వచ్చెను. కొలనియా మడలు నడచిన రెండుమూఁడుదినములలో గోదావరితీరమునుండి యేకశిలానగర ముఁజేరవచ్చును. మధ్యాహ్నవిశ్రాంతిగ విశ్రమించినను మఱలి మఱికొన్నిదినము లకు ఏకశిలానగరంబునకుఁ జేరియుండు ననుట యుక్తియుక్తముగ నున్నది. ఏకశిలా నగరము పోతరాజుకాలమున నపూర్వవైభవోపేతముగ నున్నటుల క్రీడాభి రామమువలనఁదెలియును. పోతరాజు గంగాస్నానమునకే యేఁగె నన్నచోఁ బాధక ములు కాక స్నానాంతరమునఁ గొన్నిదినంబుల కేకశిలానగరమునకుఁ జేరుట సంభ వింపదు. పోతరాజు ఒంటిమిట్టనుండి శ్రీశైలప్రాంతమందు గలపాతాళగంగాస్నా నమునకుఁ బోయియుండరాదా యని ప్రతిపక్షవాదముకలదుగాని యది నిస్సార మైనది. పోతరాజుకాలమున నొంటిమిట్టకు నేకశిలానగరనామము లేదు. ఆకాల మున నది యొకనగరమును గాదు. అందుఁ బ్రసిద్ధు లున్నట్లు తెలియరాదు. అంతకు మున్ను లేని యేకశిలానగరనామము పోతరాజు కల్పింపవలసినయగత్య ముండదు. ఉండెబో యావలివారు దాని ననుకరించియుండెడివారే! ఈచర్చవలనఁ బోతరాజు గోదావరిస్నాన మాచరించి శ్రీరామసాక్షాత్కారుఁడై గృహాభిముఖుఁడై బమ్మెర కేఁగుచు నేకశిలానగరమునఁ బెద్దలకుఁ దనసంకల్ప మెఱిఁగించి యనుజ్ఞాతుఁడై *బమ్మెర చేరిగాని యేకశిలానగరమున నివసించిగాని భాగవతము రచించి యుండు ననుట సంభావ్యము.

వీఁబదియఱువదిసంవత్సరములక్రింద భాగవతపీఠికలో పురాణము హాయ గ్రీవశాస్త్రులువారు ఒంటిమిట్టయే యేకశిలానగరమనివ్రాసిరి. నాటనుండి యంధపరం పరఁగ ఒంటిమిట్టను ఏకశిలానగర మని యేఁబదియేండ్లు కిటీవలివారే వ్యవహరింప సాగిరి. క్రీ. శ. 1800 లో మెకంజీదొరవారు సేకరించినస్థానికచరిత్రములో (Local Records) గల ఒంటిమిట్టశాసనములలో కైఫీయత్తులలో నేకశిలానగర మనువే

---

* బమ్మెరను ప్రకృతము బొమ్మెర యని వ్యవహరించుటఁ జూచి వావిలికొలను సుబ్బారావు పంతులవారు బమ్మెర వేఱు బొమ్మెర వే రను వింతవాదమునకు వచ్చినారు. దత్తమండలవాసు లగు గుత్తి కేశవపిళ్ళగారు బొమ్మెర పోతరా జనిరి. క్రీ. శ. 1829 లో కావలి వెంకటస్వామిగారు బొమ్మెన పోతరా జనిరి. ఇంతియగాక గ్రాంథికభాషలో గల "వలువు వలువగను కోరుకు కోరికగను ఉల్ల అల్లగను" మాఱుట మన మెఱిఁగియే యున్నాము. వ్యవహారభాషలో బమ్మెర బొమ్మెరగా మారెననుట యాశ్చర్యకరముకాదు. ఒంటిమిట్టను వొంటిమిట్ట యనియు వంటిమిట్ట యనియు వ్యవహారము చేసి నటుల శాసనాధారములు కలవు. ఒంటిమిట్ట వేఱు తక్కినవొంటిమిట్ట వంటిమిట్టలు వేఱని యేరేని యనఁగలరా ? వ్యవహారమున నీషద్వ్యత్యస్తము ప్రతిశబ్దము చెందుచు నున్నది.

రెక్కడను కానరాదు. ఒంటిమిట్ట యనుపే రాగ్రామమునకు'ఒంటఁడు'-'మిట్టఁడు'అను బోయలవలన వచ్చినటులఁ జెప్పఁబడినది. ఇట్టియెడ ఏ శిలానగర మనుసంస్కృత నామ మెటుల సరిపడుట సంభవింపఁగలదు? క్రీ. శ. 1430 లో నున్న అయ్యలరాజు త్రిపురాంతకుఁడు మొదలుకొని 1800 లో నున్న మెకంజీకిమధ్యగలవా రెవ్వరు ఒంటిమిట్ట నేకశిలానగర మని వ్యవహరింపలేదు. కాఁగా పోఁగా క్రీ. శ. 1848 ప్రాంతమున పురాణం హయగ్రీవశాస్త్రిగారు భాగవతపీఠికలోను, 1893 లో మదరాసు మాన్యల్ లోను, 1906 లో నేకశిలానగరమాహాత్మ్యమునమాత్ర మే ఒంటిమిట్ట కేకశిలానగరప్రయోగము కానవచ్చుచున్నది కావున బాగుగా విచారించినఁ బోతరాజుచెప్పిన 'ఏకశిలానగరము' ఓరుగల్లెగాని ఒంటిమిట్ట కాదనియుఁ బోతరాజు దత్తమండలవాసి కాఁడనియు సృష్టపడకపోదు. ఇఁక నీవిషయ మింతతో నాపి పోతరాజువంశజులు వ్రాసిన దాక్షాయణీపరిణయము పరింతము. కేసనమల్లన కవులు దాక్షాయణీపరిణయ మనుగ్రంథము వ్రాసి గురుజాల మల్లనసోమయాజి కంకితముగావించి యున్నారు. వీరు బమ్మెరపోతరాజుమనుమ లనుటకు నా గ్రంథములోని యీక్రింపికవిస్తుతిసాయము కాఁగలదు.

చ. "నెఱిగురిగల్గుననన్నయమనీషినిఁ దిక్కన శంభుదాసునిఁ
బరువడి మల్పితామహుని బమ్మెరపోతన భాస్కరాహ్వయుఁ
బరకవి సార్వభౌముని నవారితభక్తి నుతింతు మెప్పుడుఁ
గురుకరుణాఢ్యు లంధ్రకవికుంజరులఁ దగ భూతి శోభిలన్."

కవిస్తుతిచేఁ బోతరాజునకు దాక్షాయణీపరిణయ గ్రంథకర్తలు మనుమలని స్పష్టమగు చున్నది. ఈకృతినొందిన గురిజాల మల్లనసోమయాజి గుంటూరుమండలములోని గురిజాలనివాసి కానోపునని కొందఱుతలంచిరి ఇది ప్రమాదము. ఒరంగల్లుజిల్లా పరకాలతాలూకాలో నీగురుజాలయున్నది. కవులనివాసస్థానముగూడ నొరంగల్లు ప్రాంతమే. కృతిపతి కవులనుగూర్చి చెప్పుభాగమునఁ గలయీపద్యము చూడుఁడు.

సీ. "శ్రీరామలింగాంబ్రిసేవావరప్రౌఢికవితాచమత్కృతిఁ గాంచుహారి
నప్పలమ్మయును వీరాంబయుఁ బ్రౌఢసరస్వతికిని గన్నప్రజ్ఞవారి
కౌండిన్యగోత్రవిఖ్యాతి బమ్మెరభవ్యవంశాఢ్యులై సిరి వఱలు వారి
ఇవటూరుముక్తినాగేశసద్గురుభక్తి నాదిమశైవు లైనట్టివారి
తే. గీ. కేసకవిమల్లకవినామకీర్తిపరుల, మమ్ము పిలిపించి మన్నించి మదిఁ దలంచి
ఘనత నుచితాసనంబుల నునిచి వేడ్క, వినయనయవాక్యములచేత నెనయఁ బల్కి."

ఈపద్యముంబట్టిచూడఁ బోతనామాత్యనివంశజులు ఇవటూరియారాధ్యుల వారినే గురువులుగ భావించినటులఁ దెలియుచున్నది. కృతికర్త మల్లనసోమయాజి వాసఁగు గురిజాల నిజాముర ప్రమునం దుంట చేతను గేసనమల్లనలు పోతరాజు వలెనే శైవాచారప్రవిష్టులై ఇవటూరుఆరాధ్యులవారిశిష్యలగుటవలనను వీరం దఱు ఒరంగల్లుప్రాంతములవా రని విశ్వసింప వీలగుచున్నది. వీవిధముగ నాలో

చించినను బోతరాజు నతనివంశీయులు వారిసంబంధులు ఒరంగల్లునకు సమీపము లోనివారని స్పష్ట మగుచున్నది.

పోతరాజుబాల్యావస్థ—వీరభద్రవిజయము

ఇక్ష్వాకువిరాజువంశజులందఱు వీరశైవమతప్రవిష్ఠులై యుండిరి. ఆకాలమునఁ గాకతీయప్రథమప్రతాపరుద్రచక్రవర్తియవలంబనము నూఁతఁ గొని పాలకురికి సోమనాథకవి వీరశైవమతప్రచారము మిక్కుటముగాఁ గావించెను. రాజులందఱు వీరశైవులైరి. బసవేశ్వరునిపిమ్మట నీయుతమునకు వ్యాప్తిఁ దెచ్చిన దీ సోమనాథకవియే. ఇతఁడు పోతనవాసభూమి యని చెప్పఁబడుబమ్మెరకు మూఁడు మైళ్లలో నున్న పాలకుర్తినివాసము కలవాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. "ఉత్తమ రాజు" అను నింటిపేరుగల కౌండిన్యసగోత్రుఁడనియు శిఖాయజ్ఞోపవీతాదులు వ్యజించి సర్వసమతబోధించు వీరశైవమతమునఁ బ్రవేశించి దాని నుద్ధరించె నని వినుచున్నారము. సోమనాథుఁడు పాలకుర్తినివాసి యనుటకు గ్రంథస్థము లగు నాధారములుకూడఁ గలవు.

సీ. "భవదీయసంబంధబంధురం బయ్యె నేభాగ్యంబుఁ జేసెనో పాలకురితి
భవదంఘ్రిపూజనాపరుల కిమ్మయ్యె నేభాగ్యంబుఁ జేసెనో పాలకురితి
యుష్మద్విహారసంయుక్త మై మించె నేభాగ్యంబుఁ జేసెనో పాలకురితి
యుష్మదీయాశ్రమాత్యున్నతిఁ గాంచె నేభాగ్యంబుఁ జేసెనో పాలకురితి

ఆ. వె. పాలకురితి యేమిభాగ్యంబుఁ జేసెనో, నీస్వనామపూర్వనిహిత మయ్యె
ఈహితానుషంగ మేకాగ్రగురుచిత్త, నలినభృంగ సోమనాథలింగ."

అన్యవాదకోలాహలము.

"అచట శివభక్తులు సిద్ధపడి పాలకుర్తికిఁ జని సోమనాథుని కెఱఁగించిన ఆసోమనాథుండు శైవులు కావివారలఁ బాదకుండుటఁ జేసి ఒక్కశకటరుగుడారంబుఁ బన్నించి."

ప్రతాపచరిత్రము.

ఈమహాకవి పాలకుర్తిలోనే సిద్ధినొందెను. అట నొకయాలయమును దత్ర త్యులు కట్టి యొకలింగమును స్థాపించి సోమనాథుని దైవముగ నాఁటినుండి నేఁటి వఱకుఁ బూజించుచు నుత్సవాదులు గడుపుచున్నారు. పోతరాజుగూడ నాసోమ నాథునిభక్తుఁడైనటుల నీక్రిందికీర్తనవలనఁ దెలియనగును.

"పాలకుర్తిసోమలింగా నీపాదములకు శరణూ, ఉరవుగ బమ్మెరపోతరాజుకు నీవు కోరినవర ములు కృపఁ జేసినాపటు॥ పాల॥"

ఈకీర్తన నిజామురాష్ట్రములోని పాలకుర్తియుత్సవములలో జనసామాన్యము సోమనాథునిఁగూర్చి పాడునది దీనినిబట్టిచూచినను భాగవతమునఁ గల పోతరాజు జనకుఁ డగుకేసనామాత్యునిఁ బ్రశంసించుఘట్టమునఁ గల

".....కేసన, దానమానకీర్తిధనుఁడు ఘనుఁడు
తనకు లక్ష్మమాంబ ధర్మగేహినిగాఁగ, మనియె శైవాస్త్రమహిమ గనియె."

ఈ పద్యభాగమువలనఁ బోతరాజుజననుఁడు శైవమతాభిమాని యనియుఁ బైకీర్త నమువలనఁ బోతరాజు సోమనాథమహాకవిభక్తుఁ డనియుఁ దెలియును. పోతరాజు బాల్యావస్థలో నంతకు రెండుమూఁడువందలసంవత్సరములక్రింద గతించినసోమ నాథుఁడు శైవముగా భావింపఁబడుచుండె ననుట వింతకాదు. ఇంతకుఁ జెప్పిన దేమనఁ బోతరాజు బాల్యమున వీరశైవమతాభిమాని యై యుండె ననియే ఆస్థి తిలో వ్రాసినదే వీరభద్రవిజయము ఈగ్రంథము పోతనకృతము కా దనునొక ప్రవాదము కలదు మేమునూడ నీవిషయము నిర్ణయించువారిలో నొకరమేగాని వీరభద్రవిజయము పఠించి పూర్వాభిప్రాయమును మార్చికొనఁగలిగితిమి.

ఉ. "భాగవతప్రబంధ మతిభాసురతర్క రచియించి దక్షకృ
ద్యాగకథావిధానమున నల్పవచస్కుఁడ నైతి తన్నిమి
త్తాగమవక్త్రదోషపరిహారకృతై యజనైకశైవశా
స్త్రామవీరభద్రవిజయంబు రచించెద వేడ్కతోడుతన్."

అనువీరభద్రవిజయములోనిపద్యముఁ జూచిన యప్రౌఢముగ నున్నవీరభద్రవిజ యము భాగవతమునకావల రచింపఁబడినగ్రంథము కాదనియు దాని నితరులు రచించిరనియు స్థూలదృష్టికిఁ దోఁచునుకాని దూరమాలోచించినచోఁ "శైవపద్యము వీరభద్రవిజయలిఖితప్రతులలోఁ గానరాదు. ఆంధ్రసాహిత్యపరిషత్తులోఁ గల తాళపత్రగ్రంథములలోని వీరభద్రవిజయప్రతులందు ఆంధ్రపరిశోధకమవా మండలిలోని లిఖితప్రతులయందు నీపద్యము లేదని విని యున్నారము. పోతరాజు వీరశైవమతమువదలి సర్వశైవసమత్వము బోధించు నద్వైతములో నభినివేశము నార్జించి భాగవతము తెలిఁగించినపిమ్మట్ననెనరో యీపద్యమును బ్రక్షిప్తము గావించి యుందురు. వీరభద్రవిజయము పరులు కల్పించి పోతరాజునకుఁ గర్తృత నారో పింపఁబడినగ్రంథ మెప్పటికిఁ గాదు. అటుల నితరులు గావింపవలసినప్రసక్తియు లేదు. రచించినయితరు లెవరో తెలియనపుడు రచింపఁదగినప్రసక్తి తెలుపుపద్యము ప్రక్షిప్తమని తేలినపుడు వీరభద్రవిజయము సవిమర్శకదృష్టితోఁ బరిశీలింపక పరులు రచించి రనుట సాహసము.

వీరభద్రవిజయగ్రంథరచనప్రేరకుఁడు ఘటూపు సోమనాథారాధ్యుల వారు. ఈయన సర్వవిద్యాపారంగతుఁడు. సర్వశాస్త్రనిదుఁడు. ఒక్కనాఁ డీయా రాధ్యులు పోతయను జూచి యిట్లు పలికెను.

ఆ. వె. "పిన్నవాఁడ ననియుఁ బెక్కుసంస్కృతులను, వినినవాఁడ ననియుం వెఱపుమాని
మత్ప్రసాదదివ్యమహిమచే నెంతైన, కవిత చెప్ప లావు కలదు నీకు." 20

వ. "అదియునుంగాక నీకు వీరభద్రేశ్వరప్రసాదంబు గలదు గావున వాయుపురాణసారంబగు నీకథావృత్తాంతం బంతయుఁ దెలుంగున రచింపు మని యాన తిచ్చె మద్గురునిమధుర వాక్యంబులకు నత్యంతానురాగసంతుష్టుఁడ నై....." 21

దీనిచేఁ బోతరాజు మిగులబాల్యావస్థలోఁ గవిత రరచింపసాగె ననియు నపుడు వంశపరంపరాగతదేశికుఁ డగుఇవటూరిసోమనాథారాధ్యులవారు వీరభద్ర విజయము రచింపఁ బ్రేరేపించె ననియు నతఁడు గురుకులవాస మొనరించి విద్య లభ్యసించినవాఁడుకాఁడు కావునను నంతకుమున్ను శైవుఁ డైనకతనను దనకవి త్వము శైవాచార్యానుగ్రహలబ్ధ మనియు దాను ఇవటూరి సోమనాథదేవదివ్య శ్రీపాదపద్మారాధకుఁడ ననియు వీరభద్రప్రసాదము కలవాఁడ నని చెప్పికొనెను. బాల్యమునఁ గవిత ప్రాయదోరకొనుటచే నమాత్యాదివిశేషణము లుపయోగించి కొన మాని పోతయనామముమాత్ర ముపయోగించెను. వీరభద్రవిజయమును బట్టి పరిశీలించినను బోతరాజు గురుసన్నిధి విద్యలఁ బఠించినవాఁడు కాఁ డనియు శైవప్రసాదము కలవాఁ డనియు బాలకవి యనియుఁ దేలును. కవి స్తుతిలోఁగూడ "నన్నయభట్టు, తిక్కనసోమయాజి, రంగనాథుఁడు, వేములవాఁడ భీముఁడు" అనువారినే స్మరించెను. వీరభద్రవిజయములోనివంశవర్ణనము భాగవతవంశవర్ణ నము సరిపోవుచున్నది కాన భాగవతమున గవివంశవర్ణనము గ్రహీరింపఁబడినది. దేనిని బట్టిచూచినను వీరభద్రవిజయము పోతరాజుబాల్యగ్రంథ మనుటకు మా కెట్టిసంశయము లేదు. పాలకుర్తి సోమనాథకవి స్థాపించిన వీరశైవపీఠస్థలములలో ఇవటూ రొకపీఠస్థలము. ఇందు బోధకులుగావచ్చువారలు సోమనాథనామము వహించుట సాజము. ఇది బమ్మెర ఒరంగల్లులకుఁ గొలదియామడలదూరమున నున్నటులఁ దెలియును. గాన సోమనారాధ్యపోతరాజులకుఁ గలసంబంధముగూడ విశ్వాసయోగ్యంబు. పాలకుర్తి సోమనాథుఁడు శైవపీఠములు స్థాపించినయంశము విమర్శింప నెంచుచో పిడుపర్తి సోమనాథుని బసవపురాణపద్యకావ్యములోని కృత్యాదిపఠించిన స్పష్టము కాఁగలదు. ఇటులే పిడుపర్తిసోమనాథుఁడు పిడుపర్తి లోనిశైవపీఠమున కధ్యక్షుఁడు. ఇట్టిపీఠము ఒరంగల్లు మెదకుబీడరుమండల ములలోఁ బెక్కులు కలవు.

వీరభద్రవిజయంబు ప్రథమగ్రంథమని యీగ్రంథమునఁ జెప్పఁబడియుంట గాక థారాలోపము భావలోపములు వ్యాకరణదోషములు గూడ నావిషయ మును నిర్ధారణము గావించుచున్నవి; కాని భాగవతమహావృక్షమునకు వీరభద్ర విజయ మంకుర మనఁదగినపోలికలు మాత్రము లేకపోలేదు. చూడుఁడు

సీ. "వీణయం నీవుదే వీణావినోదిని మృగనాభి నీవుదే మృగనిభాక్షి." వీరభద్రవిజయము.
సీ. "పున్నాగ కానవే పున్నాగవంచితుఁ దిలకంబ కానవే తిలకనిటలు." భాగవతము.
సీ. "శృంగారములు చేయుశృంగార మొల్లదు పూవులు దురుమదు పువ్వుఁబోఁడి
పరికింప నేరదు పలుక నేరదు భ్రాంతి చంచలత్వము గాంచు జంచలాక్షి
సరసుల క్రీడింప సరసిజానన పోదు మానంబు లోగుంము మానవిభవ
గంధంబు పూయదు గంధవారణయాన చెలియల పిలువదు చెలులచెలియ
తే. గీ. ముకుర మొప్పుగఁ జూడదు ముకురయాన, తరుణి మఱియంను సర్వకృత్యములు మఱచి
హారునితోడుత కొండాట మై లతాంగి, యుగ్రతపమును సైరింపనున్నఁ జూచి."
వీరభద్రవిజయము.

కే. "మృగనాభి యలదదు మృగరాజమధ్యమ జలముల నాడదు జలజగంధి
ముకురంబుఁ జూడదు ముకురసన్నిభముఖి పువ్వులు దురుగుదు పువ్వుఁబోఁడి
వనకేళిఁ గోరదు వనజాతలోచన హంసంబుఁ బెంపదు హంసగమన
లతలఁ బోషింపదు లతికాలలితదేహ తొడవులు తొడవదు తొడవుతొడవు
ఆ. వె. తిలక మిడదు నుదుట తిలకిసేతిలకంబుఁ, గమలగృహము చొరఁడు గమలహస్త
గారవించి తన్ను కరుణ గైకొన వన,మాలి రాఁడు జాలిమాలి యనుచు."

భాగ-దశ-పూర్వ.

వీరభద్రవిజయమునకు భాగవతమునకుఁ గొంతయో గొప్పయో పోల్కి లేకపోలేదు. వీరభద్రవిజయము మిగుల బాల్యావస్థలో వ్రాయఁబడినగ్రంథము భాగవతము ప్రౌఢదశలో వ్రాయఁబడినగ్రంథము. రెండు నేకకర్తృత్వములే. ఇంతియగాక యీ రెండుకృతులకు నితరాంశములందు సంబంధము విరివిగాఁ గాన నగును. మఱియుఁ గూర్చుబింకమునందుఁ బ్రాసముల సంతరించునేర్పునందు విషయవిపులీకరణమునందుఁ గొంతకొంత వీరభద్రవిజయము భాగవతము ననుకరించుగాని యీయంత్యనియమసంఘటము, ఆరచనాప్రాగల్భ్యము వీరభద్రవిజయమున లేనిమాట వాస్తవము.

నారాయణశతకము

పోతనామాత్యకృత మని నారాయణశతక మీమధ్య ప్రకటింపఁబడియున్నది. శతకాంతమునఁ గలగద్యమువలన నది పోతరాజకృత మని వ్యక్తమగుచున్నది. ప్రాచీనలిఖితప్రతులలోఁ జాలప్రతులయం దాగద్యము కానవచ్చుట లేదు. భాగవతమును బలుమా అభిమానగ్రంథముగఁ బఠించిన యొకకవి యీశతకము రచించియుండునేమో యని పలువు రభిప్రాయపడుచున్నారు. ఇందలి పద్యములు కొన్ని భాగవతమునందలి పద్యములతోఁ గొన్ని యెడలఁ బోలియున్నవి. రచనాసౌష్ఠవమునఁ గవితానైపుణ్యమున మాత్రము భాగవతపద్యములంత ప్రౌఢముగా లేవు. సాధారణముగా శతకకర్తలు పద్యములో ఁదమకులగోత్రములు చెప్పుకొనుటకలదు. ఇందట్టిప్రశంస పద్యములందు లేకపోవుటవలనను బెక్కువ్రాఁతప్రతులలోఁ బోతనామాత్యకృత మనుగద్యము లేకపోవుటవలనను పోతనామాత్యుఁడే దీనిరచించె నని యిదమిత్థమని నిరూపింప వీలులేదు. లక్షణగ్రంథములలో నుదాహరింపఁబడినకతన నీశతకము ప్రాచీనకవికృతమనుటలో సంశయములేదు కాని శైలినిబట్టి పోతనకృతమన వీలులేదు. ఇందలిశైలి పోతనశైలి ననుకరించినటులున్నది. పద్యములలోఁ జాలినంతభావము లేదు గాన నింక నాధారములు చిక్కువఱకు నీశతకమును పోతరాజకృతగ్రంథములలోఁ జేర్పకుండుటయ మంచిపని.

భోగినీదండకము

ఇది పోతరాజు రచించినది కా దనువాద మొండు కలదు. శైలిం బట్టిచూచిన నట్టిసంశయమున కెడము లేదు. కాని యందు సర్వజ్ఞ సింగభూపతిజననినామము

వేఱుగను రసార్ణవసుధాకరమునందు వేఱుగను జెప్పఁబడి యున్నది. ఆయమకు నా మాంతర మున్న దేమో! భాగవతదశమస్కంధములోని దండకమునకు భోగినీదండ కమునకు శైలియందుఁ దారతమ్యము లేదు. అంత్యనియమాదులయం దెట్టివ్యత్యస్త ముగాని కూర్పుబిగితమునం దెట్టిమార్పుగాని యల్లికయందుఁబొల్లుగాని కానరాదు. భోగినీదండకముఁ జదివినచోఁ బోతనకృతము కాదన నోరురాదు తాను జెప్పినట్లు పోతనామాత్యుఁడు వ్రాసికొనినపద్యము కానవచ్చుచుండ నీవిషయమున సందేహ మేమియనవసరము పోతరాజు వేఱుతో సమకాలికులుగాని యీవలికవు లాతనికర్తృత్వ ముతోనీదండకము రచింపవలసిన ప్రస్తక్తిలేదు. పోతరాజు రచించినటుల నాతనిస్వతం త్రభావము లాదండకములోఁ గొలఁదిగనో గొప్పగనో లేకపోదు. పోతరాజు స్వతంత్రశీలుఁడు కాననే ప్రస్తక్తి కల్పించికొని రాజులదురాచారములను దుస్తంత్ర ములను నాదండకమునందు స్వతంత్రముగ నిమిడించి యున్నాఁడు చూడుఁడు.

"రాజుల్ బహువ్యాజులే భోజులే చంచలచిత్తులే మత్తులే ప్రేతకాయత్తులే ద్రోహసంసక్త సంపాదులే పీతమద్యామలే వారిసేవింప భేదింపలే రంధ్రజీవింపఁ బోరామిఁ గావింపఁ గా రాదులే....."

పోతరాజు రాజులనాశ్రయించి యీవనమున నైశ్వర్యవంతుఁడై జీవించి నను స్వతంత్రశీలురు దూరదృష్టిశూన్యులు మర్యాదాశూన్యులని రాజుల నాతఁ డెఱింగియుండెనని దండకభాగములే ప్రబలముగ సాక్ష్యమిచ్చుచున్నవి. దోష మూర్తులగు రాజుల నాశ్రయించి ఫలము లేదని యీతఁడుఁ భోగినీదండకరచన మునకుఁ బూర్వమే గ్రహించియుండునుగాని యైహికములపై నాతఁడు విరక్తి నొందకపోవుటచేఁ బ్రపంచచక్రమున భ్రమణమునొందు భోగపురుషుఁడుగఁ గొంతకాలము జీవించి యుండును. ఎప్పుడు పోతరాజు, దైవములయందు మతము నందు సర్వసమత-పరాశ్రయవిముఖత - ఐశ్వర్యనిరసనము - దృఢార్థమున నుంచి కొనెనో నాఁడే స్వస్థానమునఁజేరి జాతిసహజమగుశాంతజీవనముతో నిరాడంబర ముగ నిరాకులముగ నిర్భయముగ హాలికవృత్తితో జీవనమునఁజేసి భాగవత రచనమునకు దొరకొనియుండును. రాజాశ్రయమునైఁ గవులు విముఖులై హాలిక వృత్తి నవలంబింతురనుటకు, కుట్టికవిమహిషశతకము సాక్ష్యము కాఁగలదు. పోతరాజు రాజాశ్రయము చేయనివాఁడే యగునేని,

"ఇమ్మనుజేశ్వరాధముల కిచ్చి పురంబులు వాహనంబులుఁ
సొమ్ములు గొన్ని పుచ్చుకొని చొక్కి శరీరము బాసి కాలుచే
సమ్మెటవ్రేటులం బడక సమ్మతి శ్రీహరి కిచ్చి చెప్పెనీ
బమ్మెరపోతరా జొకఁడు భాగవతంబు జగద్ధితంబుగన్. భాగవతము.

ఇట్టిపద్యము రచింపవలసినప్రస్తక్తి యుండఁజాలదు. ఈపద్యము పోతనామాత్యుని జీవితచరిత్రమునకు మాతృకగాఁ దీసికొనఁదగియున్నది రాజుల నాశ్రయించి వార లకుఁ గృతుల నొసంగి యగ్రహారవాహనభూషణాదిసత్కారములనొంది యైశ్వ

ర్థముగ జీవించి యద్దానఁ గలుగు పరమార్థవిముఖత గ్రహించి యావస్తుసమూహ
మును దృణకణమువలె విరాగబుద్ధితో విసర్జించి పూర్వార్జితము లగుస్వల్పవృత్తు
లతో జీవించుటచేతనే యాతనిసమకాలికు లగువారు మహానుభావుఁ డని భావింప
హేతువైనది. మాననీయుఁ డగుమహత్త్వ గాంధివలె యుక్తసమయమున రాజకీయ
సన్యాస మాచరించి సర్వాశ్రమ లొందుచుఁ బరాశ్రయమునకు లోఁబడకపోవుట
చేతనే పోతన మనకు శ్లాఘనీయుఁ డైనాఁడు పోతరాజు గర్భదరిద్రుఁడై యైనచో
నాతనివిషయము మన కంతప్రశంసార్హము కాకపోయెడిది. పోతనామాత్యుఁడు
నరకృతుల నిచ్చి రాజుల నాశ్రయించి యుంటచేతనే వశంవద యైనసరస్వతీదేవి
చికితురాలై విలపించి నన్ను తొల్లిఁటివలెఁ బరులకు విక్రయింపవల దని కోరి
యుండ నపుడె పోతరా జాభారతి కభయహస్తము నొసంగి

"కాటుకకంటినీరు చనుగట్టుపయిం బడ నేల యేడ్చెదో
కైటభదైత్యమర్దనునిగాదిలికోడల యోమదంబ యో
వాటకగర్భరాణి నిను నాఁకటికిఁ గొనిపోయి యల్లక
ర్ణాటకిరాటకీచకుల కమ్మ త్రిశుద్ధిగ నమ్ము భారతీ."

అని ఇటులఁ జెప్పియున్నాఁడు. ఇతఁడు నరకృతులె యొసంగనిచో సరస్వతి కిట్లు తన
మనశ్శుద్ధి తెలుపవలసినయవసరముగాని సరస్వతిచకితురాలు కావలసినయవసరము
గాని యుండదు. రాజాశ్రయ మితనిజీవితమునందలి పూర్వభాగమని భావింపవచ్చును.

భాగవతరచనము.

ఒనరఁ నన్నయతిక్కనాదికవు లీయుర్వి బురాణావళిఁ
దెనుఁగుఁ సేయుచు మత్పురాతనశుభాధిక్యంబు తా నెట్టిదో
తెనుఁగుఁ సేయరు మున్ను భాగవతముఁ దీనిం దెనింగించి మ
జ్జనకంబుఁ సఫలంబుఁ జేసెద పునర్జన్మంబు లేకుండఁగన్."

పోతరాజు వీరశైవమతమునకుసంబంధించినయుద్రేకము రాజాశ్రయమునఁ
గలభోగలాలసత్వము కవితావిక్రయము రోసి తనకవితాధార పరమేశ్వరాను
గ్రహపాత్ర మనియుఁ దనసాహిత్యాదికము సహజ మనియు ధీరోదాత్తుఁడు శాంత
మూర్తి యగు శ్రీరాముఁడె దైవ మనియుఁ దలంచుతరుణవయస్సులో భాగవత
మును రచింపఁదలంచెను. అంతకుమున్ను భారతము, రామాయణము, మార్కం
డేయపురాణము, విష్ణుపురాణము (హరివంశము), నృసింహపురాణము తెనింగింపఁ
బడెను. భాగవతమున్యాలు స్పృశింపక విడచుట తనపురాతనశుభాధిక్య మని కవి
పట్టపురా జగుపోతరాజు తలంచెను. భాషానేనకులకుగు మనపురాతనశుభాధిక్య
మని మనము తలంచెదము. పోతరాజు శివకేశవులయందు సమానభక్తిప్రపత్తులు
కలవాఁడుగ మాతెను. అద్వైతమతము నాతఁడభిమానముగఁ దీసికొనెను. కాననే
భాగవతాంధ్రీకరణమున శ్రీధరవ్యాఖ్య నాధారము గావించికొనెను. మాతృక
లోనివేదాంతఘట్టములు దుర్భేద్యములుగా నున్నపుడు వ్యాఖ్యానానుసారముగను

పరుషపదసంకలితంబై యున్నపుడు కోమలపదములతోడను నిస్సారముగనున్నపుడు మృదుమధురకవితారచనములచే మనోజ్ఞముగను వ్రాసి సంస్కృతభాగవతరహస్యంబు లాంధ్రంబునఁ బ్రతిబింబింపఁ జేయుటయేగాక యనేకనూతనాలంకారములు సైతము సమకూర్చి యాంధ్రభారతికిఁ దనివిసననిసేవఁగావించి సార్థకజన్ముఁ డయ్యెను. సంస్కృతభాగవతము కేవలకథాసంకలిత మైనదికాదు. అందుఁ దత్త్వరహస్యములు వేదాంతకథాంశములు మనోజ్ఞములగువర్ణనాంశములు కలవు. అట్టియుత్తమగ్రంథమును తెలింగించుటకు వేదాంతవిజ్ఞానసముద్రుఁడు, నిరుపమానవైదుషీభూషణుఁడు, అనుప్రాసాంత్యనియమాదిచిత్రకవితాధురీణుఁడు నగుపోతరాజె యర్హుఁడుగాని లాతివాఁ డర్హుఁడు కాఁడు. పోతరాజితర కవులవలెఁగాక వర్తమానకవులకు భావికవులకుసైతము వందనము లర్పించి యున్నాఁడు. ఇది ప్రాచీనకవులు నడువని క్రొత్తత్రోవ. పోతనామాత్యుని యనసూయవృత్తి కిదియె తార్కాణము.

తే. "చేతులారంగ శివుని పూజింపఁడేని, నోరు నొవ్వంగ హరికీర్తి నుడువఁడేని
దయయు సత్యంబు లోనుగాఁ దలఁపఁడేని, కలుగ నేటికి తల్లులకడుపు చేటు."

పోతరాజిట్లు ఘంటాపథంబుగా శివకేశవులయందుఁ దనకుఁగల సమానభక్తితాత్పర్యంబులు వెల్లడించియున్నాఁడు. ప్రస్తుతి ననుసరించి పోతరాజు శివకేశవులను సమముగాఁ గవితాదామములచే నలంకరించెను. ఈమహాకవి పద్యపుష్పములు సహజపాండిత్యవనవాటిలో యథేచ్ఛముగాఁ బుట్టి పెఱిఁగినవి. పరరాజభ్రమరములకుఁ దావీయనివి. పరధారణ మనునంకితములచేఁ గలుషితములు కానివి. ఇఁకఁ బోతనామాత్యునకుఁ బునర్జన్మ మెక్కడిది ? ఈమాట మనమె యనఁగనేల స్వయముగఁ బోతరాజె "దీనిం దెనింగించి మజ్జననంబుఁ సఫలంబుఁ జేసెద పునర్జన్మంబు లేకుండఁగ" అని చెప్పికొని యాత్మవిశ్వాసము బహిరంగపఱచియున్నాఁడు.

పోతనకవితాప్రాగల్భ్యము

అనితరసాధారణమృదుమధుర చిత్రనిసర్గనిరర్గళధారాధోరణీభాసురుఁడగు నీభూసురుని కవితానైపుణ్యము నుగ్గడింప నెంతంతవారికైనఁ దరము గాదు. ఒకప్పుడుభయకూలముల నొరసి పారుమహానదీవిధంబునను మఱియొకమాఱు నవవికసితపుష్ప వాసనావాసితం బగుకుసుమవృష్టింబువిధంబునను ధారాశుద్ధంబై సుకుమారభూయిష్ఠంబై యీతనికైత యొప్పారుచుండును. పోతనకవితాకన్య సహజ సౌందర్యసౌకుమార్యసమన్వేత విచిత్రాలంకారవిరాజిత సర్వాంగసుందరి. తెలుఁగుఁబలుకులు సులలితముగఁ గలిపి యద్దుముద్దుగఁ గైత దిద్దుటలోఁ బోతన కడుగడుసరి. కొండొకతఱి దుర్ఘటసంస్కృతసమాసంబులు సమకూర్చి శబ్దాలంకారముల హావణించి గూర్పుబిగితము కొనసాగించి కవితాప్రాగల్భ్యము వెల్లడించుటలో నీతఁడు విన్నాణి. పోతనామాత్యునికవితాకాంత యేదుర్ఘట మగుమార్గముననేని స్వేచ్ఛగఁ బ్రచారము గావించి గమ్యస్థానము చేరఁగలదు. అతఁడు చెప్పిన ప్రతిజ్ఞావాక్యముకూడఁ బరికింపఁదగినది.

క. "కొందఱికుఁ జెలుఁగు గుణ మగుఁ, గొందఱికును సంస్కృతంబు గుణ మగు రెండున్
గొందఱికు గుణము లగు నే, నందఱి మెప్పింతుఁ గృతుల నయ్యెయెడలన్."

ఇటులఁ గవితావిషయమునఁ దానుజేసినప్రతిజ్ఞ శ్లాఘనీయముగ నిర్వహించి యజరామరకీర్తి గడించెను. వశంపద యగునాతనికవితాకుమారి యథేచ్ఛముగఁ గవితారంగస్థలమున నర్తనము గావించుచు భాగవతరచనమున సమయోచితముగఁ బ్రవర్తించి ధన్యురా లయ్యెను. కవితావిషయమునఁ బోతనకు జంకు లేదుగాని యాతని జకితునిజేసిన యంశము వేఱొండు కలదు కాని యందును నాతనిశ క్తి మొక్క పోవలేదు.

ఆ. "భాగవతముఁ దెలిసి పలుకుట కష్టంబు, శూలికైనఁ దమ్మిచూలికైన
విబుధజనులవలన విన్నంత కన్నంత, తెలియవచ్చినంతఁ జేటపఱతు."

అనుకరణము

పోతనామాత్యుఁడు ప్రాచీనకవులపద్యములు భావములు ననుకరించి కవితా చౌర్య మొనరించినవాఁడుగాఁడు. భక్తిగాఁబరమేశ్వరుని కిచ్చుప్రసవములు పరుల పంచలనుండి పళ్యతోహారవృత్తితో నార్జించినఁ బరమార్థ మే మున్నది? పోతనకుఁ బూర్ణము శబ్దాలంకారము అంతగాఁ గవితా ప్రపంచమున వ్యాప్తముగ లేదు. ఎటనో యుచితస్థలములలోఁ గొలదిగాఁ గానవచ్చుశబ్దాలంకారములఁ బోతరాజు భాగవతమున విరివిగాఁ బ్రయోగించెను. పోతనపాండిత్యమునలెనే శబ్దాలంకారములను సహజములుగాన నాయాతావులననుప్రాసములకుఁ బ్రాసములకు యమకములకు నెఱవుదెచ్చికొనిన పడికట్టురాళ్లు సాధారణముగఁ గానరావు. శబ్దాలంకారములలో ముఖ్యముగ నంత్యనియమనులు భాస్కరరామాయణములో నిర్వచనోత్తరరామాయణములో హరివంశములో నుత్తరహరివంశములో నందందుఁ గానవచ్చుచున్నవి. భక్తిరసమున నిట్టి యంత్యనియమము గానమున కనుకూల మగుటచేఁ గాబోలు పోతరా జట్టివిశేషము లేకుండఁ బద్యమునే చెప్పలేదు.

సంస్కృతభాగవతమున లేని సత్యభామాసంగ్రామమును బోతరాజు నాచన సోమనాథుని యుత్తరహరివంశమునుండి తీసికొనెను. కథాంశము ననుకరించి నటులఁ గవితంగూడ నాఘట్టమునలో నించుక యనుకరించెను. కాని భావచౌర్యము సుంతయేని కావింపక నొకానొకయెడ క్రొత్తమెఱుంగులు సైత మొసఁగించి యున్నాఁడు. పలుమా అభిమానముతో నుత్తరహరివంశము పఠించుటచే నాచ్చాయలు కొలఁదిగవచ్చియుండు నని తోఁచుచున్నది.

మ. "అరిఁ జూచుక హరిఁ జూచుఁ జూచుకములం దందంద మందారకే
సరమాలామకరందబిందుసలిలస్యందంబు లందంబులై
తొరఁగఁగ బయ్యెదకొం గొకింత తొలఁగఁగ దోర్దో శరాసారముక్
దరహాసామృతపూరముం గురియుంచుక దన్వంగి కేళీగతిక్." ఉత్తరహరివంశము-ప్ర.
మ. "పరుఁ జూచుక వరు జూచు నొంప నలరింపక రోషరాగోదయా
విరళభ్రూకుటిమందహాసములతో వీరంబు శృంగారముక్

జరగ్ గన్నుల కెంపుసొంపు బరగ్ జండాస్త్రసందోహమ్
సరసాలోకసమూహమ్ నెఱపుచుఁ జంద్రాస్యహేలాగతిఁ."

భాగవతము-దశమ-ఉత్తర.

సీ. "తండ్రివినోదంబు తడవు సైపనివ్రేళ్ల గొనయంబు తెగలపైఁ గోరి కనుట
అద్దంబు పిడిముట్ట నలయుంపాణితలంబు లస్తకం బిఱియించులావుకలిమి
చెలికత్తె నొత్తిలి చీఱ లేనియెలుంగు సింహనాదంబుచేఁ జెదర కునికి
ప్రమదనర్తనకేళిఁ బంత వింపనిపదంబైదురాణంబుల నలతఁబడమి
తే. సోయగపుఁజిత్రరూపంబుఁ జూచుచోట, వేసరువిలోకనంబులు వికృతదైత్య
లక్ష్య మిాక్షించుటలు మొక్కలంపుఁగెలుపు, గైకొనియె సత్యభామ సంగ్రామసీమ."

ఉత్తరహరివంశము.

సీ. "వీఁకొఁజక్కఁగఁబట్టు వెర వెఱుంగనిలేమ బాణాసనం బెట్టు పట్టనేర్చె
మ్రాకునఁ దీఁగఁ గూర్పంగ నేరనిలేమ గుణము నేక్రియ ధనుఃకోటిఁ గూర్చె
సరవిముత్యముఁ గ్రువ్వఁ జాలనియబల యేనిపుణత సంధించె నిశితశరముఁ
జిలుకకుఁ బద్యంబుఁ జెప్ప నేరనితన్వి యస్త్రమంత్రము లెన్నఁ డభ్యసించెఁ
తే. బలుకు మనినఁ బెక్కుపలుకనిముగుద యే, గతి నొనర్చె సింహగర్జనములు
ననఁగ మొఱచెఁ ద్రిజగదభిరామ గుణధామ, చారుసత్యభామ సత్యభామ."

భాగవ-దశ-పూర్వ.

ఇంతకుమించి పోతరాజు పరులగ్రంథములనుండి యనుకరించినభాగములు కానరావు. సప్తమస్కంధములోని ప్రహ్లాదచరిత్రము త్రిపురాసురసంహారము, అష్టమస్కంధములోని క్షీరసాగరమథనము, గజేంద్రమోక్షము, వామనచరిత్రము నవమస్కంధములోని పరశురామచరిత్రము, దశమస్కంధములోని శ్రీకృష్ణచరిత్రము, రుక్మిణీకల్యాణము రసోత్తరములుగ నున్నవి ఇటుల గ్రాయుట యనన్యసాధ్యంబు. ఆంధ్రవాఙ్మయము నలంకరింపఁదగినపద్యరత్నము లాయాఘట్టములలో లెక్కకు మిక్కుటముగాఁగలవు. మొత్తముమీఁద భాగవతము షష్ఠస్కంధము వఱకుఁ బూర్వభాగముగను ఆవలిభాగముల నుత్తరభాగముగ విభజింపవచ్చును. పోతనామాత్యుని కవితానైపుణ్యము సర్వవిధముల శ్లాఘాపాత్రముగఁ జెలువొందిన దీయుత్తరభాగమునఁదే యని మావిశ్వాసము. పూర్వభాగము వేదాంతఘట్టములతోను గ్రంథపాతములతోను నితరకవిపూరణములతోను నిబిడీకృతమగుటచేఁ బోతనశక్తిసామర్థ్యాదులు పరిశీలింప నుత్తరభాగమే పఠనీయము. పోతరాజు వచనరచనంబునందుఁ గొంతవఱకుఁ గాదంబరిశైలి ననుసరించినాఁడు.

" చక్రధరఇవ కరకమలోపలక్ష్యమాణ శంఖచక్రలాంఛనః హరఇవ జితమన్మథః గుహ
ఇవాప్రతిహతశక్తిః కమలయోనిరివ విమానీకృతరాజహంసమండలః జలధిరివ లక్ష్మీప్రసూతిః
గంగాప్రవాహఇవ భగీరథప్రవృత్తఃగి....." కాదంబరి.

" మధువైరిమందిరంబునుంబోలె మాధవమన్మథమహితం బై బ్రహ్మగేహంబునుంబోలె శారదాన్వితం బై నీలగళసభానికేతనంబునుంబోలె వహ్నివరుణసమీరణచంద్రరుద్రహైమవతీ కుబేర వృషభ గాలవ శాండిల్య పాశుపత జటపటలమండితం బై బలభేదిభవనంబునుంబోలె....." భాగవతము.

పోతరా జనులోమ విలోమములు గర్భకవిత్వములు సాదభ్రమకములు నిరోష్ఠ్య ములు బంధాహృతములు లోనగుశిల్పకవితల నాదరించినవాఁడు కాఁడు. ఒకటి రెండుచోటుల సర్వలఘుపద్యములు వ్రాసినను గొన్నిచోటుల వృత్త్యనుప్రాస ములఁ గూర్చినను మొత్తముమీఁద నంత్యనియమప్రియుఁ డని చెప్పవలయును. అంత్యనియమములకుఁ దెలుఁగుగూర్పులకు సంస్కృతసమాసరచనమునకుఁ గ్రమ ముగ దృష్టాంతరములు చూపి ప్రకృతాంశము విరమించి సింగన గంగన నార నలగవిత చర్చింతము.

కా. "పూరించెఁ హరి పాంచజన్యము కృపాంభోరాశిసౌజన్యముఁ
భూరిధ్వానచలాచలీకృతమహాభూతప్రచైతన్యముఁ
సారోదారసితప్రభాచకితపర్జన్యాదిరాజన్యముఁ
దూరీభూతవిపన్నదైన్యమును నిర్ధూతద్విషత్సైన్యమున్."

ఉ. "పెక్కులరావు పిల్లలకు జేపటినుండియుఁ మేఁత గానమిఁ
బొక్కుచుఁ గూటిలోఁ జెగసి పోవఁగ నేరవు మున్ను తల్లి యా
దిక్కుననుండి వచ్చు నని త్రిప్పనిచూడ్కుల నిక్కి నిక్కి న
ల్దిక్కులు చూచుచున్న నతిదీనత నెట్లు భరింతు నక్కటా."

మ. "అలవైకుంఠపురంబులోఁ నగరిలోఁ నామూలసౌధంబు దా
పలమందారవనాంతరామృతసరఃప్రాంతేందుకాంతోపలో
త్పలపర్యంకరమావినోది యగునాపన్న ప్రసన్నుండు వి
హ్వలనాగేంద్రము పాహి పాహి యనఁ గు య్యాలించి సంరంభి యై."

పోతరాజు భక్తిరసోన్మత్తుఁడు భగవద్వర్ణనము వచ్చినపుడు పోయిన ప్రోవను బోవక వీనులకు విందైన క్రొత్తపోహనలతోఁ బద్యరత్నముల సృజిం చును. రసోజ్జీవకము లగుకథాభాగములలో ననితరసాధ్యపద్యరత్నమాల సృజించి కవితాప్రపంచమున భాగవతమున కగ్రస్థానము సమకూర్చెను. ముఖ్యముగ వర్ణనాంశములయందు సంభాషణములయందుఁ బోతనమూలాతిరిక్తముగఁ దన భావనాశక్తి కవితాకౌశలము వెలయించుచుండును. అట్టిస్వతంత్రములు రెండు మూఁడుదాహరించుట ప్రకృతము కాకపోదు.

కా. "ఇంతింతై వటుఁ డింత యై మఱియుఁ దా నింతై నభోవీథిపై
నంతై తోయదమండలాగ్రమునకల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రునికంత యై ధ్రువునిపై నంతై మహర్వాటిపై
నంతై సత్యపదోన్నతుం డగుచు బ్రహ్మాండాంతసంవర్ధి యై." ఆష్ట-626.

ఈపద్యముపఠించుతఱి వామనుఁ డెటుల వృద్ధినొందుచున్నది కనులఁగట్టును. శృంగారవీరరసముల నొక్కమాఱె వర్ణించిన యీమహాకవిశక్తి యనన్య సామాన్యము. ఇటుల వ్రాయుట సాధారణకార్యము కాదు. తేజస్తిమిరన్యాయము గల శృంగారవీరరసములఁ బ్రతిసృష్టిగావింపఁగల మహాకవుల కుగ్గడించుటకు శక్యమగునుగాని లాతివానికి వశమా?

సీ. "రాకేందుబింబ మై రవిబింబ మై యొప్ప నీరజాతేక్షణనెమ్మొగంబు
కందర్పుఁడు నై ఘనుఁడు నై యులరు భూభోఁడిచేలాంచలంబు

భావజుపరిధి యై ప్రళయార్కపరిధి యై మెఱయునాకృష్ట మై మెలఁతచూప
మమృతప్రవాహ మై యనలసందోహ మై తనరారు నింతిసందర్శనంబు
హ్లా. హర్షదాయి యై మహారోషదాయియై, పరగుముద్దరాలిబాణవృష్టి
హరికి నరికిఁ జూడ నందందు శృంగార, వీరరసము లోలి విస్తరిల్ల."

దశమస్కంధము, ఉత్తరభాగము.

పోతనకవితాసముద్రమునం గలపద్యము లన్నియు గుమ్మిడికాయయంత పుత్యములె. ఇం చేవి గణనీయములో నిర్ణయింప నవసరము లేదు. ప్రతిపద్యము పఠనీయము; ప్రతికథాంశము స్మరణీయమె. ఇక్కవిత్తల్లజునిక వితానైపుణ్యము నింతమాత్రము దెలుప నవకాశము గలుగుట మాసుకృతాతిశయమె.

భాగవత గ్రంథపాతములు

దీనింగూర్చి పలువురు పలువిధముల వాకొనుచున్నారు. ఏకారణమువలన నైననేమి పోతనామాత్యుఁడు రచించిన పండ్రెండుస్కంధముల భాగవతములోఁ గొంతభాగము జీర్ణించినది. ద్వితీయస్కంధములో 95 పద్యముల కావలిభాగము, తృతీయస్కంధములో స్వల్పభాగములు, చతుర్థస్కంధములోఁ గొంతభాగము, పంచమషష్ఠస్కంధములు, దశమస్కంధము ఉత్తరభాగములోఁ గొంతభాగము, ఏకాదశ ద్వాదశస్కంధములు పరులరచనములతోఁ గూడుకొనియున్నవి. ఆయా భ్రష్టభాగములన్నియుఁ బరులు పూర్తిచేసిరనియు నందలికవిత పూర్తిగఁ బరులదే యని మేము విశ్వసింపఁజాలము. పంచమస్కంధము బొబ్బరాజు గంగయ్య సంస్కరించి గద్యము వ్రాసికొనెను. షష్ఠస్కంధము వీర్భారుశింగన సంస్కరించితి నని వ్రాసికొనెను. మిగిలినగ్రంథమును సంస్కరించినది భ్రష్టభాగములు పూర్తిచేసినది వెలిగందల నారయ్యకవి. పోతనామాత్యుఁడు యతిప్రాసములలో నొక్కదానినే సీసములలో గీతములలో నిబంధనముగ వ్రాయు నాచారముకలవాఁడు. సీసము యతులతో నున్నచో గీతము ప్రాసలతోను, సీసము ప్రాసములతో నున్నగీతము యతులతోను, గీతము రెండుపాదములు యతితోడను మఱి రెండుపాదములు ప్రాసములతోను (క్వాచిత్కముగ) వ్రాయునాచారము కలవాఁడు. ఈనియమము భాగవతస్కంధములలో నెందెం దెంతవఱకు పాటింపఁబడెనో తెలిసికొన్నచో పోతరాజుకవిత గలభాగ మేదియో పరులభాగమేదియో తేలును. దీనింగూర్చి వ్రాసిన వావిలికొలను సుబ్బారావుగారు మన కిట వంద్యులు.

ప్రథమస్కంధమంతయు నీనియతితో నున్నది.

ద్వితీయస్కంధము 95 పద్యములవఱ కీనియతి కలదు ఆపలిది నారయ కవిత్వ మని కలదు.

తృతీయస్కంధమున కొంతసంకరము కలదు.

చతుర్థస్కంధమున నీనియమము నిర్వహింపఁబడ లేదు.

పంచమషష్ఠస్కంధములు పరులు పూరించినవి.

సప్తమస్కంధమున 65 సీసగీతములలో నీనియమము కలదు.

అష్టమస్కంధములో 151 సీసగీతములు కలవు. ఇం దైదాఱుస్థలములలో నియమభంగము కలదు. సులభముగ సంస్కరింపఁదగినవె.

నవమస్కంధములో 231 సీసగీతపద్యములలో నీనియతి కలదు. 6-7 చోటుల నియమభంగము కలదు. లేఖకప్రమాదము లేమో!

దశమస్కంధపూర్వభాగమునఁ గల 231 సీసగీతములలో నీనియతి కలదు. 7-8 చోట్లమాత్రము నియమభంగము కలదు.

దశమ- ఉత్తరభాగమున 234 పద్యములఱ కీనియతి కలదు.

ఆవలిది నారయకవిత్వ మని యుంటచే సంకరము కానవచ్చును.

ఈపట్టికవలన ముఖ్యముగాఁ దెలియున దేమన ద్వితీయ తృతీయ చతుర్థ స్కంధములలోఁబరులు సవరణ గావించి క్రిమిదష్టభాగములు పూర్తి గావించి రని. దశమస్కంధ ఉత్తరభాగములోఁ గొంతవఱ కీరీతిని క్రిమిదష్టభాగపూర్తి కాన నగు నని. ద్వితీయతృతీయ చతుర్థస్కంధములు దశమస్కంధభాగములు కేవలము పరులపద్యములతో నిండి నిబిడీకృతములై లేవు. కొలఁదిసంస్కరణములు పాద పూరణములుమాత్రమె యున్న టులనై లివలనఁ దెలియును. ఆయాభాగములలోని సీసపద్యములలో నొకటి రెండుచోటులఁ గొలఁదిమార్పు జేసినచోఁ బోతన నియతి నిల్చును. వీని నన్నింటిని సమన్వయించి చూచినచోఁ బోతన గ్రంథములోఁ బరులఁ గూర్పులు మార్పులుతప్ప సొంతరచన మంతగా లేదని తోఁచును.

పంచమస్కంధషష్ఠస్కంధములు చాలభాగ ముత్పన్నము కాఁగాఁ గొంత పోతరాజురచనము మఱికొంత తమరచనము నింపి మాతృకలో నుండి లభించిన పద్యములుఁజేర్చి తలలు మార్చి క్రొత్తకూర్పులు కూర్చి పూర్వగ్రంథస్కంధముల నిలువఁబెట్టినటులఁ దెలియును. భాగవత పూర్వపీఠికాకారు లందఱు నేకముఖ ముగ గంగన సింగనలకవిత పోతనకవితతోఁ బోలు ననుట కిదియె తారాణము. పంచమస్కంధములో బొప్పరాజు గంగయ్య యేకొలఁదిగనో స్వశక్తి నుపయో గించి నష్టభాగములకుఁ గథాంశములకుఁ గూర్పుఁజేసి కొలఁదిగ సొంతకైత చేర్చి నటులతోఁచుచున్నది. షష్ఠస్కంధములో 307, 326 వచనము అజామిళోపాఖ్యా నము, చిత్రకేతూపాఖ్యానము పోతనామాత్యునికవితయే యని సర్వవిధముల విశ్వసింపఁదగియున్నవి. అందుఁ బోతన యభిమానించు నంత్యనియమములు, సాంస్కృతికదీర్ఘసమాసములు, సీసపద్యనియతులు విశేషముగఁ గలవు. విమర్శ కులు షష్ఠస్కంధమును బోతరాజుకవిత యను మనోవిశ్వాసముతో మరలఁ బఱింతురేని మాయూహతో నేకీభవింపకపోరు. మాయూహాల సిద్ధాంతము గావించుట ప్రకృతము కాకపోఁగా గ్రంథవిస్తరమగును. షష్ఠస్కంధమును శృంగారషష్ఠ మని మఱియొకకవి పూర్తిగావించినటుల నీక్రిందిపద్యములవలనఁ దెలియుచున్నది. అది నరాంకిత మగుటచేఁ గాఁబోలు మన ప్రాచీనగ్రంథ లేఖకులు భాగవతమునఁ జేర్చియుండరు.

"చండాంశుప్రభచిక్కతిమ్మయతనూజాతిమ్మ ! విధ్వస్తసా
షండం బైనత్రిలింగభాగవతషష్ఠస్కంధకావ్యంబు నీ
కుం డక్కెన్ జతురాననత్వగుణయుక్తుల్ మాఱు వాణీమనో
భాండారోద్ధకచూరకారబిరుదప్రఖ్యాతి సార్థంబుగన్." భాగవతము.

ఈ పైపద్యమువలన నది దిమ్మరాజున కంకిత మనియు భాగవత షష్ఠస్కంధమే యనియుఁ దోఁచుగాని గ్రంథము లభ్యము కాకపోవుటచే నిందెంతస్వతంత్రరచనము కలదో నిరూపింప వీలుచిక్కినదికాదు. మఱియొకషష్ఠస్కంధము క్రొత్తపద్యములతో పోతనగద్యతో గర్భకవితతో నున్నదనియు నది పోతనకవిత యని విశ్వసింప వీలులేనిస్థితియం దున్న దనియు నది యాంధ్రపరిషద్గ్రంథాలయములో 3941 నెంబరు గ్రంథ మనియు క్రొత్తపల్లి సూర్యరావుగారు వ్రాసియున్నారు. ఇంకను బరిషద్గ్రంథాలయములోని భాగవతప్రతులు పరిశోధకమహామండలి ప్రాచ్యలిఖిత గ్రంథాలయములలోని భాగవతప్రతులు పరిశీలించినచోఁ గ్రొత్త విశేషములు లభింపకపోవు. పరిశీలకులు శ్రద్ధఁ దీసికొనవలసియున్నది.

దశమస్కంధమును మడికి సింగన ద్విపదకావ్యముగా వ్రాసియున్నాఁడు. ఆగ్రంథమును మేము జూచియుండమిచేఁ బోతరాజుగ్రంథములోనిభాగ మని నిర్ధారణము చేయ వీలు కాదయ్యెను. మడికిసింగన భాగవతదశమస్కంధమునఁ బోతరాజు గ్రంథములోని భ్రష్టభాగము దీసి రచించెనేమో యని తోఁచుచున్నది.

ద్వితీయస్కంధము దశమస్కంధభాగములు ఏకాదశద్వాదశస్కంధములు మధ్యమధ్య కృమిదష్టము లగుభాగములు పూర్తిచేసి భాగవతముకొఱకు శ్రమ చేసినవాఁడు పోతనామాత్యుని ప్రియశిష్యుఁడగు వెలిగందలనారయ. ఈతనిజీవి తాంతమున మఱల భాగవతము భ్రష్ట మగుటచే కాఁబోలు గంగనసింగనలు చేయి చేసికొనవలసివచ్చినది. లేకున్న గురుభక్తిశాలి యగునారయకవియే యున్నంతశక్తి వినియోగించి కృతార్థుఁ డయ్యెడివాఁడె. ఈనారయ పోతరాజువలె నవైష్ణవి కాఁడు. విశిష్టాద్వైష్ణవి. ఈతఁ డాంధ్రీకరించిన యేకాదశద్వాదశస్కంధములలో విశిష్టాద్వైష్ణవసంప్రదాయములు కానవచ్చుచున్నవి.

నారయ యంత లాక్షణికుఁడు ప్రౌఢకవి కాఁడు. అతనికవితాధార పదపూరణములతోడను రచనావ్యత్యస్తములతోడను వ్యాకరణదోషములతోడను నిండి యుండును. ఇంచుమించుగా నేకాదశద్వాదశస్కంధములలో నున్నట్టిభాషాలోపములు ద్వితీయతృతీయచతుర్థస్కంధములలో దశమస్కంధోత్తరభాగములలో నుంటచే నివియన్నియు నారయకవియే సంస్కరించినటుల నిర్ధారణము చేయవచ్చును. నారయకవితలో నుదంతషష్టికి నుగాగమంబురామి కొనికి కాదేశము కొన్నిచోటుల: గన నగును. ఇంకను ఎళోద, హాకృవ్వ, మూపరము, రజితము లోనగునపశబ్దములు తఱుచుగాఁ గానవచ్చును. ఇతఁడు పూర్తిచేసినభాగములలో పదనము లెక్కువగాఁ గానవచ్చుచున్నవి. మూలగ్రంథముగాఁడఁ గొంత విడిచి పెట్టఁబడి మఱికొంత క్షిప్తీకరింపఁబడియున్నది. దీనింబట్టిచూడ పోతరాజు

పద్యభాగములు కథాంశములలోఁ గలుపుటకై వచనరచనము విరివిగఁ గావించె ననియు నారయకవితాప్రాగల్భ్యము కలవాఁడు కాఁడనియుఁ దోఁచుచున్నది.

ఏకాదశద్వాదశస్కంధములు హరిభట్టారకుఁడుగూడఁ దెలిఁగించెను. ఈతఁడు వరాహపురాణము మత్స్యపురాణము పద్యకావ్యములుగ వ్రాసెను. లాక్షణికుఁడు. ఏకాదశద్వాదశస్కంధము లీతనివి. నారయస్కంధములలోనిపద్యములతోఁ జాలవరకుఁ బోలుచున్నవి. దీనినిబట్టి పరిశీలించినచో పోతన జీర్ణభాగవతము నీయిరువురు పూర్తిచేసి యుండు రని తోఁచుచున్నది. హరిభట్టు నారాయణకవి, మూలగ్రంథములోని జీర్ణభాగముల నెటుల పూర్తిచేసినదియు నీక్రిందిపద్యములవలనఁ దెలిసికొనవచ్చును.

మ. "విదితుండై సకలామరుల్ గొలువ నుర్వీభారమున్ మాన్పి దు
ర్మదసంయుక్తవసుంధరాధిపతులన్ మర్దించి కంసాదులన్
దుదిముట్టన్ వధియించి కృష్ణుఁ డలిసంతుష్టాత్ముఁడై యున్నచో
యదుసైన్యంబులు భూమి మోవఁగ నసహ్యం బయ్యె నత్యుగ్రమై." నారయకవి.

మ. "విదితుండై సకలామరుల్ పొగడ నుర్వీభారమున్ మాన్పి దు
ర్మదసంయుక్తవసుంధరాధిపతులన్ మర్దించి కంసాదులన్
దుదిముట్టన్ వధియించి కృష్ణుఁ డలిసంతుష్టాత్ముఁడై యున్నచో
యదుసైన్యంబులు భూమిఁ గాన నవిషహ్యం బయ్యె నత్యుగ్రమై." హరిభట్టు.

తే. "భక్తు లగుయాదవేంద్రులఁ బరఁగఁ జూచి, యన్యపరిభవ మెఱుఁగ రీయదువు లనుచు
వీరిఁ బరిమార్ప నేఁ దక్క వే ఱొకండు, ధ్రువ మిఁక లేదు త్రిభువనాంతరములందు."
నారయకవి.

తే. "మత్సమర్పితభక్తిచే మలయుఁ గాన, నన్యపరిభవ మెఱుఁగ దీయదుబలంబు
వీరిఁ బరిమార్ప నేఁ దక్క వేఱె మఱొక, ధ్రువ మోపుని త్రిభువనాంతరములందు."
హరిభట్టు.

ఈవిధముగఁ బోలికలు గలపద్యములు హరిభట్టారకునిగ్రంథమునుండియు నారయగ్రంథమునుండియుఁ బెక్కింటి నేర్పఱుపవచ్చును. ఈపోలికలవలనఁ బోతరాజు జీర్ణస్కంధము లిరువురు నెవరికి వారు పూర్తిచేయుటచే నిట్టి సమానరచనములు స్వల్పవ్యత్యాసములు వచ్చియుండునని స్ఫురించును. ఇంకను ప్రాచీనభాగవత ప్రతుల నార్జించి పరిశీలించినచో నాంధ్ర వాఙ్మయము నలంకరింపఁదగిన సంపూర్ణభాగవతము లభింపవచ్చును. పోతనామాత్యునికవితలో లాక్షణికలోపములు కొలఁదిగఁ గలవు గాని దానివలన నామహామహనీయమృతవాణి కెట్టికళంకము రాఁజాలదు.

ఈవ్యాసరచనమునకుఁ బెద్దిభట్ల వీరయ్యపంతులువారియొక్కయుఁ గొత్తపల్లి సూర్యరావుగారియొక్కయు వావిలికొలను సుబ్బరావుగారియొక్కయుఁ బోతనామాత్యునికి సంబంధించిన వ్యాసములనుండి కొన్నివిషయంబులఁ దీసికొంటిని గాన వారికి మాకృతజ్ఞత వెల్లడింపుచున్నారము.

శ్రీమదాంధ్రభాగవతము చిరకాలముక్రిందట ముద్రిత మయ్యెనుగాని యందుఁ గవ్యభిప్రాయమునకు వ్యతిరేకము లగుపాఠములు లోపములుఁ బెక్కులు గలవని నూతనముద్రణమున సంస్కర్తలు పీఠికలో వ్రాసికొనిరి. కాని వారి ముద్రణమునఁగూడ లోపము లెన్నియో యుంటచే నిర్దుష్టమగు నీముద్రణమున కవసరము కలిగినది. ఈభాగవతప్రతి కవ్యభిప్రాయానుకూలముగ నవసరము లగుసంస్కరణములతోఁ బఠనయోగ్యముగ నున్నది. ఈయుత్తమగ్రంథమును విశేషవ్యయప్రయాసలకోర్చి సంస్కరింపఁజేసి చిత్రపటముల సమకూర్చి నిర్దుష్టముగ ముద్రించి యాంధ్రభారతి కలంకృతిగ నొసంగిన భాషాసేవకులగు బ్రహ్మశ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారి యుదార్యము ప్రశంసాపాత్రము. ఆంధ్రభాషలో నముద్రితములుగను దోషభూయిష్ఠములుగనున్న యుద్గ్రంథములు నిర్దుష్టముగ మనోహరముగ ముద్రించి దేశీయుల కందించుచు రమారమి అఱువదిసంవత్సరముల నుండి గ్రంథప్రకటనరూపమున భాషాసేవ గావించుచున్న శ్రీవావిళ్ల వారియెడల నాంధ్రప్రపంచము కృతజ్ఞతఁ జూపుట ధర్మము. సర్వతోముఖముగ నాంధ్రసేవ గావించుటయే కర్తవ్యముని యాంధ్రభారతికావ్యోపాయనము లొసంగు బ్రహ్మశ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారి కితోధికము లగునాయురారోగ్యములు భగవంతుఁడు ప్రసాదించుఁగాత!

మహాకవిపోతరాజు కవితాస్వరూపము నిరూపించి యాతఁడు వాఙ్మయమున నేస్థానమున కర్హుఁడో నిర్ణయించుట మాబోంట్లకు నయితికాదు. స్వల్పవైదుష్యముచే మేము పోతనామాత్యునియందుఁ గలసుగుణములు స్వల్పముగ గ్రహింపఁ జాలితిమి. ఆమహామహునిగ్రంథము పఠించి మే మొందినయానందమువ కీవిధముగఁ బ్రతికృతి గావించి కృతార్థుల మైతిమి.

ఉ. కమ్మనిపేనె లొల్కునుడికారము సొంపు, రసంబు కూర్పులక్
జిమ్మఁగఁ జేయునేర్పు, చెవిఁజేర్చినచో నమృతప్రవాహమై
సమ్మదకారణం బయినశైలియుఁ గల్గి దలిర్చునట్టిమా
బమ్మెరపోతరాజకృతభాగవతంబు నుతింప శక్యమే.

మ. కృతి నిమ్మంచును భక్తియుక్తిమెయి నర్థిఁ గోరుసర్వజ్ఞభూ
పతి యాదార్యము రోసి, రాఘవపదాబ్జాతద్వయీసేవవా
గతవిజ్ఞానము నాంధ్రభాగవతసంకల్పార్థమై వెచ్చఁబె
ట్టితి ధన్యుండవు నీవెకా! సహజపాండిత్యా! కళాభాసురా.

ఇట్లు సుధీవిధేయులు,

నందిగామ.
16-10-22

శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

శ్రీ భాగవతముద్రణము—1948

తెనుగుభాషలో భాగవతము మొట్టమొదట క్రీ. శ॥ 1848 లో బ్రహ్మశ్రీ పురాణం హయగ్రీవశాస్త్రులవారు ముద్రించిరి. ఆవెనుక నెనిమిదిపర్యాయము లీగ్రంథము ముద్రితమైనది. కడపటి రెండుతడవులును దీనిని శ్రీవావిళ్ల వారు ముద్రించియున్నారు. (1915-1926) నేడు శ్రీ వావిళ్ల వారే మరల సరిగా ప్రథమ ముద్రణమైన నూఱేండ్లకు క్రీ॥ శ॥ 1948 సంపూర్ణముగ ముద్రించుట విచిత్ర సంఘటనము. సంస్కృతాంధ్ర గ్రంథ ముద్రణమున కేకైక మహాసంస్థగ నున్న శ్రీ వావిళ్ల సంస్థయందీప్రచురణము భాగవతశతాబ్దిచిహ్నముద్రణము (Telugu Bhagavatam Printing, Centinary Commemoration Volume) అని చెప్ప దగినది.

ప్రస్తుతవిపరీతపరిస్థితులలో భాగవతమువంటి మహాగ్రంథ ముద్రణము సంపూర్తిచేయుట యసాధారణమేకాక అతిసాహసమనికూడ చెప్పనొప్పును. నేడు భాగవతము లభ్యముగాకుండుటజూచి, తక్షణమే 'శ్రీవావిళ్ల' అధిపతులును భాభో ద్ధారకబిరుదాలంకృతులు శ్రీవేంకటేశ్వరశాస్త్రులవారు ముద్రణమున కింత ద్రవ్యము వెచ్చించుటకు వెనుదీయక దీనిని సంపూర్ణముగ సకలాంధ్రజనమనోహరముగముద్రించి పోతన కవితామృతమును నాంధ్రలోకమున కందించి కృతార్థులైనారు. దీని వెను వెంటనే భాస్కరరామాయణాది యుద్గ్రంథములను సుపరిష్కృతము గావించి, భారత, భాగవతములతోపాటు ముద్రించి, ఆంధ్రమహాజనుల యైహికాముష్మిక విజ్ఞాన సౌధోద్ధరణము గావింపనున్నారు. ఆంధ్రమహాజనులెల్లరు నీమహోద్యమమునకు సహాయభూతులగుదురుగాత! ఇట్టి శాశ్వత విశ్వశ్రేయోదాయక కార్య దీక్షితులగు శ్రీవేంకటేశ్వరశాస్త్రులవారికి పరమేశ్వరు డఖండాయు రారోగ్య భాగ్యముల నొసగుగాత!

పోతన భాగవతము.

సహజపాండిత్యకవితావిశారదుఁడై తెనుగుదేశమునంతను భక్తిరస పారావారమున నోలలాడించిన పోతనమహాకవి తలఁపునకు దగులఁగనే భాగవతమును మన స్మృతికి వచ్చుచున్నది. నేడు మనకు లభ్యమగుచున్న భాగవతమంతయుఁ బోతనకృత్యము కాకున్నను, గ్రంథమున విశేషభాగము రచియించినకవి పోతనయే యగుటచే నది పోతనభాగవత మని చెప్పుటలో నాశ్చర్యము లేదు. భాస్కరరామాయణమును, భాస్కరుఁడుకాక వేఱొకఁ డొందఱుకవు లాగ్రంథమునందలి భాగములు రచియించినను, నందుఁ బ్రధానుఁడు భాస్కరుఁడే యగుటచే భాస్కర

రామాయణమని లోకమున వాడుక కెక్కినట్లు సింగన; గంగన, నారయ మున్నగు కవులు భాగవతములోని కొన్ని స్కంధములు రచియించియున్నను, పోతనరచియించిన భాగవతభాగము వానియన్నింటికన్న ననేక విధముల మిన్నయగుటచే దానిని పోతన భాగవతమని మనవారు వాడుట సమంజసము కాకపోలేదు. ప్రస్తుతము ముద్రిత మైన భాగవతమున నేయేభాగము లెవరెవరిచే రచియింపఁబడినవో చదువరులకు సుగమమగున ట్లిక్రింద వివరించుచున్నాఁడను.

స్కంధము పేరు.	ఆశ్వాససంఖ్య.	గద్యపద్యసంఖ్య.	కవిపేరు.
1. ప్రథమస్కంధము.		529	పోతన.
2. ద్వితీయస్కంధము.		289	పోతన.
3. తృతీయస్కంధము.		1055	పోతన.
4. చతుర్థస్కంధము.		977	పోతన.
5. పంచమస్కంధము.	1. ప్రథమాశ్వాసము.	183	గంగన.
	2. ద్వితీయాశ్వాసము.	168	గంగన.
6. షష్ఠస్కంధము.		530	సింగన.
7. సప్తమస్కంధము.		482	పోతన.
8. అష్టమస్కంధము.		744	పోతన.
9. నవమస్కంధము.		736	పోతన.
10. దశమస్కంధము.	పూర్వభాగము.	1790	పోతన.
	ఉత్తరభాగము.	1342	పోతన-
11. ఏకాదశస్కంధము.		127	వెలిగందలనారయ.
12. ద్వాదశస్కంధము.		53	వెలిగందలనారయ.
		9005	

పైపట్టికఁజూచిన తొమ్మిదివేలగద్యపద్యములుగల మహాభాగవతమున *వేయి యఱువదియొక్క గద్యపద్యములు మాత్రమే యితరులు రచియించినట్లు స్పష్టమగుచున్నది. పైని గద్యపద్యములు ముద్రితమైనవానిలో నాశ్వాసాద్యంతముల ననుసరించియే కవిపేరును సంఖ్యయును వ్రాయఁబడినవి. కాని యిందుఁ గొన్నివిశేషములు గలవు.

1. ద్వితీయస్కంధమున నారదుఁడు బ్రహ్మతత్త్వోపదేశము చేయు సందర్భమున—

ఉ. ఆట్టి యనంతశక్తి జగదాత్మునినాభిసరోజమందు నేఁ
బుట్టి ..... నామంబునన్.

స్కంధము 2. పద్యము 93.

* గంగన 351 గద్యపద్యములు, సింగన 530 గద్యపద్యములు, నారయ 180 గద్యపద్యములు.

అనుపద్యము మొదలుకొని వెలిగందల నారయ చెప్పినకవిత్వమని ముద్రిత మైనది. స్కంధాంతగద్య పోతనవేరనే కలదు.

2. దశమస్కంధోత్తరభాగమున శ్రీకృష్ణుఁడు కేళీగృహమునందు సరసోక్తు లాడుట యనుఘట్టమున—

సీ. కాటుక నెఱియంగఁ గన్నీరు వఱిదలై కుచకుంభయుగళకుంకుమముఁ దడియ...పుష్పఁబోలె237

అను సీసపద్యము మొదలు స్కంధాంతమువఱకు వెలిగందల నారయకవి విరచితమని ప్రాచీనపండితలిఖితపుస్తకములయందుఁ జెప్పఁబడియున్నదని గ్రంథపీఠికల యందుఁ దెలుపఁబడియున్నది.

క్రీ. శ॥ 1915 లో గాని 1926 లో గాని వావిళ్లవారు ప్రకటించినభాగవత మునం దీవిషయ మాసందర్భమునఁ దెలుపఁబడియుండనేలేదు.

3. భాగవతమున నవతారికయందలి తొలిపద్యమును షష్ఠ్యంతములును శ్రీకృష్ణపరములుగా నున్నను స్కంధాద్యంతపద్యములు శ్రీరామాంకితములుగా నున్నవి. పంచమస్కంధమున గంగనయు, సింగనయు నాద్యంతములు కృష్ణపరము గానే చెప్పియున్నారు. వెలిగందల నారయ పోతనశిష్యుఁ డగుటచే నాద్యంతముల శ్రీరామపరముగాఁ జెప్పియున్నాఁడు.

4. భాగవతకవుల గద్యములు:

పోతన:—ఇది శ్రీ పరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాండిత్యప్రణీతంబైన శ్రీమహాభాగవతము మహాపురాణమునందు ..... కథలు .....స్కంధము.

గంగన :—ఇది శ్రీసకలసుకవిజనానందకర బొప్పయామాత్యపుత్ర గంగ నార్యప్రణీతం బైన శ్రీమద్భాగవతమహాపురాణంబునందు .....కథలుగల పంచమ స్కంధమున.....నాఖ్యానము.

సింగన:—ఇది శ్రీసకలసుకవిజనమిత్ర శ్రీవత్సగోత్రపవిత్ర కసువయామాత్య పుత్ర బుధజనప్రసంగానుషంగ సింగయనామధేయప్రణీతంబైన శ్రీమహాభాగవత పురాణంబునందు ..... కథలుగల షష్ఠస్కంధము.

నారయ :—ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్రకేసన మంత్రిపుత్ర సహజపాండిత్య పోతనామాత్యప్రియశిష్య వెలిగందల నారయ నామధేయప్రణీతం బైన శ్రీమహాభాగవతంబను మహాపురాణంబునందుద్వాదశస్కంధము.

ఇది మహాభాగవతప్రకృతముద్రితగ్రంథవివరణము.

పైన నేవివరించినరీతిని స్కంధాంతగద్యలయందు బమ్మెర పోతనామాత్యుని పేరు స్పష్టముగాఁ గానవచ్చుచున్నను గ్రంథపాతములుగలుగుటకు నాభాగమునఁగల వెలిగందల నారయాదులు పూరించుటకు నొకకథ యాంధ్రదేశమున మిక్కిలి వ్యాప్తిలోనున్నది. అది యిది :—

SRI VENKATESWARA ORIENTAL LIBRARY D. PHIL. ACC. NO.

"ప్రస్తుతము వేంకటగిరిసంస్థానాధీశ్వరుల మూలపురుషుఁడైన బేతాళరెడ్డికి నేడవతరమువాఁడగు సర్వజ్ఞసింగభూపాలుఁడు పోతరాజుగారికాలమున రాచకొండ సంస్థానమును బరిపాలించుచుండెను. ఆతఁడు స్వయముగఁ గవియు మహావిద్వాంసుఁడు నై శ్రీనాథాదిమహాకవుల సన్మానించినాఁడు. ఆతఁడు పోతరాజు భాగవతము సాంధ్రీకరించుచున్నట్లు తెలిసికొని యాగ్రంథము తనకుఁ గృతినిమ్మని కోరెను. కాని యైహికేచ్ఛావిముఖుఁడగు పోతన నరులకుఁ గృతినీయ నొల్లనివాఁ డగుటచే నాతని కోర్కె నిరాకరించెను. సింగభూపాలుఁ డందులకుఁ గుపితుఁడై యాగ్రంథము పూర్తియైనవెనుక దానిని బలాత్కారముగఁ బోతనయొద్దనుండి గ్రహించి భూమిలో బాఁతిపెట్టించెను. అంతఁ గొంతకాలమునకుఁ బోతరాజు చనిపోయినవెనుక శ్రీరామచంద్రమూర్తి సింగమనాయనివారిభార్యకుఁ గలలోఁ గానిపించి, పాఁతిపెట్టియున్న భాగవతమును బైకిఁదీయవలయునని చెప్పి యంతర్హితుఁ డయ్యెను. ఆమెయు భర్తను బ్రార్థించి వెలికిఁ దీయఁగ నందుఁ జాలభాగము శిథిల మయ్యెను. ఆశిథిల భాగమును వెలిగందల నారయాదులు పూరించిరి."

విద్వద్రసికుఁడును విద్వాంసుఁడు నగు సర్వజ్ఞసింగభూపాలచంద్రునికిఁ గళంకముఁగూర్చు నీయపప్రథను దొలుత గ్రంథస్థముఁ గావించినవాఁడు కూచిమంచి తిమ్మకవి. ఈతఁడు పైలోకప్రవాదము నాధారముచేసికొని తనసర్వలక్షణసారసంగ్రహమున* తృతీయాశ్వాసమున రేఫ నిర్ణయప్రకరణమునఁ గడపటిభాగమునందు

సీ. ఘనుఁడు పోతనమంత్రి మును భాగవతము ర,చించి చక్రికి సమర్పించుసెడల
సర్వజ్ఞసింగమక్ష్మావరుం డది తన, కిమ్మనివేఁడిన నిడకయున్న
నలిగి యాపుస్తకం బవనిఁ బాఁతించినఁ, జివికి యందొక కొంత శిథిలమయ్యెఁ
గ్రమ్మఱ నది వెలిగందల నారప,రాజును మఱి బొప్పరాజు గంగ

గీ. రాజు మొదలగు కవివరు ల్దేజ మెసఁగఁ, జెప్పి రాగ్రంథములయందె తప్ప లొదవెఁ
గాని పోతకవీంద్రునికవితయందు, లక్షణం బెందుఁ దప్పదు దక్షహరణ! 3. ఆ. 266 ప.

తిమ్మకవి యీరీతిని వ్రాయుటకుఁగలకారణ మిాకథ యతని యభిప్రాయములకుఁ దోడుపడుటయే యని తోఁచుచున్నది. పోతనభాగవతమున రేఫఱకార ములకు మైత్రికూర్చెనని తిమ్మకవికి నుందు ముద్దరాజు రామన యప్పకవి మున్నగు లాక్షణికులు తమగ్రంథములందుఁ జెప్పిరి. *తిమ్మకవి యట్టిపూర్వలాక్షణికాభిప్రాయముల ఖండింపఁదలఁచినవాఁడగుటచే రేఫఱకారముల మైత్రిలేని పద్యములు మాత్రమే యుదాహరించి యవి పోతనరచితభాగవతభాగములోనివే యనియు

---

*మంజువాణీముద్రాక్షరశాలలో ముద్రితము. 1901.

*ఉ. బమ్మెరపోతరాజకృతభాగవతంబు సలక్షణంబుగా
కిమ్మహి నేమిటం గొదువ యెంతయుఁ నారసిచూడఁగాను రే
ఫమ్ములు ఱాలునుం గలిసి ప్రాసములై తనరారినంగదా
యిమ్ముల నాదిలాక్షణికు లెల్లరు మాని రుదాహరింపఁగన్. అప్పకవీయము ఎ-234

రేఫఱకారమైత్రి గలస్థలములు శిథిలపూరణభాగములోని వనియుఁ జూపుటకు నీకథను గ్రంథస్థము గావించియున్నాఁడని విజ్ఞులకుఁ దోఁపకమానదు. ఏలయనఁగా:

1. రేఫఱకారనిర్ణయము పదునొకొండవశతాబ్దినుండియే యనఁగా నన్నయ నాఁటినుండి సడలనారంభించినది. తిక్కన వెనుక మహాకవు లీప్రాససాంకర్యముఁ గావించియుండుటచేఁ బోతనాదిమహాకవులు దీనిఁ బాటింపలేదు. మఱియుఁ దిమ్మకవి చెప్పిన పోతనభాగవతభాగమునందే యిట్టి రేఫఱకారసాంకర్య మగపడుచున్నది. †కావున ఁదిమ్మకవి పట్టుదలతో లేవని నిరూపించుటకుఁ బ్రయత్నముచేసియున్న ట్లీక్రిందివిషయమువలన మనకు స్పష్టమగుచున్నది.

రేఫఱకారములఁగూర్చి తిమ్మకవి భాగవతము నాధారముగాఁ జేసికొని వ్రాసిన విమర్శనము విమర్శనీయమై యున్నది. పోతన యనుప్రాసప్రియుఁడు. కావున ప్రాసమునం దట్టి యవకాశము గల్గినపు డనుప్రాసము వేయుట యాతనికి మక్కువ. ప్రాసయందుఁ దొలుత సాధురేఫ ముపయోగించిన సాధురేఫమును, శకట రేఫ ముపయోగించిన శకటరేఫమును ననుప్రాసముకొఱకు వ్రాసినవేగాని పోతన రేఫశకట రేఫసాంకర్యము చేయని పట్టుదలతోఁగాదు. ఈక్రింది తిమ్మకవిచూపిన యుదాహరణమే పైనావాదమును సమర్థింపఁజాలియున్నది

చ. వెఱచినవారి వైన్యమున నేడురు నొందినవారి నిద్ర మై
మఱచినవారి సౌఖ్యమున మద్యము ద్రావినవారి భగ్నమై
పఱచినవారి సాధుజనభావనువారిని గావు మంచు వా
చఱచినవారిఁ గామినులఁ జంపుట ధర్మముగాదు ఫల్గునా. సర్వల. 3 ఆ. పద్యము. 268

2. పోతనామాత్యుఁడు క్రీ. శ. 1400 ప్రాంతమువాఁడు. తిమ్మకవి క్రీ. శ. 1750 ప్రాంతమువాఁడు. ఇరువురకును నడుమ మూఁడువందల యేఁబదియేండ్ల కాలము వ్యవధియున్నది. తిమ్మకవికి ముం దెవ్వరును నీకథను గ్రంథస్థము గావించి యుండలేదు. కవు లెవ్వరును నందు ముఖ్యముగ శిథిలభాగములఁ బూరించిన కవియు, పోతనప్రియుశిష్యుఁడు నగువెలిగందల నారయ దీనిఁగూర్చి యేమియుఁ దెలిపియుండలేదు. పోతన మునిమనులు కేసన మల్లనకవులు తమ దాక్షాయణీపరి

---

† చ. ఎఱుగడ జీవనౌషధము
దరలఁడు
మెఱయుంచు
తెఱఁగున..... స్కంధము 7. పద్యము 202.

చ. పాఱఁడు లేచిదిక్కులకు
దూఱఁడు.....
బీరఁడు
దాఱఁడు..... స్కంధము 7. పద్యము 194.

పై యుందాహరణములు రెండును పోతనామాత్యరచిత మని నిశ్శంకముగాఁ జెప్పఁదగిన సప్తమస్కంధమునుండి యుద్ధరింపఁబడినవి.

ణయమునఁ గాని, విష్ణుభజనానందమునఁ గాని, వారికిఁ బూవమఱఁదియగు సజ్జరపు పేరయలింగకవి తన యొడయనంబినిలాసమునఁగాని యీవిషయముఁ దలఁపలేదు. మఱియుఁ దమపూర్వులలో మహాప్రసిద్ధుఁడగు పోతననుఁగూర్చియు నాతనిగ్రంథమునుగూర్చియు నిట్టిప్రవాదము లున్నచోఁ గవులగు తద్వంశీయు లెఱుఁగకుందురా? ఈవిషయము స్పష్టముచేయుటకు పోతన వంశవృక్షము నీక్రింద నొసగుచున్నాను.

కౌండిన్యగోత్రము - ఆపస్తంబసూత్రము.

1. శైవంశవృక్షమున పోతనమనుమఁడు ప్రౌఢసరస్వతి యనిప్రసిద్ధివహించెను.
2. కేసనకొడుకు లిద్దఱును, కేసనమల్లనలు జంటకవులు. వీరిరువురును, 1. దాక్షాయణీపరిణయము. 2. విష్ణుభజనానందము అను పద్యకావ్యములు వ్రాసిరి. రెండును నముద్రితములు. దాక్షాయణీపరిణయము గురిజాలమల్లన సోమయాజికి క్రీ. 1635 లో కృతి నిచ్చియున్నారు. వీరిగురువు ఇవటూరి ముక్తినాగేశ్వరుఁడు.
3. ప్రౌఢసరస్వతి యల్లుఁడు అజ్జరపు వేరయలింగకవి "ఒడయనంబివిలాసము" అను శైవగ్రంథము రచియించినకవి. మహాప్రసిద్ధుఁడగు బమ్మెరపోతన మనుమని కూఁతురును పెండ్లియాడుటవలన, గద్యములో వేరయలింగకవి, తక్కినకవులవలె గాక "ఎల్లమాకళత్ర" అను విశేషణమును చేర్చికొనియున్నాడు.

(ఈవంశవృక్షము వీరభద్రవిజయ భాగవతములనుండి అముద్రితకృతుల నుండి యీయఁబడినది.)

మఱియు భాగవతమువంటి మహాగ్రంథమున నిట్టిగ్రంథపాతములు శిథిల భాగపూరణములు గలిగినచో నవి లాక్షణికులదృష్టిని నాకర్షించును. క్రీ. శ. 1490 ప్రాంతమువాఁడగు తాతంభట్టు తనకవిచింతామణియందు పోతనవిరచితభోగినీ దండకము నుదాహరించియున్నాఁడు. అం దీభాగవతవిషయము లేకుండుటచే నప్పటి కీకథ లేదనియే తలఁపఁదగియున్నది. ఆవెనుక నేఁటిదనుక మహాప్రామాణికుఁడని యెల్లరచే నేకగ్రీవముగ నంగీకరింపఁబడుచున్న వాఁడును, క్రీ. శ. 1560 ప్రాంత మువాఁడును నగు నప్పకవి యీసంగతి నెత్తుకొననేలేదు. అప్పకవి కాలమునాఁటి కీకథ కెంతమాత్రము ప్రచారములేదని యీతనిగ్రంథముఁబట్టి స్పష్టముగా నిరూపింపవచ్చును.

నన్నయభట్ట సత్కవిజనంబుల కావ్యములు లేఖకపాతములచేఁ బాడయ్యెనని యు, వికటకవులు కొన్నివింతలు గల్పించి కవిజనాశ్రయమునఁ గలిపినారని యు వ్రాసిన యప్పకవి, ఆంధ్రశబ్దచింతామణికొఱకు సారంగధరకథను గల్పించిన యప్పకవి, కవిస్తుతి యందు సహజపాండిత్యనిగాఁ బోతనను సంస్మరించిన యప్పకవి, పోతన గ్రంథముఁ గూర్చిన యపవాదమున్నచో దానిని దనగ్రంథమున సూచింపకుండనుండునా?

మఱియు "బమ్మెరపోతరాజకృతభాగవతమ్ము సలక్షణమ్ముగా కిమ్మహి నేమిటం గొదువ" యని చెప్పినపుడు పోతనకృతభాగవతభాగమంతయు సమగ్రముగ నున్నట్లే తెలియుచున్నదిగదా! ఇంకొక ముఖ్యవిషయము:—

అప్పకవికాలమునాఁటికి నాతనికి లభ్యమైన తాళపత్రగ్రంథములలో నిట్టి శిథిలభాగపూరణమే గలిగినచో నప్పటికి 'ఇచ్చటినుండి వెలిగందల నారయకవిత్వ' మని వ్రాయఁబడియున్నచో దాని నతఁడారీతిగనే యుదాహరించును.

అప్పకవీయము చతుర్థాశ్వాసమున ఆకాశము నిత్యమైనందులకు ద్వితీయస్కంధమునందు,

ఉ. సర్వఫలప్రదాతయును, సర్వశరణ్యుఁడు, సర్వశక్తియున్
సర్వజగత్ప్రసిద్ధుఁడును, సర్వగుణుండును నైన చక్రి యా
సర్వశరీరులున్ విగతసంగతిఁజెంది విశీర్యమాణులై
పర్వినచో నభంబుగతి బ్రహ్మము దాఁ జెడకుండు నెప్పుడున్.

అని యుదాహరించియున్నాఁడు.

ఈపద్యము నేఁటిముద్రితభాగవతమున ద్వితీయస్కంధము 210 పద్యముగా నున్నది ఇది వెలిగందల నారయకవికృత మని యప్పకవినాఁటి తాళపత్రములలో నున్నచో నది యాతఁడు వ్రాసియే యుండును. అట్లు వ్రాయకపోవుటచే నాకాల మున నీప్రవాదమే లేనట్లు స్పష్టమగుచున్నది.

కావున నీకథను సృష్టించినవాఁడు తిమ్మకవియే యని నాకుఁ బొడకట్టుచున్నది.

ఇఁక గథలోని ముఖ్యపురుషుఁడగు సింగమనాయనిఁగూర్చి మనము తెలిసి కొనిన నీగాథ కేవలకల్పిత మనియే నిశ్చయ మగుచున్నది.

పోతనామాత్యునిగ్రంథమును బలాత్కారముగఁ బాఁతిపెట్టించిన రా జెవ్వరు ? సంస్కృతభాషామహావిద్వాంసుఁడై, మహీపాలుఁడై, రసార్ణవసుధాకర, సంగీతసుధాకరాదిశాస్త్ర గ్రంథములు రచియించి, మల్లినాథునివంటి వ్యాఖ్యాతృ చక్రవర్తికిఁ బ్రామాణికుఁడై, శ్రీనాథాది మహాకవులకుఁగూడఁ దన దర్శనము చేయునపుడు శారదాస్తవముఁ జేయించిన మహాప్రతిభాశాలి సర్వజ్ఞ బిరుదాంకుఁడు. అట్టి మహాప్రభు విట్టిపని చేయు ననుట నమ్మఁదగినదిగా నుండలేదు. రాజు లెవ్వరైన కృతులను ఖలము గాకుండ నాకవిచేఁ గాకున్న మఱియేరిచేనైన కృత్యాదులైన వ్రాయించి, తమపేరు గ్రంథములలో శాశ్వతముగ నుండునట్లు చేసికొందురే కాని యీవిధముగ గ్రంథమును ఖలముగావింపఁ జూతురా ? మఱియు సింగ మనాయనివారు కవులను సన్మానించెడువారేకాని వేఱుకాదు. మల్లినాథసూరికిఁ గన కాభిషేకసత్కారముఁ గావించిన దీప్రభువే ! శ్రీనాథుని యాంధ్రకవితకు నలరి యాతని సన్మానించిన దీమహారాజే! ఆంధ్రకవితయం దత్యంతాభిమానముగలిగి వైష్ణవభక్తిపరాయణుఁడై సర్వజ్ఞుఁడగు నిట్టి రాజకవిపండితగ్రామణి యిట్టి యకార్యముచేసె ననుటయే దురూహ్యముగ నున్నది.

ఈ వఱకు భాగవతపీఠికాకర్త లెవ్వరును నీకథను నమ్మఁదగినదిగా నుండలేదనియే వ్రాసిరి. దీనికిఁ దోడు గ్రంథములోని కవితారీతిని నాధారముగఁ జేసికొని యీకథను నిలువఁబెట్టుటకుఁ బ్రయత్నములు జరిగినట్లు కానవచ్చుచున్నది. ఆవిధ మును గొంచెము విమర్శించిన నిజము తేలును.

ప్రస్తుతము మనకు ముద్రితభాగవతములలో దశమస్కంధము పూర్వభాగ మునఁ గుచేలోపాఖ్యాన మున్నది. ఇది పూర్వోక్తప్రకారము దశమస్కంధోత్తర భాగమున 237 వ పద్యమునుండి వెలిగందల నారయకవిత్వ మని యనుకొన్నచోఁ

కుచేలోపాఖ్యానము నారయకవిత్వముగా నేర్పడుచున్నది. కుచేలోపాఖ్యానము చిరకాలమునుండి గజేంద్రమోక్షము, రుక్మిణీకల్యాణము మొదలగువానివలె నిత్య పఠిత్వపాఠనవ్యవహారములలో నున్నది. కవితావిషయమున నిది పోతనకృతము కాదని యంగీకరించినచో భైవ్రాత సత్య మగునేమో? పోతనకృతము కాదని యాంధ్రదేశమున నెవ్వరు ననఁజాలరు. పోతనకవిత గావుననే నేఁటికి బాలబాలికల నాలుకలయందుఁ దాండవమాడుచున్నది.

పోతనకవనరీతి ప్రథమాదిచతుష్కమునం దొకరీతిగను, యాపై నొకరీతి గను నుండుటకుఁ గారణము ద్వితీయస్కంధమునుండి చతుర్థస్కంధమువఱకును వెలిగందల నారయ పూరణ మనియు, దశమస్కంధోత్తరభాగము నల్లే యనియుఁ గొందఱు చెప్పుచున్నారు. భాగవతములోని తొలినాలుగైదుస్కంధములు భగవత్తత్త్వప్రతిపాదకములు. సప్తమస్కంధమునుండి దశమస్కంధాంతము, కడమ భాగము భగవద్భక్తిప్రతిపాదకములు. భక్తిరసావేశమున గ్రంథము రచియించిన పోతరాజు భగవద్భక్తి ప్రతిపాదకములగు ఘట్టములలోఁ దన్మయుఁడై కవితారచ నను గావించినాఁడు. కావునఁ గవిత శృంగారభక్తి రససమ్మిళితమై పొంగిపొరలు చున్నది. తాత్త్వికవిషయవివేచనముఁ గావించునపుడు సమతలమునఁ బారు జీవ నదివలె శాంతమై యొప్పుచున్నది. కావునఁ గవితారీతిని నీకథ సమర్థించుటయుఁ బొసఁగకున్నది.

మన యాంధ్రభాషయందుఁగల మహోద్గ్రంథములలో భారతభాగవత రామాయణములు ముఖ్యములు. ఈమహాగ్రంథముల నొక్కరు రచియించుట సాధారణముగాఁ గష్టమగుటచే నాంధ్రమున నీగ్రంథము లనేకకవులచే రచితములై యున్నవి. భారతము మువ్వురు కవులచేతను, భాగవతము నలువురు కవులచేతను, రామాయణ మైదుగురుకవులచేతను రచియింపఁబడుట మన మెఱింగినదియే. పోతన భాగవతమును రచియింపఁ దలఁపుఁగొని తాను గ్రంథరచనకుఁ బ్రారంభించి, తొలి నాలుగుస్కంధములు రచించి, యావెనుక భక్తిరసప్రధానములగు సప్తమాష్టమన వము దశమస్కంధములఁ దానే రచియింపఁదలఁచి, మధ్యస్కంధములలోఁ బంచ మము గంగనకు, షష్ఠము సింగనకు నిచ్చి రచియింపుఁ డనిచెప్పి యుండవలెను. లేని యెడల సింగన కృతాద్యితోఁ బ్రారంభించుట పొసఁగదు. గంగన కృతాద్యి వ్రాసి కొనకపోయినను గద్యాయం దాతనిపేరుంచుటయుఁ గవితారీతి భాగవతకవులందఱి కంటె న్యూనముగ నుండుటయుఁ దొలినుండి వేఱుపడుచుండుటచే నదియు సింగన రీతిని స్కంధము తొలినుండి ప్రారంభించినాఁడని తెలియఁదగియున్నది. సింగన గ్రంథమున 'భాగవతనైష్ఠికుఁ డైనవాని' యని పోతరాజునుగూర్చి వ్రాసినవాక్య మాతఁ డప్పటికి (పోతరాజు) భాగవతరచనానైష్ఠికుఁడై యున్నాఁడని మనకుఁ దెలియుచున్నది. దశమస్కంధాంతమునకు వచ్చుసరికిఁ బోతనకుఁ జాలకాలము పట్టుటచే నేకాదశద్వాదశస్కంధములఁ దనశిష్యుఁడగు వెలిగందల నారయకు

నొసఁగియుండును. నారయ, పోతరాజు మరణించినవెనుకనైన నీరెండు స్కంధములు రచియించియుండవచ్చును. గ్రంథరచనాక్రమము ననుసరించి చూడఁగా నీరెండవ పద్యమే సమంజసముగ నున్నట్లు తోఁచుచున్నది. ఏలయనఁగా, పోతనరచితభాగవతము శ్రీధరవ్యాఖ్య ననుసరించి యద్వైతపరముగ రచియింపఁబడినది. వెలిగందల నారయరచనము విశిష్టాద్వైతపరముగ రచియింపఁబడినది. పోతనకాలముననే రచియింపఁబడిన నాతఁ డట్లు వ్రాసియుండఁడుగదా! ఆతఁ డిట్లు భాగవతముఁ బూర్తిగావించి, శిష్యుఁడు గావున నాగ్రంథమును వ్యాప్తిలోనికిఁ దెచ్చియుండవలెను. చారిత్రకముగఁ బైవిషయముఁ బరిశీలింప నిది భాగవతరచనాక్రమముగాఁ గన్పట్టుచున్నది.

గ్రంథరచనాక్రమము ననుసరించినను బైకథ యాథారరహితమనియు నసందర్భమనియుఁ దేలుచున్నది. గ్రంథమంతయుఁ బూఁతిపెట్టఁ బడినచో పంచమషష్ఠములు నేకాదశద్వాదశములు తొలినుండి చివరవఱకునుఁ బోయినవా? ద్వితీయస్కంధము నుండి చతుర్థస్కంధము చివరవఱకును నావెనుక దశమస్కంధోత్తరభాగమునుండి తుదివఱకు శిథిలమై యామ్రుందటిభాగములుమాత్రమే బాగుగ నున్నవా? స్కంధములు విడదీయించి యే స్కంధమున కాస్కంధము పూఁతిపెట్టించినారా? పట్టుపట్టినట్లు లీయీభాగములనుమాత్రమే ఖిలము గావించి, తక్కినవి నిలుపుద మనియాక్రమము లేమైనఁ గూడఁబలుకుకొనినవా? ఆపై నీభాగవతము ప్రస్తుతము మనకుఁ గన్పట్టురూపమునఁ గూర్చినవా రెవ్వరు? ఈవిధముగ నూహాసం జనితములగు చిత్రాతిచిత్రములగు ప్రశ్న లెన్నియేని యీసందర్భమున బయలువెడలును. ఇవి జవాబులేని ప్రశ్నలు. గ్రంథరచనాక్రమము ననుసరించిచూడఁ బోతనకాలమున వేర్వేఱుకవులచే నాయాభాగములు రచియించుటకుఁ బ్రారంభింపఁబడెననియు నిర్ణయించుట సమంజసము. కవిజీవితకారుని యభిప్రాయము నిదియే.

ప్రథమాది స్కంధములయందుఁ బోతనకవితారీతిని నిరూపించుటకు మనకు సుపరిపక్వమైనభాగవతము కావలసియున్నది. ప్రస్తుతము ముద్రితమగు భాగవతము పెక్కుప్రక్షిప్తములతోనిండి ప్రమాణము గాకయున్నది. గ్రంథావతారికనుండి మచ్చునకుఁ గొన్నియుదాహరణముల నిచ్చెదను.

(1) అవతారికయందు భారతీస్తుతిరూపములగు మూఁడుపద్యములలో రెండుప్రక్షిప్తములు. అందలి 'అంబ నవాంబుజోజ్జ్వల' అనుపద్య మారణ్యపర్వమునఁ గలదు.

(2) ఇమ్మనుజేశ్వరాధముల కిచ్చి పురంబులు వాహనంబులుఁ, బొమ్ములు గొన్నిపుచ్చుకొని చొక్కి శరీరమువాసి కాలుచే, సమ్మెటవేటులంబడక సమ్మతి శ్రీహరి కిచ్చిచెప్పె నీ,బమ్మెర పోతరా జొకఁడు భాగవతంబు జగద్ధితంబుగఁ.

ఇదియును బ్రక్షిప్తమే. ఇది భాగవతమున 13 వ పద్యము. ఆపట్టున (12) వచనము, (13) ఇమ్మనుజేశ్వరాధము లనుపద్యము ఆవెనుక 14, 15 పద్యవచనములు.

(12) వచనమునఁ దుది "దశుండనై" అను నుత్తమపురుషా సమాపక క్రియతో "(13) చెప్పె నీబమ్మెరపోతరా జొకఁడు భాగవతంబు జగద్ధితంబుగ" అను ప్రథమ పురుష క్రియగల వాక్య మన్వయించుట లేదు. ఆపై యన్వయము సరిపెట్టుటకైన, నింకను శ్రీరామచంద్రమూర్తి దర్శనము నొసంగుట భాగవతము రచియింపుమని యాజ్ఞ నొసంగుట మున్నగు నవతారికాభాగము ముందుండఁగనే 'భాగవతముఁ జెప్పె'నని వ్రాసినపద్య మన్వయింపకుండనున్నది. కావున దీనిని దరువాతివా రెవ్వరో చేర్చియుందురు. ఇప్పు డున్న చోట నస్థానపతిత మైయున్నది.

(3) పుట్టంబుట్ట శరంబున మొలవ నంభోయానపాత్రంబుల మెట్టఁ.

పైపద్యమున, 'పుట్టంబుట్ట' అనఁగా వాల్మీకిని గాననియు 'శరమ్మున మొలవ' అనఁగా స్కందుఁడను, కుమారస్వామిని గాననియు, అంభోయానపాత్రం బుల మెట్టఁ అనఁగా వ్యాసుఁడను గాననియుఁ బోతన చెప్పుకొనినాఁడని యర్థ మని చెప్పుచున్నారు. కొంద ఱీయర్థము సమంజసముగ లేదనినారు. దీనికి వేఱు పాఠమైన గ్రంథమఁం దుదాహరింపఁబడలేదు. కొన్ని తాళపత్రప్రతులయందు, పుట్టఁ, పుట్టశరంబున మొలవ, నంభోయాన పాత్రంబుల మెట్టఁ.

పుట్ట, శరంబున మొలచునట్లు పుట్టలేదు. అనఁగా వాల్మీకినిగాను, వ్యాసుఁ డనుగాను, మానుషాతీతకవితాశక్తి సమన్వితులును, భగవదంశ సంభూతులును నగు వాల్మీకి వ్యాసాదులవంటివాఁడను గానని భావము. పోతన కుమారస్వామి ప్రశంసచేసినట్లు కానవచ్చుచున్నను నాతఁడు షట్శాస్త్రములకు మాత్రమే యధి ష్ఠానదేవత యగుటచేతను ప్రస్తుతము కవితావిషయమే యగుటచేతను నాపైవచ నము * నందు వాల్మీకి వ్యాసులను మాత్రమే స్తుతించినాఁడని స్పష్టమగుచున్నది.

ఇట్టిపట్టులు భాగవతమునందుఁ జాలఁగలవు.

భాగవతము తొలుత క్రీ. శ. 1848 సంవత్సరమున ముద్రింపఁబడినది. తరు వాత గ్రంథముల కన్నిటికి నిదియే యాధారమైనది. బమ్మెరపోతన జన్మస్థలవివాద మునకేమి, కాలనిర్ణయమునకేమి గ్రంథపాత వివేచనమునకేమి యిదియొ మూలము. ముద్రణకర్తలగు శ్రీపురాణము హయగ్రీవశాస్త్రులవా రప్పటికిఁ దమకుఁగల సాధన సంపత్తితో నొక పీఠికను వ్రాసియున్నారు. వారిపీఠికయందు గ్రంథపాతాది వివేచన మునం దీసింగభూపాలునికథ లేదు. పోతనయే యింతటి మహోత్తమభగవత్తత్త్వ భక్తిభావ సంపూర్ణమగు మహాగ్రంథము జానపదులకుఁ జిక్కిన నది పాడగునని దానిని దేవతార్చనపుఁ బీఠమునం దిడి పూజించుచుఁ దన యవసానకాలమున

---

* వచనమున వాల్మీకి, వ్యాసుని, బాణమయూరులను, కాళిదాసును, భారవిమాఘులను, సన్నయ తిక్కనలను క్రమముగాఁ బేర్కొనినాఁడు. పైపద్యమున కవితావిషయము ప్రసక్తమైనదని మనకుఁ దెలియంచున్నది గదా!

తనకుమారుఁడగు మల్లనకుఁ దనభాగవతము సంగతిఁ జెప్పె ననియు నంత మల్లన యాగ్రంథముఁ దీసి చూడఁగా నందు కొంత ఖలమైయుండుటకుఁ జింతించు చుండఁగాఁ బోతన మల్లనకు స్వప్నమునం దగపడి శిష్యుఁడగు నారయను శిథిల భాగములు పూర్తిచేసి వ్యాప్తముచేయు మని యానతిచ్చె ననియు నందు వ్రాయఁ బడియున్నది.

తిమ్మకవికాలమున కీకథ పైరీతిగ వాడుకలోనుండిన నతఁడు సింగభూపాల ప్రస్తావము తెచ్చియుండఁడని నాయభిప్రాయము. తిమ్మకవికాలమునకుఁ దర్వాతి తాళపత్రగ్రంథములలో రెండుచోటుల నిచ్చటనుండి వెలిగందల నారయ కవిత్వ మని వ్రాయఁబడియున్నది. దీనికిఁ గారణము తిమ్మకవి తనగ్రంథమున నావిషయము చెప్పియుండుటచే నని స్పష్టమగుచున్నది. తిమ్మకవికి ముందున్న తాళపత్రప్రతులలో నీవిషయము లేనట్లు అప్పకవి యుదాహరించిన పద్యమునుబట్టి తేలుచున్నది. మఱియు హయగ్రీవశాస్త్రులవారు తా మిరువదిప్రతులు భాగవత ముద్రణసమయమున సేకరించితి మనియు, నం దీవిషయము కానరా లేదనియు నీకథ తెలిసినవెనుక మఱికొన్ని ప్రతులను జూచి దీనిని గ్రంథమునందు నెలకొల్పితి మనియుఁ బీఠికయందు వ్రాసి యున్నారు. చూ. పు. 3-4.

ఇంతియేకాదు ఆంధ్రసాహిత్యపరిషద్భాండాగారమునఁ గల ప్రాచీనతాళీ దళసంపుటములలో నిచ్చటనుండి వెలిగందల నారయకవిత్వమను మాటలు లేవు * కావునఁ దాళపత్రగ్రంథముల ననుసరించినను బైకథ కల్పితమనియే నిర్ణయింపనగును.

షష్ఠస్కంధము నేకాదశద్వాదశ స్కంధములును దొలుతనుండి రచనాక్రమమున భాగవతమునుండి వేఱుపడుటచే దానితరువాతివారు తిరిగి రచియించిరి. షష్ఠస్కంధము సింగనయేగాక కవులషష్ఠము శృంగారషష్ఠము అనుపేర నంది మల్లయ ఘంట సింగయకవులు తెలిఁగించిరి. అది యిప్పుడు కానరాదు. అప్పకవీయము నను సర్వలక్షణసారసంగ్రహమునను దీనియందుండి లక్ష్యము లుదాహరింపఁబడినవి. వాని నీక్రింద నుదాహరించుచున్నాడను.

శృంగారషష్ఠము

శా. శ్రీరామా మణి సీత గా.....

.....చె

ల్వారుఁ రాముడు బ్రోచుగాత.....

చికతిమ్మా ధీశుతిమ్మాధిపున్.

కవిసంశయవిచ్ఛేదము, ప్రథమతరంగము.

క. మనుజులలోపలఁ గర్మం, బొనరుచు వాకెల్ల దండ్యులో వారలలో

---

* చూడుఁడు ఈక్రిందిసంఖ్యగల తాళపత్రప్రతులు. 646, 728, 1191, 1201 1317, 1318, 1533, 1614, 1648, 2645.

గనుఁగొనఁగొందఱె దండ్యులా, యనవుడు హరిభటులకనిరి యప్పార్శ్వచరుల్. 1

సర్వ. ల. సా. సం. సంధిప్రకరణము 31 పుట.

చ. అదలిచి నిల్వ వారిఁ గని యంతక కింకరు లెవ్వరయ్య మీ
రిదె యమునాజ్ఞ్రోచితిరి యెచ్చటనుం డిటవచ్చినార లె
య్యది గత మడ్డు పెట్టుటకు నెవ్వరివార లెఱుంగఁజెప్పుడా
యదితి తనూజులా సురలా యక్షులా సిద్ధులు గాక సాధ్యులా. 2

పై రెండు ప్రథమపురుషక్రియలమీఁద సంధి లేమికి యుదాహరణములు. కర్తృ
ధారయమున టకారము రానందులకు—

సీ. చిగురాకుఁబోడిమై చెమటపన్నీటిలో నానుట త్రిపవణస్నానమయ్యె. 63 ప. 3

పొల్లుచెడి బిందువగుటకు—

శా. చండాంశుప్రభ! చిక్క లిష్టయతనూజా! తిమ్మ! విధ్వస్త పా
షండం బైనత్రిలింగభాగవతషష్ఠస్కంధకావ్యంబు నీ
తుండక్కిం జతురాననత్వగుణయుక్తుల్ మీఱు వాణీమనో
భాండారోద్ధతచూరకారబిరుదప్రఖ్యాతి సార్థంబుగన్. 93 ప. 4

ముద్దరాజు రామన దీనిని కవిసంజీవనిలో నుదాహరించినాఁడు. ప్రథమతరం
గము (151 పద్యము).

యుష్మదస్మత్పదంబులకు—

శా. శిక్షిం బేటికి వచ్చి సంస్కృతిభవ శ్రీసౌఖ్యగంధంబుదా
నాఘ్రాణింపగ మత్తనూజులదురాత్మా భీకులంజేసినన్
శుభ్రాదివ్యవమగ్ను జేసితి కృపాహీనుండవై గోముఖ
వ్యాఘ్రం బింతియకాక నీవు ఋషివే యూహావితర్కింపగన్. 153 ప. 5

లే నెత్తనుటకు—

మ. తనతో నల్గినవాణిపాదములమీఁదన్ వ్రాల లేనెత్త నొ
య్యన పశ్చాత్యనిజాస్యతస్ముఖములం దన్యోన్య మొక్కట్టి చుం
బన మబ్బంగఁ జతుర్ముఖత్వము ఫలింపం జొక్కు పద్మాసనుం
డనవద్యాయురు దీర్ఘుఁజేయుఁ చిక తిమ్మాధీశు తిమ్మాధిపున్. 147 ప. 6

పయ్యెద యనుటకు—

మ. పదముల్ దొట్రిలఁ గొనుదీగ వెలయింపఁ గేశముల్ దూలఁ బ
య్యెద పక్షోరుహపాళిఁ జేర కనుదోయి న్బాష్పముల్ గ్రమ్మ గ
ద్గదకంఠమ్మున వాక్యముల్ దడబడం దద్దేహముంజొచ్చి యా
సుదతీరత్నముఁ గాం చెబొలుని మనశ్శోకానలజ్వాలునిన్. 194 ప. 7

వ ణ ల ప్రాసకు—

క. అనుటయుఁ గృష్ణద్వైపా, యనతనయుం డిట్టు లనియె నవహితమతినై
వినుమతిగుహ్యము నారా, యణకవచము భక్తవాంఛితార్థప్రదమున్. ప్రా. స. పు. 3 ప. 8

(కవిసంజీవని 1 తరం. 51.)

నా స్తికశబ్దమునకు అచ్చుకు—

గీ. తల్లిచండ్రియు దైవంబుఁ దలప గురుఁడ, కాఁడె యతఁ డేమిజేసిన కనల నగునె
నాస్తికాధమ యోరి! యన్యాయవృత్తి, నాస్తికత్వం గురోఃి పరమ్తనగ వినవె. 9

యతి. ప్ర. 118 ప.

అనేకశబ్దము-అచ్చుకు—

గీ. ఇవ్విధమున మనియు ననేకగతుల, లలితశృంగారచేష్టల లాఁచి లాఁచి
చూచుచున్నట్టి ప్రమ్లోచ జూచి మునికి, మనసు గురగర మనియె జుమ్మనియె నొడలు. 121 ప.

స్వాంతశబ్దము-అచ్చుకు—

ఉ. సంతతభక్తి యుక్తిఁ గొనసాగక యుండిన నుండనిమ్ము దై
త్యాంతక పాదపద్మములయందు నొకానొకయప్పుడే సిజ
స్వాంతముఁ దద్గుణాభిరతుఁ డై నరుఁ డెవ్వఁడు గీలుకొల్పువాఁ
డంతకుఁ దప్పటాలి గలనైనను జూడఁడు భూపరోత్తమా. 136 ప. 11

మార్తాండ శబ్దమునకు—

గీ. పలవదు భయంబు వా రెంతవార లైన, నట్టివారలు మన కగ్గ మైనవారు
వారు నిరయంబునకుఁ గాపువచ్చువార, లనుచు బుద్ధిగఁ జెప్పె మార్తాండసుతుఁడు. 140 ప. 12

సాంగశబ్దమునకు—

ఉ. హంససమానగామినికి నట్టి వినూతనగర్భశుద్ధికిం
బుంసవనాదికృత్యములు భూపశిఖామణి యార్యసంసదా
శంసితకర్మకర్మఠతసాంగముగా నొనరింప నన్వయో
త్తంసుఁ గుమారునిం గనియె దర్వకు నిందిరగన్నకైవడిన్. 13

ఆపోశనశబ్దమునకు—

గీ. ఎసగఁ బాత్రిక నోగిరం బిడకమున్ని, యతిరయంబునఁ బరిషేచ మాచరించుఁ
దత్తరమున నాపోశన మెత్తఁబోయి భూసురుం డెత్తు నుత్తరాపోశనంబు. 159 ప. 14

(కవిసంజీవని 1. తరం. 99)

నంటనుటకు—

క. ఇంటికి జనుటయం మానెఁ, నంటొనరింపంగఁ జాగె నాగరికులతో
కంటెనకాములగూడెఁ, గొంటరియై యతఁడు సాధుగోష్ఠీపరతన్. శబ్దప్ర. 49 ప. 15

(1) ఇరులు - సాధురేఫకు (2) పెరుగు శబ్దమునకు నుదాహృతము.

చ. పెరిగిన యాసునక నెమలింపఁమునక పురివిప్పఁబోలు నీ
సరసిరుహాక్షి వేనలికి సాటిగ నిల్వఁగ నోడి చొచ్చె నిం
దిరశరణంబు తేటిగమి నీలము లింద్రునిపేరు గాంచె పె
న్నిరులు గుహాశ్రమంబు గని యన్నెఱిగల్గినవారికోర్తురే. 30 ప. 16

నెరసు లఘురేఫ—

నెరసె నెఱిసంజచక్రక, సరసీరుహవిరహభేదసంసూచకమై. 86 ప. 17

చూపర రేఫ యగుటకు—

గురుబంధుల్ దనుచుట్టి రాఁదిగిచి యాక్రోశింప నిశ్చేష్టుఁడై
యెరులక దన్ను నెఱుంగలేక యసుహృద్యూథాంతి ము న్జెంది చూ
పరత న్నోర్చుముఁ బోవివర్ణతమెయిం బాటిల్ల 110 ప, 18

మరలుటకు—

క. ఆరిగి సమత్సవశరాం, కురపక్వఫలోత్కరంబు గొని గృహమునకుఁ
మరలి యట వచ్చునప్పుడు, ధరణీసురనందనుండు తనకట్టెదురన్. 124 ప. 19

తెక్కకు—

ఉ. తెక్కలతో సరాగము నెఱిం బరికింపఁడు వేడ్కఁజెందియో
యక్కనకాచలంబు పిఱుదాభ్వమునం జనుదెంచుచున్న. 136 ప. 20

జాఱు-శకట రేఫకు—

ఉ. జాఱుటయుం ద దూరయుంగ సాంద్రరుచుల్కటిమోఁదనుండి జై
వాఱిన గాంచి పంచశర పంచశరీ పరికంపితాత్ముఁడై
పాఱుఁడు దాబహుశ్రుతము బల్మియు భావవిశుద్ధ కల్మియుఁ
మాఱిన నెమ్మెగంబు గడిమిఁ నిలుపోపఁగ లేక లోలతన్. 166 ప. 21

హరిభట్టారకుఁడు షష్ఠస్కంధమేగాక ఏకాదశద్వాదశస్కంధములనుగూడ రచియించియున్నాఁడు. ఇవి యముద్రితములైనను మనకు లభ్యము లగుచున్నవి.

పైకథలను గల్పించుట కేదేని యాధార మున్నయెడల నది వెలిగందల నారయ యేకాదశద్వాదశస్కంధములవలననే యని సందేహించుచున్నాఁడను. తక్కిన స్కంధము లన్నింటికన్నను నీస్కంధముల వ్రాఁతప్రతులు మిక్కిలి తాఱు మాఱైనవి. ఆనందముద్రణాలయమున క్రీ. శ. 1905 లో ముద్రింపఁబడిన భాగవతమునకుఁ గీర్తిశేషులు తేనపెరుమాళ్ళయ్యగారు వ్రాసిన విషయములఁజూచిన నిది స్పష్టమగును. అన్నిస్కంధములకుఁ గలవుగాని, ఈ స్కంధములకు సరియగు మాతృకలు వారికి దొరకలేదనియు, దొరకినవన్నియు నొకదానితో నొకటి సరిపోవక దోషభూయిష్ఠమై యున్నవనియుఁ గొన్నిపాఠములు పండితులు మాలాను

సారముగ లేమిని మార్చి వ్రాసియుండురనియు నవి శోధనమున కభేద్యవ్యూహా
మును దాల్చియున్నవనియు వ్రాసినారు. చూ. 3-4 పుటలు. వారియూహకును
నాధారము లేకపోలేదు. హరిభట్టారకుఁడు రచించిన యేకాదశద్వాదశస్కంధము
లను వెలిగందల నారయ రచించిన యాభాగమును బరీక్షించినచో మన కీవిషయము
స్పష్టమగును. వెలిగందల నారయ పోతరాజు శిష్యుఁడగుటచే క్రీ. శ. 1460 సంవ
త్సరప్రాంతము వాఁడు. హరిభట్టారకుఁడు క్రీ. శ. 1530 సంవత్సర ప్రాంతము
వాఁడు. నారయగ్రంథ మేకారణముచేతనో క్రిమిదష్టమైపోఁగా హరిభట్టారకుఁ డా
యాభాగములను తనవిగాఁ బూరించినట్లున్నది.

మచ్చునకు వెలిగందల నారయకవి.—

మ. విదితుండై సకలామరుల్గొలువ నుర్వీభారము న్దాన్పి మ
ర్మద సంయుక్తవసుంధరాధిపతుల న్దర్పించి కంసాదులన్
తుదిముట్ట న్వధియించి కృష్ణుఁ డలిసంతుష్టాత్ముఁ డైయున్న చో
యదుసైన్యంబులు భూమి మోవఁగ నసహ్యం బయ్యె నత్యుగ్రమై.

మ. విదితుండై సకలామరుల్ పొగడ నుర్వీభారము న్దాన్పి మ
ర్మద సంయుక్తవసుంధరాధిపతుల న్దర్పించి కంసాదులన్
దుదిముట్ట న్వధియించి కృష్ణుఁ డలిసంతుష్టాత్ముఁ డై యున్నచో
యదుసైన్యంబులు భూమిలోన నవిహ్యం బయ్యె నత్యుగ్రతన్.

పైవిషయ మేదేని భాగవతశిథిలపూరణకథకుఁ బీజమై యుండునేమో? ఇవి
యన్నియుఁ దరువాతివారు పోతన కంటఁగట్టియుందురు. వేయేల! స్పష్టముగా
మనకు నగపడుచున్న సింగనాదులగద్యములుకూడ పోతనయందలి భక్తిచే దరు
వాతి వారు పోతన గద్యములను స్కంధాంతమునఁ జేర్చి వ్రాసినారు. ఇట్టిపట్టు
లెన్నియేని తాళపత్రగ్రంథములఁ గలవు. అవి సుపరిశీలితములై పోతన భాగవత
భాగము ప్రకటితమైన విజ్ఞులు వాని నిజ మెఱుఁగఁ గలుగుదురు. పైవిషయములఁ
గూర్చి కొన్ని ముఖ్యాంశముల నిటఁ జూపుచున్నాను.

1. భాగవతమును సర్వజ్ఞసింగమభూపాలుఁడు పాఁతిపెట్టించె నను కథ కేవ
లము కల్పితమై యున్నది. తాతంభట్టు, ముద్దరాజు రామన, అప్పకవియుఁ బోతన
వంశస్థులగు కవులును దీనిని దమగ్రంథములలోఁ జెప్పలేదు. కూచిమంచి తిమ్మకవి
కాలమువఱకు నట్టిప్రవాదమే లేదు. తిమ్మకవి పోతనయందలి భక్తిచే నాతని
గ్రంథము సలక్షణమని నిర్ధారణ చేయుటకుఁ గల్పించినదేకాని వేఱుకాదు. ఈపట్టునఁ
దిమ్మకవి యభిప్రాయములును విమర్శనీయములు.

2. భాగవతగ్రంథరచనాక్రమమును గవిత రీతిని బరిశీలించినను, ప్రాచీన
తాళపత్రగ్రంథములు పరిశోధించినను నీవిషయము నిశ్చితమగుచున్నది.

3. భాగవతరచనయందుఁ బొల్గొన్నకవులు గంగన, సింగన, నారయలును బమ్మెరపోతనయు సమకాలికులు. కడపటి రెండుస్కంధములు రచియించిన నారయ భాగవతము ప్రస్తుతము మనకు నగపడురీతినిఁ గూర్చెనని యూహింపఁదగియున్నది

4. ప్రథమముద్రణ భాగవతము తరువాతికిఁ గొంత యాధారమైనది. గ్రంథ పరిష్కరణము క్రమముగ లేకపోవుటచే లోకప్రవాదముల నాధారముచేసికొని పండితులు గ్రంథపరిష్కరణమునకు నారంభించి గ్రంథముద్రణము సాగించిరి. దీని వలన పోతనభాగవతస్వరూపము కొంత మఱుఁగుపడినది.

5. పోతన విరచితమగుభాగవతభాగము రి స్కంధములు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, సప్తమ, అష్టమ, నవమ, దశమములు. గంగన విరచితము పంచమ స్కంధము; సింగన షష్ఠస్కంధము; ఏకాదశద్వాదశములు వెలిగందల నారయ.

భాగవతానువాదములు

భాగవతము, చంపూపద్ధతినేగాక ద్విపదాదిసారస్వతశాఖలలో ప్రవర్తిల్లినది. వానివివరణ మిది.

1. చంపూపద్ధతి.

(అ) ప్రథమాదిచతుర్థము, సప్తమాష్టమనవమదశమములు, పోతనమువాఁకవి.

(ఆ) పంచమస్కంధము బొప్పరాజు గంగన.

(ఇ) షష్ఠస్కంధము, (1) సింగన(2) నందిమల్లయ ఘంట సింగయకవులు శృంగార షష్ఠము (3) హరిభట్టు (అము)

(ఈ) సప్తమస్కంధము.

(ఉ) అష్టమస్కంధము.

(ఊ) దశమస్కంధము, సంజీవిరాయకవి (అము.)

(ఋ) ఏకాదశద్వాదశస్కంధములు, (1) వెలిగందల నారయ, (2) హరి భట్టు (అము.) (3) సంపస్తుడుంబ సింగరాచార్యులు.

2. ద్విపదలు.

(అ) పండ్రెండుస్కంధములు (సంపూర్ణము) తరిగొండ వెంగమాంబ (అము)

(ఆ) మొదటినాలుగు స్కంధములు తేకుమళ్ల రంగశాయి (అము).

(ఇ) దశమస్కంధము (1) మడికి సింగన (అము). (2) రత్నాకరము గోపాల కృష్ణకవి. (అము.)

(ఈ) రుక్మిణీకల్యాణము. చెన్నయ (అము).

3. యక్షగానము.

1. దశమస్కంధము—ఆలూరి కుప్పనకవి (అము).
ఈతడు భాగవతమునంతను యక్షగానముగా రచించినట్లు తన శంకరవిజయములో చెప్పికొన్నాఁడు. దానిలో దశమము లభ్యమగుచున్నది.

2. ,, కురుమద్దాలి వేంకటాచలము. (1878)

3. సప్తమస్కంధము కురుమద్దాలి వేంకటాచలము. (1897)

4. దశమము చిలకమర్తినారాయణాచార్యులు. (అము)

4. వచనము

1. భాగవతము—12 స్కంధములు సంపూర్ణము - కుందుర్తివేంకటాచలకవి. గ్రంథము లభింపలేదు. తనమిత్రవిందాపరిణయములో వచనము రచించినట్లు వ్రాసికొన్నాఁడు.

2. భాగవతసారము—పుష్పగిరితిమ్మన. ఇది తమిళములోనికి ననువదింపబడినది. (అము)

3. భాగవతసంగ్రహము. పసుపులేటి రంగాజమ్మ, (మన్నారు దాసవిలాసములో చెప్పుకొన్నది.)

4. భాగవతము, వచనము—(1) బ్రహ్మశ్రీ వావిళ్ల రామస్వామిశాస్త్రుల వారు (2) శతఘంటము వేంకటరంగశాస్త్రి. (3) కేతవరపు వేంకటశాస్త్రి. (4) నోరిగురులింగశాస్త్రి 1897. (5) విష్ణుపాదకవి 1901. (6) ద్రోణమ రాజు వేంకటాచలపతి శర్మ 1902-4. (మంజువాణిలో ప్రకటితము.)

ఆచ్చుతెనుగు భాగవతము.

అల్లమరాజు రాయకృష్ణకవి

భాగవతము ద్రణములు.

1. వేదం వేంకటాచలశాస్త్రిగారు 1840. 2. 1848 పురాణం హయగ్రీవశాస్త్రులవారు. 3. 1865 కరాలపాటి రంగయ్య. 4. 1889 నేలటూరి వేంకటసుబ్బశాస్త్రి. 5. 1894 పనప్పాకం ఆనందాచార్యులవారు. 6. 1905 ఆనందముద్రణాలయము. 7. 1915, 26, 48 వావిళ్లవారు.

భాషాంతరీకరణములు.

రుక్మిణీకల్యాణము-ఆంగ్లేయభాషాంతరీకరణము. G. R. Subbaramayya, Indian Antiquary Vol. (XXXVII Page 376-384)

1. పోతనజీవితము. 1829 కావలి వేంకటరామస్వామి. Sketches of the Deccan Poets. 2. 1843 పురాణం హయగ్రీవశాస్త్రి, భాగవత ద్వితీయముద్రణ పీఠిక. 3. 1852 బ్రౌనుదొరవారి తాళపత్రవిలేఖనముల సూచన, నిఘంటునసూచన. 4. 1893 గురుజాడ శ్రీరామమూర్తిగారి కవిజీవితములు 5. 1905 విద్వత్కాగ్రేసర నాగపూడి కుప్పస్వామయ్యగారి భాగవతముద్రణ పీఠిక. 6. 1915 రాయదుర్గం నరసయ్యశాస్త్రిగారిపీఠిక. 7. 1917 కందుకూరి వీరేశలింగంకవులచరిత్ర మొదటిభాగము 8. 1919 వీరేశలింగముగారు, బమ్మెరపోతరాజు వ్యాసము. (ఆంధ్రపత్రిక 1918 ఉగాది. 9. 1924 వంగూరి సుబ్బారావు శతకకవులచరిత్ర. 1924 భాగవతము-వేటూరి ప్రభాకరశాస్త్రి - ముక్తాశ్వలసరస్వతి - 10. 1926 శేషాద్రిరమణ కవుల పీఠిక. 11. వరంగలు ఒంటిమిట్టవాదము-లక్ష్మణరాయవ్యాసావళి కొమర్రాజు వేంకటలక్ష్మణరావు. 12. వరంగలు ఒంటిమిట్టవాదము (కవిసార్వభౌము వావిలి కొలను సుబ్బారావుగారు) ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికలు 1917-18. 13. ఈపేరను పెద్దిభట్ల వీరయ్యగారిగ్రంథము కడప పోతన సమాజమువారి ప్రచురణములు.

విమర్శనలు.

1. భాగవతకర్తృత్వము—కీ.శే.కొత్తపల్లి సూర్యారావు, 2. మహాకవిపోతన కల్లూరి వేంకట నారాయణరావు, (ఆంధ్రపత్రిక 1923 ఉగాది). 3 భాగవతప్రాశస్త్యము—సే. ల. న. అయ్యా. 4. దీని పైవిమర్శ—విమర్శకు సే. ల. నయ్యా ప్రత్యుత్తరము. (భారతి) 5. పోతన భాగవతము—ఆ. సా. ప. ప. సంపుటం. 29. సం. 101-26P. విద్వాన్ నిడుదవోలు వేంకటరావు, యం. యె. ఇంకను పెక్కులుండవచ్చును.

ఆంగ్లేయభాషలో:—

Potana—D. A. Narasimham, M. A. L. T.
Encyclopaedia of Madras Presidency and Adjacent States.
Potana—K. Rangachari, M. A. B. L.
Sir Austosh Mukherjee Silver Jubilee Volume.

రామాయణమునకు బాలరామాయణమువలె భారతమునకు బాలభారతమువలె, భాగవతమునకు బాలభాగవతము బయలువెడలినది. తెలుఁగున బాల భాగవతము, క్రీ. శ. 1549 లో దోనూరు కోనేరు నాథకవి పద్యకావ్యముగను ద్విపదకావ్యముగను తెలిగించినాఁడు. వానిలో నవతారికరహితముగ ద్విపద ముద్రితము పద్యకావ్యమునుద్రితము. ద్విపదగ్రంథావతారిక (ఆర్వీటిరాజులవంశావళి దెల్పుప్రశస్తచారిత్రకభాగము) భారతిలోఁ బ్రకటితము.

ఆంధ్రోపభాగవత మనుపేర సంగ్రహముగా పంచమస్కంధమువఱకు బల్లా

పేరయపుత్రుడు సీతారామరాజురచించినగ్రంథము క్రీ. శ. 1901 లో కాకినాడలో ముద్రితమైనది గలదు

ఇంకను దేవీభాగవతములు గలవు. వీనిలో శ్రీదాసు శ్రీరాములుగారికృతి తిరుపతి కవులకృతియు ప్రఖ్యాతి కెక్కినవి. ములుగు పాపయారాధ్యులకృతి ప్రకటితమైనది. ఇవిగాక బ్రహ్మశ్రీయుత చివుకుల అప్పయ్యశాస్త్రిగారి గర్భాగవతము, కళాప్రపూర్ణ జనమంచి శేషాద్రిశర్మగారి తాండవకృష్ణభాగవతము, కళాప్రపూర్ణ కవిసార్వభౌము శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రులవారి భాగవతానువాదము గలవు.

పోతనవాఙ్మయము

పోతనచరిత్రమును గూర్చియు, భాగవత రచనము తత్కాలీనస్థ్యమును గూర్చియు బయలువెడలిన వాదప్రతివాదము లొకవాఙ్మయముగా పరిణమించినవి. సకలాంధ్రజనుల జిహ్వారంగములయందు నాట్యము, సేయుపోతనను "ఓరంగల్ వాఁడా? ఒంటిమిట్టవాఁడా" అను సామాన్యచర్చలో నిముడ్చుటకు విమర్శకులు ప్రయత్నించిరి. ఈచర్చలన తెలుఁగువారి తెలివితేటలు కాలము చాలవఱకు వ్యర్థమైనవి.

పోతన ఓరంగల్ వాఁడును ఒంటిమిట్టవాఁడునగును. ఓరన్-అంచునందుననఁగా రొదసీవివరపుటంచునందు గల్ వాఁడు- కలవాఁడు- అనగా ఆంధ్రదేశమెల్ల వ్యాపించినవాఁడు ఒంటి- ఏకైకమైన- మిట్ట- ఔన్నత్యము- పొడవువాఁడు. కవితా సామ్రాజ్యమునం దున్నతపదమున నున్నవాఁడు అనిచెప్పిన విమర్శన మేమగునో! కావునన్నే, నిర్వికల్పసమాధిలోనుండి, అఖండభక్తిరసావేశమున నాంధ్రభాగవతమును నిర్మించినపోతనను, నాఁడునునేఁడునుగూడ కవులు స్మరించి, స్తుతించి, దైవముగాభావించి, తమకవిత్వమును సార్థకము గావించికొనినారు. ఆంధ్రులభక్తిమయ జీవితమున పదునైదవశతాబ్దమున జాతిమతవివక్షలేక సర్వజనుల హృదయమున, తారకమంత్రమునునాటి, సాహిత్యమార్గమున నాంధ్రులనుతరింపజేసినవాఁడు పోతరాజు. పందొమ్మిదవశతాబ్దమున రామనామోపాసనచే, తారకమంత్రము నుపదేశించి సంగీతమార్గముననాంధ్రులను నాంధ్రేతరులనుగూడతరింపజేసినవాఁడుత్యాగరాజు; ఇరువురును ఋషితుల్యులు- ఇరువురురామభక్తులు ఇరువురును తమయనిర్వచనీయ భక్తిభావముచే తాము తరించి, మానవలోకమును తరింపఁజేసిన జీవన్ముక్తులు. భాగవతము భావగతముచేసికొనిన నాంధ్రులు తరింతురు.

క్రీ. శ. 15వ శతాబ్దప్రారంభమునుండి నేటివఱకు పోతనను కవులు ప్రత్యేకముగ స్తుతించినారు. అవియన్నియు నొకచోచేర్చిన యొకసంపుట మగును. ఆంధ్ర విమర్శకు లపరిచితములగువానిలోఁ గొన్నిటి నుదాహరించుచున్నాఁడను-

ఉ. సమ్మతిగాను భాగవతసారముదీసి, తెనుంగుజేసి లో
కమ్ములయందు నిల్పి కవికాంత సమాజములోన నెక్కుడై
తమ్మి సుహృత్కులోదితుని దల్చి భజించి, మహత్తుడైన మా
బమ్మెరపోతరాజ కవి పాదయుగంబున కేను మ్రొక్కెదన్. 1

బసవరాజు నాగేంద్రకవి-ఆనందసుందరీ చాతుర్య లీలా విలాసము.

చ. పరుల కసాధ్యమై పరగు భాగవతంబు రహస్యమంతయున్
హరికృపచే నెఱింగి మృదులాంధ్ర వచోరచనా చమత్కృతిమా
కరణ మహాప్రబంధములుగా రచియించిన భానుతేజు బ
మ్మెరపుర పోతరాజును సమీక్షిత తేజు నుతింతు నెంతయున్. 2

పట్ట మట్ట సరస్వతీ సోమయాజి పృథుచరిత్రము.

క. వాగీశా గోచరమగు, భాగవతాగమము రామభద్రుని పేరన్
ధీగరిమ తెనుగుచేసిన, భాగవతుం బోతరాజు ప్రణుతింతు మదిన్. 3

తాఁుమరపల్లి తిమ్మయ-శేషధర్మములు.

ఉ. సమ్మతమైన భాగవతసార వియద్ధుని సంస్కృతాంతరీ
ష్మమ్మునణుండ తన్నదిని జయ్యన భూమికిఁ దెచ్చి ఘోర పా
పమ్ము లడంపఁగాఁ దెలుఁగుఁబల్కిన మత్కులపావనుండు నౌ
బమ్మెరపోతనార్యుఁడను భవ్యభగీరథు నాశ్రయించెదన్. 4

కొమ్మద్ది సుబ్బారాయకవి-సూత్మతను విద్యావిలాసము.

మ. పదలాలిత్యము పాకశుద్ధి భగవద్భక్తాగ్ర సంశ్రేయముఁ
పదమత్యున్నతముఁ మహాశుభదమున్ పద్మోద్భవానందముఁ
చిదచిద్రూప విభాగభాగవతముఁ చింతింతు నాంధ్రంబుగా
సదయం జెప్పిన పోతరాజ పదముల్ సత్పేమ నే మ్రొక్కెదన్. 5

చిదంబరకవి-ఆంగదరాయబారము (ఈతఁడు మహారాష్ట్రుఁడు.) ఆ. వె. భాగవతవినుతము
భాగవతపుసుధ, పోతరాజ వీవె పోతరాజ

విప్రయోగి దుఃఖవిధుఁడు నీచుఁడువాఁడు, పోతరా జెడలినఁబోతరాజె. 6

మహామహోపాధ్యాయ కొకొండ వేంకటరత్నము పంతులు-బిల్వేశ్వరీయము.

ఉ. ద్వైపమ మానుషాకృతిని దాల్చి జగద్ధితభక్తి నిల్పఁగా
భావమునందలంచి వరభాగవతంబుమఁ దెల్గుబాసలో
తీవి ననన్య సాధ్యమగు తేవరచింపంగ జేసి లోక సం
భావనమీఱ దా వరలు బమ్మెరపోతన నెంతు సత్కవిన్. 7

సాహిత్యభూషణ, విద్యారత్ననందిరాజు చలపతిరాయకవి-మంగళగిరి మాహాత్మ్యము.

నేటికాలమున, వసురాయకవి, శేషాద్రిరమణకవులు. కప్పగల్లుసంజీవమూర్తి

కవి, పండితపురాణము సూర్యనారాయణతీర్థులు మున్నగువారెందఱేని యీమహా కవికి పద్యపుష్పాంజలుల నిచ్చి తమభక్తిప్రపత్తిని తెలుపుకొనిరి.

పోతన భాగవతమును లాక్షణికు లుదహరింపక పోవుట కాతఁడు శైవకవుల కవితాలక్షణములను పాటించుటయేయని చెప్పనొప్పును. పోతన శైవమతము తొలుత వ్యాప్తిచెందిన తెలంగాణా ప్రాంతమువాఁడు. పోతన శివకేశవులయందు భక్తివిషయమున నద్వైతియైనను, శైవులగు నివటూరి సోమశేఖరగురుని శిష్యుఁడు-శైవసంప్రదాయికమగు వీరభద్రవిజయము రచియించియున్నాఁడు- కావున కావ్యసాపేక్షత్వవిషయమై నన్నయతిక్కనాదులపద్ధతిని రచించినను భాపలోశైవకవి సంప్రదాయములుకొన్ని పాటించియున్నాఁడు. ఇవిభారతభాషాప్రామాణ్యముగల లాక్షణికులకు నాటికినేటికి విరుద్ధములే. ఈకారణముచేత గాని, అప్పకవిననుసరించి నేడుకొందరు విమర్శకు లనునట్లు, రేఫళకటరేఫ,క్తార్థకసంధినియమములను పాటింపమిచేతకాదు. ఈవిషయమించుక వివరించెదను. పోతనభాగవతమందలి యీక్రిందిపద్యమాఁబాల గోపాల మెఱిఁగినదే.

సీ. మందారమకరంద మాధుర్యమునదేలు, మధుపంబు వోవునే మదనములకు
నిర్మల మందాకినీ వీచికలఁదూగు, రాయంచ చనునె తరంగిణులకు
లలితరసాల పల్లవ ఖాదియై చొక్కు కోయిల నేరునే కుటజములకు
పూర్ణేందు చంద్రికా స్ఫురితచకోరక మరుగునే సాంద్ర నీహారములకు
తే. గీ. అంబుజోదర దివ్య పాదారవింద చింతనామృతపాన విశేషమత్త
చిత్తమేరీతి నితరులఁ జేరనేర్చు, వినుతగుణశీల మాటలు వేయునేల. 7 సం. 150 ప.

ఇది పోతనకన్న 2 శతాబ్దములుముందున్న శైవకవిసార్వభౌముండు పాల్కురికి సోమనాథుఁడు రచించిన బసవపురాణములో నీక్రిందిద్విపదల కనుకరణము.

ద్వి. క్షీరాబ్ధిలోపలఁ గ్రీడించుహంస, గోరునే పడియల నీరుద్రావంగఁ
జాతఫలంబులు చుంబించు చిలుక, బ్రాతి బూరుగుమ్రానిపండ్లు గన్గొనునె
రాకామల జ్యోత్స్న ద్రావుచకోర, మాకాంక్షసేయునే చీకటిఁద్రావ
విరిదమ్మివాసన విహరించు తేఁటి, పరిగొని సుడియునే ప్రబ్బలివిరుల. తృ. ఆ. 54 పుట.

ఇట్టిభావముగల సీసము సోమనాథుని చతుర్వేదసారమునగలదు. పోతన నన్నయవలె సీసనియమములు పాటించినను సోమనాథునిసీసములననుసరించి, సీసపద్యములవ్రాసినవాఁడు. "పల్లవవైభవాస్పదములు పదములు కనకరంభాతిరస్కారులూరులు" అనురుక్మిణివర్ణనము నందలి మొదటిపలుకుబడి కొఱవి గోపరాజు సింహాసనద్వాత్రింశికలో 1-20 పద్యములో "పల్లవసంపదాస్పదములు పదములు శోభితా వర్తసనాభినాభి" అని దానికిసమానము. గోపరాజు పోతరాజుకన్న ముందున్న వాఁడు. ఇంకను శివకవియగు శ్రీనాథునియనుకరణములుగలవు. ఛందోవిషయమున కొన్నివిలక్షణసంప్రదాయములు శివకవుల ననుసరించి పోతన వాడినాఁడు.

యతులు.

1. ఋు - రు యతి -

రురువర్ణ దేహంబు - ఋగ్వేదమునకు. సోమనాథుఁడు పండితారాధ్య చరిత్ర వాద ప్రకరణము.

మృగనాభిజలములు - ముంగిళ్లజల్లి పోతన వీరభద్రవిజయము ఋతు సంవత్సరమాసపక్ష జనితారూఢాయ (3 - 239) (3 - 169) ఇట్టియతులు వీరభద్ర విజయమున చాలఁగలవు.

.....భూరిసంసార దు

ష్కృతులం ద్రోతురు కాలచక్రమహితాస్త్రండట్టి. దశ. మ. ఉత్త. 1334

2. ఉ - వు యతి.

దే, వునకుననుంగువాఁడనని-యుత్సుకతఁ-వృషాధిప శతకము

గో, వుల గణుతింపధాతయంను-నోపదు మాధవ-దశమ. ఉ. 462

మ, హో గ్రుడ్రై పట్టితెచ్చె సాల్వుండు గడఁగి- దశమ. ఉ. 900.

3. స్నాన - త - యతి -

రుద్రధారాంబువులు కృతస్నానులైయలరి

పండితారాధ్యచరిత్ర

తరుణికిమంగళస్నానంబుసేయించి

భాగవతము అష్టమస్కంధము.

ప్రాస. వలపలగిలక ప్రాస. శివకవులలో సామాన్యము. రేఫసంయుక్తములో సంయుక్త హల్లుద్విత్వము ప్రాసగూర్చుట.

క. ఇవ్వసుమతిఁ గడు కమ్మని, పువ్వులలోఁ బుట్టినట్టి పువ్వులుగొఱయే
సర్వజ్ఞభ కి విరహితుఁ, డెవ్వడు నుత్కృష్టగాతుఁ డేటికి గొఱయే. శివ. తత్త్వసారము.

పోతన వీరభద్రవిజయము.

క. ఎవ్వరిసొమ్ము తలోదరి, ఎవ్వరిదాసుండనేను నెల్లప్పుడు మా
కెవ్వడుదైవము శంభుఁడు, సర్వేశుడు దానకాదె సకలవిధములన్.

వ్యాకరణవిశేషములు.

1. క్త్వార్థకేత్తుసంధి.

ఎఱిగెఱిఁగి బ్రహ్మహత్యాదురితంబులు- స్కం. ఉ. ప. 931.
కలిగుండువాడు-బసవపురాణము. 158 పుట.

2- 'వికచకమలనేత్ర! ఈరూపము సాధువా యని పూర్వముద్రణపీఠిక.

వీరభద్రవిజయములో పోతన.

భృతిమై నుత్తమ కన్యయం డ్రు మృగనేత్రిన్- (2-221)

అని ప్రయోగించినాఁడు.

నేఁడు ముద్రణములో 'నేత్రి నేత్ర'గా నన్నిచోట్ల మారినది. కుష్ఠి అచ్చుపై -ద్రుతద్వితము-మున్నగునవి శైవకవిసాధారణములు భాగవతమునఁగలవు'

శబ్దవిశేషములు.

భీతిలియుండె సిగ్గు మురిపెంబును మోహముఁ దేఱుమాపులన్. ద. ఉ. 11. 71.

'అలరుసాయకవైరి' మొదలగు మిశ్రసమాసములును కచాకరషణముల్ అను శిథిలరూపములును పోతన కవితయందు కన్పట్టును.

కైవారశబ్దము దేశ్యమని దానిని సంస్కృతముతో సమాసముచేసిన శ్రీనాథుని విమర్శకులా క్షేపించిరి. 'కైవారపదానుసార కమనీయముగా' అని శ్రీనాథుని ప్రయోగము. పోతనయు 'వందిమాగధసుత కైవారరవము' 'భూరి కైవారగుణ గణాలంకృతుండు' అని సమాసమునందే పొదిగించియున్నాఁడు.

'హల్లోహలము' అనుశబ్దమును సమాసయుక్తముగా పోతన 'హల్లోహలకలిత యగుచు' అని వాడియున్నాఁడు. పోతన ననుసరించి పెద్దన, తెనాలిరామకృష్ణుఁడు, గణపరపు వేంకటకవి తనప్రబంధరాజమునందును, ధరణిదేవుల రామమంత్రి మున్నగుమహాకవు లందఱును వాడియున్నారు. కాని నిఘంటువుల కెక్కలేదు. (చూడుఁడు. 'హల్లోహలము' విద్వాన్ రత్ననిధిదవోలు వేంకటరావుగారు. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక 32వ సంపుటము, 1, 2. సంచికలు)

ఇంకను శివకవుల లక్షణములు జాలవఱకు భాషావిషయమై భాగవతమునఁ గనవచ్చును. ఈవిషయమై పరిశ్రమకూడ యవసరము- అట్టిపరిశ్రమ జరిగిన పోతన సలక్షణముగ నాంధ్రభాషా సంప్రదాయమును నిల్పిన మహాకవి యని నిరూపింప నగును.

ప్రత్యేకముగ విభక్తి ప్రత్యయములపద్యములు నుదహరించుసంప్రదాయము పోతన, నన్నయాది మహాకవులవలెను, ఉదాహరణ కావ్యమందలి ప్రత్యేకవిశిష్టత వలెను పాటించె నని యీక్రింది భాగవతోదాహరణములవలన నిరూపింపనగును.

1. ప్రథమావిభక్తి.

ఉ. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు మహోరుగంబులుఁ
బిల్లనుదాల్చువాఁడు గదుపిప్పగు వక్షమువాఁడు మేలుఁ వైఁ
జల్లెడివాఁడు నిక్కిన భుజంబులవాఁడు యళంబు దిక్కులం
జల్లెడువాఁడు సై నరఘు సత్తముఁ డిచ్చుత మా కభీష్టముల్. నవ. 361

2. ద్వితీయావిభక్తి.

శా. నీపద్యావళు లాలకించుచెవులుక్ నిన్నాడు వాక్యంబులుక్
నీపేరంబనిసేయు హస్తయుగముల్ నీమూర్తి పై జూపులుక్
నీపాదంబుల పొంత మ్రొక్కు శిరముల్ నీసేవపై జిత్తముల్
నీపైబుద్ధులు మాకు నిమ్ము కరుణక్ నీరేజ పత్రేక్షణా !

3. తృతీయావిభక్తి.

శా. తాటంకాచలనంబుతో భుజనటద్ధమ్మిల్లబంధంబుతో
శాటేముక్తకుచంబుతో నదృఢచంచత్కాంచితో శీర్ణ లా
లాటాలేపముతో మనోహరకరాలగ్నోత్తరీయంబుతోఁ
గోటీందు ప్రభతో నురోజభరసంకోచద్విలగ్నంబుతోన్. అష్టమ-102

4. పంచమీవిభక్తి.

క. నీకంటె నొండెయుఁగము, నీకంటెం బరులుగావ నేరరు జగముల్
నీకంటె నాడయఁ డెవ్వఁడు, లోకంబులకెల్ల నిఖిలలోకస్తుత్యా. అష్టమస్కంధము. 231.

5. షష్ఠీవిభక్తి.

చ. వశుఁడుగ మ్రొక్కెదక్ లవణవార్ధి విజృంభణ తానివర్తికిక్
దశదిగధీశ మౌళిమణిదర్పణ మండిత దివ్యకీర్తికిక్
దశశతభానుమూర్తికి సుదారుచి భాషికి సాధుపోషికిక్
దశరథరాజు పట్టికిని ధైర్యపతిం బొరిగొన్న జెట్టికిన్. నవ. 360

6. సప్తమీవిభక్తి.

క. నీయంద సంభవించును, నీయంద వసించియుండు నిఖిలజగములుక్
నీయంద లయము బొందును, నీయుదరము సర్వచూతనిలయము రుద్రా. అష్టమస్కంధము. 223.

సంబోధనము.

ఉ. ఓకమలాప్త ! యోవరద ! యోప్రతిపక్షవిపక్షదూర ! కు
య్యో ! కవియోగివంద్య ! సుగుణోత్తమ ! యోశరణాగతామరా !
నోకహా ! యోమునీశ్వర మనోహర ! యోవిమలప్రభావ ! రా
వే ! కరుణింపవే ! తలపవే ! శరణార్థిని నన్నుగావవే ! అష్టమస్కంధము 92 ప.

పోతనమహాకవి పదునాల్గవశతాబ్దియంతమునను, పదునైదవశతాబ్ది నుత్త రార్ధమువఅకును విలసిల్లినవాడు. ఈతఁడు నేటి తెలంగాణాయందలి బమ్మెరనివాసి. మహాభాగవతమునందలి యెనిమిదిస్కంధములు, వీరభద్రవిజయము, భోగినీదండ కము, నారాయణశతకము అను కృతులు రచియించెను. సాహితీప్రపంచమున కవిత్ర యము వెనుక నన్నయభట్టారకునివంటి ప్రసన్నరచనా పటిమగలకావ్యకర్త యితఁ డొక్కఁడే. కేవలపాఠీకములగు వీరశైవ, వీరవైష్ణవ, భక్తిసంప్రదాయములను విడ నాడి సర్వ జనసమ్మతమగు అద్వైతభక్తిమతమును వాఙ్మయమూలమున వ్యాప్తి

చేసినది యీమహానీయుఁ డొక్కఁడే. కవితాశిల్పమున సహజపాండిత్యుఁడని బిరుద
మున్నను, నన్నయ, తిక్కన, నాచనసోమనాదికవులను పాల్కురికి సోమనాథాది
శివకవులను అనుసరించినాఁడు. మూలమునకన్న భాషాంతరీకరణమున పెంపును అను
ప్రాసములనింపును, భక్తిరసప్రవాహమున ముంపును, ఈతనికవితకు వెలలేని
సొంపును కూర్పుచున్నవి. ఈతడు వశ్యోక్తముఁడని చెప్పఁదగినకవి. కేవలపాండిత్య
పూరకములగు కారకాన్వయాది విశేషములు గానరాకున్నను, కోమలపద గుంభ
నము, పద్యములయందు ప్రత్యేకముగ ప్రథమాది సప్తవిభక్తుల నుదాహృతులును,
ఆంధ్రభాషాసంప్రదాయ సిద్ధములగు వ్యాకరణచ్ఛందోవిశేషములును, కన్నట్టు
చునేయుండును. పోతన తన ముందువారి ననుసరించి కవితారచన కావించినను,
పోతన ననుకరించి యాతనివలె కవిత్వముచెప్పిన కవి వాఙ్మయప్రపంచమున నభూతో
నభవిష్యతి. *పోతన ఆంధ్రదేశమునఁగాక భారతవర్షమునందును ప్రపంచమునందును
జన్మించిన మహాకవులలో నొకఁడనుట అతిశయోక్తి కానేరదు. సత్యోక్తియే.

ఆబాలగోపాలమును నాంధ్రమహాజనుల హృదయముల నుట్టూఁతలూఁగించిన
పోతన నేడు మనకుజీవకళ లుట్టిపడునట్లు చిత్రరూపమునఁగాక, సజీవుఁడై మనకు
ప్రత్యక్షమైనట్లు చలనచిత్రరంగమునఁగూడ విహరించుచునేయున్నాఁడు. ఈ
చలనచిత్రమునకు భక్త పోతన యనుట ఆంధ్రులభక్తిమయజీవితమున పోతన
కెట్టి శాశ్వతస్థానము గలదో తెలుపును.

సర్వధారి శ్రావణ కృష్ణాష్టమి.

"విద్యారత్న"
నిడుదవోలు వేంకటరావు. ఎమ్. ఏ.

శ్రీ ర స్తు.

శ్రీకృష్ణాయ నమః.



శ్రీమదాంధ్ర భాగవతము.

పీ ఠి క



శ్రీ కైవల్యపదంబుఁ జేరుటకు నై చింతించెదఁ లోకర
క్షాకారంభకు భక్తపాలనకళాసంరంభకుఁ దానవో
ద్రేక స్తంభకుఁ గేళిలోలవిలసద్బ్రహ్మాలసంభూతనా
నాకంజాతభవాండకుంభకు మహానందాంగనాడింభకున్. 1

ఇష్టదేవతాది ప్రార్థనము

ఉ. వాలినభక్తి మ్రొక్కెద నవారితతాండవకేలిఁ దయా
శాలికి శూలికిఁ శిఖరిజాముఖపద్మమయూఖమాలిఁ
బాలశశాంకమౌలికిఁ గపాలికిఁ మన్మథగర్వపర్వతో
న్మూలికి నారదాదిమునిముఖ్యమనస్సరసీరుహాలికిన్. 2

ఉ. ఆతతసేవఁ జేసెద సమస్తచరాచరభూతసృష్టివి
జ్ఞాతకు భారతీహృదయసౌఖ్యవిధాతకు వేదరాశిని
ర్ణేతకు దేవతానికరనేతకుఁ గల్మషజేతకుఁ నత
త్రాతకు ధాతకుఁ నిఖిలతాపసలోకశుభప్రదాతకున్. 3

వ. అని నిఖిలభువనప్రధానదేవతావందనంబుఁ జేసి. 4

ఉ. ఆదరమొప్ప మ్రొక్కెదను నద్రిసుతాహృదయానురాగసం
పాదికి దోషభేదికిఁ బ్రపన్నవినోదికి విష్ణునల్లికా
చ్ఛేదికి మంజువాదికి నశేషజగజ్జననందవేదికిఁ
మోదకఖాదికిఁ సమదమూషకసాదికి సుప్రసాదికిన్. 5

ఉ. శ్రోణితలంబునన్ నుదురు సోఁకఁగ మ్రొక్కి నుతింతు నైకత
శ్రోణికిఁ జంచరీకచయసుందరవేణికి రక్తతామర
శ్రేణికిఁ దోయజాతభవచిత్తవశీకరణైకవాణికిన్
వాణికి నక్షదామశుకవారిజపుస్తకరమ్యపాణికిన్. 6

శా. పుట్టం బుట్ట శరంబునన్ మొలవ నంభోయానపాత్రంబునన్
నెట్టం గల్గను గాళిఁ గొల్వను బురాణింపన్ దొరంకొంటి మీఁ
దె ట్టేవెంటఁ జరింతుఁ దత్పరణి నా కీవమ్మ యోయమ్మ మేల్
పట్టున్ నా కగుమమ్మ నమ్మితిఁ జుమీ బ్రాహ్మీ దయాంభోనిధీ. 7

ఉ. శారదనీరదేందుఘనసారపటీరమరాళమల్లికా
హారతుషారఫేనరజతాచలకాశఫణీశకుందమం
దారసుధాపయోధిసితతామరసామరవాహినీశుభా
కారత నొప్పు నిన్ను మదిఁ గానఁగ నెన్నఁడు గల్గు భారతీ. 8

ఉ. *అంబ నవాంబుజోజ్జ్వలకరాంబుజ శారదచంద్రచంద్రికా
డంబకచామమూర్తి ప్రకటస్ఫుటభూషణరత్నదీపికా
చుంబితదిగ్విభాగ శ్రుతిసూక్తివివిక్తనిజప్రభావ భా
వాంబరవీథివిశ్రుతవిహారిణి నన్ గృపఁ జూడు భారతీ. 9

ఉ. అమ్మల గన్నయమ్మ ముగురమ్మలమూలపుటమ్మ చాలఁ బె
ద్దమ్మ సురారులమ్మకడుపాఱడివుచ్చినయమ్మ దస్మ్మలో
నమ్మినవేల్పుటమ్మలమనమ్ముల నుండెడియమ్మ దుర్గ మా
యమ్మ కృపాబ్ధి యిచ్చుత మహత్త్వకవిత్వపటుత్వసంపదల్. 10

మ. హరికిం బట్టపుదేవి పున్నెములప్రో వర్ధంపుఁబెన్నిక్క చం
దురతోఁబుట్టువు భారతీగిరిసుతల్ దో నాడుపూఁబోఁడి దా
మరలం దుండెడిముద్దరాలు జగముల్ మన్నించునిల్లాలు భా
సురతఁ లేములు వాపుతల్లి సిరి యిచ్చుఁ నిత్యకల్యాణముల్. 11

వ. అని యిష్టదేవతలం జింతించి దినకరకుమారప్రముఖులం దలంచి ప్రథమకవితా
విరచనవిద్యావిలాసాతిశేకి వాల్మీకి నుతియించి హయగ్రీవదనుజకరపరిమిళిత
నిగమనివహవిభాగనిర్ణయనిపుణతాసముల్లాసునకు వ్యాసునకు మ్రొక్కి శ్రీమహా
భాగవతకథాసుధారసప్రయోగికి శుకయోగికి నమస్కరించి మృదుమధుర
వచనవర్గపల్లవితస్థాణునకుఁ బాణునకుం బ్రణమిల్లి కతిపయశ్లోకసమ్మోదితసూరు
మయూరు నభినందించి మహాకావ్యకరణకళావిలాసుం గాళిదాసుం గొనియాడి
కవికమలరవిఁ భారవిఁ బొగడి విదళితాఘు మాఘు వినుతించి యాంధ్ర
కవితాగౌరవజనమనోహారి నన్నయసూరిం గైవారంబు సేసి హరిహరచర

---

* ఈపద్యము భారతమందును జూపట్టుచున్నది.

ణారవిందవందనాభిలాషిం దిక్కమనీషిఁ భూషించి మఱియు నితరపూర్వకవి
జనసంభావనంబు గావించి వర్తమానకవులకుం బ్రియంబు వలికి భావికవుల
బహూకరించి యుభయకావ్యకరణదక్షుండ నై. 12

కృతిపతినిర్ణయము

ఉ. ఇమ్ముసజేశ్వరాధముల కిచ్చి పురంబులు వాహనంబులుఁ
సొమ్ములుఁ గొన్ని పుచ్చుకొని చొక్కి శరీరము వాసి కాలుచే
సమ్మెటవ్రేటులం బడక సమ్మతితో హరి కిచ్చి చెప్పె నీ
బమ్మెరపోతరా జొకఁడు భాగవతంబు జగద్ధితంబుగన్. 13

తే. చేతులారంగ శివునిఁ బూజింపఁడేని, నోరు నొవ్వంగ హరికీర్తి నుడువఁడేని
దయయు సత్యంబు లోనుగాఁ దలఁపఁడేనిఁ, గలుగ నేటికిఁ దల్లుల కడుపుఁజేటు.

వ. అని మఱియు మదీయపూర్వజన్మసహస్రసంచితతపఃఫలంబున శ్రీమన్నారాయణ
కథాప్రపంచవిరచనాకుతూహలుండ నై యొక్కరాకానిశాకాలంబున సోమో
పరాగంబురాకం గని సజ్జనానుమతంబున నభ్రంకషశుభ్రసముత్తుంగభంగ యగు
గంగకుం జని క్రుంకులిడి వెడలి మహనీయమంజులపులినతలంబున మహేశ్వర
ధ్యానంబు సేయుచుఁ గించిదున్మీలితలోచనుండ నై యున్నయెడ. 15

సీ. మెఱుఁగుచెంగట నున్న మేఘుంబుకైవడి నువిదచెంగట నుండ నొప్పువాఁడు
చంద్రమండలసుధాసారంబుపోలిక ముఖమునఁ జిఱునవ్వు మొలచువాఁడు
వల్లీయుతతమాలవసుమతీజము భంగి బలువిల్లు మూఁపునఁ బరఁగువాఁడు
నీలనగాగ్రసన్నిహితభానునిభంగి ఘనకిరీటము దలఁ గలుగువాఁడు

ఆ. పుండరీకయుగముఁ బోలుకన్నులవాఁడు, వెడఁదయురమువాఁడు విపులభద్ర
మూర్తివాఁడు రాజముఖ్యుఁడొక్కరుఁడునా, కన్నుఁగవకునెదురఁ గానఁబడియె.

వ. ఏను నారాజశేఖరుం దేటఁచూచి భాషింప యత్నంబు సేయునెడ నతఁడు
దా రామభద్రుండ మన్నామాంకితంబుగా శ్రీమహాభాగవతంబుఁ దెనుంగు
సేయుము నీకు భవబంధంబులు దెగు నని యూన తిచ్చి తిరోహితుం డయిన
సమున్మీలితనయనుండ నై వెఱఁగుపడి చిత్తంబున. 17

క. పలికెడిది భాగవత మఁట, పలికించువిభుండు రామభద్రుం డఁట నే
బలికిన భవహర మగు నఁట, పలికెద వేఱొండుగాథ పలుకఁగ నేలా. 18

ఆ. భాగవతము దెలిసి పలుకుట చిత్రంబు, శూలి కైనఁ దమ్మిచూలి కైన
విబుధజనులవలన విన్నంత, దెలియ వచ్చినంత దేటపఱుతు. 19

క. కొందఱకుఁ దెనుఁగు గుణమగుఁ, గొందఱకునుసంస్కృతంబు గుణమగు రెండుం
గొందఱకు గుణములగు నే, నందఱ మెప్పింతుఁ గృతుల నయ్యెయొడలన్. 20

మ. ఒనరఁ నన్నయతిక్కనాదికవు లీయుర్వీం బురాణావళుల్

తెనుఁగుం జేయుచు మత్పురాకృతశుభాధిక్యంబు దా నెట్టిదో
తెనుఁగుం జేయరు మున్ను భాగవతముఁ దీనిం దెనింగించి నా
జననంబుఁ సఫలంబుఁ జేసెదఁ బునర్జన్మంబు లే కుండఁగన్. 21

మ. లలితస్కంధము కృష్ణమూలము శుకాలాపాభిరామంబు మం
జులతాశోభితముఁ సువర్ణసుమనస్సుజ్జేయముఁ సుందరో
జ్జ్వలనృత్తంబు మహాఫలంబు విమలవ్యాసాలవాలంబు నై
వెలయుఁ భాగవతాఖ్యకల్పతరు వుర్వీ సద్ద్విజశ్రేయ మై. 22

వ. ఇట్లు భాసిల్లెడు శ్రీమహాభాగవతపురాణపారిజాతపాదపసమాశ్రయంబునను
హరికరుణావిశేషంబునను గృతార్థత్వంబు సిద్ధించె నని బుద్ధి నెఱింగి లేచి మరలి
కొన్నిదినంబులకు నేకశిలానగరంబునకుం జనుదెంచి యందు గురువృద్ధబుధ
బంధుజనానుజ్ఞాతుండ నై. 23

గ్రంథకర్తృవంశవర్ణనము

సీ. కౌండిన్యగోత్రసంకలితుఁ డాపస్తంబసూత్రుండు పుణ్యుండు సుభగుఁ డైన
భీమనమంత్రికిఁ బ్రియపుత్రుఁ డన్నయ కలకంఠి తద్భార్య గౌరమాంబ
కమలాప్తువరమునఁ గనియె సోమనమంత్రి వల్లభ మల్లమ వారితనయుఁ
డెల్లన యతనికి నిల్లాలు మాచమ వారిపుత్రుఁడు వంశవర్ధనుండు

ఆ. లలితమూర్తి బహుకళానిధి కేసన, దానమాననీతిధనుఁడు ఘనుఁడు
దనకు లక్కమాంబ ధర్మగేహిని గాఁగ, మనియె శైవశాస్త్రనుతముఁ గనియె.

క. నడవను నిలయము వెలువడి, తడవదు పరపురుషగుణముఁ దనపతినుడువుం
గడవదు వితరణకరుణలు, విడువదు లక్కాంబ విబుధవిసరము వొగడన్. 25

ఉ. మానిను లీడు గారు బహుమాననివారితదీనమానస
గ్లానికి దానధర్మమతిగౌరవమంజులతాగభీరతా
స్థానికి ముద్దుసానికి సదాశివపాదయుగార్చనానుకం
పానయవాగ్భవానికిని బమ్మెరకేయలక్కసానికిన్. 26

క. ఆమానినికిం బుట్టితి, మే మిరువుర మగ్రజాతుఁ డీశ్వరసేవా
కామునిఁడు తిప్పన పోతన, నామవ్యక్తుండ సాధునయయుక్తుఁడన్. 27

వ. అయిన నేను నాచిత్తంబున శ్రీరామచంద్రుఁ డున్నిధానంబు గల్పించుకొని. 28

షష్ట్యంతములు

ఉ. హరికి నందగోకులవిహారికిఁ జక్రవిమారదైత్యసం
హరికి భక్తదుఃఖపరిహారికి గోపనితంబినీమనో
హరికి దుష్టసంహరవిహారికి ఘోషకుటీపయోష్ణుతా
హరికి బాలకగ్రహమహాసురదుర్వనితాప్రహారికిన్. 29

ఉ. శీలికి నీతిశాలికి వశీకృతకూలికి బాణహస్తని
ర్తాలికి ఘోరనీరదవిము క్తశిలాహతగోపగోపికా
పాలికి వర్ణధర్మరిపాలికి నగ్జునభూజయుగ్మసం
చాలికి మాలికి విపులచక్రనిరుద్ధమరీచిమాలికిన్. 30

ఉ. ఝంతకుఁ గాళియోరగవిశాలఫణావళినృత్తక్రియా
రంతకుఁ నుల్లసన్మగధరాజచతుర్విధఘోరవాహినీ
హంతకు నింద్రనందననియంతకు సర్వచరాచరావళీ
మంతకు నిర్జితేంద్రియసమంచితభక్తజనానుగంతకున్. 31

ఉ. న్యాయికి భూసురేంద్రమృతనందనదాయికి రుక్మిణీమన
స్థాయికి భూతసమ్మదవిధాయికి సాధుజనానురాగసం
ధాయికిఁ బీతవస్త్రపరిధాయికిఁ బద్మభవాండభాండని
ర్మాయికి గోపికానివహమందిరయాయికి శేషశాయికిన్. 32

వ. సకర్పితంబుగా నే నాంధ్రంబున రచియింపం బూనిన శ్రీమహాభాగవతపురాణం
బునకుం గథాప్రారంభం బెట్టి దనిన. 33

క థా ప్రా ర ం భ ము

సీ. విశ్వజనస్థితివిలయంబు లెవ్వనివలన నేర్పడు ననువర్తనమున
వ్యావర్తనమునఁ గార్యములం దభిజ్ఞుఁడై తాన రా జగుచుఁ జిత్తమునఁజేసి
వేదంబు లజునకు విదితముల్ గావించె నెవ్వఁడు బుధులు మోహింతు రెవ్వ
నికి నెండమావులసీళ్లఁ గాచాదుల ననోన్యబుద్ధి దా నడరునట్లు

ఆ. త్రిగుణసృష్టి యెందు దీపించి సత్యము, భంగిఁ దోఁచు స్వప్రభానిరస్త
కుహకుఁ డెవ్వఁ డతనిఁ గోరి చింతించెద, ననఘు సత్యుఁ బరుని ననుదినంబు. 34

వ. ఇట్లు "సత్యం పరం ధీమహి" యను గాయత్రీప్రారంభంబున గాయత్రీనామ
బ్రహ్మస్వరూపంబై మత్స్యపురాణంబులోనగాయత్రినధికరించి ధర్మవిస్తరంబును
వృత్రాసురవధంబును నెందుఁ జెప్పంబడు నయ్యది భాగవతం బని పలుకుటం జేసి
యీపురాణంబు శ్రీమహాభాగవతం బనం బొప్పుచుండు. 35

సీ. శ్రీమంతమై మునిశ్రేష్ఠకృతం బైనభాగవతంబు సద్భక్తితోడ
వినఁ గోరువారల విమలచిత్తంబులఁ జెచ్చెర నీశుండు చిక్కుఁ గాక
యితరశాస్త్రంబుల నీశుండు చిక్కునే మంచివారలకు నిర్మత్సరులకుఁ
గపటనిర్ముక్తులై కాంక్ష సేయకయును దగిలి యుండుట మహత్త్వబుద్ధిఁ

తే. బరఁగనాథ్యాత్మికాధ్యాపత్రయంబు, నడఁచి పరమార్థభూతమై యధికసుఖద
మైసమస్తంబుఁ గాయనయ్యనుండు, వస్తువెఱుఁగంగఁ దగుభాగవతమునందు.

ఆ. వేదవల్ల్యావృక్షవిగళిత మై శుక, ముఖసుధాద్రవమున మొనసి యున్న

భాగవతపురాణఫలరసాస్వాదన, పదవిఁ గనుఁడు రసికభావవిదులు. 37

క. పుణ్యం బై మునివల్లభ, గణ్యంబై కుసుమఫలనికాయోత్థితసా
ద్గుణ్య మయి నైమిశాఖ్యా,రణ్యంబు నుతింపఁ దగు నరణ్యంబులలోన్. 38

వ. మఱియును మధువైరిమందిరంబునుం బోలె మాధవీమన్మథహితంబై బ్రహ్మ
గేహంబునుం బోలె శారదాన్వితం బై నీలగళసభానికేతనంబునుం బోలె వహ్ని
వరుణ సమీరణ చంద్ర రుద్రసోమవతీ కుబేర వృషభ గాలవ శాండిల్య పాశు
పత జటిపటలమండితం బై బలభేదిభవనంబునుం బోలె నైరావతామృతరంభా
గణికాభిరామంబై మురాసురనిలయంబునుం బోలె నున్మత్తరాక్షసవంశసంకు
లం బై ధనదాగారంబునుం బోలె శంఖపద్మకుందముకుందసుందరం బై రఘు
రాముయుద్ధంబునుం బోలె నిరంతరశరానలశిఖాబహుళం బై పరశురాము
భండనంబునుం బోలె నర్జునోద్భేదం బై దానవసంగ్రామంబునుం బోలె నరిష్ట
జంభనికుంభశక్తియుక్తం బై కౌరవసంగరంబునుం బోలె ద్రోణార్జునకాంచన
స్యందనకదంబసమేతం బై కర్ణకలహంబునుం బోలె మహోన్నతశల్యసహ
కారం బై సముద్రసేతుబంధనంబునుం బోలె నలనీలపనసాద్యద్రిప్రదీపితంబై
భర్గుభజనంబునుం బోలె నానాశోకలేఖాఫలితం బై మరునికోదండంబునుం
బోలెఁ బున్నాగశిలీముఖభూషితం బై నరసింహరూపంబునుం బోలెఁ గేసర
కరజకాంతం బై నాట్యరంగంబునుం బోలె నటనటీసుషిరాన్వితం బై శైలజా
నిటలంబునుంబోలెఁ జందనకర్పూరతిలకాలంకృతం బై వర్షాగమంబునుం బోలె
నింద్రబాణాసనమేఘుకరకకమనీయం బై నిగమంబునుం బోలె గాయత్రీవిరాజి
తం బై మహాకావ్యంబునుం బోలె సరలమృదులతాకలితం బై వినతానిలయం
బునుం బోలె సుపర్ణరుచిరం బై యమరావతీపురంబునుం బోలె సుమనోలలితం
బై కైటభోద్యోగంబునుం బోలె మధుమానితం బై పురుషోత్తమసేవనం
బునుం బోలె నమృతఫలదం బై ధనంజయసమీకంబునుం బోలె నభ్రంకషపరా
గంబై వైకుంఠపురంబునుం బోలె ఖడ్గపుండరీకవిలసితం బై నందఘోషంబునుం
బోలెఁ గృష్ణసారసుందరం బై లంకానగరంబునుం బోలె రామమహిమీవంచక
సమంచితం బై సుగ్రీవసైన్యంబునుం బోలె గజగవయశరభశోభితం బై నారా
యణస్థానంబునుం బోలె నీలకంఠహంసకౌశికశుకభరద్వాజతిత్తిరిభాసురం బై
మహాభారతంబునుం బోలె నేకచక్ర బకకంకథార్తరాష్ట్రశకునినకులసంచార
సమ్మిళితంబై సూర్యరథంబునుం బోలె నురుతరప్రవాహం బై జలదకాలసంథ్యా
ముహూర్తంబునుం బోలె బహువితతజాతిసౌమనస్యంబై యొప్పునైమిశారణ్యం
బనుశ్రీవిష్ణుక్షేత్రంబునందు శౌనకాదిమహామునులు స్వర్లోకగీయమానుం డగు
హరిం జేరుకొఱకు సహస్రవర్షంబు లనుష్ఠానకాలంబుగాఁగల సత్రసంజ్ఞికం బైన
యాగంబు సేయుచుండి రం దొక్కనాఁడు వారలు రేపకడ నిత్యనైమిత్తిక

హోమంబు లాచరించి సత్కృతుం డై సుఖాసీనుండై యున్నసూతుం జూచి.

క. ఆతాపసు లిట్లనిరి వి, నీతుఁ విజ్ఞానఘనితనిఖిలపురాణ
వ్రాతుఁ నుతహరిగుణసం,ఘాతుఁ సూతుఁ నితాంతకరుణోపేతున్. 40

మ. సమతం దొల్లి పురాణ పంక్తు లితిహాసశ్రేణులుఁ ధర్మశా
స్త్రములుఁ నీవ యుపన్యసింపుదువు వేదవ్యాసముఖ్యుల్ మునుల్
సుమతుల్ సూచిన వెన్ని యన్ని యును దోఁచుఁ నీమదిం దత్పరిసా
దమునం జేసి యెఱుంగ నేర్తువు సమస్తంబుఁ బుధేంద్రోత్తమా. 41

క. గురువులు ప్రియశిష్యులకుం, బరమరహస్యములు చెలియఁ బలుకుదు రచల
స్థిరకల్యాణం బెయ్యది, పురుషులకును నిశ్చయించి బోధింపు తగన్. 42

క. మన్నాఁడవు చిరకాలము, గన్నాఁడవు పెక్కులైన గ్రంథార్థంబుల్
విన్నాఁడవు వినఁదగినవి, యున్నాఁడవు పెద్దలొద్ద నుత్తమగోష్ఠిన్. 43

చ. అలసులు మందబుద్ధిబలు లల్పతరాయువు లుగ్రరోగసం
కలితులు మందభాగ్యులు సుకర్మము లెవ్వియుఁ జేయఁజాల రీ
కలియుగమందు మానవులు గావున నెయ్యది సర్వసౌఖ్య మై
యలవడు నేమిటం బొడము నాత్మకు శాంతి మునీంద్ర చెప్పవే. 44

సీ. ఎవ్వనియవతార మెల్లభూతములకు సుఖమును వృద్ధియు సొరిదిఁ జేయు
నెవ్వనిశుభనామ మేప్రొద్దు నుడువంగ సంసారబంధంబు సమసిపోవు
నెవ్వనిచరితంబు హృదయంబుఁ జేర్పంగ భయమంది మృత్యువు పరువువెట్టు
నెవ్వనిపదనది నేపారుజలముల సేవింప నైర్మల్యసిద్ధి గలుగుఁ
తే. దపసు లెవ్వనిపాదంబు దగిలి శాంతి, తెరువుఁ గాంచిరి వసుదేవదేవకులకు
నెవ్వఁ డుదయించెఁ దత్కథలెల్ల వినఁగ, నిచ్చపుట్టెడు నెఱిఁగింపు మిద్ధచరిత. 45

క. భూషణములు వాణికి నఘ, వేషణములు మృత్యుచిత్తభీషణములు హృ
త్తోషణములుఁ కల్యాణవి, శేషణములు హరిగుణోపచితభాషణముల్. 46

క. కలిదోషనివారణ మై, యలఘుయశల్ వొగడునట్టి హరికథనము ని
ర్మలగతిఁ గోరెడుపురుషుఁడు, వెలయఁగ నెవ్వాఁడు దగిలి వినఁడు మహాత్మా. 48

ఆ. అనఘ విను రసజ్ఞు లైవినువారికి, మాటమాట కధికమధుర మైన
యట్టికృష్ణుకథన మాకర్ణనము సేయఁ, దలఁపు గలదు మాకుఁ దనివి లేదు. 48

మ. వరగోవిందకథాసుధారసమహావర్షోరుధారాపరం
పరలం గాక బుధేంద్రచంద్ర యితరోపాయానురక్తిం బ్రవి
స్తరదుర్దాంతదురంతదుస్సహజసుస్సంభావితానేకదు
స్తరగంభీరకఠోరకల్మషకనద్దావానలం బాఱునే. 49

సీ. హరినామకథనదావానలజ్వాలచేఁ గాలవే ఘోరాఘకాననములు
వైకుఁఠదర్శనవాయుసంఘంబుచేఁ దొలఁగవే భవదగిరితోయదములు

కమలనాభధ్యానకంఠీరవంబుచేఁ గూలవే సంతాపకుంజరములు
నారాయణస్మరణప్రభాకరదీప్తిఁ దీఱవే షడ్వ్యూతిమిరతతులు
ఆ నలిననయనభక్తినావచేఁ గాక సం, సారజలధి దాఁటి చనఁగ రాదు
వేయు నేల మాకు విష్ణుప్రభావంబు, దెలుప వయ్య సూత ధీసమేత. 50

వ. మఱియుఁ గపటమానవుండును గూఢుండు నైనమాధవుండు రామసహితుండై యతిమానుషంబు లైనపరాక్రమంబులు సేసె నఁట వాని వివరింపుము. కలియుగంబు రాఁగల దని వైష్ణవక్షేత్రంబున దీర్ఘసత్రనిమిత్తంబున హరికథలు వినఁ గలిగి నిలిచితిమి దైవయోగంబున. 51

క. జలరాశి దాఁటఁ గోరెడి, కలముజనుల్ కర్ణధారుఁ గాంచినభంగిం
గలిదోషహరణవాంఛా, కలితుల మగు మేము నిన్నుఁ గంటిమి సూతా. 52

క. చాలుతరధర్మరాశికి, భారకుఁ డగు కృష్ణుఁ డాత్మఁ దమున కేఁగఁ
భారకుఁడు లేక యెవ్వనిఁ, జేరును ధర్మంబు బలుపు సెడి మునినాథా. 53

సూతుండు నారాయణకథాప్రశంస సేయుట

వ. అని యిట్లు మహనీయగుణగరిష్ఠు లయిన శౌనకాదిమునిశ్రేష్ఠు లడిగిన రోమహర్షణపుత్రుం డయి యుగ్రశ్రవసుం డనుపేర నొప్పి నిఖిలపురాణవ్యాఖ్యాన వైఖరీసమేతుం డైన సూతుండు. 54

మ. సముఁడై యెవ్వఁడు ముక్తకర్మచయుఁ డై సన్న్యాసి యై యొఁటి వో
వ [1]మహాభీతి నొహో కుమార యనుచుఁ వ్యాసుండు చీరంగ వృ
క్షములుం దన్మయతం బ్రతిధ్వనులు చక్కం జేసె మున్నట్టిభూ
తమయుఁ బ్రొక్కెద బాదరాయణిఁ దపోధనాగ్రణిఁ ధీమణిన్. 55

సీ. కార్యవర్గంబును గారణసంఘంబు నధికరించి చరించు నాత్మతత్త్వ
మధ్యాత్మమనఁబడు నట్టియధ్యాత్మముఁ దెలియఁజేయఁగఁ జాలు దీపమగుచు
సకలవేదములకు సారాంశ మై యతి మై యసాధారణ మగుప్రభావ
రాజకిం బైనపురాణమర్మంబును గాఢసంసారాంధకారపటలి
తే. దాఁటఁ గోరెడివారికి దయ దలిర్ప, నేతపోనిధి విరించె నేర్పడంగ
వట్టిశుకనామధేయు మహత్త్వగేయు, విమలవిజ్ఞానరమణీయు వేడ్కఁ గొలుతు.

క. నారాయణునకు నరునకు, భారతకిని ప్రొక్కి వ్యాసుపదములకు నమ
స్కారము సేసి వచింతు ను,దారగ్రథంబు దళితతనుబంధంబున్. 57

వ. అని యిట్లు దేవతాగురునమస్కారంబు సేసి యి ట్లనియెఁ మునీంద్రులారా
నన్ను మీరలు నిఖిలలోకమంగళం బయిన ప్రయోజనం బడిగితి రేమిటం
గృష్ణసంప్రశ్నంబు సేయంబడు నెవ్వధంబున నాత్మప్రసన్నం బగు నిర్వ్యళ్ళయు

[1]మహాభీతి

నిర్హేతుకయు నైన హరిభక్తి యేరూపంబున గలుగు నది పురుషులకుఁ బరమ ధర్మం బగు వాసుదేవునియందుఁ బ్రయోగింపఁబడిన భక్తియోగంబు వైరాగ్య విజ్ఞానంబులఁ బుట్టి చు నారాయణ థల నెవ్వేధర్మంబులు దగులువడ వవి నిరర్థకంబు లపవర్గపర్యంతం బయిన యీపరధర్మంబునకు దృష్టశ్రుతప్రప చార్థంబు ఫలంబు గాదు ధర్మంబునం దవ్యభిచారి యైన యర్థంబునకుఁ గామంబు ఫలంబు గాదు విషయభోగం బైన కామంబున కింద్రియప్రీతి ఫ లంబు గా దెంతతడవు జీవించు నంతియ కామంబునకు ఫలంబు తత్త్వజిజ్ఞాసగల జీవునకుఁ గర్మంబులచేత నెయ్యది సుప్రసిద్ధం బది నిరర్థకంబు తత్త్వజిజ్ఞాస యనునది ధర్మ జిజ్ఞాస యగుటఁ గొందఱు ధర్మంబే తత్త్వంబని పలుకుదురు తత్త్వవిదులు జ్ఞానం బనువేర నద్వయుఁ బైన యది తత్త్వం బని యెఱుంగుదు రాతత్త్వంబు నౌపనిష దులచేత బ్రహ్మమనియు హైరణ్యగర్భులచేతం బరమాత్మయనియు సాత్వతుల చేత భగవంతుం డనియును బలుకంబడు వేదాంతశ్రవణంబున గ్రహింపంబడి జ్ఞానవైరాగ్యంబులతోడం గూడిన భక్తిచేతఁ దత్పరులైనపెద్దలు క్షేత్రజ్ఞుండైన యాత్మయందుఁ బరమాత్మం బొడగందురు ధర్మంబునకు భక్తిఫలంబు పురుషులు వర్ణాశ్రమధర్మ భేదంబులం జేయుధర్మంబునకు మాధవుండు సంతోషించుటయె సిద్ధి యేకచిత్తంబున నిత్యంబును గోవిందు నాకర్ణింపను వర్ణింపనుం దఱఁ జక్ర యుధథ్యానంబనుఖడ్గంబున వివేకవంతు లహంకారనిబద్ధంబైన కర్మంబు ద్రుంచి వైతురు భగవంతునియందలిశ్రద్ధయు నపవర్గదంబగు తత్కథాశ్రవణాదులయం దత్యంతాపత్తియుఁ బుణ్యతీర్థావగాహనమహత్సేవాదులచే సిద్ధించుకర్మనిర్మూలన హేతువులైనకమలలోచనుకథలం దెవ్వండు రతిసేయు విన నిచ్చగించు వానికిత రంబు లెవ్వియు రుచి పుట్టింపనేరవుపుణ్యశ్రవణకీర్తనుండైనకృష్ణుండు దనకథలు వినువారిహృదయంబులందు నిలిచి శుభంబు లాచరించు నశుభంబులు పరి హరించు నశుభంబులు నష్టంబు లయిన భాగవతసేవావిశేషంబున నిశ్చలభక్తి యువయించు భక్తిగలుగ రజస్తమోగుణప్రభూతంబు లైనకామలోభాదులకు వశంబుగాక చిత్తంబు సత్త్వగుణ బునఁ బ్రసన్నం బగుఁ బ్రసన్నమనస్కుండైన ముక్తసంగుం డగు ముక్తసంగుండైన నీశ్వరతత్త్వజ్ఞానంబు సిద్ధించు నీశ్వరుండు గానంబడినఁ జిజ్జడగ్రథనరూపం బైన యహంకారంబు భిన్నం బగు నహంకా రంబు భిన్నం బైన నసంభావనాదిరూపంబు లగు సంశయంబులు విచ్ఛిన్నంబు లగు సంశయవిచ్ఛేదం బైన ననాబ్ధఫలంబు లైన కర్మంబులు నిశ్శేషంబులై నశించుం గావున. 58

క. గరుమతులు తఱసు లంతగ, కరణంబుల శుద్ధి సేయు ఘనతరభక్తిం
హరియఁదు సమర్పింతురు, పరమానందమున భిన్నభవబంధనులై. 59

తరలము. భరమవూరుషుఁ డొక్కఁ డాధ్యుఁడు పాలనోద్భవనాశముల్

సొరిదిఁ జేయ ముకుంద పద్మ జ శూలి సంజ్ఞలఁ బ్రాకృత
స్ఫురితస త్త్వరజ స్తమంబులఁ బొందు నందు శుభస్థితుల్
హరి చరాచరకోటి కిచ్చు ననంతస త్త్వనిరూఢుఁ డై. 60

వ. మఱియు నొక్కవిశేషంబు గలదు కాష్ఠంబుకంటె ధూమంబు ధూమంబుకంటెఁ
ద్రయీమయం బయిన వహ్ని యెట్లు విశేషం బగు నట్లు తమోగుణంబుకంటె
రజోగుణంబు రజోగుణంబుకంటె బ్రహ్మప్రకాశకం బగు సత్త్వగుణంబు విశిష్టం
బగుఁ దొల్లి మునులు సత్త్వమయుం డని భగవంతు హరి నధోక్షజుం గొలిచిరి
కొందఱు సంసారమందలి మేలుకొఱకు నన్యుల సేవింతురు మోక్షార్థ లయిన
వారలు ఘోరరూపు లయిన భూతపతుల విడిచి దేవతాంతరనింద సేయక
శాంతు లయి నారాయణకథలయందుఁ బ్రవర్తింతురు కొందఱు రాజసతామసు
లయి సిరియు నైశ్వర్యంబును బ్రజలనుం గోరి పితృభూతప్రజేశాదుల నారా
ధింతురు మోక్షు మిచ్చుటంజేసి నారాయణుండు సేవ్యుండు వేద యాగ
యోగ క్రియా జ్ఞాన తపోగతి ధర్మంబులు వాసుదేవపరంబులు నిర్గుణుం డయిన
పరమేశ్వరుండు గలుగుచు లే కుండుచుఁ ద్రిగుణంబులతోడం గూడిన తన
మాయచేతనింతయుసృజియించి గుణవంతునిచందంబున నిజమాయావిలసితంబు
లయిన గుణంబులలోఁ బ్రవేశించి విజ్ఞానవిజృంభితుండై వెలుంగు నగ్ని యొక్క
రుం డయ్యుఁ బెక్కుబ్రహ్మకులందుఁ దేజరిల్లుచుఁ బెక్కుం డై తోఁచుతెఱం
గున విశ్వాత్మకుండైన పురుషుం డొక్కండ తనవలనం గలిగిన నిఖిలభూతంబు
లందు నంతర్యామిరూపంబున దీపించు నతండు మనోభూతసూక్ష్మేంద్రియంబుల
తోడం గూడి గుణమయంబు లయిన భావంబులం దనచేత నిర్మితంబులైనభూత
బులందుఁ దగులువడక తద్గుణంబు లనుభవంబుసేయు లోకకర్తయైన యతండు
దేవతిర్యఙ్మనుష్యాదిజాతులందు లీల నవతరించి లోకంబుల రక్షించు నని
మఱియు సూతుం డిట్లనియె. 61

సీ. మహదహంకారతన్మాత్రసంయుక్తుఁ డై చారుషోడశకళాసహితుఁ డగుచుఁ
బంచమహాభూతభాసితుం డై శుద్ధసత్త్వుఁడై సర్వాతిశాయి యగుచుఁ
జరణోరుభుజముఖశ్రవణాక్షినాసాశిరములునానాసహస్రములు వెలుఁగ
నంబర కేయూర హార కుండల కిరీటాదులు పెక్కువే లమున చుండఁ
తే. బురుషరూపంబు ధరియించి పరుఁ డనంతుఁ, డఖిలభువనైకవర్తనయత్నవమర
మానితోదారజలరాశిమధ్యమునను, యోగనిద్రావిలాసియై యొప్పుచుండు.

భగవంతునియేకవింశత్యవతారములు

వ. అది సకలావతారంబులకు మొదలిగని యైనశ్రీమన్నారాయణదేవుని విరాజ
మానం బయిన దివ్యరూపంబు దానిం బరమయోగీంద్రులు దర్శింతు రప్పర

మేశ్వరు నాభికమలంబువలన సృష్టికర్తలలోన శ్రేష్ఠుం డైనబ్రహ్మ యుదయించె నతనియవయవస్థానంబులయందు లోకవిస్తారంబులు గల్పింపంబడిగొ. మొదల నద్దేవుండు కౌమారాఖ్యసర్గంబు నాశ్రయించి బ్రహ్మణ్యం డై దుశ్చరం బైన బ్రహ్మచర్యంబు చరియించె రెండవమాఱు జగజ్జననంబుకొఱకు రసాతలగత యయిన భూమి నెత్తుచు యజ్ఞేశుం డయి వరాహదేహంబు దాల్చె మూఁడవ తోయంబున నారదుం డను దేవర్షియై కర్మనిర్హేచకం బైన వైష్ణవతంత్రంబు సెప్పె నాలవపరి ధర్మభార్యాసర్గంబునందు నరనారాయణాభిధానుం డై దు శ్చరంబైన తపంబు సేసెఁ బంచమావతారంబునం గపిలుం డను సిద్ధేశుం డయి యాసురి యనుబ్రాహ్మణునకుఁ దత్త్వగ్రామనిర్ణయంబు గల సాంఖ్యంబు నుప దేశించె నాఱవశరీరంబున ననసూయాదేవియందు నత్రిమహాముని కిం గుమారుం డై యలర్కునికిఁ బ్రహ్లాదముఖ్యులకు నాత్మవిద్యఁ దెలిపె నేడనవిగ్రహంబున నాకూతియందు రుచికి జన్మించి యజ్ఞుం డనఁ బ్రకాశమానుండై యామాదిదేవతల తోడం గూడ స్వాయంభువమన్వంతరంబు రక్షించె నష్టమమూర్తిని మేరుదేవి యందు నాభికి జన్మించి యురుక్రముం డనం బ్రసిద్ధుం డై విద్వజ్జనులకుఁ బర మ హంసమార్గంబుం బ్రకటించె ఋషులచేతఁ గోరంబడి తొమ్మిదవజన్మంబునఁ బృథు చక్రవర్తియైభూమిని ధేనువుం జేసి సమస్తవస్తువులం బిదికెఁ జాక్షుషమన్వంతర సంప్లవంబున దశమం బయిన మీనావతారంబు నొంది మహీరూపం బగునావ నెక్కించి వైవస్వతమనువు నుద్ధరించె సముద్రమథనకాలంబునం బదునొకండవ మాఱు కమఠాకృతిని మందరాచలంబుఁ దనపృష్ఠకర్పరంబున నేర్పరియై నిలిపె ధన్వంతరి యనఁ బండ్రెండవతనువున సురాసురమథ్యమానక్షీరపాథోధిమథ్య భాగంబున నమృతకలశహస్తుండై వెడలెఁ బదుమూఁడవది యయిన మోహిని వేషంబున సురాసురుల మోహితులం జేసి సురల నమృతాహారులం గావించెఁ బదునాలుగవది యైన నరసింహరూపంబునం గనకకశిపుని సంహరించి బదు నేనవది యైన కపటవామనావతారంబున బలిని బదత్రయంబు యాచించి మూఁడులోకంబుల నాక్రమించెఁ బదునొఱవది యైన భార్గవరామాకృతిని గుపిత భావంబుఁ దాల్చి బ్రాహ్మణద్రోహు లయిన రాజుల నిరువదియొక్కమాఱు వధి యించి భూమి నిగిలిత్రంబుఁ గావించెఁ బదునేడవది యైన వ్యాసగాత్రంబున నల్పమతు లయిన పురుషులం గరుణించి వేదవృక్షంబునకు శాఖ లేర్పఱిచెఁ బదునెనిమిదవదైన రామాభిధానంబున దేవకార్యార్థంబు రాజత్వంబు నొంది సముద్రనిగ్రహాదిపరాక్రమంబు లాచరించె నేఁబోనవింశతి వింశతితమంబు లైన రామకృష్ణరూపంబులచే యదువంశంబునందు సంభవించి విశ్వంభరాభారంబు నివారించె నేకవింశతితమం బైన బుద్ధనామధేయంబునం గలియుగాద్యవసరం బున రాక్షసమోహనంబుకొఱకు మధ్యగయాప్రదేశంబున జినసుతుం డయి

తేజరిల్లు యుగసంధియందు వసుధాధీశులు చోరప్రాయు లై సంచరింప విష్ణు
యశుం డను విప్రునికిఁ గల్కి యనుపేర నుద్భవింపంగలం డని యి ట్లనియె. 63

మ. సరసిం బాసినఁ బాఱుకాలువలయోజ విష్ణునం బైనశ్రీ
కరనానాప్రకటావతారము లసంఖ్యాతంబు లుర్వీశులుఁ
సుఁలుఁ బ్రాహ్మణసంయమీంద్రులు మహాస్థల్ విష్ణువంశాంశజుల్
హరి కృష్ణుండు బలానజన్ముఁ డెడ లే దావిష్ణుఁ డో నేర్పడన్. 64

క. భగవంతుఁ డగువిష్ణుఁడు, జగముల కెవ్వేళ రాక్షసవ్యథ గలుగుం
దగ నవ్వేళలఁ దడయక, యుగయుగమునఁ బుట్టి కాచు నుద్యల్లీలన్. 65

ఆ. అతిరహస్య మైన హరిజన్మకథనంబు, మనుజుఁ డెవ్వ డేని మాపు రేపుఁ
జాల భక్తితోడఁ జదివిన సంసార, దుఃఖరాశిఁ బాసి తొలఁగి పోవు. 66

వ. వినుం డరూపుం డయి చిదాత్మకుం డయి పరఁగు జీవునికిం బరమేశ్వరుమాయా
గుణంబు లైన మహదాదిరూపంబులచేత నాత్మస్థానంబుగా విరచితం బైనస్థూల
శరీరంబు గగనంబునందుఁ బవనాశ్రిత మేఘసమూహాంబును గాలియందుఁ
బార్థివధూళిధూసరత్వంబును నేరీతి నారీతి ద్రష్ట యగునాత్మయందు దృశ్యత్వం
బై బుద్ధిమంతులు గానివారిచేత నారోపింపంబడు నీస్థూలరూపంబుకంటె నదృ
ష్టగుణం బయి యశ్రుతం బైన వస్తు వగుటంజేసి వ్యక్తంబు గాక సూక్ష్మం బై
కరచరణాదులు లేక జీవునికి నొండొకరూపంబు విరచితం బై యుండు సూక్ష్మ
డయిన జీవునివలన నుత్క్రాంతిగమనాగమనంబులం బునర్జన్మంబు దోఁచు
నెప్పు డీస్థూలసూక్ష్మరూపంబులు రెండు స్వరూపసమ్యగ్జ్ఞానంబునం బ్రతిషేధింపం
బడు ననీకు నవిద్యఁ జేసి యాత్మను గల్పింపంబడు ననియుం దెలియు నప్పు
డు జీవుండు బ్రహ్మదర్శనంబున కధికారి యగు దర్శనం బన జ్ఞానైస్వరూపంబు
విశారదుం డైన యీశ్వరుని వై క్రీడించుచు నవిద్య యనంబడుచున్న మాయ
యుపరత మై యెప్పుడు దాన విద్యారూపంబునం బరిణత యగు నప్పుడు జీవో
పాధి యయిన స్థూలసూక్ష్మరూపంబు దహించి జీవుండు కాష్ఠంబు లేక తేజరిల్లు
వహ్నిచందంబునం దాన యుపరతుం డయి బ్రహ్మస్వరూపంబునం బొంది పరమా
నందంబున విరాజమానుం డగు నిట్లు తత్త్వజ్ఞులు సెప్పుదురనిసూతుండిట్లనియె.

చ. జననము లేక కర్మములజాడలఁ బోక సమస్తచిత్తవ
ర్తనుఁ డగు చక్రికిం గవు లుదారపదంబుల జన్మకర్మముల్
వినుతులు సేయు చుండుదురు వేదరహస్యములందు నెందుఁ జూ
చిన మతి లేవు జీవునికిఁ జెప్పనకైవడి జన్మకర్మముల్. 63

మ. భువనశ్రేణి నమోఘలీలుఁ డగుచుం బుట్టించు రక్షించు సం
హరవిధిం జేయు మునుంగఁ డందు బహుభూతవ్రాతమందాత్మతం
త్రవిహారస్థితుఁ డై షడింద్రియసమస్తప్రీతియుక్తి దవ్వులక

దివిభంగిం గొనుఁ బిక్కఁ డింద్రియములం ద్రిప్పక నిబంధించుచున్. 69

చ. జగదధినాథుఁ డైనహరి సంతతలీల నామరూపముల్
దగిలి మనోవచోగతులఁ దార్కికచాతురి యెంత గల్గినఁ
మిగిలి కుతర్కవాది దగ మేరలు సేసి యెటుంగ నేర్చునే
యగణితనర్తనక్రమము నజ్ఞుఁ డెఱింగి నుతింప నోపునే. 70

ఉ ఇంచుక మాయ లేక మది నెప్పుడుఁ బాయనిభక్తితోడ వ
ర్తించుచు నెవ్వఁడేని హరిదివ్యపదాంబుజగంధరాశి నే
వించు నతం డెటుంగు నరవిందభవాదుల కైన దుర్లభో
దంచిత మైన యాహరియుదారమహాద్భుతకర్మమార్గముల్. 71

మ. హరిపాదద్వయభక్తి మీవలన ని ట్లూరూఢ మై యుండునే
తిరుగం బాఱదు చిత్తవృత్తి హరిపై దీపించి మీలోపలఁ
ధరణీదేవఁ లార మీరలు మహాధన్యుల్ సమస్తజ్ఞులుఁ
హరిచింతఁ మిముఁ జెంద వెన్నఁడును జన్తాంతఃస్థాయోగముల్. 72

శ్రీమహాభాగవతరచనావృత్తాంతము

సీ. పుణ్యకీర్తనుఁ డైన భువనేశుచరితంబు బ్రహ్మతుల్యం బైన భాగవతము
సకలపురాణరాజము దొల్లి లోకభద్రముగ ధన్యముగ మోదముగఁ బ్రీతి
భగవంతుఁ డగు వ్యాసభట్టారకుఁ డొనర్చి శుకుఁ డనియెడుతనసుతునిచేతఁ
జదివించె నింతయు సకలవేదేతిహాసమూలంబులోపల నెల్ల సార మైన

ఆ. యీపురాణ మెల్ల నెలమి నాశుకయోగి, గంగనడుమ వచ్చి ఘనవిరక్తి
యొనరి మునులతోడ నుపవిష్టుఁ డగుపరీక్షిన్నరేంద్రుఁ డడుగఁ జెప్పె వినుఁడు.

వ. కృష్ణుండు ధర్మజ్ఞానాదులతోడం దనలోకంబునకుం జనినపిమ్మటం గలికాలదో
షాంధకారంబున నష్టకర్మను లయినజనులకు నిప్పు డిప్పురాణంబు కమలబంధుని
భంగి నున్నది నాఁ డందు భూరితేజుం డయి కీర్తించు చున్నవిప్రర్షివలన నేఁ
బఠించినక్రమంబున నామదికి గోచరించినంతయు వినిపించెద ననిన సూతునకు
మునివరుం డైన శౌనకుం డిట్లనియె. 74

శా. సూతా యేయుగవేళ నేమిటికి నెచ్చోటఁ మునిశ్రేష్ఠు నే
శ్రోతల్ గోరిరి యేమి హేతువునకై శోధించి లఁ కైకవి
ఖ్యాతిఁ వ్యాసుఁడు మున్ను భాగవతముం గల్పించెఁ దత్పుత్రుఁ డే
ప్రీతిఁ రాజున కీపురాణకథఁ జెప్పెం జెప్పవే యంతయుఁ. 75

వ. బుధేంద్రా వ్యాసపుత్రుం డైనశుకుం డను మహాయోగి సమదర్శనుం డే కాంత
మతి మాయాశయనంబువలనం దెలిసినవాఁడు గూఢుండు మూఢునిక్రియ
నుండు నిరస్తభేదుం డదియునుం గాక. 76

తరలము. శుకుఁడు గోఁచియు లేక పైఁ జనఁ జూచి తోయములందు ల
జ్జకుఁ జలించక చీర లొల్లక చల్లు లాడెడిదేనక
న్యకలు హా శుక యంచు వెన్కఁ జనంగ వ్యాసునిఁ జూచి యం
శుకములఁ ధరియించి సిగ్గున స్రుక్కి రందఱు ధీనిధీ. 77

వ. మఱియు నగ్నుండుఁ దరుణుండు నై చనుతనకొడుకుం గని వస్త్రపరిధానం బొన రింపక వస్త్రథారియు వృద్ధుండును నైన తనుం జూచి చేలంబులు ధరియించు దేవరమణులం గని వ్యాసుండు కారణం బడిగిన వారలు నీపుత్రుండు స్త్రీపురుషు లనెడు భేదదృష్టి లేక యుండు మఱియు నతండు నిర్వికల్పుండు గాన నీకు నతనికి మహాంతరంబు గల దని రట్టిశుకుండు కురుజాంగలదేశంబులు సొచ్చి హస్తినాపురంబునఁ బౌరజనంబులచే నెట్లు జ్ఞాతుం డయ్యె మఱియు నున్మత్తుని క్రియ మూఁగ తెఱంగున జడునిభంగి నుండు నమ్మహాయోగికి రాజర్షి యైన పరీక్షిన్మహారాజుతోడ సంవాదం బెట్లు సిద్ధించె బహుకాలకథనీయం బయిన శ్రీభాగవతనిగమవ్యాఖ్యానం బెరీతి సాగె నయోగిముఖ్యుండు గృహస్థుల గృహంబుల గోవును బిడికినయంతవడవు గాని నిలువంబడం డతండు గోదోహన మాత్రకాలంబు సంచరించినస్థలంబులు తీర్థంబు లగునంద్రు పెద్దకాలం బొకప్రదే శంబున నెట్లుండె భాగవతోత్తముం డైన జనపాలునిజన్మకర్మంబు లేప్రకారం బులు వివరింపుము. 78

సీ. పాండవవంశంబుబలము మానంబును వర్ధిల్లఁ గడిమి నెవ్వాఁడు మనియెఁ
బరిపంథిరాజులు భర్మాదిధనములఁ దెచ్చించి రెవ్వనియంఘ్రియుగముఁ
గుంభజకర్ణాదికిరుభటపూర్ణహంబు సొచ్చి చెండాడె నేశూరుతండ్రి
గాంగేయసైనికాక్రాంతగోవర్గంబు విడిపించి తెచ్చె నేవీరుతాత
ఆ. యట్టిగాఢకీర్తి యగుపరీక్షిన్మహా, రాజు విడువరాని రాజ్యలక్ష్మిఁ
బరిహరించి గంగఁబ్రాయోపవిష్టుఁ డై, యసువు లుండ నేల యడఁగి యుండె.

ఉ. ఉత్తమకీర్తి లైన మనుజోత్తము లాత్మహితంబు లెన్నఁడుం
జిత్తములందుఁ గోరరు హసించియు లోకుల కెల్ల నర్థసం
పత్తియు భూతియుక సుఖము భద్రముఁ గోరుదు రన్యరక్షణా
తుత్తమ మైనమేను విభుఁ డూరక యేల విరక్తిఁ బాసెనో. 80

క. సారముల నెల్ల నెఱుఁగుదు, పారగుఁడవు భాషలందు బహువిధకథనో
దారుఁడవు మాకు సర్వముఁ, బారము ముట్టంగఁ దెలియఁ బలుకు మహాత్మా.

వ్యాసుండు వ్యాకులచిత్తుం డై చింతించుట

వ. అని యడిగిన శౌనకాదిమునిశ్రేష్ఠులకు సూతుం డిట్లనియెఁ దృతీయం బైన
ద్వాపరయుగంబు దీఱుసమయంబున నుపరిచరవసువువీర్యంబున జన్మించి వాసవి

నాఁ దగుసత్యవతియందుఁ బరాశరునికి హరికళంజేసి విజ్ఞాని యయిన వేదవ్యా సుండు జన్మించి యొక్కనాఁడు బదరికాశ్రమంబున సరస్వతీజలంబుల స్నానాది కర్మంబులం దీర్చి శుచియై పరులు లేనిచోట నొంటి గూర్చుండి సూర్యోదయ వేళ నతీతానాగతవర్తమానజ్ఞుం డయిన యాబుషి వ్యక్తంబుగానివేగంబుగల కాలంబునంజేసి యుగధర్మంబులకు భువి సాంకర్యంబు వొందు యుగయుగం బుల భౌతికశరీరంబులకు శక్తి సన్నం బగుఁ బురుషులు నిస్సత్త్వులు ధైర్య శూన్యులు మందప్రజ్ఞు లల్పాయువులు దుర్బలులు నయ్యోద రని తనదివ్యదృష్టిం జూచి సర్వవర్ణాశ్రమంబులకు హితంబు సేయం దలంచి నలువుర హోతల చేత ననుష్ఠింపం దగి ప్రజలకు శుద్ధికరంబు లయిన వైదికకర్మంబులగుయజ్ఞంబు లెఱతెగ కుండుకొఱకు నేకంబైనవేకంబు ఋగ్యజుస్సామాథర్వణంబు లను నాలుగునామంబుల విభాగించి యితిహాసపురాణాబు లన్నియుఁ బంచమవేదం బని పల్కె నందు. 82

సీ. పైలుండు ఋగ్వేదపఠనంబు దొరఁకొనె సామంబు జైమిని సదువు చుండె
యజుపు వైశంపాయనాఖ్యుండు గైకొనెఁ దుది నథర్వము సుమంతుఁడు పఠించె
నఖిలపురాణేతిహాసముల్ మాతండ్రి రోమహర్షణుఁడు నిరూఢిఁ దాల్చెఁ
దమతమవేద మాతపసులు భాగించి శిష్యసంఘములకుఁ జెప్పి రంత

తే. శిష్యు లెల్లను నాత్మీయశిష్యజనుల, కంతబహుమార్గములఁ బ్రించి యనుమతింపఁ
బెక్కుశాఖలు గలిగి యీపృథివిలోన, నిగమ మొప్పారె భూసురనివహమందు.

వ. ఇట్లు మేధావిహీను లయినపురుషులచేత నట్టివేదంబులు ధరియింపంబడుచు న్నవి మఱియు దీనవత్సలుం డయినవ్యాసుండు స్త్రీశూద్రులకుం ద్వైజవర్ణికాధ ములకు వేదంబులు విన నర్హంబులు గావు గావున మూఢుల కెల్ల మే లగు నని భారతాఖ్యానంబు సేసియు నమ్మునిభూతహితంబునందుఁ దనహృదయంబు సంతసింప కున్న సరస్వతీతటంబున నొంటి యుండి హేతువు వితర్కించుచుఁ దనలో నిట్లనియె. 81

సీ. వ్రతధారి నై వేదవహ్నిగురశ్రేణి మన్నింతు విహితకర్మములఁ గొఱఁత
వడ కుండ నడపుదు భారతమిషమునఁ బలికితి వేదార్థభావ మెల్ల
మునుకొని స్త్రీశూద్రముఖ్యధర్మము లందుఁ దెలిపితి నేఁ జెల్ల దీనఁజేసి
యాత్మసంతస మంద దాత్మలో నీశుఁడు సంతసింపక యున్నజాడ దోఁచె

ఆ. హరికి మోగినరుల కభిలషితం బైన, భాగవతవిధంబుఁ బలుక నైతి
మోసమయ్యెఁ దెలివి మొనయదు మఱిచితి,ననుచు వగచుచున్న యవసరమున.

వ్యాసునికడకు నారదుండు వచ్చుట

సీ. తనచేతివల్లకీతంత్రిచయంబున సతతనారాయణశబ్ద మొప్ప

వాననసంభూతహరిగీతరవసుధాధారల యోగీంద్రతతులు సొక్కఁ
గపిలజటాభారకాంతిపుంజంబుల దిశలు ప్రభాతదీధితి వహింపఁ
దనులగ్నతులసికాదామగంధంబులు గగనాంతరాళంబు గప్పికొనఁగ
ఆ. వచ్చె మింటనుండి వాసవీనందను, కడకు మాటలాడఁ గడఁకతోడ
భద్రవిషలకీర్తిపారగుఁ డారూఢ, నయవిశారదుండు నారదుండు. 86
క. కనియెఁ నారదుఁ డంతఁ, వినయైకవిలాసు నిగమవిభజనవిద్యా
జనితోల్లాసుఁ భవదుగ్ఘనిరాసుఁ గురుమనోవికాసుఁ వ్యాసున్. 87
వ. ఇట్లు నిజాశ్రమంబునకు వచ్చిననారదు నెఱింగి లేచి వ్యాసుండు వివిధక్రమం
బులం బూజించిన నతండు లేనగవు నెగడెడిమొగంబుతోడ విపంచికాతంత్రి
వ్రేల మీటుచు నిట్లనియె. 88
ఉ. ధాతవు భారతశ్రుతివిధాతవు వేదపదార్థజాలవి
జ్ఞాతవు కామముఖారిపుషట్కవిజేతవు బ్రహ్మతత్త్వని
ర్ణేతవు యోగినేతవు వినీతుఁడ వీవు చలించి చెల్లరే
కాతరుకైవడిఁ బగవఁ గారణ మేమి పరాశరాత్మజా. 89
వ. అనినఁ బారాశర్యుం డిట్లనియె. 90
క. పుట్టితి వజుతనువునఁ జే, పట్టితివి పురాణపురుషభవనము పదముల్
మెట్టితివి దిక్కులం దుది, ముట్టితివి మహాప్రబోధమున మునినాథా. 91
వ. అదియునుం గాక నీవు సూర్యనిభంగి మూఁడులోకంబులం జరింతువు వాయువు
పగిది నఖిలజనులలోనఁ మెలంగుదువు సర్వజ్ఞుండ వగుటం జేసి. 92
క. నీ కెఱుఁగ రానిధర్మము, లోకములను లేదు బవంచవిలోకివి నీ వీ
నాకొఱఁత యెట్టి దంతయు, నాకుఁ వివరింపవయ్య నారద కరుణన్. 93
వ. అనిన నారదుం డిట్లనియె. 94
ఉ. అంచిత మైన ధర్మచయ మంతయుఁ జెప్పితి వందులోన నిం
చించుక గాని విష్ణుకథ లేఁ్పడఁ జెప్పవు ధర్మముల్ ప్రపం
చించిన మెచ్చునే గుణవిశేషము లెన్ననఁ గాక నీకు నీ
కొంచెము వచ్చుఁ జెల్ల హరిఁ గోరి నుతింపవి నార్యపూజితా. 95
మ. హరినామస్తుతి సేయుకావ్యము సువర్ణాంభోజహంసావళీ
సుచిభాజిత మైనమానససరస్నాఘ్రిఁ వెలుంగొందు శ్రీ
హరినామస్తుతి లేనికావ్యము విచిత్రార్థాన్వితం బయ్యు శ్రీ
కర మై యుండ దయోగ్యదుర్మలినవాక్కోలగర్తాకృతిన్. 96
మ. అపశబ్దంబులఁ గూడియుఁ హరించరిత్రాలాపముల్ సర్వపా
పపరిత్యాగము. సేయుఁ గావున హరిఁ భావించుచుం బాడుచుఁ
జపముల్ సేయుచు వీనులఁ వినుచు నశ్రాంతంబుఁ గీర్తించుచుం

దఁసుల్ సాధులు ధన్యు లౌదురు గదా తత్త్వజ్ఞు చింతింపుమా. 97

వ. మునీంద్రా నిర్గతకర్తృం బై నిరుపాధికం బైనజ్ఞానంబు హరిభక్తి లేకున్న విశేషం బుగ శోభితంబు గాదు ఫలంబు గోరక కర్తృం బీశ్వరునకు సమర్పణంబు సేయ కున్న నది ప్రశస్తం బై యుండదు భక్తిహీనంబు లయినజ్ఞానవాచాకర్మకౌశ లంబులు నిరర్థకంబులు గావున మహానుభావుండవు యథార్థదర్శనుండవు సకల దిగంతధవళకీర్తివి సత్యరతుండవు ధృతవ్రతుండవు నగు నీవు నిఖిలబంధమో చనంబుకొఱకు వాసుదేవునిలీలావిశేషంబులు భక్తితోడ వర్ణింపుము హరి వర్ణనంబు సేయక ప్రకారాంతరంబున నర్థాంతరంబులు వివక్షించి తద్వివక్షా కృతరూపనామంబులంజేసి పృథగ్దర్శనుం డైనవానిమతి పెనుగాలిచేతం ద్రిప్పం బడి తప్పం జను నావచందంబున నెలవు నేర నేరదు కామ్యకర్మంబులందు రా గంబు గలప్రాకృతజనులకు నియమించినధర్మంబులు సెప్పి శాసకుండ వగునీ నడవడి దగ దది యెట్లు లనిన వార లదియె ధర్మం బని జుగుప్సితంబు లగు కామ్యకర్మంబులు సేయుచుఁ దత్త్వజ్ఞానంబు మఱతురు గావున బుద్ధిమోహంబు జనియింపక తత్త్వప్రదుండ వై వ్యథావియోగంబు సేయు మని మఱియు ని ట్లనియె. 98

చ. ఎఱిఁగెదువాఁడు కర్మచయ మెల్లను మాని హరిస్వరూపముఁ
నెఱియ నెఱుంగుఁ దాను మది నేరుపుఁ జూపు గుణానురక్తుఁ డై
తెఱకువ లేక క్రుమ్మరుచు దేహధనాద్యభిమానయుక్తుఁ డై
యెఱుఁగనివానికిం దెలియ నీశ్వరలీల మునీంద్ర చెప్పుమా. 99

చ. తనకులధర్మముఁ విడిచి దానవవైరిపదారవిందముల్
పనివడి సేవసేసి పరిపాకము వొందక యెవ్వఁడేనిఁ జ
చ్చిన మఱుమేన నైన నది సిద్ధి వహించుఁ దదీయసేవఁ బా
సినఁ గులధర్మగౌరవము సిద్ధి వహించునె యెన్ని మేనులన్. 100

వ. అది గావున నెఱుక గలవాఁడు హరిసేవకుం బ్రయత్నంబు సేయం దగుఁ గాల క్రమంబున సుఖదుఃఖంబులు ప్రాప్తంబు లయినను హరిసేవ విడువం దగదు దానంజేసి యూర్ధ్వంబున బ్రహ్మపర్యంతంబుఁ గ్రింద స్థావరపర్యంతంబుఁ దిరుగు చున్న జీవులకు దుఃఖంబు లట్ల సుఖంబులుఁ బ్రాకృతకర్మాధీనంబులై సిద్ధించు నెయ్యది యొంద రా దట్టిమేలు సిద్ధించుకొఱకు హరిసేవ సేయ పలయు హరి సేవకుం డగువాఁడు జననంబు నొందియు ననున్యనిక్రియ సంసారంబునం జిక్కుండు క్రమ్మఱ హరిచరణస్మరణంబుఁజేయు భక్తిరసవశీకృతుండయి విడువ నిచ్చగింపండు మఱియును. 101

సీ. విష్ణుండు విశ్వంబు విష్ణునికంటెను వే ఱేమియును లేదు విశ్వమునకు
భవ వృద్ధి లయము లాపరమేశుచే నగు నీ వెఱుంగుదు గాదె సీముఖమున

నెఱిఁగింపఁబడ్డది యేకదేశమున నీ భువనభద్రమునకై పుట్టినట్టి
హరికళాజాతుండ వని విచారింపుము రమణతో హరిపరాక్రమము లెల్ల.
ఆ. వినుతిసేయు మీవు వినికియుఁ జదువును,దాన మతులనయముఁ దపము ధృతియుఁ
గలిమి కెల్ల ఫలము గాదె పుణ్యశ్లోకుఁ, గమలనాభుఁ బొగడఁ గలిగెనేని. 102

నారదునిపూర్వజన్మవృత్తాంతము

వ. మహాత్మా నేను బూర్వకల్పంబునం దొల్లిటిజన్మంబున వేదవాదులయింటిదాసికిం
బుట్టి పిన్ననాఁడు వారలచేఁ బనుపంబడి యొక్కవాన కాలంబునఁ జాతుర్మాస్యం
బున నేకస్థలనివాసంబుసేయ నిశ్చయించినయోగిజనులకుం బరిచర్యసేయుచోట.
క. ఓటమితో నెల్లప్పుడుఁ, బాటవమునఁ బనులు నేసి బాలురకడ కే
యాటలకుఁ బోక యొకజం, జాటంబును లేక భక్తి సలుపుదు ననఘా. 104
క. మంగళ మనుచును వారల, యొంగిలి భక్తింతు వాన కెండకు నోడక్
ముంగల నిలుతును నియతిని, వెంగలిక్రియఁ జనుదు నురువివేకముతోడన్. 105
వ. ఇట్లేను వర్షాకాలశరత్కాలంబులు సేవించితి వారును నాయందుఁ గృపసేసిరంత.
శా. వారల్ కృష్ణచరిత్రముల్ చదువఁగా వర్ణింపఁగాఁ బాడఁగా
నారావంబు సుధారసప్రతిమ మై యశ్రాంతమ్ వీనులం
దోరం బై పరిపూర్ణ మైన మది సంతోషించి నే నంతటం
బ్రారంభించితి విష్ణుసేవ కితర ప్రారంభదూరుండ నై. 107
వ. ఇట్లు హరిసేవారతిం జేసి ప్రపంచాతీతుండనై బ్రహ్మరూపకుండనయిననాయందు
స్థూలసూక్ష్మం బయినయీశరీరంబు నిజమాయాకల్పితం బని యమ్మహాత్ము
లగు యోగిజనులమూలంబున రజస్తమోగుణపరిహారిణి యయినభక్తి సంభ
వించె నంతఁ జాతుర్మాస్యంబు నిండినయోగిజనులు యాత్రసేయువారలై
రివ్విధంబున. 108
మ. అపచారంబులు లేక నిత్యపరిచర్యాభక్తియుక్తుండ నై
చపలత్వంబును మాని నేఁ గొలువఁగా సంప్రీతు లై వారు ని
ష్కపటత్వంబున దీనవత్సలతోఁ గారుణ్యసంయుక్తు లై
యుపదేశించిరి నాకు నీశ్వరరహస్యోదారవిజ్ఞానమున్. 109
వ. ఏనును వారియుపదేశంబున వాసుదేవునిమాయానుభావంబుఁ దెలిసితి నీశ్వరుని
యందు సమర్పితం బయిన కర్మంబు తాపత్రయంబు మానుప నౌషధం బగు
నేద్రవ్యంబువలన నేరోగంబు జనియించె నాద్రవ్యం బారోగంబు మానుప
నేరదు ద్రవ్యాంతరంబులచేత నైనచికిత్స మానుప నోపు నవ్విధంబునఁ గర్మం
బులు సంసారహేతుకంబు లయ్యి నీశ్వరార్పితంబు లై తామ తమ్ముఁ జెఱుచు
కొన నోపి యుండు నీశ్వరునియందుఁ జేయంబడుకర్మంబు విజ్ఞానహేతుకం బై
యీశ్వరసంతోషణంబును భక్తియోగంబునుం బుట్టించు నీశ్వరశిక్షణంజేసి

కర్మంబులు సేయువారలు కృష్ణగుణనామవర్ణనస్మరణంబులు సేయుదురు ప్రణవ
పూర్వకంబులుగా వాసుదేవ ప్రద్యుమ్న సంకర్ష ణానిరుద్ధమూ ర్తినామంబులు
నాలుగు భ క్తిం బలికి నమస్కారంబు సేసి మంత్రమూ ర్తియు మూ ర్తిమూ
న్యుండు నయిన యజ్ఞపురుషుం బూజించుపురుషుండు సమ్యగ్దర్శనుం డగు. 110

క. ఏ నివ్విధమునఁ జేయఁగ, దానవకులవైరి నాకుఁ దలయం దతివి
జ్ఞానము నిచ్చెను మదనుష్ఠానము నాతఁ డెఱుఁగు నీవు సలుపుము దీనిన్. 111

క. మునికులములోన మిక్కిలి, వినుకులు గడవాఁడ వీవు విభుకీర్తులు నీ
వనుకూలతఁ బొగడుము విను, జనములకుఁ దుగిఖ మెల్ల శాంతిం బొందన్. 112

వ. ఇట్లు నారదుజన్మకర్మంబులు విని క్రమ్మఱి వ్యాసుం డి ట్లనియె. 113

మ. వినుమాభిక్షులు నీకు నిట్లు కరుణఁ విజ్ఞానముం జెప్పి పో
యిన బాల్యంబున వృద్ధభావమున నీ కేరీతిసంచారముల్
సనె నీ కిప్పుడు పూర్వకల్పమతి యేజాడం బ్రదీపించెఁ ద
త్తనువుం బాసినచంద మెట్లు చెపుమా దాసీసుతత్వంబుతోన్. 114

వ. అని ఇట్లు వ్యాసుం డడిగిన నారదుం డి ట్లనియె దాసీపుత్రుండ నయినయేను
భిక్షులవలన హరిజ్ఞానంబు గలిగి యున్నంత. 115

సీ. మమ్మునేలినవారిమందిరంబునఁ గలపనులెల్లఁ గ్రమమున భ క్తిఁ జేసి
తనపరాధీనతఁ దలఁపదు సొలసితి నలసితి నాఁకొంటి ననుచు వచ్చి
మాపును రేపును మాతల్లి మోహంబు సొంపార ముద్దాడుఁ జుంచు దువ్వు
దేహంబు నివురు మోదించుఁ గౌఁగిటఁ జేర్చు నర్మిలి న న్నిట్టు లరసి మనుప
ఆ. నేను విడిచి పోక యుంట నుండితి నయ్య, మోహిఁగాక యెఱుక మోసపోక
మాఱుచింత లేక మూని నై యేనేండ్లు, వాఁడ నగుచు గొన్ని వాసరములు.

క. సదనము వెలువడి తెరువునఁ, జెదరక మాతల్లి రాత్రిఁ జీఁకటివేళ
మొదవుం బిదుకఁగ నొకఫణి, పదభాగముఁ గఱచెఁ ద్రొక్కఁబడి మునినాథా.

క. నీలాయతభోగఫణ, వ్యాళానలవిషమహోగ్రవహ్నిజ్వాలా
మాలావినిపాతిత యై, వ్రాలెఁ ననుఁ గన్నతల్లి వసుమతిమీఁదన్. 118

ఉ. తల్లి ధరిత్రిపై నొఱిగి తల్లడపాటునఁ జెంది చిత్తముం
బల్లటిలంగఁ బ్రాణములు వాసినఁ జూచి కలంగ కేను నా
యుల్లములోన మోహరుచి నొందక సంగము వాసె మేలు రా
జిల్లెఁ నటంచు విష్ణుపదచింత యొనర్పఁగ బుద్ధిఁ జేర్చుచున్. 119

వ. ఉత్తరాభిముఖుండ నై యేను వెడలి జనపదంబులుఁ బురంబులుఁ బట్టణంబులు
గ్రామంబులుఁ బల్లెలు మందలుఁ గిరాతపులిందనివాసంబులు వనంబులు నుప
వనంబులుఁ జిత్రధాతువిచిత్రితంబు లయిన పర్వతంబులు సమదకరికరవిదళిత
శాఖలుగల శాఖులు నవారితనివారితపథికజనశ్రమాతిరేకంబు లై న తటాకంబులు

బహువిధవిహంగనినదమనోహరంబులై వికచారవిందమధుపానపరవశపరిభ్రమ
ద్భ్రమరసుందరంబులైన సరోవరంబులు దాఁటి చనుచు క్షుత్పిపాసాసమేతుండ
నై యొక్కనదీహ్రదంబునఁ గ్రుంకు లిడి శుచినై నీరు ద్రావి గతశ్రముండనై.

క. సాలావృక కపి భల్లుక, కోలేభ లులాయ శల్య ఘూక శరభ శా
ర్దూల శశ గవయ ఘుడ్గ, వ్యాళాజగరాదిభయదవనమధ్యమునన్. 121

వ. దుస్తరంబు లైనసీలవేణుకీచకగుల్మలతాగహ్వరంబులపొంత నొక్కరావిప్రాని
డగ్గఱఁ గూర్చుండి యే విన్నచందంబున నాహృదయగతుం బరమాత్మస్వరూపు
హరిం జింతించితి. 122

శా. ఆనందాశ్రులు గన్నులఁ వెడల రోమాంచంబుతోఁ దత్పద
ధ్యానారూఢుఁడ నైన నాతలఁపులో నద్దేవుఁడుం దోఁచె నే
నానందాబ్ధిగతుండ నై యెఱుఁగ లే నైతిఁ ననున్నీశ్వరుఁ
నానాశోకహ మైన యత్తనువు గానఁ లేక యట్లుంతటన్. 123

వ. లేచి నిలుచుండి క్రమ్మఱ నద్దేవుని దివ్యాకారంబుఁ జూడ నిచ్ఛించుచు హృద
యంబున నిలుపుకొని యాతురుండనుంబోలెఁ జూచియుం గాన లేక నిర్మను
ష్యం బైన వనంబునం జరియించు చున్న నన్ను నుద్దేశించి వాగగోచరుం
డైన హరి గంభీరమధురంబు లైన వచనంబుల శోకం బుపశమింపం జేయు
చందంబున ని ట్లనియె. 124

ఉ. ఏల కుమార శోషిలఁగ నీజననంబున నన్నుఁ గానఁగాఁ
జాలవు నీవు కామముఖషట్కము నిర్దళితంబు సేసి ని
ర్మూలితకర్ముఁ డైనమునిముఖ్యుఁడు గాని కుయోగి గానఁగాఁ
జాలఁడు నీదుకోర్కి కొనసాగుటకై నిజమూర్తిఁ జూపితిన్. 125

క. నావలనికోర్కి యూరక, పోవదు విడిపించు దోషపుంజములను మ
త్సేవం బుట్టును వైళమ, భావింపఁగ నాదుభక్తి బాలక వింటే. 126

క. నాయందుఁ గలుగునీమఱి, వాయదు జన్మాంతరమున బాలక నీ వీ
కాయంబు విడిచి మీఁదట, మాయనుమతిఁ బుట్టఁగలవు మద్భక్తుఁడ వై. 127

మ. విను మీసృష్టి లయంబు నొంది యుగముల్ వే యైనకాలంబు యా
మిని యై పోయెడిఁ బోవఁగాఁ గలుగుఁ జూ మీఁదం బునస్సృష్టి యం
చు నిరూఢస్మృతితోడఁ బుట్టెదవు నిర్దోషుండ వై నాకృపా
ఘనతం జెందెదు శుద్ధసాత్త్వికులలోఁ గణ్యుండ వై యర్భకా. 123

వ. అని యి ట్లాకాశంబు మూర్తియు ఋగ్వేదాదికంబు నిశ్వాసంబునుగా నొప్పి
సర్వనియామకం బైన మహాభూతంబు వలికి యూర కున్న నేను మస్తకంబు
వంచి మ్రొక్కి తత్కరుణకు సంతసించుచు మదంబు దిగనాడి మచ్చరంబు విడిచి
కామంబు నిర్జించి క్రోధంబు వర్జించి లోభమోహంబుల వెడల నడిచి సిగ్గు

విడిచి యనంతనామంబులు పఠించుచుఁ బరమభద్రంబు లయిన తచ్చరిత్రంబు లం జింతించుచు నిరంతరసంతోషుండ నై కృష్ణుని బుద్ధి నిలిపి నిర్మలాంతఃకరణం బులతోడ విషయవిరక్తుండ నై కాలంబున కెదురు సూచుచు భూమిం దిరుగుచు నుండునంతం గొంతకాలంబునకు మెఱుంగు మెఱసిన తెఱంగున మృత్యువ దోఁచినం బంచభూతమయం బయి కర్మస్వరూపం బై నపూర్వదేహంబు విడిచి హరి కృపావశంబున శుద్ధసత్త్వమయం బైనభాగవతదేహంబు సొచ్చితి నంతం బ్రై లోక్యంబు సంహరించి ప్రళయకాలపయోరాశిమధ్యంబున శయనించు నారా యణమూర్తియందు నిదురవోవ నిచ్ఛగించుబ్రహ్మనిశ్వాసంబువెంట నతనిలో పలం బ్రవేశించితి నంత సహస్రయుగపరిమితం బయినకాలంబు సనిన లేచి లోకం బులు సృజియింప నుద్యోగించుబ్రహ్మప్రాణంబువలన మరీచిముఖ్యు లగుమును లును నేనును జన్మించితిమి యందు నఖండితబ్రహ్మచర్యుండ నై యేను మూఁడు లోకంబుల బహిరంతరంబులందు మహావిష్ణునియనుగ్రహంబున నడ్డంబు లేక యీశ్వరదత్తయై బ్రహ్మాభివ్యంజకంబు లైన సప్తస్వరంబులు దమయంతన మ్రోయుచున్న యీవీణాలాపనరతిం జేసి నారాయణకథాగానంబు సేయుచుఁ జరియించు చుండుదుఁ. 129

ఆ. తీర్థపాదుఁ డయినదేవుండు విష్ణుండు, దనచరిత్ర మేను దవిలి పాడఁ
జీరఁబడ్డవానిచెలువున నేతెంచి, ఘనుఁడు నామనమునఁ గాన వచ్చు. 130

క. వినుమీ సంసారం బను, వననిధిలో మునిఁగి కర్మవాంఛలచే వే
దనఁ బొందెడువానికి వి,ష్ణునిగుణవర్ణనము తెప్ప సుమ్ము మునీంద్రా. 131

చ. యమనియమాదియోగముల నాత్మ నియంత్రిత మయ్యుఁ గామరో
షములఁ బ్రచోదితంబ యగు భ్రాంతి వహింపదు విష్ణునేవచేఁ
గ్రమమున భ్రాంతి గైకొనినకైవడి నామశరీరజన్మక
ర్మములరహస్య మెల్ల మునిమండన చెప్పితి నీవు గోరినన్. 132

వ. అని యిట్లు భగవంతుం డగునారదుండు వ్యాసమునీంద్రుని వీడ్కొని వీణ వాయించుచు యదృచ్ఛామార్గంబునం జనియె ననిసూతుం డిట్లనియె. 133

క. వాయించు వీణ నెప్పుడు, మ్రోయించు ముకుందగీతములు జగములకుం
జేయించు జెవులపండువు, మాయించు నఘాళి నిట్టిమతి మతి గలఁడే. 134

వ. అని నారదుం గొనియాడిన సూతునిం జూచి నారదుమాటలు విన్నవెనుక భగ వంతుం డైనబాదరాయణుం డేమిసేసె నని శౌనకుం డడిగిన సూతుం డిట్లనియె బ్రహ్మదేవత్య యైన సరస్వతిపడమటితీరంబున ఋషులకు సత్త్రకర్మవర్ధనం బై బదరీతరుషండమండితం బయి శమాద్యాప్తాసం బనం బ్రసిద్ధం బగు నాశ్రమంబు గల దందు జలంబుల వార్చి కూర్చుండి వ్యాసుండు దనమది దిరంబు సేసికొని భక్తియుక్తం బయిన చిత్తంబునం బరిపూర్ణం డయిన యీశ్వరుం గాంచి

యీశ్వరాధీనమాయావృతం బైన జీవునిసంసారంబుఁ గని జీవుండు మాయచేత మోహితుం డయి గుణవ్యతిరిక్తుం డయ్యు మాయాసంగతిం దాను త్రిగుణాత్మకుం డని యభిమానించుచుఁ త్రిగుణాత్మాభిమానంబునం గర్తయు భోక్తయు ననుననర్థంబు నొందు ననియు నయ్యనర్థంబునకు నారాయణభక్తియోగంబు గాని యుపశమనంబు వేఱొకటి లే దనియు నిశ్చయించి. 135

మ. అవనీచక్రములోన నేపురుషుఁ డేయామ్నాయముక్తి విన్న మా
ధవుపై లోకశరణ్యపై భవములం దప్పింపఁగాఁ జాలుభ
క్తివిశేషంబు జనించు నట్టిభువనశ్రేయంకరం బైనభా
గవతామ్నాయము బాదరాయణుఁడు దాఁ గల్పించె నేర్పొప్పఁగన్. 136

వ. ఇట్లు భాగవతంబు నిర్మించి మోక్షార్థియైన శుకునిచేఁ జదివించె నని చెప్పిన విని శౌనకుండు నిర్వాణతత్పరుండును సర్వోపేక్షకుండును నైన శుకయోగి యేమిటికి భాగవతం బభ్యసించె ననవుడు సూతుం డి ట్లనియె. 137

క. ధీరులు నిరపేక్షులు నా, త్మారాములు నైనమునులు హరిభజనము ని
ష్కారణము చేయు చుందురు, నారాయణుఁ డట్టివాఁడ నవ్యచరిత్రా. 133

క. హరిగుణవర్ణనరతుఁ డై, హరితత్పరుఁ డైనబాదరాయణి శుభత
త్వరతం బఱించెఁ ద్రిజగ, ద్వరమంగళ మైన భాగవతనిగమంబున్. 139

క. నిగమములు వేయుఁ జదివిన, సుగమంబులు గావు ముక్తిసుభగత్వంబుల్.
సుగమంబు భాగవత మను, నిగమంబుఁ బఠింప ముక్తినివసనము బుధా. 140

అర్జునుండు పుత్రశోకాతి యగునశ్వత్థామ నవమానించుట

వ. అని పలికి రాజర్షి యైనపరీక్షిన్మహారాజుజన్మకర్మముక్తులును బాండవులమహా
ప్రస్థానంబును కృష్ణకథోదయంబును జెప్పెదం గౌరవధృష్టద్యుమ్నాదుల
యుద్ధంబున వీరు లైనవారలు స్వర్గంబునకుం జనినవెనుక భీముగదాఘాతంబున
దుర్యోధనుండు దొడలు విఱిగి కూలిన నశ్వత్థామ దుర్యోధనునకుం బ్రియంబు
సేయువాఁ డై నిదురవోవుద్రౌపదీపుత్రులశిరంబులు ఖండించి తెచ్చి సమర్పించె
నది క్రూరకర్మం బని లోకులు నిందింతురు. 141

ఉ. బాలురచావు కర్ణములఁ బడ్డఁ గలంగి యలంగి యోరుపం
జాలక బాష్పతోయకణజాలము చెక్కుల రాల నేడ్చి పాం
చాలతనూజ నేలఁ బడి జాలిఁ బడం గని యెత్తి మంజువా
చాలతఁ జూపుచుం జికురజాలము దువ్వుచుఁ గ్రీడి యి ట్లనున్. 142

మ. ధరణీశాత్మజ నీవు వీకు వగవఁ ధర్మంబె యాద్రౌణి ని
ష్కరుణుం డై విదళించె బాలకుల మద్ధాండీవనిర్ముక్తభీ
కరబాణంబుల నేఁడు వానిశిరమున్ ఖండించి నేఁ దెత్తుఁ ద

చ్చిరముం ద్రొక్కి జలంబు లాడు మిచట్ల శీతాంశుబింబాననా. 143

వ. అని యి ట్లొడంబఱిచి తనకు మిత్రుండును సారథియు నైనహరి మే లనుచుండం గవచంబు దొడిగి గాండీవంబు ధరియించి కపిధ్వజుం డై గురుసుతునివెంట రథంబు దోలించిన. 144

శా. తన్నుం జంపెద నంచు వచ్చు విజయున్ దర్శించి తద్ధాత్రిణి యా
పన్నుం డై శిశుహంత గావున నిజప్రాణేచ్ఛ బాఱెన్ వడిన్
ము న్నాబ్రహ్మ మృగాకృతిం దనయకున్ మోహించి క్రీడింప నా
సన్నుం డౌహరుఁ జూచి పాఱుపగిదిన్ సర్వేంద్రియభ్రాంతితోన్. 145

వ. ఇ ట్లోపినంతదూరంబు బరువిడి వెనుకఁ జూచి రథతురగంబు లలయుటఁ దెలిసి నిలిచి ప్రాణరక్షణంబునకు నొం డుపాయంబు లేమి నిశ్చయించి జలంబుల వార్చి ద్రోణనందనుండు సమాహితచిత్తుం డై ప్రయోగంబ కాని యుపసంహారంబు నేరకయుఁ ప్రాణసంరక్షణార్థంబు పార్థునిమీఁద బ్రహ్మశిరోనామకాస్త్రంబుం బ్రయోగించిన నది ప్రచండతేజంబున దిగంతరాళంబు నిండి ప్రాణిభయంకరం బై తోఁచిన హరికి నర్జునుం డి ట్లనియె. 146

సీ. పద్మలోచన కృష్ణ భక్తాభయప్రద వినుము సంసారాగ్ని వేఁచుచున్న
జనులసంసారంబు సంహరింపఁగ నీవు దక్క నన్యులు లేరు దలఁచి చూడ
సాక్షాత్కరించిన సర్వేశ్వరుండవు ప్రకృతికి నవ్వలి ప్రభుఁడ వాద్య
పురుషుండ వగు నీవు బోధముచే మాయ నడఁతువు నిశ్శ్రేయసాత్మయందు
ఆ. మాయచేత మునిఁగి మనువారలకుఁ గృప, నేసి ధర్మముఖ్యచిహ్నమయిన
శుభము నేయు దీవు సుజనుల నవనిలోఁ, గావఁ బుట్టుదువు జగన్నివాస. 147

క. ఇది యొక తేజము భూమియుఁ, జదలును దిక్కులును నిండి సర్వంకష మై
యొదు రై వచ్చుచు నున్నది, విదితముగా నెఱుఁగఁ జెప్పవే దేవేశా. 148

వ. అనిన హరి యి ట్లనియె. 149

శా. జిహ్మత్వంబునఁ బాతకి ద్రోణజుఁడు దుశ్శీలుండు ప్రాణేచ్ఛమై
బ్రహ్మాస్త్రం బడె యేసె వచ్చె నిదె తద్బాణాగ్ని బీభత్స నీ
బ్రహ్మాస్త్రంబునఁ గాని దీని మరలింపఁ రాదు సంహార మీ
బ్రహ్మోపత్య మెఱుంగఁ డేయుము వడిన్ బ్రహ్మాస్త్రముఁ దీనిపై. 150

వ. అనిన నర్జునుండు జలంబుల వార్చి హరికిం బ్రదక్షిణంబు వచ్చి ద్రోణనందనుం డేసిన బ్రహ్మాస్త్రంబుమీఁదఁ దన బ్రహ్మాస్త్రంబుం బ్రయోగించిన. 151

మ. అవనివ్యోమములందు నిండి తమలో నా రెండు బ్రహ్మాస్త్రముల్
రవివహ్న్యద్యుతిఁ బోరుచుం ద్రిభువనత్రాసంబు గావింపఁగా
వివశభ్రాంతి యుగాంతమో యని ప్రజల్ వీక్షింప నావేళ మా
ధవునాజ్ఞన్ విజయుండు సేసె విశిఖద్వంద్వోపసంహారమున్. 152

వ. ఇ ట్లస్త్రద్వ్యయంబు నుపసంహరించి ధనంజయుండు ద్రోణనందనుం గూడ నరిగి పట్టుకొని రోషారుణితలోచనుం డై యాజ్ఞకుండు రజ్జుపుష బంధవ్రం గట్టిసచం దంబున బంధించి శిబిరంబుకడకుం గొని చని హింసింతు నని తిగిచినం జూచి హరి యి ట్లనియె. 153

ఉ. మాఱుపడంగ లేనియసమర్థుల సుప్తుల నస్త్రవిద్యలం
దేఱినిపిన్నపాపల వధించె నిశీథమునందుఁ గ్రూరుఁ డై
పాఱుఁడె వీఁడు పాతకుఁడు ప్రాణిభయంబున వెచ్చ నూర్చుచుం
బాఱెడివీనిఁ గావకు కృపాఘతి నర్జున పాపవర్జనా. 154

చ. వెఱిచినవాని దైన్యమున వేదుఱు కొందినవాని నిద్ర మై
మఱిచినవాని సౌఖ్యమున మద్యముఁ ద్రావినవాని భగ్నుఁ డై
పఱిచినవాని సాధుజడభావమువానిని గావు మంచు వా
చఱిచినవానిఁ గామినులఁ జంపుట ధర్మము గాదు ఫల్గునా. 155

శా. స్వప్రాణంబుల నెవ్వఁడేనిఁ గరుణాసంగంబు సాలించి య
న్యప్రాణంబులచేత రక్షణము నేయఁ వాఁ డధోలోకదుర్గ
ప్రాప్తుం డగు రాజదండమున సత్కల్యాణుఁ డౌ నైన నీ
విప్పుం దండితుఁ జేయు మేటికి మహావిభ్రాంతిచే నుండఁగన్. 156

వ. అని యివ్విధంబునఁ గృష్ణుం డానతిచ్చిన బ్రాహ్మణుండు కృతాపరాధుం డయ్యశ్వత్థాముండు గాఁ డసుధర్మంబుఁ దలంచి చంపక ద్రుపదరాజపుత్రికిం దనచేసిన ప్రతిజ్ఞం దలంచి బద్ధుం డైనగురునందనుం దోడ్కొని కృష్ణుండు సారథ్యంబు సేయ శిబిరంబుకడకు వచ్చి. 157

క. సురరాజసుతుండు చూపెను, దురవధినుతశోకయుతకు ద్రుపదునిసుతకుం
బరిచలితాంగశ్రేణిం, బరుషమహాపాశబద్ధపాణిఁ ద్రౌణిఁ.

◆ ద్రౌపది యశ్వత్థామను జూచి సంభాషించుట ◆

వ. ఇ ట్లర్జునుండు దెచ్చి చూపిన బాలవధజనితలజ్జాపరాఙ్ముఖుం డై నకృపికొడుకుం జూచి మ్రొక్కి సుస్వభావ యగు ద్రౌపది యి ట్లనియె. 159

మ. పరఁగ నీమగవార లందఱును ముక్త బాణప్రయోగోపసం
హరణాద్యాయుధవిద్య లన్నియును ద్రోణాచార్యుచే నభ్యసిం
చిరి పుత్రాకృతి నున్న ద్రోణుఁడవు నీచిత్తంబులో లేశముం
గరుణాసంఘము లేక శిష్యసుతులఁ ఖండింపఁగాఁ బాడియే. 160

క. భూసురుఁడవు బుద్ధిదయా, భాసురుఁడవు శుద్ధవీరభటసందోహా
గ్రేసరుఁడవు శిశుమారణ, మాసురకృత్యంబు ధర్మ మగునే తండ్రీ. 161

శా. ఉద్వేకంబున రారు శస్త్రధరు లై యుద్ధావనిఁ లేరు కిం

చిద్రోహంబును నీకుఁ జేయరు బలోత్సేకంబుతోఁ జీకటిఁ
భద్రాకారులఁ బిన్న పాపల రణప్రౌఢక్రియాహీనులన్
నిద్రాసక్తుల సంహరింప నకటా నీచేతు లెట్లాడెనో. 162

ఉ. అక్కట పుత్రశోకజనితాకులభారవిషణ్ణచిత్తనై
పాక్కుచు నున్నభంగి నినుఁ బోరఁ గిరీటి నిబద్ధుఁ జేసి నేఁ
డిక్కడ కీడ్చి తెచ్చుట సహింపని దై భవదీయమాత నేఁ
డెక్కడ నిట్టిశోకమున నేక్రియ నేడ్చుచు బొక్కుచున్నదో. 163

వ. అని కృష్ణార్జునులం జూచి యి ట్లనియె 164

ఉ. ద్రోణునితో శిఖం బడక ద్రోణకుటుంబిని యున్న దింట న
ప్తీణతనూజశోకవివశీకృత నై విలపించుభంగి నీ
ద్రాణిఁ దెవల్చి తెచ్చుటకు దైన్యము నొందుచు నెంత పాక్కునో
ప్రాణవియుక్తుఁ డైన నతిపాపము బ్రాహ్మణహింస మానరే.

క. భూపాలకులకు విప్రులఁ, గోపింపం జేయఁ దగదు కోపించినఁ ద
త్కోపానలంబు మొదలికి, భూపాలాటవులఁ గాల్చు భూకంపముగాన్. 166

వ. అని యిట్లు ధర్మ్యంబును సకరుణంబును నిర్వ్యళీకంబును సమంజసంబును శ్లాఘ్యంబునుంగాఁ బలుకు ద్రౌపదిపలుకులకు ధర్మనందనుండు సంతసిల్లె నకుల సహదేవ సాత్యకి ధనంజయ కృష్ణులు సమ్మతించిరి సమ్మతింపక భీముండి ట్లనియె.

చ. కొడుకులఁ బట్టి చంపె నని కోపము నొందదు బాలఘాతుకున్
విడువు మటంచుఁ జెప్పెడిని వెట్టిది ద్రౌపది వీఁడు విప్రుఁడే
విడువఁగ నేల చంపుఁ డిటు వీనిని మీరలు సంప రేని నా
పిడికిటిపోటునన్ శిరము భిన్నము నేసెదఁ జూడుఁ డిందఱున్. 168

వ. అని పలికిన నశ్వత్థామకు ద్రౌపది యడ్డంబు వచ్చె భీమునిసంరంభంబు సూచి హరి చతుర్భుజుం డయి రెండుచేతుల భీముని వారించి కడమ రెంటను ద్రుపదపుత్రికను దలంగించి నగుచు భీమున కి ట్లనియె. 169

ఉ. అవ్యుఁడు గాఁడు వీఁడు శిశుహంత దురాత్మకుఁ డాతతాయి హం
తవ్యుఁడు బ్రహ్మబంధుఁ డగుఁ దప్పదు నిక్కము బ్రాహ్మణో నహ
న్తవ్య యటంచు వేదము శ్రుతం బగుఁ గావున ధర్మదృష్టిఁ గ
ర్తవ్యము వినిఁ గాచుట యథాస్థితిఁ జూడుము పాండవోత్తమా. 170

వ. అని సరసాలాపంబు లాడి పవననందను నొడంబఱచి యర్జునుం జూచి ద్రౌప దికి నాకు భీమసేనునకు సమ్మతంబుగ మున్ను నీచేసినప్రతిజ్ఞయు సిద్ధించునట్లు నాపంపు నేయు మని నారాయణుం డానతిచ్చిన నర్జునుండును దదనుమతం బున. 171

శా. విశ్వస్తుత్యుఁడు శక్రసూనుఁడు మహావీరుండు ఘోరాసిచే

నశ్వత్థామశిరోజముల్ దటిగి చూడాంతర్మహారత్నమున్
శశ్వత్కీర్తి వెలుంగఁ బుచ్చుకొని పాశ వ్రాతబంధంబులన్
విశ్వాసంబున నూడ్చి త్రోచె శిబిరోర్వీభాగముం బాసి పోన్. 172

క. నిబ్బరపుబాలహంతయు, గొబ్బునఁ దేజంబు మణియుఁ గోల్పడి నతుఁ డై
ప్రబ్బినవగచే విప్పిఁడు, సిబ్బితితో నొడలిగబ్బు సెడి వడిఁ జనియెన్. 173

ఆ. ధనముఁ గొనుట యొండెఁ దల గొఱుగుట యొండె
నాలయంబు వెడల నడుచు టొండెఁ
గాని చంపఁ దగినకర్మంబు సేసినఁ
జంపఁ దగదు విప్రజాతిఁ బతికి. 174

వ. ఇ ట్లశ్వత్థామం బ్రాణావశిష్టుం జేసి వెడల నడిచి పాండవులు పాంచాలీసహితు లై పుత్రులకు శోకంచి మృతు లైన బంధువుల కెల్ల దహనాదికృత్యంబులునేసి యుదకప్రదానంబు నేయుకొఱకు స్త్రీల ముందట నిడికొని గోవిందుండునుం దారును గంగకుం జని తిలోదకంబు వోసి క్రమ్మఱ విలపించి హరిపాదపద్మ జాతపవిత్రంబు లయినభాగీరథీజలంబుల స్నాతు లయి యున్నయెడం బుత్ర శోకాతురు లయినగాంధారీధృతరాష్ట్రులను గుంతీద్రౌపదులను జూచి మాధవుండు ముసీంద్రులుం దానును బంధుమరణశోకాతురు లయినవారలవగపు మానిచి మన్నించె నివ్విధంబున. 175

ఖా. పాంచాలీకబరీవికర్షణమహాపాపక్రతాయుష్కులం
జంచద్గర్వ్యుల ధార్తరాష్ట్రుల ననిం జంపించి గోవిందుఁ డి
ప్పించెఁ రాజ్యము ధర్మపుత్రునకుఁ గల్పించెఁ మహాఖ్యాతిఁ జే
యించెఁ మూఁడుతురంగమేధములు దేవేంద్రప్రభావంబునన్. 176

శ్రీకృష్ణుఁ డుత్తరాగర్భస్థుం డగునర్భకుని రక్షించుట

వ. అంత వాసుదేవుండు వ్యాసప్రముఖభూసురపూజితుం డయి యుద్ధవసాత్యకులు గొలువ ద్వారకాగమనప్రయత్నంబునం బాండవుల వీడ్కొ.ని రథారోహణంబు సేయుసమయంబునం దత్తఱపడుచు నుత్తర సనుదెంచి కల్యాణ గుణోత్తరుం డైనహరి కి ట్లనియె. 177

ము. ఇదె కాలానలతుల్య మైనవిశిఖం బేతెంచె దేవేశ నేఁ
డుదరాంతర్గతగర్భదాహమునకై యుగ్రప్రభ వచ్చు చు
న్నది దుర్లోక్యము మానుషశరణ మన్యం బేమియుఁ లేదు నీ
పదపద్మంబులె కాని యొం డెఱుఁగ నీబాణాగ్ని వారింపవే. 178

క. దుర్భరబాణానలమున, గర్భములో నున్నశిశువు ఘనసంతాపా
విర్భావంబునఁ బొరలెడి, నిర్భరకృపఁ గావవయ్య నిఖలస్తుత్యా. 179

క. చెల్లెలికోడల నీమే,నల్లుఁడు శత్రువులచేత హాతుఁ డయ్యెను సం
ఫుల్లారవిందలోచన, భల్లాగ్ని నడంచి శిశువు బ్రతికింపఁగ దే. 180

ఆ. గర్భమందుఁ గమలగర్భాండశతములు, నిముడుకొన వహించునీశ్వరేశ
నీకు నొక్కమానినీగర్భరక్షణ, మెంతబరువు నిర్వహింతు గాక. 18

వ. అనిన నాశ్రితవత్సలుం డగునప్పరమేశ్వరుండు సుభద్రకోడలిదీనాలాపంబు
లాలించి యిది ద్రోణనందనుండు లోక మంతయు నపాండవం బయ్యెడు మని
యేసిన దివ్యాస్త్రం బని యెఱింగె నంతఁ బాండవుల కభిముఖం బయి ద్రోణ
నందనదివ్యాస్త్రనిర్గతనిశితమార్గణంబులు డగ్గఁజేన బెగ్గడిలక వారును బ్రత్య
స్త్రంబు లంచితొని పెనంగుసమయంబున. 182

మ. తననేవారతిచింత గాని పరచింతాలేశమ్ము లేని స
జ్జనులం బాండుతనూజులఁ మనుచువాత్సల్యంబుతో ద్రోణనం
దనుబ్రహ్మాస్త్రము నడ్డపెట్టఁ బనిచెఁ ద్వైత్యారి సర్వారిసా
ధననిర్వక్రము రక్షితాఖిలసుధాంధశ్చక్రముం జక్రమున్. 183

మ. సకలప్రాణిహృదంతరాళముల భాస్వజ్జ్యోతి యై యుండు సూ
క్ష్మకళుం డచ్యుతుఁ డయ్యెడఁ విరటుచూల్ గర్భంబు దాఁ జక్రహ
స్తకుఁ డై వైష్ణవమాయఁ గప్పి కురుసంతానార్థి యై యడ్డమై
ప్రకటస్ఫూర్తి నడంచె ద్రోణతనయబ్రహ్మాస్త్రమఁ లీలతోన్. 184

వ. ఇట్లు ద్రోణతనయుం డేసినప్రతిక్రియారహితం బయినబ్రహ్మశిరం బనియెడి
దివ్యాస్త్రంబు వైష్ణవతేజంబున నిరర్థకం బయ్యె నిజమాయచే సకలలోకసర్గస్థితి
సంహారంబు లాచరించునట్టిహరికి ధరణీసురబాణనివారణంబు విచిత్రంబు గాదు
తత్స్వమయంబున సంతసించి పాండవపాంచాలీసహిత యై గొంతి గమనోన్ముఖుం
డయినహరిం జేర వచ్చి యి ట్లనియె. 185

కుంతీదేవి శ్రీకృష్ణుని నుతించుట

క. పురుషుం డాద్యుఁడు ప్రకృతికిఁ బరుఁ డవ్యయుఁ డఖిలభూతబహిరంతర్భా
సురుఁడును లోకనియంతయుఁ, బరమేశ్వరుఁ డైననీకుఁ బ్రణతు లగుహరీ. 186

వ. మఱియు జవనికమఱుపున నాట్యంబు సలుపునటునిచందంబున మాయాయవని
కాంతరాళంబున నిలుపంబడి నీమహిమచేఁ బరమహంసలు నివృత్తరాగ
ద్వేషులు నిర్మలాత్ములు నయినమునులకు నదృశ్యమానుండ వయి పరిచ్ఛిన్నుం
డవు గాని నీవు మాఢదృక్కులుఁ గుటుంబవంతులు నగుమాకు నెట్లు దర్శనీ
యుండ వయ్యెదు శ్రీకృష్ణ వాసుదేవ దేవకీనందన నందగోపకుమార గోవింద
పంకజనాభ పద్మమాలికాలంకృత పద్మలోచన పద్మసంకాశచరణ హృషీకేశ
భక్తియోగంబునం జేసి నమస్కరించెద నవధరింపుము. 187

సీ. తనయులతోడనే దహ్యమానం బగుజతుగృహంబునయందుఁ జావకుండఁ
గురురాజు వెట్టించు ఘోరవిషంబున మారుతపుత్రుండు మడియకుండ
ధార్తరాష్ట్రుఁడు సముద్ధతిఁ జీర లొలువంగ ద్రౌపదిమానంబు దలఁగకుండ
గాంగేయకుంభజకర్ణాదిఘనులచే నాబిడ్డ లసిలోన నలఁగకుండ
తే. విరటుపుత్రికకడుపులో వెలయుచూలు, ద్రోణనందనుశరవహ్నిఁ ద్రుంగకుండ
మతీయు రక్షించితివి పెక్కుమార్గములను, నిన్ను నేమని వర్ణింతు నీరజాక్ష.

మత్తకోకిల. బల్లిదుం డగుకంసుచేతను బాధ నొందుచు నున్నమీ
తల్లిఁ గాచినభంగిఁ గాచితి ధార్తరాష్ట్రులచేత నేఁ
దల్లడంబునఁ జిక్కకుండఁగఁ దావకీనగుణవ్రజం
బెల్ల సంస్తుతి సేసి చెప్పఁగ నెంతదాన జగత్పతీ. 189

క. జననము నైశ్వర్యంబును, ధనమును విద్యయును గలమదచ్ఛన్నులకిం
చనగోచరుఁ డగునిన్నున్, వినుతింపఁగ లేరు నిఖిలవిబుధస్తుత్యా. 190

వ. మఱియు భక్తధనుండును నివృత్తధర్మార్థకామవిషయుండును నాత్మారాముండును రాగాదిరహితుండును నైవల్యదానసమర్థుండును గాలరూపకుండును నియామకుండును నాద్యంతశూన్యుండును విభుండును సర్వసముండును సకల భూతనిగ్రహానుగ్రహకరుండును నైన నిన్నుఁ దలంచి నమస్కరించెద నవధరింపుము మనుష్యులవిడంబించుభవదీయవిలసనంబు నిర్ణయింప నెవ్వఁడు సమర్థుండు నీకుం బ్రియాప్రియులు లేరు జన్మకర్మశూన్యుండ వయిననీవు తిర్యగాదిజీవుల యందు వరాహాదిరూపంబులను మనుష్యులందు రామాదిరూపంబులను ఋషుల యందు వామనాదిరూపంబులను జలచరంబులయందు మత్స్యాదిరూపంబులను నవతరించుట లోకవిడంబనార్థంబుగాని జన్మకర్మసహితుండ వగుటం గాదు. 191

ఉ. కోపముతోడ నీవు దధికుంభము భిన్నము సేయు చున్న చో
గోపిక త్రాటఁ గట్టిన వికుంచితసాంజనబాష్పతోయథా
రాపరిపూర్ణవక్త్రముఁ గరంబులఁ బ్రాయుచు వెచ్చనూర్చుచుం
బాపఁడ వై నటించుట కృపాపర నామదిఁ జోద్య మయ్యెడిన్. 192

క. మలయమునఁ జందనముక్రియ, వెలయఁగ ధర్మజునికీర్తి వెలయించుటకై
యిలపై నభవుఁడు హరి యదు, కులమున నుదయించె నంద్రు గొంద ఱనంతా.

క. వసుదేవదేవకులు తా, పసగతి గతభవమునందుఁ బ్రార్థించిన సం
తరమునఁ బుత్రత నొందిరి, వసుధలమృతికంచుఁ గొందఱంద్రు మహాత్మా. 194

క. జలరాశినడుమ మునిఁగెడు, కలముక్రియఁ భూరిభారకర్మిత యగునీ
యిలఁ గావ నజుఁడు గోరినఁ, గలిగితి వని కొందఱంద్రు గణనాతీతా. 195

తే. మఱిచి యజ్ఞానకామ్యకర్మములఁ దిరుగు
వేదనాతురులకుఁ దన్నివృత్తిఁ జేయ

శ్రవణచింతనవందనార్చనము లిచ్చు
కొఱకు నుదయించి తండ్రు నిఁ గొంద అభవ. 196

మ. నినుఁ జింతించుచుఁ బొడుచుం బొగడుచుఁ నీదివ్యచారిత్రముల్
వినుచుం జూతురు గాక లోకు లితరాన్వేషంబులం జూతురే
ఘనదుర్జన్మపరంపరాహరణదక్షుం బై మహాయోగివా
గ్వినుతం బైనభవత్పదాబ్జయుగముఁ విశ్వేశ విశ్వంభరా. 197

వ. దేవా నిరాశ్రయుల మై భవదీయచరణారవిందంబు లాశ్రయించి నీవారలమైన
మమ్ము విడిచి విచ్చేయ నేల నీసకరుణావలోకనంబుల నిత్యంబును జూడవేని
యాదవసహితు లైనపాండవులు జీవునిం బోసినయింద్రియంబులచందంబునఁ
గీర్తిసంపదలు లేక తుచ్ఛత్వంబు నొందుదురు కల్యాణలక్షణలక్షితంబు లయిన
నీయడుగులచేత నంకితం బైనమదీయధరణీమండలంబు నీవు వాసిన శోభితంబు
గాదు నీకృపావీక్షణామృతంబున నిక్కడిజనపదంబులు గుసుమఫలభరితంబు
లై యోషధితరులతాగుల్మనదనదీసమేతంబు లై యుండు. 198

ఉ. యాదవులందుఁ బాండవులయందు నధీశ్వర నాకు మోహావి
చ్ఛేదము సేయుమయ్య ఘనసింధువుఁ జేరెడిగంగభంగి నీ
పాదసరోజచింతనముపై ననిశంబు మదీయబుద్ధి న
త్యాదరవృత్తితోఁ గదియునట్లుగఁ జేయఁగదయ్య యీశ్వరా. 199

శా. శ్రీకృష్ణా యదుభూషణా నరసఖా శృంగారరత్నాకరా
లోకద్రోహినరేంద్రవంశదహనా లోకేశ్వరా దేవతా
నీకబ్రాహ్మణగోగణార్తిహరణా నిర్వాణసంధాయకా
నీకున్ మ్రొక్కెదఁ బ్రోవవే భవలతల్ నిత్యానుకంపానిధీ. 200

వ. అని యిట్లు సకలభాషణంబుల నుతియించుగొంతిమాటకు నియ్యకొని గోవిం
దుండు మాయానిరూఢమందహాసవిశేషంబున మోహంబు నొందించి రథా
రూఢుండై కరినగరంబునకు వచ్చి కుంతీసుభద్రాదుల వీడ్కొని తనపురంబునకు
విచ్చేయ గమకించి ధర్మరాజుచేఁ గించిత్కాలంబు నిలువు మని ప్రార్థితుం డై
నిలిచె నంత బంధువధశోకాతురుం డయినధర్మజుండు నారాయణవ్యాస
ధౌమ్యాదులచేతఁ దెలుపంబడియుఁ దెలియక మోహితుం డై నిర్వివేకం బగు
చిత్తంబున ని ట్లనియె. 201

మ. తనదేహంబున కై యనేకమృగసంతానంబుఁ జంపించుదు
ర్జనుభంగిం గురుబాలకద్విజతనూజభ్రాతృసంఘంబు ని
ట్లనిఁ జంపించినపాపకర్మునకు రాజ్యాకాంక్షికిఁ నాకు హా
యనలక్షావధి నైన ఘోరనరకవ్యాసంగముల్ మానునే. 202

వ, మఱియుఁ బ్రజాపరిపాలనపరుం డయినరాజు ధర్మయుద్ధంబున శత్రువుల వధి

యించినం బాపంబు లే దని శాస్త్రవచనంబు గల దయిన నది విజ్ఞానంబుకొఱకు సమర్థంబు గాదు చతురంగంబుల ననేకాక్షౌహిణీసంఖ్యాతంబులం జంపించితి హతబాంధు లయినసతుల కేను జేసినద్రోహంబు దప్పించుకొన నేర్పు లేదు గృహస్థాశ్రమధర్మంబు లైనతురంగమేధాదియాగంబులచేతఁ బురుషుండు బ్రహ్మహత్యాదిపాపంబులవలన విడివడి నిర్మలుం డగు నని నిగమంబులు నిగమించుఁ బంకంబునఁ బంకిలస్థలంబునకు మద్యంబున మద్యభాండంబునకు శుక్తి సంభవింపనిచందంబున బుద్ధిపూర్వకజీవహింసనంబు లయినయాగంబులచేతం బురుషులకుఁ బాపబాహుళ్యంబ కాని పాపనిర్ముక్తి గా దని శంకించెద. 203

క. అని యిట్లు ధర్మసూనుఁడు, మొనసి నిరాహారభావమున దేవనదీ
తనయుఁడు గూలిన చోటికిఁ, జనియెఁ బ్రజాద్రోహపాపచలితాత్ముం డై. 204

ధర్మజుఁడు శ్రీకృష్ణసహితుం డై శరతల్పగతుం డైనభీష్మునికడ కేఁగుట

వ. అయ్యవసరంబునం దక్కినపాండవులును ఫల్గునసహితుం డైనపద్మలోచనుండును గాంచనసమంచితంబు లయినరథంబు లెక్కి ధర్మజుం గూడి చనిన నతండు గుహ్యకసహితుం డయినకుబేరునిభంగి నొప్పె నిట్లు పాండవులు పరిజనులు గొలువఁ బద్మనాభసహితులై కురుక్షేత్రంబున కేఁగి దివంబుననుండి నేలం గూలినదేవత లెఱుంగున సంగ్రామరంగపతితుం డైనగంగానందనునకు నమస్కరించి రంత బృహదశ్వ భరద్వాజ పరశురామ పర్వత నారద బాదరాయణ కశ్యపాంగిరస కౌశిక ధౌమ్య సుదర్శన శుక వసిష్ఠా ద్యనేక రాజర్షి దేవర్షి బ్రహ్మర్షులు శిష్యసమేతు లై చనుదెంచినం జూచి సంతసించి దేశకాలవిభాగావేది యైన భీష్ముండు వారలకుం బూజనంబు గావించి. 205

క. మాయాంగీకృతదేహుం, డై యఖిలేశ్వరుఁడు మనుజుఁ డైనాఁడని ప్ర
జ్ఞాయత్తచిత్తమున గాం, గేయుఁడు పూజనము సేసెఁ గృష్ణున్ జిష్ణున్. 206

వ. మఱియు గంగానందనుండు వినయప్రేమసుందరు లయిన పాండునందనులం గూర్చుండ నియోగించి మహానురాగజనితబాష్పసలిలసందోహాసమ్మిళితలోచనుండై యి ట్లనియె. 207

ఆ. ధరణిసురులుహరియు ధర్మంబు దిక్కు గా, బ్రదుకఁదలఁచి మీరు బహువిధముల
నన్నలార పడితి రాపత్పరంపర, లిట్టిచిత్రకర్మ మెందుఁ గలదు. 208

ఉ. సంతస మింత లేదు మృగశాపవశంబునఁ బాండుభూవిభుం
డంతము నొంది యుండ మిము నర్భకులం గొనివచ్చి కాంక్షతో
నింతలవారిఁ గాఁ బెనిచె నెన్నఁడు సౌఖ్యముపట్టు గాన దీ
గొంతి యనేకదుఃఖములఁ గుందుచు నుండును భాగ్య మెట్టిదో. 209

ఉ. వాయువశంబులై యెగసి వారిధరంబులు మింటఁ గూడుచుం

బాయుచు నుండుకైవడిఁ బ్రపంచము సర్వముఁ గాలతంత్ర మై
పాయుచుఁ గూడు చుండు నొకభంగిఁ జరింపదు కాల మన్నియుం
జేయుచుఁ నుండుఁ గాలము విచిత్రము దు స్తర మెట్టివారికిన్. 210

ఉ. రాజఁట ధర్మజుండు సురరాజసుతుండఁట ధన్వి శాత్రవో
ద్వేజక మైనగాండివము విల్లఁట సారథి సర్వభద్రసం
యోజకుఁ డైనచక్రి యఁట యుగ్రగదాధరుఁ డైనభీముఁ డ
య్యాజికిఁ దోడు వచ్చునఁట యాపద గల్గు టిదేమిచోద్యమో. 211

ఆ. ఈశ్వరుండు విష్ణుఁ డెవ్వాళ నెవ్వని, కేమి సేయుఁ బురుషుఁ డేమి యెఱుఁగు
నతనిమాయలకు మహాత్ములు విద్వాంసు, లడఁగి మెలఁగుచుండు రంధులగుచు.

వ. కావున దైవతంత్రం బైనపనికి వగవం బని లేదు రక్షకులు లేనిప్రజల రక్షింపఁ
బుండరీకాక్షుండు సాక్షాత్కరించిననారాయణుండు తేజోనిరూఢుండు గాక
యాదవులందు గూఢుం డై తనమాయచేత లోకంబుల మోహాతిరేకంబు
నొందించు నతనిరహస్యప్రకారంబుల భగవంతుం డైనపరమేశ్వరుం డెఱుంగు
మఱియు దేవర్షి యగునారదుండును భగవంతుం డగుకపిలమునియు నెఱుఁగు
దురు మీరు కృష్ణుండు దేవకీపుత్రుం డగుమాతు లేయుం డని తలంచి దూత
సచివసారథిబంధుమిత్రప్రయోజనంబుల నియమింతు రిన్నిటం గొఱంత లేదు
రాగాతిశూన్యుండు నిరహంకారుండు నద్వయుండు సమదర్శనుండు సర్వాత్మ
కుండు నయిన యీశ్వరునకు నతోన్నతభావమతివైషమ్యంబు లెక్కడివి లేవైన
భక్తవత్సలుండు గావున నేకాంతభక్తులకు సులభుం డై యుండు. 213

సీ. అతిభక్తి నెవ్వనియందుఁ జిత్తముఁ జేర్చి యివ్వనినామ మూహించి పొగడి
కాయంబు విడుచుచుఁ గామకర్మాదినిర్మూలనుం డై యోగి ముక్తి నొందు
నట్టి సర్వేశ్వరుం డఖిలదేవోత్తంసుఁ డెవ్వాళఁ బ్రాణంబు లేసు విడుతు
నందాఁక నిదె మహాహ్వుఁడై వికసితవదనారవిందుఁ డై వచ్చు నేఁడు [డు

తే. నాల్గుభుజములుఁ గమలాభనయనయుగము, నొప్పుఁగన్నులముందటనున్న వాఁ
డానవేశ్వర నాభాగ్యమహిమఁ జూడు, మేమి సేసితినో పుణ్య మితనిఁగూర్చి.

వ. అని యిట్లు ధనంజయసంప్రాపితశరపంజరుం డయినకురుకుంజరునివచనంబు
లాకర్ణించి మును లందఱు వినుచుండ ధర్మనందనుండు మందాకినీనందనువలన
నరజాతిసాధారణంబు లగుధర్మంబులును వర్ణాశ్రమధర్మంబులును రాగవైరా
గ్యోపాధులతోఁ గూడినప్రవృత్తినివృత్తిధర్మంబులును దానధర్మంబులును
రాజధర్మంబులును స్త్రీలధర్మంబులును శమదమాదికంబులును హరితోషణంబు
లగుధర్మంబులును ధర్మార్థకామమోక్షంబులును నానావిధోపాఖ్యానేతిహాసం
బులును సంక్షేపవిస్తారరూపంబుల నెఱింగె నంత రథికసహస్రంబులకు గమికాఁ
డైనభీష్ముండు స్వచ్ఛందమరణు లైన యోగీశ్వరులచేత వాంఛితం బగునుత్తరా

యణంబు సనుదెంచిన నది దనకు మరణోచితకాలం బని నిశ్చయించి. 215

శా. ఆలాపంబులు మాని చిత్తము మనీషాయత్తముం జేసి దృ
గ్జాలంబుఁ హరిమోముపైఁ బఱపి తత్కారుణ్యదృష్టిఁ విని
ర్ధూలీభూతశరవ్యథానిచయుఁ డై మోదించి భీష్ముండు సం
శీలం బొప్ప నుతించెఁ గల్మషగజశ్రేణీహరిఁ శ్రీహరిన్. 216

వ. ఇట్లు పీతాంబరధారియుఁ జతుర్భుజుండు నాదిపూరుషుండుఁ బరమేశ్వరుండు నగుహరియందు నిష్కామముండై విశుద్ధం బగుధ్యానవిశేషంబుచే నిరస్తదోషుం డగుచు ధారణాపతి యైనబుద్ధిని సమర్పించి పరమానందంబు నొంది ప్రకృతి వలన నైన సృష్టిపరంపరలఁ బరిహరించు తలంపున మందాకినీనందనుం డి ట్లనియె. 217

భీష్ముఁడు శ్రీకృష్ణుని స్తుతించుట

మ. త్రిజగన్మోహనశీలకాంతిఁ దను వృద్ధిపింపఁ బ్రాభాతనీ
రజబంధుప్రభ మైనచేలము పయిఁ రంజిల్ల నీలాలక
వ్రజసంయుక్తముఖారవింద మతిసేవ్యంబై విజృంభింప మా
విజయుం జేరెడువన్నెకాఁడు మది నావేశించు నెల్లప్పుడున్. 218

మ. హయరింఖాముఖధూళిధూసరపరిన్యస్తాలకోపేత మై
రయజాతశ్రమతోయబిందుయుతమై రాజిల్లు నెమ్మోముతో
జయముం బార్థున కిచ్చువేడ్కఁ జని నాశస్త్రాహతిం జాల నొ
చ్చియుఁ బోరించుమహానుభావు మదిలోఁ జింతింతు నశ్రాంతమున్. 219

మ. నరుమాటల్ విని నవ్వుతో నుభయసేనామధ్యమక్షోణిలోఁ
బరు లీక్షింప రథంబు నిల్పి పరభూపాలావళిం జూపుచుం
బరభూపాయువు లెల్లఁ జూపులన శుంభత్కాలి వంచించునీ
పరమేశుండు వెలుంగుచుండెడును హృత్పద్మాసనాసీనుఁ డై. 220

క. తనవారిఁ జంపఁ జాలక, వెనుకకుఁ బో నిచ్చగించువిజయునిశంకన్
ఘనయోగవిద్యఁ బాపిన, మునివంద్యునిపాదభక్తి మొనయుఁ నాకున్. 221

సీ. కప్పించి యెగసినఁ గుండలంబులకాంతి గగనభాగంబెల్లఁ గప్పికొనఁగ
నుఱికిన నోర్వక యుదరంబులో నున్న జగములవ్రేఁగున జగతి గదలఁ
జక్రంబుఁ జేపట్టి చనుదెంచురయమునఁ బై నున్నపచ్చనిపటము జాఱి
నమ్మితి నాలావు నగుఁబాటు సేయక మన్నింపు మని క్రీడి మరలఁ దిగువఁ
తే. గరికి లంఘించుసింహంబుకరణి మెఱసి, నేఁడు భీష్మునిఁ జంపుదు నిన్నుఁ గాతు
విడువుమర్జున యనుచు మద్విశిఖవృష్టిఁ, దెరలి చనుదెంచుదేవుండు దిక్కునాకు.

మ. తనకున్ భృత్యుఁడు వీనిఁ గాచుట మహాధర్మంబు వొమ్మంచు న
ర్జునసారథ్యము పూని పద్మములు చేఁ జోద్యంబుగాఁ బట్టుచున్

మునికోల వడిఁ బూన్చి ఘోటకముల మోదించి తాడించుచుఁ
జనుల మోహాము నొందఁ జేయుపరమోత్సాహం బ్రశంసించెదన్. 223

క. పలుకుల నగవుల నడపుల, నలుకల నవలోకనముల నాభీరవధూ
కులములమనములతాలిమి, కొలుకులు వదలించుఘునునిఁ గొలిచెద మదిలోన్.

ఆ. మునులు నృపులుఁజూడ మును ధర్మజునిసభా,మందిరమున యాగమండపమునఁ
బిత్రమహిమతోడఁ జెలువొందుజగదాది, దేవుఁ డమరు నాదుదృష్టియందు.225

మ. ఒకసూర్యుండు సమస్తజీవులకుఁ దా నొక్కొక్కఁ డై తోఁచుపో
లిక నేదేవుఁడు సర్వకాలము మహాలీల నిజోత్పన్నస
స్యకదంబంబులహృత్సరోరుహాములఁ నానావిధానూనరూ
పకుఁ డై యొప్పుచు నుండునట్టిహరి నేఁ బ్రార్థింతు శుద్ధుండ నై. 226

వ. అని యిట్లు మనోవాగ్దర్శనంబులం బరమాత్ముం డగుకృష్ణుని హృదయంబున నిలిపికొని నిశ్శ్వాసంబు మాని నిరుపాధికం బయిన వాసుదేవబ్రహ్మంబునందుఁ గలిసినభీష్మునిం జూచి సర్వజనులు దివసావసానంబున విహంగంబు లూరక యుండు తెఱంగున నుండిరి దేవమానవవాదితంబు లై దుందుభినినాదంబులు మొరసె సాధుజనకీర్తనంబులు మెఱసెఁ గుసుమవర్షంబులు గురిసె మృతుం డయినభీష్మునికి ధర్మజుండు పరలోకక్రియలు సేయించి ముహూర్తమాత్రంబు దుఃఖితుం డయ్యె నంత నచ్చటిమునులు గృష్ణునిఁ దమహృదయంబుల నిలిపి కొని సంతుష్టాంతరంగు లగుచుం దదీయదివ్యావతారనామంబులచే స్తుతి యించి స్వాశ్రమంబులకుం జనిరి పిదప నయ్యుధిష్ఠిరుండు గృష్ణసహితుం డై గజపురంబునకుం జని గాంధారీసమేతుం డయినధృతరాష్ట్రు నొడంబఱిచి తత్సమ్మతంబున వాసుదేవానుమోదితుం డై పితృపైతామహం బైన రాజ్యంబు గైకొని ధర్మమార్గంబునం బ్రజాపాలనంబు సేయు చుండె నని చెప్పిన విని సూతునకు శౌనకుం డి ట్లనియె. 227

ఆ. ధనము లపహారించి తనతోడఁ జెనకెడు, నాతతాయిజనుల నని వధించి
బంధుమరణదుఃఖభరమున ధర్మజుం, డెట్లు రాజ్యలక్ష్మి నిచ్చగించె. 228

వ. అనిన సూతుం డి ట్లనియె. 229

క. కురుసంతతికిఁ బరీక్షి,న్నరవరు నంకురముఁ జేసి నారాయణుఁ డీ
ధరణీరాజ్యమునకు నీ,శ్వరుఁగా ధర్మజుని నిలిపి సంతోషించెన్. 230

వ. ఇట్లు ధర్మనందనుండు భీష్మునివచనంబులం గృష్ణునిసంభాషణంబులం బ్రవర్ధి మానవిజ్ఞానుండును నివర్తితశంకాకలంకుండును నై నారాయణాశ్రయుం డైన యింద్రుండునుంబోలెఁ జతుస్సాగరవేలాలంకృతం బగువసుంధరామండలంబు సహోదరసహాయుం డై యేలు చుండె. 231

సీ. సంపూర్ణవృష్టిఁ బర్జన్యుండు గురియించు నిల యెల్లకోర్కుల నీను చుండు

గోవులు వర్షించు ఘోషభూములఁ బాలు ఫలవంతములు లతాపాదపములు
పండు సస్యములు దప్పక ఋతువుల నెల్ల ధర్మ మెల్లెడలను దనరి యుండు
దైవభూతాస్త్రతంత్రము లగురోగాదిభయములు సెందవు ప్రజల కెందుఁ
ఆ. గురుకులోత్తముండు గుంతీతనూజుండు, దానమానఘనుఁడు ధర్మజుండు
సత్యవాక్యధనుఁడు సకలమహీరాజ్య, విభవభాజి యయినవేళయందు. 232

శ్రీకృష్ణుఁడు ద్వారకానగరంబున కరుగుట

వ. అంతఁ గృష్ణుండు చుట్టాలకు శోకంబు లేకుండఁ జేయుకొఱకు సుభద్రకుఁ
బ్రియంబుసేయుటకును గజపురంబునం గొన్ని నెల లుండి ద్వారకానగరంబునకుం
బ్రయాణంబు సేయం దలంచి ధర్మనందనునకుం గృతాభివందనుం డగుచు నత
నిచే నాలింగితుం డై యామంత్రణంబు వడసి కొందఱు దనకు నమస్కరించినం
గౌఁగిలించికొని కొందఱు దనుం గౌఁగిలింప నానందించుచు రథారోహణంబు
సేయునవసరంబున సుభద్రయు ద్రౌపదియుఁ గుంతియు నుత్తరయు గాంధారియు
ధృతరాష్ట్రుండును విదురుండును యుధిష్ఠిరుండును యుయుత్సుండును గృపా
చార్యుండును నకులసహదేవులును వృకోదరుండును ధౌమ్యుండును సత్సం
గంబువలన ముక్తదుస్సంగుం డగుబుధుండు సకృత్కాలసంకీర్త్యమానంబై రుచి
కరం బగునెవ్వనియశంబు నాకర్ణించి విడువ నోపం డట్టిహరితోడి వియోగంబు
సహింపక దర్శనస్పర్శనాలాపశయనాసనభోజనంబులవలన నిమిషమాత్రంబును
హరికి నెడ లేనివార లైనపాండవులం గూడికొని హరి మరల వలయునని కోరుచు
హరిచనినమార్గంబు సూచుచు హరివిన్యస్తచిత్తులయి లోచనంబుల బాష్పంబు
లొలుక నంత నంత నిలువంబడి రయ్యవసరంబున.

సీ. కనకసౌధములపైఁ గౌరవకాంతలు గుసుమవర్షంబులు గోరి కురియ
ముక్తికదామసమంచితధవళాతపత్రంబు విజయుండు వట్టు చుండ
సుద్ధవసాత్యకు లుత్సాహవంతు లై రత్నభూషితచామరములు వీవ
గగనాంతరాళంబుఁ గప్పి కాహళభేరి పటహశంఖాదిశబ్దములు మొరయ
ఆ. సకలవిప్రజనులు సగుణనిర్గుణరూప, భద్రభాషణములు పలుకు చుండ
భువనమోహనుండు పుండరీకాక్షుండు, పుణ్యరాశి హస్తిపురము వెడలె. 234

వ. తత్సమయంబునం బౌరసుందరులు ప్రాసాదశిఖరభాగంబుల నిలిచి గోపాలసుంద
రుని సందర్శించి వర్ణంబు లై మార్గంబు రెండుదెసలఁ గరారవిందంబులు సాఁచి
యొండొరులకుం జూపుచుం దమలోనం దొల్లి గుణంబులం గూడక జీవులు
లీనరూపంబు లై యుండం బ్రపంచంబు ప్రవర్తింపనిసమయంబున నొంటి దీపించు
పురాణపురుషుం డితం డనువారును జీవులకు బ్రహ్మత్వంబు గలుగ లయంబు
సిద్ధించుట యొ ట్లనువారును జీవోపాధిభూతంబు లయినసత్త్వాదిశక్తుల

లయంబు జీవులలయం బనువారును గ్రమ్మఱి శాస్త్రక ర్త యైన యప్పరమేశ్వ
రుండు నిజవీర్యప్రేరిత యై నిజాంశభూతంబు లై నజీవులకు మోహిని యగుచు
సృష్టిసేయ నిచ్ఛించి నామరూపంబులు లేనిజీవులందు నామరూపంబులు గల్పించు
కొఱకు వ ర్తిల్లుస్వామాయ నంగీకరించు ననువారును నిర్మలభ క్తి సముత్కం ఠా
విశేషంబుల నకుంఠితు లై జితేంద్రియు లగువిద్వాంసు లిమ్మహానుభావు నిజ
రూపంబు దర్శింతు రనువారును యోగమార్గంబునం గాని దర్శింప శా దను
వారును నై మఱియును. 235

మ. రమణీ దూరము వోయెఁ గృష్ణురథమున్ రా దింక వీక్షింప నీ
కమలాక్షుం బొడగాన లేనిదినముల్ గల్పంబు లై తోఁచు గే
హములం దుండఁగ నేల పోయి పరిచర్యల్ సేయుచున్ నెమ్మి నుం
దము రమ్మా యనె నొక్కచంద్రముఖి కందర్పాశుగభ్రాంత యై. 236

మ. తరుణీ యాదవరాజు గాఁ డితఁడు వేదవ్యక్తుఁ డై యొక్కఁ డై
వరుస లోకభవస్థితిప్రళయముల్ వ ర్తిల్లఁగాఁ జేయుదు
స్తరలీలారతుఁ డైనయీశుఁ డితనిన్ దర్శించితిం బుణ్యభా
సుర నే నంచు నటించె నొక్కత మహాశుద్ధాంతరంగంబునన్. 237

క. తామసగుణు లగురాజులు, భూమిం బ్రభవించి ప్రజలఁ బొలియింపఁగ స
త్త్వామలతనుఁ డై యాతఁడు, భూమిని వారల వధించుఁ బ్రతికల్పమునన్. 238

వ. ఇదియునుం గాక. 239

సీ. ఈయు త్తమశ్లోకుఁ డెలమి జన్మింపంగ యాదవకుల మెల్ల ననఘు మయ్యె
నీపుణ్యవ ర్తనుఁ డేప్రొద్దు నుండంగ మథురాపురము దొడ్డమహిమఁ గనియె
నీపూరుషశ్రేష్ఠు నీక్షింప భ క్తితో ద్వారకావాసులు ధన్యులైరి
యీమహాబలశాలి యెఱిఁగి శిక్షింపంగ నిష్కంటకంబయ్యె నిఖిలభువన
తే. మీజగన్మోహనాకృతి నిచ్చగించి, పంచశరభల్లజాలవిభజ్యమాన
విమలమానస మై వల్లవీసమూహ, మితనియధరామృతము గ్రోలు నెల్లప్రొద్దు.

ఉ. ఈకమలాక్షు నీసుభగు నీకరుణాంబుధిఁ బ్రాణనాథుఁ గాఁ
జేకొని వేడ్కఁ గాఁపురము సేయుచు నుండెడురుక్మిణీముఖా
నేకపతివ్రతల్ నియతి నిర్మలమానస లై జగన్నుతా
స్తోకవిశేషతీర్థములఁ దొల్లిటిబాముల నేమి నోఁచిరో. 241

వ. అని యిట్లు నానావిధంబులుగాఁ బలుకుపురసుందరులవచనంబు లాకర్ణించి
కటాక్షించి నగుచు నగరంబు వెడలె ధర్మజుండును హరికిరక్షణంబులై కొలిచి
నడవం జతురంగబలంబులం బంచినఁ తత్సేనాసమేతులై దనతోడివియోగం
బున కోర్వక దూరంబు వెనుతగిలినకౌరవుల మరలించి కురుజాంగలపాంచాల
దేశంబులు దాఁటి శూరసేనయామునభూములం గడచి బ్రహ్మావ ర్తకురుక్షేత్ర

మత్స్యసారస్వతమయధన్వసౌవీరాభీరసైంధవవిషయంబు లతిక్రమించి తత్తద్దేశ వాసు లిచ్చినకానికలు గైకొనుచు నానర్తమండలంబు సొచ్చి పద్మబంధుండు పశ్చిమసింధునిమగ్నుం డయినసమయంబునఁ బరిశ్రాంతవాహుం డై చనిచని.

శ్రీకృష్ణుండు ద్వారకానగరంబు ప్రవేశించుట

మ. జలజాతాక్షుఁడు శౌరి డగ్గఱె మహాసౌధాగ్రబృందారకం
గలహంసావృతహేమపద్మపరిఖాకాసారకం దోరణా
వళిసంచాదితతారకం దరులతావర్గానువేలోదయ
త్ఫలపుష్పాంకురకోరకక్ మణిమయప్రాకారకక్ ద్వారకన్. 243

వ. ఇట్లు దనప్రియపురంబు డగ్గఱి. 244

మత్తకోకిలము. అన్యసన్నుత సాహసుండు మురారి యొత్తె యదూత్తముల్
ధన్యు లై వినఁ బొంచజన్యము దారితాఖిలజంతుచై
తన్యముక్ భువనైకమాన్యము దారుణధ్వనిభీతరా
జన్యముం బరిమూర్ఛితాఖిలశత్రుదానవసైన్యమున్. 245

శా. శంఖారావము వీనులక్ విని జనుల్ స్వర్ణాంబరద్రవ్యముల్
శంఖాతీతము కొంచు వచ్చిరి దిదృక్షాదర్పితోత్కంఠన
ప్రేంఖద్భక్తులు వంశకాహళమహాభేరీగజాశ్వావళీ
రింఖారావము లుల్లసిల్ల దనుజారిం జూడ నాసక్తు లై. 246

క. బంధులుఁ బౌరులుఁ దెచ్చిన, గంధేభహయాదు లైనకానికలు దయా
సింధుఁడు గైకొనె నంబుజ, బంధుఁడు గొనుదత్తదీపపంక్తులభంగిన్. 247

వ. ఇట్లాతారాముండును బూర్ణకాముండును నైన యప్పరమేశ్వరునికి నుపాయ నంబు లిచ్చుచు నాగరులు వికసితముఖు లయి గద్గదభాషణంబులతోడ డయ్యకుండ నడపునయ్యకు నెయ్యంపుఁజూపుల నడ్డంబు లేనిబిడ్డలచందంబున మ్రొక్కి యిట్లనిరి. 248

శా. నీపాదాబ్జము బ్రహ్మపూజ్యము గదా నీసేవ సంసారసం
తాపధ్వంసిని యౌఁ గదా సకలభద్రశ్రేణులం బ్రీతితో
నాపాదింతు గదా ప్రపన్నులకుఁ గాలాధీశ కాలంబు ని
ర్వ్యాపారంబు గదయ్య చాలరు నినుక్ వర్ణింప బ్రహ్మాదులున్. 249

క. ఉన్నారము సౌఖ్యంబున, విన్నారము నీప్రతాపవిక్రమకథలక్
మన్నారము ధనికులమై, కన్నారము తావకాంఘ్రికమలములు హరీ. 250

క. ఆరాటము మది నెఱుఁగము పోరాటము లిండ్లకడలఁ బుట్టవు పురిలోఁ
జోరాటన మెనయదు నీ, దూరాటన మోర్వలేము తోయజనేత్రా. 251

ఉ. తండ్రుల కెల్లఁ దండ్రి యగుతాతకుఁ దండ్రివి దేవ నీవు మా

తండ్రివిఁ దల్లివిం బతివి దైవమువ్ సఖివిఁ గురుండవుం
దండ్రులు నీక్రియం బ్రజల ధన్యులఁ జేసిరె వేల్పు లైన నో
తండ్రి భవస్సుఖాంబుజము ధన్యతఁ గానరు మావిధంబునన్. 252

క. చెచ్చెరఁ గరినగరికి నీ, విచ్చేసిననిమిష మైన వేయేం డ్లగు మా
కెచ్చోటికి విచ్చేయక, మచ్చికతో నుండ వయ్య మానగరమునన్. 253

ఆ. అంధకారవైరి యపరాద్రియవ్వలఁ, జనిన నంధ మయినజగముభంగి
నిన్నుఁ గానకున్న నీరజలోచన, యంధతమసయుతుల మగుదుమయ్య. 254

వ. అని యిట్లు ప్రజ లాడెడిభ క్తియు క్తమధురమంజులాలాపంబులు గర్ణకలాపంబు లుగా నవధరించి కరుణావలోకనంబులు వర్షించుచు హర్షించుచుఁ దనరాక విని మహానురాగంబున సంరంభవేగంబుల మజ్జనభోజనశయనాదికృత్యంబు లొల్లక యుగ్రసే నాక్రూర వసుదేవ బలభద్ర ప్రద్యుమ్న సాంబ చారుదేష్ణ గద ప్ర ముఖయదుకుంజరులు కుంజరతురగరథారూఢులై దిక్కుంజరసన్నిభం బయిన యొక్కకుంజరంబు ముందట నిడుకొని సూతమాగధనటన ర్తకవందిసందోహం బులమంగళభాషణంబులును భూసురాశీర్వాదవేదఘోషణంబులును వీణా వేణు భేరీపటహశంఖకాహళ ధ్వానంబులును రథారూఢవిభూషణభూషితవార యువతిగానంబులును నసమానంబులై చెలంగ నెదురుకొని యథోచిత ప్రణామా భివాదనపరిరంభకరస్పర్శసంభాషణమందహాససందర్శనాదివిధానంబుల బహు మానంబులు సేసి వారలుం దానును భుజగేంద్రపాలితం బైనభోగవతీనగరంబు చందంబున స్వసమానబలయదు భోజ దశార్హా కుకు రాంధక వృష్ణివీరపాలితం బును సకలకాలసంపద్యమానాంకుర పల్లవకోరకకుట్మలకుసుమ ఫలమంజరీపుంజ భారవినమితలతాపాదపరాజీవిరాజితోద్యానమహావనోపవనారామభాసితంబు ను వనాంతరాళరసాలసాలశాఖాంకురఖాదనక్షుణ్ణకషాయకంఠకలకంఠమిథున కోలాహలఫలరసాస్వాద పరిపూర్ణశారికాకీర కులకలకలకష్లోర పుష్పమకరంద పాన పరవశ భృంగభృంగీకదంబ ఝంకారసరోవర కనకకమల మృదులకాండ ఖండ స్వీకారమత్తవరటాయత్తకలహంసనివహక్రేంకారసహితంబును మహో న్నతసౌధజాలరంధ్రనిర్గతకర్పూర ధూపధూమపటల సందర్శనసంజాత జలధర భ్రాంతి విభ్రాంత సముద్ధత పించనర్తనప్రవర్తమాన మత్తమయూరకేకారవ మహితంబును నానారూపతోరణధ్వజవైజయంతికానికాయనిరుద్ధతారకాగ్ర హప్రకాశంబును ముక్తాఫలవిరచితరంగవల్లి కాలంకృతమందిరద్వారదేహళీవే దికాప్రదేశంబును ఘనసార గంధసార కస్తూరికా సంవాసిత వణిగ్గేహ గేహళీ నికర కనకగళంతికా వికీర్యమాణ సలిలధారాసంసిక్త విపణిమార్గంబును బ్రతినివాస బహిరంగణ సమర్పిత రసాలదండిఫలకుసుమగంధాకృత ధూపదీప రత్నాంబరాదివివిధోపహారవర్గంబును బ్రవాళ నీల మరకత వజ్ర వైడూర్య

నిర్మిత గోపురాట్టాలకంబును విభవనిర్జితమహేంద్రనగరాలకంబును నైనపుర
వరంబుం బ్రవేశించి రాజమార్గంబున వచ్చుసమయంబున. 255

మత్తకోకిలము. కన్నులారఁగ నిత్యముఁ హరిఁ గాంచుచుఁ మనువార ల
య్యున్నపీనకుచోరుహాలోత్సవయుక్తి నాగర కాంత ల
త్యున్నతోన్నతహర్మ్యశి రేఖల నుండి చూచిరి నిక్క చే
సన్నలం దమలోనఁ దద్విభుసౌకుమార్యము సూపుచున్. 256

సీ. కలుముల నీనెడుకలకంఠియొలనాఁగ వర్తించు నెవ్వానివటిమందు
జనదృక్చకోరకసంఘుంబునకు సుధాపానీయపాత్ర మేభవ్యముఖము
సకలదిక్పాలకసమితికి నెవ్వానిబాహాదండంబులు పట్టుఁగొమ్మ
లాశ్రితశ్రేణి కేయధిపునిపాదరాజీవయుగ్మంబులు నేరుగడలు
ఆ. భువనమోహానుండు పురుషభూషణుఁ డెవ్వఁ, డట్టికృష్ణుఁ డరిగె హర్మ్యశిఖర
రాజమాన లగుచు రాజమార్గంబున, రాజముఖులు గుసుమరాజిఁ గురియ. 257

ఉ. జలజాతాక్షుఁడు సూడ నొప్పె ధవళచ్ఛత్రంబుతోఁ జామరం
బులతోఁ బుష్పపిశంగచేలములతో భూషామణిస్ఫీతుఁ డై
నలినీబాంధవుతో శశిధ్వజముతో నక్షత్రసంఘంబుతో
బలభిచ్చాపముతోఁ దటిల్లతికతో భాసిల్లుమేఘాకృతిన్. 258

వ. ఇట్లరిగి తల్లిదండ్రులనివాసంబు సొచ్చి దేవకీప్రముఖు లయినతల్లుల కేద్వారకు
మ్రొక్కిన. 259

క. బిడ్డఁడు మ్రొక్కినఁ దల్లులు, జడ్డన నంకముల నునిచి చన్నులతుదిఁ బా
లొడ్డగిలఁ బ్రేమభరమున, జడ్డువడం దడిపి రక్షిజలముల ననఘా. 260

శ్రీకృష్ణుం డంతఃపురకాంతలం జూడఁ బోవుట

వ. తదనంతరంబ యష్టోత్తరశతషోడశసహస్రసౌవర్ణసౌధకాంతం బయినశుద్ధాంత
భవనంబు సొచ్చి హరి దనమనంబున. 261

మ. ఒక దేవీభవనంబు మున్ను సొర వేఱొక్కర్తలోఁ గుందునో
సుకరాలాపము లాడదో సొలయునో సుప్రీతి నీక్షింపదో
వికలత్వంబున నుండునో యనుచు నవ్వేళ వధూగేహముల్
ప్రకటాశ్చర్యవిభూతిఁ జొచ్చె బహురూపవ్యక్తుఁ డై భార్గవా. 262

వ. ఆసమయంబున. 263

క. శిశువులఁ జంకల నిడి తను, కృశతలు విరహాగ్నిఁ దెలుప గృహగేహళులక్
రశనలు జాటఁగ సిగ్గున, శశిముఖు లెదురేఁగి రపుడు జలజాతసకున్. 264

మ. పతి నాయింటికి మున్ను వచ్చె నిదె నా ప్రాణేశుఁ డస్మద్గృహా
గతుఁ డయ్యె ను సేరఁ బో తొలుత మత్కాంతుండు నాశాలకే

నితరాలభ్యసుఖంబు గంటి నని తా రింటింట నర్చించి ర
య్యతివల్ నూఱుఁ బదాఱువేలు నెనమం డ్రవ్వేళ నాత్తేశ్వరున్. 265

వ. వారలం జూచి హరి యి ట్లనియె. 266

మ. కొడుకుల్ భ క్తివిధేయు లౌదురు గదా కోడండ్రు మీవాక్యముల్
గడవం జాలక యుందురా విబుధసత్కారంబు గావింతురా
తొడవుల్ వస్త్రములుం బదార్థరససందోహంబులుం జాలునా
కడమల్ గావు గదా భవన్నిలయముల్ గల్యాణయు క్తంబులే. 267

సీ. తిలక మేటికి లేదు తిలకినీతిలకమ పువ్వులు దుఱుమవా పువ్వుఁబోఁడి
కస్తూరి యలఁదవా కస్తూరికాగంధి తొడవులు దొడువవా తొడవుతొడవ
కలహంసఁ బెంపుదే కలహంసగామిని కీరముఁ జదివిం తె కీరవాణి
లతలఁ బోషింతువా లతికాలలితదేహ సరసి నోలాడుదే సరసిజాక్షి

ఆ. మృగికి మేఁత లిడుదె మృగశాబలోచన, గురుల నాదరిం తె గురువివేక
బంధుజనులఁ బ్రో తె బంధుచింతామణి, యనుచు సతుల నడిగె నచ్యుతుండు. 268

వ. అని యడిగిన వారలు హరిం బాసినవినంబులందు శరీరసంస్కారకేళివిహారహాస
వనమందిరగమనమహోత్సవదర్శనంబు లొల్లనియిల్లాండ్రు గావున. 269

మ. సిరి చాంచల్యముతోడి దయ్యఁ దనకుఁ జీవేశ్వరుం డంచు నే
పురుషశ్రేష్ఠు వరించు నట్టిపరముఁ బుద్ధిఁ విలోకంబులం
గరయుగ్మంబులఁ గౌఁగిలించిరి సతుల్ గల్యాణబాష్పంబు లా
భరణశ్రేణులుగాఁ బ్రతిక్షణనవప్రాప్తానురాగంబులన్. 270

మత్తకోకిలము. పంచబాణుని నీటుసేసినభర్తనిం దనవిల్లు వ
ర్జించి మూర్ఛిలఁ జేయఁ జాలువిశేషహాసవిలోకనో
దంచితాకృతు లయ్యఁ గాంతలు దంభచేష్టల మాధవుం
జంచలింపఁగఁ జేయ నేమియుఁ జాల రైరి బుధోత్తమా. 271

వ. ఇవ్విధంబున సంగవిరహితుం డైనకంసారి సంసారికైవడి విహరింప నజ్ఞాన విలో
కు లయినలోకులు లోకసామాన్యమనుష్యుం డని తలంతు రాత్మాశ్రయయైన
బుద్ధి యాత్మయం దున్న యానందాదులతోడం గూడనితెఱంగున నీశ్వరుండు
ప్రకృతితోడం గూడియు నా ప్రకృతిగుణంబు లైన సుఖదుఃఖంబులఁ జెందక
యుండుఁ బరస్పరసంఘర్షణంబులచే వేణువులవలన వహ్నిఁ బుట్టించి వనంబుల
దహించుమహావాయువుచందంబున భూమికి భారహేతువులై యనేకాక్షౌహి
ణులతోడం బ్రవృద్ధితేజు లగురాజుల కనోన్యవైరంబులు గల్పించి నిరాయు
ధుం డై సంహారంబు సేసి శాంతుం డై పిదపం గాంతామధ్యంబునఁ బ్రాకృత
మనుష్యుండునుం బోలె సంచరించు చుండె నాసమయంబున. 272

క. యతు లీశ్వరుసీవ హత్త్వము, మిత మెఱుఁగనిభంగి నప్రమేయుఁ డగు హరి

స్థితి నెఱుఁగక శాముకుఁ డని, రతములు సలుపుదురు తిగిచి రమణులు సుమతీ.

క. ఎల్లప్పుడు మాయిండ్లను, వల్లభుఁడు వసించు నేమ వల్లభలము శ్రీ
వల్లభున కనుచు గోపీ, వల్లభుచే సతులు మమత వలఁబడి రనఘా. 274

వ. అని చెప్పిన విని శౌనకుండు సూతున కిట్లనియె. 275

ఉత్తరకుఁ బరీక్షిత్తు జనించుట

సీ. గురునందనుండు సక్రోధుఁ డై యేసిన బ్రహ్మశిరోనామబాణవహ్నిఁ
గంఠించు నుత్తరగర్భంబు గ్రమ్మఱఁ బద్మలోచనుచేత బ్రదికె నంద్ర
గర్భస్థుఁ డగుబాలుఁ గంసారి యేరీతి బ్రదికించె మృత్యువుభయము వాపి
జనియించి యతఁ డెన్ని సంవత్సరము లుండె నెబ్భంగి వర్తించె నేమి సేసె

ఆ. వినుము శుకుఁడు వచ్చి విజ్ఞానపద్ధతి, నతని కెట్లు సూపె నతఁడు పిదపఁ
దనశరీర మేవిధంబున వర్జించె, విప్రముఖ్య నాకు విస్తరింపు. 276

వ. అనిన సూతుం డిట్లనియె ధర్మనందనుండు చతుస్సముద్రముద్రితాఖిల జంబూ
ద్వీపరాజ్యంబు నార్జించియు మిన్ను ముట్టి కీర్తి నుపార్జించియు నంగనాతురంగ
మాతంగసుభటకాంచనాదిదివ్యసంపదలు సంపాదించియు వీరసోదర విప్రవిద్వ
జ్జనవినోదంబులఁ బ్రమోదించియు వైభవంబు లలవరించియుఁ గ్రతువు లాచ
రించియు దుష్టశిక్షణశిష్టరక్షణంబు లొనరించియు ముకుందచరణారవిందసేవా
రతుం డై సమస్తసంగంబులందు నభిలాషంబు వర్జించి యరిషడ్వర్గంబు జయించి
రాజ్యంబు సేయుచు. 277

తే. చందనాదుల నాఁకట స్రగ్గువాఁడు దనివి నొందనికైవడి ధర్మసుతుఁడు
సంపదలు పెక్కు గలిగియుఁ జక్రిపాద, సేవనంబులఁ బరివూర్తి సెందకుండె. 278

వ. అంతం గొన్నిదినంబులకు నభిమన్యుకాంతాగర్భంబునం దున్నడింభకుండు
దశమమాసపరిచ్ఛేద్యం డై గర్భాంతరాళంబున దురంతం బైన యశ్వత్థామ
బాణానలంబున దందహ్యమానుం డై తల్లడిల్లుచు. 279

ఉ. కుయ్యిడ శక్తి లే దుదరగోళములోపల నున్నవాఁడ ది
క్కెయ్యది దా ననాథ నని యెప్పుడుఁ దల్లి గణింప విందు నేఁ
డియ్యెడవహ్ని వాయుటకు నెయ్యది మార్గము నన్నుఁ గావ నే
యయ్య గలండు గర్భజనితాపద నెవ్వఁ డెఱుంగు దైవమా. 280

క. చిచ్ఛఱిశోలవశంబునఁ, జచ్చి బహిర్గతుఁడఁ గానిసమయమునను దా
నుచ్ఛలితగర్భవేదనఁ, జచ్చును మాతల్లి గర్భసంతాపమునన్. 281

క. చెచ్చెర బాణజ్వాలలు, వచ్చిన విష్ణుండు గావ వచ్చు ననుచుఁ దాఁ
ముచ్చటలు సెప్పి సతులకు, నిచ్చలు మాయవ్వ నేఁడు నిజమయ్యెఁడినో. 282

శా. రాఁడా చూడ సమస్తభూతములలో రాజిల్లువాఁ డిచ్చటఁ

లేఁడా పాఱనిచిచ్చఱిమ్ముఁ దొలఁగఁ లీలాగతిం ద్రోచి నా
కీఁడా నేఁ డభయప్రదాన మతఁ డూహింపఁ నత్రాత ముఁ
కాఁడా యెందఱుఁ గావఁ డేయెడల మత్కర్మంబు దా నెట్టిదో! 283

వ. అని గతాగతప్రాణుం డై భూర్ణగతుం డైనశిశువు చింతించుసమయంబున.284

సీ. మేఘుంబుమీఁదిక్రొమ్మెఱుఁగుకైవడి మేనిపై నున్నపచ్చనిపటముఁవాఁడు
గండభాగంబులఁ గాంచనమణిమయమకరకుండలకాంతి మలయువాఁడు
శరవహ్ని నడఁగించు సంరంభమునఁజేసి కన్నుల నునుఁగెంపు కలుగువాఁడు
బాలార్కమండలప్రతిమానరత్నహాటకవిరాజితకిరీటంబువాఁడు

తే. కంకణాంగదవనమాలికావిరాజ,మానుఁ డసమానుఁ డంగుష్ఠమాత్ర దేహుఁ
డొక్కఁగదఁ జేతఁ దాల్చి నేత్రోత్సవముగ,విష్ణుఁడావిర్భవించె నవ్వేళయందు.

వ. ఇట్లు భక్తపరాధీనుం డయినపరమేశ్వరుం డావిర్భవించి మంచు విరియించుమార్తాండుచందంబున శిశువునకు దశదిశలం దనచేతియఖండితమహోత్సాలజ్వాలాసన్నిభం బైనగదాదండంబు మండలాకారంబుగ జిఱజిఱఁ ద్రిప్పి విప్రునిచిచ్చఱిమ్మువేఁడిమిపోఁడిమిఁ జెఱచి డింభకునిపరితాపవిజృంభణంబు నివారించి గర్భంబు గందకుండ నర్భకునికి నానందంబుఁ గల్పించిన. 286

మ. గదఁ జేఁ బట్టి పరిభ్రమించుచు గదాఘాతంబులం గ్రూరశ
క్వ్రిదమై వచ్చుశరాగ్నిఁ దుత్తుమురుగా భంజించి రక్షించె నీ
సదయుం డెవ్వఁ డొకో యటంచు మదిలోఁ జర్చించుచుఁ శాబకుం
డెదు రై చూడ నదృశ్యుఁ డయ్యె హరి సర్వేశుండు విప్రోత్తమా. 287

వ. అంత ననుకూలశుభగ్రహోదయంబును సర్వగుణోత్తరఫలసూచకంబును నైన శుభలగ్నంబునం బొండవవంశోద్ధారకుం డయినకుమారుండు జన్మించిన ధర్మనందనుండు ధౌమ్యాదిభూసురవర్గంబు రప్పించి పుణ్యాహంబు సదివించి జాతకర్మంబులు సేయించి కుమారుజన్మమహోత్సవకాలంబున భూసురులకు విభవాభిరామంబు లయినగోభూహిరణ్యాహయగ్రామంబులును స్వాదురుచిసంపన్నంబు లయినయన్నంబు లిడిన వారలు తృప్తులై ధర్మపుత్రున కిట్లనిరి. 288

చ. ప్రకటితదైవయోగమునఁ బొరవసంతతి యంతరింపఁగా
వికలత నొందనీక ప్రభవిష్ణుఁడు విష్ణుఁ డనుగ్రహించి శా
బకు బ్రదికించెఁ గావున నృపాలక శాబకుఁ డింక శాత్రవాం
తకుఁ డగు విష్ణురాతుఁ డన ధాత్రిఁ బ్రసిద్ధికి నెక్కుఁ బూజ్యుఁ డై. 289

వ. అనిన విని భూదేవోత్తములకు నరదేవోత్తముం డిట్లనియె. 290

శా. ఓపుణ్యోత్తకులార నాపలుకు మీ రూహింపుఁడా మ్రొక్కెదఁ
మాపెద్దల్ శ్రుతకీర్తు లై సదయు లై మన్నారు రాజన్యు లై
యీపిన్నాతఁడు వారిఁ బోలెడిఁ గదా యెల్లప్పుడుఁ మాధవ

శ్రీపాదాంబుజభక్తియుక్తుఁడగుచుఁ జీవించునే చూడరే. 291

వ. అనిన విం నరేంద్రా భవదీయపౌత్రుండు మనుపుత్రుండయినయిక్ష్వాకునిచందం బునం బ్రజల రక్షించు శ్రీరామచంద్రునిభంగి బ్రహ్మణ్యుండు సత్యప్రతిజ్ఞుండు నగు డేగ వెంట నంటిన బిట్టు భీతం బై వెనుకకు వచ్చినకపోతంబుఁ గాచిన శిబి చక్రవర్తిరీతి శరణ్యుండును వితరణఖనియు నగుదుష్యంతసూనుం డైనభరతు పగిదిజ్ఞాతివర్గంబులకు నగుయజ్వలకుననర్గళకీర్తి విస్తరించు ధనంజయకార్తవీర్యుల కరణి ధనుర్ధరాగ్రేసరుం డగుఁ గీలిపోలిక దుర్ధర్షుం డగు సముద్రునితెఱంగున దుస్తరుం డగు మృగేంద్రంబుకైవడి విక్రమశాలి యగు వసుమతివోలె నటీయ క్షాంతియుక్తుం డగు భానునిలాగునఁ బ్రతాపవంతుం డగు వాసుదేవువడువున సర్వభూతహితుం డగుఁ దల్లిదండ్రులమాడ్కి సహిష్ణుం డగు మఱియును. 292

సీ. సమదర్శనంబున జలజాతభవుఁ డనఁ బరమప్రసన్నత భర్గుఁ డనఁగ
నెల్లగుణంబుల నిందిరావిభుఁ డన నధికధర్మమున యయాతి యనఁగ
ధైర్యసంపద బలిదైత్యవల్లభుఁ డన నచ్యుతభక్తిఁ బ్రహ్లాదుఁ డనఁగ
రాజితోదారత రంతిదేవుం డన నాశ్రయమహిమ హిమాద్రి యనఁగ

తే. యశము వర్ధించుఁ బెద్దల నాదరించు
నశ్వమేధంబు లొనరించు నాత్మసుతుల
ఘనులఁ బుట్టించు దండించు ఖలులఁ బట్టి
మానధనుఁడు నీ మనుమఁడు మానవేంద్ర. 293

భుజంగప్రయాతము. హరించుం గలిప్రేరితాఘుంబు లెల్లన్
భరించున్ ధరన్ రామభద్రుండుఁ బోలెం
జరించున్ సదా వేదశాస్త్రానువృత్తిన్
వరించున్ విశేషించి వైకుంఠభక్తిన్. 294

వ. ఇట్లు పెక్కేండ్లు జీవించి భూసురకుమారకప్రేరితం బయినతక్షకసర్పవిషానలం బునం దనకు మరణం బని యెఱింగి సంగవర్జితుం డయి ముకుందపదారవింద భజనంబు సేయుచు శుక యోగీంద్రునివలన నాత్మవిజ్ఞానసంపన్నుం డై గంగా తటంబున శరీరంబు విడిచి నిర్గతభయశోకం బయినలోకంబుఁ బ్రవేశించు నని జాతకఫలంబు సెప్పి లబ్ధకాము లయి భూసురులు సని రంత. 295

క. తనతల్లికడుపులోపల, మును సూచినవిభుఁడు విశ్వమున నెల్లఁ గలం
డనుచుఁ బరీక్షింపఁగ జను, లనఘుఁ బరీక్షిన్న రేంద్రుఁ డండ్రు మునీంద్రా. 296

ఆ. కళలచేత రాజు గ్రమమునఁ బరిపూర్ణుఁ, డయినభంగిఁ దాత లనుదినంబుఁ
బోషణంబు సేయఁ బూర్ణుఁ డయ్యెను ధర్మ, పటలపాలకుండు బాలకుండు. 297

వ. మఱియు ధర్మనందనుండు బంధుసంహారదోషంబు వాయుకొఱకు నశ్వమేధయా గంబు సేయం దలంచి ప్రజలవలనం గరదండంబుల నుపార్జితం బయినవిత్తంబు

సాలక చిత్తంబునఁ జింతించునెడ నచ్యుతప్రేరితులై భీమార్జునాదులు టొల్లిమరు
త్తుం డనురాజు మఖంబు సేసి పరిత్యజించి నిక్షేపించినసువర్ణపాత్రాదికం బైన
విత్తం బుత్తరదిగ్భాగంబువలన బలవంతులై తెచ్చిన నారాజసత్తముండు సమా
యత్తయజ్ఞోపకరణుం డై సకలబంధుసమేతంబుగఁ గృష్ణుని నాహ్వానంబు సేసి
పురుషోత్తమునుద్దేశించి మూఁడుజన్నంబులు గావించెఁ దదనంతరంబ కృష్ణుండు
బంధుప్రియంబుకొఱకుఁ గరినగరంబునఁ గొన్ని నెల లుండి ధర్మపుత్రాదులచే
నామంత్రణంబు వడసి యాదవసమేతుం డయి ధనంజయుండు దోడ రా నిజ
నగరంబునకుం జనియె నంత విదురుండు తీర్థయాత్ర సని మైత్రేయుముందటఁ
గర్మయోగప్రతాదివిషయంబు లయినప్రశ్నంబులఁ గొన్నిటిం జేసి యతని
వలన నాత్మవిజ్ఞానంబు దెలిసి కృతార్థుం డై హస్తిపురంబునకు వచ్చిన. 298

క. బంధుఁడు వచ్చె నటంచును, గాంధారీవిభుఁడు మొదలుగా నందఱు సం
బంధములు నెఱపి ప్రీతిం, బంధురగతిఁ జేసి రఘుఁడు మన్నన లనఘా. 299

వ. అంత ధర్మనందనుండు విదురునికి మజ్జనభోజనాదిసత్కారంబులు సేయించి
సుఖాసీనుం డై తనవార లందఱు విన ని ట్లనియె. 300

సీ. ఏవర్తనంబున నింతకాలము మీరు సించరించితి రయ్య జగతిలోన
నేతీర్థములు గంటి రెక్కడ నుంటిరి భావింప మీవంటిభాగవతులు
తీర్థసంఘుంబుల ధిక్కరింతురు గదా మీయందు విష్ణుండు మెఱయుకతన
మీర తీర్థంబులు మీకంటె మిక్కిలి తీర్థంబు లున్నవె తెలిసి చూడ
తే. వేఱ తీర్థంబు లవనిపై వెదక నేల, మిమ్ముఁ బొడగని భాషించు మేల చాలు
వార్తలేమండ్రు లోకులు వసుధలోన,మీకు సర్వంబు నెఱఁగెడుమేధ గలదు. 301

మత్తకోకిలము. తండ్రి సచ్చినమీఁద మాపెదతండ్రిబిడ్డలు దొల్లి పె
క్కండ్రు సర్పవిషాగ్ని బాధల గాసిఁ బెట్టఁగ మమ్ము ని
ల్లాండ్రు నంతముఁ బొంద కుండఁగ లాలనంబున మీరు మా
తండ్రిభంగి సముద్ధరింతురు తద్విధంబు దలంతురే. 302

క. పతులు తమతెక్కలలోఁ, బతులంబులు రానిపిల్లపదువుల మమతల్
రక్షించినక్రియ్య మీరలు, పక్షీకరణంబుసేయ బ్రతికితిమి గదే. 303

క. మన్నారా ద్వారకలో, నున్నారా యదువు లంబుజోదరుకరుణం
గన్నారా లోకులచే, విన్నారా మీరు వారివిధ మెట్టిదియో. 304

వ. అన విని ధర్మరాజునకు నావిదురుండు సమస్తలోకవ
ర్తనముఁ గ్రమంబుతోడ విశదంబుగఁ జెప్పి యదుక్షయంబు సె
ప్పిన నతఁ డుగ్రశోకమున బెగ్గిలి కుందెడి నంచు నేమియుఁ
బను మని చెప్పఁ డయ్యె యదువీరులనాశము భార్గవోత్తమా. 305

ఆ. మేలు సెప్పనేని మే లండ్రు లోకులు, చెట్ట యండ్రు కీడు సెప్పనేని

నంతమీఁద శూద్రుఁ డైనకతంబున, శిష్టమరణ మతఁడు నెప్పుఁ డయ్యె. 306

వ. అది యెట్లనిన మాండవ్యమహాముని శాపంబునం దొల్లి యముండు శూద్ర యోనియందు విదురుండై జన్మించి యున్న నూఱువత్సరంబు లర్యముండు యథాక్రమంబున బాపకర్తల దండించె నిట్లు యుధిష్ఠిరుండు రాజ్యంబుఁ గై కొని లోకపాలసంకాశు లయినతమ్ములుం దానును గులదీపకుం డైనమనుమని ముద్దుసేయుచుఁ బెద్దకాలంబు మహావైభవంబున సుఖి యై యుండె నంత. 307

క. బాలాజనశాలాధన, లీలావనముఖ్యవిభవలీనమనీషా
లాలసు లగుమానవులను, గాలము వంచించు దురవగాహము సుమతీ. 308

గాంధారీధృతరాష్ట్రులు దేహత్యాగము సేసికొనుట

వ. అది నిమిత్తంబుగాఁ గాలగతి యెఱింగి విదురుండు ధృతరాష్ట్రున కిట్లనియె.

మ. కనకాగారకళత్రమిత్రసుతసంఘాతంబులక్ ముందటం
గని ప్రాణేచ్ఛల నుండుజంతువుల నేకాలంబు దుర్లంఘ్య మై
యనివార్యస్థితిఁ జంపు నట్టినిరుపాయం బైన కాలంబు వ
చ్చె నుపాంతరంబున మాఱు దీనికి మదిం జింతింపు ధాత్రీశ్వరా. 310

శా. పుట్టంధుండవు పెద్దవాఁడవు మహాభోగంబులా లేవు నీ
ప ట్టెల్లం జెడి పోయె దుస్సహజరాభారంబు పైఁ గప్పె నీ
చుట్టా లెల్లను బోయి రాలు మగఁడుక్ శోకంబునక్ మగ్ను లై
కట్టా దాయలపంచ నుండఁ దగవే గౌరవ్యవంశాగ్రణీ. 311

క. పెట్టితిరి చిచ్చు గృహమునఁ, బట్టితిరి తదీయభార్యఁ బాడడవులకుం
గొట్టితిరి వారు మనుపఁగ, నెట్టన భరియింప వలెనె యీప్రాణములన్. 312

క. బిడ్డలకు బుద్ధి నెప్పని, గ్రుడ్డికిఁ బిండంబు వండికొని పొం డిదె పైఁ
బడ్డాఁ డని భీముం డొజి, గొడ్డెము లాడంగఁ గూడు గుడిచెద వధిపా. 313

క. కనియెదవో బిడ్డల నీక, మనియెదవో తొంటికంటె మనుమలమాటల్
వినియెదవో యిచ్చెద ర, త్నినియెదవో దానములకు నవనీసురులన్. 314

క. దేహము నిత్యము గా దని, మోహముఁ దెగఁ గోసి సిద్ధమునివర్తనుఁ డై
గేహము వెలువడునరుఁ డు, త్సాహముతోఁ జెందు ముక్తిసంపద ననఘా. 315

వ. అని విదురుండు ధృతరాష్ట్రునకు విరక్తిమార్గం బుపదేశించిన నతండు ప్రజ్ఞా చక్షుం డై సంసారంబు దిగనాడి మోహపాశంబువలన నూడి విజ్ఞానమార్గం బునం గూడి దుర్గమం బగుహిమవన్నగంబునకు నిర్గమించిన. 316

శా. అంధుం డైనపతిక్ వరించి పతిభావాసక్తి నేత్రద్వయీ
బంధాచ్ఛాదనముక్ ధరించి నియమప్రఖ్యాత యై యున్నత
ద్గాంధారక్షితినాథుకూఁతురును యోగప్రీతి చిత్తంబులో

సంధిల్లం బతివెంట నేఁగె నుదయత్సాధ్వీగుణారూఢ యై. 317

చ. వెనుకకు రాక చొచ్చురణవీరునికైవడి రాజదండనం
బునకు భయంబు లేక వడిఁ బోయెడుధీరునిభంగి నప్పు డా
వనిత దురంత మైనహిమవంతముపొంత వనాంతభూమికిం
బెనిమిటితోడ నించుకయు భీతి వహింపక యేఁగెఁ బ్రీతితోన్. 318

వ. ఇట్లు విదురసహితు లై గాంధారీధృతరాష్ట్రులు వనంబునకుం జనినమఱునాఁడు ధర్మనందనుండు ప్రభాతంబున సంధ్యావందనంబు సేసి నిత్యహోమంబు గావించి బ్రాహ్మణోత్తములకు గోహిరణ్యతిలవస్త్రాదిదానంబులు సేసి నమస్కరించి గురువందనంబుకొఱకుఁ బూర్వప్రకారంబునం దండ్రిమందిరంబునకుఁ జని యందు విదురసహితు లయినతల్లిదండ్రులం గానక మంజుపీఠంబునఁ గూర్చున్న సంజయునకిట్లనియె. 319

సీ. మాతల్లిదండ్రు లీమందిరంబున లేరు సంజయ వా రెందుఁ జనిరి నేఁడు
ముందఱి గానఁడు నుదుసలి మాతండ్రి పుత్రశోకంబునఁ బొగులుఁ దల్లి
సౌజన్యనిధి ప్రాణసఖుఁడు మాపినతండ్రి మందబుద్ధుల మైనమమ్ము విడిచి
యెటఁబోయిరో మువ్వు రెఱిఁగింపు గంగలోఁ దనయపరాధంబుఁ దడవికొనుచు
ఆ. భార్యతోడఁ దండ్రి పరితాపమునఁ బడుఁ, గపట మింత లేదు కరుణ గలఁడు
పాండు భూవిభుండు పరలోకగతుఁ డైన, మమ్ముఁ బిన్న వాండ్ర మనిచె నతఁడు. 320

వ. అనిన సంజయుండు దయాస్నేహంబుల నతికర్శితుం డగుచుఁ దనప్రభువు లోయినతెఱం గెఱుంగక కొంతదడ వూర కుండి తద్వియోగదుఃఖంబునఁ గన్నీరు దుడిచికొనుచు బుద్ధిబలంబునం జిత్తంబు ధైర్యాయత్తంబు సేసి తన భర్తృపాదంబుల మనంబున నెన్నుచు ధర్మజున కిట్లనియె. 321

తే. అఖిలవార్తలు మున్ను నన్నడుగుచుండు,నడుగఁ డీ రేయి మీతండ్రియవనినాథ
మందిరములోన విదురుతో మంతనంబు,నిన్ను యాడుచు నుండెను నేఁడు లేఁడు. 322

వ. విదురగాంధారీధృతరాష్ట్రులు నన్ను వంచించి యెందుఁ బోయిరో వారలనిశ్చయంబు లెట్టివో యెఱుంగ నని సంజయుండు దుఃఖించుసమయంబునఁ దుంబురుసహితుం డై నారదుండు వచ్చిన లేచి నమస్కరించి తమ్ములుం దానును నారదుం బూజించి కౌంతేయాగ్రజుం డిట్లనియె. 323

ఉ. అక్కట తల్లిదండ్రులు గృహంబున లేరు మహాత్మ వారు నేఁ
డెక్కడ వోయిరో యెఱుఁగ నెప్పుడు బిడ్డలపేరు గ్రుచ్చి తాఁ
బొక్కుచు నుండుఁ దల్లి యెటు వోయెనొకో విపదంబురాశికిఁ
నిక్కము కర్ణధారుఁడవు నీవు జగజ్జనపారదర్శనా. 324

వ. అనిన విని సర్వజ్ఞుం డైననారదుండు ధర్మజున కిట్లనియె నీశ్వరవశంబు విశ్వం బీశ్వరుండ భూతంబుల నొకటితో నొకటిఁ జేర్చు నెడఁ బాపు సూచీభిన్ననాసిక

లందు రజ్జుప్రోతంబు లగుచుఁ గంఠరజ్జువులఁ గట్టంబడినబలీవర్దంబులుంబోలెఁ గర్తవ్యాకర్తవ్యవేదలక్షణ యగువాక్త్రంత్రియందు వర్ణాశ్రమలక్షణంబులు గలనామంబులచే బద్ధులై లోకపాలసహితం బైనలోకం బీశ్వరాదేశంబు వహించుఁ గ్రీడాసాధనంబు లగునక్షకందుకాదుల కెవ్వం డయోగవియోగంబు లగుచుండు సమస్తజనంబును జీవరూపంబున ధ్రువంబును దేహరూపంబున నధ్రువంబునై యుండు మతీయొక్కపక్షంబున ధ్రువంబు నధ్రువంబునుం గాక యుండు శుద్ధబ్రహ్మస్వరూపంబున ననిర్వచనీయంబుగ రెండు నై యుండు నజగరంబుచేత మ్రింగంబడినపురుషుం డస్యుల రక్షింప లేనితెఱంగునఁ బంచభూతమయంబై కాలకర్మగుణాధీనం బైనదేహంబు పరుల రక్షింప సమర్థంబు గాదు కరంబులు గలజంతువులకుఁ గరంబులు లేనిచతుష్పదంబులాహారంబు లగుఁ జరణంబులు గలప్రాణులకుం జరణంబులు లేనితృణాదులు భక్షణీయంబు లగు నధికజన్మంబులు గలవ్యాఘ్రాదులకు నల్పజన్మంబులు గల మృగాదులు భోజ్యంబు లగు సకలదేహి దేహంబులందు జీవుండు గలుగుటం జేసి జీవునికి జీవుండ జీవిక యగు సహస్తాహస్తాదిరూపం బైనవిశ్వమంతయు నీశ్వరుండుగాఁ దెలియు మతనికి వేఱు లేదు నిజమాయావిశేషంబున మాయావి యై జాతిభేదరహితుం డైనయీశ్వరుండు బహుప్రకారంబుల భోగిభోగ్యరూపంబుల నంతరంగబహిరంగంబుల దీపించుం గాన యనాథులు దీనులు నగునాదుతలిదండ్రులు ననుం బాసి యే మయ్యెదరో యెట్లు వర్తింతురో యని వగవం బనిలేదజ్ఞానమూలం బగుస్నేహంబున నైనమనోవ్యాకులత్వంబు పరిహరింపు మని మతీయు ని ట్లనియె. 325

ఆ. అట్టికాలరూపుఁ డఖిలాత్ముఁ డగువిష్ణుఁ, డసురనాశమునకు నవతరించి
దేవకృత్య మెల్లఁ దీర్చి చిక్కనపని, కెదురుచూచుచుండు నిప్పు డధిప. 326

మత్తకోకిల. ఎంతకాలము కృష్ణుఁ డీశ్వరుఁ డిద్ధరిత్రిఁ జరించు మీ
రంతకాలము నుండుఁ డందఱు నవ్వలం బని లేదు వి
భ్రాంతి మానుము కాలముం గడవంగ నెవ్వరు నోప రీ
చింత యేల నరేంద్రసత్తమ చెప్పెదఁ వినుమంతయున్. 327

వ. ధృతరాష్ట్రుండు గాంధారీవిదురసహితుం డై హిమవత్పర్వతదక్షిణభాగంబున నొక్కమునివనంబునకుం జని తొల్లి సప్తర్షులకు సంతోషంబు సేయుకొఱకు నాకాశగంగ యేడుప్రవాహంబు లయి పాఱినపుణ్యతీర్థంబునం గృతస్నానుండై యథావిధి హోమం బొనరించి జలభక్షణంబు గావించి సకలకర్మంబులు విసర్జించి విష్ణుంబులం జెందక నిరాహారుం డయి యుపశాంతాత్ముం డయి పుత్రార్థదారైషణంబులు వర్జించి విన్యస్తాసనుం డై ప్రాణంబుల నియమించి మన

స్సహితంబు లైనచక్షురాదీంద్రియంబుల నాతీంటిని విషయంబులం బ్రవర్తింప
నీక నివర్తించి హరిభావనచే ధారణాయోగంబు వహించి రజస్సత్త్వతమో
రూపంబు లగుమలంబుల మూఁటిని హరించి మనంబు నహంకారాస్పదం బైన
స్థూలదేహంబువలనం బాపి బుద్ధియందు నేకీకరణంబు సేసి యట్టివిజ్ఞానాత్మను
దృశ్యాంశంబువలన వియోగించి క్షేత్రజ్ఞునియందుఁ బొందించి దృష్టం బైన
యీశ్వరునివలన క్షేత్రజ్ఞునిం బాపి మహాకాశంబుతోడ ఘటాకాశముం
గలుపుకైవడి నాధారభూతం బైనబ్రహ్మమందుఁ గలిపి లోపలిగుణక్షోభంబును
వెలుపలి యింద్రియవిక్షేపంబును లేక నిర్హ్రాలితమాయాగుణవాసనుం డగుచు
నిరుద్ధంబు లగుమనశ్చక్షురాదీంద్రియంబులు గలిగి యఖిలాహారంబుల వర్జించి
కొఱఁతఁ చందంబున. 328

మ. ఉటజాంతస్థలవేదికఁ నియతుఁ డై యున్నాఁడు నేఁ డాదిగా
నిటపై నేనవనాఁడు మేఁ విడువఁగా నిర్జ్యాగ్ని యోగాగ్ని త
త్పటుదేహంబు దహింపఁ జూచి నియమప్రఖ్యాత గాంధారి యి
ట్టటు వో నొల్లక ప్రాణవల్లభునితో నగ్నిం బడ్డ భూవరా. 329

క. అంతట వారలమరణము, వింత యగుచుఁ జూడఁబడిన విదురుఁడు చింతా
సంతాప మెదవఁ బ్రీత, స్వాంతుం డై తీర్థములకుఁ జనియెడు నధిపా. 330

ధర్మజుఁడు మర్మిమిత్తంబులం గని చింతించుట

వ. అని విదురాదులవృత్తాంతం బంతయు ధర్మనందనున కెఱిఁగించి తుంబురు
సహితుం డయిననారదుండు స్వర్గంబునకు నిర్గమించినవెనుక ధర్మజుండు భీమునిం
జూచి యి ట్లనియె. 331

సీ. ఒకకాలమునఁ బండు నోషధిచయము వేఱొక కాలమునఁ బండ కుండు నండ్రు
క్రోధంబు లోభంబు క్రూరత బొంకును దీపింప నరులు వర్తింతు రండ్రు
వ్యవహారములు మహావ్యాజయుక్తము లండ్రుసఖ్యంబు వంచనాసహిత మండ్రు
మగలతో నిల్లాండ్రు మచ్చరించెద రండ్రుసుతులుఁదండ్రులఁ దెగఁ జూతు రండ్రు.
తే. గురుల శిష్యులు దూషించి కూడ రండ్రు, శాస్త్రమార్గము లెవ్వియుఁ జాగవండ్రు
న్యాయపద్ధతి బుధులైన నడవ రండ్రు, కాలగతి వింత యై వచ్చెఁ గంటె నేఁడు.

మ. హరిఁ జూడక నరుఁ డేఁగినాఁడు నెల లే డయ్యెం గదా రారు గా
లకు లెవ్వారును యాదవుల్ సముదలోలస్వాంతు లీవేళ సు
స్థిరు లై యుండుదురా మురారి సుఖియై సేమంబుతో నుండునా
యెర వై యున్నది చిత్త మీశ్వరకృతం బెట్లో కదే మాధవీ. 333

క. మానసము గలుఁగు చున్నది, మానవు బవళిదుర్మిత్రమర్యాదలు స
న్మానవదేహక్రీడలు, మాన విచారింప నోపు మాధవుఁ డకటా. 334

క. మనవులు సెప్పక ముందఱ, మనదార ప్రాణరాజ్యమానశ్రీలక

మనుపుదు నని మాధవుఁ డిట, మనమునఁ దలపోసి మనిచె మనలం గరుణన్.

క. నారదుఁ డాడినకైవడిఁ, గ్రూరపుఁగాలంబు వచ్చుఁ గుంభినిమీఁదన్
ఘోరము లగునుత్పాతము, లారభటిం జూడఁబడియె ననిలజ కంటే. 336

సీ. ఓడక ముంచట నొకసారమేయంబు మొఱుఁగుచు నున్నది మోరయెత్తి
యాదిత్యుఁ డుదయింప నభిముఖం బై నక్క వాపోయె మంటలు వాతఁ గలుగ
మిక్కిలు చున్నవి మెఱిసి గృధ్రాదులు గర్దభాదులు దీర్చి క్రందుకొనియె
నుత్తమాశ్వంబుల కుదయించెఁ గన్నీరు మత్తగజంబులమదము లుడిగెఁ

ఆ. గాలుదూతభంగిఁ గదిసెఁ గపోతము, మండ దగ్ని హోమమందిరములఁ
జుట్టుఁ బొగలు దిశల సొరిది నాచ్ఛాదించెఁ, దరణి మాసెఁ జూడు ధరణి గదలె.

క. వాతములు విసరి రేణు, వ్రాతము లాకసముఁ గప్పె వడి సుడిగొని ని
ర్ఘాతములు పడియె ఘనసం, ఘాతంబులు రక్తవర్ణకలితము లయ్యెన్. 338

క. గ్రహములు పోరాడెడి నా, గ్రహముల వినఁబడియె భూతకలకలములు దు
స్సహము లగుచు శిఖికీలా, వహములక్రియఁ దోఁచె గగనవసుధాంతరముల్.

క. దూడలు గుడువవు చన్నులు, దూడలకుఁ గోవు లీవు దుగ్ధము లొడలం
బీడలు మానవు పశువులఁ, గూడవు వృషభములు దఱిపికుట్టల నెక్కున్. 340

క. కదలెడు వేల్పులరూపులు, వదలెడుఁ గన్నీరు వానివలనం జెమటల్
వొదలెడిఁ బ్రతిమలు వెలిఁ జని, మెదలెడి నొక్కొక్కగుడిని మేదినియందున్.

క. కాకంబులు వాపోయెడి, ఘూకంబులు నగరఁ బగలు గుండ్రలు గొలిపెఁ
లోకంబులు విభ్రష్ట, శ్రీకంబులగతి నశించి శిథిలము లయ్యెన్. 342

మ. యవపద్మాంకుశచాపచక్రరుషరేఖాలంకృతం బైనమా
ధవుపాదద్వయ మింక మెట్టెడుపవిత్రత్వంబు నేఁ డాదిగా
నవనీ కాంతకు లేదు పో మఱి మదీయాంగంబు వామాక్షి బా
హువు లాకంపము నొందుచుండు నిల కేయుగ్రస్థితుల్ వచ్చునో. 343

వ. మఱియు మహోత్పాతంబులు పెక్కులు పుట్టు చున్నయవి మురాంతకుని
వృత్తాంతంబు వినరా దని కుంతీసుతాగ్రజుండు భీమునితో విచారించు సమ
యంబున. 344

అర్జునుండు ద్వారకనుండి వచ్చి కృష్ణనిర్యాణంబు చెల్పుట

క. ఖేదమున నింద్రసూనుఁడు, యాదవపురినుండి వచ్చి యగ్రజుఁ గని త
త్పాదముల నయనసలిలో, త్పాదకుఁ డై పడియె దీనుభంగి నరేంద్రా. 345

క. పల్లటిలినయుల్లముతో, దల్లడపడుచున్న పిన్నతమ్మునిఁ గని వె
ల్వెల్ల నగుమొగముతో జను, లెల్లను విన ధర్మపుత్రుఁ డిట్లని పలికెన్. 346

సీ. మాతామహుం డైనమనశూరుఁ డున్నాఁడె మంగళమే మనమాతులునకు

మోదమే నలుగురు ముగురు మేన త్తల కానందమే వారియాత్త జులకు
నక్రూరకృతవర్త లాయుస్స మేతు లే జీనితుఁడే యుగ్ర సేనవిభుఁడు
కల్యాణయుక్తులే గదసారణాదులు మాధవుతస్సులు మానధనులు
తే. నందమే మనసత్యకనందనునకు, భద్రమే శంబరాసురభంజనునకుఁ
గుశలమే బాణదనుజేంద్రుకూఁతుపతికి, హర్ష మే పార్థ ముసలికి హలికి బలికి.
వ. మఱీయు నంధకమధుభోజదశార్హాకృష్ణిసాత్వతులు మొద లయినయదువంశవీరు
లును హరికుమారు లైనసాంబసుషేణప్రముఖులును నారాయణానుచరు లైన
యుద్ధవాదులును కృష్ణసహచరు లైనసునందనందాదులును సుఖానందులే యని
యందఱి నడిగి ధర్మజుండు గ్రమ్మఱ ని ట్లనియెఁ. 318
సీ. వైకుంఠవాసులవడువున నెవ్వనిబలమున నానందభరితు లగుచు
వెఱవక యాదవవీరులు వర్తింతు రమరులు గొలువుండునట్టిగొలువుఁ
జనికి నాకర్షించి చరణసేవకు లైనబంధుమిత్రాదులపాదయుగము
నెవ్వఁడు ద్రొక్కించె నింద్రప్రీతముమ్మీఁద వజ్రంబు జలిపించి వ్రాలువాని
తే. ప్రాణవల్లభకెంగేలఁ బావ సేసి, యమృతజలములఁ బోషింప నలరుహారి
జాతి మెవ్వఁడు గొనివచ్చి సత్యభామ, కిచ్చె నట్టిమహాత్మున కిపుడు శుభమె. 349
శా. అన్నా ఫల్గున భక్తవత్సలుఁడు బ్రహ్మణ్యుండు గోవిందుఁ డా
పన్నానీశరణ్యుఁ డీశుఁడు జగద్బ్రాణసంధాయి శ్రీ
మన్నవ్యాంబుజపత్ర నేత్రుఁడు సుధర్మామధ్యపీఠంబునం
దున్నాఁడా బలభద్రుఁ గూడి సుఖి యై యుత్సాహి యై ద్వారకన్. 350
క. ఆరామకేళివులకును, సారామలభక్తి నీవు సలుపుదువు గదా
గారాములు సేయుదురా, పోరాముల బంధు లెల్లప్రొద్దు జితారీ. 351
శా. మున్ను గ్రాటవిలో వరాహమునకై ముక్కంటితోఁ బోరుచో
సన్నాహంబునఁ గాలకేయుల ననిం జక్కాడుచోఁ బ్రాభవ
స్ఫూన్నుం డై చనుకౌరవేంద్రుపనికై గంధర్వులం దోలుచోఁ
గన్నీ రెన్నఁడుఁ దేవు తండ్రి చెపుమా కల్యాణమే చక్రికిన్. 352
వ. అదియునుంగాక. 353
క. ఓడితివో శత్రువులకు, నాడితివో సాధుదూషణాలాపములం
గూడితివో పరసతులను, వీడితివో మానధనము వీరులనడుమన్. 354
క. తప్పితివో యిచ్చెద ననిఁ, చెప్పితివో కపటసాక్షి చేసిన మేలుం
దప్పితివో శరణార్థుల, రొప్పితివో ద్విజులఁ బసుల రోగుల సతులన్. 355
క. అడిచితివో భూసురులను, గుడిచితివో బాలవృద్ధగురువులు వెలిగా
విడిచితివో యాశ్రితులను, మడిచితివో పరుఁ విత్తములు లోభమునన్. 356
వ అని పలికినం గన్నీరు కరతలంబునం దుడిచికొనుచు గద్గదస్వరంబున మహానిధిం

గోలుపోయినవేదచందంబున నిట్టూర్పులు నిగిడించుచు నర్జునుం డన్న కిట్లనియె.

క. మనసారథి మనసచివుఁడు, మనవియ్యము మనసఖుండు మనబాంధవుఁడుఁ
మనవిభుఁడు గురుఁడు దేవర, మనలను దిగనాడి చనియె మనుజాధీశా. 358

క. కంటకులు నృపులు సూడఁగ, మింటం గంపించుయంత్రవిమానముఁ గోలఁ
గెంటించి మనము వాలుం, గంటిం జేకొంటి మతనికరుణన కాదే. 359

క. దండి ననేకులతో నా, ఖండలుఁ డెదు రయిన గెలిచి ఖాండవవనముం
జండార్చికి నర్పించిన, గాండీవము నిచ్చెఁ జక్రి గలుగుట నధిపా. 360

క. దిక్కులరాజుల నెల్లను, మ్రక్కించి ధనంబు గొనుట మయకృతసభ ము
న్నెక్కుట జన్నము సేయుట, నిక్కము హరి మనకు దండ నిలిచినఁ గాదే. 361

మ. ఇభదివ్యాశ్వ మఖాభిషిక్త మగునీయిల్లాలిభమ్మిల్లమున్
సభలో శాత్రవు లీడ్వ విచ్చినపు డాచంద్రాస్య దుఃఖింపఁగా
నభయం బిచ్చి ప్రతిజ్ఞ సేసి భవదీయారాతికాంతాశిరో
జభరశ్రీల హరింపఁడే విధవలై సౌభాగ్యముల్ వీడఁగన్. 362

శా. వైరుల్ గట్టినపుట్టముల్ విడువఁగా వారింప నావల్లభుల్
రా రీవేళ నుపేక్ష సేయఁ దగవే రావే నివారింపవే
లేరే త్రాతలు కృష్ణ యంచు సభలో లీనాంగి యై కుయ్యిడం
గారుణ్యంబున భూరివస్త్రకలితం గాఁ జేయఁడే ద్రౌపదిన్. 363

సీ. దుర్వాసుఁ డొకనాఁడు దుర్యోధనుఁడు వంపఁ బదివేలశిష్యులు భక్తిఁ గొలువఁ
జనుదెంచి మనముఁ బాంచాలిముఁ గుడిచినవెనుక నాహారంబు వేడికొనినఁ
బెట్టైద ననవుడుఁ బెట్ట కున్న శపింతు ననుచుఁ దోయావగాహమున కేఁగఁ
గడవల నన్నశాకములు దీఱుటఁ జూచి పాంచాలపుత్రిక పర్ణశాల
తే. లోనఁ దలఁచిన విచ్చేసి లోవిలోని, శిష్టశాకాన్నలవముఁ బ్రాశించి తపసి
కోప ముడిగించి పరిపూర్ణ కుక్షిఁ జేసె,నిట్టిసతిలోక్యసంతర్పియెందుఁగలఁడు.364

సీ. పండికై పోరాడ ఫాలాక్షుఁ డెవ్వనిబలమున నా కిచ్చెఁ బాశుపతము
నెవ్వనిలావున నిమ్మేన దేవేంద్రుపీఠార్ధమున నుండఁ బెంపుఁ గంటిఁ
గాలకేయనివాతకవచాదిదైత్యులఁ జంపితి నెవ్వని సంస్మరించి
గోగ్రహణమునాఁడు కురుకులాంభోనిధిఁ గడచితి నెవ్వనికరుణఁజేసి
ఆ. కర్ణసింధురాజకౌరవేంద్రాదుల, తలలపాగ లెల్లఁ దడవి తెచ్చి
యేమహాత్ముబలిమి నిచ్చితి విరటుని, పుత్రి యడుగ బొమ్మపాత్తికలకు. 365

మ. గురుభీష్మాదులు గూడి పన్నినకురుక్షోణీశచక్రంబులో
గురుశక్తిఁ రథయంత యై నొగలపైఁ గూర్చుండి యామేటి నా
శరముల్ వాఱిక మున్న వారలబలోత్సాహాయురుద్యోగత
త్వరతల్ చూడ్కుల సంహరించు నమితోత్సాహంబు నా కిచ్చుచున్. 366

మ. అసురేంద్రుం డొనరించుకృత్యములు ప్రహ్లాదుం బ్రవేశించి గె
ల్వ సమర్థంబులు గానికైవడిఁ గృ పాశ్వత్థామ గాంగేయ సూ
ర్యసుత ద్రోణ ధనుర్విముక్తబహుదివ్యాస్త్రప్రపంచంబు నా
దెసకుఁ రాక తొలంగు మాధవుదయాదృష్టిఁ నరేంద్రోత్తమా. 367

చ. వసుమతి దివ్యభూణముల వ్రయ్యలు వాసి కొలంకు సేసి నా
రసములు మాటుగాఁ బఱపి రథ్యములఁ రిపు లెల్లఁ జూడ సా
హసమున నీటఁ బెట్టితి రణావని సైంధవుఁ జంపునాఁడు నా
కసురవిరోధి భద్రగతి నం డయి వచ్చినఁ గాదె భూవరా. 368

సీ. చెలికాఁడ రమ్మని చీరు ననొక్కవేళ మన్నించు నొకవేళ మఱఁది యనుచు
బంధుభావంబునఁ బాటించు నొకవేళ దాతయై యొకవేళ ధనము లిచ్చు
మంత్రియై యొకవేళ మంత్ర మూదేశించు బోధియై యొకవేళ బుద్ధిసెప్పు
సారథ్య మొనరించుఁ జన విచ్చి యొకవేళఁ గ్రీడించు నొకవేళ గేలిసేయు
తే. నొక్కశయ్యాసనంబున నుండుఁ గన్న, తండ్రికైవడిఁ జేసినతప్పుఁ గాచు
హస్తములు వట్టి పొత్తున నారగించు, మనుజవల్లభ మాధవుమఱుపు రాదు. 369

క. విజయ ధనంజయ హానుమ, ద్ధ్వజ ఫల్గున పార్థ పాండుతనయ నర మహేం
ద్రజ మి త్రార్జున యంచును, భుజములు దలకడవ రాకవోకలఁ జీరున్. 370

క. వారిజగంధులు దమలో, వారింపఁగ రానిప్రేమ వాదము సేయఁ
వారిజనేత్రుఁడు నన్నుఁ దగ, వారిండ్లకుఁ బనుపు నలుక వారింప నృపా. 371

క. నిచ్చలు లోపలికాంతలు, మచ్చికఁ దనతోడ నాడుమాటలు నాకుఁ
ముచ్చటలు సెప్పు మెల్లన, విచ్చలవిడిఁ దొడలమీఁద విచ్చేసి నృపా. 372

చ. అటమట మయ్యె నాభజన మంతయు భూవర నేఁడు సూడుమా
యిటువలె గారవించుజగదీశుఁడు గృష్ణుఁడు లేనిపిమ్మటం
బటుతరదేహలోభమునఁ బ్రాణము లున్నవి వెంటఁ బోక నేఁ
గటగట పూర్వజన్మమునఁ గర్మము లెట్టివి చేసినాఁడనో. 373

శా. కాంతారంబున నొంటి దోడుకొని రాఁగాఁ జూచి గోవిందుఁ
డ్డాంతస్త్రీలఁ బదాఱువేల మదరాగాయత్తు లై తాఁకి నా
చెంతఁ బోయలు మూఁగి పట్టికొన నాసీమంతినీసంఘముఁ
భ్రాంతిఁ భామినిభంగిఁ గుంటి విడిపింపఁ లేక ధాత్రీశ్వరా. 374

శా. ఆతే రారథికుండ నాహయము లాయస్త్రాసనం బాశర
వ్రాతం బన్యులఁ దొల్లి చంపుఁ దుదినిఁ వ్యర్థంబు లై పోయె మ
చ్చేతోధీశుఁడు చక్రి లేమి భసితక్షిప్తాజ్య మాయావిమా
యాతంత్రోషరభూమిబీజములమర్యాదఁ నిమేషంబునన్. 375

మ. యదువీరుల్ మునినాథుశాపమునఁ గాలాధీను లై యందఱుఁ

మదిరాపానవివర్ధమానమదసమ్మర్దో గ్రరోషాంధు లై
కదనంబుల్ దమలోన ముష్టిహతులం గావించి నీ లైరి న
ష్టదశం జిక్కి నల్వ్రేవు రచటఁ సర్వంసహావల్లభా. 376

క. భూతములవలన నెప్పుడు, భూతములకు జన్మమరణపోషణములు ని
ర్ణీతము లు సేయుచుండును, భూతమయుం డీశ్వరుండు భూతశరణ్యా. 377

క. బలములు గలమానంబులు, బలవిరహితమానములను భక్షించుక్రియఁ
బలవంతు లయినయదువులు, బలరహితులఁ జంపి రహితభావముల నృపా. 378

మ. బలహీనాంగులకుఁ బలాధికులకుం బ్రహ్మర్థిభావోద్గమం
బులు గల్పించి వినాశమున్ నెఱపి యీభూభారముం బాపి ని
శ్చలబుద్ధిం గృతకార్యుఁ డై చనియె నా సర్వేశ్వరుం డచ్యుతుం
డలఘుం డేనుని చెప్పుదఁ భగవదాయత్తంబు పృథ్వీశ్వరా. 379

వ. మఱియు దేశకాలార్థయుక్తంబులు నంతర్గరణసంజ్ఞాపశమనంబులు నయినహరి
వచనంబులం దలంచి చిత్తంబు పరాయత్తం బయి యున్న దని యన్నకుం జెప్పి
నిరుత్తరుండై నిరంతరహరిచరణారవిందచింతాసమలబుద్ధియై శోకంబు వర్జించి
సదాధ్యాత్మభక్తివిశేషంబులం గామక్రోధాదుల జయించి తొల్లి తన కుభయ
సేనామధ్యంబున నచ్యుతుం డానతిచ్చినగీతలు దలంచి కాలకర్మభోగాభినివే
శంబులచేత నావృతం బయినవిజ్ఞానంబుఁ గ్రమ్మఱ నధిగమించి హేతుమద్భా
వంబున శోకహేతు వహంకారమమకారాత్మకం బయినద్వైతభ్రమం బనియును
ద్వైతభ్రమంబునకుఁ గారణంబు దేహం బనియును దెహంబునకు బీజంబు
లింగం బనియును లింగంబునకు మూలంబు గుణంబు లనియును గుణంబులకు
నిదానంబు ప్రకృతి యనియును బ్రహ్మోహ మనిపెఱుజ్ఞానంబున లీన యై ప్రకృతి
లేకుండు ననియుఁ బ్రకృతి యడంగుటయ నైర్గుణ్యం బనియును నైర్గుణ్యంబు
వలనఁ గార్యలింగనాశం బనియును గార్యలింగనాశంబున నసంభవం బగునని
యును ప్రకృతిం బాసి క్రమ్మఱ స్థూలశరీరప్రాప్తుండు గాక పురుషుండు సమ్య
గ్బోధంబుననుండు ననియును నిశ్చయించి యర్జునుండు విరక్తుండై యూరకుండె
ధర్మజుండు భగవదీయమార్గంబు దెలిసి యాదవులనాశంబు విని నారదువచనం
బులఁదలంచి నిశ్చలచిత్తుం డై స్వర్గమార్గగమనంబునకు యత్నంబు సేయు చుండె
నాసమయంబున. 380

క. యదువులనాశము మాధవు, పదవియు విని కుంతి విమలభక్తి భగవ
త్పదచింతాతత్పరయై, ముదమున సంసారమార్గమునకుం బాసెన్. 381

వ. ఇట్లు కంటకంబునం గంటకోన్మూలనంబు సేసి కంటకంబులు రెంటిని బరిహరించు
విన్నాణి లెఱుంగున యాదవరూపశరీరంబునం జేసి యీశ్వరుండు లోకకంటకశరీ
రంబులు సంహరించి నిజశరీరంబు విడిచె సంహారంబునకు నిజశరీరపరశరీరం

బులు రెండు నీశ్వరునకు సగంబుల నిజరూపంబున మెలంగుచు రూపాంతరం
బులు ధరియించి క్రమ్మఱి నంతర్ధానంబు నొందునటునికైవడి లీలాపరాయణుం
డైననారాయణుండు మీనకూర్మాదిరూపంబులు ధరియించుఁ బరిహరించు నని
చెప్పి మఱియు ని ట్లనియె. 382

క. ఏనినమున వైకుంఠుఁడు, మేదినిపైఁ దాల్చినట్టిమేను విడిచినాఁ
డాదిమున నశుభప్రతి,పాదక మగుకలియుగంబు ప్రాప్తం బయ్యెన్. 383

ధర్మరాజు పరీక్షితునకుఁ బట్టము గట్టి మహాప్రస్థానంబున కేఁగుట

సీ. కలివర్తనంబునఁ గ్రౌర్యహింసాసత్యదంభకౌటిల్యాద్యధర్మచయము
పురముల గృహాముల భూములఁ దమలోనఁ గలుగుట దలపోసి కరిపురమున
మనుమని రాజ వై మను మని దీవించి సింధుతోయకణాభిషిక్తుఁ జేసి
యనిరుద్ధనందనుం డైనవజ్రునిఁ దెచ్చి మథురఁ బట్టము గట్టి మమతఁ బాసి
ఆ. కరుల హారుల భటులఁ గంకణాదికముల, మంత్రిజనుల బుధుల మానవతుల
నఖిల మయినధనము నభిమన్యుసుతునకు, నప్పగించి బుద్ధి నాశ్రయించి. 384

వ. విరక్తుం డైనధర్మనందనుండు ప్రాజాపత్యం బనియెడియిష్టిఁ గావించి యగ్నుల
నాత్మారోపణంబు సేసి నిరహంకారుండైను నిర్ధూతాశేషబంధనుండును నై సక
లేంద్రియంబుల మా సంబున నడంచి ప్రాణాధీనవృత్తి యగుమానసంబును
ఘ్రాణమందును ఘ్రా ము నపానమందును నుత్సర్గసహితం బయినయపానము
మృత్యువునందును మృత్యువును పంచభూతంబులను నైక్యం బైనదేహంబునం
దును దేహామును గుణత్రయంబునందును గుణత్రయంబు నవిద్యయందును
సర్వారోపహేతు వగునవిద్యను జీవునియందును జీవుం డయినతన్ను నన్యయం
బయినబ్రహ్మయందును లయింపం జేసి బహిరంగవ్యాపారంబులు విడిచి నారచీలు
ధరియించి మౌనియు నిరాహారుండును ముక్తకేశుండును నై యున్మత్త
పిశాచబధిరజడులచందంబున నిరపేక్షత్వంబున. 385

క. చిత్తంబున బ్రహ్మము నా,వృత్తముఁ గావించికొనుచు విజ్ఞానధనా
యత్తులు దొల్లి వెలిం గెడి, యుత్తరదిశ కేఁగె నిర్మలోద్యోగమునన్. 386

సీ. అంత నాతనితమ్ము లనిలపుత్రాదులు గలిరాకచేఁ బాపకర్మ లగుచుఁ
జరియించుప్రజలసంచారంబు లీక్షించి యఖిలధర్మంబుల నాచరించి
వైకుంఠచరణాబ్జవర్తితహృదయు లై తద్భక్తి నిర్మలత్వమును జెంది
విషయయుక్తులకుఁ బ్ర వేశంపఁగా రాక నిర్ధూతకల్మషనిపుణమతులు
తే. బహుళవిజ్ఞానదావాగ్ని భసితకర్మ, లైన యేకాంతులకు లభ్య మై వెలుంగు
ముఖ్యనారాయణస్థానమునకుఁ జనిరి, విగతరజ మైనయాత్మల విప్రముఖ్య. 387

వ. అంత విదురుండు ప్రభాసతీర్థంబున హరియందుఁ జిత్తంబు సేర్చి శరీరంబు విడిచి

పితృవర్గంబుతోడ దండధరుం డగుటంజేసి నిజాధికారస్థానంబునకుం జనియె
ద్రుపదరాజపుత్రియుఁ బతులవలన నుపేక్షిత యై జగత్పతి యైనవాసుదేవు
నందుఁ జిత్తంబు సేర్చి తత్పదంబు సేరె నిట్లు. 388

క. పాండవకృష్ణులయానము, పాండురమతి నెవ్వఁ డైనఁ బలికిన విన్న
ఖండితభవుఁ డై హరిదా,సుం డై కైవల్యపదము సొచ్చు నరేంద్రా. 389

వ. అంత నటం బరీక్షిత్తు మారుండు జాతకర్మవిధు లైనపెద్దలు సెప్పినచందం
బున భూసురో త్తమశిక్షావశంబున మహాభాగవతశేఖరుం డై ధరణీపాలనంబు
సేయుచు నుత్తరునిపుత్రిక నిరావతి యనుమత్తకాశినిం బెండ్లి యయి జనమే
జయప్రముఖులై ననలువురుగొడుకుల నుత్పాదించి గంగాపులినతలంబునఁ గృపా
చార్యుండు గురుత్వంబు సేయ యాగభాగంబులకు వచ్చినదేవతల నీక్షించుచు
భూరిదక్షిణంబులుగా మూఁడశ్వమేధంబు లాచరించి దిగ్విజయకాలంబున గో
మిథునంబుఁ దన్నుచున్న శూద్రుండును రాజచిహ్నముద్రితుండును నగుకలిం
బట్టి నిగ్రహించె నని చెప్పిన శౌనకుండు పౌరాణికున కిట్లనియె. 390

క. భూవరరూపపుశూద్రుఁడు, గోవుం దా నేల తన్నెఁ గోరి పరీక్షి
ద్భావరుఁడు దిశల గెలుచుచు, నేవిధిఁ గలి నిగ్రహించె నెఱిఁగింపఁ గదే. 391

మ. అరవిందాక్షపదారవిందమకరందాసక్తు లై యున్న స
త్పురుషశ్రేష్ఠులవృత్తముల్ వినక దుర్బుద్ధిక్ విలంఘించి దు
ర్నరవార్తాకథనప్రపంచములు గర్ణపాపిష్టముల్ సేసి వా
సరముల్ వ్యర్థతఁ ద్రోచుచుండ జన దీసంసారమోహంబునన్. 392

సీ. మనుట నిత్యము గాదు మరణంబు నిజ మని యెఱిఁగి మోక్షస్థితి నిచ్చగించు
నల్పాయువు లగుమా కన్యదుర్జనచరిత్రము లోలిఁ గర్ణరంధ్రములఁ జెట్టి
బంగారువంటియీ శ్రద్ధికెడుకాలంబుఁ బోనాడఁగా నేల పుణ్యచరిత
మాధవపదపద్మమకరందపానంబు సేయింపవే యేము సేయునట్టి

ఆ. సత్రయాగమునకు సన్మునీంద్రులు సీర, వాఁడె దండధరుఁడు వచ్చెఁ జూడు
చంపఁ డొకని నైన జన్న మయ్యెడుదాఁక, వినుచు నుండుఁ దగిలి విష్ణుకథలు.

క. మందునకు మందబుద్ధికి, మందాయువునకు నిరర్థమార్గములను గో
విందచరణారవిందమ, రందము గొనఁ జెఱిపి లేదు రాత్రించిపముల్. 394

వ. అని శౌనకుండు వలికిన సూతుం డిట్లనియెఁ బరీక్షిన్నరేంద్రుండు నిజవాహినీ
సందోహసంరక్షితం బగుకురుజాంగలదేశంబునం గలిప్రవేశంబు నాకర్ణించి
యుద్ధకుతూహలిత నంగీకరించి యొక్కనాఁడు సముల్లాసంబున బాణాసనంబు
గైకొని నీలనీరదనిభతురంగనివహయోజితంబును ఫలితమనోరథంబును నైన
రథంబు నారోహణంబు సేసి మృగేంద్రధ్వజంబు వెలుంగ రథతురంగమసుభట
కరటిఘటాసంఘటితం బగువాహినీచక్రంబు నిర్వ్యక్రంబుగం గొలువ దిగ్విజయా

ర్థంబు వెడలి పూర్వదక్షిణపశ్చిమోత్తరసముద్రలగ్నంబు లయినయిలావృత రమ్యకహిరణ్మయహరివర్ష కింపురుషభద్రాశ్వకేతుమాలాభారతవర్షంబులు నుత్తర కురుదేశంబులును జయించి తత్తద్దేశవాసు లిచ్చినకానికలు గైకొనుచు మంగళ పాఠకసంఘాతజేగీయమానపూర్వరాజన్యత్తాంతంబు లాకర్ణించుచుఁ బాతక పతితపద్యంబులవలనం బాండవులకు భక్తవత్సలుం డైనపుండరీకాక్షుం డాచరించిన సారథ్య సఖ్య సాచివ్య సభాపతిత్వ వీరాసనత్వ దూతభావాదికర్మంబులు నశ్వత్థామాస్త్రతేజంబువలనఁ దన్ను రక్షించుటయు యాదవపాండవులందలి స్నేహానుబంధంబును వారలకుఁ గలిగిన భగవద్భక్తివిశేషంబును విని విశ్వంభరుని భక్తవాత్సల్యంబునకు నాశ్చర్యంబు నొందుచు వందిబృందంబులకుం మహార్ఘంబులగుహారాంబరాభరణాదిసందోహంబుల నొసంగుచుఁ బద్మనాభపాదపద్మ భజనపరతంత్రపవిత్రమానసుం డై యుండె నయ్యెడ వృషభరూపంబున నేక పాదంబున సంచరించు ధర్మదేవుండు దనసమీపంబున లేఁగలేని లేఁగటికుట్టి చందంబున హతప్రభ యై నేత్రంబుల సలిలంబులు గురియుచు గోరూప యై యున్న ధాత్రి కిట్లనియె. 395

మ. నయనాంభఃకణజాల మేల విడువఁ నాతల్లి నీమేను సా
మయ మై యున్నది మోము వాడినది నీ మన్నించుచుట్టాలకుఁ
భయదుఃఖంబులు నెందు వొందవు గదా బంధించి శూద్రుల్ పద
త్రయహీనుఁ ననుఁ బట్ట వత్తు రనియో తాపంబు నీకేటికిన్. 396

సీ. ముఖములు లేమి సమర్థ్యుల కిటమీఁద ముఖభాగములు లేక మాను ననియొ
రమణులు రమణుల రక్షింప రనియొ పుత్రులఁ దల్లిదండ్రులు ప్రోవ రనియొ
భారతి గుజనులఁ బ్రాపించు ననియొ సద్విప్రులు నృపుల సేవింతు రనియొ
కులిశహస్తుఁడు వాన గురియింప కుండఁగఁ బ్రజలు దుఃఖంబులఁ బడుదురనియొ

ఆ. హీనవంశజాతు లేలెద రనియొ రా,జ్యములు పాడి గలిగి జరగ వనియొ
మనుజు లన్నపానమైథునశయనాస, నాదికర్మసక్తు లగుదు రనియొ. 397

మ. జననీ నీభర మెల్ల డించుటకు నై చక్రాయుధుం డిన్ని వా
యనముల్ దాను నరాకృతిఁ మెలఁగి నిత్యానందముం జేసి పో
యిన నే నింక ననాథ నైతిఁ గుజనుం డెవ్వాఁడు శాసించునో
పెనుదుఃఖంబులఁ బొందఁ గంటి ననియో భీతిల్లి చింతించుటల్. 398

క. దెప్పర మగుకాలముచే, నెప్పుడు దేవతల కైన నిష్టం బగునీ
యొప్పిదము కృష్ణుఁ డరిగినఁ, దప్పెఁ గదా తల్లి నీవు తల్లడపడఁగన్. 399

వ. అనిన భూదేవి యి ట్లనియె. 400

క. ఈలోకంబునఁ బూర్వము, నాలుగుపాదముల నీవు నడతువు నేఁ డా
శ్రీలలనేశుఁడు లేమిని, గాలముచే నీకు నొంటికా లయ్యెఁ గదే. 401

వ. మఱియు సత్యశౌచదయాక్షాంతులును త్యాగసంతోషార్జనంబులును శమదమ
తపంబులును సమత్వంబును బరాపరాధసహానంబును లాభంబు గలయెడ నుదా
సీనుం డై యుండుటయును శాస్త్రచా ంబును జ్ఞానవిరక్తులును నైశ్వర్యశౌ
ర్యప్రభ దక్షత్వంబులును స్మృతియును స్వాతంత్ర్యంబును గౌశలకాంతిధైర్య
మార్దవప్రతిభాతిశయప్రశ్రయశీలంబులును జ్ఞానేంద్రియకర్మేంద్రియమనోబలం
బులును సౌభాగ్యగాంభీర్యస్థైర్యంబులును శ్రద్ధాకీర్తిమానగర్వాభావంబులును
ననియెడిముప్పదితొమ్మిదిగుణంబులు నవియునుం గాక బ్రహ్మణ్యశరణ్యతాది
మహాగుణసమూహంబును శ్రీకృష్ణదేవునియందు వర్తిల్లుం గావున. 402

క. గణనాతీతము లగుస,ద్గుణములు గలచక్రి సనిన ఘోరకలిభ్రే
రణమునఁ బాపసమూహా, ప్రణయుతు లగుజనులఁ జూచి పగచెదఁ దండ్రీ. 403

క. దేవతలకు ఋషులకుఁ బితృ,దేవతలకు నాకు నీకు ధీరులకును నా
నావర్ణాశ్రమములకును, గోవులకును బాధ యనుచుఁ గుందెద ననఘా. 404

సీ. బ్రహ్మాదు లెవ్వనిభద్రకటాక్షవీక్షణము వాంఛింతురు సత్తమములఁ
గమలాలయము మాని కమల యెవ్వనిపాదకమలంబు సేవించుఁ గౌతుకమునఁ
బరమయోగీంద్రులు భవ్యచిత్తములందు నిలుపుదు రెవ్వని నియతితోడ
వేదంబు లెవ్వసి విమలచారిత్రముల్ వినుతింపఁగా లేక వెగడువడియె

ఆ. నట్టివాసుదేవు నబ్జవజ్రాంకుశ, చక్రమీనశంఖచాపకేతు
చిహ్నితంబు లైనశ్రీచరణము లింక, సోక వనుచు వగపు సోకెనయ్య. 405

క. హరిపాదంబులు సోకెడి, సిరికతమున నఖిలభువనసేవ్యత్వముతో
స్థిర నైతి నిన్నిదినములు, హరి నాగస్యంబు మాన్పి యరిగె మహాత్మా. 406

క. లీలాకారము దాల్చెను, శ్రీలలనేశుండు ఖలుల శిక్షించి భవో
న్మూలనము సేయుకొఱకును, నాలుగుపాదముల నన్ను నడపించుటకున్. 407

ఉ. అమధురోక్తు లానయము లాదరహాసము లాదయారసం
బొముంపంబు లాతిగవు లాగమనక్రియ లామనోహర
ప్రేమకటావలోకనము ప్రీతిఁ గనుంగొన లేమి మాధవుం
గామిను లేల నిర్దళితకర్ములు యోగులుఁ బాయ నేర్తురే. 403

క. మెల్లన నాపై యాదవ, వల్లభుఁ డడుగిడఁగ మోహావశ నై నే రం
జిల్లఁగ రోమాంచము క్రియ, మొల్లములె మొలచు సస్యములు మార్గములన్.

వ. అని యిటు పూర్వవాహిని యైనసరస్వతీతీరంబున ధర్మదేవుండును భూమియు
వృషభధేనురూపంబుల భాషింప రాజర్షి యైన పరీక్షిద్భూవరుండు డగ్గఱియె
నాసమయంబున. 410

కలిపురుషుఁడు ధర్మదేవతను దన్నుట.

శా. కైలాసాచలసన్నిభం బగుమహాగంభీరగోరాజముం

గాలక్రోధుఁడు దండహస్తుఁడు నృపాకారుండు క్రూరుండు జం
ఘాలుం డొక్కఁడు శూద్రుఁ డాసురగతిం గారుణ్యముక్కు డై
నేలం గూలఁగ దన్నెఁ బంచితిఁగా నిర్ఘాతపాదాహతిన్. 411

వ. మఱియును. 412

శా. ఆలోలాంగక నశ్రుతోయకణజాలాక్షిక మహాంభారవ
బాలారూఢతృణావళికబళలోభవ్యా ప్రజిహ్వాగ్ర నాం
దోళస్వాంత నజీవవత్స నుదయద్దుఃఖాన్వితక ఘుర్ఘుకీ
లాలాపూర్ణశరీర నా మొదవు నుల్లంఘించి తన్నెక వడిన్. 413

వ ఇ ట్లా ధేనువృషభంబుల రెంటినిం గంటకుం డై తన్నుచున్న రాజలక్షణ
ముద్రితుం డయినశూద్రునిం జూచి సువర్ణపరికరస్యందనారూఢుం డగునభి
మన్యునందనుండు గోదండంబు సగుణంబు సేసి మేఘగంభీరరవంబు లగుచ
నంబుల ని ట్లనియె. 414

శా. నిన్నుం గొమ్ములఁ జిమ్మెనో కఁ సెనో నిర్భీతి వై గోవులం
దన్నుం గారణ మేమి మద్భుజసనాథక్షోణి నెవేళఁ
దు న్నేరంబులు సేయ రా దెఱుఁగవా ధూర్తత్వముక భూమిభృ
త్తన్నాహంబు నొస్సరై దెవ్వఁడవు నిక శాసించదక దుర్మతీ. 415

క. గాండీవియుఁ జక్రియు భూ,మండలిఁ బెడఁబాసి చనిన మదమత్తుఁడ వై
దండింపఁ దగనివారల, దండించెదు నీవ తగుదు దండనముసకున్. 416

వ. అని వృషభంబు నుద్దేశించి యి ట్లనియె. 417

మ. కురుధాత్రీశ్వరబాహువప్రయుగళీగుప్తక్షమామండలిం
బరికింపక భవదీయనేత్రజనితాంభశ్శ్రేణిఁ దక్కక జనుల్
దొరఁగం జేయ రధర్మసంజనితజంతుశ్రేణిబాష్పంబులక
గురుశక్తిక విదళింతుఁ జూడు మితనిక గోమూర్తిదేవోత్తమా. 418

క. జాలిఁ బడ నేల నాశర,జాలంబులపాలుసేసి చంపెద వీనిక
భూలోకంబున నిపు డే, నాలుగుపాదముల నిన్ను నడపింతుఁ జుమీ. 419

ఉ. వాచవి యైనగడ్డిఁ దిని వాహినులందు జలంబు ద్రావఁ గా
నీచరణంబు లెవ్వఁ డిటు నిర్దళితంబుగఁ జేసె వాఁడు దా
ఖేచరుఁ డైన వాసిమణికీలితభూషణయుక్తబాహులక
వె చసి త్రుంచి వైతు వినువీథిక నేగిన నేల డాఁగినన్. 420

వ. అని మఱియు గోరూప యయినభూదేవితో ని ట్లనియె. 421

చ. అగణితవైభవుం డగుమురాంతకుఁ డక్కట పోయె నంచు నె
వ్వగలఁ గృశించి నేత్రముల వారికణంబులు దేకు మమ్మ లో
బెగడకు మిమ్ము మద్విశిఖబృందములక వృషలుక వధింతు వా

మగఁటిమిఁ జూడవమ్మ వెఱి మానఁ గదమ్మ శుభప్రదాయినీ. 422

క. సాధువు లగుజంతువులకు, బాధలు గావించుఖలుల భంజింపనిరా
జాధమునాయుస్స్వర్గ, శ్రీధనములు వీటిఁబోవు సిద్ధము తల్లీ. 423

క. దుష్టజననిగ్రహంబును, శిష్టజనానుగ్రహంబుఁ జేయఁగ నృపులఁ
స్రష్ట విధించెఁ బురాణ, ద్రష్టలు సెప్పుదురు పరమధర్మము సాధ్వీ. 424

వ. అనిన ధర్మనందనపౌత్రునకు వృషభమూర్తి నున్న ధర్మదేవుం డిట్లనియె. 425

ఉ. క్రూరులఁ జంపి సాధువులకుఁ విజయం బొనరించునట్టియా
పౌరవవంశజాతుఁడవు భాగ్యసమేతుఁడ వౌదు తొల్లి మీ
వా రిటువంటివా రగుట వారిజనేత్రుఁడు మెచ్చు దౌత్యసం
చారము సేసెఁ గాదె నృపసత్తమ భక్తిలతానిబద్ధుఁ డై. 426

వ. నరేంద్రా యేము ప్రాణులకు దుఃఖ హేతువులము గాము మావలన దుఃఖంబు
నొందెదుపురుషుండు లేఁడు వాదివాక్యభేదంబుల యోగీశ్వరులు మోహితు
లై భేదంబు నాచ్ఛాదించి తమకు నాత్మ సుఖదుఃఖంబుల నిచ్చు ప్రభు వని
చెప్పుదురు దైవజ్ఞులు గ్రహదేవతాదులకుఁ బ్రభుత్వంబు సంపాదింతురు మీ
మాంసకులు గర్మంబునకుం భాగ్యభవంబుం బ్రకటింతురు లోకాయతికులు స్వభా
వంబునకుఁ బ్రభుత్వంబు వలుకుదు రిం డెవ్వరికిని సుఖదుఃఖప్రదానంబు
నేయఁ బ్రభుత్వంబు లేదు పరులవలన దుఃఖంబు వచ్చిన నధర్మంబు పరులు సేసి
రని విచారింప వలదు తర్కింపను నిర్దేశింపను రానిపరమేశ్వరునివలన సర్వంబు
నగు చుండు ననిన ధర్మదేవునికి ధర్మనందనపౌత్రుం డిట్లనియె. 427

ఆ. ధర్మమూర్తి వయ్య ధర్మజ్ఞ వృషరూప, పరమధర్మ మీవు వలుకు త్రోవ
పాపకర్మచేయుపాపంబు సూచింపఁ, బాపకర్మఁ డేఁగుపథము వచ్చు. 428

వ. మఱియు దేవమాయవలన భూతంబులవాఙ్మనసంబులకు వధ్యఘాతుకలక్షణం
బగువృత్తి సులభంబుగం దెలియ రాదు నీవు ధర్మదేవతవు కృతయుగంబునం
దపశ్శౌచదయాసత్యంబు లనునాలుగు నీకుం బాదంబు లని చెప్పుదురు త్రేతా
యుగంబునఁ బూర్వోక్తపాదచతుష్కంబునం దొక్కపాదంబు క్షీణం బయ్యె
ద్వాపరంబునం బాదద్వయంబు నశించె కలియుగంబందు నివ్వడువున నిప్పుడు
నీకుఁ బాదత్రయంబు భగ్నంబయ్యె నవశిష్టం బగుభవదీయచతుర్థపాదంబు
సధర్మంబు గల్యంతంబున నిగ్రహింప గమకించు చున్నయది వినుమదియునుం
గాక. 429

మ. భరముం బాపి రమావిభుండు గరుణం బాదంబులం ద్రొక్కఁగా
స్థిరయై వేడుక నింతకాలము సుఖశ్రీ నొందె భూదేవి త
చ్చరణస్పర్శము లేమి శూద్రకులజుల్ శాసింతు రంచున్ నిరం
తరశోకంబున నీరు గన్నుల నిడెన్ ధర్మజ్ఞ వీక్షించితే. 430

పరీక్షిన్మహారాజు కలిని నిగ్రహించి ధర్మపరిపాలనము సేయుట

వ. అని యిట్లు ధరణీధర్మదేవతల బుజ్జగించి మహారథుం డయినవిజయపౌత్రుండు క్రొక్కారు మెఱుంగు తెఱింగు ధిక్కరించుచు దిక్కులకు వెక్కసం బయినయడి దంబు బెడిదంబుగ జడిపించి పాపహేతు వయినకలిని రూపుమాప నుద్యోగించిన వాఁడు రాజరూపంబు విడనాడి వాడినమొగంబుతోడ భయవిహ్వలుండై హస్తంబులు సాఁచి తత్పాదమూలవిన్యస్తమస్తకుండై ప్రణామంబు సేసి.

క. కంపించె దేహ మెల్లం, జంపకు మో రాజతిలక శరణాగతు ర
ట్టింపు మని తనకు మ్రొక్కినఁ, జంపక కలిరాజఁ జూచి జనపతి వలుకున్. 432

క. అర్జునకీర్తిసమేతుం, డర్జునపౌత్రుండు భయరసావృతజనులన్
నిర్జితులఁ జంప నొల్లఁడు, దుర్జనభావంబు విడిచి తొలఁగు దురాత్మా. 433

వ. నీవు పాపబంధుండవు మదీయబాహుపాలితం బయిన మహీమండలంబున నిలువ వలవదు రాజదేహాంబునందు వర్తించునిన్ను నసత్యలోభచౌర్యదౌర్జన్యదురాచారమాయాకలహకపటకలుషాలస్యాదిధర్మేతరసమూహంబు లాశ్రయించు సత్యధర్మంబులకు నివాసం బగుబ్రహ్మావర్తదేశంబున యజ్ఞవిస్తారకనిపుణు లయిన వారు యజ్ఞేశ్వరుం డయినహరింగూర్చి యాగంబు సేయుచున్న వారు వారలకు సుఖప్రదానంబు సేయుచు సకలభూతాంతర్యామి యై భగవంతుం డయిన హరి జంగమస్థావరంబులకు నంతరంగబహిరంగముల సంచరించు వాయువు చందంబున నాత్మరూపంబుల మనోరథంబున నిచ్చుం గావున నీ విం దుండ వలవ దనుచు దండహస్తుం డయిన జమునికైవడి మండలాగ్రంబు సాఁచిన రాజవర్యునకుం గలి యి ట్లనియె. 434

క. జగతీశ్వర నీయడిదము, ధగధగిత ప్రభలతోడఁ దఱచుగ మెఱయన్
బెగడెం జిత్తము గుండెలు, వగిలెడి నీక నెందుఁ జొత్తు భావింపఁ గదే. 435

వ. నరేంద్రా నిన్ను నారోపితశరశరాసను సర్వప్రదేశంబులందును విలోకించుచున్నవాఁడ నే నెక్కడ నుండుదు నానతి మ్మనిన రాజన్యశేఖరుండు ప్రాణివధస్త్రీ ద్యూతపానంబు లనియెడునాలుగుస్థానంబుల నిచ్చి మఱియు నడిగిన సువర్ణమూలం బగునసత్యమదకామహింసావైరంబు లనియెడు పంచప్రదేశంబుల నొసంగి యితరస్థలంబుల స్పృశియింపకుండ నియమించె నిట్లు కలినిగ్రహంబు నేసి హీనంబు లయినతపశ్శౌచదయ లనియెడి మూఁడుపాదంబులు వృషభమూర్తి యయినధర్మదేవత కిచ్చి రత్నగర్భకు నిర్భరం బయినసంతోషంబు సంపాదించి. 436

క. గజనామధేయపురమున, గజరిపుపీఠమున ఘనుఁడు గలిదమనుం డ
గ్గజవైరిపరాక్రముఁ డే, గజిబిజి లే కుండఁ దాల్చెఁ గౌరవలక్ష్మిన్. 437

వ. ఇట్లు కృష్ణునియనుగ్రహంబున సశ్వత్థామబాణపావకంబువలన బ్రదికి వృషభ

మూ ర్తి యయినధర్మ దేవతకు నభయం బిచ్చినపరీక్షి న్న రేం ద్రుం డు బ్రాహ్మణ శ పప్రా ప్తతక్ష కాహిభ యంబునవలనఁ బ్రాణంబులు వోవు నని యెఱింగి సర్వ సంగంబులు వర్జించి శుకునకు శిష్యుం డై విజ్ఞానంబు గలిగి గంగాతరంగిణీ తీరంబునం గళేబరంబు విడిచె వినుఁడు. 433

క. హరివా ర్త లెఱుఁగువారికి, హరిపదములు దలఁచువారి కనవరతంబుఁ
హరికథలు వినెడివారికి, మరణాగతమోహసంభ్రమము లే దనఘా. 439

క. శుభచరితుఁడు హరి యరిగినఁ, బ్రభవించి ధరిత్రి నెల్లఁ బ్రబ్బుఁ గలి దా
నభిమన్యుసుతుని వేళను, బ్రభవింపక యడఁగి యుండె భార్గవముఖ్యా. 440

వ. ఇవ్విధంబునఁ జతుస్సముద్రముద్రి తాఖిలమహీమండలప్రాజ్యసామ్రాజ్యంబు పూజ్యంబుగాఁ జేయుచు నాయభిమన్యుసంభవుండు. 441

ఉ. చేసినఁ గాని పాపములు సెందవు చేయఁ దలంచినంతటం
జేసెద నన్నమాత్రమునఁ జెందుఁ గదా కలివేళఁ బుణ్యముల్
మోసము లే దటంచు నృపముఖ్యుఁడు గాచెఁ గలిం బ్రమంద ము
ల్లాసముతోడఁ గ్రోలి విరులం దెగఁజూడని తేటికైవడిన్. 442

వ. మఱియుం బ్రమత్తు లై యధీరు లగునరులయందు వృకంబుచందంబున నొడిఁగి లాఁచుకొని యుండి చేష్టించుం గాని ధీరు లైనవారికిం గలివలనిభయంబు లే దని కలి నంతంబు నొందింపఁ డయ్యె ననిన విని ఋషులు సూతున కి ట్లనిరి.

సీ. పౌరాణికో త్తమ బ్రదుకుము పెక్కేం డ్లు తామరసాక్షునిధ్యళయశము
మఱణశీలుర మైనమా కెఱిఁగించితి కల్పితం బగుక్రతుకర్మమందు
బొగలచేఁ బొగిలి యబుద్ధచిత్తుల మైనము హరిపదపద్మమధురరసముఁ
ద్రావించితివి నీవు ధన్యుల మైతిమి స్వర్గమేనిని నపవర్గమేని

తే. భాగవతసంగలవభాగ్యఫలము కీడె, ప్రకృతిగుణహీనుఁ డగుచక్రిభద్రగుణము
లీశకమలాసనాదులు నెఱుఁగ లేరు, వినికి వినఁ జాల మనియెడివెట్టి గలఁడె. 444

క. శ్రీపంబులు ఖండితసం, తాపంబులు గల్మషాంధతమసమహోద్య
ద్దీపంబులు పాషండదు, రాపంబులు విష్ణువందనాలాపంబుల్. 445

క. పావనములు దురితలతా, లావనములు నిత్యమంగళప్రాభవసం
జీవనములు లక్ష్మీసం, భావనములు వాసుదేవుపదసేవనముల్. 446

ఆ. పరమభాగవతుఁడు పాండవపౌత్రుండు, శుకునిభాషణముల శుద్ధబుద్ధి
యై విరాజమానుఁ డై ముక్తి యగువిష్ణు, పాదమూల మెట్లు వడసె ననఘ.

వ. మహాత్మా విచిత్రయోగనిష్ఠాకలితంబును విష్ణుచరితలలితంబును బరమపుణ్యంబును సకలకల్యాణగుణగణ్యంబును భాగవతజనావేక్షితంబును నైనపారీక్షితభాగవతాఖ్యానంబు వినిపింపు మనిన సూతుం డి ట్లనియె. 448

క. మిమ్ముబోఁటిపెద్దవారల్కు కమలాక్షునిచరిత మడుగఁగాఁ జెప్పెడిభా

గ్యము గలిగె నేఁడు నాజన్మము సఫలం బయ్యె నృద్ధనూన్యఁడ నగుటన్. 449

క. కులహీనుఁడు నారాయణ, విలసత్కథనములు గడక వినిపించినఁ ద
త్కులహీనతఁ బాసి మహో,జ్జ్వలకులజత్వమును బొందు సజ్జనులారా. 450

సీ. ఎన్నానిగుణజాల మెన్న జిహ్వాలు లేక నలినగర్భుఁ డంద్రు
కోరెడువిబుధేంద్రకోటి నొల్లక లక్ష్మీ ప్రార్థించె నెన్నానిపాదరజము
బ్రహ్మ యెన్నానిపాదపద్మంబు గడిగినజలము ధన్యత నిచ్చె జగుల కెల్ల
భగవంతుఁ డనియెఁ బ్రభద్రశబ్దమునకు నెన్నఁ డర్థాకృతి నేపునిగులు

ఆ. నేమహాత్ము నాశ్రయించి శరీరాది, సంగకోటినెల్ల సంహరించి
ప్రాభవమున మునులు పారమహంస్యంబు, నొంది తిరిగిరాక యుండు రెలమి

చ. క్రమమున మింటికై యెగయుఁ గాక విహంగము మింటి దైనపా
రము గన నేర్చునే హరిపరాక్రమ మోపినయంతఁ గాక స
ర్వము వివరింప నెవ్వఁడు ప్రవర్తకుఁ డౌ మునులార నామచి
త్తమునకు నెంత గానఁబడెఁ దప్పక చెప్పెద మీకు నంతయున్. 452

క. వేదండపురాధీశుఁడు, గోదండము సేత బట్టిగొని గహనములో
వేదండాదుల నొకనాఁ, డేదండలఁ బోల నీక యెగచెఁ బలిమిన్. 453

క. ఒగ్గములు ద్రవ్వి పడు మని, యొగ్గెడుపెనుఁదెరల వలల నురలుమృగముల్
డగ్గఱి చంపెడువేడుక, వెగ్గల మై చిత్తమందు వెంటాడింపన్. 454

క. కోలముల గవయ వృక శా,ర్దూలములఁ దరక్షు ఖడ్గ రోహిత హరి శుం
డాలముల శరభచమర,వ్యాలముల వధించె విభుఁడు వడి నోలములన్. 455

పరీక్షితుఁడు వేఁటాడి శమీకునిపై మృతసర్పము నెత్తి వైచుట

క. మృగయులు మెచ్చన వేంద్రుఁడు, మృగరాజపరాక్రమున మెఱసి హరించెన్
మృగధరమండలమునఁ గల, మృగ మొక్కటి దక్క సర్వమృగముల నెల్లన్.

వ. ఇటు వాటం బయినవేటతమఁంబున మృగంబులవెంబడిం బడి యెగచుచుం
జరించుటంజేసి బుభుక్షాపిపాసాపవలన మిగుల బరిశ్రాంతుం డయి ధరణీకాం
తుండు చల్లనినీటికొలంకుం గాసక కలంగెమచిత్తంబుతోఁ జని చని యొక్క
తపోవనంబు గని యందు. 457

సీ. మెలఁగుట చాలించి మీలితనేత్రుఁ డై శాంతుఁ డై కూర్చుండి జడత లేక
ప్రాణమనోబుద్ధిసంచేంద్రియంబుల బహిరంగవీథులఁ బాఱి నీక
జాగరణాదికస్థానత్రయము దాఁటి పరమ మై యుండెఁపదముఁ దె సి
బ్రహ్మభూతత్వసంప్రాప్తివిక్రియుఁ డయి యతిదీర్ఘజటలు దన్నావరింప

తే. నలఘుపురుచర్మ థారయై యలరుచున్న,తపసిఁ బొడగని శోషితతాలుఁ డగుచు
నెండి తడి లేక కుత్తుక నెలుఁగు డింద, మందభాషల ని ట్లను మనుజవిభుఁడు.

క. తోయములు దెమ్ము మా కీ, తోయము వేఁటాడ వెరవు దొరకదు ఘనచే
తోయుత డప్పి జనించెను, తోయమువారలును లేరు దుస్సహ మనఘా. 459

వ. అని భూవరుండు శమీకమహాముని సమాధినిష్ఠానిమీలితనేత్రుండును విస్మృతబాహ్యాంతరింద్రియకృతసంచారుండును హరిచింతాపరుండును నై యుండుటం దెలియ లేక. 460

ఉ. కన్నులు మూసి బ్రాహ్మణుఁడు గర్వముతోడుత నున్న వాఁడు చే
సన్నల నైన రమ్మనఁడు సారజలంబులు దెచ్చి పోయఁ డే
మన్నన లైనఁ జేయఁడు సమగ్రఫలంబులు వెట్టఁ డింతసం
పన్నత నొందెనే తనతపశ్చరణాప్రతిమప్రభావముల్. 461

ఆ. వారిఁ గోరు చున్నవారికి శీతల, వారి యిడుట యెట్టివారి కయిన
వారితంబు గానివలసినధర్మంబు, వారి యిడఁడు దాహవారి గాఁడు. 462

చ. అని మనుజేశ్వరుండు మృగయాపరిఖేదనితాంతదాహసం
జనితదురంతరోషమున సంయమి దన్నుఁ దిరస్కరించి పూ
జనములు సేయఁ డంచు మృతసర్పము నొక్కటి వింటికొప్పునం
బనివడి తెచ్చి వైచె నటు బ్రహ్మమునీంద్రునియంసవేదికన్. 463

వ. ఇట్లతండు ప్రత్యాహృతబాహ్యాంతరింద్రియుం డగుట నిమీలితలోచనుండు గా నోపునో యట్లు గాక గతాగతు లగుక్షత్రబంధులచే నేమి యని మృషాస మాధినిష్ఠుఁడు గా నోపునో యని వితర్కించుచు వృథారోషదర్పంబున మునిమాఁపున గతాసు వయినసర్పంబు నిడి నరేశ్వరుండు దనపురంబునకుం జనియెనంత సమీపవర్తు లైనమునికుమారు లంతయుం దెలియం జూచి శమీకనందనుం డైనశృంగికడకుం జని.

శమీకపుత్రుం డగుశృంగి పరీక్షితుని శపించుట

క. నరగంధగజస్యందన, తురగంబుల నేలురాజు తోయాతురుఁ డై
పరఁగెఁ నీజనకునిమెడ, నురగముఁ దగిలించిపోయె నోడక తండ్రీ. 465

వ. అని పలికిన సమానవయోరూపమునికుమారలీలాసంగి యయినశృంగి శృంగం బులతోడిమూర్తి ధరియించినట్లు విజృంభించి రోషసంరంభంబున సుదరిపడి బల్యన్నంబుల భుజించి పుష్టంబు లగుపరపుష్టంబులుం బోలె బలిసియు ద్వారంబులం గాచికొని యుండుసారమేయంబులపగిది దాసభూతు లగుక్షత్రియాభాసు లెట్లు బ్రాహ్మణోత్తములచే స్వరక్షకులుగ నిరూపితు లయి రట్టివార లెట్లు తద్గృహంబుల భాండసంగతం బగునన్నంబు భుజింప నర్హు లగుదురు తత్కృతంబు లయినద్రోహంబు లెట్లు నిజస్వామిం జెందు నని మతీయు ని ట్లనియె. 466

ఉ. ఆతఁడు తన్ను దూషణము లాశ్రమవాసులఁ గాని వైరులం

గూడఁడు కందమూలములు గూడుగఁ దించు సమాధినిష్ఠుఁ డై
వీడఁడు లోనిచూపుల్కలను విష్ణునిఁ దక్కఁ బరప్రపంచమున్
జూడఁడు మద్గురుండు ఫణిఁ జుట్టఁగ నేటికి రాచవానికిన్. 467

ఉ. పోము హిరణ్యదానములఁ బుచ్చుకొనంగ ధనంబు లేమియున్
దేము సవంచనంబులుగ దీవన లిచ్చుచు వేసరింపఁగా
రాము వనంబులఁ గృహావిరాముల మై నివసింపఁ జెల్ల రే
పామును వైవఁగాఁ దగునె బ్రహ్మముసింద్రభుజార్గళంబునన్. 468

క. పుడమిఁ గలజనులు వొగడఁగఁ, గుడుతురు గట్టుదురు గాక కువలయపతులై
యడవుల నిడుములఁ బడియెడి, బడుగులమెడ నిడఁగఁ దగునె పన్నగశవమున్. 469

క. భగవంతుఁడు గోవిందుఁడు, జగతిం బెడఁబాసి చనిన శాసింపంగాఁ
దగువారు లేమి దుర్జను, లెగసి మహాసాధుజనుల నేఁచెద రకటా. 470

క. బాలకులార ధరిత్రీ, పాలకు శపియింతు ననుచు బలుపడిని విలో
లాలకుఁ డగుమునికుంజర, బాలకుఁ డరిగెం ద్రిలోకపాలకు లదరన్. 471

వ. ఇట్లు రోషించి కౌశికీనదికిం జని జలోపస్పర్శంబు నేసి. 472

ఉ. ఓడక వింటికోపున మృతోరగముం గొని వచ్చి మాఱుమా
ర్కొడఁ జరించురాజు హారకేశవు లొడ్డినఁ గావఁ జచ్చుఁ బో
యేడవనాఁడు తక్షకఫణీంద్రవిషానల హేతిసంహతిన్. 473

వ. అని శమీకమహాముని కుమారుం డయినశృంగి పరీక్షిన్నరేంద్రుని శపియించి
నిజాశ్రమంబునకుం జనుదెంచి కంఠలగ్న కాకోదరక శేబరుం డైనతండ్రిం జూచి.

క. ఇయ్యెడ నీకంఠమునను, నియ్యురగక శేబరంబు నిటు వైచినయా
య్యయ్య నిఁక నేమి సేయుదు, నెయ్యంబులు లేవు సుమ్ము నృపులకుఁ దండ్రీ.

శా. ప్రారంభంబున వేఁట వచ్చి ధరణీపాలుండు మాతండ్రిపై
నేరం బేమియు లేక సర్పశవమున్ నేఁ డుగ్రుఁడై వైచినాఁ
డీరీతిఁ ఫణి గ్రమ్మఁ బ్రదుకునో హింసించునో కోఁపుల
రారే తాపసులార దీనిఁ దివరే రక్షింపరే మ్రొక్కెదన్. 476

వ. అని వెఱపున సర్పంబుఁ దిగుచునేర్పు లేక యెలుం గెత్తి యేడ్చు చున్నకుమా
రకురోదనధ్వని విని యాంగిరసుం డయినశమీకుండు సమాధి సాలించి మెల్లన
కన్నులు దెఱచి మూఁపున వ్రేలు చున్నమృతోరగంబు నీడ్చించి తీసి పాఱ
వైచి కుమారకుం జూచి. 477

క. ఏకీడు నాచరింపము, లోకులకున్ మనము సర్వలోకసములమున్
శోకింప నేల పుత్రక, కాకోదర మేల వచ్చుఁ గంఠంబునకున్. 478

వ. అని యడిగినఁ దండ్రికిఁ గొడుకు రాజు వచ్చి సర్పంబు వైచుటయుం దాను

శపించుటయును వినిపించిన నమ్మునిని తనదివ్యజ్ఞానంబున నమ్మానవేంద్రుండు పరీ
క్షిన్నరేంద్రుండని యెఱింగి కొడుకువలన సంతసింపక యిట్లనియె. 479

క. చెట్టిన మగుశాపమునను, దట్టపుద్రోహంబు గాను ధరణీకాంతుం
గట్టా యేల శపించితి, కట్టీ యకవిషాగ్ని పా లగు చుచున్. 480

ఆ. తల్లిఁదుపులోన దగ్గుఁ డై క్రమ్మఱ, గమలనాభుఁ రుణాఁ గలిగినాఁడు
బలిమి గలిగి ప్రజలఁ బాలించుచున్నాఁడు, దిట్టపడుచ రాజుఁ దిట్టఁ దగునె.431

ఉ. కాఁపరి లేఁగొట్టియలకైవడిఁ గంటక చోరకోటిచే
నేఁరి యున్న దీభువన మీశుఁడు గృష్ణుఁడు లేమి నిట్టిచో
భూపరిపాలనంబు సమబుద్ధి నితం డొనరింపఁ జెల్ల రే
యీపరిపాటి ద్రోహమున కిట్లు శపింపఁగ నేల బాలకా. 482

సీ. పాపంబు నీచేతఁ బ్రాపించె మన కింక రాజు నశించిన రాజ్యమందు
బలవంతుఁ డగువాఁడు బలహీనుపశుదారహయసువర్ణాదుల నపహరించు
జారచోరాదులు సంచరింతురు ప్రజ కనోన్యాలహంబు లతిశయిల్లు
వైదికం బై యున్న వర్ణాశ్రమాచారధర్మ మించుక లేక తప్పి పోవు
ఆ. నంతమీఁద లోకు లర్థకామంబులఁ, దగిలి సంచరింప ధరణి నెల్ల
వర్ణసంకరములు వచ్చును మర్కట, సామేయకులము మేరఁ బుత్ర. 483

ఉ భారతపంశజుం బరమభాగవతుఁ హయమేధయాజి నా
చారపరుఁ మహానయవిశారదు రాజకులైకభూషణుఁ
నీరము గోరి నేఁడు మనసేలకు వచ్చినయర్థి భక్తి స
త్కారము సేసి పంపఁ జనుఁ గాక శపింపఁగ నీకు ధర్మమే. 484

క. భూపతికి నిరపరాధమ, రీపము దా నిచ్చె బుద్ధిచాపలమున మా
పాపఁడు వీఁ డొనరించి, పాపము దొలఁగింపు కృష్ణ పరమేశ హరీ. 485

క. పొడిచినఁ దిట్టినఁ గొట్టినఁ, బడుచుందురు గాని పరమభాగవతులు దా
రొడబడరు మాఱు సేయుఁగఁ, గొడుకా విభుఁ డెగ్గు సేయఁ గోరఁడు నీకున్.

క. చెలఁగరు కలఁగరు సాధులు, మిళితము లయి పరులవలన మేలుం గీడుఁ
నెలకొనిన నైన నాత్మకుఁ నొలయవు సుఖదుఃఖచయము యుగ్మము లగుచున్.

వ. అని యిట్లు శమీకమహామునీంద్రుండు గ్రమ్మఱింప శక్తి లేని కొడుకు సేసిన
పాపంబునకు సంతాపంబు నొంది తనశిష్యు నొకమునికుమారునిం బిలిచి యేత
ద్వృత్తాంతం బంతయు రాజున కెఱింగించి రమ్మని పంచె నంత నాయభిమన్యు
పుత్రుండు శమీకమునిశిష్యునివలన నాఁవృత్తాంతంబు విని కామక్రోధాదివిష
యాసక్తుం డగుతనకుం దక్షవిషాగ్ని విరక్తిబీజం బగు ననుచుఁ గరినగరం
బునకుం జని యేకాంతంబున. 488

పరీక్షితుఁడు విప్రశాపం బెఱింగి ప్రాయోపవిష్టుం డగుట

ఉ. ఏటికి వేఁట వోయితి మునీంద్రుఁడు గాఢసమాధి నుండఁగా
నేటికిఁ దద్భుజాగ్రమున నేసితి సర్పళవంకుఁ దెచ్చి నే
నేటికిఁ బాపసాహసము లీక్రియఁ జేసితి దైవయోగమ్ము
దాఁటఁగ రాదు వేగిరమ తథ్యము గీడు జనించు ఘోర మై. 489

ఉ. పామునిపాగ్నికీలములఁ బ్రాణము లేఁగిన నేఁగుఁ గాక యీ
భూమియు రాజ్యభోగములుఁ బోయిన నిప్పుడ పోవుఁ గాక సౌ
దామనిఁ బోలుజీవనముఁ దథ్యముగాఁ దలపోసి యింకనే
నే మని మాఱు దిట్టుదు మునీంద్రకుమారకు దుర్నివారకున్. 490

ఆ. రాజ ననుచుఁ బోయి రాజ్యగర్వంబున, వనముకొఱకు వారివనము సొచ్చి
దందశూకశవముఁ దండ్రిపై వైచినఁ, బొలియఁ దిట్ట కేల పోవు సుతుఁడు.

క. గోవులకును బ్రాహ్మణులకు, దేవతలకు నెల్లపాల్దుఁ దెంపునఁ బీడల్
గావించుపాపమానస, మేనిధమునఁ బుట్ట కుండ నే వారింతున్. 492

వ. అని వితర్కించి. 493

క. దామోదరపదభక్తిం, గామాదుల గెల్చినాఁడు గావునఁ గరుణా
భూమీశుఁ డలుగఁ డయ్యెను, సామర్థ్యము గలిగి దోషసంగి శ్నంగిన్. 494

వ. అంత మునికుమారుండు శపించినవృత్తాంతంబు దక్షకుండు విని యెడరు వేచి
యుండె నిటఁ దక్షకవ్యాళవిషానలజ్వాలాజాలంబునం దనకు సప్తమదినంబున
మరణం బని యెఱింగినవాఁడు గావున భూపాలుండు భూలోకస్వర్గలోక
భోగంబులు హేయంబు లని తలంచి రాజ్యంబు విసర్జించి నిరశనత్వదీక్షాచర
ణంబు సంకల్పించుకొని. 495

మ. తులసీసంయుతదైత్యజిత్పదరజస్తోమంబుకంటెఁ మహో
జ్జ్వల మై దిక్పతిసంఘసంయుతజగత్సౌభాగ్యసంధాయి యై
కలిదోషావలి నెల్లఁ బాపుదివిషద్గంగాప్రవాహంబులో
పలికిం బోయి మరిష్యమాణుఁ డగుచుం బ్రాయోపవేశంబునన్. 496

క. చిత్తము గోవిందపదా, యత్తముఁ గావించి మౌని యై తనలో నే
తత్తఱము లేక భూవర, సత్తముఁడు వసించె ముక్తసంగత్వమునన్. 497

వ. ఇట్లు పాండవపౌత్రుండు ముకుందచరణారవిందవందనానందకందాయమానమా
నసుం డై విష్ణుపదీతీరంబునం బ్రాయోపవేశంబున నుండుట విని సకలలోక
పావనమూర్తులు మహానుభావులు నగుచుఁ దీర్థంబులకుం దీర్థత్వంబు లొసంగ
సమర్థు లైనయత్రి విశ్వామిత్ర మైత్రేయ భృగు వసిష్ఠ పరాశర చ్యవన భర
ద్వాజ పరశురామ దేవల గౌతమ కశ్యప కవష కణ్వ కలశసంభవ వ్యాస
పర్వత నారదప్రముఖు లైనబ్రహ్మర్షి దేవర్షి రాజర్షి పుంగవులును గాండర్ష

లయినయరుణాదులును మఱిగు నానాగోత్రసంజాతు లైన మునులును శిష్య ప్రశిష్యసమేతు లై చనుదెంచిన వారలకుఁ బ్రత్యుత్థానంబు సేసి పూజించి దండప్రణామంబు లాచరించి కూర్చుండ నియోగించి. 498

క. క్రమ్మఱి నమ్మునివిభులకు, నమ్మనుజేంద్రుండు మ్రొక్కి హర్షాశ్రుతతుల్
గ్రమ్మఁగ ముకుళితకరుఁ డై, సమ్మతముగఁ జెప్పె నాత్మసంచారంబున్. 499

ఉ. ఓపిక లేక చచ్చినమహోరగముం గొని వచ్చి కోపి నై
తాపసుమూఁపు పై నిడినదారుణచిహ్నుఁడ మత్తుఁడ్ఁ బాపా
పాపుఁడ మీకు పాపతృణపావకు లు త్తము లయ్యలార నా
పాపము వాయుమార్గముఁ గృపావరులార విధించి చెప్పరే. 500

ఉ. భూసురపాదరేణువులు పుణ్యులఁ జేయు నరేంద్రులఁ ధరి
త్రీసురులార మీచరణరేణుకణంబులు మేను సోఁకి నా
చేసినపాప మంతయు నశించెఁ గృతార్థుఁడ నైతి నెట్టి యే
జేసిన ముక్తిపథ్థతికిఁ జెచ్చెరఁ బోవఁగ వచ్చుఁ జెప్పరే. 501

క. భీకరతరసంసార, వ్యాకులతఁ విసిగి దేహవర్జనగతి నా
లోకించునాకుఁ దక్షక, కోదరవిషము ముక్తికారణ మయ్యెన్. 502

క. ఏపారుషహంకార, వ్యాపారములందు మునిఁగి వర్తింపంగా
నాపాలిటిహరి భూసుర, కోపవ్యాజమున ముక్తసంగుం జేసెన్. 503

మ. ఉరగాధీశవిషానలంబునకు మే నొప్పింతు శంకింప నీ
శ్వరసంకల్పము నేఁడు మానదు భవిష్యజ్జన్మజన్మంబులఁ
హరిచింతారతియుఁ హరిప్రణుతిభాషాకర్ణనాసక్తియుఁ
హరిపాదాంబుజసేవయుం గలుగ మీ రర్థిం బ్రసాదింపరే. 504

క. చూడుఁడు నాకల్యాణము, పాడుఁడు గోవిందుమీఁదిపాటలు దయతో
నాడుఁడు హరిభక్తులకథ, లే డహములలోన ముక్తి కేఁగఁగ నిచటన్. 505

క. అమ్మా నిమ్ముఁ జూచినవరుఁ, బొమ్మా యని ముక్తికడకుఁ బుత్తు వఁట కృపఁ
జెమ్మా నీరూపముతో, రమ్మా నా కెదుర గంగ రమ్యతరంగా. 506

వ. అని తనకు మీఁద నయ్యెడిజన్మాంతరంబులందును హరిపాదభక్తిసౌజన్యంబులు సంధిల్లు గాత మని గంగాతరంగిణీకటీతటకూలంబునం బూర్వాగ్రదర్భాసనంబున నుత్తరాభిముఖుం డై యుపవేశించి జనమేజయు రప్పించి రాజ్యభారంబు సమర్పించి యత్నంబు సంసారబంధంబునకుం దప్పించి చిత్తంబు హరికి నొప్పించి పరమభాగవతుం డైన పాండవపౌత్రుండు ప్రాయోపవిష్టుం డై యున్నసమయంబున. 507

క. ఒత్తిలి పొగడుచు సురలు వి,యత్తలమున నుండి మెచ్చి యలరులవాఁల్
మొత్తము లై కురిసిరి నృప, సత్తముపై భూరిభేరిశబ్దంబులతోన్. 508

వ. ఆసమయంబున సభాసీను లయినబుషు లి ట్లనిరి. 509

మ. క్షితినాథో త్తమ నీచరిత్రము మహాచిత్రంబు మాతాత లు
గ్రతసోధన్యులు విష్ణుపార్శ్వపదవిం గామించి రాజన్యశో
భితకోటీకమణిప్రభాన్వితమహాభీతంబు వర్జింతు రు
న్నతు లై నీవు మహోన్నతుండవు గదా నారాయణథ్యాయివై. 510

మ. వసుధాధీశ్వర నీవు మర్త్యతనువ్రజ వర్జించి శోకై మై
వ్యసనచ్ఛేదక మై రజోరహిత మై వర్తించులోకంబు స
ర్వసమత్వంబునఁ జేసునంతకు భవద్వాక్యంబుఁ జింతించు నే
దెసకుం బోవక చూచు చుండెదము నీదివ్యప్రభావంబులన్. 511

వ. అని యిట్లు పక్షపాతశూన్యంబులును మహనీయమాధుర్యగాంభీర్యసౌజన్య
ధుర్యంబులును నైనభాషణంబు లాడుచు మూఁడులోకంబులకు నవ్వలి దైన
సత్యలోకంబునందు మూర్తిమంతంబులై నెగడుచున్ననిగమంబులచందంబునం
దేజరిల్లుచున్న ఋషులం జూచి భూవరుండు నారాయణకథాశ్రవణకతూహా
లుం డయి నమస్కరించి యి ట్లనియె. 512

క. వీడుదినంబుల ముక్తిం, గూడఁగ నేరీతి వచ్చు గురుసంసార
క్రీడన మేక్రియ నెడతెగు, జూడుఁడు మాతండ్రులార శ్రుతివచనములన్.

శా. పారీప్తానందులు బ్రహ్మబోధనకళాపారీణు లాత్మప్రభా
లుప్తాజ్ఞానులు మీర లార్యులు దయాళుత్వాభిరాముల్ మనో
గుప్తబుల్ సకలార్థజాలములు మీకుం గానవచ్చుం గదా
సప్తాహంబుల ముక్తి కేఁగెడుగతిం జెప్పించి భాషింపరే. 514

వ. అని యుత్తరానందసుం డాడినవచనంబులకు మును లందఱుఁ బ్రత్యుత్తరంబు
విమర్శించునెడ దైవయోగంబున.

శుకమహర్షి పరీక్షిన్మహారాజునొద్ద కేతెంచుట

సీ. ప్రతినిమేషముఁ బరబ్రహ్మ బు నీక్షించి మదిఁ జొక్కి వెలుపల మఱచువాఁడు
కమలంబుమీఁద భృంగములకైవడి మోమునై నెఱసినకేశపటలివాఁడు
గెఱి వ్రాసి మాయ నంగీకరించినభంగి వసనంబుఁ గట్టక వచ్చువాఁడు
సంగి గాఁ డని వెఱఁజాటుభూతములు నా బాలురహాసశబ్దములవాఁడు
తే. మహితపదజానుజంఘోరుమధ్యహస్త, బాహువక్షోగళాననఫాలకర్ణ
నాసికాగండమస్తనయనయుగళుఁ, డైనయవధూతమూర్తివాఁ డరుగుదెంచె.

ఉ. ఈరసి లోకులం గిసిసి యెగ్గులు వల్కనివాఁడు గోరికల్
గోరనివాఁడు మాటువలఁ గూడనివాఁడు వృథా ప్రపంచముం
జేరనివాఁడు దైవగతిఁ జేంనలాభముఁ జూచి తుష్టుఁ డై
నేరనివానిచందమున నేర్పులు సూపనివాఁడు వెండియున్. 517

ఆ. అమ్మహాత్ము షోడశాబ్దవయోరూప, గమనగుణవిలాసకౌశలములు
ముక్తికాంత సూచి మోహిత యగు నన, నితరకాంత లెల్ల నేమి సెప్ప. 518

ఆ. వెట్టితనము మాని విజ్ఞానమూర్తి యై, బ్రహ్మభావమునను బర్యటింప
వెట్టి యంచు శుకునివెంట నేతెంతురు, వెలఁదు లర్భకులును వెఱ్ఱు లగుచు.

వ. ఇట్లు వ్యాసనందనుం డైనశుకుం డరుగుచెంచిన నందలిమునీంద్ర లమ్మహానుభా
వునిప్రభావంబు తెఱుం గెఱుంగుమరు గావున నిజాసనంబులు డిగ్గి ప్రత్యుత్థానం
బు నేసిరి పాండవపౌత్రుండు నాయోగిజనశిఖామణికి నతిథిసత్కారంబులు
గావించి దండప్రణామంబు నేసి పూజించె మఱియు గ్రహనక్షత్రతారకాస
థ్యంబునం దేజరిల్లుశాకాసుధాకరుండునుంబోలె బ్రహ్మర్షి దేవర్షి రాజర్షిమధ్యం
బునం గూడి విరాజమానుం డైనశుక యోగీంద్రుం గనుంగొని. 520

ఉ. ఫాలము నేల మోపి భయభక్తులతోడ నమస్కరించి భూ
పాలకులోత్తముండు గరపద్మములఁ ముకుళించి నేఁడు నా
పాలిటిభాగ్య మెట్టిదియొ పావనమూర్తివి పుణ్యకీర్తి వీ
వేళకు నీవు వచ్చితి వివేకవిభూషణ దివ్యభాషణా. 521

మ. అవధూతోత్తమ మంటి నేఁడు నిను డాయం గంటి నీవంటివి
ప్రవరుం బేరొక్కనునంతటఁ భసిత మాఁ బాపంబు నాబోఁటికిఁ
భవదాలోకనభాషణార్చనపదప్రక్షాళనస్పర్శనా
దివిధానంబుల ముక్తి చేపడుట చింతింపంగ నాశ్చర్య మే. 522

క. హరిచేతను దనుజేంద్రులు, ధరఁ ద్రుంగెడుభంగి నీపదస్పర్శముచే
గురుపాతకసంఘంబులు, పొరిమాలుఁ గదయ్య యోగిభూషణ వింటే. 523

మ. ఎలమిఁ మేనమఱంది యై సచివుఁ డై యేమేటి మాతాతల్
బలిమిం గాచి సముద్రముద్రితధరం బట్టంబుఁ గట్టించె న
య్యలఘుం డీశుఁడు చక్రి రక్షకుఁడు గా కన్యుల్ విపద్రక్షకుల్
గలరే వేఱెవ భక్తి నాగుణనిధిం గారుణ్యవారాన్నిధిన్. 524

సీ. అవ్యక్తమార్గుండ వైననీదర్శన మాఱడి పో నేర దభిమతార్థ
సిద్ధి గావించుట సిద్ధంబు నేఁ డెల్ల దేహంబు వర్జించుదేహధారి
కేమి చింతించిన నేమి జపించిన నేమి గావించిన నేమి వినిన
నేమి సేవించిన నెన్నఁడు సంసారపద్ధతిఁ బాసినపదవి గలుగు

తే. నుండ మనరాదు గురుఁడవు యోగివిభుఁడ, వావుఁ బిదికినతడ వెంత యంతసేపు
గాని యొకచెప నుండవు కరుణతోడఁ, జెప్పవే తండ్రి ముక్తికిఁ జేరుతెరువు.

వ. అని పరీక్షిన్నరేంద్రుండు బాదరాయణి నడిగె నని చెప్పి 526

క. రాజీవపత్త్రలోచనఁ రాజేంద్రకిరీటఘటితరత్నమరీచి
భ్రాజితపాదాంభోరుహ, భూజనమందార నిత్యపుణ్యవిచారా. 527

మా. అనుపమగుణహారా హన్యమానారివీరా,జనవినుతవిహారా జానకీచిత్తచోరా
దనుజఘనసమీరా దానవశ్రీవిదారా, ఘనకలుషకఠోరా కంధిగర్వాపహారా.

గద్యము. ఇది శ్రీసరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజ పాండిత్య పోతనామాత్యప్రణీతం బైనశ్రీమహాభాగవతం బనుమహాపురాణంబు నందు నైమిశారణ్యవర్ణనంబును శౌనకాదులప్రశ్నంబును సూతుండు నారాయణకథాసూచనంబు సేయుటయు వ్యాసచింతయు నారదాగమనంబును నారదునిపూర్వకల్పవృత్తాంతంబుఁ బుత్రశోకాతుర యైనద్రుపదరాజనందన కర్జునుండశ్వత్థామం దెచ్చి యొప్పగించి గర్వపరిహారంబు సేయించి విడిపించుటయు భీష్మనిర్యాణంబును ధర్మనందనురాజ్యాభిషేకంబును గోవిందునిద్వారకాగమనంబును విరాటకన్యకాగర్భవిద్యమానుం డైనయర్భకు నశ్వత్థామబాణానలంబు వలనం బాపి విష్ణుండు రక్షించుటయుఁ బరీక్షిజ్జన్మంబును గాంధారీధృతరాష్ట్ర విదురులనిర్గమంబును నారదుండు ధర్మజునకుఁ గాలసూచనంబు సేయుటయుఁ గృష్ణనిర్యాణంబు విని పాండవులు మహాపథంబునం జనుటయు నభిమన్యుపుత్రుండు దిగ్విజయంబు సేయుచు శూద్రరాజలక్షణలక్షితుం డగుకలిగర్వంబు సర్వంబు మాపి గోవృషాకారంబుల నున్నధరణీధర్మదేవతల నుద్ధరించుటయు శృంగిశాపభీతుం డై యుత్తరానందనుండు గంగాతీరంబునం బ్రాయోపవేశంబున నుండి శుకసందర్శనంబు సేసి మోక్షోపాయం బడుగుటయు ననుకథలు గలప్రథమస్కంధము.

శ్రీ ర స్తు.
శ్రీకృష్ణాయ నమః.



శ్రీమదాంధ్ర భాగవతము.

ద్వి తీ య స్క ం ధ ము



మద్భక్తచకోరక
సోమ వివేకాభిరామ సుకవినుతగుణ
స్తోమ నిరలంకృతాసుర
రామాసీమంతసీమ రాఘవరామా. 1

వ. మహనీయగుణగరిష్ఠు లగుమున్ముని శ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమే
తుండైనసూతుం డిట్లనియె నట్లు పరిక్షీణ్ణ రేంద్రునకు శుకయోగీంద్రుండిట్లనియె.

శుకుఁడు పరీక్షితునకు ముక్తిమార్గంబు దెల్పుట

సీ. క్షితిప నీప్రశ్నంబు శ్రేష్ఠతమం బగు నాత్మవిదుల్ మెత్తు రఖిలశుభద
మాకర్ణనీయంబు లయుతసంఖ్యలు గల వందు ముఖ్యం బిది యధికతరము
గృహాములలోపల గృహమేధు లగునరు లాత్మతత్త్వము లేశ మైన నెఱుగ
రంగనారతుల నిద్రాస కిఁ జను రాత్రి పోవుఁ గుటుంబార్థబుద్ధి నహము
ఆ. పశుకళత్రపుత్ర బాంధవదేహాది,సంఘ మెల్లఁ దమకు సత్య మనుచుఁ
గాఁపురములు సేసి కడపటఁ జత్తురు, కనియుఁ గాన రంతకాలసరణి. 3

క. కావున సర్వాత్ముండు మ,హావిభవుండు విష్ణుఁ డిశుఁ డాకర్ణింపన్
సేవింపను వర్ణింపను, భావింపను భావ్యుఁ డభవభాజికి నధిపా. 4

ఆ. జనుల కెల్లశుభము సాంఖ్యయోగము దాని, వలన ధర్మనిష్ఠవలన నయిన
నంతకాలమందు హరిచింత నేయుట, పుట్టువులకు ఫలము భూవరేంద్ర. 5

తే. అరసి నిర్గుణబ్రహ్మంబు నాశ్రయించి, విధినిషేధనివృత్త సద్విమలమతులు
సేయు చుందురు హరిగుణచింతనములు, మానసంబుల నేప్రొద్దు మానవేంద్ర.

సీ. వ్యాసాయనుఁడు నాదుతండ్రి ద్వాపరవేళ బ్రహ్మసమ్మిత మైనభాగవతము

బఠనంబు సేయించె బ్రహ్మతత్పరుఁడ నై యుత్తమశ్లోకలీలోత్సవమున
నాకృష్టచిత్తుండ నై పఠించితి నీవు హరిపాదభక్తుఁడ వగుటఁ జేసి
యెఱిఁగింతు వినవయ్య యీభాగవతమున విష్ణుసేవాబుద్ధి విస్తరిల్లు

ఆ. మోక్షకామునకును మోక్షంబు సిద్ధించు, భవభయంబు లెల్లఁ బాసి పోవు
యోగిసంఘమునకు నుత్తమవ్రతములు, వాసుదేవనామవర్ణనములు. 7

తలము. హరి నెఱుంగక యింటిలో బహుహాయనంబులు మత్తుఁ డై
పొరలు చుండెడివెట్టి ముక్తికిఁ బోవ నేర్చునె వాఁడు సం
సరణముం బెడఁబాయఁ డెన్నఁడు సత్య మాహరినామసం
స్మరణ మొక్కముహూర్తమాత్రము చాలు ముక్తిద మౌ నృపా. 8

సీ. ఖట్వాంగు డనువిభుం డిల నేడుదీవుల నేలు చుండి
శక్రాదిదివిజులు సంగ్రామభూముల నుగ్రదానవులకు నోడి వచ్చి
తమకుఁ దో డడిగిన ధరనుండి దివి కేగి దానవవిభుల నందఱి వధింప
వర మిత్తు మనుచు దేవతలు సంభాషింప జీవితకాలంబు సెప్పుఁ డీయ

ఆ. వరము నాకు నొండువర మొల్ల ననవుడు, నాయు వొకముహూర్తమంతదడవు
గల దటంచుఁ బలుక గగనయానమున న,మ్మానవేశ్వరుండు మహికి వచ్చి. 9

క. గిరులం బోలెడికరులను, హరులం దనప్రాణదయిత లై మనియెడిసుం
దరులను హితవరులను బుధ,వరులను వర్జించి గాఢవైరాగ్యమునన్. 10

క. గోవిందనామకీర్తన, గావించి భయంబు దక్కి ఖట్వాంగధరి
త్రీవిభుఁడు సూర గొనియెను, గైవల్యముఁ దొల్లి రెండుగడియలలోనన్. 11

వ. వినుము నీకు నేడుదివసంబులకుం గాని జీవితాంతంబు గాదు తావత్కాలంబు
నకుం బారలౌకికసాధనభూతం బగుపరమకల్యాణంబు సంపాదింప వచ్చు నంత
కాలంబు డగ్గఁటిన బెగ్గడిలక దేహి దేహపుత్రక్షేత్రాదిసందోహంబువలనిమో
హపాలంబు నిష్కామకరవాలంబున నిర్మూలనంబు సేసి గేహంబు వెడలి పుణ్య
తీర్థజలావగాహంబు సేయుచు నేకాంతశుచిప్రదేశంబున విధిత్యక్తిరంబునం
గుశాజినచేలంబులతోడం గల్పితాసనుండై మానసంబున నిఖిలజగత్పవిత్రీకరణ
సమర్థం బై యకారాదిత్రివర్ణకలితం బై బ్రహ్మబీజం బయినప్రణవంబు సంస్మ
రించుచు వాయువుల జయించి విషయంబులవెంట నంటి పాఱెడియింద్రియం
బుల బుద్ధిసారథి యై మనోనామకంబు లైన పగ్గంబుల బిగ్గఁ బట్టి మ్రొగ్గం
దిగిచి దట్టంబు లైన కర్మఘట్టంబుల నిట్టట్టు మెట్టెడిమనంబును భీమబలం
బున నిరోధించి భగవదాకారంబుతోడ బంధించి నిర్విషయం బైనమనంబున
భగవత్పాదాద్యవయవంబులం గ్రమంబున ధ్యానంబు సేయుచు రజస్తమో
గుణంబులచేత నాకృష్టం బగుచిత్తంబు విమూఢం బైన ధారణావశంబునం
బట్టణంబులవలన నయ్యెడిమలంబులం బో నడిచి నిర్మలచిత్తంబునరి భరమం

వైనవిష్ణుపదంబునకుం జను ధారణానియమంబు గలుగ సుఖాత్మకం బగువిష
యంబు నవలోకించుయోగికి భక్తిలక్షణం బైనయోగాశ్రయంబున వేగంబ
మోక్షంబు సిద్ధించు ననిన యోగీంద్రునకు నరేంద్రుం డిట్లనియె. 12

క. ధారణ యే క్రియ నిలుచును, ధారణ కేరూప మెద్ది ధారణ యనఁగా
ధారణ పురుషుమనోబల, మేరీతి హరించు నాకు నెఱిఁగింపఁ గదే. 13

వ. అనిన విని రాజునకు నవధూతవిభుం డిట్లనియె. 14

ఆ. పవనము నియమించి పరిహృతసంగుఁ డై, యింద్రియములవర్గ మెల్ల మాపి
హరివిశాలరూపమందుఁ జిత్తముఁ చేర్చి, నిలుప వలయు బుద్ధి నెఱిపి బుధుఁడు.

వ. వినుము భగవంతుండైనహరి విరాడ్విగ్రహంబునందు భూతభవిష్యద్వర్తమానం
బైనవిశ్వంబు విలోక్యమానం బగు ధరణిసలిలతేజస్సమీరణగగనాహంకార
మహత్తత్త్వంబు లనియెడిసప్తావరణంబులచేత నావృతం బగుమహాండకోశం
బైనశరీరంబునందు ధారణాశ్రయం బయినవై రాజపురుషుండు దేజరిల్లు నమ్మ
హాత్మునికిఁ బాదమూలంబు పాతాళంబు పార్ణిభాగపాదాగ్రభాగంబులు రసా
తలంబు గుల్ఫంబులు మహాతలంబు జంఘలు తలాతలంబు జానుద్వయంబు సుతలం
బూరువులు వితలాతలంబులు జఘనంబు మహీతలంబు నాభీవివరంబు నభ
స్తలంబు వక్షంబు గ్రహతారకాముఖజ్యోతిస్సమూహసమేతం బగు నక్షత్ర
లోకంబు గ్రీవంబు మహర్లోకంబు ముఖంబు జనలోకంబు లలాటంబు దపోలో
కంబు శీర్షంబు సత్యలోకంబు బాహాదండంబు లింద్రాదులు కర్ణంబులు దిశలు
శ్రవణేంద్రియంబు శబ్దంబు నాసాపుటంబు లశ్వినీదేవతలు ఘ్రాణేంద్రియంబు
గంధంబు వదనంబు వహ్నినేత్రంబు లంతరిక్షంబు చక్షురింద్రియంబు సూర్యుం
డు రెవగళ్లు తెప్పలు భ్రూయుగ్మవిజృంభణంబు బ్రహ్మపదంబు దాలువులు
జలంబులు జిహ్వేంద్రియంబు రసంబు వేదంబులు బ్రహ్మరంధ్రంబు దంష్ట్రలు
దండధరుండు దంతంబులు పుత్రాదిస్నేహకళలు నగవులు జనోన్మాదకకరంబు
లయినమాయావిశేషంబులు కటాక్షంబు లనంతసర్గంబులు పెదవులు వ్రీడా
లోభంబులు స్తనంబులు ధర్మమార్గంబులు వెన్నధర్మమార్గంబు మేఢ్రంబు
ప్రజాపతి వృషణంబులు మిత్రావరుణులు జఠరంబు సముద్రంబులు శల్యసం
ఘంబులు గిరులు నాడీనివహంబులు నదులు ఉన్నూరహంబులు దరువులు నిశ్శ్వా
సంబులు వాయువు ప్రాయంబు నిరవధికం బయిన కాలంబు గర్మంబులు నానా
విధజంతునివహసంవృతసంసరణంబులు శిరోజంబులు మేఘంబులు గట్టుపుట్టం
బులుసంధ్యలు హృదయంబు ప్రధానంబు సర్వవికారంబులకు నాశ్రయం
బైన మనంబు చంద్రుండు చిత్తంబు మహత్తత్త్వం బహంకారంబు రుద్రుం
డశ్వశ్వతర్యష్ట్రగజంబులు నఖంబులు కటిప్రదేశంబు పశుమృగాదులు

విచిత్రంబు లైన యాలాపనైపుణ్యంబులు పశువులు బుద్ధి మనువు నివాసంబు పురు షుండు షడ్జాదు లైనస్వరవిశేషంబులు గంధర్వ విద్యాధర చారణాప్సర స్సమూహంబులు స్మృతి ప్రహ్లాదుండు వీర్యంబు దైత్యదానవానీకం బై యుండు మతీయు నమ్మహావిభునకు ముఖంబు బ్రాహ్మణులును భుజంబులు క్షత్రియులు నూరులు వైశ్యులును జరణంబులు శూద్రులును నామంబులు నానావిధంబు లైన వసురుద్రాది దేవతాభిధానంబులును ద్రవ్యంబులు హవిర్భాగంబులును గర్మంబులు యజ్ఞప్రయోగంబులును నగు నిట్టి సర్వమయుం డైన పరమేశ్వరుని విగ్రహంబు ముముక్షు వైనవాఁడు మనంబున ననుసంధానంబు సేయ వలయు ని ట్లనియె. 16

క. హరిమయము విశ్వ మంతయు, హరి విశ్వమయుండు సంశయము పని లే దా
హరిమయము గానిద్రవ్యము, పరమాణువు లేదు వంశపావన వింటే. 17

సి. కలలోన జీవుండు కౌతూహలంబునఁ బెక్కు దేహంబులఁ బొరు వడసి
యింద్రియంబులవెంట నెల్లవృత్తంబులు నీక్షించి మఱి తన్ను నెఱుఁగుకరణి
నఖిలాంతరాత్మకుఁ డగుపరమేశ్వరుఁ డఖిలజీవులహృదయముల నుండి
బుద్ధివృత్తుల నెల్ల బోధి యై వీక్షించు బద్ధుండు గాఁడు ప్రాభవమువలన
తే. సత్యుఁ డానందబహుళవిజ్ఞానమూర్తి, యతని సేవింప నగుఁ గాక యన్యసేవఁ
గలుగ నేరవు కైవల్యగౌరవములు, పాయ దెన్నఁడు సంసారబంధ మధిప. 18

మ. బహువర్ణంబులు బ్రహ్మ దొల్లి జగ ముత్పాదింప విన్నాణి గా
క హరిప్రార్థనథారణావశమునం గాదే యమోఘోల్లస
న్మహనీయోజ్జ్వలబుద్ధి యై భువననిర్మాణప్రభావంబుతో
విహరించెఁ నరనాథ జంతునివహావిర్భావనిర్లేతయై. 19

వ. విను మూఢుండు శబ్దమయ వేదమార్గం బైనకర్మఫలబోధనప్రకారంబున వ్యర్థం బు లైనస్వర్గాదినామలోకసుఖంబుల నిచ్చగించుచు మాయామయమార్గంబున వాసనామూలంబున నిద్రించువాఁడు గలలు గనుతెఱంగునం బరిభ్రమించుచు నిరవద్యసుఖలాభంబుం జెందఁడు తన్నిమిత్తంబున విద్వాంసుండు నామమాత్ర సారంబు లగుభోగ్యంబులలోన నెంతట దేహనిర్వాహణంబు సిద్ధించు నంతియ కైకొనుచు నప్రమత్తుం డై సంసారంబు సుఖం బని నిశ్చయింపక యొండుమా ర్గంబున సిద్ధి గల దని చూచి పరిభ్రమణంబు సేయు చుండు. 20

సీ. కమనీయభూమిభాగములు లేకున్న వే పడి యుండుటకు దూదిపఱుపు లేల
సహజంబు లగుకరాంజలులు లేకున్న వే భోజనభాజనపుంజ మేల
వల్కలాజినకుశావళులు లేకున్న వే కట్ట దుకూలసంఘంబు లేల
గొనగొని వసియింప గుహలు లేకున్న వే ప్రాసాదసౌధాదిపటల మేల
తే. ఘనరసాదులు గురియవే పాదపములు, స్వాదుఫలముల నుండవే సకలసద్గు

బొసఁగ భిక్షము వెట్టరే పుణ్యాసతులు, ధనమదాంధులకొలువేల తాపసులకు.

క. గతికులు లేనివారల, రక్షించెద ననుచుఁ జక్రి రాజై యుండఁ
రక్షింపు మనుచు నొకనరు, నక్షముఁ బ్రార్థింప నేల యాత్మజ్ఞులకున్. 22

వ. అని యిట్లు స్వతస్సిద్ధుండును నాత్మయుఁ బ్రియుండును నిత్యుండును సత్యుండును భగవంతుండును నైనవాసుదేవునిభజియించి తదీయసేవానభవానందంబున సంసారహేతువగు నవిద్యనలన బుద్ధిచుంతుండు విడునంబడుం గావున.23

మ. హరిఁ జింతింపక మత్తుఁడై విషయచింతాయత్తుఁడై చిక్కి వా
సరముల్ ద్రోసెడువాఁడు కింకరగదాసంతాడితోరస్కుఁడై
ధరణీశోత్తమ దండభృన్నివసనద్వారోపకంఠోగ్రవై
తరణీవహ్నిశిఖాపరంపరలచే దగ్ధుండు గాకుండునే. 24

క. మొత్తుదురు గదల మంటల, కొత్తుదు రడ్డంబు దేహ మింతింతలు గా
నొత్తుదు రసిపత్త్రికలను, హత్తుదురు కృతాంతభటులు హరివిరహితులన్. 25

వ. మఱియు హరిచరణకమలగంధరసాస్వాదనం బెఱుంగనివారలు నిజకర్మబం
ధంబుల దండధరమందిరద్వారదేహళీసమీపజాజ్వల్యమాన వైతరణీతరంగిణీ
దహనదారుణజ్వాలాజాలదందహ్యమానదేహులం గూడి శిఖిశిఖావగాహం
బులనొందుచుండుదురు మఱియు విజ్ఞానసంపన్నులై మన్నప్రపన్నులు మాయా
పన్నులు గాక విన్నాణంబునఁ దమతమహృదయాంతరాళంబుల బ్రాదేశమాత్ర
దివ్యదేహుండును దిగిభరాజశుండాదండసంకాశదీర్ఘచతుర్బాహుండును గంధర్వ
కోటిమానసుందరుండును ధృతమందరుండును రాకావిరాజమాన రాజ
మండల సన్నిభవదనుండును సౌభాగ్యసదనుండును ప్రభాతకాలభాసమాన
భాస్కరబింబప్రతిమానవిరాజితపద్మరాగరత్న రాజీవిరాజమానకిరీట కుండ
లుండును శ్రీవత్సలక్షణలక్షితవక్షోమండలుండును రమణీయకౌస్తుభరత్నఖచిత
కంఠికాలంకృతకంధరుండును నిరంతరపరిమళిళితనవమాలికాబంధురుండును
నానావిధగంభీరహార కేయూరకటక కంకణ మేఖలాంగుళీయక విభూషణవ్రాతస
మ్యజ్వలుండును నిటలతటవిలంబమానవిమలస్నిగ్ధనీలకుంచితకుంతలుండును దరుణ
చంద్రచంద్రికాధవళమందహాసుండును బరిపూర్ణకరుణావలోకనభ్రూభంగసం
సూచిత సుభగసంతతానుగ్రహలీలావిలాసుండును మహాయోగిరాజవిలసిత
హృదయకమలకర్ణికావిష్ణ సంస్థాపితవిలసితచరణసలయుండును సంతతానంద
మయుండును సహస్రకోటిసూర్యసంఘాతసన్నిభుండును విభుండును నైసపర
మేశ్వరుని మనోధారణావశంబున నిలిపికొని తదీయకుల్ఫచరణజానుజంఘాద్యవ
యవంబులం గ్రమంబున నొక్కొకటిని బ్రతిక్షణంబును ధ్యానంబు సేయుచు
నెంతకాలంబునకుఁ బరిపూర్ణనిశ్చలభక్తియోగంబు సిద్ధించు నంతకాలంబునుం
దదీయచింతాతత్పరుఁడై యుండు రని మఱియు నిట్లనియె. 26

సీ. ఆసన్నమరణార్థి యైనయతీశుండు కాలదేశములను గాచికొనఁడు
తనువు విసర్జించుతలఁపు జనించిన భద్రాసనస్థుఁ డై ప్రాణపవను
మనసు చేత జయించి మానసవేగంబు బుద్ధిచే భంగించి బుద్ధిఁ దెచ్చి
క్షేత్రజ్ఞుతోఁ గూర్చి క్షేత్రజ్ఞ నాత్మలోపలఁ జేర్చి యాత్మను బ్రహ్మమందుఁ
తే. గలిపి యొక్కటి గావించి గారవమున, శాంతితోడ నిరూఢుఁ డై సకలకార్య
నివహ మెల్లను దిగనాడి నిత్యసుఖము, నలయుననిమూచునటమీఁద వసుమతీశ.

వ. వినుము పరమాత్మ యైన బ్రహ్మంబునందుఁ గాలదేవస త్త్వరజ స్తమోగుణాహం
కారమహ త్తత్త్వప్ర ధానంబులకుఁ బ్రభుత్వంబు లేదు కావునం బరమాత్మవ్యతి
రిక్తంబు లేదు దేహాదులయం దాత్మత్వంబు విసర్జించి యన్యశబ్దాదంబు
మాని పూజ్యం బయినహరిపదంబుం బ్రతిక్షణంబును హృదయంబున నాలింగ
నంబుసేసి వైష్ణవం బయినపరమపదంబు సరోత్తమం బని సత్పురుషులు
డెలి యుదు రివ్విధంబున విజ్ఞానదగ్ధకర్మజ్వలనంబున నిర్దగ్ధవిషయవాసనుం డై
క్రమంబున నిరపేక్షత్వంబున. 28

సీ. అంఘ్రిమూలమున మూలాధారచక్రంబుఁ బీడించి ప్రాణంబు బిగియఁ బట్టి
నాభితలముఁ జేర్చి నయముతో మెల్లన హృత్సరోజముమీఁది కెగయఁ బట్టి
యటమీఁద నురమందు హత్తించి క్రమ్మఱఁ దాలుమూలమునకుఁ దటీమి నిలిపి
మతముతో భ్రూయుగమధ్యంబు నేర్చి దృఙ్నాసాస్యమార్గములు మూసి
ఆ. యిచ్ఛలేనియోగి యెలమి మహూర్తార్ధ, మింద్రియానుషంగ మింత లేక
ప్రాణములను వంచి బ్రహ్మరంధ్రము చించి, బ్రహ్మమందుఁ గలయుఁ బౌరవేంద్ర.

వ. మఱియు దేహత్యాగకాలంబున నింద్రియంబులతోడిసంగమంబు విడువని
వాఁడు వానితోడన గుణసముదాయరూపం బగు బ్రహ్మాండంబునందు ఖేచరసిద్ధ
విహారయోగ్యంబును నణిమాదికసకలైశ్వర్యసమేతంబును నైనపరమేష్ఠి
పదంబుఁ జేరు విద్యాతపోయోగసమాధిభజనంబు సేయుచుఁ బవనాంతర్గత
లింగశరీరు లైనయోగీశ్వరులకు బ్రహ్మాండబహిరంతరాళంబులు గతి యని
చెప్పుదు రేరికిం గర్మంబుల నట్టిగతిఁ బొంద శక్యంబు గాదు యోగి యగు
వాఁడు బ్రహ్మలోకింబుకు నాకాశపథంబునం బోవుచు సుషుమ్నానాడివెంట
నగ్ని నధదేవతం జేసి జ్యోతిర్మయంబైన తేజంబున నిర్మలుం డై యొందునుం
దగులువడక తారామండలంబుమీఁద సూర్యాధ్రువాంతపదంబులఁ గ్రమ
క్రమంబున నతిక్రమించి హరిసంబంధం బయిన శింశుమారచక్రంబుఁ జేరి
యొఁటరి యగుచుఁ బరమాణుభూతం బయిన లింగశరీరంబుతోడ బ్రహ్మవిదు
లకు నెల వైనమహర్లోకంబుఁ జొచ్చి మహాకల్పకాలంబు క్రీడించుచుఁ గల్పాం
తంబైన ననంతముఖానలజ్వాలాజాలదందహ్యమానం బగు లోకత్రయంబు
నీక్షించుచుఁ దన్నిమిత్తసంజాతానలదాహంబు సహింపం జాలక. 30

సీ. ఇలమీఁద మనువు లీరేడ్వురుఁ జనువేళ దివస మై యొచ్చోటఁ దిరుగుచుండు
మహనీయసిద్ధవిమానసంఘము లెందు దినకరప్రభములై తేజరిల్లు
శోకజరామృత్యుశోషణభయదుఃఖనివహంబు లెందు జనింప కుండు
విష్ణుపదధ్యానవిజ్ఞానరహితులశోకంబు లెందుండి చూడ వచ్చు
ఆ. పరమసిద్ధయోగిభాషణామృత మెందు, శ్రవణపర్వ మగుచు జరగుచుండు
నట్టి బ్రహ్మలోకమందు వసించును, రాజవర్య మరల రాఁడు వాఁడు. 31

వ. మఱియు నొక్కవిశేషంబు గలదు పుణ్యాతిరేకంబున బ్రహ్మలోకగతు లైనవారు కల్పాంతరంబునం బుణ్యతారతమ్యంబుల నధికారవిశేషంబు నొందువార లగుదురు బ్రహ్మాదిదేవతాభజనంబునం జనువారు బ్రహ్మజీవితకాలంబెల్ల బ్రహ్మలోకంబున వసియించి ముక్తు లగుదురు నారాయణచరణకమలభక్తిపరాయణత్వంబునం జనినవారు నిజేచ్ఛావశంబున నిరర్గళగమనులై బ్రహ్మాండంబు భేదించి మహోన్నతవైష్ణవపదారూఢు లయి తేజరిల్లుదు రీశ్వరాధిష్ఠితం బైనప్రకృతియంశంబున మహత్తత్త్వం బగు మహత్తత్త్వాంశంబున నహంకారం బగు నహంకారాంశంబున శబ్దతన్మాత్రం బగు శబ్దతన్మాత్రాంశంబున గగనం బగు గగనాంశంబున స్పర్శతన్మాత్రం బగు స్పర్శతన్మాత్రాంశంబున సమీరణం బగు సమీరణాంశంబున రూపతన్మాత్రం బగు రూపతన్మాత్రాంశంబువలనఁ దేజం బగుఁ దేజోంశంబున రసతన్మాత్రం బగు రసతన్మాత్రాంశంబువలన జలం బగు జలాంశంబున గంధతన్మాత్రం బగు గంధతన్మాత్రాంశంబునఁ బృథివి యగు వానిమేళనంబునం జతుర్దశభువనాత్మకం బైనవిరాడ్రూపం బగు నారూపంబునకుఁ గోటియోజన విశాలం బైనయండకటాహంబు ప్రథమావరణం బైనపృథ్వి యగు దీనిఁ బంచాశత్కోటివిశాలం బని కొందఱు వలుకుదు రియ్యావరణంబుమీఁద సలిలతేజస్సమీరగగనాహంకారమహత్తత్త్వంబు లనియెడియావరణంబులు క్రమంబున నొండొంటికి దశగుణోత్తరాధికంబు లైయుండునట్టియేడింటిమీఁదఁ బ్రకృత్యావరణంబున మహావ్యాపకం బగుబ్రహ్మాండంబు భేదించి వైష్ణవపదారోహణంబు సేయువాఁడు నిర్భయుండై మెల్లన లింగదేహంబునఁ బృథివ్యాత్మకత్వంబునొంది యట్టి పృథివ్యాత్మకత్వంబున ఘ్రాణంబున గంధంబును జలాత్మకత్వంబున రసనేంద్రియంబునరసంబును, దేజోరూపకత్వంబున దర్శనంబున రూపంబును సమీరణాత్మకత్వంబున దేహంబున స్పర్శంబును గగనాత్మకత్వంబున శ్రవణంబున శబ్దంబును నతిక్రమించి భూతసూక్ష్మేంద్రియలయస్థానంబైనయహంకారావరణంబున సంప్రాప్తుండై యందు మనోమయంబును దేవమయంబును నైనసాత్త్వికాహంకారగమనంబున మహత్తత్త్వంబు సొచ్చి గుణత్రయంబున లయించి ప్రధానంబు నొంది ప్రధానాత్మకత్వంబున దేహంబును నుపాధిపరంపరావస్థానంబునం బ్రకృతిం బాసి యానందమయుం డై యానందంబునం బరమాత్మరూపం బైనవాసుదేవబ్రహ్మంబు

నందుఁ గలయు నని చెప్పి వెండియు ని ట్లనియె. 32

ఆ. పరమభాగవతులు పాటించుపథ మిది, యీపథమున మోగి డేఁగనేని
మగిడి రాఁడు వాఁడు మఱి సంశయము లేదు, కల్పశతము లైన గౌరవేంద్ర.

వ. వినుము నీ వడిగినసద్యోము క్తియుఁ గ్రమము క్తియు ననియెడు నీ రెండుమార్గం
బులు వేదగీతలందు వివరింపం బడియె వీనిం దొల్లి భగవంతుం డైనవాసు
దేవుండు బ్రహ్మచేత నారాధితుం డై చెప్పె సంసారప్రవిష్టుం డైనవానికిఁ
దపోయోగాదు లయిన మోక్షమార్గంబులు పెక్కులు గల వందు భక్తి
మార్గంబుకంటె సులభంబు లేదు. 34

శుకుఁడు పరీక్షితునకు భక్తిమార్గంబె ముఖ్యం బని తెలుపుట

మ. వినుఁ డంభోజభవుండు మున్ను మఱిలో వేదంబు ముమ్మాఱు నె
మ్మనమందుం దలపోసి యెంతయుఁ బరామర్శించి మోక్షంబు ద
క్కినమార్గంబున వెంట లే దనుచు భక్తిం జింత సేసె జనా
ర్దను నాత్మాకృతి నిర్వికారుఁ డగుచుం దన్మార్గనిర్ణేత యై. 35

సీ. అఖిలభూతములందు నాత్మరూపంబున నీశుండు హరి యుండు నెల్లప్రొద్దు
బుద్ధ్యాదిలక్షణంబులఁ గానఁబడును మహా త్మేననీయుఁ డహర్నిశంబు
వందనీయుఁడు భక్తవత్సలుం డత్యంతనియతుఁ డై సతతంబు నియతబుద్ధి
నాత్మరూపకుఁ డగు హరికథామృతమును గర్ణపుటంబులఁ గ్రాంకఁ దీరఁ
తే. గ్రోలుచుండెడుధన్యులు కుటిలబహుళ,విషయమలినీకృతాంగముల్ వేగవిడిచి
విష్ణుదేవునిచరణారవిందయుగము, కడకుఁ జనుదురు సిద్ధంబు కౌరవేంద్ర. 36

క. మానుషజన్మము నొందిన, మానవులకు లభ్యమానమరణులకు మహా
జ్ఞానులకుఁ జేయవలయువి,ధానము నిగదింపఁబడియె ధరణీనాథా. 37

వ. వినుము బ్రహ్మవర్చసకాముఁ డైనవానికి వేదవిభుం డగుచతుర్ముఖుండును నింద్రి
యపాటవకామునకు నింద్రుండును బ్రజాకామునకు దక్షాదిప్రజాపతులును
భోజనకామునకు నదితియు స్వర్గకామునకు నాదిత్యులును రాజ్యకామునకు
విశ్వదేవతలును దేశప్రజాసాధనకామునకు సాధ్యులును శ్రీకామునకు దుర్గి
యుఁ దేజస్కామునకు నగ్నియు వసుకామునకు వసువులును వీర్యకామునకు
వీర్యప్రదు లగురుద్రులును నాయుష్కామునకు నాశ్వినదేవతలును బుష్టికాము
నకు భూమియుఁ బ్రతిష్ఠాకామునకు లోకమాత లైనగగనభూదేవతలును
సౌందర్యకామునకు గంధర్వులును గామినీకామునకు నప్సరసలైన యూర్వ
శియు సర్వాధిపత్యకామునకు బ్రహ్మయుఁ గీర్తికామునకు యజ్ఞంబులును
విత్తసంచయకామునకుం బ్రచేతసుండును విద్యాకామునకు నుమావల్లభుం
డును దాంపత్యప్రీతికామునకు నుమాదేవియు ధర్మార్థకామునకు నుత్తమశ్లోకుం

డగువిష్ణువును సంతానకామునకుఁ బితృదేవతలును రక్షాకామునకు యక్షులును బలకామునకు మరుద్గణంబులును రాజ్యకామునకు మనురూపదేవతలును శత్రుమరణకామునకుఁ గోణపాలకుఁడైనరాక్షసుండును భోగకామినకుం జంద్రుండును భజనీయులగుదరు వతీశుకును. 38

క. కామింపకయును సర్వముఁ, గామించియు నైనముక్తిఁ గామించి తగన్
లో మించి పరమపురుషుని, నేమించి భజించుఁ దత్త్వనిపుణుం డధిపా. 39

మ. అనురేంద్రాదులఁ గొల్చుభంగి జనుఁ డాయజ్ఞాతు సేవింపఁగా
విమలజ్ఞానవిరక్తిముక్తు లొగవర్క వేయేల భూనాథ త
త్కమలాధీశకథాసుధాసనదీకల్లోలమాలాపరి
భ్రమ మెవ్వారికి నైనఁ గర్ణయుగళీపర్వంబు గాకుండునే. 40

వ. అని యిట్లు రాజునకు శుకుండు సెప్పె ననిన విని శౌనకుండు సూతున కిట్లనియె.

క. వరతత్త్వమునతో నిటు, భరతాన్వయవిభుడు శుకనిగలుకులు విని స
త్వరతాయుతుఁ డై శ్రేయ,స్కరతామతి నేమి యడిగె గణితింపఁ గదే 42

క. ఒప్పెడిహరికథ లెయ్యని, సెప్పెడినో యనుచు సూతుఁ జిత్తోత్కంఠల్
గుప్పలుగొను చున్నవి రుచు, లుప్పతిలఁ నీమనోవిరోక్తులు వినఁగన్. 43

వ. అనిన విని సూతుం డి ట్లనియె. 44

క. తూలెడికూకటితోడను, బాలురతో నాడుచుండి బాల్యమున మహీ
పాలుఁడు హరిచరణాశ్ర, హేలాలసుఁ డగుచునుండె నెంతయు నియతిన్. 45

వ. అట్టిపరమభాగవతుం డైనపాండవేయునకు వాసుదేవపరాయణుం డైనశుకుం డి ట్లనియె. 46

సీ. వాసుదేవశ్లోకవార్త లాలించుచుఁ గాల మేపుణ్యుండు గడపు చుండు
నతనియాయువుఁ దక్క నన్యులయాయువు నుపయోస్తుయములనుగ్రకరుఁడు
వంచించి కొనిపోవువాఁ డని యెఱుఁగక జీవితు బెక్కండ్లు సిద్ధ మనుచు
నంగనాపుత్రగేహారామక్షేత్రాదిసంసారహేతుకసంగసుఖముఁ
తే. దగిలి వర్తింపఁ గాలంబుతతి యెఱింగి, దండధరకింకరులు వచ్చిదాడనములు
నేసి కొనిపోవఁ బుణ్యంబు నేయు నైతిఁ, బాపరతి నైతి నని బిట్టు పలవరించు. 47

వ. అని గావున. 48

సీ. అలరుజొంపములతో నభ్రంకషంబు లై బ్రదుకవే వనములఁ బాదపములు
భవనమేహనాకాంక్షలఁ బశువులు జీవింపవే గ్రామసీమలందు
నియతిసై నుచ్ఛ్వాసనిశ్శ్వాసములఁ బ్రాణింపవే చర్మభస్త్రికలును
గామసూకరశునకక్షేణు లింటింటఁ దిరుగవే మరోగదీనవృత్తి
తే. సుస్త్రీఖములు మోహవేయురుభరములఁ, బుండరీకాక్షు నెఱుఁగనిపురుషపశువు
లడవులందు నివాసములందుఁ బ్రాణ, విషయభరయుక్తితోనుంట విఫల మధిప. 49

సీ. విష్ణుకీర్తనముల వినికర్ణంబులు గొండలబిలములు కునలయేళ
చక్రిసఖ్యంబులఁ జనుఁనిడిహస్తాలు గప్పుఁ జిహ్నాలు కౌరవేంద్ర
శ్రీమనోనాథు నీక్షింపనికన్నులు కేఁపిచ్చాకులు కీర్తిదయిత
కమలాక్షుపూజకుఁ గానిహస్తబులు శివమునాస్తంబుఁ సర్వనచన
ఆ. హరిపదతులసీదళామోకరతి లేని,ముక్కపంటిముక్క మునిచర్చ
గరుడగమనుభజనగతి లేనిపనములు, పాదపములపాదపటల మనఘు. 50

సీ. నారాయణునిదివ్యనామాక్షరములపైఁ గరఁగనిమనములు కఠినశిలలు
ముగవైరిఁథలకు ముకితాశ్రురోమాంచమిళిత మై యుండనిమేను మొద్దు
చక్రికి మ్రొక్కనిజడునియూహల నున్నకనకకిరీటంబు గట్టెమోపు
మాధవార్పితముగా మఁనిమానన్నసిరి వఁదుర్గచంక్రికావైభవంబు
ఆ. కైటభారిభజన గలిగి యుండనివాఁడు, గాలిలోన నుండి కదలుశవము
కమలనాభుపదముఁ గననివానిఁ బ్రదుకు, పసిఁడికాయలోని ప్రాణిబ్రదుకు. 51

వ. అని యిట్లు వలికినవైయాసకివచనంబుల కొత్తరేయుండు కందళితహృదయుం డై
నిర్మలమతివిశేషంబున. 52

ఆ. సుతుల హితుల విడిచి చుట్టాల విడిచి యి,ల్లాలి విడిచి బహుబలాళి విడిచి
రాజు హృదయ మిడియె రాజీవనయనుపై, ధనము విడిచి జ్ఞుఁవనము విడిచి.

వ ఇట్లు మృత్యుభయంబు నిరసించి ధర్మార్థకామంబులు సన్న్యసించి పురుషో త్తము
నందుఁ జిత్తంబు విన్యసించి హరిలీలాలక్షణంబు లుపన్యసించి మనుతఁపున
నరేంద్రుం డిట్లనియె. 54

క. సర్వాత్మ వాసుదేవుని, సర్వజ్ఞు డ వైన నీవు సంస్తుతి సేయఁ
సర్వభ్రాంతులు వడలె మ,హోర్వీసురవర్య మానసోత్పన మగుచున్. 55

సీ. ఈయుండు హరి విష్ణుఁ డీవిశ్వ మేరీతి బుట్టించుఁ రక్షించు బొలియఁ జూచు
బహుశక్తియుతుఁ డగుభగవంతుఁ డవ్యయుఁ డాని నేకుల నాశ్రయించి
బ్రహ్మశక్రాదిరూపముల వినోదించెఁ గ్రమమునానో యేఁ కాలమునఁనొ
ప్రకృతిగుణంబులఁ బట్టి గ్రహించుట నేఁత్వమున నుండునీశ్వరుండు
ఆ. భిన్నమూర్తి గుణము బెక్కువిధంబుల, నేల యుండు నతని కేమి వచ్చె
నుండ కున్నఁ దాపసోత్తము తెలుపవే, వెడఁక నాకు సర్వవేది వీవు. 56

వ. అనిన నయ్యుత్తరానంతనుచవనంబులకు నిరుత్తరుండు గాక సదుత్తరప్రదాన
కుతూహలుం డై లోకోత్తరగుణోత్తరుం డైనతాపసోత్తముండు దనచిత్తంబున.

మ. పరుఁ డై యీశ్వరుఁ డై మహామహిముఁ డై ప్రాదుర్భవస్థానసం
హరణక్రీడనుఁ డై త్రిశక్తియుతుఁ డై యంతర్గతజ్యోతి యై
పరమేష్ఠిప్రముఖామరాధిపులకుం బ్రాపింప రా కుండు దు
స్తరమార్గంబునఁ దేజరిల్లుహరికిం దత్త్వార్థి నై మ్రొక్కెదన్. 53

వ. మతీకు సజ్జనదురితసంహారకుండును దుర్జననివారకుండును సర్వరూపకుండును బరమహంసాశ్రమప్రవర్తమాన మునిజనహృదయకమలకర్ణికామధ్యప్రదీపకుండును సాత్వతశ్రేష్ఠుండును నిఖిలకల్యాణగుణగరిష్ఠుండును బరమభక్తియుక్తసులభుండును భక్తిహీనజనదుర్లభుండును నిరతిశయనిరుపమనిరవధికప్రకాశుండును నిజస్వరూపబ్రహ్మవిహారుండును నైనయప్పమేశ్వరునకు నమస్కరించెద. 59

ఉ. ఏవిభువందనార్చనము లేవిభుచింతయు నామకీర్తనం
జేవిభులీల లద్భుతము లెప్పుడు సంశ్రవణంబు సేయ దో
షావలిఁ బాసి లోకము శుభాయతవృత్తిఁ జెలంగు నంద్రు నే
నావిభు నాశ్రయించెద నఘౌఘనివర్తను భద్రకీర్తనున్. 60

ఉ. ఏపరమేశుపాదయుగ మెప్పుడుఁ గోరి భజించి నేర్పరుల్
లోపలిబుద్ధితో నుభయలోకములందులజడ్డుఁ బాసి యే
తాపము లేక బ్రహ్మగతిఁ దారు గతశ్రము లై చరింతు రే
నాపరమేశు మ్రొక్కెద నఘౌఘనివర్తను భద్రకీర్తనున్. 61

చ. తపములఁ జేసి యైన మతీ దానము లెన్నియుఁ జేసి యైన నే
జపములఁ జేసి యైన ఫలసంచయ మెవ్వనిఁ జేర్ప కున్న హో
యపదము లై దురంతవిపదంచితరీతిగ నొప్పు చుండు న
య్యపరిమితుఁ భజించెద నఘౌఘనివర్తను భద్రకీర్తనున్. 62

మ. యవనవ్యాధపులిందహూణకషకంకాభీరచండాలసం
భవులుం దక్కినపాపవర్తనులు నేభద్రాత్ము సేవించి భా
గవతశ్రేష్ఠుల డాసి శుద్ధతను లై కల్యాణు లై యుందు రా
యవికారుం బ్రభవిష్ణు నాదుమదిలో నశ్రాంతమ్ము మ్రొక్కెదన్. 63

మ. తపముల్ సేసిననో మనోనియతినో దానవ్రతావృత్తినో
జపమంత్రంబులనో శ్రుతిస్మృతులనో సద్భక్తినో యొట్లు ల
బ్ధపదుం డౌ నని బ్రహ్మరుద్రముఖరుల్ భావింతు రెవ్వాని న
య్యపవర్గాధిపుఁ డాత్మమూర్తి సులభుం డౌఁ గాక నా కెప్పుడున్. 64

క. శ్రీపతియు యజ్ఞపతియుఁ బ్రజాపతియుఁ బుద్ధిపతియు జగదధిపతియుఁ
భూపతియు యాదవశ్రేణీపతియుఁ గతియు నైననిపుణు భజింతున్. 65

మ. అణువో కాక కడుఁ మహావిభవుఁడో యచ్ఛున్నుఁడో ఛిన్నుఁడో
గుణియో నిర్గుణుఁడో యటంచు విబుధుల్ గుంఠీభవత్తత్త్వమా
ర్గణు లై యేవిభుపాదపద్మభజనోత్కర్షంబులం దత్త్వవీ
క్షణముం జేసెద రట్టివిష్ణుఁ బరమున్ సర్వాత్ము సేవించెదన్. 66

మ. జగదుత్పాదనబుద్ధి బ్రహ్మకు మదిఁ సంధింప నూహించి యే
భగవంతుండు సరస్వతిం బనుప నాపద్మాస్య దా నవ్విభుఁ

మగనిం గా నియమించి తద్భవనసాామ్రాజ్యస్థితిక్ సృష్టిపా
రగుఁ జేసెక్ మును బ్రహ్మ నట్టిగుణి నారంభింతు సేవింపఁగన్. 67

సీ. పూర్ణుఁ డయ్యును మహాభూతపంచకయోగమున మేను లనుపురములు సృజించి
పురములలో నుండి పురుషభావంబున దీపించు నెప్పుడు ధీరవృత్తిఁ
బంచభూతములను బనునొకొండింద్రియములఁ బ్రకాశింపించి భూరిమహిమ
షోడశాత్మకుఁ డన శోభిల్లి జీవత్వవృత్తవినోదంబు నెఱపు చుండు

తే. నట్టిభగవంతుఁ డవ్యయుం డచ్యుతుండు, మానసోదితవాక్సుష్పమాలికలను
మంజునవరసుకరందమహిమ లుట్ట, శిష్టహృద్భావలీలలఁ జేయుఁగాత. 68

ఉ. మానధనుల్ మహాత్ములు సమాధినిరూఢులు యస్మృఖాంబుజ
ధ్యానమరందపానమున నాత్మభయంబులఁ బాసి ముక్తు లై
లూనత నొంద రట్టిమునిలోకశిఖామణికిక్ విశంకటా
జ్ఞానతమోనభోమణికి సాధుజనాగ్రణి కేను మ్రొక్కెదన్. 69

వ. అని యిట్లు గురువందనంబు సేసి శుకయోగీంద్రుండు రాజేంద్రున కిట్లనియె. 70

మ. అవిరోధంబున నీవు నన్నడగునీయర్థంబు ముక్ బ్రహ్మ మా
ధవుచేతక్ విని నారదుం డడిగినం దథ్యంబుగాఁ జెప్పె మా
నవలోకేశ్వర నారదుండు వెనుకక్ నాకుం బ్రసాదించె సం
శ్రవణీయంబు మహాద్భుతంబు వినుమా సందేహవిచ్ఛేది వై. 71

నారదుండు బ్రహ్మను బ్రపంచప్రకారంబు నడుగుట

వ. నారదుండు బ్రహ్మ కిట్లనియె. 72

మ. చతురాస్యుండవు వేల్పుఁబెద్దవు జగత్సర్గానుసంధాయి వీ
శ్రుతిసంఘాతము నీముఖాంబుజములక్ శోభిల్లు శబ్దార్థసం
యుత మై సర్వము నీకరామలక మై యుండుం గదా భారతీ
సతి యిల్లా లఁట నీకు నోజనక నాసందేహాముం బాపవే. 73

శా. ప్రారంభాదివివేక మెవ్వఁ డొసఁగుం బ్రారంభసంపత్తికా
ధారం బెయ్యది యేమి హేతువు యదర్థం బేస్వరూపంబు సం
సారానుక్రమ మూర్ణనాభిపగిదిక్ సాగించెఁ దొక్కప్పుడుం
భారం బెన్నఁడు లేదు నీమనువు దుష్పాపంబు వాణీశ్వరా. 74

శా. నాకుం జూడఁగ నీవు రాజ వను చున్నాఁడక్ యథార్థస్థితిక్
నీకంటెక్ ఘనుఁ డొక్కరాజు గలఁడో నీ వంతకున్ రాజవో
నీ కేలాభము రాఁ దలంచి జగముల్ నిర్మించె దీచేతనా
నీకం బెందు జనించు నుండు నడఁగున్ నిక్కంబు భాషింపుమా. 75

మ. సదసత్సంగతి నామరూపగుణదృశ్యం బైనవిశ్వంబు నీ
హృదధీనంబు గదా ఘనుల్ సములు నీ కెవ్వారలున్ లేరు నీ

పద మత్యున్నత మిట్టినీవు తపమున్ బ్రావీణ్యయుక్తుండ వై
మది నేయీశ్వరుఁ గోరి చేసితివి తన్నార్గంబు సూచింపవే. 76

శా. అంభోజాసన నీకు నీశుఁడు గలం డంచేనిఁ దత్పుత్రమం
దంభోజాతభవాండ మేవిభునిలీలాపాంగసంయుక్తిచే
సంభూతం బగు వర్తమాన మగు సంచన్నం బగుం దద్విభున్
సంభాషింపఁగ వచ్చునే దలఁప నేచందంబువాఁ డాకృతిన్. 77

క. తోయజసంభవ నా కీ, తోయము వివరింపు చాలఁ దోఁచిన నే నా
తోయమువారికి నన్యుల, తోయములం జెంప కుండ ధ్రువ మెఱిఁగింతున్. 78

వ. దేవా భూతభవిష్యద్వర్తమానంబు లగువ్యవహారంబులకు నీవ వల్లభుండవు నీయెఱుంగనియర్థం బొం డెద్దియు లేదు విశ్వప్రకారంబు వినిపింపు మనిన వినివికసితముఖుం డై విరించి యి ట్లనియె. 79

క. రా రా బుధులు విరక్తులు, గా రా యీరీతి నడుగఁగా నేరరు వి
స్తారావహము భవన్మత, మూ రా నావిభునిమర్మ ముడిగితి వత్సా. 80

శా. నానాస్థావరజంగమప్రకరముల్ నాయంత నిర్మింప వి
జ్ఞానం బేమియు లేక తొట్రుపడ నిచ్చ్ నాకు సర్వానుసం
ధానారంభవిచక్షణత్వము మహోదారంబుగా నిచ్చె ము
న్నే నాయీశ్వరునాజ్ఞఁ గాక జగముల్ నిర్మింప శక్తుండనే. 81

మ. అనఘా విశ్వము నెల్ల దీప్తముగఁ జేయ్ నే సమర్థుండనే
యినచంద్రానలతారకాగ్రహగణం బేరీతి నె
వ్వనిదీప్తిం బ్రతిదీప్తమయ్యె భువనవ్రాతంబు దద్దీప్తిచే
ననుదీప్తం బగు నట్టియీశ్వరున కే నశ్రాంతమ్ ప్రొక్కెదన్. 82

మ. విను మే నీశ్వరుదృష్టిమార్గమున నావేశింప శంకించి సి
గ్గున సంకోచము నొందుమాయవలనం గుంఠీభవత్ప్రజ్ఞ చే
నను లోకేశ్వరుఁ డంచు ప్రొక్కుమతిహీనవ్రాతముం జూచి నే
ననిశంబున్ నగి ధిక్కరింతు హరిమాయాకృత్య మంచున్ సుతా. 83

వ. మఱియు దేహంబునకు ద్రవ్యంబు లైన మహాభూతంబులును జన్మనిమిత్తంబు లైనకర్మంబులును గర్మక్షోభకం బైన కాలంబును గాలపరిణామహేతు వైనస్వభావంబును భోక్తయైనజీవుండును వాసుదేవుండ కా నెఱుంగుము వాసుదేవవ్యతిరిక్తంబు లేమి సిద్ధంబు నారాయణనియమ్యంబులు లోకంబులు దేవతలు నారాయణశరీరసంభూతులు వేదయాగతపోయోగవిజ్ఞానంబులు నారాయణపరంబులు జ్ఞానసాధ్యం బగుఫలంబు నారాయణునధీనంబు కూటస్థుండును సర్వాత్మకుండును సర్వద్రష్టయు నయినయీశ్వరునికటాక్షవిశేషంబున సృజియింపంబడి ప్రేరితుండ నై సృజ్యం బైనప్రపంచంబు సృజించుచుండుదు నిర్గుణుండైన

యీశ్వరునివలన రజస్సత్త్వతమోగుణంబులు ప్రభూతంబులై యుత్పత్తిస్థితి లయంబులకుం బాలుపడి కార్యకారణకర్తృత్వభావంబులందు ద్రవ్యంబులైన మహాభూతంబులును జ్ఞానమూర్తు లయిన దేవతలును క్రియారూపంబు లయిన యింద్రియంబులును నాశ్రయంబులు గానిత్యముక్తుఁ డయ్యును మాయాసమన్వితుం డైనజీవుని బంధించు జీవునకు నావరణంబు లయి యుపాధిభూతంబు లయినమూఁడులింగంబులు సేసి పరులకు లక్షితంబు గాక తనకు లక్షితం బైనతత్త్వంబు గలయీశ్వరుం డివ్విధంబునం గ్రీడించు చుండు. 84

క. ఆయీశుఁ డనంతుఁడు హరి, నాయకుఁ డీభువనములకు నాకుఁ నీకుఁ
మాయకుఁ బ్రాణిత్రాతము, కీయెడలఁ లేద యీశ్వరేతకము సుతా. 85

వ. వినుము మాయావిదుం డైనయీశ్వరుండు దనమాయంజేసి దైవయోగంబునం బ్రాప్తంబు లయినకాలజీవాదృష్టస్వభావంబులు వివిధంబులు సేయ నిశ్చ యించి కైకొనియె నీశ్వరాధిష్ఠితం బైనమహత్తత్త్వంబువలన నగుకాలంబున గుణవ్యతికరంబును స్వభావంబునఁ బరిణామంబును జీవాదృష్టభూతం బయిన కర్మంబున జన్మంబును నయ్యె రజస్సత్త్వంబులచే నుపబృంహితంబై వికారంబు నొందినమహత్తత్త్వంబువలనం దమగ్రధానం బై దివ్యజ్ఞానక్రియాత్మకం బగు నహంకారఁబు గలిగె నదియు రూపాంతరంబు లొందుచు ద్రవ్యశక్తి యైనతా మసంబును జ్ఞానశక్తి యైనసాత్త్వికంబును నన మూఁడువిధంబు లయ్యె నందు భూతాదియైనతామసాహంకారంబువలన నభంబు కలిగె నభంబునకు సూక్ష్మరూపంబు భూతదృశ్యమునకు బోధకం బైన శబ్దంబు గుణం బగు నభంబువలన వాయువు గలిగె వాయువునకుం బరాన్వయం బున శబ్దంబు స్పర్శంబు ననురెండుగుణంబులు గలిగి యుండునది దేహాంబులం దుంపటంజేసి ప్రాణరూపం బై యింద్రియమనశ్శరీరపాటవం. బైనయోజస్స హోబలంబులకు హేతువై వర్తించు వాయువువలన రూపస్పర్శశబ్దంబు లనియెడుగుణంబులు మూఁటితోడఁ దేజంబు గలిగెఁ దేజంబువలన రసరూపస్పర్శ శబ్దంబు లనియెడునాలుగుగుణంబులతోడ జలంబు గలిగె జలంబువలన గంధ రసరూపస్పర్శశబ్దంబు లనియెడుగుణంబు లయిదింటితోడం బృథివి గలిగె వై కారికం బైనసాత్త్వికాహంకారంబువలనఁ జంద్రదైవతం బయినమనంబు గలిగె మతియు దిక్కులును వాయువును నర్కుండును బ్రచేతసుండును నాశ్వినులును వహ్నియు నింద్రుండును నుపేంద్రుండును మిత్రుండును బ్రజాపతియు ననియెడిదశదేవతలు గలిగిరి తైజసం బైనరాజసాహంకారంబువలన దిగ్దైవతంబైన శ్రవణేంద్రియంబును వాయుదైవతంబైనత్వగింద్రియంబును సూర్యదైవతంబైన నయనేంద్రియంబును బ్రచేతోదైవతం బైనరసనేంద్రియంబును నశ్వినీదేవతంబైన ఘ్రాణేంద్రియంబును వహ్నిదైవతంబైనవాగింద్రియంబును నింద్రదైవతం బైన

హస్తేంద్రియంబును నుపేంద్రదైవతం బైనపాదేంద్రియంబును మిత్రదైవతం బైనగుదేంద్రియంబును బ్రజాపతిదైవతం బైనగుహ్యేంద్రియంబును ననియొడి దశేంద్రియాబులును బోధజనకాంతఃకరణైకభాగం బయినబుద్ధియుఁ గ్రియా జనకాంతఃకరణం బయిన ప్రాణాబును గలిగె నిట్టి శ్రోత్రాదు లగుదశేంద్రి యంబులతోఁ గూడినభూతేంద్రియమనోగుణంబులు వే ర్వేఱుగఁ బ్రహ్మాండ శరీరనిర్మాణంబునం దసమర్థంబు లగు నపుడు గృహనిర్మాణంబునకుం బెక్కు పదార్థంబులు సంపాదించినం గాని చాలనిచందంబున భూతేంద్రియమనోగుణం బులవలన గృహాంబుకైవడి భగవచ్ఛక్తిప్రేరితంబు లగుచు నేకీభవించిసమష్టివ్య ష్ట్యాత్మకత్వంబు నంగీకరించి చేతనాచేతనంబులం గలబ్రహ్మాండంబు కల్పితం బయ్యె నట్టియండంబు వర్షాయుతసహస్రాంతంబుదనుక జలంబునం దుండెఁ గాల కర్మస్వభావంబులం దగులువడక సమస్తంబును జీవయుక్తంబుగఁ జేయు నీశ్వ రుం డచేతనంబును సచేతనంబునుగ నొనర్చె నంతఁ గాలకర్మస్వభావప్రేరకుం డయిపరమేశ్వరుండు జీవరూపంబున మహావరణజలమధ్యస్థితం బయినబ్రహ్మాం డంబులోను సొచ్చి సవిస్తారంబు గావించి యట్టియండంబు భేదించి నిర్గమించె నెట్లంటేని. 86

క. భువనాత్మకుఁ డాయీశుఁడు, భవనాకృతితోడ నుండు బ్రహ్మాండంబున్
వివరముతోఁ బదునాలుగు, వివరంబులుగా నొనర్చె విశదంబులుగన్. 87

మ. బహుపాదోరుభుజాననేక్షణశిరఃఘ్రాణశ్రవోయుక్తుఁ డై
విహరించుఁ బరుఁడేహిదేహగతుఁ డై విశ్వాంసు లూహించి త
ద్బహుకూపావయవంబులన్ భువనసంపత్తిన్ విచారింతు రా
మహనీయాద్భుతమూర్తి యోగిజనహృన్మాన్యుండు మేధానిధీ. 88

వ. వినుము చతుర్దశలోకంబులందు మీఁదియేడులోకంబులు శ్రీమహావిష్ణువునకుం గటిప్రదేశంబుననుండి యూర్ధ్వదేహ మనియును గ్రిందియేడులోకంబులు జఘ నంబుననుండి యధోదేహ మనియునుం బ్రకుదురు ప్రపంచశరీరియుం డగుభగ వంతునిముఖంబువలన బ్రహ్మకులంబును బాహువులవలన క్షత్త్రియకులంబును నూరువులవలన వైశ్యకులంబును బాదంబులవలన శూద్రకులంబును జనియించె నని చెప్పుదురు భూలోకంబు గటిపర్యంత ప్రదేశంబు భువర్లోకంబునాభి సువర్లో కంబుహృదయంబు మహర్లోకంబు వక్షంబు జనలోకంబు గ్రీవంబు దపోలోకంబు స్తనద్వయంబు సనాతనంబును బ్రహ్మనివాసంబును సత్యలోకంబు శిరంబు గటిప్రదేశం బతలంబు దొడలు వితలంబు జానువులు సుతలంబు జంఘలు దలాతలంబు గుల్ఫంబులు మహాతలంబు పాదాగ్రంబులు రసాతలంబు పాద తలంబు పాతాళంబు నని లోకమయుంగా భావింతురు కొందరు మతియుం బాదతలంబునలన భూలోకంబును నాభివలన భువర్లోకంబును శిరంబువలన

స్వర్లోకంబును గలిగె నని లోకకల్పనంబు నెన్నుదురు పురుషోత్తమునిముఖం
బునలన సర్వజంతువాచాజాలంబుం దదధిష్ఠాత యగునహ్నాయు నుదయించెఁ
జన్మరక్తమాంసమేదశ్శల్యమజ్జాశుక్లంబులు సప్తధాతువు లందురు పశూంత
రంబున రోవత్వఙ్మాంసాస్థిస్నాయుమజ్జాప్రాణంబులును సప్తధాతువు లని యం
దు రందు రోమంబు లుష్ణిక్ఛందం బనియుఁ ద్వక్కు థాత్రీఛందం బనియు
మాంసంబు త్రిష్టుప్ఛందం బనియు స్నాయు వనుష్టుప్ఛందం బనియు నస్థి జగతీ
ఛందం బనియు మజ్జ పంక్తిచ్ఛందం బనియుఁ బ్రాణంబు బృహతీఛందం బనియు
నాదేశింతురు హవ్యకవ్యామృతాన్నంబులకు మధురాదిషడ్రసంబులకు రస
నేంద్రియంబునకు రసాధీశ్వరుం డైనవరుణునికి హరికసనేంద్రియంబు జన్మ
స్థానంబు సర్వప్రాణాదులకు వాయువునకు విష్ణునాసికానివరంబు నివాసంబు
సమీపదూరవ్యాపిగంధంబులకు నోషధులకు నశ్వినీదేవతలకు దిగంబరునిఘ్రా
ణేంద్రియంబు నివాసంబు దేవలోకసత్యలోకంబులకుఁ దేజంబునకు సూర్యునకు
సకలచక్షువులకు లోకలోచనుని చక్షురింద్రియంబు స్థానంబు దిశలకు నాకా
శంబునకు శ్రుతిభూతంబు లైనయంశంబులకు శబ్దంబునకు సర్వేశ్వరునికర్ణేం
ద్రియంబు జన్మస్థానంబు వస్తుసారంబులకు వర్ణనీయభాగ్యంబులకుఁ బరమ
పురుషునిగాత్రంబు భాజనంబు స్పర్శంబునకు వాయువునకు సకలస్నిగ్ధత్వంబు
లకు దివ్యదేహునిదే హేంద్రియంబు గేహంబు యూపప్రముఖయజ్ఞోపకరణంబు
లగుతరుగుల్మలతాదులకుఁ బురుషోత్తమునిరోమంబులు మూలంబులు శిలా
లోహంబులు సర్వమయునినఖంబులు మేఘుజాలంబులు హృషీకేశునికేశంబులు
మెఱుంగులు విశ్వేశ్వరునిశ్మశ్రువులు భూర్భువస్సువర్లోకరహితుకు లైనలోకపాల
కులపరాక్రమంబులకుభూరాదిలోకంబుల కెల్లమంబునకు శరణంబునకు నారా
యణునివిక్రమంబు సంకేతనంబు సర్వకామంబులకు నుత్తరుంబు లైనవరంబులకుఁ
దీర్థపాదునిపాదారవిందంబు లాస్పదంబులు జలంబులకు శుక్లంబునకుఁ బర్జన్య
నకుఁ బ్రజాపతిసర్గంబునకు సర్వేశ్వరునిమేఢ్రంబు సంభవనిలయంబు సంతానం
బునకుఁ గామాదిపురుషార్థంబులకుఁ జిత్తసౌఖ్యరూపంబు లగునానందంబులకు
శరీరసౌఖ్యంబునకు నచ్యుతునియుపస్థేంద్రియంబు స్థానంబు యమునికి మిత్రు
నికి మలవిసర్గంబునకు భగవంతునిపాయ్వింద్రియంబు భవనంబు హింసకు నిర్ఋ
తికి మృత్యువునకు నిరయంబునకు నిఖిలరూపకునిగుదంబు నివాసంబు పరాభ
వంబునకు నధర్మంబునకు నవిద్యకు నంధకారంబునకు ననంతునిపృష్ఠభాగంబు
సదనంబు నదనదీనివహంబునకు నీశ్వరునినాడీసందోహంబు జన్మమందిరంబు
పర్వతంబులకు నధోక్షజునిశల్యంబులు జనకస్థలంబులు ప్రధానంబునకు నన్న
రసంబునకు సముద్రంబులకు భూతలయంబునకు బ్రహ్మాండగర్భనియుదరంబు
నివేశంబు మనోవ్యాపారరూపం బగులింగశరీరంబునకు మహామహిమునిహృద

యంబు సర్గభూమి యగు మతీయును. 89

ఆ. నీలకంధరునకు నీకు నాకు సనత్కు,మార ముఖ్యసుతసమూజమునకు
ధర్మ సత్త్వబుద్ధితత్త్వములకు నీశ్వ,రాత్మ వినుము పరమ మైననెలవు, 90

సీ. నరసురాసురపిత్రనాగకుంజరమృగగంధర్వయక్షరాక్షసమహీజ
సిద్ధవిద్యాధరజీమూతచారణగ్రహతారకాప్సరోగణవిహంగ
భూతతటిద్వ్యసుపుంజంబులును నీవు ముక్కంటియును మహాములులు నేను
సలిలనభస్థ్సలచరములు మొద లైనవివిధజీవులతోడివిశ్వ మెల్ల

ఆ. విష్ణుమయము పుత్త్ర వే యేల బ్రహ్మాండ, మతనిజేనలోన నడఁగి యుండు
బుద్ధి నెఱుఁగ రాదు భూతభవద్భవ్య, లోక మెల్ల విష్ణులోన నుండు. 91

క. మండలములోన భాస్కరుఁ, డుండి జగంబులకు దీప్తి నొసఁగెడిక్రియ బ్ర
హ్మాండములోపల నచ్యుతుఁ, డుండుచు బహిరంతరముల నొగి వెలిఁగించున్.

వెలిగందల నారయ కవిత్వప్రారంభము

ఉ. అట్టియనంతశక్తి జగదాత్మునినాభిసరోజమందుఁ నేఁ
బుట్టి యజింపఁగా మనసు పుట్టిన యజ్ఞపదార్థజాతముల్
నెట్టన కాన రామికి వినిర్మల మైనతదీయరూపముఁ
గట్టిగ బుద్ధిలో నిలిపి కంటి నుపాయము నామనంబునన్. 93

సీ. పశుయజ్ఞ వాటయూప స్తంభపాత్రమృద్ఘటశరావవసంతకాలములును
స్నేహౌషధీబహులోహచాతుర్హోత్రమతనామధేయసన్మంత్రములును
సంకల్పబుగ్యజుస్సామనియుక్తవషట్కారమంత్రానుచరణములును
దక్షిణల్ దేవతాధ్యానతదనుగతతంత్రవ్రతోద్దేశధరణిసురులు

తే. నర్పణంబులు బోథాయనాదికర్మ, సరణి మొద లగుయజ్ఞోపకరణసమితి [ను.
యంతయును నమ్మహత్తునియవయవములు, గాఁగఁగల్పించె విధివత్ప్రకారమున

క. యజ్ఞాంగి యజ్ఞఫలకుఁడు, యజ్ఞేశుఁడు యజ్ఞకర్త యగుభగ వంతుఁ
యజ్ఞపురుషుఁగా మానస, యజ్ఞము గావించితిం దదర్పణబుద్ధిన్. 95

క. అప్పుడు బ్రహ్మలు దమలో, దప్పక ననుఁ జూచి సముచితక్రియ లగుచో
నప్పరమేశున కభిమత, మొప్పుగ నాసక్తతఁతు వొగిఁ గావిరపన్. 96

చ. మనువులు దేవదానవులు మానవనాథులు మర్త్యకోటి దా
రనయము వారివారికిఁ బ్రియం బగుదేవతలక్ భజించుచుఁ
ఘనతరనిష్ఠయజ్ఞములఁ గైకొని చేసిరి తత్ఫలంబు ల
య్యనుపమమూర్తి యజ్ఞపురుషుఁడు డైనరమావరునందుఁ జెందఁగన్. 97

క. సుకృతంత్రరూపకుఁ, డవ్యకు. డనంతుఁ డభవుఁ డచ్యుతుఁ డీశుం
డవ్యయుఁ డగుహరి సురగణ, సేవ్యుఁడు క్రతుఫలమఁ డటఁ జేసిరి మఖముల్.

క. అగుణుం డగుపర మేశుఁడు, జగములఁ గల్పించుకొఱకుఁ జతురత మాయా
సగుణుం డగుఁ గావున హరి, భగవంతుం డనఁగ బరఁగె భవ్యచరిత్రా. 99

క. విశ్వాత్ముఁడు విశ్వేశుఁడు, విశ్వమయుం డఖిలనేత విష్ణుఁ డజుం డీ
విశ్వములోఁ దా నుండును, విశ్వము దనలోనఁ జాల వెలుఁగుచు నుండన్. 100

చ. అతనినియు క్తిఁ జెంది సచరాచరభూతసమేతసృష్టి నే
వితతముగా సృజింతుఁ బ్రభవిష్ణుఁడు విష్ణుఁడు ప్రోచుఁ బార్వతీ
పతి లయ మొందఁ జేయు హరి పంకరుహోదరుఁ డాదిమూ ర్తి య
చ్యుతుఁడు త్రిశ క్తీయుక్తుఁ డగుచుండును నింతకుఁ దాన మూల మై. 101

క. వినువత్స నీవు న న్నడి,గినప్రశ్నకు నుత్తరంబు కేవలపరమం
బును బ్రహ్మం బీయఖిలం, బున కగు నాధార హేతుభూతము సుమ్మా. 102

క. హరి భగవంతుఁ డనంతుఁడు, గరుణాంబుధి సృష్టికార్యకారణ హేతు
స్ఫురణుం డవ్విభుకంటెం, బరుఁ డెవ్వఁడు లేఁడు తండ్రి పరికింపంగన్. 103

సీ. ఇది యంతయును నిక్క మే బొంక నుత్కంఠమతిఁ దద్గుణధ్యానమహిమఁ జేసి
పరికింప నే నేమి వలికిన నది యెల్ల సత్యంబ యగు బుధస్తుత్య వినుము
ధీయుక్త మామకేంద్రియములు మఱచియుఁ బొరయ వసత్యవిస్ఫురణ మెందు
నది గాక మత్తను వామ్నాయతుల్యంబు ననురేంద్రవందనీయంబు నయ్యెఁ
తే. దవిలి యే దేవదేవునిభవమహాబ్ధి, తారణంబును మంగళకారణంబు
నఖిలసంపత్కరంబు నై యలరుపాద, వనజమున కే నొనర్చెద వందనములు. 104

ఉ. ఆనలినాతునందనుఁడ నయ్యఁ బ్రజాపతి నయ్య యోగవి
ద్యానిపుణుండ నయ్యనను బనంపడి మజ్జనప్రకారమే
యేను నెఱుంగ నవ్విభునియిచ్ఛమహత్త్వ మెఱుంగ నేర్తునే
కానఁబడ్డ రమేశపరికల్పితవిశ్వము గొంతకొంతయున్. 105

మ. వినువే యేటికిఁ దాపసప్రవర యివ్విశ్వాత్ముఁ డీశుండు దాఁ
దనమాయామహిమాంతముం దెలియఁగాఁ దద్యంబుగాఁ జాలఁ డ
న్నను నే నైనను మీర లైన సుర లైనన్ వాఁడెవ్వఁ డు నె
వ్వనుఁ నిక్కం బెఱుఁగంగఁ జాలుమమే జ్ఞానప్రక్రియాయుక్తులన్. 106

వ. అమ్మహాత్ముం డైనపుండరీకాక్షుం డు సర్వజ్ఞుం డంచేఁ. 107

క. గగనము దనఁ డడపలఁ దా, దగ నెఱు గసికరణి విభుఁడు దా నెఱుఁగఁ డనఁ
గగనప్రసవము లే దన, నగునే సర్వజ్ఞతకును హాని దలంపన్. 108

చ తలకొని యమ్మహాత్ముఁడు దాల్చినయ మ్మనతాగకర్మముల్
వెలయఁగ నస్మదాదులము వేయిఁ ధంబుల సన్నుతింపుమ
య్యలఘు నసంతునిం జిరచిదాత్మకు నాద్యు ననీశు నీశ్వరుం
బొలయుఁగ నేర్తుమే తవిలి దివ్యచరిత్రుల కెల్లఁ మ్రొక్కెదన్. 109


మ. పరమాత్ముం డజుఁ డీజగంబుఁ బ్రతికల్పంబందుఁ గల్పించుఁ దాఁ
బరిరక్షించును ద్రుంచు నట్టియనఘున్ బ్రహ్మాత్మ నిత్యున్ జగ
ద్భరితుం గేవలు నద్వితీయుని విశుద్ధజ్ఞాను సర్వాత్మ నీ
శ్వరు నాద్యంతవిహీను నిర్గుణుని శశ్వన్మూర్తిఁ జింతించెదన్. 110

చ. సరసగతిన్ మునీంద్రులు ప్రసన్నశరీరహృషీకమానస
స్ఫురణ గలప్పు డవ్విభునిభూరికళాకలితస్వరూపముం
దర మిడి చూతు రెప్పుడుఁ గుతర్కతమోహతిచేత నజ్ఞతం
బొరసినయప్పు డవ్విభునిమూర్తిఁ గనుంగొన లేరు నారదా. 111

వ. అని వెండియు నిట్లను ననఘూ యమ్మహనీయ తేజోనిధి మొదలియవతారంబు
సహస్రశీర్షాదియుక్తం బయి ప్రకృతిప్రవర్తకం బగునాదిపురుషరూపంబగు నం
దుఁ గాలస్వభావంబు లనుశక్తు లుదయించె నందుఁ గార్యకారణరూపం బయిన
ప్రకృతి జనించెఁ బ్రకృతివలన మహత్తత్త్వంబును దానివలన నహంకారత్ర
యంబును బుట్టె నందు రాజసాహంకారంబువలన నింద్రియంబులును సాత్త్వి
కాహంకారంబువలన నింద్రియగుణప్రధానంబు లైనయధిదేవతలును దామసా
హంకారంబువలన భూతకారణంబు లయినశబ్దస్పర్శరూపరసగంధతన్మాత్రంబు
లును బొడమెఁ బంచతన్మాత్రంబులవలన గగనానిలవహ్నిసలిలధరాధికం బైన
భూతపంచకంబు గలిగె నందు జ్ఞానేంద్రియంబు లయినత్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వా
ఘ్రాణంబులును గర్మేంద్రియంబు లైనవాక్పాణిపాదపాయూపస్థంబులును మనం
బును జనియించె నన్నిఁటిసంఘాతంబునవిశ్వరూపుండైనవిరాట్పురుషుండువుట్టె
నతనివలన స్వయంప్రకాశుం డయినస్వరాట్టు సంభవించె నందుఁ జరాచర
రూపంబుల స్థావరజంగమాత్మకం బయినజగత్తు గలిగె నందు సత్త్వరజస్తమో
గుణాత్మకుల మయినవిష్ణుండును హిరణ్యగర్భుండ నయినయేనును రుద్రుం
డునుం గలిగితి మందు సృష్టిజననకారణుం డయిన చతుర్ముఖుండువుట్టె వానివలన
దక్షాదు లగుప్రజాపతులు దొమ్మండ్రు గలిగి రందు భవత్ప్రీముఖు లైనసనక
సనందనాదియోగీంద్రులును నాకలోకనివాసులయినవాసవాదులును ఖగలోక
పాలకులగుగరుడాదులును నృలోకపాలకులగుమనుమాంధాతృప్రముఖులును
దలలోకపాలకు లగుననంతవాసుకిప్రభృతులును గంధర్వసిద్ధవిద్యాధరచారణ
సాధ్యరక్షోయక్షోరగనాగలోకపాలురును మఱియు ఋషులును బితృదేవ
తలును దైత్యదానవభూతప్రేతపిశాచకూష్మాండపశుమృగాదులును నుద్భవించి
రట్టిజగత్సృష్టియనంబడు ద్వితీయం బండసం
స్థితం బనం దగుఁ దృతీయంబు సర్వభూతస్థం బన నొప్పు సం
పైశ్వర్యతేజోబల
సంపన్ను లైనపురుషులు సర్వాత్ముం డైననారాయణుని యంశసంభవులు గా
నెఱుంగు మప్పుండరీకాక్షునిలీలావతారంబు లనంతంబులు దత్కర్మంబులెక్క

88A

88B



శ్రీ కృష్ణ లీ ల.

I—89.

వెట్ట నెవ్వరికిని నలవి గా దయినను నాకుం దోఁచినంత నీ కెఱిఁగించెద వినుము.

శ్రీమన్నారాయణుని లీలావతారంబుల యభివర్ణనము

ఉ. అన్యకథానులాపము లహర్నిశముఁ వినునట్టిసత్క్రియా
శూన్యము లైనకర్ణముల సూరిజనస్తుత నవ్యలోకస
మ్మాన్యము నై తనర్చుహరిమంగళదివ్యకథామృతంబు సౌ
జన్యతఁ గ్రోల వయ్య బుధసత్తమ యే వివరించి చెప్పెదన్. 113

వ. అని పలికి నారదుం జూచి మఱియు ని ట్లనియె. 114

మ. కనకాక్షుండు భుజావిజృంభణమునఁ ద్రైలోచక్రముం జాఁపఁ జు
ట్టినమాడ్కిం గొని పోవ యజ్ఞమయదంష్ట్రిస్వాకృతిం దాల్చి య
ద్దనుజాధీశ్వరుఁ దాఁకి యభ్రినమునఁ దంష్ట్రాహతిం ద్రుంప ధా
త్రిని గూలెం గులిశాహతిం బడుమహాద్రిం బోలి యత్యుగ్రతన్. 115

వ. మఱియు సుయజ్ఞావతారంబు వినుమని యి ట్లనియె. 116

సీ. ప్రకటరుచిం బ్రజాపతికిని స్వాయంభువునికూఁతు రాకూతి యనులతాంగి
కర్థి జన్మించి సుయజ్ఞుండు నా నొప్పు నతఁడు దక్షిణ యనునతివయందు
సుయమనామామరస్తోమంబుఁ బుట్టించి యింద్రుఁ డై వెలసి యుపేంద్రలీల
నఖిలలోకంబులయార్తి హరించిన నతనిమాతామహుం డైనమనువు

తే. దనమనంబునఁ దచ్చరిత్రమున కలరి, పరమపుణ్యుండు హరి యని పలికెఁ గాన
యంచితజ్ఞాననిధి యై సుయజ్ఞుఁ డెలమిఁ, దాపసోత్తమ హరియవతార మయ్యె.

వ. అని చెప్పి సాంఖ్యయోగప్రవర్తకాచార్యవర్యుం డగుకపిలునియవతారంబు వినుమని యి ట్లనియె. 118

చ. ధృతమతి దేవహూతికిని దివ్యవిభుం డగుకర్దమప్రజా
పతికిఁ బ్రమోద మొప్ప నవభామలతోఁ గపిలాఖ్యఁ బుట్టి యే
గతి హరి పొందు నట్టిసుభగం బగుసాంఖ్యము దల్లి కిచ్చి దు
ష్కృతములు వాసి చూపె మునిసేవిత మై తనరారుమోక్షమున్. 119

వ. మఱియు దత్తాత్రేయావతారంబు వినుము. 120

సీ. తాపసోత్తముఁ డత్రి దనయునిఁ గోరి రమేశు వేఁడిన హరి యేను నీకు
ననఘు దత్తుఁడ నైతి నని పల్కుకతమున నతఁడు దత్తాత్రేయుఁ డై జనించె
నమ్మహాత్మునిచరణాబ్జపరాగసందోహంబుచేఁ బూతదేహు లగుచు
నైహాయయదువంశ్య లైహికాముష్మికఫలరూప మగుయోగబలము వడసి

తే. సంచితజ్ఞానఫలసుఐశ్వర్యశక్తి, శౌర్యములఁ బొంది తమకీర్తి సదల వెలుఁగ
నిందు నందును వాసికి నెక్కఁ బట్టి, దివ్యతరమూర్తి విష్ణు నుతింపఁ ధరఁ మె. 121

వ. వెండియు సనకాద్యవతారంబు వినుము. 122

సీ. అనఘాత్మ యేను గల్పాదిని విశ్వంబు సృజియింపఁ దలఁచి యంచితతపంబు

నర్థిఁ జేయుచు సన యని పల్కుటయు నది కారణంబుగ సనాఖ్యలను గలస
నందన సనక సనత్కుమార సనత్సుజాతులు నల్వురు సంభవించి
మానసపుత్రు లై మహి నుతి కెక్కి పోయినకల్పాంతమున నశించి

తే. నట్టియాత్మీయతత్త్వంబు వుట్టఁ జేసి, సంప్రదాయకభంగిని జగతి నెల్లఁ
గలుగఁజేసిరి యవ్విష్ణుకళలఁ దనరి, నలువు రయ్యను నొక్కఁడ నయచరిత్ర.

వ. మఱియు నరనారాయణావతారంబు వినుము. 124

క. గణుతింపఁగ నరనారా,యణు లన ధర్మునకు సుదయ మందిరి దాక్షా
యణి యైనమూర్తినలనం, బ్రణుతగుణోత్తరులు పరమపావనమూర్తుల్. 125

క. అనఘులు బదరీవనమున, వినుతతపోవృత్తి నుండ విబుధాధిపుఁడుఁ
మనమున నిజపదహానికి, ఘనముగఁ జింతించి దివిజకాంతామణులన్. 126

క. రావించి తపోవిఘ్నముఁ, గావింపుం డనుచు బహుపఁ గడు వేడుకతో
భావభవానీకిను లనఁ, గా వనితలు సనిరి బదరికావనమునకున్. 127

వ. అందు. 128

మ. నరనారాయణు లున్నచోటికి మరున్నారీసమూహంబు భా
స్వరలీలం జని రూపవిభ్రమకళాచాతుర్య మేపారఁగాఁ
బరిహాసోక్తుల నాటఁబాటలఁ జరింపం జూచి నిశ్చింతతఁ
భరితధ్యానతపఃప్రభావనిరతిం బాటించి నిష్కాముఁ లై. 129

క. క్రోధము దమతపములకును, బాధక మగు నెఱిఁగి దివిజభామలపై న
మ్మేధాత్మకు లొకయింతయుఁ, గ్రోధముఁ దేరైరి సత్త్వగుణసంగతు లై. 130

క. నారాయణుఁ డప్పుడు దన, యూరువు వెసఁ జీర నందు నుదయించెను బెం
పారంగ నూర్వశీముఖ, నారీజనకోటి దివిజనారులు మెచ్చన్. 131

క. ఊరువులందు జనించిన, కారణమున నూర్వశి యన ఘనతకు నెక్కెఁ
వారలరూపవిలాసవి,హారములకు నోడి రంత నమరీజనముల్. 132

వ. అంతం దామును నరనారాయణులతపోఘ్నులఁబు గావింపం బూని చేయువిలాసం
బులు మానసికసంకల్పమాత్రంబున సృష్టిస్థితిసంహారంబు లొనర్పం జాలుమ్మ
హత్త్వులదెసం బనికి రాక కృతఘ్నుకుం జేయునుపకృతులుం బోలె నిష్ఫలంబు
లైన సిగ్గునం గుందుచు నూర్వశిం దమకు ముఖ్యాంగనాగ్రేసరఁ జేసి తమ
వచ్చినజాడన మరలి చనిరంత. 133

క. కాముని దహించె క్రోధము,హాసహిమను రుద్రుఁ డట్టియలకోపము నా
ధీనుంతులు గెలిచి రనం,గామము గెలుచుటలు సెప్పఁ గా నేమిటికిన్. 134

వ. అట్టి వరనారాయణావతారంబు జగత్కల్యాణం బై విలసిల్లె వెండియు ధ్రువావ
తారంబు వివరించెద వినుము. 135

సీ. మానితచరితుఁ డుత్తానపాదుం డనుభూవరేణ్యునకు సత్పుత్రుఁ డనఁగ

నుదయించి మహిమఁ బెం పొంది బాల్యంబున జనకునికడ నుండి సవతితల్లి
దను నాడువాక్యాస్త్రతతిఁ గుంది మహితతపంబు గావించి కాముఁ బుతోడఁ
జని మింట ధ్రువపదస్థాయి యై యటమీఁద నస్థి వర్తించుభృగ్వాదిమునులు
తే. జతురగతిఁ గ్రింద వర్తించుసప్తఋషులుఁ
బెంపు దీపింపఁ దన్ను నుతింప వెలసి
ధ్రువుఁడు నా నొప్పి యవ్విష్ణుతుల్యఁ డగుచు
నున్నపుణ్యాత్ముఁ డిప్పుడు నున్నవాఁడు. 136

వ. మఱియుఁ బృథునియవతారంబు వినుము. 137

ఉ. వేనుఁడు విప్రభాషణపవిప్రహతిచ్యుతభాగ్యపౌరుషుం
డై నిరయంబునం బడిన నాత్మతనూభవుఁ డై పృథుండు నాఁ
బూని జనించి తజ్జనకుఁ బున్నరకంబును బాపి మేదినిఁ
ధేనువుఁ జేసి వస్తువితతిం బిదికెఁ హరిసత్కళాంశుఁ డై. 138

వ. అని మఱియు వృషభావతారంబు నెఱింగింతు విను మాగ్నీధ్రుం డనువానికి
నాభి యనువాఁ డుదయించె నతనికి మేరుదేవి యనునామాంతరంబు గలసుదేవి
యందు హరి వృషభావతారంబు నొంది జడస్వభావం బైనయోగంబు దాల్చి
ప్రశాంతాంతఃకరణుండును బరిముక్తసంగుండును నై పరమహంసాభిగమ్యం
బయినపదం బిది యని మహర్షులు వలుకు చుండం జరించె మఱియు హయ
గ్రీవావతారంబు నెప్పెద వినుము. 139

చ. అనఘచరిత్ర మున్ముఖమునందు జనించె హయాననాఖ్యతఁ
వినుతసువర్ణవర్ణుఁడును వేదమయుం డఖిలాంతరాత్మకుం
డనుపమయజ్ఞపూరుషుఁడు నై భగవంతుఁడు దత్సమస్తపా
వన మగునాసికాశ్వసనవర్ణములం దుదయించె వేదముల్. 140

వ. మఱియు మత్స్యావతారంబు వినుము. 141

పి. ఘనుఁడు వైవస్వతమనువుకు దృష్ట మై యరుదెంచునట్టియుగాంతసమ
యమందు విచిత్రమత్స్యావతారము దాల్చి యఖిలావనీమయం బగుచుఁ జాల
సర్వజీవులకు నాశ్రయభూతుఁ డగుచు నేకార్ణవం బైతోయమిననడుము
మున్ముఖోష్ణ వేదనూర్ణంబులను జిక్కువడ నుండ శాఖ లేర్పడఁగఁ జేసి
తే. దివ్య లర్థింప నా కర్థిఁ దెచ్చి యిచ్చి, మనువు నెక్కిన పెన్నావ నధిపుఁడమ
మునుఁగ కుండంగ వరసినయనిమిషావతారుఁ మేరికి నుతియింపఁ దరమె వత్స. 142

వ. మఱియుఁ గూర్మావతారంబు వినుము. 143

మ. అమృతోత్పాదనయత్న లై విబుధదైత్యానీకముల్ మందరా
గముఁ గవ్వంబుగఁ జేసి యబ్ధి దరుఁగంగాఁ గవ్వపుంగొండ వా
ర్ధి మునుంగఁ హరి గూర్మరూపమున నద్రిం దాల్చే దత్పృష్ఠ

భ్రమణవ్యాజత వీఁపుఁదీఁట శమియింపం జేయఁగా నారదా. 144

వ. వెండియు నృసింహావతారంబు వినుము. 145

మ సురలోకంబుఁ గలంచి దేవసమితిఁ స్రుక్కించి యుద్యద్గదా
ధరుఁ డై వచ్చునిశాచరుం గని కనద్ధ్రాక్రారాళాస్యవి
స్ఫురిత భ్రూకుటితో నృసింహగతి రక్షోరాజనకుంబు భీ
కరభాస్వన్నఖరాజిఁ ద్రుంచెఁ ద్రిజగత్కల్యాణకంథాయి యై. 146

వ. ఇంక నాదిమూలావతారంబు సెప్పెద వినుము. 147

మ. కరినాథుండు జలగ్రహగ్రహణదుగ్ధాక్రాంతుఁ డై వేయిన
త్సరముల్ గు య్యిడు చుండ వేల్పులకు విశ్వవ్యాప్తి లేకుండుటఁ
హరి నీవే శరణంబు నా కనినఁ గు య్యాలించి వేవేగ వా
శ్చరముం ద్రుంచి కరీంద్రుఁ గాచె మహితోత్సాహంబునం దాపసా. 148

వ. మఱియును వామనావతారంబు వినుము. 149

సీ. యజ్ఞేశ్వరుం డగుహరి విష్ణుఁ డదితిసంతానంబునకు నెల్లఁ దమ్ముఁ డయ్యుఁ
బెంపారుగుణములఁ బెద్ద యై వామనమూర్తితో బలిచక్రవర్తిఁ జేరి
తదూభమి మూఁడుపాదమ్ముల నడిగి పవిత్రయంబునను జగత్త్రయంబు
వంచించి కొనియును వాసవునకు రాజ్యమంపింప నీశ్వరుం డయ్యు మొఱఁగి

తే. యర్థిరూపంబు గైకొని యడుగవలసె, ధార్మికులసొమ్ము వినయోచితముగఁగాని
వెడఁగుఁదనమున నూరక విగ్రహించి, చలన మందింప రాదు నిశ్చయము పుత్ర.

చ. బలి నిజమౌళి నవ్వటునిపాదసరోరుహభవ్యతీర్థ ము
త్కలిక ధరించి తన్నును జగత్త్రయముఁ హరి కిచ్చి కీర్తుల
నిలిపె వసుంధరాస్థలిని నిర్జరలోకవిభుత్వహానికిం
దలఁకక శుక్రు మాటలకుఁ దారక భూరివదాన్యశీలుఁ డై. 151

వ. మఱియు నప్పరమేశ్వరుండు నారదా నీకు హంసావతారంబు నొంది యతిశయ
భక్తియోగంబున సంతుష్టాంతరంగుం డగుచు నాత్మతత్త్వప్రదీపకం బగుభాగ
వతమహాపురాణం బుపదేశించె మన్వవతారంబు నొంది స్వకీయతేజఃప్రభావం
బున నప్రతిహతం బైనచక్రంబు ధరియించి దుష్టనర్తను లైనరాజుల దండిం
చుచు శిష్టప్రతిపాలనంబు సేయుచు నాత్మీయకీర్తిచంద్రికలు సత్యలోకంబున
వెలింగించె మఱియు ధన్వంతరి యన నవతరించి తననామస్మరణంబున భూజ
నంబులకు సకలరోగనివారణంబు సేయుచు నాయుర్వేదంబు గల్పించె నింక
బరశురామావతారంబు వినుము. 152

మ. ధరణీకంటకు లైనహైహయనరేంద్రవ్రాతముఁ భూరివి
స్ఫురితోదారకుఠారధార గలనఁ ముయ్యేడుమాఱుల్ పోరిం
బొరి మర్దించి సమస్తభూతలము విప్రుల్ వేడఁగా నిచ్చి తాఁ

జిరకీర్తి జమదగ్ని రాముఁ డన మించెం దాపసేంద్రోత్తమా. 153

వ. మఱియు శ్రీరామావతారంబు సెప్పెద వినుము. 154

సీ. తోయజహితవంశదుగ్ధపారావారరాకావిహారకైరవహితుండుఁ
గమనీయకోసలస్త్రీభృత్సుతాగర్భశుక్తిసంపుటలసన్ముక్తికంబు
నిజపాదసేవకవ్రజదుగిఖనిబిడాంధకారవిస్ఫురితపంకరుహాసఖుఁడు
దశరథేశ్వరకృతాధ్వరవాటికాప్రాంగణాకరదేవతానోకహంబుఁ

తే. జటులదానవగహనవైశ్వానరుండు, రావణాటోపశైలపురందరుండు
నగుచు లోకోపకారార్థ మవతరించె, రాముఁడై చక్రి లోకాభిరాముఁడగుచు.

క. చిత్రముగ భరతలక్ష్మణ, శత్రుఘ్నుల కర్థి నగ్రజన్ముం డగుచున్
ధాత్రిఁ రాముఁడు వెలసెఁ బ,విత్రుఁడు దుష్కృతలతాలవిత్రుం డగుచున్.

వ. అంత. 157

సీ. కిసలయఖండేందుబిసకుందపద్మాబ్జపదఫాలభుజదపాణినేత్రఁ
గావళకరభచక్రవియత్పులినశంఖజంఘూరుకుచమధ్యజఘనకంఠ
ముకురచందనబింబశుకగజశ్రీకారగండగంధోష్ఠవాగ్గమనకర్ణఁ
జంపకేందుస్వర్ణశఫరధనుర్మీలనాసాననాంగదృక్ఛ్రీశిరోజ

తే. నలిసుధావర్తకుంతలవాసనాభి, కలిత జనకావనీపాలకన్యకాల
లామఁ బరిణయమయ్యె లలాటనేత్ర, కార్ముకధ్వంస ముంకువ గాఁగ నతఁడు.

వ. అంత 159

క. రాముఁ మేచకజలద,శ్యాముఁ సుగుణాభిరాము సద్వైభవసు
త్రాముఁ దుష్టనిశాటవి,రాముం బొ మ్మనియెఁ బంక్తిరథుఁ డడవులకున్. 160

వ. ఇట్లు వంచిన. 161

చ. అరుదుగ లక్ష్మణుండు జనకాత్మజయుం దనతోడ నేఁగుదే
నరిగి రఘూత్తముండు ముదమారఁగఁ జొచ్చెఁ దరక్షు సింహ సూ
కర కరి పుండరీక కపి ఖడ్గ కురంగ వృ కాహి భల్లకా
సర ముఖవన్యసత్త్వచయచండతరాటవి దండకాటవిన్. 162

క. ఆవనమున వసియించి నృ,పావననయశాలి యిచ్చె నభయములు జగ
త్పావనమునిసంతతికిఁ గృ,పావననిధి యైనరామభద్రుం డెలమిన్. 163

క. ఖరకరకులజలనిధిహిమ,కరుఁ డగురఘురామవిభుఁడు గఱకతితోడన్
ఖరుని వధించెను ఘనభీ,కరశరముల నఖిలజనులుఁ గర మరు దందున్. 164

క. హరిసుతుఁ బరిచరుఁగాఁ గొని, హరిసుతుఁ దనుమాడి పనిచె హరిపురమునకున్
హరివిభునకు హరిమధ్యను, హరిరాజ్యపదంబు నిచ్చె హరివిక్రముఁ డై. 165

వ అంత సీతానిమిత్తంబునం ద్రిలోకకంటకుం డగుదశకంఠుం దునుమాడుటకు
నై కపిసేనాసమేతుం డయి చని ముందట నతిదుర్గమం బయినసముద్రంబు

పేర్చి తెరువు సూప కున్న నలిగి. 166

మ. వికటభ్రూకుటిఫాలభాగుఁ డగుచుఁ బీరుండు క్రోధారుణాం
బకుఁ డై చూచినయంతమాత్రమున నప్పాథోధి సంతప్తతో
యకణగ్రాహతిమింగిల ప్లవ ఝులీ వ్యాళ ప్రవాళోర్మికా
బక కారండవ చక్ర ముఖ్యజలసత్త్వశ్రేణితో నింకినన్. 167

వ. అయ్యవసరంబున సముద్రుండు గరుణాసముద్రుం డగుశ్రీరామభద్రుని శరణం
బు సొచ్చినం గరుణించి యొప్పటియట్ల నిలిపి నలునిచే సేతువు బంధింపించి
తనారంబునం జని. 168

మ. పురముల్ మూఁడును నొక్కబాణమున నిర్మూలంబు గావించుశం
కరుచందంబున నేర్చె రాఘవుఁడు లంకాపట్టణం బిద్ధగో
పురశాలాంగణహర్మ్యరాజభవన ప్రోద్యత్ప్రతోళికపా
టరథాశ్వద్విపశస్త్రమందిరనికాటశ్రేణితో వ్రేల్మిడిన్. 169

క. రావణు నఖిలజగద్వి, ద్రావణుఁ బరిమార్చి నిలిపె రఘుపోవిభుఁగా
రావణుననుజస్తుని నై, రావణసితకీర్తి మెఱసి రాఘవుఁ డెలమిన్. 170

సీ. ధర్మసంరక్షకత్వప్రభావుం డయ్యు ధర్మవిధ్వంసకత్వమునఁ బొదలి
ఖరదండనాభిముఖ్యతఁ బొంద కుండియు ఖరదండనాభిముఖ్యతను మెఱసి
పుణ్యజనావనసూక్ష్మార్థిఁ బెం పొందియుఁ బుణ్యజనాంతకస్ఫురణఁ ధనరి
సంతతాశ్రితవిభీషణుఁడు గా కుండియు సంతతాశ్రితవిభీషణత నొప్పి

తే. మించెఁ దనకీర్తిచేత వాసించె దిశలు, దరమె నుతియింప జగతి నెవ్వరికినైనఁ
జారుతరమూర్తి నవనీశచక్రవర్తిఁ, బ్రకటగుణసాంద్రు దశరథరామచంద్రు.

వ. అట్టి శ్రీరామావతారంబు జగత్పావనంబును నస్మత్ప్రసాదకారణంబును నై
నుతి కెక్కి నింకఁ గృష్ణావతారంబు వివరించెద వినుము. 172

సీ. తాపసోత్తమ విను దైత్యాంశములఁ బుట్టి నరనాథు లతులసేనాసమేతు
లగుచు ధర్మేతరు లై ధాత్రిఁ బెక్కుబాధల నలంచుటఁజేసి ధరణి వగలఁ
బొందుచు వాపోవ భూభార ముడుపుట కై హరి పరుఁడు నారాయణుండు
నెచ్చెరఁ దనసితాసితకేశయుగమున బలరామకృష్ణరూపములఁ దనరి

తే. యదుకులంబున లీలమై నుదయ మయ్యె, భవ్యయశుఁ డగువసుదేవుభార్యలైన
రోహిణియు దేవకియు ననురూపవతుల,యందు నున్మత్తదైత్యసంహారి యగుచు.

వ. ఇట్లు పుండరీకాక్షుం డగునారాయణుండు సమస్తభూభారనివారణంబు సేయం
దనకేశద్వయంబ చాలు నని యాత్మప్రభావంబు దెలుపుకొఱకు నిజకళాసం
భవు లైనరామకృష్ణులదేహావర్ణంబులు శ్వేతకృష్ణంబు లని నిర్దేశించుకొఱకు
సితాసితకేశద్వయవ్యాజంబున రామకృష్ణాఖ్యల నలరి యవతరించె నందు
భగవంతుండును సాక్షాద్విష్ణుండును నైనకృష్ణుండు జనమార్గవర్తి యయ్యెను

నతిమానుషకర్మంబుల నాచరించుటం జేసి కేవలపరమేశ్వరుం డయ్యె నమ్మహా
త్ముం డాచరించుకార్యంబులు లెక్కవెట్ట నెవ్వరికి నలవి గా దయినను నాకు
గోచరించినయంత యెఱింగించెద వినుము. 174

క. నూతనగరళస్తని యగు, పూతనఁ బురిటింటిలోనఁ బొత్తులశిశు వై
చేతనముల హరియించి ప, రేతనగరమునకు ననిచెఁ గృష్ణుఁడు పెనుచన్. 175

క. వికటముగ నిజపదాహతిఁ, బ్రకటముగా మూఁడునెలలబాలకుఁ డై యా
శకటనిశాటుని నంతక, నికటస్థునిఁ జేసె భక్తనికరావనుఁ డై. 176

క. ముద్దులకొమరుని వ్రేతల, రద్దుల కై తల్లి.ఱోల రజ్జులఁ గట్టం
బద్దులకు మిన్ను ముట్టిన, మద్దుల వడిఁ గూల్చె జనసమాజము వొగడన్. 177

మ. మదిఁ గృష్ణుండు యశోదబిడ్డఁ డని నమ్మం జాల యోగీంద్ర త
ద్వదనాంభోజములోఁ జరాచరసమస్తప్రాణిజాతాటవీ
నదనద్యద్రిపయోధియుక్త మగునానాలోకజాలంబు భా
స్వదనూనక్రియఁ జూపెఁ దల్లికి మహాశ్చర్యంబు వాటిల్లఁగన్. 178

చ. వరయమునానదీహ్రదనివాసకుఁ డై నిజవక్త్రనిర్గత
స్ఫురితవిషాంబుపానమున భూజనులక్ మృతిఁ బొందఁ జేయుభీ
కరగరళద్విజిహ్వుఁ డగుకాళియపన్నగు నాహ్రదంబుఁ జె
చ్చెర వెడలించి కాచె యదుసింహుఁడు గోపకగోగణంబులన్. 179

మ. తనయా గోపకు లొక్కరేయితఱి నిద్రం జెందఁ గార్చిచ్చు వ
చ్చినఁ గృష్ణా మము నగ్నిపీడితుల రక్షింపం దగుం గావవే
యనినం గన్నులు మూసి మ్రోడ్వుఁ డిదె దావాగ్నిఁ వెస న్మార్తు నే
నన వా రట్ల యొనర్ప మ్రింగె శిఖిఁ బద్మాక్షుండు లీలాగతిన్. 180

క. మందునిగతి యమునాంబువు,లందు నిసిం గ్రుంకి బద్ధుఁ డై చిక్కినయా
నందుని వరుణునిబంధన, మందు నివృత్తునిఁగఁ జేసె హరి సదయుండై. 181

మ. హయసూసుం డగుదానవుండు నిజమాయ్ గోపరాజి గుహా
శ్రయ యౌన ట్లొనరించి తత్పథము నీరంధ్రంబు గావించినఁ
రయ మొప్పం గుటిలాసురాధమునిఁ బోరం ద్రుంచి గోపావళిఁ
దయతోఁ గాచినకృష్ణుసన్మహిమ మేతన్మాత్ర మే తాపసా. 182

క. దివిజేంద్రప్రీతిగ వ,ల్లవజను లేఁటేఁటఁ జేయులాలితవసనో
త్సవము హరి మానిపిన గో,పవరులు గావింపకున్న బలరిపుఁ డలుకన్. 183

తే. మందగొందలముంద నమందవృష్టిఁ, గ్రందుగొనుఁ డంచు నింద్రుండు మందలింపఁ
జండపవనసముద్భూతచటులవిలయ, సమయసంవర్తకాభీలజలధరములు. 184

శా. సప్తస్కంధశిఖాకలాపరుచిమత్సౌదామనీవల్లికా
దీప్తోదగ్రముహస్తమగపిహితధాత్రీభాగనీరంధ్రమై

సప్తాశ్వస్ఫురదిందుమండలనభస్సంఛాదితాశాంతర
వ్యాప్తాంభోదనిరర్గళస్ఫుటశిరోవాగ్గుంభధారాళమై. 185

వ. కురియు వానజల్లుపెల్లున రిమ్మలు గొని సొమ్మసవోయి గోకులం బాకులం బయి కృష్ణ కృష్ణ రక్షింపు రక్షింపు మని యార్తిం బొంది కుయ్యిడ నఖండకరుణా సముద్రుండును భక్తజనసురద్రుమండును నైనపుండరీకాక్షుండు. 186

శా. సప్తాబ్దంబులబాలుఁ డై నిజభుజా స్తంభంబునఁ లీలమై
సప్తాహంబులు శైలరాజము లసచ్ఛత్త్రంబుగాఁ దాల్చి సం
గుప్తప్రాణులఁ జేసె మాధవుఁడు గోగోపాలకవ్రాతమున్
సప్తాంభోధిపరీతభూధరున కాశ్చర్యంబె చింతింపఁగన్. 187

సీ. సాంద్రశరచ్చంద్రచంద్రికాధవళితవిమలబృందావనవీథియందు
రాసకేళిమహోల్లాసుఁ డై యుత్ఫుల్లజలజాక్షుఁ డొకనిశాసమయమునను
దనరారుమంద్రమధ్యమతారముల నింపు దళుకొత్త రాగభేదములఁ జెలఁగి
ధైవతఋషభగాంధారనిషాదపంచమషడ్జమధ్యమస్వరము లోలిఁ
తే. గళలు జాతులు మూర్ఛనల్ గలుగ వేణు, నాళవివరాంగుళిన్యాసలాలనమున
మహితగతిఁ బాడె నవ్యక్తమధురముగను, బంకజాక్షుండు దారువు లంకురింప. 188

మ. హరివేణూద్గతమంజులస్వననినాదాహూత లై గోపసుం
దరు లేతేర ధనాధిపానుచరగంధర్వుండు గొంపోవఁ ద
త్తరుణుల్ గుయ్యిడ శంఖచూడునిభుజాదర్పంబు మాయించి తాఁ
బరిరక్షించినయట్టికృష్ణుని నుతింపఁ శక్యమే యేరికిన్. 189

చ. నరక మురప్రలంబ యవన ద్విప ముష్టిక మల్ల కంస శం
బర శిశుపాల పంచజన పౌండ్రక పల్వల దంతవక్త్ర వా
నర ఖర సాల్వ వత్స బక నాగ విమూరథ రుక్మ కేశి ద
ర్దుర వృష ధేనుకప్రముఖదుష్టనిశాటులఁ ద్రుంచె వ్రేల్మిడిన్. 190

వ. మఱియును. 191

మ. బలభీమార్జునముఖ్యచాపధరశాపవ్యాజతం గ్రూరులఁ
ఖలులఁ దుష్టధరాతలేశ్వరుల సంగ్రామైకపారీణదో
ర్బలకేళిం దునుమాడి సర్వధరణీభారంబు మాయించి సా
ధులరక్షించినయట్టికృష్ణుని ననంతుం గొల్తు నెల్లప్పుడున్. 192

వ. అట్టి లోకోత్కృష్టుం డైనకృష్ణునియవతారమాహాత్మ్యం బెఱింగించితి నింక వ్యాసావతారంబు వినుము. 193

చ. ప్రతియుగమందు సంకుచితభావులు నల్పతరాయువుల్ సుదు
ర్గతికులు నైనమర్త్యుల కగమ్యములుఁ స్వకృతంబులుఁ సుశా
స్త్రతములు నైనవేదతరుశాఖలు దావిభజించి నట్టిస

న్నతుఁడు పరాశరప్రియతనూజుఁడు నా హరి వుట్టె నర్మిలిన్. 194

వ. మఱియు బుద్ధావతారంబు వినుము.

మ. అతిలోలాత్ములు సూన్యతేతరులు భేదాచారసంశీలు రు
ద్ధతపాషండమతోపధర్మ్యులు జగత్సంహారు లైనట్టియా
దితిసంజాతు లధర్మ వాసనల వర్తింపం దదాచారసం
హతి మాయించి హరించె దానవులఁ బద్మాక్షుండు బుద్ధాకృతిన్. 196

వ. మఱియుం గల్క్యవతారంబు వినుము.

మ. వనజాక్షస్తవశూన్యు లై మఱి వషట్సాహాస్వధావాక్యశో
భనరాహిత్యులు సూన్యతేతరులునుం బాషండులు నైనవి
ప్రనికాయంబును శూద్రభూపులుఁ గలిం బాటిల్లినం గల్కి యై
జనునం బంది యధర్మము న్నడఁచు సంస్థాపించు ధర్మం బిలన్. 198

వ. అని మఱియుఁ బితామహుండు నారదున కిట్లనియె మునీంద్రాపుండరీకాక్షుం
డంగీకరించినలీలావతారకథావృత్తాంతంబు నేను నీకు నెఱింగించునింతకుమున్న
హరి వరాహాద్యవతారంబు లంగీకరించి తత్ప్రయోజనంబులఁ దీర్చి మన్వంత
రావతారంబు లంగీకరించినవియు నంగీకరింపంగలవియు నై యున్నయవి వర్త
మానంబున ధన్వంతరిపరశురామావతారంబులు దాల్చి యున్నవాఁడు భావికా
లంబున శ్రీరామాద్యవతారంబులు నంగీకరింపం గలవాఁ డమ్మహాత్ముండు సృ
ష్ట్యాదికార్యభేదంబుల్లకొఱకు మాయాగుణావతారంబు లందు బహుశక్తిధార
ణుం డైన భగవంతుండు సర్గాదిని జపంబు నేనును ఋషిగణంబులును నవప్రజా
పతులును నై యవతరించి విశ్వోత్పాదనంబు గావించుచుండు ధర్మంబును విష్ణుం
డును యజ్ఞంబులును మనువులును నింద్రాదిదేవగణంబులును త్రాత్రీపతులును
నయి యవతరించి జగంబుల రక్షించు చుండు నధర్మంబును రుద్రుండును మహా
రగంబులును రాక్షసానీకంబులును నై యవతరించి విలయంబు నొందించుచుండు
నిత్తెఱంగునం బరమేశ్వరుండును సర్వోత్కుం డను నైనహరి విశ్వోత్పత్తిస్థితి
లయహేతుభూతుం డై విలసిల్లు ధరణీరేణువు[1] నయిన గణుతింప నలవియగుం
గాని యమ్మహాత్మునిలీలావతారాద్భుతకర్మంబులు లెక్కవెట్ట నెవ్వరికి నశక్యం బై
యుండు నీకు సంక్షేపరూపంబున నుపన్యసించితి సవిస్తరంబుగా నెఱింగింప
నాకుం దరంబు గా దనిన నన్యులం జెప్పనేల వినుము. 199

చ. అమరఁ ద్రివిక్రమస్ఫురణ నందినయమ్మహితాత్మపాదవే
గమున హతంబు లైనత్రిజగంబుల కావల వెల్గుసత్యలో
కము చలియించినం గరుణఁ గైకొని కాచి ధరించుపాదప
ద్మముతుది నున్నయప్రతిహతం బగుశక్తి గణింప శక్యమే. 200

మ. హరిమాయాబల మే నెఱుంగ నఁట శక్యంబే సనందాదిస

పురుషవ్రాతము కైన బుద్ధి నితరంబుఁ మాని సేవాధిక
స్ఫురణం దచ్చరితానురాగగుణవిస్ఫూర్తిఁ సహస్రాస్యసు
ద్గరతం బొల్పగు శేషుఁడుం దెలియఁ డన్నఁ జెప్ప నే లొండొరున్. 201

చ. ఇతరము మాని తన్ను మది నెంతయు నమ్మి భజించువారి నా
శ్రితజనసేవితాంఘ్రిసరసీరుహముఁ డైనసరోజనాభుఁ డం
చితదయతోడ నిష్కపటచిత్తమునం గరుణించునట్టివా
రతులదురంత మై తనరునవ్విభుమాయఁ దరింతు రెప్పుడున్. 202

వ. మఱియును సంసారమగ్ను లయి దివసంబులు ద్రోచియు నంతంబున శునక సృగాలభక్షణంబు లైన కాయంబులందు మమత్వంబు సేయక భగవదర్పణంబు సేసినపుణ్యాత్ములుం గొందఱు గల రెఱింగింతు వినుము నేను నీ బ్రహ్మత్వంబు నం జెందరాజసంబు విడిచి యమ్మహాత్మునిపాదారవిందంబుల భక్తినిష్ఠుండ నయి శరణాగతత్వంబున భజియించునప్పుడు దెలియుదు రాజసగుణుండ నై యున్న వేళం దెలియం జాలఁ గావున శాస్త్రంబులు ప్రపంచింపక కేవలభక్తిజ్ఞానయో గంబున సేవింతు మఱియు సనకాదు లగుమీరును భగవంతుం డైనరుద్రుండును దైత్యపతియైనప్రహ్లాదుండును స్వాయంభువమనువును నతనిపత్ని యగుశత రూపయుఁ దత్పుత్త్రు లగు ప్రియవ్రతోత్తానపాదులునుం బ్రాచీనబర్హియు ఋభువును వేనజనకుం డగునంగుండును ధ్రువుండును వెండియు. 203

సీ. గాధి గయాసు రేక్ష్వాకు దిలీప మాంధాతృ భీష్మ శుక యయాతి సగర
రఘు ముచుకుం దైళ రంతిదే వోద్ధవ సారస్వ తోదంక భూరిషేణ
శ్రుతదేవ మారుతి శతధన్వ పిప్పల బలి విభీషణ శిబి పార్థ విదురు
లంబరీష పరాశ రాలర్క మిథిలేశ్వ రాను సె భరి దేవ లాభిమన్యు
తే. లార్ష్ణిషేణాదు లైనమహాత్ము లెలమిఁ, దవిలి యద్దేవు భక్తిఁ జిత్తముల నిల్పి
తత్పరాయణు లౌట దుర్దాంత మైన, విష్ణుమాయఁ దరింతురు విమలచరిత. 204

మ. అనఘా వీరల నెన్న నేమిటికిఁ దిర్యగ్జంతుసంతానప
క్షినిశాటాటవికాఖుజీవనివహస్త్రీశూద్రహూణాదులై
నను నారాయణభక్తియోగమహితానందాత్ము లై రేని వా
రనయంబుం దరిఁయింతు రవ్విభునిమాయావైభవాంభోనిధిన్. 205

వ. కావున. 206

క. శశ్వత్ప్రశాంతు నభయుని, విశ్వాత్మఁ బ్రబోధమాత్రు విభు సంశుద్ధ
శాశ్వతు సదసత్పూరుషు, నీశ్వరుఁ జిత్తమున నిలుపు మెపుడు మునీంద్రా. 207

వ. అట్టియిన నప్పుణ్యాత్ముల ననవద్యశీలుర నవిద్య లజ్జావనతవదన లై పొందం
జాలక వైముఖ్యంబున దవ్వుదవ్వులం దలంగి పోవు మఱియును. 208

చ. హరిఁ బరమాత్మ నచ్యుతు ననంతునిఁ జిత్తములం దలంచి సు

స్థిరత విశోకసౌఖ్యములఁ జెందినధీనిధు లన్యకృత్యనము
ల్మఱచియుఁ జేయ నొల్లరు తలంచిన నట్టిద యీ సురేంద్రుఁడుం
బరువడి నుయ్య ద్రవ్వునె పిపాసితుఁ డై సలిలాభిలాషితన్. 209

ఉ. సర్వఫలప్రదాతయును సర్వశరణ్యుఁడు సర్వశక్తుఁడున్
సర్వజగత్ప్రసిద్ధుఁడును సర్వగతుం డగుచక్రపాణి యీ
సర్వశరీరులున్ విగమసంగతిఁ జెంది విశీర్యమాణు లై
పర్వినచో నభంబుగతి బ్రహ్మము దాఁ జెడ కుండు నెప్పుడున్. 210

ఉ. కారణకార్యహేతు వగుకంజదళాక్షునికంటె నన్యు లె
వ్వారును లేరు తండ్రి భగవంతు ననంతుని విశ్వభావనో
దారుని సద్గుణావళు లుదాత్తమతిం గొనియాడ కుండినం
జేరవు చిత్తముల్ ప్రకృతిఁ జెందనినిర్గుణ మైనబ్రహ్మమున్. 211

ము. నిగమార్థప్రతిపాదకప్రకట మై నిర్వాణసంధాయిగా
భగవంతుండు రచింప భాగవతకల్పజ్ఞోజ మై శాస్త్రరా
జి గరిష్ఠం బగునీపురాణకథ సంక్షేపంబునం జెప్పితిన్
జగతిన్ నీవు రచింపు దీని నతివిస్తారంబుగాఁ బుత్రకా. 212

చ. పురుషభవంబు నొందుట యపూర్వము జన్మములందు నందు భూ
సురకులమందుఁ బుట్టు టతిచోద్యము నిట్లగుటన్ మనుష్యు ల
స్థిర మగుకార్యదుర్దశలచేత నశింపక విష్ణుసేవనా
పరతఁ దనర్చి నిత్య మగుభవ్యపథంబునఁ బొందు టొప్పదే. 213

మ. ఉపవాసవ్రతశౌచశీలమఖసంధ్యోపాసనాగ్ని క్రియా
జపదానాధ్యయనాదికర్మముల మోక్షప్రాప్తి సేకూర ద
చ్చపుభక్తిన్ హరిఁ బుండరీకనయనున్ సర్వాతిశాయిన్ రమా
ధిపుఁ బాపఘ్నుఁ బరేశు నచ్యుతుని నర్థిం గొల్వ లేకుండినన్. 214

క. వనజాక్షుమహిమ నిత్యము, వినుతించుచు నొరులు వొగడ వినుచున్ మదిలో
ననుమోదించుచు నుండెడు,జనములు దన్మోహవశతఁ జనరు మునీంద్రా. 215

క. అని వాణీశుఁడు నారద,మునివరునకుఁ జెప్పినట్టిముఖ్యకథానూ
చన మతిభక్తిఁ బరీక్షి, జ్జనపాలునితోడ యోగిచంద్రుఁడు నుడివెన్. 216

పరీక్షితుఁడు శుకునిఁ బ్రపంచోద్భవాదికంబు నడుగుట

సీ. వినుశుకయోగికి మనుజేశుఁ డిట్లను మునినాథ దేవదర్శనము గలుగ
నారదమునికిఁ బంకేరుహభవుఁ డెఱిఁగించినతెఱఁగు సత్కృప దలిర్ప
గణుతింప సత్త్వాదిగుణశూన్యుఁ డగుహరి కమలాక్షులోకమంగళము లైన
కథలు నా కెఱిఁగింపు కైకొని నిస్సంగ మైననాహృదయాబ్జమందుఁ గృష్ణ
తే. భవ్యచరితుని నాద్యంతభావశూన్యుఁ, జిన్మయాకారు ననఘు లక్ష్మీసమేతు

నిలిపి యస్థిరవిభవంబు నిఖలహేయ, భాజనం బైనయీాకళేబరము విడుతు.

వ. అదియునుంగాక యెవ్వండేని శ్రద్ధాభక్తియుక్తుండై కృష్ణగుణకీర్తనంబులు వినుచుం బలుకుచుండు నట్టివానిహృదయపద్మంబునందుఁ గర్ణరంధ్రమార్గంబులం బ్రవేశించి కృష్ణుండు విశ్రమించి సలిలగతం బైనకలుషంబును శరత్కాలంబు నివారించుచందంబున నాత్మగతం బైనమాలిన్యంబు నపకర్షించుఁ గావున. 218

మ. భరితోద్యగ్రనిదాఘతప్తు డగునప్పాంథుం డరణ్యాదిసం
చరణక్లేశసముద్భవం బగుపిపాసం జెంది యాత్మీయమం
దిరముం జేరి గతశ్రముం డగుచు నెందేనిం జనం బోనిభం
గి రమాధీశపదారవిందయుగసంగీభూతుఁ డై మానునే. 219

వ. అదియునుం గాక సకలభూతసంసర్గశూన్యం బైనయాత్మకు భూతసంసర్గం బేప్ర
కారంబునం గలిగె నది నిర్నిమిత్తత్వంబునం జేసియో కర్మంబునం జేసియో
యాక్రమంబు నా కెఱిగింపుము. 220

సీ. ఎవ్వనినాభియం దెల్లలోకాంగసంస్థానకారణపంకజంబు వొడమె
నం దుదయించి సర్వావయవసూత్రి దనరారునట్టిపితామహుండు
గడఁగి యెవ్వనియనుగ్రహమున నిఖలభూతముల సృజించె నుత్కంఠతోడ
నట్టివిధాత యేయనువున సర్వేశురూపంబు గనుఁగొనె రుచిరభంగి

తే. నాపరంజ్యోతి యైనపద్మాక్షునకును, నలినజునకుఁ బ్రతీకవిన్యాసభావ
గతులవలనను భేదంబు గలదె చెపుమ, యతిదయాసాంద్ర యోగికులాబ్ధిచంద్ర.

వ. మఱియును భూతేశ్వరుం డయినసర్వేశ్వరుం డుత్పత్తిస్థితిలయకారణం బైనతన
మాయను విడిచి రమానాయకుండై యేయేప్రదేశంబుల శయనంబు సేసె నది
యునుం గాక పురుషావయవంబులచేఁ బూర్వకాలంబున లోకపాలసమేతంబు
లైనలోకంబు లెత్తెఱంగునం గల్పితంబు లయ్యె నదియునుం గాక మహాకల్పం
బులును నవాంతరకల్పంబులును భూతభవిష్యద్వర్తమానకాలంబులును దేహా
భిమాను లై జనియించినదేవపితృమనుష్యాదులకుం గలుగునాయుఃప్రమాణం
బులును బృహత్పూర్వకాలానువర్తనంబున నేయేకర్మంబులం జేసి జీవు లేయే
లోకంబుల నొందుదురు మఱియు నేయేకర్మంబులం జేసి దేవాదిశరీరంబులం
బ్రాపింతు రట్టికర్మమార్గప్రకారంబును సత్త్వాదిగుణంబులపరిణామంబు లగు
దేవాదిరూపంబులం గోరుజీవులకు నేయేకర్మసముదాయం బెట్టు సేయం దగు
నెవ్వనికినర్పింపందగు నవి యెవ్వనిచేత గ్రహింపంబడు భూపాతాళకబ్ధ్యా
గ్రహనక్షత్రపర్వతంబులును సరిత్సముద్రంబులును ద్వీపంబులును నేప్రకారం
బున సంభవించె నాయాస్థానంబులం గలవారిసంభవంబు లేలాగు వియదా
ద్యాభ్యంతరంబులం గలుగుబ్రహ్మాండప్రమాణం బెంత మహత్తులచరిత్రంబు
లెట్టివి వర్ణాశ్రమవినిశ్చయంబులును ననుగతంబులై యాశ్చర్యావహంబు లగు

హరియవతారచరిత్రంబులును యుగంబులును యుగప్రమాణంబులును యుగ
ధర్మంబులును బ్రతియుగంబునందును మనుష్యుల కేయేధర్మంబు లాచరణీ
యంబు లట్టిసాధారణధర్మంబులును విశేషధర్మంబులును జాతివిశేషధర్మంబు
లును రాజర్షిధర్మంబులును నాపత్కాలజీవనసాధనభూతంబు లగుధర్మంబు
లును మహదాదితత్త్వంబులసంఖ్యయు సంఖ్యాలక్షణంబును నాతత్త్వంబులకు
హేతుభూతలక్షణంబులును భగవత్సమారాధనవిధంబును నష్టాంగయోగ
క్రమంబును యోగీశ్వరుల యణిమాద్యైశ్వర్యప్రకారంబును వారలయర్చి
రాదిగతులును లింగశరీరభంగంబులును ఋగ్యజుస్సామవేదంబులును సుప
వేదంబు లైనయాయుర్వేదాదులును ధర్మశాస్త్రంబులును నితిహాసపురాణంబుల
సంభవంబును సర్వభూతంబులయవాంతరప్రళయంబును మహాప్రళయంబును
నిష్టాపూర్తంబులును యాగాదివైదికకర్మజాలంబులును వాపీకూపతటాకదేవాల
యాదినిర్మాణంబులును నన్నదానం బౌరాణప్రతిష్ఠ మొదలగు స్మార్తకర్మంబు
లును గ్రామ్యంబు లైనయగ్నిహోత్రంబుల యనుష్ఠానప్రకారంబును జీవ
సృష్టియు ధర్మార్థకామంబు లనియెడు త్రివర్గంబుల యాచరణప్రకారంబును
మలినోపాధిక పాషండ సంభవంబును జీవాత్మబంధమోక్షప్రకారంబును
స్వరూపావస్థానప్రథంబును సర్వస్వతంత్రుం డైనయీశ్వరుం డాత్మమాయం
జేసి సర్వకర్మసాక్షి యయ్యు నమ్మాయ నెడఁబాసి యుదాసీనగతిని విభుండై
క్రీడించుతెఱంగును గ్రమంబునఁ బ్రపన్నుండ నైన నాకు నెఱిఁగింపుము
బ్రాహ్మణశాపంబునఁ జేసి శోకవ్యాకులితచిత్తుండ వై యనశనవ్రతుండ వై ననీవు
వినుట యెట్లని సందేహింప వలవదు త్వదీయముఖారవిందవినిస్సృతనారా
యణకథామృతపానకుతూహలి నైననాకు నింద్రియంబులు వశంబు లై యుండు
నది గావున నే నడిగినప్రశ్నంబులకు నుత్తరంబులు సవిస్తరంబులుగా నాన
తిచ్చి కృతార్థునిం జేయఁ బరమేష్ఠితుల్యుండ వగునీవ పూర్వసంప్రదాయాను
రోధంబున నర్హుండ వగుదు వని విష్ణురాతుం డయినపరీక్షిన్నరేంద్రుండు
బ్రహ్మరాతుం డైనశుకయోగి నడిగిన నతండు బ్రహ్మనారదసంవాదంబును నేక
సంప్రదాయానుగతంబుమ గతానుగతిక ప్రకారంబును నై తొల్లి సర్వేశ్వ
రుండు బ్రహ్మకల్పంబున బ్రహ్మ కుపదేశించినభాగవతపురాణంబు వేదతుల్యంబు
నీ కెఱిఁగింతు వినుమని చెప్పె నని సూతుండు శౌనకాదిమహామునులకుం
జెప్పె నట్లు శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రున కిట్లనియె. 222

పీ భూపాలకోత్తమ భూతహితుండు సుజ్ఞానస్వరూపకుఁ డైనయట్టి
ప్రాణికి దేహసంబంధ మెట్లగు నన్న మహి నొప్పునీశ్వరమాయ లేక
కలుగదు నిద్రలోఁ గలలోనఁ దోఁచిన దేహబంధంబుల తెఱఁగువలెను
హరియోగమాయామహాత్మ్యంబునం బొంచభౌతికదేహసంబంధుఁ డగుచు.

తే. నట్టిమాయాగుణంబుల నాత్మ యొలి, బాల్యకౌమారయౌవనభావములను
నరసుపర్వాదిమూర్తులఁ బొరసి యేను,నాయ దిది యనుసంసారమాయఁ దగిలి.

వ. వర్తించుచు ని ట్లున్నజీవునికి భగవద్భక్తియోగంబున ముక్తి సంభవించుట
యె ట్లన్న నెప్పుడేని జీవుండు ప్రకృతిపురుషాతీతం బయినబ్రహ్మస్వరూపంబు
నందు మహితధ్యాననిష్ఠుం డగునప్పుడు విగతమోహుండై యహంకారమమ
కారాత్మకం బయినసంసరణంబు దొఱంగి ముక్తుం డయి యుండు మఱియు
జీవేశ్వరులకు దేహసంబంధంబులు గానంబడు చుండు నట్టి దేహాధారి యైన
భగవంతునందలిభక్తిం జేసి జీవునకు ముక్తియె త్తైఱుంగునం గలుగు నని యడిగి
తివి జీవుం డవిద్యాగ్రహిమంజేసి కర్మానుగతం బయినమిథ్యారూపదేహసంబం
ధుండు భగవంతుండు నిజయోగమాయామహిమంబునంజేసి స్వేచ్ఛాపరికల్పిత
చిద్ఘనలీలావిగ్రహుండు గావున భగవదంశుం డైనయీశ్వరుండు స్వభజనంబు
ముక్తిసాధనజ్ఞానార్థంబు కల్పితం బని చతుర్ముఖునకుఁ దదీయనిష్కపటతప
శ్చర్యాదిసేవితుం డయి నిజజ్ఞానానందఘనం బయినస్వరూపంబు సూపుచు
నానతిచ్చె నది గావున జీవునికి భగవద్భక్తి మోక్షప్రదాయకం బగు నిందు
లకు నొక్కయితిహాసంబు గల దెఱింగింతు నాకర్ణింపుము దాన భవదీయసం
శయనివృత్తి యయ్యెడు నని శుకయోగీంద్రుండు రాజేంద్రున కి ట్లనియె. 224

నారాయణుండు బ్రహ్మతపంబునకు మెచ్చి వరంబు లిచ్చుట

పీ. హరిపాదభక్తిరహస్యోపదేష్టయు నఖిలదేవతలకు నధివిభుండు
నైనవిధాత గల్పాదియందును నిజాశ్రయపద్మమున కధిష్ఠాన మరయ
నర్థించి జలముల నన్వేషణముసేసి నలినంబు మొదలు గానంగ లేక
విసివి క్రమ్మఱును దద్విసరుహాసీనుఁ డై సృష్టినిర్మాణేచ్ఛఁ జిత్తనుండుఁ
తే. జాల నూహించి తత్పరజ్ఞానమహిమ, సరణి మనముఁనఁ దోఁపక జడనుపడుచు
లోకజాలంబుఁ బుట్టింప లేక మోహి, తాత్ముఁ డై చింత నొందునయ్యవసరమున.

వ. జలమధ్యంబున నుండి యక్షరసమామ్నాయంబున స్పర్శంబులందు షోడశాక్ష
రంబును మఱియు నేకవింశాక్షరంబును నైనయయ్యక్షరద్వయంబువలన
నగుచు మహామునిజనధనం బయినతప యనుశబ్దం బినుమా యుచ్చరింపంబడి
వినంబడిన నట్టిశబ్దంబు వలికినయప్పురుషుని వీక్షింపం గోరి నలుదిక్కులకుం జని
వెదకి యొందునుం గానక మరలి వచ్చి నిజస్థానం బైనపద్మంబునం దాసీనుం
డై యొక్కింత చింతించి యట్టి శబ్దంబు దన్నుఁ దపంబు సేయు మని నియ
మించుటగాఁ దలంచి ప్రాణాయామపరాయణుం డై జ్ఞానేంద్రియకర్మేంద్రియం
బుల జయించి యేకాగ్రచిత్తుం డై సకలలోకసంతాపహేతు వగుతపంబు వేయి
దివ్యవత్సరంబులు గావింప నీశ్వరుండు ప్రసన్నుం డై పొడసూపిన నక్కమల
సంభవుండు తత్క్షణంబ రాజసతామసమిశ్రసత్త్వగుణాతీతంబును శుద్ధసత్త్వ

గుణావాసంబును నకాలవిక్రమంబును సర్వలోకోన్నతంబును సకలసురగణ
స్తుత్యంబును లోభమోహభయవిరహితంబును నపునరావృత్తిమార్గంబును
ననంతతేజోవిరాజితంబు నైనవైకుంఠపురంబుం బొడగని యందు. 226

సీ. సూర్యచంద్రానలస్ఫురణల జొర నీక నిజదీధితిస్ఫూర్తి నివ్వటిల్ల
దివ్యమణిప్రభాదీపితసౌధవిమానగోపురహర్మ్యమండపములుఁ
బ్రసవగుచ్ఛస్వచ్ఛభరితకామితఫలసంతానపాదపసముదయములుఁ
గాంచనదండసంగతమారుతోద్ధూతతరళవిచిత్రకేతనచయములు
తే. వికచకైరవదళదరవిందగతము, రందరసపానమోదితేందిందిరప్ర
భూతమంజులనినదప్రబుద్ధరాజ, హంసశోభితవరకమలాకరములు. 227

సీ. వల నొప్పఁ గా 'న దైవం కేశవాత్పర' మ్మని పల్కురాజకీరావళియును
మహిమ 'జగ దిష్ణుమయ మఖిల' మ్మని చదివెడుశారికాసముదయంబు
నే పారఁగా 'జితం తే పుండరీకాక్ష' యని లీలఁ బాడుపికావళియును
లలిమీఱఁగా'మంగళం మధుసూదన' యనుచుఁ బల్కెడుమయూరావళియును
తే. దవిలిశ్రౌషడ్వషట్స్వధేత్యాదిశబ్ద,కలితమగ్రోయుమధుపనికాయములును
గలిగి యఖిలైకదివ్యమంగళవిలాస, మహిమఁ జె న్నొందు వైకుంఠమందిరంబు.

వ. మఱియుం బయోధరావళీవిభాసితనభంబునుం బోలె వెలుంగు చున్న యద్దివ్య
ధామంబునందు. 229

సీ. సలలితేందీవరశ్యామాయమానోజ్జ్వలాంగులు నవ్యపీతాంబరులును
ధవళారవిందసుందరపత్రనేత్రులు సుకుమారతనులు భాసురవినూత్న
రత్నవిభూషణశ్రేణీకేయూరమంజీరధరులు
నిత్యయౌవనులు వినిర్మలచరితులు రోచిష్ణులును హరిరూపధరులు
తే. నగుసునందుండు నందుండు నర్హణుండుఁ
బ్రబలుఁడును నాది యగునిజపార్శ్వచరులు
మఱియు వైదూర్యవిద్రుమామలమృణాళ
తుల్యగాత్రులు దను భక్తితో భజింప. 230

సీ. కూళితాఖిలకల్మషవ్రజామరనదీజనకకోమలపదాబ్జములవాని
నఖిలసంపత్కారణాపాంగలక్ష్మీవిలాసితవక్ష్స్థలంబువానిఁ
బద్మమిత్రామిత్రభాసురలోచననలినసుందరవదనములవాని
భువననిర్మాణనైపుణభవ్యనిజజన్మకారణనాభిపంకజమువాని
తే. నహిహితాహితశయనవాహములవాని, సేవితామరతాపసశ్రేణివాని
నఖిలలోకంబులకు గురుఁ డైనవానిఁ, గాంచెఁ బరమేష్ఠి గన్నులకవు దీఱ. 231

క. కమనీయరూపరేఖా, రమణీయతఁ జాల నొప్పురమణీమణి య

క్కమలాలయ దనమృదుకర, కమలంబుల విభునిపాదకమలము లొత్తెన్. 232

వ. వెండియు. 233

శా. శ్రీకాంతాతిలకంబు రత్నరుచిరాజిప్రేంఖితస్వర్ణడో
లాకేళిక్ విలసింపఁ దత్కచభరాలంకృత్సిగామోదలో
భాకీర్ణప్రచరన్మధువ్రతమనోజ్ఞాలోలనాదంబు ల
స్తోకానుస్వరలీల నొప్పఁగ నిజేశుక్ వేడ్కతోఁ బాడఁగన్. 234

వ. అట్టినిత్యవిభూతియందు. 235

మ. సతతజ్ఞానమహాయశోబలమ్మైశ్వర్యాదియుక్తుఁ జగ
త్పతి యజ్ఞేశు ననంతు నచ్యుతు దళత్పంకేరుహాక్షుఁ శ్రియఁ
పతి నాద్యంతవికారదూరుఁ గరుణాపాథోనిధిక్ సాత్వతాం
పతి వర్ధిష్ణు సహిష్ణు విష్ణు గుణవిభ్రాజిష్ణు రోచిష్ణునిన్. 236

మ. దరహాసామృతపూరితాస్యు నిజభక్తత్రాణపారాయణు
న్నరుణాంభోరుహపత్రలోచనునిఁ బీతావాసుఁ వైశ్రీలోక్యసుం
దరు మంజీరకిరీటకుండలముఖోద్యద్భూషు యోగీశ్వరే
శ్వరు లక్ష్మీయుతవక్షుఁ జిన్మయు దయాసాంద్రుం జతుర్బాహునిన్. 237

వ. మఱియు ననర్ఘరత్నమయసింహాసనాసీనుండును సునందనందకుముదాదిసేవి
తుండును బ్రకృతిపురుషమహదహంకారంబు లనుచతుశ్శక్తులును గర్మేంద్రియ
జ్ఞానేంద్రియమనోవిహాభూతంబు లనుషోడశశక్తులును బంచతన్మాత్రంబులునుం
బరివేష్టింపఁ గోట్యర్కప్రభాప్రభాసితుండును శ్వేతరాలభ్యస్వాభావిక సమ
శ్వైశ్వర్యాతిశయయుండును నై స్వస్వరూపంబునం గ్రీడించుసర్వేశ్వరుం డైన
పరమపురుషుఁ బురుషోత్తముం బుండరీకాక్షు నారాయణుం జూచి సాంద్ర
నందకందళిత హృదయారవిందుండును రోమాంచకంచుకితశరీరుండును నా
నందబాష్పధారా సిక్తకపోలుండును నగుచు. 238

క. వరపరమహంసగమ్యు, స్ఫురణం దనరారుపరమపురుషునిపదపం
కరుహములకు నజుఁడు చతు, శ్శిరములు సోకంగ నతులు సేసిన హరియున్.

చ. ప్రియుఁ డగుబొడ్డుఁదమ్మితొలిబిడ్డఁడు వేలుపుఁబెద్ద భూతసం
చయములఁ జేయుకర్త నిజశాసనపాత్రుఁడు ధాత మ్రొక్కినన్
దయ దళు కొత్తఁ బల్కుఁ బ్రమదస్మితచారుముఖారవిందుఁ డై
నయమునఁ బాణిపంకజమునన్ హరి యాతనిదేహ మంటుచున్. 240

వ. ఇట్లనియె. 241

ఆ. కపటమునుల కెంతకాలంబునకు నైన, సంతసింప నేను జలజగర్భ
చిరతపస్సమాధిఁ జెంది విసర్జేచ్ఛ, మెలఁగు నిన్నుఁ బరిణమింతుఁ గాని. 242

తే. భద్రమగుఁ గాక నీకు నోపద్మగర్భ, వరము నిపుడిత్తు నెఱిఁగింపు వాంఛితంబు

దేవ దేవుఁడ నగునస్మదీయపాద, దర్శనం బవధి విప_త్తిదశల కనఘు. 243

చ. సరసిజగర్భ నీయెడఁ బ్రసన్నత నొంది మదీయలోక మే
నిరవుగఁ జూపు టెల్లను సహేతుకభూరిదయాకటాక్షవి
స్ఫురణన కాని నీ దగుతపోవిభవంబునఁ గాదు నీతప
శ్చరణము నాదువాక్యముల సంగతిఁ గాదె సరోజసంభవా. 244

క. తప మనఁగ మత్స్వరూపము, తప మనుతరువునకు ఫలవితానము నే నా
తపమున కే జననస్థి, త్యుపసంహరణము లొనర్చు చుండుదుఁ దనయా. 245

క. కావున మద్భ_క్తికిఁ దప, మేవిధమున మూలధనము నిది నీమది రా
జీనభవ యెఱిఁగి తప మిటు, గావించుట విగతమోహకర్తుఁడ వింకన్. 246

క. అని యానతిచ్చి కమలజ, యెనయఁగ భవదీయమాన సేప్సిత మే మై
నను నిత్తు వేఁడు మనినను, వనరుహాంసభవుఁడు వికచవదనుం డగుచున్. 247

చ. హరివచనంబు లాత్మకుఁ బ్రియం బొనరింపఁ బయోజగర్భుఁ డో
పరమపదేశ యోగిజనభావన యీనిఖలోర్వియందు నీ
యరయనియట్టియర్థ మొకఁ డైనను గల్గునె యైన నామదిఁ
బెరసినకోర్కి దేవ వినిపింతు దయామతిఁ జిత్తగింపవే. 248

వ. దేవా సర్వభూతాంతర్యామివై భగవంతుండ వైననీకు నమస్కరించి మదీయ
వాంఛితంబు విన్నవించెద నవధరింపు మవ్య_క్తరూపంబు లై వెలుంగుభవదీయ
స్థూలసూ_క్ష్మరూపంబులును నానాశ_క్త్యుపబృంహితంబు లైన బ్రహ్మాదిరూపంబు
లును నీయంత నీవే ధరియించి జగదుత్ప_త్తిస్థితిలయంబులం దంత_కీటంబునుం
బోలెఁ గావించుచు నమోఘసంకల్పుండవై లీలావిభూతిం గ్రీడించుమహిమం
బు దెలియునట్టిపరిజ్ఞానంబుఁ గృపసేయుము భవదీయశాసనంబున జగన్నిర్మా
ణంబు గావించునపుడు బ్రహ్మాభిమానంబునంజేసి యవశ్యంబును మహదహం
కారంబులు నామదిం బొడముం గావునఁ దత్పరిహారార్థంబు వేఁడెద నన్నుం
గరుణార్ద్రదృష్టి విలోకించి దయ సేయు మని విన్నవించిన నాలించి పుండరీకా
క్షుం డతని కిట్లనియె. 249

క. వారిజభవ శాస్త్రార్థవి, చారజ్ఞానమును భ_క్తిసమధికసాక్షా
త్కారము లనునీమూఁడు ను, దారత నీమనమునందు ధరియింప నగున్. 250

సీ. పరికింప మత్స్వరూపస్వభావములును మహిమావతారకర్మములుఁ దెలియఁ
దత్త్వవిజ్ఞానంబు దలకొని మత్ప్రసాదమునఁ గల్గెడి నీకుఁ గమలగర్భ
సృష్టిపూర్వమునఁ జర్చింప నే నొకరుండఁ గలిగి యుండు వీతకర్మ నగుచు
సమధికస్థూలసూ_క్ష్మస్వరూపములుఁ దత్కారణప్రకృతియుఁ దగ మదంశ
ఆ. మందు లీనమైన నద్వితీయుఁడ నై, యుందు నాకు నన్య మొకటి లేదు
సృష్టికాలమందు సృజ్యమానం బగు, జగము మత్స్వరూప మగును వత్స. 251

క. అరయఁగఁ గల్పప్రళయాం, తరమున నాద్యంతవిరహిత క్రియతోడం
బరిపూర్ణనిత్యమహిమం, బరమాత్ముఁడ నై సరోజభవ యే నుందున్. 252

వ. అదియునుంగాక నీవు న న్నడిగినయీజగన్నిర్మాణమాయాప్రకారం బెఱింగింతు లేనియర్థంబు శుక్తిరజతభ్రాంతియుం బోలె నేమిటిమహిమం దోఁచి క్రమ్మఱఁ దోఁపక మాను నదియె మదీయమాయావిశేషం బని యెఱుంగు మదియునుం గాక లేనియర్థంబు దృశ్యమానం బగుటకును గలయర్థంబు దర్శనగోచరంబుగా కుండుటకును ద్విచంద్రాదికంబును దమగ్నప్రభాసంబును దృష్టాంతంబులుగాఁ దె లియు మేప్రకారంబున మహాభూతంబులు భౌతికంబు లయినఘటపటాదులందుఁ బ్రవేశించి యుండు నాప్రకారంబున నేను నీభూతభౌతికంబు లయినసర్వకార్యం బులందు సత్త్వాదిరూపంబులం బ్రవేశించి యుండుదు భౌతికంబులు భూతంబు లందుఁ గారణావస్థం బొందుచందంబున భూతభౌతికంబులు గారణావస్థంబొంది నాయందు నభివ్యక్తంబులై యుండవు సర్వదేశంబులయందును సర్వకాలంబుల యందును నేది బోధితం బైయుండు నట్టిసియ పరబ్రహ్మస్వరూపంబు తత్త్వం బెఱుంగ నిచ్ఛించినమిముబోఁటివారలకు నీచెప్పినమదీయతత్త్వాత్మకం బైన యర్థంబ యర్థం బనియెఱుంగు మీయర్థం బుత్కృష్టం బయినయది యేకాగ్ర చిత్తుండ వై యాకర్ణించి భవదీయచిత్తంబున ధరియించిన నీకు సర్గాదికర్మంబు లందు మోహంబు సెంద కుండెడి నని భగవంతుం డయినపరమేశ్వరుండు చతుర్ముఖున కాన తిచ్చి నిజలోకంబుతో నంతర్ధానంబు నొందె నని చెప్పి శుకుండు వెండియు ని ట్లనియె. 253

సీ. అవనీశ బ్రహ్మ యి ట్లంతర్ధాతుండైనఁ బుండరీకాక్షుని బుద్ధి నిలిపి
యానందమునఁ బొంది యంజలి గావించి తత్పరిగ్రహమునఁ దనదుబుద్ధిఁ
గైకొని పూర్వప్రకారంబునను సమస్తప్రపంచంబును దగ సృజించి
మఱియొకనాఁడు ధర్మప్రవర్తకుఁ డగు చఖిలప్రజాపతి యైనకమల

తే. గర్భుఁ డాత్మహితార్థ మైకాక సకల, భువనహితబుద్ధి నున్నతస్ఫురణ మెఱసి
మానితం బైనయమనియమముల రెంటి, నాచరించెను సమ్మోదితాత్ముఁ డగుచు. 255

వ. అయ్యవసరంబున.

క. ఆనలినాసననందను, లైనసనందాదిమునుల కగ్రేసరుఁడుఁ
మానుగఁ బ్రియతముఁడును నగు, నానారదుఁ డేఁగుదెంచె నబ్జజుకడకున్. 256

క. చనుదెంచి తండ్రికిం బ్రియ, మొనరఁగ శుశ్రూషణంబు లొనరిచి యతఁడుం
దనదెసఁ బ్రసన్నుఁడగుటయుఁ, గని భగవన్మాయ దెలియఁగానుత్సుకుఁడై. 257

సీ. అవనీశ నీవు న న్నడిగినపగిది నాతఁడుఁ దండ్రి నమగఁ బితామహుండు
భగవంతుఁ డాశ్రితపారిజాతము హరి గృపతోడఁ దన కెఱింగించినట్టి
లోకమంగళచతుశ్లోకరూపంబున దశలక్షణంబులఁ దనరుభాగ

వతము నారదున కున్నతిఁ జెప్పె నాతఁడు చారుసరస్వతీతీరమునను

తే. హరిపదధ్యానపారీణుఁ డాత్మవేది, ప్రకటతేజస్వి యగు బాదరాయణునకుఁ
గోరి యొజఁగించె నమ్మహోదారుఁడెలమి, నాకునెఱిఁగించెనెఱిఁగింతు నీకు నేను. 259

వ. అదియునుం గాక యిపుడు విశాట్పురుషునివలన నీజగంబు లేవడువునఁ బొడమె
ననునివి మొద లయినప్రశ్నంబులు గొన్ని న న్నడిగితి వేను నన్నింటికి నుత్త
రం బగునట్లుగా నిమ్మహాభాగవతం బుపన్యసించెద నాకర్ణింపు మమ్మహాపురాణం
బు చతుశ్లోకరూపంబును దశలక్షణంబును నై సంకుచితమార్గంబున నొప్పు నం
దు దశలక్షణంబు లెవ్వి యనిన సర్గంబును విసర్గంబును స్థానంబును బోషణం
బును నూతులును మన్వంతరంబులును నీశానుచరితంబులును నిరోధంబును
ముక్తియు నాశ్రయంబును ననం బదితెఱఁగు లయ్యె దశమాశ్రయవిశుద్ధ్య
ర్థంబు దక్కినతొమ్మిదిలక్షణంబులుఁ జెప్పంబడె నవి యెట్టి వనిన. 259

తే. మహదహంకారపంచతన్మాత్రగగన, పవనశిఖితోయభూభూతపంచకేంద్రి
యప్రపంచంబు భగవంతునందుఁ గనుట, సర్గ మందురు దీనిని జనవరేణ్య. 260

క. సరసిజగర్భుండు విరా, ట్పురుషునివలనఁ జనించి భూరితరచరా
చరభూతసృష్టిఁ జేయుట, పరువడిని విసర్గ మంద్రు భరతకులేశా. 261

క. లోకద్రోహినరేంద్రా, నీకముఁ బరిమార్చి జగము నెఱి నిల్పినయా
వైకుంఠనాథువిజయం, బాకల్పస్థాన మయ్యె నవనీనాథా. 262

క. హరి సర్వేశుఁ డనంతుఁడు, నిరుపమశుభమూర్తి సేయునిజభక్తజనో
ద్ధరణము పోషణ మవనీ, వర నూతు లనంగఁ గర్మవాసన లరయన్. 263

తే. జలజనాభ దయాకటాక్షప్రసాద, లబ్ధి నఖలైకలోకపాలకవిభూతి
మహిమఁ బొందినవారిధర్మములు విస్తరమునఁబలుకుట మన్వంతరములుభూప.

క. వనజోదరునవతారక, థనముఁ దదీయానువృత్తి దచ్చారిత్రం
బును విస్తరించి పలుకం, జనునవి యీశానుకథలు సౌజన్యనిధీ. 265

సీ. వసుమతీనాథ సర్వస్వామి యైనగోవిందుండు చిదచిదానందమూర్తి
సలలితస్వోపాధిశక్తిసమేతుఁ డై తనరారునాత్మీయధామమందు
ఫణిరాజమృదులతల్పంబుపై సుఖలీల యోగనిద్రారతి నున్నవేళ
నఖలజీవులు నిజవ్యాపారశూన్యు లై యున్నతతేజంబు లురలుకొనఁగ

తే. జరుగునయ్యవస్థావిశేషంబు లెల్ల, విదిత మగునట్లు వలుకుట యది నిరోధ
మన నిది యవాంతరప్రళయం బనంగఁ, బరఁగు నీక ముక్తిగతివినుపార్థివేంద్ర.

సీ. జీవుండు భగవత్కృపావశంబునఁజేసి దేహాధర్మంబు లై ధృతి ననేక
జన్మానుచరితదృశ్యము లైనయజ్జరామరణంబు లాత్మధర్మంబు లయిన
ఘనపుణ్యపాపనికాయనిర్మోచన స్థితి నొప్పి పూర్వసంచితము లైన
యపహతపాప్మవత్త్వాదృష్టతద్గుణవంతుఁ డై తగ భగవచ్ఛరీర

తే. భూతుఁడై పారతంత్ర్యాత్మబుద్ధి నొప్పి, దివ్యమాల్యానులేపనభవ్యగంధ
కలితమంగళదివ్యవిగ్రహశిష్టుఁడగుచు హరిరూప మొందుఁ యనఘ ముక్తి.

వ. మఱియు నుత్పత్తిస్థితిలయంబు లెం దగుచుఁ బ్రకాశింపఁబడునది యాశ్రమం బనంబడు నదియ పరమాత్మ బ్రహ్మశబ్దవాచ్యంబు నదియ ప్రత్యక్షానుభవంబున విదితంబు సేయుఁగొఱకు నాత్మ యాథ్యాత్మికాదివిభాగంబు సెప్పంబడియె నది యెట్లనిన నాత్మయాథ్యాత్మికాధిదైవికాధిభౌతికంబులం ద్రివిధం బయ్యె నందు నాథ్యాత్మికంబు చక్షురాదిగోళకాంతర్వర్తి యై యెఱుంగంబడు జక్షురాది కరణాభిమాని యై ద్రష్ట యైనజీవుండెయాధిదైవికుం డనం దగుఁ జక్షురాద్యధిష్ఠానాభిమానదేవత యై సూర్యాదితేజోవిగ్రహుండు నగుచు నెవ్వనియందు నీయుభయవిభాగంబునుం గలుగు నతండె యాధిభౌతికుండును విరాడ్విగ్రహుండును నగుం గావున ద్రష్టయు దృక్కును దృశ్యంబు ననందగునీమూఁటియందు నొకటి లేకున్న నొకటి గాన రా దీత్రితయంబు నెవ్వం డెఱుంగు నతండు సర్వలోకాశ్రయుండై యుండు నతండె పరమాత్మయును నమ్మహాత్ముండు లీలార్థం బై జగత్సర్జనంబు సేయుతలంపున బ్రహ్మాండంబు నిర్భేదించి తనకు సుఖస్థానంబు నపేక్షించి మొదల శుద్ధంబు లగుజలంబుల సృజియించె స్వతఃపరిశుద్ధుండు గావున స్వసృష్టం బై యేకార్ణవాకారం బైనజలరాశియందు శయనంబు సేయుటంజేసి 'శ్లో. ఆపో నారా ఇతి ప్రోక్తా ఆపోవైనరసూనవః, తాయ దస్యాయనం పూర్వం తేన నారాయణః స్మృత' యనుప్రమాణముచొప్పున నారాయణశబ్దవాచ్యుండుగావున నతనిప్రభావంబు వర్ణింప దుర్లభం బుపాదానభూతం బయినద్రవ్యంబును ద్రివిధం బయినకర్మంబును గళాకాష్ఠాద్యుపాధిభిన్నం బయినకాలంబును జ్ఞానాదికం బగుజీవస్వభావంబును భోక్త యగుజీవుండును నెవ్వనియనుగ్రహంబునంజేసి వర్తించు చుండు నెవ్వనియుపేక్షంజేసి వర్తింపకుండు నట్టిప్రభావంబు గలసర్వేశ్వరుండు దా నేక మయ్యు ననేకంబుగాఁ దలంచి యోగతల్పంబునం బ్రబుద్ధుం డై యుండి యటమీఁద స్వసంకల్పంబునంజేసి హిరణ్మయం బైనతనవిగ్రహంబు నధిదైవతంబును నధ్యాత్మికంబును నధిభూతంబును ననుసంజ్ఞాయుతం బై త్రివిధంబు గా సృజియించె. 268

సీ. అట్టివిరాడ్విగ్రహాంతరాకాశంబువలన నోజస్సహోబలము లయ్యెఁ
ప్రాణంబు సూక్ష్మరూపక్రియాశక్తిచే జనియించి ముఖ్యాసు వనఁగఁ బరఁగె
వెలువడి చనుజీవి వెనుకొని ప్రాణముల్ ననుచుండు నిజనాథు ననుసరించు
భటులచందంబునఁ బాటిల్లు ఱుత్తును భూరితృష్ణయు మఱి ముఖమువలనఁ

తే. దాలుజిహ్వాదికంబు లుద్భవము నొంచె
నందు నుదయించె నానావిధైకరసము

లెనయ నవి యొల్ల జిహ్వాచే నెఱుఁగఁబడును
మొనసి పలుక నపేక్షించు ముఖమువలన. 269

వ. మఱియు వాగింద్రియంబు వుట్టె దానికి దేవత యగ్ని యా రెంటివలన భాషణంబు వొడమె నాయగ్నికి మహాజలవ్యాప్తం బగుజలంబున నిరోధంబు గలుగుటంజేసి యాజలంబె ప్రతిబంధకంబయ్యెదోధూయమానంబై నమహావాయువువలన ఘ్రాణంబు వుట్టెం గావున వాయుదేవతాకం బైనఘ్రాణేంద్రియంబు గంధగ్రహణసమర్థం బయ్యె నిరాలోకం బగుఁగాత్మ నాత్మయందుఁ జూడఁ గోరి తేజంబువలన నాదిత్యదేవతాకం బై రూపగ్రాహకం బైనచక్షురింద్రియుగళంబు వుట్టె ఋషిగణంబులచేత బోధితుం డగుచు భగవంతుండు దిగ్దేవతాకంబును శబ్దగ్రాహకంబును నైనశ్రోత్రేంద్రియంబు వుట్టించె సర్జనంబు సేయుపురుషుని వలన మృదుత్వకాఠిన్యంబులును లఘుత్వగురుత్వంబులును నుష్ణత్వశీతలత్వంబులునుం జేసెడుత్వగింద్రియాధిష్ఠానం బగుచర్మంబు వుట్టె బహిర్గతం బయిన చర్మంబువలన రోమంబు లుదయించె వానికి మహీరుహంబు లధిదేవత లయ్యె నందునధిగతస్పర్శగుణుండును నంతర్బహిర్గ్రదేశంబుల నావృతుండును నగువాయువువలన బలవంతంబులును నింద్రదేవతాకంబులును నాదానసమర్థంబులును నానాకర్మకరణదక్షంబులును నగుహస్తంబు లుదయించె స్వేచ్ఛావిషయగతిసమర్థం డగునీశ్వరునివలన విష్ణుదేవతాకంబు లగుపాదంబు లుదయించెఁ బ్రజానందామృతార్థి యగుభగవంతునివలనఁ బ్రజాపతిదేవతాకం బై స్త్రీసంభోగాదికామ్యసుఖంబులు గార్యంబులుగాఁ గలశిశ్నోపస్థంబు లుదయించె మిత్రుండధిదైవతంబుగాఁ గలిగిభుక్తాన్నాద్యసారాంశత్యాగోపయోగం బగుపాయువనెడిగుదం బుద్భవించె వానికృత్యం బుభయమలమోచనంబు దేహాంబుననుండి దేహాంతరంబుఁ జేరం గోరి పూర్వకాయంబు విడుచుటకు సాధనం బగునాభిద్వారంబు సంభవించె నట్టినాభియ ప్రాణాపానబంధస్థానం బనంబడుఁ దద్బంధవిశ్లేషంబె మృత్యువగు నదియ యూర్ధ్వాధోదేహభేదకం బనియును జెప్పంబడు నన్నపానాదిధారణార్థంబుగ నాంత్రకుక్షినాడీనిచయంబులు గల్పింపంబడియె వానికి నదులును సముద్రంబులును నధిదేవతలయ్యె వానివలనఁ దుష్టిపుష్టులనునుదరభరణరసపరిణామంబులుగలిగియుండు నాత్మయమాయాచింతనం బొనర్చునపుడు కామసంకల్పాదిస్థానం బగుహృదయంబు గలిగె దానివలన మనంబునుజంద్రుండును గాముండును సంకల్పంబును నుదయించె నంతమీఁద జగత్సర్జనంబు సేయువిరాడ్విగ్రహంబున నప్తధాతువులును బృథివ్యప్తేజోమయంబులయినసప్తప్రాణంబులును వ్యోమాంబువాయువులచే నుత్పన్నంబులై గుణాత్మకంబు లైనయింద్రియంబులును నహంకారప్రభవంబు లైనగుణంబులును సర్వవికారస్వరూపం బగుమనస్సును విజ్ఞానరూపిణి యగుబుద్ధియును వివిధం బగు

నది యంతయు స ర్వేశ్వరునిస్థూలవిగ్రహంబునం బుట్టు మఱియును. 270

క. వరుసఁ బృథివ్యాద్యష్టా, వరణావృత మై సమగ్రవైభవములఁ బం
కరుహభవాండాతీత, స్ఫురణం జెలువొందు నతివిభూతి దలిర్పన్. 271

క. పొలు పగుసకలవిలక్షణ,ములు గలయాద్యంతశూన్యమును నిత్యమునై
ఒలి సూక్ష్మ మై మనోవా,క్కులకుం దలపోయఁగా నగోచర మగుచున్. 272

సీ. అలఘుతేజోమయం బైనరూపమునకు ప్రీతినాథ నాచేతఁ జెప్పఁబడిన
మానితస్థూలసూక్ష్మస్వరూపంబులు వలనొప్పఁ గలభగవత్స్వరూప
మమ్మహత్తత్త్వకునిమాయాబలంబునఁ జేసి దివ్యమునీంద్రులు దెలియలేరు
వసుధేశ వాచ్య మై వాచకంబై నామరూపముల్ క్రియలును రూఢిఁ దాల్చి

ఆ. యుండునట్టియీశ్వరుండు నారాయణుం, డఖిలధృతి జగన్నియంత యైన
చిన్మయాత్మకుండు సృజియించునీప్రజా,పతుల ఋషులఁ బితృవితతుల నెలమి.

వ. మఱియును. 274

సీ. సుర సిద్ధ సాధ్య కిన్నరవర చారణ గరుడ గంధర్వ రాక్షస పిశాచ
భూత వేతాళ కింపురుష కూష్మాండ గుహ్యక డాకినీ యక్ష యాతుధాన
విద్యాధ రాప్సరో విషధర గ్రహ మాతృగణ వృక హరి ఘృష్టి ఖగ మృగాళి
భల్లూక రోహిత పశు వృక్ష యోనుల వివిధకర్మంబులు వెలయఁ బుట్టి

తే. జలనభోభూతలంబుల సంచరించు, జంతుచయముల సత్త్వరజస్తమోగు
ణములఁ దిర్యక్సురాసురనరధరాది, భావముల భిన్న లగుదురు పౌరవేంద్ర.

మ. ఇరవొందఁ ద్రిహిణాత్మకుం డయి రమాధీశుండు విశ్వంబు సు
స్థిరతం జేసి సురాదిరూపుఁ డయి రక్షించుఁ సమస్తప్రజో
త్కరసంహారము సేయుసప్పుడు హరాంతర్యామి యై యింతయుఁ
హరియించుం బవనుండు మేఘముల మాయం జేయుచందంబునన్. 276

క. ఈపగిదిని విశ్వము సం, స్థాపించును మనుచు నడఁచు ధర్మాత్మకుఁ డై
దీపితతిర్యఙ్నరసుర, రూపంబులు దాన తాల్చి రూఢి దలిర్పన్. 277

సీ. హరియందు నాకాశ మాకాశమున వాయు వనిలంబునలన హుతాశనుండు
హవ్యవాహనునందు నంబువు లుదకంబువలన వసుంధర గలిగె ధాత్రి
వలన బహుప్రజావళి యుద్భవం బయ్యె నింతకు మూల మై యెసఁగునట్టి
నారాయణుఁడు చిదానందస్వరూపకుం డవ్యయుం డజుఁడు ననంతుఁ డాద్యుం

తే. డాదిమధ్యాంతశూన్యుం డనాదినిధనుఁ, డతనివలనను సంభూత మైనయట్టి
సృష్టి హేతుప్రకార మీఱించి తెలియఁ,జాల రెంతటిమును లైన జనవరేణ్య.

వ. అదియునుం గాక. 279

మ. ధరణీశోత్తమ భూతసృష్టి నిటు సంస్థాపించి రక్షించునా
హరి గర్తృత్వము నొల్ల కాత్మగతమాయారోపితం జేసి తా

నిరవద్యుండు నిరంజనుండుఁ బరుఁడుఁ నిష్కించనుం డాధ్యుఁడుఁ
నిరపేక్షుండును నిష్కళంకుఁ డగుచుఁ నిత్యత్వముం బొందెఁగిన్. 280

వ. బ్రహ్మసంబంధి యగునీకల్పప్రకారం బవాంతరకల్పంబుతోడ సంకుచిత ప్రకారంబున నెఱింగించితి నిట్టి ప్రాకృతవైకృతకల్పప్రకారంబులును దత్పరిమాణంబులును గాలకల్పలక్షణంబులును నవాంతరకల్పమన్వంతరాదిభేద విభాగస్వరూపంబును నతివిస్తారంబుగ నెఱింగింతు విను మదియునుం బద్మకల్పంబనం దగు ననిభగవంతుం డైనశుకుండు పరీక్షిత్తునకుం జెప్పె ననిసూతుండు మహర్షులకు నెఱింగించిన. 281

క. విని శౌనకుండు సూతుం, గనుఁగొని యిట్లనియెు సూత కరుణోపేతా
జననుతగుణసంఘాతా, ఘనపుణ్యసమేత విగతకలుషవ్రాతా. 282

వ. పరమభాగవతోత్తముం డైనవిదురుండు బంధుమిత్రజాతంబుల విడిచి సకలభువన పావనంబులును గీర్తనీయంబులును నైనతీర్థంబులను నగణ్యంబు లైనపుణ్యక్షేత్రంబులను దర్శించి క్రమ్మఱ వచ్చి కౌషారవి యగుమైత్రేయుం గని యతనివలన నధ్యాత్మబోధంబు వడసె ననివినంబడు నది యంతయు నెఱింగింపు మనిన నతండిట్లనియె. 283

క. వినుఁడిపుడు మీరు నన్నడిగిన తెఱఁగున శుకమునీంద్రగేయుఁ బరీక్షి
జ్జనపతి యడిగిన నతఁడా,తని కెఱిఁగించినవిధంబుఁ దగ నెఱిఁగింతున్. 284

వ. సావధానులరైవినుం డని. 285

ఉ. రామ గుణాభిరామ దినరాజకులాంబుధిసోమ తోయద
శ్యామ దశాననప్రబలసైన్యవిరామ సురారిగోత్రసు
త్రామ సుబాహుబాహుబలదర్పతమగ్నటుతీవ్రధామ ని
ష్కామ కుభృల్లలామ గరకంఠసతీసుతనామ రాఘవా. 286

క. అమరేంద్రసుతవిదారణ, కమలాప్తతనూజరాజ్యకారణ భవసం
తమసదినేశ్వర రాజో,త్తమ వైవతసార్వభౌమ దశరథరామా. 287

మాలిని.

నిరుపమగుణజాలా నిర్మలానందలోలా
దురితఘనసమీరా దుష్టదైత్యప్రహారా
శరధిమదవిశోషా చారుసద్భక్తపోషా
సరసిజదళనేత్రా సజ్జనస్తోత్రపాత్రా. 288

గద్యము. ఇది శ్రీసరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజ పాండిత్యవిఖ్యాతనామాత్యప్రణీతం బైనశ్రీమహాభాగవతపురాణంబుదుఁ బరీక్షిత్తుతోడ శుకయోగి భాషించుటయు భాగవతపురాణ వైభవంబును ఖట్వాంగుమోక్షప్రకారంబును ధారణాయోగవిషయం బయినమహావిష్ణుని

శ్రీపాదాద్యవయవంబుల సర్వలోకంబులు నున్న తెఱంగును సత్పురుష వృత్తియు మోక్షవ్యతిరిక్తసర్వకామ్యఫల ప్రదదేవతాభజన ప్రకారంబును మోక్షప్రదుండు శ్రీహరి యనుటయు హరిభజనవిరహితు లైనజనులకు హేయతాపాదనంబును రాజప్రశ్నంబును శుకయోగి శ్రీహరిస్తోత్రంబు సేయుటయు వాసుదేవప్రసాదంబునం జతుర్ముఖుండు బ్రహ్మాధిపత్యంబు వడయుటయు శ్రీహరివలన బ్రహ్మరుద్రాదిలోకప్రపంచంబు పుట్టుటయు శ్రీమన్నారాయణ దివ్యలీలావతారపరంపరా వైభవవృత్తాంత సూచనంబును భాగవతవైభవంబును బరీక్షిత్తు శుకయోగి నడిగిన ప్రపంచాదిప్రశ్నంబులును నందు శ్రీహరి ప్రధానకర్త యని తద్వృత్తాంతంబు సెప్పుటయు భగవద్భక్తి వైభవంబును బ్రహ్మతపశ్చరణంబునకుం బ్రసన్నుం డై హరి వైకుంఠనగరంబు తోడఁ బ్రసన్నుం డయినస్తోత్రంబు సేసి తత్ప్రసాదంబునం దన్మహిమంబు వినుటయు వాసుదేవుం డానతిచ్చినప్రకారంబున బ్రహ్మ నారదునికి భాగవత పురాణప్రధానదశలక్షణంబు లుపన్యసించుటయు నారాయణవైభవంబును జీవాదితత్త్వసృష్టియు శ్రీహరినిత్యవిభూత్యాదివర్ణనంబును గల్పప్రకారాది సూచనంబును శౌనకుండు విదురమైత్రేయసంవాదంబు సెప్పు మని సూతు నడుగుటయు ననుకథలు గలద్వితీయస్కంధము.

శ్రీ ర స్తు.

శ్రీకృష్ణాయ నమః.



శ్రీమదాంధ్ర భాగవతము.

తృ తీ య స్క ం ధ ము

మహితవినుతదివిజ
స్తోమ యశస్సీమ రాజసోమ సుమేరు
స్థేమ వినిర్జితభార్గవ
రామ దశాననవిరామ రఘుకులరామా. 1

వ. మహనీయగుణగరిష్ఠు లగునమ్మునిశ్రేష్ఠులకు నిఖలపురాణవ్యాఖ్యానవైఖరీసమే
తుం డైనసూతుం డిట్లనియె నట్లు ప్రాయోపవిష్టుం డైనపరీక్షిన్నరేంద్రునకు
శుకయోగీంద్రుం డిట్లనియె. 2

విదురుండు తీర్థయాత్ర సేయుట

ఉ. పాండునృపాలనందనులు బాహుబలంబున ధార్తరాష్ట్రుల
భండనభూమిలో గెలిచి పాండురశారదచంద్రచంద్రికా
ఖండయశఃప్రసూనకలికాతతిఁ గౌరవరాజ్యలక్ష్మి నొం
డొండ యలంకరించుచు జయోన్నతి రాజ్యము సేయుచుండఁగన్. 3

క. మనుజేంద్ర విదురుఁ డంతకు, మును వనమున కేగి యచట మునిజనగేయుఁ
వినుతతపోధారేయుఁ, ఘను ననుపమగుణవిధేయుఁ గనె మైత్రేయున్. 4

క. కనుఁగొని తత్పాదంబులు, దనఫాలము సోఁక మ్రొక్కి తగ ని ట్లనియెఁ
మునివర సకలజగత్పా,వనచరితుఁడు కృష్ణుఁ డఖిలవంద్యుం డెలమిన్. 5

క. మండితతేజోనిధి యై, పాండవహితమతిని దూతభావంబున వే
దండపురి కేగి కురుకుల, మండనుఁడగు ధార్తరాష్ట్రు మందిరమునకున్. 6

తే. చనఁగ నొల్లక మద్గృహాంబునకు భక్త,వత్సలుం డగుకృష్ణుండు వచ్చుటేమి
కతము నాకడియెఱఁగింపు కరుణతోడ, ననుచు విదురుండు మైత్రేయు నడిగె ననిన.

క. విని వెఱఁ గంది పరీక్షి, న్నృపజనరేణ్యుండు విమలమతిని స్తుంద్రుఁ
మునికులజలనిధిచంద్రుఁ, సునిశితహరిభక్తిసాంద్రు శుకయోగీంద్రున్. 8

క. కని యిట్లనె మైత్రేయుని, ననఘుం డగువిదురుఁ డేరహస్యము లడిగెన్
మును యేమి సెప్పె నేపగి,దిని దీర్థము లాడె నెచటఁ దిరుగుచు నుండెన్. 9

తే. ఇన్ని దెలియంగ నానతి యిచ్చి నన్ను, నర్థి రక్షింపవే విమలాంతరంగ
ఘనదయాపాంగ హరిపాదకమలభృంగ, మహితగుణసంగ పాపతమగిపతంగ. 10

చ. అనవుడు బాదరాయణి ధరాధిపుతో ననుఁ బూరువంశవ
ర్ధన విను కష్టుఁ డైనధృతరాష్ట్రనృపాలుఁడు పెంపుతో సుయో
ధనముఖపుత్రులం గడు ముదంబునఁ బెంచుచు బాండురాజు ద
ప్పినపిదపం దదాత్మజులు వెల్కొరి తన్నని చేర వచ్చినన్. 11

వ. ఇట్లు వచ్చినపాండవులయెడ నసూయానిమగ్నుఁ లై సుయోధనాదులు. 12

క. పెట్టిరి విషాన్న మంటం, గట్టిరి ఘనపాశములను గంగానదిలో
నెట్టిరి రాజ్యము వెడలం, గొట్టిరి ధర్మంబు విడిచి కుటిలాత్మకు లై. 13

క. క్రూరాత్ము లగుచు లాక్షా,గారంబున వారు నిద్రఁ గైకోని యుండఁ
దారుణశిఖి దరికొలిపిరి, మారణకర్ముల కప్రమత్తత వెలయన్. 14

తే. సూరిజనగేయ మగురాజసూయయజ్ఞ, విలసదవభృథసేకపవిత్రమైన
ద్రౌపదీచారువేణీభరంబు వట్టి, కొలువులోపలి కీడ్చిరి కుచ్చితమున. 15

క. కావున వారల కపకృతి, గావింపని దొకదినంబుఁ గలుగదు తమజ
న్మావధి నిజనందనులను, వావిరి నయ్యంధనృపతి వల దనఁ డయ్యెన్. 16

తే. మాయజూదంబు వన్ని దుర్మార్గవృత్తిఁ
బుడమిఁ గొని యడవులకుఁ బో నడువ నచటఁ
దిరిగి వారలు సమయంబు దీర్చి యేఁగు
దెంచి తమయంశ మడిగినఁ బంచి యీఁక. 17

వ. ఉన్నయెడ. 18

చ. సకలనియంత యైనహరి సర్వశరణ్యుఁడు మాధవుండు నే
వకనవకల్పకంబు భగవంతుఁ డనంతుఁ డనంతశక్తి నం
దకధరుఁ డబ్జలోచనుఁడు ధర్మతనూభవుచే నియుక్తుఁ డై
యకుటిలభక్తియోగమహితాత్మకుఁ డై ధృతరాష్ట్రపాలికిన్. 19

క. చని యచట భీష్మగురుత, త్తనయకృపాచార్యనిఖలధాత్రీపతులున్
విని యనుమోదింపఁగ ని, ట్లనియెఁ ధృతరాష్ట్రతోడ నవనీనాథా. 20

క. కౌరవపాండవు లిరువురు, నారయ నీ కొక్కరూప యవనీవర నీ
వేరీతి నైనఁ బాండుకు, మారులపా లొసఁగితేని మనుజభయంబున్. 21

క. అని ధర్మబోధమునఁ బలి,కినమాటలు సెవుల నిడమిఁ గృష్ణుఁడు విదురుఁ
ఘననీతిమంతుఁ బిలువం, బనిచినఁ జనుదెంచెఁ గురుసభాస్థలమునకున్. 22

వ. చనుదెంచి యచటిజనంబులచేత నుపస్థితం బయినకార్యంబు దెలిసినవాఁ డయి

ధృతరాష్ట్రు నుద్దేశించి యిట్లనియె. 23

మ. ధరణీనాయక పాండుభూవిభుఁడు నీతమ్ముండు దత్పుత్రులం
బరిరక్షించిన ధర్మ్మవుం దగవునుం బాటిల్లు వంశంబు సు
స్థిరసౌఖ్యోన్నతిఁ జెందుఁ శత్రుజయముం జేకూరు గోపాలశే
ఖరుచిత్తంబును వచ్చు నట్లగుట యాఁ గౌరవ్యవంశాగ్రణీ. 24

ఆ. వారితండ్రిపాలు వారికి నొసఁగి నీ, పాలు సుతుల కెల్లఁ బంచి యిచ్చి
చలము విడిచి ధర్మ్మ మలవడ నీబుద్ధిఁ, జొనుపవయ్య కులము మనుపవయ్య. 25

చ. వినుము నృపాల నాపలుకు వేయును నేల సమీరసూతి నీ
తనయులపేరు విన్నఁ బరతాడితదుష్టభుజంగమంబుచా
డ్పునఁ గన లొందు నింతయును మున్నును జెప్పితిఁ గాదె వానిచే
తన భవదీయపుత్రులకుఁ దప్పదు మృత్యు వ దెన్నిభంగులన్. 26

వ. అదియునుం గాక. 27

క. నీపుత్రులశౌర్యంబును, జాపాచా ర్యాపగాత్మజాత కృప భుజా
టోపంబును గర్ణుదురా, లాపంబులు నిజముగాఁ దలంతె మనమునన్. 28

వ. అ ట్లేని వినుము. 29

ఉ. ఏపర మేశుచే జగము లీసచరాచరకోటితో సము
ద్దీపిత మయ్యె నేవిభునిదివ్యకళాంశజు లబ్జగర్భగౌ
రీపతిముఖ్య దేవమునిబృందము లెవ్వఁ డనంతుఁ డచ్యుతుం
డాపురుషోత్తముండు గరుణాంబుధి గృష్ణుఁడు వో నరేశ్వరా. 30

ఉ. అట్టిజగన్నివాసుఁడు మురాసురభేది పరాపరుండు చే
పట్టి సఖుండు వియ్యమును బాంధవుఁడుఁ గురుఁడుఁ విభుండు నై
యిట్టుల మైనప్రేమమున నెప్పుడుఁ దోడ్పడు చుండు వారలఁ
జుట్టనవ్రేల నెవ్వరికిఁ జూపఁగ వచ్చునె పార్థివోత్తమా. 31

ఉ. కావునఁ బాండునందనులఁ గాఱియ వెట్టక రాజ్యభాగముఁ
వావిరి నిచ్చి రాజ్యమును వంశముఁ బుత్రుల బంధువర్గముం
గావుము గాక లోభి యగుకష్టసుయోధనుమాట వింటివే
భూవర నీయుపేక్ష నగుఁ బో కులనాశము బంధునాశమున్. 32

తే. ఒకనికై యిట్లు కుల మెల్ల సుక్కడంప
నెత్తికొనఁ జూచె దిది నీతియే నృపాల
వినుము నామాట నీసుయోధనుని విడిచి
కులము రాజ్యంబుఁ దేజంబు నిలుపవయ్య. 33

క. అని యిట్లు దతీమి చెప్పిన, విని దుర్యోధనుఁడు రోషవివశుం డై తా
నినతనయ శకుని దుశ్శా, సనుల నిరీక్షించి తామసంబునఁ బలికెన్. 34

క. దాసీపుత్రుని మీర లు,దాసీనుం జేయ కిటకుఁ దగునె పిలువఁ గా
నాసీనుం డై ప్రేలెడు, గాసిలి చెడి పోవ వెడలఁగా నడుపుఁ డిఁకన్. 35

వ. అని యిట్లు దురోదనుం డాడినదురాలాపంబులు దనకు మనస్తాపంబు సేయం
గార్యంబు విచారించి ధైర్యం బవలంబించి యొండు వలుక నొల్లక శరశరా
సనంబులు విడిచి క్రోధంబు నడంచి వనంబునకుం జని యందు. 36

సీ. విష్ణుస్వయంవ్యక్తవిమలభూములను బవిత్రంబు లగుహరిక్షేత్రములను
నెలకొని దేవతానిర్మితహరిదివ్యభూముల గంగాదిపుణ్యనదుల
సిద్ధపురాణప్రసిద్ధపుణ్యాశ్రమస్థలముల నుపవనస్థలములందు
గంధమాదనముఖోత్ఫుల్లభృత్తటంబుల మంజులగిరికుంజపుంజములను
తే. వికచకైరవపద్మహల్లకమరంద, పానపరవశమధుకరగానబుద్ధ
రాజహంసవిలాసవిరాజమాన, మగుచుఁ జెలువొందుపంకేరువాకరముల. 37

క. మతియును ఋష్యాశ్రమ వన, సరి దుపవన నద పులింద జనపద గిరిగ
హ్వార గోష్ఠ యజ్ఞశాలా, పుర దేవాయతన పుణ్యభూములయందున్. 38

క. కూరలుఁ గాయలు నీ ళ్లా,హారముగాఁ గొనుచు నియము మలవడఁగ నసం
స్కారశరీరుం డగుచు ను,దారత నవధూతవేషధరుఁ డై వరుసన్. 39

క. హర్షము గదురఁగ భారత, వర్షమునం గలుగుపుణ్యవరతీర్థము లు
త్కర్షం జూచుచు విగతా, మర్షుం డై సంచరించె మనుజవరేణ్యా. 40

వ. ఇట్లు సంచరించుచుఁ బ్రభాసతీర్థమ్మునకు వచ్చునప్పుడు. 41

చ. అరుగుచు దైత్యభేదననయాపరిలబ్ధసమస్తమేదినీ
భరణధురంధరుం డగుచుఁ బాండుసుతాగ్రజుఁ డొప్పుచుండ భూ
వర విదురుండుఁ దన్నికటవర్తమాల రసాల మాధవీ
కురవక మాలతీ వకుళకుంజలసత్తటమందు నున్నెడన్. 42

చ. నరవర వేణుజానలవినష్టమహాటవిమాడ్కిఁ బాండుభూ
వర ధృతరాష్ట్రసూను లనివార్యనిరూఢవిరోధ మెత్తి యొం
డొరుల జయింపఁ గోరి కదనోర్వీ గురుక్షితిపాలముఖ్య లం
దఱు మృతు లౌటయుఁ విని ఘనంబుగ శోకనిమగ్నచిత్తుఁ డై. 43

ఉ. ఆయెడఁ గాలు దన్నక రయంబున నేఁగి సరస్వతీనదీ
తోయములందుఁ గ్రుంకి మునితుల్యుఁడు వే చనియెం దనూనపా
త్తోయరుహాప్త భార్గవ పృథు త్రిత సోమ సుదాను శక్తిభృ
ద్వ్యాయు యమాభిధానయుతవాహినులం దనురక్తిఁ గ్రుంకుచున్. 44

ఉ. వెండియుఁ బుణ్యభూములఁ బవిత్రసరిత్తులఁ జూచుచుఁ రమా
మండనుఁ డుండుదివ్యరుచిమస్తణిచారుకపాటగేహళీ
మండితసౌధగోపురవిమానము లున్నతభక్తిఁ జూచుచున్

నిండినవేడ్కఁ గృష్ణపదనీరజచింతనుఁ జై క్రమంబునన్. 45

విదురుం డుద్ధవుం గని కృష్ణాదులవృత్తాంతం బడుగుట

చ. చని చని తొంటియత్న్యకురుజాంగలభూము లతిక్రమించి చ
య్యన యమునానదిం గదిసి యచ్చట భాగవతుఁ సరోజలో
చనదృఢభక్తు సద్గుణవిశారదు శాంతుని దేవమంత్రిశి
ష్యుని మహితప్రసిద్ధుఁ బరిశోషితదోషుఁ బ్రబుద్ధు నుద్ధవున్. 46

క. కని యనురాగవికాసము, దనమనమునఁ దొంగలింపఁ దగ గాఢాలిం
గన మాచరించి నెయ్యం,బునఁ గుశలప్రశ్న సేసి ముదమునఁ బలికెన్. 47

క. హరిభక్తులు పుణ్యాత్ములు, దురితవిదూరులు విరోధిదుర్దమబలులుం
గురుకులతిలకులు గుంతీ,వరసూనులు గుశలులే యవారితభక్తిన్. 48

చ. హరి దననాభిపంకరుహమందు జనించినయట్టిభారతీ
శ్వరుఁ డతిభక్తి వేఁడ యదువంశమునఁ బలకృష్ణమూర్తు లై
పరఁగ జనించి భూభరముఁ బాపినభవ్యులు రేవతీండిరా
వరు లట శూరసేనునివాసమునఁ సుఖ మున్నవారలే. 49

చ. కురుకులు లాదరింపఁగ సఖుండును నాప్తుఁడు నై తనర్చి సో
దరతరుణీజనంబులను దత్పతులం గడు గారవంబునం
గరుణ దలిర్ప నాత్మజులకంటెఁ బ్రియోన్నతిఁ బ్రోచువాఁడు సు
స్థిరమతి నున్నవాఁడె వసుదేవుఁడు వృష్ణికులప్రదీపకా. 50

శా. కందర్పాంశమునం దనూజుఁ బడయం గామించి భూదేవతా
బృందంబుఁ భజియించి తత్కరుణ దీపింపం బ్రభావంబు వెం
పొందఁ రుక్మిణి గన్ననందనుఁడు ప్రద్యుమ్నుండు భాస్వచ్ఛమూ
సందోహంబులు దన్నుఁ గొల్వ మహితోత్సాహంబునఁ మించునే. 51

క. సరసిజలోచనకరుణా,పరిలబ్ధసమస్తధరణిపాలనమహిమం
బరమప్రీతి సుఖించునె, చిరవిభవోదారుఁ డుగ్రసేనుఁడు జగతిన్. 52

చ. లలితపతివ్రతామణి విలాసవతీతిలకంబు పార్వతీ
లలన గుమారుఁ గన్నటు సులక్షణ జాంబవతీలలామ ని
ర్మలగతిఁ గన్నపట్టి సుకుమారతనుండు విరోధిభంజనో
త్కలిక సుఖించునే గుణకదంబుఁడు సాంబుఁడు వృష్ణిపుంగవా. 53

క. హరిపదసేవకుఁ డరిభీ,కరుఁ డర్జునువలన మిగులఁ గార్ముకవిద్యల్
దిరముగఁ గఱచినసాత్యకి, వరసుఖవిభవముల నున్నవాఁడె ధరిత్రిన్. 54

మ. జలజాతాంకుశచక్రచాపకులిశచ్ఛత్రాదిరేఖాంకితో
జ్జ్వలగోవిందపదాబ్జలక్షితవిరాజన్మార్గధూళిచ్ఛటా
కలితాంగుండు విధూతకల్మషుఁడు నిష్కామైకధర్ముండు స

తుక్కలజాతుం డన నొప్పునట్టిఘునుఁ డక్రూరుండు భద్రాత్ముఁడే. 55

క. శ్రుతులును గ్రతుజాతము స,స్మృతిఁ దాల్చినయట్టివేదమాతగతిఁ శ్రీ
పతిఁ దనగర్భంబున ర,క్షితుఁ జేసినగరిత దేవకీసతి సుఖమే. 56

వ. మఱియు మహాత్మా మహితోపాసకు లగువారలకోర్కులు నిండింపం జాలిన భగవంతుండును శబ్దశాస్త్రంబునకుం గారణం బని తన్ను నఖిలదేవతాజనంబు లగ్గింపం గలమేటి యగుటంజేసి మనోమయుండును సకలజీవచతుర్విధాంతఃకరణంబు లయినచిత్తాహంకారబుద్ధిమనంబులకుం గ్రమంబున వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధు లధిదైవతంబు లగుదు రట్టిచతుర్విధతత్త్వంబులకుఁ దుర్యంబైనతత్త్వంబునునైనయనిరుద్ధకుమారుండు సంతోషచిత్తుండగునే యని.

మ. ఇతరారాధన మాని కృష్ణుఁ గమలాధీశుం బయోజాసనా
ర్చితు భక్తి నిజనాథుఁగా సతతముఁ సేవించుపుణ్యుల్ జగ
న్నుతు లథ్యాత్మవిదుల్ మహాభుజులు మాన్యుల్ ధర్మమార్గుల్ సము
న్నతి సత్యాత్మజచారుదేష్ణగదు లానందాత్ములే యుద్ధవా. 58

తే. క్రోధమాత్సర్యధనుఁడు సుయోధనుండు
వొలుచు నెవ్వనిసభఁ జూచి కలుష మొదవి
మనములోన నసూయానిమగ్నుఁ డయ్యె
నట్టిధర్మజుఁ డున్నాఁడె యనఘచరిత. 59

తే. ఘనగదాభ్యాసచిత్రసంగతుల మెఱసి, కురుకుమారుల భూరిసంగరములోన
హతులఁ గావించి వెలసినయట్టిజెట్టి,వాయుతనయుండు గుశలియై వఱలునయ్య. 60

చ. హరికరుణాతరంగితకటాక్షనిరీక్షణలబ్ధశౌర్యుఁ
స్ఫురణఁ దనర్చి తన్ను ననిబోయగతిఁ గిరిశుం డెదిర్చినఁ
బరవస మొప్పఁగా గెలిచి పాశుపతాస్త్రముఁ గొన్నశత్రుభీ
కరుఁడు ధనంజయుండు సుభగస్థితి మోదము నొందుచుండునే. 61

మ. తెఱఁగొప్పఁ జననీవియోగమునఁ గుంతీస్తన్యపానంబు సో
దరసంరక్షయుఁ గల్గి దేవవిభువక్త్రస్థామృతంబుఁ ఖగే
శ్వరుఁ డర్థిం గయికొన్నమాడ్కిఁ గురువంశశ్రేణి నిర్జించి త
ద్ధరణీరాజ్యముఁ గొన్నమాద్రికొడుకుల్ ధన్యాత్ములే యుద్ధవా. 62

తే. పాండుభూమీశ్వరుండు సంప్రాప్తమరణుఁ,డైన శిశువులఁ బ్రోచుటకై నిజేశుఁ
గూడి చనకున్న యట్టియాకుంతిభోజ,తనయ జీవించునే నేఁడు మనుచరిత్ర. 63

వ. అని వెండియు. 64

మ. అనుజాతుం డగుపాండుభూవిభుఁడు నిర్యాణంబునం బొంద నా
తనిపుత్రుల్ దనుఁ జేర వచ్చినను మాధ్యస్థ్యంబుఁ బోఁ దట్టి యె
గ్గొనరించెఁ ధృతరాష్ట్రభూమివిభుఁ డట్లూహింపఁగా నెగ్గు నే

సినవాఁడే యగుఁ గాక మేలు గలదే చింతింపఁగా నుద్ధవా. 65

క. అనుజుఁడు వీఁ డనకయ తన, తనయులు నను వెడల నడువఁ దా నూరకయుం
డినధృతరాష్ట్రుఁడు నరకం,బునఁ బడు నా చైనదుగిఖమున ననఘూత్తా. 66

వ. అదియునుం గాక పరమశాంతుండ వైననీమనంబున దుగిఖంబు గర్తవ్యంబు గా దంచేని. 67

క. నరలోకవిడంబనమున, హరి పరమపరుండు మానవాకృతితో ని
ద్ధరఁ బుట్టి యాత్మమాయా,స్ఫురణన్ మోహింపఁజేయు భూజనకోటిన్. 68

ఉ. కావున నమ్మహాత్ముని వికారవిదూరుని సర్వమోహమా
యావిలమానసుండ నగునప్పుడు సంస్మృతి దుగిఖ నౌదు ని
ద్దేవునిసత్కృపామహిమఁ దేలినవేళ సుఖంతు నేన కా
దావిధిశంకరప్రభృతు లవ్విభునూయఁ దరింప నేర్తురే. 69

వ. అయిన నమ్మహాత్మునికరుణాతరంగితాపాంగపరిలబ్ధవిజ్ఞానదీపాంకురనిరస్త సమస్త
దోషాంధకారుండ నగుటంజేసి మదీయచిత్తంబు హరిపరాయత్తం బయినకార
ణంబునను దత్త్వంబు సతతంబు నిరీక్షించుచు నుండుదు మఱియును. 70

సీ అట్టిసరోజాక్షుఁ డాత్మీయపదభక్తు లడవుల నిడుమలఁ గుడుచు చుండ
దౌత్యంబు సేయఁ గొందఱు విరోధులు హరి బద్ధునిఁ జేయ సన్నద్ధు లైన
బలహీనుమాడ్కి మార్పడలేఁడ యసమర్థుఁ డని తలంచెదవేని నచ్యుతుండు
పరుల జయింప నోపక కాదు విద్యాభిజాత్యధనంబుల జగతిఁ బెక్కు
తే. బాధల నలంచుదుష్టభూపతుల నెల్ల, సైన్యయుక్తంబుగా నని సంహరించు
కొఱకు సభలోన నప్పాడాకురుకుమారు, లాడుదుర్భాషణములకునలుగఁడయ్యె. 71

మ. జననం బందుట లేనియీశ్వరుఁడు దా జన్మించుటెల్లన్ విరో
ధినిరాసార్థము వీతకర్తుఁ డగునద్దేవుండు గర్మప్రవ
ర్తనుఁ డౌటెల్లఁ జరాచరప్రకటభూతశ్రేణులం గర్మవ
ర్తనులం జేయఁ దలంచి కాక కలవే దైత్యారికిం గర్మముల్. 72

క. హరి నరులకెల్లఁ బూజ్యుఁడు, హరి లీలామనుజుఁడును గుణాతీతుఁడు నై
పరఁగినభవకర్మంబులఁ, బొరయం డఁట హరికిఁ గర్మములు లీల లగున్. 73

క. మదిఁ దనశాసన మిడి నిజ,పదములు సేవించులోకపాలాదుల పెం
పొదవింప యదుకులంబున, నుదయించెను భువిని బలసహోదరుఁ డగుచున్. 74

తే. చలన మందక భూరిసంసరణతరణ, మైనసతీర్థి దిక్కుల నతిశయిల్లి [యును.
వఱలసమమతి యై యున్నవాఁడె కృష్ణుఁ, డనుచు విపురుఁడు యుద్ధవ నడుగుట
వ. అట్టిరుడ సయ్యుద్ధవుండు. 76

క. యదుకులనిధి యగుకృష్ణుని, పదజలజవియోగతాపభరమున మాటల్ [డిన్.
ప్రిదులక హృదయం బెరియఁగఁ, బెదవులు దడుపుచును వగలఁ బెంపఱిఁయుం

క. అని చెప్పి బాదరాయణి, మనుజేంద్రునివలను సూచి మఱి యిట్లనియె
విను మొకనాఁ డీయుద్ధవుఁ, డనయము నైదేండ్లబాలుఁ డై యున్నతఱిన్. 78

వ. మున్ను కృష్ణునిం గూడి యాడుబాలుకులలో నొక్కబాలునిఁ గృష్ణునింగా భావించి పరిచర్య సేయు చుండ గుణవతీమతల్లి యగుతల్లి సనుదెంచి యాఁ కొంటి విది యేల రా వన్న యని పిలిచిన జననీవాక్యంబులు నైకొనక యఖండతేజోనిధి యైనపుండరీకాక్షుపాదారవిందమకరందసేవానురక్తిం జేసి యున్నయుద్ధవుండు నేఁడు కృష్ణవియోగతాపంబున హరివార్త విదురునకుఁ జెప్పఁజాలక యొప్పటి యుండుట యేమిచిత్రం బని వెండియు నిట్లనియె నంత నుద్ధవుండు సరోజాక్షపాదారవిందమకరందసుధాజలనిధినిమగ్నమాన సుండై సముత్కంఠం జింతించి యొక్కముహూర్తమాత్రంబునకు బాష్పజల పూరితలోచనుం డై గద్గదకంఠుం డగుచు. 79

క. ఘనముగ నెమ్మనమున మిం,చినకృష్ణవియోగజనితశిఖి దరికొనఁగాఁ
గనుఁగవఁ బెడఁ జే నొత్తుచుఁ, బెనుపొందినదురితశిఖరిభిదురుఁ డవిదురున్. 80

వ. కనుంగొని యిట్లనియె. 81

క. యముఁ డనుఘనకాలభుజం, గమపుంగవుఁ డెగచి పట్టఁగా యదువంశో
త్తములచరిత్రలుఁ దత్కా,లము లేమని చెప్పుదుం గలంగెడి మనమున్. 82

సీ. మునిజనముఖపద్మములు ముకుళింపంగ ఖలజనలోచనోత్పలము లలర
జారచోరులకోర్కి సఫలత నొందంగ దానవదర్పాంధతమస మడర
వరయోగిజనచక్రవాకంబు లడలంగఁ గలుషజనానురాగంబు పర్వ
భూరిదోషాగమస్ఫూర్తి వాటిల్లంగ నుదితధర్మక్రియ లుడిగి మడఁగ

తే. మానుషాకారరుచికోటి మందపఱిచి, యనఘు యేమన నేర్తుఁ గృష్ణాభిధాన
లోకబాంధవుఁ డుత్తమశ్లోకమూర్తి, మించుతేజంబుతో నస్తమించె నయ్యా. 83

వ. మఱియును. 84

క. హల కులిశ జలజరేఖా, లలితశ్రీకృష్ణపాదలక్షిత యై ని
ర్మలగతి నొప్పెడుధరణీ, లలనామణి నేఁ డభాగ్య లక్షణ యయ్యెన్. 85

క. యాదవులవలన రాజ్య, శ్రీ దొలఁగెను ధర్మగతి నశించెను భువి మ
ర్యాదలు దప్పె నధర్మో,త్పాదనమున దైత్యభేది దప్పినపిదపన్. 86

వ. మఱియు లలితనికషణవిరాజమానమణిగణకిరణసుషమావిశేషవిడంబితవిమల సలిలంబులందుఁ బ్రతిఫలితసంపూర్ణచంద్రమండలరుచి నిరీక్షించి జలచరబుద్ధిం జేసి తజ్జలవిలోలమానంబు లనూనస్నేహంబునం దలంచుచందంబునఁ గృష్ణాను చరులైనయదువృష్టికుమారు లమ్మహానీయమూర్తిం దమకు నగ్రేసరుం డని కాని లీలామానుషవిగ్రహుం డైనపరమాత్ముం డని యెఱుంగక హరిమాయా జనితం బగునసద్భావంబునం జేసి భోజనశయనాసనానుగమనంబులం జేరి సహో

దరాదిభావంబులం గూడి చరియింతు రద్దేవునిమాయాపయోనిధినిమగ్నులుగా
కుండ నబ్జభవాదులకైనం దీఱిదు సర్వగుణగరిష్ఠులును సత్పురుషశ్రేష్ఠులును
నగుపరమభాగవతులకుం దక్కఁ దక్కినవారలకుం జెప్పనేల యదియునుం
గాక యభిజనవిద్యాధనబలగర్వకుదాంధీభూతచేతస్కులైనశిశుపాలాదిభూ
పాలకులమ్మహాత్మునిం బరతత్త్వంబని యొఱుంగక నిందించుదుర్భాషలు దలంచి
మనస్తాపంబు నొందు చుండుదు నని వెండియు. 87

మ. అవిత్రైకాగ్రధీసమాహితతపోవ్యాసంగులై నట్టి భా
గవతశ్రేష్ఠుల కాత్మమూర్తి నిఖలైకజ్యోతిమైఁ జూపి శో
కవిశోకంబులు నిర్దహించి కమలాకాంతుండు శాంతుండు మా
నవరూపం బహుదేహకూటవదలి యంతర్ధానుఁ డయ్యెం జుమీ. 88

సీ. మానవైకవికాసమాన మై తనకును విస్మయజనక మై వెలయునట్టి
యాత్మీయయోగమాయాశక్తిఁ జేపట్టి చూపుచు నత్యంతసుభగ మగుచు
భూషణంబులకును భూషణం బై వివేకముల కెల్లను బరకాష్ఠ యగుచు
సకలకల్యాణసంస్థాన మై సత్య మై తేజరిల్లెడునట్టిదివ్యమూర్తి
తే. తాన తనమూర్తి నిజశక్తిఁ దగ ధరించి,యమతనూభవురాజసూయాధ్వరంబు
నందు నెవ్వనిశుభమూర్తి నర్థితోడ, నిండువేడుకఁ జూచి వర్ణించుచుండు. 89

క. ప్రకటముగఁ గమలభవస్మృ, ష్టికిఁ గారణ మిమ్మహాత్ముఁడే యనుచును ను
త్సుకు లై తన్మూర్తిని ద, ప్పక చూచిరి గాదె తత్సభాజను లెల్లన్. 90

వ. మఱియు శాంతోగ్రరూపధరుం డైనసర్వేశ్వరుండు శాంతరూపుండు గావునఁ
బరకృతాపరాధనిపీడ్యమానమానసుం డయ్యు ననుకంపాయత్తచిత్తుం డై
వర్తించుపరాపరుండును బ్రకృతికార్యంబైనమహత్తత్త్వరూపుండును జననవిర
హితుం డయ్యును దారువులవలన ననలంబుదోఁచుచందంబున జననంబునొందు
చుండు నట్టిసరోజనాభుని హాస రాస లీలానురాగ విలోకనప్రతిలబ్ధమాన లైన
గోపకామినులు తన్మూర్తిదర్శనానుషక్తమనీషలం గలిగి వర్తించి రదియునుం
గాక. 91

చ. దివిజులకోర్కిఁ దీర్ప వసుదేవునియింట జనించి కంసదా
నవుఁడు వధించుననభ్యయమునం జని నందునియింట నుంటకున్
యవనజరాసుతాదులకు నాజి నెదుర్పడ లేక సజ్జన
స్తవ మధురాపురిక్ విడిచి దాఁగుటకున్ మదిఁ జింతనొందుదున్. 92

వ. అదియునుం గాక. 93

సీ. కడఁగి పెక్కడుమలఁ గుడుచుచుఁ జిత్తముల్ గలఁగఁగ బంధనాగారములను
వనరినదేవకీవసుదేవులను డాయఁ జనుదెంచి భక్తి వందన మొనర్చి
తలిదండ్రులార యేఁ గలుగంగ మీరలు కంసుచే నలజడి గ్రోఁగుచుండ

గడఁగి శత్రునిఁ జంపఁగా లేక చూచుచు నున్న నాతప్పుఁ బ్రసన్నులగుచుఁ
తే. గావుఁ డని యానతిచ్చిన దేవదేవు, నద్భుతావహమధురవాక్యములఁ దలఁచి
తలఁచినాచిత్తమునఁ బెద్దగలఁగుచుందుఁ,బృథులపాతకభూమిభృద్భిదురవిదుర.
క. విమలమతిఁ దలఁప నెవ్వని, బొమముడిమాత్రమున నిఖలభూదేవీభా
రము వాయు నట్టిహరిపద, కమలమరందంబుఁ గ్రోలుఘనుఁ డెవ్వాఁడో. 95
క. మందప్రజ్ఞుఁడ నైగో, విందుని ముర్దైత్యహరుని విష్ణునిఁ బరమా
నందుని నందతనూజుని, మందరధరుఁ జిత్తనుందు మఱతునె యెందున్. 96
చ. అదియును గాక మీరు నృపు లందఱుఁ జూడఁగ ధర్మసూతిపెం
పొదవినరాజసూయసవనోత్సవమందును జన్మమాదిగాఁ
బరపడి యెగ్గొనర్చుశిశుపాలుఁడు యోగిజనంబు లిట్టి ద
ట్టి దని యెఱుంగ నోపని కడిందిపదంబును నొందెనే కదా. 97
చ. కురునృపపాండునందను లకుంఠితకేళిఁ జమూసమేతు లై
యరిగి రణోర్వి నెవ్వనిముఖాంబురుహామృత మాత్మలోచనో
త్కరములఁ గ్రోలి పార్థనిశిఖప్రకరక్షతపూతగాత్రులై
గురుతరమోక్షధామమునకుం జని సౌఖ్యము నొందిరో తుదిన్. 98
సీ. అట్టిసరోజాక్షుఁ డాద్యంతశూన్యుండు సుభగుండు త్రైలోక్యసుందరుండు
కమనీయసాగరకన్యకాకుచకుంకుమాంకితవిపులబాహాంతరుండు
సకలదిక్పాలభాస్వత్కిరీటన్యస్తపద్మరాగారుణపాదపీఠుఁ
డజుఁ డనంతుఁడు సమతాధిక్యవిరహితుం డిచ్ఛమూర్తిత్రయాధీశ్వరుండు
తే. నైనహరి యుగ్రసేనుని నఖిలరాజ్య, రుచిరసింహాసనమునఁ గూర్చుండఁ బెట్టి
భృత్యభావంబు నొంది సంప్రీతి నతని, పనుపుసేయుట కెపుడు నాయనము గుందు.
వ. అని వెండియు ని ట్లనియె ననఘు పరాత్పరుండును యోగేశ్వరేశ్వరుండునునగు
కృష్ణుండు భగవద్భక్తుండును బరమభాగవతోత్తముండును నైనయుగ్రసేనుని
సేవించుట యాశ్చర్యంబు కాదు తన్ను హరియింపం దలంచి కుచంబుల విషంబు
ధరియించి స్తన్యపానంబు సేయించిన దుష్టచేతన యైనపూతనకుం జన్నిచ్చి
పెంచినయశోదాదేవికి నైన నందరానిపదంబుఁ గారుణ్యాయత్తచిత్తుం డై
యొసంగె ననిన నిజపదధ్యానపరాయణు లగువారల ననుసరించి సేవించుట
సెప్ప నేల యనిన నుద్ధవునికి విదురుం డి ట్లనియె భక్తవత్సలుండును గారుణ్య
జలనిధియు నై భాగవతజనుల ననుగ్రహించుపుండరీకాక్షుండు నిజదాస
లోకంబున కొసంగుపరమపదంబు నుగ్రకర్మ లైనరాక్షసుల కె ట్లొసంగె
నత్తెఱం గెఱింగింపు మనిన విదురునకు నుద్ధవుం డి ట్లనియె. 100
మ. దనుజానీక మనేకవారములు దోర్దర్పంబు సంధిల్లఁగా
వినతాసూనుభుజావరోహుఁ డగునవ్విష్ణు సునాభాస్త్రుఁ దా

రనిలో మూర్ఖాసి పోకు పోకు హరి దైత్యారాతి యంచుం దదా
ననముం జూచుచుఁ గూలి మోక్షపదము న్బ్రాపింతు రత్యున్నతిన్. 101

క. ధీరజనోత్తమ నవసిత, సారసలోచనుఁడు కృష్ణుజననంబును ద
చ్చారిత్రము నెఱిఁగించు ను, దారత నీ విపుడు వినుము తద్విధమెల్లన్. 102

చ. ధరణిభరంబు వాపుటకుఁ దామరసాసను ప్రార్థనన్ రమా
వరుఁ డలకంసబంధననివాసమునన్ వసుదేవదేవకీ
వరులకు నుద్భవింప బలవంతుఁడు కంసుఁడు హింస సేయు న
న్వేఱిపున నర్ధరాత్రి సుతునిం గొని యవ్వసుదేవుఁ డిమ్ములన్. 103

క. నందునిమందకుఁ జని త, త్సుందరితల్పమునఁ బరులు సూడక యుండన్
నందనుని నునిచి యానక, దుందుభి మరలంగ నేఁగెఁ దొల్లిటిపురికిన్. 104

క. హరి యేకాదశసంవ, త్సరములు నందవ్రజమునఁ దను హరి యని యొ
వ్వారు నెఱుఁగ కుండ నాహాల, ధరుతోఁ గ్రీడించుచుండెఁ దద్దయుఁ బ్రీతిన్.

క. గోపాలవరుల కైనను, నాపోవఁగఁ దనసమంచితాకార మొగిం
జూపనిశ్రీపతి వేడుక, గోపాలురఁ గూడి కాచె గోవత్సములన్. 106

వ. అయ్యవసరంబునం గృష్ణుండు లీలావినోదంబులు దోడి గోపాలబాలురకుం
జూపం దలంచి. 107

చ. వరయమునానదీసలిలవర్ధితసౌరభయుక్తపుష్ప మే
దురమకరందపానపరితుష్టమధువ్రతయూథమాధవీ
కురవక కుంద చందన నికుంజములందు మయూర శారికా
పరభృత రాజకీర మృదుభాషలభంగిఁ జెలంగి పల్కుచున్. 108

ఉ. శ్రీరమణీమనోవిభుఁడు సింహకిశోరముఁ బోలి లీలఁ గో
మారదశన్ రమావిమలమందిరముం బురుడించుగోతతిన్
వారక మేపుచుండెఁ దనవంశరవస్ఫుటమాధురీసుధా
సారముచేత గోపజనసంఘములన్ ముదమందఁ జేయుచున్. 109

వ. మతీయును. 110

మ. చిరకేళీరతి బాలకుల్ తృణములన్ సింహాదిరూపంబులం
గరమొప్పన్ విరచించి వాని మరలన్ ఖండించు చందంబునం
గరుణాతీతులఁ గామరూపు లగునక్కంసప్రయుక్తక్షపా
చరులం గృష్ణుఁడు సంగరస్థలములం జక్కాడె లీలాగతిన్. 111

చ. వరయమునానదీజలనివాసమహోరగవిస్ఫృతాస్యవి
స్ఫురితవిషానలప్రభలసోఁకునఁ గ్రాఁగినగోపగోధనో
త్కరముల నెల్లఁ గాచి భుజగప్రవరున్ వెడలంగఁ ద్రోలి త
త్సరిదమలాంబుపానమున సంతస మందఁగఁ జేసె గోతతిన్. 112

మ. దివిజాధీశు గుతీంచి వానకొఱకై దీపింప నందాదివ
ల్లవు లేఁచోఁట ననూనసంపదల నుల్లాసంబునం జేయును
త్సవమున్ గృష్ణుఁడు మాన్పి గోపగణముల్ సంప్రీతి నొందఁ శచీ
ధవుగర్వం బడఁపంగ నవ్యయముగాఁ దాఁ జేసె గోయాగమున్. 113

చ. హరిహయుఁ డంత రోషవివశావిలమానసుఁడై సరోరుహో
దరుమహిమం బెఱుంగక మదం బడరంగ వలాహకాదిభీ
కరఘనసంఘ్తిఁ బంపిన నఖండశిలామయభూరివర్ష ముల్
గురిసె ననూనగర్జనల గోకుల మాకుల మాచుఁ గుందఁగన్. 114

ఉ. ఆతఁడి మంద గొందలము నందఁగ వల్లవులెల్లఁ గృష్ణ యీ
చేతను లెల్ల నిట్టిజడిఁ జిందఱవందఱ లై కలంగుచుం
గాతరు లైరి నీవు కృపఁ గావుము కావు మనాథనాథ ని
ర్ధూతకళంక భక్తపరితోషణభూషణ పాపశోషణా. 115

మ. అని యిబ్భంగి విపన్ను లై పలుకఁ గుయ్యాలించి కృష్ణుండు స
జ్జనవర్ధిష్ణుఁడు గోపగోనివహారక్షోదతుఁ డై దేవతా
జను లగ్గింపఁ గరాంబుజాతమున సచ్ఛత్త్రంబుఁగాఁ దాల్చి బో
రన గోవర్ధనశైలముం దటచరద్రమ్యామరీజాలమున్. 116

వ. వెండియు. 117

సీ. శరదాగమారంభసంపూర్ణపూర్ణిమాచంద్రసాంద్రాతపోజ్జ్వలిత మగుచు
వెలయుబృందాటవీవీథియం దొకనాఁడు రాసకేళీమహోల్లాసుఁ డగుచు
రుచిరసౌభాగ్యతారుణ్యనవోరమస్ఫూర్తిఁ జె న్నొందినమూర్తి దనర
సలలితముఖచంద్రచంద్రికల్ గోపికానయనోత్పలముల కానంద మొసఁగ
తే. భవ్యచాతుర్యభంగిఁ ద్రిభంగి యగుచు, నబ్జనాభుఁడు సమ్మోద మతిశయిల్ల
లీలఁ బూరించువరమురళీనినాద, మర్థి వీతేర విని మోహితాత్మ లగుచు. 118

చ. పతులు మఱందులుఁ సుతులు బావలు నత్తలు మామలుఁ సము
న్నతి వలదన్న మానక మనంబునఁ గృష్ణపదాబ్జసేవనా
న్వితరతి గోపకామినులు వే చనుదేర దయాపయోధి శో
భితగతి రాసకేళి సలిపెం దరుణీనవపుష్పచాపుఁ డై. 119

ఉ. రాముఁడు దాను గూడి మధురాపురికిం జని యందు వైభవో
ద్దామన్యపాసనంబున ముదంబున నున్న దురాత్ముఁ గంసు దు
ష్టామరశత్రుఁ ద్రుంచి ముద మారఁగఁ దల్లిని దండ్రి నంచిత
శ్రీమహితాత్ము లై తనరఁ జేసె సరోరుహనాభుఁ డున్నతిన్. 120

మ. నలువొప్పుంగ షడంగయుక్తమహితామ్నాయంబుఁ జౌషష్టివి
ద్యలు పారిపనిచే నెఱింగెఁ జెలువొందఁ విన్నమాత్రంబులో

పలనే లోకగురుండు దాన తనకున్ భావింప నన్యుల్ గురు
ల్గలరే లోకవిడంబనార్థ మగు లీలల్ గావె యమ్మేటికిన్. 121

ఉ. మించి ప్రభాసతీర్థమున మృత్యువశంబునఁ బొంది పోయి యా
పంచజనోదరస్థుఁ డగుబాలకు దేశికునందనుం బ్రభో
దంచితలీలఁ దెచ్చి గురుదక్షిణగా నతిభక్తియుక్తి న
ర్పించె గురుండు చిత్తమునఁ బెంపెసలార మురారి వెండియున్. 122

సీ. ఘనుఁడు విదర్భేశుఁ డన నొప్పు భీష్మకు వరసుతామణి నవవారిజాక్షిఁ
బద్మాసమాననరూపశ్రీవిభాసితఁ గమనీయభూషణఁ గంబుకంఠిఁ
జతురస్వయంవరోత్సవసమాగతచైద్యసాల్వమాగధముఖ్యజనవరేణ్య
నికరసమావృతఁ బ్రకటసచ్చారిత్ర రుక్మిణి నసమాన రుక్మకాంతి

తే. నమరగుప్తామృతంబు విహంగవిభుఁడు, గొనినకైవడి మనుజేంద్రకోటిఁ దోలి
కమలనాభుండు నిజభుజాగర్వ మలరఁ, దెచ్చి వరియించె నతని నుతింప వశమె.

చ. పరువడిఁ బట్టి సప్తవృషభంబుల ముక్కులు గుట్టఁ దద్బల
స్ఫురణ సహింపఁ జాలక నృపుల్ దలపడ్డ జయించి నగ్నజి
ద్ధరణిపునందనక్ వికచతామరసాక్షిఁ బ్రమోది యై స్వయం
వరమునఁ బెండ్లి యాడె గుణవంతుఁ డనంతుఁ డనంతశక్తితోన్. 124

మ. ప్రతివీరక్షయకారి నాఁ బరఁగి సత్రాజిత్తనూజాహృదీ
ప్సితముం దీర్పఁ దలంచి నాకమునకుం బెంపారఁగా నేఁగి వ
ర్ణితశౌర్యోన్నతిఁ బారిజాత మిలకున్ లీలాగతిం దెచ్చె ను
ద్ధతి దేవేంద్ర జయించి కృష్ణుఁ డన నేతన్మాత్రుఁడే చూడఁగన్. 125

సీ. మానితాఖిలజగన్మయదేహమునఁ బొల్చుధరణిదేవికిఁ బ్రియతనయుఁ డైన
నరకదానవుని సునాభాఖ్యఁ జెన్నొందుఘనచక్రధారావిఖండితోత్త
మాంగునిఁ జేయ నయ్యవనీలలామంబు వేఁడినఁ దత్పుత్ర విపులరాజ్య
పదమున నిల్పి లోపలిమందిరంబులఁ జిరముగ నరకుండు సెజలఁ బెట్టి

తే. నట్టికన్యలు నూఱుఁ బదారువేలు, నార్తబాంధవుఁ డైనపద్మాక్షుఁ జూచి
హర్షబాష్పంబుధారాప్రవర్ష మొదవఁ, బంచశరబాణనిర్భిన్నభావ లగుచు. 126

చ. లలితతదీయసుందరవిలాసవిమోహిత లైనవారి నిం
పొలసినకోర్కిఁ దీర్చుటకు నొక్కముహూర్తమునన్ వరించి క
న్యల లలితావరోధభవనంబుల నందఱి కన్నిరూపు లై
కలసి సుఖస్థితిం దనిపెఁ గాంతల భక్తినితాంతచిత్తలన్. 127

క. చతురతతో నం దొక్కొక, యతివకుఁ బదు రేసి సుతులఁ నాత్మసముల సు
న్నతభుజశక్తులఁ గాంచెను, వితతం బై కీర్తి దిశల వినుతికి నెక్కన్. 128

సీ. మధురాపురముఁ జతుర్విధబలౌఘములతో నావరించినకాల యవన సాల్వ

మగధభూపాలాదిమను జేంద్రలోకంబు సైన్యయు క్తముగాఁగ సంహరించి
తనబాహుశ క్తిఁ జిత్తముల నర్థించినభీమపార్థులకు నుద్దామవిజయ
మొసఁగి తద్వైరుల నుక్కడంగఁగ ద్రుంచి బాణ శంబర మురు పల్వలాది

తే. దనుజనాయకసేనావితానములను, హలధరాదిసమేతుఁ డై హతులఁ జేసె
దంతవక్త్రాదిదైత్యులు దన్ను నెదుర, ఖండనముసోనద్రుంచెదోర్బలము మెఱసి.

వ. వెండియుం గృష్ణుండు కౌరవపాండవభండనంబునకుం దోడ్పడి రాజన్య లనో
న్మత్తమాత్సర్యోత్సాహసమేతులై సైనికపాదఘట్టనంబుల ధరాచక్రంబు కంపింప
ననన్యసామాన్యంబు లయినశంఖభేరీప్రముఖతూర్యఘోషంబులు నింగిమ్రింగఁ
దురంగమరిఖాసముద్ధూతధూళిపటలపరిచ్ఛన్న భానుమండలంబునుంగాఁ జను
దెంచి కురుక్షేత్రంబున మోహరించిన నుభయపక్షబలంబులం దునుమాడి
నిఖలరాజ్యవైభవమదోన్మత్తుం డయినసుయోధనుండు నిఖలరాజసమక్షంబునఁ
గర్ణ శకుని దుశ్శాసనాదులదుర్మంత్రంబున నిరంతరంబుఁ గుంతీనందనుల కెగ్గు
సేసినదోషంబునంజేసి సంగరరంగంబున భీమగదాఘాతంబునం దొడలు విఱిగి
పుడమిం బడి గతాయుశ్శ్రీనిభవుండై యుండఁ జూచినం గదా పరితుష్టచిత్తుండ
నగుదు నని యపరిమితబాహుబలోత్సాహులైనభీష్మ ద్రోణ భీమార్జునులచేత
నఖిలధరాధిపతుల నష్టాదశాక్షౌహిణీబలంబులతోడం దునిమించి మఱియు
స్వసమానబలు లయినయదువీరుల జయింప నెంతవారలకైనం దీరదు మధుపాన
మదవిఘూర్ణితతామ్రవిలోచనులై ప్రవర్తించుయాదవుల కన్యోన్యవైరంబులు
గల్పించి పోరించి యితరేతరకరాఘాతంబుల హతు లై తన్నుఁ గలసినంగాని
భూభారం బుడుగ దని చిత్తంబునం దలంచినంత ధర్మనందనుచే నిస్సపత్నం
బగు రాజ్యంబు పూజ్యంబుగాఁ జేయించుచు మర్త్యులకుం గర్తవ్యంబు లైన
ధర్మపథంబులు సూపుచు బంధుమిత్రులకెల్లఁ బరితోషంబు నొందించుచుం దత్ప
రోక్షంబున వారివంశం బుద్ధరింపం దలంచి యభిమన్యువలన నుత్తరయందు
గర్భంబు నిలిపి గురుతనయప్రయుక్తమహితబ్రహ్మాస్త్రపాతంబునం దద్గర్భదళ
నంబుగాకుండ నర్భకుని రక్షించి నిజపదారవిందసేవారతుం డైనధర్మసుతుచేఁ
గీర్తిప్రతాపంబులు నివ్వటిల్లం దురంగమేధంబులు మూఁడు సేయించి వెండియు.

సీ. వలనొప్పు లౌకికవైదికమార్గముల్ నడపుచు ద్వారకానగరమందు
నవిదితాత్మీయమాయాప్రభావమున నిస్సంగుఁ డై యుండి సంసారిపగిదిఁ
జెంది కామంబులచేత విమోహితుం డై సుఖించుచు మునితాత్ముఁ డగుచు
నంచితస్నిగ్ధస్మితావలోకముల సుధాపరిపూర్ణసల్లాపములను

తే. శ్రీనికేతన మైనశరీరమునను, బొండునందనయదుకులప్రకరములను
లీలఁ గారుణ్యమొలయఁ బాలించుచుండె,నార్తరక్షాచణుండు నారాయణుండు.

సీ. సంపూర్ణపూర్ణిమాచంద్రచంద్రిక నొప్పు రమణీయశారదరాత్రులందు

సలలితకాంచనస్తంభసౌధోపరిచంద్రకాంతోపలస్థలములందు
మహితకరేణుకామధ్యదిగ్గజములగతిని సౌదామినీలతలనడిమి
నీలమేఘుంబులలీల ముక్తాఫలలలితమధ్యస్థనీలములభాతి

తే. సతతయౌవనసుందరీయుతవిహారుఁ, డగుచు సతు లెంద అందఱి కన్నిరూప
ములను గ్రీడించెఁ బెక్కబ్దములు సెలంగి, నందనందనుఁ డభినవానందలీల. 132

వ. అంత నొక్కనాఁడు. 133

చ. మునివరులేఁగుదేర యదుభోజవరేణ్యులు గూడి మఁట్టఁ బ
ల్కినఁ గన లొంది వారు దమకించి శపించినఁ గొన్నిమాసముల్
సనునెడ వైపయోగమున జాతరఁ బో సమకట్టి వేడుకల్
మనములఁ దొంగలింప గరిమ నిజమానము లెక్క యాదవుల్. 131

ఉ. కోరి ప్రభాసతీర్థమునకుం జని తన్నదిఁ గ్రుంకి నిర్మలో
దారత నందు దేవమునితర్పణముల్ పితృతర్పణంబులున్
వారనిభక్తిఁ జేసి నవవత్సలతోఁ బొలు పారుగోవులన్
భూరిసదక్షిణాకముగ భూసురకోటికి నిచ్చె వెండియున్. 135

క. అజిన పట రత్నకంబళ, రజత మహారజత తిల ధరావర కన్యా
గజ తురగ రథములను స, ద్ద్విజకోటికి నిచ్చుఁ బెంపు దీపింపంగన్. 136

వ. ఇట్లు సఫలంబు లయినభూదానంబు మొదలుగాఁ గలదానంబు లనూనంబులు
గా భగవదర్పణబుద్ధిం జేసి యసంతరంబ. 137

తే. ఎసఁగుమోదంబు సంధిల్ల నిష్ట మైన, రసికమృదులాన్న మర్థిఁ బారణలు సేసి
మంజులాసవరసపానమత్తు లగుచు, గడఁగి యన్యోన్యహాస్యవాక్యములఁ గలఁగి.

వ. ఇట్లు దమలోన మదిరాపానమదవిఘూర్ణితతామ్రలోచను లయి మత్సరంబుల
నొండొరులం బొడిచి సమస్తయాదవులును వేణుజాతానలంబునఁ దద్వంశపరం
పరలు దహనంబు నొందుచందంబునం బొలిసి రది యంతయుఁ గనుంగొని
శ్రీకృష్ణుం డప్పుడు.

క. చతురతతో నిజమాయా, గతిఁ జూచి లసద్విలోలకల్లోలసమం
చితవిమలకమలసార, స్వతజలముల విహితవిధులు సలిపినవాఁ డై. 140

క. ఒకవృక్షమూలతలమున, నకలంకగుణాభిరాముఁ డాసీనుం డై
యకుటిలమతి బదరీవని, కిఁక నీ వరుగు మని మొఱఁగి యేఁగిన నేనున్. 141

క. క్రమమున నిజకులసంహా, రము సేయఁ గడంగు ఱెట్లఁగి రమణీయశ్రీ
రమణుచరణాబ్జయుగవిర, హమునకు మది నోర్వలేక యనుగమనుఁడ నై. 142

క. హరి నరయుచుఁ జని చని యొక, తరుమూలతలంబునందుఁ దనదేహరుచుల్
పరఁగఁగ నున్నమహాత్మునిఁ, బరునిఁ బ్రపన్నార్తిహరుని భక్తవిధేయున్. 143

వ. మఱియును. 144

సీ. అస్మత్ప్రియస్వామి నచ్యుతుఁ బరు సత్త్వగుణగరిష్ఠుని రజోగుణవిహీను
సురుచిరద్వారకాపురసమాశ్రయు ననాశ్రయు నీలనీరదశ్యామవర్ణ
దళదరవిందసుందరపత్ర నేత్రు లక్ష్మీయుతుఁ బీతకౌశేయవాసు
విలసితవామాంకవిన్యస్తదక్షిణచరణారవిందు శశ్వత్ప్రకాశు

తే. ఘనచతుర్బాహు సుందరాకారు ధీరుఁ, జెన్ను గలతేతరావిపై వెన్ను మోపి
యున్నవీరాసనాసీను నన్నుఁ గన్న, తండ్రి నానందపరిపూర్ణు దనుజహారుని. 145

మత్తకోకిలము. కంటిఁ గంటి భవాబ్ధి దాఁటఁగఁ గంటి నాశ్రితరక్షకుం
గంటి యోగిజనంబుడెందముఁ గంటిఁ జుట్టనుఁ గంటి ము
క్కంటికిం గనరానియొక్కటిఁ గంటిఁ దామరకంటిఁ జే
కొంటి ముక్తివిధానమున్ దలకొంటి సౌఖ్యము లందఁగన్. 146

వ. అయ్యవసరంబునం బరమభాగవతోత్తముండును మునిజనసత్తముఁండును వై
పాయనసఖుండును బరమతపోధనుండును నఘశూన్యుండును నఖలజన
మాన్యుండును బుధజనవిధేయుండును నగుమైత్రేయుండు తీర్థాచరణంబు
సేయుచుం జనిచని. 147

ము. కనియెం దాపసపుంగవుం డఖిలలోకఖ్యాతవర్ధిష్ణు శో
భనభాస్వత్పరిపూర్ణయౌవనకళాభ్రాజిష్ణు యోగీంద్రహృ
ద్వనజాతైకచరిష్ణుఁ గౌస్తుభముఖోద్యద్భూషణాలంకరి
ష్ణు నిలింపాహితజిష్ణు విష్ణుఁ బ్రభవిష్ణుం గృష్ణు రోచిష్ణునిన్. 148

క. తదనంతరంబ హరిఁ దన, హృదయాబ్జమునందు ముకుళితేక్షణముల స
మ్మదమునఁ జూచుచు నానత, వదనుం డై యుండె ముదము వఱలఁగ ననఘా.

వ. అంత దగ్గఱ నేతెంచి యున్న మైత్రేయుండు వినుచు నుండ దరహాసచంద్రికా
సుందరవదనారవిందుండును నానంద సుధానిష్యంద కందళితహృదయుండును
భక్తానురక్తదయాసక్తవిలోకనుండును నగుపుండరీకాక్షుండు నన్ను నిరీక్షించి
యిట్లని యానతిచ్చెఁ బూర్వభవంబున వసుబ్రహ్మలు సేయుసత్రయాగంబున
వసువై భవదీయహృదయంబున నితరపదార్థంబులు గోరక మదీయపాదారవింద
సేవం గాంక్షించితివి గావునం దన్నిమిత్తంబున నేను నీహృదయంబున వసి
యించి సమస్తంబును గనుచుండుదు నాత్మారాముండ నైన నన్ను నెవ్వరేని
సదసద్వివేకు లై యెఱుంగం జాలరు వారలకు నేను నగోచరుండ నై యుం
డుదు మత్పరిగ్రహంబు గలనీకు నీజన్మంబ కాని పునర్భవంబు నొంద కుండు
టకు భవదీయపూర్వజన్మకృత సుకృతవిశేషంబుకతంబున నియ్యాశ్రమంబున
మత్పాదారవిందసందర్శనంబు గలిగె నదియునుం గాక పద్మకల్పంబునందు మ
న్నాభిపద్మమధ్యనిషణ్ణుం డయినపద్మసంభవునకు జన్మమరణాదిసంసృతినివర్తకం
బును నవిరతానశ్వరసౌఖ్యప్రవర్తకంబును నగు మన్మహత్త్వంబుఁ దెలియ

జేయు నద్దివ్యజ్ఞానంబు నీకు నెఱింగింతు నని యమ్మహానీయతేజోనిధి యూన
తిచ్చిన సుధాసమానసరసాలాపంబులు కర్ణకలాపంబు లై మనస్తాపంబులం బాపిన
రోమాంచకంచుకితశరీరుండను నానందబాష్పధారాసిక్తకపోలుండను బరితోష
సాగరాంతర్నిమగ్నమానసుండను నయి యంజలిపుటంబు నిటలతటంబున ఘటి
యించి యిట్లంటి. 150

క. పురుషోత్తమ నీపదసర,సీరుహధ్యానామృతాభిషేకస్ఫురణం
గరమొప్పిననాచిత్త మి,తరవస్తువులందు వాంఛఁ దగులునె యొందున్. 151

చ. జననము లేనినీవు భవసంగతి నొందుట కేమికారణం
బనియును గాలసంహరుఁడ వై జగముల్ వెలయించునీవు పా
యనిరిపుభీతి కై సరిదుదంచితదుర్గము నాశ్రయించుఁ బె
ట్లనియును దేవ నామనమునందుఁ దలంతు సరోజలోచనా. 152

వ. అదియునుం గాక. 153

క. శ్రీరమణీశ్వర నీ వా,క్తారాముఁడ వయ్యు లీలఁ దరుణీకోటిం
గోరి రమించితి వనియును, వారక యేఁ దలఁతు భక్తవత్సల కృష్ణా. 154

క. పరతత్త్వజ్ఞులు కరుణా,కర నిను సంసారి వనుచుఁ గడఁకఁ దలంపఁ
అరసి ననుఁ గాచు టెల్లను, గర మరుదు తలంచి చూడఁ గమలాధీశా. 155

వ. దేవా నీ వఖండితవిజ్ఞానరూపాంతఃకరణుండ వయ్యును ముగ్ధభావంబునఁ
బ్రమత్తునిచందంబున విమోహివైవడిం బ్రవర్తించుచు నెందేని నొడిఁగి
యుండుటం దలంచి నాడెందంబు గుందు చుండు నరవిందలోచన సురవందిత
ముకుంద యిందిరాసుందరీరమణ సరస్వతీరమణునకుం గరుణించిన సుజ్ఞానంబు
ధరించుశక్తి నాకుం గలదేనిఁ గృపసేయుము భవదీయశాసనంబు ధరియించి
భూరిసంసారపారావారోత్తరణంబు సేయుదు నని విన్నవించి బహుభంగులం
బ్రస్తుతించిన భగవంతుండును ప్రపన్నపారిజాతంబును నైనకృష్ణుండు పర
తత్త్వనిర్ణయంబు నెఱింగించిన. 156

క. సరసిజలోచనకరుణా, పరిలబ్ధజ్ఞానకలితభావుఁడ నగుటం
బరతత్త్వవేది నై త,చ్చరణసరోజముల కెరఁగి సమ్మతితోడన్. 157

క. హరిపదజలరుహవిరహా,తురతఁ దుర్దాంతదుఃఖతోయధిఁ గడవఁ
వెర వేది తిరుగవలసెను, సరసిజభవకల్పవిలయసమయముదాఁకన్. 158

వ. ఇట్లు దిరుగుచు. 159

మ. నరనారాయణతాపసాశ్రమపదోన్నత్యంబునం బొల్చుభా
సురమందార రసాల సాల వకు ళాశో కామ్ల పున్నాగ కే
సర జంబీర కదంబ నింబ కుట జాశ్వత్థ స్ఫురన్మల్లికా
కరవీరక్షితిజాభిరామ బదరీకాంతారసేవారతిన్. 160

క. చనుచున్న వాఁడ నని ప,ల్కినపలుకుల కులికి కళవళించుచు విదురుం
డనుపమశోకార్ణవమున, మునిఁగియు నిజయోగసత్త్వమునఁ దరియించెన్. 161

వ. ఇట్లు విదురుండు శోకపావకునిం దనవివేకజలంబుల నార్చి యుద్ధవుని కిట్లనియె.

మ. అనఘా యుద్ధవ నీకుఁ గృష్ణుఁ డసురేంద్రారాతి మన్నించి చె
ప్పినయథార్థతరహస్యతత్త్వవిమలాభిజ్ఞానసారంబు బో
రన నన్నుం గరుణించి చెప్పినఁ గృతార్థత్వంబునం బొందెదన్
విను పుణ్యాత్ములు శిష్యసంఘముల నుర్విం బ్రోవరే వెండియున్. 163

క. భగవద్భక్తులు సుజనులు, దగ వెఱఁగి పరోపకారతాత్పర్యవివే
కగరిష్ఠు లై చరింతురు, జగతిం బొగ డొంది వృష్ణిసత్తమ యెందున్. 164

క. అనవుడు నుద్ధవుఁ డవ్విదు,రున కిట్లను ననఘు మునివరుఁడు సాక్షాద్వి
ష్ణునిభుం డగుమైత్రేయుఁడు, దనమనమున మనుజగతి వదలఁ దలఁచి తగన్. 165

క. హరి మురభేదిఁ బరాపరుఁ, గరుణాకరుఁ దలఁచునట్టిఘనుఁ డమ్మునికుం
జరుకడ కేఁగిన నాతఁడు, గర మర్థిం దెలుపు సాత్త్వికజ్ఞానంబున్. 166

వ. అని యుద్ధవుండు విదురుం గూడి చని చని. 167

ఉ. ముందటఁ గాంచె నంత బుధముఖ్యుఁడు హాల్లకఫుల్లపద్మని
ష్యందమరందపానవిలసన్మదభృంగ జలత్తరంగ మా
కంద లవంగ లుంగ లతికాచయసంగ సురాంగనాశ్రితా
నందితపుణ్యసంగ యమునఁ భవభంగ శుభాంగ నర్మిలిన్. 168

క. కని డాయ నేఁగి మోదం,బునఁ దత్సరిదమలపులినభూములఁ దగ నా
దినశేషము నివసించెను, వనజోదరపాదపద్మవశమానసుఁ డై. 169

క. మఱునాఁడు రేపకడ భా,సురపుణ్యుఁడు ఘనుఁడు మధునిషూదనచరణ
స్మరణక్రీడాకలితుఁడు, దరియించెం గలుషగహనదహన యమునన్. 170

వ. ఇట్లుద్ధవుండు యమునానది నుత్తరించి బదరికాశ్రమంబునకుం జనియె ననిన
విని రాజేంద్రుండు యోగీంద్రున కిట్లనియె. 171

క. శౌరియు నతిరథవరులు మ,హారథసమరథులు యదుబలాధిపు లెల్లం
బోరి మృతిఁ బొంద నుద్ధవుఁ, డేరీతిఁ బ్రదికె నాకు నెఱిఁగింపు తగన్. 172

సీ. నావుడు రాజేంద్రునకు శుకయోగీంద్రుఁ డిట్లను మున్ను లోకేశుచేత
సంప్రార్థితుం డైనజలరుహనాభుండు వసుమతిపై యదువంశమందు
నుదయించి తనుఁ దాన మదిలోనఁ జింతించి తెలివొంది యాత్మీయకులవినాశ
మెనరించి తాను బంచోపనిషణ్మయ మగుదివ్యదేహంబునందుఁ జెందఁ

తే. దలఁచి విజ్ఞానతత్త్వంబు ధరణిమీఁదఁ, దాల్చి జనకోటి కెఱిఁగింపఁ దగినధీరుఁ
డుద్ధవుఁడుదక్కఁ- నితరులే నోప రితఁడు, నిర్జితేంద్రియుఁడాత్మసన్నిభుఁ డటంచు.

క. క్షితిపై నిలిపినకతమున, నతనికి మృతి దొరక దయ్యె నవనీశ్వరమా

పతియభిమానము గలిగిన, యతిపుణ్యుఁడు సనియె బదరికాశ్రమమునకున్.

వ. అంత. 175

క. ఉద్ధవుఁ డరిగినపిదప స,మిద్ధపరిజ్ఞాను సుజనహితు మైత్రేయున్
వృద్ధజనసేవ్యుఁ దాపస, వృద్ధశ్రవుఁ జూడఁ గోరి విదురుఁడు గడఁకన్. 176

వ. యమునానది దాఁటి కతిపయప్రయాణంబులఁ బుణ్యనదుల హరిక్షేత్రంబు
లను దర్శించుచు నతిత్వరితగమనంబున. 177

క. చని చని ముందటఁ గనుఁగొనె, ఘనపాపతమఃపతంగఁ గరుణాపాంగం
గనదుత్తుంగతరంగఁ, జనవరసుతబహుళపుణ్య సంగఁగంగన్. 178

క. అందు నరవిందసౌరభ,నందితపవమానధూతనటదూర్మిపరి
స్పందితకందళశీకర, సందోహలసత్ప్రవాహజలమజ్జనుఁ డై. 179

సీ. ఘనసారరుచివాలుకాసముదంచితసైకతవేదికాస్థలమునందు
యమనియమాదియోగాంగక్రియానిష్ఠఁ బూని పద్మాసనాసీనుఁ డగుచు
హరిపాదసరసీరుహన్యస్తచిత్తుఁ డై బాహ్యేంద్రియవ్యాప్తిఁ బాఱఁదోలి
సకలవిద్వజ్జనస్తవనీయసముచితాచారవ్రతోపవాసములఁ గ్రుస్సి

తే. యున్నపుణ్యాత్ము విగతవయోవికారు, వినుతసంచారు భువనపావనవిహారు
యోగిజనగేయు సత్తతిభాగధేయు, నాశ్రితవిధేయు మైత్రేయు నచటఁ గాంచె.

విదురమైత్రేయసంవాదము

వ. ఇట్లు గనుంగొని యమ్మునీంద్రునిపాదంబులకుం బ్రణమిల్లి ముకుళితహస్తుండై
యి ట్లనియె మునీంద్రా లోకంబున సకలజనంబులు మనంబుల ఘనంబు లగు
సౌఖ్యంబు లందం దలంచి తత్ఫలప్రాప్తి హేతువు లైనకర్మంబు లాచరించి దైవో
పహతు లై తత్కర్మంబులచేత నిష్ఫలారంభు లగుదురు కర్మంబులు బంధకంబు
లును దుఃఖ హేతువులునుం గాని సౌఖ్యదాయకంబు లై పాపనివృత్తిఁ జేయ
నోప వది యట్లుండె భూరిదుఃఖానుసారం బైనసంసారచక్రంబునందుఁ బరిభ్ర
మించుచుం గామవిమోహితు లై పూర్వకర్మానుగతంబు లైసశరీరంబులు దా
ల్చుచుం జచ్చుచుం మరలం బుట్టుచు నెంతకాలంబునకు బాపనివృత్తిఁ గానక
మాతృయాపనవనకుఠారులై జనియించి వర్తించుమూఢాత్ములం బశుప్రాయుల
రక్షించుకొఱకుఁ గా నారాయణపరాయణు లైన మీవంటిపుణ్యాత్ములు
లోకంబునం జరియించుట యదియునుం గాక. 181

మ. అవివేకానుగతస్వకార్యజలవేలాకీర్ణ మై మిత్రబం
ధువధూపుత్రజలగ్రహోగ్రయుత మై దుర్దాంత మైనట్టి దు
ర్భవపాథోధిఁ దరించువారు హరిసంబంధక్రియాలోలభా
గవతానుగ్రహనావ లేనియధముల్ కారుణ్యసంధాయకా. 182

క. మునినాథచంద్ర నను గై,కొని కాచుతలంపు బుద్ధిఁ గూడినయేనిఁ

వినుము మదీప్సిత మది నా, చనవునఁ గావింపవయ్య సజ్జనతిలకా. 183

వ. అని వెండియు విదురుండు మైత్రేయుం జూచి మునీంద్రా త్రిగుణాత్మకమాయా నియంత యగుభగవంతుండు స్వతంత్రుం డయ్యు నవతరించి యేయేయవతారంబుల నేయేకర్మంబు, లాచరించె నదియు నిష్కర్మయుం డగునీశుండు మొదలం బ్రపంచంబు నేవిధంబునం గల్పించె నేపగిదిం బాలించె మఱియు నీవిశ్వంబు నాత్మీయహృదయాకాశగతముం జేసి నివృత్తివృత్తి యగుచు యోగమాయ యం దెట్లు వసియించె బ్రహ్మాండంబునందు నేలీల వర్తించె నందు బ్రహ్మాది రూపంబులం బొంది బహుప్రకారంబుల నెట్లు క్రీడించె భూసురగోసురాదులఁ బరిరక్షించుటకై మత్స్యాద్యవతారంబులు ధరియించి యేయే ప్రయోజనంబు లం దీర్చెఁ బయోరుహగర్భాండకటాహాంతర్గతంబు లై లోకపాలసహితంబు లైనలోకంబులను లోకాలోకపర్వతంబులను బహిర్భాగంబులను నేయేతత్త్వ భేదంబులను నెత్తెఱంగునం బుట్టించె నందుఁ బ్రతీతం బగుజీవకోటి యెవ్వానిం గొల్చిబ్రదుకు జనులకుఁ గర్మనామరూపభేదంబు లెట్లు నిర్దేశించె నింతయు సవిస్తరంబుగా వివరింపు ముత్తమశ్లోకమౌళిమండనుండును యోగేశ్వరేశ్వరుండు నునైనపుండరీకాక్షునిచరిత్రశ్రవణంబునంగాని జన్మమరణాదిసకలదుఃఖాకరంబు లును దుష్కర్మప్రాప్తంబులును నగుభవబంధంబులు దెగవనివెండియు నిట్లనియె.

తరలము. సతతముఁ సరసీరుహోదరసత్కథామృతపూరముఁ
శ్రుతిపుటాంజలిచేత నిమ్ముల జుట్టియుం దనివోదు భా
రతకథామిష మూని విష్ణుఁ బరాశరప్రియసూతి స
న్నుతి నుతించిన చోట సన్మునినాథ నామది నుబ్బుదున్. 185

క. ఇతరకథావర్ణనముల, నతిహేయత నొందెఁ జిత్త మనఘోత్త రమా
పతిచరితామృతరతి సం,స్మృతివేదన లెల్లఁ బాయఁ జేయు మునీంద్రా. 186

తే. భూరివిజ్ఞాననిధు లగునారదాది, సర్మలాత్ముల కయిన వర్ణింపరాని
హరికథామృతపానంబు నందు విసివి, యొల్లననువాఁడెపో వెట్టిగొల్లఁ డనఘ. 188

వ. అదియునుం గాక.

సీ. అరవిందనాభునియపరావతార మై జనన మందినపరాశరసుతుండు
చతురవర్ణాశ్రమాచారధర్మంబులు శ్రవణింప లోకవిడంబనంబు
లగు గ్రామ్యకథలు పె క్కర్థిఁ గల్పించుచు హరికథావర్ణన మందులోన
నించుకించుక గాని యేర్పడఁ జెప్పవి నంచితవిజ్ఞాన మాత్మ నిలువ

తే. కున్నఁ జింతించి మఱి నారదోపదిష్టుఁ, డగుచు హరివర్ణనామృత మాత్మఁ గ్రోలి
విమలసుజ్ఞాననిధి యన వినుతికెక్కి, ధన్యుఁడయ్యెను లోకైకమాన్యుఁ డగుచు. 190

వ. కావున.

క. సరసిరుహోదరుమంగళ, చరితామృత మాత్మఁ గ్రోలుజనుఁ డితరకథా

గరళముఁ గ్రోలునె హరిసం, స్మరణము జీవులకు నఖిలసౌఖ్యద మనఘా. 191

క. శ్రీవనితాధిపనామక, థావిముఖుల కిహముఁ బరము దవై వ్య పిదపం
బోవుదురు నరకమునకున్, వావిరి నే వారిఁ జూచి వగతు మునీంద్రా. 192

క. ఏనరుఁ డే నొకనిమిషం, బైన వృథావాదగతిని హరిపదకమల
ధ్యానానందుఁడు గాఁడే, నానరునకు నాయు వల్ప మగు మునినాథా. 193

చ. మృదుగతిఁ బువ్వు దేనియ రమించుచుఁ బానము సేయఁ బాఱుష
ట్పదమును బోలి యార్తజనబాంధవు విశ్వభవస్థితివ్యయా
స్పదమహితావతారుఁ డగుపంకరుహోదరు నిత్యమంగళ
ప్రదగుణకీర్తనామృతముఁ బాయక క్రోలెదఁ జెప్పవే దయన్. 194

క. అని విదురుఁడు మైత్రేయుం, డనుమునినాయకుని నడిగె నని వేదవ్యా
సునితనయుం డభిమన్యుని, తనయునకుం జెప్పి మఱియుఁ దగ ని ట్లనియెన్.

వ. ఇట్లు విదురుండు మైత్రేయు నడిగిన నతం డతనిం గని యతిమృదుమధురవచన
రచనుం డై యి ట్లనియె ననఘా కృష్ణకథాశ్రవణతత్పరుండ వై నీవు న న్నడి
గితివి గావున భద్రం బయ్యె నీవు భగవద్భక్తుండవు గావున హరికథాసక్తుండ
వగుట విచిత్రంబుగా దదియునుం గాక మాండవ్యశాపంబున సాత్యవతేయు
వలన భ్రాతృక్షేత్రంబున శూద్రయోనిం బుట్టినట్టిప్రజాసంయమనుండ వగు
యముండవు పరమజ్ఞానసంపన్నుండవు నారాయణునకుం బ్రియతముండవు గా
వునఁ గృష్ణుండు నిర్యాణకాలంబునం దనసన్నిధికిం జనిన నన్ను డాయం జీరి
విజ్ఞానం బెల్ల నుపదేశించి నీకు నెఱిఁగింపు మని యానతిచ్చుటంజేసి యవశ్యం
బును నీకు నెఱిఁగింతు దత్తావధానుండ వై వినుము. 196

క. ననజాక్షయోగమాయా, జనితం బగువిశ్వజననసంస్థానవినా
శనముల తెఱఁ గెఱిఁగించుచు, ననఘా విష్ణునిమహత్త్వ మభివర్ణింతున్. 197

సీ. సకలజీవుల కెల్లఁ బ్రకటదేహాము నాత్మ నాథుండుఁ బరుఁడు నానావిధైక
మత్స్యాపలక్షణమహితుండు నగుభగవంతుండఁ సృష్టిపూర్వంబునందు
నాత్మీయమాయ లయంబు నొందిన విశ్వగర్భుఁ డై తాన యొక్కఁటి వెలుంగు
పరమాత్మఁ డభవుం డుపద్రష్ట యయ్యు వస్త్వంతరపరిశూన్యుఁ డగుటఁ జేసి
తే. ద్రష్టగాకుండు మాయాప్రథానశక్తి, నతులచిచ్ఛక్తిగలవాఁడు నగుచుఁ దన్ను
లేనివానిఁగఁ జిత్తంబులోనఁ దలఁచి, ద్రష్ట యగుఁ దనభువననిర్మాణవాంఛ.

తే. బుద్ధిఁ దోఁచిన నమ్మహాపురుషవరుఁడు, కార్యకారణరూప మై ఘనత కెక్కి
భూరిమాయాభిధానవిస్ఫురితశక్తి, వినుతి కెక్కినయట్టియవిద్యయందు. 199

క. పురుషాకృతి నాత్మాంశ, స్ఫురణము గలశక్తి నిలిపి పురుషోత్తముఁ డీ
శ్వరుఁ డభవుం డజుఁడు నిజో, దరసంస్థితవిశ్వ మపుడు దగఁ బుట్టించెన్. 200

సీ. ధృతిఁ బూని కాలచోదితము నవ్యక్తంబుఁ బ్రకృతియు ననుపేళ్లఁబరఁగుమాయ

వలన మహత్తత్త్వ మెలమిఁ బుట్టించె మాయాంశకాలాదిగుణాత్మకంబు
నైనమహత్తత్త్వ మచ్యుతదృగ్గోచర మగుచు విశ్వనిర్మాణవాంఛ
నందుటఁజేసి రూపాంతరంబునఁ బొందినట్టిమహత్తత్త్వమందు నోలిఁ

తే. గార్యకారణకర్తృకత్వ మైన, మహితభూతేంద్రియకమనోమయ మనంగఁ
దగునహంకారతత్త్వ ముత్పన్నమయ్యెఁ, గౌరి సత్త్వరజస్తమోగుణక మగుచు.

వ. వెండియు రూపాంతరంబులం బొందుచున్నసాత్త్వికాహంకారంబువలన మనం
బును వైకారికకార్యభూతంబు లైనదేవతాగణంబులును సంభవించె నింద్రి
యాధిష్ఠాత లైనవానివలన శబ్దంబు పూర్వంబునఁ బ్రకాశం బగుటంజేసి జ్ఞా
నేంద్రియంబు లయినత్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులును గర్మేంద్రియంబు
లయినవాక్పాణిపాదపాయూపస్థములును తైజసాహంకారంబున నుత్పన్నంబు
లయ్యెఁ దామసాహంకారంబువలన శబ్దస్పర్శరూపరసగంధంబులుదయించె నందు
శబ్దంబు నిజగుణం బయినశబ్దంబువలన నాకాశంబు బుట్టించె గగనంబు కాల
మాయాంశయోగంబునం బుండరీకాక్షునిరీక్షణంబున స్పర్శతన్మాత్రంబువలన
వాయువుం గలిగించెఁ బవనుండు నభోబలంబున రూపతన్మాత్రంబువలన లోక
లోచనంబైనతేజంబు నుత్పాదించెఁ దేజంబు కాలమాయాంశయోగంబున నుత్త
మశ్లోకునినిలోకనంబునఁ బవమానయుక్తం బగుచు రసతన్మాత్రంబువలన నంబు
వులం బుట్టించె సలిలంబు కాలమాయాంశయోగంబునం బరమేశ్వరానుగ్ర
హంబు గలిగి తేజోయుక్తం బైనగంధగుణంబువలనఁ బృథివిఁ గలిగించె నందు
గగనంబునకు శబ్దంబును వాయువునకు శబ్దస్పర్శంబులును దేజంబునకు శబ్ద
స్పర్శరూపంబులును సలిలంబునకు శబ్దస్పర్శరూపరసంబులును బృథివికి శబ్దస్పర్శ
రూపరసగంధంబులును గుణంబు లై యుండుఁ గాలమాయాంశలింగంబులు
గలిగి మహదాద్యభిమానంబును నొందినదేవతలు విష్ణుకళాకలితు లగుదు రట్టి
మహదాదితత్త్వంబు లైక్యంబు సాలమిం బ్రపంచంబులు కల్పింప సమర్థంబులు
గాక కృతాంజలు లై యోగేశ్వరేశ్వరుండైననారాయణు నిట్లని స్తుతియించె.

దండకము. శ్రీనాథ నాథా జగన్నాథ నమ్మైకరక్షా విపక్షీమమాభృత్సహస్రాక్ష
నీరేజపత్రేక్షణా దేవదేవా భవద్దాసవర్గోపతాపంబులం బాపఁగా నోపుదివ్యాత
పత్రంబునాఁ బొల్చుయుష్మత్పదాంభోజమూలంబు పుణ్యాలవాలంబుగాఁబొంది
యోగీంద్ర లుద్దామసంసారతాపంబులం బోవఁగా మీఁటి వర్తింతు రోతండ్రి
యీశా సమస్తాఘనిర్ణాశ యీవిశ్వమం దెల్లజీవుల్ భవోదగ్రదుర్వారతాపత్ర
యాభీలదావాగ్నిచేఁ గ్రాఁగి దుఃఖాబ్ధిలోఁ దోఁగి యేకర్మముఁ ధర్మము బొం
వఁగా లేక సంసారచక్రంబునందుం బరిభ్రామ్యమాణాత్ము లై యుందు రమ్మూఢ
చేతస్కులం జెప్పఁగానేల యో దేవ విజ్ఞానదీపాంకురం బైనమీపాదపంకేరుహ
చ్ఛాయఁ బ్రాపింతు మబ్జాక్ష సన్యాసిసంఘంబు లై కాంతికాస్వాంతతం బేర్చి

దుర్దాంతపాపౌఘనిర్ణాశకాంబుప్రవాహాభ్రగంగానివాసంబు గా నొప్పునీపాద
యుగ్మంబు యుష్మన్ముఖాంభోజనీడోద్గతం బైనవేదాండజశ్రేణిచేతఁగవేషించి
సంప్రాప్తులైయుండు రోనాథ వైరాగ్యశక్తిస్ఫుటజ్ఞానబోధాత్ము లైనట్టిధీరో త్త
ముల్ నిత్యనైర్మల్యభవ్యాంతరంగంబులందే పరంజ్యోతిపాదాబ్జపీఠంబుగీలించి
కైవల్యసంప్రాప్తులై రట్టినిర్వాణమూ ర్తిం బ్రశంసింతు మింద్రాదివందార్యముకుం
దా సమస్తంబుఁ గల్పింపఁ బాలింపఁ దూలింపఁగాఁ బెక్కుదివ్యావతారంబులం
బొందు నీపాదపంకేరుహధ్యానపారీణసుస్వాంతులైయొప్పుభక్తాళికిఁ మోక్షదం
బైననీపాదకంజాతముల్ గొల్తు మీశా రమాధీశ పుత్రాంగనామిత్రసంబంధ
బంధంబులం జెంది నిత్యంబు దుష్టక్రియాలోలు లై దేహగేహాంబులం దోలి
వర్తించుదుర్మానవశ్రేణులం దంతరాత్ముండ వై యుండియుఁ దూరమై తోఁచు
నీపాదపద్మంబు లర్చించు మోదేవ బాహ్యేంద్రియవ్యాప్తి నుద్వృత్తు లైనట్టి
మూఢాత్ము లథ్యాత్మతత్త్వప్రభావాఢ్యు లైనీపదాబ్జాతవిన్యాసలక్ష్మీకళావాస
ముం గన్నయయ్యుత్తమశ్లోకులం గానఁగాఁజాల రప్పాణ్యులాదుష్టులంజూడఁగా
నొల్లరంభోధిరాట్కన్యకాకాంత వేదాంతశుద్ధాంతసిద్ధాంత మైయొప్పునీసత్కథా
సారచంచత్సుధాసారపూరంబులం గ్రోలి సౌఖ్యోన్నతిం సోలి ధీయుక్తులైవ్రాలి
తాపంబులం దోలి మోదంబులం దేలి సంపన్ను లై మన్ననిత్యప్రపన్నుల్ మహో
త్కంఠతం బేర్చి వైకుంఠధామంబు నల్పక్రియాలోలులై కాంతు రద్దివ్య
వాసైకసంప్రాప్తికిం గోరుచున్నార మోదేవ వైరాగ్యవిజ్ఞానబోధాత్మ యోగక్రి
యారూఢి నంతర్బహిర్వ్యాప్తిఁ జాలించి శుద్ధాంతరంగంబు గావించి హృత్పద్మ
వాసుండవై చిన్మయాకార మైయున్ననీయున్న తానంతతేజోవిలాసోల్లసన్మూర్తిఁ
జిత్తంబులం జేర్చి యానందలోలాత్మతం బొల్చు యోగీశ్వరశ్రేణికిం దావకీనా
నుకంపానులబ్ధస్ఫుటజ్ఞానముం గల్గుటంజేసి యాయాసముం జెంద రోదేవతా
చక్రవర్తిసదానందమూ ర్తి జగద్ధితకీ ర్తి లసద్భూతవర్తిభవద్దాసులైనట్టిమమ్ము
జగత్కల్పనాసక్తచిత్తుండ వై నీవు త్రైగుణ్యవిస్ఫూర్తిఁ బుట్టించినం బుట్టుటే
కాక నీభవ్యలీలానుమేయంబుగా సృష్టినిర్మాణముం జేయ నే మెంతవా రౌదు
మీశక్తియుక్తిఁ భవత్పూజ గావింతు మట్లుండె నీసత్కళాజాతులైనట్టిమ మ్మె
న్నఁగా నేల యథ్యాత్మతత్త్వంబ వన్నం బరంజ్యోతి వన్నంబ్రపంచంబ వన్నన్ని
ష్ఠాత వన్నఁ సదాసాక్షి వన్నఁ గుణాతీత నీవేకదా పద్మపత్రాక్ష సత్త్వాదిత్రై
గుణ్యమూలంబు నా నొప్పుమాయాగుణం బందు నుద్యన్మహత్తత్త్వ మైనట్టినీ
వీర్ష్యముం బెట్టుటంజేసి నీవింతకుం గారణంబౌదు వాయ్వాయికాలంబుల న్నీకు
సౌఖ్యంబు లే మెట్లు గావింతు మేరీతి నన్నంబు భక్షింతు మెబ్భంగి వర్తింతు
మేనిల్కడ న్నుందు మీజీవలోకంబె యాధార మైయుండి భోగంబులం బొందు
చు న్నున్నయిక్కార్యసంధాను లైనట్టిమాకుం జగత్కల్పనాశక్తిఁ దేవ నీ

శక్తిఁ దోడ్పాటు గావించి విజ్ఞానముం జూపి కారుణ్యసంధాయి వై మమ్ము రక్షింపు లక్ష్మీమనఃపల్వలక్రోడ యోగీంద్రచేతస్సరోహంస దేవాదిదేవా నమస్తే నమస్తే నమః. 203

సీ. అనినఁ బ్రసన్నుఁ డై హరి మహాదాదుల కనోన్యమిత్రత్వ మందకున్న
కతమున నిఖిలజగత్కల్పనాశక్తి వొడమ కుండుటఁ దనబుద్ధి నెఱిఁగి
కైకొని కాలవేగమున నుద్రేకంబు నొందినప్రకృతితోఁ బొంది నిజబ
లము నిల్పి తా నురుక్రముఁ డన సప్తవింశతితత్త్వములయందు సమత నొక్క-
తే. పరి ప్రవేశించి యాతత్త్వభవ్యగుణము, నందు జ్యేష్ఠానురూపంబు లలరఁ జెంది
యొకటినొకటినిగలయకయుండివిశ్వ,రచన నెఱుఁగనియాతత్త్వనిచయమునకు 204

వ. ఇట్లు విశ్వనిర్మాణనిపుణత్వంబు నెఱుంగం జూపుచు నన్నింటికి ననోన్యతం గల్పించి తనయనుగ్రహంబునం బ్రేరితం బై కానంబడి క్రియాసామర్థ్యంబునం జెన్నొందినతత్త్వవితానంబు దేవప్రేరితం బయి స్వకీయంబు లగునంశంబులచేతం బుట్టించినవిరాడ్విగ్రహం బై తత్త్వవితతి దమయందుఁ జెందినపుండరీకాక్షుని కళాంశంబున! నొకటి నొకటికి నైక్యంబు వాటిల్లి పరిణతం బై రూపాంతరంబు నుం జెందె నేతత్త్వంబుననేనిఁ జరాచరలోకపుంజంబులు నిండియుండు నా హిరణ్మయం బైన విరాడ్విగ్రహంబు నొందినపురుషుండు సర్వజీవసమేతుం డై యుండె నంత. 205

క. జలములలోపల నిమ్ముల, జలరుహజాతాండమందు సాహస్రాబ్దం
బులు నిలిచెఁ గార్యరూపా, కలితం బగునవ్విరాట్పుగర్భము వరుసన్. 206

తే. దైవకర్మాత్మశక్తివితానములను, దగిలి తనచేతఁ దనుఁ దాన దైవశక్తి [మొంది·
యగుచు వెలుఁగొందుచును బ్రకారాంతరమునఁ, దనువువితతంబుగాని చైతన్య
తే. రూపసంపత్తిఁ జేసి నిరూఢకర్మ, శక్తియును వృత్తిభేదసంపత్తి దళవి
థములు గలిగినప్రాణరూపమున నాత్మ, శక్తి బోధత్వ మగుచున్న శక్తి కలిగి.

క. త్రివిధం బగుచును నాధ్యా,త్మ్యవిభేదంబులను బాపి మఱి యధిభూతా
త్మవిరాడ్రూప మ్మగు నిది, వివిధప్రాణులకు నాత్మవిధ మై మఱియున్. 209

క. జీవం బై పరమాత్మకుఁ, దావలమై యాదిమావతారం బగున
ద్దేవునిగర్భంబున భూ, తావలితోడం బ్రపంచ మర్థిం దోఁచెన్. 210

వ. ఇట్లు దోఁచినవిరాట్పురుషుం డాధ్యాత్మి కాధిదైవి కాధిభౌతికంబు లనుభేదం బులచేఁ బూర్వోక్తక్రమంబున వెలుఁగొందు ననుచు విదురునకు మైత్రేయుం డెఱిఁగించె నని చెప్పి వెండియు ని ట్లనియె. 211

చ. హరి పరమాత్ముఁ డీశుఁ డజుఁ డాద్యుఁ డనంతుఁ డనంతమూర్తి సా
గరతనయాహృదీశుఁడు వికారదూరుఁడు నిత్యమంగళా
కరుఁడు కృపాపయోనిధి యకల్మషచిత్తుఁడు సర్వశక్తి తా

మరసవిలోచనుండు బుధమాన్యచరిత్రపవిత్రుఁ డిమ్ములన్. 212

వ. ఇత్తెఱంగున నీశుం డగునథోక్షజుండు మహదాదితత్త్వంబులమనంబులఘనంబు లగుతలంపులు దా నెఱిఁగి యట్టితత్త్వంబుల వివిధవృత్తిలాభంబునకై స్వకీయ చిచ్ఛక్తిచే నిట్టు లొనర్తు నని చింతించి నిజకళాకలితం బగువిరాడ్విగ్రహంబు నందు నగ్నిప్రముఖం బగుదేవతావళికెల్ల నివాసంబగుచుఁ గానంబడినవైరాజ పురుషునియాస్యాద్యవయవంబుల వినిపింతు దత్తావధానుండ వైవినుము. 213

సీ. నరసుత యాదివ్యపురుషోత్తమునిపృథగ్భావంబు నొంది ముఖంబువలన
భువనపాలకుఁ డైనపవమానసఖుఁ డంతరాత్ముఁ డీశ్వరునంశ మైనవాని
కనయంబు ననుకూల మగుచు నిజస్థానమునఁ బ్రవేశించిన ముఖమునందుఁ
బరఁగుజీవుండు శబ్దము నుచ్చరించుఁ బృథగ్భావములను నేత్రముల నినుఁడు

తే. చక్షురింద్రియయుక్తుఁ డై సరవిఁ జెంది, రూపవిజ్ఞానమహిమ నిరూఢి నొందు
మతీయుఁజర్మంబునను బవమానుఁడీశ్వ, రాంశమైతత్త్వగింద్రియమందుఁగూడి.

వ. నిజనివాసంబు నాశ్రయించి జీవుండు స్పర్శేంద్రియగతుం డై పృథగ్భావంబయ్యె శ్రోత్రంబుల దిక్కు లచ్యుతకళాంశంబు లగుశ్రవణేంద్రియయుక్తంబు లై నిజస్థానంబునం బొందిన జీవుండు శబ్దజ్ఞానగతుం డగు వెండియుఁ దాలువు నిర్భిన్నం బయిన లోకపాలుం డగువరుణుం డందుఁ బ్రవేశించి రసనేంద్రియం బుచేఁ బ్రకాశించినం బ్రాణి రసంబులం గ్రహించెఁ బరమేశ్వరునినాసికేంద్రి యంబు పృథగ్భావంబు నొంది యాశ్వినేయాధిష్ఠానం బై ఘ్రాణాంశంబు నొం దిన జంతువు గంధగ్రహణసమర్థం బయ్యె వెండియు భిన్నం బయినచర్మంబును నోషధులును బరమపురుషాంశంబు లయినకేశంబులం గూడి నిజనివాసంబు నొందిన జీవుండు గండూయమానుం డగు భిన్నభూతం బైనమేధ్రంబునం బ్రజా పతి రేతంబున నిజస్థానంబు నొందిన జీవుం డానందంబునం బొరయు భిన్నభా వం బైనగుదంబున మిత్రుం డచ్యుతాంశంబును బొంది వాయువుంగూడి నిజాధి ష్ఠానంబు నొందుడు జీవుండు విసర్గంబుఁ జెందు వేఱువేఱైనబాహువులం ద్రిద శాధీశ్వరుండయినపురందరుండు క్రయవిక్రయాదిశక్తియుక్తుం డగుచు నిజస్థానం బునొందిన జీవుండు వానిచేత జీవికం బొందు మఱియుఁ బాదంబులునిర్భిన్నంబు లయిన విష్ణుండు స్వావాసంబుగాఁ గొని గతిశక్తిం బొందిన జీవుండు గమనాగమ నార్హుం డయ్యె వెండియు భిన్నభావం బయినహృదయంబు మనంబుతోడం గలసి నిజాధిష్ఠానంబునం జంద్రుండు ప్రవేశించిన జీవుండు శరీరసంకల్పాదిరూపం బగువికారంబునుంబొందు భిన్నభావంబైనయహంకారంబున నహంకృతియుక్తుం డై రుద్రుండు నిజస్థానంబుగా వసియించు నాయహంకృతిచే శరీరికర్తవ్యంబులు నడపు బుద్ధి వాగీశ్వరావాసం బై హృదయంబుతోడం గలసి నిజాధిష్ఠానంబున బోధాంశంబుచే వెలింగిన శరీరి బోద్ధవ్యతం బొందు భిన్నం బైనచిత్తంబు

బ్రహ్మావాసం బై చేతనాంశంబు నొందినఁ బ్రాణి విజ్ఞానంబునుం బొందు నట్టి
విరాట్పురుషునిశీర్షంబున స్వర్గంబును జరణంబుల వసుమతియు నాభియందు
గగనంబునుం గలిగె సత్త్వాదిగుణపరిణామంబుల నమరు లై రూర్జితసత్త్వ
గుణంబున నద్దేవతలు త్రిదివంబును బొందిరి రజోగుణంబున మనుజులును
గవాదులును ధరణిం బొందిరి తామసంబున భూతాదు లైనరుద్రపారిషదులు
ద్యావాపృథివ్యంతరం బగువియ త్తలంబునుం బొందిరి ముఖంబునలన నామ్నా
యంబు లుత్పన్నంబు లయ్యె వెండియు. 215

క. ధరణీదివిజులు శ్రుతులును, నరవర యమ్మేటిముఖమునం బొడముట భూ
సురుఁ డఖిలవర్ణములకుఁ, గురుఁడుఁ ముఖ్యుండు నయ్యె గుణరత్ననిధీ. 216

క. ధర బ్రాహ్మణాదికము ద,స్కరబాధలఁ బొందకుండఁ గైకొని కావం
బురుషోత్తముబాహువులఁ, నరనాథకులంబు వుట్టె నయతత్త్వనిధీ. 217

క. గణుతింపఁగఁ గృషిగోర, క్షణవాణిజ్యాదికర్మకలితంబుగ నా
గుణనిధియూరువులందుం, బ్రణుతింపఁగ వైశ్యజాతి ప్రభవం బయ్యెన్. 218

తే. తివిరి సేవకధర్ము లై దేవదేవు, పదములను శూద్రసంతతు లుదయ మైరి
వీరలందఱుఁ దమతమవిహితకర్మ, మలరఁ జేయుచు జనకుండు నాత్మగురుఁడు.

క. అగుసఁ గ్వేశుఁ బరాత్పరు, జగదేకప్రభునిపాదజలజాతంబుల్
దగిలి భజింతురు సతతము, నిగమోక్తి భక్తియోగనిపుణాత్ములు లై. 220

తే. మహిమ దీపింపఁ గాలకర్మస్వభావ
శక్తిసంయుక్తుఁ డగుపరమేశ్వరునిభూరి
యోగమాయావిజృంభణోద్యోగ మెవ్వఁ
డెఱిఁగి నుతియింతిపఁగా నోపు నిర్జ్ఞచరితఁ 221

ఉ. అన్యకథానులాపము నహర్నిశముం బలియించి చాల మా
లిన్యము నాత్మశోభనవిలీనత నొందుమదీయజిహ్వ సౌ
జన్యము నొంచె నేఁడు హరిసద్గుణదివ్యకథామృతంబు స
స్నాన్యచరిత్రమై నెగడుమద్గురువాక్యపదంబుఁ జెందఁగన్. 222

మ. హరినామాంకితసత్కథామృతరసవ్యాలోలుఁ డైనట్టి స
త్పురుషశ్రేష్ఠుఁ డసత్కథాలవణవాగ్పూరంబుఁ దాఁ గ్రోలునే
వరమందారమరందపానకుతుకస్వాంతద్విరేఫంబు స
త్వర మై పోవునె చేఁతివేములకుఁ దద్గంధానుమోదాత్మ మై. 223

క. హరిమహిమముఁ దన్నాభీ, సరసిజసంజాతుఁ డైనచతురాననుఁడుం
బరికించి యెఱుఁగఁ డన్న ని,తరమనుజులఁ జెప్ప నేల తత్త్వజ్ఞనిధీ. 224

తే. శ్రుతులు దమలోన వివరించి చూచి పుండ,రీకలోచను నుత్తమశ్లోకచరితు
నమరగణవంద్యమానపాదాబ్జయుగళు, వెదకి కనుఁగొనలేవండ్రువిమలమతులు.

క. హరియుం దనమాయాగతిఁ, బరికించియుఁ గానఁ డయ్యెఁ బరిమితి లేమిఁ
మతి మాయావిని మోహిని,చరితముఁ గనుఁగొందు రెట్లు చతురాస్యాదుల్.

క. ఆదివిజాధీశుఁడు మహా, దాదులు దిక్పతులుఁ బంకజాసనుఁడుఁ గౌ
రిదయితుఁడు గనఁ జాలని, శ్రీదేవునిపదయుగంబుఁ జింతింతు మదిన్. 227

క. అని మైత్రేయుం డవ్విదు,రున కెఱిఁగించినతెఱఁగు రుచిరముగా న
ర్జునపౌత్రునకుఁ బరాశర, మునిమనుమం డెఱుఁగఁ జెప్పి ముదము దలిర్పన్.

వ. వెండియు ని ట్లనియె. 229

క. భూమీశ్వర మైత్రేయమ,హాముని విదురునకు నట్లు హరిగుణశుభలీ
లామాహాత్మ్యముఁ జెప్పిన, నామైత్రేయునకు విదురుఁ డనియెఁ మతీయున్.

క. అగుణుం డగునీశ్వరునకు, జగదవనోద్భవవినాశసత్కర్మములుం
దగులీల లైన నాతఁడు, సగుణుం డై యుండు టెట్లు సౌజన్యనిధీ. 231

సీ. అని యర్భకునిగతి యనుఁగొని మైత్రేయమునిఁ జూచి విదురుఁ డిట్లనియె మరల
బాలుఁడు క్రీడావిలోలమానసమున దీపించు లీలానురూపుఁ డగుచుఁ
గానిచోఁ గామానుగతుఁ డై రమించును నర్భకుఁ డర్థి వస్త్వంతరమున
నర్భకాంతరమున నైనను బాలకేళీసంగుఁ డగుచు నోలిని జరించు

తే. హరియు నెపుడు నివృత్తుఁ డత్యంతతృప్తుఁ
డగుట వర్తించు టెట్లు క్రీడాదులందు
మతీయుఁ ద్రిగుణాత్మకం బైనమాయఁ గూడి
యఖిలజగములఁ గల్పించె ననుట యెట్లు. 232

సీ. అమ్మాయచేత నీయఖిలంబు సృజియించి పాలించి పొలియించి పరమపురుషుఁ
డనఘాత్మ దేశకాలావస్థలందును నితరులయందు నహీన మైన
జ్ఞానస్వభావంబుఁ బూని యాప్రకృతితో నెబ్భంగిఁ గలసెఁ దా నేకమయ్యుఁ
గోరి సమస్తశరీరంబులందును జీవరూపమున వసించి యున్న

తే. జీవునకు దుర్భగక్లేశసిద్ధి యెట్టి, కర్మమున సంభవించెను గడఁగి నాదు
చిత్తమజ్ఞానదుర్గమస్థితిఁ గలంగి, యధికఖేదంబు నొందెడు ననఘచరిత. 233

వ. అది గావున సూరిజనోత్తముండ వైననీవు మదీయమానసికసంశయంబులఁ దొ
లంగింప నర్హుండ వని విదురుండు మైత్రేయమహాముసీంద్రునడిగె ని బాదరా
యణతనూభవుం డభిమన్యునందనున కి ట్లనియె- 234

క. సరసిరుహోదరుమంగళ, చరితామృతపానకుతుకసంగంబున ని
ర్భరుఁ డగువిదురునకు ముసీ,శ్వరుఁ డగుమైత్రేయుఁ డనియె సజ్జనతిలకా. 235

చ. వినుము వితర్కవాదములు విష్ణుని ఫుల్లసరోజపత్రనే
త్రుని ఘనమాయ నెప్పుడు విరోధము సేయుఁ బరేశు నిత్యశో
భనయుతు బంధనాదికవిపద్దశలుం గృపణత్వ మెప్పుడే

ననయముఁ బొందలేవు విభుఁ డాద్యుఁ డనంతుఁడు నిత్యుఁ డౌటచేన్. 236

వ. మఱియును. 237

చ. పురుషుఁడు నిద్ర వోఁ గలలఁ బొందుసమస్తసుఖంబు లాత్మసం
హరణశిరోవిఖండనము లాదిగ జీవునికిం బ్రబోధమం
దరయగఁ దోఁచు చున్నగతి నాదిఁ బరేశుఁడు బంధనాదులం
బొరయక తక్కఁ బెట్లనుచు బుద్ధిని సంశయ మందె దేనియున్. 238

వ. అవ్విధం బతనికిం గలుగ నేర దది యెట్లంఁటేని. 239

చ. లలితవిలోలనిర్మలజలప్రతిబింబితపూర్ణచంద్రమం
డలము దదంబుచాలనవిడంబన హేతువు నొందియుఁ వియ
త్తలమునఁ గంప మొందనివిధంబున సర్వశరీరధర్మముల్
గలిగి రమించునీశునకుఁ గల్గఁగ నేరవు కర్మబంధముల్. 240

వ. కావున జీవునకు నవిద్యామహిమంజేసి కర్మబంధనాదికంబు సంప్రాప్తం బగుం
గాని సర్వభూతాంతర్యామి యైనయీశ్వరునకుం బ్రాప్తంబు గానేర దని. 241

చ. నరునకు నాత్మదేహజగుణంబులఁ బాపఁగనోపుఁ బంక జో
దరచరణారవిందమహితస్ఫుటభక్తియ యింద్రియంబు లీ
శ్వరవిషయంబు లైన మది సంచితనిశ్చలతత్త్వ మైనచో
సరసిజనేత్రుకీర్తనమె చాలు విపద్దశలఁ జయింపఁగన్. 242

చ. హరిచరణారవిందయుగళార్చనసన్నుతిభక్తియోగముల్
నిరతముఁ గల్గువారు భవనీరజగర్భుల కందరానిభా
సురపదమందుఁ జేరుదురు సూరిజనస్తవనీయ యట్టిస
త్పురుషులపూర్వజన్మఫలముఁ గణుతింపఁ దరంబె యేరికిన్. 243

వ. అని చెప్పిన విదురుండు మైత్రేయుం గనుంగొని ముకులితహస్తుండును వినమిత
మస్తకుండును నగుచుఁ దనమనంబున శ్రీహరిం దలంచుచు వినయవచనరచనుం
డై యిట్లనియె మునీంద్రా భవదీయవాక్యంబులచేత నామనంబున నారాయణుం
డు లోకైకనాథుం డెట్లయ్యె ననియు శరీరధారియైనజీవునికిఁగర్మబంధంబు లేరీతి
సంభవించె ననియునుం బొడమిన సంశయంబు నేఁడు నివృత్తం బయ్యె నెట్లనిన
లోకంబున కీశ్వరుండు హరి యనియు జీవుండు పరతంత్రుం డనియును దలం
పుదు నారాయణభక్తిప్రభావంబు ప్రాణిగోచరం బైనయవిద్యకు నాశనకారణం
బనం దనరు చుండు నారాయణుండు దనకు నాధారంబు లేక సమస్తంబునకుం
దాన యాధారభూతుం డై విశ్వంబుం బొదివి యందుఁ దా నుండు తెఱం గెట్లు
శరీరాభిమానంబునుబొంది యెవ్వఁడు మూఢతముండై సంసారప్రవర్తకుం డగు
నెవ్వండు భక్తిమార్గంబునఁ బరమాత్ముం డైనపుండరీకాక్షునిం జెందు వీర లిద్ద
ఱును సంశయక్లేశంబులు లేమిం జేసి సుఖానందపరిపూర్ణులై యభివృద్ధి నొందు

వార లగుదు రెవ్వండు సుఖదుఃఖానుసంధానంబుచే లోకానుగతుం డగుచుం
బ్రమోదవేదనంబుల నొందు నతండు దుఃఖాశ్రయుం డగు నారాయణభజ
నంబున సమస్తదుఃఖనివారణం బగు నని భవదీయచరణసేవానిమిత్తంబునం
గంటిఁ బ్రపంచంబు ప్రతీతిమాత్రంబు గలిగి యున్న దయిన నందులకుఁ గార
ణంబు లేకుండుటంజేసి తెలియనివాఁడ నై వర్తింతు నని వెండియు. 244

క. లలి నామదిఁ దలఁపుదు సుమ,తులు గొనియాడంగఁ దగినతోయజనాభుం
డలవడ నల్పతపోనిర,తులతలపోఁతలకు మిగుల దుర్లభుఁ డనియున్. 245

సీ. ఇంద్రియంబులతోడ నెలమి నొప్పెడిమహాదాదుల నితరేతరానుషంగ
ముగఁ జేసి వానియం దొగి విరాడ్దేహంబు పుట్టించి యందుఁ జేపట్టి తాను
వసియించు నాతఁడు వరుస సహస్రసంఖ్యాకంబు లగుమస్తకాంఘ్రిబాహు
కలితసత్పురుషునిఁ గా బ్రహ్మవాదులు వలుకుదు రావిరాట్పురుషునందు

తే. భువనజాలంబు లలజడిఁ బొరయకుండుఁ
బ్రాణదశకంబు నింద్రియార్థములు నింద్రి
యాధిదైవతములుఁ గూడ ననఘ త్రివిధ
మగుచుఁ విప్రాదివర్ణము లయ్యె నందు. 246

క. ఇలఁ బుత్రపౌత్రసంపద, గలిగినవంశములతోడఁ గడుఁ జోద్యముగా
లలిఁ బ్రజ లేగతిఁ గలిగిరి, కలిగినయాప్రజలచే జగము లెట్లుండెన్. 247

క. చతురత దీపింపఁ బ్రజా, పతుళకుఁ బతి యనఁగ వెలయుపద్మాపతి యే
గతిఁ బుట్టించెను సృష్టి, ప్రతతులచే నవవిధప్రపంచము మతియున్. 248

తే. వానిభేదంబులును మనువంశములును, మనుకులాధీశ్వరులును దన్మనుకులాను
చరితములు నేవిభూతి నేజాడ దీని,నింతయును బుట్టఁ జేసె నా కెఱుఁగఁ బలుకు.

క. సరవిం గ్రింద మీఁదం, ధరణికిఁ గలలోకములను దత్తత్స్థితులన్
వరుసం బరిణామంబుల, నెఱిఁగింపఁ గదయ్య నాకు నిద్ధచరిత్రా. 250

క. సురతిర్యఙ్నరరాక్షస, గరుడోరగసిద్ధసాధ్యగంధర్వనభ
శ్చరముఖభవములు మునికుం,జర గర్భస్వేదజాండజములఁ దెఱఁగుంగున్. 251

క. త్రిగుణప్రథానకంబుగ, నగునవతారములఁ బూర్ణమై వెలసినయా
జగదుత్పత్తిస్థితిలయ, నిగమములవిధంబు వానినిలుకడలు దగన్. 252

క. చక్రాయుధుసౌందర్యప,రాక్రమముఖగుణములును ధరామరముఖవ
ర్ణక్రమములు నాశ్రమధ, ర్మక్రియలును శీలవృత్తమతభావములున్. 253

తే. యోగవిస్తారమహిమలు యోగములును
జ్ఞానమార్గములును బరిజ్ఞానసాధ
నములు నై యొప్పుసాంఖ్యయోగములు వికచ
జలజనయనకృతంబు లౌశాస్త్రములును. 254

సీ. పాషండధర్మంబుఁ బ్రతిలోమకులవిభాగములు జీవులగుణకర్మములును
బలకులగతులును గలిగెడిధర్మమోక్షములయందలిపరస్పరవిరోధ
ములు లేనిసాధనమును భూమిపాలక నీతివార్తలు దండనీతిజాడ
యును బృథగ్భావంబులును విధానములును బితృమేధములును దత్పితృవిసర్గ
తే. గతులుఁ దారాగ్రహంబులుఁ గాలచక్ర,మున వసించిననిలుకడలును దపములు
దానములుఁ దత్ఫలంబులుఁ దనరుప్రబల, ధర్మములుఁ బ్రజలొనరించుకర్మములు
చ. వదలక భూజనావళికి వచ్చువిపద్దశ ధర్మముక్ సరో [ను.
జదళనిభాక్షుఁ డేగతిని సంతస మందెడు నెట్టివారిమేల్
వదలక కాన వచ్చు గురులం బ్రియశిష్యులు గొల్వ వారు స
మ్మదమునఁ గోరునర్థములు మానుగ నెల్లెటిఁగింతు రిమ్ములన్. 256
క. విలయాదిభేదముల న,య్యలఘునిఁ బరమేశు నెవ్వ రంచితభక్తిం
గొలుతు ర దెవ్వరిలో ను,త్కలిక సుఖయించు జీవతత్త్వము మఱియున్.
క. గోవిందునిరూపంబును, జీవబ్రహ్మలకు నైక్యసిద్ధయు నెటు లౌ
భావన నుపనిషదర్థం, బై వెలసెడిజ్ఞాన మెట్టి దార్యస్తుత్యా. 258
తే. ఉచిత మగునట్టిశిష్యప్ర యోజనములు
సజ్జనులచేత విజ్ఞానసాధనములు
నేమి వలుకంగఁబడు వాని నెల్ల మఱియుఁ
బొలుచువై రాగ్యమునఁ దగుపురుషభక్తి. 259
తే. ఇన్నియుఁ దెలియ నానతి యిచ్చి నన్ను, నర్థి రతిఁంపు యజ్ఞదానాదిపుణ్య
ఫలము వేదంబు సదివినఫలమునార్తజనులఁ గాచినఫలముతో సముము గావు.
క. అని విదురుఁడు మైత్రేయుని, వినయంబునఁ దెలియ నడుగువిధమెల్లను వ్యా
సునిసుతుఁ డబిమన్యునినం,దనున కెటిఁంగించి మఱియుఁ దగ నిట్లయెన్. 261
చ. ఇలఁ గలమానవావళికినెల్ల నుతింప భజించి యోగ్య మై
వెలసినపూరువంశము పవిత్రము సేయఁగఁ బుట్టి సద్గుణా
కలితయశఃప్రసూనలతికాతతికిం బ్రతివాసరంబుఁ బెం
పలరఁగఁ బ్రోది చెట్టుదు గదయ్య ముకుందకథామృతంబునన్. 262
తే. అల్పతర మైనసుఖముల నందుచున్న, జనులదుఃఖంబు మాన్పంగఁ జాలునట్టి
పుండరీకాక్షగుణకథాప్రోత మైన, వితతనిగమార్థ మగుభాగవతము నీకు.
వ. ఎటిఁంగింతు వినుమని యిట్లనియె. 264
సీ. అమ్మహాభాగవతామ్నాయ మొకనాఁడు గైకొని పాతాళలోకమందు
నప్రతీకజ్ఞాని యై వాసుదేవాఖ్యఁ బొలుచుసంకర్షణమూర్తి దివ్య
పురుషుండు దనుఁ దాన బుద్ధిలోఁ జూచుచు సలలితధ్యానముకుళితనేత్రుఁ
డై సనందాభ్యుదయార్థంబు గను విచ్చి చూచిన వారు సంస్తుత్యులొనర్ప

తే. నమర గంగావగాహను లై యహీంద్ర, కన్య లార్ద్రజటాబంధకలితలగుచు
భర్తృవాంఛానుబుద్ధి నప్పరమపురుషుఁ,గదియనే తెంచితత్పాదకమలయుగము.

క. సేవించి భక్తితో నా,నావిధపూజోపహారనతినుతులను నా
దేవునిహృదయము వడసిరి, యావేళ సనందనాదు లమ్మహితాత్మున్. 266

మ. ఘనసాహస్రకిరీటరత్నవిలసత్కాంతప్రసిద్ధప్రభా
జనితోదగ్రరుచిప్రకాశితఫణాసాహస్రుఁడౌ దేవతా
వనరక్షాచణురూపకృత్యము లొగిఁ వాంఛం బ్రశంసించి వా
రనురాగస్ఖలితోక్తు లొప్ప నడుగఁ హర్షించి యాదేవుఁడున్. 267

తే. భూరినిగమార్థసారవిచార మగుచుఁ, దనరునీభాగవతము సాదరతఁ బలికె
నలినభవసూతియైనసనత్కుమార,కునకునెఱిఁగించెసాంఖ్యాయనునకు నతఁడు.

క. పరఁగ నతం డంతఁ బరా, శరునకు నుపదేశ మిచ్చె సన్నతి నతఁడున్
సురగురున కొసఁగె నాతఁడు, గర మరుదుగ నాకుఁ జెప్పెఁ గైకొని యేనున్.

క. నీ కిప్పుడు వివరించెద, నాకర్ణింపుము సరోరుహాక్షుం డగు సు
శ్లోకునిచరితామృతపరి, షేకుఁడ వై ముదము గదురఁ జెలగుము విదురా.

వ. ఇట్లు భగవత్ప్రోక్తంబును ఋషిసంప్రదాయానుగతంబును బురుషోత్తమ
స్తోత్రంబును బరమపవిత్రంబును భవలతాలవిత్రంబును నయినభాగవతకథా
ప్రపంచంబు శ్రద్ధాళుండవు భక్తుండవు నగునీకు నుపన్యసించెద వినుము. 271

సీ. అనఘ యేకోదక మైయున్న వేళ నంతర్నిరుద్ధానలదారువితతి
భాతిఁ బిచ్ఛక్తిసమేతుఁ డై కపటనిద్రాలోలుఁ డగుచు నిమీలితాక్షుఁ
డైననారాయణుం డంబుమధ్యమున భాసురసుధాఫేనపాండురశరీర
రుచులు సహస్రశిరోరత్నరుచులతోఁ జెలిమి సేయఁగ నొప్పశేషభోగ

తే. తల్పమునఁ బవ్వళించి యనల్పతత్త్వ
దీప్తిఁ జెన్నొందఁగా నద్వితీయుఁ డగుచు
నభిరతుం డయ్యెఁ గోర్కులయందుఁ బాసి
ప్రవిమలాకృతి నానందభరితుఁ డగుచు. 272

తే. యోగమాయావిదూరుఁ డై యుగసహస్ర
కాలపర్యంత మఖిలలోకములు మ్రింగి
పేర్చి మఱి కాలశక్త్యుపబృంహితమున
సమత సృష్టిక్రియాకలాపములఁ దగిలి. 273

క. తనజఠరములోపల, దాఁ, చినలోకనికాయముల సృజించుటకును సా
ధన మగుసూత్రార్థము మన, సునఁ గని కాలానుగతరజోగుణ మంతన్. 274

సీ. పుట్టించెఁ దద్గుణంబునఁ బరమేశ్వరునాభిదేశమునందు నలిననాళ
ముదయించె మఱి యప్పయోరుహాముకుళంబు గర్భబోధిత మైనకాలమందుఁ

దనతేజమునఁ బ్రవృద్ధం బైనజలముచే జలజాప్తు గతిఁ బ్రకాశంబు నొందఁ
జేసి లోకాశ్రయస్థితి సర్వగుణవిభాసితగతి నొప్పారాజీవమందు

తే. నిజకళాకలితాంశంబు నిలిపి దాని,నలన నామ్నాయమయుఁడును వరగుణుండు
నాత్మయోనియు నైనతోయజభవుండు, సరవిఁ జతురాననుండునా జననమయ్యె.

తే. అతఁడు తత్పదకర్ణికయందు నిలిచి, వికచలోచనుఁ డై లోకవితతి దిశలు
నంబరంబును నిజచతురాననములఁ, గలయఁ బరికించి చూచుచుఁగమలభవుఁడు.

చ. అలఘుయుగాంతకాలపవనాహతసంచలదూర్మిజాలసం
కలితజలప్రభూత మగుకంజముఁ దద్వినజాతకర్ణికా
తలమున నున్నతన్ను విశదక్రియఁ గల్గినలోకతత్త్వముఁ
నలిఁ దెలియంగ నోపక మనంబునఁ జాల విచారమొందుచున్. 277

వ. ఇట్లని వితర్కించె. 278

ఉ. ఈజలమందు నీకమల మేగతి నుద్భవ మయ్యె నొంటి యే
నీజలజాతపీఠమున నేగతి నుంటి మదాఖ్య యొద్ది నా
కీజననంబు నొందుటకు నెయ్యది హేతువు బుద్ధిఁ జూడ నే
యోజ నెఱుంగలే నని పయోరుహగర్భుఁడు విస్మితాత్ముఁ డై. 279

క. ఆవనజనాళమూలం, బావనములలోన నర్థి నరయుటకొఱకై
యావనజాతప్రభవుం, డావనరుహనాళవివరమం దభిముఖుఁ డై. 280

మ. అతిగంభీరవిశాలవారినిధితోయాంతర్నిమగ్నాంగుఁ డై
చతురాస్యుం డొగి దివ్యవత్సరసహస్రం బబ్జమూలంబు స
న్నతి నీక్షించియుఁ గాన లేక భగవన్మాయామహత్త్వంబు వి
స్మృతిఁ గావింప విభీతుఁ డై మరలఁ జేరెం దత్సరోజాతమున్. 281

తే. అట్లు గ్రమ్మఱఁ జేరి యయ్యబ్జపీఠ, మందు నష్టాంగయోగక్రియానురక్తిఁ
బవను బంధించి మహితతపస్సమాధి, నుండి శతవర్షములు సనుచుండ నంత.

ఆ. అట్టియోగజనిత మైనవిజ్ఞానంబు, గలిగి యుండి దానఁ గమలనయనుఁ
గాన లేక హృదయకమలకర్ణికయందు, నున్నవానిఁ దన్నుఁ గన్నవాని. 283

మ. కనియెఁ నిశ్చలభక్తియోగమహిమం గంజాతగర్భుండు శో
భనచారిత్రు జగత్పవిత్రు విలసద్వక్షోనివాసాత్రు సు
శ్రీనముఖ్యస్తుతిపాత్రు దానవచమూజైత్రు దళత్పద్మనే
త్రు నవీనోజ్జ్వలనీలమేఘనిభగాత్రుం బరాత్పత్రునిన్. 284

వ. మఱియును. 285

చ. అలఘుఫణాతపత్రనిచయాగ్రసమంచితనూత్నరత్ననీ
రాజనరుచిచే యుగాంతతిమిరంబు నడంచి యకల్మషోల్లస
జ్జలములఁ జేసి యందు నవసారసనాళసితైకభోగముం

గలిగినశేషతల్పమును గైకొని యున్నమహాత్ము నొక్కనిన్. 286

సీ. వరపీతకౌశేయపరిధానకాంతి సంధ్యాంబుదరుచినిచయంబు గాఁగఁ
గమనీయనవహేమకలితకిరీటంబు రమణఁ గాంచనశిఖరంబు గాఁగఁ
మానితమౌక్తికమాలికారుచి సానుపతితనిర్ఝరపరంపరలు గాఁగఁ
జెలువొందునవతులసీదామకములు లాలితతటజౌషధీలతలు గాఁగఁ

తే. వరభుజంబులు నికటస్థవంశములుగఁ, బదము లంగణపాదపప్రచయములుగ
లితగతి నొప్పుమరకతాచలవిడంబి, తాత్మదేహంబు గలుగుమహాత్ము హరిని.

వ. మఱియు నపరిచ్ఛిన్నంబును నిరుపమానంబును నిఖిలలోకసంగ్రహంబును నతివి
స్తారవర్తులాయామంబునునై వివిధవిచిత్రదివ్యమణిభూషణంబుల నాత్మీయనిర్మల
ద్యుతిచేతం బ్రకాశంబు నొందంజేయుదివ్యదేహంబు దనర వివిధంబు లగుకా
మంబు లభిలషించి విశుద్ధం బైనవేదోక్తమార్గంబున భజియించుపురుషశ్రేష్ఠు
లకుఁ గామధేను వనం దగినపాదపద్మయుగంబును నలికఫలకలలితరుచినిచయంబు
లకు నోటువడి కృపాపాత్రుండై చంద్రుండు బహురూపంబులఁబదసరోజంబుల
నాశ్రయించె నన నొప్పుపదనఖంబులును గమలాభూకాంతలకు నుపధానరూపం
బు లనం దగి నీలకదళికాస్తంభంబులడంబు విడంబించునూరుయుగళంబును
గనకమణిమయమేఖలాకలాపాభిరామంబుఁ గదంబకింజల్కశోభితపీతాంబరా
లంకృతంబు నై విలసిల్లుకటిమండలంబును శృంగారవాహినీజలావర్తంబునాఁ
బొలుపొందునాభివివరంబును జఠరస్థనిఖలబ్రహ్మాండమహార్ణవోదరభవకృశీ
భూతం బనం దగుమధ్యభాగంబును మహితముక్తాఫలమాలికావిరచితరంగవల్లీ
విరాజితంబు నవతులసీదామకిసలయతల్పంబుఁ గుసుమమాలికాలంకృతంబు ఘన
సారకస్తూరికాచందనవిలిప్తంబుఁ గౌస్తుభరత్నదీప్తిప్రదీప్తంబు శ్రీవత్సలక్ష్మ
లక్షితంబునై యిందిరారమణికిఁ గేళీమందిరం బనం బొల్చువక్షస్థలంబును సుఖ
కేళీసమారంభపరిరంభణాంభోధిరాట్కన్యకాకరాంభోజ కీలిత కనక మణికంకణ
నికషంబు లనం బొలుపారురేఖాత్రయవిరాజమానం బైనకంధరంబును సుమ
హితానర్ఘదివ్యమణిప్రభావిభాసితకేయూరకంకణముద్రికాలంకృతంబు లయిన
బాహువులును సకలలోకార్తినివారకదరహాసచంద్రికాధవళితంబు లైనకర్ణకుం
డలమండనమణిమురీచులు నర్తనంబులు సలుపం దనరి నిద్దంబు లగుచెక్కుటద్దం
బులును బరిపక్వబింబఫలప్రవాళపల్లవారుణాధరంబును నఖిలభువనపరిపాలనం
బునకు నేన చాలుదు నని వివాదించునయనయుగళంబునకు సీమాస్తంభంబుఁ
జంపకప్రసూనరుచివిభాసంబు నగునాసాదండంబును గమలకుముదంబులకుం బెం
పు సంపాదించుచుఁ గరుణామృతతరంగితాపాంగంబులై కర్ణాంతవిశ్రాంతంబులై
చెలువొందునేత్రంబులును సలలితశ్రీకారంబునకు నటీరత్నంబు సార్థకంబయ్యే
ననందగుకర్ణంబులును నిక్షుచాపచాపద్వయంబునాఁ జూపట్టుభ్రూయుగళంబును

నపరపక్షోష్టమీశాంకశంకాస్పదఫాలఫలకంబును నీలగిరీంద్రశృంగసంగతబా
లమార్తాండ మండల విడంబిత పద్మరాగమణిఖచితకాంచనకిరీటంబునం బొలు
పారి సూర్యేందుపవనానలప్రకాశంబులకు నవకాశంబు సూపక త్రిలోక
వ్యాపకసమర్థంబు లగుతేజోవిశేషంబులఁ జెలువొంది సంగరరంగంబుల దాన
వానీకంబుల హరింపంజాలుసుదర్శనాదిదివ్యసాధనంబులచే దురాసదం బగు
దివ్యరూపంబునుం గలిగి మఱియును. 288

ఉ. హారకలాపపుష్పనిచయంబులఁ జించదనర్ఘరత్నకే
యూరకరాంగుళీయకమహోజ్జ్వలబాహుసహస్రశాఖ లొ
ప్పారఁగ జూడ నొప్పి భువనాత్మకలీల నదృష్టమూలవి
స్ఫారితభోగివేష్టితవిభాసితచందనభూరుహాకృతిన్. 289

మ. విలసత్కుండలిరాజసఖ్యమున నుర్వీభృత్సమాఖ్యన్ సము
జ్జ్వలితోదారశిరోవిభూషణసహస్రస్వర్ణకూటంబులన్
సలిలావాసతఁ జారుకౌస్తుభవిరాజద్రత్నగర్భంబునన్
నలినాక్షుండు గనుంగొనంగఁ దగె మైనాకావనీభృద్గతిన్. 290

క. వితతార్థజ్ఞానజప, స్తుతిమకరంద ప్రహృష్టశ్రుతిజాతమధు
వ్రతగణపరివృతశోభా, గతకీర్తిప్రసవమాలికలు గలవానిన్. 291

వ. కనుంగొని చతురాననుండు. 292

సీ. అనఘు సర్వేశ్వరు నాద్యంతశూన్యుని ధన్యుని జగదేకమాన్యచరితుఁ
దన్నాభిసరసిరుహోద్భవసరోజంబును నప్పుల ననిలుని నంబరమును
మానితభువననిర్మాణదృష్టిని బొడగనెఁ గాని యితరముఁ గాన లేక
యాత్మీయకర్మబీజాంకురంబును రజోగుణయుక్తుఁ డగుచు నకుంఠితప్ర

తే. జాభిసర్గాభిముఖత నవ్యక్తమార్గుఁ, డైనహరియందుఁ దనహృదయంబుఁ జేర్చి
యమ్మహాత్మునిఁ బరము ననంతు నభవు, నజు నమేయుని నిట్లని యభినుతించె.

సీ. నలినాక్షు మాయాగుణవ్యతికరమునఁజేసి కార్యం బైనసృష్టిరూప
మునఁ బ్రకాశించునీఘనరూపవిభవంబు రూపింప దేహధారులకు దుర్వి
భావ్యంబు దలపోయ భగవంతుఁడవు నైనపట్టాఁక నీస్వరూపంబుకంటె
నన్య మొక్కటి సత్య మై బోధకం బైనయది లేదు గాన నీయతులదివ్య

తే. మైనరూపంబు నాకుఁ బ్రత్యక్షమయ్యె, నదియుఁ గాక వివేకోదయమునఁజేసి
వరద నీరూప మజ్ఞానగురుతమోని,వారకం బయ్యె నాకు శశ్వత్ప్రదీప. 294

క. ఘనసత్పురుషానుగ్రహ,మునకై యమితావతారమూలం బగుచుం
దనరెడినీరూపము శో,భన మగు భవదీయనాభిపద్మమువలనన్. 295

క. జననం బందిననాఁచే, ననయము మొదలనె గృహీత మయ్యె జగత్సా
వన నీదుసుస్వరూపము, ఘనరుచిరంబై స్వయంప్రకాశక మగుటన్. 296

వ. మఱియు జ్ఞానానందపరిపూర్ణమాత్రంబును ననావృతప్రకాశంబును భేదరహితంబును ప్రపంచజనకంబును ప్రపంచవిలక్షణంబును భూతేంద్రియాత్మకంబును నేకంబును నైనరూపంబు నొందియు నెందును బొడగాన నట్టినిన్ను నాశ్రయించెద నదియునుం గాక జగన్మంగళస్వరూపథరుండ వై నీయుపాసకుల మైన మామంగళంబులఁ బాయకు నిరంతరధ్యానంబుచేత నీదివ్యరూపంబునం గానం బడితి విట్టినీవు నిరయభీకరులై నిరీశ్వరవాదంబునం జేసి కుతర్కంబులు ప్రసంగించుభాగ్యరహితులచేత నాదృతుండవు గావు మఱియుం గొందఱు కృతాగ్ధులైనమహాత్ములు భవదీయచరణారవిందగోశగంధంబు వేదమారుతానీతం బగుటంజేసి తమతమకర్ణకుహరంబులచేత నాఘ్రాణించు చుండుదురు వారలహృదయకమలంబులయందు భక్తిపారతంత్ర్యంబున గృహీతపాదారవిందంబులు గలిగి ప్రకాశింతు వదియునుం గాక ప్రాణులకు ద్రవ్యాగారసుహృన్నిమిత్తం బయినభయంబును దన్నాశనిమిత్తం బయినశోకంబును ద్రవ్యాదిస్పృహాయును దన్నిమిత్తం బయినపరిభవంబును మఱియు నందుఁ ధృష్ణయు నది ప్రయాసంబున లబ్ధంబైన నాస్తిమూలం బగు తదీయం బైనవృథాగ్రహంబును నీశ్రీపాదారవిందంబులందు వైముఖ్యం బెంతకాలంబు గలుగు నంతకాలంబును బ్రాప్తంబు లగుంగాని మాన వాత్తనాయకుండ వగునిన్ను నాశ్రయించిన భయనివృత్తిహేతు వైనమోక్షంబు గలుగు మఱియునుం గొందఱు సకలపాపనివర్తకం బయినత్వదీయనామస్మరణకీర్తనంబులందు విముఖులై కామ్యకర్మప్రావీణ్యంబునం జేసి నష్టమతు లై యింద్రియపరతంత్రు లై యమంగళంబులైనకార్యంబులు సేయుచుందురు దానంజేసి వాతాదిత్రిధాతుమూలం బైన క్షుత్తృడాదిదుఃఖంబులచేతను శీతోష్ణవర్షవాతాదిదుఃఖంబులచేతను నతిదీర్ఘంబైన కామాగ్నిచేతను నవిచ్ఛిన్నం బగుక్రోధంబుచేతనుం దహ్యమాను లగుదురు వారలఁ గనిన నాచిత్తంబు గలంకం బొందు జీవుండు భవదీయమాయాపరిభ్రామ్యమాణుం డై యాత్మ వేఱని యెప్పుడు దెలియు నంతకాలంబు నిరర్థకంబై దుస్తరం బైనసంసారసాగరంబు దరియింపం జాలకుండు సన్తునీంద్రులై నను భవదీయనామస్మరణంబు మఱచి యితరవిషయాసక్తు లై రేని వారలు దివంబులందు వృథాప్రయత్నులై సంచరించుచు రాత్రులయందు నిద్రాసక్తులై స్వప్నగోచరంబు లయినబహువిధసంపదలకు నానందించుచు శరీరపరితాపాదిపీడలకు దుఃఖించుచుం బ్రతిహతంబు లైనయుద్యోగంబుల భూలోకంబున సంసారు లై వర్తింతురు నిష్కామధర్ములై నిన్ను భజియించుసత్పురుషుల కర్ణమార్గంబులం బ్రవేశించి భవదీయభక్తియోగపరిశోధితం బైనహృత్సరోజకర్ణికాపీఠంబున వసియింతు వదియునుం గాక. 297

మ. వరయోగీంద్రులు యోగమార్గముల భావంబందు నేనీమనో

హరరూపంబుఁ దలంచి యేగుణగణధ్యానంబు గావింతు ర
ప్పురుషశ్రేష్ఠపరిగ్రహంబునకు నై పొల్పారఁ దద్ధ్యానగో
చరమూర్తిఁ ధరియింతు గాదె పరమోత్సాహుండ వై మాధవా. 298

తే. అరయ నిష్కామధర్ము లైనట్టిభక్తు, లందు నీవు ప్రసన్నుండ వైనరీతి
హృదయముల బద్ధకాముఁలై యొనయుదేవ, గణములందుఁ బ్రసన్నతగలుగవీవు.

చ. ఆరయ సమస్తభూతహృదయంబులయందు వసించి యేక మై
పరఁగి సుహృత్క్రియానుగుణభాసితధర్ముఁడవుం బరాపరే
శ్వరుఁడవు నై తనర్చుచు నసజ్జనదుర్లభ మైనయట్టిసు
స్థిర మగుసర్వభూతదయచేఁ బొడగానఁగ వత్తు వచ్యుతా. 300

మ. క్రతుదానోగ్రతపస్సమాధిజపసత్కర్మాగ్నిహోత్రాఖిల
వ్రతచర్యాదుల నాదరింప వఖిలవ్యాపారపారాయణ
స్థితి నొప్పారెడినీపదాబ్జయుగళీసేవాభివూజాసమ
ర్పితధర్ముం డగువానిభంగి నసురారీ దేవచూడామణీ. 301

తే. తవిలి శశ్వత్స్వరూపచైతన్యభూరి, మహిమచేత నపాస్తసమస్తభేద
మోహుఁడ వఖిలవిజ్ఞానమునకు నాశ్రయుండ వగునీకుమ్రొక్కెద నోరమేశ.

క. జననస్థితివిలయంబుల, కనయంబును హేతుభూత మగుమాయాలీ
లను జెంది నటన సలిపెదు, ననఘాత్మక నీకొనర్తు నభివందనముల్. 303

సీ. అనఘాత్మ మఱి భవదవతారగుణకర్మఘనవిడంబన హేతుకంబు లయిన
రమణీయ మగుదాశరథివసుదేవకుమారాదివ్యనామంబు లోలి
వెలయంగ మనుజులు వివశాత్ము లై యవసానకాలంబున సంస్మరించి
జన్మజన్మాంతరసంచితదురితంబుఁ బాసి కైవల్యసంప్రాప్తు లగుదు

తే. రట్టిదివ్యావతారంబు లవతరించు, నజుఁడ వగునీకు మ్రొక్కెద ననఘచరిత
చిరశుభాకార నిత్యలక్ష్మీవిహార, భక్తమందార దుర్భవభయవిదూర. 304

తరలము. జననవృద్ధివినాశహేతుకసంగతిం గలయేను నీ
వును హరుండుఁ ద్రిశాఖ లై మనువుల్ మరీచిముఖామరుల్
దనర నం దుపశాఖ లై భవదాత్మ దీనికి మూలమై
యనయమున్ భువనద్రుమాకృతి వైననీ కిదె మ్రొక్కెదన్. 305

మ. పురుషాధీశ భవత్పదాబ్జయుగళీపూజాదికర్మక్రియా
పరతం జెందనిమూఢచిత్తునిఁ బశుప్రాయున్ మనుష్యాధమున్
జరయున్ నాశము నొందఁ జేయ నతిదక్షుం బైనకాలంబు త
ద్గురుకాలాత్ముఁడ వైననీకు మది సంతోషంబునన్ మ్రొక్కెదన్. 306

సి. సర్వేశ కల్పాంతసంస్థిత మగుజలజాతమం దేను సంజనన మంది
భవదీయసుస్వరూపముఁ జూడ నర్థించి బహువత్సరములు దపంబు నేసి

క్రతుకర్మములు పెక్కు గావించియును నినుఁ బొడగానఁగా లేక బుద్ధి భీతిఁ
బొందిననాకు నిప్పుడును నిర్హేతుకకరుణచే నఖిలలోకైకవంద్య
తే. మానసతతప్రసన్నకోమలముఖాబ్జ, కలితభవదీయదివ్యమంగళవిలాస
మూర్తి దర్శింపఁగలిగె భక్తార్తిహరణ,కరణ తుభ్యం నమో యని మరలఁ బలుకు.

సీ. అమరతిర్యఙ్మనుష్యాదిచేతనయోనులందు నాత్మేచ్ఛచేఁ బొందినట్టి
కమనీయశుభమూర్తి గలవాఁడ వై ధర్మసేతు వనంగఁ బ్రఖ్యాతి నొంది
విషయసుఖంబుల విడిచి సంతతనిజానందానుభవసమున్నతిఁ దనర్తు
వది గాన పురుషోత్తమాఖ్యఁ జెన్నొందుదు వట్టిని న్నెప్పుడు నభినుతింతు
తే. నర్థి భవదీయపాదంబు లాశ్రయింతు, మహితభక్తిని నీకు నమస్కరింతు
భక్తజనపోషి పరితోష పరమపురుష, ప్రవిమలాకార సంసారభయవిదూర.

సీ. తలకొని పంచభూతప్రవర్తక మైనభూరిమాయాగుణస్ఫురణఁ జిక్కు
వడక లోకంబులు భవదీయజఠరంబులో నిల్పి ఘనసమాలోలచటుల
సర్వంకషోర్మిభీషణవార్ధినడుమను ఫణిరాజభోగతల్పంబునందు
యోగనిద్రారతి నుండంగ నొకకొంతకాలంబు సనఁగ మేల్కనినవేళ
తే. నలఘుభవదీయనాభితోయజమువలనఁ,గడఁగిముల్లోకములుసోపకరణములుగఁ
బుట్టఁ జేసితి వతులవిభూతి మెఱసి, పుండరీకాక్ష సంతతభువనరక్ష. 309

క. నిగమస్తుత లక్ష్మీపతి, జగదంతర్యామి వగుచు సర్గము నెల్లం
దగుభవదైశ్వర్యంబున, నగణితసౌఖ్యానుభవము నందింతు గదే. 310

సీ. జలజాక్ష యెట్టివిజ్ఞానబలంబునఁ గల్పింతు వఖిలలోకంబు లోలి
నతజనప్రియుఁడవు నా కట్టిసుజ్ఞాన మర్థిమైఁ గృపసేయుమయ్య వరద
సృష్టినిర్మాణేచ్ఛఁ జెంది నాచిత్తంబు దత్కర్మకౌశలిఁ దగిలి యుండి
యును గర్మవైషమ్యమును బొందుకతమున దురితంబుఁ బొరయక తొలఁగునట్టి
తే. వెరవు నా కెట్లు గలుగు నవ్విధముఁ దలఁచి,కర్మవర్తను ననుభవత్కరుణ మెఱసి
తగఁ గృతార్థునిఁజేయవే నిగమవినుత, సత్కృపామూర్తి యో దేవచక్రవర్తి.

చ. భవదుదరప్రభూత మగుపద్మమునందు వసించి యున్న నే
నవిరళతావకీనకలితాంశమునం దనరారువిశ్వముం
దవిలి రచించుచుఁ బహువిధంబులఁ బల్కెడివేదజాలముల్
శివతర మై ఫలింపఁ గృపసేయుము భక్తఫలప్రదాయకా. 312

చ. అని యనుకంప దోఁప వినయంబునఁ జాఁగిలి మ్రొక్కి చారులో
చనసరసీరుహాం డగుచు సర్వజగత్పరికల్పనారతిం
దనరిననన్నుఁ బ్రోచుటకుఁ దా నిటు సన్నిధి యైనయీశ్వరుం
డనయము నాదుదుఃఖము దయామతిఁ బాపెడు మంచు నమ్రుఁ డై. 312

క. వనరుహసంజాతుఁడు న్నెమ్మనమున హర్షించె ననుచు మైత్రేయమహా

మునిఘనుఁడగువిదురునకున్, వినయంబున నెఱుఁగఁజెప్పి వెండియుఁ బలికెన్.

మ. వనజాతప్రభవుండు కేవలతపోవ్యాసంగుఁడై పద్మలో
చను గోవిందు ననంతు నాద్యుఁ దనవాక్చిత్తిక నుతింపఁ సుధా
శనవంద్యుండు ప్రసన్నుఁడై నిఖలవిశ్వస్థాపనాలోకనం
బునఁ జూచెఁ విలయప్రభూతబహువాగ్విపూరంబులఁ ద్రేల్చిడిన్. 315

తే. అట్లు వొడగని యార్తుఁడైనట్టిపద్మ, భవునివాంఛిత మాత్మఁ దీర్పంగఁ దలఁచి
యతనిమోహానివారక మైనయట్టి, యమృతరసతుల్యమధురవాక్యముల ననియె.

చ. తలకొని నీయొనర్చుపని తప్పి మదిం దలపోయుదుగ్ధముం
దలఁగుము నాదులీలకుఁ బ్రధానగుణం బగుసృష్టికల్పనం
బలవడఁ జేయు బుద్ధి హృదయంబునఁ జొన్పి తపస్సమాధిని
స్థల నతిభక్తులఁ ననుఁ బ్రసన్ననిఁ జేయుము చెందు కోరికల్. 317

క. నీవొనరించుతపోవి, ద్యావిభవవిలోకనీయ మగునిసృష్టిం
గావింపుము లోకంబుల, లో వెలిఁగెడినన్నుఁ గందు లోకస్తుత్యా. 318

క. నాలోనిజీవకోటులు, వాలాయము నీకుఁ గానవచ్చు నిపుడు నీ
వాలోకింపుము దారువి,లోలహుతాశనునికరణి లోకస్తుత్యా. 319

సీ. నలు వొంద నఖిలజీవులయందుఁ గలనన్నుఁ దెలిసి సేవింపుము నలినగర్భ
భవదీయదోషముల్ వాయును భూతేంద్రియాశ్రయవిరహిత మై విశుద్ధ
మైనజీవుని విమలాంతరాత్ముఁడ నైన ననుఁ నేకముగఁ జూచునరుఁడు మోక్ష
పదమార్గవర్తి యై భాసిల్లు బ్రహ్మాండమందును వివిధకర్మానురూప

తే. పద్ధతులఁ జేసి పెక్కురూపముల నొందు, జీవతతి రచియించునీచిత్తమెపుడు
మత్పదాంబుజయుగళంబుమరగియున్న, కతన రాజసగుణమునఁ గలుగదఘము.

క. విను మదియుఁ గాక ప్రాణుల, కనయము నెఱుఁగంగ రానియనఘుఁడఁ దేజో
ధనుఁడఁ బరేశుఁడ నీచే,తను గానంబడితి నిదె పితామహా కంటే. 321

వ. మఱియు భూతేంద్రియగుణాత్ముం డనియు జగన్మయుం డనియు ననున్ను నీచిత్తం
బునందుఁ దలంపుము తామరసనాళవివరపథంబువెంటం జని జలంబులలోనం
జూడం గోరినట్టిమదీయస్వరూపంబు. 322

క. నీ కిప్పుడు గానంబడె, నాకులకును నురగపతిపినాకుల కైనఁ
వాకొనఁగం దలపోయను, రాకుండుమదీయరూపరమ్యత్వంబుల్. 323

క. కావున మచ్చారిత్రక,థావిలసిత మైనసుమహిత స్తవము జగ
త్పావనము విగతసంశయ, భావుఁడ వై బుద్ధి నిలుపు పంకజజన్మా. 324

క. సగుణుఁడ వై లీలార్థము, జగములఁ గల్పింప దలఁచుచతురుని నన్నున్
సగుణునిఁ గా నుతియించితి, దగ సంతసమయ్యె నాకుఁ దామరసభవా. 325

క. ఈమంజుస్తవరాజము, నీమనమునఁ జింతఁ దక్కి నిలుపుము భక్తిన్

ధీమహిత నీమనంబునఁ, గామించినకోర్కు లెల్లఁ గలుగుం జుమ్మీ. 326

క. అనుదినమును ద్రిజగత్పా;వన మగునీమంగళ స్తవంబుఁ బఠింపఁ
వినినను జనులకు నేఁ బొడ, గనఁబడుదు నవాప్తసకల కామాఢ్యనగుచున్. 327

తే. వనతటాకోపనయనవివాహదేవ, భవననిర్మాణభూమ్యాదివివిధదాన
జపతపోవ్రతయోగయజ్ఞములఫలము, మామకస్తవఫలము సమంబు గాదు. 328

క. జీవావలిఁ గల్పించుచు, జీవావలిలోనఁ దగ వసించుచుఁ బ్రియవ
స్త్వావలిలోపలఁ బ్రియవ, స్త్వావలి యై యుండుననున్ ననిశముఁ బ్రీతిన్. 329

క. తలఁపుము మత్ప్రీతికి నై, కలిగించితి నిన్ను భువనకారణ నాలో
పల నడఁగి యేక మై ని,శ్చలగతి వసియించి యున్నజగముల నెల్లన్. 330

తే. తగ నహంకారమూలతత్త్వంబునొంది, నీవు వుట్టింపు మనుచు రాజీవభవుఁడు
వినఁగ నానతి యిచ్చి యవ్విష్ణుఁ డభవుఁ, డంత నంతర్హితుం డయ్యెననఘచరిత.

క. అని చెప్పిన మైత్రేయునిఁ, గనుఁగొని విదురుండు వలికెఁ గడుముద మొప్పన్
జననుత నలినదళాక్షుఁడు, సనినం బద్మజుఁడు దేహసంబంధమునన్. 332

క. మానససంబంధంబును, బూనినయాసర్గ మెట్లు పుట్టించె దయాం
భోనిధి వై నా కింతయు, మానుగ నెఱిఁగింపవయ్య మహితవిచారా. 333

వ. అనవుడు నమ్మునివరేణ్యుండు విదురున కిట్లనియెఁ బుండరీకాక్షువరదానప్రభావం
బునం బంకజాసనుండు శతదివ్యవత్సరంబులు భగవత్పరంబుగాఁ దపంబు గా
వించి తత్కాలవాయువుచేఁ గంపితం బగునిజనివాసం బయినపద్మంబును వా
యువును జలంబులను గనుంగొని యాత్మీయతపశ్శక్తిచేత నభివృద్ధిం బొందిన
విద్యాబలంబున వాయువు బంధించి తోయంబులతోడ నొక్కతోయంబ సమ
స్తంబునుం గ్రోలి యంత గగనవ్యాపి యగుజలంబును గనుంగొని. 334

ఉ. వారిజసంభవుండు బుధవంద్యుఁడు చిత్తమునం దలంచె నై
త్యారిఁ బయోవిహారి సముదంచితవారి నతాఖిలామృతా
హారి రమాసతీహృదయహారి నుదారి విదూరభూరిసం
సారి భవప్రహారి విలసన్నుతసూరి నఘూరి నయ్యెడన్. 335

తే. అట్లు దలఁచి సరోజజాం డంబుజమును, గగనతలమునఁ జూచి యాకమలకోశ
లీనమైయున్న లోకవితానములను, నొయ్యఁ బొడగనిహారిచే నియుక్తుఁడై న. 336

తే. వానిఁగాఁ దన్నుఁ దలఁచి యవ్వనరుహంబు
లోపలికిఁ జోయి ము న్నందులోన నున్న
ముజ్జగంబులఁ జూచి యిమ్ముల సృజించె
మఱి చతుర్దశభువనముల్ మహిమఁ జేసి. 337

క. పరఁగ సుధాశనతిర్య, గ్నర వివిధస్థావరాది నానాసృష్టి
స్ఫురణ నజుం డొనరించెం, బరువడి నిష్కామధర్మఫలరూపమునన్. 338

వ. ఇట్లు భువనంబులఁ బద్మజుండు గల్పించెనని మైత్రేయుండు విదురున కెఱిఁగించిన.

క. విదురుఁడు దురితావనిభృ,ద్భిదురుఁడు మునివరునిఁ జూచి ప్రియము మనమునం
గదురఁగ ని ట్లని పలికె న,తిదురంతం బఁయినవిష్ణుదేవునిమహిమన్. 340

తే. అమరె భువనంబు లతని కాలాఖ్యతయును, గణుతిసేయు తదీయలక్షణము లర్థి
నాకు నెఱిఁగింపుమయ్య వివేకచరిత, యనినమైత్రేయుఁ డవ్విదురునకు ననియె.

సీ. ఆద్యంతశూన్యంబు నవ్యయం బై తగు తత్త్వ మింతకు నుపాదాన మగుట
గుణవిషయములు గైకొని కాలమును మహదాదిభూతములు దన్నాశ్రయింప
గాలానురూపంబుఁ గైకొని యీశుండు దనలీలకై తనుఁ దా సృజించెఁ
గర మొప్ప నఖిలలోకములందుఁ దా నుండుఁ దనలోన నఖిలంబుఁ దనరుచుండుఁ

తే. గాన విశ్వమ్మునకుఁ గార్యకారణములు, దాన యమ్మహాపురుషునితనువువలనఁ
బాసి విశ్వంబు వెలియై ప్రభాస మొందె,మానితాచార యీవర్తమానసృష్టి.

క. తెఱఁగొప్ప నఖలవిశ్వముఁ, బురుషోత్తముమాయచేతఁ బుట్టుం బెరుఁగున్
విరతిం బొందుచు నుండుం, గర మర్థిఁ భూతభావికాలములందున్. 343

వ. అట్టిసర్గంబు నవవిధం బందుఁ బ్రాకృతవైకృతంబులు గాలద్రవ్యగుణంబు లనుత్రి
విధం బగుభేదంబుచేఁ బ్రతిసంక్రమంబు లగుచు నుండు నందు మహత్తత్త్వంబు
ప్రథమసర్గం బది నారాయణసకాశంబున గుణవైషమ్యంబునం బొందు ద్రవ్య
జ్ఞానక్రియాత్మకం బైనయహంకారతత్త్వంబు ద్వితీయసర్గంబు శబ్దస్పర్శరూప
రసగంధంబు లను పంచతన్మాత్రద్రవ్యశక్తియుక్తం బైనపృథివ్యాదిభూతసర్గంబు
మూఁడవది యై యుండు జ్ఞానేంద్రియంబు లైనత్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణం
బులుఁ గర్మేంద్రియంబు లైనవాక్పాణిపాదపాయూపస్థనులు ననుదశవిధేంద్రి
యజననంబు చతుర్థసర్గంబు సాత్త్వికాహంకారజనితం బైనసుమనోగణసర్గం బై
దవసర్గం బైయొప్పునది మనోమయంబైయుండు జీవలోకంబునకు నబుద్ధికృతంబు
లైనయావరణవిక్షేపంబులం జేయుతామససర్గం బాఱవదై యుండు నియ్యాఱు
నీశ్వరునకు లీలార్థంబు లయినప్రాకృతసర్గంబు లయ్యె నింక వైకృతసర్గంబులేడ
వడి మొదలుగాఁగలుగు నవి వినిపింతు వినుము పుష్పోత్పత్తిరహితంబులై ఫలిం
చెడు నశ్వత్థోదుంబరపనసన్యగ్రోధాదులైనవనస్పతులును బుష్పితంబు లై ఫల
పాకాంతంబు లైనవ్రీహియవముద్గాదోష్యధులునునారోహణాపేక్షంబులైన
మాలతీమల్లికాదిలతలును ద్వక్సారంబులైనవేణ్వాదులును గతినీభూతమూలం
బులును శిఖావిస్తృతంబులును నగులతావిశేషరూపంబు లైనవీరుధంబులును
బుష్పవంతంబు లయి ఫలప్రాప్తంబు లగుచూతాదిద్రుమంబులును నవ్యక్తచైత
న్యంబులు నూర్ధ్వస్రోతంబులు నంతస్సంజ్ఞంబులుఁ దమగిప్రాయంబులు నై ష్ఠా
వరంబు లయినయీయాఱు నేడవసర్గం బయ్యె నెనిమిదవసర్గం బిరువదియెనిమిది
భేదంబులు గలిగి శ్వస్తనాదిజ్ఞానశూన్యంబు లయి యాహారాదిజ్ఞానమాత్ర

నిష్ఠంబు లయి ఘ్రాణంబువలన నెఱుంగందగినవాని నెఱుంగుచు హృదయంబున దీర్ఘానుసంధానరహితంబులై వర్తించుద్విశఫంబులు గలవృషభమహిషాజకృష్ణ సూకరోష్ట్ర గవయ రురుమేష ముఖరనఖకంబును నేకశఫంబు గలఖ రాశ్వాశ్వ తర గౌర శరభ చమర్యాదిషట్కంబును బంచనఖంబులు గలశునక సృగాల వృక వ్యాఖ్రిమార్జార శశ శల్యక సింహకపి గజకూర్మ గోధాముఖభూచరద్వాదశకం బును మకరాదిజలచరంబులును గంక గృధ్ర బక శ్యేనభాస భల్లూక బర్హిహంస పారసచక్రవాక కాకోలూకాదిఖేచరంబులును మొదలుగాఁ గలది తిర్యక్సర్గం బయ్యె నర్వాక్స్రోతం బై యేకవిధం బగుమానుషసర్గంబు రజోగుణప్రేరితంబై కర్మకరణదక్షంబై దుఃఖం బందును సుఖంబు గోరు నిది దొమ్మిదవసర్గం బనందగు నీత్రివిధసర్గంబులు వైకృతసర్గంబు లనంబడు నింక దేవసర్గంబు వినుమదియు నెని మిదిదెఱంగులు గలిగి యుండు నందు విబుధపిత్రసురాదులు మూఁడును గంధ ర్వాప్సరస లొకటియు యక్షరక్షస్సు లేకంబును భూతప్రేతపిశాచంబు లొక టియు సిద్ధచారణవిద్యాధరులేకంబును గిన్నరకింపురుష లొకటియునుంగా దేవ సర్గం బయ్యె నిట్టిబ్రహ్మనిర్మితంబు లైనదశవిధసర్గంబులు నెఱింగించితి నింక మను వులం దదంతరంబుల నెఱింగించెదఁ గల్పాదులయందు నీప్రకారంబున స్వయం భూతుండును నమోఘసంకల్పుండును నగునప్పుండరీకాక్షుండు రజోగుణయు క్తుం డై సృష్ట యగుచు స్వస్వరూపం బయినవిశ్వంబు నాత్మీయసామర్థ్యంబునం గల్పించె నయ్యాశ్వరునిమాయావ్యాపారంబులచే నీసృష్టియందు నదావ్యవర్తం బులం జడి భ్రమించు చున్నమహీరుహంబులుంబోలెఁ బూర్వాపరభావంబు లెఱుంగం బడకుండు నీకల్పంబునం దుండుదేవాసురాదులు ప్రతిమన్వంతరం బునందును నిట్ల నామరూపంబులచే నిర్దేశింపంబడుదురు మతియు నిం దొక్క విశేషం బెఱింగించెదఁ గౌమారసర్గం బనునది దేవసర్గాంతరూఢం బయ్యును బ్రాకృతవైకృతోభయాత్మకం బై దేవత్వమనుష్యత్వరూపం బైనసనత్కుమా రాదిసర్గం బనం బడె నమోఘసంకల్పం డైనపుండరీకాక్షుండు దనుఁ దాన యిట్లు విశ్వభేదంబును గల్పించె నని మైత్రేయుండు విదురునకుం జెప్పి కాల లక్షణం బెఱింగించువాఁడై యిట్లనియె. 344

సీ. భువిఁ దనకార్యాంశమునకు నంతము నన్యవస్తుయోగంబు నేవలన లేక
ఘటపటాదికజగత్కార్యంబునకు నిజసమవాయకారణత్వమునఁ బరఁగి
జాలసూర్యమరీచిసంగతగగనస్థ రేణుషడంశ మరయఁ
బరమాణు వయ్యెఁ దత్పరమాణువం దర్కగతియెంతదడవు తత్కాల మగును

తే. సూక్ష్మకాలంబు వినుమది సూర్యమండ,లంబు ద్వాదశరాశ్యాత్మకం బనంగఁ
గలుగు జగమునకొకయేఁడు గడచిచనిన, గాలమెంతగునదిమహత్కాలమనఘ.

వ. అందుఁ బరమాణుద్వయం బొక్కయణు వగు నణుత్రితయం బొక్కత్రసరేణు

వగు నవి మూఁడు గూడ నొక్కత్రుటి యగు నాత్రుటిశతం బొక్కవేధ యవం
బరఁగు నట్టివేధలు మూఁడు గూడ నొక్కలవం బనం దగు నవి మూఁడైన నొక్క
నిమేషం బనం జను నిమేషత్రయం బొక్కక్షణం బగు క్షణపంచకం బొక్కకాష్ఠ
యనం దగు నవి పదియైన నొక్కలఘు వన నొప్పు నట్టిలఘుపంచదశకం బొక్క
నాడి యనం బరఁగు నట్టినాడికాద్వయం బొక్కముహూర్తం బయ్యె నట్టినాడిక
లాత్రైన నేడైన మనుష్యులకు నొక్కప్రహరం బగు నదియ యామం బనం జను
దివసపరిమాణవిజ్ఞేయంబ గునాడికోన్మానలక్షణం బెఱింగింతు వినుము షట్పలతా
మ్రంబునం బాత్రంబు రచియించి చతుర్మాషసువర్ణంబునం జతురంగుళాయామ
శలాకంబుఁ గల్పించి దానం దత్పాత్రమూలఁబున ఛిద్రంబుఁ గల్పించి తచ్ఛిద్రం
బునం బ్రస్థమాత్రతోయంబు పరిపూర్ణంబు నొందు నంతకాలం బొక్కనాడిక
యగు యామంబులు నాలుగు సన నొక్కపగ లగు రాత్రియు నిప్పగిది
జరగు నట్టియహర్నిశంబులు గూడ మర్త్యుల కొకదివసం బగు నవి పదునేనైన
నొక్కపక్షం బగు శుక్లకృష్ణనామంబులం బరఁగినయప్పక్షంబులు రెండుగూడ
నొక్కమాసం బగు నది పితృదేవతలకు నొక్కదివసం బగు నట్టిమాసంబులు రెం
డైన నొక్కఋతు వగు షణ్మాసంబు లరిగిన నొక్కయయనం బగు దక్షిణో త్తర
నామంబులం బరఁగినట్టియయనంబులు రెండు గూడి ద్వాదశమాసంబులైన
నొక్కసంవత్సరం బగు నది దేవతలకు నొక్కదివసంబు నట్టిసంవత్సరశతంబు నరు
లకుం బరమాయువైయుండుఁ గాలాత్ముండును నీశ్వరుండును నైనసూర్యుండు
గ్రహనక్షత్రతారాచక్రస్థుండై పరమాణ్వాదిసంవత్సరాంతంబైనకాలంబునం జేసి
ద్వాదశరాశ్యాత్మకం బైనజగంబున సౌరబార్హస్పత్యసావనచాంద్రనాక్షత్ర
మాన భేదంబులం గానంబడుచున్నవాఁడై సంవత్సరపరీవత్సరేడావత్సరాను
వత్సరవత్సరనామంబుల సృజ్యం బైనబీజాంకురంబులశక్తిం గాలరూపంబైన స్వ
శక్తిచేత నభిముఖంబుగాఁ జేయుచుఁ బురుషులకు నాయురాదివ్యయంబులం జేసి
విషయాసక్తి నివర్తింపం జేయుచుం గోరికలు గలవారికి యజ్ఞముఖంబులం జేసి
గుణమయంబు లైనసర్గాదిఫలంబుల విస్తరింపం జేయుచు గగనంబునఁ బరువువెట్టు
వత్సరపంచకప్రవర్తకుఁ డగుమార్తాండునకుం బూజ గావింపుమని మైత్రేయుండు
వలికిన విదురుం డి ట్లనియె. 346

క. నరపిత్యసురపరమాయుగ్మపరిమాణము లెఱుఁగ నాకుఁ బలికితివి మునీ
శ్వర యెఱిఁగింపు త్రిలోకో,పరిలోకవిలోకనైకపరు లగువారిన్. 347

ఉ. పూనినయోగసిద్ధి దగఁ బొందిననేత్రయుగంబునఁ బహి
ర్జ్ఞానము గల్గి యుండి భువనంబులఁ జూచుచు నుండువారికి
స్నానుగఁ గల్గుకాలగతి నా కెఱిఁగింపు మునీంద్ర నావుడు
న్నానయశాలి యవ్విదురు నాదర మొప్పఁగఁ జూచి యి ట్లనున్. 348

సీ. జననుత కృతయుగసంఖ్య నాలుగువేలు దివ్యవర్షములు దదీయసంధ్య
లెనుబదినూఱేండ్లు విను త్రేత వత్సరత్రిసహస్రము లగుఁ దదీయసంధ్య
లాఱునూఱేఁడులు నగు ద్వాపరము రెండువేలవత్సరములవెలయు సంధ్య
లోలి ననూన్నూఱేఁడు లొగిఁ గలియుగము సహస్రవర్షములు సంధ్యాంశకరయ
తే. రెండునూఱేఁడులును నిల్చి యుండుఁ జివ్వె
యనఘ సంధ్యాంశమధ్యంబునందు ధర్మ
మతిశయించును సంధ్యాంశమందు ధర్మ
మల్ప మై కానఁబడు చుండు ననఘచరిత. 349

వ. మఱియు ధర్మదేవత కృతయుగంబున నాలుగుపాదంబులును త్రేతయందు
మూఁడుపాదంబులును ద్వాపరంబునం బొదద్వయంబును గలియుగంబున
నేకపాదంబును గలిగి సంచరించు నట్లగుటంజేసి. 350

క. పాదవిభేదంబున మ,ర్యాదలును దఱుఁగు నధర్మ మాకొలఁదినె యు
ల్వాదిల్లి వృద్ధిఁ బొందు ధ,ర్మాదివిజులు పాదబుద్ధరతు లగుదు రిలన్. 351

సీ. భూర్భువస్స్వర్లోకములకంటెఁ బొడువునఁ గడునొప్పుసత్యలోకంబునందు
నుండు బ్రహ్మకుఁ జతుర్యుగసహస్రములేఁగ దివ మొక్కటియగు రాత్రియును నిట్ల
చన ధాత నిద్రవో జగము లడంగు మేల్కనిచూడ మరల లోకములు వుట్టుఁ
ద ద్దినమ్మునఁ జతుర్దశమను లగుదు రం దొక్కొకమనువున కొనర దివ్య
తే. యుగములోలినిడెబ్బదియొక్కమాఱు, సనిన మనుకాలమయ్యె నమ్మనుకులంబు
సురలు మునులును సప్తర్షు లనయ భగవ,దంశమునఁబుట్టి పాలింతు రఖిలజగము.

క. హరి పితృ సుపర్వతిర్య, గ్నరరూపములన్ జనించి నయమున మన్వం
తరముల నిజసత్త్వంబునఁ, బరిపాలించును జగంబుఁ బొరుష మొప్పన్. 353

క. క్రమమునఁ ద్రైవర్గికస,ర్గము సెప్పంబడె సరోజగర్భుఁడు దివసాం
తమునఁ దమగపిహితపరా,క్రముఁ డై శయనించు నిద్రఁ గైకొని యంతన్.

సీ. ఆరాత్రి భువనత్రయము దమగపిహిత మై భానుచంద్రులతో విలీనమైన
సర్వాత్ముఁ డగుహరి శక్తిరూపం బయి కడఁగి వెలుంగుసంకర్షణాగ్ని
భువనత్రయంబును దవిలి దహింప నయ్యనలకీలలఁ బొడమినమహోష్ణ
మలమినఁ గమలీ మహర్లోకవాసులు జనలోకమునకును జనుదు రపుడు
తే. విలయసమయసముత్కటవిపులచండ
వాతధూతోర్మిజాలదుర్వారవార్ధి
భువనములు ముంచు నమ్మూఁడు భువనములను
దల్పయోరాశిమీఁదఁ బద్మావిభుండు. 355

ఉ. చారుపటీర హీర ఘనసార తుషార మరాళ చంద్రికా
పూర మృణాళ హార పరిపూర్ణసుధాకర కాశ మల్లికా

సారనిభాంగశోభితభుజంగమతల్పమునందు యోగని
ద్రారతిఁ జెంది యుండు జతరస్థితభూర్భువరాదిలోకుఁ డై. 356

క. జనలోకనివాసకు ల,ర్థిని వినుతింపంగ నతులదివ్యప్రభచేఁ
దనరుచు మీలితనిజలో,చనుఁ డై వసియించు నతఁడు సముచితలీలన్. 357

వ. ఇవ్విధంబున. 358

సీ. కైకొని బహువిధకాలగత్యుపలక్షితము లై యహోరాత్రతతులు జరగ
శతవత్సరంబులు జనులకుఁ బరమాయు వైనరీతిని బంకజాసనునకుఁ
బరమాయు వగు శతాబ్దంబు లందుల సగ మరిగిన నదియ పరార్ధ మంద్రు
గాన పూర్వార్ధంబు గడచుటఁజేసి ద్వితీయపరార్ధంబు దీనిపేరు

తే. గడఁగి పూర్వపరార్ధాదికాలమందు, బ్రహ్మకల్పాఖ్య నెంతయుఁ బరఁగు నందు
బ్రహ్మయుదయించుటంజేసి బ్రహ్మకల్ప, మనియు శబ్దాత్మక బ్రహ్మమనియు నెగడె.

క. విను మెన్నఁడు పంకజనా,భునినాభీసరసియందు భువనాశ్రయ మై
తనరినపద్మము వొడవడు, నసఘూ యది పద్మకల్ప మన విలసిల్లున్. 360

వ. పూర్వపరార్ధాదినిం గలిగినబ్రహ్మకల్పంబుఁ జెప్పితి నింక ద్వితీయపరార్ధంబు
మొదల నెన్నఁడేని హరి సూకరాకారంబు దాల్చె నది వరాహకల్పం బనం
దగు నట్టివరాహకల్పం బిపుడు వర్తమానం బగు చున్నది వెండియు. 361

సీ. దీపింపఁ గాలస్వరూపుఁ డై నట్టిపద్మాక్షుఁ డనంతుఁ డనాదిపురుషుఁ
డఖిలవిశ్వాత్మకుఁ డగునీశునకుఁ బరమాణ్వాదియుగపరార్ధాంత మగుచు
జరగునీకాలంబు చర్చింప నొక్కనిమేషకాలం బయి మెలఁగు చుండుఁ
గాని యీశ్వరునకుఁ గర్త గాఁ జాల దిక్కాలంబు వినుమది గాక దేహా

తే. మందిరార్థాదికర్తృభిమానశీలు, లైనవానికి నాశ్రయం బగుటఁ జేసి
యరయ హరి తద్గుణవ్యతికరుఁడు గాన, కాల మట్టేటి కెన్నఁడుఁ గర్త గాదు.

వ. మఱియు షోడశవికారయుక్తం బై పృథివ్యాదిపంచభూతపరివృతం బయి దశా
వరణంబులు గలిగి పంచాశత్కోటివిస్తీర్ణం బై బ్రహ్మాండకోశంబు దనర్చుచుండు.

చ. హరి పరమాణురూపమున నందు వసించి విరాజమానుఁ డై
సరి వెలుఁగొందు నిమ్ముల నసంఖ్యము లైనమహాండకోశముల్
నెఱిఁ దనయందు డింద నవనీరజనేత్రుఁ డనంతుఁ డాద్యుఁ డ
క్షరుఁడు పరాపరుం డఖిలకారణకారణుఁ డప్రమేయుఁ డై. 364

క. నిరతిశయోజ్జ్వలతేజ, స్స్ఫురణం దనరారుపగమపురుషుని విష్ణుం
బురుహోత్తము వర్ణింపను, సరసిజభవభవుల కైన శక్యమె చెపుమా. 365

క. అని మైత్రేయుఁడు విదురుం, గనుఁగొని వెండియును బలికెఁ గాలాహ్వాయుఁ డై
తనరినహరిమహిమల నే, విపించితి సృష్టిమహిమ వినుమెఱిఁగింతున్. 366

వ. పరమేష్ఠి యాసృష్ట్యాది నహమ్మనుదేహాభిమానబుద్ధిం గలమోహాంబును నంగ

నాసంగమ స్రక్చందనాదిగ్రామ్యభోగేచ్ఛలు గలమహామోహాంబును దత్ప్రతి
ఘాతజాతం బైనక్రోధంబునందుఁ గలుగునంధతామిస్రంబును దన్నాశంబునం
దహ మేవ మృతోఽస్మి యనుతామిస్రంబును జిత్తవిభ్రమంబును ననునవిద్యా
పంచకమిశ్రంబుగా సర్వభూతావలిం బుట్టించి యాత్మీయచిత్తంబునం బాప
సృష్టిఁ గల్పించుటకుఁ బశ్చాత్తాపంబు నొంది భగవద్ధ్యానామృతపూతమాన
సుండై యూర్ధ్వరేతస్కులును బరమపవిత్రులును నైనసనకసనందనసనత్కు
మారసనత్సుజాతు లనుమునుల సత్త్వగరిష్ఠుల ధీరజనోత్తముల నార్యుల
హరి ప్రపన్నులంగా దివ్యదృష్టిం గల్పించి వారలం జూచి మీమీయంశం
బులం బ్రజలం బుట్టించి ప్రపంచంబు వృద్ధిఁ బొందింపుం డనిన వారలు తద్వచ
నంబు లపహసించుచుఁ బద్మజుం గని మోక్షధర్ములును నారాయణపారాయణు
లును నై ప్రపంచనిర్మాణంబునకుఁ బ్రతికూలవాక్యంబులు వలికిన నుదయించిన
క్రోధంబు బుద్ధిచే నిగ్రహింపఁబడినను నరవిందసంభవునిభ్రూమధ్యంబువలనం
గ్రోధస్వరూపంబున నీలలోహితుండు నిఖలసురాగ్రజుండై యుదయించుచు
నార్తక్రందనం బొనరించె నంత. 367

మ. జననం బందిననీలలోహితుఁడు గంజాతాసనుం జూచి యి
ట్లను నోదేవ మదాఖ్య లెట్టివి మదీయావాసముల్ వీఁక నా
కనయంబు న్నెఱిఁగింపవే యనుడు నయ్యంభోజగర్భుండు లా
లనముం దోఁపఁ గుమార నీజననవేళ రోదనం బిచ్చుటన్. 368

తే. రుద్రనామంబు నీకు నిరూఢ మయ్యెఁ, జంద్రసూర్యానలానిలసలిలగగన
పృథివిప్రాణతపోహృదింద్రయము లనఁగఁ, గలుగు నేకాదశస్థానములు వసింప.

వ. అని వెండియు మన్యు మను మహాకాల మహా చ్ఛివ ఋతధ్వ జోరురేతోభవ
కాల వామదేవ ధృతవ్రతు లనునేకాదశనామంబులు గలిగి ధీ వృత్త్యశ
నోమా నియు త్సర్పి రి లాంబి కేరావతీ సుధా దీక్షా నామపత్ని సమేతుండ
వై పూర్వనియుక్తంబు లయిన నామంబులం దత్తన్నివాసంబుల వసియించి
ప్రజలం గల్పింపు మని నిర్దేశించిన భగవంతుం డగునీలలోహితుండు విశ్వ
గురుం డైనపితామహునిచే నియుక్తుం డై సత్త్వాకృతిస్వభావంబుల నాత్మ
సము లైనప్రజలం గల్పించె. 370

ఉ. రుద్రునిచేత నీగతి నిరూఢమతిఁ సృజియింపఁబడ్డయా
రుద్రగణంబు లోలి నవరుద్ధతవిశ్వము మ్రింగె నమ్మహా
పద్రవశాంతి కై యజుఁడు భర్గులఁ జూచి కుమారులార మీ
రౌద్రవిలోకనానలభరంబునఁ గ్రాఁగె సమస్తలోకముల్. 371

క. మీసృష్టి సాలు నింకఁ, ధీసత్తములార వినుఁడు ధృతి మీరు తపో
వ్యాసంగచిత్తు లై చనుఁ, డా సన్మంగళము లగు దృఢంబుగ మీకున్. 372

మ. భగవంతుం బురుషోత్తముఁ హరిఁ గృపాపాథోధిలక్ష్మీశ్వరుఁ
సుగుణభ్రాజితు నచ్యుతుం బరుఁ బరంజ్యోతిం బ్రభుఁ సర్వభూ
తగుహావాసు నధోక్షజుఁ శ్రితజనత్రాణైకపారీణు నా
జగదాత్మం గనుచుందు రార్యులు దపశ్శ్రీఁ స్ఫుటజ్ఞాను లై. 373

వ. అనిన విని. 374

ఉ. కైకొన యిట్లు పంకరుహగర్భనియంత్రితు లైనరుద్రు లు
ద్రేకముఁ దక్కి కానలకు ధీయుతు లై తప మాచరింప న
స్తోకచరిత్ర నేఁగిరి చతుర్ముఖుఁ డంతఁ బ్రపంచకల్పనా
లోకనుఁ డై సృజించె జనలోకశరణ్యుల ధీవరేణ్యులన్. 375

తే. వినుము భగవద్బలాన్వితవినుతగుణులు, భువనసంతానహేతువిస్ఫురణకరులు
పద్మసంభవతుల్యప్రభావయుతులు, పదురు గొడుకులు వుట్టిరి భావ్యయశులు.

సీ. అరవిందసంభవునంగుష్ఠమున దక్షుఁ డూరువులనను నారదుండు [వు
నాభిఁ బులహుఁడు గణ్ణములఁబులస్త్యుండు త్వక్కునభృగువు హస్తమునఁగ్రతు
నాస్యంబువలన నయ్యంగిరసుఁడు ప్రాణమున వసిష్ఠుఁడు మనమున మరీచి
గన్నుల నత్రియుఁ గాఁ బుత్రదశకంబు గలిగిరి వెండియు నలినగర్భ

తే. దక్షిణస్తనమువలన ధర్మ మొదవె, వెన్నువలనను నుదయించె విశ్వభయద
మైనమృత్యు వధర్మంబునంద కలిగె, నాత్మఁ గాముండు జననమునందె మతీయు.

సీ. భ్రూయుగళంబునఁ గ్రోధంబు నధరంబునందు లోభంబు నాస్యమున వాణి
యును మేఢ్రమందుఁ బయోధు లపానంబునందు నఘశ్రయుఁ డైననిర్ఋతి
లాలితచ్ఛాయవలన దేవహూతివిభుండు గర్దముఁడును బుట్టి రంత
నబ్జజుఁ డాత్మదేహమున జనించినభారతిఁ జూచి విభ్రాంతిఁ బొరసి

తే. పంచశరబాణనిర్భిన్నభావుఁ డగుచుఁ, గూఁతురని పాపమునకు సంకోచపడక
కవయఁ గోరినజనకునిఁ గని మరీచి, మొదలుగాఁ గలయమ్మునిముఖ్యు లెఱిఁగి.

వ. ఇట్లనిరి. 379

ఉ. చాలుఁ బురే సరోజభవ సత్పథవృత్తిఁ దొఱంగి కూఁతు ని
ట్లాలరి వై రమింప హృదయంబునఁ గోరుట ధర్మరీతియే
ఱేలరి వైతి నీతగవుఁ బెద్దతనంబును నేలపాలుగా
శీలము వోవఁ దట్టి యిటు సేసినవారలు మున్ను గల్గిరే. 380

ఉ. నీవు మహానుభావుఁడ వనింద్యచరిత్రుఁడ విట్టిచోట రా
జీవభవుండు దా విధినిషేధము లాత్మ నెఱుంగఁ డయ్యె నీ
భావభవప్రసూనశరబాధితుఁ డై తనకూఁతుఁ బొండెఁ బో
వావి దలంప లే కనుచు వారక లోకులు పృచ్ఛఁ దిట్టరే. 381

క. పాపము దలఁపక నిమిషము, లోపలఁ జెడుసౌఖ్యమునకు లోనైతివె యిం

తే పో థారుణిఁ 'గామా,న్ధోఒపి న పశ్యతి' యనంగఁ దొల్లియు వినమే. 332

మ. అని యబ్భంగి మునీంద్రు లాడినకథో రాలాపముల్ వీనుల
న్వినిలజ్జావనతాననుం డగుచు నానీరేజగర్భుండు స
య్యన దేహంబు విసర్జనీయముగఁ జేయఁ దిక్కు లేకెంచి త
త్తనువుం గైకొనఁ బుట్టె దిక్కలిత మై తామిస్రనీహారముల్. 331

వ. అంత. 334

చ. ఉడుగక పంకజాతభవుఁ డొండొకదేహముఁ దాల్చి ధైర్యముఁ
విడువక సృష్టిపూర్వసమవేతమునఁ సృజియించునేర్పు దాఁ
బొడమమి కాత్మలోనఁ దలపోయుచు సుండఁ జతుర్ముఖంబులఁ
వెడలె ననూనరూపముల వేదము లంచితధర్మయుక్తితోన్. 335

తే. మఱియు మఖములు మహితకర్ములుఁ దంత్ర
ములును నడవళ్లు నాశ్రమములుఁ దదీయ
ముఖచతుష్కమునందున పొడమె ననిన
విని మునీంద్రునిఁ జూచి యవ్విదురుఁ డనియె. 336

క. తోయజసంభవుఁ డత్తఱి, నేయేముఖమండలమున నేయేసృష్టిఁ
ధీయుతుఁ డై సృజియించెను, బాయక యత్తెఱఁగుఁ దెలియఁబలుకుము నాకున్.

వ. అని యిట్లు విదురుం డడిగిన మైత్రేయుం డతనితో ని ట్లనియె ఋగ్యజుస్సామా థర్వంబు లనువేదంబులును హోతృకర్మంబు లయినయప్రగీతమంత్రస్తోత్రంబు లగుశస్త్రంబులును నధ్వర్యుకర్మం బైనయిజ్యయు సంప్రగీతస్తోత్రం బయిన స్తుతి యును నుద్గాతృప్రయోజ్యంబైనబుక్కనుదాయరూపంబగుస్తోమంబును బ్రాయ శ్చిత్తం బగుబ్రహ్మకర్మంబును నాయుర్వేదధనుర్వేదగాంధర్వవేదంబు లనునుప వేదంబులును విశ్వకర్మశాస్త్రం బగుస్థాపత్యంబును బ్రాగాదిముఖంబుల నుత్ప న్నంబు లయ్యెఁ బంచమవేదం బగునితిహాసపురాణంబులు సర్వముఖంబులం గలిగె మఱియుఁ గర్మతంత్రంబులయినపోడశోక్థ్యములును జయనాగ్నిష్టోమం బులును నాప్తోర్యామాతిరాత్రంబులును వాజపేయగోసవంబులును ధర్మపాదం బు లైనవిద్యాదానతపస్సత్యంబులును బ్రహ్మచర్యగృహస్థవానప్రస్థయతీశ్రి మంబులును ననుపీనికి నొక్కొక్కటికిం జతుర్విధంబు లైనవృత్తులును గలిగి యుండు నందు సావిత్రంబన బ్రహ్మచర్యం బది యుపనయనం బాదిగా దివసత్ర యంబు గాయత్రిజపించుట యనుప్రాజాపత్యంబును వేదవ్రతచతుష్టయంబందుఁ బ్రతివ్రతంబును వ్రతులు సంవత్సరపర్యంతంబుగా నాచరింప నగుబ్రాహ్మంబును వేదగ్రహణాంతంబు నాచరింపం దగుబృహత్తును నైష్ఠికంబును ననుబ్రహ్మచారి వృత్తిచతుష్టయంబును ననిషిద్ధకృష్యాదివృత్తి యగువార్తయు యజనాదికర్తోప యుక్తం బైనయాచాదిరూపధనసంచయంబును బరుల యాచింపకుండు నయా

చితం బగుశాలీనంబును క్షేత్రపతితకణిశకణసంగ్రహణరూపం బగు శిలో
ఞ్ఛంబును ననుగృహస్థవృత్తులు నాలుగును నకృష్టపచ్యాహారు లగు వైఖాన
సులును నూతనఫలంబు లబ్ధం బైనఁ బూర్వసంచితపదార్థత్యాగంబు గలవాల
ఖిల్యులును బ్రాతఃకాలంబున నేదిక్కు విలోకింతు రద్దిక్కునకుం జని
యచ్చట లభించుపదార్థంబుల భుజించి జీవించునౌదుంబరులును దమంత
ఫలించి తరుపతితంబు లగుఫలంబులఁ దినుచుండు ఫేనపులును ననుచతుర్విధ
వృత్తులు గలవానప్రస్థులును స్వాశ్రమవిహితకర్మంబులం బ్రథానుం డగు
కుటీచకుండును గర్మం బుపసర్జనంబు సేసి జ్ఞానప్రధానుం డయినబహూ
దుండును గేవలజ్ఞానాభ్యాసనిష్ఠుం డగుహంసుండును బ్రాప్తం బైనపరబ్రహ్మత
త్త్వంబు గలసిక్షీయుండును ననుసన్యాసిచతుర్విధవృత్తులును మోక్షఫల
ప్రదం బై యాత్మానాత్మవివేకవిద్యారూపం బగునాన్వీక్షికియు స్వర్గాదిఫలప్ర
దం బై కర్మ విద్యారూప మగుత్రయియు జీవనఫలప్రథానంబైకృష్యాదిరూపం
బగువార్తయు నర్థసంపాదనైకప్రయోజనం బగుదండనీతియు మోక్షధర్మా
మార్థంబు లైనన్యాయవిద్యాచతుష్టయంబును భూర్భువస్సువ యనువ్యాహృ
తులును బూర్వాదిముఖంబులవలన నుదయించె మఱియు నతనిహృదయాకా
శంబువలనం బ్రణవంబును రోమంబులవలన నుష్ణిక్ఛందంబును ద్వగింద్రియంబు
వలన గాయత్రీఛందంబును మాంసంబువలనఁ ద్రిష్టుప్ఛందంబును స్నాయువు
వలన ననుష్టుప్ఛందంబును నస్థివలన జగతీఛందంబును మజ్జవలన పంక్తిచ్ఛం
దంబును బ్రాణంబువలన బృహతీఛందంబును గకారాదిపంచవర్ణాత్మకంబు
లయినస్పర్శంబు లనుజీవుండును నకారాదిస్వర్గాత్మకం బైనదేహంబును నూష్మం
బు లనుశషసహావర్ణచతుష్టయరూపంబు లగునింద్రియంబులును నంతస్థంబు
లగుయరలవ యనువర్ణంబులు షడ్జాదిసప్తస్వరరూపంబు నాత్మబలంబు నయిన
శబ్దబ్రహ్మంబును జతుర్ముఖునిలీలావిశేషంబున నుత్పన్నం బయ్యె వ్యక్తావ్యక్తం
బై వైఖరీప్రణవాత్మకం బైనశబ్దబ్రహ్మంబువలనం బరమాత్మ యవ్యక్తాత్మకుం
డగుటంజేసి పరిపూర్ణుండును వ్యక్తాత్మకుం డగుటంజేసి యింద్రాదిశక్త్యుపబృం
హితుండును నై కానంబడుఁ బదంపడి యజుండు భూరివీర్యవంతు లయినఋషి
గణంబులసంతతి యవిస్తృతం బని తలంచి పూర్వతనుపరిగ్రహంబు సాలించి
యనిషిద్ధకామాసక్తం బైనదేహాంతరపరిగ్రహంబు సేసి నిత్యంబుఁ బ్రజాసృష్టి
యందు వ్యాసక్తుండ నైనం బ్రజ లభివృద్ధినొందక యుండుట కేమి కారణంబగు
నని యచ్చెరువొంది తద్వృద్ధి యగువిధం బాలోచించుచు దైవం బిచ్చట విఘా
తుకంబు గాన తదానుకూల్యం బావశ్యకం బని దాని నెదురుచూచుచు యథో
చితకృత్యకరణదక్షుం డగుచుండు చతుర్ముఖునిదేహంబు ద్వివిధం బయిన నట్టి
రూపద్వయవిభాగంబు స్వారా ట్టగుస్వాయంభువమనువును దన్మహిషి యగు

శతరూప యనుకన్యకయుం గా మిథునం బయి జనియించె నమ్మిథునంబువలనం
బ్రియవ్రతోత్తానపాదు లనుపుత్రద్వయంబు నాకూతిదేవహూతిప్రసూతు
లనుకన్యకాత్రయంబును గలిగి రందు నాకూతిని రుచికునకును దేవహూతిం
గర్దమునకు బ్రసూతిం దక్షునకును నిచ్చె వీరలవలనఁ గలుగు ప్రజాసంతతుల
చేత జగంబులు పరిపూర్ణంబు లయ్యె. 388

స్వాయంభువమనువు ప్రజావృద్ధి సేయుట

క. అని మైత్రేయుఁడు వలికిన, విని మనమున హర్ష మొదవ విదురుఁడు మునినా
థునిఁ జూచి పలికెఁ గ్రమ్మఱి, వనజోదరపాదభక్తివశమానసుఁ డై. 389

క. ఘనుఁడు స్వాయంభువునకుఁ బ్రియ, తనయుఁడు స్వాయంభువుండు దైతేయవిభే
దనసేవాచతురుండును, జనవినుతుం డాదిరాజసత్తముఁ డౌటన్. 390

క. అతనిచరిత్రం బవ్యా,హతసుఖదము నిఖిలమంగళావహము సమం
చితముం గావున బుధసే,వితఁ డా కెఱుఁగంగఁ బలుకవే మునితిలకా. 391

క. అదియును గాక ముకుందుని, పదకమలమరందపానపరవశు లై పెం
పొదవినవారిచరిత్రము, సదమలమతి వినిన భవము సఫలము గాదే. 392

చ. అని విదురుండు వల్కిన దయాన్వితుఁ డై మునినాథచంద్రుఁ డి
ట్లను శ్రుతిశాస్త్రపాఠకలితాత్మకుఁ డైననరుండు పద్మలో
చనచరణారవిందయుగసంగము గల్గినసజ్జనుండు వొం
దినఫల మొందు భాగవతదివ్యకథాశ్రవణానురక్తిచేన్. 393

క. అని చెప్పి మునికులాగ్రణి, దనుజాధికథాసుధాప్లుతస్వాంతుం డై
తనువునఁ బులకాంకురములు, మొనయఁగ నానందబాష్పములు జడి గురియన్.

సీ. వినిపింపఁదొడఁగె నాఘనుఁడు స్వాయంభువుఁ డంగనాయుక్తుఁడై యబ్జగర్భ
నకుమ్రొక్కివినయవినమితోత్తమాంగుఁడై హస్తముల్ మొగిచియిట్లనియెఁ బ్రీతి
జీవరాసులకు రాజీవసంభవ నీవ జననరక్షణవినాశముల కరయ
హేతుభూతుఁడవు మా కెద్ది యాచరణీయ మైనకర్మము దాని నానతిమ్ము

తే. ఎట్టికర్మంబు సేసిన నెసఁగు నీకు, నవహితం బైనసంతోష మాత్మజుండు
జనకునకు భక్తిఁ బరిచర్య సలిపి కీర్తి, నంది నుతి కెక్కి వర్తించు నందు నిందు.

వ. కాన యెఱింగింపు మట్టిసత్కర్మంబు. 396

క. అని పలికిన స్వాయంభున, మనుమృదుభాషలకు నలరి మనమునఁ గమలా
సనుఁ డనురాగము ముప్పిరి,గొనఁ బ్రియతముఁ డైనసుతునకును ని ట్లనియెన్.

చ. మునుకొని తండ్రియాజ్ఞఁ దల మోచి నిజోచితకృత్య మేమి వం
చినఁ దనశక్తియుక్తి నెడసేయక చేయుట పుండరీకలో
చనపదసేవ సేయుట ప్రజాపరిపాలనశాలి యౌటయున్
జనకునకుఁ సుతుండు పరిచర్య లొనర్చుట సువ్వె పుత్రకా. 398

వ. కావున. 399

మ. వివరింపఁ హరి యజ్ఞమూర్తిఁ బరమున్ విష్ణున్ హృషీకేశుఁ గే
శవుఁ బద్మాక్షుఁగుఱించి జన్నములు శాశ్వద్భక్తిఁ గావింప మా
ధవుఁ డాత్మం బరితోషమొందు నతఁ డుదగ్భక్తిఁ గైకొన్న లో
కవితానంబులు దుష్టి నొందు ననఘా కావింపుమా యజ్ఞముల్. 400

చ. అకుటిలభక్తిఁ గేశవసమర్పణబుద్ధిఁ గ్రతుక్రియల్ వొన
ర్పక విపరీతు లై యమకరాసులు దంచి ఫలంబు నందఁ గా
నక చెడురీతి నూరక ధనవ్యయ మాటయ కాని మోక్షదా
యక మగుచున్న తత్ఫలము నందరు విష్ణుపరాఙ్ముఖక్రియల్. 401

ఉ. కావున యజ్ఞముల్ హరి వికారవిదూరుగుఱించి చేయు నీ
భావము సూనృతవ్రత శుభస్థితిఁ జెందెడు నీకుమారుల్ఁ
నీవును నీధరాభరము నెమ్మి వహింపుము సజ్జనావలిం
బ్రోవుము ధర్మమార్గమునఁ బుత్రక దోషలతాలవిత్రకా. 402

క. అనవుడు నతనికి నతఁ డి, ట్లనియెఁ భవదీయ మైనయానతి యొ ట్లొ
ట్లొనరించెద నాకును నా, తనయులకు వసించి యుండఁ దగునెలవెందున్. 403

శ్రీయజ్ఞవరాహావతారాభివర్ణనము

తే. అరయ లేదు విధాత యీయఖిలజగతు, జాతములకెల్ల నాధారభూతమైన
ధరణి యిప్పుడు ఘనజలాంతర్నిమగ్న, మైనకతమునఁ జోటు లేదంటి దండ్రి.

క. కావున భూమ్యుద్ధరణము, గావించునుపాయ మిపుడు గైకొని నాకుఁ
దేవా నీ వెఱిఁగింపుము, నావుడుఁ బద్మజుఁడు దనమనంబునఁ దలఁచెన్. 405

మ. జలమధ్యంబున లీన మైనధరణీచక్రంబు నేనేర్పునఁ
నిలుపఁ వచ్చును బూర్వమందు జగముల్ నిర్మించునాఁ డాది న
ప్పాలఁ బుట్టించిన మోద నవ్వసుమతిం బుట్టించితిం బుత్ర య
ప్పాలలోఁ గ్రుంకి రసాతలాంతరమునం బొందెం గదా పృథ్వియున్. 406

సీ. అఖిలజగత్కల్పనాటోపమునకుఁ బాల్పడిననాచేత నెబ్బంగి నిపుడు
దగిలి విశ్వంభరోద్ధరణంబు గావింప నగు నని సర్వభూతాంతరాత్మఁ
బురుషోత్తముని నవపుండరీకాక్షు లక్ష్మీపతిఁ దనమనస్థితునిఁ జేసి
తలపోయుచున్నఁ బద్మజునాసికావివరమ్మున యజ్ఞవరాహమూర్తి
తే. యర్థి నంగుష్ఠమాత్ర దేహంబుతోడ, జననమంది వియత్తలస్థాయి యగుచు
క్షణములోపల భూరిగజప్రమాణ, మయ్యె నచ్చటిజనముల కద్భుతముగ. 407

సీ. అంతఁ బ్రజాసర్గమందు నియుక్తు లైనట్టిమరీచ్యాదు లైనమునులు
మనుకుమారకులు సమ్మనుసహితంబుగ యజ్ఞవరాహంబు నర్థిఁ జూచి
యిట్టియాశ్చర్య మెఱ్ఱిందేనిఁ గలదె నాసారంధ్రనిర్గత స్తబ్ధరోమ

లోకంబు మనము విలోకింప నంగుష్ఠమాత్ర మై యాకుణమాత్రలోన
తే. మహిమ దీపింప దంతిప్రమాణమును మహోన్నతం బైనగండశైలోపమంబు
నయ్యొనసుచు వితర్కించి రజ్జభవుఁడు,హర్ష మిగురొత్త నిట్లని యపుడు దలఁచె.
క. నామనమునఁ గలదుగిఖవి, రామముఁ గావించుకొఱకు రాజీవాక్షుం
డీమేర యజ్ఞపోత్రి, శ్రీమూర్తి వహించె నిది విచిత్రము దలఁపన్. 409
వ. అని వితర్కించుసమయంబున సూకరాకారుం డయినభగవంతుండు. 410
తే. ప్రళయజీమూతసంఘాతభయదభూరి, గర్జనాటోపభిన్న దిగ్భునగభీర
రావ మడరింపనపుడు రాజీవభవుఁడు,మునులునానందమును బొంది రనఘచరిత.
వ. అంత మాయామయవరాహఘుర్ఘురారావంబు బ్రహ్మాండకోటరపరిస్ఫోటనంబుఁ
గావింప విని జనస్తపస్సత్యలోకనివాసు లయినమునులు ఋగ్యజుస్సామమంత్ర
బుల వినుతించిరి యజ్ఞవరాహరూపధరుం డయినసర్వేశ్వరుండు సత్పురుష
పాలనదయాపరుండు గావున దిగ్గజేంద్రలీలావిలోలుం డై. 412
సీ. కఠినసటాచ్ఛటోత్కటజాతవాతనిర్ధూతజీమూతసంఘాత మగుచు
క్షురనిభసునిశితఖురపుటాహతచలత్ఫణిరాజదిగ్గజప్రచయ మగుచుఁ
జండదంష్ట్రోత్థవైశ్వానరార్చిస్ప్రవద్రజతహేమ-ద్రివిస్రంభ మగుచు
ఘోరగంభీరఘుర్ఘురభూరినిస్వనపంకిలాఖిలవార్ధిసంకులముగఁ
తే. బొరలుఁగెరలు నటించునంబరము దెరల, రొప్పానుప్పర మెగయునుగొప్పరించు
ముట్టై బిగియించుముసముసమూకుకొనుచు, నడరుసంరంభతక్షోణియజ్ఞఘోణి. 414
వ. మఱియు నయ్యజ్ఞవరాహంబు.
సీ. తివిరి చతుర్దశభువనంబులను దొంతు లొరగఁ గొమ్ములఁ జిమ్ము నొక్కమాటు
పుత్తడికొండ మూఁపుర మనునొరగంట నొరకు రా రాపాడు నొక్కమాటు
ఖురముల సప్తసాగరముల రొంపిగా నుక్కించి మట్టాడు నొక్కమాటు
నాభీలవాలవాతాహతిచే మింటి నొరసి బ్రద్దలుసేయు నొక్కమాటు
తే. గన్నుఁగోనలవిస్ఫులింగములుసెదర, నురుభయంకరగతిఁదోఁచు నొక్కమాటు
పరమయోగీంద్రజనసేవ్యభవ్యవిభవ, యోగ్యమై కానఁగా నగునొక్కమాటు.
వ. ఇట్లు విహరించుచుఁ బ్రాతర్మధ్యందినతృతీయసవనరూపుం డయినయజ్ఞవరాహ
మూర్తి యగుసర్వేశ్వరుండు మహాప్రళయంబునందు యోగనిద్రావశుం డై
యుండునవసరంబున నుదకస్థం బైనభూమి రసాతలగతం బైనదాని నుద్ధరించు
టకు సముద్రోదరంబుఁ దటీయం బొచ్చువేగంబు సైరింపం జాలక సముద్రం
డార్తు లనుభుజంబు లెత్తి విశీర్ణహృదయుం డై యార్తునిపగిది యజ్ఞవరాహ
నన్ను రక్షింపు రక్షింపు మని యాక్రోశింప నిశితకరాళక్షురతీక్ష్ణంబు లైనఖరా
గ్రంబుల జలంబులు విచ్ఛిన్నంబులు గావించి యపారం బయినరసాతలంబుఁ
బ్రవేశించి భూమిం బొడగనునవసరంబున. 416

క. శరనిధిలోన మహోగ్ర,మరకంటకుఁ డెదురఁ గాంచె మఖమయగాత్రిన్
ఖురవిదళితకులగోత్రిన్, ధరణికళత్రిన్ గవేషథాత్రిన్ బోత్రిన్. 417

వ. ఇట్లు పొడగని దైత్యుండు రోషభీషణాకారుం డై. 418

మ. గద సారించి యసహ్యవిక్రమసమగ్రస్ఫూర్తిచే వ్రేయఁగా
నది దప్పించి వరాహమూర్తినిజదంష్ట్రాగ్రాహతిం ద్రుంచెఁ బెం
పొదవం గ్రోధమదాతిరేకబలశౌర్యోదారవిస్తారసం
పదఁ బంచాస్యము సామజేంద్రుఁ జలమొప్పం ద్రుంచుచందంబునన్. 419

మ. దితిజాధీశుని నీగతిం దునిమి యుద్వృత్తిం దదీయాంగశో
ణితపంకాంకితగండభాగుఁ డగుచు న్విష్ణుండు దా నొప్పె వి
స్తృతసంధ్యాంబుదథాతుచిత్రితసముద్దీప్తక్షమాభృద్గతిన్
క్షితి దంష్ట్రాగ్రమునన్ ధరించి జలరాశిం బాసి యేతేరఁగన్. 420

తే. బాలశీతాంశురేఖావిభాసమాన, ధవళదంష్ట్రాగ్రమున సున్నధరణి యొప్పె
హరికి నిత్యానపాయిని యైనలక్ష్మి, నెరయఁ బూసినకస్తూరినికర మనఁగ. 421

శ్రీయజ్ఞవరాహమూర్తిని బ్రహ్మాదులు స్తుతియించుట

వ. అట్టి యజ్ఞపోత్రిమూర్తిం జూచి కమలాసనప్రముఖు లిట్లని స్తుతియించిరి.

సీ. దేవ జితం జితం తే పరమేశ్వర జితయజ్ఞభావన శ్రుతిశరీర
యనుచుఁ గారణసూకరాకారుఁ డగునీకు నతిభక్తి మ్రొక్కెదమయ్య వరద
భవదీయరోమకూపములందు లీనంబు లైయుండు నంబుధు లట్టియథ్వ
రాత్మక మై తనరారునీరూపంబు గానంగ రాదు దుష్కర్మపరుల

తే. కట్టినీకుఁ బ్రణామంబు లాచరింతు, మఖిలజగదేకకీర్తి దయానువర్తి
భవ్యచారిత్ర పంకజపత్రనేత్ర, చిరశుభాకార యిందిరాచిత్తచోర. 423

వ. అని వెండియు నిట్లు స్తుతియించిరి. 424

సీ. త్వక్కున నఖిలవేదములు రోమంబులయందును బర్హిస్సు లతులందు
నాజ్యంబు పాదంబులందుఁ జాతుర్హోత్రకలితంబు లగుయజ్ఞకర్మములును
స్రుక్కు తుండంబున స్రువము నాసికను నిడాపాత్ర ముదరకోటరమునందు
శ్రవణాస్యబిలములఁ జమసప్రాశిత్రముల్ గళమున నిష్టిత్రికంబు జిహ్వాఁ

తే. దగుఁ బ్రవర్గ్యము నగ్నిహోత్రమును నీదు, చర్వణంబును సభ్యావసథ్యులుత్త
మాంగమసువులుచయనములగుఁగిటేశ, యనుచునుతియించిరత్తఱియజ్ఞవిభుని. 424

వ. వెండియు ముహుర్ముహుర్భగవదావిర్భావంబు దీక్షణీయేష్టి యగునీదుదంష్ట్రలు
ప్రాయణీయం బనుదీక్షానంతరేష్టియు నుదయనీయం బనుసమాప్తేష్టియు యుష్మ
ద్ప్రీతంబు సోమంబును ద్వితీయావస్థానంబు ప్రాతస్సవనాదులు నీదుత్వఙ్మాంసాది
సప్తధాతువు లగ్నిష్టోమోక్థ్యషోడశీవాజపేయాతి రాత్రాప్తోర్యామంబు లను
సంస్థాభేదంబులును ద్వాదశాహాదిరూపంబు లైనబహుయాగసంఘాతరూపం

బులు నగుసర్వసత్రంబులు భవదీయశరీరసంధులు ససోమాసోమంబు లగు
యజ్ఞక్రతువులు నీవ మఱియును నీవు యజనబంధనంబులచే నొప్పుచుందు వది
యునుం గాక. 426

క. హవరూపివి హవనేతవు, హవభోక్తవు నిఖిలహవఫలాధారుఁడవుర్
హవరక్షకుఁడవు నగునీ, కవితతముగ నుతు లొనర్తుమయ్య ముకుందా. 427

తే. సత్త్వగుణమున సద్భక్తి సంభవించు, భక్తియుతముగఁ జిత్తంబు భవ్యమగును
హృదయపద్మంబునం దోలి నెఱుఁగఁబడిన, యట్టినీకు నమస్కారమయ్య వరద. 428

మ. అరవిందోదర తావకీనసితదంష్ట్రాగ్రావలగ్నక్షమా
ధరనద్యబ్ధినదాటవీయుతసమిద్ధస్ఫోతలం బొప్పె భా
సురకాసారజలావతీర్ణమదవచ్ఛుండాలరాడ్డంతశే
ఖరసంసక్తసపంకపంకజము రేఖం బొల్పు దీపింపఁగన్. 429

వ. మఱియును. 430

మ. చతురామ్నాయవపుర్విశేషధరచంచత్కూకరాకార నీ
సితదంష్ట్రాగ్రవిలగ్న మై ధరణి రాజిల్లెం గులాద్రీంద్ర రా
జితశృంగోపరిలగ్న మేఘముగతిం జెల్వారె విద్వజ్జనా
చితహృత్పల్వలలోల భూరమణ లక్ష్మీనాథ దేవోత్తమా. 431

సీ. సమధికస్థావరజంగమాత్మక మైనవసుమతీచక్ర మవక్రలీల
నుద్ధరింపుము కరుణోపేతచిత్తుండ వగుచు నస్మన్నాథ యయ్యె ధరణి
మాత యా కెట్లని మదిఁ దలంచెదవేనిఁ జర్చింప మాకు విశ్వమున కీవు
జనకుఁడ వగుట యుష్మత్పత్ని భూదేవి యగుట మాకును దల్లి యయ్యె నిపుడు
తే. ధరకు నీతోడఁ గూడ వందన మొనర్తు,మరణియందును యాజ్ఞికుఁ డగ్నినిలుపు
కరణి మీతేజ మీధరాకాంతయందు, నిలుప ధరణి పవిత్ర యై నెగడుఁ గావ. 432

చ. తలఁప రసాతలాంతరగతక్షితిఁ గ్రమ్మఱ నిల్పి నట్టినీ
కిలితన మెన్న విస్మయము గాదు సమస్తజగత్తు లోలిమైఁ
గలుగఁగఁ జేయు టద్భుతము గాక మహోన్నతి నీ వొనర్చు పెం
పలరినకార్యముల్ నడప నన్యులకుం దరమే రమేశ్వరా. 433

చ. సకలజగన్నియామకవిచక్షణలీలఁ దనర్చునట్టినం
దకధర తావకస్ఫురదుదారత మంత్రసమర్థుఁ డైనయా
జ్ఞికుఁ డరణిఁ హుతాశనుని నిల్పినకైవడి మన్నివాస మా
టకుఁ దలపోసి యీక్షితి దృఢంబుగ నిల్పితివయ్య యీశ్వరా. 434

చ. సలలితవేదశాస్త్రమయసౌకరమూర్తిఁ దనర్చుచుఁ రసా
తలమున నుండి వెల్వడునుదారత మేను విదుర్పఁ దత్పటో
చ్ఛలితము లైనబిందువుల సాధుతపోజనసత్యలోకవా

సుల మగు మేము దోఁగి పరిశుద్ధి వహించితిమయ్య మాధవా. 435

ఉ. విశ్వభవస్థితిప్రళయవేళలయందు వికారస్ఫూర్తి
విశ్వము నీవ యై నిఖలవిశ్వము లోలి సృజిం తు విందిరా
ధీశ్వర యీశ కేశవ త్రయీమయ దివ్యశరీర దేవ నీ
శాశ్వతలీల లిట్టి వని సన్నుతి సేయఁగ మాకు శక్యమే. 436

సి. పంకజోదర నీ వపారకర్తుండవు భవదీయకర్మాబ్ధిపార మేద
నెఱిఁగెద నని మది నిచ్చగించినవాఁడు పరికింపఁగా మతిభ్రష్టు గాక
విజ్ఞానియే చూడ విశ్వంబు నీయోగమాయాప్రయోనిధి మగ్నమాట
దెలిసియుఁ దమబుద్ధిఁ దెలియనిమూఢుల నేమన నఖలలోకేశ్వరేశ
తే. దాసజనకోటి కతిసౌఖ్యదాయకములు, విత్తకరుణాసుధాతరంగితములైన
నీకటాక్షేక్షణములచే నెఱియ మన్నుఁ, జూచి సుఖులను జేయవే సుభగచరిత.

క. అని బ్రహ్మవాదు లగుస, స్తునివర్యులు భక్తియోగమున వినమితు లై
మనమున మోదము ముప్పిరి, గొనఁ బొగడిరి ఖురవిదళితగోత్రిం బోత్రిన్. 438

ఉ. అంతట లీలఁబోలె జగదాత్ముఁడు యజ్ఞవరాహమూర్తి య
త్యంతగభీరభీషణమహార్ణవతోయసమూహమున్ ఖురా
క్రాంతముఁ జేసి క్రమ్మఱ ధరాతల మంబులమీఁద నిల్పి వి
శ్రాంతి వహింపఁ జేసి గుణశాలి దిరోహితుఁ డయ్యె నయ్యెడన్. 439

ఉ. మంగళ మైనయీకథ సమంచితభక్తిఁ బఠింప విన్న వా
రిం గరుణార్ద్రదృష్టిఁ గని శ్రీహరి సాలఁ బ్రసన్నుఁ డౌను స
త్సంగతుఁ డైనవిష్ణుఁడు ప్రసన్నుఁడు దా నగునేని వారికిన్
మంగళముల్ లభించు ననుమానము లే దది గాక వెండియున్. 440

చ. హరి నిజదాసకోటికి గుహాశయుఁ డై రమియించు పట్టిస
త్పురుషుల కిష్టవస్తుపరిపూర్ణమనోరథసిద్ధి గల్గు సు
స్థిర మగు చున్నముక్తియును సిద్ధముగాఁ జెలువారు నన్న స
స్థిరతరతుచ్ఛసౌఖ్యములు సేకుఱుటల్ మఱి చెప్ప నేటికిన్. 441

ఉ. కాన సరోజలోచను జగత్స్తవనీయకథాసుధారసం
బానినయట్టిజిహ్వా యసదన్యకథాలవణోదకంబులం
బానము సేయఁ జూచునె సుపర్వమహీజమరందపానలా
భానుభవంబు నొందుమధుప ప్రభు వేఁగునె వేఁపచెట్లకున్. 442

క. అని మైత్రేయమునీంద్రుం, డనఘుఁడు విదురునకుఁ జెప్పినట్టితెఱఁగం గ
ర్జునపౌత్రునకుఁ వ్యాసుని, తనయుఁడు వినిపించి మఱియుఁ దగ నిట్లనియెన్.

క. అని చెప్పిన మైత్రేయుని, గనుఁగొని విదురుండు వల్కఁ ఘనతర మగునా
దనుజకులాంతకుచరితము, విని తనియదు నామనంబు విమలచరిత్రా. 444

చ. సవనవరాహమూర్తికథ సర్వము నీదయ వింటి వెండియున్
వివరముగా వినం బలుకవే గుణసాంద్ర ముసీంద్రచంద్ర మా
ధవగుణకీర్తనామృతవితానముఁ గర్ణపుటాంజలిన్ వెసం
జవిఁ గొన కేల మాను జనసంతతికిన్ భవతాపవేదనల్. 445

వ. కావున. 446

సీ. శ్రీహరి యజ్ఞవరాహరూపముఁ దాల్చి మించి హిరణ్యాక్షుఁ ద్రుంచె ననుచు
నప్పుడు మునినాథ చెప్పితి నాతోడ నవ్వారాహంబు దంష్ట్రాగ్రమునను
ధరణి నెబ్బంగిని ధరియించె హరికి హిరణ్యాక్షుతోడ వైరమున కేమి
కారణ మసుర నేగతి సంహరించెఁ దా నింతయు నెఱిఁగింపు మిద్ధచరిత
తే. యనిన మైత్రేయముని విదురునకు ననియె, హరికథాకర్ణనమునఁ బెంపారునీకు
జన్మఫలసిద్ధియగుటకు సందియంబు, వలదు హరిమాయ విధికైనవశమె తెలియ.
క. అనఘాత్మ నన్ను నీ వడిగినయాకథ ధ్రువుఁడు విష్ణుకీర్తనపరత్వం
దనరిననారదు నడుగ న,తని కతఁ డెఱిఁగింప హరికథాశ్రవణమునన్. 448
తే. దండధరుఁ బెల్చ డాకాలఁ దన్ని ధ్రువుఁడు, నిందు నందును వాసికి నెక్కి నట్టి
విష్ణుసంకీర్తనం బరవిందభవుఁడు దివిజులకుఁ జెప్పె నది నీకుఁ దేటపఱుతు.
వ. ఆకర్ణింపుము. 450

మైత్రేయమహాముని విదురునకు హిరణ్యాక్షహిరణ్యకశిపులవృత్తాంతం బెఱిఁగించుట

సీ. బలిసి దక్షప్రజాపతితనూభవ దితి సంతానరుచి మానసమునఁ బొడమ
నొకనాఁడు పుష్పసాయకశరనిర్భిన్న భావయై వివశతాపమున వచ్చి
పతిసమాగమవాంఛ ప్రభవింప నిజనాథు సన్నిధి నిలిచి యస్ఖలితనియతి
నగ్నిజిహ్వాండును యజురధీశుండును నగువిష్ణుఁ దనచిత్తమందు నిలిపి
తే. తగఁ బయస్సున నగ్ని హోత్రంబు సేసి
కమలహితుఁ డస్తశైలసంగతుఁడు గాఁగ
హోమశాలాంగణమునఁ గూర్చున్నవిభునిఁ
గశ్యపునిఁ గాంచి విమలవాక్యముల ననియె. 451
చ. గజవిభుఁ డుద్ధతి న్ననఁటికంబములఁ విదళించులీలఁ జి
త్తజుఁడు ప్రసూనసాయకవితానముచేత మదీయచిత్తముఁ
గజిబిజిసేసి పెన్వగలఁ గాటీయ వెట్టగ నాథ నీపదాం
బుజములఁ గాన వచ్చితిఁ బ్రభుత్వ మెలర్పఁగ నన్నుఁ గావవే. 452
వ. అదియునుం గాక నాతోడిసవతు లెల్లను భవత్కృపావిశేషంబున గర్భాధానం
బులు వడసి నిర్భరానందంబున నుండం జూచి శోకవ్యాకులితచిత్తనై యున్న
నన్ను రక్షించుట పరమధర్మంబు నీవు విద్వాంసుండవు నియోజుంగనియర్థంబు
గలదే నీవంటిమహానుభావు లయినసత్పురుషు లార్త లైనవారికోర్కులు వ్యర్థం

బులు గా కుండఁ దీర్చుట ధర్మం బని వెండియు ని ట్లనియె. 453

క. పతిసమ్మానము వడసిన, సతులకు నభిమతపదార్థసంసిద్ధియు నూ
ర్జితయశముఁ గలిగి లోక, స్తుత మై చెలువారుచుండుఁ జూవ్వే మహాత్మా. 454

క. తనధర్మపత్నివలనను, మునుకొని తాఁ బుత్రరూపమున నుదయించుఁ
విను దీపమందు ముట్టిం,చినదీపము రెండు గావె శిఖ యొక టయ్యున్. 455

క. కావున నీయర్థమ యా,త్మా వై పుత్ర యని వేదతతులం దోల్కి
వావిరిఁ బలుకఁగ వినవే, ధీపర ననుఁ గావు మధికదీనం గరుణన్. 456

చ. వరకరుణామతిఁ దుహితృవత్సలతం దనరారునట్టిమ
ద్గురుఁ డొకనాఁడు మమ్ముఁ దనగూఁతుల నందఱఁ బిల్చి మామనో
హరు నెఱిఁగింపుఁ డిత్తుఁ గమలాననలార య టన్న నందులోఁ
బురుషవరేణ్య యేము పదుమూవ్వుర మర్మిలి నిఁ వరింపమే. 457

క. దితి యీగతిఁ గామవిమో,హితమతి బహుపవచనముల హృదీశునిఁ బలుకఁ
ధృతిఁ గృపణఁ బతివ్రత నిజ, సతిఁ గని కశ్యపుఁడు పలికె సల్లాపమునన్. 458

వ. నీవు సెప్పినయట్ల పురుషులకు నంగనలవలన ధర్మార్థకామంబులు సిద్ధించుఁ గర్ణ
ధారుండు నావచేతం బయోధిఁ గడుచుచందంబున గృహమేధి సర్వాశ్రమవా
సుల నరసిరక్షించుచు నిజాశ్రమంబున వ్యసనార్ణవంబుఁ దరియింపఁ జేయుభార్య
పురుషునందు నర్ధంబు భార్యయందు సకలగృహకార్యభారంబునుం జేర్చి పురు
షుండు నిశ్చితుం డై సుఖియించు చుండు మఱియు సితరాశ్రమదుర్జయంబు
లై నయింద్రియశత్రువర్గంబుల భార్యాసమేతుం డైనగృహస్థుండు దుర్గాధిపతి
యైనరాజు శత్రుసంఘంబుల జయించుచందంబున లీలామాత్రంబునం జయించు
నిట్టికళత్రంబునకుం బ్రత్యుపకారంబు సేయ సకలగుణాభిరాము లగుసత్పురు
షులు నూఱేండ్లకును జన్మాంతరంబులకు నైన సమర్థులు గా రనిన మముబోఁటి
వారలు సేయనోపుదు రే యైననీమనంబునంగలదుఃఖంబుదక్కఁ మని యి ట్లనియె.

తే. తరళలోచన నీవు సంతానవాంఛఁ, జేసి వచ్చితి వౌఁ గులశీలవర్త
నములు గలభార్యమనమున నమరుకోర్కిఁ,దవిలి తీర్చుట పతికిఁ గర్తవ్యమరయ.

మ. తరుణీ యొక్కముహూర్త ముండు మిది సంధ్యాకాల మిక్కాలమం
దరయఁ భూతగణావృతుం డగుచుఁ గామారాతి లీలఁ వృషే
శ్వరయానంబున సంచరించుట నభావ్యం బయ్యె నీయుగ్రవే
ళ రమింపంగ నిషిద్ధకర్మ మగు నేలా ధర్మముఁ వీడఁగన్. 461

మ. అరవిందానన వీఁడె నీమఱఁది లీలాటోపరుద్రుఁమా
చరణాంఘ్రానిలధూతపాంసుపటలచ్ఛన్నుండు ధూమ్రైకదు
ర్భరవిద్యోతితకీర్ణభీషణజటాబద్ధుండు భస్మావలి
స్ఫురుచిస్ఫారసువర్ణవర్ణుఁ డగుచుఁ భాసిల్లు నత్యుగ్రుఁ డై. 462

క. అనలసుధాకరరవిలో,చనముల వికసింపఁజేసి సమధికరోషం
బునఁ జూచుచున్న వాఁడఁదె, వనితాబంధుత్వ మరయ వలవదు సుమ్మీ. 463

క. అతనికిఁ దలపోయ హితా,హితులును సమ్మానుమ్యులును విహీనులు నతిగ
ర్హ్యులును లేరిశుఁడు సమ,మతియును నిఖిలైకభూతమయుఁ డై యుండున్.

క. కావున మదాభ్రిత భవ,ద్దేవరుఁ డని తరుణి నీమదిం జూడకు మా
దేవాదిదేవుఁ ద్రిజగ,త్పావను నిఖిలైకనేత భగవంతు హరున్. 465

వ. ఏమునుసత్పురుషులైన విజ్ఞానవంతులును భుక్తభోగంబై దూరతోన్యస్తం బైన
పుష్పమాలికయునుం బోలె నమ్మహాత్మునిచరణారవిందవందనాభిలాషిణి యైన
యవిద్యాదేవి ననుసరించి వర్తింతు మదియునుం గాక. 466

సీ. ఎవ్వనికరుణ బ్రహ్మేంద్రాదిదిక్పాలవరు లాత్మపదవైభవములఁ దనరి
రెవ్వనియాజ్ఞ వహించి వర్తించును విశ్వనేత్రి యగునవిద్య యెపుడు
నెవ్వనిమహిమంబు లిట్టి వట్టివి యని తర్కింప లేవు వేవంబు లయిన
నెవ్వని సేవింతు రెల్లవారును సమానాధికరహితుఁ డై యలరు నెవ్వఁ

తే. డట్టిదేవునిఁ ద్రిపురసంహారకరుని, నస్థిమాలాధరుండు భిక్షాశనుండు
భూతిలిప్తాంగుఁడుగ్రపరేతభూమి,వాసుఁడని హాస్య మొనరించువారుమతియు.

క. ధరణునకభోగ్యమును నిహ,పరదూరము నైనతనువు పాథేయము గా
నెఱి నమ్మి వస్త్రమాల్యా,భరణంబు లలంకరించుపామరజనులున్. 468

క. ఘననిర్భాగ్యులుగా మదిఁ, గనుమని యీరీతిఁ బ్రియకుఁ గళ్యపుఁ డెఱిఁగిం
చిన దితి గ్రమ్మలిఁ బలికెను, మనసిజసాయకవిభిన్నమానస యగుచున్. 469

క. మునుకొని లజ్జావనతవ,దనయై ప్రాణేశుకొంగుఁ దాలిమి దూలం
బెనఁగొనియె వారకామిని, యనువున వినిషిద్ధకర్మ మంబభిముఖ యై. 470

వ. ఇట్లు సేసినభార్యానిర్బంధంబునకుం దొలంగనేరక యీశ్వరునకు నమస్కారం
బొనరించి యేకాంతంబున నిజకాంతాసంగమంబు దీర్చి సంగమానంతరంబున
వార్చి స్నాతుండై ప్రాణాయామంబును జేసి విరజంబును సనాతనంబును నైన
బ్రహ్మగాయత్రి జపియించె నంత. 471

క. దితియును నిషిద్ధకర్మ, స్థితికై మదిలోన సిగ్గు చిట్లాడఁగ నా
నతవదన యగుచు నాపశు,పతివలనిభయంబు గల్గి పరమప్రీతిన్. 472

వ. కళ్యపుం గనుంగొని యిట్లనియె సమస్తభూతపతి యైనపరమేశ్వరుండు నాచేసిన
యపరాధంబు సహించి మద్గర్భపరిపాలనంబు సేయుంగాక రుద్రుండును మహా
త్ముండును స్వయంప్రకాశుండును నలంఘ్యుండును సకామజనఫలప్రాపకుండును
నిష్కామజనమోక్షప్రదుండును న్యస్తదండుండును ధృతదండుండును దుష్టశిక్ష
కుండును బరమాత్ముండును జగదంతర్యామియు నిర్గుణుండును నిష్కాముండును
భక్తసులభుండును భగవంతుండును నగునప్పరమేశ్వరునకు నమస్కరించెద

మఱియు షడ్గుణైశ్వర్యసంపన్నుండును జగద్భర్తయు వరానుగ్రహశీలుండును
నిర్దయపరిపాల్యమధూరక్షకుండును సతీదేవీపతియు నైనయీశ్వరుండు
నన్ను రక్షించుం గాత మని సన్నుతించి. 473

క. అర్భకులు లేని దగుటను, గర్భము నిజనాథువలనఁ గమలానన కా
విర్భూత మైనఁ గర్త వి,నిర్భరపరితోష మాత్మ నెలకొని యుండెన్. 474

వ. అంతఁ గళ్యపుండు దత్కాలసముచితసంధ్యావందనంబులు దీర్చి. 475

క. ఆచెలికి గర్భచిహ్నము, లేచినఁ బరితోష మాత్మ నేపారక మా
రీచుండు నిజతలోదరిఁ, జూచి యకర్మమున కాత్మ సుక్కుచుఁ బలికెన్. 476

మ. సతి నీ వేగతి నింద కోడక మనోజాతేక్షుకోదండని
ర్దళితానారాచపరంపరాహతవిశీర్ణస్వాంత వై పాపసం
గతి లజ్జాభయధర్మముల్ విడిచి దుష్కాలంబునందే రమిం
చితి బల్మి వెలయాలికైవడిని దుశ్శీలక్రియాలోలతన్. 477

వ. అట్లగుటం జేసి. 478

క. సతి విను భూతగణప్రే,రితు లై రుద్రానుచరులు పృథుశక్తిసమ
న్వితు లుగ్రకర్మ లతిశౌ,ర్యతములు భద్రానుభద్రు లనునామములన్. 479

క. పరఁగినదరోద్ధతు లిద్దఱు గొడుకులు నీకుఁ బుట్టి ధరణికి ద్రేఁ గై
నిరతము బుధజనపీడా,పరులై వర్తింతు రాత్మబలగర్వమునన్. 480

తే. అట్టిదుష్కర్ములకును మహాత్ము లలిగి, విశ్వవిదుఁ డైనహరికిని విన్నవింప
నతఁడు కోపించి హరి కులిశాయుధమున, గిరుల నటికినగతి వారి ధరణిఁగూల్చు.

క. అని కళ్యపుఁ డెఱిఁగించిన, విని దితి భయమంది చాల విహ్వలమతి యై
తనహృదయేశుముఖాబ్జముఁ, గనుఁగొని యిట్లనియె విగతకౌతుక యగుచున్.

చ. ధర సుజనాపరాధు లగుతామసచిత్తుల కెందు నాయువ్రక్
సిరియు నశించి పోవు మృతి సేకురు శత్రులచేత నింత యా
నరయఁగ నిక్కువంబు భవదాత్మజు లార్యుల కెగ్గు సేయ భూ
సురులక్రుద్ధాగ్ని పాల్పడక శోభన మా హరిచేతిపంచతన్. 483

చ. అనవుడుఁ గళ్యపుండు గమలానన కిట్లను నింతి నీవు చే
సినవిపరీతకర్మమునఁ జేకురె నిట్టియవస్థ దీనికిఁ
మనమునఁ దాప మొందకుము మాధవుపాదసరోజయుగ్మచిం
తనమునఁజేసియుఁ ననుముదంబునఁ గొల్చుటఁ జేసియుం దగన్. 484

తే. రమణి నీసుతులందు హిరణ్యకశిపు,వలన నుదయించువారిలోపల ముకుంద
పదసరోజాతవిన్యస్తభావుఁ డైన, తనయుఁ డుదయింపఁ గలఁ డతిథార్తికుండు.

వ. మఱియును. 486

క. ఘనపుణ్యుం డన్వయపా,వనుఁ డగునప్రాణ్యతనునివరకీర్తిలతల్

వనజభవాండోదర మెల్లను నిండఁగఁ బర్వు బుధలలాముం డగుటన్. 487

తే. వామలోచన వినుము దుర్వ్వర్ణ హేమ, మగ్ని పుటమునఁ బరిశుద్ధ మై వెలుంగు
నట్లు దుష్టాత్మసంభవుఁ డయ్యు వంశ,పావనుం డగు హరిపాదభక్తుఁ డగుట.

తే. అంచితాష్టాంగయోగక్రియాకలాపు, లైనయోగీశ్వరులు నమ్మహానుభావు
నతులశీలస్వభావవిజ్ఞానసరణిఁ, దామఁ జరియింప నాత్మలఁ దలఁతు రెపుడు.

ఉ. ఆమహితాత్మకుండు సుగుణాంబుధి భాగవతోత్తముండు ల
క్ష్మీమహిళాధినాథుఁ దులసీదళదామము బాసేసు నాత్మహృ
త్పామరసంబునందుఁ బ్రమదంబున నిల్పి తదన్యవస్తువుం
దా మదిలో హసించు హరిదాస్యవిహారవినిశ్చితాత్ముఁ డై. 490

వ. అట్టి నీపౌత్రుండు. 491

సీ. మహిత దేహాద్యభిమానంబు దిగనాడి చిరతరాలంపటశీలుఁ డగుచుఁ
బరసమృద్ధికి నాత్మఁ బరితోషమందుచుఁ బరదుఃఖమునకుఁ దాపమును బొందు
నీవిశ్వ మంతయు నేవిభుమయ మని యెన్వనికరుణచే నెఱుఁగ నయ్యె
నట్టియీశ్వరునిఁ దా నాత్మసాక్షిగ మోద మడరంగఁ జూచు ననన్యదృష్టి
తే. నతినిదాఘోగ్రసమయంబునందు నిఖిల, జంతుసంతాపమడఁగించుచంద్రమాడి
నఖిలజగములదుఃఖంబు లపనయించు, రూఢి నాతఁ డజాతవిరోధి యగుచు. 493

వ. మఱియు హరిధ్యాననిష్ఠాగరిష్ఠుం డగు నమ్మహాభాగవతాగ్రగణ్యుండు. 493

క. విమలాంతరంగబహిరం,గములను స్వేచ్ఛానురూపకలితుం డగునా
కమలాధీశ్వరకుండల, రమణీయముఖంబుఁ జూచుఁ బ్రమదం బెసఁగన్. 494

తే. మఱియు నీవిశ్వమాహారిమయముగాఁగ, మనములోఫలఁదలఁచు నమ్మునిభుండు
మనుమహత్తులలోన నీమనుమఁడధికుఁ, డనఁగనుతికెక్కునంచుఁగశ్యపుఁడువలుక.

క. విని తనతనయులు మధుసూ,దనుచే హతులగుదు రనుచుఁ దనమనుమఁడు స
జ్జనసుతభాగవతుం డగు, వసుచు మదిం జాలదుఃఖవార్ష ము లొదవన్. 496

వ. ఉండునంత నాదితియుఁ గశ్యపవీర్యసంభృతం బైనగర్భంబు దుర్భరతేజోభిరా
మంబును నన్యతేజోవిరామంబును దినదినప్రవర్ధమానంబును నై నివ్వటిల్ల
నిజోదరస్థితు లైనకుమారు లమరదమను లైవర్తింపఁగల రని చింతించుచు
గర్భంబు శతవర్షంబులు ధరియించి యున్నయనంతరంబ. 497

ఉ. ఆదితిగర్భమందు రుచిరాకృతితో నొకతేజ మన్యతే
జోదమలీల వెల్వడి వసుంధరయుఁ గగనంబు నిండి సం
చ్ఛాదితపద్మబాంధవనిశాకరదీప్తులు గల్గి సూచికా
భేదమహోగ్రసంతమసభీషణ మైన భయాకులాత్ములై. 498

చ. అమరగణంబు లెల్లఁ గమలాసనుపాలికి నేఁగి తత్పదా
బ్జములకు మ్రొక్కి యరజలులు ఫాలములం గదియంగఁజేర్చి చి

త్తముల భయంబు సంభ్రమముఁ డా రొ కొన నిట్లని విన్నవించి రో
యమరకులాగ్రగణ్య దురితార్ణవతారణ సృష్టికారణా. 499

ఉ. నీవు చరాచరప్రచయనేతవు ధాతవు సర్వలోకపా
లావళిమౌళిభూషణుఁడ వంచితమూ ర్తిని దేవదేవ వా
ణీవర యీాయజాండమున నీవు నెఱుంగనియర్థ మున్న దే
భావమునం దలంపుము విపన్నుల మమ్ము భవత్ప్రపన్నులన్. 500

వ. దేవా కార్యరూపం బగుచేతనాచేతనాత్మకప్రపంచంబునకుఁ గారణుండ వైననీ
చేత సమస్తభువనంబులును సృజియింపఁబడియె నీవు సర్వభూతాత్మభావవిదుం
డవు లోకనాథశిఖామణిభూతుండవు విజ్ఞానవీర్యుండ వవిద్యంజేసి యిట్టిసృష్టి
రూపంబు నొందితి గృహీతరజోగుణుండవు నీయందుఁ బ్రపంచంబు లీనం బై
యుండు సుపక్వయోగంబు నొంది నిష్కామము లై ధ్యానంబున ని న్నరయుచు
నిర్జితశ్వాసేంద్రియాత్ము లై భవత్ప్రసాదంబు వడసినవారలకుం బరాభవంబు
లెక్కడి వెవ్వనివాగ్జాలంబులచేఁ బాశబద్ధంబు లై పశువులచందంబున నిఖిల
జీవులు వర్తింతు రట్టినీకు నమస్కరించెద మహోరాత్రవిభాగాభావంబున లుప్త
కర్మంబు లగులోకంబులకు నేమంబు గావింపుము శరణాగతుల మైనమమ్ము నతి
శయకరుణారసపరిపూర్ణంబు లగుకటాక్షంబుల నీక్షించి రక్షింపుము కశ్యపు
వీర్యంబు దితిగర్భంబుననుండి సకలదిగ్వలయంబు నాక్రమించి దారువందు
వహ్నిచందంబున లీనం బై ప్రవర్ధం బగుచున్నదని విన్నవించిన బృందారక
సందోహంబులకు నానందంబు గందళింప నరవిందనందనుం డి ట్లనియె. 501

సనకసనందనాదులు వైకుంఠమున కరుగుట

క. గీర్వాణులార యుష్మ, త్పూర్వజు లాత్మేయసుతులు పుణ్యులు విచర
న్నిర్వాణులు సనకాదులు, సర్వంకష శేముషీవిచక్షణు లెందున్. 502

క. వారలు నిస్సృహు లగుచు న, వారణ భువనంబు లెల్ల వడిఁ గ్రుమ్మరుచున్
ధీరు లొకనాఁడు భక్తి, శ్రీరమణీశ్వరపదాబ్జసేవానిరతిన్. 503

చ. చని చని కాంచి రంత బుధసత్తము లంచితనిత్యదివ్యశో
భనవిభవాభిరామముఁ బ్రసన్నజనస్తవనీయనామమున్
జననవిరామమున్ సుజనసన్నుతభూమము భక్తలోకపా
లనగుణధామమున్ బరలలామముఁ జారువికుంఠధామమున్. 504

ఉ. ఆమహనీయపట్టణమునందు వసించెడువార లాత్మని
ష్కామఫలంబె సత్ఫలముగాఁ దలపోసి ముముక్షుధర్ము లై
శ్రీమహిళాధిపాంఘ్రిసరసీరుహపూజ లొనర్చుచున్ మహో
ద్దామతదీయరూపములఁ దాల్చి సుఖించుచు నుందు రెప్పుడున్. 505

చ. విగతరజస్తమోగుణుఁడు విశ్రుతచారుయశుండు శుద్ధస

త్త్వగుణుఁ డజుం డనాది భగవంతుఁ డనంతుఁ డనంతశక్తియున్
నిగమచయాంతవేద్యుఁడు వినిశ్చలనిర్మలధర్మమూర్తియు
న్నగువారిపేరఁ బెం పెసఁగు నన్నగరోపవనమ్ము లిమ్ములన్. 506

వ. మఱియుఁ గైవల్యంబు మూర్తిభవించిన తెఱంగునం బొలుపారుచు నై శ్రేయస
నామంబున నభిరామం బై సతతంబును సకలర్తుధర్మంబులు గలిగి యర్థిజనంబుల
మనంబుల ఘనంబులుగ నీరిక లెత్తినకోరికలు సారికలు గొన నొసంగుచు నితర
తరురహితంబులును గామదోహనసహితంబులును బుష్పఫలభరితంబులును నై
తనర్చుసంతానవనసంతానంబులు సమంచిత వసంత సమయ సౌభాగ్య నంపదభి
శోభితవాసంతికాకుసుమవిసరపరిమళమిళిత గళిత మకరందలలితామోదముదిత
హృదయులై యఖండతేజోనిధి యగుపుండరీకాక్షుచరిత్రంబు లుగ్గడింపలేకఖండి
తజ్ఞానులయ్యును నిరతిశయవిషయసుఖానుభవకారణం బగుట నిందిరాసుందరీ
రమణచరణసేవావిరమణకారిత్వై యున్న దని తలంచి తద్గంధప్రాపకగంధవహు
నిం దిరస్కరించి నారాయణభజనపరాయణు లై చరియించుసుందరీయుక్తు లైన
వైమానికులును వైమానికమానసోత్సేకంబుగం బారావత హంస సారస శుక
పిక చాతక తిత్తిరి మయూర రథాంగముఖ్య విహంగకోలాహలవిరామంబుగా
నరవిందనయనకథాగానంబు లనూనంబులుగా మెరయ మదవదిందిందిర
సందోహకలితపుష్పవల్లీమతల్లికలును నకుంఠితచరిత్రుం డైనవికుంఠనిలయుని
కంఠంబునం దేజరిల్లువిలసితతులసీదామంబుం గనుంగొని యాతులసీదామంబు
హరిమంగళగళవిగ్నం బైయుండుసౌభాగ్యంబు వడయుట కేమితపంబు
గావించెనో యని బహూకరించుచందంబున నొప్పుచందనమందారకుందారవింద
పున్నాగనాగవకుళాశోకకురవకోత్పల పారిజాతాదిప్రసూనమంజరులును మంజ
రీపుంజరంజితనికుంజంబులయందు నుత్తుంగపీనకుచభారాకంపితమధ్యంబులుఁ
గటితటఘటితకనకమేఖలాకలాపనినదోపలాలిత నీలదుకూలశోభిత పృథునితంబ
భరాలసయానహసితకలహంసమయూరగమనంబులు నసమశరకుసుమశరవిల
సితంబు నపహసించునయనకమలంబులుం గలిగినసుందరీసందోహంబులు దగిలి
కందర్పకేళీవిహారంబుల నానందంబునొందక ముకుందుచరణారవిందసేవాపరి
లబ్ధమరకతవైడూర్యహేమమయవిమానారూఢులై హరిదాసులు విహరించు
పుణ్యప్రదేశంబులును నిందిరాసుందరిత్రైలోక్యసౌందర్యఖని యైనమనోహర
మూర్తి ధరియించి రమణీయరణితమణినూపురచరణారవింద యై నిజహృద
యేశ్వరుం డైనసర్వేశ్వరునిమందిరంబునం జాంచల్యదోషరాహిత్యంబుగ
వర్తింపం గరకమలభ్రమణీకృతలీలాంబుజాత యై తననీడ కాంచనస్ఫటికమయ
కుడ్యప్రదేశంబులం బ్రతిఫలింపశ్రీనికేతనుని నికేతనసమ్మార్జనకైంకర్యంబ
పరమధర్మం బని తెలుపుచందంబునం జూపట్టుచు నిజవనంబునం దనరుసార

భాభి రామంబు లగుతులసీదళదామంబుల నాత్మనాయకునిచరణారవిందంబుల నర్పించుచు నొసలిమృగమదపు టసలున మసలుకొని తుంపెసలాడుకురులను లలితతిలప్రసూనరుచిరాభనాసం దనరుమోముఁదామర విమలసలీలంబులఁ బ్రతి బింబింప నిజమనోనాయకుచేతం జుంబితం బగుటగాఁ దలంచి లజ్జావనతవదన యై యుండం జేయుప్రవాళలతికాకులంబు లైనకూలంబులు గలనడబావులును గలిగి పుణ్యంబునకు శరణ్యంబును ధర్మంబునకు నిర్మలస్థానంబును సుకృతమూలంబునకు నాలవాలంబును నయి పొలుపొందు చుండు. 507

చ. హరివిముఖాత్ము లన్యవిషయాదృతచిత్తులుఁ బాపవర్తులు
న్నిరయనిపాతహేతువును నింద్యచరిత్రము నైనదుష్కథా
నిరతిఁ జరించువారలును నేరరు పొందఁగ నిందిరామనో
హరచరణారవిందభజనాత్ము లుండెడుగొంది నారయన్. 508

వ. వెండియు. 509

చ. హరిఁ బరమేశు గేశవు ననంతు భజింపఁగ ధర్మతత్త్వధీ
పరిణతిసాధనం బగుస్వభావముఁ దాల్చినయట్టిమర్త్య లా
సరసిజనేత్రు మాయను భృశంబుగ మోహితు లై తదంఘ్రిపం
కరుహము లర్థిమైఁ గొలువఁ గానమిఁ బొందరు తత్పదంబునన్. 510

చ. మఱియు సరోరుహోదరునిమంగళదివ్యకథానులాపని
ర్భరపరితోషబాష్పకణబంధురచారుకపోలగద్గద
స్వరపులకీకృతాంగులగువారలు నిస్సృహచిత్తు లత్యహం
కరణవిదూరు లుందురు సుకర్తులయుండెడిపుణ్యభూములన్. 511

వ. అందు. 512

మ. వరవైకుంఠము సారసాకరము దివ్యస్వర్ణశాలాంకగో
పురహార్మ్యావృత మైనతద్భవన మంభోజంబు దన్మందిరాం
తరవిభ్రాజితభోగి గర్ణిక తదుద్యద్భోగపర్యంకమం
దిరవొందఁ వసియించుమాధవుఁడు దా నేపారుభృంగాకృతిన్. 513

వ. అంత. 514

మ. హరిచేఁ బాలిత మైనకాంచనవిమానారూఢ మైనట్టిస
త్పురుషానీకముచేఁ దనర్చి విభవాపూర్ణప్రభావోన్నతిం
గరమొప్పారుతదీయధామము జగత్కల్యాణమూర్తుల్ మునీ
శ్వరు లర్థిఁ నిజయోగశక్తిఁ బరితుష్టస్వాంతు లై చెచ్చెరన్. 515

వ. డాయం జని. 516

చ. మరకతరత్నతోరణసమంచితకుడ్యకవాటదేహళీ
విరచితషట్పదశ్రేణి లరవిందదళాక్షువిలోకనోత్సవా

దరమతి నన్యముం గనక దాఁటి యనంతరకక్ష్యయందు ని
ద్దఱను దదీయపాలుర నుదారసమానన యోవిశేషులన్. 157

సీ. కాంచననవరత్నకటకాంగుళీయకహారకేయూరమంజీరధరులఁ
గమనీయసౌరభాగతమత్తమధుకరకలితసద్వనమాలికావిరాజి
తోరస్థలుల గదాయుతులను ఘనచతుర్బాహుల నున్నతోత్సాహమతుల
నారూఢరోషానలారుణితాక్షుల భూలతాకౌటిల్యఫాలతలుల
తే. వేత్రదండాభిరాముల వెలయునమ్ము
కుందశుద్ధాంతమందిరాలిందభూమి
నున్న యిద్దఱు సనకాదియోగినరులు
సూచుచును వృద్ధు లయ్యు నాసుభగమతులు. 518

క. ధీరతఁ బంచాబ్దములకు, మారకు లై కానఁబడుచు మనమున శంకం
గూరక చతురాత్మకు లని, వారితగమనమున డాయ వచ్చిన నెదురన్. 519

క. శ్రీలలనేశ్వరదర్శన, లాలసు లై యేఁగుబుధలలామముల నతిను
శ్లీలతఁ దద్వచనప్రతి, కూలమతిం బోవ కుండఁ గుటిలాత్మకు లై. 520

క. వారించిన వారలు బృం,దారకు లీక్షించు చుండ దారుణపటురో
షారుణితాంబకు లై రొద, వారించుచు వారు నచటివారును వినఁగన్. 521

వ. ఇ ట్లనిరి. 522

చ. పరము ననంతు భక్తపరిపాలు సుహృత్తము నిష్టు నీశ్వరే
శ్వరు భజియింపఁ గోరి యనివారణ నిం దరుదేర నిచ్చలుఁ
భరితముదాత్ము లై కొలువఁ బాయక తద్భజనాంతరాయత
త్పరమతి మాకు నిప్పు డరిపడ్డదురాత్ముల నేఁడు గంటిరే. 523

వ. అని మఱియు సనకసనందనాదు లిట్లనిరి మీమనంబులస్వామిహితార్థంబై నిష్క
పటవర్తనుల మైనమాబోటులఁ గుహకవృత్తి గలయితరజనంబులు భగవత్పద
నంబుఁ బ్రవేశింతురో యనుశంకంజేసి కొందఱుం బ్రవేశింపంజేయుటయుఁ గొం
దఱు వారించుటయు దౌవారికస్వభావం బని వారింపం దలంచితిరేనిఁ బ్రశాంత
దివ్యమంగళవిగ్రహుండును గతవిగ్రహుండును భగవంతుండును విశ్వగర్భుం
డును నైనయీశ్వరుండు ప్రాప్యంబును బ్రాపకంబును బ్రాప్తియు ననుభేదశూ
న్యుండు గావునమహాకాశంబునందు ఘటపటాద్యాకాశంబులు వేఱు లేకయేకం
బై తోఁచుచందంబున విద్వాంసు లగువా రమ్మహత్తుని సకలాత్మభేదరహితునిం
గాఁ బొడగందు రదియునుం గాక లోకంబునందు రాజులు సాపరాధులైనకిం
కరజనంబుల నాజ్ఞాపించుచందంబున నీశ్వరుండు దండించునో యనుభయంబు
నంజేసి వారించితి మని తలంచితిగేని భూసురవేషధారుల మైనమాకునువైకుం
ఠనాయకుం డైనసర్వేశ్వరునకు భేదంబు లే కుండుటంజేసి శంక నేయం బని

లే ది ట్లగుట యెటేంగి మందబుద్ధులరై మమ్ము వారించినయనుచితకర్మ లగు
మీరలు మదీయశాపా ర్హు లగుదురు గావున భూలోకంబునం గామక్రోధ
లోభంబులనుశత్రువులు బాధింపం బుట్టుం డని పలికిన. 524

క. వారలు విని తమమనముల, భూరిస్ఫుటచండకాండపూగంబులచే
వారింపశానిభూసుర, దారుణవాక్యముల కులికి తల్లడపడుచున్. 525

క. పరితాపంబును బొందుచు, సరసిజలోచనునిభటులు సనకాదిమునీ
శ్వరులపదాంబుజములకుం, గరమర్థిక్రమ్మొక్కి నిటలఘటితాంజలు లై. 527

వ. ఇ ట్లనిరి. 527

మ. వరయోగీశ్వరులార మమ్ము మది నొవ్వ్ మీర లి ట్లన్న ని
ష్ఠురవాక్యంబుల కింక మామనముల శోకింపఁగా రాదు స
త్పురుషశ్రేణిఁ బరాభవించినవృథాభూతాత్ములక మమ్ము మా
దురితం బింతకుఁ దెచ్చె మీఁద శుభముం దూకొందు మే మారయన్. 528

వ. అది యె ట్లంటి రేని. 529

ఉ. మీకరుణావలోకనసమేతులఁ గా మము, జేయఁ జిత్తముల్
దూకొనెనేని మాచనవుఁ ద్రోయక యీఁ దగు లోభమోహాముల్
గైకొని పుట్టుచోట నవకఁజదళాక్షునినామవిస్మృతిం
బైకొనకుండ దానని శుభం బగు మీఁదిమదీయజన్మముల్. 530

వ. అనుసమయంబున. 531

మ. హరి సర్వేశుఁ డనంతుఁ డాకలకలం బాలించి పద్మాలయా
సరసాలాపవినోదసౌఖ్యరచనల్ సాలించి శుద్ధాంతమం
దిరమాణిక్యసుదేహళుల్ గడచి యేతెంచెం బ్రసన్నార్తిసం
హరుఁడై నిత్యవిభూతిశోభనకరుం డై మానితాకారుఁడై. 532

వ. మఱియును. 533

చ. శరనిధికన్యకామణియు సంభ్రమమొప్పఁగఁ దోడ రా మనో
హరనిజలీలమైఁ బరమహంసమునీశ్వరవంద్యపాదపం
కరుహములక విసూత్నమణికాంచననూపురమంజుఘోషముల్
వరుసఁ జెలంగ నార్యజనవంద్యుఁడు యోగిజనైకసేవ్యుఁ డై. 534

చ. కరమణిహేమకంకణనికాయఝణంకృతు లుల్లలిల్ల న
చ్చర లిడుహంసపక్షసితచామరగంధవహోచ్చలత్పతా
కరరుచిరాతపత్రసుభగప్రవిలంబితహారవల్లరీ
సరసగళత్తుషారకణజాలవిరాజిత మంగళాంగుఁ డై. 535

వ. మఱియును. 536

సీ. నిఖిలమునీంద్రవర్ణితసస్మితప్రసన్నాననాంబుజముచే నలరువాఁడు

విశ్రుతస్నేహార్ద్రవీక్షణనిజభక్తజనగుహాళయుఁ డనఁ దనరువాఁడు
మానితశ్యామాయమానవక్షమున నంచితవైజయంతి రాజిల్లువాఁడు
నతజనావనకృపామృతతరంగితము లై భాసిల్లులోచనాబ్జములవాఁడు
తే. నఖలయోగీంద్రజనసేవ్యుఁ డైనవాఁడు
సాధుజనముల రక్షింపఁ జాలువాఁడు
భువనచూడావిభూష లై భూరిమహిమ
మించువైకుంఠపురము భూషించువాఁడు. 537

సీ. కటివిరాజితపీతకౌశేయశాటితో వితతకాంచిగుణద్యుతి నటింప
నాలంబికంఠహారావళిప్రభలతోఁ గౌస్తుభరోచులు గ్రందుకొనఁగ
నిజకాంతిజితతటిద్వ్యాజకర్ణకుండలరుచులు గండద్యుతుల్ ప్రోదిసేయ
మహనీయనవరత్నమయకిరీటప్రభానిచయంబు దిక్కుల నిండఁ బర్వ
తే. వైనతేయాంసవిన్యస్తవామహస్త, కలితకేయూరవలయకంకణము లొప్ప
నన్యకరతలభ్రమణిక్రతానుమోద, సుందరాకారలీలారవింద మమర. 538

వ. మఱియుఁ జరణారవిందమంజుకింజల్కపుంజప్రభారంజిత తులసీమరందబంధుర
గంధానుబంధసుగంధిగంధవహాస్వాదకలితసేవాతత్పరు లై చనుదెంచుయోగీం
ద్రులకు మానసానందకారియు బహిర్గతకరణాంతర్గతకరణపరితోషప్రకీర్ణరోమాంచ
రుచిదాయకంబును బ్రభావూర్తియుక్తంబును నగుమూర్తితోడ నిజసౌందర్య
వరకళావినిర్జితశ్రీరమణిసౌందర్యభాసమానుం డగుచుఁ బాదచారియై యఖిల
విశ్వగురుం డైనసర్వేశ్వరుండు వేంచేసె నప్పుడు. 539

చ. స్థిరశుభలీల నట్లరుగుదెంచినయవ్విభువిద్రుమారుణా
ధరనవపల్లవస్ఫురదుదంచితకుందరుచిస్మితైకసుం
దరవదనారవిందము ముదంబునఁ దప్పక చూచి యమ్మునీ
శ్వరులు నిజాత్మలం దనివి సాలక వెండియుఁ జూచి రిమ్ములన్: 540

చ. సునిశితభక్తిఁ దమ్ముఖముఁ జూచిన చూడ్కులు ద్రిప్పలేకయుం
గనుఁగొని రెట్టకేలకు నకల్మషభక్తవిధూతఖేదముల్
మునిజనచిత్తమోదములు ముక్తినివాసకవాటభేదముల్
వినుతవినూత్ననూపురిత వేదము లమ్మహనీయుపాదముల్. 541

చ. కని నఖపద్మరాగమణికాంతివిభాసితపాదపద్మము
ల్మనములయందుఁ గీల్కొలిపి లబ్ధమనోరథయుక్తులై పునఁ
పునరభివందనంబులు విభూతి దలిర్ప నొనర్చి యోగమా
ర్గనిరతచిత్తులుఁ వెదకి కానఁగ లేనిమహానుభావునిన్. 542

క. మానసమున నిలిపి త,ద్ధ్యానాస్పదుఁ డైనవానిఁ దత్త్వజ్ఞులకుం
గాన నగువాని భక్తజ,నానందకనైకమూర్తి నలరినవానిన్. 543

వ. మఱియుం జక్షురింద్రియగ్రాహ్యం బగుదివ్యమంగళవిగ్రహంబు ధరియించి
యున్నపురుషోత్తము నుదాత్తతేజోనిధిం జూచి సనకాదు లిట్లని స్తుతియించిరి.

సనకాదులు నారాయణదేవుని స్తుతించుట

చ. వనజదళాక్ష భక్తజనవత్సల దేవ భవత్సుతుండు మ
జ్జనకుఁడు నైనపంకరుహజాతుఁడు మాకు రహస్యమొప్పఁ జె
ప్పినభవదీయమంగళగభీరపరిగ్రహవిగ్రహంబు మే
మనయముఁ జూడఁ గంటిమి కృతార్థుల మైతగ మంటి మీశ్వరా. 545

సీ. దేవ దుర్జనులకు భావింప హృదయసంగతుఁడ వై యుండియుఁ గానఁబడవు
కడఁగి నీదివ్యమంగళవిగ్రహంబునఁజేసి సమంచితాశ్రితుల నెల్ల
జేకొని సంప్రీతచిత్తులఁగాఁ జేయు దతిశయకారుణ్యమతిఁ దనర్చి
కమలాక్ష సర్వలోకప్రజాధిప భవదనుసరణాభిలాషానులాప

తే. విదితదృఢభక్తియోగప్రవీణు లగుచు, నర్థిమై వీతరాగు లైనట్టియోగి
జనమునఁగపంకజాతనిషణ్ణమూర్తి, వని యెఱుంగుదురయ్య నిన్నాత్మవిదులు.

క. యుక్తిం దలఁప భవద్వ్యతిరిక్తము లైనట్టియితరదృఢకర్మంబుల్
ముక్తిదము లయిన నీపద,భక్తులు దత్కర్మములను బాటింప రిలన్. 547

ఉ. కావునఁ గీర్తనీయగతకల్మషమంగళతీర్థకీర్తిసు
శ్రీవిభవప్రశస్తసుచరిత్రుఁడ వైనభవత్పదాబ్జసే
వావిమలాంతరంగబుధవర్గ మనర్గళభంగి నన్యముఁ
భావమునం దలంచునె కృపాగుణభూషణ పాపశోషణా. 548

చ. పరమతపోవిధూతభవపాపుల మై చరియించుమాకు నేఁ
డరయ భవత్పదాశ్రితుల కల్గి శపించిన భూరిదుష్కృత
స్ఫురణ నసత్ప్రతికపరిభూతుల మై నిజధర్మహాని గా
నిరయము నొందఁగా వలసె నేరము వెట్టక మమ్ముఁ గావవే. 549

చ. కర మనురక్తి షట్పదము గ్రమ్రసుగంధమరందవాంఛచేఁ
దరమిడి శాతకంటకవృతస్ఫుటనవ్యతరప్రసూనమం
జరులను డాయుపోల్కిని భృశంబగువిఘ్నములక్ జయించి నీ
చరణసరోజముల్ గొలువ సమ్మతి వచ్చితిమయ్య కేశవా. 550

చ. అలరుభవత్పదాంబుజయుగార్పితమై పొలుపొందునట్టియీ
తులసి పవిత్ర మైనగతిఁ దోయజనాభ భవత్కథాసుధా
కలితము లైనవాక్కుల నకల్మషయుక్తిని విన్నఁ గర్ణముల్
విలసితలీలమై భువిఁ బవిత్రము లై విలసిల్లు మాధవా. 551

చ. మహితయశోవిలాసగుణమండన సర్వశరణ్య యింద్రియ
స్పృహలకుఁ గానరాక యతసీకుసుమద్యుతి నొప్పుచున్ననీ

సహజశరీర మిప్పుడు భృశంబుగఁ జూచి మదీయదృక్కు లిం
దహహా కృతార్థతం బొరసె నచ్యుత మ్రొక్కెద మాదరింపవే. 552

క. అని సనకాదులు దత్పద,వనజములకు మ్రొక్కి భక్తివశమానసు లై
వినిపించిన గోవిందుఁడు, మునివరులం జూచి పలికె ముదితాత్ముం డై. 553

వ. ఈయిరువురు జయవిజయాభిధానంబులు గలమదీయద్వారపాలకులు వీరు మిమ్ముం గైకొనక మదీయాజ్ఞాతిక్రమణు లయి చేసినయపరాధంబునకుఁ దగిన దండంబు గావించితి రది నాకు నభిమతం బయ్యె నదియునుం గాక భృత్యవర్గంబు సేయునపరాధంబు స్వామిదియ కాన యీతప్పునకు మాననీయుండ నైననన్ను మన్నించి ప్రసన్ను లగుదురు గాక యని వెండియు ని ట్లనియె- 554

చ. తనువునఁ బుట్టిసట్టిబెడిదం బగుకష్టకుహాగదంబుచే
వనరి తదీయచర్మము వివర్ణత నొందినరీతి భృత్యు లో
ప్పనిపని సేసినఁ విభులు బంధురచారుయశంబుఁ బేరుఁ బెం
పును జెడి పోయి దుర్యశముఁ బొందుచు నుందురు విష్టపంబులన్. 555

చ. అలవడ నాకు మీవలన నబ్బినతీర్థసుకీర్తనీయస
ల్లలితవినిర్మలామృతవిలాసయశోవిభవాభిరామ మై
వెలయువికుంఠనామ మపవిత్రమనశ్శ్వపచాధమాదిలో
కులచెవి సోకఁ తత్క్షణమ కోరి పవిత్రులఁ జేయు వారలన్. 556

తే. అట్టినేను దలంప మీయట్టిసాధు,జనుల కపకార మర్థిఁ జేసిన మదీయ
బాహుసము లైనఁ ద్రుంతు నుత్సాహలీల, నన్న నితరుల మీమ్రోల నెన్న నేల.

క. ధరణిసురోత్తమసేవా, పరిలబ్ధం బయినయట్టిపాతకనాశం
కరనిఖిలభువనపూత,స్ఫురితాంఘ్రిసరోజతోయములు గలనన్నున్. 558

క. అలఘుమతి విరక్తునిఁ గాఁ, దలఁపక నిజశుభకటాక్షదామకకలితా
ఖిలసంపద్వైభవశ్రీ, లలనారత్నం బురస్థలంబును జెందెన్. 559

చ. క్రతువులు సేయుచో శిఖిముఖంబున వేలుచునట్టితప్తృత
ప్లుతచరుభక్షణ ముదముఁ బొందదు నిస్పృహధర్మమార్గసం
గతుఁ డగుభూసురోత్తమముఖంబున వేడ్క భుజించునయ్యవి
స్తృతకబళంబునఁ మనము తృప్తి వహించినరీతి నిచ్చలున్. 560

సీ. సతతంబు నప్రతిహతయోగమాయావిభూతిచేఁ బ్రఖ్యాతిఁ బొందు నేను
నేమహీసురులసమిద్ధనిర్మలపాదనలినరజోవితానములు భక్తి
హాటకనవరత్నకోటీరమునఁ దాల్తు నట్టినాచరణాంబుజాంబువులను
దనిలి ధరించి సవ్యగిపవిత్రాత్ము లై ధర్తిఁ జంద్రావతంసాదిదేవ

తే. చయము లెవ్వాఁడు బ్రాహ్మణజనులు దమకు
నపకృతుల్ సేసిరేని మా జిలుగఁ డతఁడు

విప్రులను నన్నుఁ గాఁగ భావించు నతఁడు
ధర్మపద్ధతి నాప్రియతముఁడు వాఁడు. 561

ఉ. గోవితతిఁ ధరాదివిజకోటిని నిన్నును దీనవర్గముఁ
వావిరి భేదబుద్ధిఁ గనువార లధోగతిఁ బొంద నందు నా
శీవిషరోషవిస్ఫురణఁ జెంది కృతాంతభటుల్ మహోగ్రగృ
ధ్రావలివోలెఁ జంచువుల నంగము లుద్ధతిఁ జింతు రెప్పుడున్. 562

చ. ధరణిసురోత్తముల్ బహువిధంబులఁ దమ్ముఁ బరాభవించినఁ
దరహసితాస్యులై యతిముదంబున నిచ్చలుఁ బూజ సేయుచుఁ
సరసవచోవిలాసముల సన్నుతి సేయుచుఁ దండ్రి నాత్మజుల్
గర మనురక్తిఁ బిల్చుగతిఁ గైగొని పిల్చినవారు నాసముల్. 563

క. విసుఁ డయ్యనఘుచరిత్రుల, కనయముఁ బ్రియతముఁడ నగుచు నమ్ముడువోదుఁ
ముసు నన్ను భృగువు దన్నిన, గనలక పరితోషవృత్తిఁ గైకొంటిఁ గదే. 564

సీ. పొలుచునామానసాంభోజాతభావంబు దెలియంగలేక యుద్వృత్తు లగుచుఁ
గడఁగి మీయానతిఁ గడచినఁ దద్దోషఫలము వీరలకు సంప్రాప్తమయ్యె
మునులార నాచిత్తమున నున్నరీతియు నిట్టిద భూమిపైఁ బుట్టి వీర
లచిరకాలమున నాయంతికంబున కోలి నరుదెంచునట్లుగా ననుమతింప

తే. వలయుననియమ్ముకుందుండువలుకుటయును,వినిమనంబునసనకాదిమునివరేణ్య
లమ్మహాత్మునిమృదులభాషామృతంబుఁ, దవిలి క్రోలియు రోషసందష్టు లగుచు.

సీ. మునివరుల్ తమచిత్తములఁ దృష్టిఁ బొందక పంకజాతాక్షుఁడు వలికినట్టి
పరిమితగంభీరబహ్వర్థదురవగాహములును విస్ఫురదమృతతుల్య
మాధుర్యసుగుణసమన్వితమ్ములు వినిర్గతశబ్దఘోషనికాయములును
నైనవాక్యములకు నాత్మలఁ బరితోషమంది యిట్లనిరి నెయ్యమున మనల

తే. నొడయఁ డిప్పుడు నందించియో తలంప, నర్థి నందించియో మత్కృతైకదండ
మునకు సంకోచమందియో యనుచుసంశ,యాత్ములగుచు వివేకించి యంతలోన.

క. నలినాక్షుఁడు దమదెసఁ గృప, గలిగినభావంబుఁ దెలిసి కౌతుకమొలయం
బులకీకృతాంగు లై యు,త్కలికల హర్షించి నిటలఘటితాంజలు లై. 567

క. భరితనిజయోగమాయా,స్ఫురణం దనరారునతివిభూతియు బలముం
బరమోత్కర్షముఁ గలయీ,శ్వరునకు నిట్లనిరి ముసులు సవినయమునన్. 568

తే. పొలుపు దీపింప నిత్యవిభూతి నాయ,కుఁడవు భగవంతుఁడవు ననఘుఁడవు నీవు
మత్కృతం బిప్డు నీకభిమత మటంటి, వీశ భవదీయచారిత్ర మెఱుఁగఁదరమె.

ఉ. దేవగణాలి కెల్లఁ బరదేవత లై తనరారునట్టివి
ప్రావలి కాత్మనాయకుఁడ వై పెనుపొందిననీకు నీధరా
దేవత లెల్ల నెన్న నధిదేవత లైరఁట యిట్టిచోద్యమో

దేవ సమస్తపావన సుధీజనతావన విశ్వభావనా. 570

చ. కమలదళాక్షు నీవలనఁ గల్గినధర్మము దావకావతా
రముల సుకథితం బగుఁ దిరం బగు నీశ్వర నిర్వికారత
త్త్వమునఁ దనర్చుని న్నరయఁ దత్పలరూపముఁ దత్ప్రతిష్ఠానగో
ప్యము ననిపలుక్కచుందురు కృపామయలోచన పాపమోచనా. 571

చ. మహిఁ దలపోయ నెవ్వనిసమగ్రపరిగ్రహముక్ లభింప ని
స్సృహమతులై ముసీశ్వరులు మృత్యుభయంబునఁ బాతు రట్టిస
న్మహితవివేకశాలి గుణమండన నీ కిల నన్యసత్పరి
గ్రహ మది యెట్టిచోద్యము జగత్పరిపాలన నిత్యఖేలనా. 572

సీ. సతతంబు నర్థార్థిజనశిరోలంకారపదరేణువులు గలపద్మనెడు
జలజకింజల్కనిష్యందమరందలోభాగతభ్రమరనాయకునిపగిది
ధన్యజనార్పితోదంచితతులసికాదామంబునకు నిజధామ మగుచు
భాసిల్లుభవదీయపాదారవిందముల్ విలసితభక్తి సేవించుచుండి

తే. కమలనయన కృపావలోకనము లొలయ, నర్థిఁ బొడసూపుభాగవతాసురక్తిఁ
జేసి భవదీయమహిమంబు చిత్రమరయఁ, జిరశుభాకార యిందిరాచిత్తచోర.

మ. చిరభాగ్యోదయ దేవదేవ లలిత శ్రీవత్సలక్ష్మాంగ యీ
వరవిప్రానుపదైకపుణ్యరజమే వర్ణింప నీమేని కా
భరణం బంటివి సర్వలోకులకు విప్రశ్రేణిమాహాత్మ్య మీ
వెఱుఁగం జెప్పుట కై ధరించితి గదా యెన్నం బవిత్రాకృతిన్. 574

వ. అదియునుం గాక. 575

సీ. ధర్మమూర్తివి జగత్కర్తవు నగునీవు ప్రోవంగఁ దగువారిఁ బ్రోవవేని
నవిరళవేదోక్త మగుధర్మమార్గ మసన్మార్గ మగుఁ గాన సత్త్వగుణవి
శిష్టుండ వగుచు నీజీవసంఘముసేమ మరసి రక్షింతు నీవైనశక్తి
చేతను ధర్మవిఘాతుల దండించునీకు నంచిత మైననిగమధర్మ

తే. మార్గనాశకవిధములు మదికి నింపు, గావు విపులయందు సత్కరుణ మెఱసి
ఘనతఁ బలికినవినయవాక్యములు నీక్కయుక్తమగుచుండు సతతంబు భక్తవరద.

వ. అట్లయినం బరులయెడ వినయంబులు వలికినఁ బ్రాభవహాని యగు నని తలం
చితివేని. 577

తే. విశ్వమునకెల్లఁ గర్తవు విశ్వనిధివి, విశ్వసంరక్షకుండ వై వెలయునీకుఁ
గడఁగి ప్రాభవహాని యెక్కడిది దలఁప, వినయములు నీకు లీలలై వెలయుఁగాన.

తే. మునుల మగుమమ్ము నతిమోదమునను నీవు, సత్కరించుట లెల్ల సజ్జనపరిగ్ర
హార్థమై యుండుఁ గాదె మహత్త యొకటి, విన్నవించెద మీజయవిజయులకును.

తే. అలిగి యేము శపించితి మంతకంటెఁ బెడిద మగునాజ్ఞ సేయ నభీష్టమేనిఁ

జేయు మదిగాక సమధికశ్రీ దనర్పఁ, జేసి రక్షించెదేని రక్షింపు మీశ. 580

వ. అట్లయిన మాకుం బ్రియం బగుం గావున ననపరాధులు నతినిర్మలాంతఃకరణులు నైనవీరలకు నన్నతెంబులు వలికితిమేని మమ్మయినం జిత్తంబుకొలంది నాజ్ఞాపింపు మని కరకమలంబులు మొగిచి కృతాంజలు లై యున్నమునులం గరుణార్ద్రదృష్టిం గనుంగొని. 581

క. అనఘుఁడు భగవంతుం డిట్లనియెఁ మునులార వీర లలరఁ భువికిం
జని యచట నసురయోనిఁ, జనియింతురు లోభమోహసంగతు లగుచున్.

క. దేవజనావళి కుపహతిఁ, గావించుచు నిఖిలభువనకంటకవృత్తిఁ
జీవించుచు నాయెడ సం,భావితవై రానుబంధభావులు నగుచున్. 583

క. ఆహవముఖమున ననుఁ నతి,సాహసమున నెదిరిపోరి చక్రనిశితధా
రాహతిఁ దెగి వచ్చెద రు, త్సాహ మెలర్పంగ నాదుసన్నిధి కంతన్. 584

వ. అదియునుం గాక. 585

క. ననుఁ వైరంబున నైనను, మనమునఁ దలఁచుటను నాసమక్షమున మదా
నన మీక్షించుచు నీల్గుట, ననఘాత్మకు లై వసింతు రస్మత్పదవిన్. 586

క. వినుఁ డిలమీఁద నిఁ కెన్నఁటి, కిని బుట్టువు లేదు వీరికిని మీరలు వ
ల్కినయట్ల నాదుచిత్తము, ననుఁ దలఁకుం గాన మీమనంబుల నింకన్. 587

ఉ. దీనికిఁ జింతఁ దక్కుఁడు సుధీజనపుంగవు లన్నఁ బ్రీతు లై
యానలినాసనాత్మజు లనంతునిభావము దా మెటింగి పెం
పూనినవేడ్కఁ దేలి తెలివొందినచిత్తములఁ నుతించి రం
భోనిధిశాయి నార్తజనపోషణభూషణుఁ బాపశోషణున్. 588

వ. మఱియును. 589

ఉ. ఆసనకాదు లంతఁ బులకాంకురములఁ ననలోత్త బాష్పధా
రాసుభగాత్ము లై మునిశరణ్యవరేణ్య నగణ్యదేవతా
గ్రేసరుదివ్యమంగళశరీరముఁ జూరుతదీయధామమున్
భాసురలీలఁ జూచి నవపద్మదళాతునకుఁ వినమ్రు లై. 590

క. తమపలికినభాషణములు, గమలోదరుభాషణములుగాఁ దలఁచుచు నె
య్యమునఁ వైష్ణవలక్ష్మిం, బ్రమదంబునఁ బ్రస్తుతించి పరమేశ్వరుచేన్.

క. ఆమంత్రితు లై తగ నిజ,ధామములకుఁ జనిరి వారు దడయక లక్ష్మీ
కాముఁడు జయవిజయుల నభి, రామంబుగఁ జూచి పలికె రయ మొప్పారన్.

క. మీరసురయోనియం దని,వారితు లై జనన మందవలసెను నే దు
ర్వారబలాఢ్యుఁడ నయ్యెను, వారింపఁగ నోప విప్రవచనము లెందున్. 593

క. అది గాన దనుజయోనిం, బదపడి జనియించి మద్విపక్షుల నై మీ
మది నెపుడు నన్నె తలఁచుచు, వదలక నాచేతఁ జచ్చి వచ్చెద రిటకున్. 594

ఉ. పొండని యానతిచ్చి హరి ఫుల్లసరోరుహపత్త్రనేత్రుఁ డా
ఖండలముఖ్యదిగ్వరనికాయకిరీటలసన్మణిప్రభా
మండితపాదపీఠుఁడు రమారమణీమణి దోడ నేఁగుదే
నిండిన వేడ్క నేఁగె నిజనిర్మలపుణ్యనివాసభూమికిన్. 595

వ. అంత్ప 596

క. నిజతేజోహాని గ జయ, విజయులు ధరఁ గూలి రపుడు విహ్వలు లగుచుం
ద్రిజగముల సురవిమాన, వ్రజముల హాహారవంబు గ్రందుగఁ జెలఁగన్. 597

క. వారలె యాదితిగర్భ, గారంబున నున్న వారు గడఁగి తదీయో
దారఘునతేజ మిపు డని, వారణ మీతేజ మెల్ల వమ్ముగఁ జేసెన్. 598

ఉ. ఇంతకు మూల మాహరి రమేశ్వరుఁ డర్థి నొనర్పుకార్యముల్
వింతలె సర్వభూతభవవృద్ధివినాశన హేతుభూతుఁ డా
ద్యంతవికారశూన్యుఁడు దయానిధి మీయొడ మేలు సేయు నీ
చింత దొలంగి వే చనుఁడు చేకుఱు మీకు మనోరథార్థముల్. 599

క. అని వనజాసనుఁ డాడిన, విని తద్వృత్తాంత మెఱిఁగి విబుధులు నాకం
బున కేఁగిరి దితి నిజనా,థునిమాటలు దలఁచి యపరితోషముతోడన్. 600

జయవిజయులు దితియందు హిరణ్యాక్షహిరణ్యకశిపు లై పుట్టుట

తే. ఇంతిదనసుతుల్ సురలఁగారింతు రనుచుఁ, దలఁచుచుండంగ నంతవత్సరశతంబు
సనఁగ నటమీఁదఁ గనియెఁ గశ్యపునిదేవి, యఖిలలోకైకకంటకు లైనసుతుల. 601

వ. అయ్యవసరంబున. 602

తే. ధరణి గంపించెఁ గులపర్వతములు వడఁకె
జలధులు గలంగెఁ దారకావళులు డుల్లె
గగన మగలెను మ్రొగ్గె దిక్కరులు దిశల
మిడుఁగుఱు లెగసెఁ బిడుగులు పుడమిఁ బడియె. 603

సీ. హోమానలంబులధూమంబు లడరెను ప్రతికూలవాయువుల్ బలసి వీచెఁ
దరువు లెల్లెడ విటతాటంబు లై కూలె గ్రహతారకావళి కాంతి మాసె
చెరసి మొగిళ్లు నెత్తురువాన గురిసెను మెఱుఁగులు దెసల మిర్రిట్లు గొలిపె
స్వర్భానుఁ డొగి నపర్వమున భానునిఁ బట్టి గైకొని చిమ్మచీకట్లు పర్వె
తే. మొనసి కుక్కలు మొఱఁగెను మోరలెత్తి,పగలునక్కలువాపోయెఖగములార్త
రవములిచ్చెను దేవతాప్రతిమలొరగెఁ,గన్నులను నశ్రుకణములు గ్రందుకొనఁగ.

క. మొదవులు నెత్తురుఁ జీమును, బిదికెఁ గార్ధభరవంబు భీషణ మయ్యెన్
మద ముడిగెఁ గరులకటములఁ, బొదివెఁ దురంగముల వాలములనిప్పలొగిన్.

క. గుహలు రొదఁబెచ్చెఁ బాప, గ్రహమిత్రతఁ జెంది వక్రగతులను సౌమ్య
గ్రహములు వర్తించెను దు,స్సహతేజోదితితనూజసంభవవేళన్. 606

మ. భయదప్రక్రియ నట్లు దోఁచినమహోత్పాతంబు లీక్షించి సం
టియకాలం బని కాని సాధుహాననోగ్రక్రూరదేవాహితో
దయసంక్షోభముగా నెఱుంగక సమస్తప్రాణిసంఘాతము
ల్భయమందెఁ సనకాదియోగిజనము ల్దక్కఁ బుధేంద్రోత్తమా. 607

వ. అట్లావిర్భవించినయనంతరంబ. 608

మ. కులశైలాభశరీరముల్ దనర రక్షోనాథు లత్యుగ్రదో
ర్బలమొప్పం బదఘట్టనఁ ధర చలింపఁ రత్నకేయూరకుం
డలకాంచీకటకాంగుళీయకకిరీటస్వర్ణమంజీరని
ర్మలకాంతుల్ దులకింప నాత్మరుచిచే మందీకృతార్కాంశు లై. 609

వ. ఉన్నసమయంబునం గశ్యపుండు నిజతనూభవులఁ జూడం దలంచి దితిసుందిరంబు
నకుఁ జనుదెంచి సుతులం గనుంగొని వారలకు నామకరణంబు సేయం దలంచి.

చ. దితిజఠరంబునందుఁ దనతేజము మున్నిడినట్టిపుత్రు న
ద్భుతచరితుఁ హిరణ్యకశిపుం డనుపేరఁ బ్రసూతి వేళ నా
దితి మును గన్న పట్టి రవితేజునిఁ గాంచనలోచనుండు నా
హితమతిఁ బేరు వెట్టి చనియెఁ నిజనిర్మలపుణ్యభూమికిన్. 611

వ. అయ్యవసరంబున నతులతేజోవిరాజితుం డైనహిరణ్యకశిపుండు హిరణ్యగర్భ
వరదఁ గర్వంబునను దుర్వారపరిపంథిగర్వనిర్వాపణాఖర్వభుజావిజృంభణంబు
నను నిఖిలలోకపాలాదుల జయించి స్వవశం బొనర్చి సంతుష్టాంతరంగుం డై
యొందునుం దనకు మృత్యుభయంబు లేక నిర్భయుండై సుఖం బుండెఁ దత్సోద
రుం డైనహిరణ్యాక్షుండు ప్రతిపవసంబుఁ జండవేదండశుండాదండమండితభుజా
దండంబున గదాదండంబు ధరియించి తన్ను నెదిరి కదనంబుసేయం జాలినయది
వీరునిం గానక భూలోకం బెల్లఁ గ్రుమ్మరి దివంబునకు దాడివెట్టి యందు సమర
విముఖు లయినబర్హిర్ముఖులం గనుంగొని వనజాసనవరప్రదానంబుఁ జింతించి
హితులు సెలంగ నహితులు గలంగ మహితవైజయంతికాదామం బభిరామం
బై వెలుంగం జరణంబుల మణినూపురంబులు మెరయ నిజదేహద్యుతి దిక్కు
లం బిక్కటిల్లం జనుదెంచువానిం గని భీతచిత్తు లయి దేవతాగణంబులు గరు
దునిం గని పజ్ఞచునురగంబులుంబోలె నిజనివాసంబు లర్కనివాసంబులుఁ గాం
చనావాసంబులుం గా నొనర్చి యొక్కడికేనిం జనిన. 612

ఉ. శౌర్యము వోవఁ దట్టి నిజసాధనముల్ దిగనాడి విక్రమా
ధార్యపరాక్రమక్రమము దప్పఁగ భీతిలి పాఱి రక్కటా
కార్యముఁ దప్పి నాకు లని గైకొని యార్చి సుమేరుపర్వత
స్థైర్యుఁడు వార్ధిఁ జొచ్చె నతిదర్పితభూరిభుజావిభృంభి యై. 613

వ. ఇట్లు సొచ్చిన. 614

క. వరుణునిబలములు దనుజే,శ్వరుతేజముఁ దేఱి చూడఁ జాలక శౌర్య
స్ఫురణము సెడి యొండేనిని, బఱచెం దజ్జలధిమధ్యభాగమునందున్. 615

క. అమరారివిపులనిశ్శ్వా,సములం బ్రభవించినట్టిజలనిధికల్లో
లములను విపులగదాదం,డమునం బో నడిచె నతిదృఢం బగుశక్తిన్. 616

చ. మఱియును నమ్మహాజలధిమధ్యమునన్ సురవైరి పెక్కువ
త్పరములు గ్రీడ సల్పి రిపుసైన్యవిదారణశౌర్యఖేలనా
పరతఁ జరించి యవ్వరుణపాలిత మైనలసద్విభావరీ
పురమున కేఁగి యందుఁ బరిపూర్ణత నున్నపయోధినాథునిన్. 617

వ. మఱియును. 618

సీ. యాదోగణాధీశుఁ డగుచుఁ బాతాళభువనపరిపాలుఁ డై తనరుచున్న
వరుణునిఁ గనుఁగొని పరిహసితోక్తుల నిట్లను విశ్వమం దెన్నఁగలుగు
సకలలోకైకపాలకులలో నతిబలాధికుఁ డని జగము నుతింపఁ దగిన
శూరుండ విపుడు నీపౌరుషమొప్పంగఁ గదనరంగమున నన్నెదిరి చూడు

తే. నీభుజావిక్రమంబును బ్రాభవంబు
నతఁడు ననిపల్కుటయు విని యబ్ధివిభుఁడు
పగతుజయమును వృద్ధియు బలము నాత్మ
బలముఁ దలపోసి దనుజుతో బవరమునకు. 619

క. సమయము గాదని తనచి,త్తమునం గలరోషవహ్నిఁ దాలిమి యనుతో
యములం దగ నార్పుచు నుప, శమితోక్తులఁ బలికె దనుజసత్తముతోడన్. 620

చ. మనమున శాంతిఁ బూని నియమంబున సంగర ముజ్జగించి యే
ననయము నున్నవాఁడ నిపు డాహవకేళిఁ జరింప రాదు నీ
ఘనభుజవిక్రమస్ఫురితగాఢవిజృంభణముఁ జయింపఁ జా
లినప్రతివీరు లెవ్వరును లేరు ముకుందుఁడు దక్క నెక్కడన్. 621

చ. గొనకొని యమ్మహాత్ముఁడు వికుంఠపురంబున నున్నవాఁడు దా
ననిమొనఁ జెక్కుమాఱు లభియాతుల నోలి జయించి శక్తిపెం
పున సడిసన్నవీరుఁ డని భూజనకోటి నుతించు నందు వే
చను మతఁ డిచ్చు నీకు నని సర్వముఁ దీఱెడు నంతమీఁదటన్. 622

ఉ. నిందకుఁ జోర్చి యాడిమొన నిల్వఁగ నోపక వీఁగి పాఱు నీ
పందల వెంటఁబడ్డ మగపంతమె సర్వశరణ్యుఁ డైనగో
విందుఁడు కీర్చు నీపని వివేకవిహీన చనంగ నోపుదే
నందుల కేఁగు మాతఁ డమరారులఁ బోర జయించు నిచ్చలున్. 623

వ. అదియునుం గాక. 624

క. పురుషాకృతిఁ, బ్రతియుగమునఁ, బురుషోత్తముఁ డవతరించి భూరిభుజావి

స్ఫురణక్ దుష్టనిశాటుల, హరియించుచు నుండు మునిగణార్చితపదుఁ డై.

ఉ. కావున నావిభుం దొడరి కయ్యము దయ్య మెఱుంగఁ జేసి ర
ణ్ణోవర నీభుజాబలము సొం పతి మేదినిఁ గూలి సారమే
యావలి కాశ్రయం బగుదు వచ్చటి కిప్పుడ యేఁగుదేని నీ
చేవయు లావు నేర్పడును జెప్పఁగ నేటికి మీఁదికార్యముల్. 626

చ. అని వరుణుండు వల్కిన దురాగ్రహ మెత్తిహిరణ్యలోచనుం
డనయము మానసంబున భయం బొకయింతయు లేక సంగరా
వని నెదిరింతు నేఁ డమరవర్ధను దుష్టవిమర్దనున్ జనా
ర్దను ననుచున్ వికుంఠనగరస్ఫుటసంచితమార్గవర్తి యై. 627

క. చనునవసరమున నారద, మునివరుఁ డెదు రేఁగుదెంచి ముదము దలిర్పన్
దనుజేంద్ర యెందుఁ బోయెద, వని యడిగిన నారదునకు నతఁ డిట్లనియెన్. 628

చ. సగసిరుహోదరుం దొడరి సంగర మే నొనరించి యిందిరా
వరుని ననంతుఁ ద్రుంచి సురవైరికులంబుల కెల్ల మోదవి
స్ఫురణ ఘటింపఁ జేయుటకుఁ బూని వికుంఠపురానువర్తి నై
యరిగెద నన్న నమ్మునికులాగ్రణి దానవనేత కిట్లనున్. 629

చ. గురుభుజుఁ డమ్మహోత్ముఁడు వికుంఠపురంబున నేఁడు లేఁడు భూ
భరము వహింప నాదికిటిభావముఁ దాల్చి రసాతలంబునం
దిరవుగ నున్న వాఁ డచటి కేఁగఁగ నోపుదువేని నేఁగు మం
దరయఁగఁ గల్గు నీకు నసురాంతకుతోడి రణం బవశ్యమున్. 630

హిరణ్యాక్షుఁడు యజ్ఞవరాహం బగుహరి నెదిరించి పోరుట

చ. అనవుడు దానవేంద్రుఁడు హుతాశనుకైవడి మండి పద్మలో
చను నెదిరించువేడుకలు సందడిగొల్ప ననల్పతేజుఁ డై
ఘనగదఁ గేలఁ బూని త్రిజగద్భయదాకృతిఁ దాల్చి వ్రేల్మిడిం
జనియె రసాతలంబునకుఁ జండభుజాబలదర్ప మేర్పడన్. 631

వ. చని జలమధ్యంబున. 632

క. దివిజారి యెదురఁ దగఁ గనె, నవిరళదంష్ట్రాభిరాము నమరలలాముం
గువలయభరణోద్ధాముఁ, గవనమయస్థిరోము జలదశ్యామున్. 633

వ. అయ్యవసరంబున సూకరాకారుం డైనహరియు. 634

క. వనజరుచిసన్నిభము లగు, తనలోచనయుగళదీప్తిఁ దనరఁ దదాలో
కనముల దనుజాధీశుని, తనుకాంతి హరింపఁ జేసెఁ దత్క్షణమాత్రన్. 635

వ. మఱియు నయ్యాదివరాహం బవార్యశౌర్యంబున మాఱు లేనివిహారంబునం
జరియించుసట్టియెడ. 636

సీ. తూద మొదళ్లకుఁజిక్కఁదునిసిపాఱఁగ మోరఁ గులశైలములజిమ్ముఁ గొంతదడవు

బ్రహ్మాండభాండంబు పగిలి చిల్లులు వోవఁ గొమ్ములఁ దాటించుఁ గొంతదడవు
జలధు లేడును బంకసంకులం బై యింక ఖురముల మట్టాడుఁ గొంతదడవు
ఉడురాజుసూర్యుఁడునొక్కమూలకుఁబోవఁ గుఱుచవాలముద్రిప్పుఁగొంతదడవు
తే. గునియుఁ గుప్పించు లంఘించుఁ గొప్పరించు
నెగయు ధరఁ ద్రవ్వు బొఱియఁగా నేఁపు రేఁగి
దానవేంద్రునిగుండెలు దల్లడిల్లఁ
బంది మెల్లన లణపరిపంథి యగుచు. 637

వ. మఱియును.

క. కనుఁగవ నిప్పులు రాలఁగ, సునిశితదంష్ట్రాగ్రయుతవసుంధరుఁ డగుచుం
దన కెదురేతేఁగని య, వ్వానచర మేరీతి నిపుడు వనచర మయ్యెన్. 639

క. అని యాశ్చర్యభయంబులు, దనమనమునఁ దొంగలింప దనుజాధిపుఁ డి
ట్లనియెఁ భీకరసూకర, తను వొంది చరించుదనుజదర్పాపహుతోన్. 640

క. ఘనసూకర మూఢాత్మక, వనరుహసంభూతదత్తవరదానమునం
గనినరసాతలగతభువి, యనయంబును నాయధీన మై వర్తించున్. 641

క. గొనకొని నీ వీధరణిం, గొనిపోకుము విడుము కాక కొని యేఁగెద వేఁ
గొనియెద నీ ప్రాణముఁ గై, కొను నావచనములు సలము కొన నేమిటికిన్. 642

క. మాయావి వగుచు నిప్పుడు, వాయక యీపుడమిఁ జోరభావంబున నీ
వీయెడఁ గొనిపోఁ జూతువె, యాయతభుజబలముచేత నడఁపక యనుచున్.

సీ. అవిరళయోగమాయాబలంబునఁ జేసి యల్పపౌరుషమున నలరునిన్ను
నర్థి సంస్థాపించి యస్మత్సుహృద్భృత్యకులులకెల్లను మోద మొలయఁ జేయఁ
జెలువేది మద్దదాశీర్ణుఁడ వగునిన్నుఁ గనుఁగొని దేవతాగణము లెల్ల
నిర్హాలు లై చాల నెఱి నభించెద రన్న విని యజ్ఞపోత్రి యై వెలయుచున్న
తే. హరి సరోజాతభవముఖామరుల కెల్ల, వచ్చుదురవస్థ కాత్మలో వంతనొంది
నిశితదంష్ట్రాగ్రలసిత యై నెగడుధరణి, దేవితో నొప్పె నాదేవదేవుఁ డంత.

క. సురరిపువాక్యాంకుశముల, గురుకుపితస్వాంతుఁ డగుచుఁ గొమరారె వసుం
ధరతోడ భీతి నొందిన, కరిణిం గలకరికులేంద్రుకరణిం బెలుచన్. 645

తే. నిశితసితదంతరోచులు నింగిఁ బర్వఁ, గంధి వెడలి భయంకరాకారలీల
నరుగుభీషణమఖవరాహావతార, మెనరఁ దాల్చినపద్మలోచనునివెనుక. 646

క. కరివెనుకఁ దగులునక్రము, కరణిం జని దైత్యవిభుఁడు గదిసి యిటు లనున్
దురితపయోనిధితరికిం, గిరికిఁ ఖురదళితమేరుగిరికిఁ హరికిన్. 647

క. నిందకు లోయక లజ్జం, జెందక వంచనను రణము సేసి జయంబుం
బొందెద నని తలఁచుచు నిటు, పందగతిం బాఱి బంటుపంతమె నీకున్. 648

వ. అని యాక్షేపించినం బురడరీకాక్షుండు గోపోద్దీపితమానసుం డై. 649

క. తోయములమీఁద భూమి న,నాయాసత నిల్పి దాని కాధారముగాఁ
దోయజనాభుఁడు దనబల, మాయతమతిఁ బెట్టె సురలు హర్షము వొందన్.

తే. కుసుమములవృష్టి బోరనఁ గురిసె నంత
విభవ మొప్పార దేవదుందుభులు మొరసెఁ
గడఁక వీతెంచె గంధర్వగానరవము
నందితము లయ్యె నప్సరోనర్తనములు. 651

వ. అయ్యవసరంబున నయ్యజ్ఞవరాహమూర్తిధరుం డైనకమలలోచనుండు గనక కుండలకేయూరగ్రైవేయకటకాంగుళీయకభూషణరోచులు నింగిఁ బర్వ సమర సన్నద్ధుం డై. 652

చ. ఘనగదఁ గేలఁ బూని మణికాంచననవ్యవిచిత్రవర్మ మిం
పొనరఁగఁ దాల్చి దానవనియుక్తదురుక్తినిశాతబాణముల్
దనఘనమర్మముల్ గలఁప దానవహంత నితాంతశౌర్యఁ డై
కనలుచు వచ్చునద్దనుజుఁ గన్గొని రోషవిభీషణాకృతిన్. 653

వ. ఇట్లనియె. 654

మ. వినరా యో హరి యమంగళాచరణ యుద్వృత్తిఁ ననుఁ నీకుది
న్ననయంబుఁ వనగోచరం బగుమృగం బంచుం దలం తౌర నే
నెనయఁ వన్యమృగంబ యగాదు బలి యై యే తెంచునీబోఁటియో
శునకశ్రేణి వధింతు నేఁ డనిమొనఁ సోఁ కోర్చి వర్తించినన్. 655

క. బలిమి గలదేని నాతోఁ, గలనను నెరిరించి పోరఁ గడఁగుము నీకో
ర్కులు నేఁడు దీర్తు నూరక, తలపోయ వికత్థనంబు దగదు దురాత్మా. 656

చ. విను మది గాక సంగరవివేకవిశారదు లైనయట్టిస
జ్జనములు మృత్యుపాశములఁ జాల నిబద్ధులు నయ్య నీవలెఁ
గొనకొని యాత్మసంస్తుతులకుఁ ముద మందిరె యేల యీవిక
త్థనములు బంటుపంతము లె దైత్యకులాధమ యెన్ని చూడఁగన్. 657

మ. ధృతిఁ బాతాళమునందు నీ వనెడిసందీప్తోగ్రనిక్షేప మే
నతిదర్పంబునఁ గొందుఁ జూడు మిదే దేవారాతి నన్నెన్నె దౌ
గతలజ్జుం డన దాఁగి యుండి రణముం గావింతు యుష్మద్గదా
విత త్రాసితు నన్ను నేఁ డెదురుమా వే తీర్తు నీకోరికిల్. 658

ఉ. ఎన్నఁ బదాతియూథముల కెల్ల విభుండవు పోటుబంటవై
నన్ను రణోర్వి నేఁ డెదిరినఁ భవదీయబలంబు నాయువుఁ
మిన్నక కొందుఁ జూడు మిది మేరగ మేదిని వీతదైత్య మై
వన్నెకు నెక్కఁ జేసెద నవార్యపరాక్రమవిక్రమంబునన్. 654

చ. నను నెదురరఁగఁ జాలినఘనం బగుశౌర్యము ధైర్యముఁ బలం

బును గలవేని నిల్వు రణభూమిని నీహితు లైనవారికిం
గనుఁగవ బాష్పపూరములు గ్రమ్మఁగ మాన్పఁగ నోపుదేనిఁ జ
య్యనఁ జనఁ బొమ్ము దానవకులాధమ యూరక రజ్జు లేటికిన్. 660

క. నను నిట సంస్థాపించెద, నని పలికితి వంతవాఁడ వౌదువు నీకున్
నెనరైనచుట్టములఁ బొడ, గని రా యిదె యమునిపురికిఁ గాఁపురమరుగన్.

మ. అని యబ్బంగి సరోరువాతుఁడు హిరణ్యాక్షున్ విడంబించి ప
ల్కినహాసోక్తుల కుల్కి రోషమదసంగీభూతచేతస్కుఁ డై
కనుఁగ్రేవ న్ మిడుఁగుర్లు సాలఁ బొడమంగాఁ గిన్క మైఁ దోఁకఁ ద్రొ
క్కినకృష్ణోరగరాజుమాడ్కి మదిలోఁ గీడ్వాటు వాటిల్లఁగన్. 662

క. చలితేంద్రియుఁ డై నిట్టూ,ర్పులు నిగిడించుచును బొమలు ముడివడ రోషా
కులమానసుఁ డై గదఁ గొని, జలజాక్షున కెదురు నడచె సాహసమొప్పన్.

వ. అత్తఱి హిరణ్యాక్షుం డతిభయంకరాకారుం డై. 664

మ. గద సారించి మదాసురేంద్రుఁడు సమగ్రక్రోధుఁ డై మాధవున్
గుదియన్ వ్రేసిన వ్రేటు గైకొనక రక్షోహంత శౌర్యోన్నతిన్
గద గేలన్ ధరియించి దానిఁ దనుకల్ గావించినన్ దైత్యేఁ డు
న్మదుఁ డై యొండుగదన్ రమావిభుని భీమప్రక్రియన్ వ్రేసినన్. 665

చ. అది దనుఁ దాఁకకుండ దనుజారి గదారణకోవిదక్రియా
స్పదకరలాఘవక్రమముఁ బైకొని చూపి విరోధిపేరురం
బదరఁగ వ్రేయ వాఁడు వివశాకులభావము నొంది యంతలో
మదిఁ దెలివొంది వ్రేసె రిపుమానవిమర్దను నాజనార్దనున్. 666

వ. ఇట్లు దలపడి యన్యోన్యజయకాంక్షల నితరేతరతుంగతరంగతాడితంబు లగు
దక్షిణోత్తరసముద్రంబులరౌద్రంబునఁ బరస్పరశుండాదండఘట్టితమదాంధగం
ధసింధురయుగంబుచందంబున రోషభీషణాటోపంబులం దలపడు బెబ్బులుల
గబ్బున నతిదర్పాతిరేకంబున నెగిర్చి అంకెలు వైచుమదవృషభంబులరభసం
బున నసహ్యసింహపరాక్రమంబున విక్రమించి పోరునెడ హిరణ్యాక్షుండు
సవ్యమండలభ్రమణంబునం బరివేష్టించినం బుండరీకాక్షుండు దక్షిణమండల
భ్రమణంబునం దిరిగి విపక్షువక్షం బశనిసంకాశం బగుగదాదండంబునం బగిల్చిన
వాఁడు దెప్పిఱి తెలివొంద లేచి దనుజపరిపంథిఫాలంబు నొప్పించె నప్పుడమ్మేటి
వీరులు శోణితసిక్తాంగు లై పుష్పితాశోకంబులం బురుడించుచుం బాయుచు
డాయుచు వ్రేయుచు రోయుచు నొండొరులరుధిరంబు లాఘ్రాణించుచుఁ
దిరస్కారపరిహాసోక్తుల నిచ్చుచుఁ బోరుసమయంబున నమ్మహాబలులసమరంబుఁ
జూచువేడ్కఁ బద్మసంభవుండు నిఖిలమునీంద్రసిద్ధసాధ్యదేవగణంబులతోడఁ
జనుదెంచి ధరిత్రీనిమిత్తంబున నసురవరునితోడంబోరుయజ్ఞవరాహున కిట్లనియె.

ఉ. అంచితదివ్యమూర్తి పరమాత్మక యీకలుషాత్ముఁ డైనన
క్తంచరుఁ డస్మదీయవరగర్వమునఁ భువనంబు లెల్లఁ గా
రించు మఱించి ఇట్టివిపరీతచరిత్రునిఁ ద్రుంప కిట్లుపే
క్షించుట గాదు వీని బలిసేయు వసుంధరకుఁ శుభం బగున్ 668

క. బాలుఁడు గరమున నుగ్ర, వ్యాళము ధరియించి యాడువడువున రక్షిగ
పాలునిఁ ద్రుంపక యూరక, పాలార్చుట నీతియే శుభప్రద యింకన్. 669

వ. అదియునుం గాక. 670

మ. అనఘా యీయభిజిన్ముహూర్తమున దేవారాతి మర్దింపవే
ననయంబుఁ మఱేదైత్యవేళ యగుసంధ్యాకాల మేతెంచినఁ
ఘనమాయాబలశాలి యైనదనుజుఁ ఖండింపఁగా రాదు గా
వున నీవేళన త్రుంపు సజ్జనహితప్రోద్యోగరక్తుండ వై. 671

క. అని సరసిజగర్భుఁడు వ,ల్కినవచనము లర్థి విని నిలింపులు గుంపుల్
గొని చూడ సస్మితానన, వనజము సెలువొంద నసురవరు కభిముఖుఁ డై. 672

తే. పుండరీకాక్షుఁ డయ్యను భూరిరోష, నిరతిఁ దరుణారుణాంభోజనేత్రుఁడగుచు
ఘనగదాదండ మెత్తి రాక్షసునిహానువు,నుగ్రగతిమొత్తె వాఁడును నోసరించె.

క. పరువడి దితిసుతుఁ డతిభీ, కరగదఁ జేఁబూని చిత్రగతులను బద్మో
దరు డాసి చేతిగద సా,గరమునఁ బడ నడిచె బాహుగర్వ మెలర్పన్. 674

వ. అంత. 675

తే. హరి నిరాయుధుఁ డైన సురారి సమర, ధర్మమాత్మను దలఁచి యుద్ధంబుఁ దక్కి
నిలిచి చూచుచునుండెను నింగి యమర, వరులహాహారవంబుల భరితమయ్యె.

క. సరసిజనేత్రుఁడు దనుజే,శ్వరుసంగరధర్మమునకు సమధికశౌర్య
స్ఫురణకుఁ దనచిత్తంబునఁ, గర మాశ్చర్యంబు నొంది కడఁక దలిర్పన్. 677

మ. కుతలోద్ధర్త మనంబునం దలఁచె రక్షోరాడ్వధార్థంబుగా
దితిసంతానకులాటపీమహితసందీప్తప్రభాశుక్రముఁ
సతతోద్యజ్జయశబ్దసన్ముఖరభాస్వచ్చక్రముఁ సాంతతా
శ్రితనిర్వక్రముఁ బాలితప్రకటధాత్రీచక్రముం జక్రమున్. 678

వ. అదియునుం బ్రచండమార్తాండమండలప్రభాపటలచటుల విద్యోతమానంబును బటునటజ్జ్వాలికాపాస్తసమస్తకుపితారాతిబలాఖర్వ దుర్వారబాహుగర్వాంధ కారంబును నసహ్యకహకహానినదాధరీకృతసాగరఘోరంబును సకలదేవతాగణ జేగీయమానంబును ననంతతేజోవిరాజితంబును నిజప్రభాపటలపూరితబ్రహ్మాండ కటాహంబును నై రయంబునం జనుదెంచి దనుజారిదక్షిణకరసరోజంబు నలంక రించిన నాశుభాంగుండు రథాంగపాణి యై దివంబున నమరగణంబులు జయ జయశబ్దంబులు పలుక నసురవిభున కెదురు నడచిన. 679

క. పొడగని దనుజుఁడు పెదవులు దడుపుచుఁ బొలివోనిబంటుతనమున బీరం
బుడుగక భీషణగదఁ గొని, యడిచెఁ మఖముయవరాహు నమితోత్సాహున్.

క. త్రిదశారి దన్ను వ్రేసిన, గదఁ బదమునఁ బోవఁ దన్ని కమలాతుఁడు పెం
పొదవఁగ మనమున మోదము, గదురఁగ లేనగవు వదనకమలముఁ బొదవన్.

వ. ఇవ్విధంబున గదఁ బోవం దన్ని యసురవిభునితో ని ట్లనియె. 682

చ. ఘనగదఁ గేలఁ బూని భుజగర్వ మెలర్పఁగ నన్ను సంగరా
వని నెదిరింతు రార యనివారణ దైత్యకులేశ్వరాధమా
యనవుడు వాఁడు నుబ్బి గద నంబుజనాభుని వ్రేసె వ్రేసినం
దనుజవిభేది వట్టికొనెఁ దార్క్ష్యఁ డహీంద్రునిఁ బట్టుకైవడిన్. 683

క. దితిజుఁడు దనబల మప్రతి, హతతేజుం డగుసరోరుహాక్షునిశౌర్యో
న్నతిమోఁదఁ బెట్ట కుండుట,మతి నెఱిఁగియుఁ బెనఁగె దురభిమానముపేర్మిన్. 685

వ. అంత.

సీ. కాలానలజ్వలజ్జ్వాలావిలోలకరాళ మై పెంపొందుశూల మంది
సురవైరి యజ్ఞసూకరరూపధరుఁ డైనవనజనాభునిమోఁదవైవ నదియు
సద్ద్విజోత్తముమోఁదఁ జపలతఁ గావించు నభిచారకర్మంబునట్ల బెండు
పడి పఱతేఁ గని పద్మోదరుఁడు దానిఁ జక్రధారాహతిఁ జండవిక్ర

తే. మమున నడుమన వడిఁ ద్రుంచెఁ నమరభర్త, మహితదంభోళిచే గరుత్మంతుపక్ష
మతిరయంబునఁ ద్రుంచినగతిఁ జెలంగి, సురలు మోదింప నసురులు సొంపు డింప.

వ. అయ్యవసరంబున నయ్యసుర దనశూలంబు చక్రంబుచేత నిహతం బగుటం గని.

క. దితిజుఁడు రోషోద్ధతుఁ డై, యతినిష్ఠురముష్టిఁ బొడిచె హరి నాలోకో
న్నతుఁ డొప్పెఁ గుసుమమాలా, హతి దిగ్గజరాజుఁబోలె నతిదర్పితుఁ డై. 688

మ. హరివిూఁదఁ దితిసంభవుండు ఘనమాయాకోట్లు పుట్టించినఁ
ధరణీచక్రము భూరిపాంసుపటలధ్వాంతంబునం గప్పె భీ
కరపాషాణపురీషమూత్రఘనదుర్గంధాస్థిరక్తావళుల్
గురిసెఁ మేఘము లభ్రవీథిని మహాఘోరక్రియాలోల మై. 689

వ. మఱియును. 690

చ. తవిలి విముక్తకేశపరిధానము లుగ్రకరాళదంతతా
లువులును రక్తలోచనములుం గలభూతపిశాచడాకినీ
నివహము లంతరిక్షమున నిల్చి నిజాయుధపాణు లై మహా
రవముగ యక్షదైత్యచతురంగబలంబులఁ గూడి తోఁచినన్. 691

వ. అంత. 692

క. త్రిసవనపాదుం డగునా, బిసరుహనేత్రుండు లోకభీకర మగునా
యసురాధిపుమాయావిని, రసనకరం బైనశస్త్రరాజముఁ బనిచెన్. 693

క. ఆచక్ర భానుదీ ప్తి ధ, రాచక్ర మునందు నిండి రయమున నమ్మా
యాచక్ర ము నడఁగించెను, నీచక్ర ముఁ డైనయామినీచరునెదురన్. 694

వ. అంత నిక్కడ. 695

క. దితి దనవిభువాక్యంబుల, గతి దప్పద యనుచుఁ దలఁపఁగా జన్ను ల శో
ణితధార లొలికె రక్షిగ,పతి యగుకనకాక్షుపతనభావము దోఁపన్. 696

వ. అయ్యవసరంబున నసురవిభుండు దనచేసినమాయాశతంబులు గృతఘ్ను నకుం
గావించినయుపకారంబులుంబోలె హరిమీఁదఁ బనిసేయక విఫలంబు లయినం
బొలివోవనిబంటుతనంబునఁ బుండరీకాక్షుఁ జేరం జనుదెంచి బాహుయుగళం
బు సాఁచి వూఁచి పొడిచి రక్షోవైరివక్షంబుఁ బీడించిన నయ్యధోక్షజుండు
దప్పించుకొని తలంగినం జెలంగి దైత్యుండు నిష్ఠురం బగుముష్టిం బొడిచిన
నసురాంతకుండు మిసిమింతుండు గాక రోషభీషణాకారంబున వాసవుండు
వృత్రాసురుం డెగటార్చినచందంబున వజ్రివజ్రసన్నిభం బగునఱిచేతం గఱుకు
టసురకటితటంబుఁ జటులగతి వ్రేసిన నాహిరణ్యాక్షుండు దిర్దిరం దిరిగి
యుదస్తలోచనుం డై సోలి యొట్టకేలకు నెదుర నిలువంబడె నంత. 697

క. దిట చెడి లోఁబడె దైత్యుఁడు, సటికిఁ దంష్ట్రావిభిన్నశత్రుమహోర
స్తటికిఁ ఖరఖురపుటికిం, గటితటహతకమలజాండఘటికిం గిటికిన్. 698

వ. ఇట్లు లోఁబడిన. 699

మ. దివి నింద్రాదులు సంతసింప హరి మొత్తెం గర్ణమూలంబునం
బవిసంకాశకఠోరహస్తమున శుంభల్లీలమై దాన దా
నవలోకేశుఁ డుదస్తనేత్రుఁ డగుచుఁ దైన్యంబు వాటిల్లఁగా
భువిమీఁదఁ బడి గూలె మారుతహతోన్మూలావనీజాకృతిన్. 700

క. బుడబుడ నెత్తురు గ్రక్కుచు, వెడరూపము దాల్చి గ్రుడ్డు వెలి కుఱుక నిలం
బడి పండ్లు గీటుకొనుచును, విడిచెం బ్రాణములు దైత్యవీరుం డంతన్. 701

తే. పడినదనుజేశ్వరునిఁ జూచి పద్మసంభ, వాదిదివిజులు వెఱఁగంది రాత్మలందు
నితఁడు వొందుట యొట్లొకో యీయవస్థ, నని తలంచుచు మఱియు నిట్లనిరి [వరుస.

మ. వర యోగీంద్రులు యోగమార్గముల నెవ్వానిఁ మనోవీథి సు
స్థిరతఁ లింగశరీరభంగమునకై చింతింతు రాపంకజో
దరుపాణ్యాహతిఁ దన్ముఖాంబురుహముఁ దర్శించుచుం జచ్చెదు
ర్భరితో త్తంసుఁడు దైత్యవల్లభునిసౌభాగ్యంబు దా నెట్టిదో. 703

చ. సమమతి వీరు దైత్యకులశాసనుపారిషదుల్ మునీంద్ర శా
పమున నికృష్టజన్మమునఁ బైకొని పుట్టియు నేఁడు విష్ణుచే
సమయుటఁ జేసి మీఁద నగుజన్మమునఁ జలజాక్షునిత్యవా
సమున వసింతు రెన్నఁటికిఁ జావును బుట్టువు లేవు వీరికిన్. 704

క. అని వెఱఁగు నొంది పావన,తను వొందినయట్టివికచతామరసాక్షు
న్న నిమిషమునియోగిజనా, వనదక్షు దనుజకరటివరహర్యక్షున్. 705

వ. కనుంగొని. 706

చ. వనజదళాక్షి యీజగతివారలమర్మము లీ వెఱంగి యీ
సునఁ బగఁబట్టునీదివిజసూదనుఁ జంపితి గాన యింక శో
భన మగు నంచు హస్తములు ఫాలములం గదియించి యందఱుఁ
వినమితు లై నుతించిరి వివేకవిశాలునిఁ బుణ్యశీలునిన్. 707

వ. అంత. 708

చ. సవనవరాహమూర్తి సురశత్రువుఁ ద్రుంచినమోఁద భారతీ
ధవముఖదేవతామునికదంబము దన్ను నుతించునట్టిసం
స్తవమున కాత్మలోనఁ బ్రమదంబున బొంది సమగ్రమంగళో
త్సవము దలిర్ప నందఱుఁ బ్రసాదవిలోకన మొప్పఁ జూచుచున్. 709

చ. అరిగె వికుంఠధామమున కస్మహితోత్సవసూచకంబు గా
మొరసె సుపర్వదుందుభ లమోఘము లై ధరణీతలంబునం
గురిసె ప్రసూనవృష్టి శిఖికుండము లెల్లెడఁ దేజరిల్లె భా
స్కరశశిమండలంబులు నిజద్యుతితో వెలుఁగొందె నత్తఱిన్. 710

క. అని యీపుణ్యచరిత్రము, వనరుహసంభవుఁడు ద్రిదివవాసులకుం జె
ప్పినయది మైత్రేయుఁడు విదు,రున కెఱిఁగించినవిధంబు రూఢము గాఁగన్. 711

క. శుకయోగి పరీక్షిత్తున, కకుటిలమతి నెఱుఁగఁ జెప్పె నని సూతుఁడు శౌ
నకముఖ్యు లైనమునివరు,లకుఁ దెలియఁగఁ జెప్పె మతీయు లాలన మొప్పన్. 713

క. అనఘుం బగునీచరితము, వినినఁ బఠించిన లభించు విశ్రుతకీర్తుల్
వనజోదరుపదభక్తియు, మునుకొని యిహపరసుసౌఖ్యములు జనములకున్.

వ. అని చెప్పి వెండియు సూతుండు మహర్షుల కిట్లనియె నట్లు పరీక్షిన్న రేంద్రుండు
శుకయోగీంద్రుం గనుంగొని మునీంద్రా హిరణ్యాక్షవధానంతరంబున వసుం
ధర సమస్థితిం బొందినవిధంబును స్వాయంభువమనువుఁ బుట్టించినయనంతరం
బున విరించి దివ్యప్రజాతిజంతుసృష్టినిమిత్తంబు లైనమార్గంబు లెన్ని సృజించె
మహాభాగవతోత్తముం డయినవిదురుండు గృష్ణున కపకారంబు దలంచినపాప
వర్తను లగుధృతరాష్ట్రపుత్రులం బాసి జనకుం డగుకృష్ణద్వైపాయనునకు
సముం డగుచుఁ దనమనోవాక్కాయకర్మంబులు గృష్ణునంద చేర్చి భాగవత
జనోపాసకుం డై పుణ్యతీర్థసేవాసమాలబ్ధయశోవిగతకల్మషుం డగుచు మైత్రేయ
మహాముని నేమిప్రశ్నంబు లడిగె నవి యెల్లం దెలియ నాన తిమ్మనిన
రాజేంద్రునకు శుకయోగీంద్రుం డిట్లనియె. 715

సీ. విమలాత్మఁ డైనయవిదురుండు మైత్రేయమునివరుఁ జూచి యి ట్లనియెఁ బ్రీతిఁ
జతురాత్మ సకలప్రజాపతి గైనట్టి జలజగర్భుఁడు ప్రజాసర్గమందు
మును ప్రజాపతులను బుట్టించి వెండియుఁ జిత్తమం దేమి సృజియింపఁ దలఁచె
మును సృజించినయట్టిమును లమ్మరీచ్యాదు లబ్జజునాదేశ మాత్ర నిలిపి
తే. యర్థి నెట్లు సృజించిరి యఖిలజగము, మెఱసి మఱి వారు భార్యాసమేతు లగుచు
నేమి సృజియించి రవిగాక కామినులను, బాసి యేమి సృజించి రాభద్రయశులు.
క. అందఱుఁ దమలో నైక్యముఁ, జెందినచో నేమి దగ సృజించిరి కరుణా
కందళితహృదయ మయిన్నియుఁ, బొందుగ నెఱిఁగింపు మయ్య బుధనుతనాకున్.

చతుర్ముఖుం డొనర్చుయక్షాదిదేవతాగణసృష్టి దెలుపుట

సీ. అనిన మునీంద్రుఁ డి ట్లనియె జీవాదృష్టపరుఁడు మాయాయు క్తపురుషవరుఁడుఁ
గాలాత్మకుఁడు ననుకారణంబున నిర్వికారుఁ డైనట్టిజగన్ని వాసుఁ
డాది జాతక్షోభుఁ డయ్యె నమ్మేటివలనను గుణత్రయంబును జనించె
నాగుణత్రయమునం దయ్యె మహత్తత్త్వ మది రజోగుణహేతు వైనదాని
తే. యం దహంకార మొగిఁ ద్రిగుణాత్మకమునఁ
బొడమె మఱి దాని వలనఁ బ్రభూతమయ్యెఁ
బంచతన్మాత్రలందు సంభవము నొందె.
భూతపంచక మీసృష్టి హేతు వగుచు. 718
వ. అవియును దమలోన ప్రత్యేకంబ భువననిర్మాణకర్మంబునకు సమర్థంబులు గాక
యన్నింటిసంఘాతంబునఁ బాంచభౌతికం బైనహిరణ్మయాండంబు సృజియించె
నదియును జలాంతర్వర్తి యై వృద్ధిఁ బొందు చుండె నంత. 719
సీ. నారాయణాఖ్య మున్నతి నొప్పబ్రహ్మంబు సాహస్రదివ్యవర్షంబు లోలి
వసియించి యుండె నావాసుదేవునినాభియందు సహస్రసూర్యప్రదీప్తిఁ
దనరుచు సకలజీవనికాయయుత మగుపంకజాతంబు సంభవము నొందెఁ
బరఁగంగ నందులో భగవదధిష్ఠితుం డై స్వరాట్టగుచతురాననుండు
తే. జనన మందెను దత్పద్మసంభవుండు, నామరూపగుణాదిసంజ్ఞాసమేతుఁ
డగుచు నిర్మాణ మొనరించె నఖిలజగము, వనజజుండునిజచ్ఛాయవలన మఱియు.
సీ. తామిస్రమును నంధతామిస్రమును దమమును మోహనము మహామోహనంబు
ననుపంచమోహారూపాత్మక మైనయవిద్యఁ బుట్టించి యవ్వేళఁ దనకుఁ
దన తమోమయదేహ మని థాత రోసి తత్తనువు విసర్జించె థాతృముక్త
దేహంబు సతతక్షుత్తృష్ణల కావాసమును రాత్రిమయము నయ్యెను దలంప
తే. నందులో యక్షరక్షస్సులన జనింప, వారి కప్పుడు క్షుత్తృషల్ వఱులఁ గొంద
ఱాచతుర్ముఖు భక్షింత మనిరి కొంద, ఱతని రక్షింత మని తగ నాడి రంత.
వ. ఇట్లు వలుకుచు భక్షించువార లయి థాతసన్నిధికిం జనిన నతండు భయవిహ్వా

లుం డై యేను మీ యాజ్ఞకుండను మీరలు మత్పుత్రులరు నన్ను హింసింపకుం డనుచు మా మా జఘ్నత రక్షత యనుశబ్దంబులు వలుకం దన్నిమిత్తంబున వార లకుం గ్రమంబున యజ్ఞరక్షోనామంబులు ప్రకటంబు లయ్యె వెండియుం బ్రభా విభాసితం బైనయొక్కకాయంబు ధరియించి సత్త్వగుణగరిష్ఠులుం బ్రభావం తులు నగుసుపర్వాలం బ్రముఖులంగా సృజియించి తత్ప్రభామయగాత్రవిసర్జనం బు సేసిన నది యహోరూపంబై దేవతావళికి నాశ్రయంబయ్యె మఱియు జఘ నంబువలన నతిలోలుపు లైనయసురులం బుట్టింప వార లతికామాతురు లగుటంజేసి య్యజునిం జేరి మిథునకర్మం బపేక్షించిన విరించి నగుచు నిర్లజ్జు లయినయసు రులు దనవెంటం దగులం బఱచి ప్రసన్నార్తిహరుండును భక్తజనానురూపసం దర్శనుండును నైననారాయణుం జేరి తత్పాదంబులకుం బ్రణమిల్లి యి ట్లనియె.

క. రక్షింపుము రక్షింపు ము, పేక్షింపక వినుతనిఖలబృందారక వి
శ్వక్షేమంకర విను మిటు, దక్షత నీయాజ్ఞ నేను దల నిడి వరుసన్. 723

తే. ఈప్రజాసృష్టి కల్పనం బే నొనర్ప, నందుఁ బాపాత్ము లైనయీయసుర లిపుడు
నను రమింపఁగ డాయ వచ్చినఁ గలంగి, యిటకు వచ్చితి ననుఁ గావు మిద్ధచరిత.

వ. అదియునుం గాక లోకంబువారలకుం గ్లేశంబు లొనరింపం గ్లేశంబునం బొందిన వారల్క్లేశంబు లపనయింపను నీవ కాక యితరులు గలరే యని స్తుతియించినఁ బద్మజాకార్ష్ణ్యం బెఱుంగ నవధరించి వివిక్తాధ్యాత్మదర్శనుం డగుచుఁ గమలసం భవ భవద్ఘోరతనుత్యాగంబు సేయు మని యానతిచ్చిన నతండు నట్ల చేసె నంత నదియును. 725

సీ. నవ్యకాంచనరణన్మణినూపురారావవిలసితపాదారవిందయుగళ
కాంచీకలాపసంకలితదుకూలవస్త్రస్ఫారపులిననితంబబింబ
రాజితానోన్యకర్కశపీనకరికుంభపృథుకుచభారకంపితవల్గ్న
మదిరారసాస్వాదమదవిఘూర్ణితచారుసితనవవికచరాజీవనయన
తే. యపరపక్షోష్ణమీశాంకాభనిటల, మదవదళికులరుచిరోపమానచికుర
లలితచంపకకుసుమవిలాసనాస, హాసలీలావలోకన యబ్జపాణి. 726

క. అనఁ దగి సంధ్యారూపం,బున లలనారత్న మపుడు పుట్టిన దానిం
గనుఁగొని దానవు లుపగూ, హన మొగిఁ గావించి పలికి రందఱుఁ దమలోన్.

క. ఈసౌకుమార్య మీవయ, సీసౌందర్యక్రమంబు నీధైర్యంబు
న్నీసౌభాగ్యవిశేషము, నేసతులకుఁ గలదు చూడ నిది చిత్ర మగున్. 728

చ. అని వెఱఁగంది యద్దనుజు లందఱు ని ట్లని రీతలోదరిం
గని మన మంతనుండియును గామకళ్ళి జరించు చుండఁగా
మనయెడ దీనిచిత్తమున మక్కువ లేమికి నేమి హేతువో
యని బహుభంగులం బలికి యా ప్రమదాకృతి యైనసంధ్యతోన్. 729

వ. ఇ ట్లనిరి. 730

క.ఓ కదలీ స్తంభోరువ, యేకుల మేజాడదాన వెవ్వారిసుత వి
శ్లేకాంతంబున నిచ్చట, నేకారణమునఁ జరించె దెటిఁగింపు తగన్. 731

క. భవదీయచారురూప, ద్రవిణలసత్పుణ్యభూమిఁ దగుమోహమునం
దవిలినదుర్భరులను మముఁ, గవయవు పుష్పాస్త్రబాధ ఘనమయ్యెఁ గదే.

వ. మఱియుఁ దదీయసౌందర్యం బుగ్గడింప నలవి గాక చింతించుచు. 733

సీ. గురుకుచభారసంకుచితావలగ్నంబు దనరారునాకాశతలము గాఁగ
లలితపల్లవపాణితలమునఁ జెన్నొందు చెండు పతత్పతంగుండు గాఁగ
సలలితనీలవేశలపృథుధమ్మిల్లబంధంబు ఘనతమఃపటలి గాఁగఁ
బ్రవిమలతరకాంతభావవిలోకనజాలంబు దారకాసమితి గాఁగఁ
తే. గడఁగి మైపూఁత సాంధ్యరాగంబు గాఁగ
నంగనాకృతి నొప్పుసంధ్యావధూటిఁ
గదిసి మనములమోహంబు గడలుకొనఁగ
నసురు లందఱుఁ గూడి యి ట్లనిరి మఱియు. 734

క. వెలయఁగఁ బద్మం బేక, స్థలముననే యొప్పుఁ గాని త్వత్పదపద్మం
బిలబహుగతుల ననేక, స్థలములఁ దనరారుఁగాదె తరుణాబ్జముఖీ. 735

క. అని దనుజులు దమమనముల, ననురాగము లుప్పతిల్ల నందఱు నాసం
ధ్యను బట్టికొనిరి వనజా,సనుఁ డప్పుడు హృదయమందు సంతస మందెన్. 736

క. సరసిజభవుఁ డయ్యెడఁ దన, కర మాఘ్రాణింప నపుడు గంధర్వులు న
ప్పరసలుఁ బుట్టిరి ధాతయుఁ, బరువడి నాత్మీయతనువుఁ బాసిన నదియున్. 737

వ. చంద్రికారూపం బైన, దద్ధాత్రంబు విశ్వావసుపురోగము లగుగంధర్వాప్సరో
గణంబులు గైకొనిరి వెండియుం గమలగర్భుండు తండ్రోన్మాదజృంభికానిద్రా
రూపం బైనశరీరంబు దాల్చి పిశాచగుహ్యకసిద్ధభూతగణంబులం బుట్టించిన
వారలు దిగంబరులు ముక్తకేశులు నయినం జూచి ధాత లోచనంబులు ము
కుళించి తద్ధాత్రంబు విసర్జనంబు గావించిన నది వారలు గైకొనిరి వెండియు
నజుండు దన్ను నన్నవంతునిం గాఁ జింతించి యదృశ్యదేహుం డగుచుం బితృ
సాధ్యగణంబులం బుట్టించిన వారలు దమ్ముఁ బుట్టించినయదృశ్యశరీరంబునకుం
గార్యం బగుదేవభాగంబుఁ గైకొనినం దత్కారణంబునం బితృసాధ్యగణంబుల
నుద్దేశించి శ్రాద్ధంబుల హవ్యకవ్యంబు లాచరింతురు మఱియును. 738

సీ. సజ్జనస్తుత విను చతురతఁ బంకజాసనుఁడు దిరోధానశక్తివలన
నరసిద్ధవిబుధకిన్నరులను బుట్టించి తవిలి వారికిఁ దిరోధాననామ
ధేయ మైనట్టియాదేహంబు నిచ్చెను వెండియు భారతీవిభుఁడు దనకుఁ

బ్రతిబింబ మగుశరీరమునఁ గిన్నరులఁ గింపురుషులఁ బుట్టింపఁ బూని వారు

తే. ధాతృప్రతిబింబదేహాముల్ దాల్చి వరుస, నిద్దఱిద్దఱు గవగూడి యింపులొదవ
బ్రహ్మోపరమైనగీతముల్ వాడుచుండి, రంతఁ బంకజసంభవుఁ డాత్మలోన. 739

క. తనసృష్టి వృద్ధి లేమికిఁ, గనలుచు శయనించి చింతఁ గరచరణాదుల్
గొనఁగొని కదలింపఁగ రా,లినరోమము లుగ్రకుండలివ్రజ మయ్యెన్. 740

క. వనజజుఁడు దన్నుఁ గృతకృ,త్యునిఁగా భావించి యాత్మఁ దుష్టి వహింపఁ
మనమున నిఖిలజగత్రా,వను లగుమనులం ద్రిలోకవరుల సృజించెన్. 741

సీ. పుట్టించి వారికిఁ బురుషరూపం బైనతనదేహ మిచ్చినఁ దగిలి వారు
గనుఁగొనిమున్ను పుట్టినవారిఁ గూడి యావనజసంభవున కిట్లనిరి దేవ
యఖిలజగత్సృష్ట వైననీచేతఁ గావింపంగఁబడినయీవితతసుకృత
మాశ్చర్యకరము యజ్ఞాదిక్రియాకాండ మిామనుసర్గ మం దీడ్యమయ్యెఁ

తే. దద్భవిర్భాగములు మాకుఁ దవిలి జిహ్వా
లందు నాస్వాదనములు సేయంగఁ గలిగె
ననుచు మనముల హర్షంబు లతిశయిల్ల
వినుతి సేసిరి భారతీవిభుని మతియు. 742

వ. వరతపోయోగవిద్యాసమాధియుక్తంబగుచు ఋషివేషధరుండును హృషీకాత్మం
డును నై ఋషిగణంబులం బుట్టించి సమాధియోగైశ్వర్యతపోవిద్యావిర క్తి
యుక్తంబగునాత్మయశరీరాంశంబు వారికిం గ్రమంబున నొఁకొక్కనికిఁ నిచ్చునని
మైత్రేయుండు సెప్పినవిని విదురుండుపరమానందంబునం బొంది గోవిందుచరణార
విందంబులు డెందంబునం దలంచి వెండియు మైత్రేయునిం జూచి యిట్లనియె.

సీ. వరగుణస్వాయంభువమనువంశం బిలఁ బరమసమ్మతము దప్పదు తలంపఁ
గొనఁగొని తద్వంశమున మిథునక్రియఁ జేసి ప్రజావృద్ధిఁ జెప్పి తీవు
అదియును గాక స్వాయంభువమనువుకుఁ బూని ప్రియవ్రతోత్తానపాదు
లనునందనులు గల రంటివి వారు సప్తద్వీపవతియైనధాత్రి నెల్ల

తే. ధర్మమార్గంబు లేమియుఁ దప్పకుండ, నఘము లై యెట్లు పాలించిరయ్య వారి
చరిత మెల్లను సత్కృపానిరతబుద్ధి, నెఱుఁగ వినిపింపు నాకు మునీంద్రచంద్ర.

వ. అదియునుంగాక తన్మనుపుత్రియు యోగలక్షణసమేతయు నగుదేవహూతియను
కన్యకారత్నంబును స్వాయంభువుండు గర్దమునకు నేవిధంబునం బెండ్లిచేసె నా
దేవహూతియందు మహాయోగియయినకర్దముండు ప్రజలనేలాగునం బుట్టించె
నదియునుంగాక కర్దముండు రుచి యనుకన్యను దక్షప్రజాపతి కిచ్చెనని చెప్పి
తి వారుచియందు నమ్మహాత్ముండు యజ్ఞపురుషు యేలాగునం బుట్టించె నవి యన్నియుం
దెలియ నానతీయవలయు ననియడిగిన విదురునకు మైత్రేయుం డిట్లనియె.

కర్దముఁడు భగవదనుజ్ఞ వడసి దేవహూతిని బెండ్లియాడుట

క. వినుమనఘ కృతయుగంబున, మునినాథుం డయినకర్దముఁడు ప్రజల సృజిం
పను వనజసంభవునిచే,త నియుక్తుం డగుచు మది ముదము సంధిల్లన్. 746

తే. ధీరగుణుఁడు సరస్వతీతీరమందుఁ దవిలి పదివేలదివ్యవత్సరము లోలిఁ
దపముసేయుచు నొకనాఁడు జపసమాధి,నుండి యేకాగ్రచిత్తుఁడై నిండువేడ్క. 747

క. వరదుఁ బ్రసన్నుఁ మనోరథ, వరదానసుశీలు నమరవంద్యు రమేశున్
దురితవిదూరు సుదర్శన, కరుఁ బూజించిన నతండు కరుణాకరుఁడై. 748

వ. అంతరిక్షంబునం బ్రత్యక్షుం బైన. 749

సీ. తరణిసుధాకరకిరణసమంచితసరసీరుహోత్పలస్రగ్విలాసుఁ
గంకణనూపురగ్రైవేయముద్రికాహారకుండలకిరీటాభిరాముఁ
గమనీయసాగరకన్యకాకౌస్తుభమణిభూషణోద్భాసమానవక్షు
సలలితదరహాసచంద్రికాధవళితచారుదర్పణవిరాజదక్షపోలు

తే. శంఖచక్రగదాపద్మచారుహస్తు, నలికులాలకరుచిభాస్వదలికఫలకుఁ
బీతకౌశేయవాసుఁ గృపాతరంగి, తస్మితేక్షణుఁ బంకజోదరుని హరిని. 750

వ. మఱియు శబ్దబ్రహ్మశరీరవంతుండును సదాత్మకుండును జ్ఞానైకవేద్యుండును వైన
తేయాంసవిన్యస్తచరణారవిందుండును నయినగోవిందునిఁ గనుంగొని సంజాత
హర్షలహరీపరవశుండును లబ్ధమనోరథుండును వగుచు సాష్టాంగదండప్రణా
మంబు లాచరించి తదనంతరంబ. 751

క. ముకుళితకరకమలుం డయి, యకుటిలసద్భక్తిపరవశాత్మకుఁ డగుచున్
వికచాంభోరుహలోచను, నకు నిట్టనియెం దదాననముఁ గనుఁగొనుచున్. 752

సీ. అబ్జాక్ష సకలభూతాంతరాత్ముఁడ వనఁ దనరు చుండెడినీదుదర్శనంబుఁ
దలకొని సుకృతసత్ఫలభరితంబు లైనట్టియనేక జన్మానుసరణ
ప్రకటయోగక్రియాభ్యాసనిరూఢు లైనట్టియోగీశ్వరు లాత్మఁ గోరి
యెంతురు యోగీశ్వరేశ్వర యే భవత్పాదారవిందసందర్శనంబు

తే. గంటి భవవార్ధిఁ గడవంగఁ గంటి మంటిఁ, గడఁగి నాలోచనంబులకలిమి నేఁడు
దవిలి సఫలత నొందె మాధవ ముకుంద, చిరదయాకార సత్యలక్ష్మీవిహార. 753

వ. అదియునుం గాక దేవా భవదీయమాయావిమోహితుఁ లై హతమేధస్కుఁ లై
సంసారపారావారోత్తారకంబు లైనభవదీయపాదారవిందంబులు దుచ్ఛవృత్తి
కాము లయి సేవించి నిరయగతు లైనవారిం దత్కామయోగ్యంబు లగు
మనోరథంబుల నిత్తు వట్టిసకాము లైనవారి నిందించునేనును గృహమేధధేనువు
నశేషమూలయుం ద్రివర్గకారణయు సమానశీలయు నయినభార్యం బరిణయం
బుగా నపేక్షించి కల్పతరుమూలసదృశంబు లైనభవదీయపాదారవిందంబులు
సేవించితి నయిన నొక్కవిశేషంబు గలదు విన్నపించెద నవధరింపుము బ్రహ్మ

త్మకుండ వయిననీదువచస్తంతునిబద్ధులై లోకులు కామహతు లైరఁట యేనును
వారల ననుసరించినవాఁడ నై కాలాత్మకుండ వైననీకు నభిమతం బగునట్లుగాఁ
గర్మమయం బైనభవదాజ్ఞాచక్రంబు ననుసరించుటకుఁ గాని మదీయకామంబు
కొఱకుఁగాదు భవదీయమాయావినిర్మితంబును గాలాత్మకభూరివేగసమాయు
క్తంబును నక్షీరంబును నైనబ్రహ్మంబునందు భ్రమణశీలంబును నధిమాససమేత
త్రయోదశమాసారంబును షష్ట్యుత్తరశతత్రయాహోరాత్రమయప్రపంబును
ఋతుషట్కసమాకలితనేమియుం జాతుర్మాస్యత్రయవిరాజితనాభియు నపరిమిత
క్షణలవాదిపరికల్పితపత్రశోభితంబునుంగాలాత్మక భూరివేగసమాయుక్తంబును
నైనకాలచక్రంబు సకలజీవనికరాయుర్హరసనతత్పరం బగుంగాని కామాభిభూత
జనానుగతపశుప్రాయు లగులోకుల విడిచి భవపరితాపనివారణకారణంబయిన
భవదీయచరణాతపత్రచ్ఛాయాసమాశ్రయు లై తావకీనగుణకథనసుధాస్వా
దనరుచిరలహరీనిరసితసకలదేహధర్ములై నభగవద్భక్తజనాయుర్హరణ సమర్థంబు
గాకుండు నని వెండియు. 754

మ. అనఘా యొక్కఁడవయ్య నాత్మకృతమాయాజాతసత్త్వాదిశ
క్తినికాయస్థితి నీజగజ్జననవృద్ధిధ్వంసహేతుప్రభా
వనిరూఢిం దగు దూర్ణనాభిగతి విశ్వస్రుత్య సర్వేశ సి
ద్ధనలీలామహిమార్ణవంబు గడవంగా వచ్చునే యేరికిన్. 755

వ. దేవా శబ్దాదివిషయసుఖకరం బగురూపంబు విస్తరింపం జేయు టెల్ల నస్మదను
గ్రహార్థంబు గాని నీకొఱకుం గా దాత్మీయమాయాపరివర్తితలోకతంత్రంబు
గలిగి మదీయమనోరథసుధాప్రవర్షి వైననీకు నమస్కరించెద. 756

మ. అని యిబ్భంగి నుతించినఁ విని సరోజాక్షుండు మోదంబునఁ
వినతానందనకంధరోపరిచరద్విభ్రాజమానాంగుఁ డై
యనురాగస్మితచంద్రికాకలితశోభాలోకుఁ డై యమ్మునీం
ద్రునిఁ గారుణ్య మెలర్పఁ జూచి పలికెఁ రోచిష్ణుఁ డై వ్రేల్మిడిన్. 757

క. మునివర యేకోరిక నీ, మనమునఁ గామించి ననుఁ సమంచితభక్తిఁ
నెనరునఁ బూజించితి నీ, కనయము నాకోర్కి సఫలమయ్యెడుఁ జుమ్మీ. 758

వ. అని యానతిచ్చి ప్రజాపతిపుత్రుండును సమ్రాట్టును నైనస్వాయంభువమనువు
బ్రహ్మావర్తదేశంబునందు సప్తార్ణవమేఖలామండితమహీమండలంబుఁ బరిపాలిం
చుచున్నవాఁ డమ్మహాత్ముం డపరదివసంబున నిందులకు శతరూప యనుభార్యా
సమేతుం డై భర్తృకామ యగుకూఁతుం దోడ్కొని భవదీయసన్నిధికిం జను
దెంచి నీకు ననురూపవయశ్శీలసంకల్పగుణాకర యైనతనపుత్రిం బరిణయంబు
గావించి భవదీయమనోరథంబు సిద్ధించు ననుం జిత్తంబున సంస్మరించు
చుండు నమ్మనుకన్య నిను వరించి భవదీర్ష్యంబువలన నలిసౌందర్యవతు లయిన

కన్యలం దొమ్మండ్రం గను నాకన్యకాననకంబునందు మునీంద్రులు పుత్రోత్పా
దనంబులు సేయం గలరు నీవు మదీయశాసనంబును ధరియించి మదర్పితాశేష
కర్ముండ వగుచు నైకాంతికస్వాంతంబున భూతాభయదానదయాచరితజ్ఞానివై
నాయందు జగంబులు గల వనియు నీయందు నేఁ గల ననియు నెఱింగి సేవిం
పుము చరమకాలంబున ననుం బొందఁ గలవు భవదీయవీర్యంబువలన నేను
నీభార్యాగర్భంబుఁ బ్రవేశించి మత్కళాంశంబునఁ బుత్రుండ నై సంభవించి
నీకుం దత్త్వసంహిత నుపన్యసింతు నని జనార్దనుండు గర్దమున కెఱింగించి
యతండు గనుంగొను చుండ నంతర్హితుం డై. 759

చ. అతులసరస్వతీసరిదుదంచితబాలరసాలసాలశో
భితతటతుంగరంగ మగుబిందుసరంబు వినిర్మించి యం
చితగరుడాదిరోహణము సేసి తదీయగరుత్పరిభూతరు
త్పరితతివిలక్షణక్రమవిరాజితసామము వించు మోదియై. 760

చ. అరిగె వికుంఠధామమున కంత సకామనుఁ డై నకర్దముం
డరయ విమోహి యై మనమునందలిముందటవచ్చుకోరికల్
పిరిగొనుచుండఁ దత్క్షణము బిందుసరంబున కేఁగి యిందిరా
వరుఁ దలపోయుచుండె జనవంద్యుఁడు భక్తినితాంతచిత్తుఁ డై. 761

వ. అంత స్వాయంభువుండు గనకరథారూఢుం డగుచు నిజభార్యాసమేతుఁ డై
భర్తృవాంఛాపర యైనపుత్రికం దోడ్కొనుచు నిజతనూజకుం దగినవరు
నన్వేషించుచు భువనంబునం గలయం గ్రుమ్మరి యొందునుం గానక వచ్చివచ్చి. 762

ఉ. ముందటఁ గాంచె నంత బుధముఖ్యుఁడు పిష్ణుఁడు గర్దముఁ దయా
నంద మెలర్పఁ జూడ నయనంబుల రాలినబాష్పముల్ ధర
బిందువు లై వెసం దొరఁగి పేర్చి సరస్వతిఁ జుట్టి పాఱుటన్
బిందుసరోవరం బనఁడిపేరఁ దనర్చినపుణ్యతీర్థమున్. 763

ఉ. అందుఁ దమాలసాలవకుళార్జుననింబకదంబపాటలీ
చందననారికేళఘనసారశిరీషలవంగలుంగమా
కందకుచందనక్రముకకాంచనబీజపిత్థమల్లికా
కుందమధూకమంజులనికుంజములం దనరారి వెండియున్. 764

క. పరిపక్వఫలభరానత, తరుశాఖానికరనివసితస్ఫుటవిహగో
త్కరబహుకోలాహలరవ, భరితదిగంతములు గలిగి భవ్యంబగుచున్. 765

క. అతినిశితచంచుదళన, క్షతనిర్గతపక్వఫలరసాస్వాదనమో
దితరాజశుకవచోర్థ, శ్రుతిఘోషము సెలఁగె శ్రవణసుఖదం బగుచున్. 766

క. లలితసహకారపల్లవ, కలితాస్వాదనకషాయకంఠవిరాజ
త్కలకలరవపంచమస్వర, కలనాదము లుల్లసిల్లఁ గడు రమ్యము లై. 767

క. అతులతమాలమహీజ, ప్రతతిక్షణజాతజలదపరిశంకాంగీ
కృతతాండవఖేలనవిల, సితపించవిభాసిబాలశిఖిసేవ్యం బై. 768

క. కారండవ జలకుక్కుట, సారస బక చక్రవాక షట్పద హంసాం
భోరుహ కైరవ నవక,ల్లోర విరాజితసరోరుహాకరయుత మై. 769

క. కరి పుండరీక వృక కా,సర శశ భల్లూక హరిణ చమరీ హరి సూ
కర ఖడ్గ గవయ వలీముఖ, శరభ ప్రముఖాగ్రవన్యసత్త్వాశ్రయమై. 770

వ. ఒప్పూనప్పరమతాపసోత్తమునియాశ్రమంబుఁ గనుంగొని మితపరిజనంబులతోడం
జొచ్చి యందు. 771

సీ. అంచిత బ్రహ్మచర్యవ్రతయోగ్యమై విలసిల్లుఘనతపోవృత్తిచేత
దేహంబు రుచిరసందీప్తిమై చెలువొందఁ గడుఁ గృశీభూతాత్మకాయుఁ డయ్యు
నలినోదరాలాపనవసుధాపూరంబు శ్రోత్రాంజలులఁ ద్రావి చొక్కి యున్న
కతనఁ గృశీభూతకాయుండు గాక జటావల్కలాజినశ్రీ వెలుంగఁ

తే. గమలపత్రవిశాలనేత్రములు దనర, నలినసంస్కారసంచితానర్ఘ్యనూత్న
రత్నమును బోలియున్నకర్దమునిఁజూచి,భక్తి నమ్రను వెరఁగెఁ దత్పాదములకు. 772

వ. ఇట్లు వందనంబు గావించినం గర్దముండు దనగృహంబునకు వించై చనుదెంచిన
యమ్మనువు నాదరించి యర్ఘ్యపాద్యాదివిధులం బరితుష్టునిం గావించి పూర్వో
క్తం బైనభగవదారాధనంబు సంస్మరించి స్వాయంభువున కిట్లనియె. 773

సీ. వరగుణాకర భగవద్భక్తియుక్తుండ వైనత్వదీయపర్యటన మెల్ల
శిష్టపరిగ్రహదుష్టనిగ్రహములకొఱకుఁ గదా పుణ్యపురుష మతీయు
వనజహితాహిత వహ్ని సమీర వైవస్వత వార్ధిప వాసవాత్మ
కుఁడవు హరిస్వరూపుఁడ వైననీకును మానితభక్తి నమస్కరింతు

తే. ననఘ నీ విప్పుడే నేమి యఖిలలోక,జైత్రమగు హేమమణిమయస్యందనంబు
నెక్కి కోదండపాణివై యిద్ధసైన్య, పదవిఘట్టనచే భూమిభాగ మగల. 774

మ. తరణిం బోలెఁ జరింపకున్న ఘననిద్రం బొంది యెందేని భూ
వర పద్మోదరకల్పితంబు లగునీవర్ణాశ్రమోదారవి
స్తరపాథోనిధిసేతుభూతమహిమాచారక్రియల్ దప్పి సం
కరమై చోరభయంబునన్ నిఖిలలోకంబుల్ నశించుం జుమీ. 775

వ. అని పలికి భవదాగమనంబునకు నిమిత్తం బెయ్యది యనవుడు సమాహితసకల
నిత్యకర్మానుష్ఠానుం డైనమునీంద్రునకు స్వాయంభువుం డిట్లనియె. 776

క. సరసిజగర్భుఁడు దనచే, విరచిత మైనట్టివేదవితతుల నెల్లన్
ధర వెలయించుట కై బుధ,వర మిమ్ముం దనముఖంబువలన సృజించెన్. 777

క. దురితస్వరూపపాట, చ్చరపీడం బొంద కుండ సకలక్షోణిం
బరిపాలించుట కై మము, నరవిందభవుండు భుజములందు సృజించెన్. 778

క. నెఱి నట్టిజలజభవునకుఁ, గర మంతఁగకరణగాత్రకముఁలై వరుసం
బరఁగిన బ్రహ్మతీర్థము, లరయ రమాధీశ్వరునకు నవనీయంబుల్. 779

వ. కావున హరిస్వరూపుండ నై దుర్జనదుర్ధర్షుండ వయినసీనుం గనుట మదీయ భాగ్యంబున సిద్ధించె భవత్పాదకంజకింజల్కపుంజరంజితం బైనమదీయమస్తకం బును దావకవచనసుధాపూరితంబు లైనశ్రవణంబులును మంగళాకరత్వంబున సాఫల్యంబునం బొందె నేను గృతార్థుండ నైతి దుహితృస్నేహపరిక్లిష్టాంతఃకరణుండ నై సకలదేశభ్రమణఖిన్నుండ నయిననావిన్నపం బవధరింపు మని యిట్లనియె. 780

మ. వరయోగీశ్వర దేవహూతి యనునీవామాక్షి మత్పుత్రి దా
వరలావణ్యగుణాఢ్యలఁ వినియు నెవ్వారిఁ బుడిం గోర కా
తుర యై నారదుపంపునఁ మిము వరింతు న్నంచు నేతెంచె నీ
తరుణీభిక్షఁ బరిగ్రహింపుము శుభోదాత్తక్రియాలోలతన్. 781

క. అమలినగృహమేధికకర్మములకు ననురూపగుణవిరాజితశీల
క్రమములఁ దనరినతరుణిం, బ్రమదమున వరింపుమయ్య భవ్యచరిత్రా. 782

క. అనఘు విరక్తుల కైనం, దనయంత లభించుసౌఖ్యతతి నర్జింపం
జనదఁట కామికులకు న,బ్బిన మాసుదురే లభించుప్రియసౌఖ్యంబుల్. 783

క. వినుము ఫలారంభుఁడు గృప,ణుని నడిగినఁ దనయశంబునుం దగుమానం
బును జెడుఁ గావునఁ దగ నీ,వెనయ వివాహేచ్ఛఁ దగులు టెఱిఁగి యిచటికిన్.

క. చనుదెంచితి మస్మత్ప్రా,ర్థనఁ గైకొని మత్తనూజఁ దగ వరియింపుం
డన ముని స్వాయంభువునిం, గనుఁగొని మరలంగఁ బలికెఁ గడుమోదమునన్.

సీ. అనఘు నీచేత ననన్యదత్తముగఁ బ్రతిష్ఠితం బైనయాతీవఁబోఁడి
కమనీయరూపరేఖావిలాసంబుల మానితలక్ష్మీసమాన యగుచు
నొకనాఁటిరాత్రియం దుడురాజచంద్రికాధవళితనిజసౌధతలమునందు
మహితహిరణ్మయమంజీరశోభితచరణయై నిజసఖీసహిత యగుచు

తే. గందుక క్రీడఁ జరియింప గగనమందు, వరవిమానస్థుఁ డగుచు విశ్వావసుండు
నాఁగఁ దనరినగంధర్వనాయకుండు, తరుణిఁజూచి విమోహియై ధరణిఁబడియె.

తే. పుండరీకాక్షు నెఱుఁగనిపురుషపశువు, లీతలోదరిఁ బొడగాన రేమి సెప్ప
నట్టికొమరాలు భాగ్యోదయమునఁ దాన,వచ్చి కామింప నొల్లనివాఁడు గలఁడె.

క. ఈకన్యారత్నమునకు, నాకును గుణరూపవర్తనంబులయెడ నా
లోకింప సమమ కావునఁ, గైకొని వరియింతు విగతకల్మషవృత్తిన్. 788

క. విమలాత్మ దీనికొకసమ,యము గల దెఱిఁగింతు విను గుణాకర యగునీ
రమణికి నపత్యపర్యం,తము వర్తింపుదు గృహస్థధర్మక్రియలన్. 789

ఆ. అంతమీఁద విష్ణునాజ్ఞ యూఁదలఁ దాల్చి, శమదమాదియోగసరణిఁ బొంది

సన్న్యసించువాఁడ జలజనేత్రునివాక్య, కారణమునఁజేసి ధీరచరిత. 790

క. శ్రీవిభునివలన నీలో, కావళి యుదయించుఁ బెరుఁగు నడఁగును విను రా
జీవభవాదుల కతఁడే, భూవర నిర్మాణహేతుభూతుం డరయన్. 791

వ. అని గావున నమ్మహత్తునియాజ్ఞోల్లంఘనంబు సేయ రా దని కర్దముండు వలికిన విని స్వాయంభువుండు నిజభార్య యైనశతరూపతలంపును బుత్రి యైనదేవహూతిచిత్తంబును నెఱింగినవాఁ డై మునిసమయంబున కియ్యకొని ప్రహ్లాదహృదయుం డగుచు సమంచితగుణగణాఢ్యుం డయినకర్దమునకు దేవహూతిని విధ్యుక్తప్రకారంబున వివాహంబు సేయించెఁ దదనంతరంబ శతరూపయును బారిబర్హసంజ్ఞికంబు లైనవివాహోచితదివ్యాంబరాభరణంబులు దేవహూతి కర్దముల కొసంగె నివ్విధంబున నిజకులాచారసరణిం బరిణయంబు గావించి విగతచింతాభరుండై స్వాయంభువుండు దుహితృవియోగవ్యాకులితస్వాంతుం డై కూఁతుం గౌఁగిలించుకొని చుబుకంబుఁ బుడుకుచుఁ జెక్కిలి ముద్దుగొని శిరంబు మూర్కొని ప్రేమాతిరేకంబున బాష్పధారాసిక్తమస్తకం జేసి తల్లీ పోయి వచ్చెద నని చెప్పి కర్దమునిచేత నామంత్రితుండై సిజభార్యాసమేతం బుగ రథం బెక్కి సపరివారుం డై. 792

చ. తరళతరంగవీచిసముదంచితబిందుసరస్సరస్వతీ
సరిదరవిందతుండిలలస త్తరుతీరనివాసనస్తని
శ్వరనికరాశ్రమాకలితసంపదలం గనుఁగొంచు వేడ్క ము
ప్పిరిగొన నేఁగె నాత్మపుటభేదనవిస్ఫుటమార్గవర్తి యై. 793

వ. ఇట్లు సని చని బ్రహ్మావర్తదేశంబునందు. 794

సీ. ఎందేనిఁ దొల్లి లక్ష్మీశుండు యజ్ఞసూకరమూర్తిఁ గైకొని సరభసముగ
నొడలు జాడించినఁ బుడమిపై రాలిన రోమజాలంబులు రుచిరహరిత
వర్ణ మై పొలుపారువరకుశకాశమయంబును యజ్ఞక్రియాకలాప
యోగ్యంబు నై చాల నొప్పారి బర్హిస్సు సంభవించిన దాన సకలఋషులుఁ
తే. గ్రతువులొనరించి తద్విఘ్ను కారులైన, యసురులనుద్రుంచిరట్లస్వాయంభువుండు
విష్ణుపరముగమఖముగావించి రుచిరు, మేధ సెలువొంద వచ్చి యాత్మీయపురము. 795

క. డాయంజనఁ బురజనము లు, పాయనములు దెచ్చి యిచ్చి బహుగతుల నుతుల్
సేయఁగ మంగళతూర్యము, లాయతగతి మ్రోయఁ జొచ్చె నంతగపురమున్. 796

వ. ఇట్లు ప్రవేశించి తాపత్రయోపశమనం బగుభగవద్భక్తి వృద్ధిఁ బొందించుచుఁ బుత్రమిత్రకళత్రసుహృద్బాంధవసహితుం డై పరమానందంబున. 797

ము. అతిభక్తిం బ్రతివాసరంబును హరివ్యాసంగుఁ డై మాధవాం
కితగంధర్వవిపంచికాకలితసంగీతప్రబంధానుమో
దితుఁ డై యిష్టవిభూతులందు ననురక్తిం బొంద కేప్రొద్దు న

చ్యుతసేవైకపరాయణుం డగుచు నస్తోకప్రభావోన్నతిన్. 798

మ. హరిపాదాంబురుహద్వయార్పితతులస్యామోదముం గొంచుఁ ద
చ్చరితంబుల్ దలపోయుచుం బొగడుచుం జర్చించుచుఁ వించుఁ ద
త్పరిచర్యావ్యతిరిక్తసంసరణసద్ధ్వస్తార్థకామంబులం
బరిభూతంబులు సేసి మోక్షపదసంప్రాప్తిక్రియారంభుఁ డై. 799

క. నిగమార్థగోచరుం డన, దగుహరిచరితప్రసంగతత్పరచిత్తుం
డగునతనికి స్వాంతరగము, లగుయామము లొగి నయాతయామము లయ్యెన్.

సీ. వెండియు నమ్మేటివిష్ణుమంగళకథాకర్ణనధ్యానానుగాననుతులు
సలుపుచు స్వస్వప్నజాగ్రత్సుషుప్తులఁ దలఁగించి యాపుణ్యతముఁడు దాను
జక్రిదాసుఁడు గాన శారీరమానసదివ్యమానుషభౌతికవ్యథలను
దగులక సన్మునీంద్రశ్రేణికిం దగఁ దనరుపర్ణాశ్రమధర్మగతులు

తే. దప్పకుండంగ నడపుచుఁ దగిలి సర్వ, భూతహితవృత్తి నతులవిఖ్యాతలీల
నేకసప్తతియుగము లస్తోకచరితుఁ, డగుచు వర్తించె సమ్మోద మతిశయిల్ల.

క. అని యమ్మనుచరితము విదు,రున కమ్మైత్రేయమునివరుఁడు దయతోడన్
వినిపించి కర్దమునికథ, దనరంగ నెఱిఁగింతు నని ముదంబునఁ బలికెన్. 802

కర్దమప్రజాపతియోగప్రభావంబుచే విమానంబుగల్పించి భార్యతోఁగూడఁ దాను విహరించుట.

వ. ఇట్లు స్వాయంభువుండు దేవహూతిం గర్దమునికి వివాహంబుసేసి మరలి చనినం
దదనంతరంబ దేవహూతియుఁ బతిభక్తిగలిగి భవునికి భవాని పరిచర్య సేయు
తెఱంగునఁ బతియ తనకు నేడుగడయుంగా నెఱింగి యమ్మునీంద్రునిచిత్తవృత్తి
కొలఁది దినదినంబునకు భక్తిశుశ్రూషణంబులు గావించుచు ననూనతేజోవిరాజిత యగుచుఁ గామక్రోధదంభలోభాది
గుణవిరహిత యై శరీరశుద్ధి వహించి చతురసౌహార్దస్నేహంబులుగలిగి పతియ
నైవంబుగా భావించి మృదుమధురవచనరచన యై పతిభక్తి యేమఱక వర్తింప
నైవయోగంబు నైననుం దప్పింప సమర్థుం డైనకర్దముండు నిజసేవాయాసకృశీ
భూతదేహ యై యున్న దేవహూతిం గరుణాతరంగితాపాంగుం డై కనుంగొని
మంజుభాషణంబుల నిట్లనియె. 803

ఉ. మానితధర్మమార్గమహిమస్ఫుటభూరితపస్సమాధివి
ద్యానిభృతాత్మయోగసముపార్జితవిష్ణుకటాక్షలబ్ధసో
భాసఘుదివ్యభోగబహుభద్రవితానము లస్మదీయసే
వానిరతిఁ లభించు ననివారణ నిత్తును దివ్యదృష్టియున్. 804

తే. నెలఁత తద్దివ్యదృష్టి నన్నియును నీకుఁ, గానవచ్చు విలోకింపు కమలపత్ర
నయనుబొమముడిమాత్రననాశమందు, నితరమగుతుచ్ఛభోగంబు లేమి సెప్ప.

సీ. అనుపమరాజ్యదర్పాంధచేతస్కు లై చపవర్తను లైనపార్థివులకు

ధృతిఁ బొందఁ గానియీయాదివ్యభోగంబులు సీదుపాతివ్రత్యనిష్ఠఁ జేసి
సంప్రాప్తములు నయ్యె సమత భోగింపుము కార్యసిద్ధియు నగుఁగాక నీకు
ననుటయు నతివయు ననుపమయోగమాయావిచారణవిభుం డైనకర్ద
తే. మునిఁ గనుంగొని విగతాధియును నపాంగ,కలితలజ్జానతాస్యపంకజయు నగుచు
వినయసౌహార్దములఁ జేసి విహ్వలంబు, లయినపలుకులఁ బతికి నిట్లనియెఁ బ్రీతి.

వ. అనఘా యమోఘా యోగమాయావిభుండవు సమర్థుండవు నయిననీయందు నీయ
నుపమదివ్యభోగంబులు గలుగుట నిక్కం బని యెఱుంగుదు భవత్సంగతి నన్ని
యు నాకుం గలుగు నయినను దేవా నీ వానతిచ్చినసంతానపర్యంతంబైన శరీర
సంగమసమయంబు చిత్తంబునం దలంచి భవదంగసంగమంబుఁ గృప సేసి మ
న్నింపుము భవదీయసంయోగవాంఛాపరతంగృశీభూతం బయినయీదేహం బే
విధంబున మజ్జనభోజనపానసుఖంబులం బరితుష్టిం బొందు నట్టిమన్మనోరథంబుఁ
దీర్ప రతిరహస్యప్రకాశకం బగు కామశాస్త్రప్రకారం బుపశిక్షించి యందులకు
నుచితంబు లయిన వివిధాంబరాభరణమాల్యానులేపనమందిరారామప్రముఖ
నిఖిలవస్తువిస్తారంబు గావించి నన్నుం గరుణింపు మనిన నమ్మహాత్ముండు నిజ
యోగమాయాబలంబునం దత్క్షణంబ. 807

సీ. దీప్యమణిస్తంభదీప్తిఁ జెన్నొందుచు మరకతస్థలముల మహిమ దనర
వరవజ్రకుడ్యకవాటశోభితము లై విద్రుమదేహళీవీథు లమరఁ
గొమరొప్పు నవశాతకుంభకుంభములపై హరినీలశకలవిస్ఫురణ మెఱయఁ
దగఁ బద్మరాగంపుమొగడలఁ జెలువొందువైదూర్యతలభులు వన్నెఁ జూపఁ
తే. దరళతరధూతకేతుపతాక లొలయ, మంజుశింజత్సమంచితమధుపకలిత
సురుచిరాలంబమానప్రసూనరాజి, మాలికల నొప్పునివిధగృహాళి దనరి. 808
క. మణియును దుకూలచీనాం,బరకౌశేయాదినివిధపటపావృతమం
దిరసుభగాకారం బై, యరుదార విచిత్రపట్టికాలంకృత మై 809
మ. లలితోద్యానవనాంతసంచరణలీలాలోలహంసాళికో
కిలపారావతచక్రవాకశుకకేకిప్యూహ మంచత్సము
త్కలికం గృత్రిమపక్షులక్ నిజవిహంగశ్రేణి యంచుం గుతూ
హలి యై పల్కుచు నాడుచుండుఁ బ్రతిశాఖారోహణవ్యాప్తులన్. 810
వ. వెండియు. 811
క. ఘనసౌధాంతరశయ్యా,సనకేళీగేహకృతకజగతీధరశో
భనచంద్రకాంతచామర,వనఫలభరితావనీజవంతము లగుచున్. 812
క. సకలర్తుశోభితంబును, సకలశుభావహము సకలసంపత్కరమున్
సకలోపభోగయోగ్యము, సకలేప్సితకామదంబు సాదలంకృతమున్. 813
వ. అగుచు నొప్పుదివ్యవిమానంబుఁ గల్పించి తదీయసుషమావిశేషచిత్రంబులు

నిర్మించిన తానునుం దెలియం జాలనియద్భుతకర్మంబు లైన విమానంబు దేవ
హూతికిం జూపినం జూచి యమ్ముద్దియ సంతసింప కుండుట యెఱింగి సర్వభూ
తాంతరాశయాభిజ్ఞుండును సంతుష్టాంతరంగుండును నైనకర్దముం డి ట్లనియె.

తే. అతివ భగవత్కృతంబును నఖిలమంగళాకరంబును నగునీజలాశయమునఁ
దవిలి గ్రుంకినజంతువితానములకుఁ, గామ్యఫలసిద్ధి సేకుఱుఁ గాన నీవు. 815

క. ఇజ్జలముల నతిభక్తిని, మజ్జన మొనరించి యీవిమానము వేడ్కన్
లజ్జావతి యొక్కవె యని, బుజ్జన మొనరంగఁ గర్దముఁడు వలుకుటయున్. 816

వ. విని యాకువలయాక్షి పతిసేవాయాసమలినాంబరయు వేణీభూతశిరోజయు
ధూళిధూసరితాతికృశీభూతాంగయు శబలస్తనయు నై భర్తృనియోగంబున
సరస్వతీసలిలసంభూతజలచరాశ్రయం బగుబిందుసరోవరంబుఁ బ్రవేశించి తజ్జ
లంబులఁ గ్రుంకులిడుసమయంబునఁ దదాగఃపూరమధ్యంబున రుచిరసూక్ష్మాంశుక
ధారిణులుఁ గిశోరవయఃపరిపాకశోభితలు నుత్పలగంధులు నగుకన్యాసహస్రం
బులు దేవహూతిం గనుంగొని యి ట్లనిరి. 817

క. తరుణీ సంచితధర్మా, చరణల మగుమేము నీకు సదమలభక్తిం
బరిచర్య సేయ నేర్తుము, కరుణాకలితేక్షణములఁ గనుఁగొను మమ్మున్. 818

సీ. అని పల్కఁ డాసి యయ్యతివకు నభ్యంజనోద్వర్తనములు పెంపొనరఁ జేసి
మలయజకర్పూరమహితవాసితహేమకలశోదకంబుల జలకమార్చి
ధవళవస్త్రంబులఁ దడి యొత్తి సర్వాంగధూపంబు లొసఁగి కస్తూరి యలఁది
మంజుశింజన్మణిమంజీరకింకిణికలరావకలిత మేఖలలు రత్న

తే. ఖచితతాటంకముద్రికాకంకణాది, సముచితానర్ఘ్యహేమభూషణము లొసఁగి
భవ్యమాల్యానులేపనాంబరము లిచ్చి, షడ్రసోపేతవివిధాన్నసమితిఁ దనిపి.

వ. మఱియుం గనకపాత్రరచితంబు లయినకర్పూరనీరాంజనంబుల నివాళించి రుచి
రాసనంబునఁ గూర్చుండఁ బెట్టి దర్పణంబు సేతి కిచ్చినం దత్ప్రీతిఫలితనిజదే
హంబుఁ గనుంగొని కర్దముని మనంబునం దలంచిన నతండునుం గన్యకాసహస్రం
బును దత్క్షణంబునఁ దదసన్నిధి నుండుటంజూచి నిజభర్తృయోగమాయాప్ర
భావంబునకు నద్భుతంబు నొందె నంతఁ గర్దముండును గృతస్నానయైన దేవ
హూతిం గనుంగొని వివాహంబునకు ముందట నేచందంబున దనరు చుండె
నాచందంబున జెన్నొందుచుండుటకు నానందభరితుం డై భార్యాసహితంబుగఁ
దత్కన్యకాసహస్రంబు గొలువ నిజవిమానారూఢుం డై తారాగణపరివృత
రోహిణీయుక్తుం డగుసుధాకరుండునుంబోలె నొప్పుచుం దదనంతరంబ. 820

చ. చిరశుభమూర్తి యమ్మునియశేషదిగీశవిహారయోగ్యమున్
సురుచిరమందగంధవహశోభితమున్ నికటప్రథాతుని
స్థిరసరిదంబుశీతలతుషారము నై తనరారుమేరుకం

దరమున కేఁగి దేవవనితాయుతుఁ డైనకు బేరుచాఁప్పునన్. 821

వ. మఱియును. 822

మ. అమరోద్యానవనప్రదేశములు నవ్యారామభూముల్ దళ
తుక్కుముదాంభోజవిభాసిమానససరఃకూలంబులుఁ మంజుకుం
జములుం జైత్రరథంబు విస్ఫురితవిస్రంభంబునం జూచె నె
య్యమునం గర్దమయోగి గామగవిమానారూఢుఁ డై చెచ్చెరన్. 823

వ. ఇవ్విధంబున సదుస్తభూభాగంబును వాయువేగంబునం గలయం గ్రుమ్మరి నిఖిల
వైమానికలోకంబు నతిశయించి లోకంబులం జరించె మోక్షదాయకుండుఁ దీర్థ
పాదుండు నగు పుండరీకాక్షుని సన్నుతించి సేపించుపుణ్యోత్తులకుం బొందఁరాని
పదార్థంబులు గలవే యిట్లు కర్దముండు దేవహూతికి నిఖిలధరాచక్రంబంతయుం
జూపి మరల నిజనివాసంబునకుం జనుదెంచి కామకేళివినోదాత్తికయై యున్న
భార్యఁ నుపలక్షించి రతిప్రసంగవ్యాసంగంబు గైకొని బహువిధంబు లయిన
యిష్టోపభోగంబుల బహువత్సరంబు లొక్కముహూర్తంబుగా జరుపుచు
ననోన్యసరసావలోకనంబుల సముచితాలింగనసంభాషణంబులం గాలనిరూప
ణంబు సేయ నేరక శతవత్సరంబులు గడపి తదనంతరంబ. 824

క. మునివరుఁ డొకనాఁ డిమ్ములఁ, దననిజదేహంబు నవవిధంబులు గావిం
చి నయంబునఁ దద్వీర్యము, దనసతిగర్భమున నవవిధంబుగ నిలిపెన్. 825

క. అది కారణంబుగాఁ బెం, పొదవినమునివలన దేవహూతియుఁ గూఁతుల్
ముదమునఁ గనెఁ దొమ్మండ్రన్, ముదితయు మది సంతసించె మునివరుఁ డంతన్.

తే. సన్న్యసింపంగఁ గోరిన సతి యెఱింగి, యాత్మఁ బొడమినసంతాప మగ్గలింపఁ
జింత వాటిల్లఁ జెక్కుటఁ జేయి నేర్చి, పదములను నేల వ్రాయుచుఁ బలికెఁ బతికి.

సీ. అనఘ సంతానపర్యంతంబు నసుఁ గూడి వర్తింతు ననుచుఁ బూర్వమునఁ బలికి
కూఁతుల నిచ్చితి కొమరార నిప్పు డీతరుణులు పతులసు దమకుఁ దార
యరసి వర్తింతురో యని భీతి నొందెదఁ గావున నీపుత్రికలకుఁ దగిన
వరుల సంపాదించి పరిణయంబులు సేసి తత్త్వసంహిత నాకుఁ దవిలి తెలుపు

తే. సుతునిఁ గృపసేసి నసుఁ గావు సుజనవినుత, యర్థిసంసారదుఃఖంబు నపనయింప
నర్హుఁడవు నీవు కావె మోహమున నింత, కాల మూరక పోయె నేగతియు లేక.

చ. ఉపరతి వుట్టె నైహికసుఖోపగతానుభవంబులందు ముఁ
చపలతఁ గామభోగరతిసంగముఁ గోరి మహాత్మ నిన్ను న
చ్చపుఁదలఁ పొప్పుఁగాఁ దెలియఁజాలక యే వరియించుటఁ భవ
త్కృప ఫలియించె ముక్తి నినుఁ గేవలభక్తి భజింపఁ గల్గఁ జే.

వ. అదియునుం గాక. 830

చ. సమమతి నొప్పుసత్పురుషసఖ్యము సద్గతికారణంబు నీ

చమతివిలోలదుష్పురుషసఖ్యము దుర్గతిహేతువంచుఁ జి
త్తమునఁ దలంచి యోగిజనతానుత మిమ్ము భజింతుఁ బ్రాణిసం
గమమునఁ బుణ్యపాపములు గైకొని పొందవె యెట్టివారలన్. 831

క. అని యిట్లు వేదనాభర,మున మునుకుచుఁ బలుకఁ గర్దముఁడు మనుపుత్రిం
గనుఁగొని సరసిజనయనువ,చనములు మది సంస్మరించి సతి కిట్లనియెన్. 832

క. మనుసుత నీమది దుగిఖం,బును బొందకు మచిరకాలమున భగవంతుం
డనఘుఁ డజుఁడు జనార్దనుఁడు భవద్గర్భమందుఁ దగ వసియించున్. 833

క. వరనియమవ్రతనిష్ఠా,చరణనియుక్తాంతరంగసమధిక వై సం
భరితతపోధనదాన, స్ఫురితశ్రద్ధానుభక్తిపూర్వము గాఁగన్. 834

మ. హరి నారాయణుపాదపద్మములు సమ్యగ్భక్తిఁ బూజింపు త
త్పురుషశ్రేష్ఠుఁడు మానసంబున భవత్పూజాసుసంప్రీతుఁ డై
కర మర్థిం దరుణీశిరోమణి భవద్గర్భస్థుఁ డై యుండి తా
గరుణం జేయు భవన్నిరోజనితశంకాగ్రంథివిచ్ఛేదమున్. 835

దేవహూతిగర్భంబున విష్ణుండు కపిలాచార్యుండుగాఁ బుట్టుట

చ. అనవుడు దేవహూతి హృదయంబున సంతసమంది యమ్మునీం
ద్రునివచనక్రమంబునఁ బరుఁ భగవంతు ననంతుఁ బద్మలో
చను హరి విష్ణు నర్చనము సల్పుచు నుండఁగ గొన్నియబ్దముల్
సనునెడ దానవాంతకుఁడు సమ్మతిఁ గార్దమ మైనతేజమున్. 836

క. ధరియించి యమ్మునీంద్రుని, తరుణీగర్భంబువలన దనుజారి శమీ
తరుకోటరమున వైశ్వా,నరుఁ డుదయించినవిధంబునఁ జనియించెన్. 837

సీ. అయ్యవసరమున నాకాశమున దేవతూర్యఘోషంబులు దుములమయ్యె
నందితదేవతాబృందంబు లందంద కురిసిరి మందారకుసుమవృష్టి
గంధర్వకిన్నరగానంబు వీతెంచె నప్సరోగణములయాట లొప్పె
వావిరి దిక్కులఁ గావిరి విరిసెను దవిలి వార్ధులకలంతలును మానె

తే. సాధుజనముల మనములు సంతసిల్లె, హోమవహ్నులు ప్రభలఁజెన్నొందివెలిఁగెఁ
గుసుమఫలభారములనొప్పెఁ గుజములెల్ల, సర్వసస్యాళి చెన్నొందె జగతిలోన.

వ. ఇట్టి మహోత్సవంబున దేవహూతికిం దత్త్వబోధంబుఁ గావించుకొఱకుఁ దదీ
యగర్భంబున నుదయించినపరబ్రహ్మస్వరూపుం డైననారాయణుని దర్శించుకొఱకు
మరీచిప్రముఖమునిగణసమేతుం డై చతుర్ముఖుండు సనుదెంచి యమ్మహాత్ముని
దర్శించి కర్దమదేవహూతులం గనుంగొని యిట్లనియె. 839

క. సుతచరితులార మీరలు, కృతకృత్యులు విష్ణుపూజఁ గేవలభక్తిన్
మతి నిష్కపటుల రై చే,సితిరి తదర్చనఫలంబు నేకుఱె మీకున్. 840

క. శ్రితభయహరణుఁడు మునిజన,సుతచరితుఁడు పరుఁడు మీమనోరథసిద్ధిన్

విత తంబుగఁ గావించుటఁ, జతురత మీఱజన్న మింక సఫలతఁ బొందెన్. 841

క. వినుఁడు సకాములు నై హరి, ననుపమభక్తిఁ భజించునదె ముక్తికిఁ జా
లును మీఁపుణ్యం బే మని, కొనియాడఁగవచ్చు నీతికోవిదులారా. 842

వ. అని వెండియుం గర్ధమునిం గనుంగొని యిట్లను భవదీయతనూభవలం బ్రకట శీలవ్రతాచారసంపన్ను లైనమునివరేణ్యులకుం బెండ్లి సేయు మట్లయిన వారి వలనం బ్రజాసృష్టి బహువిధంబుల వృద్ధింబొందునని చెప్పి మఱియు నిట్లనియె.

చ. అనఘ భవత్సుతుండు సముదంచితతేజుఁడు నైనయిమ్మహా
త్మునిఁ బరమేశు నీశు నజితున్ నలినాక్షు నమేయు నచ్యుతున్
ఘనుని ననంతు నాద్యు నవికారుని నక్షరుఁగాఁ దలంపు మీ
ఘనుఁడు సమస్తచేతననికాయహృదీప్సితదాయి గావునన్. 844

సీ. మానితజ్ఞానవిజ్ఞానయోగంబులు ననునుపాయంబుల నొనరఁ జేసి
యలవుమీఱఁ గర్మజీవుల నుద్ధరించుటకొఱకు నమ్మహితాత్మకుఁడు సమగ్ర
హాటకరుచిజటాజూటుండు నుత్ఫుల్ల పంకజనేత్రుండు పద్మవజ్ర
హలకులిశాంకుశలలితరేఖాంకితచరణతలుండును సత్త్వగుణుఁడు

తే. నగుచు నిష్పాపు సరసీరుహాక్షు నీదు, గర్భమం దుదయించును ఘనుఁడు నీకుఁ
దత్త్వబోధంబుఁ గావించుఁ దావకీన, హృదయసంగతసంశయమెల్లఁ బాపు.

వ. మఱియును. 846

క. నుతికెక్కి సిద్ధగణనే, వితుఁ డై ఘనసాంఖ్యయోగవిలసితతత్త్వ
స్థితినిరతుఁ డగుచుఁ గపిలా,ఖ్యతఁ దనరి చరించు నీజగత్త్రయమెల్లన్. 847

క. అని పలికి యమ్మరీచిం, గని యుద్వాహార్థ మునిచి కమలజుఁ డంతం
దననందను లగునారద, సనకాదులఁ గూడి యాత్మసదనము కరిగెన్. 848

వ. అంత నాకర్ధముండు గమలసంభవచోదితుం డగుచు యథోచితంబుగా నాత్మీయ దుహితల వివాహంబు నేయం దలంచి మరీచికిం గళ యనుకన్యకను నత్రికి నన సూయను నంగిరసునకు శ్రద్ధను బులస్త్యునకు హవిర్భువును బులహునకు గతిని క్రతువునకుఁ క్రియను భృగునకు ఖ్యాతిని వసిష్ఠునకు నరుంధతిని నథర్వునకు శాంతినిఁగా నిజకులాచారసరణిం బరిణయంబు గావించిన వారును గృతదారపరి గ్రహులును గర్ధమకృతసంభావనాసంభావితులును నగుచు నతనిచేత ననుజ్ఞా తు లై జాయాసహితు లగుచు నిజాశ్రమభూములకుం జని రిట్లు వర్తింప యుగ త్రయంబు సనుటయుం గర్ధముండు దేవోత్తముం డగువిష్ణుండు దనమందిరం బున నవతరించి వసించి యుంటం దనచిత్తంబున నెఱింగి వివిక్తస్థలంబునకుం జని యచ్చటఁ గపిలునికి వందనం బాచరించి యిట్లనియె. 849

సీ. చతురత్న వినుమాత్మకృతము లైనట్టియమంగళభూతకర్మంబులనెడి
దావాగ్నిశిఖలచే దందహ్యమాను లైనట్టిజీవులు దువ ముట్టలేక

పాయక సంసారబద్ధు లై యుందురు తద్భన హేతుభూతంబు లయిన
సకలదేవతలుఁ బ్రసన్నులు నగుదురు బహుజన్మపరిచిత ప్రాప్తయోగ
తే. చిరసమాధితపోనిష్ఠచే వివిక్త, దేశముల యోగిజనములు ధృతుల నేమ
హానుభావు విలోకింతు రట్టిదివ్య, పురుషరత్నంబ నాయింటఁ బుట్టితీవు. 850
వ: మఱియు సంసారచక్రపరిభ్రామ్యమాణుల మగుచు గ్రామ్యుల మయినమాపవ ర్త
నంబులను గణింపక మదీయగృహంబునం బూర్వంబునం బ్రతిశ్రుతంబులయినభవ
దీయవాక్యంబులు దప్పకుండ ననుగ్రహింప నుదయించి తని వెండియు నిట్లనియె.
క. తలపోయఁగ నప్రాకృత, బలయుక్తచతుర్భుజాదిభవదవతారం
బులు నీ కనురూపము లై, పొలుపొందుం గాదు పరమపురుష మహాత్మా. 852
వ. అదియునుం గాక. 853
క. అనయము భవదీయాశ్రిత, జనసంరక్షణముకొఱకు సమ్మతితోఁ దా
ల్చినమానవరూపంబులు, ననురూపములయ్యెఁగాదె హరి నీ కెపుడున్. 854
క. సుమహితతత్త్వజ్ఞానా, ర్థము విద్వజ్జనగణంబు దవిలి నమస్కా
రము లోలిఁ జేయుపదపీ, ఠము గలనినుఁ బొగడవశమె తవణిల్లంగన్. 855
సీ. సమధికషడ్గుణైశ్వర్యకారణుఁడవు పరమేశ్వరుండవు ప్రకృతిపురుష
మహదహంకారతన్మాత్రతత్తో భకహేతుకాలాత్మవిఖ్యాతధృతివి
జగదాత్మకుఁడవు చిచ్ఛక్తివి నాత్మీయజఠరనిక్షిప్తవిశ్వప్రపంచ
మును గలసర్వజ్ఞమూర్తివి స్వచ్ఛందశక్తియుక్తుండవు సర్వసాక్షి
తే. వగుచుఁ గపిలాఖ్యఁ దనరారునట్టినీకు, ననఘమ్రొక్కెదఁ బుత్రుండ వగుచు నీవు
నాకుఁ బుట్టినకతన ఋణత్రయంబు,వలనఁ బాసితి నిఁక భక్తవరద నేను. 856
తే. మానితవ్రతయోగసమాధినియతిఁ, జెంది భవదీయపాదారవిందయుగము
డెందమునఁ జేర్చి శోకములయందుఁ దొలఁగి, సంచరించెద నంచితస్థలములందు.
క. అని యిట్లు విన్నవించిన, మునిపుంగవుఁ డైనకర్దమునివచనంబుల్
విని భగవంతుం డగున, య్యనఘుఁడు గపిలుండు వలికె నర్మిలి దోఁపన్. 858
సీ. నాచేతఁ బూర్వంబునం బ్రతిశ్రుత మైన వచనముల్ దప్పక వరమునీంద్ర
నీయింటఁ బుట్టితి నిర్హేతుకస్థితి భూరిదయాగుణంబున నవాప్త
సకలకాముఁడ నేను సన్యాసవేషంబు ధరియించు టెల్ల నాకొఱకుఁ గాదు
విను మహాత్మకు లైనమునులకుఁ బరమాత్మగురుసద్వివేకంబు నరసి చూపు
తే. తత్త్వబోధంబుకొఱకును దాల్పఁబడిన, యంచితవ్యక్తమార్గ మైనట్టిదేహ
మని తలంపుము మత్పదధ్యానభక్తి, ధీపరాయణమహిమంబు దేజరిల్ల. 859
క. సమధికనిష్ఠం గృతయో,గమునఁ సన్న్యస్తసకలకర్ముఁడ వై మో
హముఁ బాసి భక్తిచే మో,క్షముకై భజియింపు నను వికారరహితుఁడై. 860
క. ననుఁ బరమేశుఁ బరంజ్యో,తిని ననఘు ననంతు దేవదేవు సకలభూ

తనికాయగుహాశయు నా,ద్యుని నజు నాద్యంతశూన్యు దురితవిదూరున్. 861
క. తిరముగ భవదీయాంతఃకరణసరోజాతకర్ణికాతలమున సు
స్థిరుఁ జేసి యింద్రియంబుల, నిరసించి మనోంబకమున నెఱిఁ గను మనఘా. 862
వ. అ ట్లైన. 863
క. తనరినమోక్షము నొందెద, వని పలికినఁ గర్దముండు నమ్మునికులచం
ద్రుని వలగొని వందనములు, ఘనముగ నతిభక్తిఁ జేసి కౌతుక మలరన్. 864
క. మునిగణసేవిత మగువన,మునకుం జని యందు మౌనమున నిస్సంగుం
డును వహ్నిరహితుఁ డనికే,తనుఁ డై యాత్మైకశరణతత్పరుఁ డగుచున్. 865
వ. పరబ్రహ్మంబుఁ జిత్తంబున నిల్పి యహంకారంబు విడిచి మమత్వంబు నిరసించి దయాగుణంబునం జేసి సకలభూతంబులందు సమత్వంబు భజియించి శాంతక్షే ముషీగరిష్ఠుం డగుచు నిస్తరంగం బగువార్ధిచందంబున ధీరుం డై నిఖిలప్రపం చంబును వాసుదేవమయంబుఁగాఁ దలంచుచు భక్తియోగంబున భాగవతగతిం బొందె నని చెప్పి వెండియు మైత్రేయుండు విదురునిం గనుంగొని కర్దముండు వనంబునకుం జనినయనంతరంబ మాతృవత్సలుం డయినకపిలుండు బిందుసరం బున వసియించి యుండ దేవహూతి తత్త్వమార్గప్రదర్శకుం డయినసుతునిం గనుంగొని బ్రహ్మవచనంబులు దలంచుచు ని ట్లనియె. 866

దేవహూతి పుత్రుం డైనకపిలునిచేఁ దత్త్వజ్ఞానంబు వడయుట

క. అసదింద్రియఘుర్ష్ణమున, వసుమతి నిర్విణ్ణ నగుచు వనరెడినా కీ
యసదృశమోహతమోవిని,రసనం బనఘాత్మ యేవెరవున ఘటించున్. 867
క. పటుఘుననీరంధ్రతమగ, పటలపరీవృతజగత్ప్రపంచమునకు నె
క్కటిలోచనమై మహితో,త్కటరుచి వెలుఁగుదువు భానుకైవడి ననఘా. 868
ఉ. భూరిమదీయమోహతమముం బెడఁబాప సమర్థులన్య లె
వ్వారలు నీవ కాక నిరవద్య నిరంజన నిర్వికార సం
సారలతాలవిత్ర బుధసత్తమ సర్వశరణ్య ధర్మవి
స్తారక సర్వలోకశుభదాయక నిత్యవిభూతినాయకా. 869
చ. నిను శరణంబు సొచ్చెద ననింద్యతపోనిధి నన్నుఁ గావవే
యని తను దేవహూతి వినయంబున సన్నుతి సేసి వేఁడఁగా
ననుపమసత్కృపాకలితుఁ డై కపిలుం డనురాగ మొప్ప స
జ్జననిచయాపవర్గఫలసాధన మై తగుతల్లివాక్యమున్. 870
క. విని మందస్మితలలితా,ననకమలుం డగుచు నెమ్మనమునఁ బ్రమోదం
బనయంబుఁ గడలుకొన నిజ, జననికి నిట్లనియెఁ బరమశాంతుం డగుచున్. 871
క. వినుఁ జీవునిచిత్తము దా, ఘనభవబంధాపవర్గకారణ మది యే
చినఁ ద్రిగుణాసక్తం బయి, నను సంసృతిబంధకారణంబగు మఱియున్. 872

తే. అదియు నారాయణాసక్త మయ్యెనేని, మోక్షకారణమగునని మునికులాబ్ధి
చంద్రుఁడననొప్పుకపిలుండు జననితోడ, నర్థి వినఁజెప్పిమఱియు నిట్లనియెఁ బ్రీతి.

వ. మఱియుఁ జిత్తం బహంకారమమకారరూపాభిమానజాతంబులగుకామలోభాది కలుషవ్రాతంబులచేత నెప్పుడు విముక్తంబై పరిశుద్ధం బగునప్పుడు సుఖదుఃఖ వివర్జితంబు నేకరూపంబు నై ప్రకృతికంటెఁ బరుండును బరమపురుషుండును నిర్భేదనుండును స్వయంజ్యోతియు సూక్ష్మస్వరూపుండును నితరవస్త్వంతరాపరిచ్ఛిన్నుండును సుదాసీనుండును నైనపరమాత్మునిం దన్మయంబును మహత్తత్త్వజస్కంబును నైనప్రపంచంబును జ్ఞానవైరాగ్యభక్తియుక్తంబగుమనంబుచేఁబొడగాంచి యోగిజనులు పరతత్త్వసిద్ధికొఱకు నిఖిలాత్మకుం డైననారాయణునందు నియుజ్యమానం బయినభక్తిభావంబువలన నుదయించినమార్గంబునకు నితరమార్గంబులు సరిగా వండ్రు విద్వాంసులు సంగం బింద్రియార్థాద్యసద్విషయంబుగ నొనరింపంబడి జీవునకు నశిథిలం బగుబంధంబునకుఁ గారణం బగుననియు నదియె సద్విషయం బైన నంతఃకరణసంయమనహేతుభూతం బగుచు సాధుజనులకు ననర్గళమోక్షద్వారం బగు ననియుఁ దెలియుదురు సహానశీలురు సమస్తశరీరధారులకు సుహృత్తులును బరమశాంతులును గారుణికులును నై పరిత్యక్తకర్మఫలస్వభావులును విసృష్టస్వజనబంధుజనులును నై మత్పదాశ్రయులును మద్గుణధ్యాన పారీణులును మత్కథాప్రసంగసంభరితశ్రవణానందులును నగుచు మదీయకథల నొడువుచు వినుచు నుండుపరమభాగవతోత్తముల నాథ్యాత్మికాదితాపత్రయంబు దపింపఁ జేయం జాల దట్టిసర్వసంగవివర్జితు లగు పరమభాగవతజనుల సంగం బపేక్షణీయం బది సకలదోషనివారకం బగు నట్టిసత్సంగంబున సర్వప్రాణిహృత్కర్ణరసాయనంబు లగు మదీయకథాప్రసంగంబులు గలుగు మద్గుణాకర్ణనంబునం జేసి శీఘ్రంబుగఁ గ్రమంబునం గైవల్యమార్గదంబు లగుశ్రద్ధాభక్తులుదయించు నదియునుం గాక యేపురుషుండైననేమి మద్విరచితజగత్కల్పనాదివిహారచింతచే నుదయించినభక్తిం జేసి యింద్రియసుఖంబులవలనను దృష్టశ్రుతంబులైనయైహికాముష్మికంబులవలనను విముక్తుండగుచుఁ జిత్తగ్రహణార్థంబు ఋజువు లైనయోగమార్గంబులచే సంయుక్తుం డగు నట్టియోగి ప్రకృతిగుణసేవనంబుచేత వైరాగ్యగుణవిజృంభితం బైనజ్ఞానయోగంబుచేతను మదర్పితభక్తియోగంబుచేతను బ్రత్యగాత్మకుండ నైన నన్ను నంతఃకరణనియుక్తునిం గావించు నని చెప్పిన విని దేవహూతి గపిలున కిట్లనియె. 874

క. ఏభక్తి భవద్గుణపర, మై భవపాపప్రణాశ మై ముక్తిశ్రీ
లాభము రయమునఁ జేయునొ, యాభక్తివిధంబుఁ దెలియ నానతియీవే. 875

వ. అదియునుం గాక భవదుదితం బయి యోగంబును దదంగంబులును దద్గతతత్త్వావబోధంబును ససాకల్యంబుగ మందబుద్ధి నైన నాకు స్ఫుటంబుగాఁ దెలియ

నానతిమ్మనినఁ గపిలుఁ డిట్లనియె. 876

సీ. జనయిత్రి విను మతీ సకలపదార్థపరిజ్ఞానతత్త్వపారీణ మగుచు
నామ్నాయవిహితకర్మాచారములు గల్గి తివుటమై వర్తించు దేవగణము
వూని నైసర్గికం బైననిర్హేతుక మగుభగవత్సేవ మిగుల ముక్తి
కంటెఁ గరిష్ఠంబు గావున నదియు భుక్తాన్నంబు జీర్ణంబు నందఁజేయు

తే. దీప్తజఠరాగ్నిగతి లింగదేహనాశ,కంబు గావించు నదియును గాక విష్ణు
భక్తివైభవములఁ దేటపఱుతు వినుము, సద్గుణవ్రాత యోగలక్షణసమేత. 877

చ. అమలినభక్తిఁ గొందఱు మహాత్ములు మచ్చరణారవిందయు
గ్మము హృదయంబునఁ నిలిపి కౌతుకు లై యితరేతరానులా
పముల మదీయదివ్యతనుపౌరుషముల్ గొనియాడుచుండి మో
హము మదిఁ గోర నొల్ల రనిశంబు మదర్పితసర్వకర్మ లై. 878

సీ. పరికింపఁ గొందఱు భాగవతోత్తముల్ ఘనత కెక్కినపురాతనములైన
చారుప్రసన్నవక్త్రారుణలోచనములు గల్గి వరదానకలితములుగఁ
దనరుమద్దివ్యావతారవైభవములు మదినొప్పఁ దమ యోగమహిమఁ జేసి
యనుభవించుచుఁ దదీయాలాపములు సన్నుతించుచుఁ దివుటఁ దద్దివ్యవిలస

తే. దవయవోదారసుందరనవవిలాస, మందహాసమనోహారమధురవచన
రచనచే నపహృతమనఃప్రాణు లగుచు, నెలమి నుందురు నిశ్శ్రేయసేచ్ఛ లేక.

మ. కణఁకక వారలు వెండి మోక్షనిరపేక్షస్వాంతు లై యుండి తా
మణిమాద్యష్టవిభూతిసేవితము నిత్యానందసంధాయియుఁ
గణనాతీతము నప్రమేయము సమగ్రశ్రీకముఁ సర్వాల
క్షణయుక్తంబును నైనమోక్షపదవిం గైకొందు రత్యున్నతిన్. 880

వ. ఇట్లు వొంది. 881

క. తనరుదు రప్పుణ్యాత్ములు, జనయిత్రి మదీయకాలచక్రగ్రసనం
బును నొందక నిత్యంబగు, నసుపమసుఖవృత్తి నుందు రది యెట్లన్నన్. 882

మ. సముఁ డై స్నేహముచే సుతత్వమును విశ్వాసంబుచేతఁ సఖ
త్వముఁ జాలఁ హితవృత్తిచేతను సుహృత్త్వంబుఁ సుమంత్రోపదే
శముచేతఁ నిజదేశికుం డనఁగ నిచ్చల్ పూజ్యుఁ డౌ నిష్టుఁడై
వము నై వారికిఁ గాలచక్రభయముల్ వారింపుదుం గావునన్ 883

వ. అని యిట్లు దెలుపుచు మతీయు ని ట్లనియె. 884

చ. వినుమది గాక యీభువి దివిం బలుమాఱుఁ జరించునాత్మ దా
ధనపశుపుత్రమిత్రవనితాతతిపెందగులంబు మాని న
న్ననఘుని విశ్వతోముఖు ననన్యగతిఁ భజియించెనేని వా
నిని ఘనమృత్యురూపభవనీరధి నేఁ దరియింపఁ జేయుదున్. 885

సీ. రూఢిఁ బ్రధానపూరుషనాయకుండను భగవంతుఁడను జగత్ప్రభుఁడనైన
నాకంఱె నన్యులఁ గైకొని తగిలినయాత్మలు భవభయం బందుదు రది
గావున నాయాజ్ఞఁ గడవంగ నోడుటఁజేసి వాయువు వీచు శిఖి వెలుంగు
నినుఁడు దపించుఁ దానింద్రుండు వర్షించు భయమంది మృత్యువు పరువువెట్టుఁ
తే. గాన విజ్ఞానవైరాగ్యకలిత మైన, భక్తియోగంబునంజేసి పరమపదము
కొఱకు న యోగివరులుమచ్చరణభజను,లగుచుఁ జరియింపుదురు నిర్భయాత్మ

క. గురుభక్తిం జిత్తము మ,త్పర మై విలసిల్లునంతపర్యంతము స [లగుచు.
త్పురుషుల కిహలోకంబునఁ, జిరతరమోక్షోదయంబు సేకుఱుచుండున్. 887

క. అని యిట్లు సన్మునీంద్రుఁడు, జననికి హరిభక్తియోగసంగతి నెల్లన్
వినిపించి వెండియును ని, ట్లనియెన్ సమ్మోదచిత్తుఁ డగుచుఁ గడంకన్. 888

వ. అవ్వా యివ్విధంబున భక్తియోగప్రకారంబు సెప్పితి నింకఁ దత్త్వలక్షణంబు
వేఱువేఱ యెఱింగింతు నేతత్త్వగుణంబుల నెఱింగి నరులు ప్రకృతిగుణంబుల
వలన విముక్తు లగుదురు హృదయగ్రంథివిచ్ఛేదకంబు నాత్మదర్శనరూపంబు నగు
నాజ్ఞానం బాత్మనిఃశ్రేయసకారణంబుగావున దాని నెఱింగింతు నందు నాత్మస్వ
రూపం బెట్టిదనిన ననాదియుఁ బురుషుండును సత్త్వాదిగుణశూన్యుండును ప్రకృతి
గుణవిలక్షణుండును ప్రత్యక్స్వరూపుండును స్వయంప్రకాశుండును మఱియు
నెవ్వనితోడ నీవిశ్వంబుసమన్వితం బగు నతండు గుణత్రయాత్మకత్వంబు సవ్య
క్తంబును భగవత్సంబంధియు నగుప్రకృతియందు యదృచ్ఛచే లీలావశంబునం
బ్రవేశించిన నాప్రకృతి గుణత్రయమయంబై స్వరూపం బయినప్రజాసర్గంబుఁ
జేయం గనుంగొని యప్పుడు మోహితుం డయి విజ్ఞానతిరోధానంబునంజేసి
గుణత్రయాత్మకం బయినప్రకృత్యధ్యాసంబున ననోన్యమేళనం బగుటయు
నంతం బ్రకృతిగుణంబుఁ దనయందు నారోపించుకొని క్రియమాణంబు లగు
కార్యంబులవలనం గర్తృత్వంబు గలిగి సంసారబద్ధుం డై పారతంత్ర్యంబు గలిగి
యుండుఁ గర్తృత్వశూన్యం డగునీశ్వరుండు సాక్షి యగుటంజేసి యాత్మకుం
గార్యకారణకర్తృత్వంబులు ప్రకృత్యధీనంబు లనియు సుఖదుఃఖభోక్తృత్వం
బులు ప్రకృతివిలక్షణుం డయినపురుషుని వనియు నెఱుంగుదు రని చెప్పిన విని
దేవహూతి గపిలున కి ట్లనియెఁ బురుషోత్తమా ప్రకృతిపురుషులు సదసదాత్మక
ప్రపంచంబునకుఁ గారణభూతులు గావున వానిలక్షణంబు సదసద్వివేకపూర్వకం
బుగా నానతి మ్మనిన భగవంతుం డై నకపిలుం డి ట్లనియె. 889

క. క్రమమునఁ ద్రిగుణము నవ్య, క్తము నిత్యము సదసదాత్మకము మఱియుఁ బ్రధా
నము ననఁగాఁ బ్రకృతివిశేషము లదియు విశిష్ట మనిరి సద్విదు లెలమిన్. 890

వ. అందుఁ బ్రకృతి చతుర్వింశతితత్త్వాత్మకం బై యుండు నది యె ట్లనినం బంచ
మహాభూతంబులును బంచతన్మాత్రలును జ్ఞానకర్మాత్మకంబు లయినద్వాక్ప్రభు

శ్రోత్రజిహ్వాఘ్రాణంబులు వాక్పాణిపాదపాయూపస్థంబులు ననుదశేంద్రియం
బులును మనోబుద్ధిచిత్తాహంకారంబు లనునంతఃకరణచతుష్టయంబును నను
చతుర్వింశతితత్త్వాత్మకం బైనసగుణబ్రహ్మసంస్థానంబు సెప్పితి నిటమీఁదఁ గా
లం బనుపంచవింశకతత్త్వంబు సెప్పెద నది గొందఱు పురుషశబ్దవాచ్యం డైన
యీశ్వరునిపౌరుషంబు గాలశబ్దంబునఁ జెప్పంబడు నందు రందు నహంకార
మోహితుం డై ప్రకృతి నొందుజీవుం డుభయంబుఁ జెందుఁ బ్రకృతిగుణసా
మ్యంబునం జేసి వర్తించి నిర్విశేషుం డగుభగవంతునిచేష్టావిశేషంబు దేనివలన
నుత్పన్నం బగు నదియ కాలం బని చెప్పంబడు నదియు జీవరాశ్యంతర్గతం బగు
టంజేసి పురుషుం డనియు వానిబహిర్భాగవ్యాప్తిం జేసి కాలంబనియుఁ జెప్పం
బడు నాత్మమాయంజేసి తత్త్వాంతర్గతుం డయినజీవునివలన ఋుభితం బయి జగ
త్కారణం బగుప్రకృతియందుఁ బరమపురుషుండు దనవీర్యంబు వెట్టిననాప్రకృతి
హిరణ్మయంబైన మహత్తత్త్వంబు వుట్టించె నంత సకలప్రపంచబీజభూతుండును
లయవిక్షేపశూన్యుండును నగునీశ్వరుండు దనసూక్ష్మవిగ్రహంబునందు నాత్మ
గతంబైనమహదాదిప్రపంచంబుల వెలింగించుచు స్వతేజోవిపత్తింజేసి యాత్మ
ప్రస్థాపనంబు సేయునట్టితమంబును గ్రసించెనని చెప్పి వెండియు ని ట్లనియె.

క. దివ్య మగువాసుదేవా, దివ్యూహచతుష్టయంబు త్రిజగములందున్
సేవ్యంబని చెప్పంబడు, భవ్యగుణా దాని నెఱుఁగఁ బలికెద సీకున్. 892

సీ. సత్త్వప్రధాన మై స్వచ్ఛ మై శాంత మై యార్తిషట్కంబుల నోసరించి
సురుచిరషాడ్గుణ్యపరిపూర్ణమై నిత్య మై భక్తజనసేవ్య మై తనర్చి
వలనొప్పుచుండు నవ్వాసుదేవవ్యూహ మంత మహత్తత్త్వమందు నోలి
రూఢిఁ గ్రియాశక్తిరూపంబు గల్గునహంకార ముత్పన్నమయ్యె నదియు

తే. సరవి వైకారికంబుఁ దైజసముఁ దామ
సంబు నా మూఁడు దెఱఁగుల జరగు నందుఁ
దనదు వైకారికము మనస్సునకు నింద్రి
యములకును గగనముఖభూతముల కరయ. 893

వ. అది దేవతారూపంబున నుండుఁ దైజసాహంకారంబు బుద్ధిప్రాణంబులుం గలిగి
యుండుఁ దానుసాహంకారం బింద్రియమేళనంబున నర్థమాత్రం బై యుండు
మఱియును. 894

సీ. అట్టియహంకారమం దధిష్ఠించి సాహస్రఫణామండలాభిరాముఁ
డై తనరారుననంతుఁడు సంకర్షణుం డనఁ దగుపురుషుండు ఘనుఁడు
మహితభూతేంద్రియమానసమయుఁడు సై కర్తృత్వ కార్యత్వ కారణత్వ
ప్రకటశాంతత్వ ఘోరత్వ మూఢత్వాదిలక్షణలతోల్లాసి యగుచు

తే. నుండు నమ్మేటి రెండవవ్యూహ మనఁగ, ఘనవికారంబుఁ బొందు వైకారికంబు

వలనవినుముసత్త్వ మెలమిఁబుట్టు,మఱియువై కారికంబునుమాతపినుము.

వ. అది యెట్టు లంటేని సామాన్యచింతయు విశేషచింతయు ననం దగుసంకల్పవికల్పంబులం జేసి కామసంభవం బనం బడు నెద్ది యనిరుద్ధాఖ్యం బయినవ్యూహం బదియ హృషీకంబులకు నధీశ్వరం బయి సకలయోగీంద్రసేవ్యం బగు శరదిందీవరశ్యామం బయి యుండు వెండియుం తైజసంబునలన బుద్ధితత్త్వంబు వుట్టు దానిలక్షణంబులు ద్రవ్యప్రకాశకం బైనజ్ఞానంబును నింద్రియానుగ్రహంబును సంశయంబును మిథ్యాజ్ఞానంబును నింద్రియనిశ్చయంబును స్మృతియు ననం దగి యుండు మఱియుఁ దైజసాహంకారంబువలనజ్ఞానేంద్రియకర్మేంద్రియంబులును క్రియాజ్ఞానసాధనంబులును గలిగియుండుఁ బ్రాణంబునకుం క్రియాశక్తియు బుద్ధికి జ్ఞానశక్తియు నగుటంజేసి యింద్రియంబులకుఁ దైజసత్వంబు గలిగియుండు భగవదభ్భక్తిప్రేరితం బయినతామసాహంకారంబువలన శబ్దతన్మాత్రంబు పుట్టి దానివలన నాకాశంబును నాకాశంబువలన శ్రోత్రేంద్రియంబును బుట్టు శ్రోత్రంబు శబ్దగ్రాహి యయ్యె శబ్దం బర్థంబునకు నాశ్రయంబై శ్రోతకు జ్ఞాన జనకంబయ్యె మఱియు శబ్దతన్మాత్రంబువలన నాకాశంబయి యాయాకాశంబు భూతంబులకు బాహ్యాభ్యంతరంబుల నవకాశం బిచ్చుటయు నాత్మప్రాణేంద్రియాదులకు నాశ్రయం బగుటయు ననులక్షణంబులు గలిగియుండుఁ గాలగతిచే వికారంబు నొందు శబ్దతన్మాత్రలక్షణం బగునభంబువలన స్పర్శంబును స్పర్శంబు వలన వాయువును వాయువుచే స్పర్శగ్రాహి యై త్వగింద్రియంబును బుట్టు మృదుత్వంబును గఠినత్వంబును శైత్యంబును నుష్ణత్వంబును ననునివి స్పర్శంబునకు స్పర్శత్వం బని చెప్పంబడు మఱియు వాయువునకుఁ జాలనంబును పరస్పర విభాగకరణంబును దవ్వేళనంబును ద్రవ్యశబ్దనేతృత్వంబును నగు నందు గంధవంతం బగుద్రవ్యంబును ఘ్రాణేంద్రియంబు నొందించుట ద్రవ్యనేతృత్వంబు దూరస్థం బగుశబ్దంబును శ్రోత్రేంద్రియగ్రాహ్య మగున ట్లొనరించుట శబ్దనేతృత్వంబు సర్వేంద్రియాత్మకత్వంబు ననునివి లక్షణంబు లై యుండు దైవప్రేరితం బై స్పర్శతన్మాత్రగుణకం బగువాయువువలన రూపంబును దాని వలనఁ దేజంబును బుట్టు రూపంబు నేత్రేంద్రియగ్రాహకం బయ్యె నేత్రగతం బయినరూపంబునకు నుపలంభకత్వంబును ద్రవ్యాకారసమత్వంబును ద్రవ్యంబునకు నుపసర్జనం బగుటయు ద్రవ్యపరిణామప్రతీతియు ననివి రూపవృత్తు లనంబడుఁ దైజసంబునకు సాధారణంబు లగుధర్మంబులు దోషితం బనం బ్రకాశంబు పచనం బనఁ దండులాదులపాకంబు పిపాసానిమిత్తం బైన పానంబు క్షున్నిమిత్తం బైనయోదనంబు హిమమర్దనం బగుశోషణంబు ననునివి వృత్తు లై యుండు రూపతన్మాత్రంబువలన దైవచోదితం బై వికారంబు నొందుతేజస్సువలన రసతన్మాత్రంబు వుట్టు రసతన్మాత్రంబువలన జలంబు వుట్టు.

జిహ్వా యనురసనేంద్రియంబు రసగ్రాహకం బయ్యె నారసం బేకం బై యుండియు భూతవికారంబునం జేసి కషాయ తిక్త కట్వ్యామ్ల మధురాది భేదంబుల ననేకవిధం బయ్యె వెండియు సాంసర్గికద్రవ్యవికారంబునం జేసి యార్ద్రం బగుటయు ముద్ద గట్టుటయుఁ దృప్తిదాతృత్వంబును జీవనంబును దదైవ్యక్లబ్ధినివర్తనంబును మృదూకరణంబును దాపనివారణంబును గూపగతం బయినజలంబుదివియ మఱియు నుద్గమించుటయు ననునివి జలవృత్తులనంబడు రసతన్మాత్రంబువలనదైవచోదితంబై వికారంబునం బొందినజలంబువలన గంధతన్మాత్రంబు వుట్టె దానివలనం బృథ్వియుఁ గలిగె ఘ్రాణంబు గంధగ్రాహకం బయ్యె నందు గంధం బేకం బయ్యె వ్యంజనాదిగతంబయి హింగ్వాదినిమిత్తం బయినమిశ్రగంధంబును కరంభంబును గృంజనాదిగతం బైనపూతిగంధంబును ఘనసారాదినిమిత్తం బైనసుగంధంబును శతపత్రాదిగతం బగుశాంతగంధంబును లశునాదిగతం బైనయుగ్రగంధంబును బర్యుషితచిత్రాన్నాదిగతం బయిన యామ్లగంధంబును ద్రవ్యావయవవైషమ్యంబునంజేసి యనేకవిధం బై యుండు నదియునుం గాక ప్రతిమాదిరూపంబు లంజేసి సాకారతాపాదనం బగుభావనంబును జలాదివిలక్షణత్రయాంతరనిరపేక్షం బైనస్థితియు జలాద్యాధారతయనుధారణంబును నాకాశాద్యవచ్ఛేదకత్వంబును సకలప్రాణిపుంస్త్వాభివ్యక్తీకరణంబును ననునివి పృథ్వీవృత్తు లనంబడు నని చెప్పి వెండియు ని ట్లనియె నభోఽసాధారణశబ్దవిశేషగ్రాహకంబు శ్రోత్రంబును వాయ్వసాధారణగుణవిశేషగ్రాహకంబు స్పర్శంబును దేజోఽసాధారణగుణ విశేషగ్రాహకంబు చక్షురింద్రియంబును నంభోఽసాధారణగుణవిశేషగ్రాహకంబు రసనేంద్రియంబును భూమ్యసాధారణగుణవిశేషగ్రాహకంబు ఘ్రాణేంద్రియంబును నాకాశాదిగుణంబు లగుచు శబ్దాదికార్యంబు లగువాయ్వాదులందుఁ గారణాన్వయంబున ననన్నిటికిం బృథ్వీసంబంధంబు గలుగుటంజేసి భూమియందు శబ్దస్పర్శరూపరసగంధంబులు గలుగుట మహదాది పృథివ్యంతంబు లగు నీయేడు తత్త్వంబులు పరస్పరమిళితంబు లై భోగాయతం బగు పురుషునిం గల్పింప సమర్థంబు లై యున్నం జూచి కాలాదృష్టసత్త్వాదులంగూడి జగత్కారణుండును త్రైగుణ్యవిశిష్టుండును నశేషనియామకుండును నిరంజనాకారుండును నగు సర్వేశ్వరుం డందుఁ బ్రవేశించునంత ననోన్యాభిమతంబులై మిళితంబు లైన మహదాదులవలన నధిష్ఠాతృ చేతనరహితం బగు నొకయండంబు వుట్టె నందు. 896

సీ. గురుశక్తితో విరాట్పురుషుండు సంభవంబయ్యె నయ్యండంబు నర్థిఁ బొదివి
యంబుముఖావరణంబు లొక్కొకటికి దశగుణితంబు లై తవిలి యావ
రణము లై యుండును గ్రమమున లోకంబులకు మేలుకట్లపోలికఁ దనర్చి
పఱఁగోదరునిరూపము విలసించును లోలత జలములోఁ దేలుచున్న

తే. హేమమయమైనయండంబులోమహాను,భావుఁ డభవుండు హరిదేవదేవు ఁడఖిల
జేత నారాయణుఁడు ప్రవేశించి యపుడు, విష్ణుపద భేదనంబు గావించి యందు.

సీ. కరమొప్పఁగా విరాట్పురుషుండు వెలుఁగొందు నావిరాట్పురుషునియాననంబు
వలనను వాణియు వాణితో వహ్నియు నాసంబునలనఁ బ్రాణములఁ గూడి
ఘ్రాణేంద్రియంబయ్యె ఘ్రాణంబువలనను వాయువులును బ్రాణవాయువులును
నందు నక్షులు చక్షువందు సూర్యుండును నం దభిధ్యానంబు నర్థిఁ జేయఁ

తే. గర్ణములు జాత మయ్యెఁ దత్కర్ణసమితి
వలన శ్రోత్రేంద్రియంబు దిక్కులును గలిగెఁ
ద్వక్కుచే శ్మశ్రురోమవితానకములు
నోషధివ్రాతమును భవ మొండె మతీయు. 898

తే. దానివలనను మేఢ్రంబు గానఁబడియెఁ, బరఁగ రేతంబువలన నాపంబు వుట్టె
గుదమువలన నపానంబు నుదయమయ్యె, దానివలనను మృత్యువు దగ జనించె.

క. కరములవలనను బలమును, నిరవుగ నారెంటివలన నింద్రుఁడుఁ బొదాం
బురహంబులవలన గతియు, నరుదుగ నారెంటివలన హరియును గలిగెన్. 900

క. ఘననాడీపుంజమువల,నను రక్తము దానివలన నదులును జఠరం
బున నాఁకలియును దప్పియు, ననయము నారెంటివలన నబ్ధులు వుట్టెన్. 901

క. విను హృదయమువలనను మన,మును మనమునఁదుహినకరుఁడు బుద్ధియుఁ జిత్తం
బున బ్రహ్మయు క్షేత్రజ్ఞుం,డును గలిగిరి యవ్విరాజుఁడుం బూరుషతన్. 902

వ. మఱియు విరాట్పురుషునం దుదయించిన వ్యష్టిరూపంబు లగునాకాశాదిభూతంబు
లును శబ్దంబు మొదలగు భూతతన్మాత్రంబులును వాగాదీంద్రియజాతంబును
దదధిదేవతలును దమంతన సమష్టిరూపుం డగుక్షేత్రజ్ఞుం బ్రవృత్తిప్రవర్తకుం
జేయనసమర్థంబు లయ్యి నెట్లనిన దేవాధిష్ఠితంబు లగునింద్రియంబులు దాము
వేర్వేఱ యయ్యాశ్వరుం బ్రవృత్త్యున్ముఖుం జేయ నోపక క్రమంబునం దత్తదధి
ష్ఠానాదుల నొందె నందు నగ్ని వాగింద్రియంబుతోడ ముఖంబు నొంది ప్రవ
ర్తించిన విరాట్కార్యం బగు వ్యష్టిశరీరజాతం బనుత్పన్నంబయ్యె నంత నాసయు
ఘ్రాణేంద్రియంబుతోడ వాయువుం గూడిన నట్టిద యయ్యె నాదిత్యుండు
చక్షురింద్రియంబుతోడ నేత్రంబుల నొందిన వృథాభూతం బయ్యె దిగ్దేవతాకం
బగుకర్ణంబు శ్రోత్రేంద్రియంబుతోఁ గూడిన విరాట్కార్యప్రేరణాయోగ్యం
బయ్యె నోషధులు రోమంబులం ద్వగింద్రియంబుఁ జెంద విఫలం బయ్యె
నద్దైవం బగుమేఢ్రంబు రేతంబు నొందినఁ దత్కార్యకరణాదటుం బయ్యెఁ
బదంపడి గుదంబు మృత్యువుతోడ నపానేంద్రియంబుఁ జేరిన నది శైన్యం
బు నొందె విష్ణుదేవతాకంబు లగుచరణంబులు గతితోఁ గూడిన నసీశ్వ

రంబు లయ్యెఁ బాణీంద్రియంబు లింద్రదైవతంబు లగుచు బలంబు నొం
దిన శక్తిహీనంబు లయ్యె మఱియు నాడులు సనదీకంబు లై లోహితంబు
వొందిన నిరర్థకంబు లయ్యె నుదరంబు సింధువులతోడం జేరి తృత్పిపాసలం బొం
దిన వ్యర్థం బయ్యె హృదయంబు మనంబుతోడం జంద్రు నొందిన మూరక
యుండె బుద్ధిబ్రహ్మాధిదైవతం బై హృదయంబు నొందిన నిష్ఫలం బయ్యెఁ
జిత్తం బభిమానంబుతో రుద్రునిం జెందిన విరాట్కార్యజాతం బనుద్భూతం
బయ్యె నంతఁ జైత్యం డగుక్షేత్రజ్ఞుండు హృదయాధిష్ఠానంబు నొంది చిత్తంబు
తోడం బ్రవేశించిన విరాట్పురుషుండు సలిలకార్యభూతబ్రహ్మాండంబు నొంది
ప్రవృత్త్యున్ముఖుఁడయ్యెఁ బురుషుండయ్యె సుప్తం డగుపురుషునిఁ బ్రాణాదులు దమబలంబు చే
భగవదప్రేరితంబు లగుచు నుత్థాపనాసమర్థంబు లగు చందంబున నగ్న్యాదులు
స్వాధిష్ఠానభూతంబు లగునింద్రియంబులతోడ దేవాదిశరీరంబుల నొందియు
నసక్తంబు లయ్యె నని మఱియు నవ్విరాట్పురుషుని ననవరతభక్తిం జేసి విరక్తు
లై యాత్మలయందు వివేకంబు గలమహాత్ములు చింతింపుదు రనియుఁ బ్రకృతి
పురుషవివేకంబున మోక్షంబును బ్రకృతిసంబంధంబున సంసారంబును గలుగు
ననియుఁ జెప్పి మఱియు నిట్లనియె. 903

సీ. జననుత సత్త్వరజస్తమోగుణమయ మైనప్రాకృతకార్య మగుశరీర
గతుఁడయ్యెఁ బురుషుండుగడఁగి ప్రాకృతములునగు సుఖదుఃఖమోహాములవలన
గర మనురక్తుండు గాఁడు వికారవిహీనుఁడుఁ ద్రిగుణరహితుఁడు నగుచు
బలసి నిర్మలజలప్రతిబింబితుం డైనదినకరుభంగి వర్తించునట్టి

తే. యాత్మప్రకృతిగుణంబులయందుఁ దగులు
వడి యహంకారమూఢుఁ డై తొడరి యేను
గడఁగి నిఖిలంబునకు నెల్లఁ గర్త నని ప్ర
సంగవశతను బ్రకృతిదోషములఁ బొంది. 904

క. సురతిర్యఙ్మనుజస్థా,వరరూపము లగుచుఁ గర్మవాసనచేతం
బర పైనమిశ్రయోనులఁ, దిరముగ జనియించి సంసృతిం గైకొని తాన్. 905

క. పూని చరించుచు విషయ, ధ్యానంబునఁ జేసి స్వాప్నికార్థాగమసం
థానమురీతి నసత్పథ,మూనసుఁ డగుచుక భ్రమించు మతిలోలుండై. 906

వ. అట్లు గావున. 907

తే. పూని మోక్షార్థి యగువాఁడు దీనిఁ దీవ్ర,భక్తియోగంబుచేత విరక్తిఁ బొంది
మనము వశముగఁ జేసి యమనియమాది,యోగమార్గక్రియాభ్యాసయుక్తిఁ జేసి.

సీ. శ్రద్ధాగరిష్ఠుఁ డై సత్య మైనట్టిమద్భావంబు మత్పాదసేవనంబు
వర్ణితమత్కథాకర్ణనంబును సర్వభూతసమత్వ మజాతవైర
మును బ్రహ్మచర్యంబు ఘనమౌన మాదిగాఁ గలనిజధర్మసంగతులఁజేసి

సంతుష్టుఁడును మితాశనుఁడు నేకాంతీయు మననశీలుఁడు వీతమత్సరుండు

తే. నగుచు మిత్రత్వమునఁ గప్పఁ దగిలి యాత్మ,కలితవిజ్ఞాని యై బంధకంబు లైన
ఘనశరీరపరిగ్రహోత్కంఠయందు, నాగ్రహముసేసి వర్తింపనగును మతీయు.

వ. జీవేశ్వరతత్త్వజ్ఞానంబునంజేసి నివృత్తం బయినబుద్ధి దదవస్థానంబునుం గలిగి దూరీభూతేతరదర్శనుండై జీవాత్మజ్ఞానంబునంజేసి చక్షురింద్రియంబున సూర్యుని దర్శించుచందంబున నాత్మనాయకుం డయినశ్రీమన్నారాయణుని దర్శించి నిరుపాధికం బై మిథ్యాభూతం బగునహంకారంబున సద్రూపంబుచేఁ బ్రకాశమానం బగుచుఁ బ్రధానకారణంబునకు నధిష్ఠానంబును గార్యంబునకుఁ జక్షువుంబోలెఁ బ్రకాశంబును సమస్తకార్యకారణానుస్యూతంబును బరిపూర్ణంబును సర్వవ్యాపకంబును నగుప్రకాశంబును బొందునని చెప్పి వెండియు నిట్లనియె.

సీ. వినుమాత్మవేత్తకు విష్ణుస్వరూపంబు నెఱుఁగంగఁబడు నది యెట్లటన్న
గగనస్థుఁ డగుదినకరుకిరణచ్ఛాయ జలముల గృహాకుడ్యజాలకముల
వలనఁ దోఁచినప్రతిఫలితంబుచేత నూహింపంగఁబడినయయ్యనునిపగిది
నర్థి మనోబుద్ధ్యహంకరణత్రయనాడీప్రకాశముసను నెఱుంగ

తే. వచ్చునాత్మస్వరూపంబు వలఁతి గాఁగఁ, జిత్తమునఁ దోఁచు నంచితశ్రీ దనర్చి
యమ్మహామూర్తిసర్వభూతాంతరాత్ముఁ, డగుటనాత్మజ్ఞులకుఁ గాననగునుమతీయ.

వ. జీవుండు సుషుప్త్యాద్యవస్థలయందుఁ బరమాత్మానుషక్తుం డైనభూతాదితత్త్వంబులు లీనంబు లై ప్రకృతియందు వాసనామాత్రంబు గలిగి యకార్యకరణంబులు గా కున్న సుషుప్తిసమయంబునం దాను నిస్తంద్రుం డగుచు నితరంబుచేతఁ గప్పంబడనివాఁ డై పరమాత్మానుభవంబు సేయుచుండు నని చెప్పిన విని దేవహూతి యిట్లనియె. 912

సీ. విమలాత్మ యీపృథివికిని గంధమునకు సలిలంబునకు రసంబునకును
ననోన్యమగు నవినాభావసంబంధ మైనసంగతిఁ బ్రకృత్యాత్మలకును
సతతంబు ననోన్యసంబంధ మైయుండుప్రకృతిదా నయాత్మఁ బాయుటెట్లు
దలపోయ నొకమాటు తత్త్వబోధముచేత భవభయంబులనెల్లఁ బాయుటెట్లు

తే. చచ్చి క్రమ్మటిఁ బుట్టనిజాడ యేది, యన్నియుఁ దెలియ నానతియిచ్చి నన్నుఁ
గరుణ రక్షింపవే దేవగణసుసేవ్య,భక్తలోకానుగంతవ్య పరమపురుష. 913

వ. అనిన భగవంతుం డిట్లనియె ననివృత్తం బయినస్వధర్మంబునకు నిర్మలాంతఃకరణంబునను సునిశ్చితం బైనమద్భక్తియోగంబునను సత్కథాశ్రవణసంపాదితం బైనవైరాగ్యంబునను దృష్టప్రకృతిపురుషయాథాత్మ్యం బగుజ్ఞానంబునను బలిష్ఠం బయి కామానభిష్వంగం బగువిరక్తివలనఁ దపోయుక్తం బయినయోగంబునను దీవ్రం బయినచిత్తైకాగ్రతంజేసి పురుషుని దగుప్రకృతి దందహ్యమానం బై తిరోధానంబును బొందు నదియునుం గాక యరణిగతం బైన

వహ్నిచే నరణి దహింపఁబడుచందంబున జ్ఞానంబునను దత్త్వదర్శనంబుననుం
జేసి నిరంతరంబు బలవంతంబును దృష్టదోషంబును నగుప్రకృతి జీవునిచేత
భుక్తభోగ యై విడువంబడు నని చెప్పి. 914

క. విను ప్రకృతి నైజమహిమం,బునఁ దనలో సున్న యట్టిపురుషునకు మహే
శునకు నశుభవిస్ఫురణం, బనయముఁ గావింపఁజాల దది యెట్లనినన్. 915

చ. పురుషుఁడు నిద్రవోఁ గలలఁ బొందుననర్థకముల్ ప్రబోధమం
దరయఁగ మిథ్యలై పురుషునందు ఘటింపనికైవడిం బరే
శ్వరునకు నాత్మనాథునకు సర్వశరీరికిఁ గర్మసాక్షికిం
బరువడిఁ బొంద వెన్నఁటికిఁ బ్రాకృతదోషము లంగనామణీ. 916

వ. అని వెండియు ని ట్లనియె. 917

సీ. అధ్యాత్మతత్పరుం డగువాఁడు పెక్కుజన్మంబులఁ బెక్కుకాలంబులందు
బ్రహ్మపదప్రాప్తిపర్యంతమును బుట్టు సర్వార్థవైరాగ్యశాలి యగుచుఁ
బూని నాభక్తులచే నుపదేశంపఁబడినవిజ్ఞానసంపత్తిచేతఁ
బరఁగఁ బ్రబుద్ధుఁడై బహువారములు భూరిమత్ప్రసాదప్రాప్తిమతిఁ దనర్చు

తే. నిజపరిజ్ఞానవిచ్ఛిన్ననిఖిలసంచ,యుండు నిర్ముక్తలింగదేహుండు నగుచు
ననఘయోగీంద్రహృద్ధేయమగుమదీయ, దివ్యధామంబునొందుసందీప్తుఁడగుచు. 918

వ. మఱియు ననిమాద్యష్టైశ్వర్యంబులు మోక్షంబున కంతరాయంబులు గావున
వానియందు విగతసంగుండును మదీయచరణసరోజస్థిత లలితాంతరంగుండును
నగువాఁడు మృత్యుదేవత నపహసించి మోక్షంబు నొందు నని చెప్పి వెండియు
యోగలక్షణప్రకారంబు వినిపింతు విను మని భగవంతుం డైనకపిలుండు
నృపాత్మజ కి ట్లనియె. 919

క. ధీనిధులయ్యును యోగవి,ధానంబునఁ జేసి మనము దగ విమలం బై
మానిత మగుమత్పదమున్, బూనుదు రాయోగధర్మముల నెఱిఁగింతున్. 920

వ. అది యెట్లనిన శక్తికొలఁది స్వధర్మాచరణంబును శాస్త్రవినిషిద్ధధర్మకర్మంబులు
మానుటయు దైవికం బై వచ్చినయర్థంబువలన సంతోషించుటయు మహాభాగ
వతశ్రీపాదారవిందార్చనంబును గ్రామ్యధర్మనివృత్తియు మోక్షధర్మంబులయందు
రతియు మితం బై శుద్ధం బయినయాహారంబుసేవయు విజనం బయి నిర్బా
ధకం బయినస్థానంబున నుండుటయు హింసారాహిత్యంబును సత్యంబును
నస్తేయంబును దన కెంతయర్థం బుపయోగించు నంతయర్థంబ స్వీకరించుటయు
బ్రహ్మచర్యంబును దపశ్శౌచంబులును స్వాధ్యాయపఠనంబును బరమపురుషుం
డైనసర్వేశ్వరునియర్చనంబును మౌనంబును నాసనజయంబును దానంజేసి స్థైర్యం
బును బ్రాణవాయుస్వవశీకరణంబును నింద్రియనిగ్రహరూపం బైనప్రత్యాహారం

బును మనంబుచే నింద్రియంబుల విషయంబులవలన మరలించి హృదయమందు నిలుపుటయు దేహగతం బైనమూలాధారాదిస్థానంబులో నొక్కస్థానంబునందు హృదయగతం బయినమనస్సుతోడం గూడఁ బ్రాణధారణంబును వైకుంఠుం డైనసర్వేశ్వరుండు ప్రవర్తించిన దివ్యలీలాచరిత్రధ్యానంబును మానసైకాగ్రీకరణంబును బరమాత్మ యగుపద్మనాభునిసమానాకారతయును నిశియునుం గాక తక్కినప్రతదానాదులంజేసి మనోదుష్టంబయినయసన్మార్గంబును బరిహరించి జితప్రాణుం డై మెల్లన యోజించి శుచి యైనదేశంబునం బ్రతిష్ఠించి విజితా సనుండై యభ్యస్తకుశాజినచేలోత్తరాసనం బైనయాసనంబు నేసి ఋజుకా యుండై ప్రాణమార్గంబును గుంభకరేచకపూరకంబులం గోశశోధనంబు నేసి కుంభపూరకంబులచేతం బ్రతికూలంబు గావించి చంచలం బయినచిత్తంబు సుస్థిరంబు గావించి తీవ్రం బయినయమంబునం బ్రతప్తం బయి విగతసమస్త దోషం బగుచామీకరంబుకరణివిరజంబునేసి జితమారుతుం డగుయోగికిం గ్రమ్మఱుం బ్రాణాయామం బనుపావకునిచేత వాతపిత్తశ్లేష్మంబు లనుదోషంబుల భస్మీకరణంబు నేసి ధారణంబుచేతఁ గిల్బిషంబులను బ్రత్యాహారంబుచేత సంసర్గంబులను దహనంబునేసి ధ్యానంబుచేత రాగంబుల సత్త్వాదిగుణంబులను నివారించి స్వనాసాగ్రావలోకనంబు సేయుచు. 921

సీ. దరదరవిందసుందరపత్త్రరుచిరాక్షు సలితశ్రీవత్సకలితవక్షు
నీలనీరదనీలనీలోత్పలశ్యాము నలికులాకులమాలికాభిరాముఁ
గౌస్తుభరుచిరముక్తాహారయుతకంఠు యోగిమానసపంకజోపకంఠు
సతతప్రసన్నసస్మితవదనాంభోజు దినకరకోటిసందీప్తతేజు

తే. సలితానర్ఘ్యరత్నకుండలకిరీట, హారకంకణకటకకేయూరముద్రి
కాతులాకోటిభూషు భక్తప్రపోషుఁ, గింకిణీయుతమేఖలాకీర్ణజఘను. 922

వ. మఱియు. 923

సీ. కంజాతకింజల్కపుంజరంజితపీతకౌశేయవాసు జగన్నివాసు
శత్రుభీకరచక్రశంఖగదాపద్మవిహితచతుర్బాహు విగతమోహు
నుతభక్తలోకమనోనేత్రవర్ధిష్ణు లాలితసద్గుణాలంకరిష్ణు
వరకుమారకవయఃపరిపాకు సుశ్లోకు సుందరాకారు యశోవిహారు

తే. సకలలోకనమస్కృతచరణకమలు, భక్తలోకపరిగ్రహప్రకటశీలు
దర్శనీయమనోరథదాయిఁ గీర్త,నీయతీర్థయశోమహనీయమూర్తి. 924

వ. వెండియు. 925

క. అనుపమగుణసంపూర్ణుని, ననఘుని, సుస్థితుని గతుని నాసీను శయా
నుని భక్తహృద్గుహాశయ,నుని సర్వేశ్వరు ననంతు నుతసచ్చరితున్. 926

మ. విమలం బై పరిశుద్ధ మై తగుమనోవిజ్ఞానతత్త్వప్రబో
ధమతిం నిల్పి తదీయమూర్తివిభవధ్యానంబుగావించి చి
త్తము సర్వాంగవిమర్శనక్రియలకుం దారొక్కల్పి ప్రత్యంగమున్
సుముహోధ్యానము సేయఁగా వలయుఁ బో శుద్ధాంతరంగంబునన్. 927

వ. అది యెట్టి దనిన. 928

సీ. హాలకులిశాంకుశజలజధ్వజచ్ఛత్రలాలితలక్షణలక్షితములు
సలలితనఖచంద్రచంద్రికానిర్ధూతభక్తమానసతమగిపటలములును
సురుచిరాంగుష్ఠనిష్ఠ్యూతగంగాతీర్థమండితహరజటామండలములు
నంచితధ్యానపారాయణజనభూరికలుషపర్వతదీప్తకులిశములును

తే. దాసలోకమనోరథదాయకములుఁ, జారుయోగిమనఃపద్మషట్పదములు
ననఁగఁ దనరినహరిచరణాబ్జములను, నిరుపమధ్యానమున మది నిలుపవలయు. 929

చ. కమలజుమాత యై సురనికాయసమంచితసేవ్యమాన యై
కమలదళాభనేత్రములు గల్గి హృదీశ్వరభక్తి నొప్పూన
క్కమల నిజాంకపీఠమునఁ గైకొని యొత్తుపరేశుజానుయు
గ్మము హృదయారవిందమున మక్కువఁ జేర్చి భజింపఁగా దగున్. 930

ఉ. చారువిహంగవల్లభుభుజంబులమీఁద విరాజమానసు
శ్రీరుచి నుల్లసిల్లి యతసీకుసుమద్యుతిఁ జాల నొప్పుపం
కేరుహనాభునూరువు లకిల్బిషభక్తి భజించి మానసాం
భోరుహమందు నిల్పఁ దగుఁ బో ముసికోటికి నంగనామణీ. 931

క. పరిలంబితమృదుపీతాం, బరకాంచీగుణనినాదభరితం బగున
ప్పురుషోత్తమునినితంబము, దరుణీ భజియింప వలయుఁ దద్దయుఁ బ్రీతిన్. 932

క. విను భువనాధారత్వం,బునఁ దగి విధిజనన హేతుభూతం బగున
వ్వనజాతముచేఁ గడు మిం,చినహరినాభీసరస్సుఁ జింతింపఁ దగున్. 933

తే. దివ్యమరకతరత్నసందీప్తలలిత,కుచములను మౌక్తికావళికులఁ దనరి
యిందిరాదేవిసదన మై యొసకమెసఁగు,వక్ష మాత్మను దలపోయవలయుజుమ్ము. 934

మ. నిరతంబుఁ భజియించుసజ్జనమనోనేత్రాభిరామైకసు
స్థిరదివ్యప్రభ గల్గుకౌస్తుభరుచిశ్లిష్టంబు నై యొప్పునా
వరయోగీశ్వరవంద్యమానుఁ డగుసర్వస్వామి లక్ష్మీశుకం
ధర మాత్మం గదియించి తద్గుణగణధ్యానంబు సేయం దగున్. 935

క. ఘనమందరగిరిపరివ, ర్తననిఃషోజ్జ్వలితకనకరత్నాంగదముల్
దనరార లోకపాలకు,లను గలిగినబాహుశాఖలను దలఁపఁ దగున్. 936

వ. మఱియు విమతజనాసహ్యంబు లైనసహస్రారంబులు గలుగుసుదర్శనంబును
సరసిజోదరకరసరోరుహబంధు రాజహంసరుచిరం బయినపాంచజన్యంబును

నరాతిభటశోణితకర్దమలిప్తాంగంబై భగవత్ప్రీతికారిణి యగుకౌమోదకియును
బంధురసుగంధగంధానుబంధమంథర గంధవహాహ్వాయమాన పుష్పంధయధ్వం
కారనాదవిరాజితంబైన వైజయంతీవనమాలికయును జీవత్తత్త్వం బైనకౌస్తుభ
మణియును బ్రత్యేకంబ ధ్యానంబు సేయం దగు వెండియు భక్తసంరక్షణార్థం
బంగీకరించుదివ్యమంగళవిగ్రహంబున కనురూపంబును మకరకుండలమణినిచ
యమండితముకురోపమాననిర్మలగండమండలంబును సంతతశ్రీనివాసలోచన
పంకజకలితంబును లాలితభ్రూలతాజుష్టంబును మధుకరసమానరుచిచికురవిరా
జితంబును నైనముఖకమలంబు ధ్యానంబు గావింపవలయు మఱియు శరణా
గతుల కభయప్రదంబు లగుచు నెగడు పాణిపంకేరుహంబుల మనంబునఁ
దలఁపవలయు. 937

క. గురుఘోరరూపకం బై, పరఁగెడుతాపత్రయం బుపశమింపఁగ శ్రీ
హరిచేత నిసృష్టము లగు, కరుణాలోకములఁ దలఁపఁగాఁ దగు బుద్ధిన్. 938

క. ఘనరుచి గలమందస్మిత,మున కనుగుణ మగుప్రసాదమును జిత్తమున
న్ననిచియు ధ్యానము సేయం, జను యోగిజనాళి కెపుడు సౌజన్యనిధీ. 939

తే. పూని నతశిరు లైనట్టిభూజనముల, శోకబాష్పాంబుజలధిసంశోషకంబు
నత్యుదారతమము హరిహాస మెపుడుఁ,దలఁపఁగావలె నాత్మలోఁ దవిలివినుము.

సీ. మునులకు మకరకేతనునకు మోహనం బైనస్వకీయమాయావిలాస
మున రచితం బైనభూమండలంబును మునిమనఃకుహరసమ్మోదమానుఁ
డగునీశ్వరునిమందహాసంబు నవపల్లవాధరకాంతిచే నరుణ మైన
మొల్లమొగ్గలకాంతి నుల్లసంబొడెడుదంతపంక్తిని మదిఁ దలఁపవలయు

తే. వెలయ నీరీతి నన్నియు వేఱువేఱ, సంచితధ్యాననిర్మలస్థానములుగ
మనములోఁ గనుమనిచెప్పి మఱియుఁబలికె, దేవహూతికిఁ గపిలుండు దేటపడఁగ

సీ. ఈప్రకారమున సర్వేశ్వరునందును బ్రతిలబ్ధభావసంపన్నుఁ డగుచుఁ
జిరతరసద్భక్తిచేఁ బ్రవృద్ధం బైనయతిమోదమునఁ బులకితశరీరుఁ
డగుచు మహోత్కంఠనానందబాష్పముల్ జడిగొనఁ బరితోషజలధిఁ గ్రుంకి
భగవత్స్వరూప మై భవగుణగ్రాహక మగుచు మత్సంబంధ మనుకరించి

తే. సుమహితధ్యానమునఁ బరంజ్యోతియందు
మనముఁ జాల నియోజించి మహిమఁ దనరు
మోక్షపద మాత్మలోన నపేక్ష సేయు
ననఘుకీర్తనుఁ డైనమహాత్ముఁ డెపుడు. 942

వ. అదిగావున ముక్తినపేక్షించుమహాత్ముఁ డగువానిచిత్తంబు విముక్తం బైన
భగవద్వ్యతిరిక్తాశ్రయంబు గలిగి విషయాంతరశూన్యంబై విరక్తిం బొందుటం

జేసి పురుషుండు శరీరభావంబుల ననన్యభావం బగు నిర్వాణపదంబు సూక్ష్మం బగుతేజంబు దనకంటె నధికం బగు తేజంబుతోడిసమానాకారంబు నగుచం దంబు నిచ్చగించు వెండియు. 943

సీ. పురుషుఁడు చరమ మై భువి నన్యవిషయనివృత్త మై తగ నివర్తించు చిత్త
వృత్త్యాదులను గల్గి వెలయంగ నాత్మీయ మగుమహిమ సునిష్ఠుఁ డై లభించు
సుఖదుఃఖముల మనస్సునఁ దలంపక యహంకారధర్మంబులుగాఁ దలంచి
యనయంబు సాక్షాత్కృతాత్మతత్త్వము గల్గునతఁడు జీవన్ముక్తుఁ డంద్రు ధీరు
తే. లతఁడు నేచందమున నుండు ననిన వినుము
తనశరీరంబు నిలుచుటయును జరించు
టయును గూర్చుండుటయును నిఁ కేమియు నెఱుంగ
కర్థి వర్తించు విను తల్లి యతఁడు మఱియు. 944

వ. మఱికాపానంబునంజేసి మత్తుం డగువాఁడు దనకుఁ బరిధానం బగునంబరంబు మఱచి వర్తించుచందంబునఁ దనశరీరంబు దైవాధీనం బని నశ్వరం బని తలంచి యాత్మతత్త్వనిష్ఠుం డై యుపేక్షించు నదియునుం గాక సమాధియోగంబునం జేసి సాక్షాత్కృతాత్మతత్త్వంబు గలవాఁ డయి స్వాప్నికశరీరంబు చందం బున యావత్కర్మఫలానుభవపర్యంతంబు పుత్రదారసమేతం బగుప్రపంచంబు ననుభవించి యటమీఁదఁ బుత్రదారాదిసంబంధంబువలనం బాసి వర్తించు. 945

సీ. సుతదారమిత్రానుజులకంటె మర్త్యుండు భిన్నుఁ డై వర్తించుచున్నరీతి
విస్ఫులింగోల్కవిపులధూమములచే హవ్యవాహనుఁడు వే ఱయినరీతి
వలనొప్ప దేహంబువలన నీజీవాత్మ పరికింప భిన్నరూపమున నుండుఁ
దవిలి భూతేంద్రియాంతఃకరణంబుల భాసిల్లు చున్న యాప్రకృతిరూప
తే. బ్రహ్మమున కాత్మ దాఁ బృథగ్భావ మగుచు
ద్రష్ట యయి బ్రహ్మసంజ్ఞ చేఁ దనరు చుండు
నఖిలభూతప్రపంచంబులందుఁ దన్నుఁ
దవిలి తనయందు నఖిలభూతములఁ గనుచు.

వ. వెండియు. 947

సీ. వరుస ననన్యభావంబులఁ జేసి భూతావళియందుఁ దదాత్మకత్వ
మునఁ జూచునాత్మీయఘనతరోపాదానములయందుఁ దవిలి యిమ్ముల వెలుంగు
నిట్టిదివ్యజ్యోతి యేకమయ్యును బహుభావంబులను దోఁచు ప్రకృతిగతుఁడు
నగుచున్నయాత్మయుఁ బొగడొందు దేవతిర్యఙ్మనుష్యస్థావరాదివివిధ
తే యోనులనుభిన్న భావంబు నొందుటయును, జాలఁగల్గునిజగుణవైషమ్యమునను
భిన్నుఁడై వెల్లుగావునఁ బేర్చియదియు, దేహసంబంధి యగుచు వర్తించుచుండు.

క. భావింప సదసదాత్మక, మై వెలయును దుర్విభావ్య మగుచు స్వకీయం

బై వర్తించుచుఁ బ్రకృతిని, భావమునఁ దిరస్కరించు భవ్యస్ఫూర్తిన్. 949

వ. ఈయాత్మ నిజస్వరూపంబునం జేసి వర్తించు ననిం కపిలుం డెఱింగించిన విని దేవ
హూతి వెండియు నిట్లనియె మహత్తత్త్వ మహదాదిభూతంబులకుం బ్రకృతిపురు
షులకు గల్గినపరస్పరవిలక్షణంబులను దత్స్వరూపంబులను నెఱింగించితి వింక
నీప్రకారంబున సాంఖ్యంబునందు నిరూపింపంబడునట్టిప్రకారంబును భక్తియోగ
మాహాత్మ్యంబును బురుషుండు భక్తియోగంబునం జేసి సర్వలోకవిరక్తుం డగు
నట్టియోగంబును బ్రాణిలోకంబునకు సంసారం బనేకవిధం బయి యుండుఁ
గావునఁ బరాపరుండ వై కాలస్వరూపి వై నీస్వరూపంబును నేనీవలనిభయం
బునం జేసి జనులు పుణ్యకర్మంబులు సేయు చుండుదురు మిథ్యాభూతం బైన
దేహంబునందు నాత్మాభిమానంబు సేయుచు మూఢుం డై కర్మంబులందు నా
సక్తంబైనబుద్ధిం జేసి విభ్రాంతుం డగుచు సంసారస్వరూపం బగుమహాంధకా
రంబునందుఁ జిరకాలప్రసుప్తుం డైనజనునిఁ బ్రబోధించుకొఱకు యోగభాస్క
రుండ వై యావిర్భవించిన పుణ్యాత్ముండవు గావున నాకు నిస్పృయుం దెలియ
సవిస్తరంబుగా నానతియ్యవలయు ననిన దేవహూతికిఁ గపిలుం డిట్లనియె. 950

కపిలుండు దేవహూతికి భక్తియోగమును దెలియఁజేయుట

క. నలినాయతాక్షి వినుఁ జన,ములఫలసంకల్పభేదమునఁ జేసి మదిం
గలభక్తియోగమహిమం, బలవడఁగ ననేకవిధము లనఁ దగు ననియున్. 951

వ. వివరించెదఁ దామసరాజససాత్త్వికాదిభేదంబులం ద్రివిధం బై యుండు నందుఁ
దామసభక్తిప్రకారం బెట్టి దనిన. 952

తే. సతతహింసాతిదంభమాత్సర్యరోష,తములను జేయుచును భేదదర్శి యగుచుఁ
బరఁగ నాయందుఁ గావించుభక్తిదలఁప,దామసంబనఁదగువాఁడు తామసుండు. 953

క. ఘనవిషయప్రావీణ్యము,లను సుమ్మైశ్వర్యయశములను బూజాద్య
ర్హాని నను నర్థి భజించుట, చను రాజసయోగ మనఁగ సౌజన్యనిధీ. 954

చ. అనుపమపాపకర్మ పరిహారముకై భజనీయుఁ డైనశో
భనచరితుం డితం డనుచు భావమునం దలపోసి భక్తిచే
ననితరయోగ్యతన్ భగవదర్పణబుద్ధి నొనర్చి కర్మముల్
జనహితకారి యై నెగడ సాత్త్వికయోగ మనంగఁ జొప్పడున్. 955

చ. మనుసుత మద్గుణశ్రవణమాత్ర లభించినయట్టిభక్తిచే
ననఘుఁడ సర్వశోభనగుణాశ్రయుఁడం బరమేశ్వరుండ నై
తనరిననన్నుఁ జెందినయుదాత్తమనోగతు లవ్యయంబు లై
వననిధిగామి యైనసురవాహినిఁ బోలె ఫలించు నిమ్ములన్. 956

క. హేయగుణరహితుఁ డనఁగల, నాయందులభక్తిలక్షణముఁ దెలిపితి నన్
బాయక నిర్హేతుకముగఁ, జేయు మదీయవ్రతైకచిరతరభక్తిన్. 957

వ. నిష్కామము లయినమదీయభక్తులకు నట్టిభక్తియోగంబుసాలోక్యసార్ష్టిసామీప్య
సారూప్యసాయుజ్యంబులకు సాధనంబె కావున మహాత్ములగువారు నిజమునో
రథఫలదాయకంబు లయినను మదీయసేవావిరహితంబు లయిన యితరకర్మంబు
లాచరింప నొల్లరు దీని నాత్యంతికభక్తియోగం బని చెప్పుదురు సత్త్వరజ
స్తమోగుణవిహీనుం డయిన జనుండు మత్స్వమానాకారంబుఁ బొందు నని
చెప్పి మఱియు ని ట్లనియె. 958

సీ. నిత్యనైమిత్తికనిజధర్మమున గురుశ్రద్ధాగరిష్ఠతఁ జతురపాంచ
రాత్రోక్తహరిసమారాధనక్రియలను నిష్కామనంబున నెఱి మదీయ
విగ్రహదర్శనవినుతిపూజావందనధ్యానసంశ్రవణములఁ గర్మ
సంగి గాకుండుట సజ్జనప్రకరాభిమానంబు నొందుట హీనులందుఁ
తే. జాల ననుకంపసేయుట సములయందు, మైత్రి నెఱిపుట యమనియమక్రియాది
నైనయోగంబుచేతనాధ్యాత్మికాధి, భౌతికాదులఁ దెలియుట పలుకుటయును. 959
వ. మఱియును. 960
క. హరిగుణమంగళకీర్తన, పరుఁ డై తగ నార్జవమున భగవత్పరులం
గర మనురక్తి భజించుట, నిరహంకారముగ నుంట నిశ్చలుఁ డగుటన్. 961
క. ఇవి మొదలు గాఁగఁ గలుగుభ,గవదుద్దేశస్వధర్మకలితుం డై వీ
నివలనఁ బరిశుద్ధగతిం, దవిలినమది గలుగుపుణ్యతముఁ డెయ్యెడలన్. 962
తే. గురుతరానేకకల్యాణగుణవిశిష్టుఁ, డనఁగ నొప్పిననుఁ బొందు నండ గొనక
పవనవశమునఁ బువ్వులపరిమళంబు, ఘ్రాణమున నావరించినకరణి మెఱసి. 963
చ. అనిశము సర్వభూతహృదయాంబుజవర్తి యనం దనర్చునీ
శు ననుఁ నవజ్ఞ సేసి మనుజుం డొగి మత్ప్రతిమార్చనావిడం
బనమున మూఢుఁ డై యుచితభక్తిని నన్ను భజింపఁడేని న
మ్మనుజుఁడు భస్మకుండమున మానక వేల్చినయట్టివాఁ డగున్. 964
సీ. అజ్ఞాతి నిఖిలభూతాంతరాత్ముఁడ నైననాయందు భూతగణంబునందు
నతిభేదదృష్టి మాయావులై సతతంబుఁ బాయక వైరానుబంధనిరతు
లగువారిమనముల దగులదు శాంతి యెన్నటి కైన నేను నాకుటిలజనుల
మానక యెపుడు సామాన్యాధికద్రవ్యసమితిచే మత్పదార్చన మొనర్ప
తే. నర్థినాచిత్తమున ముదంబంపకుందు,ననుచు నెఱిఁగించిన మఱియునిట్లనియెఁగరుణఁ
గలితసద్గుణజటిలుఁ డక్కపిలుఁ డెలమిఁ, దల్లితోడ గుణవతీమతల్లితోడ. 965
సీ. తరళాక్షి వినుమచేతన దేహములకంటెఁ జేతనదేహముల్ శ్రేష్ఠ మందుఁ
బ్రాణవంతంబు లై స్పర్శజ్ఞానంబు గలుగుచైతన్యవృక్షములకంటె
ఘనరసజ్ఞానసంకలితచేతను లుత్తములు రసజ్ఞానంబు గలుగువాని
కంటె గంధజ్ఞానకలితబృందంబులు గదు శ్రేష్ఠములు వానికంటె శబ్ద

తే. వేదు లగుదురు శ్రేష్ఠు లై వెలయుశబ్ద,విదులకంటెను సద్రూపవేదు లైన
వాయసాదులుశ్రేష్ఠము ల్ వానికంటె,వరుసబహుపాదు లుత్తముల్ వానికంటె.

క. తలఁప జతుష్పదు లధికులు, బలకొని మఱి వానికంటెఁ బాదద్వయముం
గలమనుజు లలఘుతము లి,మ్ముల వారలయందు వర్ణములు నాల్గరయన్. 967

వ అందు. 968

సీ. తలఁప బ్రాహ్మణు లుత్తములు వారికంటెను వేదవేత్తలు వేదవిదులకంటె
విలసితవేదార్థవిదులు వారలకంటె సమధికశాస్త్రసంశయము మాన్పు
మీమాంసకులుమఱి మీమాంసకులకంటె నిజధర్మవిజ్ఞాననిపుణు లరయ
వారికంటెను సంగవర్జితచిత్తులు దగ వారికంటె సద్ధర్మపరులు

తే. ధార్మికులకంటె నుత్తమోత్తములు వినుము
మత్సమర్పితసకలధర్మస్వభావ
మహిమములు గల్గి యితరధర్మములు విడిచి
సమతవర్తించుసప్రాజ్ఞుతముఁడు ఘనుఁడు. 969

వ. అట్టివాని. 970

క. కని సకలభూతగణములు, మనమున నానందజలధిమగ్నము లగుచున్
ఘనబహుమానపురస్సర, మనయముఁ బొటిల్ల వినుతు లర్థిం జేయన్. 971

వ. అంత నీశ్వరుండు జీవస్వరూపానుప్రవిష్టుం డై యుండు నట్టిభగవంతుం జూచి భక్తియోగంబుననేని యోగంబుననేనిఁ బురుషుండు పరమాత్మం బొందుఁ బ్రకృతిపురుషాత్మకంబును దద్వ్యతిరిక్తంబును నైనదైవంబు నై కర్మవిచేష్టితం బగుచు నుండు నదియ భగవద్రూపం బిట్టి భగవద్రూపంబు భేదాస్పదం బగుచు నద్భుతప్రభావంబు గలకాలం బనియుఁ జెప్పఁబడు నట్టికాలంబు మహదాది తత్త్వంబులకును మహత్తత్త్వాభిమాను లగు జీవులకును భయావహం బగుటం జేసి సకలభూతంబులకు నాశ్రయం బగుచు నంతర్గతంబై భూతంబులచేత భూతంబులు గ్రసించుచు యజ్ఞఫలప్రదాత గావున వశీకృతభూతుం డై ప్రభుత్వంబు భజియించి విష్ణుండు ప్రకాశించు చుండ నతనికి మిత్రుండును శత్రుండును బంధుండును లేఁ డట్టివిష్ణుండు సకలజనంబులయం దావేశించి యప్రమత్తుండై ప్రవర్తు లయిన జనంబులకు సంహారకుండై యుండు నతనివలని భయంబునంజేసి వాయువు వీచు సూర్యుండు దపియించు నింద్రుండు వర్షించు నక్షత్రగణంబు వెలుంగుఁ జంద్రుండు ప్రకాశించుఁ దత్తత్కాలంబుల వృక్షలతాదులోషధులతోడం గూడి పుష్పఫలభరితంబు లగు సరిత్తులు ప్రవహించు సముద్రంబులు మేరలు దప్పక యుండు నగ్ని ప్రజ్వలించు భూమిఁ గిరులతోఁ గూడ బరువునఁ గ్రుంగ వెఱచు నాకాశంబు సకలజనంబులకు నవకాశం బిచ్చు మహత్తత్త్వంబు జగత్తునకు నంకురస్వరూపంబు గావున సప్తావరణావృతం

బగులోకం బనుస్వదేహంబు విస్తరింపం జేయుగుణాభిమాను లగు బ్రహ్మాదులు సర్వేశ్వరునిచేత జగత్సర్గంబునందు నియోగింపంబడి ప్రతినంబు నయ్యాయి సర్గంబుసేయ నప్రమత్తు లై యుండుదురు పిత్రాదులు ప్రతిష్ఠోత్పత్తిం జేయుదురు కాలుండు మృత్యుసహాయుం డై మారకుం డై యుండుఁ జరాచరాత్మకంబగు సకలప్రపంచంబు భగవదధీనంబై యుండు నని చెప్పి కపిలుండు వెండియు నిట్లనియె. 972

క. నెఱి నిట్టినిఖిలలోకే,శ్వరునిపరాక్రమముఁ దెలియసామర్థ్యం బె
వ్వరికిని గలుగదు మేఘము, గరువలివిక్రమముఁ దెలియఁగా లేనిగతిన్. 973

క. మగువా విను సుఖహేతుక, మగునర్థము దొరకమికి మహోదుఃఖమునం
దగులుదు రిది యంతయు నా,భగవంతునియాజ్ఞఁ జేసి ప్రాణులు మఱియున్.

సీ. పూని యనిత్యంబు లై నగృహక్షేత్రపశుధనసుతపత్నీబాంధవాది
వివిధవస్తువ్రులను ధ్రువముగా మదినమ్మి వఱలుదుర్మతి యగువాఁడు జంతు
సంఘాత మగుదేహసంబంధమున నిల్చి యర్థి నన్యోన్యమోనులందుఁ జొరఁగ
ననుగమించును వానియందు విరక్తుండు గాక యుండును నరకస్థుఁ డైన

తే. దేహి యాత్మీయదేహంబు దివిరి వదల, లేక తన కది పరమసౌఖ్యాకరంబు
గాఁగవర్తించునదియును గాకయతఁడు, దేవమాయావిమోహితభావుఁడగుచు. 974

క. ఘన మగుతనయవధూపశు, ధనగృహరక్షణమునందుఁ దత్తత్క్రియల
మనమునఁ దలపోయుచు దిన, దినముఁ దందహ్యమానదేహుం డగుచున్.

క. అతిమూఢహృదయుఁ డగుచు దు,రితకర్మారంభమునఁ జరించుచుఁ దరుణీ
కృతగోప్యభాషణములను, సుతలాలనభాషణములఁ జొక్కుచు మఱియున్.

క. విను మింద్రియపరవశుఁ డై, మునుకొని తత్కూటధర్మములు గలదుగఖం
బనయము సుఖరూపంబుగ, మనమునఁ దలపోసి తదభిమానుం డగుచున్.

క. సతతముఁ దమతమసంపా,దిత మగునర్థములచేత ధృతిఁ బరులకుఁ గు
త్సితమతి హింసలు సేయుచు, నతిమూఢమనస్కులగుచు నాత్మజనములన్. 979

తే. పూస రక్షించుచును వారిభుక్తశేష
మనుభవించుచు నంత జీవనము లోక
గడఁగి మతిమతి యపరార్థకాముఁ డగుచు
సత్త్వ మెడలి కుటుంబపోషణమునందు. 980

సీ. బలిమిసాలక మందభాగ్యుఁ డై కుమతియై పూనియప్పుడు క్రియాహీనుఁడగుచుఁ
దవిల్చి వృథా ప్రయత్నంబులు సేయుచు మూఢుఁ డై కార్పణ్యమునఁ జరించు
నట్టియకించనుఁ డగువానిఁ జూచి.తద్దారసుతాదు లాత్మలను వీఁడు
గదు నశ్నుఁడు ప్రోవఁగాఁ జాలఁ డితఁ డని సెగ్గింతు రర్థిఁ గృపీవలుండు

తే. బడుగు ముసలెద్దు రోసినపగిది.సరత

నతఁడు నేవెంటఁను సుఖం బంద లేక
తాను బోషించుజనులు దఁ దనరఁ బ్రోవ
బ్రదుకు ముదిమియు మిక్కిలి బొథ పఱుప. 931

క. వెడరూపుఁ దాల్చి బొంథవు, లడలఁగ నిర్వ్యాణమునకు నభిముఖుఁ డై యి
ల్వెడలఁగఁ జాలక శునకము, వడువునఁ గుడుచుచును మేను వడవడ వడఁకన్.

సీ. అతిరోగపీడితుం డై మంద మగుజఠరాగ్ని చే మిగుల నల్పాశి యగుచు
మెఱసి వాయువుచేత మీఁదికి నెగసినకన్నులు కఫమునఁ గప్పఁబడిన
నాళంబులను గంఠనాళంబునను ఘుఘుర మనిశబ్దంబు దొరయ బంధు
జనులమధ్యంబున శయనించి బహువిధములఁ దన్నుఁ బిలువంగఁ బలుకలేక
తే. చటులతరకాలపాశవశంగతాత్ముఁ, డగుచు బిడ్డలఁ బెండ్లాము నరసి ప్రోచు
చింత వికలము లైనహృషీకములను, గలిగి విజ్ఞానమును బాసి కష్టుఁ డగుచు. 983

వ. అంత మరణావస్థం బొందుసమయంబున నతిభయంకరాకారులు సభసేఱణులు
నగుయమదూత లిద్దఱు దనముందఱ నిలిచినం జూచి త్రస్తహృదయుండై
శకృన్మూత్రంబులు విడుచుచు యమపాశంబులచే గళంబున బద్ధుం డై శరీరంబు
వలన నిర్గమించి యాతనాశరీరంబు నవలంబించి బలాత్కారంబున దీర్ఘుం బై
దుర్గమం బగుమార్గంబును బొంది రాజభటులచే నీయమానుం డగుచు దండ
నంబున కభిముఖుం డై చనునపరాధిచందంబునఁ జను చుండి. 984

చ. అనయము మూర్ఛనొందు శునకావలిచేతను భక్ష్యమాణుఁ డై
యనుపమకాలకింకరభయంకరతర్జనగర్జనంబులఁ
మనము గలంగ దేహము సమస్తము గంపము వొందఁగాఁ బురా
తనభవపాపకర్మసముదాయముఁ జిత్తములోఁ దలంచుచున్. 985

సీ. అనుపమతృష్ణ లంతర్వ్యథలఁ జేయ ఝంఝానిలజ్వాలజ్వాలనకరండ
భానుప్రదీప్తితప్తం బైనవాలుకామార్గానుగతతప్యమానగాత్రుఁ
డై వీఁపుఁ గళలచే నడువంగ వికలాంగుఁ డగుచు మార్గమునందు నచటనచటఁ
జాల మూర్ఛిల్లుచాశ్రయశూన్యమగునీళ్ల మునుఁగుచు లేచుచు మొనసి పాప
తే. రూప మయినతమముచే నిరూధుఁ డగుచు
వెలయఁ దొంభదితో మ్మిది వేలయోజ
నములమారంబు గలయమనగరమునకుఁ
బూని యమభటుల్ గొంపోవఁ బోవునంత. 986

వ. ఇట్లు మహాపాపాత్ముం డైనవాఁడు ముహూర్తత్రయకాలంబునను సామాన్య
దోషి యగువాఁడు ముహూర్తద్వయంబునను నేఁగి యాతనం బొందు నందు.

క. పట్టుము కొఱవులను వడిఁ, బెట్టుదు రసిపత్రికలను బెనుమంటలయం
దొట్టుదు రొడళ్లు నలియఁ, బట్టుదు రప్పాపచిత్తు మత్తుం బెలుచన్. 988

ఉ. ముంతురు తప్తతోయముల మొత్తురు రుగ్రగదాసిధారలం
ద్రెంతురు పొట్టపేవులు వధింతురు మీఁద నిభేంద్రపంక్తి తో
ప్పింతురు ఘోరభంగిఁ గఱపింతురు పాములచేత బిట్టు ద్రొ
బ్బింతురు మీఁద గుండ్లు దినిపింతురు దేహముఁ గోసి కండలన్. 989

వ. మఱియుఁ గుటుంబపోషణంబునఁ గుక్షింభరుం డగుచు నధర్మపరుం డై భూత
ద్రోహాంబున నతిపాపుం డై నిరయంబునుం బొంది నిజధనంబులు గోలుపడి
మొఱవెట్టునాపన్ను నిచందంబునం బరస్పరసంబంధంబునం గల్పింపంబడిన తమి
స్రాంధతామిస్రరౌరవాదు లగు నరకంబులం బడి తీవ్రంబు లయిన భవా
యాతనల ననుభవించి క్షీణపాపుం డై పునర్నరత్వంబునుం బొందు నని చెప్పి
వెండియు ని ట్లనియె. 990

కపిలుండు దేవహూతికిఁ బిండోత్పత్తిక్రమంబుఁ దెలుపుట

సి. కైకొని మఱి పూర్వకర్మానుగుణమున శాశ్వత్ప్రికాశకుం డీశ్వరుండు
ఘటకుండు గావునఁ గ్రమ్మఱ జీవుఁడు దేహసంబంధంబుఁ దిరిగి తాల్చ
దొరకొని పురుషరేతోబిందుసంబంధి యై వధూగర్భంబునందుఁ జొచ్చి
కైకొని యొకరాత్రిఁ గలిలంబు పంచరాత్రముల బుద్బుదమును దశమదివస
తే. మందుఁ గర్కంధు వంతయాఁ దమీఁదఁ, బేశి యగునంతమీఁదటఁ బేర్చియండ
కల్పమగునొక్కనెలమస్తకమునుమాస, యమళమైననుగరచరణములుఁబొడమి.

వ. మఱియు మాసత్రయంబున నఖరోమాస్థిచర్మంబులు లింగచ్ఛిద్రంబులను గలిగి
నాలవమాసంబున సప్తధాతువులును బంచమమాసంబున క్షుత్తృష్ణలును గలిగి
షష్ఠమాసంబున మాపిచేతం బొదువంబడి ఆల్లికుక్షిని దక్షిణభాగంబునం దిరు
గుచు మాతృభుక్తాన్నపానంబులవలనఁ దృప్తిం బొందుచు నేధమానధాతు
వులు గల్గి జంతుసంకీర్ణం భగుచిన్మూత్రగర్తంబందుఁ దిరుగుచుఁ గ్రిమిభక్షిత
శరీరుం డై మూర్ఛలం బొందుచుఁ దల్లి భక్షించిన కటుతిక్తోష్ణలవణాంబారాష్లా
ద్యల్పణంబు లైన రసంబులచేతఁ బరితప్తాంగుం డగుచు జరాయువునఁ గప్పం
బడి బహిర్గతప్రదేశంబునందు నాంత్రంబులచేత బద్ధుం డై కుక్షియందు శిరంబు
మోపికొని భుగ్నం బైనపృష్ఠగ్రీవోదరుం డై స్వాంగచలనంబునందు నసమర్థుం
డగుచుఁ బంజరంబునం దుండినశకుంతంబు చందంబున నుండి దైవకృతం బైన
జ్ఞానంబునం బూర్వజన్మదుష్కృతంబులం దలంచుచు దీర్ఘోచ్ఛ్వాసంబు సేయుచు
నేసుఖలేశంబునుం బొందక వర్తించుచు నంత నేడవనెలయందు లబ్ధజ్ఞానుం డై
చేష్టలు గలిగి విటక్రిమిసోదరుం డై యొక్కదిక్కున నుండక సంచరించుచుం
బ్రసూతిమారుతంబులచేత నతివేపితుం డగుచు యోనిమాసుండు దేహోత్త
దర్శియుఁ బునర్గర్భవాసంబునకు భీతుండు నగుచు బంధనభూతం బగు సప్త
ధాతువులచే బద్ధుం డై కృతాంజలిపుటుండు దీనవదనుండు నై జీవుండు

దా నెవ్వనిచే నుదరంబున వసియింప నియమింపంబడె నట్టి సర్వేశ్వరుని నిట్లని స్తుతియించు. 992

గర్భస్థుం డగుజీవుండు భగవంతుని స్తుతించుట

క. అనయమును భువనరక్షణ, మున కై స్వేచ్ఛానురూపమునఁ బుట్టెడివి
ష్ణుని భయవిరహిత మగుపద, వనజయుగం బర్థిఁ గొల్తు వారనిభక్తిన్. 993

వ. అదియునుం గాక పంచభూతవిరహితుం డయ్యుం బంచభూతవిరచితం బైన శరీరంబునందుఁ గప్పంబడి యింద్రియగుణార్థచిదాభాసజ్ఞానుం డైననేను. 994

సీ. ఎవ్వఁడు నిఖిలభూతేంద్రియమయ మగుమాయావలంబనమహితకర్మ
బద్ధుఁ డై వర్తించుపగిది దందహ్యమానం బగుజీవచిత్తంబునందు
నవికార మై శుద్ధ మై యఖండజ్ఞానమున నుండువానికి ముఖ్యచరితు
నకు నకుంఠితశౌర్యునకుఁ బరంజ్యోతికి సర్వజ్ఞునకుఁ గృపాశాంతమతికిఁ
తే. గడఁగియుఁ బ్రకృతిపురుషులకంటెఁ బరము, డైనవానికి మ్రొక్కెద నస్మదీయ
దుర్భరోదగ్రభీకరగర్భనరక, వేదనలఁ జూచి శాంతిఁ గావించుకొఁగ. 995

సీ. అనవుడు సుతునకు జనని యిట్లనుఁ దగ మహితాత్మ యెవ్వనిమాయచేత
ఘనమోహు లై గుణకర్మనిమిత్తసాంసారిక మార్గసంచారములను
ధృతి సెడి యలసి యేదిక్కు నెఱుంగక హరిపదధ్యాసంబు నాత్మ మఱచి
యుండువారలకు నేయుక్తియు నమ్మహాపురుషునను గ్రహబుద్ధి లేక
తే. తద్గుణధ్యానతన్మూర్తిదర్శనములు, గోచరించుట యెట్టి నాకును బ్రబోధ
కలితముగఁ బల్కుమనవుడుఁ గపిలుఁ డనియె, నంబతోడను సుగుణకదంబతోడ.

వ. అట్టియీశ్వరుండు గాలత్రయంబునందును జంగమస్థావరాంతర్యామి యగుటం జేసి జీవకర్మమార్గంబులం బ్రవర్తించువాఁ డాపత్రయనివారణంబుకొఱకు భజియింతు రని చెప్పి మఱియు నిట్లనియె. 997

క. జనయిత్రి గర్భమందును, ఘనక్రిమివిణ్మూత్రరక్తగర్తములోనఁ
మునుఁగుచు జఠరాగ్నిని దిన,దినమును దంతప్యమానదేహుం డగుచున్. 998

ఆ. దీనవదనుఁ డగుచు దేహి యీదేహంబు,నలన నిర్మింపఁ దలఁచి చనిన
నెలల నెన్నికొనుచు నెలకొని గర్భంబు,నలన వెడలఁ ద్రోయువారు గలరె.

వ. అని తలంచుచు దీనరక్షకుండయిన పుండరీకాక్షుండు దన్ను గర్భనరకంబువలన విముక్తునిం జేయ నమ్మహాత్మునికిఁ బ్రత్యుపకారంబు సేయ లేమికి నంజలిమాత్రంబు సేయందగునట్టిజీవుండ నైన నేను శమదమాదియుక్తంబైనశరీరంబునందు విజ్ఞాన దీపాంకురంబునం బురాణపురుషు నిరీక్షింతు నని మఱియు నిట్లనియె. 1000

సీ. నెలకొని బహుదుఃఖములకు నాలయ మైనయీగర్భనరకము నేను వెడలఁ
జాల బహిర్గతప్రదేశమునకు వచ్చిన ననుపమదేహమాయావిమోహి
తాత్ముండ నై ఘోర మైనట్టిసంసారచక్రమందును బరిశ్రమణశీలి

నైయుండ వలయుఁ దా నది గాక గర్భంబునం దుండుశోకంబు నపనయించి.

తే. యాత్మ నయంబు సారథి యైనయట్టి, రుచిరవిజ్ఞానమునఁ దమోరూప మైన
భూరిసంసారసాగరోత్తారణంబు, నేసి యీయాత్మ నరసి రక్షించుకొందు.

వ. మఱియును. 1002

చ. పరఁగుచు నున్నదుర్వ్యసనభాజన మై ఘనదఃఖమూల మై
యరయఁగఁ బెక్కుతూంట్లు గల దై క్రిమిసంభవ మైనయట్టిదు
స్తరభవగర్భవాసములసంగతి మాన్పుటకై భజించెదఁ
సరసిజనాభభూరిభవసాగరతారకపాదపద్మముల్. 1003

క. అని కృతనిశ్చయుఁ డయియే,చినవిమలజ్ఞాని యగుచు జీవుఁడు గర్భం
బున వెడల నొల్లకుండం, జనిగొడు నవమాసములను జననీ యంతన్. 1004

వ. దశమమాసంబున వాని నధోముఖుఁ గావించిన నుచ్ఛ్వాసనిశ్శ్వాసంబులు లేక ఘనదుఃఖభాజనుండు విగతజ్ఞానుండు రక్తదిగ్ధాంగుండు నై నిష్ఠాష్ఠక్రిమియుంబోలె నేలం బడి యేడ్చుచు జ్ఞానహీనుం డై జఠరాంధకూపంబు నుండి యంత నిజ భావానభిజ్ఞు లగునితరులవలన వృద్ధిం బొందుచు నభిమతార్థంబులం జెప్ప నేరక యనేకకీటసంకులం బయినపర్యంకంబునందు శయానుం డై యవయవంబులు గండూయమానంబు లైన గోక నేరక యాసన్నోత్థానగమనంబుల నశక్తుండై తనశరీరచర్మంబు మశకమత్కుణమక్షికాదులు వొడమునఁ గ్రిములచే వ్యథంబడు క్రిమియుంబోలె దోధూయమానుం డై రోదనంబు సేయుచు విగతజ్ఞానుం డై మెలంగుచు శైశవంబునం దత్తత్క్రియానుభవంబుఁ గావించి పౌగండవయస్సునఁ దదనురూపంబు లగునధ్యయనాదిదుఃఖంబు లనుభవించి తదనంతరంబ యౌవనంబు ప్రాప్తంబైన నభిమతార్థఫలప్రాప్తికి సాహసపూర్వంబు లగువృథాగ్రహంబులు సేయుచుఁ గాముకుం డై పంచమహాభూతారబ్ధం బగుదేహంబందుఁ బెక్కుమాఱు లహంకారమమకారంబులం జేయుచుఁ దదర్థంబు లైనకర్మంబు లాచరించుచు సంసారబద్ధుం డగుచు దుష్పూరుషసంగమంబున శిశ్నోదరపరాయణుం డై వర్తించుచు నజ్ఞానంబునం జేసి వర్ధిష్యమాణరోషుం డగుచుఁ దత్ఫలంబు లగు దుఃఖంబు లనుభవించుచుఁ గాముకుం డై నిజనాశంబునకు హేతువు లగుకర్మంబులం బ్రవర్తించు చుండు మఱియును. 1005

సీ. జనయిత్రి సత్యంబు శౌచంబు దయయును ధృతియు మౌనంబు బుద్ధియును సిగ్గు
శ్రీమయును యశమును శమమును దమమును మొదలుగాఁగలగుణంబులునశించు
జనుల కసత్సంగమున ననియొఱీఁగించి వెండియు నిట్లను విన్నము మూఢ
హృదయులు శాంతిపిపాసులు దేహాత్మబుద్ధులు నంగనామోహపాశ

తే. బద్ధకేళీమృగంబులపగిదిఁ గలిగి, పరమశస్వాంతముల శోచ్యభావు లైన
వారినింగతి విడుపంగవలయు నరుదు, నంగనాసంగము దోష మార్యులార్యా.

వ. దీని కొక్కయితిహాసంబు గలదు దొల్లి యొక్కనాఁడు ప్రజాపతి దనకూఁతు
రయినభారతి మృగీరూపధారిణియై యుండం జూచి తదీయరూపరేఖావిలాసం
బులకు నోటునడి వివశీకృతాంతరంగుండును విగతత్రపుండును నై తానును
మృగరూపంబు నొంది తదనుధావనంబు హేయం బని తలంపక ప్రవర్తించెం
గావున నంగనాసంగమంబు వలన దస్మదీయనాభికమలసంజాతచతుర్ముఖనిర్మిత
మరీచ్యాద్యుత్పాదితకళ్యపాదికల్పితదేవమనుష్యాదులందు మాయాబలంబునం
గామినీజనమధ్యంబున విఖండితమనస్కుండు గాకుండఁ బుండరీకాక్షుం డైన
నారాయణఋషికిం దక్క నన్యులకు నెవ్వరికిం దీగ దని వెండియు ని ట్లనియె.

తే. రూఢి నామాయ గామినీరూపమునను
బురుషులకునెల్ల మోహంబుఁ బొందఁజేయుఁ
గాన పురుషులు సతులసంగంబు మాని
మోగవృత్తిఁ జరించుచు నుండవలయు. 1008

క. ధీరతతో మత్పదసర,సీరుహసేవానురక్తిఁ జెందినవారల్
నారీసంగము నిరయ, ద్వారముగా మనములందుఁ దలఁపుదు రెందున్. 1009

క. హరిమాయావిరచిత మై, తరుణీరూపంబుఁ దాల్చి ధరఁ బర్వినబం
ధురతృణపరివృతకూపము, కరణి నదియు మృత్యురూపకంబగు మతీయున్ 1010

చ. ధనపశుపుత్రమిత్రవనితాగృహకారణభూత మైనయీ
తనువున నున్న జీవుఁడు పదంపడి యట్టిశరీర మెత్తి తా
ననుగత మైనకర్మఫల మందక పోవఁగ రాదు మింటఁ బో
యిన భువిఁ దూఱినఁ దిశల కేఁగిన నెచ్చట నైన డాఁగినన్. 1011

వ. అట్టిపురుషరూపంబు నొందినజీవుండు నిరంతరస్త్రీసంగంబుచే విత్తాపత్యగృహా
దిప్రధం బగుస్త్రీత్వంబు నొందు నీక్రమంబున సంగనారూపుం డగుజీవుండు
మన్మాయచేఁ బురుషరూపంబు నొంది ధనాదిప్రదుం డగుభర్తను నాత్మబంధ
కారణం బగుమృత్యువునుగ నెఱుంగవలయు మతీయు జీవోపాధిభూతంబగు
లింగదేహంబుచే స్వావాసభూతలోకంబుననుండి లోకాంతరంబు నొందుచుం
బ్రారబ్ధకర్మఫలంబుల ననుభవించుచు మరలఁ గర్మాదులం దాసక్తుం డగుచు
మృగయుండు గాననంబున ననుకూలసుఖప్రదుం డైనను మృగంబునకు మృత్యు
వగుచందంబున జీవుండు భూతేంద్రియమనోమయం బైనదేహంబు గలిగి
యుండు నట్టిదేహనిరోధంబు మరణంబు నావిర్భావంబె జన్మంబునుం గాన
సకలవస్తువిషయజ్ఞానంబు గలుగుటకు జీవునకు సాధనంబు చతురింద్రియం
బగు ద్రష్టృదర్శనీయయోగతాప్రకారంబున జీవునకు జన్మమరణంబులు లేవు
గావున భయకార్పణ్యంబులు విడిచి సంభ్రమంబు మాని జీవప్రకారంబు జ్ఞానం
బునం దెలిసి ధీరుం డై ముక్తసంగుం డగుచు యోగవైరాగ్యయుక్తం బైన

సమ్యగ్జ్ఞానంబున మాయావిరచితం బైన లోకంబున దేహాదులం దాస్క్తి మాని
వర్తింప వలయు నని చెప్పి వెండియు నిట్లనియె. 1012

సీ. గృహమందు వర్తించుగృహమేధులగువారు మహితధర్మార్థకామములకొఱకు
సంప్రీతు లగుచుఁ దత్సాధనానుష్ఠాననిరతు లై వేదనిర్ణీతభూరి
భగవత్సంధర్మతద్భక్తిపరాఙ్ముఖు లై దేవగణముల ననుదినంబు
భజియించుచును భక్తిఁ బైత్యకకర్మముల్ సేయుచు నెప్పుడు శిష్టచరితు

తే. లగుచుఁ దగ దేవపితృసుప్రతాధ్యు లయిన
కామ్యచిత్తులు ధూమాదిగతులఁ జంద్ర
లోకమును జెంది పుణ్యంబు లుప్తమయిన
మరలి వత్తురు భువికి జన్మంబు నొంద. 1013

వ. అదియునుం గాక. 1014

తే. ప్రవిమలానంతభోగితల్పంబునంపు, యోగనిద్రాళు వై హరి యున్న వేళ
నఖిలలోకంబులును విలయంబునొంద, నట్టిసర్వేశ్వరునిఁగూర్చియలఘుసుతులు.

మ. పరికింపఁ నిజభక్తియుక్తిగరిమం బొటిల్లుపంకేరుహో
దరవిన్యస్తసమస్తధర్ముల శాంతస్వాంతు లై సంగమం
బరివర్జించి విశుద్ధచిత్తు లగుచుం బంకేజపత్త్రేక్షణే
తరధత్రైకనివృత్తు లై సతతముఁ దైత్యారిఁ జింతించుచున్. 1016

సీ. మతియు నహంకారమమకారశూన్యులై యర్థి వర్తించుచు నర్చిరాది
మార్గగతుండును మహనీయచరితుండు విశ్వతోముఖుఁడును విమలయశుఁడు
జగదుద్భవస్థానసంహారకారణుం డవ్యయుం డజుఁడుఁ బరాపరుండుఁ
బురుషోత్తముఁడు నగుపుండరీకాక్షుండు నైనసర్వేశ్వరునందుఁ బొంది

తే. మానితాపునరావృత్తిమార్గ మయిన ప్రవిమలానందతేజోవిరాజమాన
దివ్యపదమున సుఖియించుధీమతులు, మరలి రా రెన్నఁటికిని జన్మములఁ బొంద.

వ. మతియుఁ బరమేశ్వరదృష్టిచే హిరణ్యగర్భు నుపాసించువారు సత్యలోకంబున
ద్విపరార్ధావసానం బగుప్రళయంబువనుకఁ బరుం డగు చతురాననుం బరమాత్మ
రూపంబున ధ్యానంబు సేయుచు నుండి పృథివ్యప్తేజోవాయ్వాకాశమానసేం
ద్రియశబ్దాదిభూతాదులతోడం గూడ లోకంబును బ్రకృతియందు లీనంబుసేయ
సర్వేశ్వరుండు సకలసంహర్త యగు సమయంబున గతాభిమానంబులు గలిగి
బ్రహ్మలోకవాసు లగునాత్మలు బ్రహ్మతోడం గూడి పరమానంద రూపుండును
సరోత్తమకృష్ణుండు నగు పురాణపురుషుం బొందుదురు గావున నీవు సర్వభూత
హృదయపద్మనివాసుండును శ్రుతానుభావుండును నిష్కళంకుండును నిరంజనుం
డును నిర్ద్వంద్వుండును నగు పురుషుని భావంబుచేఁ బరణంబు నొందు మని చెప్పి
మఱియు నిట్లనియె. 1018

మ సకలస్థావరజంగమప్రతతికిం జర్చింపఁ దా నాధ్యుఁ డై
యకలంక శ్రుతిగర్భ్యుఁడుం బరముఁడు నైన్నట్టియీశుండు నే
నయోనీంద్రకు లాగ్రసిద్ధమునిదేవశ్రేణి యోగప్ర
త్రక మై తన్ను భజింప జూపు సగుణబ్రహ్మంబు లీలాగతిన్ 1019

సీ. అట్టిసర్వేశ్వరుం డయ్యు నాకాలంబులందును దద్గుణవ్యతికరమున
జనియించుచుండు నీచాధ్వన ఋషిదేవగణములు దమతమకర్మనిర్మి
తైశ్వర్యపారమేష్ఠ్యములందుఁ బురుషత్వమునఁ బొంది యధికారములు వహించి
వర్తించి క్రమ్మఱి వత్తురు మఱి కొంద ఱారూఢకల్పానుసార మైన

తే. మనములను జాలఁ గలిగి ధర్మములయందు, శ్రద్ధతోఁ గూడి యప్రతిషిద్ధమైన
నిత్యనైమి త్తికాచారనిపుణు లగుచుఁ, దగి రజోగుణకలితచి త్తములు గలిగి. 1020

వ. సకాము లై యింద్రియజయంబు లేక పిత్యగణంబుల నెల్లప్పుడుఁ బూజించుచు
గృహంబులయందు వర్తించి హరిపరాఙ్ముఖులగువారు త్రైవర్గిక పురుషు లని చెప్పం
బడుదురు. 1021

చ. వినుతగుణోత్తరుండు నురువిక్రముఁ డైనహరిఁ భజించి త
న్మననలసత్కథామృతము మానుగఁ గ్రోలుట మాని దుష్కథల్
విని ముద మందు చుందురు వివేకవిహీనత నూరఁబంది యా
త్మను మధురాజ్యభక్ష్యములు మాని పురీషము కేఁగుచాడ్పునన్. 1022

చ. అలవడ ధూమమార్గగతు లై పిత్యలోకముఁ బొంది పుణ్యముం
బొలిసినవారు దొంటితమపుత్త్రులకుం దగఁ దాము పుట్టి వి
హ్వలమతి గర్భగోళపతనాదిపరేతధరాగతాంత మై
వెలసినకర్మ మిం దనుభవింతురు గావున నీవు భామినీ. 1023

క. వినుపర్యాయములఁ బర్మమునిసనఘు ననంతు నీశుఁ బురుషోత్తము స
న్మనమున భజియింపుము ముదమునఁ బునరావృత్తి లేనిముక్తి లభించున్. 1024

వ అని చెప్పి వెండియు నిట్లనియె భగవంతుం డగు వాసుదేవునియందుం బ్రయుక్తం
బగు భక్తియోగంబు బ్రహ్మసాక్షాత్కారసాధనంబు లగు వైరాగ్యజ్ఞానంబులం
జేయు వట్టి భగవద్భక్తియుక్తం బైన చిత్తం బింద్రియవృత్తులచే సమంబు లగు
నర్థంబులందు వైషమ్యంబును బ్రియాప్రియంబులును లేక నిస్సంగంబు సమ
దర్శనంబు హేయోపాదేయవిరహితంబు నై యారూఢం బైన యాత్మపదంబు
నాత్మచే జూచు చుండు జ్ఞానపురుషుండును బరబ్రహ్మంబును బరమాత్ముండును
నీశ్వరుండును నగు పరమపురుషుం డేకరూపంబు గలిగి యుండియు దృశ్యదృష్ట
కరణంబులచేతం బృథగ్భావంబును బొందు చుండు నిదియ యోగికి సమగ్రం
బగు యోగంబునం జేసి ప్రాప్యం బగు ఫలంబు గావున విషయవిముఖంబు లగు
నింద్రియంబులచేత జ్ఞానరూపంబును హేయగుణరహితంబును నగు బ్రహ్మంబు

మనోవిభ్రాంతిం జేసి శబ్దాదిధర్మం బగునర్థరూపంబునం దోఁచు నది యెట్లు లర్థాకారంబునం దోఁచు ననిన యడిగితివేని నహంకారంబు గుణరూపంబునం జేసి త్రివిధంబును భూతరూపంబునం బంచవిధంబును నింద్రియరూపంబున నేకాదశవిధంబును నైయుండు జీవరూపుం డగువిరాట్పురుషుండు జీవవిగ్రహం బైనయండం బగుజగంబునం దోఁచు చుండు దీని శ్రద్ధాయుక్తం బయినభక్తియోగాభ్యాసంబునం జేసి సమాహితమనస్కుం డై నిస్సంగత్వంబున విరక్తుం డైనవాఁడువొడగను చుండునది యంతయు బుధజనపూజనీయచరిత్రవుగావున నీకుం జెప్పితి సర్వయోగసంప్రాప్యుం డగునిర్గుణుండు భగవంతుం డని చెప్పిన జ్ఞానయోగంబును మదీయభక్తియోగంబును ననురెండు నొక్కటియ యింద్రియంబులు భిన్నరూపంబులు గావున నేకరూపం బయినయర్థం బనేకవిధంబులగున ట్లేకం బగు బ్రహ్మం బనేకవిధంబులుగఁ దోఁచు మతియును. 1025

సీ. అంబ నారాయణుం డఖిలశాస్త్రములను సరుధికానుష్ఠితసవనతీర్థ
దర్శనజపతపోధ్యయనయోగక్రియాదానకర్మంబులఁ గానఁబడఁడ
యేచినమనము బాహ్యేంద్రియంబుల గెల్చి సకలకర్మత్యాగసరణి నొప్పి
తలకొని యాత్మతత్త్వజ్ఞానమున మించి యుడుగక వైరాగ్యయుక్తిఁ దనరి
తే. మహితఫలసంగరహితధర్మమునఁ దనరు
దట్టిపురుషుండు దలపోయ నఖిలహేయ
గుణములను బాసి కల్యాణగుణవిశిష్టుఁ
డైనహరి నొందుఁ బరమాత్మ ననఘుఁ డగుచు. 1026

వ. అది గావున నీకుంజతుర్విధభక్తియోగప్రకారంబుఁ జేటపడ నెఱిఁగించితి నదియునుం గాక కామరూప యగుమదీయగతి జంతువులయందు నుత్పత్తివినాశరూపంబుల నుండు నవిద్యాకర్మనిర్మితంబు లైనజీవునిగతు లనేకప్రకారంబులై యుండు నదియు జీవాత్మ వానియందుం బ్రవర్తించి యాత్మగతి యిట్టి దని యెఱుంగక యుండు నని చెప్పి మతియు ని ట్లనియె నిట్టి యతిరహస్యం బగు సాంఖ్యయోగప్రకారంబు ఖలునకు నవినీతునకు జడునకు దురాచారునకు డాంబికునకు నింద్రియలోలునకుఁ బుత్రదారాగారాద్యత్యంతాసక్తచిత్తునకు భగవద్భక్తిహీనునకు విష్ణుదాసులయందు ద్వేషపడువానికి నుపదేశింప వలవదు శ్రద్ధాసంపన్నుండును భక్తుండును వినీతుండును నసూయారహితుండును సర్వభూతమిత్రుండును శుశ్రూషాభిరతుండును బాహ్యార్థజాతవిరక్తుండును శాంతచిత్తుండును నిర్మత్సరుండును శుద్ధాత్ముండును మద్భక్తులయందుఁ బ్రేమ గలవాఁడును నన్యకాంతావిముఖుండును నిష్కాముండును నగునధికారికి నుపదేశింప నర్హంబగు నీయుపాఖ్యానం బేపురుషుండేనిఁ బతివ్రత యగు నుత్తమాంగనయేని శ్రద్ధాభక్తులు గలిగి మదర్పితచిత్తంబున్న వినుఁ బఠి

యించు నట్టిపుణ్యాత్ములు మదీయదివ్యస్వరూపంబు బ్రాపింతు రని చెప్పె ననిమైత్రేయుండు విదురునకు వెండియు నిట్లనియె నీప్రకారంబునం గర్దమదయితయైన దేవహూతి కపిలునివచనంబుల విని నిర్ముక్తమోహాపటల యగుచు సాష్టాంగదండప్రణామంబు లాచరించి తత్త్వవిషయాంకితసాంఖ్యజ్ఞానప్రవర్తకం బగుస్తోత్రంబుసేయ నుపక్రమించి కపిలున కిట్లనియె. 1027

సీ. అనయంబు నిను మింద్రియార్థమనోరయంబును భూతచయమయంబును నశేష
భూరిజగద్బీజభూతంబును గుణప్రవాహకారణమును వలను మెఱయు
నారాయణాభిఖ్య నాఁ గలభవదీయదివ్యకుంగళమూర్తిఁ దేజరిల్లు
చారుభవద్గర్భసంజాతుఁ డగునట్టికమలగర్భుండు సాక్షాత్కరింప

తే. లేక మనమునఁ గనియె ననేకశక్తి, వర్గములు గల్గి సుగుణప్రవాహరూప
మంది విశ్వంబు దాల్చి సహస్రశక్తి,కలితుండై సర్వకార్యముల్ గలుగఁజేయు.

వ. అంత. 1029

తే. అతులభూరియుగాంతంబునందుఁ గపట, శిశువ వై యొంటి కుటినిటీప్తనిఖిల
భువననిలయుండ వై మహాంభోధినడుమఁ,జాకువటపత్రతల్పసంస్థాయి వగుచు.

తే. లీల నాత్మీయపాదాంగుళీవినిర్గ, తామృతము గ్రోలినట్టిమహత్త్వ నీవు
గడఁగి నాపూర్వభాగ్యంబుకతన నిపుడు,పూని నాగర్భమున నేఁడు పుట్టితయ్య.

వ. అట్టిపరమాత్ముండ వయిననీవు. 1032

సీ. వరుస విగ్రహపారవశ్యంబునను జేసి రఘురామ కృష్ణ వరాహ నార
సింహాదిమూర్తు లంచితలీల ధరియించి దుష్టనిగ్రహమును శిష్టపాల
నమును గావించుచు నయమున సద్ధర్మనిరతచిత్తులకు వర్ణింపఁ దగిన
చతురాత్మతత్త్వవిజ్ఞానప్రదుండ వై వర్తింతు వనఘ భవన్మహత్త్వ

తే. మజున కయినను వాక్కుల్క నలవి గాదు, నిగమజాతంబు లయిన వర్ణింపలేవ
యెఱిఁగి సంస్తుతి సేయ నే నెంతదాన, వినుతగుణశీల మాటలు వేయు నేల.

వ. అదియునుం గాక. 1034

క. ధీసుహిత భవన్మంగళ, నామస్మరణానుకీర్తనము గలహీనుల్
శ్రీమంతు లగుదు రగ్నిష్టోమాదిక్రతుదాళికంటె శుద్ధులు దలఁపన్. 1035

వ. అదియునుం గాక. 1036

క. నీనామస్తుతి శ్వపచుం, డైనను జిహ్వాగ్రమందు ననుసంధింపన్
వానికి సరి భూసురుఁడుం, గానేరఁడు చిత్ర మిది జగంబుల నరయన్. 1037

ఉ. ఈవిధ మాత్మలం దెలిసి యెప్పుడు సజ్జనసంఘముల్ జగ
త్పావన మైననీగుణకథామృత మాత్మలఁ గ్రోలి సర్వతీ
ర్థావళిఁ గ్రుంకినట్టిఫల మందుదు రంచు సమస్తవేదముల్
వావిరిఁ బల్కుఁ గావునను వారలు ధన్యులు మాన్యులుత్తముల్. 1038

వ. అది గావునఁ బరబ్రహ్మంబవును బరమపురుషుండవును బ్రత్యగ్జ్ఞానోభావ్యుండవును సమస్తజనపాపనివారకస్వయంప్రకాశుండవును వేదగర్భుండవును శ్రీమహావిష్ణుండవును నగునీకు వందనంబు లాచరించెద నని స్తుతి యించినం బరమపురుషుండును మాత్సర్యశూన్యుండును నగుకపిలుండు గరుణారసార్ద్రహృదయకమలుండై జనని కిట్లనియె. 1039

తే. తవిలి సుఖరూపమును మోక్షదాయకంబు, నైనయాయోగమార్గ మే నంబ నీకు
నెఱుఁగ వివరించి చెప్పితి నిది దృఢంబు, గాఁగ భక్తి ననుష్ఠింపు కమలనయన.

క. జీవన్ముక్తి లభించుం, గావున నేమఱక తలఁపు గైకొని దీనిన్
వావిరి నొల్లనివారికిఁ, దావల మగు మృత్యుభయము దవ్వగు సుఖమున్. 1041

క. అని యిట్లు దేవహూతికి, మన మలరఁగఁ గపిలుఁ డాత్మమార్గం బెల్లన్
వినిపించి చనియె ననివిదు,రునకున్ మైత్రేయమునివరుం డెఱిఁగించెన్. 1042

వ. అట్లు కపిలుం డేఁగినఁబిదప దేవహూతియుం బుత్రుండు సెప్పినయోగమార్గం బున విజ్ఞానంబు గలిగి యుండియుం బెనిమిటి యైనకర్దమునిం దనయుం డైన కపిలునిం బాసి నష్టవత్స యగుగోవుచందంబునం దల్లడిల్లుచుఁ గపిలమహాముని దలంచుచుం గర్దమతపస్సామర్థ్యంబున నైనయట్టి. 1043

ఉ. మానితసౌరభప్రసవమంజులపక్వఫలప్రవాళభా
రానతచూతపోతవిటపాగ్రనికేతనరాజకీరస
స్త్రీనిసుఖానులాపపరిమండితకర్దనతాపసాశ్రమో
ద్యానవనప్రదేశకమలాకరతీరసికుంజపుంజముల్. 1044

వ. వెండియు. 1045

సీ. అంచితస్ఫటికమయస్తంభదీప్తిచేఁ గొమరారుమరకతకుడ్యములను
సజ్జాతివజ్రాలసజ్జాలరుచులచే భాసిల్లునీలసోపానములను
దీపించుచంద్రకాంతోపలవేదుల విద్రుమదేహళీవిలసితముల
హాటకరత్నకవాటశోభితముల నలరిన సౌధశాలాంగణముల

తే. వరపయగ్ఫేనపటలపాండురకరీంద్ర, దంతనిర్మితఖట్వాతిథవళపట్ట
రచితశయ్యాళులను జతుర్దంతయాన, కనకపీఠాదివస్తుసంఘముల నెల్ల. 1046

వ. మఱియు వికచకమలకుముదసౌగంధిక బంధురసుగంధానుబంధిగంధవహ శోభితంబును నరవిందనిష్యందకందళిత మరందరసపాన మదవదిందిందిర సందోహఝంకారసంకులంబును నై చెలువారుబావులు గలిగి పురందరసుందరీసంవీతంబైనకర్దమాశ్రయంబుఁ బరిత్యజించి కుటిలంబు లైనకుంతలంబులు జటిలంబులుగాధరియించి సరస్వతీబిందుసరోవరంబులం ద్రిషవణస్నానంబు గావించుచు నుగ్రతపోభారంబునం గృశీభూతశరీరయై నిజకుమారుండును బ్రసన్నవదనుండును గపిలనామధేయుండును నగునారాయణుని సమస్తన్యస్తచింతలచే ధ్యానంబు

సేయుచుఁ బ్రవాహరూపం బైనభ క్తియోగంబునను నధికవై రాగ్యంబునను యు క్తానుష్ఠానజాతంబై బ్రహ్మతత్వాపాదకం బగుజ్ఞానంబునను విశుద్ధమనంబును గలిగి.

సీ. అనయంబునాత్మనాయకుఁడును విశ్వతోముఖుఁ డనంతుఁడుఁ బరముఁడు నజుండు
జతురుండు నిజపరిజ్ఞానదీపాంకురమహిమనిర స్తసమ స్తభూరి
మాయాంధకారుఁ డమేయుఁ డీశ్వరుఁ డగునాపర బ్రహ్మంబునం దవిరత
బద్ధత త్త్వజ్ఞానపరతచే నిర్ముక్తజీవభావమున విశిష్టయోగ

తే. భవ్యసంప్రాప్తనిర్మలబ్రహ్మభావ,ములను గలిగి సమాధిచే నెలమి దనరు
నపునరావృత్త మగుత్రిగుణప్రధాన, తత్త్వముల నొప్పి సంతతోదారనియతి.

తే. కలలఁ దోఁచినవస్తుసంఘముల మేలు,కని కనుంగొనఁగా లేనిమనుజుపోల్కిఁ
బొలఁతి తనయాత్మమఱచి యిమ్ములసధామ,మైనపావకుగతి నుండె నంతలోన.

క. గురుయోగశక్తిచే నం,బరతలమున కెగసి సత్కృపామయుఁ డగునా
పరవాసుదేవుచరణాం,బురుహాయుగన్యస్తచిత్తమును గల దగుచున్. 1050

వ. ఇట్లు కపిలోక్తమార్గంబున దేవహూతి శ్రీహరియందుఁ గలసె నయ్యంగనా రత్నంబు మోక్షంబునకుం జనిత క్షేత్రంబు సిద్ధిపదం బనుపేరం బరఁగి ప్రసిద్ధి వహించె నంత నక్కడఁ గపిలుండు దల్లి చేత ననుజ్ఞాతుం డై సిద్ధచారణగంధ ర్వాప్సరోమునినివహసంస్తూయమానుం డగుచు సముద్రునిచేత దత్తార్హణ పూజానికేతనంబులు వడసి సాంఖ్యాచార్యాభిష్టుతం బగుయోగంబు నవలం బించి లోకత్రయశాంతికొఱకు సమాహితుం డై స్వపిత్రాశ్రమంబు విడిచి యుదగ్భాగంబునకుం జనియె నని మైత్రేయమహాముని విదురున కిట్లనియెఁ దండ్రి యీయుపాఖ్యానంబు నాకు గోచరించినరీతి నీకుం జెప్పితి నిది కపిల దేవహూతిసంవాదం బత్యంతపావనంబు గపిలప్రణీతంబు నయినయోగంబు దీనిం బరమభ క్తియుక్తుం డై యెవ్వండు పఠించు నెవ్వండు విను నట్టిపుణ్యా త్ములు విగతపాపు లై గరుడధ్వజుం డయినపుండరీకాక్షుని శ్రీచరణారవిందం బులం బొందుదు రని మైత్రేయుండు విదురున కెఱిఁగించినవిధంబున శుక యోగీంద్రుండు పరీక్షిన్న రేంద్రునకుం జెప్పె నని సూతుండు శౌనకాదిమహా మునులకు దీనికథావృత్తాంతంబు నెప్పిన విని ప్రహృష్టహృదయులై మునికులోత్తమా భవదాత్మకూపారం బగుభగవత్కథామృతంబు గ్రోలు చుండ మామనంబులు దనివోవ దింకను దరువాతివృత్తాంతంబులు మాకు విశదంబు లుగ వినిపింప నీవ యర్హుండ వని యడుగుటయు. 1051

చ. జనకసుతామనోవిమలసారసకోమలచంచరీక చం
దన శరదిందుకుంద హర తార మరాళ పటీర చంద్రికా
వినుతయశోవిశాల రఘువీర దరత్నితపద్మపత్త్రలో
చన నిటలాంబక ప్రకటచాపవిఖండన వంశమండనా, 1052

తరలము.—

పరమపావన విశ్వభావన బాంధవప్రకరావనా
శరధిశోషణ సత్యభాషణ సత్కృపామయభూషణా
దురితతారణ సృష్టికారణ దుష్టలోకవిదారణా
ధరణిపాలన ధర్మశీలన దైత్యమర్దనఖేలనా. 1053

మాలిని.—

దివిజగణశరణ్యా దీపితానంతపుణ్యా
ప్రవిమలగుణజాలా భక్తలోకానుపాలా
భవతిమిరదినేశా భానుకోటిప్రకాశా
కువలయహితకారీ ఘోరదైత్యప్రహారీ. 1054

గద్యము. ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజ పాండిత్య పోతనామాత్యప్రణీతం బయినశ్రీమహాభాగవతం బనుమహాపురాణంబునందు విదురనీతియు విదురునితీర్థాగమనంబును నుద్ధవసందర్శనంబును గౌరవయాదవకృష్ణాదినిర్యాణంబును గంగాద్వారంబున విదురుండు మైత్రేయునిం గనుటయు విదురమైత్రేయసంవాదంబును జగదుత్పత్తిలక్షణంబును మహదాదులసంభవప్రకారంబును మహదాదులు నారాయణు నభినందించుటయు విరాడ్విగ్రహప్రకారంబును శ్రీమహాభాగవతభక్తికారణం బగుపద్మసంభవుజన్మప్రకారంబును బ్రహ్మతపంబును బరమేష్ఠికిఁ బుండరీకాక్షుండు ప్రత్యక్షంబగుటయు బ్రహ్మకృతం బయినవిష్ణుస్తోత్రంబును గమలసంభవునిమానససర్గంబును బరమాణువులపుట్టువును భూర్భువస్సువరాదిలోకవిస్తారంబును గాలదివసమాసవత్సరాదినిర్ణయంబును నాయుగపరిమాణంబును జతుర్యుగపరిమాణంబును బద్మసంభవుసృష్టి భేదనంబును సనకాదులజన్మంబును స్వాయంభువమనువుజన్మంబును శ్రీహరివరాహావతారంబును భూమ్యుద్ధరణంబును సూకరాకారుండైనహరిని విధాతస్తుతియించుటయు దితికశ్యపసంవాదంబును గశ్యపుండు రుద్రునిం బ్రశంసించుటయుఁ గశ్యపువలన దితిగర్భంబు ధరియించుటయుఁ దత్ప్రభావంబునకు వెఱచి దేవతలు బ్రహ్మసన్నిధికిం జని దితిగర్భప్రకారంబు విన్నవించుటయు సనకాదులు వైకుంఠంబున కరుగుటయు నందు జయవిజయుల కలిగి సనకాదులు శపించుటయు శ్రీహరిదర్శనంబును బ్రాహ్మణప్రశంసయు సనకాదులు హరిని నుతించుటయు హిరణ్యకశిపుహిరణ్యాక్షులజన్మప్రకారంబును హిరణ్యాక్షునిదిగ్విజయంబును సవనవరాహహిరణ్యాక్షులయుద్ధంబును బ్రహ్మస్తవంబును హిరణ్యాక్షువధయు నమరగణంబులు శ్రీహరి నభినందించుటయు హరి వరాహావతారవిసర్జనంబు సేయుటయును దేవతిర్యఙ్మనుష్యాదులసంభవంబును గర్దమమహాముని తపంబునకు సంతసించి శ్రీహరి ప్రత్యక్షం బగుటయుఁ

గర్దముండు స్వాయంభువమనుపుత్రి యైనదేవహూతిం బరిణయం బగుటయు దేవహూతిపరిచర్యలకు సంతసిల్లి కర్దముండు నిజయోగకల్పితం బగువిమానం బునందు నిలిచి సహస్రదాసీపరివృత యైనదేవహూతిం గూడి భారతాదివర్షం బులు గలయం గ్రుమ్మరుటయు దేవహూతి గర్దమునివలనఁ గన్యకానవకంబును గపిలునిం గనుటయుఁ దత్కన్యకావివాహంబును గర్దమునితపోయాత్రయుఁ గపిలదేవహూతిసంవాదంబును శబ్దాదిపంచతన్మాత్రలజన్మప్రకారంబును బ్రహ్మాండోత్పత్తియు విరాట్పురుషకర్మేంద్రియపరమాత్మప్రకారంబును బ్రకృతిపురుషవివేకంబును నారాయణునిసర్వాంగస్తోత్రంబును సాంఖ్యయోగంబును భక్తియోగంబును జీవున కైనగర్భసంభవప్రకారంబును జంద్రసూర్యమార్గంబును బితృమార్గంబును దేవహూతినిర్యాణంబును గపిలమహాముని దపంబునకుం జనుటయు ననుకథలు గలతృతీయస్కంధము. 1055

శ్రీ ర స్తు.

శ్రీకృష్ణాయ నమః.



శ్రీమదాంధ్ర భాగవతము.

చ తు ర్థ స్క ం ధ ము

విలసితధరణీతన

యావదనసరోజవాసరాధిప సితరా

జీవదళినయన నిఖిలధ

రావరనుతసుగుణధామ రాఘవరామా. 1

వ. మహనీయగుణగరిష్ఠు లగునమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమే తుం డైనసూతుం డి ట్లనియె నట్లు ప్రాయోపవిష్టుం డైనపరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుం డి ట్లనియె. 2

సీ. జననాథ విను విదురునకును మైత్రేయమునినాథచంద్రుఁ డి ట్లనియె మరల
స్వాయంభువున కర్థి శతరూపవలనను గూఁతులు మువ్వు రాకూతి దేవ
హూతి ప్రసూతులు నొనరఁ బ్రియవ్రతోత్తానపాదులు ననుతనయయుగము
జనియింప నం దగ్రసంభవ యైనయాకూతిని సుమహితభాగ్యమతిని

తే. దనకు సంతానవిస్తరార్థంబుగాఁగఁ, బుత్రికాధర్మ మొంది యాపుణ్యుఁబోఁడిఁ
బ్రకటమూర్తిరుచిప్రజాపతికినిచ్చె, మనువుముద మొంది శతరూప యనుమతింప.

వ. అట్లు వివాహం బైనరుచిప్రజాపతి బ్రహ్మవర్చస్వియుఁ బరిపూర్ణగుణుండును గావునఁ జిత్తైకాగ్రతంజేసి యాకూతియందు శ్రీవిష్ణుండు యజ్ఞరూపధరుం డగు పురుషుండుగను జగదీశ్వరి యగునాదిలక్ష్మి యమ్మహత్తునకు నిత్యానపాయిని గావునఁ దదంశంబున దక్షిణ యనుకన్యకారత్నంబుగను మిథునంబు సంభవించె నందు స్వాయంభువుండు సంతుష్టాంతరంగుం డగుచుఁ బుత్రికాపుత్రుండును వితతతేజోధనుండును శ్రీవిష్ణుమూర్తిరూపుండును నగుయజ్ఞునిఁ దనగృహంబు నకుఁ దెచ్చి యునిచె రుచియుఁ గామగమన యైనదక్షిణ యనుకన్యకాలలామం బును దనయొద్దన నిలిపె నంత సకలమంత్రాధిదేవత యగుశ్రీయజ్ఞుండు దనుఁ బతిఁగం గోరెడు దక్షిణ యనుకన్యకం బరిణయం బయ్యె వార లాదిమిథునంబు గావున నది నిషిద్ధంబుగా కుండె నని చెప్పి మైత్రేయుండు వెండియు ని ట్లనియె.

క. ధీసహిత యంత వారల, యామాఖ్యలు గలుగు దేవతావళి గడఁకఁ
వేమఱు నభినందించుచు, నామిథునమువలనఁ బుట్టె నతిబలయుత మై. 5

వ. వారు తోషుండును బ్రతోషుండును సంతోషుండును భద్రుండును శాంతియు నిడస్పతియు నిధ్రుండును గవియు విభుండును వహ్నియు సుదేవుండును రోచనుండును ననం బన్నిద్ధఱు సంభవించిరి వారలు స్వాయంభువాంతరంబునం దుషితు లనుదేవగణంబు లై వెలసిరి మఱియు మరీచిప్రముఖు లైన మునీశ్వరులును యజ్ఞుండును దేవేంద్రుండును మహాతేజస్సంపన్ను లయినప్రియవ్రతోత్తానపాదులునుం గలిగి పుత్రపౌత్రనప్తృవంశంబులచే వ్యాప్తం బయి యామస్వాంతరంబు పాలితం బగుచు వర్తిల్లె మనువు ద్వితీయపుత్రి యైనదేవహూతిం గర్దమున కిచ్చి తద్వంశవిస్తారంబు గావించె ననిమున్నయెఱిఁగించితి వెండియు నమ్మనువు మూఁడవచూలైనప్రసూతి యనుకన్యకను బ్రహ్మపుత్రుండగుదక్షప్రజాపతికి నిచ్చె నాదక్షునకుఁ బ్రసూతివలన నుదయించినప్రజాపరంపరలచేత ముల్లోకంబులు విస్తృతంబు లయ్యె మఱియుఁ గర్దమపుత్రికా సముదయంబు బ్రహ్మర్షి భార్య లగుటంజేసి వారివలనం గలిగినసంతానపరంపరల వివరించెద. 6

కర్దమప్రజాపతిసంతతిని దెలుపుట

సీ. ఘనుఁ డౌమరీచికిఁ గర్దమాత్మజ యగుకళ యనునంగనవలనఁ గశ్యపుం డనుఁగొడుకును బూర్ణిమ యనునాఁడుబిడ్డయుఁ బుట్టిరి వేర్చి వారివలనఁ బుట్టినప్రజావళిపరంపరలచే భువనంబు నెల్ల నావూర్ణ మగుచు జరగెను బూర్ణిమ జన్మాంతరంబున హరిపదప్రక్షాళితాంబువులను

తే. గంగ యనుపేరఁ బుట్టి యక్కన్య దేవ,కుల్య యనుదానినొక్కతెఁగూఁతునఖిల విష్టపవ్యాపకుం డగువిరజుఁ డనెడి,తనయు నొక్కనిఁ గాంచె మోదంబుతోడ.

క. అనఘుం డత్రిమహాముని, యనసూయాదేవివలన నజహరిపురసూ
దనులకళాంశంబుల నం,దనులను మువ్వురను గాంచెఁ దద్దయుఁ బ్రీతిన్. 8

క. అనవుడు విదురుఁడు మైత్రే,యునిఁ గనుఁగొని పలికె మునిజనోత్తమ జగతీ
జననస్థితిలయకారణు, లన వెలసినపద్మగర్భహరిహరు లెలమిన్. 9

క. ఏమినిమిత్తం బత్రిమ,హాముని మందిరమునందు ననసూయకును ను
ద్దామగుణు లుదయ మై రన, నామైత్రేయుండు వలికె నవ్విదురునితోన్. 10

సీ. సుచరిత్ర విను విధిచోదితుం డై యత్రి దప మాచరింపఁ గాంతాసమేతుఁ
డయి ఋక్షనామకులాద్రితటంబున ఘుమఘుమా రావసంకులవిలోల
కల్లోలజాలసంకలితనిర్ఝరానదీజలపరిపుష్టరాజితప్ర
సూనగుచ్ఛస్వచ్ఛమానితాశోకపలాశకాంతారస్థలమున కెలమి

తే. నరిగి యచ్చట నిర్ద్వంద్వుఁడగుచుఁ బ్రాణ,నియమమునఁ నేకపదమున నిలిచి గాలిఁ

దివుటఁ గ్రోలి కృశీభూతదేహుఁ డగుచుఁ, దపముఁగావించె దివ్యవత్సరశతంబు.
వ. ఇ ట్లుతిఘోరం బైన తపంబు సేయుచుఁ దనచి త్తంబున. 12
క. ఏవిభుఁడు జగదధీశ్వరుఁ, డావిభు శరణంబు సొత్తు నతఁ డాత్మసమం
బై వెలసినసంతతిని ద,యావరమతి నిచ్చుఁ గాక యని తలఁచువెడన్. 13
చ. మునుకొని యత్తపోధనునిమూర్ధజ మైనతపఃక్ష్మానుచే
తను ద్రిజగంబులుం గరఁగి తప్తము లైనను జూచి పంకజా
సనమురశాసనత్రిపురశాసను లచ్చటి కేఁగి రప్పరో
జనసురసిద్ధసాధ్యమునిసన్నుతభూరియశోభిరాము లై. 14
వ. అట్లు మునీంద్రు నాశ్రమంబు డాయం జనునవసరంబున. 15
చ. అనఘతపోభిరాముఁ డగునత్రిమునీంద్రుఁడు గాంచెఁ దప్తకాం
చనఘనచంద్రికారుచిరచారుశరీరుల హంసనాగసూ
దనవృషభేంద్రవాహనుల నుదారకమండలుచక్రశూలసా
ధనుల విరించివిష్ణుపురదాహనుల వాక్కమలాంబికేశులన్. 16
వ. మఱియుఁ గృపానలోకనమందహాససుందరవదనారవిందంబులు గల మహాత్ముల
సందర్శించి యమందానందకందళితహృదయారవిందుం డై సాష్టాంగదండప్రణా
మంబు లాచరించి పుష్పాంజలి గావించి నిటలతటఘటితకరపుటుండై దుర్నిరీక్షం
బైన తత్తేజోవిశేషంబు దేఱి చూడఁ జాలక ముకుళితనేత్రుం డై తత్పరాయత్త
చిత్తుం డగుచు సర్వలోకగరిష్ఠంబు లైన మృదుమధురగంభీర భాషణంబుల ని
ట్లని స్తుతియించె. 17
సీ. ప్రతికల్పమందు సర్వప్రపంచోద్భవస్థితివినాశంబులఁ జేయునట్టి
మహితమాయాగుణమయదేహములఁ బొల్చు నజవాసుదేవశివాభిధాన
ములు గల్గుమీపాదజలజాతములకు నే సతిభక్తి వందనం బాచరింతు
నఖిలచేతనమానసాగమ్య మన నొప్పుమూర్తులు గల్గు మీమువ్వురందుఁ
తే. బరఁగ నాచేతఁ బిలువంగఁబడినధీరుఁ,డెవ్వఁడే నొక్కరునిఁ బిల్వ నిపుడు మీరు
మువ్వు రేతెంచుటకు నాదుబుద్ధి విస్మ,యంబు గదిరెడిఁ జెప్పరే యనఘులార. 18
వ. అదియునుం గాక సంతానార్థంబు నానావిధపూజలు గావించి నాచిత్తంబున
ధరియించినమహాత్ముం డొక్కరుండ యనిన నమ్మువ్వురు విబుధశ్రేష్ఠులు నతనిం
గనుంగొని సుధామధురంబు లయినవాక్యంబుల ని ట్లనిరి. 19
క. వినుఁ మేము ముగుర మయ్యెను, ననుపమమతిఁ దలఁప నేక మై యుండుము నీ
మనమందు నేమి గోరితి, వనయము నాకోర్కి సఫల మయ్యెడుఁ జుమ్మా. 20
క. మామువ్వురయంశంబుల, ధీమంతులు సుతులు పుట్టి త్రిభువనములలో
నీమంగళగుణకీర్తిఁ, శ్రీమహితము సేయఁగలరు సిద్ధము సుమ్మా. 21

క. అని మునిచంద్రుఁడు దనమన,మునఁ గామించినవరంబు బుధవరులు ముదం
బున నొసఁగి యతనిచేఁ బూ,జనములఁ బరితృప్తులగుచుఁ జనిరి యథేచ్ఛన్. 22

ఉ. ఆసుచరిత్రదంపతు లుదంచితలీలఁ గనుంగొనంగ న
బ్జాసనునంశమందు నమృతాంశుఁడు విష్ణుకళ సుయోగవి
ద్యాసుభగుంశు దత్తుఁడు బురాంతకుభూరికళాంశమందు దు
ర్వాసుఁడు నై జనించి రనవద్యపవిత్రచరిత్రు లిమ్ములన్. 23

క. అంగిరసుఁ డనెడుమునికిఁ గు,లాంగన యగుశ్రద్ధయందు నంచితసౌంద
ర్యాంగులు గూఁతులు నలువురు, మంగళవతు లుదయమైరి మాన్యచరిత్రా. 24

క. వారు సినీవాలి యనఁ గు,హూరాకాసుమతు లనఁగ నొప్పిరి మతియుం
గోర సుతయుగము గలిగెను, స్వారోచిషమనువువేళ శస్తఖ్యాతిన్. 25

వ. వార లెవ్వ రనిన భగవంతుం డగునుచథ్యుండును బ్రహ్మనిష్ఠుం డగు బృహ
స్పతియు ననం బ్రసిద్ధి వహించిరి పులస్త్యుండు హవిర్భు క్కనునిజభార్యయందు
నగస్త్యునిం బుట్టించె నాయగస్త్యుండు జన్మాంతరంబున జఠరాగ్నిరూపం బై
ప్రవర్తించె వెండియు నాపులస్త్యుండు విశ్రవసునిం గలిగించె నావిశ్రవసునకు
నిలబిల యను భార్యవలనం గుబేరుండును గైకసి యనుదానివలన రావణ
కుంభకర్ణవిభీషణులునుం బుట్టిరి పులహునకు గతి యను భార్యవలనఁ గర్మ
శ్రేష్ఠుండును వరీయాంసుండును సహిష్ణుండును ననుమువ్వురు గొడుకులు జని
యించిరి మతియుఁ గ్రతువునకుఁ గ్రియ యనుభార్యయందు బ్రహ్మతేజంబున
జ్వలించుచున్న షష్టిసహస్రసంఖ్యలు గల వాలఖిల్యు లను మహర్షులు గలిగిరి
వసిష్ఠుం డూర్జ యను భార్యయందుఁ జిత్రకేతుండును సురోచియు విరజుండును
మిత్రుండును నుల్బణుండును వసుభృద్ధ్యానుండును ద్యుమంతుండును ను
సప్తఋషులను భార్యాంతరంబున శక్తిప్రముఖపుత్రులనుఁ బుట్టించె నథర్వుం
డనువానికిఁ జిత్తి యను భార్యయందు ధృతవ్రతుండు నశ్వశిరస్కుండు నయిన
దధ్యంచుండు పుట్టె మహత్తుం డగు భృగువు ఖ్యాతి యను పత్నియందు
ధాతయు విధాతయు ను పుత్రద్వయంబును భగవత్పరాయణ యగు శ్రీ
యను కన్యకం బుట్టించె నాధాతృవిధాతృలు మేరు వనువానికూఁతు లయిన
యాయతినియతు లను భార్యలవలన మృకండప్రాణు లను కొడుకులం బుట్టించి
రందు మృకండునకు మార్కండేయుండును ప్రాణునకు వేదశిరుం డను
మునియుం బుట్టిరి భృగువునకు నుశన యను కన్యయందుఁ గవి యనువాఁడు
పుట్టె నిట్లు కర్దమదుహిత లయిన కన్యకానవకంబువలనం గలిగిన సంతానపరం
పరలచేత సమస్తలోకంబునుఁ బరిపూర్ణంబులయ్యె నట్టి సద్యఃపాపహరంబును
శ్రేష్ఠతమంబును నైన కర్దమదౌహిత్రసంతానప్రకారంబు శ్రద్ధాగరిష్ఠచిత్తుండ
వగునీకుం జెప్పితి నింక దక్షప్రజాపతివంశం బెఱింగింతు వినుము. 26

దక్షప్రజాపతిసంతతిని దెలియఁజేయుట

క. వనజజునివలన భవ మం,దినయాదక్షప్రజాపతికి మనునిజనం
దన యగుప్రసూతిసతియం, దనఘూ పదియార్వు రుదయమందిరి కన్యల్. 27

వ. ఇ ట్లావిర్భవించినకన్యకలందు శ్రద్ధయు మైత్రియు దయయు శాంతియుఁదుష్టియుఁ బుష్టియుఁ బ్రియయు ననున్నతియు బుద్ధియు మేధయుఁ దితిక్షయు హ్రీయుమూర్తి యు ననునామంబులు గలపదుమువ్వురను ధర్మరాజున కిచ్చె నొక్కకన్యక నగ్ని దేవునకును నొక్కతెం బిత్రదేవతలకును నొక్కతె జన్మమరణాదినివర్తకుం డగు నభవునకుం బెండ్లి సేసె నంత నాధర్మునిపత్నులయందు శ్రద్ధవలన శ్రుతంబును మైత్రివలనఁ బ్రసాదంబును దయవలన నభయంబును శాంతివలన సుఖంబును దుష్టివలన ముదంబును బుష్టివలన స్మయంబును గ్రియవలన యోగంబును నున్నతివలన దర్పంబును బుద్ధివలన నర్థంబును మేధవలన స్మృతియుఁ దితిక్ష వలన క్షేమంబును హ్రీవలనఁ బ్రశ్రయంబును మూర్తివలన సకలకల్యాణగుణో త్పత్తి స్థానభూతు లగునరనారాయణు లనుబుషు లిద్దఱును సంభవించిరి వారల జన్మకాలంబున. 28

సీ. గంధవాహుఁడు మందగతి ననుకూలుఁ డై వీచె నల్దిక్కులు విశదమయ్యె
నఖిలలోకంబులు నానందమును బొందెఁ దుములమై దేవదుందుభులుమ్రోసెఁ
గరమొప్ప జలధులకలఁక లడంగెను మించినగతిఁ బ్రవహించె నదులు
గంధర్వకిన్నరగానముల్ వీతెంచె నప్సరోజనము లాస్యములు సెలఁగె

తే. సురలు గురిఁయించి రందంద విసులవాన, మునిజనంబులు సంతోషమునఁ జెలంగి
విసుతు లొనరించి రవ్వేళ విశ్వమెల్లఁ, బరమమంగళ మై యొప్పె భవ్యచరిత. 29

వ. ఆసమయంబున బ్రహ్మాదిదేవత లమ్మహాత్ములకడకుఁ జనుదెంచి యిట్లనిస్తుతియించిరి.

సీ. గగనస్థలిం దోఁచుగంధర్వనగరాదిరూపభేదములట్లు రూఢి మెఱసి
యేయాత్మయందేని నేపారుమాయచే నీవిశ్వ మటు రచియింపఁబడియె
నట్టియాత్మప్రకాశార్థ మై మునిరూపముల ధర్మగృహమునఁ బుట్టినట్టి
పరమపురుష నీకుఁ బ్రణమిల్లెద మదియుఁ గాక యాసృష్టి దుష్కర్మవృత్తి

తే. జరగనీకుండుకొఱకు నై సత్త్వగుణము, చే సృజించినమ మ్మిట్లు శ్రీనివాస
మైనసరసీరుహప్రభ నపహసించు, నీకృపాలోకనంబుల నెమ్మిఁ జూడు. 31

క. అని యిట్లు దేవగణములు, వినుతింపఁ గృపాకటాక్షవీక్షణములచేఁ
గని వారు గంధమాదన,మున కేఁగిరి తండ్రి ముదము ముప్పిరిగొనఁగన్. 32

క. ధర్ణీధర ముడుపుట కా, నరనారాయణులు భువి జనన మనయము నొం
దిరి యర్జునకృష్ణాఖ్యలఁ గురుయదువంశముల సత్త్వగుణయుతు లగుచున్.

వ. మఱియు నగ్ని దేవునకు దక్షపుత్రి యైనస్వాహాదేవి యనుభార్యయందు వాత భోజను లగుపావకుండును బవమానుండును శుచియు ననుమువ్వురుగొడుకులు

గలిగిరి వారివలనం బంచచత్వారింశత్సంఖ్యలం గలయగ్ను లుత్పన్నంబు లయ్యె నిట్లు పితృపితామహాయుక్తంబుగా నేకోనపంచాశత్సంఖ్యలు గలయగ్నులు బ్రహ్మవాదులచే యజ్ఞకర్మంబులం దగ్ని దేవతాకంబు లైనయిష్టులు దత్తన్నామంబులచేతఁ జేయంబడుచుండు నాయగ్ను లెవ్వ రనిన నగ్నిష్వాత్తులు బర్హిషదులు సోమ్యులుఁ బితలు నాజ్యపులు సాగ్నులు నిరగ్నులు నన నేడుదెఱంగు లై యుందురు దాక్షాయణి యగుస్వధ యనుధర్మపత్నియందు వారలవలన వయునయు ధారిణియు ననునిద్దఱు కన్య లుదయించి జ్ఞానవిజ్ఞానపారగ లగుచు బ్రహ్మనిష్ఠ లయి పరఁగిరి వెండియు. 34

ఈశ్వరునకును దక్షప్రజాపతికిని విరోధము సంభవించుట

సీ. దక్షప్రజాపతితనయ యాభవునిభార్య యనఁగాఁ దగుసతి యనులతాంగి
సతతంబుఁ బతిభక్తి సలుపుచుండియుఁ దనూజాతలాభము నందఁజాల దయ్యె
భర్గునిదెసఁ జాలఁ బ్రతికూలుఁ డైనట్టితమతండ్రిమీఁదిరోషమునఁజేసి
వలనేది తా ముగ్ధవలె నిజయోగమార్గంబున నాత్మదేహంబు విడిచె

తే. నని మునీంద్రుండు వినిపింప నమ్మహాత్ముఁ, డైనవిదురుండు మనమున నద్భుతంబు
గదురఁదత్కథవిన వేడ్కగడలుకొనఁగ, మునివరేణ్యునిఁ జూచియిట్లనియెమఱియు.

సీ. చతురాత్మదుహితృవత్సలుఁ డైనదక్షుండు దనకూఁతు సతి ననాదరముసేసి
యనయంబు నఖిలచరాచరగురుఁడు నిర్వైరుండు శాంతవిగ్రహుఁడు ఘనుఁడు
జగముల కెల్లను జర్చింప దేవుండు నంచితాత్మారాముఁ డలఘుమూర్తి
శీలవంతులలోన శ్రేష్ఠుండు నగునట్టిభవునందు విద్వేషపడుట కేమి

తే. కారణము సతి దా నేమికారణమున, విడువరానట్టిప్రాణముల్ విడిచె మఱియు
శ్వశురజామాతృవిద్వేషసరణి నాకుఁ, దెలియ నానతియిమ్ము సుధీవిధేయ. 36

క. అని యడిగిన నవ్విదురునిఁ, గనుఁగొని మైత్రేయుఁ డనియెఁ గౌతుకమెసఁగ
విను మనఘ తొల్లి బ్రహ్మలు, జనసుతముగఁ జేయునట్టిసత్త్రముఁ జూడన్. 37

చ. సరసిజగర్భయోగిజనశర్వసుపర్వమునీంద్రహావ్యభు
క్పరమఋషిప్రజాపతులు భక్తిమెయిం జనుదెంచి యుండ న
త్తరణిసమానతేజుఁ డగుదక్షుఁడు వచ్చినఁ దత్సదస్యు లా
దరమున లేచి రప్పుడు పితామహభర్గులు దక్క నందఱున్. 38

క. చనుదెంచినయాదక్షుఁడు, వనజజునకు మ్రొక్కి భక్తివశు లై సభ్యుల్
దన కిచ్చినపూజలు గై,కొని యర్ధాసనమునందుఁ గూర్చుండి తగన్. 39

తే. తన్నుఁ బొడగని సభ్యు లందఱును లేవ, నాసనము దిగనట్టిపురారివలను
గన్నుఁగవలను విస్ఫులింగములు సెదరఁ,జూచి యిట్లను రోషవిస్ఫురణమెఱయ

తే. వినుఁడుమీరలుఱొదమాని విబుధమునిహృ,తాశనాదిసురోత్తములారమోహ
మత్సరోక్తులు గావు నామాట లనుచు, వారి కందఱి కాపురవైరిఁ జూపి 41

సీ. పరికింప నితఁడు దిక్పాలయశోహానికరుఁ డీక్రియాశూన్యపరునిచేతఁ
గరమొప్ప సజ్జనాచరితమార్గము దూషితం బయ్యె నెన్న గతత్రపుండు
మహితసావిత్రీసమానను సాధ్వి నస్మత్తనూజను మృగశాబనేత్ర
సకలభూమిసురజనసమక్షమున మర్కటలోచనుఁడు గరగ్రహణ మర్థిఁ
తే. జేసి తా శిష్యభావంబుఁ జెందు టాత్మఁ,దలఁచి ప్రత్యుద్గమాభివందనము లెలమి
నడపకుండిన మాననీ నన్నుఁ గన్న, నోరిమాటకుఁ దన కేమి గోరవోయె. 42

సీ. అనయంబు లుష్ట్రక్రియాకలాపుఁడు మానహీనుఁడు మర్యాదలేనివాఁడు
మత్తప్రచారుఁ డున్మత్తప్రియుఁడు దిగంబరుఁడు భూతప్రేతపరివృతుండు
దామసప్రమథభూతములకు నాథుండు భూతిలిప్తుం డస్థిభూషణుండు
నష్టశౌచుండు నున్మదనాథుఁడును దుష్టహృదయుఁ డుగ్రుఁడును బరేతభూని
తే. కేతనుఁడు వితతస్రస్తకేశుఁ డశుచి,యయినయితనికి శివనాముఁ డనుప్రవాద
మెటులుగలిగె నశివుఁడగునితనినెఱిఁగి,యెఱిఁగివేదంబు శూద్రున కిచ్చినటులు.

వ. ఇతనికి నస్మత్తనూజను విధిప్రేరితుండ నై యిచ్చితి. 44

క. అని యిట్టులు ప్రతికూలవ,చనములు దక్షుండు వలికి శపియింతును శ
ర్వ్యని నని జలములు గొని కర,మున నిలిచి యిటులనె రోషమున ననఘాత్మా.

క. ఇతఁ డింద్రోపేంద్రపరీ,వృతుఁ డై మఖసమయమున హవిర్భాగము దే
వతలం గూడఁగ మహితని,యతిఁ బొందక యుండుఁ గాక యని శపియించెన్.

వ. ఇట్లు దక్షుండు వల్కినగర్హితవాక్యంబులు వినిందితంబు లగుంగాని యాథా
ర్థ్యంబున వాస్తవంబు లగుచు భగవంతుం డగురుద్రునందు ననిందితంబులగు
స్తుతిరూపంబుల నొప్పుఁ దదనంతరంబ రుద్రునకు శాపం బిచ్చినకారణంబున
దక్షుండు సదస్యముఖ్యులచే నకృత్యం బని నిషేధింపంబడి ప్రవృద్ధం బయిన
క్రోధంబుతోడ నిజనివాసంబునకుంజనియె నంత గిరిశానుచరాగ్రేసరుం డగునంది
కేశ్వరుండు దక్షుండు నిటలాక్షుని శపియించినశాపంబు నతనిఁబల్కినయసత్క
వాక్యంబులును విని కోపారుణితలోచనుండై యిట్లను నీదక్షుండు మర్త్యేశ్వరీ
రంబు శ్రేష్ఠంబు గాఁ దలఁచి యప్రతిద్రోహి యైనభగవంతునందు భేదదర్శి
యై యపరాధంబుఁ గావించె నిట్టిమూఢాత్ముండు దత్త్వవిముఖుం డగు మఱి
యుం గూటధర్మంబు లయిననివాసంబుల గ్రామ్యసుఖకాంక్షలం జేసి సక్తుం డై
యర్థవాదంబు లయినవేదంబులచే నష్టమనీషం గలిగి కర్మతంత్రంబు విస్తృ
తంబు సేయు వెండియు దేహాదికంబు లుపాదేయంబులుగాఁ దలఁచుచు బుద్ధి
చేత నాత్మతత్త్వంబు మఱచి వర్తించుచుఁ బశుప్రాయుండై స్త్రీకాముండు నగు
నిదియునుంగాక దక్షుం డచిరకాలంబున మేషముఖుం డగు ననిమఱియు.

మ. అనయంబుం దనమానసంబున నవిద్యల్ ముఖ్యతత్త్వంబు గాఁ
గని గౌరీశుఁ దిరస్కరించినయసత్కర్మాత్ము నీదక్షుని

న్ననువర్తించినవాఁడు సంసరణకర్తారంభుఁ డై నిచ్చలుఁ
జననం బందుచుఁ జచ్చుచుఁ మరల నోజం బుట్టుచుఁ వర్తిలున్. 48

వ. అదియునుం గాక యీహరద్వేషు లైనద్విజు లర్థవాదబహుళంబు లైనవేద వాక్యంబులవలన మధుగంధసమం బైన చిత్తక్షోభంబుచేత విమోహితమన స్కులయి కర్తాసక్తు లగుదురు మఱియును భక్ష్యాభక్ష్యవిచారశూన్య లై దేహాదిపోషణంబుకొఱకు ధరియింపఁబడినవిద్యాతపోవ్రతంబులు గల వార లై ధన దేహేంద్రియంబులయందుఁ బ్రీతిం బొంది యాచకు లై విహరింతు రని నందికేశ్వరుండు బ్రాహ్మణజనంబుల శపియించినవచనంబులు విని భృగుమహా ముని మరల శపియింపం బూని యిట్లనియె. 49

తే. వసుధనెవ్వారు ధూర్జటివ్రతులువారు, వారికనుకూలురగుదు రెవ్వారువారు
నట్టిసచ్ఛాస్త్రపరిపంథు లైనవారు, ననినిఁ బాషండు లయ్యెద రని శపించె. 50

సి. సకలవర్ణాశ్రమాచారహేతువు లోకమునకు మంగళమూర్గమును సనాత
నముఁ బూర్వఋషిసమ్మతముజనార్దనమూలమును నిత్యమునుశుద్ధమునుశివంబు
నార్యపథానుగం బగువేదమును విప్రగణము నిందించినకారణమున
నేశివదీక్షయందేని మధ్యమపూజ్యుఁ డై భూతపతి దైవ మగుచు నుండు

తే. నందు మీరలు భస్మజటాస్థిధార,ణములఁ దగి మూఢబుద్ధులు నష్టశౌచు
లైనశింతురు పాషండులగుచు ననుచు,శాప మొనరించె నాచ్యుజసత్తముండు. 51

వ. ఇ ట్లన్యోన్యంబును శాపంబులం బొందియు భగవదనుగ్రహంబు గలవార లగుటంజేసి నాశంబు నొంద నై రట్టి యెడ విమనస్కుఁ డగుచు ననుచరసమే తుండై భవుండు సనియె నంత. 52

సీ. అనఘాత్మ యేయజ్ఞమందు సర్వశ్రేష్ఠుఁ డగుహరి సంపూజ్యుఁ డై వెలుంగు
నట్టియజ్ఞంబు సమ్యగ్విధానమున సహస్రవత్సరములు నజుఁ డొనర్చుఁ
గరమొప్ప నమరగంగాయమునాసంగమావనిఁ గలుగుప్రయాగయందు
నవభృథస్నానంబు లతిభక్తిఁ గావించి గతకల్మషాత్ము లై ఘనత కెక్కి

తే. తగ నిజాశ్రమభూములఁ దలఁచి వార,లందఱును వేడ్కతోఁ జనిరనుచువిదురు
నకునుమైత్రేయుఁడనుమునినాయకుండు, నెఱుంగవినిపించి వెండియునిట్టులనియె.

దక్షప్రజాపతియజ్ఞమునకు దాక్షాయణి వోఁ గోరుట

వ. అంత శ్వశురుం డగుదక్షునకు జామాత యైనభర్గునకు ననోన్యవిరోధంబు వెరుఁగు చుండ నతిచిరం బగుకాలం బరిగె నంత దక్షుండు రుద్రవిహీనం బగు యాగంబు లేనిది యైనను శర్వతోడిపూర్వవిరోధంబునను బరమేష్ఠికృతంబైన సకలప్రజాపతివిభుత్వగర్వంబుననుంజేసి బ్రహ్మనిష్ఠు లగునీశ్వరాదుల ధిక్క రించి యరుద్రకంబుగా వాజపేయసవనంబు గావించి తదనంతరంబ బృహస్పతి సవననామకం బైనమఖంబు సేయ నుపక్రమించిన నచ్చటికిం గ్రమంబున.

చ. కరమనురక్తి నమ్ముఖము గన్గొనువేడుక దొంగలింపఁగాఁ
బరమమునిప్రజాపతిసుపర్వమహర్షివరుల్ సభార్యలై
పరువడి వచ్చి యందఱు శుభస్థితి దీవన లిచ్చి దక్షుచేఁ
బొరిఁ బొరి నచ్చటన్ విహితపూజల నొందిరి సమ్మదంబునన్. 55

తే. దక్షతనయ సతీదేవి దవిలి యాత్మ,సదనముననుండి జనకునిసవనమహిమ
గగనచరులు నుతింప నాకలకలంబు, విని కుతూహలిని యయి విన్వీదిఁ జూడ. 56

వ. అయ్యవసరంబునఁ దదుత్సవదర్శనకుతూహలులై సర్వదిక్కులవారును జను
చుండి రాసమయంబున. 57

సీ. తనరారునవరత్న తాటంకరోచులు చెక్కుటద్దములతోఁ జెలిమిసేయ
మహనీయతపనీయమయపదకద్యుతు లంసభాగంబుల నావరింప
నంచితచీనిచీనాంబరప్రభలతో మేఖలాకాంతులు మేలమాడఁ
జంచలసారంగచారువిలోచనప్రభలు నల్దిక్కులఁ బ్రబ్బికొనఁగ

తే. మించువేడుక భర్తృసమేత లగుచు, మానితంబుగ దివ్యవిమానయాన
లగుచు నాకాశపథమున నరుగుచున్న, ఖచరగంధర్వకిన్నరాంగనలఁ జూచి. 58

క. సతి దనపతి యగునాపశు,పతిఁ జూచి సముత్సుకతను భాషించి ప్రజా
పతి మామామ ముఖము సు,వ్రతమతి నొనరించుచున్న వాఁడఁట వింటే. 59

క. కావున నయజ్ఞమునకు, నీవిబుధగణంబు లర్థి నేఁగెద రిదిగో
దేవ మన మిప్పు డచటికిఁ, బోవలె ననువేడ్క నాకుఁ బుట్టెడు నభవా. 60

క. ఆయజ్ఞముఁ గనుఁగొనఁ గా, నాయనుజలు భక్తిఁ బ్రాణనాథులతోడం
బాయక వత్తురు మనముం, బోయిన నే వారి నచటఁ బొడగనఁ గల్గున్. 61

క. జనకునిమఖమున కర్థిం, జని నీతోఁ బారిబర్హసంజ్ఞికతఁ గడుం
దనరినభూషణములఁ గై,కొన వేడ్క జనించె నీశ కుజనవినాశా. 62

క. నాతోడను స్నేహముగల, మాతను దత్సోదరీసమాజము బుషిసం
భూతకృతమఖసమంచిత, కేతువుఁ గన వేడ్క గగనకేశ జనించెన్. 63

వ. అదియునుంగాక దేవా మహాశ్చర్యకరంబై గుణత్రయాత్మకం బగు ప్రపంచంబు
భవదీయమాయావినిర్మితం బగుటంజేసి నీకు నాశ్చర్యకరంబు గా దయినను
భవదీయతత్త్వం బెఱుంగం జాలక కామినీస్వభావంబు గలిగి కృపణురాల నైన
మదీయజన్మభూమిఁ గనుంగొన నిచ్చగించితి నని వెండియు ని ట్లనియె. 64

చ. ముదమునఁ దన్మఖోద్భవవిభూతిఁ గనుంగొన నన్యకామినుల్
పదువులు గట్టి భూషణవిభాసిత లై నిజనాథయుక్త లై
మదకలహంసపాండురసమంచితదివ్యవిమానయాన లై
యదె చనుచున్నవారు గను మభ్రపథంబున నీలకంధరా. 65

క. అనఘా వినుఁ లోకంబుల, జనకునిగేహమునఁ గలుగుసకలసుఖంబుల్

తనయలు సని సంప్రీతిం, గనుఁగొన కేరీతి నిలుచుఁ గాయము లభవా. 66

క. అనయముఁ బిలువక యుండం, జన ననుచిత మంటివేని జనకగురుసుహృ
జ్జననాయక గేహాములకుఁ, జనుచుందురు పిలువకున్న సజ్జను లభవా. 67

వ. అని మఱియు ని ట్లనియె దేవా నాయందుఁ బ్రసన్నుండ వై మదీయమనోరథంబు దీర్ప నర్హుండవు సమధికజ్ఞానంబు గలనీచేత నేను భవదీయదేహాంబునం దర్ధంబునం ధరియింపంబడితి నట్టినన్ను ననుగ్రహింప వలయు నని ప్రార్థించిన మందస్మితవదనారవిందుం డగుచు జగత్సృష్టలసమక్షంబున దక్షుండు తన్నాడిన మర్మభేదంబు లైనకుహకవాక్యసాయకంబులం దలంచుచు ని ట్లనియె. 68

సీ. కల్యాణి నీమూట గడునొప్పు బంధువుల్ పిలువకుండినను సంప్రీతిఁ జనుదు
రంటి విదియు లెస్స లైనను దేవాభిమానమదమున నమర్షమునను
గడఁగి యారోపితధునకోపదృష్టులు గారేనిఁ బోఁ దగుఁ గాని వినుము
వినుతవిద్యాతపోవిత్తవయోరూపకులములు సుజనులకును గుణంబు

తే. లివియ కుజనులయెడ దోషహేతుకంబు, లై వివేకంబు సెఱుచు మహత్తులైన
వారిమాహాత్మ్యశీ మాత్మగర్వమునఁ జేసి, జడులు పొడగానఁజాలరు జలజనేత్ర.

క. వినుమట్టికుటిలు లగుదు,ర్జనులగృహంబులకు బంధుసరణిని బోవం
జనదు వినీతుల కది గడు, ననుచిత మైనట్లు యుండు నది యెట్లనినన్. 70

ఆ. కుటిలబుద్ధు లయినకుజనులయిండ్లకు, నార్యు లేగ వా రనాదరమున
బొమలు ముడివడంగ భూరిరోషాత్ము లై,చూతు రదియుఁగాక సుదతి వినుము.

చ. సమదరిపుప్రయుక్తపటుసాయకజర్జరితాంగుఁ డయ్యు దుగ్ధ
ఖమును దొఱఁగి నిద్రఁ గనుఁ గాని కృశింపఁడు మానవుండు నో
యుమ వినుమిష్టబాంధవదురుక్తులు మర్మము లంట నాఁటఁ జి
త్తమున నహర్నిశంబుఁ బరితాపము నొంది కృశించు నెప్పుడున్. 72

క. వినుమా లోకోత్కృష్టుఁడు ద,క్షునికిఁ దనూభవలలోనఁ గూరిమిసుత వై
నను నాసంబంధంబున, జనకునిచేఁ బూజ వడయఁ జాలవు తరుణీ. 73

వ. అది యెట్లనిచేత భవత్సంబంధంబునం జేసి పూజఁ బడయమికి నతనికి నీకు విరోధంబునకు హేతు వెట్టి దని యంటి వేని. 74

మ. నిరహంకారనిరస్తపాపసుజనానిందోల్లసత్కీర్తిఁ గొం
దఱు కామించి యశక్తు లై మనములఁ దందహ్యమానేంద్రియా
తురు లై యూరక మచ్చరింతురు మహాత్ముం డీశ్వరుం డైన యా
హరితో బద్ధవిరోధముం దొడరుదైత్యశ్రేణిచందంబునన్. 75

వ. అదియునుం గాక నీవతనికిం బ్రత్యుత్థానాభివందనంబులు గావింపకుండుటం జేసి యతండు తిరస్కృతుం డయ్యె నంటివేని లోకంబున జను లనోన్యంబును బ్రత్యుత్థానాభివందనంబులు గావింతు రదియ ప్రాజ్ఞ లయినవారు సర్వభూతాంత

ర్యామి యైనపరమపురుషుండు నిత్యపరిపూర్ణుండు గావునఁ గాయికవ్యాపారం
బయుక్తం బని తదుద్దేశంబుగా మనంబునంద నమస్కారాదికంబులు గావింతురు
గాని దేహాభిమానంబులు గలుగుపురుషులందుఁ గావింపరు గాన యేనును వాసు
దేవశబ్దవాచ్యుండు శుద్ధసత్త్వమయుండు నంతఃకరణంబునందు నావరణవిరహి
తుండు నయి ప్రకాశించువాసుదేవునకు నాహృదయంబున నెల్లప్పుడు నమస్కా
రించుచుండుదు ని ట్లనపరాధి నైననన్నుఁ బూర్వంబున బ్రహ్మలు సేయుసత్రంబు
నందు దురుక్తులంజేసి పరాభవించి మద్ద్వేషి యైనదక్షుండు భవజ్జనకుం డైన
నతఁడును దదనువర్తు లయినవారలును జూడఁదగరు కావున మద్వచనాతి
క్రమంబునం జేసి యరిగితివేని నచట నీకుఁ బరాభవంబు సంప్రాప్తం బగు లో
కంబున బంధుజనంబులవలనఁ బూజ వడయక తిరస్కారంబు వొందుట చచ్చు
టయ కాదే యని పలికి మఱియు నభవుండు పొమ్మని యనుజ్ఞయిచ్చిన నచ్చట
నవమానంబునంజేసి యశుభం బగు ననియు నిచ్చటఁ బొమ్మనక నివారించిన
మనోవేదన యగు ననియు మనంబునం దలపోయుచు మూక కుండె నంత. 76

సీ. సతి సుహృద్ధర్మనేచ్ఛాప్రతికూలదుఃఖస్వాంత యగుచు నంగములు వడఁక
నందంద తొరఁగెడు నశ్రుపూరంబులుఁ గండభాగంబులఁ గడలుకొనఁగ
నున్నతస్తనమండలోపరిహారముల్ వేఁడినిట్టూర్పులవెచ్చఁ గంద
నతిశోకరోషాకులాత్యంతదోధూయమాన మై హృదయంబు మలఁగుచుండ

తే. మఱియుఁ గుపితాత్మయైస్వసమానరహితు, నాత్మదేహంబు సగ మిచ్చినట్టిభవుని
విడిచిమూఢాత్మ యగుచు నవ్వెలఁది సనియె, జనకుఁ జూచెడువేడుక సందడింప. 77

వ. ఇ ట్లతిశీఘ్రగమనంబున. 78

సీ. మానిని చనుచుండ మణిమస్తదాదిసహస్రసంఖ్యాతరుద్రానుచరులు
యతులు నిర్భయు లై వృషభేంద్రుని మున్నిడికొనుచు సమ్ముదిత దాల్చు
కందుకాంబుజశారికాతళవృంతదర్వణధవళాతపత్రప్రసూన
మాలికాసావర్ణమణివిభూషణఘుససారకస్తూరికాచందనాది

తే. వస్తువులు గొంచు నేఁగి శర్వాణిఁ గదిసి, శంఖదుందుభివేణునిస్వనము లొప్ప
మానితం బైనవృషభేంద్రయానఁ జేసి, యజ్ఞభూమార్గ మై యర్థి నరిగి యరిగి. 79

వ. ముందట. 80

చ. మనమున మోదమందుచు నుమాతరుణీమణి గాంచెఁ జారుమృ
త్కనకకుశాజినాయసనికాయవినిర్మితపాత్రసీమము
న్ననుపమవేదఘోషసుమహత్పశుబంధనకర్మభూమముఁ
మునివిబుధాభిరామము సముజ్జ్వలహోమము యాగధామమున్. 81

వ. ఇట్లు గనుంగొని యజ్ఞశాలం బ్రవేశించిన. 82

క. చనుదెంచినయమ్మగువను, జననియు సోదరులుఁ దక్క సభఁ గలజను లె

ల్లను దక్షువలనిభయమున, ననయము నపు డాదరింప నైరి మహాత్మా. 83

క. నెఱిఁ దల్లియుఁ బినతల్లులుఁ, బరిరంభణ మాచరింపఁ బరితోషాశ్రుల్
దొరఁగఁగ డగ్గుత్తికతో, సరసిజముఖినేమ మరయ సతి దా నంతన్. 84

క. జనకుం డవమానించుట,యును సోదరు లర్థిఁ దనకు నుచితక్రియఁ జే
సినపూజల నందక శో,భన మరసిన మాటుమాట వలుకక యుండెన్. 85

వ. ఇట్లు తండ్రిచే నాదరింపంబడనివై విభుం డైనయీశ్వరునందు నాహ్వానక్రియా శూన్యత్వరూపం బైనతిరస్కారంబును నరుద్రభాగం బైనయజ్ఞంబునుం గనుం గొని నిజరోషానలంబున లోకంబులు భస్మంబు సేయం బూనినతెఱంగున నుద్రేకించి రుద్రవిద్వేషియుఁ గ్రతుకర్తాభ్యాసగర్విష్ఠుండునగుదక్షుని వధియింతు మనుచు లేచినభూతగణంబుల నివారించి రోషవ్యక్తభాషణంబుల నిట్లనియె లోకంబున శరీరుధారు లైనజీవులకుఁ బ్రియాత్మకుం డైనయీశ్వరునకుఁ బ్రియాప్రియములును నధికులును లే రట్టిసకలకారణుండును నిర్మత్సరుండును నైనరుద్రునందు నీవు దక్క నెవ్వండు ప్రతికూలం బాచరించు నదియునుంగాక మిము బోఁటివారలు పరులవలనిగుణంబులందు దుర్గుణంబులన యాపాదింతురు మఱియుం గొందఱు మధ్యస్థు లైనవారలు పరులదుర్గుణంబులయందు దోషంబుల నాపాదింపరు గొందఱు సాధువర్తనంబు గలవారలు పరులదోషంబుల నైనగుణంబులుగా ననుగ్రహింతురు మఱియుం గొంద ఱుత్తమోత్తములు పరులయందు దోషంబుల నాపాదింపక తుచ్ఛగుణంబులు గలిగినను సద్గుణంబులుగాఁ గైకొందు రట్టిమహాత్ములయందు నీవు పాపబుద్ధి గల్పించితి వని వెండియు నిట్లను మహాత్ము లగువారలపాదధూళిచే నిరస్తప్రభావు లై జడస్వభావంబు గలదేహంబు నాత్మ యని భ్రమకుజను లగువారు మహాత్ముల నిందించుట కార్యంబు గా దదియు వారి కనుచితం బగు నని వెండియు నిట్లనియె. 86

సీ. అనయంబు శివ యనునక్షరద్వయ మర్థి వాక్కునఁ బలుక భావమునఁ దలఁప
సర్వజీవులపాపసంఘముల్ నెడు నట్టి మహితాత్మునందు నమంగళుండ
వగునీవు విద్వేషి వగుట కాశ్చర్యంబు నందెద వినుము నీ వదియుఁ గాక
చర్చింప నెవ్వనిచరణపద్మంబుల నరసి బ్రహ్మానంద మనుమరంద

తే. మతులభక్తిని దవహృదయంబు లనెడి, తుమ్మెదలచేతఁ గ్రోలి సంతుష్టచిత్తు
లగుదు రత్యంతవిజ్ఞాను లట్టినేవు, నందు ద్రోహంబు సేసి తేమందు నిన్ను.

క. మతియును నమ్మహితాత్ముని, చరణసరోజాతయుగము సకలజగంబుల్
నెఱిఁ గొలువఁ గోరుకోర్కలు దరమిడి వర్షించు నతనిఁ దగునే తెగడన్.

చ. పరఁగఁ జితాస్థిభస్మనృకపాలజటాధరుఁడుం బరేతభూ
చరుఁడు పిశాచయుక్తుఁ డని శర్వ నమంగళుఁ గాఁ దలంప రె
వ్వరు నొకఁ డీవు దక్క మఱి వాక్పతిముఖ్యులు నమ్మహాత్ముస

చ్చరణసరోజరేణువులు సమ్మతిఁ దాల్తురు మస్తకంబులన్. 89

చ. నెలకొని ధర్మపాలనవినిర్మలు భర్గుఁ దిరస్కరించున
క్కలుషనిజిహ్వాఁ గోయఁ దగుఁ గా కటు సేయఁగ నోపఁడేనిఁ దాఁ
బొలియుట యొప్పు రెంటికిఁ బ్రభుత్వము సాలమిఁ గర్ణరంధ్రముల్
బలువుగ మూసికొంచుఁ జనఁ బాడి యటందురు ధర్మవర్తనుల్. 90

వ. అది గావున. 91

మ. జనుఁ డజ్ఞానమునఁ భుజించిన జుగుప్సం బైనయన్నంబు స
య్యన వెల్లించి పవిత్రుఁ డైనగతి దుష్టాత్ముండ వై యీశ్వరుఁ
ఘను నిందించిననీతనూభవ ననం గా నోర్వ నీ హేయభా
జన మైనట్టిశరీరముఁ విడిచి భాస్వచ్ఛుద్ధిఁ బాటిల్లెదవ్. 92

వ. అదియునుం గాక దేవతల కాకాశగమనంబును మనుష్యులకు భూతలగమనం
బును స్వాభావికంబు లయినట్లు ప్రవృత్తినివృత్తిలక్షణకర్మంబులు రాగవై రా
గ్యాధికారంబులుగా వేదంబులు విధించుటంజేసి రాగయుక్తు లై కర్మతంత్రు
లయినసంసారులకు వైరాగ్యయుక్తు లయి యాత్మారాము లయినయోగిజనులకు
విధినిషేధరూపంబు లయినవైదికకర్మంబులు గలుగుటయు లే కుండుటయు
నైజంబు లగుటంజేసి స్వధర్మనిష్ఠుం డగువాని నిందింపం జన దాయుభయకర్మ
శూన్యుండు బ్రహ్మభూతుండు నయినసదాశివునిఁ గ్రియాశూన్యుం డని నిందిం
చుట పాపం బగుఁ దండ్రి సంకల్పమాత్రప్రభవంబు లగుటంజేసి మహాయోగి
జనసేవ్యంబు లయినయస్మదీయంబు లగుననిమాద్యష్టైశ్వర్యంబులు నీకు సంభ
వింపవు భవదీయంబు లగునైశ్వర్యంబులు ధూమమార్గప్రవృత్తులై యాగాన్న
భోక్తలైనవారిచేత యజ్ఞశాలయందె చాల నుతింపంబడియుండుఁగాన నీమనం
బున నే నధికసంపన్నుండ ననియుఁ జితాభస్మస్థితారణుం డైనరుద్రుండు దరి
ద్రుం డనియును గర్వింపం జన దని వెండియు ని ట్లనియె. 93

ఉ. నీలగళాపరాధి యగునీకుఁ దనూభవ నౌట చాలదా
చాలుఁ గుమర్త్య నీదుతనుజాత ననఁ బది సిగ్గు వుట్టెడిఁ
ఏల ధరఁ మహాత్ములకుఁ నె గ్గొనరించెడివారిజన్మముల్
గాలుపనే తలంప జనకా కుటిలాత్మక యెన్ని చూడఁగన్. 94

చ. వరవృషకేతనుండు భగవంతుఁడు నైనహరుండు నన్ను నా
దరపరిహాసవాక్యముల దక్షతనూభవ యంచుఁ బల్వ నేఁ
బురపురఁ బొక్కుచుఁ ముదముఁ బొందక నర్మవచఃస్మితంబులం
దొఱఁగుదు నీతనూజ ననుదుగ్ఖముకంటెను జచ్చు టొప్పగున్. 95

వ. అని యిట్లు యజ్ఞసభామధ్యంబునం బ్రతికూలుం డగుదక్షు నుద్దేశించి పలికి
కామక్రోధాదిశత్రువిభూతిని యగుసతీదేవి యుదజ్ముఖ యయి జలంబుల నాచమ

నంబు సేసి శుచి యై మౌనంబు ధరియించి జితాసన యై భూమియం దాసీన
యగుచు యోగమార్గంబునం జేసి శరీరత్యాగంబు సేయం దలంచి. 96

సీ. వరుసఁ బ్రాణాపానవాయునిరోధంబు గావించి వాని నేకముగ నాభి
తలమునఁ గూర్చి యంతట నుదానముదాఁక నెగయించి బుద్ధితో హృదయపద్మ
మున నిల్పి వాని మెల్లన కంఠమార్గమునను మఱి భ్రూమధ్యమున వసింపఁ
జేసి శివాంఘ్రిరాజీవచింతనముచే నాథునిఁ దక్క నన్యంబుఁ జూడ

తే. కమ్మహాత్మునియంకపీఠమ్మునందు, నాదరంబున నుండు దేహంబు దక్షు
వలనిదోషంబునను విడువంగఁ దలఁచి, తా ల్చెఁ దనువున ననిలాగ్ని ధారణములు.

వ. ఇట్లు ధరియించి గతకల్మషం బైనదేహంబు గలసతీదేవి నిజయోగసమాధిజని
తం బయినవహ్నిచేఁ దక్షిణంబ దగ్ధ మయ్యె నంత. 98

క. అది గనుఁగొని హాహాధ్వని, యొదలఁగ నిట్లనిరి మానవులుఁ ద్రిదశులు నీ
మదిరాక్షి యకట దేహము, నదలెఁ గదా దక్షుతోడివైరముకతనన్. 99

వ. మఱియు ని ట్లనిరి. 100

సీ. సకలచరాచరజనకుఁ డైనట్టియీదక్షుండు దనకూర్మితనయ మాన
వతి పూజనీయ యీసతి దనచే నవమానంబు నొంది సమక్షమందుఁ
గాయంబుఁ దొఱఁగంగఁ గనుఁగొనుచున్నవాఁ డిట్టిదురాత్ముఁ డెందేనిఁ గలఁడె
యనుచుఁ జిత్తంబుల నాశ్చర్యములఁ బొంది రదియునుఁ గాక యి ట్లనిరి యిట్టి

తే. దుష్టచిత్తుండు బ్రహ్మబంధుండునయిన, యీతఁ డనయంబుఁ దానపఖ్యాతిఁబొందు
నిందఁబడిమీఁదదుర్గతిఁ జెందుఁగాక, యనుచుజనములు వలుకునయ్యవసరమున.

క. దేహము విడిచినసతిఁ గని, బాహాబల మొప్ప రుద్రపార్షదులును ద
ద్ద్రోహిం ద్రుంచుట కై యు, త్సాహంబున లేచి రసిగదాపాణులు నై. 102

క. ఆరవ మపు డీక్షించి మ, హారోషముతోడ భృగుమహాముని క్రతుసం
హారకమారక మగునభి, చారకహోమం బొనర్చె సరభసవృత్తిన్. 103

వ. ఇట్లు దక్షిణాగ్నియందు వేల్చిన నందుఁ దపం బొనర్చి సోమలోకంబున
నుండు సహస్రసంఖ్యలు గలఁబుభునామధేయు లైనదేవత లుదయించి బ్రహ్మ
తేజంబునంజేసి దివ్యవిమాను లై యుల్కుకంబులు సాధనంబులు గా ధరియించి
రుద్రపార్షదులయినప్రమథగుహ్యకగణంబులఁ బొలిందోలినవారును బరాజితు
లై రి తదనంతరంబ నారదువలన నభవుండు దండ్రిచే నసత్కృతుఁ డా లగుటం
జేసి భవాని పంచత్వంబు నొందుటయుం బ్రమథగణంబులు బుభునామకదేవ
తలచేఁ బరాజితు లగుటయు విని. 104

శా. ఆద్యుం డుగ్రుఁడు నీలకంఠుఁ డిభదైత్యారాతి దష్టోష్ఠుఁ డై
మాద్యద్భూరిమృగేంద్రఘోషమున భీమప్రక్రియ నవ్వుచున్
విద్యుద్వహ్నిశిఖాసముచ్చయరుచిన్ వెల్గొందుచంచజ్జటన్

సద్యఃక్రోధముతోడఁ బుచ్చి వయిచెఁ క్ష్మాచక్రమధ్యంబునన్. 105

వ. ఇట్లు వెఱికి వైచినరుద్రునిజటయందు. 106

శివుఁడు వీరభద్రునిచేఁ దక్షయజ్ఞంబు ధ్వంసంబు సేయించుట

సి. అభ్రంలిహాదభ్రవిభ్రమాభ్రభ్రమక్ష్మన్నీలదీర్ఘశరీర మమరఁ
బ్రజ్వాలజ్జ్వలన దీప్తజ్వాలికాజాలజాజ్వల్యమానకేశములు మెఱయఁ
జండదిగ్వేదండశుంభాభదోర్దండసాహస్రధృత హేతిసంఘ మొప్ప
వీక్షణత్రయలోకవీక్షణద్యుతి లోకవీక్షణతతిదుర్నిరీక్షముగను

తే. గ్రక్కచకఠినకరాళదంష్ట్రలు వెలుంగ, ఘనకపాలాస్థివనమాలికలును దనర
నఖిలలోకభయంకరుఁ డగుచు వీర,భద్రుఁడుదయించె మాఱటరుద్రుఁ డగుచు.

తే. వీరభద్రుండు విహతవిద్వేషిభద్రుఁ,డగుచుఁ దనవేయిచేతులు మొగిచి వినయ
మెసఁగ నేనేమి సేయుదు నెఱుఁగ నాకు,నానతిమ్మన నతని కయ్యభవుఁ డనియె.

చ. గురుభుజశౌర్య భూరిరణకోవిద మద్భటకోటి కెల్ల నీ
వరయ వరూథినీవరుఁడ వై చని యజ్ఞము గూడ దక్షునిఁ
బరువడిఁ ద్రుంపు మీ వచట బ్రాహ్మణతేజ మజేయ మంటివే
నరిది మదంశసంభవుఁడ వై తగునీకు నసాధ్య మెయ్యెడన్. 109

వ. అని కుపితచిత్తుం డై యాజ్ఞాపించిన నట్ల కాక యని. 110

చ. అనఘుఁడు రుద్రుఁ జేరి ముదమారఁ బ్రదక్షిణ మాచరించి వీ
డ్కొనిఁ యనివార్యవేగమునఁ గుంభిని గ్రక్కదలఁ ఝళంఝళ
ధ్వని మణినూపురంబులు పదంబుల మ్రోయఁగ భీషణప్రభల్
దనరఁ గృతాంతకాంతకశితస్ఫుటశూలముఁ బూని చెచ్చెరన్. 111

చ. సరభసవృత్తి నట్లరుగుసైన్యపదాహతపాదధూళిధూ
సరితకుబేరదిక్తటము సభ్యులు దక్షుఁడుఁ జూచి యెట్టి భీ
కరతమ మంచనం దమము గాదు రజగిసటలం బటంచు ని
ర్వ్యాఱపడి పల్కి రాత్మల వివేకవిహీనతఁ బొంది వెండియున్. 112

సి. ఈధూళి వుట్టుట కెయ్యది హేతువో విలయసమీరమా పాలయ దిపుడు
ప్రాచీనబర్హి ధరాపతి మహితోగ్రశాసనుఁ డిపుడు రాజ్యంబు సేయఁ
జోరసంఘములకో లారాదు మతిగోగణాళికాకకు సమయంబు గాదు
కావున నిప్పుడు కల్పావసానంబు గాఁ బోలుఁ గా దటు గాక యున్న

తే. నిట్టియూత్పాతికరజ మెందేనిఁగలదె,యనుచుమనములభయమందిరచటిజనులు
సురలు దక్షుఁడు నంతఁ బ్రసూతిముఖ్య,లయినభూసురకాంతలిట్లనిరిమతీయు.

క. తనకూఁతులు సూడఁగ నిజ, తనయను సతి ననపరాధఁ దగవఱి యి ట్లె
గ్గొనరించినయాదక్షుని, ఘనపాపవిపాక మిదియుఁ గాఁ దగు ననుచున్. 114

వ. అని వెండియు ని ట్లనిరి కుపితాత్ముం డైనదక్షుండు దనకూఁతుతో విరోధంబు

సాలక జగత్సంహారకారణుం డయినరుద్రునిం గ్రోధింపం జేసె నమ్మహాత్ముం
డెంతటివాఁ డన్నం బ్రళయకాలంబున. 115

సీ. సుమహితనిశిత త్రిశూలాగ్రసంప్రోతనిఖలదిక్కరిరాజనివహుఁ డగుచుఁ
జటులోగ్రనిష్ఠుర స్తనితగంభీరాట్టహాసనిర్భిన్నాఖిలాశుఁ డగుచు
భూరికరాళవిస్ఫారదంష్ట్రాహతిపతిత తారాగణప్రచయుఁ డగుచు
వివిధహేతివ్రాతవిపులప్రభాపుంజమండితచండదోర్దండుఁ డగుచు

తే. వికటరోషభయంకరభ్రుకుటిదుర్ని, రీక్షదుస్సహతేజోమహిమ దనర్చి
ఘనవికీర్ణజటాబంధకలితుఁ డగుచు, నఖిలసంహారకారణుఁ డయి నటించు. 116

తే. అట్టి దేవునిఁ ద్రిపురసంహారకరునిఁ, జంద్రశేఖరు సద్గుణసాంద్రు నభవు
మనము రోషింపఁజేసిన మంగళములఁ, బొంద వచ్చునె పద్మగర్భునకు నైన.

వ. అని యివ్విధంబున భయవిహ్వలలోచను లై పలుకుచున్న సమయంబున మహా
త్ముం డైనదక్షునకు భయావహంబు లై సహస్రసంఖ్యాతంబు లైనమహోత్పా
తంబులు భూనభోంతరంబులఁ గానంబడు చుండె నాసమయంబున రుద్రాను
చరులు నానావిధాయుధంబులు ధరియించి కపిలపీతవర్ణంబులు గలిగి వామనా
కారులు మకరోదరాననులు నై యజ్ఞశాలాప్రదేశంబునం బశువులు వెట్టుచుఁ
గదియం జనుదెంచి దక్షాధ్వరవాటంబులు విటతాటంబులుసేయుచుం గొందఱు
ప్రాగ్వంశంబును గొందఱు పత్నీశాలయుఁ గొందఱు సదస్యశాలయుఁ గొంద
ఱాగ్నీధ్రశాలయుఁ గొందఱు యజమానశాలయుఁ గొందఱు మహానసగృహం
బును విధ్వంసంబులు గావించిరి మఱియుఁ గొందఱు యజ్ఞపాత్రంబుల నగ్ను
లనుం జెఱిచిరి వెండియుఁ గొందఱు హోమాగ్ను లార్చిరి పదంపడి కొందఱు
హోమకుండంబులయందు మూత్రంబులు విడిచిరి గొంద ఱుత్తరవేదికామేఖ
లలు ద్రెంచిరి గొందఱు మునుల బాధించిరి గొందఱు తత్పత్నుల వెఱపించిరి
మఱికొందఱు దేవతానిరోధంబు గావించి రంత మణిమంతుండు భృగువును
వీరభద్రుండు దక్షునిఁ జండీశుండు పూషుని భగుని నందీశ్వరుండును బట్టి
రివ్విధంబున సదస్యదేవర్త్విజ్నికాయంబుల శిలల నివ్వియు జానువులఁ బొడి
చియు నఱచేతుల నడిచియు గుల్ఫంబులఁ బొడిచియు వివిధబాధలు వఱిచిన
వారు కాండిశీకు లై యొక్కఁడొక్కఁడేనిం జనిరి మఱియును. 118

క. మును దక్షుఁ డభవుఁ బలుకఁగఁ, గను గీఁటినభగునిఁ బట్టి కన్నులు పెకలిం
చెను నందీశ్వరుఁ డచ్చటి, జనములు హాహారవంబు సందడి గొలుపన్. 119

తే. కుపితుఁడై వాఁడు భవుని దక్షుఁడు శపింపఁ,బరిహసించినపూషుని పండ్లుడుల్లఁ
గొట్టె బలభద్రుఁ డాకళింగునిరదంబు, లెలమి డులిచినపగిదిఁ జండీశ్వరుండు.

క. తగవేది దక్షుఁ డాసభ, నగచాపుఁ దిరస్కరించునాఁ డట శ్మశ్రుల్
నగుచుం జూపుట నాభృగు, పగకై శ్మశ్రువులు వీరభద్రుఁడు వెఱికెన్.

సీ. అతులదరోద్ధతుం డై వీరభద్రుండు గైకొని దక్షువక్షంబుఁ ద్రొక్కి
ఘనసితధారాసిఁ గొని మేను వొడిచియు మంత్రసమన్వితమహితశస్త్ర
జాలావినిర్భిన్న చర్మంబు గలదక్షుఁ జంపఁగా లేక విస్మయము నొంది
తద్వధోపాయంబు దనచిత్తమునఁ జూచి కంఠనిష్పీడనగతిఁ దలంచి

తే. మస్తకముఁ ద్రుంచి యంచితామర్షణమున, దక్షిణానలమున వేల్చెఁ దదనుచరులు
హర్ష మునఁబొంద నచట బ్రాహ్మణజనంబు,లాత్మలను జాలదుగిఖంబు లందుచుండ.

వ. ఇట్లు వీరభద్రుండు దక్షునియాగంబు విధ్వంసంబు గావించి నిజవాసం బైన
కైలాసంబునకుఁ జనియె నయ్యవసరంబున. 123

దేవతలు వీరభద్రాదులచేఁ బరాజితు లై బ్రహ్మతో విన్నవించుట

చ. హరభటకోటిచేత నిశితాసి గదా కరవాల శూల ము
ద్గర ముస లాదిసాధనవిదారితజర్జరితాఖిలాంగు లై
సురలు భయాకులాత్ము లగుచుఁ సరసీరుహజాతుఁ జేరి త
చ్చరణసరోరుహాంబులకు సమ్మతిఁ జూఁగిలి మ్రొక్కి- నమ్రు లై. 124

క. తము ధూర్జటికైనికు లగు, ప్రమథులు దయమాని పెలుచ బాధించుట స
ర్వముఁజెప్పిరనుచు మైత్రే,యమునీంద్రుఁడు విదురుతోడ ననియెఁ మఱియున్.

తే. ఇంతయును మున్ను మనమున నెఱిఁగి యున్న
కతన విశ్వాత్మకుండును గమలలోచ
నుండు నన నొప్పునారాయణుండు నజుఁడు
జూడ రా రైరి మున్ను దక్షునిముఖంబు. 126

వ. అని చెప్పి సుర లిట్లు విన్నవించినఁ జతుర్ముఖుండు వారల కి ట్లనియె. 127

క. ఘనతేజోనిధి పురుషుం, డనయంబుఁ గృతాపరాధుఁ డయినను దా మ
ల్లన ప్రతికారముఁ గావిం,చినజనులకు లోకమందు సేమము గలదే. 128

వ. అని మఱియు ని ట్లనియె. 129

క. క్రతుభాగార్హుం డగుపశు,పతి నీశ్వరు నభవు శర్వ భర్గుని దూరీ
కృతయజ్ఞభాగుఁ జేసిన, యతిదోషులు దుష్టమతులు నగుమీ రింకన్.

సీ. పూన్తి యే దేవునిబొమ్మముడిమాత్రన లోకపాలకులును లోకములును
నాశ మొందుదు రట్టియీశుండు ఘనదురు క్త్యస్త్రనికాయవిద్ధాంతరంగుఁ
డును బ్రియావిరహితుండును నైనవాఁ డమ్మహాత్మునిఁ ద్రిపురసంహారకరుని
మఖపునస్సంధానమతి నపేక్షించుమీరలు నేరి శుద్ధాంతరంగు లగుచు

తే. భక్తి నిష్ఠలఁ దత్పాదపద్మయుగళ, ఘనపరిగ్రహపూర్వంబు గాఁగ నతని
శరణ మొందుఁ డతండు ప్రసన్నుఁడయినఁ, దివిరి మీకోర్కి సిద్ధించు దివిజులార.

వ. అని మఱియు ని ట్లనియె నద్దేవుని డాయం జన వెఱతు మని తలంపకుం డతనిఁ
జేయనుపాయం బెఱిఁగింపు మంటి రేని నేను నింద్రుఁడును మనులును మీర

లును మఱియు దేహ ధారు లెవ్వరేని నమ్మహాత్మునిరూపంబు నతసిబలపరాక్ర మంబులకొలఁదియు నెఱుంగంజాల మతండు స్వతంత్రుండుగావునఁ దదుపాయం బెఱింగింప నెవ్వఁడు సమర్థుం డగు నయిన నిపుడు భక్తపరాధీనుండును శరణా గతరక్షకుండును నగునీశునిఁ జేరం బోవుద మని పలికి పద్మసంభవుండును దేవ పితృగణప్రజాపతులం గూడి కైలాసాభిముఖుండై చని చని. 132

ఉ. భాసురలీలఁ గాంచిరి సుపర్వులు భక్తజనైకమానసో
ల్లాసముఁ గిన్నరీజనవిలాసము నిత్యవిభూతిమంగళా
వాసము సిద్ధగుహ్యకనివాసము రాజతభూవికాసికై
లాసముఁ గాంతినిర్జితకులక్షితిభృత్సమహాద్విలాసమున్. 133

సీ. ధాతువిచిత్రితోదాత్తరత్న ప్రభాసంగతోజ్జ్వలతుంగశృంగములును
గిన్నరగంధర్వకింపురుషాప్సరోజననికరాకీర్ణసానువులును
మానితనిఖలవైమానిక మిథునసద్విహరణైకశుభప్రదేశములును
గమనీయనవమల్లికాసుమనోవల్లికామతల్లీలసత్కందరములు

తే. నమరసిద్ధాంగనాశోభితాశ్రమములు, విబుధజనయోగ్యసంపన్నివేశములును
గలిగి బహువిధపుణ్యభోగములనొప్పు, వినుతసుకృతములకుదండవెండికొండ.

వ. అది మఱియును మందార పారిజాత సరల తమాల సాల తాల తక్కోల కోవి
దార శిరీ షార్జున చూత కదంబ నీప నాగ పున్నాగ చంపక పాట లాశోక
వకుళ కుంద కురవక కన కామ్ర శతపత్ర కింశు కైలాలవంగ మాలతీ మధూక
మల్లికా పనస మాధవీ కుట జోదుంబ రాశ్వత్థ ప్లక్ష వట హింగుళ భూర్జ
పూగ జంబూ ఖర్జూ రామ్రాతకప్రియాళ నారికేళేంగుద వేణు కీచక ముఖర
తరుశోభితంబును గలకంఠ కాలకంఠ కలవింక రాజకీర మత్తమధుకర నానా
విహంగకోలాహలనినద బధిరీభూతరోదోంతరాళంబును సింహ తరక్షు శల్య
గవయ శరభ శాఖామృగవరాహవ్యాఘ్రికుక్కుర రురు మహిష వృకసారంగ
ప్రముఖవన్యసత్త్వసమాశ్రయవిరాజితంబును గదళిషండమండిత కమల కహ్లార
కైరవ కలిత పులినతల లలిత కమలాకర విహరమాణ కలహంస కారండవ
సారస చక్రవాక బక జలకుక్కుటాది జలవిహంగకుల కూజిత సంకులంబును
సలిలకేళీవిహరమాణ సతీరమణీరమణీయ కుచమండలవిలిప్తమృగమద మిళిత
హరిచందన గంధసుగంధి జలపూరిత గంగాతరంగిణీ సమావృతంబును నైన
కైలాసపర్వతంబు వొడగని యరవిందసంభవపురందరాదిదేవగణంబు లత్యద్భు
తానందంబులం బొంది ముందటఁ దారహీర హేమమయవిమానసంకులంబును
బుణ్యజనమానినీశోభితంబును నైన యలకాపురంబుఁ గడచి తత్పురబాహ్య
ప్రదేశంబునం దీర్థపాదుండైన పుండరీకాక్షుపాదారవిందరజఃపావనంబును రతి
కేళీవ్యాసంగపరిశ్రమనివారక సలిలకేళీవిలోల దేవకామినీపీనవక్షోజవిలిప్తకుం

కుమ పంక సంగత పిశంగ వర్ణ వారిపూరవిలసితంబును నైనం దాలకసందా
భిధానంబులు గలనదీద్వితయంబు దాఁటి తత్పురోభాగంబున వనగజసంఘృష్ట
మలయజపరిమిళితమలయపవనాస్వాదనముహుర్ముహురుస్తుదిత మానసపుణ్యజన
కామినీకదంబంబును వైదూర్యసోపానసమంచితకనకోత్పలవాపీవిభాసితంబును
గింపురుషసంచారయోగ్యంబును నగుసౌగంధికవనసమీపంబుసందు. 135

బ్రహ్మాదులు దక్షిణామూర్తిరూపుం డగునీశ్వరుని స్తుతియించుట

సి. ఉజ్జ్వలం బయి శతయోజనంబులపాడ వొగిఁ బంచసప్తతి యోజనముల
పటిపును గల్గి యేపట్టుసఁ దఱుఁగనిసీడ శోభిల్లు నిర్ణిత మగుచుఁ
బర్ణశాఖాసమాకీర్ణ మై మాణిక్యములఁ బోలఁ గలఫలములఁ దనర్చి
కమనీయసిద్ధయోగక్రియామయమయి యనఘుముముక్షుజనాశ్రయమును
తే. భూరిసంసారతాపనివారకమును, నగుచుఁ దరురాజ మనఁగ బెం పగ్గలించి
భక్తజనులకునిచ్చలుఁ బ్రమదమెసఁగ, వలయుసంపద లందునావటము పటము.
వ. ఆవృక్షమూలతలంబున. 137
సి. ఇద్ధసనందాదిసిద్ధసంసేవితు శాంతవిగ్రహుని వాత్సల్యగుణునిఁ
గమనీయలోకమంగళదాయకుని శివు విశ్వబంధుని జగద్వినుతయశుని
గుహ్యకసాధ్యరక్షోయక్షనాథకుబేరసేవితుని దుర్వారబలుని
నుదితవిద్యాతపోయోగయుక్తుని బాలచంద్రభూషణుని మునీంద్రసుతునిఁ
తే. దాపసాభీష్టకరు భస్మదండలింగ, ఘనజటాజినధరుని భక్తప్రసన్ను
వితతసంధ్యాభ్రరుచివిడంబితవినూత్న, రక్తవర్ణసనాతను బ్రహ్మమయుని. 138
వ. మఱియును. 139
సి. అంచితవామపాదాంభోరుహము దక్షిణోరుతలంబున నొయ్య నునిచి
సవ్యజానువుమీఁద భవ్యబాహువు సాఁచి సలపలిముంజేత సలలితాక్ష
మాలిక ధరియించి మహనీయతర్కముద్రాయుక్తుఁ డగుచుఁ జిత్తంబులోన
నవ్యయం బయినబ్రహ్మానందకలితసమాధినిష్ఠుఁడు వీతమత్సరుండు
తే. యోగపట్టాభిరాముఁ డై యుచితవృత్తి, రోషసంగతిఁ బాసి కూర్చున్న జమున
యనువుననుదర్భరచితబ్రుస్యాసనమున, నున్నమునిముఖ్యనంచితయోగనిరతు.
క. అలఘుని నభవుని యోగీం, ద్రులు వినుచుండంగ నారదునితోఁ బ్రియభా
షలు జరపు చున్నరుద్రుని, సలలితపన్న గవిభూషు సజ్జనపోషున్. 141
క. కని లోకపాలురును ముని, జనులును సద్భక్తి సతనిచరణంబులకున్
వినతు లయి రప్పు డబ్జాసనుఁ గని యయ్యభవుఁ డధికసంభ్రమ మొప్పన్.
క. అనఘు మహాత్ముం డగువా, మనుఁ డాకళ్యపున కొగి నమస్కారము సే
సినగతి నజునకు నభివం, దన మొగిఁ గావించె హరుఁడు దద్దయుఁ బ్రీతిన్. 143
తే. అంత రుద్రానువర్తు లై నట్టిసిద్ధ, గణమహర్షిజనంబులు గని పయోజ

గర్భునకు మ్రొక్కి రంత నాకమలభవుఁడు, శర్వాఁగనిపలెఁమందహాసంబుతోడ.

తే. జగములకు నెల్లయోనిబీజంబు లైన, శక్తిశివకారణుండ వై జగతి నిర్వి
కార బ్రహ్మాంబ వగునిన్నుఁ గడఁగి విశ్వ,నాథుఁగా నెఱిఁగెద నామనమునసభవ.

తే. సమత నది గాక తావకాంశంబు లైన, శక్తిశివరూపములఁ గ్రీడసలుపు దూర్ణ
నాభిగతి విశ్వజననవినాశవృద్ధి, హేతుభూతుండ వగుచుండు వీర రుద్ర. 146

సీ. అనఘ లోకంబులయందు వర్ణాశ్రమనేతువు లనఁగఁ బ్రఖ్యాతి నొంది
బలసి మహాజనపరిగృహీతంబు లై యఖిలధర్మార్థదాయకము లైన
వేదంబులను మఱి వృద్ధి నొందించుటకొఱకు నై నీవ దక్షుని నిమిత్త
మాత్రునిఁ జేసి యమ్ముఖముఁ గావించితి వటు గాన శుభమూర్తి వైననీవు

తే. గడఁగి జనముల మంగళకర్తు లయిన, వారి ముక్తి నమంగళాచారు లయిన
వారి నరకంబు నొందింతు భూరిమహిమ, భక్తజనపోష రాజితఫణివిభూష.

వ. అట్లగుటం దత్కర్మంబు లోకానోకనికి విపర్యాసంబు నొందుటకుఁ గారణం
బెయ్యదియో భవదీయరోషంబు హేతు వని తలంచితినేనిఁ ద్వదీయపాదార
విందవిహితచిత్తులై సమస్తభూతంబులయందు నినుం గనుంగొనుచు భూతం
బుల నాత్మకు వేఱుఁగాఁజూడక వర్తించుమహాత్ములయందు నజ్ఞులైనవారియందుం
బోలె రోషంబు దఱుచు వొరయ దఁట నీకుఁ గ్రోధంబు గలదే యని. 148

సీ. మఱి భేదబుద్ధిఁ గర్మప్రవర్తనముల మదయుతు లయి దుష్టహృదయు లగుచుఁ
బరవిభవాసహ్యభవమనోవ్యాధులఁ తగిలి మర్మాత్మభేదకము లయిన
బహుదురుక్తులచేతఁ బరులఁ బీడించుచు నుండుమూఢులను దైవోపహతులఁ
గాఁ దలపోసి యక్కటపటచిత్తులకు నీవంటిసత్పురుషుఁ డేవలననైన

తే. హింసఁ గావింపకుండు సమిద్ధచరిత, నీలలోహిత మహితగుణాలవాల
లోకపాలనకలిత గంగాకలాప, హర జగన్నుతచారిత్ర యదియుఁ గాక. 149

సీ. అమర సమస్తదేశములందు నఖిలకాలములందుఁ దలఁపఁ దుర్లంఘ్యమహిముఁ
డగుపద్మనాభుమాయామోహితాత్మకు లై భేదదర్శను లైనవారి
వలనను ద్రోహంబు గలిగిన నైనను నది దైవకృత మని యన్యదుఃఖ
ముల కోర్వలేక సత్పురుషుండు నయ్యాను గాని హింసింపఁడు గాన నీవు

తే. నచ్యుతునిమాయమోహమునందకుంటఁ, జేసి సర్వజ్ఞుఁడవు మాయచేతమోహి
తాత్ము లై కర్మవర్తను లయినవారి,వలన ద్రోహంబు గలిగిన వలయుఁ బ్రోవ.

వ. అది గావున యజ్ఞభాగార్హుండ వయిననీకు సవనభాగంబు సమర్పింపనికతన నీ
చేత విధ్వస్తం బయి పరిసమాప్తి నొందనిదక్షాధ్వరంబు మరల నుద్ధరించి
దక్షునిఁ బునర్జీవితుం జేయుము భగునినేత్రంబులును భృగుమునిశ్మశ్రువులును
బూషునిదంతంబులును గృపసేయుము భగ్నాంగు లయినదేవఋత్విజ్నికాయం
బులకు నారోగ్యంబుగావింపు మీమఖావశిష్టంబు యజ్ఞపరిపూర్తిహేతుభూతం

బయినభవదీయభాగం బగుం గాక. 151

శివుఁడు బ్రహ్మాదులచేఁ బ్రార్థితుం డై దక్షాదుల ననుగ్రహించుట

చ. అని చతురాననుండు వినయంబున వేఁడిన నిందఁ బాలి స
య్యనఁ బరితుష్టిఁ బొంది దరహాసము మోమునఁ దొంగలింప ని
ట్లను హరిమాయచేత ననయంబును బామరు లైనవారు సే
సినయపరాధదోషములు చిత్తములో గణియింప నెన్నఁడున్. 152

వ. అ ట్లయ్యాను. 153

క. బలియుర దండించుట దు,ర్బలజనరక్షణము ధర్మపద్ధతి యగుటం
గలుపాత్తులయపరాధము, కొలఁదిని దండించుచుండు గొనకొని యేనున్.

వ. అని దగ్ధశీర్షం డయినదక్షుం డజముఖుం డగు భగుండు బర్హిస్సంబంధభాగం
బులు గలిగి మిత్రనామధేయచతుస్సునం బొడగాంచుఁ బూషుండు పిష్టభు క్కు
గుచు యజమానదంతంబులచే భక్షించు దేవతలు యజ్ఞావశిష్టంబు నాకొసంగు
టంజేసి సర్వావయవపూర్ణ లై వర్తింతురు ఖండితాంగు లైనబుత్విగాదిజనం
బు లశ్వి దేవతలబాహువులచేతను బూషునిహస్తంబులచేతను లబ్ధబాహుహస్తు
లై జీవింతురు భృగువు బస్తశ్మశ్రువులు గలిగి వర్తించు నని శివుం డానతిచ్చిన
సమస్తభూతంబులును సంతుష్టాంతరంగంబు లై తండ్రీ తండ్రీయని సాధువాదం
బుల నభినందించి రంత నాశంభునియామంత్రణంబు వడసి సునాసీరప్రముఖు
లగు దేవతలు బుషులతోడం గూడి రా నజుండును రుద్రునిం బురస్కరించు
కొని దక్షాధ్వరవాటంబునకుం జనియె నంత. 155

క. శర్వునియోగక్రమమున, సర్వావయవములుఁ గలిగి సన్నుతబుత్వి
గ్గీర్వాణముఖ్యు లొప్పిరి, పూర్వతనుశ్రీల నార్యభూషణ యంతన్. 156

క. విను దక్షు నంత మేషము,ఖునిఁ జేసిన నిద్ర మేలుకొని లేచినపో
ల్కిని నిలిచె దక్షుఁ డభవుఁడు,గనుఁగొను చుండంగ నాత్మఁ గౌతుక మొప్పన్.

వ. ఇట్లు లేచి నిలిచి ముందఱ నున్న శివునిం గనుంగొనినమాత్రన శరత్కాలంబున
నకల్మషం బైనసరస్సునుంబోలెఁ బూర్వరుద్రవిద్వేషజనితంబు లైనకల్మష
బులం బాసి నిర్మలుం డై యభవుని నుతియింపం దొడంగి మృతిఁ బొందినసతీ
తనయం దలంచి యనురాగోత్కంఠల బాష్పపూరితలోచనుండును గద్గద
కంఠుండును నై పలుకం జాలక యెట్టకేలకు దుఃఖంబు సంస్తంభించికొని
ప్రేమాతిరేకవిహ్వలుం డగుచు సర్వేశ్వరుం డగుహరున కిట్లనియె. 158

క. విను నీ కపరాధుఁడ నగు, నను దండించు టిది దండనము గాదు మదీ
న్మను రక్షించుట గా మన,మునఁ దలఁతును దేవ యభవ పురహర రుద్రా.

సీ. అనఘాత్మ తగ నీవు నబ్జనాభుండును బరికింప బ్రాహ్మణాభాసు లయిన
వారలయెడ నెవ్వలన నుపేక్షింప రఁట దృఢవ్రతచర్యలైనవారి

యెడ నీ కుపేక్ష యెక్కడిది సర్గాదిని నామ్నాయసంప్రదాయప్రవర్త
నము నెఱింగించుట కమురవిద్యాతపోవ్రతపరాయణు లైనబ్రాహ్మణులను
తే. వరుసఁ బుట్టించితివి కాన వారి నెపుడు, గేల దండంబుఁ బూని గోపాలకుండు
బలసి గోవుల రక్షించుపగిది నీవు, నరసి రక్షించుచుందుగదయ్య రుద్ర. 160

సీ. తలపోయ సవితతత్త్వవిజ్ఞానుండ నైసనాచేత సభాంతరమున
నతిదుర్లక్ష్యంబకక్షుతుఁడవయ్యాను మత్కృతాపరాధము హృదయంబునందు
దలఁపక సుజననిందాదోషమున నధోగతిఁ బొందుచున్నదుష్కర్మ సన్ను
గరుణఁ గాచిననీకుఁ గడఁగి ప్రత్యుపకార మెఱిఁగి కావింప నే నెంతవాఁడ
తే. నుతచరిత్ర భవత్పరానుగ్రహాను,రూపకార్యంబుచేత నిరూఢ మైన
తుష్టి నీచిత్తమందు నొందుదువు గాక, క్షుద్రసంహార కరుణాసముద్ర రుద్ర.
వ. అని యిట్లు రుద్రక్షమాపణంబు గావించి పద్మసంభవుచేత ననుజ్ఞాతుం డై
దక్షుం డుపాధ్యాయఋత్విగ్గణసమేతుం డగుచుఁ గ్రతుకర్మంబు నిర్వర్తించు
సమయంబున బ్రాహ్మణజనంబులు యజ్ఞంబులు నిర్విఘ్నంబు లై సాగుటకుఁ బ్ర
మథాదివీరసంసర్గకృతదోషనివృత్యర్థంబుగా విష్ణుదేవతాకంబును ద్రికపాలపు
రోడాశద్రవ్యంబును నైనకర్మంబుఁ గావింప నధ్వర్యుకృత్యప్రవిష్టుం డగుభృగు
వుతోడం గూడి నిర్మలాంతఃకరణుం డగుచు దక్షుఁడు ద్రవ్యత్యాగంబుఁ
గావింపఁ బ్రసన్నుం డై సర్వేశ్వరుండు. 162

సీ. మానితశ్యామాయమానశరీరదీధితులు నల్దిక్కుల దీటుకొనఁగఁ
గాంచనమేఖలాకాంతులతోడఁ గౌశేయచేలద్యుతుల్ సెలిమి సేయ
లక్ష్మీసమాయుక్తలలితవక్షంబున వైజయంతీప్రభల్ వన్నె సూప
హాటకరత్నకిరీటకోటిప్రభల్ బాలార్కరుచులతో మేలమాడ
తే. లలితనీలాభ్రరుచిఁ గుంతలములు దనరఁ, బ్రవిమలాత్మీయదేవాజప్రభ సరోజ
భవభవామరముఖ్యుల ప్రభలు మాప,నఖిలలోకైకగురుఁడునారాయణుండు.
చ. సలలితశంఖ చక్ర జలజాత గదా శర చాప ఖడ్గ ని
ర్మలరుచులుక సువర్ణరుచిమన్మణికంకణముద్రికాప్రభా
వలులును దేజరిల్ల భుజవర్గ మనర్గళకాంతియుక్త మై
విలసితకర్ణికారపృథివీరుహాముం బురుడింపఁ బట్టుగన్. 164
క. సరసోదారసమంచిత, దరహాసవిలోకనముల దగ లోకములం
బరితోషము నొందించుచుఁ, బరమోత్సవమొప్ప విశ్వబంధుం డగుచున్. 165
చ. మతియును రాజహంసరుచిముద్భ్రమణీకృతతాలవృంతచా
మరములు వీవఁగా దివిజమానిను లచ్ఛసుధామరీచివి
స్ఫురణసితాతపత్రము సముజ్జ్వలము దిక్కులఁ బిక్కటిల్లఁగాఁ
గరివరదుండు వచ్చె సముద్గస్తుతివర్ణసుపర్ణయానుఁ డై. 166

వ. ఋషు లి ట్లనిరి, 184

మ. అనఘా మాధవ నీవ మావలెనె కర్తారంభివై యుండియుఁ
విను తత్కర్మఫలంబు వొంద వితరుల్ విశ్వంబునఁ భూతికై
యనయంబుఁ భజియించుచునిందిర గరం బర్థిఁ నిసుం జేరఁ గై
కొన వే మందుము నీచరిత్రమునకుఁ గోవింద పద్మోదరా. 185

వ. సిద్ధు లి ట్లనిరి. 186

చ. హరి భవదుగ్రభీషణదవానలదగ్ధతృషార్త మన్మనో
ద్వారదము శోభనంబును బవిత్రము నైనభవత్కథాసుధా
సరిదవగాహనంబునను సంసృతితాపము వాసి క్రమ్మఱిం
దిరుగదు బ్రహ్మముం గననధీరునిభంగిఁ బయోరుహోదరా. 187

వ. యజమాని యగుప్రసూతి యి ట్లనియె. 188

చ. కరచరణాదికాంగములు గల్గియు మస్తము లేనిమొండెముం
బరువడి వొప్ప కున్నగతిఁ బంకజలోచన నీవు లేనియ
ధ్వరము ప్రయాజాలం గలిగి తద్ధయు నొప్పక యున్న దీయెడఁ
హరి యిటు నీదురాక శుభ మయ్యె రమాధిప మమ్ముఁ గావవే. 189

వ. లోకపాలకు లి ట్లనిరి. 190

సీ. దేవాదిదేవ యీదృశ్యరూపం బగుసుమహితవిశ్వంబుఁ జూచుప్రత్య
గాత్మభూతుండ వైనట్టినీవు నసత్ప్రకాశరూపంబు లై గలుగుమామ
కేంద్రియంబులచేత నీశ్వర నీమాయ నొందించి పంచభూతోపలక్షి
తం బగుదేహవిధంబునఁ గానంగఁబడుదువు గాని యేర్పడిన శుద్ధ

తే. సత్త్వగుణయుక్త మైనభాస్వత్స్వరూపధరుఁడవై కానఁబడవుగా పరమపురుష
యవ్యయానంద గోవింద యట్లుగాన,యెనయ మాజీవనము లింక నేమిసెలవు. 191

వ. యోగీశ్వరు లి ట్లనిరి. 192

సీ. విశ్వాత్మ నీయందు వేఱుగా జీవులఁ గనఁ డెవ్వఁ డట వానికంటెఁ బ్రియుఁడు
నీకు లేఁ డయినను నిఖిలవిశ్వోద్భవస్థితివిలయంబులకతన లైవ
సంగతి నిర్భిన్నసత్త్వాదిగుణవిశిష్టాత్మీయమాయచే నజభవాది
వివిధభేదము లొందుదువు స్వస్వరూపంబునం దుండుదువు వినిహతవిమోహి

తే. వగుచు నుందువు గద ని న్ననన్యభక్తి,భృత్యభావంబు దాల్చి సంప్రీతిఁ గొల్చు
మమ్ము రక్షింపవే కృపామయ రమేశ, పుండరీకాక్ష సంతతభువనరక్ష. 193

వ. శబ్దబ్రహ్మ యి ట్లనియె. 194

చ. హరి భవదీయతత్త్వము సమంచితభక్తి నెఱుంగ నేను నా
సరసిజసంభవాదులును జాలము సత్త్వగుణాశ్రయుండవుఁ
బరుఁడవు నిర్గుణుండవును బ్రహ్మము నై తగునీకు నెట్టి నిం

దఱుముఁ జతుర్విధార్థఫలదాయక మ్రొక్కెద మాదరింపవే. 195

వ. అగ్ని దేవుం డి ట్లనియె. 196

మ. హవరహూచరణుండ వై నెగడు దీవయ్యగ్నిహోత్రాదిపం
చవిధంబుఁ మఱి మంత్రపంచకసుసృష్టం బై తగం బొల్చునా
హవరూపం బగునీకు మ్రొక్కెదను నీయాజ్ఞ భునిఁ హావ్యముల్
సవనవ్రాతములఁ వహింతు హరి యుష్మత్తేజనుం బూనుచున్. 197

వ. దేవత లి ట్లనిరి. 198

మ. మును కల్పాంతమునందుఁ గుఱీ నఖిలంబుఁ దాఁచి యేకాకి వై
జనలోకోపరిలోకవాసులును యుష్మత్తత్త్వమార్గంబు చిం
తనముం జేయఁ బయోధియందు నహిరాట్తల్పంబునం బవ్వళిం
చిననీరూపము నేఁడు సూపితివి లక్ష్మీనాథ దేవోత్తమా. 199

వ. గంధర్వ లి ట్లనిరి. 200

మ. హరపంకేజభవామరాదులు మరీచ్యాదిప్రజానాథు లో
యరవిందాక్ష రమాహృదీశ భవదీయాంశాంశసంభూతు లై
పరఁగం దావకలీలకై నెగడునీ బ్రహ్మాండముఁ దేవ యీ
శ్వర నీ కే మతిభక్తి మ్రొక్కెదము దేవాధీశ రక్షింపుమా. 201

వ. విద్యాధరు లి ట్లనిరి. 202

సీ. నలినాక్ష విను భవన్మాయావశంబున దేహంబు దాల్చి తద్దేహమందు
నాత్మ నహమ్మమేత్యభిమానమును బొంది పుత్రజాయాగృహక్షేత్రబంధు
ధనపశుముఖనస్తుతతులసంయోగవియోగదుఃఖంబుల నొందుచుండు
ధృతివిహీనుఁడు నసద్విషయాతిలాలసుఁ డతిదుష్టమతియు నై నట్టివాఁడు

తే. దవిలి భవదీయగుణసత్కథావిలోలుఁ, డయ్యె నేనిని నాత్తమోహంబువలనఁ
బాసి వర్తించు విజ్ఞానపరత గలిగి, చిరదయాకార యిందిరాచిత్తచోర. 203

వ. బ్రాహ్మణజనంబు లి ట్లనిరి దేవా యీ క్రతువును హావ్యంబును నగ్నియు మంత్రం
బులును సమిద్దర్భపాత్రంబులును సదస్యులును ఋత్విక్కులును దంపతులును
దేవతలును నగ్నిహోత్రంబులును స్వధయు సోమంబును నాజ్యంబును బశు
వును నీవ నీవు దొల్లి వేదమయసూకరాకారంబు ధరియించి దంష్ట్రాదండం
బున వారణేంద్రంబు నళినంబు ధరియించుచందంబున రసాతలగత యైనభూమి
నెత్తితి వట్టి యోగిజనస్తుత్యుండవును యజ్ఞక్రతురూపకుండవును నైననీవు పరి
భ్రష్టకర్తల మై కాంక్షించుమాకుం బ్రసన్నుండ వగుము భవదీయనామకీర్తనం
బుల సకలయజ్ఞవిఘ్నంబులు నాశంబు నొందు నట్టినీకు నమస్కరింతుము. 204

క. అని తన్ను సకలజనములు, వినుతించిన హరి భవుండు విఘ్నము గావిం
చినయాదఱునియజ్ఞము, ఘనముగఁ జెల్లించెఁ గొఱఁత గాకుండంగన్. 205

క. సకలాత్ముఁడు దా నగుటను, సకలహవిర్భోక్త యయ్యు జలజాతుండుం
బ్రకటస్వభావమున న,య్యకలంకుఁడు దృష్టిఁ బొంది యనె దక్షునితోన్. 206

వ. అనఘా యేనును బ్రహ్మయు శివుండును నీజగంబులకుఁ గారణభూతుల మందు నీశ్వరుండును నుపద్రష్టను స్వయంప్రకాశకుండును నై గుణత్రయం బయిన యాత్మీయమాయం బ్రవేశించి జననవృద్ధివిలయంబులకు హేతుభూతంబు లగు తత్తత్కర్మోచితంబు లైనబ్రహ్మరుద్రాదినామధేయంబుల నొందు చుండుదు నట్టియద్వితీయబ్రహ్మరూపకుండ నైననాయందు నజభవాదులను భూతగణంబు లను మూఢుం డగువాఁడు వేఱుగాఁ జూచు మనుజుండు శరీరంబునకుఁ గర చరణాదులు వేఱుగాఁ దలంపనిచందంబున మద్భక్తుం డగువాఁడు నాయందు భూతజాలంబు భిన్నంబుగాఁ దలంపండు గావున మామువ్వురయందు నెవ్వండు వేఱుసేయ కుండు వాఁడు కృతార్థుం డని యానతిచ్చిన దక్షుండును. 207

క. విను విష్ణు దేవతాకం, బనఁగాఁ ద్రికపాలకలిత మగునాయాగం
బునఁ దగ నవ్విష్ణునిపద, పనజంబులు పూజ సేసి వారనిభక్తిన్. 208

వ. మఱియును. 209

సీ. అంగప్రధానక యాగంబులను జేసి యమరుల రుద్రుని నర్థిఁ బూజ
సేసి విశిష్టేష్టశిష్టభాగమున నుదవసానకర్మంబుఁ దవిలి తీర్చి
తాను ఋత్విక్కులుఁ దగ సోమపులఁ గూడి యవభృథస్నానంబు లాచరించి
కడఁక నవాప్తసకలఫలకాముఁ డై తనరుదక్షునిఁ జూచి ధర్మబుద్ధి

తే. గలిగి సుఖవృత్తి జీవింతు గాక యనుచుఁ
బలికి దివిజులు మునులును బ్రాహ్మణులును
జనిరి నిజమందిరముల కాజలజనయన
భవులు వేంచేసి రాత్మీయభవనములకు. 210

వ. అంత దాక్షాయణి యయినసతీదేవి పూర్వకళేబరంబు విడిచి హిమవంతునకు మేనకయందు జనియించి విలయకాలంబునం బ్రసుప్తం బయినశక్తి సృష్టికాలం బున నీశ్వరునిఁ బొందుచందంబునఁ బూర్వదయితుం డగురుద్రుని వరియించె నని దక్షాధ్వరధ్వంసకుం డగురుద్రునిచరిత్రంబు బృహస్పతి శిష్యుం డయిన యుద్ధవునకు నెఱింగించె నతండు నాకుం జెప్పె నేను నీకుం జెప్పితి నని మై త్రేయుండు వెండియు విదురున కిట్లనియె. 211

క. ఈయాఖ్యానముఁ జదివిన, ధీయుతులకు వినినయట్టిధీరుల కైశ్వ
ర్యాయుఃకీర్తులు గలుగును, బాయును దురితములు దొలఁగు భవబంధంబుల్. 213

వ. అని వెండియు నిట్లనియె. 213

క. వినుసనకాదులు నారదుఁ,డనుహంసుఁడు నరుణియు ఋభుఁడు యతిమ్ముఁగమలా
సనజులు నైష్ఠికు లనికే,తను లగుటఁ సాగ వయ్యఁ దద్వంశంబుల్. 214

వ. మఱియు నధర్మునకు మృష యనుభార్యయందు దంభుండును మాయ యను నంగనయుం బుట్టి రధర్మసంతానం బగుట వా రిరువురును మిథునం బైరి వారిని సంతానహీనుం డగునిర్మతి గైకొనియె వారలకు లోభుండును నికృతి యను సతియునుం గలిగి మిథునం బయి రామిథునంబునకుఁ గ్రోధుండు హింస యను నంగనయుం బుట్టి మిథునం బయి రామిథునంబునకుఁ గలియు దురు క్తి యనునతి వయు జన్మించి దాంపత్యంబు గైకొని రాదంపతులకు భయమృత్యువు లను మిథునంబు గలిగె దానివలన యాతనయు నిరయంబునుం బుట్టిరి వీరలు సం సారహేతు వగునధర్మతరుశాఖ లయి నెగడిరి వీని శ్రేయస్కామం డగుజనుం డీషన్మాత్రంబు ననువర్తింపం జన దివ్విధంబునం బ్రతిసర్గంబును సంగ్రహం బున వినిపించితి నిష్పుణ్యకథ నెవ్వండేనీ ముమ్మాటు వినిన నతండు నిష్పాపుం డగు నని చెప్పి మఱియు ని ట్లనియె. 215

ధ్రువోపాఖ్యానము

క. వినుఁ నిఖిలభువనపరిపా,లనమున గై చంద్రధరకళాకలితుం డై
వనజజునకు స్వాయంభువ,మను వపు డుదయించెఁ గీర్తిమంతుం డగుచున్.

తే. రూఢి నమ్మనువుకు శతరూపవలన, భూనుతు లగు ప్రియవ్రతోత్తానపాదు
లనఁగ నిద్దఱు పుత్రు లై రందులోన, భవ్యచారిత్రుఁ డుత్తానపాదునకును.217

క. వినుము సునీతియు సురుచియు, ననుభార్యలు గలరు వారియందును ధ్రువునిం
గనినసునీతియు నప్రియ,యును సురుచియుఁ బ్రియము నగుచు నున్నట్టియొడన్.

సీ. ఒకనాఁడు సుఖలీల నుత్తానపాదుండు నెఱిఁ బ్రియురా లైన సురుచిగన్న
కొడుకు నుత్తముఁ దనతొడలపై నిడికొని యుపలాలనము సేయుచున్న వేళ
నర్థిఁ దదారోహణాపేక్షితుం డైనధ్రువునిఁ గనుంగొని తివక యూద
రింప కుండుటకు గర్వించి యాసురుచియు సవతిబిడ్డం డైన ధ్రువునిఁ జూచి

తే. తండ్రితొడ నెక్కవేడుక దగిలెనేనిఁ, బూని నాగర్భమున నాఁడు పుట్ట కన్న
గర్భమునఁబుట్టికోరిఁనఁగలదె నేఁడు,జనకుతొడయెక్కభాగ్యంబు సవతికొడుక.

క. అది గాన నీ వథోక్షజు, పదపద్మము లాశ్రయింపు పాయక హరి నా
యుదరమునఁ బుట్టఁజేయును, వదలక య ట్లయిన ముదము వడసెద వనఘా.

క. అని యీరీతి నసహ్యవచనములు పినతల్లి యపుడు జనకుఁడు వినఁగాఁ
దను నాడినదుర్భాషా,ఘనశరములు మనము నాఁటి కాఱియఁ బెట్టన్. 221

క. తను వట్లుపేక్ష సేసిన, జనకునికడఁ బాసి దుఃఖజలనిధిలోనన్
మునుఁగుచును దండతాడిత, ఘనభుజగముఁబోలె రోషకలితుం డగుచున్. 222

క. ఘనరోదనంబు సేయుచుఁ, గనుఁగవలను శోకబాష్పకణములు దొరఁగన్
జననికడ కేఁగుటయు నిజ,తనయునిఁ గని యాసునీతి దద్దయుఁ బ్రేమన్. 223

వ. తొడలపై నిడికొని. 224

క. కరమునుర క్తిని మోము ని,విరి తద్వృత్తాంత మెల్ల వెలఁదులు నంతగ
పురవాసులుఁ జెప్పిన విని, పఱిపుగ నిట్టూర్పు లెసఁగ బాష్పాకుల యై. 225

తే. సవతి యూడినమాటలు సారెఁదలఁచి,కొనుచుఁ బేర్చినదుగిభాగ్నిఁగుములుచుండె
దావపావకశిఖలచేఁ దగిలి కాంతి, వితతిఁ గాంచినమాధవీలతికవోలె. 226

వ. అంత నాసునీతి బాలకునిఁ జూచి తండ్రి దుఃఖింపకు మని యిట్లనియె. 227

క. అనఘా యీదుగిఖమునకుఁ, బనిలేదన్యులకు సొలయ బలవంతం బై
తనపూర్వజన్మదుష్కృత, ఘనకర్మము వెంట నంటఁగా నెవ్వలనన్. 228

వ. కావున. 229

క. పెనిమిటిచేతను బెండ్లా, మని కాదు నికృష్టదాసి యనియును బిలువం
గను జాలనిదుర్భగురా, లనఁ గలనాకుఁ సుదయ మందినకతనన్. 230

క. నిను నాడినయాసురుచివ,చనములు సత్యంబు లగును సర్వేశరణ్యాం
డనఁ గలహరిచరణంబులు, గను జనకునియంక మెక్కఁగా దలఁతేనిన్. 231

వ. కావునం బినతల్లి యైనయాసురుచియాదేశంబున నధోక్షజు నాశ్రయింపు మని
వెండియు ని ట్లనియె. 232

సీ. పరికింప నీవిశ్వపరిపాలనమునకై యర్థి గుణవ్యక్తుఁ డైనయట్టి
నారాయణునిపాదనలినముల్ సేవించి తగ బ్రహ్మ బ్రహ్మపదంబు నొందె
ధ్రువుఁడు మిాతాత యామనువు సర్వాంతరయామిత్వ మగునేక మైనదృష్టిఁ
జేసి యాగముల యజించి తా భౌమసుఖములను దివ్యసుఖముల మోక్ష

తే. సుఖములనుబొందెనట్టియచ్యుతునిఁ బరుని, వితతయోగీంద్రనికరగవేష్యమాణ
చరణసరసిజయుగళు శశ్వత్ప్రకాశు, భక్తవత్సలు విశ్వసంపాద్యు హరిని. 233

వ. మఱియును. 234

క. కరసరసీజగృహీతాం,బురుహాయు నరవిందగర్భముఖగీర్వాణుల్
పరికింపం గలలక్ష్మీ, తరుణీమణిచేత వెదకఁ దగుపరమేశున్. 235

ధ్రువుఁడు నారదోపదేశంబు వడసి తపంబు సేయుట

వ. నిజధర్మపరిశోభితం బైనయేకాగ్రచిత్తంబున నిలిపి సేవింపు మమ్మహాత్మునికంటె
నీదుఃఖం బపనయించువాఁ డన్యుండొక్కరుండు గలండే యని పలికినఁబరమార్థ
ప్రాప్తిహేతుకంబు లైనతల్లివాక్యంబు విని తన్నుఁ దాన నియమించుకొని
పురంబు వెడలి చనునవసరంబున నారదుండు దద్వృత్తాంతం బెఱింగి
యచ్చటికిం జనుదెంచి యతనిచికీర్షితంబు దెలిసి పాపనాశకరం బైనతనకర
తలంబున నాధ్రువునిశిరం బంటి మానభంగంబునకు సహింపనిక్షత్త్రియుల
ప్రభావం బద్భుతంబు గదా బాలకుం డయ్యుఁ బినతల్లి యాడినదురుక్తులు
చిత్తంబునం బెట్టి చనుచున్నవాఁ డని మనంబున నాశ్చర్యంబు నొంది యో
బాలక సకలసంపత్సమృద్ధం బగుమందిరంబు దెగడి యొంటి యొందు నేఁగెదవు

స్వజనకృతం బగునవమానంబుచే నిను సంతప్తుంగాఁ దలంచెద ననిన ధ్రువుం డి
ట్లనియె సపత్నీమాతృవాగిషుకృతం బగువ్రణంబు భగవద్ధ్యానయోగరసాయ
నంబున మాపికొందు ననిన విని ధ్రువునికి నారదుం డి ట్లనియె. 236

క. విను పుత్రక బాలుఁడ వై, యనయంబును గ్రీడలందు నాసక్తమనం
బునఁ దిరిగెడునిక్కా-లం,బున నీ కవమానమానములు లే వెందున్. 237

తే. కాన మనమునఁ దద్వివేకంబు నీకుఁ, గలిగెనేనిని సంతోషకలితు లయిన
పురుషు లాత్మీయకర్మవిస్ఫురణఁజేసి, వితతసుఖదుఃఖము లనుభవింతు రెపుడు.

వ. కావున వివేకంబు గలపురుషుండు దనకుం బ్రాప్తంబు లగుదుఃఖంబులు
దైవవశంబులుగాఁ దలంచి తానస్త్రాత్రంబునం బరితుష్టుం డగు నీవును దల్లి
చెప్పినయోగమార్గప్రకారంబున సర్వేశ్వరానుగ్రహంబుఁ బొందెద నంటివేని.

సీ. అనఘాత్మ యోగీంద్ర లనయంబు ధరఁ బెక్కు-జన్మంబులందు నిస్సంగమైన
మతిని బ్రయోగసమాధినిష్ఠలఁ జేసి యైనను దెలియ లే రతనిమార్గ
మది గాన యతఁడు దురారాధ్యుఁ డగు నీకు నుడుగును నిష్ఫలోద్యోగ మి
గాక నిశ్రేయసకామముఁడ వగుదేనిఁ దండ్రివర్తించు తత్కా-లమందుఁ [పుడు

తే. బూని సుఖదుఃఖములు రెంటిలోన నెద్ది దైవవశమున: జేకఱు దానఁజేసి
డెందమునఁ జాలసంతుష్టి నొందువాఁడు,విమలవిజ్ఞాని యన భువివెలయుచుండు.

వ. మఱియు గుణాఢ్యుం డగువానిం జూచి సంతోషించుచు నాభాసుం డగువానిం
జూచి కరుణించుచు సమానునియెడ మైత్రి సలుపుచు వర్తించు చున్నవాఁడు
తాపత్రయాదికంబులం దొఱంగు నని నారదుండు పలికిన విని ధ్రువుం డిట్లని
యె ననఘా యీశమంబు సుఖదుఃఖహేతాత్మ లగుపురుషులకు దుర్గమం బని
కృపాయత్తుండ వైననీచేత వినంబడె న ట్లయినం బరభయంకరం బగుక్షత్ర
ధర్మంబు నొంచినయవినీతుండ నగునేను సురుచిదురుక్తిబాణనిర్భిన్నహృద
యుండ నగుట మదీయచిత్తంబున శాంతి నిలువదు కావునం ద్రిభువనోత్కృ
ష్టంబు ననన్యాధిష్ఠితంబు నగుపదంబును బొంద నిచ్ఛించిననాకు సాధుమార్గంబు
నెఱిఁగింపుము నీవు భగవంతుం డగునజునియూరువులన జనించి వీణా
వాదనకుశలుండ వై జగద్ధితార్థంబు సూర్యుండునుంబోలె వర్తింతు వనిన విని.

క. నారదుఁ డి ట్లను ననఘ కు,మారక విను నిన్ను మోక్షమార్గంబునకున్
ప్రేరేచినవాఁ డిప్పుడు, ధీరజనోత్తముఁడు వాసుదేవుం డగుటన్. 242

వ. నీవు సమ్మహాత్ముని నజస్రధ్యానప్రణవచిత్తుండ వై భజియింపుము. 243

క. పురుషుఁడు దవిలి చతుర్విధ, పురుషార్థశ్రేయ మాత్మఁ బొందెద ననినన్
ధరఁ దద్ప్రాప్తికి హేతువు, హరిపదయుగళంబు దక్క నన్యము గలదే. 244

వ. కావున. 245

క. వరయమునాతటమునఁ దగు, హరిసాన్నిధ్యంబు శుచియు నతిపుణ్యము నై

పరఁగినమధువనమునకును, సరసగుణా చనుము మేలు సమకుఱు నచటన్. 246

క. ఆయమునాతటినీశుభ, తోయములం గ్రుంకి నిష్ఠతో నచ్చట నా
రాయణునకును నమస్కృతు, లాయతమతిఁ జేసి సేయు యమనియమములన్.

వ. మఱియు బాలుండ వగుటంజేసి వేదాధ్యయనాద్యుచితకర్మానర్హుండ వయ్యు నుచితంబు లగుకుశాజినంబులంజేసి స్వస్తిక ప్రముఖాసనంబులం గల్పించికొని త్రివృత్ప్రాణాయామంబులచేతం బ్రాణేంద్రియమనోమలంబు లనుచాంచల్య దోషంబుల హరించి స్థిరం బయినచిత్తంబున. 248

సీ. ఆశ్రితసత్ప్రసాదాభిముఖుండును నిర్ధప్రసన్నాననేక్షణుండు
సురుచిరనాసుండు సుభ్రూయుగుండును సుకపోలతలుఁడును సుందరుండు
హరినీలసంశోభితాంగుండుఁ దరుణుండు నరుణావలోకనోష్ఠాధరుండుఁ
గరుణాసముద్రుండుఁ బురుషార్థనిధియును బ్రణతాశ్రయుండు శోభనకరుండు
తే. లలితశ్రీవత్సలక్షణలక్షితుండు, సర్వలోకశరణ్యుండు సర్వసాక్షి
పురుషలక్షణయుక్తుండుఁ బుణ్యశాలి, యసితమేఘనిభశ్యాముఁ డవ్యయుండు.

వ. మఱియును. 250

సీ. హారకిరీటకేయూరకంకణఘనభూషణుం డాశ్రితపోషణుండు
లాలితకాంచీకలాపశోభితకటిమండలుం డంచితకుండలుండు
మహనీయకౌస్తుభమణిఘృణిచారుగ్రైవేయకుం డానందదాయకుండు
సలలితఘనశంఖచక్రగదాపద్మహస్తుండు భువనప్రశస్తుఁ డజుఁడు
తే. గ్రమ్రసౌరభవనమాలికాధరుండు, హతవిమోహుండు నవ్యపీతాంబరుండు
లలితకాంచననూపురాలంకృతుండు, నిరతిశయసద్గుణుఁడు దర్శనీయతముఁడు.

క. సరసమనోలోచనము,త్కరుఁడును హృత్పద్మకర్ణికానివసితవి
స్ఫురదురునఖమణిశోభిత, చరణసరోజాతుఁ డతులశాంతుఁడు ఘనుఁడున్. 252

వ. అయినపురుషోత్తముం బూజించుచు హృదయగతుండును సానురాగవిలోక నుండును వరదశ్రేష్ఠుండును నగునారాయణు నేకాగ్రచిత్తంబున ధ్యానంబు సేయుచుఁ బరమనివృత్తిమార్గంబున ధ్యాతుం డైనపురుషోత్తమునిదివ్యమంగళ స్వరూపంబు చిత్తంబునం దగిలిన మరల మగుడ నేర దదియునుంగాక యేమం త్రంబేని సప్తవాసరంబులు పఠియించిన ఖేచరులం గనుంగొనుసామర్థ్యంబు గలుగు నట్టిప్రణవయుక్తం బగుద్వాదశాక్షరకలితంబును దేశకాలవిభాగవేది యగుబుధానుష్ఠితంబును నయినవాసుదేవమంత్రంబునం జేసి. 253

సీ. దూర్వాంకురంబుల దూర్వాంకురశ్యామ జలజంబులను జారుజలజనయనుఁ
దులసీదళంబులఁ దులసికాదామని మాల్యంబులను సునైర్మల్యచరితుఁ
బత్రంబులను బక్షిపత్త్రునిఁ గడు వన్యమూలంబులను నాదిమూలఘనుని
నంచితభూర్జత్వగాదినిర్మితవివిధాంబరంబులను బీతాంబరధరుఁ

తే. దనరుభ క్తిని మృచ్ఛిలాదారురచిత, రూపములయందుఁ గాని నిరూఢ మైన
సలిలములయందుఁగానిసుస్థలములందుఁ,గానిపూజింపవలయు నక్ష మలనాభు.

క. ధృతచిత్తుఁడు శాంతుండు ని,యతపరిభాషణుఁడు సుమహితాచారుఁడు వ
ర్ణితహరిమంగళగుణుఁడును,మితవన్యాశనుఁడు నగుచు మెలఁగఁగ వలయున్.

వ. ఉత్తమశ్లోకుం డగుపుండరీకాక్షుండు నిజమాయాస్వేచ్ఛావతారచరితంబుల
చేత నచింత్యంబుగానెద్దిసేయు నద్దియు హృదయగతంబుగా ధ్యానంబుసేయం
దగు మఱియుఁ గార్యబుద్ధిం జేసి సేయంబడుపూజావిశేషంబులు వాసుదేవమం
త్రంబున సర్వేశ్వరునికి సమర్పింపపలయు నిట్లు మనోవాక్కాయకర్మంబులచేత
మనోగతం బగునట్లుగా భక్తియుక్తంబు లయినపూజలచేతఁ బూజింపంబడి
సర్వేశ్వరుండుమాయాభిభూతులుగాక సేవించుపురుషులకు ధర్మాదిపురుషార్థం
బులలోన నభిమతార్థంబు నిచ్చు విరక్తుం డగువాఁడు నిరంతరభావం బయిన
భక్తియోగంబునంజేసి మోక్షంబుకొఱకు భజియించు నని చెప్పిన విని
భృగువుండు నారదునకుం బ్రదక్షిణపూర్వకంబుగా నమస్కరించి మహర్షిజన
సేవ్యం బై సకలసిద్ధుల నొసంగుచు భగవత్పాదసరోజాలంకృతం బైనమధువనం
బునకుం జనియె నంత. 256

తే. పద్మభవసూనుఁ డుత్తానపాదుకడకు, నరిగి యారాజుచే వివిధార్చనముల
నందిసంప్రీతుఁడై యున్న తాసనమున,నెలమిఁగూర్చుండి యాతనివలనుసూచి.

వ. ఇట్లనియె. 258

క. భూనాయక నీ విపు డా, స్థానాస్యుఁడ వగుచుఁ జాల మఱిలోఁ జింతం
బూనుట కేమికతం బన, నానారదుతోడ నాతఁ డనియెఁ మరలన్. 259

క. మునివర వివేకశాలియు, ననఘుఁడు నై దేండ్లబాలుఁ డస్మత్ప్రియనం
దనుఁ డదయుఁడ నగునాచే,తను బరిభవ మొంది చనియెఁ దల్లియుఁ దానున్.

మ. చని యుగ్రాటవిఁ జొచ్చి యచ్చటఁ బరిశ్రాంతుండు ఋత్పీడితుం
డును సంస్థానముఖాంబుజుండు ననఘుండుఁ బాలకుం డైనమ
త్తనయుఁ ఘోరవృకాహిభల్లముఖసత్త్వశ్రేణి భక్షించెనో
యని దుఃఖించెద నాదుచిత్తమున నార్యస్తుత్య యి ట్లౌటకున్. 261

తే. అట్టియుత్తమబాలు నాయంకపీఠ, మందుఁ గూర్చుండ నీక నిరాకరించి
యంగనాసక్తచిత్తుండ నైనయట్టి, నాదుదౌరాత్మ్యమిది మునినాథచంద్ర. 262

ఉ. నా విని నారదుండు నరనాథున కిట్లను నీకుమారుఁ డా
దేవకిరీటరత్నరుచిదీపితపాదసరోజుఁ డైనరా
జీవదళాక్షరక్షితుఁ డశేషజగత్పరికీర్తనీయకీ
ర్తి విభవప్రశస్తసుచరిత్రుఁడు వానికి దుఃఖ మేటికిన్. 263

ఉ. కావున నస్మహాత్ముఁడు సుకర్మముచేత సమస్తలోకపా

లావళి కందరానిసముదంచితనిత్యపదంబునం బ్రభు
శ్రీ విలసిల్లఁ జెందుఁ దులసీదళదాము భజించి యాజగ
త్పావనుఁ డైననీసుతుప్రభావ మెఱుంగవు నీవు భూవరా. 264

వ. అదియునుం గాక. 265

క. నీకీర్తియు జగములయం, దాకల్పము నొందఁజేయు నంచితగుణర
త్నాకరుఁ డిట కేతెంచును, శోకింపకు మతనిఁగూర్చి సుభగచరిత్రా. 266

క. అని నారదుండు వలికిన, విని మనమున విశ్వసించి విభుఁడును బ్రియనం
దనుఁ జింతించుచు నాదర,మునఁ జూడండయ్యె రాజ్యమును బూజ్యముగన్. 267

వ. అంత నక్కడ నాధ్రువుండు. 268

క. చని ముందటఁ గనుఁగొనె మధు, వనమును మునిదేవయోగివర్ణితగుణపా
వనమును దుర్భవజలదప, వనమును నిఖిలైకపుణ్యవరభవనంబున్. 269

వ. అట్లు గని డాయం జని యమునానదిం గృతస్నానుఁ డై నియతుండును సమా
హితచిత్తుండును నై సర్వేశ్వరుని ధ్యానంబు సేయుచుం ద్రిరాత్రత్రిరాత్రం
బుల కొక్కమాఱు కృతకపిత్థబదరీఫలపారణుం డగుచు దేహస్థితి ననుసరించి
యొక్కమాసంబు హరిం బూజించి యంతనుండి యాఁజేసిదినంబుల కొక్కపరి
కృతజీర్ణతృణపర్ణాహారుం డగుచు రెండవమాసంబున విష్ణుసమారాధనంబు
సేసి యంతనుండి నవరాత్రంబుల కొకమా ఱుదకభక్షణంబు సేయుచు మూఁ
డవమాసంబున మాధవు నర్చించి యంతనుండి ద్వాదశదినంబుల కొకమాఱు
వాయుభక్షణుం డగుచు జితశ్వాసుండై నాలవమాసంబునం బుండరీకాక్షుని
భజియించి యంతనుండి మనంబున నలయక నిరుచ్ఛ్వాసుండై యేకపదంబున
నిలిచి పరమాత్మం జింతించుచు నచేతనం బైనస్థాణువుంబోలె నైదవమాసం
బును జరపె నంత. 270

సీ. సకలభూతేంద్రియాశయ మగుహృదయంబునందు విషయములఁ జెందనీక
మహదాదితత్త్వసమాజమ్ములకును నాధారభూతమును బ్రథానపూరు
షేశ్వరుఁ డైనట్టిశాశ్వతబ్రహ్మంబుఁ దన హైనహృదయపద్మమున నిలిపి
హరిరూపమునకంటె నన్యంబు నెఱుఁగక చిత్త మవ్విభునందుఁ జేర్చియున్న

తే. కతన ముల్లోకములు సాలఁ గంపమొందె
వెండియును బేర్చి యయ్యర్భకుండు ధరణి
నొక్కపాదంబు చేర్చి నిల్చున్న వేళఁ
బేర్చి యబ్బాలునంగుష్ఠపీడఁ జేసి. 271

తే. వసుమతీతల మర్ధము వంగఁ జొచ్చె, భూరిమదదుర్ని వారణవారణేంద్ర
మెడమఁ గుడినొరగఁగ నడుగడుగునకును, జలన మొందుచు నడఁగెడుకలముఁ

చ. అతఁడు ననన్యదృష్టిని జరాచరదేహశరీరధారణా [బోలె.

స్థితి గలయీశునందుఁ దనజీవితముఁ ఘటియింపఁజేసి యే
కతఁ గన దన్నిరోధమునఁ గైకొని కంపము నొందె నీశ్వరుం
డతఁడు చలింప నిజ్జగము లన్నియుఁ జంచల మయ్యె భూవరా. 273

క. ఆలోకభయంకర మగు, నాలోకమహావిపద్ధశాలోకను లై
యాలోకపాలు రందఱు, నాలోకశరణ్యుఁ గాన నరిగిరి భీతిన్. 274

వ. అ ట్లరిగి నారాయణునుద్దేశించి కృతప్రణాము లై కరంబులు ముకుళించికొని
యి ట్లనిరి. 275

చ. హరి పరమాత్మ కేశవ చరాచరభూతశరీరధారి వై
పరఁగుదు వీవు నిట్టులుగఁ బ్రాణనిరోధ మెఱుంగమెందు ము
ందిరవుగ దేవదేవ జగదీశ్వర సర్వశరణ్య నీపదాం
బురుహము లర్థిమై శరణు వొందెద మార్తి హరించి కావవే. 276

వ. అని దేవతలు విన్నవించిన నీశ్వరుండు వారల కి ట్లనియె నుత్తానపాదుం డను
వానితనయుండు విశ్వరూపుఁడ నయిననాయందుఁ దనచిత్తం బైక్యంబుసేసితపం
బు గావించు చుండ దానంజేసి భవదీయప్రాణనిరోధం బయ్యె నట్టిదురత్యయం
బైనతపంబు నివర్తింపంజేసెద వెఱవక మీమీనివాసంబులకుం జనుం డనియాన
తిచ్చిన నాదేవతలు నిర్భయాత్ము లై యీశ్వరునకుం బ్రణామంబు లాచరించి
త్రివిష్టపంబునకుం జనిరి తదనంతరంబ. 277

సీ. హరి యీశ్వరుండు విహంగకులేశ్వరయానుఁడై నిజభృత్యుఁ డైనధ్రువునిఁ
గనుఁగొనువేడుక జనియింప నామధువనమున కప్పుడు సని ధ్రువుండు
పరువడి యోగవిపాకతీవ్రం బైనబుద్ధిచే నిజమనోంబురుహముకుళ
మందుఁ తటిత్ప్రభాయతమూర్తి యటఁ దిరోధానంబునను నొంది తత్క్షణంబ

తే. తనపురోభాగమందు నిల్చినను బూర్వ
సమధికజ్ఞాననయనగోచరసమగ్ర
మూర్తిఁ గనుఁగొని సంభ్రమమునను సమ్మ
దాశ్రువులు రాలఁ బులకీకృతాంగుఁ డగుచు.

సాక్షాత్కరించినభగవంతుని ధ్రువుండు స్తుతించుట

తే. నయనముల విభుమూర్తిఁ బానంబుసేయు
పగిదిఁ దనముఖమునను జుంబనము సేయు
లీలఁ దగ భుజములను నాలింగనంబు
సేయుగతి దండవన్నమస్కృతు లొనర్చె 279

వ. ఇట్లు దండప్రణామంబు లాచరించి కృతాంజలియై స్తోత్రంబుసేయ నిశ్చయించి
స్తుతిక్రియాకరణసమర్థుండు గాకయున్నధ్రువునకును సమస్తభూతంబులకు నంత
ర్యామి యైనయీశ్వరుం డాతని తలం పెఱింగి వేదమయం బయినతనశంఖంబు



ధ్రువునికి శ్రీమన్నారాయణుండు సాక్షాత్కరించుట.

276B

చేతనబ్బాలునికపోలతలంబంటినజీవేశ్వరనిర్ణయజ్ఞుండును భక్తిభావనిష్ఠుండును
నగుధ్రువుండు నిఖిలలోకవిఖ్యాతకీర్తి గలయీశ్వరుని భగవత్ప్రీతిపాదితంబు
లగుచు వేదాత్మకంబు లైనతనవాక్కుల నిట్లని స్తుతియించె దేవా నిఖిలశక్తి
ధరుండవు నంతఃప్రవిష్టుండవు నైననీవు లీనంబు లైనమదీయవాక్యంబులం బ్రా
ణేంద్రియంబులం గరచరణశ్రవణత్వగాదులను జిచ్ఛక్తిచే గృపంజేసి జీవింపం
జేసినభగవంతుండవును బరమపురుషుండవును నైననీకునమస్కరింతు నీవొక్క
రుండ వయ్యు మహదాద్యం బైన యీయశేషవిశ్వంబు మాయాఖ్యం బయిన
యాత్మీయశక్తిచేతం గల్పించి యందుం బ్రవేశించి యింద్రియంబులందు వసిం
చుచుం దత్తద్దేవతారూపంబులచే నానాప్రకారంబుల దారువులం దున్నపహ్నా
చందంబునం బ్రకాశింతు వదియునుం గాక. 280

చ. వరమతి నార్తబాంధవ భవద్ఘనబోధసమేతుఁ డై భవ
చ్చరణముఁ బొందినట్టివిధిసర్గము సుప్రజనుండు బోధమం
దరయఁగఁ జూచురీతిఁ గనుగట్టిముముక్షుశరణ్య మైననీ
చరణములం గృతజ్ఞుఁ డగుసజ్జనుఁ డెట్లు దలంప కుండెడున్. 281

సీ. మహితాత్మ మతి జన్మమరణప్రణాశనహేతుభూతుండవు నిర్వికల్ప
తరువవు నగునిన్నుఁ దగ నెవ్వరే నేమి పూని నీమాయావిమోహితాత్ము
లగుచు ధర్మార్థకామాదులకొఱకుఁ దా మర్చించుచును త్రిగుణాభ మైన
దేహోపభోగ్య మై దీపించుసుఖముల నెనయంగ మదిలోన నెంతు రట్టి

తే. విషయసంబంధజన్య మై వెలయుసుఖము, వారికి నిరయసుందును వఱలు దేవ
భూరిసంసారతాపనివారగుణక, థామృతాపూర్ణ యీశ మాధవ ముకుంద.

మ. అరవిందోదర తావకీనచరణధ్యానానురాగోల్లస
చ్చరితాకర్ణనజాతభూరిసుఖముల్ స్వానందక బ్రహ్మమం
దరయక లేవఁట దండభృద్భటవిమానాకీర్ణ లై కూలునా
సురలోకస్థులఁ జెప్ప నేల సుజనస్తోమైకచింతామణీ. 283

చ. హరిభజనీయమార్గనియతాత్మకు లై భవదీయమూర్తిపై
వఱలినభక్తియుక్తు లగువారలసంగతిఁ గల్గఁ జేయు స
త్పురుషసుసంగతిక వ్యసనదుస్తరసాగర మప్రయత్నత
సరసభవత్కథామృతరసంబున మత్తుఁడ నై తరించెదన్. 284

చ. నిరతముఁ దావకీనభజనీయపదాబ్జసుగంధలుబ్ధు లె
వ్వారిమది వొందఁగాఁ గలుగు వారలు తత్ప్రియమర్త్యదేహాముక
అరియఁ దదీయదారతనయాదిసుహృద్గృహబంధువర్గముక
మఱితురు విశ్వతోముఖ రమాహృదయేశ ముకుంద మాధవా. 285

సీ. పరమాత్మ మర్త్యసుపర్వతిర్యఙ్మృగదితిజసరీసృపద్విజగణాది

సం వ్యా ప్తమును సదసద్వి శేషంబును గైకొని మహదాదికారణంబు
నైనవిరాడ్విగ్రహంబు నే నెఱుఁగుదుఁ గాని తక్కినసుమంగళము నైన
సంతతసుమహితైశ్వర్యరూపంబును భూరిశబ్దాదివ్యాపారశూన్య

తే. మైన బ్రహ్మస్వరూప మే నాత్మ నెఱుఁగఁ, బ్రవిమలాకార సంసారభయవిదూర
పరమమునిగేయ సంతతభాగధేయ, నలిననేత్ర రమాలలనాకళత్ర. 286

సీ. సర్వేశ కల్పాంతసమయంబునందు నీయఖిలప్రపంచంబు నాహరించి
యనయంబు శేషసహాయుండ వై శేషపర్యంకతలమునఁ బవ్వళించి
యోగనిద్రారతి నుండి నాభీసింధుజస్వర్ణలోకకంజాతగర్భ
మందుఁ జతుర్ముఖు నమరఁ బుట్టించుచు రుచి నొప్పుబ్రహ్మస్వరూపి నైన

తే. నీకు మ్రొక్కెద నత్యంతనియమమొప్ప, భవ్యచారిత్ర పంకజపత్రనేత్ర
చిరశుభాకార నిత్యలక్ష్మీవిహార, యన్యయానంద గోవింద హరి ముకుంద. 287

వ. అట్లు యోగనిద్రాపరవశుండ వయ్యును జీవులకంటె నత్యంతవిలక్షణుండ వై
యుండుదు వదియె ట్లనిన బుద్ధ్యవస్థాభేదంబున నఖండితం బయి స్వశక్తిం జేసి
చూచులోకపాలననిమిత్తంబు యజ్ఞాధిష్ఠాతవు గావున నీవు నిత్యముక్తుండవును
బరిశుద్ధుండవును సర్వజ్ఞుండవును నాత్మవును గూటస్థుండవును నాదిపురుషుండ
వును భగవంతుండవును గుణత్రయాధీశ్వరుండవును నై వర్తింతువుభాగ్యహీనుం
డై నజీవునియందు నీగుణంబులు గలుగవె సర్వేశ్వరునందేమి విరుద్ధగతులై వివిధ
శక్తియుక్తంబులై నయవిద్యాదులానుపూర్వ్యంబునం జేసి ప్రలీనంబులగుచుండు
నట్టివిశ్వకారణంబు నేకంబు ననంతంబు నాద్యంబు నానందమాత్రంబు నవి
కారంబు నగుబ్రహ్మంబునకు నమస్కరించెద మటియు దేవా నీవ సర్వవిధ
ఫలం బని చింతించుమనిష్కాము లయినవారికి రాజ్యాదికామితంబులలోనఁ బర
మార్థం బయినఫలంబు సర్వార్థరూపుండ వై నభవదీయపాదపద్మసేవనంబ యిట్లు
నిశ్చితంబ యైనను సకాము లైనదీనులను గోవు వత్సంబును స్తన్యపానంబు
సేయించుచు వృకాదిభయంబువలన రక్షించుచందంబునం గామప్రదుండ వై
సంసారభయంబువలనం బాపుదు వని యిట్లు సత్యసంకల్పుండును సుజ్ఞానియు
నయినధ్రువునిచేత వినుతింపంబడి భృత్యానురక్తుం డైనభగవంతుండు సంతు
ష్టాంతరంగుం డై యి ట్లనియె. 288

క. ధీరవ్రత రాజన్యకు,మారక నీహృదయమందు మసలినకార్యం
బారూఢిగా నెఱుంగుదు, నారయ నది వొంద రాని దైనను నిత్తున్. 289

వ. అది యెట్టిదనిన నెందేని మేధియందుఁ బరిభ్రామ్యమాణగోచక్రంబునుంబోలె
గ్రహనక్షత్రతారాగణజ్యోతిశ్చక్రంబు నక్షత్రరూపంబులయినధర్మాగ్ని కశ్యప
కశ్రులును సప్తర్షులును దారకాసమేతు లై ప్రదక్షిణంబు దిరుగుచుండుదు రట్టి
దురాపంబును ననన్యాధిష్ఠితంబును లోకత్రయప్రళయకాలంబునందు నశ్వ

రంబు గాక ప్రకాశమానంబును నయినధ్రువపదము అనుపదంబు ముందట నరు
వదియాఱువేలేండ్లు సనం బ్రాపింతువు తత్పదప్రాప్తిపర్యంతంబు భవదీయజనకుం
డు వనవాసగతుం డైనం దద్రాజ్యంబు పూజ్యంబుగా ధర్మమార్గంబున జితేం
ద్రియుండవై చేయుదువు భవదనుజుం డగునుత్తముండు మృగయార్థంబు వనం
బునకుం జని మృతుం డగుఁ దదన్వేషణార్థంబు తదాహితచిత్తు డై తన్మాతయు
వనంబునకుం జని యందు దావదహననిమగ్న యగు వెండియు. 290

సీ. అనఘాత్మ మఱి నీవు యజ్ఞరూపుం డనఁ దగుసన్ను సంపూర్ణదక్షిణంబు
లగుమఖంబులచేత నర్చించి సత్యంబు లగునిహసౌఖ్యంబు లనుభవించి
యంత్యకాలమున న న్నాత్మఁ దలంచుచు మఱి సర్వలోకనమస్కృతమును
మహిఁ బునరావృత్తిరహితంబు సప్తర్షిమండలోన్నత మగుమామకీన

తే. పదము దగఁ బొందఁ గలవని పరమపురుషుఁ
డతనియభిలషితార్థంబు లర్థి నిచ్చి
యతఁడు గనుఁగొను చుండంగ నాత్మపురికి
గరుడగమనుఁడు వేంచెసెఁ గౌతుకమున. 291

తే. అంత ధ్రువుఁడునుఁ బంకేరుహాక్షపాద, కమలసేవోపపాదితఖునమనోర
థములఁ దనరియుఁ దనదుచిత్తంబులోనఁ, దుష్టిఁ బొందక చనియె విశిష్టచరిత.

క. అనిమైత్రేయుఁడు ధ్రువుఁ డ, ట్లనయము హరిచేఁ గృతార్థుఁ డైనవిధం బె
ల్లను వినిపించిన విదురుఁడు, విని మునివరుఁ జూచి పలికె వినయం బెసఁగన్.

క. మునినాయక విను కామక, జనదుష్పాపంబు విష్ణుచరణాంబురుహా
ర్చనమునిజనసంప్రాప్యము, ననఁ గలపంకేరుహాక్షునవ్యయపదమున్. 294

వ. పెక్కుజన్మంబులం గాని పొంద రానిపదంబు దా నొక్కజన్మంబుననే పొంది
యుం దనమనంబునం దప్రాప్తమనోరథుండ నని పురుషార్థవేది యైనధ్రువుం
డెట్లు దలంచె ననిన మైత్రేయుం డి ట్లనియె. 295

తే. అనఘ పినతల్లి దన్నుఁ బల్కినదురుక్తి
బాణవిద్ధాత్ముఁ డగుచుఁ దద్భాషణములు
చిత్తమందుఁ దలంచుటఁ జేసి ముక్తి
గోరమికి నాత్మ వగఁ గూరుచుండె. 296

వ. అంత నాధ్రువుండు. 297

చ. అనఘ జితేంద్రియుల్ సుమహితోత్సులు నైనసనందనాదు లెం
దనయము నైకజన్మసముపార్జితయోగసమాధిఁ జేసి యె
వ్వనిచరణారవిందములు వారనిభక్తి నెఱుంగు చుండు రా
ఘనుఁ బరమేశు సీశు నవికారు నమేయు నజయ్యు నాద్యునిన్. 298

వ. వీను వచ్నాసంబులు భజియించి తత్పాదపద్మచ్ఛాయం బ్రాపించియు ఖేదదర్మ

నుండ నైతి నక్కటా యిట్టిభాగ్యహీనుండ నైనయేను భవనాశకుం డైనయ
తనిం బొడగనియు నశ్వరంబు లైనకామ్యంబు లడిగితి నిట్టిదౌరాత్మ్యం బెం
దేనిం గలదే తదీయపదంబులకంటె నున్నతపదంబు నొందుదునో యని సహింపం
జాలనియీనేనతలచేత మదీయమతి గలుషితం బయ్యెం గాక నాఁడు నారదుం
డాడినమాట తథ్యంబయ్యె సతనివాక్యంబు లంగీకరింపక యే నసత్తముండ
నై స్వాప్నావస్థలం బొందినవాఁడు వైవికం బైనమాయం జెంది భిన్నదర్శనుం
డగుచందంబున నద్వితీయుండ నైనను భ్రాత యనుశత్రుచేఁ బ్రాప్తం బైన
దుఃఖంబు నొంది జగదాత్మకుండును సుప్రసాదుండును భవనాశకుండును నైన
యీశ్వరు నారాధించి తత్ప్రసాదంబు వడసియు నాయుర్విహీనుం డైనరోగికిం
బ్రయోగించునౌషధంబుంబోలె నిరర్థకంబు లై నశ్వరంబు లైనయీకామితం
బులు గోరితి నని వెండియు. 299

మ. ధనహీనుండు నృపాలుఁ జేరి మిగులఁ థాటిఁ ఫలీకార మి
మ్మని యర్థించినరీతి ముక్తిఫలదుం డైనట్టిపంకేజలో
చనుఁడే చాలఁ బ్రసన్నుఁ డైన నతనిఁ సాంసారికం బర్థిఁ గో
రిననావంటివిమూఢమానసులుఁ థాత్రిం గల్గిరే యెవ్వరున్. 300

ధ్రువుండు మరల దనపురంబునకు వచ్చుట

సీ. అని యిట్లు చింతించె ననుచు నమ్మైత్రేయముని విదురునకు నిట్లనియెఁ దండ్రి
కమనీయహరిపాదకమలరజోభిసంస్కృతశరీరులును యాదృచ్ఛికముగ
సంప్రాప్త మగుదాన సంతుష్టచిత్తు లై వఱలుచు నుండుమీవంటివారు
దగ భగవత్పాదదాస్యంబు దక్కంగ నితర పదార్థంబు లెడఁదలందు

తే. మఱిచియును గోర నొల్లరు మనుచరిత్ర, తవిలి యిట్లు హరిప్రసాదంబు నొంది
మగలి వచ్చుచు నున్నకుమారువార్త, జూరుచే విని యుత్తానచరణుఁ డపుడు.

వ. మనమున నిట్లని తలంచె. 302

క. చచ్చినవారలు క్రమ్మఱి, వచ్చుటయే కాక యిట్టివార్తలు గలవే
నిచ్చలు నమంగళుఁడ నగు, నిచ్చట మఱి నాకు శుభము లేల ఘటించున్. 303

క. అని విశ్వసింప కుండియు, మనమున నానారదుఁడు గుమారుఁడు వేగం
బునఁ రాఁగలఁ డనుచును బలి,కినపలుకులు దలఁచి నమ్మి కృతకృత్యుం డై. 304

క. తనసుతునిరాక సెప్పిన, ఘనునకు ధనములును మౌక్తికపుహారములున్
మనమలర నిచ్చి తనయునిఁ, గనుగొనుసంతోష మాత్మఁ గడలుకొనంగన్.

సీ. వలను మీఱినసైంధవంబులఁ బూన్చినకనకరథంబు నుత్కంఠ నెక్కి
బ్రాహ్మణకులవృద్ధబంధుజనామాత్యపరివృతుం డగుచు విస్ఫురణ మెరసి
బ్రహ్మనిర్ఘోషతూర్యస్వనశంఖకాహళవేణురవము లందంద చెలఁగ
శిబిక లెక్కియు విభూషిత లై సునీతిసురుచు లుత్తముండు నారూఢి నడవ

తే. గరిమ దీపింప నతిశీఘ్రగమన మొప్ప, నాత్మనగరంబు వెలువడి యరుగుచుండి
బలసి నగరోపవనసమీపంబునందు, వచ్చుధ్రువుఁ గని మేదినీశ్వరుఁడు నంత.

చ. అరదము డిగ్గి ప్రేమ దొలఁకాడ ససంభ్రముఁ డై రమామనో
హరచరణారవిందయుగళార్చననిర్ధళితాఖిలాఘు నీ
శ్వరకరుణావలోకనసుజాతసమగ్రమనోరథుఁ సుతుం
గర మనురక్తి డాసి పులకల్ ననలొత్తఁ బ్రమోదితాత్ముఁ డై. 307

తే. బిగియఁగౌఁగిటఁ జేర్చినె మ్మొగము నివిరి,శిరమునూరొక్కనిచుబుకంబునేతఁబుణికి
యవ్యయానందబాష్పధారాభిషిక్తుఁ, జేసి యాశీర్వదింప నాచిరయశుండు.308

క. జనకునియాశీర్వచనము, లసయముఁ గైకొని ప్రమోదియై తత్పదముల్
దనఫాలతలము సోఁకఁగ, వినతులు గావించి భక్తివిహ్వలుఁ డగుచున్. 309

తే. అంత నాసజ్జనాగ్రణి యైనధ్రువుఁడు, దల్లులకు భక్తివినతులు దగ నొనర్చి
సురుచికిని మ్రొక్క నర్భకుఁ జూచి యెత్తి, నగుమొగంబున నాలింగనంబుసేసి.

సీ. కరమొప్ప నానందగద్గదస్వరమున జీవింపు మనుచు నాశీర్వదించె
భగవంతుఁ డెవ్వనిపై మైత్రి వాటించు సత్కృపానిరతిఁ బ్రసన్నుఁ డగుచు
నతనికిఁ దమయంత ననుకూలమై యుండు సర్వభూతంబులు సమతఁ జేర్చి
మహిఁ దలపోయు నిమ్నప్రదేశములకు ననయంబుఁ జేరుతోయములపగిదిఁ

తే. గాన ఘను నమ్మహాత్మని గారవించె, సురుచి పూర్వంబు దలఁపక సుజనచరిత
విష్ణుభక్తులు ధరను బవిత్రు లగుట, వారి కలుగరు ధరణి నెవ్వారు మతియు.

వ. కావున నుత్తముండును ధ్రువుండును ప్రేమవిహ్వలు లగుచు ననోన్యాలింగితు
లై పులకాంకురాలంకృతశరీరులై యానందబాష్పముల నొప్పి రంత సునీతియుఁ
దనప్రాణంబులకంటెఁ బ్రియుం డైనసుతు నుపగూహనంబుసేసి తదవయవస్పర్శ
నంబుచేత నానందంబు నొంది విగతశోక యయ్యె నప్పుడు సంతోషబాష్ప
ధారాసిక్తంబు లై చనుఁబాలునుం గురిసె నంత. 312

సీ. ఉన్నతసంతోష ముప్పతిల్లఁగఁ బౌరజనము లాధ్రువుతల్లి నెనయఁ జూచి
తొడరినభవదీయదుఃఖనాశకుఁ డైన యిట్టితనూజుఁ డెందేనిఁ బెద్ద
కాలంబుక్రిందటఁ గడఁగి నష్టుం డైనవాఁ డిప్డు నీభాగ్యవశముచేతఁ
బ్రతిలబ్ధుఁ డయ్యెను నితఁడు భూమండల మెల్లను రక్షించు నిద్ధమహిమఁ

తే. గమలలోచనుఁ జింతించుఘనులు లోక
దుర్జయం బైనయట్టిమృత్యువును గెల్తు
రట్టిప్రణతార్తిహరుఁ డైనయబ్జనాభుఁ
డర్థి నీచేతఁ బూజితుం డగుట నిజము. 313

వ. అని ప్రశంసించి రట్లు పౌరజనంబులచేత నుపలాల్యమానుండును సంస్తూయ
మానుండును నగుచు నుత్తానపాదుం డుత్తమసమేతంబుగా ధ్రువునిగజారూఢు

నిం జేసి ప్రహృష్టాంతరంగుం డగుచుఁ బురాభిముఖుం డై చనుదెంచి. 314

సీ. స్వర్ణపరిచ్ఛదస్వచ్ఛకుడ్యద్వారలాలితగోపురాట్టాలకంబు
ఫలపుష్పమంజరీకలితరంభా స్తంభపూగపోతాదివిభూషితంబు
ఘనసారకస్తూరికాగంధజలబంధురాసిక్తవిపణిమార్గాంచితంబు
మానితనవరత్నమయరంగవల్లీవిరాజితప్రతిగృహప్రాంగణంబు

తే. శుభసదీజలకుంభసంశోభితంబు, తండులస్వర్ణలాజాకృతప్రసూన
ఫలబలిప్రాతకలితవిభ్రాజితంబు, నగుచు సర్వతోలంకృత మైనపురము. 315

వ. ప్రవేశించి రాజమార్గంబునఁ జనుదెంచుసప్పుడు. 316

మ. హరిమధ్యల్ పురకామినీతతులు సౌధాగ్రంబులందుండి భా
స్వరసిద్ధార్థఫలాకృతప్రసవదూర్వ్రాతదధ్యంబువుల్
గరవల్లీమణిహేమకంకణఘణత్కారంబు శోభిల్లఁ జ
ల్లిరి యాభాగవతోత్తమోత్తమునిపై లీలాప్రమేయంబుగన్. 317

వ. ఇట్లు వాత్సల్యంబునం జల్లుచు సత్యవాక్యంబుల దీవించుచు సువర్ణపాత్రరచిత
మణిదీపనీరాజనంబుల నివాళింపం బౌరజానపదమిత్రామాత్యబంధుజనపరివృ
తుం డై చనుదెంచి. 318

సీ. కాంచనమయమరకతకుడ్యమణిజాలసంచయరాజితసౌధములను
వరసుధాఫేనపాండురరుక్మపరికరోదాత్తపరిచ్ఛదతల్పములను
సురతరుశోభితశుకపికమిథునాళిగానవిభాసితోద్యానములను
సుమహితవైదూర్యసోపానవిమలశోభితజలపూర్ణవాపీచయములఁ

తే. వికచకహ్లారదరదరవిందకైర, వప్రదీపితబకచక్రవాక రాజ
హంససారసకారండవాదిజలవి,హంగనినదాభిరామపద్మాకరములఁ. 319

వ. మఱియును. 320

తే. చారుబహువిధవస్తువిస్తార మొప్ప, నంగనాయుక్త మగుచుఁ బెంపగ్గలించి
యర్థిఁ దనరారుజనకుగృహంబు సొచ్చె,నెలమిఁ ద్రిదివంబుసొచ్చుదేవేంద్రుపగిది.

వ. ఇట్లు ప్రవేశించిన రాజర్షి యైనయుత్తానపాదుండు సుతునియాశ్చర్యకరం బైన
ప్రభావంబువినియుం జూచియు మనంబున విస్మయంబు నొంది ప్రజానురక్తుం
డును బ్రజాసమ్మతుండును నవయౌవనపరిపూర్ణుండును నైనధ్రువుని రాజ్యాభి
షిక్తుఁజేసి వృద్ధవయస్కుం డైనతన్నుఁ దానయెఱింగి యాత్మగతిఁ బొంద నిశ్చ
యించి విరక్తుం డై వనంబునకుం జనియె నంత నాధ్రువుండు శుంశుమారప్రజా
పతికూఁతు నైనభ్రమి యనుదాని వివాహం బై దానివలనఁ గల్పవత్సరు లను
నిద్దఱు గొడుకులం బడసి వెండియు వాయుపుత్రి యైనయిల యనుభార్యయందు
నుత్కలనామకుం డైన కొడుకు నతిమనోహర యైనకన్యారత్నంబునుం గనియె

నంతఁ దద్భీత యైనయుత్తముండు వివాహంబు లేకుండి మృగయార్థంబు వనంబున కరిగి హిమవంతంబున యక్షునిచేత హతుం డయ్యె నతనితల్లియుఁ దద్దుఃఖంబున వనంబున కేఁగి యందు గహనదహనంబున మ్రుతిం బొందె ధ్రువుండుభ్రాతృమరణంబు విని కోపామర్ష శోకవ్యాకులితచిత్తుండై యైత్రంబగు రథంబెక్కి యుత్తరాభిముఖుండై చని హిమవద్ద్రోణియందు భూతగణసేవితం బునుగుహ్యకసంకులంబునునైనయలకాపురంబు వొడగని యమ్మహాబాహుండు.

ధ్రువుండు కుబేరానుచరు లైనగుహ్యకులతో యుద్ధము సేయుట

మ. ఘనశౌర్యోన్నతితోడ సర్వకకుబాకాశంబులందుం బ్రతి
ధ్వను లోలిక్ నిగుడంగ శంఖము మహోదగ్రీలఁ బూరింపఁ ద
న్నినదంబుక్ విని యక్షకాంతలు భయాన్వీతాత్మ లై రుగ్రసా
ధను లై యక్షభటుల్ పురిక్ వెడలి రుత్సాహంబు సంధిల్లఁగన్. 323

వ. ఇట్లు వెడలి యాధ్రువునిం దాఁకిన. 324

చ. కరము మహారథుండు భుజగర్వపరాక్రమశాలియుక్ ధను
ర్ధరుఁడును శూరుఁ డౌధ్రువుఁడు దన్ను నెదిర్చినయక్షకోటిఁ జె
చ్చెరఁ బదుమూఁడువేల నొకచీరికిఁ గైకొన కొక్కఁ పెట్ట భీ
కరముగ మూఁడుమూఁడు శితకాండములం దగు గ్రువ్వనేసినన్. 325

ఉ. వారు లలాటముల్ వగిలి వారక సోలియుఁ దేటి యమ్మహో
దారపరాక్రమప్రకటధైర్యముఁ దక్కరలాఘవంబుఁ బ
ల్మాఱు నుతించుచుం గుపితమానసు లై పదతాడితప్రదు
ష్టోరగకోటివోలెఁ జటులోగ్రభయంకరరోషమూర్తులై. 326

ఉ. ఆరథికోత్తముం దొడరి యందఱు నొక్కటఁ జుట్టు ముట్టి పెం
పారఁగ బాణషట్కముల నంగములం బగులంగ నేసి వి
స్ఫారగదా శర క్షురిక పట్టిస తోమర శూల ఖడ్గముల్
సారథియుక్తుఁ డైనరథిసత్తముపైఁ గురియించి రేపునన్. 327

వ. అట్లు గురియించిన నతండు. 328

క. పెంపఱి యుండెను ధారా, సంపాతచ్ఛన్న మైనశైలముభంగిన్
గుంపులుగొని యాకసమునఁ, గంపించుచు నపుడు సిద్ధగణములు వరుసన్. 329

క. హాహాకారము లెసఁగఁగ, నోహో యీరీతి ధ్రువపయోరుహహితుఁ డు
త్సాహము సెడి యిటుదైత్యస,మూహార్ణవమందు నేఁడు మునిఁగెనె యకటా. 330

వ. అని చింతించుసమయంబున. 331

క. తా మాతని గెలిచితి మని, యామనుజాశనులు వలుక నట నీహార
స్తోమము సమయించుమహో,ద్దాముం డగుసూర్యుఁబోలి తద్దయుఁ దోఁచెన్. 332

వ. అట్లు దోఁచిన. 333

మ. అరిదుగిళావహ మైనకార్ముకము శౌర్యస్ఫూర్తితోఁ దాల్చి భీ
కరబాణావళిఁ బింజపింజ గఱవంగా నేసి ఝుంఝూనిలుం
డురుమేఘావళిఁ బాఱఁదోలుగతి నత్యుగ్రాహితక్రూరబం
ధురశస్త్రావళి రూపుమాపె విలసద్దోర్లీల సంధిల్లఁగన్. 334

చ. మఱి యపు డమ్మహాత్ముఁ డసమానబలుండు మహోగ్రబాణముల్
గతి గతిఁ దాక నేసి భుజగర్వ మెలర్ప విరోధిమర్మముల్
పఱియలు నేసి యంగములు భంగము నొందఁగఁ జేసి వ్రేల్మిడిక
గిటికొని పర్వతంబుల నొగిం దెగఁగొట్టెడునింద్రుకైవడిన్. 335

వ. ఆయ్యవసరంబున. 336

చ. అలఘుచరిత్రుఁ డమ్మనుకులాగ్రణిచే వికలాంగు లైనవా
రల సకిరీటకుండలవిరాజితమస్తకకోటిచే సము
జ్జ్వలమణికంకణాగదలసద్భుజవర్గముచేత సంగర
స్థల మతిరమ్య మై తనరె సంచితవీరమనోహరాకృతిన్. 337

వ. అంత హతశేషులు. 338

క. వరబలుఁ డగుమనుమనుమని, శరసంఛిన్నాంగు లగుచు సమరవిముఖు లై
హరిరాజముఁ గనిపఱి చెడు, కరిబృందముఁబోలెఁ జనిరి కళవళపడుచున్. 339

క. అప్పుడు రాక్షసమాయలు, గప్పిన ధృష్వుఁ డసురవరులకార్య్యం బెఱుఁగం
జొప్పడక వారిఁ బొడగన, దెప్పర మడుగుటయు సారథిం గని యంతన్. 340

క. తలపోయఁగ భువి మాయా,వులకృత్యం బెఱుఁగ నెవరు వోలుదు రనుచుం
బలుకుచుఁ దత్పురిఁ జొరఁగాఁ, దలఁపఁగ నది గాన లాక తద్దయు మానెన్.

వ. ఆట్లు పురంబున కరుగుట మాని చిత్రరథుం డైనయాధృష్వుండు సప్రయత్నుం
డయ్యును బరప్రతియోగశంకితుం డై యుండెనయ్యెడ మహాజలధిఘోషంబు
ననుకరించుశబ్దంబు వినంబడె నంత సకలదిక్తటంబుల వాయుజనితం బయినరజగ
పటలంబు దోఁచెఁ దత్క్షణంబ యాకాశంబున విస్ఫురత్తటిత్ప్రభాకలితగర్జారవ
యుక్తమేఘుంబు లమోఘుంబు లై భయంకరాకారంబు లై తోఁచె నంత. 342

మ. అనయంబుఁ ధృష్వుమీఁద దైత్యకృతమాయాజాల మల్లేచి బో
రన మస్తిష్కపురీషమూత్రఫలదుర్గంధాస్థిమేదశ్శరా
సన నిస్త్రింశ శరాసి తోమర గదా చక్ర త్రిశూలాదిసా
ధనభూభృద్భుజగావళిం గురిసె నుద్దండక్రియాలోలతన్. 343

వ. మఱియు మత్తగజసింహవ్యాఘ్రిసమూహంబులును నూర్మిభయంకరంబై సర్వ
తఃప్లవనం బయినసముద్రంబును గానంబడియె వెండియుం గల్పాంతంబునందుం
బోలె భీషణం బైనమహాహ్రదంబునుం దోఁచె నివ్విధంబున నానావిధంబులు
ననేకంబులు నవిరళభయంకరంబులు నయినయసురమాయలు గ్రూరప్రవర్తను

లగుయతులచేత సృజ్యమానంబు లై యడరె నాసమయంబున. 344

క. అనయంబును నయ్యతుల, ఘనమాయ నెఱింగి మునినికాయము వరుస
మనుమను మని మనుమను మని, మనమునఁ దలఁచుచును దత్సముత్కంబునకున్.

వ. చను దెంచి యాధ్వరివుం గని యిట్లనిరి. 346

సీ. అనఘాత్మ లోకు లెవ్వనిదివ్యనామంబు సమత నాకర్ణించి సంస్మరించి
దుస్తరం బైనమృత్యువు నైన సుఖవృత్తిఁ దరియింతు రట్టియీశ్వరుఁడు పరుఁడు
భగవంతుఁడును శార్ఙ్గపాణియు భక్తజనార్తిహరుండు నైనవిభుఁడు
భవదీయవిమతులఁ బరిమార్చుఁ గా కని పలికిన మునులసంభాషణములు

తే. విని కృతాచమనుఁ డయి మావిభునిపాద
కమలముఁ దలంచి రిపుభయంకరమహోగ్ర
కలితనారాయణాస్త్రంబుఁ గార్ముకమునఁ
బూనఁ దడవఁ దదీయసంధానమునను. 347

తే. కడఁగి గుహ్యకమాయాంధకార మపుడు, వెరవుసెడి దవ్వుదవ్వుల విరిసిపోయె
విమల మైనవివేకోదయమునఁజేసి, సమయు రాగావికంబులసరణి నంత.

మ. వరనారాయణదేవతాస్త్రభవదుర్వారప్రభా హేమపుం
ఖరుచిస్ఫారమరాళరాజసితపక్షక్రూరధారాపత
చ్ఛరసాహస్రము లోలి భీషణవిపక్షశ్రేణి పై వ్రాలె భీ
కరరావంబునఁ గానఁ జొచ్చు శిఖసంఘాతంబుచందంబునన్. 349

వ. అ శ్లేసిన. 350

చ. ఖరనిశితప్రదీప్తఘనకాండపరంపరవృష్టిచేఁ బొరిం
బొరి వికలాంగు లై యడరి పుణ్యజనుల్ పృథుహేతిపాణు లై
గరుడునిఁ జూచి భూరిభుజగప్రకరంబు లెదిర్చి వేర్చి చె
చ్చెర నడతెంచుచందమునఁ జిత్రరథుఁ బలు పూని తాఁకినన్. 351

ఉ. వారలఁ జండతీవ్రశరవర్గముచేత నికృత్తపాదజం
ఘోరుశిరోధరాంబకకరోదరకర్ణులఁ జేసి యోగి పం
కేరుహామిత్రమండలసకృద్భిద నెట్టిపదంబుఁ జెందు నా
భూరిపదంబునం బెలుచఁ బొందఁగఁ బంపె భుజావిజృంభి యై. 352

వ. ఇవ్విధంబున నాచిత్రరథుం డగుధ్రువునిచేత నిహన్యమానులును నిరపరాధులు
ను నయినగుహ్యకులం జూచి యతనిపితామహుం డైనస్వాయంభువుండు ఋషి
గణపరివృతుం డై చనుదెంచి ధ్రువునిం జూచి యిట్లనియె వత్సా నిరపరాధులైన
యీపుణ్యజనుల నెట్టిరోషంబున వధియించితి వట్టినిరయహేతు వైనరోషంబు
సాలు భ్రాతృవత్సల భ్రాతృవ్యథాభితప్తుండ వై కావించునీయత్నంబుడుగుమని.

క. అనఘా మనుకులమున కిది, యనుచితకర్మంబ యొకనికై పెక్కుం డ్రి
ట్లనిమొనఁ ద్రుంగిరి యిది నీ, కనయంబును వలవ దుడుగుమయ్య కుమారా.

వ. ఆదియునుం గాక దేహాభిమానంబునం బశుప్రాయు లై భూతహింస గావించుట
హృషీకేశానువర్తు లైన సాధువులకుం దగదు నీవు సర్వభూతంబుల నాత్మభా
వంబునఁ దలఁచి సర్వభూతావాసుండును దురారాధ్యుండును నైనవిష్ణునిపదం
బులఁ బూజించి తత్పరమపదంబును బొందితి వట్టి భగవంతుని హృదయంబున ను
ద్యాతుండవు భాగవతులచిత్తంబులకును సమ్మతుండవు మఱియు సాధువర్త
నుండ వన నొప్పునీ వీపాపకర్మం బెట్లు సేయ సమకట్టితి వేపురుషుం డైన నేమి
మహాత్ములయందుఁ దితిక్షయు సములయందు మైత్రియు హీనులయందుఁ గృప
యు నితరంబు లగుసమస్తజంతులయందు సమత్వంబును గలిగి వర్తించు
వానియందు సర్వాత్మకుం డైనభగవంతుండు ప్రసన్నుం డగు నతండు ప్రస
న్నుం డయిన వాఁడు ప్రకృతిగుణంబులం బాసి లింగశరీరభంగంబు గావించి
బ్రహ్మానందంబునుం బొందు నదియునుం గాక కార్యకారణసంఘాతరూపం బైన
విశ్వం బీశ్వరునందు నయస్కాంతసన్నిధానంబు గలిగినలోహంబుచందంబున
వర్తించు నందు సర్వేశ్వరుండు నిమిత్తమాత్రంబుగాఁ బరిభ్రమించు నట్టియీ
శ్వరునిమాయాగుణవ్యతికరంబున నారబ్ధంబు లైనపంచభూతంబులచేత యో
షిత్పురుషవ్యవాయంబువలన యోషిత్పురుషాదిరూపసంభూతి యగు నివ్విధం
బునఁ దత్కర్మంబుఁ దత్సంస్థానంబుఁ దల్లయంబు నగుచు నుండు నిట్లు దుర్విభా
వ్యం బైనకాలశక్తిం జేసి గుణక్షోభంబున విభజ్యమానవీర్యుండు ననంతుండు
ననాదియు నైన జనంబులచేత జనంబులం బుట్టించు చుండుటం జేసి యాదికరుం
డును మృత్యుహేతువు లగుజనంబుల లయంబు నొందించుటం జేసి యంతకరుం
డును ననాది యగుటం జేసి యవ్యయుండును నైనభగవంతుండు జగత్కారణుం
డగుంగావున నీసృష్టిపాలనవిలయంబులకుం గర్తగానివానివడువున దానిఁ జేయు
చుండు నిట్లు మృత్యురూపుండును బరుండును సమవర్తియు నైనయీశ్వరునికి
స్వపక్షపరపక్షంబులు లేవు కర్మాధీనంబు లైనభూతసంఘంబులు రజంబులు మ
హావాయువు ననుసరించుచాడ్పున నస్వతంత్రంబు లగుచు నతని ననువర్తించు
నీశ్వరుండును జంతుచయాయురుపచయాపచయకరణంబులం దస్పృష్టుండును
నగు జీవుండు గర్భబద్ధుం డగుటం జేసి కర్మంబ వానికి నాయురుపచయాపచయం
బులం జేయుచుండు మఱియు సర్వజగత్కర్మసాక్షి యగుసర్వేశ్వరుని. 355

క. కొందలు స్వభావ మందురు, కొందలు కర్మం బటంద్రు కొందలు కాలం
బందురు కొందలు దైవం, బందురు కొంద ఱొగిఁ గామమంద్రు మహాత్మా. 356

వ. ఇట్లు లవ్యక్తరూపుండును నప్రమేయుండును నానాశక్త్యుదయహేతుభూతుం
డును నైనభగవంతుండు సేయుకార్యంబులు బ్రహ్మరుద్రాదు లెఱుంగ రఁట

యతనితత్త్వంబు నెవ్వ రెఱుంగ నోపుదు రది గావున బ్రహ్మా యి ట్లుత్పత్తి స్థితిలయంబులకు దైవంబు కారణం బై యుండ నీధనదానుచరులు భదదీయ భాగ్యితృహంత లగుదురే భూతాత్మకుండు భూతేశుండు భూతభావనుండు సర్వే శ్వరుండుఁ బరాపరుండు నగునీశుండ మాయాయుక్తుం డై స్వశక్తిచే సృష్టిస్థితి లయంబులం జేయు నైన నహంకారంబునం జేసి గుణకర్మంబులచే నస్పృశ్యం డగుచు వర్తించు నదియునుం గాక యీ ప్రజాపతులు విశ్వసృజ్లామంబుల ని యంత్రితులై ముకుఁద్రాళ్లు వెట్టినపశువులుంబోలె నెవ్వనియాజ్ఞాధీనకృత్యులై వర్తింతు రట్టిదుష్టజనమృత్యువును సుజనామృతస్వరూపుండును సర్వాత్మకుం డును జగత్పరాయణుండును నైనయీశ్వరుని సర్వప్రకారంబుల శరణంబుఁ బొందు మదియునుం గాక. 357

సీ. అనఘాత్మ నీవు పంచాబ్దవయస్కుండ వై పినతల్లి ని న్నాడినట్టి
మాటల నిర్భిన్నమర్మ్ముండ వగుచును జనయిత్రి దిగనాడి వనము కేఁగి
తప మాచరించి యచ్చపుభక్తి నీశ్వరుఁ బూజించి మహితవిభూతి మెఱసి
రమణఁ ద్రిలోకోత్తరం బైనపదమును బొందితి వది గాన భూరిభేద

తే. రూప మైనప్రపంచంబు రూఢి నేమ,హత్తునందుఁ బ్రతీతమై యలరు నట్టి
యగుణుఁ డద్వితీయుండును నక్షరుండు,నైనయీశ్వరుఁ బరమాత్మునందినంబు. 358

సీ. కైకొని శుద్ధంబు గతమత్సరంబును నమలంబు నగుహృదయంబునందు
సొలవ కన్వేషించుచును బ్రత్యగాత్ముండు భగవంతుఁడును బర బ్రహ్మమయుఁడు
నానందమాత్రుండు నవ్యయుఁ డుపపన్నసకలశక్తియుతుండు సగుణుఁ డజుఁడు
నయినసర్వేశ్వరునం దుత్తమం బైనసద్భక్తిఁ జేయుచు సమత నొప్పి

తే. రూఢి సోహమ్మమేతి ప్రరూఢమగుచు, ఘనత కెక్కినవిద్యాగ్రంథి నీవు
ద్రెంచి వైచితి కావున ధీవరేణ్య, సర్వశుభహాని యైనరోషంబు వలదు. 359

క. విను రోషహృదయుచేతను, ననయము లోకము నశించు నౌషధములచే
ఘనరోగములు నశించిన, యనువున నది గాన రోష మడఁపు మహాత్మా. 360

తే. అనఘ నీదుసహోదరహంత లనుచుఁ, బెనఁచి యీపుణ్యజనులఁ జంపితి కడంగి
పరఁగ నిదియె సదాశితభాగ్యి యైన, యర్థవిభునకు నపరాధ మయ్యెఁ గాన. 361

క. నతినుతులచేత నీ విపు, డతనిఁ బ్రసన్ను నిఁగఁ జేయు మని మనువు దయా
మతిఁ జెప్పి భృగువునిచే స,త్కృతుఁడై నయ మొప్పఁ జనియె ఋషియుక్తుండై. 362

వ. అంత. 363

తే. యక్షచారణసిద్ధవిద్యాధరాది, జనగణస్తూయమానుఁ డై ధనదుఁ డంతఁ
బుణ్యజనవైశసనివృత్తు భూరిరోష, రహితుఁ డైనట్టిభృగునిఁ జేరఁగ వచ్చె.

సీ. చనుదెంచి వెసఁగృతాంజలియైనభృగువుఁ జూచి తివుటనిట్లనియె శిక్షితయకుమార
తగ భవదీయపితామహాదేశంబునను దుస్త్యజం బైనఘనవిరోధ

ముడిగితి వటు గాన యొనరంగ నిపుడు నీయందుఁ బ్రసన్నుండనైతి భూత
జననలయంబుల కనయంబుఁ గాలంబు కర్తయై వర్తించుఁ గాన యుష్మ
తే. దనుజుఁ జంపినవార లీయతివరులు, గారు తలపోయ నీయతిగణము నిట్లు
నెఱి వధించినవాఁడవు నీవు గావు, వినుతగుణశీల మాటలు వేయునేల. 365
వ. అదియునుంగాక యేబుద్ధిం జేసి కర్మసంబంధదుఃఖాదికంబులు దేహాత్మానుసంధా
నంబునం జేసి సంభవించు నట్టియహంత్వ మ్మనుసపారజ్ఞానంబు స్వప్నమందుం
బోలెఁ బురుషునకుం దోఁచునది గావున సర్వభూతాత్మవిగ్రహుండును నధోక్ష
జుండును భవచ్ఛేదకుండును భజనీయపాదారవిందుండును ననంతామేయశక్తి
యుక్తుండును గుణమయి యగునాత్మమాయచే విరహితుండును నైనయీశ్వ
రుని సేవింపుము నీకు భద్రంబయ్యెడు భవదీయమనోగతం బైనవరంబుఁ
గోరుము నీ వంబుజనాభపాదారవిందసేవనంబుఁ దిరంబుగఁ జేయుదు వని
యొయ్యుంగుదు ననిన రాజరాజుచేత నట్లు మహామతియు భాగవతోత్తముండు
నైనధ్రువుండు ప్రేరింపంబడి యేహరిస్మరణంబుచేత నప్రయత్నంబున దురత్య
యంబైనయజ్ఞానంబుఁ దరియింతు రట్టిహరిస్మరణం బచలితం బగున ట్లొసంగు
మని యడిగిన నట్లకాక యని యంగీకరించి యంత గుబేరుండు సంప్రీతచిత్తుం
డయి ధ్రువునికి శ్రీహరిస్మరణం బట్ల యనుగ్రహించి యంతర్ధానంబు నొందె
నంత ధ్రువుండు యక్షకిన్నరకింపురుషగణసంస్తూయమానవైభవుం డగుచు
నాత్మీయపురంబునకు మరలి చనుదెంచి. 366
సీ గణుతింప భూరిదక్షిణలచేఁ గడునొప్ప యజ్ఞముల్ సేయ నయ్యజ్ఞవిభుఁడు
ద్రవ్యక్రియాదేవతాఫలరూపసత్కర్మఫలప్రదాత యయి యొప్పు
పురుషోత్తముని నర్థిఁ బూజించి మఱియు సర్వోపాధివర్జితుఁ డుత్తముండు
సర్వాత్మకుఁడు నగుజలజాక్షునందుఁ దీవ్రం బై ప్రవాహరూపంబు నైన
తే. భక్తిసలుపుచు నఖిలప్రపంచమందు, నలరఁ దనయందు నున్నమహత్తువారిని
జిదచిదానందమయుని లక్ష్మీవరుఁ బరము,నీశ్వరేశ్వరుఁ బొడగనె నిద్ధచరిత. 367
వ. ఇట్లు సుశీలసంపన్నుండును బ్రహ్మణ్యుండును ధర్మసేతురక్షకుండును దీనవత్స
లుండు నయి యవని పాలించుధ్రువుండు దన్నుఁ బ్రజలు దండ్రి యని తలంప
నిరువదియాఱువేలేండ్లు భోగంబులచేతం బుణ్యక్షయంబును నభోగంబులైన
యాగాదులచే నశుభక్షయంబునుం జేయుచు బహుకాలంబుదనుకఁ ద్రివర్గ
సాధనంబుగా రాజ్యంబుసేసి కొడుకునకుఁ బట్టంబుగట్టి యచలితేంద్రియుండై
యవిద్యారచితస్వప్నగంధర్వనగరోపమం బయినదేహాదికం బగు విశ్వంబు
భగవన్మాయారచితం బని యాత్మం దలంచుచు వెండియు. 368
చ. మనునిభుఁ డంత భృత్యజనమంత్రిపురోహితబంధుమిత్రనం
దనపశుపుత్తరత్నవనితాగృహరమ్యవిహారశైలవా

రినిధిపరీతభూతలహరిద్విషముఖ్యపదార్థజాలముల్
ఘనమతిచే ననిత్యములు గాఁ దలపోసి విరక్తచిత్తుఁ డై. 369

సీ. పురము వెల్వడి చని పుణ్యభూబదరికాఘనవిశాలానదీకలితమంగ
శాంబుపూరంబుల ననురక్తిమైఁ గ్రుంకి కమనీయపరిశుద్ధకరణుఁ డగుచుఁ
బద్మాసనస్థుఁ డై పవనుని బంధించి నెలకొని ముకుళితనేత్రుఁ డగుచు
హరిరూపవైభవధ్యానంబు సేయుచు భగవంతు నచ్యుతుఁ బద్మనేత్రు

తే. నందు సతతంబు నిశ్చల మైనయట్టి
భక్తిఁ బ్రవహింపఁ జేయుచుఁ బరమమోద
బాష్పధారాభిషిక్తుండు భవ్యయశుఁడుఁ
బులకితాంగుండు నగుచు నిమ్ములఁ దనర్చి. 370

వ. మఱియు విగతక్లేశుండును ముక్తలింగుండును నై ధ్రువుండు తన్నుఁ దా మఱచి
యుండుసమయంబున దశదిక్కుల నుద్యద్రాకానిశానాయంకుండునుంబోలె
వెలింగించుచు నాకాశంబుననుండి యొక్కవిమానంబు సనుదేర నందు దేవ
శ్రేష్ఠులును జతుర్భుజులును రక్తాంబుజేక్షణులును శ్యామవర్ణులును గదాధరు
లును సువాసులును గిరీటహారాంగదకుండలధరులును గౌమారవయస్కు
లును నుత్తమశ్లోకకింకరులు నయినవారల నిద్దఱం గని సంభ్రమంబున లేచి
మధుసూదననామంబులు సంస్మరించుచు వారల భగవత్కింకరులం గాఁ
దలంచి దండప్రణామంబు లాచరించినం గృష్ణపాదారవిందవిన్యస్తచిత్తుండుఁ
గృతాంజలియు వినమితకంధరుండు నైన ధ్రువునిం గనుంగొని పుష్కరనాభ
భక్తులైనసునందనందులు ప్రీతియుక్తులై మందస్మితు లగుచు నిట్లనిరి. 371

ఉ. ఓనృప నీకు భద్ర మగు నొప్పగుచున్నమదీయవాక్యముల్
వీనులయందుఁ జొన్పుము వివేకముతో నయిదేండ్లనాఁడు మే
ధానిధి వై యొనర్చినయుదాత్తతపోవ్రతనిష్ఠచేతఁ దే
జోనయశాలి యైనమధుసూదనుఁ దృష్టి వహింపఁ జేయవే. 372

ఆ. అట్టిశార్ఙ్గపాణి యఖిలజగద్భర్త, దేవదేవుఁ డతులదివ్యమూర్తి
మన్నుఁ బనుప మేను మాధవపదమున, కర్థి నిన్నుఁ గొనుచు నరుగుటకును.

వ. వచ్చితిమి యేపదంబునేని సూరిజనంబులు సరోత్తమం బని పొందుదురు దేనిఁ
జంద్రదివాకరగ్రహనక్షత్రతారాగణంబులు ప్రదక్షిణంబుగాఁ దిరుగు చుండు
మఱియు నీదుపితరులచేతను నన్యులచేతను ననధిష్ఠితంబును జగద్వంద్యంబును
భక్తజనాతిదుర్జయంబును నయినవిష్ణుపదంబుం బొందుదువు రమ్మిదె విమాన
శ్రేష్ఠం బుత్తమశ్లోకజనమౌళిమణియైన శ్రీహరి పుత్తెంచె దీని నెక్కి నర్వాండ
వనిన నురుక్రమప్రియుం డయినధ్రువుండు తన్మధురవాక్యంబులు విని కృతాభి
షిక్తుం డయి యచ్చటిమునులకుఁ బ్రణమిల్లి తదాశీర్వాదంబులు గైకొని విమా

నంబునకుం బ్రదక్షిణార్చనంబులు గావించి హరిపార్షదు లైనసునందనందులకు వందనం బాచరించి భగవద్రూపవిన్యస్తచక్షురంతఃకరణాదికుం డగుచు విమానాధిరోహణంబు గావించుటకు హిరణ్మయరూపంబు ధరియించె నప్పుడు. 374

క. సురదుందుభిపణవానక, మురజాదులు మొరసె విరులమునురు గురిసెఁ గి
న్నరగంధర్వులపాటలు, భరితము లై చెలఁగె నపుడు భవ్యచరిత్రా. 375

వ. అట్టి సమయంబున ధ్రువుండు దుర్గమం బగుత్రివిష్టపంబునకు నేఁగువాఁ డగుచు దీన యగుజననిం దిగనాడి యెట్లు వోవుదు నని చింతించువానిం బార్షదు లవలోకించి యగ్రభాగంబున విమానారూఢు లై యేఁగుచున్న జననిం జూపిన సంతుష్టాంతరంగుం డగుచు. 376

క. జనని సునీతిని మును కనుఁ,గొని యవల విమాన మెక్కి గొనకొని విబుధుల్
దనమీఁదఁ బుష్పవర్షము, లనయముఁ గురియింప ధ్రువుఁడు హర్షముతోడన్.

క. చని చని వెస గ్రహమండల,మును త్రైలోక్యంబు సప్తమునిమండలమున్
ఘనుఁ డుత్తరించి యవ్వలఁ, దన రెడుహరిపదము నొందెఁ దద్దయుఁ బ్రీతిన్.

వ. అది మతీయు నిజకాంతిచేతం ద్రిలోకంబులం బ్రకాశింపం జేయుచు నిర్దయాగమ్యంబును శాంతులు సమదర్శనులు శుద్ధులు సర్వభూతానురంజనులు నచ్యుతభక్తబాంధవులు నయినభద్రాచారులకు సుగమ్యంబును నయి గంభీరవేగంబు ననిమిషంబు నగుజ్యోతిశ్చక్రంబు సమాహితం బై గోగణంబు మేధియందుం బోలె నెందుఁ బరిభ్రమించు చుండు నట్టియచ్యుతపదంబునుం బొంది విష్ణుపరాయణుం డైనధ్రువుండు త్రిలోకచూడామణి యై యొప్పుచుండె నప్పుడు భగవంతుం డైననారదుండు ధ్రువునిమహిమం గనుంగొని ప్రచేతస్సత్రంబునందు వీణ వాయించుచు. 379

సీ. పతియె దైవంబుగా భావంబులోపలఁ దలఁచుసునీతినందనుతపఃప్ర
భావముక్రియ ధర్మభవ్యనిష్ఠలఁ బొందఁజాలరు బ్రహ్మర్షిజనము లనిన
ఋత్త్రియకుల నెన్నఁ గా నేల యొవ్వఁడు పంచసంవత్సరప్రాయమునను
సురుచిదురుక్త్యగ్రశరభిన్నహృదయుఁ డై మదాశ్రయహితబోధమతిఁదనర్చి

తే. వనమునకు నేఁగి హరిభక్తివశతనొంది, యజితుఁ డగుహరి దనవశుఁడై చరింపఁ
జేసి వెసఁ దత్పదంబును జెందె నట్టి,హరిపదంబును బొంద నెవ్వరికిఁ దరము.

క. అని పాడె ననుచు విదురున, కనఘుఁడు మైత్రేయుఁ డనియె నంచితభక్తిన్
వినుతోద్ధామయశస్కుం, డనఁ గలయాధ్రువునిచరిత మార్యస్తుత్యా. 381

సీ. మహితసత్పురుషసమ్మతమును ధన్యంబు స్వర్గప్రదంబు యశస్కరంబు
నాయుష్కరంబుఁ బుణ్యప్రదాయకమును మంగళకర మఘమర్షణంబు
సౌమనస్యముఁ బ్రశంసాయోగ్యమును బాపహరమును ధ్రువపదప్రాపకంబు
నై యొప్పుయుపాఖ్యానంబుఁ దగ నీకు నెఱిఁగించితిని దీని నెవ్వఁడేనిఁ

తే. దివుట శ్రద్ధాగరిష్ఠుఁ డై తీర్థపాద
చరణసరసీరుహద్వయాశ్రయుఁడు నైన
భవ్యచరితు దినాంతప్రభాతవేళ
నలఘుమతిఁ బూర్ణిమావాస్యలందు మఱియు. 382

తే. ద్వాదశిని పద్మబాంధవవాసరమున, శ్రవణనక్షత్రమున దినక్షయమునందుఁ
బరఁగ సంక్రమణవ్యతీపాతలందు, సభల భక్తిని వినునట్టిసజ్జనులకు. 383

వ. క్లేశనాశంబును మహాప్రకాశంబును నైనభగవద్భక్తియు శీలాదిగుణంబులును గలుగు మఱియుఁ దేజఃకామునకుఁ దేజంబును మనఃకామునకు మనంబును నిష్కామునకుఁ దత్త్వవిజ్ఞానంబును గలుగు దీని వినిపించువారికి దేవతానుగ్రహంబు గలుగు నిట్టియుపాఖ్యానంబు నీ కెఱిఁగించితి నని మైత్రేయుండు విదురునకుఁ జెప్పినక్రమంబున శుకయోగి పరీక్షిత్తున కెఱిఁగించినతెఱంగు సూతుండు శౌనకాదులకు వినిపించి వెండియు నిట్లనియె నట్లు సెప్పినమైత్రేయునిం గని విదురుం డిట్లనియె. 384

సీ. అనఘాత్మ నారదమునిపతి ధ్రువచరిత్రము ప్రచేతసులసత్రంబునందు
నర్థిమైఁ గీర్తించె నంటి ప్రచేతసు లన నెవ్వ రెవ్వరితనయు లెట్టి
వంశజుల్ సత్ర మెవ్వలనను జేసి రధ్వరమందు నిజకులధర్మశీలు
రగుప్రచేతసులచే యజియింపఁగాఁబడె యజ్ఞపూరుషుఁ డెట్టులచ్యుతాంఘ్రి

తే. భక్తియుక్తుఁడు విదితసద్భాగవతుఁడు, దివిరి హరిపాదసేవావిధిప్రయుక్త
దేవదర్శనుఁ డగునట్టిదివ్యయోగి, నారదుం డెట్లు గొనియాడె శౌరికథలు. 385

క. నా కిపు డెఱిఁగింపుము సు,శ్లోకునిచరితామృతంబు శ్రోత్రాంజలులం
బైకొని జుఱ్ఱియుఁ దనివిం, గైకొన కున్నది మనంబు గరుణోపేతా. 386

క. అని యడిగిన విదురునిఁ గనుఁ,గొని మైత్రేయుండు వలికె గొనకొని ధ్రువుఁడుఁ
వనమునకుఁ జనిన నాతని, తనయుం డగునుత్కలుండు దళితాఘుం డై. 387

సీ. చతురుఁ డాజన్మప్రశాంతుండు నిస్సంగుఁడును సమదర్శనుండును ఘనుండు
నై యాత్మయందుఁ లోకావళి లోకంబులందు నాత్మను జూచు చనఘు మైన
యనుపమయోగక్రియాపావకాదగ్ధకర్మమలాశయకలనఁ బేర్చి
జడునికైవడిఁ జీకుచందంబునను మూఢుపగిది నున్మత్తునిభంగిఁ జెవిటి

తే. వడువునను గానఁబడుచు సర్వజ్ఞుఁడై ప్ర,శాంతకీలహుతాశనుసరణిఁ బొల్చి
సతతశాంతంబు సంచితజ్ఞానమయము, నైనబ్రహ్మస్వరూపంబు నాత్మఁ దలఁచి.

క. తనకంచె నితర మొక టెఱుఁగఁ,గనికతమున సార్వభౌమగర్విఁ బొందఁ
మనమునఁ గోరక యుండుటఁ, గని కులవృద్ధులును మంత్రిగణములు నంతన్.

వ. అతని నున్మత్తునిం గాఁ దెలిసి తదనుజుం డైనవత్సరునికిఁ బట్టంబు గట్టి రావత్సరునికి సర్వర్తి యనుభార్యయందుఁ బుష్పార్ణండును జంద్రకేతుండును నిషుం

డును నూర్జుండును వసువును జయుండును నన నార్వురుతనయులు గలిగి రందుంబుష్పార్ణుండనువానికిఁ బ్రభయు దోషయు ననునిద్దఱు భార్యలై రందుఁ బ్రభ యనుదానికిం బ్రాతర్మధ్యందినసాయంబు లనుసుత్రయంబును దోష యనుదానికిం బ్రదోషనిశీథవ్యుష్టు లనువారు ముగ్గురును బుట్టి రందు వ్యుష్టుఁ డనువానికిఁ బుష్కరిణి యనుపత్నియందు సర్వతేజుం డనుసుతుండు వుట్టె వానికి నాకూతి యనుమహిషివలనఁ జక్షుస్సంజ్ఞుం డయినమనువు జనియించె వానికి నడ్వల యనుభార్యయందుఁ బురువును గుత్సుండును త్రితుండును ద్యుమ్నుండును సత్యవంతుండును ఋతుండును వ్రతుండును నగ్నిష్టోముం డును నతిరాత్రుండఁను సుద్యుమ్నుండును శిబియును నుల్ముకుండును ననుపన్నిద్దఱు తనయులు గలిగి రందు నుల్ముకునికిఁ బుష్కరిణి యనుదానివలన నంగుండును సుమనసుండును ఖ్యాతియుఁ గ్రతువును నంగిరసుండును గయుండును ననునార్వురుగొడుకులు వుట్టి రందు నంగునికి సునీథ యనుధర్మ పత్నివలన వేనుం డనుపుత్రుం డుదయించిన. 390

మ. క్షితినాథోత్తముఁ డాత్మనందనుని దుశ్శీలంబు వీక్షించి దుఃఖితుఁ డై యొంటిగఁ దత్పురిఁ వెడలి యేఁగె వేగ మెందేనిఁ ద ద్దతి వీక్షించి మునీశ్వరుల్ గుపితులై దంభోళిసంకాశవా క్యతతిం జావ శపింప వాఁ డపుడు వీఁకం గూలె నస్మేదినిన్. 391

సీ. కైకొని యపుడు లోకం బరాజక మైనఁ బ్రజలు దస్కరపీడఁ బల్లటిల్లఁ గనుఁగొని దుఃఖించి మునులు గతాసుఁ డై పడినవేనుని వలపలిభుజంబు నర్థి మథింప నారాయణాంశంబున నాదిరా జననొప్పునట్టిపృథుఁడు జనియించె ననవుడు విని విదురుఁడు మునిఁ గనుఁగొని పలికె నోయనఘచరిత

తే. సాధువు సుశీలనిధియును సజ్జనుండు, నలఘు బ్రహ్మణ్యుఁడును నైనయట్టియంగ ధరణివిభునకు దుష్టసంతాన మెట్లు, గలిగె నయ్యంగపతి యేమి కారణమున.

వ. విమనస్కుం డగుచుఁ బురంబు విడిచె ధర్మకోవిదు లైనమునులు దండవ్రత ధరుండును రాజు నగువేనునియందు నేపాపంబు నిరూపించి బ్రహ్మదండం బొనర్చి రదియునుంగాక లోకంబున రాజులు లోకపాలతేజోధరులుఁ బ్రజాపాలనా సక్తులుఁ గావునఁ గల్మషంబు గలిగినం బ్రజలచేత నవజ్ఞార్హు లై యుందురుగా వున నావేనునిచరిత్రంబు శ్రద్ధాగరిష్ఠుండు భక్తుండు నైసనాకుం బరాపరవిద గ్రేసరుండ వయిననీ వెఱింగింప నర్హుండ వనిన మైత్రేయుం డతని కిట్లనియె.

అంగపుత్రుం డగువేనునిచరిత్రము

సీ. అనఘాత్మ రాజర్షి యైనట్టియయ్యంగమేదినివిభుఁ డశ్వమేధమఖము గావింప ఋత్విజ్ప్రకాయంబుచేత నాహూతమయ్యును సురవ్రాత ముందు నాత్మహవిర్భాగ ముంద రా కుండిన నప్పుడు ఋత్విక్కు లద్భుతంబు

నందుచు యజమానుఁ డైనయయ్యంగమహీవరుఁ జూచి రాజేంద్ర యిట్లు

తే. త్రిదశు లిదె పిల్వఁబడియు దివిరి యాత్మ
భాగములఁ బొంద రా రైరి భవ్యచరిత
యేమి హేతువొ యిది మాకు నెఱుఁగఁబడదు
కనఁగ హోమంబు దుష్టంబు గాదు మతీయు.

వ. శ్రద్ధాయుక్తులై ధృతవ్రతు లైనయీబ్రహ్మవాదులచేత సంప్రయుక్తంబు లైన యీచందస్సులు వీర్యవంతంబు లయి యున్నయవి యిందు దేవతాపరాధం బణు మాత్రంబైన నెఱుంగ మిట్టిచోటం గర్మసాక్షు లయినదేవతలు స్వకీయభాగంబు లంగీకరింప కుండుటకుఁ గతం బెయ్యదియో యనిన నయ్యంగుండు దుర్గతస్వాంతుండై తన్నిమిత్తంబు సదస్యుల నడుగం దలంచి వారలయనుమతిం బడసి నూనంబు మాని యిట్లనియె. 395

ఆ. అనఘచరితులార యీహోత్రు లయ్యు సు,పర్వగణము లాత్మభాగములను
స్వీకరింప రేను జేసినయపరాధ, మెట్టి దనిన వార లిట్లు లనిరి. 396

క. నరనాథా యిది యిప్పుడు, వొరసినదుష్కృతము గాదు పూర్వభవమునం
బరఁగినదురితం బిది యీ,దరమున నెఱిఁగింతు మింత ధన్యచరిత్రా. 397

క. నీ వింతవాఁడ వయ్యును, భూవర సంతానలాభమును బొందమి నా
దేవతలు యాగభాగము, లీవేళ భుజింప రైరి యిందుకు నీవున్. 398

తే. పుత్రకామేష్టిఁ గావించి పుత్రుఁ బడయు, మట్లొనర్చిన దేవత లాత్మభాగ
మర్థి నంగీకరింతు రయ్యజ్ఞపురుషు, హరి భజించిన సకలకార్యములుఁ గలుగు.

వ. అనిన నాతండు సంతానార్థంబు శిపివిష్టదేవతాకం బయినపురోడాశంబుచే హోమంబు గావించినం దదీయహోమకుండంబునందు హేమమాల్యాంబరాభరణుం డయినపురుషుండు హిరణ్మయపాత్రంబున స్నిగ్ధపాయసంబు గొనుచు నుదయించిన నప్పుడు విప్రానుమతంబున నారాజు దత్పాయసంబు నంజలిచే గ్రహించి సంతోషయుక్తుం డగుచు భార్య కొసంగె నంత. 400

చ. కమలదళాక్షి పాయసము గొనుక మొప్ప భుజించి భర్తృసం
గమమునఁ జేసి తత్క్షణము గర్భముఁ దాల్చి కుమారుఁ గాంచె న
క్కొమరుఁడు నంత మాతృజనకుం డగుమృత్యువుఁ బోలి తా నథ
ర్మమునఁ జరించు చుండె గుణమండన వేనుఁ డనంగ నిచ్చలున్. 401

చ. ఎనయఁగ బాల్యమందుఁ దనయీడుకుమారులఁ గ్రీడఁబోలెఁ నె
మ్మనమున భీతి లేక కృప మాలి పశుప్రకరంబు నొంచుపో
లిని నరికట్టి చంపుచును గిల్బిషలుబ్ధకవృత్తిమై శరా
సనశరముల్ ధరించి మృగజాతి నసాధుగతిఁ వధించుచున్. 402

వ. ఇట్లు మాతామహదోషంబునం బాపప్రవర్తనుండై చరియించుకొడుకుం జూచి

యంగుండు వివిధశాసనంబుల దండించియు నతనిదుశ్చేష్టితంబులు మానుపం
జాలక దుగిఖితాత్ముం డై మనంబున 403

క. అనయము నిట్టికుపుత్రునిఁ, గని పరితాపంబుఁ బొందుకంటెను ధరలో
ననపత్యుం డగు టొప్పును, వనజాక్షు భజించునట్టివాఁ డగువాఁడున్. 404

వ. అని వెండియు ని ట్లనియె. 405

సీ. జనులకు దుష్పుత్రకునిచేత నపకీర్తియు నధర్మమును సర్వజనవిరోధ
మును మనోవ్యథయును ననయంబుఁ బ్రాపించు నట్టికుపుత్రమోహంబు విడువఁ
జాలక బహుమానసంగతిఁ గను నెవ్వఁ డతనిగేహంబు దుగిఖాలయంబు
నగునని మఱియు నిట్లను మనుజుండు శోకస్థాన మగుపుత్రకతనఁ జేసి

తే. యనుపయుక్లేశభాజనం బయినగృహము
విడుచుఁ గావున నిట్టివివేకహీనుఁ
డగుకుపుత్రు సుపుత్రుఁగా నాత్మఁ దలఁతు
ననుచు నారాజు బహుదుగిఖితాత్ముఁ డగుచు. 406

క. తగుసుమనోహ్వరోదయ, మగుగృహమును బ్రజల నిద్రనందినభార్యన్
దిగవిడిచి యొక్కఁడేనిని, జగతీశుఁడు సనె నిశీథసమయమునందున్. 407

వ. అంతఁ దదవృత్తాంతం బంతయు సుహృద్బాంధవపురోహితామాత్యప్రభృతు
లయినప్రజ లెఱిఁగి దుగిఖించుచున్నసమయంబున భూమియం దెల్లయెడలఁ
దదన్వేషణం బాచరించి గూఢుం డయినపరమపురుషునిం గాన లేనియోగి
చందంబున నారాజుం బొడగాన లేక విఫలోద్యోగు లయి మగిడి పురంబునకు
వచ్చిరి తదనంతరంబ. 408

సీ. సమధికబ్రహ్మనిష్ఠాతిగరిష్ఠు లౌభృగ్వాదిమానీంద్రబృంద మపుడు
లోకావనై కావలోకనోత్సుకు లైనజనులు స్వరక్షకజనవిభుండు
లేమిఁ బశుప్రాయు లై మెలంగుటఁ గని యంత వేనునిమాత యగుసునీథ
యనుమతి నఖలప్రజావళి కప్రియుం డైన నవ్వేనుఁ బట్టాభిషిక్తుఁ

తే. జేసి రంతట మహితోగ్రశాసనుఁ డగు, వేనుఁ బట్టంబు గట్టుట విని సమస్త
తస్కరులు సర్వభీతిచేఁ దలఁగుమూషకములకైవడి నడఁగిరి గహనములను. 410

వ. అంత నతండు. 410

చ. పరువడి నష్టలోకపరిపాలకముఖ్యవిభూతియుక్తుఁ డై
పరఁగి నృపాసనంబున విభాసితుఁ డౌట స్వభావసిద్ధ మై
వటిలుమహావలేపమున వారక సంతత మానసీయస
త్పురుషులనెల్ల నెందుఁ బరిభూతులఁ జేయుచునుండె నిచ్చలున్. 411

చ. మఱియు నతండు భూగగనమార్గములం దొకవేళ నొక్కఁడే
యరదము నెక్కి క్రుమ్మరు నిరంకుశవృత్తిఁ జరించు మత్తసిం

ధురవిభుపోల్కి సత్పురుషదూషితవర్తన నొప్పుచుఁ నిరం
తరసుజనాపరాధకృతితత్పరమానసుఁ డై క్రమంబునన్. 412

క. దివ్యులు వెఱఁగందఁగఁ బృ,థ్వీవ్యోమము లగల భేరి వ్రేయించె 'నయ
ష్టవ్య మదాతవ్య మహో,తవ్యం విప్ర' యనుచు నుదాత్తధ్వనులన్. 413

క. అని యిట్టులు భేరీరవ,మునఁ జేసి సమస్తధర్మములు వారింపఁ
మును లవినీతుం డగువే,నునిదుశ్చరితంబు జనమనోభయ మగుటన్. 414

తే. కని కృపాయత్తు లగుచు ని ట్లనిరి యిట్టి
రాజచోరభయంబు లీభూజనులను
బలసి యిరువంకలను బాధపఱుపఁ జొచ్చె
దారువందల వహ్నిచందమునఁ బెలుచ. 415

చ. అరయ నరాజకం బగుమహాభయమున్ దొలఁగింపఁగోరి యి
ట్లెఱుఁగక యీయనర్హుని మహీపతిఁ జేసినయట్టిదోషమున్
బరువడిఁ జెందె దుర్ధరసపానమునం బరివృద్ధి నొందున
య్యురగముభీతి పోషకుని నొందినరీతి ననర్థహేతు వై. 416

వ. అదియునుం గాక. 417

క. మనుకొని సునీథగర్భం,బున జనియించియు స్వభావమున దుర్జనుఁడై
యెనయఁ బ్రజాపాలనమున,కును బొల్పుడి ప్రజల మన్నిగొనఁ జొచ్చెఁ గడే. 418

వ. అది గాన యీవేనుండు పూర్వంబున జ్ఞానసంపన్నులచేత రాజుగాఁ జేయం
బడియెఁ గావున నిట్టివాని మన మందఱమును గూడి ప్రార్థింతము లోకరక్ష
ణార్థంబగుటఁ దద్దోషంబు మనల స్పృశింపదు సమీచీనోక్తులఁ జేసి వీని నను
నయింప వానిగ్రహింపకుండెనేని మున్న లోకధిక్కారాగ్నిసందగ్ధుం డగువీని
మనతేజోమహాగ్నిచేత భస్మీభూతుం జేయుద మని యాలోచించి గూఢ
మన్యు లగుచు వేనునిం గదియం జని యతని కిట్లనిరి. 419

క. నరపాలక నీ కాయువు, సిరియును బలమును యశంబుఁ జేకుఱు వృద్ధిం
బొరయుడు గా కనుచు మనో,హరముగ నాశీర్వదించి యతివినయమునన్. 420

వ. ఇట్లనిరి నరేంద్రా యే మొక్కటి విన్నవించెద మవధరింపుము పురుషులకు
వాఙ్మనఃకాయవృత్తులవలన నాచరించుధర్మంబు సమస్తలోకంబులను విశో
కంబులం జేయు నసంగు లయినవారికి మోక్షంబు నిచ్చు నట్టిధర్మంబు ప్రజలకు
క్షేమకారణంబు గావున నీయందుఁ జెడ కుండుంగాక యని పలికి మఱియు
ధర్మంబు నాశంబు నొందిన నైశ్వర్యంబుచే రాజు విడువంబడు నని చెప్పి
వెండియు నిట్లనిరి దుష్టచిత్తు లగునమాత్యులవలనను దస్కరులవలనను బ్రజలు
నాశంబునొందకుండ రక్షించుచు యథాన్యాయంబుగ వారలచేఁ గరంబు
గొనుచు నుండుమహీపతి యిహపరసౌఖ్యంబుల నందు నదియునుం గాక

యెవ్వనిరాష్ట్రంబున నేపురంబున యజ్ఞేశ్వరుం డయినపురుషోత్తముండు నిజ
వర్ణాశ్రమోచితం బయినధర్మంబు గలవారిచేత యజింపంబడు నట్టినిజశాసన
వర్తి యగురాజువలన సర్వభూతభావనుండును మహాభాగుండును భగవంతుం
డును నగుసర్వేశ్వరుండు సంతుష్టుం డగు నట్టిసకలజగదీశ్వరుం డైనసర్వేశ్వ
రుండు సంతోషించినరాష్ట్రాధిపతికి సర్వసౌఖ్యంబులుఁ బ్రాపించు లోకపాలకు
లగువారు సర్వేశ్వరునికొఱకు బలిప్రదానంబులు సేయుదురు సమస్తలోక
దేవతాయజ్ఞాదిసంగ్రహుండును వేదమయుండును ద్రవ్యమయుండును దపో
మయుండును నగునారాయణుని విచిత్రంబు లైనయజ్ఞంబులచేత యజనంబు
సేసిన నీకు నభయం బగుమోక్షంబునుం గలుగుం గావున నీరాజ్యంబున
మఖంబులు సేయు మని యాజ్ఞాపింపుము నీదేశంబునఁ జేయంబడినయజ్ఞంబుల
చేత హరికళాయుక్తంబు లగు దేవగణంబులు స్విష్టంబులై తుష్టంబు లగుచు
భవదీయవాంఛితార్థంబుల నిత్తురు గావున దేవతాతిరస్కారంబు నీకు
యుక్తంబు గాదు వేదచోదితంబు లగుధర్మబులం దాసక్తుండవు గ మ్మనిన
వేనుం డి ట్లనియె. 421

క. మునులార మీర లిప్పుడు, నను నీగతిఁ బడుచుఁదనమునం బలికితి రై
నను నది యధర్మ మందుల, నెనయఁగ ధర్మ మనఁ గలచె యెచ్చట నైనన్. 423

వ. అదియునుం గాక. 423

చ. ఎనయఁగ జారకామిని నిజేశుని మ్రుచ్చిలి జారపూరుషుం
దనపతిఁ గాఁ దలంచుగతిఁ దద్దయు మూఢమనస్కు లై తన
ర్చిననరపాలరూపము ధరించినయీశ్వరు న న్నెఱుంగ క
న్యుని భజియింప మీ రిహపరోన్నతసౌఖ్యము లంద రెన్నఁడున్. 424

వ. అని మఱియు ని ట్లనియె యజ్ఞపురుషుం డన నెవ్వం డెవ్వనియందు మీకు
భక్తిస్నేహంబు లుదయించె భర్తృస్నేహవిదూర లైనకుయోషిద్గణంబులు
జారునందుఁ జేయుభక్తిచందంబునఁ బలికెద రదియునుం గాక. 425

క. హరి హర హిరణ్యగర్భ, స్వరధీశ్వర వహ్ని శమన జలధిపతి మరు
న్నరవాహన శశిభూ రవి, సురముఖ్యులు నృపశరీరసూచకు లగుటన్. 426

క. పరికించి నను భజింపుఁడు. ధరణీశుఁడు సర్వదేవతామయుఁ డగు మ
త్పర మొడఁగుఁగుడు నాకంబెను,బురుషుఁడు మఱి యెవ్వఁ డగ్రపూజార్హుఁ డిలన్.

వ. అది గాన మీరు నాయందు బలివిధానంబులు సేయుం డని పాపకర్ముండు నస
త్పరివర్తకుండు నష్టమంగళుండు విపరీతజ్ఞానుండు నగువేనుండు పండితమాని
యగుచుం బలికి మునులవచనంబులు నిరాకరించి యూరకున్న నమ్మునులు భగ్న
మనోరథులై తమలో నిట్లని రీదారుణకర్ముం డయినపాతకుండు హతుం డగుం
గాక వీఁడు జీవించెనేని వీనిచేత నీజగంబులు భస్మంబులు గాఁగల విడి నిశ్చి
తంబు దుర్వృత్తుం డగువీఁడు మహారాజసింహాసనంబున కర్హుండు గాఁడు వీఁడు

ము న్నే సర్వేశ్వరు ననుగ్రహంబున నిట్టివిభూతియుక్తుం డయ్యె నట్టియజ్ఞపతి యైనశ్రీవిష్ణుని నిందించు చున్నవాఁడు గావున నిర్లజ్జుం డైహనరినిందకుని హాననంబు సేయవలయు ననిమును లుద్యోగించి యాత్మప్రకాశితం బైనక్రోధంబునంజేసి హుంకారమాత్రంబున నాయీశ్వరనిందావంతుం డగువేనునిం బొలియించి రంత. 428

క. అరసి సునీథయు శోకా,తుర యై తనసుతుఁడు దనువుఁ దొఱఁగినఁ దదనం
తరమునను యోగశక్తిం, బరువడి నిజతనయుతనువుఁ బరిపాలించెన్. 429

వ. అంత నొక్కనాఁడు. 430

సీ. మునివరేణ్యులు భక్తిదనర సరస్వతీసలిలంబులను గృతస్నాను లగుచు
మునుకొని తత్తీరమున నగ్ని హోత్రముల్ విలసిల్ల నియతిఁ గావించి యచటఁ
దవిలి సత్పురుషకథావినోదంబులు సలుపుచు నుండంగ సకలలోక
భయదంబు లగుమహోత్పాతముల్ దోఁచిన మసలి లోకంబు లమంగళములు

తే వొరయ కుండెడుఁగా కని బుద్ధిలోనఁ
దలఁచు చుండఁగఁ బెలుచ నుదగ్ర మగుచు
సర్వదిశలను బాంసువర్షంబు గురిసెఁ
దస్కరులు సర్వజనులవిత్తములు గొనిరి. 431

వ. ఇట్టిలోకోపద్రవం బెటింగి జననాథుం డపరతుం డగుటంజేసి జనపదంబు లరాజకంబు లై యన్యోన్యహింసల నొందుచుం దస్కరబాధితంబు లగుచు నుండుట యెఱింగియుఁ దన్నివారణంబునకు సమర్థులయ్యును జోరాదిబాధలం గనుంగొనుచు మునులు వారింపక యుండిరి మఱియు సమదర్శనుండు శాంతుండు మననశీలుండు నగుబ్రాహ్మణుండు దీనుల నుపేక్షించిన నతనితపంబు భిన్నభాండగతం బయినక్షీరంబుచందంబున క్షీయించుం గావున నంగవసుధాధీశవంశోద్భవులు హరిపదాశ్రయు లగుటంజేసియు నమోఘసత్త్వనిష్ఠు లగుటం జేసియు వీరలవంశంబు విచ్ఛిత్తి నొందింప ననర్హాంబు గాన స్థాపనీయం బగు నని నిశ్చయించి మృతుం డైనవేనునికళేబరంబు డగ్గఱి వచ్చి తదూరుమథనంబు గావింప నందు. 432

సీ. ఘనకాకకృష్ణసంకాశవర్ణుండును హ్రస్వావయవుఁడు మహాహనుండు
హ్రస్వబాహుండును హ్రస్వపాదుండును నిమ్ననాసాగ్రుండు నెఱియురక్త
నయనుండుఁ దామ్రవర్ణశ్మశ్రుకేశుండు నతిదీనవదనుండు నైనయట్టి
యొక్కనిషాదకుం డుదయించి యేమిసేయుదు నని పలుకుచు నున్నఁ జూచి

తే. వరమునులు నిషీద యనుచుఁ బలుకుటయును
దాన వాఁడు నిషాదాభిధానుఁ డయ్యె
నతనివంశ్యులు గిరికాననాళి వేను

కల్మషముఁ దెల్పుచుండిరి కడఁక మఱీయు. 433

క. కని వారసపత్న్యం డగు, మనుజేంద్రునిబాహు లంత మథియించిన నం
దనుఁ బగునొకమిథునము, జనియించెను సకలజనులు సమ్మదమందన్. 434

వ. అందు లోకరక్షణార్థంబుగా నారాయణాంశంబున నొక్కపురుషుండును హరికి నితాన్యనపాయిని యయి లక్ష్మీకళాకలిత యై గుణంబు లనుభూషణంబులకు నలంకారప్రదాత్రియు నగుకామినియు జనియించె నందుఁ బృథుశ్రవుండును పృథుయశుండు నగుట నతండు పృథుచక్రవర్తి యనుపేరం బ్రసిద్ధుం డయ్యె నయ్యంగనయు నర్చి యనునామంబునం దనరుచు నతని వరియించె నాసమ యంబున. 435

సీ. అందంద కురియించి రమరులు మునినాథవితతి మోదం బంద విరులవానఁ
బరమానుర క్తి శుంభల్లీలఁ జూపట్టె సురపతివీట నచ్చరలయాట
కర్ణరసాయనక్రమమున వీతెంచెఁ బఱి పై నతేటకిన్నరులపాట
యనిమిషకరఘాతం బై ఘాలఁ జెలఁగెను విభవోత్సవంబు దుందుభిరవంబు

తే. మునినుతి సెలంగె శిఖి గుండముల వెలింగె, నంత నచటికి సరసీరుహాసనుండు
గరుడగంధర్వకిన్నరగణముతోడ, నర్థిఁ జనుదెంచె సమ్మోద మతిశయిల్ల. 436

వ. అంత. 437

కవిరాజవిరాజితము. అరయఁగ వైన్యనిదక్షిణహస్తముసం దె రమారమణీయమనో
హరలలితాయుధచిహ్నము లంఘ్రిలయందు సమగ్ర హాలాంకుశభా
స్వరకులిశధ్వజచాపసరోరుహశంఖవిరాజిత రేఖలు వి
స్ఫురగతి నొప్పఁ బితామహముఖ్యులు చూచి సవిస్మయు లైరి తగన్. 438

వ. ఇతండు నారాయణాంశసంభూతుండు నితనియంగన రమాంశసంభూతయుం గా
నోపు నని తలంచి యయ్యవసరంబున బ్రహ్మవాదు లగుబ్రాహ్మణో త్తము
లతనికి విధ్యుక్తప్రకారంబున రాజ్యాభిషేకంబు గావించిరి తదనంతరంబ. 439

క. సరిదంభోనిధిఖగమృగ, ధరణీసుర పర్వ్మపర్వత ప్రముఖము లై
పరఁగినభూతశ్రేణులు, నరవరునకుఁ దగ నుపాయనము లిచ్చె నొగిన్. 440

తే. సమధికఖ్యాతి నాపృథుచక్రవర్తి, దేవి యగునర్చితోఁ గూడ దివ్యవస్త్ర
గంధమాల్యవిభూషణకలితుఁ డగుచు, బావకుఁడుంబోలె సత్ప్రభాభాసియయ్యె.

సీ. రాజరాజాపృథురాజుకు హేమమయం బైనవీరవరాసనంబు
జలపతి జలకణస్రావకం బగుపూర్ణచంద్రసన్నిభసితచ్ఛత్త్రము మఱి
పవమానుఁ డమలశోభన మగువాలవ్యజనసమంచితసితచామరములు
ధర్తుండు నిర్మలోద్యత్కీర్తిమయ మగుమహనీయనవపుష్పమాలికయును

తే. జంభవైరి కిరీటంబు శమనుఁ డఖిల, జననియామకదండంబు జలజభవుఁడు
నిగమమయకవచంబు వాణీలలామ, స్వచ్ఛ మగునవ్యహార మొసఁగిరి మఱీయు.

సీ. దామోదరుండు సుదర్శనచక్రంబు నవ్యాహతైశ్వర్య మబ్జపాణి
చంద్రార్ధధరుఁ డర్ధచంద్రరేఖాంకితకమనీయకోశపంకలితఖడ్గ
మంబిక శతచంద్ర మనుఫలకముఁ జంద్రుఁ డమృతమయశ్వేతహయచయంబుఁ
ద్వష్ట రూపాశ్రయోదాత్తరథంబును భానుండు ఘృణిమయబాణములును

తే. శిఖియు నజగోవిషాణసంచితమహాజ, గవమనం దగుచాపంబు నవనిదేవి
యోగమయ మైనపాదుకాయుగము గగన,చరులు గీతంబు లిచ్చిరి సంతసమున.

వ. వెండియుం బ్రతిదివసంబు నాకాశంబు పుష్పంబులు గురియింప మహర్షులు సత్యంబు లైనయాశీర్వచనంబులు సలుప సముద్రుండు శంఖంబును నదంబులు పర్వతంబులు నదులును రథమార్గంబు నొసంగెఁ దదనంతరంబ సూతమాగధ వందిజనంబులు దన్ను నుతియించినం బ్రతాపశాలి యగునవైన్యుండు మంద స్మితసుందరవదనారవిందుం డై చతురవచనుం డగుచు మేఘగంభీరభాషణం బుల వారల కిట్లనియె. 444

సీ. వందిమాగధసూతవరులార నాయందుఁ గమనీయగుణములు గలిగెనేని
నర్హంబు నుతిసేయ నవి లేవు నాయందు నది గాన మీనుతి వ్యర్థ మయ్యె
నిటమీఁద గుణముల నేపారి యుండిన నపుడు నుతించెద మంటి రేని
సభ్యనియుక్తు లై చతురత నుత్తమశ్లోకునిగుణము లస్తోకభూప్ర

తే. సిద్ధములు గాన సన్నుతి సేయుఁ డజుని, నతనిబహువిధభావంబు లభినుతింప
నలవి గాకయె యుండుదు రదియుఁగాక, చతురమతులార మాగధజనములార.

వ. మతియు మహాత్ములగుణంబులు దనయందు సంభావితంబులు సేయ సామర్థ్యం బులు గలిగిన నందు మహాత్ములగుణంబులు ప్రసిద్ధంబులు గావునం దత్సమం బుగా నెట్లు నుతింప వచ్చు నెవ్వండే నొకండు శాస్త్రాభ్యాసంబునం దనకు విద్యాతపోయోగగుణంబులు గలుగు నని పలికిన వానిం జూచి సభ్యులు పరిహ సింతు రది కుమతి యగువాఁ డెఱుంగం డదియునుం గాక. 446

క. అతివిశ్రుతులు సులజ్జా,న్వితులు మహోదారు లధికనిర్మలు లాత్మ
స్తుతిపరనిందల దోషము, లతిహేయము లని తలంతు రాత్మల నెపుడున్. 447

క. వందిజనంబులు లోకము, లందు నవిదితవరకర్మ లగుభూపతులక్
నందించు టపశ్యం బై,నం దగదు నుతింప శిశుజనంబులపగిదిన్. 448

క. అని సూతవందిమాగధ, జను లానరనాయకునివచనములు వినియుక్
మునిచోదితు లై క్రమ్మఱి, ననురాగము లుప్పతిల్ల నమ్మనుజేంద్రున్. 449

వ. అమృతోపమానంబు లయిన మధురవాక్యంబుల ని ట్లనిరి. 450

క. వేనాంగసంభవుండవు, శ్రీనాథకళాంశజుండవు చిరతరగుణస
మ్మానార్హాండ వతర్కిత, మైనభవన్మహిమఁ బొగడ నలవియె మాకున్. 451

క. అని వెండియు ని ట్లని వై,నను నొకమార్గంబు గలదు నందింప భవ

ద్ధనచరితామృతపానం, బునఁజేసియు మునులవచనములఁజేసి తగన్. 452

వ. శ్లాఘ్యంబు లైనభవదీయచరిత్రంబుల స్తుతియించెద మని యిట్లనిరి. 453

సీ. ఈవైన్యుఁ డఖిలలోకావలి ధర్మానువర్తనముల నెప్పు వఱిఁగ జేసి
ఘనధర్మమార్గవర్తనులలో ధన్యుఁ డై ధర్మ సేతువుఁ బ్రీతిఁ దగిలి ప్రోచు
ధరను శాత్రవులను దండించు నష్టదిక్పాలకమూర్తిసంకలితుఁ డగుచు
నయ్యయికాలంబులందు భాషణదానములఁ బ్రజారంజనములఁ దనర్చు

తే. సవనసద్వృష్టికరణాదిసక్తుఁ డగుట
నుభయలోకంబులకుఁ బ్రీతి నొదవఁ జేయు
న్యాయమార్గంబునను భూజనాళిధనముఁ
బుచ్చుకొను నిచ్చు సూర్యుఁడుంబోలె నితఁడు. 454

వ. మఱియును. 455

సీ. సర్వభూతములకు సముఁడును బర్యతిక్రమమున లోకాపరాధములను
నతికాంతిసంయుక్తుఁ డై సహించుచు నార్తు లగువారియెడఁ గృపాయత్తుఁడగుచు
నరరూపధారి యౌహరిమూర్తి గావున నింద్రుండు వర్షించి యెల్లప్రజల
రక్షించుగతిఁ దాను రక్షించు నమృతాంశుసన్నిభవదనాబ్జసస్మితాను

తే. రాగమిళితావలోకనరాజిఁ జేసి, సకలజనులకు సంప్రీతి సంభవింపఁ
జేయు సంతతమును గూఢచిత్తుఁ డగుచు, శత్రువరుల కసాధ్యుఁ డై సంచరించు.

వ. అనివెండియు బ్రవేశనిర్గమశూన్యమార్గనిరూఢకార్యుండును నపరిమితమహత్త్వా
దిగుణగణైకధామముండును సముద్రనిభంగి గంభీరచిత్తుండును సుగుప్తవిత్తుం
డును వరుణుండునుంబోలె సంవృతాత్ముండును శాత్రవాసహ్యప్రతాపయుక్తుం
డును దురాసదుండును సమీపవర్తి యయ్యును దూరస్థునిభంగి వర్తించుచు
వేనారణిజనితహుతాశనుండు గావునహుతాశనుచందంబుననన్య దుస్సహర్షనుం
డునునై చారులవలన సకలప్రాణి బాహ్యాభ్యంతరకర్మంబులం దెలియుచు నేహా
థారులకు నాత్మభూతుం డై సూత్రాత్మకుం డైనవాయువుభంగి వర్తించుచు
నాత్మస్తుతినిందలవలన నుదాసీనుం డగుచుం ధర్మపథంబున వర్తించుచు నాత్మీయ
సుహృద్బంధువులవలనం దప్పుగలిగినను దండించుచు నాత్మశత్రువులనైన నదం
డ్యుల దండింపక ధర్మమార్గగతుం డగుచుఁ దనయాజ్ఞాచక్రం బప్రతిహతం
బగుచు మానసాచలపర్యంతంబు వర్తింప సూర్యుండు నిజకిరణంబులచేత నెంత
పర్యంతంబు భూమిం బ్రకాశింపంజేయు నంతపర్యంతంబు నిజగుణంబులచేత
లోకంబుల రంజిల్లంజేయు నదియునుం గాక ప్రకృతిరంజకంబు లైనగుణంబుల
చేత దృఢవ్రతుండును సత్యసంధుండును బ్రహ్మణ్యుండును సర్వభూతశరణ్యుం
డును వృద్ధసేవకుండును మానప్రదుండును దీనవత్సలుండును బరవనితామాతృ
భావనుండును దనపత్ని నర్ధశరీరంబుగాఁ దలంచువాఁడును నగుచుం బ్రజల

యెడఁ దండ్రివలెఁ బ్రీతి సేయుచు రక్షించు చుండు మతీయును. 457

సీ. తలపోయ బ్రహ్మవిద్యానిష్ఠజనముల కనయంబుఁ గింకరుం డైనవాఁడు
నఖిలశరీరగుఁ డాప్తసుహృజ్జనతానందకరుఁ డన నలరువాఁడు
సంసారఘనకర్మసంగహీనులయందు సంగసంప్రీతుఁ డై జరగువాఁడు
దుర్మార్గమనుజసంమోహంబుఁకు నుగ్రదండధరుం డనఁ దనరువాఁడు

తే. బ్రకృతిపురుషావేశుఁ డై పరఁగువాఁడు
భగవదవతారయుక్తుఁ డై నెగడువాఁడు
నగుచు వర్తించు సమ్మోద మతిశయిల్ల
జారుతరమూర్తి యీరాజచక్రవర్తి. 458

వ. మతీయుం ద్రక్షీశుండుఁ గూటస్థుండుఁ బరమాత్మయు బ్రహ్మకళారూపుండు
నగు వాఁడును నై యుదయించెం గావున నితనియందు నవిద్యారచితం
బైనభేదంబు నిరర్థం బగు నని పెద్ద లగువారలు చూతురు మతీయును. 459

సి. ఉదయాద్రిపర్యంత మూర్వీతలం బేకవీరుఁ డై రక్షించి వెలయునీతఁ
డొకనాఁడు విజయయాత్రోత్సవం బేపార సన్నద్ధుఁ డై మణిస్యందనంబు
నెక్కి చాపముఁ బూని దిక్కుల సూర్యునిపగిదిని శత్రుభూపాలతమము
విరియింతు నని చాల వెలుఁ గొందుచును ధరాచక్రప్రదక్షిణశాలి యగుచుఁ

తే. దిరుగునెడ సర్వదిక్పాలవరసమేత, పార్థివోత్తమనికర ముపాయనంబు
లిచ్చి తనుఁ జక్రపాణినినెనయునాది,ధరణివిభుఁ డని నుతియించి తలఁతు రెదల.

క. ఈనృపతి ధరాచక్రము, ధేనువుగాఁ జేసి పిదుకు ధృతి నఖిలపదా
ర్థానీకము విబుధులు స,న్మానింపఁగఁ బ్రజకు జీవనప్రదుఁ డగుచున్. 461

చ. అమరవరేణ్యుఁ బోలి యనయంబు నితండును గోత్రభేదన
త్వమునఁ జెలంగుఁ దా నజగవప్రదరాసనశింజినీనినా
దమున విరోధిభూపతులు దల్లడ మంద నసహ్యసింహవి
క్రమమున సంచరించు ననిఁ కౌతుక మొప్పఁగఁ బల్కఁ వెండియున్. 462

వ. ఇట్లునిరి. 463

చ. సకలజగన్నుతుం డితఁడు చారుయశోనిధి యశ్వమేధముల్
ప్రకటముగా శతంబు దగఁ బావన మైనసరస్వతీతటీ
నికటధరిత్రిఁ జేయుతఱి నేర్పున నంతిమయాగమందుఁ గొం
జక మఖసాధనాశ్వమును జంభవిరోధి హరించు నుద్ధతిన్. 464

సీ. ఒకనాఁడు నిజమందిరోపాంతవనముకుఁ జని యందు సద్గుణశాలి యైన
ఘునుని సనత్కుమారునిఁ గాంచి యమ్మునివరు బ్రహ్మతనయుఁగానెఱిఁగి భక్తిఁ
బూజించి విజ్ఞానమును బొందు నచ్చట బ్రహ్మవేత్తలు మునిప్రవరునలన
మానితలబ్ధవిజ్ఞాను లై వర్తింతు రిమ్మహారాజు మహీతలంబు

తే. నందు విశ్రుతవిక్రముఁ డగుచు మిగులఁ, దనకథావళి భూప్రజాతతి నుతింప
నక్కడక్కడవినుచు శౌర్యమున నఖిల,దిక్కులనుగెల్చి వర్తించు ధీరయశుఁడు.

వ. ఇట్లు పాటితవిరోధిమనశ్శల్యుండు సురాసురజేగీయమానవిజవైభవుండు నై ధరాచక్రంబున కీతండు రా జయ్యెడి నని యవ్విధంబున స్తోత్రంబు సేసిన వందిమాగధసూతజనంబులఁ బృథుచక్రవర్తి పూజించి మఱియుం బ్రాహ్మణ భృత్యానూత్యపురోహితపౌరజానపదత్తైలికతాంబూలిక నియోజ్యప్రముఖా శేషజనంబులం దత్తదుచితక్రియలం బూజించె నని మైత్రేయుండు సెప్పిన విని విదురుం డి ట్లనియె. 466

పృథుచక్రవర్తి గోరూపిణి యగుభూమివలన నోషధులఁ బిదుకుట

సీ. ఏమినిమిత్తమై భూమి గోరూపిణి యయ్యె దానికి వత్స మయ్యె నెద్ది
గొనఁగొని దోహనమునకు నర్హం బైనపాత్ర మెయ్యది దలఁపంగ దోగ్ధ
యైనయాపృథు వేపదార్థముల్ పిదికెను బరికింప నవని స్వభావమునను
విషమ మై యుండియు వెలయంగ నేరీతి సమఁగతిఁ జెందెను జంభవైరి

తే. క్రతుహాయంబును గొని పోవఁ గార్య మెద్ది
ధీరనిధి యాతఁడు సనత్కుమారువలనఁ
గలితవిజ్ఞానుఁ డగుచు నేగతినిఁ బొందె
ననఘచారిత్ర మైత్రేయ యదియుఁ గాక. 467

వ. మఱియుఁ బరబ్రహ్మంబును భగవంతుండును పుణ్యశ్రవణకీర్తనుండును సర్వనియామకుండును నగుకృష్ణునియవతారాంతరాశ్రయం బగుదివ్యకథలను భగవంతుం డైనపుండరీకాక్షుండు పృథ్వవతారంబు ధరియించి గోరూపిణి యగుపృథివిం బిదికినది మొద లగుకథ లన్నియు నీకు సధోక్షజునకు దాసుండ నయిననాకు నెఱింగింపు మనిన వాసుదేవకథాసంప్రీతచేతస్కుం డగువిదురుం బ్రశంసించి మైత్రేయుం డి ట్లనియె నట్లు బ్రాహ్మణజనంబులచేత రాజ్యంబునం దభిషిక్తుం డగుచు సకలప్రజాపాలననియుక్తుం డై పృథువు రాజ్యంబు సేయుచుండుసంత నీరస యగుధరిత్రియం దన్నరహితు లగుచుం బ్రజలు క్షుత్పీడాక్షీణదేహు లై వైన్యునిం జూచి యి ట్లనిరి. 468

క. అరయఁగ నేము బుభుక్షా, పరిపీడం బడితి మయ్య పైకొని తరుకో
టరజనితవహ్ని చేతను, దరికొనువృక్షములుఁబోలె ధరణీనాథా 469

క. శరణశరణ్యుఁడ వగునిను, శరణము వేఁడెదము మాకు సత్కృప నన్నం
బరసి కృప సేసి ప్రోవుము, నరనాయక యనుచుఁ బ్రజలు నతు లై పలుకన్.

క. విని దానికి సదుపాయము, జననాయకుఁ డాత్మఁ దలఁచి సక్రోధుం డై
ధనువున బాణముఁ దొడిగెను, ఘనరౌద్రుం డైనత్రిపురఘస్మరుపగిదిన్. 471

వ. ఇట్లు దొడిగిన. 472

క. మహిపతి నప్పుడు గనుఁగొని, మహి గోరూపమునఁ గంప్యమానయు నగుచుం
గుహకుం డగులుబ్ధకుఁ గని, గహనంబునఁ బాఱుహరిణికైవడిఁ బాఱెన్. 473

వ. ఇట్లు ధరణి వాఱిన నతండు కుపితారుణేక్షణుం డై వెంటం దగిలి దిక్కులను విదిక్కులను భూభాగనభోభాగంబుల నెక్కడఁ జనియెు నక్కడికి వెనుతగిలి యుద్యతాయుధుం డై చనుచుండ నవైన్యునిం గని మృత్యుగ్రస్తు లగు ప్రజలచందంబున ననన్యశరణ్య యై యతిభయంబునం బరితప్యమానహృదయ యగుచు వైన్యా ధర్మవత్సలుండవును నాపన్నరక్షకుండవును సుహృత్తుండవును సకలప్రాణిపరిపాలనావస్థితుండవును నయిననీ వీదీనయుం బాపరహితయుం గామినియు నగునన్ను వధియింపం బూని యేల వెనుతగులుచున్నవాఁడవు ధర్మతత్త్వం బెఱుంగువారు సతీజనంబులు గృతాపరాధ లైనం దీనవత్సలతం జేసి వధింప రని పలికి మఱియు నాధరణీదేవి పృథుచక్రవర్తి కిట్లనియె. 474

క. జననాథచంద్ర యీభూ,జనకోటికి యానపాత్ర సదృశస్థితితో
ఘనదృఢశరీర యగునే, ననయము నాధారభూత నగుచుఁ జరింతున్. 475

తే. ఇట్టి నన్నుఁ గృపామతి యెడలి యిటు వి
పాటనము సేసి త్రుంచెదు ప్రజలు నీట
మునుఁగ కుండంగ నేరితి ననఘచరిత
యరసి రక్షింతు వన నతం డవని కనియె. 476

వ. ధరిత్రి మదీయాజ్ఞోల్లంఘనంబు సేయు చున్న దాన వదియునుం గాక నీవు యజ్ఞం బులందు హవిర్భాగంబుల ననుభవించుచు ధాన్యాదికంబుల విస్తరింపం జేయక గోరూపంబు ధరియించి యనయంబుఁ దృణభక్షణంబు సేయుచుఁ బాలం బిదు కక నీయంద యడంచికొంటివి నీయందున్న యోషధీబీజంబులు బ్రహ్మచేతం బూర్వంబునందె కల్పింపంబడినయవి వానిని నీదేహంబునంద యడంచికొని యిప్పు డీయక మూఢహృదయవు మందమతివియు నై యపరాధంబు సేసిన దురాత్తురాల వగునిను నాబాణంబుచే జర్జరీభూతశరీరంజేసి వధియించి నీ మేని మాంసంబునం జేసి క్షుద్బాధితులు దీనులు నగునీప్రజలయార్తినివారించెద నీవు కామిని నంటివి స్త్రీపురుషనపుంసకులలో నెవ్వరేని భూతదయ లేక స్వమాత్ర పోషకు లగుచు నిరనుక్రోశంబుగ భూతద్రోహులై వర్తింతురు వారిని రాజు లు వధించినఁ వధంబు గాదు గాన దానఁ బాపంబు వొరయదు నీవు కామిని వైనను దుర్మదవు స్తబ్ధవు నగుచు నాయాగోరూపంబునం బాఱి పోవుచున్న నిన్నుఁ దిలలంతలఖండంబులుసేసి నాయోగమహిమం బ్రాణికోటి నుద్ధరించెద ననిపలికి రోషభీషణాకారంబు ధరియించి దండధరునివడువున వర్తించుపృథునిం జూచి వడంకుచు మేదిని ప్రాంజలి యై యిట్లని నుతియింపం దొడంగె. 477

క. ఓనాథ పరమపురుషుఁడ, వై నిజమాయాగుణంబు లండినకతనఁ

నానావిధదేహములం, బూనుదు సగుణుండ వగుచు బుధనుతచరితా. 478

వ. అట్టి నీవు. 479

క. నను సకలజీవతతికిని, నీ వాధారభూతముగ నిర్మింపన్
విను నాయందుఁ జతుర్విధ,ఘనభూతవిసర్గ మర్థిఁ గైకొన వలసెన్. 480

వ. అ ట్లయి యుండ. 481

క. నను సుద్యతాయుధుఁడ వై, మనుజేంద్ర వధింపఁ బూని మసలెదు నీకం
చెను నన్యుని నెవ్వని నే, ఘనముగ శరణంబు సొత్తు గరుణా భరణా. 482

వ. అదియునుంగాక. 483

సీ. అనఘ స్వకీయంబు నై యతర్కితము నై మహిమ నొప్పినభవన్మాయచేత
సకలచరాచరసర్గంబు నిర్మించి ధర్మార్థపరుఁడ వై తనరు దీశ
నీవిక్రమము నవనీరజలోచన సకలలోకులకు దుర్జయము దలఁపఁ
దగు నట్టినీవు స్వతంత్రుఁడ వగుటను బ్రహ్మఁ బుట్టించి యాబ్రహ్మచేత
తే. సకలజగములఁ జేయింతు సతతఁ బేర్చి
యేక మయ్యు మహత్త్వ మనేకవిధము
లగుచు వెలుఁగొందుచుందు వీయఖిలమందుఁ
జారుతరమూర్తి యోపృథుచక్రవర్తి. 484

వ. మతీయు మహాభూతేంద్రియాకారకచేతనాహంకారంబు లనుశక్తులం జేసి యీ
జగంబుల కుత్పత్తిస్థితిలయంబులఁ గావించుచు సముత్కటవిరుద్ధశక్తులు గల
పురుషునకు నమస్కరించెద నట్టిపరమపురుషుండ వయిననీవు నిజనిర్మితంబును
భూతేంద్రియాంతఃకరణాత్మకంబును నైనయీవిశ్వంబు సంస్థాపింపం బూని.

సీ. ఆదివరాహంబ వై యారసాతలగత నైననన్ను నక్కటికతోడ
నుద్ధరించితి వట్టియుదకాగ్రభాగంబునం దర్థి నున్న నే ననెడినావ
యందున్ననిఖిలప్రజావళి రక్షింపఁ గోరి యీ పృథురూపధారి వైతి
నట్టిభూభరణుండ వైననీ విపుడు పయోనిమిత్తంబుగా నుగ్రచరుఁడ
తే. వగుచు నన్ను వధించెద ననుచు బుద్ధిఁ,దలఁచుచున్నాఁడ విది విచిత్రంబుగాదె
విశ్వసంపాదక నిరవద్య వేదవేద్య, భవ్యగుణసాంద్ర వైన్యభూపాలచంద్ర. 485

వ. కావున నీశ్వరగుణసర్గరూపం బైనమాయచే మోహితాంతఃకరణుల మైనమా
వంటివారలచేత హరిభక్తులచేష్టితం బెఱుంగఁబడ దన్నహరిచేష్టితం బె ల్లె
ఱుంగంబడునట్టిజితేంద్రియయశస్కరు లయినవారలకు నమస్కరింతు ననుచు
నివ్విధంబునం గోపప్రస్ఫురితాధరుం డైనపృథుని నభినుతించి ధైర్యం బవలం
బించి వెండియు నిట్లనియె. 487

క. విమలాత్మ నాకు నభయము, సమకూరెడునట్లు గాఁగ సన్మతి నీక్రో
ధము నుపశమించి కరుణిం, పుము నావిన్నపము వినుము పురుషనిధానా. 488

క. ధర విరులు గంద కుండఁగ, సరసగతిం బూవుఁదేనెఁ జవిగొనునిందిం
దిరవిభుకైవడి బుధుఁ డగు,పురుషుఁడు సారాంశ మాత్మఁ బూని గ్రహించున్.

సీ. వినవయ్య తత్త్వదర్శను లైనయట్టిసన్మునులచే నైహికాముష్మికంబు
లైనఫలప్రాప్తి కర్థిఁ గృపాద్యగ్ని హోత్రాద్యుపాయంబు లుర్వీమోద
దృష్టంబులును నాచరితములు నగుచుఁ దా నెనఁయ దగునుపాయ మెవ్వఁడాచ
రించును వాఁడు ప్రాపించుఁ దత్ఫలమును విద్వాంసుఁ డైనను వెలయ దీని

తే. నాదరింపక తవయంత నాచరించె, నేని నాయాసమే యగుఁ గాని తత్ఫ
లమును బొందఁడు బహుళకాలమునకైన,వినుతగుణశీల మాటలు వేయునేల.

వ. అని మతీయు మహి యిట్లనియె. 491

చ. జలరుహగర్భచేత మును చాల సృజింపఁగఁ బడ్డ యోషధుల్
కలుషమతిక్ ధృతవ్రతులు గానియసజ్జనభుజ్యమాన మై
వెలయుటఁ జూచి యేనృపతివీరులు మాన్పమిఁ జోరబాధలం
బలుమఱుఁ బొంది యే నపరిపాలిత నైకృశియించి వెండియున్. 492

క. అనుపమముఖకర్మక్రియ, లనయము లే కుంట నే ననాదృత నగుచున్
జననాయక యీలోకము, ఘనచోరీభూత మగుటఁ గనుఁగొని యంతన్. 493

క. సవనాదిసిద్ధికొఱకై, తవిలి తదీయౌషధీవితతులను ధరణీ
ధవ యే నపుడు గ్రసించితి, నవియును నాయందు జీర్ణమయ్యెఁ గడంకన్. 494

క. విను వాని నొకయుపాయం,బునఁ గ్రమ్మఱఁ బడయ వచ్చు భూవరచంద్రా
విను మది యెఱిఁగించెద నీ,కును వత్సలురాల నగుట గురుతరచరితా. 495

క. అనయమునా కొకవత్సను, ననురూపసుదోహనమ్ము ననురూపకదో
గ్ధను గల్పింపుమ యట్లయి, నను నీభూతముల కవనినాయక దానన్. 496

క. పరఁగ నభీప్సితములు బల, కరములు నగునన్న దుగ్ధకలితము లగుభా
సురకామంబులఁ బిదికెద, నరనాయకచంద్ర వినుము నావచనంబుల్. 497

చ. మనుజవరేణ్య యేను విషమస్థలి నై యిపు డున్న దాన నొ
య్యన జలదాగమోదితపయగ్రప్రకరంబు తదాగమంబు వో
యినను దదంబువుల్ పుడమి నింకక యంతట నిల్చినట్లుగా
మనునిభ నన్ను నిప్పుడు సమస్థలి నై పెనుపొందఁ జేయవే. 498

క. అని యివ్విధమున నాభూ,వనితామణి వలుకుమధురవచనంబులు దా
విని యనురాగము దనరున,మునఁ గడలుకొనంగ రాజముఖ్యుం డంతన్. 499

చ. మనువును దూడఁ జేసి గరిమ నిజపాణితలంబు లీల దో
హనముగఁ జేసి యందు సకలౌషధులం బిదికెం గ్రమంబునం
దనరఁగఁ దద్విధంబునను దత్పృథువత్సల యైనభూమియం
దనయము వారువారును బ్రియం బగుకోర్కెలు వొంది రున్నతిన్. 500

సీ. బలసి ఋషుల్ బృహస్పతి వత్సకంబుగా నర్థించి తమయింద్రియంబులందు
సంచితచ్ఛందోమయక్షీరమును దేవతలు సురరాజు వత్సంబు గాఁగఁ
గనకపాత్రమునందుఁ దనరునోజోబలవీర్యామృతంబు నై వెలయుఁ బయసు
దైత్యదానవులు దైత్యశ్రేష్ఠుఁ డగుగురుశాలిఁ బ్రహ్లాదు వత్సంబుఁ జేసి

తే. ఘనసురాసవరూపదుగ్ధంబు వరుస, నప్సరోజనగంధర్వ లలరి యపుడు
దనర విశ్వావసువు వత్సమునుగఁ జేసి,పద్మమయనిర్మితం బైనపాత్రమందు. 501

వ. మాధుర్యసౌందర్యసహితగాంధర్వక్షీరంబును బితృదేవతలుసూర్యవత్సకంబుగా నామపాత్రంబునందుఁ గవ్యం బనుదుగ్ధంబును సిద్ధులు గపిలవత్సకంబుగా నాకాశపాత్రమందు సంకల్పనారూపాణిమాదిసిద్ధి యనుక్షీరంబును విద్యాధరాదులు తద్వత్సకంబును తత్పాత్రకంబునుగా ఖేచరత్వాదివ్యాపారరూపక్షీరంబును గింపురుషాదులు మయవత్సకంబును నాత్మపాత్రంబునుం గా సంకల్పమాత్రప్రభవంబు నంతర్ధానాద్భుతాత్మసంబంధియు నగుమాయ యనుక్షీరంబును యక్షరక్షోభూతపిశాచంబులు భూతేశవత్సకంబుఁ గపాలపాత్రంబునుంగా రుధిరాసవం బనుక్షీరంబును నహిపందశూకసర్పనాగంబులు దక్షకవత్సంబును బిలపాత్రంబునుం గా విషరూపక్షీరంబును బశువులు గోవృషవత్సకంబు నరణ్యపాత్రంబునుం గాఁ దృణం బనుక్షీరంబును గ్రవ్యాదమృగంబును మృగేంద్రవత్సకంబును నాత్మకళేబరపాత్రంబునుం గాఁ గ్రవ్యం బనుదుగ్ధంబును విహంగంబులు సువర్ణవత్సకంబు నిజకాయపాత్రంబునుం గాఁ గీటకఫలాదికం బగుదుగ్ధంబును వనస్పతులు వటవత్సకంబు గా భిన్నరోహరూపపయస్సును గిరులు హిమవద్వత్సకంబును నిజసానుపాత్రకంబునుం గా నానాధాతువు లనుదుగ్ధంబునుం గా నివ్విధంబున సమస్తచరాచరవర్గంబు స్వాముఖ్యవత్సకంబును స్వస్వపాత్రకంబునుం గా భిన్నరూపంబు లైనక్షీరంబుల బిదికె నని చెప్పి మఱియును. 502

క. క్రమమున నిటు పృథ్వాదులు, దమతమకామితము లనఁగఁ దగుభిన్నక్షీ
రము దోహనవత్సకళే, దమునం దగఁ బిదికి రంత ధరణీధవుఁడున్. 503

తే. సముచితానందమును బొంది సర్వకామ,దుఘ యనందగుభూమిని దుహితఁగాఁగఁ
గోరి కైకొని నిజధనుష్కోటిచేత, భూరిగిరికూటములఁ జూర్ణములుగఁ జేసి. 504

తే. చండదోర్దండలీలభూమండలంబు, సమతలంబుగఁజేసి శశ్వత్ప్రసిద్ధి
నొంది యవ్విభుఁ డీలోకమందునెల్లఁ, బ్రజకుఁదండ్రియ్యు,జీవనప్రదుఁడు నగుచు.

తే. అక్కడక్కడఁ బూర్వంబునందు లేని, గ్రామపట్టణదుర్గఖర్వటపుళింద
ఖేటశిబిరాలయవ్రజవాటఘోష, వివిధనిలయము లర్థిఁ గావించె నంత. 506

క. వారును భయవిరహితులై, బోరనఁ దత్తన్నివాసములయందు సుఖ
శ్రీరుచి నొప్పుచు నుండిరి, వారక యాపృథునిఁబొగడ వశమె ధరిత్రిన్. 507

సీ. అని చెప్పి మునినాథుఁ డైనమైత్రేయుఁ డవ్విదురున కిట్లను వేడ్కతోడ
ననఘాత్మ రాజర్షి యైన వైన్యుం డశ్వమేధశతంబు సన్నేధతోడఁ
గావింతు ననిదీక్ష గైకొని వ్రతనిష్ఠఁ దివిరి బ్రహ్మావర్తదేశమందు
నలరు మను క్షేత్రమందు సరస్వతీనదిపాంతఁ దా మహోన్నతి నొనర్చు
తే. సవనకర్మక్రియకు నతిశయవిశేష
ఫలము గలిగెడి ననిబుద్ధిఁ దలఁచి యచట
వరుసఁ గావించునతిశయాధ్వరమహోత్స
వము సహింపక యుండె నయ్యమరవిభుఁడు. 408

పృథుచక్రవర్తియశ్వమేధంబున నింద్రుం డశ్వము నపహరించుట

సీ. అట్టియధ్వరకర్మమందు సాక్షాద్భగవంతుఁడు హరి రమేశ్వరుఁడు లోక
గురుఁడును సర్వాత్మకుండును విభుఁడును నీరజభవభవాన్వితుఁడు లోక
పాలకనిఖిలసుపర్వానుగుండును యజ్ఞాంగుఁ డఖిలాధ్వరాదివిభుఁడు
గంధర్వ ముని సిద్ధగణ సాధ్య విద్యాధ రాప్సరో దైత్య గుహ్యాళి దాన
తే వాదిజేగీయమానుఁ డత్యలఘుయశుఁడు, ప్రకటనందసునందాదిపార్ష దుండు
కపిలనారదసనకాదికప్రముఖ్య, మహితయోగీంద్రసంస్తూయమానుఁ డజుఁడు.

వ. మఱియుం బరమభాగవతసేవితుండును నారాయణాంశప్రభవుండును నైన పృథు చక్రవర్తికి భూమి హవిరాదిదోగ్ధ్రి యయ్యెను సర్వకామదుఘ యై సమస్త పదార్థంబులం బిసుకు చుండె మఱియుఁ దరువులు ఘనతరాకారంబులు గలిగి మకరందస్రావులగుచు నిక్షుద్రాక్షాదిరసంబులును దధిక్షీరాజ్యతక్రపానకా దికంబులును వర్షింప నవియెల్ల నదులు వహించె సముద్రంబులు హీరాదిరత్నవిశే షంబుల నీనుచుండెఁ బర్వతంబులు భక్ష్యభోజ్యలేహ్యచోష్యంబు లను చతు ర్విధాన్నంబులు గురియు చుండె లోకపాలసమేతు లైనసకలజనంబులు నుపాయ నంబులు దెచ్చి యిచ్చుచుండి రిట్టి పరిపూర్ణవిభవాభిరాముం డై యధోక్షజ సేవాపరాయణుం డగుపృథుచక్రవర్తి నేకోనశతాశ్వమేధంబులు సన్నేధంబు నం గావించి నూఱవయాగంబునందు యజ్ఞపతి యైనపుండరీకాక్షుని యజించు చుండం దదీయపరమోత్సవంబు సహింపంజాలక. 510

క. అమరేంద్రుఁడు ఘనరోషో,ద్ధతుఁ డై పాషండవేషకలితతిరోభా
వమునం దన్మఖపశువుం, గ్రమ మేది హరించి చనియె గగనంబునకున్. 511

వ. అట్లు సనునప్పుడు. 512

క. అనఘుం డగు నత్రిమహా,మునిచోదితుఁ డగుచుఁ బృథునిపుత్రుఁడు బాణా
సనతూణీరధరుం డై, యనిమిషపతివెనుకఁ జనియె నతిదర్పమునన్. 513

వ. అట్లు సని చని ముంచట. 514

సీ. యజ్ఞసాధనపశుహరణుని వధియించుధర్మంబునందు నధర్మ మనెడి

బుద్ధిఁ బుట్టఁగఁ జేయ భూరిమాయావేషధారియై యరుగుసుత్రాముఁ గదిసి
నిలు నిలు మని యార్చి నిజగుణధ్వని నేసి ఘనజటాభస్మాస్థికలిత మయిన
మూర్తిఁ గనుంగొని మూర్తీభవించినధర్మంబ కా బుద్ధిఁ దలఁచి యమర
తే. నాయకునిమీఁద సాయకమేయఁజాల,కున్నఁ గనుఁగొని యత్రివిద్వస్తుతుండు
వైన్యజున కనె వాసవువలను సూపి, మనములోపల రోషంబు మల్లడింప. 515

క. విను మితఁడు యజ్ఞహంతయు, ననిమిషనికరాధముండు నగునింద్రుఁడు గా
వున నతని జయింపుము నీ, వని ముష్మా ఱుచ్చరింప నవైన్యజుఁడున్. 516

మ. వినువీధిం జను దేవవల్లభునిపై వీరుండు గ్రోధాంతరం
గనిరూఢిఁ మృగరాట్కిశోరము మహాగంధద్విపేంద్రంబుమీఁ
దను లంఘించువిధంబునం బడిన నాతం డశ్వచౌవైన్యకసా
ధనరూపంబుఁ దదశ్వముఁ విడిచి యంతర్ధానముం బొంచినన్. 517

క. వీరుఁడు పృథుభూపాలకు,మారుఁడు నిజయజ్ఞపశువు మరలం గొని దు
ర్వారబలుఁ డగుచు జనకుని, భూరిసవనరాజపుణ్యభూమికి వచ్చెన్. 518

వ. అయ్యవసరంబున నచ్చట నున్నపరమర్షిపుంగవు లతనియద్భుతకర్మంబు గనుం
గొని యాశ్చర్యంబు నొంది యతనికి జితాశ్వుం డనునన్వర్థనామంబు వెట్టి
యున్నసమయంబున. 519

చ. మతీయును దేవతాపతి తమగిపటలంబు జనింపఁజేసి యె
వ్వారుఁ దనుఁ గానకుండ ననివారణఁ గాంచనపాశ బద్ధ మై
సురుచిరయూపదారుపరిశోభిత మైనహయంబుఁ గొంచుఁ జె
చ్చెర వినువీథి నేఁగఁగ ఋషిప్రవరుం డగునత్రి సెప్పినన్. 520

క. విని పృథుభూవరతనయుఁడు, ఘనబలమునఁ జని కపాలఖట్వాంగములో
లిని ధరియించి రయంబున, జనునింద్రునిఁ గాంచి నొంపఁజాలక యంతన్. 521

ఉ. క్రమ్మఱి నత్రిచేఁ దెలుపఁ గాఁ బడి వైన్యతనూభవుండు రో
షమ్మునఁ దోఁకఁ ద్రొక్కినభుజంగమపుంగవుఁ బోలి యుగ్రుఁ డై
య మ్మరిబోసినం గని సురాధిపుఁ డెప్పటియట్లుఁ బాఱె న
శ్వమ్మును రూపముఁ విడిచి చాలఁ దిరోహితుఁ డై రయంబునన్. 522

వ. అట్లు సనినం బశువుం గొని మరలి యవ్వీరోత్తముండు పితృయజ్ఞశాలకుం
జనుదెంచె నంత. 523

సీ. హరిహయుం డశ్వరహాయహరణార్థ మై మించి కైకొని విసర్జించినట్టి
భూరియమంగళభూతమాయారూపములను ధరించిరి మూఢజనులు
పాషండచిహ్నముల్ పరఁగుట వాఁకలు జగతిపై నగ్నవేషములు గలుగు
జైనులు భూరికాషాయవస్త్రంబులు ధరియించుబౌద్ధులుఁ దగ జటాస్థి
తే. భస్మధారులు నయినకాపాలికాదు, లనఁగ వెలసిరి లోకంబులందుఁ జాలఁ

దలఁప ధర్మోపమం బనఁదగునధర్మ,మందు నభిరతి వొడమినయజ్ఞ జనులు. 524

వ. తదీయచిహ్నాంబులు పారంపర్యంబుగా ధరియింపం దొడంగిరి తద్వృత్తాంతంబు భగవంతుం డయినపృథుచక్రవర్తి యెఱింగి కుపితుం డై యుద్యతకార్ముకుం డగుచు నింద్రునిమీఁద బాణంబు నేయ నుద్యమించిన ఋత్విక్కులు శక్రవ ధోద్యుక్తుండు నసహ్యరంహుండు నయినపృథుచక్రవర్తిం గనుంగొని యి ట్లనిరి.

క. జననాయక యజ్ఞములం, దనుపమవిధిచోదితంబు లనఁ దగుపశుబం
ధనహింసల కా కితరుల, ఘనదీక్షితునకు వధింపఁ గాదంద్రు బుధుల్. 526

వ. కావున నీ విపు డింద్రవధోద్యోగం బుపసంహరింపుము భవదీయధర్మవిరోధి యైనయట్టియింద్రుని. 527

క. జనపాల వీర్యవంతము, లనఁ దగుమంత్రములచేత నాహ్వానము సే
సిన నతఁ డిచటికి వచ్చును, జనుదెంచినయమరవిభుని సరభసత దగన్. 528

క. ధృతి సెదరఁ బట్టి శిఖ కా,హుతిఁ గా వేల్చెదము దాన నుర్వీవర నీ
వితతమహోహాతవీర్యు,న్నతుఁ డై చెడిపోవు నమరనాథుం డంతన్. 529

వ. అని పృథుని వారించి ఋత్విగ్జనంబులు గుపితస్వాంతులై హస్తంబుల స్రుక్స్రు వంబులు ధరియించి వేల్చుసమయంబునం జతుర్ముఖుండు సనుదెంచి ఋత్వి జులం గనుంగొని యి ట్లనియె యజ్ఞంబులందు యజింపంబడుదేవత లెవ్వనియం శంబు లెవ్వండు యజ్ఞనామకం బగుభగవదంశం బగు నట్టియింద్రుండు మీ చేత వధార్హుండుగాఁ డితండు భగవదంశసంభవుం డగుట నీయజ్ఞకర్మవిధ్వంస నేచ్ఛుం డయి కావించుధర్మవ్యతికరంబులు సూచుచుండవలయుంగాని ప్రతి కారంబులు గర్హ్యంబులు గా వీపృథుకీర్తి యగునీపృథునకు నేకోనశతం బగు నధ్వరప్రయోగఫలంబు సిద్ధించుం గాక యని పృథుచక్రవర్తి కి ట్లనియె. 530

సీ. మనుజేంద్ర మోక్షధర్మము నెఱింగిననీకు సవనముల్ సేయుట సాలు మఱియు
నేవిధంబున నైన దేవేంద్రు మనమునఁ గైకొని రోషంబు గదురకుండ
వర్తింపవలయును వాసవుండును నీవుఁ బూని సుశ్లోకులు గాన మీకు
మంగళం బగుఁ గాక మానవనాథ నీచిత్తంబులోపలఁ జింతఁ దొఱఁగి

తే. మించి మద్వాక్యముల నాదరించి వినుము, దైవహత మగుయజ్ఞంబుఁ దగిలిచేయు
కొఱకు భవదీయచిత్తంబు గుంది రోష,కలుషితం బైన నజ్ఞానకలిత మగును.

వ. భవదీయయజ్ఞహాననార్థం బశ్వహరణుం డైనయింద్రుండు దేవతలలోనఁ దుర గ్రహుం డగుటంజేసి యతనిచేత నిర్మింపంబడి చిత్తాకర్షకంబు లైనయీపా షండధర్మంబులచేత ధర్మవ్యతికరంబు గలుగుం గాన యీయజ్ఞంబు సాలింపు మని మఱియు ని ట్లనియె. 532

సీ. అది గాక వినుము వేనాపచారంబునఁ బూని విలుప్తంబు లైనయట్టి
యల్పఘునానాసమయానుధర్మంబులఁ బరిపాలనము సేయఁ బరఁగి వేను

దేహంబువలనను దివిరి జనించి యున్నాఁడపు నారాయణాంశజుఁడపు
గావున నీనరకలితలోకంబునఁ బుట్టినతెఱఁగు నీబుద్ధిఁ దలఁచి
తే. యెవరిచే నేమిటికి సృజియింపఁబడితి, వట్టియాబ్రహ్మసంకల్ప మవనినాథ
తప్ప కుండంగఁ బాలింపు ధర్మగతిని, జారుశుభమూర్తి యోపృథుచక్రవర్తి.
వ. అని మఱియు ని ట్లనియె నుపధర్మాతయుం బ్రచండపాషండమార్గంబు నైన
యీయింద్రకృతం బగుమాయను జయింపు మని వనజసంభవుం డానతిచ్చినం
బృథుచక్రవర్తియుఁ దదాజ్ఞాపితుం డై దేవేంద్రునితోడ బద్ధసఖ్యుం డయ్యె
నంత నవభృథానంతరంబున. 534
చ. సురుచిరలబ్ధదక్షిణలసొంపునఁ బొంపిరి వోయి భూసురుల్
వరుసను బెక్కుదీవన లవారణ నిచ్చిరి సర్వదేవతల్
భరితముదంతరంగములఁ బాయనివేడ్క వరంబు లిచ్చి రా
నరవరుఁ డైనవైన్యునకు నందితకీర్తికిఁ బుణ్యమూర్తికిన్. 535
వ. అంత నచటిజనంబు లి ట్లనిరి. 536
తే. అనఘ నీచేత నాదృతు లైరి సర్వ,జనులు మఱి దానమానోపచారములను
బితృక దేవర్షి మానవ వితతి పూజ, నొంది యంచితమోదంబు నొందె నయ్య.

నారాయణుండు పృథుచక్రవర్తి ననుగ్రహించుట

వ. అని పలుకుసమయంబున యజ్ఞభోక్తయు యజ్ఞవిభుండును భగవంతుండు నైన
సర్వేశ్వరుం డింద్రసమేతుం డై యచ్చటికిం జనుదెంచి యాపృథున కి ట్లనియె.
క. జనవర భవదీయం బై, జనుత మగునశ్వమేధశతమున కిపు డీ
యనిమిషపతి భంగము సే,సినకతన క్షమాపణంబు సేసెడిఁ గంటే. 539
వ. కావున నితని క్షమింపుము సత్పురుషు లగువారు దేహాభిమానులు గా కుండు
టంజేసి భూతంబులయెడ ద్రోహం బాచరింప రట్లగుటంజేసి నీవంటిమహాత్ములు
దైవమాయామోహితులై పరోపతాపంబులు సేసిరేని దీర్ఘతరం బైనవృద్ధజన
సేవ వ్యర్థంబుగాదె యదియునుం గాక యీశరీరం బవిద్యాకామకర్మంబులచేత
సారబ్ధం బని తెలిసినభూతద్రోహి గానిపరమజ్ఞాని యీదేహంబునందు ననుష
క్తుండు గాకుండుట సహజంబన దేహోత్పాదితంబు లైనగృహదారాదులయందు
మమత్వంబు లేకుండుటం జెప్పనేల యిట్టిదేహంబునం దున్నయాత్మ యేకంబును
శుద్ధస్వరూపంబును స్వయంజ్యోతియు నిర్గుణంబును గుణాశ్రయంబును వ్యాప్య
వ్యాపకంబును నసంవృతంబును సాక్షిభూతంబును నిరాత్మంబును నగు దీని దే
హంబుకంటె వేఱుగా నెవ్వండు దెలియువాఁడు మత్సరం డగుటంజేసి దేహ
ధార్యైయుండియుఁ దద్గుణంబులం బొరయక వర్తించు మఱియు నెవ్వండేని స్వ
ధర్మాచారపరుండును నిష్కాముండును శ్రద్ధాయుక్తుండు నై నన్నెల్లప్పుడు భజి
యించు నట్టివానిమనంబు క్రమంబునఁ బ్రసన్నం బగునట్లు ప్రసన్నమనస్కుం

డును ద్రిగుణాతీతుండును సమ్యగ్దర్శనుండును నైనయతండు మదీయసమవస్థా
నరూపశాంతి నొందునదియ కైవల్యపదం బనంబడుఁ గూటస్థం బైనయీయాత్మ
యుదాసీనభూతంబైనను దీని ద్రవ్యజ్ఞానక్రియామనంబులకు నీశ్వరుంగా నెవ్వం
డు దెలియువాఁడు భవంబు నొందకుండు నీసంసారంబు ద్రవ్యక్రియాకారకచేత
నాత్మకం బగుటంజేసి ప్రభిన్న దేహోపాధికంబుగావునఁ బ్రాప్తంబు లైనయాప
త్సంపదలయందు మత్పరు లైనమహాత్ములు వికారంబు నొందరు గావున నీవు
సుఖదుఃఖంబులయందు సమచిత్తుండవును సమానోత్తమమధ్యమాధముండ
వును జితేంద్రియాశయుండవు నై వినిష్పాదితాఖిలాహూతాద్యదిసంయుతుండ
వై యఖిలలోకరక్షణంబు సేయు మని వెండియు ని ట్లనియె. 540

సీ. పార్థివోత్తములకుఁ బ్రజలరక్షించుట పరమధర్మంబగు నరవరేణ్య
ధరణీశులకుఁ బ్రజాపరిపాలనంబునఁ బూని లోకులు సేయుపుణ్యమందు
షష్ఠాంశ మర్థిని సంప్రాప్త మగునట్లు ప్రజలఁ బ్రోవనిరాజు ప్రజలచేత
నపహృతసత్పుణ్యుఁ డై వారు గావించుఘనపాపఫలముఁ దా ననుభవించుఁ

తే. గాన నీవును విప్రవరానుమతము, సంప్రదాయకవిధము నై జరగుధర్మ
మహిమఁ జేపట్టి యర్థకామములయందు, సుత నమ్మూఁటియందు నాసక్తిలేక. 542

వ. ఇవ్విధంబున.

క. జనులకు ననురక్తుఁడ వై, జననాయక నీవు ధరణి సమచిత్తుఁడ వై
యనయముఁ జరిపాలించిన, సనకాదులఁ గాంతు వాత్మసదనమునందున్. 543

సీ. భూవర యోగతపోనుఖంబులచేతఁ గైకొని సులభుండఁ గానియేను
సమచిత్తు లైనసజ్జనులచిత్తంబుల వర్తించు చుండెడివాఁడ నగుటఁ
జేసి తావకశమశీలవిమత్సరకీర్తనముల వశీకృతుఁడ నైతి
నే నీకు నొకవరం బిచ్చెద వేఁడుము నావుడు విని మేదినీవరుండు

తే. లోకగురుఁ డైనయప్పుండరీకనయనుఁ, డానతిచ్చినమృదులలితామృతోప
మానవాక్యము లాత్మీయమస్తకమునఁ, దాల్చి సమ్మోదితాత్ముఁడై ధరణివిభుఁడు. 545

క. తనపాదములకు భక్తిఁ, వినతుం డై యాత్మకర్మవితతికి లజ్జం
దనరుచు నున్నసురేంద్రునిఁ, గనుఁగొని సత్ప్రీమ మొదవఁ గౌఁగిటఁ జేర్చెన్.

వ. ఇట్లు గౌఁగిటం జేర్చి గతద్వేషుం డైయున్న యనంతరంబ. 546

మ. భగవంతుండును విశ్వరూపకుఁడు నై భాసిల్లునవ్విష్ణుఁ డా
జగతీనాథకృతార్చనావతులచే సంప్రీతచేతస్కుఁడై
నిగృహీతాంఘ్రిసరోరుహద్వయుఁడు నై నిల్చెం బ్రయాణాభిము
ఖ్యగరిష్ఠాత్మకుఁ డయ్యి నాపృథునిపైఁ గారుణ్య మేపారఁగన్. 547

వ. ఇట్లు దనమీఁదియనుగ్రహంబునంజేసి విలంబితుం డగుటయు నయ్యాదిరాజ
న్యుం డైనపృథుచక్రవర్తి యమ్ముకుందసందర్శనానందబాష్పజలబిందుసందోహ

కందళితనయనారవిందుం డై యవ్విభుమూ ర్తిం గనుంగొని కనుంగొన లేక గద్గ
దకంఠుం డై పలుక లేకయుండియు నెట్టకేలకుఁ దనహృదయంబున నద్దేవుని నుప
గూహానంబు గావించి తన్మూ ర్తి ధరియించి కన్నులం బొరఁగునానందబాష్పం
బులు దుడిచికొని విలోకనంబు సేయుచు నతృ ప్తదృగ్గోచరుండును గరుడస్కంధ
విన్య స్తహస్తుండును వసుధాతలస్థితపాదకమలుండును నై యొప్పునద్దివ్యపురు
షున కిట్లనియె. 548

క. వరదా యీశ్వర నిను స,త్పురుషుఁడు దేహాభిమానభోగములకు నీ
వర మెట్లు గోరు నిహసుఖ,వరములు నారకుల కైన వఱలవె చెపుమా. 549

చ. ఘన మగుదేవ యీవర మె కాదు మహోత్తక వాగ్వినిర్గతం
బనఁ దగుతావకీనచరణాంబుజచారుమరందరూప మై
తనరినకీ ర్తియుఁ వినిముదంబును బొందఁగ లేనిమోక్ష మై
ననుమదిఁ గోర నొల్ల నఘనాశ రమేశ సరోజలోచనా. 550

క. అది గాన పద్మలోచన, సదమలభవదీయఘనయశము వినుటకు నై
పదివేల చెవులు కృప ని, మ్మిదియే నాయభిమతంబు నిపుడు ముకుందా. 551

చ. అనఘ మహోత్త వాగ్గళిత మైనభవత్పదపంకజాతసం
ర్తను లగుదుష్టయోనులకుఁ గ్రమ్మఱిఁ దత్త్వముఁ జూపఁ జాలు ని
ట్లొనరుట దక్క సన్యవర మొల్లఁ బయోరుహపత్త్రలోచనా. 552

సీ. వినుతమంగళయశోవిభవ సర్వేశ్వర యిందిర గుణసంగ్ర హేచ్ఛఁజేసి
యే నీదుశివతరం బై నసతీ ర్తిని నర్థిమై వరియించె నట్టికీ ర్తి
చతురసత్పురుషసంగతము గల్గుచు నుండ ధృతి నెవ్వఁడేని యాదృచ్ఛికతను
జేసియు నొకమాటు చెవులార విన్నవాఁ డనయంబును గుణజ్ఞుఁ డయ్యెనేని

తే. విరతి నేరీతిఁ బొందును ధరణిఁ బశువుఁ, దక్కఁ దక్కినతజ్జుండు దనుజభేది
గాన యుత్సుకమతి నై నయేను లక్ష్మీ, కరణి నిన్ను భజింతు నోపరమపురుష.

వ. ఇట్లు భవదీయసేవాతత్పరుల మైనయిందిరయు నేను నేకపదార్థాభిలాషంజేసి
స్పర్ధమాను లగుచున్నమాయిద్దఱికును బర్యాయసేవంజేసి కలహంబు లేకుండ
ని మ్మట్లుగాక భవదీయచరణసరోరుహసేవాస క్తమనోవిస్తారుల మగుటంజేసి
యేన యేన మున్ను భజియింతు ననుతలంపులం గలహం బయిననుం గానిమ్ము
దేవా యని వెండియు ని ట్లనియె. 554

సీ. జగదీశ దేవ యుష్మత్పదాకైంకర్యపరతఁ దనర్చుసాగరతనూజ
కృత్యంబునందు నకిల్బిషబుద్ధి నేఁ బ్రీతిఁ గోరుట జగన్నాత యైన
యారమాసతితోడ వైరమవశ్యంబుఁ గల్గు నైనను దయాకార నీవు
దీనవత్సలుఁడవు గాన స్వల్పంబును నధికంబు నేయుదు పట్లు గాన

తే. భవ్యచరిత నిజస్వరూపంబునందు, నభిరతుఁడ వైననీవు న న్నాదరించు
పగిది నిందిర నాదరింపవు మహాత్మ, భక్తజనలోకమందార భవవిదూర. 555

వ. ఇట్లగుటంజేసి సత్పురుషు లైనవారలు నిరస్తమాయాగుణసముదయంబు గల నిన్ను భజియింతురు వారలు భవత్పాదానుస్మరణరూపం బయినప్రయోజనంబు దక్క నితరప్రయోజనంబుల నెఱుంగరు దేవా సేవకజనంబులను వరంబులు వేఁడు మని జగద్విమోహనంబు లైనవాక్యంబులు వలుకుదు వట్టిభవదీయవాక్యతంత్రీనిబద్ధులు లోకులు గాకుండిరేని ఫలకాములై కర్మంబుల నెట్టు లాచరింతు రీశా భవదీయమాయావిమోహితు లై జను లేమికారణంబున నీకంటె నితరంబులఁ గోరుచుందు రిట్లగుటంజేసి తండ్రి దనంతన బాల హితం బాచరించునట్లు మాకు నీవ హితాచరణం బాచరింప నర్హుండ వని పలికిన నాదిరాజర్షి యైన పృథుచక్రవర్తియర్థవంతంబు లయినవచనంబులు విని విశ్వప్రకట యగునారాయణుండు సంతుష్టాంతరంగుండై యిట్లనియె మహారాజా దైవప్రేరితుండవై నాయెడ నిట్టిబుద్ధి గలుగుటంజేసి యచలాచలం బగు భక్తి వొడము దానిచే దుస్తరం బగుమదీయమాయం దరింతువు నీవు నాచే నాదిష్టం బగుకృత్యం బప్రమత్తుండ వగుచు నాచరించిన సకలశుభంబులం బొందుదువు మదీయభక్తజనంబులు స్వర్గాపవర్గనరకంబులం దుల్యంబులుగా నవలోకింతురు గావున నీయధ్యవసాయంబు నట్టిదియ మఱియు మదీయాదేశం బున దుస్త్యజం బగురోషంబును ద్యజించి నాయెడ భక్తి సలిపితివిగాన యిదియె నాకుఁ బరమహర్షదం బగు నని యభినందించి యనుగ్రహించి యతండు గావించుపూజలు గయికొని గమనోన్ముఖుం డయ్యె నయ్యవసరంబున. 556

సీ. నర సిద్ధ చారణ సుర ముని గంధర్వ కిన్నర పితృ సాధ్య పన్నగులును
నఖిలజనంబులు హరిపార్శ్వవర్తులు నానందమగ్నాంగు లగుచు వేడ్క
యజ్ఞేశచింతనుం డైనయాపృథువుచే సత్కారములఁ బొంది సమ్మదమునఁ
జనిరి నిజాధివాసములకు భగవంతుఁ డైననారాయణుం డచ్యుతుండు

తే. దగ నుపాధ్యాయసహితుఁ డై తనరుపృథుని
విమలమతు లయి చూచుచు నమరవరులు
దన్ను జయజయకలితశబ్దములఁ బొగడఁ
జనియె నప్పుడు వైకుంఠసదనమునకు. 557

వ. అంతఁ బృథుచక్రవర్తియు నింద్రియాగోచరుం డయ్యును దర్శితాత్ముండును దేవదేవుండును నయిన వాసుదేవునకు నమస్కరించి నిజపురంబునకు జనుదెంచు సమయంబున నౌక్తిక కుసుమమాలికాదుకూలస్వర్ణతోరణాలంకృతంబును లలితసుగంధధూపవిలసితంబును రత్నమయరంగవల్లికావిరాజితంబును ఫల పుష్పలాజాక్షతదీపమాలికాస్తంభ పూగపోతాభిరామ ప్రతిగృహప్రాంగణం

బును మృగమదఘనసారచందనాగరువాగిపూరసంసి క్తరథ్యావళివిభాసితంబును దరుపల్లవాభిశోభితంబును నైనపురంబుఁ బ్రవేశించి రాజమార్గంబునం జను నేర మండితరత్నకుండలమణిమరీచులు గండఫలకంబులం దాండవంబులు సలుపం బురకామినులు గనకపాత్రవిరచితంబు లయినయ శేషమంగళనీరాజనంబుల నివాళింప శంఖదుందుభిప్రముఖతూర్యఘోషంబులును ఋత్విజ్నికాయాశీర్వ చనంబులును జెలంగ వందిమాగధజనసంస్తూయమానుం డగుచు విగతగర్వుం డై యంతఃపురంబుం బ్రవేశించి యనంతరంబ 558

సీ. సమధికమతిఁ బౌరజనజానపదులచేఁ దనరారువివిధపూజనము లొంది
రాజు సంతుష్టాంతరంగుండుఁ బ్రియవరప్రదుఁడు నై వారల బహువిధములఁ
బూజించె నవ్విధంబున మహత్తరములైనట్టికర్మంబుల నాచరించు
చును నిరవద్యచేష్టుం డై మహత్తముఁ డన నొప్పునాపృథుమనుజవిభుఁడు

తే. మించి భూమండలంబుఁ బాలించి విశద,యశము సర్వధరాచక్రమందు నిలిపి
చారుశుభమూర్తి రాజన్యచక్రవర్తి,పరమమోదమునఁ బరమపదము నొందె. 559

క. అని మైత్రేయమహాముని, యనఘుఁడు విదురునకుఁ జెప్పె నని శుకుఁ డభిమ
న్యునిసుతునకుఁ జెప్పినతెఱఁ, గని సూతుఁడు సెప్పె శౌనకాదులతోడన్. 560

పృథుచక్రవర్తి సభాసదులకు సద్ధర్మముల నుపదేశించి బ్రాహ్మణప్రశంస సేయుట

వ. అ ట్లనిమిషోత్తమోత్తంసుం డగు మైత్రేయుండు విదురున కిట్లనియె నివ్విధంబున నశేషగుణవిజృంభితంబును నిర్దోషంబును సత్పురుషసత్కృతంబును నగుపృథుచక్రవర్తియశంబును బ్రకటంబుగాఁ జేయం జాలుమైత్రేయునిం జూచి మహాభాగవతుం డైనవిదురుం డి ట్లనియె. 561

సీ. మునినాథ వినుపృథుజనపాలచంద్రుండు సొబ గొప్ప మేదినీసురులచేత
రాజ్యాభిషేకసంపూజ్యుఁ డై దేవతాగణముచే లబ్ధార్హగుణుఁడు నగుచు
వైష్ణవతేజంబు వల నొప్ప ధరియించి యర్థి నేయేకర్మ మాచరించె
నది నాకు నెఱిఁగింపు మనఘాత్మ భూమి యేరూఢి గవాకృతిరూఢ యైవని

తే. విక్రమోద్దీప్తమై యొప్పి వెలయునట్టి, కర్మమున నిన్డి రాజన్యగణము బ్రదుకు
నట్టిపృథుకీర్తి ధరలోన నతివివేకి, దవిలి యెవ్వఁడు పిన కుండు ధన్యచరిత. 562

క. నావుడు విని మైత్రేయుం, డావిదురునిఁ జూచి పలికె నతివినయమునం
బావనచరితుఁడు పృథుఁడు ధ,రావరనుతుఁ డలఘుయశుఁడు ప్రమదం బలరన్.

సీ. రంగదుత్తుంగతరంగగంగాయమునామధ్యమందు నున్నతి వసించి
కైకొని ప్రారబ్ధకర్మక్షయార్థమై యఖిలపుణ్యంబుల ననుభవించు
చును సర్వదేశంబులను దనయాజ్ఞ యప్రతిహతసత్ప్రతాపమునఁ జెల్లఁ
బూని సప్తద్వీపములకుఁ దా నొక్కఁండ వైష్ణవభూసురావలికిఁ దక్కఁ

తే. దక్కుఁగల్గినప్రజకెల్లదండధరునిఁ, బోలి వర్తించుచును గొంతకాల మరుగఁ

దవిలి యొకనాఁడు దీర్ఘసత్రంబు సేయ, నర్థిఁ గైకొని దీక్షితుం డయ్యె నందు.

తే. రాజఋషి దేవఋషి పితృబ్రహ్మఋషులు, జనవరునిచేత విహితపూజనములొంది
సమధికైశ్వర్యగతి నున్నసమయమునను, జిరశుభాకారుఁ డారాజశేఖరుండు.

సీ. ఉన్నతోన్నతుఁడు సముత్తుంగభుజుఁడు సన్నహనీయతరశోభమానముఖుఁడుఁ
జారుసంఫుల్లకంజారుణేక్షణుఁడు సునాసాపుటుండు మందస్మితుండు
వక్రసూక్ష్మస్నిగ్ధవరనీలకేశుండుఁ గమనీయరుచికంబుకంధరుండు
సుభగవిశాలవక్షుండును త్రివళిశోభితమధ్యభాగుండుఁ బృథునితంబ

తే. మండలుండు నావర్తసమాననాభి
వివరుఁడును గాంచనస్తంభవిలసదూరు
రాజితుండును నరుణచరణుఁడును ధృత
నవదుకూలోత్తరీయుఁ డున్నతయశుండు. 566

వ. మఱియు నియమనిమిత్తంబునం బరిత్యక్తభూషణుం డగుటంజేసి వ్యక్తాశేషగాత్ర
శ్రీకుండును కృష్ణాజినధరుండును శ్రీమంతుండును గుశహస్తుండును గృతో
చితుండును శిశిరస్నిగ్ధతారాధిపుండును నైనపృథుచక్రవర్తి సభామధ్యంబునం
దారాగణమధ్యవిభాసితుండును సకలజనాహ్లాదకరుండును నగుసుధాకరుండు
నుంబోలె వెలుంగుచు లేచి నిలుచుండి సదస్యసంతోషదాయకంబులును జిత్ర
పదవిరాజితంబులును బ్రసన్నంబులును బరిశుద్ధంబులును గంభీరార్థంబులును
నవ్యాకులంబులును నైనభాషణంబున నిట్లనియె. 567

క. వినుఁడీ సభ్యులు ధర్మము, ననయము నెఱుఁగంగఁ గోరునట్టి జనుఁడు దాఁ
దనతలఁపునఁ గలయర్థముఁ, జను నెఱిఁగింపంగ ధీరసత్పురుషులకున్. 568

సీ. ఏను నీలోకవితానంబు నెల్లను శాసించి భూప్రజాసంతతులను
దత్తద్విహితవృత్తిదానంబులనుజేసి రక్షింప వివిధరుర్వ్యాదఁ దప్పి
పో కుండ నిలుపుట కై కమలజుచే నియోగింపఁబడితి నిట్లొనరి యుండ
నట్టిప్రజాపాలనాదన్యనుష్ఠానవశంబునఁ బ్రాక్కర్మసాక్షి యీశుఁ

తే. డెట్టివానికి సంతుష్టి నెసఁగు చుండుఁ నట్టివానికి నేలోక మంద్రు బుధులు
కామదుఘములు నైనలోకములు నాకు, సరవిఁ గలుగు ననుష్ఠానపరుఁడ నగుట.

వ. ఇట్లు ప్రజలను ధర్మంబులయందు ననుశాసింపఁ యర్థకాముం డై వారివలన
నప్పనంబులు గొనెనేని వారలపాపంబు దనకుఁ బ్రాపింపం దేజోహీనుం డై
భూవిభుండు సెడుం గావునం బ్రజలు భూపతిహితార్థంబునకు స్వార్థంబునకు
నసూయారహితు లై వాసుదేవార్పణబుద్ధిం జేసి ధర్మంబు నెప్పుడు నాచరింప
వలయు నిదియ నన్ను ననుగ్రహించుట యదియునుం గాక పితృదేవర్షితుల్య
లగుమీర లనుమోదించి కర్తయు ననుశాసకుండు ననుజ్ఞాతయు నయిననాకుఁ
బరలోకంబున నేఫలంబుగలుగు నట్టిఫలంబునకు సదృశం బైనకర్మం బాచరింప

వలయు న ట్లయిన సంతోషంబు నొందుదు ననిన వార లారాజేంద్రున కి ట్లనిరి.

క. జననాయక ప్రజ లిర వొం,దినధర్మము లెల్ల వాసుదేవార్పణబు
ద్ధిని జేయ వలయు నంటివె, యనయంబును వాసుదేవుఁ డనఁ గలఁడె మహిన్.

సీ. అన విని వారికి మనుజేశుఁ డను నర్హ్యతములార వినుఁ డయ్యా తవిలి మీరు
యజ్ఞాధిపతి యైనయఖిలేశ్వరుఁడు గొన్నిమతములఁ గలఁడు ధీమంతులార
యట్లైన మీరలు నందుకు విప్రతిపత్తి గల్గుటను బ్రపన్న మరయఁ
గా దంటి రేని నాఘనునిచే రచిత మై కాంతిమంత మగుజగంబు గానఁ

తే. బడుచు నున్నది యిట్టిప్రపంచరచిత
కర్మవైచిత్ర్య మమ్మేటి గలుగ కున్న
నమర నది తదుక్తులుఁ బ్రపన్నములు గావు
కాన యవ్వాసుదేవుండు గలఁడు మఱియు. 572

వ. అదియునుం గాక యీజగద్వైచిత్ర్యంబు గర్త యైనయీశ్వరుండు లే కున్నం
గర్మవశంబునం జేసి యుపపన్నం బగు నంటి రేని. 573

సీ. పూని ప్రియవ్రతోత్తానపాదధ్రువమనుల కస్మత్పితామహుఁ డనంగ
దగునంగ మేదినీధవునకు మఱియును వినుతి కెక్కినపృథివీపతులకుఁ
బద్మసంభవ భవ ప్రహ్లాద బలిచక్రవర్తిప్రముఖభాగవతుల కర్థి
వర్గసుస్వర్గాపవర్గంబులకు ననుగతకారణుం డన ఘనత కెక్కి

తే. హీను లగుమృత్యుదౌహిత్ర డైసవేన,ముఖదురాత్ములు ధర్మవిమోహితులును
దక్కఁ దక్కినవారికిఁ దాఁ బ్రసన్న,వరదుఁడై యిచ్చు నభిమతావళుల నతఁడు.

వ. ఇట్టి విద్వదనుభవంబున భువనహితుం డగు వాసుదేవుండు లేఁ డనుట యుప
పన్నంబు గా దదియునుం గాక. 575

ఉ. భూరితపోభిరామమునిపూజన మెవ్వనిపాదపద్మ సే
వారతి వృద్ధిఁ బొంది యనివారణఁ బూర్వభవానుసారసం
సారమహోగ్రతాపము భృశంబుగఁ బాపఁగ నోపుఁ దత్పదాం
భోరుహజాతదేవనదిఁ బోలి యశేషమునోఘహారి యై. 576

వ. మఱియు. 577

చ. అనుపమభక్తి నెవ్వనిపదాంబుజమూలము మందిరంబు గా
ననయముఁ బొందె వాఁడు నిహతాఖిలభూరిమనోమలుండు స
ద్వినుతవిరక్తిబోధధృతి వీర్యవిశేషసమన్వితుండు దా
ననఁ దగి భూరిసంసృతి మహత్తరదుర్గముఁ నందఁ డెన్నఁడున్. 578

క. నారాయణుండు జగదా,ధారుం డగునీశ్వరుండు దలఁప నతనికిఁ
లే రెందు సములు నధికులు, ధీరోత్తముఁ డతఁడు నద్వితీయుం డగుటన్. 579

వ. అదియునుం గాక 580

ఉ. కర్మవశంబునఁ జగము గల్గును బోచ్చు నడంగు నన్నచోఁ
గర్మము బుద్ధిఁ జూడ జడకార్యము గాని ప్రపంచకల్పనా
కర్మమునందుఁ గర్తయనఁ గా విలసిల్లఁగఁ జాల దీజగ
త్కర్మక కార్య కారణము గావున నీశుఁడు విష్ణుఁ డారయన్. 581

వ. కావున మీర లవ్వాసుదేవుని నధికారానుసారంబున నిశ్చితార్థఫలసిద్ధి గలవా
రలై మనోవాక్కాయకర్మంబుల నిష్కపటవృత్తిం దగిలి వినుతినతిపరిచర్యా
పూర్వకంబుగాఁ గామదుఘుంబు లయినయతనిపాదపంకజంబులు భజియింపుం
డదియునుం గాక. 582

సీ. రూఢి నీశ్వరుఁడు స్వరూపంబునం జేసి పూని విశుద్ధవిజ్ఞానఘనుఁడు
నగుణుండు నయినఁ దా నరయనికర్మమార్గమునందు ద్రవ్యాదిద్రవ్యములను
శుక్లాదిగుణము విస్ఫురదవఘూతాదిసత్క్రియలును మంత్రసంచయంబు
సంకల్పమును యాగసాధ్య మైనట్టియఖండోపకారంబు ఘనపదార్థ

తే. శక్తియు మఱి జ్యోతిష్టోమసవనముఖ్య, నామత బహునిశేషగుణతను మెఱయు
నట్టియధ్వరరూపమై యఖిలజగము, నందు ననిశంబుఁ బ్రఖ్యాతి నొందుచుండు.

వ. అదియునుం గాక దారుస్థితం బైనయనలంబు తద్దారుగుణంబు లయినదైర్ఘ్యవ
క్రత్వాదికంబుల ననుసరించుచందంబున నవ్యక్తంబు తత్తోభకం బయినకాలం
బును వాసనయు నదృష్టంబు ననుకారణంబులచేతం బుట్టినశరీరంబునందు విష
యాకారం బయినబుద్ధి నొంది తద్విషయాభివ్యంగ్యం బైనయానందస్వరూపుం
డగుచుఁ గ్రియాఫలంబునం బ్రసిద్ధి నొందు నని చెప్పి వెండియు నిట్లను మదీయ
జనంబు లిమ్మేదినీతలంబున దృఢవ్రతు లై యజ్ఞభుగీశ్వరుండును గురుండును
నయినసర్వేశ్వరుని హరిని నిరంతరంబును స్వధర్మయోగంబునం బూజించు
చున్న వారలు వారునన్నాశ్చర్యకరంబుగా ననుగ్రహించుహా రని హరిభక్తిరతు
లైనమహాత్ముల నుతియించి వెండియు నిట్లనియె. 584

మ. వరసంపద్విభవప్రతాపసుమహైశ్వర్యంబులం బొల్చునీ
ధరణీనాథుల తేజ మంచితతపోదాంతిక్షమావిద్యలం
గర మొప్పారు ధరాసుపర్వహరిభక్తశ్రేణులం దెప్పుడ
ధరలోనం బ్రభవింప కుండు నని యద్ధాత్రీవిభుం డిట్లనున్. 585

చ. అరయఁగ నేధరామరపదాంబుజరేణువు లర్థిఁ దాల్చి య
ప్పరమపురాణపూరుషుఁడు బ్రాహ్మణదేవుఁడు నైనయట్టియీ
శ్వరుఁడు సదానపాయినిని సాగరకన్యను సర్వలోకవి
స్ఫురితపవిత్రకీర్తియును బొంది విభూతిఁ దనర్చుఁ గావునన్. 586

సీ. ఏవసుధామరసేవను జేసి యశేషగుణాన్వితస్థితిఁ దనర్చు
సర్వేశ్వరుఁడు మఱి సంతుష్టుఁ డగు నట్టిధరణిదివిజులఁ దద్ధర్మపరులు

నలఘువినీతులు నై యవశ్యంబును సేవింపరే ధరాదేవనిత్య
సేవచేఁ బురుషుఁడు చిరతరజ్ఞానవిద్యాభ్యాసి గా కున్న నైన నతఁడు
తే. వేగమున నంతరంగంబు విశద మగుటఁ, జేసి కైవల్యపదమును జెందు నట్లు
గాన లోకులు భూదేవతానికరముఁ, దగిలి భజియింపవలయు నుదాత్తమతిని.
వ. మఱియు. 588

సీ. విజ్ఞానఘనుఁ డన వెలయుసీశ్వరుఁడు తత్త్వజ్ఞానయుతు లైనవారిచేత
దీపింప నిం ద్రాదిదేవతోద్దేశంబునను భూమిసురముఖంబున హుతంబు
లగుహవిస్సులఁ దృప్తి నందినగతి నచేతన మైనయాహుతాశనముఖంబు
వలన వేల్చినహవిస్సులచేతఁ దృప్తుండు గా కుండుఁ గావున లోకమందు.
తే. నగ్నిముఖమునకంటె ధరామరేంద్ర, ముఖము పరిశుద్ధమత్యంతముఖ్య మనఁగఁ
దనరునదిగాన భూసురార్చనము సకల, జనులుఁ గావింపఁదగు నార్యజనములార.
వ. అదియునుం గాక. 590

సీ. ఏవేదమందేని నీవిశ్వ మెల్లను దర్పణప్రతిబింబిత మగువస్తు
నివహంబుకైవడిఁ దివిరి ప్రకాశించు నట్టివిరజమును నవ్యయంబు
నగుచు సనాతనం బగువేద మేధరా దేవతాజన మనుదినముఁ దగిలి
మహితశ్రద్ధాతపోమంగళమానసంయమసమాధులఁ బొలుపారు చుండి
తే. యర్థి సదసద్విచారు లై యధికరింతు, రట్టివారల పదరజం బర్థిఁ దాల్చు
నలఘులకు సర్వపాపక్షయంబు నఖిల, సద్గుణావాప్తియును నగుఁ జతురులార.
వ. కావున నట్టివిప్రపాదసరోజరేణువు లేనును గిరీటంబున ధరియింతు నిట్లుబ్రాహ్మణ
భజనంబునం జేసి యవాప్తసకలగుణుండును శీలధనుండును గృతజ్ఞుండును శ్రద్ధా
యుక్తుండును నైనమహత్తు నఖిలసంపదలుఁ బ్రాపించుం గావున గోబ్రాహ్మణ
కులంబును నతిచరసమేతుం డయినజనార్దనుండును నాయెడం బ్రసన్ను లయ్యె
దరు గాక యని పలుకు చున్నపృథుచక్రవర్తిం గనుంగొని పితృదేవద్విజసత్పు
రుషులు సంతుష్టాంతరంగు లై సాధువాదంబుల నభినందించి యిట్లనిరి. 592

క. మనుజేంద్ర నీకతంబున, ననుపమఘనబ్రహ్మదండహతుఁ డత్యఘవ
ర్తనుఁడు నగునట్టివేనుం, డనయము నరకంబువలన నర్థిఁ దరించెన్. 593

వ. కావునం 'బుత్రేణ లోకాఁ జయతి' యనువేదవచనంబు నిశ్చయం బదియు
నుం గాక. 594

చ. పురుషవరేణ్య హేమకశిపుండు రమాలలనేశునిందచే
నరకము నొందఁ గోరియు గుణజ్ఞుఁడు భాగవతుండు నైనయా
వరతనయప్రభావమున వాసికి నెక్కి విధూతపాపుఁ డై
నిరయముఁ బొందఁ డయ్యె నతినిర్మలకీర్తిఁ దనర్చెఁ గావునన్. 595

క. అని పలికి వీరవర్యుం, డనఁ దగుపృథుశాశ్వతంబు లగుహాయనముల్

దనరఁగ జీవింతువు గా, కని తగ నాశీర్వదించి యభిమత మొప్పన్. 596

వ. వెండియు నిట్లనిరి దేవా నీకు సకలలోకభర్త యగు నారాయణునందు నిట్టిభక్తి
వొడముటం జేసియు బ్రహ్మణ్యదేవుండు నుత్తమశ్లోకుండు నైనసర్వేశ్వరుని
సత్కథాజాలంబు వ్యక్తంబు సేయు చున్ననీవు మాకు నాథుండ వగుటం జేసియు
నేము ముకుందదాసుల మైతి మీభవదీయప్రజానుశాసనంబు ప్రజానురాగంబు
గలకారుణ్యమూర్తు లైనమహత్తులకు స్వభావంబులు గావున నాశ్చర్యంబు
గాదు దైవసంజ్ఞితంబు లయినకర్మంబులచేత వినష్టజ్ఞానుల మై పరిభ్రమించు
మాదగుతమగిపారంబుఁ గంటి మేసర్వేశ్వరుండు బ్రాహ్మణజాతి నధిష్ఠించి క్షత్త్రి
యులను క్షత్త్రియజాతి నధిష్ఠించి బ్రాహ్మణులను నీయుభయంబు నధిష్ఠించి
విశ్వంబును భరియించు నట్టివివృద్ధసత్త్వుండు సర్వరూపుండు మహాపురుషుండు
నైనపృథునకు నీశ్వరబుద్ధిం జేసి యేము నమస్కరింతు మనుసమయంబున. 597

పృథుచక్రవర్తియొద్దకు సనకాదు లరుగుదెంచుట

క. వినువీథినుండి మెల్లన, చనుదెంచిరి బాలసూర్యసంకాశతనుల్
జనవినుతసిద్ధవర్యులు, సనకాదులు శేముషీనిచక్షణు లంతన్. 598

వ. ఇట్లు సనుదెంచి. 599

క. అనఘాత్ము లతిథిరూపం,బున రా గృహమేధి ప్రాణములు నుద్గతిచేఁ
దనరినఁ బ్రత్యుద్గతివం,దనముల మరలం బ్రతిష్ఠితము లగు ననుచున్. 600

క. వినఁబడువచనన్యాయం,బున నుద్గతను లగు ప్రాణములఁ గ్రమ్మఱఁ బొం
దను గోరువాఁడునుంబలె, ననుచరబుత్విక్సదస్యుఁ డై పృథుఁ డంతన్. 601

తే. ఇంద్రియేశుఁడు గంధాదికేష్టగుణముఁ, గూర్చి యుగ్గమనక్రియఁ గోరి చేయు
పగిదిఁ బృథుచక్రవర్తిసంభ్రమముతోడ, మహితభక్తిని బ్రత్యుద్గమంబు సేసె. 602

క. ఘనగౌరవమున నమ్మని, జనచిత్తవశీకృతుండు సభ్యుఁడుఁ బ్రియుఁడున్
వినయానతకంధరుఁ డై, జనవరుఁ డాపరమయోగిచంద్రుల నెలమిన్. 603

సీ. పూని యర్హాసనాసీనులఁ గావించి కర మర్థి విధివత్పరికారమునను
బూజించి తత్పదాంభోరుహక్షాళనసలిలంబు లాత్మ మస్తమునఁ దాల్చి
హాటకకలితసింహాసనాసీను లై విహితాగ్ను లనుబోలి వెలుఁగు చున్న
శర్వాగ్రజస్తుల సనకాదులను జూచి యతులశ్రద్ధాసంయమాన్వితుండుఁ

తే. బరమసంప్రీతమతియు నై పలికె రాజు, గోరి యోమంగళాయనులార పూర్వ
భవమునం దెద్ది మంగళప్రదసుకర్మ, మేరు జేసితి మిము: జూడ నిపుడు గలిగె. 604

వ. అని వెండియు. 605

క. భువి నెవ్వనియెడ విప్రులు, భవుఁడును విష్ణుఁడుఁ దదీయభక్తులును బ్రస
న్నవదను లగుదురు వానికి, భువి దివిని నసాధ్యకర్మములు లే వరయన్. 606

వ. అని మఱియు ననఘాత్ములారా! లోకంబుల నీక్షించుచుం బర్యటనంబు సేయు

మిమ్ము సర్వదర్శనుం డయిసయాత్మం గనుంగొనఁ జాలనిసర్వదృశ్యంబుచందం
బున నీలోకంబు గనుంగొనఁ జాలకుండు నట్టిమహాత్ముల రయినమీదర్శనంబునం
జేసి యేను ధన్యుండ నైతి నదియునుం గాక. 607

చ. అరయ ధరిత్రి నెవ్వనిగృహంబు మహార్హాజనోపయోగ్యవి
స్ఫురితతృణాంబుభృత్యగృహభూముల సారెఁ దనర్చు నట్టిమం
దిరపతి వేద మైన జగతిం గడు ధన్యుఁ డటంద్రు గాన సు
స్థిరమతి మీరు వచ్చుట నశేషశుభంబుల నేను బొందెదన్. 608

వ. అదియునుంగాక. 609

చ. వరమతులార యెవ్వనినివాసముఁ దీర్థపదాంతరంగు లై
పరఁగినయట్టిభాగవతపాదజలంబులు సోఁకవేని ద
త్పురుషుఁడు భూరిసంపదలఁ బొంపిరిపోయిన నైన వానిమం
దిర మురగప్రకీర్ణజగతీజముఁ బోలు నటంద్రు కోవిదుల్. 610

వ. అని పలికి వెండియు ని ట్లనియె. 611

సీ. పరమపావనులార బాల్యంబునందుండి మానితశ్రద్ధాసమన్వితులును
గుణనిధుల్ ధైర్యయుక్తులు ముముక్షువులు నై యధికవ్రతంబుల నాచరింతు
రట్టిపుణ్యులు భవదాగమనంబు స్వాగత మయ్య సత్కృపాకలితులార
యనివారితవ్యసనార్ణవం బయినట్టిభూరిదుర్లంఘ్యసంసారమందు

తే. మతివిహీనస్వకీయకర్మములఁ జేసి, యడరి మగ్నుల మై యింద్రియార్థములనె
తివిరిపురుషార్థములుగాఁగఁ దెలియుమాకుఁ,గుశలమున్న దెలో కైకకుశలులార.

వ. మీర లాత్మారాము లగుటంజేసి మీయందుఁ గుశలాకుశలరూపంబు లయిన
మతివృత్తులు సంభవింపవు గావునం గుశలప్రశ్నం బుపపన్నంబు గాదు నేను
గృతవిశ్వాసుండ నై సంతప్తు లయినవారలకు సుహృత్తు లైనమిమ్ము నాకు నీ
సంసారంబునందు నేమిట వేగంబె క్షేమంబు గలుగు నని యడిగెద నాత్మవం
తులకు నాత్మయు నాత్మభావనుండు నయినయీశ్వరుండు భక్తానుగ్రహంబు
కొఱకు నీలోకంబుల మీవంటిసిద్ధరూపంబున వర్తించు చుండు నని పలికిన
యతని గంభీరార్థగౌరవంబులును శుభకరంబులును న్యాయసహితంబులును మితా
క్షరంబులును శ్రోత్రప్రియంబులును నయినవచనంబులు విని సంప్రీతచేతస్కుం
డును మందస్మితుండును నై సనత్కుమారుం డి ట్లనియె. 613

మ. ధరణీశోత్తమ సర్వభూతహితచేతస్కుండ వై ధర్మసు
స్థిరభాగ్యోదయశాలి వై యెసఁగునీచే సాధులోకోత్తరో
త్తరసంప్రశ్నము నేయఁగాఁబడె మహాత్మా సాధులోకైకస
చ్చరితంబుం దలపోయ నిట్టిద కదా చర్చింప లోకత్రయిన్. 614

తే. ధరణి సజ్జనసంగంబు దలఁప నుభయ, సమ్మతం బగువారలు సలుపునట్టి

సరససంభాషణప్రశ్నసరణినిఖిల,జనములకు సుఖకర మగు జనవరేణ్య. 615

వ. అని యభినందించి మోక్షసాధనోపదేశకాముం డైనపృథుచక్రవర్తికి వెండియు నిట్లనియె. 616

సీ. ధరణీశ మధునిషూదనుఁ డైనయట్టినా రాయణులలితపాదారవింద
వరగుణధ్యానధీపరిణతత్వంబున సకలాత్మమలవిమోచనము లైన
రతియును నిత్యవై రాగ్యంబు మొదలుగా లోకోత్తరుఁడ వైననీకుఁ గలవు
సమ్యగ్విచారశాస్త్రములందు జనులకు నేమంబునకును నిశ్చితము లయిన

తే. యాత్మవ్యతిరిక్తవస్తువులందు వీత,రాగతఁ దలంప నిర్గుణబ్రహ్మ మయిన
యాత్మయందులరతియును ననఁగ నివియ, హేతువులు బుద్ధిఁ జింతింప నిర్ధచరిత.

వ. కావున శ్రద్ధయు భగవద్ధర్మచర్యయుఁ దద్విశేషజిజ్ఞాసయు నాధ్యాత్మికయోగ
నిష్ఠయు యోగీశ్వరోపాస్తియుఁ బుణ్యోపాశ్రయుండును బుణ్యశ్రవణుండును
నైననారాయణకథాలాపంబులు' నరేంద్రియారామము లైనవారలతోడిసంగతుల
యందు విరక్తియు వారలకభిమతంబు లైనయర్థకామంబులందు ననాకాంక్షయు
సర్వేశ్వరునిగుణకీర్తనామృతపానంబు దక్క నితరపదార్థంబులందు వైరాగ్యంబు
నొంది యాత్మారామత గలిగి విజనస్థలంబులందులరుచి గలుగుటయును నహిం
సయు శమాదిప్రధానవృత్తియు నాత్మహితానుసంధానంబును భగవత్కథాను
స్మరణంబును నకామ్యంబు లయినయమనియమంబులును నితరభక్తిమార్గాగర్హా
ణంబును యోగక్షేమార్థక్రియారాహిత్యంబును శీతోష్ణాదిద్వంద్వసహిష్ణు
తయు భాగవతకర్ణాలంకారభూతం బగుభగవద్గుణాభిధానంబును వీనిచేత విజృం
భమాణం బయినభక్తియోగంబునంజేసి యనాత్మయందు నసంగంబును గార్య
కారణరూపం బగునిర్గుణబ్రహ్మంబునందు రతియును నెప్పుడు గలుగు నప్పుడ
సదాచార్యానుగ్రహవంతుం డయినపురుషుండు బ్రహ్మనిష్ఠులతోడఁ జెలిమి
సేయుచు నీషణత్రయంబు వర్జించి ప్రకృతిం జేరక జ్ఞానవైరాగ్యవేగంబునంజేసి.

సి. అనఘ సాక్షాత్కార మగుభక్తియోగాగ్నిఁ గడఁగి జీవాధారకమును బంధ
భూతాత్మకంబు నై పొలుచుహృన్గ్రంథిని బూని స్వకారణభూతమయిన
యరణి దహించుహ్యాతాశనుకైవడి నిర్ధహించిన నిట్లు నెఱసి దగ్ధ
చిత్తుఁ డై ముక్తనిఖిలాత్మగుణుఁడు సద్ధర్ముఁడు నైనయతండు మిగుల

తే. నగ్ని బాహ్యంబు లయినఘటాదికములు, నాంతరము లైనసౌఖ్యదుఃఖాదికములు
ననువిభేదము లాత్మభేదనము లగుట, నయ్యుపాధివినాశంబు నందఁగలఁడు. 619

వ. అది యిట్లనిన. 620

చ. పురుషుఁడు నిద్రవోఁ గలల: బొందినయాత్మసుఖైకహేతు వై
పరఁగినరాజభృత్యజనభావగుణంబులు సంప్రబోధమం
దరయఁగ మిథ్య యైనగతి నాంతరబాహ్యగుణప్రభేదముల్

పరువడిఁ గాన కుండు జనపాలనశీలన నిత్యఖేలనా. 621

వ. మఱియును ద్రష్టయైనయాత్మయు దృశ్యం బయినయింద్రియార్థంబు ననువీనికి నహంకారంబు సంబంధహేతు వగుటంజేసి యది యంతఃకరణంబునం గలుగు చుండు జాగ్రత్స్వప్నంబులయం దీభేదంబు గనుంగొను చుండు నిట్టియంతఃకరణంబు లేనిది యగుసుషుప్తికాలంబునం బురుషుండు జలదర్పణాదినిమిత్తాభావం బగునప్పుడు బింబప్రతిబింబభేదంబు గనుంగొననిచందంబున దృశ్యభేదంబు గనుంగొన కుండుఁ గావున నంతఃకరణవిలయంబు నొందిన బాహ్యాంతరభేదంబు కన కుండుట నిశ్చయం బని వెండియు నిట్లనియె. 622

సీ. భువివిషయాకృష్టభూతంబు లయినయింద్రియములచేతను దివిరి మనము
దగ విషయాసక్తిఁ దగిలి యాంతర మైనయహితవిచారసామర్థ్య మెల్ల
శరకుశాదిస్తంబజాలంబు ప్రవహతోయములు గ్రోలుగతిఁ గ్రమంబున హరించు
నీరీతి నంతర్విచారసామర్థ్యంబు నపహృతం బయినఁ బూర్వాపరాను

తే. మేయసంధానురూపసంస్మృతి నశించు, నది నశించిన విజ్ఞాన మంతఁ దొలఁగు
నట్టివిజ్ఞాననాశంబు నార్యజనులు, స్వాత్మ కది సకలాపహ్నవం బటంద్రు. 623

వ. అదియునుం గాక 'యాత్మన స్తు కామాయ సర్వం ప్రియం భవతి' యనువేద వచనంబునంజేసి విషయంబులకుం బ్రియతమత్వం బైనయాత్మోపాధికంబునొంది యాత్మాపహ్నవంబునం బాటిల్లుస్వార్థనాశం బెట్టిగలుగు దానికంటె లోకంబున నధికం బైనస్వార్థనాశంబు లే దది యెట్లనిన సర్వార్థనాశంబునకు స్థైర్యంబు నొందించునట్టి యర్థకామాభిధ్యానంబునం దద్ధేతుకం బైనస్వార్థనాశంబునం బరోక్షాపరోక్షరూపజ్ఞానంబునంజేసి నశించుం గావున నాత్మాపహ్నవంబున కంటె నధికతరం బైనసర్వార్థనాశంబు లే దని వెండియు నిట్లనియె. 624

సీ. అనఘ యీసంసార మతిశయంబునఁ దరియింపంగ మది నిశ్చయించువాఁడు
గైకొని ధర్మార్థకామమోక్షములకు నతివిఘాతుక మెద్ది యట్టిదాని
వలన సంగము సేయ వలవ దాధర్మాదులందుఁ ద్రివర్గంబు నంతకోగ్ర
భయయుతం బగుటను బరమమోక్షంబె ముఖ్యార్థ మై విలసిల్లునంద్రు బుధులు

తే. భువి గుణవ్యతికరమునఁ బుట్టినట్టి, యబ్జజాతాదులకు నస్మదాదులకును
గాలవిధ్వంసితాఖిలక్రమము గల్గు:, గలుగ దెన్నఁడు సేమంబు గాన వినుము.

వ. మోక్షంబె పరమపురుషార్థం బని చెప్పి వెండియు నిట్లనియె నరేంద్రా దేహేంద్రియప్రాణబుద్ధ్యహంకార పరివృతంబు లయినయీస్థావరజంగమంబుల హృదయంబులందు వ్యాపకుండుఁ బ్రత్యక్షభూతుండుఁ బ్రత్యగ్రూపుండు భగవంతుండు నయినయీశ్వరుం డంతర్యామిరూపంబునం బ్రకాశించు చుండు నిది నారాయణుని సద్రూపంబు గాఁ దెలియు మని వెండియు నిట్లనియె. 626

ఉ. భూవర యేమహాపురుషభూషణునందుల నీసమస్తవి

శ్వావళి లీనమై సదసదాత్మకభావము నొంది భూరిమా
యావిభవంబులం దగి సమగ్రవివేకనిరోధిస్రగ్ఘనా
శీవిషబుద్ధి దోఁచుచు విశేషగతిఁ బెలుఁగొందు నెప్పుడున్. 627

చ. సుసుహితనిత్యముక్తపరిశుద్ధవిబుద్ధసుతత్త్వుఁ డై యుసు
క్రముఁ డభిభూతసత్వ్వకృతికర్మకళంకుఁడు నైనయట్టియు
త్తమచరితుం గృపాకరు సుదాత్తగుణోన్నతు నీశ్వరేశుఁ జి
త్తమునఁ దలంపు మయ్య జనతాపరికర్షణ దుష్టశిక్షణా. 628

సీ వసుమతీనాథ యెవ్వనిపాదపద్మపలాశవిలాసస్సల్లలితభక్తి
సంస్మరణంబుచే సజ్జనప్రకరంబు ఘనకర్మసంచయగ్రథిత మగున
హంకార మనుహృదయగ్రంథి: జెఱుతురు విపరింప నిట్లు నిర్విషయమతులు
మహి నిరుద్ధేంద్రియమార్గులు నైనట్టియతులకుఁ జేరంగ నలవిగాని

తే. యట్టిపరమేశుఁ గేశవు నాదిపురుషు, వాసుదేవుని భువనపావనచరిత్రు
నర్థి శరణంబుగాఁ దత్పదాంబుజములు, భక్తిసేవింపు గుణసాంద్రపార్థివేంద్ర.

మ. అరిషడ్వర్గమహోర్మినక్రనికరవ్యాకీర్ణసంసారసా
గర మబ్జోదరకీర్తనాతరణిసాంగత్యంబునం బాసి తా
మరుదారంగ నఘూహప్రకటయోగాదిక్రియాయుక్తిచేఁ
దరియింపఁ బదిఁ గోరువారలకు దుర్ధాంతం బగుం గావునన్. 630

మ. ధరణీశోత్తమ నీవు కేవలసముద్యద్భక్తిధీయుక్తమై
వరగోవిందపదారవిందయుగభాస్వన్నావ సంధించి దు
స్తరభూరివ్యసనాకరోల్లసితమర్దాంతోగ్రగంభీరసం
సరణాంభోధిఁ దరింపవయ్య పరమోత్సాహంబు దీపింపఁగన్. 631

క. అని యీగతిఁ బంకరుహా,సనసుతుఁడును బ్రహ్మబోధశాలియు నగునా
ఘనయోగివల్లభునిచే,తను దెలియఁగఁబడినబ్రహ్మతత్త్వం డగుచున్. 632

క. జనపతి మునిఁ బొగడి ముదం,బున నిట్లనుఁ బూర్వజన్మమున నే దీనా
వనుఁ డైనయీశ్వరునిచే,తను నిక్కమనుగ్రహింపఁ దగితి మునీంద్రా. 633

క. వినుఁ డట్టియనుగ్రహసా,ధనమునకై మీర లిపుడు దగ నిచ్చటికిం
జనుదెంచితిరి దయాళురు, ననఘులు భగవతవరులు నగునుత్తములున్. 634

సీ. నిరతంబు నాయందు నిష్పాదితము లగు దేహసమేతమదీయరాజ్య
సర్వసంపదలును సద్ద్విజదత్తముల్ గావునఁ బ్రాణకాంతావిభూతి
మందిరసుతరాజ్యమహిబలకోశపరిచ్ఛదంబుల నెల్ల ధృతిఁ దలంప
రాజుకు భృత్యుండు రాజకీయము లగుతాంబూలముఖపదార్థములఁ జేసి

తే. రమణసంతర్పణోపచారములు నడపు, గతిని వారల కవి నివేదితములయ్యెఁ
గాన మీ కుపచార మేగతి నొనర్తు, నతులగుణసాంద్ర యోగికులాబ్ధిచంద్ర.

వ. అది యెట్లు బ్రాహ్మణాధీనం బంటి రేని సేనాధిపత్య రాజ్యదండనేతృత్వసర్వలో
కాధిపత్యంబులు వేదశాస్త్రవేది యైనబ్రాహ్మణునక కాని యితరులకు యో
గ్యంబులు గావు కావున బ్రాహ్మణులకు భోజనవసనదానంబులు స్వకీయంబు లై
యుండు క్షత్త్రియాదులకు బ్రాహ్మణానుగ్రహంబున నన్నమాత్రంబు దక్కం
దక్కినవస్తుస్వాతంత్ర్యంబు లేదు గావున మీకు గురుదక్షిణ యేమి సమర్పిం
చువాఁడ నదియునుం గాక స్వాతంత్ర్యంబు గలిగిన నిట్టియథ్యాత్మవిచారులు
వేదాంతవేదులు నైనభగవద్భక్తి నుపదేశించెడు మీవంటిపుణ్యాత్ములకుం బరి
హాసాస్పదుండు దక్కఁ దక్కినవాఁ డెవ్వం డంజలిమాత్రంబు దక్కఁ దక్కిన
ప్రత్యుపకారంబు సేయం దలంచు నది గావున దయాళువు లైనమీరలు స్వకృ
తోపచారంబులంజేసి సంతుష్టాంతరంగు లగుదురు గా కని పలుకు చున్నయాది
రా జయినపృథుచక్రవర్తిచేతఁ బూజితుఁ డై యాత్మయోగనిష్ఠు లైనసనకాదు
లతనిస్వభావంబుఁ బ్రశంసించుచు సమస్తజనంబులుఁ జూచు చుండ నాకాశ
గమనంబునం జని రయ్యవసరంబున. 636

పృథుచక్రవర్తి జ్ఞానవైరాగ్యవంతుం డై ముక్తి నొందుట

ఆ. విను మహాత్మముఖ్యుఁ డన నొప్పు వైన్యుఁ డే, కాగ్రచిత్తుఁ డగుచు నాత్మనిష్ఠుఁ
డైనయట్టితను నవాప్తకామునిఁ గాఁగ, బుద్ధిలోనఁ దలఁచె భూవరుండు. 637

వ. అంత. 638

సీ. కర్మంబులను యథాకాలదేశోచితబలవిత్తములు గాఁగఁ బరఁగుధర్మ
ములను బ్రహ్మార్పణబుద్ధిని జేసి కర్మాసక్తుఁ డగుచు సమాహితుండు
ప్రకృతికంటెను దన్నుఁ బర మైనయాత్మను గర్మసంచయసాక్షిఁ గాఁగ బుద్ధి
నర్థిఁ దలంచుచు నాచరించుచు నట్ల మెఱసి సామ్రాజ్యలక్ష్మీసమేత

తే. మందిరోద్యానవనభూములందు రాజ్య
గరిమ వర్తింపఁగా నహంకారరహితుఁ
డగుచుఁ దనచిత్తమున నింద్రియార్థములను
దగుఁ గయ యుండె సన్మహోదారుఁ డగుచు. 639

వ. ఇ ట్లథ్యాత్మయోగనిష్ఠుం డై కర్మంబుల నాచరించుచు నర్చి యనుభార్య
యందు విజితాశ్వుండు ధూమ్రకేశుండు హర్యశ్వుండు ద్రవిణుండు
వృకుండు ననునాత్మసము లైనపుత్త్రుల నేవురం గనియె నంత. 640

క. జనవినుత భూమివలనను, ధనముల మర్యాదఁ గొనుచు దాననిమిత్తం
బునఁ గ్రమ్మఱఁ దా నిచ్చుచు, దిననాయకుఁ బోలి వసుమతీపతి యొప్పెన్. 641

వ. అతండు మఱియు నగ్నిచందంబునం దేజోదుర్ధర్షుండును మహేంద్రునిపగిది దుర్జ
యుండును ధరణికరణి సతతక్షమాయుక్తుండును స్వర్గంబునుం బోలె నభీష్టదుం
డును బర్జన్యునిభాతిఁ గామితప్రవర్షణుండును సముద్రరీతిగాంభీర్యయుక్తుండును

మేరువుపోలికి సత్త్వవంతుండును ధర్మరాజుకైవడి ననుశాసకుండును మహేం
ద్రునివిధంబున నైశ్వర్యవంతుండును గుబేరునిమాడ్కి ధనవంతుండును వరుణుని
సరణి గుప్తార్థుండును సర్వాత్మకుం డగువాయువుచెలువున బలౌజస్తేజోయుక్తుం
డును రుద్రునిపగిది నసహ్యతేజుండును గందర్పునియనువున సౌందర్యవంతుం
డును మృగరాజునోజ నధికశౌర్యోపేతుండును మనువుననువున వాత్సల్య
యుక్తుండును నజునిచందంబునం బ్రభుత్వసమేతుండును బృహస్పతిగరిమ బ్రహ్మ
వాదియు సర్వేశ్వరునిజాడ జితేంద్రియుండును నై విష్వక్సేనానువర్తను లైన
గోగురువిప్రజనంబులందు భక్తిగలిగి లజ్జావినయశీలంబులందును బరోపకారంబు
నందును నిరుపముం డై యవ్విధంబున సర్వలోకపాలకప్రథగ్విధగుణంబుల
నన్నింటినిం దా నొక్కరుండ ధరియించి. 642

క. అనఘాత్మక లోకత్రయ,మున సజ్జనకర్ణరంధ్రముల వినఁబడు నా
వినుతయశోమహనీయుఁడు, జనవినుతుం డైనరామచంద్రునిమాడ్కిన్. 643

చ. సరసవచోర్థసత్పురుషసంఘసమంచితగీయమానను
స్థిరవరకీర్తిపూరము సుధీజనకర్ణములందు నించి తా
నిరుపమసౌమ్యభాషణమనీషలచేతఁ బ్రజానురక్తుఁ డై
ధరణిని రాజనామమునఁ దాఁ దగు రెండవచంద్రుఁడో యనన్. 644

వ. మఱియు నమ్మహాత్ముండు విజ్ఞానియు వర్ణితాశేషస్వానుసర్గుండును బ్రజాపాల
కుండును స్థావరజంగమవృత్తిదాయకుండును సత్పురుషధర్మవర్తనుండును ని
ష్పాదితేశ్వరాదేశికుండును నైనపృథుం డొక్కనాఁడు దనవార్ధకంబు నీక్షించి
నిజాత్మజ నాత్మజులయందు నిలిపి ప్రజలు చింతాతురచిత్తు లగుచుండ నిజభా
ర్యాసమేతుం డై యప్రతిహతనియమంబున వైఖానససమ్మతం బైనయుగ్రతపం
బునందుఁ బూర్వంబున దిగ్విజయప్రవృత్తుం డగుచందంబునం బ్రవృత్తుండై తపో
వనంబునకుం జని యందు. 645

మత్తకోకిలము. కందమూలఫలాశి యై బహుకాల ముగ్రతపఃపరి
స్పందుఁడై యటమీఁదటం దృణపర్ణభక్షణ సేసి యా
చంద మేది జలాశి యై నృపసత్తముం డడి మాని తా
మందగంధవహాశి యయ్యెఁ గ్రమంబునన్ ధృఢచిత్తుఁ డై. 646

వ. ఇట్లు వర్తించుచు. 647

సీ. మొండుగా మిటమిట మండువేసవియందుఁ దప్తపంచాగ్నిమధ్యమున నిలిచి
మానక జడిగొన్నవానకాలంబునఁ బైఁ గోకవేయక బయట నిలిచి
జనులు హూహూ యనుచలివేళఁ గుత్తుకబంటితోయములలోపల వసించి
శిశిరంబు సాల నల్దిశలఁ బర్వినవేళ వెలయ భూశయనుఁడై విశ్రమించి

తే. మహితనియతిఁ దితిక్షాసమన్వితుండు

నియతపరిభాషణుఁడు జితానిలుఁడు దాంతుఁ
డిద్ధమతి యీశ్వరార్పితబుద్ధి యనఘుఁ
డూర్ధ్వరేతస్కుఁడును నై క్రమోచితముగ. 648

వ. అతిఘోరం బయినతపం బాచరించె నివ్విధంబునం గ్రమానుసిద్ధం బయినతపం బున విధ్వస్తాశేషకర్మమలాశయుండును బ్రాణాయామంబులచే జితారిషడ్వ ర్గుండును ఛిన్నబంధనుండునునై పురుషశ్రేష్ఠం డైనపృథుచక్రవర్తి భగవంతుం డైనసనత్కుమారుం డెఱింగించిన యోగమార్గంబున సర్వేశ్వరభజనంబు గావిం చె నిట్లు భగవద్ధర్మపరుండును సాధువర్తనుండును శ్రద్ధాసమన్వితుండును నైన పృథునకు నారాయణునందు భక్తి యనన్యవిషయం బై ప్రవృద్ధం బయ్యె నివ్విధంబున. 649

క. నరలోకోత్తర భగవ,త్పరిచర్యారాధనమునఁ దతశుద్ధాంతఁగ
కరణుం డగునాపృథునకు, సరసిరుహోదరుకథానుసంస్మరణమునన్. 650

క. పరిపూర్ణం బగుభక్తిని, గర మనిశము సంశయాత్మకం బై చాలఁ
వఱలినహృదయగ్రంథిని, నిరసించువిరక్తియుతమనీష జనించెన్. 651

వ. దానం జేసి యతండు సంఛిన్నదేహాత్మజ్ఞానుండు నధిగతాత్మస్వరూపుండు నై గదాగ్రజుం డయినశ్రీకృష్ణునికథాసక్తినొంది సమస్తయోగసిద్ధులందు నిస్సృహ మయుం డగుటను హృదయగ్రంథివిచ్ఛేదకం బయినజ్ఞానయోగంబును విడిచి యాత్మయందు నాత్మయోగంబుఁ గావించి బ్రహ్మభూతుం డయి నిజకళేబరంబు విడువ నిశ్చయించి. 652

సీ. కోరి మడమలచే గుదపీడనము సేసి వాని యుక్తాసనాసీనుఁ డగుచుఁ
దనరుమూలాధారముననుండి వాయువు నొయ్యన నెగయించి యొనర నాభి
కలితంబు గావించి క్రమమున హృద్వత్సకంఠశిరఃకోష్ఠకములఁ జేర్చి
కైకొని మూర్ధభాగములకు నెగయించి ప్రాణముల్ విడిచి యాపవనుఁ బవను

తే. నందు నాకాశ మాకాశమందుఁ దేజ,మందుఁ దేజంబు నుదకంబునందు సుదక
మర్థిఁ గాయంబు మేదినియందుఁ గలిపెఁ, బూని వానియథోచితస్థానములుగ.

వ. మఱియు భూమి నుదకంబునందును నుదకంబును దేజమందు దేజంబును వాయువున వాయువు నాకాశంబునందు నాకాశంబును మనంబున మనంబు నింద్రియంబుల నింద్రియంబులఁ దన్మాత్రలఁ దన్మాత్రల భూతాది యైనయహం కారంబునందు నహంకారంబు మహత్తత్త్వంబునందును గూర్చి యట్టిసర్వకా ర్యహేతుభూతం బైనమహత్తత్త్వంబును జీవోపాధిభూతంబయినప్రకృతియం దుఁ గలిపి జీవభూతుం డయినపృథుండు జ్ఞానవైరాగ్యంబులచేత బ్రహ్మనిష్ఠుం డై మాయోపాధిం బాసి ముక్తుం డయ్యె నని చెప్పి వెండియు ని ట్లనియె.654

సీ. అంత నాపృథునిభార్యామణి యగునర్చి పుడమిపై వడి నదు గిడినఁ గందు

సుకుమారపాదాబ్జసుందరీరత్నంబు నతులపతివ్రత యగుటఁజేసి
యాత్తేశకృతసుప్రతాచరణంబును సుమహితభక్తిశుశ్రూషణమును
నాస్నేయ మగుదేహయాత్రయు ననువీనిచేత మిక్కిలి కృశీభూతదేహ
తే. యయ్యుఁ బ్రియనాథకృతకరుణావలోక
కరతలస్పర్శనాదిసత్కారములను
నబల సుఖస్థితిఁ జెంది యయ్యడవులందుఁ
గృశత మదిఁ దోఁప కుండఁ జరించునపుడు. 655

క. తనమనమున నేదుగఖము, ననయంబు నెఱుంగనట్టియర్చి నిజాధీ
శునిప్రాణరహితదేహము, గనుఁగొని విలపించి విగతకౌతుక యగుచున్. 656

సీ. మానితమందరసానుప్రదేశంబునందుఁ జితారోప మర్థిఁ జేసి
లలితమహానదీసలిలసుస్నాత యై కలితమహోదారకర్తుఁ డయిన
నాథున కుదకదానక్రియల్ గావించి యతిభక్తి సురలకు నతు లొనర్చి
వహ్నికి ముమ్మాటు వలగొని పతిపాదకమలయుగంబుఁ జిత్తమున నిలిపి
తే. వీరవరుఁ డైనపృథుపృథివీత లేశు, నందు ననుగమనము సేయునట్టిసాధ్వి
నర్చిఁ గనుఁగొని దేవభార్యాసహస్ర,మాత్మనాథులఁ గూడి నెయ్యంబుతోడ.

క. పరమోత్కంఠను నమ్మం,దరగిరిసానుప్రదేశతలమున వరుసం
గురియించిరి ననసురభిత, నరమందారప్రసూనవర్షము లంతన్. 658

క. తరమిడి యచ్చర లాడిరి, మొరయించిరి శంఖతూర్యములు దివిజులు వా
డిరి కిన్నరజనులు పర,స్పరనుతు లొనరించి రాసుపర్వాంగనలున్. 659

వ. మఱియు ని ట్లనిరి. 660

సీ. చర్చింప నిట్టియాశ్చర్య మెందేనిని గనుఁగొంటిరే యర్చి యనులతాంగి
ధన్యాత్తురాల్ గదా తనవిభుతోఁ గూడి యిందిరారమణి యజ్ఞేశుఁ గూడి
వెనుచనుకైవడి ననుగమనము సేసె నియ్యమ నిజహృదయేశుఁ డయిన
ఘను వైన్య శ్రీ నూర్ధ్వలోకమ్మును బొందును నేఁ డింతనట్టిసు నిశ్చితంబు
తే. పరమయోగీంద్రులకు దుర్విభావ్యమైన, దృఢసుకర్మమువలన నతిక్రమించి
వైన్యభూమీశువెనుచనివరుసనూర్ధ్వ,గామినియు నయ్యెనీయింతిఘనతనొంది.

వ. కాన పతివ్రతలకు నసాధ్యం బెందునుం గలదే యని మఱియును. 662

క. పరికింపఁగ నేమనుజుఁడు, హరిపదమును బొందఁ జేయునట్టివివేక
స్ఫురణం దనర్చువానికిఁ, బరువడి నిలఁ బొందరానిపదముం గలదే. 663

తే. అట్టియపవర్గసాధన మైనమనుజ,భావ మొందియు విషయసంబద్ధుఁ డగుచు
వసుధనెవ్వఁడు వర్తించువాఁడు ధరణి, ననయము నిజాత్మవంచకుఁ డనఁగబరఁగు.

క. అని వారలు దన్నర్థిని, వినుతింపఁగ నర్చి యాత్మవిభుఁ డగుపృథుఁ డొం
దినయచ్యుతలోకంబున, ననుపమవిభవమును బొందె ననివిదురునకున్. 665

క. మునివరుఁ డగుమైత్రేయుఁడు, వినయంబున నెఱుఁగఁ జెప్పి వెండియుఁ దగ నీ
ట్లను నమ్మహానుభావుం, డనఘుఁడు భగవద్వ్రరుండు నగుఁ బృథుఁ డనఘా. 666

క. ఏ నీ కిప్పుడు నెప్పితి, మానఁగ నీపుణ్యకథను మహితశ్రద్ధా
ధీనుం డై విస్ఫురదవ, ధానుం డై యెవ్వఁడేని దనరినభ క్తిన్. 667

క. వినినఁ బఠించిన వ్రాసిన, వినిపించిన వాఁడు పృథుఁడు విమలగతిం బొం
దినక్రియ హరిపద మొందెడు, ననయము నిర్ధూతపాపుఁ డగుచు మహాత్మా.

సీ. బ్రాహ్మణుఁ డంచితభ క్తిఁ బఠించిన బ్రహ్మావర్చసము సంప్రాప్త మగును
క్షత్త్రియుం డర్థిమైఁ జదివిన విన్నను జగతీవిభుత్వంబు సంభవించు
వైశ్యుండు విని ధనవంతుఁ డై యొప్పును శూద్రుండు వినిన సుశ్లోకుఁ డగును
మఱియును భ క్తి ముమ్మాటు పఠించిన వి త్తవిహీనుండు వి త్తపతియు

తే. నప్రసిద్ధుఁడు ప్రఖ్యాతయశుఁడుఁ బ్రజలు
లేనియధముఁడు విస్తృతసంతానయుతుఁడు
మూర్ఖచిత్తుండు విజ్ఞానబోధమతియు
నగుచు నుతి కెక్కుదురు మహితాత్మ మఱియు. 669

వ. ఈలోకంబునం బురుషులకు స్వ స్త్యయనంబును నమంగళనివారణంబును ధనప్ర
దంబును యశస్కరంబును నాయుష్కరంబును స్వర్గదాయకంబును గలిమలాప
హంబును నైనయీపుణ్యచరిత్రంబు చతుర్విధపురుషార్థకాములైనవారికిఁ జతు
ర్విధపురుషార్థకారణం బగుం గావున వినం దగు సంగ్రామాభిముఖుం డైన రా
జీచరిత్రంబు ననుసంధించి విరోధి నెఱిఁగిన నవ్విరోధి పృథునకుంబోలెఁ గప్పంబు
లిచ్చు ముక్తాన్యసంగుండును భగవద్భక్తుండును నైనవాఁడు పుణ్యంబును
వైన్యమాహాత్మ్యసూచకంబును నైనయీచరిత్రంబు వినుచుం బఠియించుచుం
గృతమతి యై దినదినంబును నాదరంబునం బ్రకటంబు సేయువాఁడు భవసింధు
పోతపాదుం డైనసర్వేశ్వరునియందు నచలం బయినభ క్తి గలిగి పృథుచక్రవర్తి
వొందినవిష్ణుపదంబుం బొందు ననియిప్పుణ్యచరిత్రంబు మైత్రేయుండు విదురున
కెఱిఁగించి వెండిఁకు ని ట్లనియె. 670

క. పృథునకు నర్చికిఁ బుట్టిన, పృథుకీర్తిధనుండు ఘనుఁడు పృథుతుల్యుం డై
పృథుశౌర్యధైర్యధుర్యుఁడు, పృథివిఁ విజితాశ్వుఁ డొప్పుఁ బృథివీపతి యై.

క. వినుమంతర్ధానగతిం, దనరుసునాసీరువలనఁ దగ విజితాశ్వుం
డును మఱి యంతర్ధానుం, డనుపేరఁ బ్రసిద్ధుఁడయ్యె నతిచతురుం డై. 672

సీ. స్థిరమతి రాజ్యాభిషిక్తుఁ డై యమ్మేటి సమమతి నయ్యనుజన్ము లైన
హార్యశ్వనకు సమాదరమునఁ దూర్పు దక్షిణదిశ దగ ధూమ్రకేశునకును
బఁగంగ వృకునకుఁ బశ్చిమభాగంబు ద్రవిణున కర్థి నుత్తరపుదిశను
గొమ రొప్ప నలువురకును బంచి యిచ్చి స్వకాంత లైనట్టిశిఖరడిసికిని

తే. మనుజయోనిని జనియింపుఁ డనుచు మున్ను, పలికినట్టివశిష్ఠశాపమునఁజేసి
పూని త్రేతాగ్ను లతనికిఁ బుత్రులగుచు, జనన మొందిరి సజ్జనస్తవ్యచరిత. 673

వ. వారలు పావకుండుఁ బవమానుండు శుచియు ననునామంబుల మనుష్యయోనిం
బుట్టియు నాత్మప్రభావంబునం గ్రమ్మఱి నగ్నులయి చనిరి తదనంతరంబ. 674

క. అతఁడు నభస్వతి యనియెడి, ద్వితీయపత్నివలనను హవిర్ధానుఁడు నా
నుతుఁ గని విజితాశ్వుం డా,నతవిభుతుఁడు రాజ్యవర్తనము దలపోయన్. 675

క. విమలాత్మ కరాదానము, దమశుల్కాదికము గరము దారుణ మని ధై
ర్యమునఁ దీర్ఘముఖవ్యా,జమునం దద్వర్తనంబు సమమతి విడిచెన్. 676

వ. ఇట్లు విడిచి. 677

క. అతఁ డాత్మదర్శనుం డయి, చతురతఁ బరమాత్ము హంసు సర్వేశ్వరుఁ ద
త్కృతువున యజించి కుశలా,ద్భుతయోగసమాధి ముక్తిఁ బొందె మహాత్మా.

వ. అంత విజితాశ్వుండు పరలోకగతుం డయినహవిర్ధానుండు హవిర్ధాని యను
భార్యవలన బర్హిష్మదుండు గయుండు శుక్లుండుఁ గృష్ణుండు సత్యుండు జిత్వ్ర
తుండు ననుపుత్రుల నార్వురం గాంచె నందు బర్హిష్మదుండు 679

సీ. సంతతసవనదీక్షాశాలి యగుచు ధరాతలం బెల్లను గ్రతువులకును
విలసిల్లుయజనశాలలు వేఱువేఱ కల్పించి యజ్ఞములు గావించుచుండి
చిరకీర్తి యతఁడు ప్రాచీనాగ్రకుశలచే క్షితితలం బెల్ల నాస్తృతము సేయ
వసుధ యెల్లను యజ్ఞవాటమై విలసిల్ల సత్క్రియాకాండనిష్ఠాస్థుఁ డగుచు

తే. సుభగయోగసమాధినిష్ఠుఁడు ప్రజాపతి యగు నని తన్ను జనము నుతింప వెలయు
నట్టిఘనుఁడు హవిర్ధాని యఖిలజగతిఁ, బఱపి కుశలను బ్రాచీనబర్హి యయ్యె. 680

వ. మఱియు నతండు. 681

చ. అలవడ నేసతీమణి సమంచితలీల వివాహవేళ ను
త్కలికఁ బ్రదక్షిణంబు లిడఁగాఁ గని హవ్యవహుండు దొల్లి యి
మ్ముల శుకిఁ జూచి మోహమును బొందినరీతి విమోహి యయ్యె నా
లలితవినూత్నభూషణ యలంకృతచారుశుభాంగి వెండియున్. 682

చ. సురుచిరభంగి నాసతి గిశోరవయఃపరిపాక యై రణ
ద్వరమణిహేమనూపురరవంబు సెలంగఁగ నాడుచుక దివా
కరరుచిరేఖ నొప్పెసఁగఁ గ్రాంచి వినిర్జితు లైరి దేవకి
న్నరనరసిద్ధసాధ్యమునినాగనభశ్చరముఖ్యు లందఱున్. 683

వ. అట్టిసౌందర్యఖనియు సముద్రపుత్రియు నయినశతధృతి యనుకన్యఁ బ్రహ్మ
దేశంబునం బాణిగ్రహణంబు సేసె నాశతధృతివలనం బ్రాచీనబర్హికిఁ బదుగురు
గొడుకులు జనియించిరి వారలు తుల్యనామవ్రతులును ధర్మపారగులును
నయిన ప్రచేతసులు వారుప్రజాసర్గంబునందుఁ దండ్రిచేత నాజ్ఞాపితులయి తపంబు

గావింప వనంబునకుం జనుసమయంబునం దన్మార్గంబునఁ బ్రసన్నుం డగుచు దృశ్యమానుం డైనరుద్రునిచేత నేది యుపదేశింపంబడె దాని జపధ్యానపూజా నియమంబుల సేవించుచు దపస్పతి యైననారాయణుం బదివేలదివ్యసంవత్సరం బులు పూజించి రని చెప్పిన విని విదురుండు మైత్రేయున కిట్లనియె. 684

సీ. తాపసోత్తమ ప్రచేతసులకు నావనమార్గంబునందు నాభర్గుతోడ
సంగ మెట్లయ్యెఁ బ్రసన్నుఁ డై హరుఁ డెద్ది తివుట వారల కుపదేశ మిచ్చె
జీవరాసులకు నాశివుతోడిసంగంబు గడు దుర్లభం బీజగంబునందుఁ
జర్చింప నమ్మేటి సన్తునీంద్రులకును సంచితధ్యానగోచరుఁడు గాని

తే. పుడమిఁ బ్రత్యక్షమునఁగానఁబడఁడుమఱియు, నంచితాత్మసదారాముఁడఖిలలోక
రక్షణార్థంబుగా విరూపాక్షుఁ డాత్మ, శక్తితోఁ గూడి జగతిపై సంచరించు.

రుద్రుండు ప్రచేతసులకు యోగాదేశ మనుస్తోత్రముం దెల్పుట

క. కావున భగవంతుండును, దేవాధీశుండు నయినదేవుని సంగం
బేవెరవున ఘటియించెనొ, యావిధ మంతయును దెలియ నానతి యీవే. 686

క. అనవుడు విదురున కమ్ముని, జననాయకుఁ డనియె నట్టిసాధుసమీషం
దనరుప్రచేతసులును నిజ, జనకునిసద్భాషణములు సమ్మతితోడన్. 687

క. శిరమున వహించి పడమటి, కరిగెడిసమయమున నెదురు నంబుధికంటెం
బఱ పగునొకసరసి మనో,హరనిర్మలసలిలపూర్ణ మైనది యతియున్. 688

సీ. రక్తోత్పలేందీవర ప్రఫుల్లాంభోజకమనీయకహ్లారకలిత మగుచు
గంజాతకింజల్కపుంజవిక్షేపకమందగంధానిలానంద మగుచుఁ
రమణీయహంససారసచక్రవాకకారండవనినదాభిరామ మగుచు
వరమత్తమధుపసుస్వరమోదపల్లవాంకురితలతాతరుభరిత మగుచు

తే. సిద్ధచారణగంధర్వసేవ్య మగుచుఁ
బుణ్యముల కాలయం బయి పొలుపు మిగిలి
లలిత మై చూడ నొప్పగులక్షణములఁ
బరఁగి శుచిలఘురుధురాంబుభవ్య మగుచు. 689

తే. సజ్జనునిహృదయముఁ బోలి స్వచ్ఛమగుచు,హరిపదాకృతి దివిజనిహార మగుచు
ఘనునిసిరిభంగి నర్హాజీవనము నగుచు, మానవతివృత్తిగతిని నిమ్నంబు నగుచు.

తే. శశికరంబులుఁబోలె విశదము లగుచు
హరికథలఁ బోలి కల్మషహరము లగుచు
వహ్నులునుబోలె భువనపావనము లగుచుఁ
బొగడఁ దగ నీరములచేఁ బ్రపూర్ణ మగుచు. 691

వ. ఒప్పునట్టిసరోవరంబుఁ బొడగని యందు నొక్కదివ్యపురుషునిం గని రతండు.

మ. సముదశ్రీకమృదంగవేణుముఖభాస్వన్నాద మై దివ్యమా

ర్గమనోరంజక మై తనర్చువిలసద్గాంధర్వగానంబు నె
య్యము సంధిల్లఁగ వించుఁ దన్మహిమ కత్యాశ్చర్యముం బొంది వే
గమునం దత్కమలాకరంబు వెడలెం గౌతూహలోల్లాసి యై. 693

వ. ఇట్లు వెడలి వచ్చిన. 694

మ. కని రాతాపసపుంగవుల్ దివిజలోకశ్రేష్ఠునిం దప్తకాం
చనవర్ణున్ సనకాదియోగిజనభాస్వద్ధ్యేయమానుం ద్రిలో
చను భక్తానుగుణానుగున్ సుమహితైశ్వర్యుం బ్రసాదాభిశో
భనవక్త్రున్ నిహతాఘకర్తృజనసంపద్భద్రునిన్ రుద్రునిన్. 695

క. అని వారలు దమమనములు, నను రాగము నద్భుతంబు ననయముఁ బొడమన్
వినయము దోఁపఁగ దత్పద, వనజములకు మ్రొక్కి భక్తి వశగతు లగుచున్.

వ. భగవంతుండును నఖిలధర్మ్యుండును గృపాళుండును ధర్మవత్సలుండును న ఖిల పాపహరుండును నయినహరుండు ప్రీతుం డగుచుం బ్రసన్నాంతఃకరణులు ధర్మజ్ఞులు శీలసంపన్నులు సంప్రీతులు నయినవారల కిట్లనియె. 697

సీ. వినుఁడు నృపాలనందనులార మీమదిఁ గలతలం పెల్లను గానవచ్చె
మీకు భద్రం బగు మీరొడ నే ననుగ్రహబుద్ధిచే నిటు గానఁబడితిఁ
గైకొని యిపుడు సూక్ష్మముఁ ద్రిగుణాత్మకము నగునా ప్రకృతికంటెను ధరణిని
బరఁగుజీవునికంటెఁ బరుఁ డైనవాసుదేవునిచరణాబ్జముల్ దనరుభక్తి

తే. నర్థి నెవ్వారు భజియింతు రట్టివారు
నాకుఁ బ్రియతములు వారికి నయచరిత్రు
లార యేను బ్రియుండ నై భూరిమహిమ
వెలయు చుండుదు నది గాక వినుఁడు మీరు. 698

వ. స్వధర్మనిరతుం డైనపురుషుం డనేకజన్మాంతరసుకృతవిశేషంబులం జతుర్ముఖత్వంబు నొంది తదనంతరంబునం బుణ్యాతిరేకంబున నన్నుం బొంది యధికారాంతంబున నేనును దేవతాగణంబులును నవ్యాకృతం బైనయేహరిపదంబును బొందుదు మట్టిపదంబు భాగవతుండు దనంతనె పొందుం గావున మీరు భాగవతత్వంబు నొందుటంజేసి నాకుం బ్రియంబు ఘటియింపుఁడు భాగవతజనంబులకు నాకంటె నధికప్రియుండు లేఁడు గాన వివిక్తంబును జప్యంబును బవిత్రంబును మంగళంబును నిశ్శ్రేయసకరంబును నైననావచనంబు నాకర్ణింపుఁడు సర్గాదిని బ్రహ్మ నిజనందనుల కెఱిఁగించిన శ్రీహరిస్తోత్రంబు మీకు నెఱిఁగింతు వినుం డది యొట్టి దనిన. 699

క. వనజాసనుఁ డాత్మజు లగు, సనకాదులఁ జూచి పలికె సమ్మతితోడన్
వినుఁడు కుమారకులారా, వనజోదరుఁ బొగడ స్తవం బెఱిఁగింతున్. 700

వ. అని హరి నుద్దేశించి వారలు వినఁ నిట్లనియె నోయీ నాత్మవేదు లైనవారలకు

భవదీయోత్కర్షంబు స్వానందలాభకరంబు గావున నట్టిస్వానందలాభంబు మాకుం గలుగవలయు నీవు పరిపుర్ణానందస్వరూపుండ విట్టిసర్వాత్మకుండ వైననీకు నమస్కరింతు నని వెండియు నిట్లనియె. 701

సీ. పద్మజనాభాయ సద్మకర్ణాయ శాన్తాయ విశ్వప్రబోధాయ భూత
సూక్ష్మేన్ద్రియాత్మనే సూక్ష్మాయ వాసుదేవాయ పూర్ణాయ పుణ్యాయ నిర్వి
కారాయ కర్మవిస్తారకాయ క్షేత్రపాలాయ త్రైలోక్యపాలకాయ
సోమరూపాయ తేజోబలాఢ్యాయ స్వయంజ్యోతిషే దురన్తాయ కర్మ

తే. సాధనాయ పురాపురుషాయ యజ్ఞ, రేతసే జీవతృప్తాయ పృథ్వీరూప
కాయ లోకాయ నభసేఽన్తకాయ విశ్వ, యోనయే విష్ణవే జిష్ణవే నమోఽస్తు.

సీ. స్వర్గాపవర్గసుద్వారాయ సర్వరసాత్మనే పరమహంసాయ కర్మ
పాకాయ సద్ధితఫలరూపకాయ కృష్ణాయ ధర్మాత్మనే సర్వశక్తి
యుక్తాయ ఘనసాఙ్ఖ్యయోగీశ్వరాయ హిరణ్యవీర్యాయ రుద్రాయ శిష్ట
నాథాయ దుష్టవినాశాయ శూన్యప్రవృత్తాయ కర్మణే మృత్యవే వి

తే. రాట్స్థిరాయ నిఖిలధర్మాయ వాగ్వి,భూతయే నివృత్తాయ సత్పూర్ణభూరి
వర్చసేఽఖిలధర్మదేవాయ చాత్మ,నేఽనిరుద్ధాయ నిభృతాత్మనే నమోఽస్తు.

తే. సర్వసత్త్వాయ దేవాయ సన్నియామ,కాయ బహిరన్తరాత్మనే కారణాత్మ
నే సమస్తార్థలిఙ్గాయ నిర్గుణాయ, వేధసే జితాత్మకసాధవే నమోఽస్తు. 704

వ. అని మఱియుఁ బ్రద్యుమ్నుండును నంతరాత్మవును సమస్తశేషకారణుండవును జాతుర్హోత్రరూపుండవును నంతకుండవును సర్వజ్ఞుండవును జ్ఞానక్రియారూపుం డవును నంతఃకరణవాసివియు నైననీకు నమస్కరింతు నని. 705

క. అనఘా దేవ భవత్పద, వనరుహసందర్శనేచ్ఛ వఱలినమాకున్
వినువైష్ణవసత్కృత మై, యెనయుభవద్దర్శనంబు నీవె మహాత్మా. 706

వ. అది యొట్టి దనిన. 707

క. అనఘు సకలేంద్రియగుణాం,జనమును భక్తప్రియంబు జలదశ్యామం
బును సౌందర్యసమగ్రము, ననుపమమును నిఖిలమంగళావహ మగుచున్. 708

వ. మఱియును. 709

సీ. అళికులోపమలసదలకశోభిత మగునమృతాంశురేఖానిభాననమును
సమకర్ణదివ్యభూషాప్రభాకలితంబు సుందర భ్రూనాససురుచిరంబు
సలలితకుందకుట్మలసన్నిభద్విజపూరితస్నిగ్ధకపోలయుగముఁ
బద్మపలాశశోభనలోచనంబును మందస్మితాపాంగసుందరమును

తే. సస్మితాలోకసతతప్రసన్నముఖముఁ, గంబుసుందరరుచిరమంగళగళంబు
హారమణికుండలప్రభాపూరకలిత, చారుమృగరాజసన్నిభస్కంధయుతము. 710

వ. వెండియు శంఖచక్రగదాపద్మకలితాయతబాహుచతుష్టయంబును వైజయంతీ

వనమాలికాకౌస్తుభమణిశ్రీవిరాజితంబును నిత్యానపాయిని యయినయిందిరా సుందరీకరత్నపరిస్పందంబునం దనరి తిరస్కృతనికషోపలం బైనవక్షస్థలంబును నుచ్ఛ్వాసనిశ్వాసంబులం జంచలంబు లైనత్రయరుచిప్రకాశమాన దళోదరంబును బూర్వవినిర్జితనిఖలవిశ్వంబునుం బ్రవిష్టంబుఁ జేయురీతి నొందు సలీలావర్తసన్నిభగంభీరనాభివివరంబును బంకజకింజల్కవిభాసితదుకూలనిబద్ధ కనకమేఖలాకలాపశోభితశ్యామపృథులితంబబింబంబును నీలకదళీస్తంభరుచిరో రుయుగళంబును సమచారుజంఘుంబును నిమ్నజానుయుగళంబును బద్మపత్ర్ర భాసురపాదద్వయంబును మదీయాంతరంగతమోనివారక నిర్మలచంద్రశకల సన్నిభనఖంబును గిరీటకుండలగ్రైవేయహార కేయూర వలయముద్రికామణి నూపురాదివిధభూషణభూషితంబును నిరస్తసమస్తనతజనసాధ్వసంబును భక్త జనమనోహరంబును సర్వమంగళాకరంబును నైనభగవద్దివ్యరూపంబుఁ దామస జనసన్మార్గప్రదర్శకుండ వైననీవు మాకుఁ జూపి మమ్ముఁ గృతార్థులం జేయు మని వెండియు నిట్లనియె. 711

సీ. ఆత్మకుఁ బరిశుద్ధిఁ గర్థించువారికి ధ్యేయవస్తువు భవద్దివ్యమూర్తి
యంచితస్వర్గరాజ్యాభిషిక్తున కైన సమధికస్పృహణీయతముఁడ వీవు
సద్భక్తియుతభక్తజనసులభుండవు దుష్టాత్ములకుఁ గడు దుర్లభుండ
వాత్మదర్శనులకు నరయ గమ్యుండవు నై యర్థి విలసిల్లు దనఘచరిత

తే. యిట్టినిఖలదురారాధ్యు నీశు నిన్ను, నెఱియ సుజనులకైన వర్ణింపరాదు
వఱల నెవ్వఁడు పూజించువాఁడు విడువఁ, జాలునే పద్మదళనేత్ర సచ్చరిత్ర. 712

చ. ఎనసినభక్తియోగమున నే భవదీయపదాబ్జ మొందఁ గా
ననయముఁ గోరువాఁడు చటులాగ్రహభీషణవీర్యశౌర్యత
ర్జనములచే ననూనగతి సర్వజగంబులు సంహరించున
య్యనుపముఁ డైనకాలునిభయంబును బొందఁడు సుమ్ము కావునన్. 713

తే. ఇట్టినీపాదమూలంబు లెవ్వఁడేనిఁ, బొంది ధన్యాత్ముఁ డౌ నట్టిపుణ్యుఁ డొండు
మనములోపలఁ గోరునే మఱచి యైన, నవ్యయానంద గోవింద హరి ముకుంద.

క. హరి నీభక్తులతోడను, నిరుపమగతిఁ జెలిమి సేయునిమిషార్ధముతో
సరి గాదు మోక్ష మనిన న,చిరశుభ మగుమర్త్యసుఖముఁ జెప్పఁగ నేలా.

క. దురితవినాశకపదపం,కరుహ భవత్కీర్తితీర్థకణచయబాహ్యం
తరసైకధూతకల్మష, పురుషులు ధరమీఁదఁ దీర్థభూతులుగారే. 716

వ. అట్టిభూతదయాసమేతులును రాగాదివిరహితచిత్తులును నార్జవాదిగుణయుక్తు లును నయినభాగవతజనులసంగంబు మాకుం గలుగఁజేయు మదియు మమ్మనుగ్రహించుట యని వెండియు నిట్లనియె. 717

చ. సరసిజనాభ సత్పురుషసంగసమంచితభక్తియోగవి

స్ఫురణ ననుగ్రహింపఁబడి శుద్ధము నొందినవానిచిత్త మ
స్థిరబహిరంగముం గనదు చెందదు భూరితమస్స్వరూపసం ,
సరణగుహాం జరంబు గనఁ జాలు భవస్మహనీయతత్త్వముఁన్. 718

వ. అది యెట్టి దనిన. 719

సీ. అరయంగ నేమిటియందు నీవిశ్వంబు విదిత మై యుండు నీవిశ్వమందు
నేఁడి ప్రకాశించు నెప్పుడు నట్టిస్వయంజ్యోతి నిత్యంబు నవ్యయంబు
నాకాశమునుబోలి యవిరళవ్యాపక మగునాత్మతత్త్వంబు నధికమహిమ
నమరుపరబ్రహ్మ మగు నని పల్కి యిట్లనియె నవిక్రియుం డైనవాఁడు

తే. నెవ్వఁ డాతఁడు దనయందు నెపుడు నాత్మ, కార్యకరణసమర్థంబు గానిభేద
బుద్ధిజనకంబు నా దగుభూరిమాయ, జేసి విశ్వంబు సత్యంబు గా సృజించె.

ఆ. మరల మరలఁ బెక్కుమాఱు లీవిశ్వంబు, జననవృద్ధినిలయసంగతులను
నందఁజేయుచుండు నట్టియీశ్వరుఁడ వై, తనరునిన్ను నాత్మతత్త్వముగను.

వ. తెలియుదు మని వెండియు నిట్లనియె యోగపరాయణు లగువారు శ్రద్ధాసక్తు లై క్రియాకలాపంబుల నంతఃకరణోపలక్షితం బయినభవదీయరూపంబు యజింతురువారు వేదాగమతత్త్వజ్ఞానులు నీ వాద్యుండవును నాదియు నద్వితీయుండవును మాయాశక్తియుక్తుండవును నై విలసిల్లుచుండుదు నట్టిమాయాశక్తిచేత.

సీ. చతురాత్మ సత్త్వరజస్తమోగుణములు వరుస జనించెను వానివలన
మహదహంకారతన్మాత్రనభోమరుదనలజలావనిమునిసుపర్వ
భూతగణాత్మకస్ఫురణ నీవిశ్వంబు భిన్నరూపమున నుత్పన్నమయ్యె
దేవ యీగతి భవదీయమాయను జేసి రూఢిఁ జతుర్విధరూపమైన

తే. పురము నాత్మాంశమునఁ జొందుపురుషుఁ డింద్రి
యములచే విషయసుఖము లనుభవించు
మహిని మధుమతీకాకృతమధువుఁ బోలి
యతనిఁ బురవర్తి యగుజీవుఁ డంద్రు మతీయు. 723

వ. ఇట్టి జగత్సర్గకుండ వై ననీవు. 724

క. భూతగణంబులచేతనె, భూతగణంబులను మేఘపుంజంబుల ని
ర్ధూతముగఁ జేయుననిలుని, భాతిని జరియింపఁ జేసి పాలుష మొప్పన్. 725

తే. రూఢిఁ దత్తత్క్రియాలబ్ధరూపుఁడవును,సుమహితస్ఫురదమితతేజుఁడవుఁ జండ
వేగుఁడవు నయి ఘనభుజావిపులమహిమ, విశ్వసంహార మర్థిఁ గావింతు వీశ. 727

వ. అది యెట్లనిన.

క. ఇతికర్తవ్యవిచారక, మతిచేఁ దగ నెప్పుడుం బ్రమత్తంబును సం
చితవిషయలాలసము నూ,ర్జితలోభము నైనయట్టిసృష్టి గడంకన్. 123

తే. అప్రమత్తుండ వగుచుఁ బద్మాక్షు నీవు, మ్రింగుదువు చాల నాకట మ్రేఁగుచుండి

నాలుకలు గ్రోయుభూరిపన్నగము వాతఁ,బడినయెలుకను భక్షించుపగిది ననఘ.

చ. అనిశము నస్మదీయగురుఁ డైనసరోరుహసంభవుండు న
మ్మనువులు నాత్మసంశయము మాని భజించుభవత్పదాబ్జముల్
మనమున నిల్పి యుష్మదనమానమహావ్యథఁ జెందునట్టి స
జ్జనుఁడు పరిత్యజించునె భుజంగమతల్పక భక్తకల్పకా. 730

క. కావున నాకును సూరిజ, నావళికిని సర్వసంశయంబుల వాపం
గావను బ్రోవను దగుగతి, నీ వని వినుతించునట్టియీ స్తవ మెలమిన్. 731

వ. రుద్రుండు ప్రచేతసుల కెఱిఁగించి వెండియు ని ట్లనియెఁ బ్రచేతసులారా యిట్టి యోగాదేశనామకం బైనయీస్తోత్రంబు బహువారావృత్తిచేఁ బఠించి మనంబున ధరియించి సమాహితచిత్తులై మీరందఱు నాకరంబున విశ్వాసయుక్తులును స్వధర్మాచారవంతులును భగవదర్పితాశయులునునై జపియించుచు సర్వభూతావస్థితుండు నాత్మారాముండు నైనసర్వేశ్వరుని నుతించుచు ధ్యానంబు సేయుచుఁ బూజించు చుండుఁడు తొల్లి యీస్తోత్రంబు భగవంతుండైనపద్మసంభవుండు సిసృక్షువగుచు నాత్మజుల మైన మాకును సృజియింప నిచ్చగించుభృగ్వాదులకును నెఱిఁగించె మేము నాభృగ్వాదులును బ్రజాసర్గంబునందు బ్రహ్మచోదితులమై యీస్తోత్రంబునంజేసి విధ్వస్తసమస్తమోహగుణులమై వివిధప్రజాసర్గంబు గావించితిమి కావున నీస్తోత్రంబు నెల్లప్పుడు నేకాగ్రచిత్తుండును వాసుదేవపరాయణుండు నై యెవ్వండు జపియించు వాఁడు వేగంబె శ్రేయస్సును బొంది తదీయజ్ఞానప్లవంబున వ్యసనార్ణవరూపం బయిన సంసారంబును సుఖతరంబుగఁ దరియించు నట్టిమదుపదిష్టం బయినయీహరిస్తవంబు నెవ్వండు సమువుచు దురారాధ్యుం డైనశ్రీహరిం బూజించు వాఁడు మదుక్తస్తోత్రగానసంతుష్టుండును శ్రేయస్సులకు నేకాశ్రయభూతుండును నగుశ్రీమన్నారాయణునివలన సమస్తాభీష్టంబులం బొందు నెవ్వండేనిఁ బ్రభాతంబున లేచి ప్రాంజలియు శ్రద్ధాసమన్వితుండునై యీమంగళస్తవరాజంబును వినిన వినిపించినం గర్మబంధముక్తుండగు ననిమతీయు ని ట్లనియె. 732

క. నరదేవతనయులారా, పురుషాధీశుండుఁ బరమపురుషుఁడు నగునీ
శ్వరుస్తోత్రము మీకా,దరమునఁ దెలిపితిని మీరుఁ దద్దయు భక్తిన్ 733

క. ఏకాగ్రచిత్తులును సు,శ్లోకులు నై జపము సేయుచును ఘనతపముం
గైకొని చేసిన మీకును, జేకుఱు మహితేప్సితార్థసిద్ధి గడంకన్. 734

క. అని యీగతి నుపదేశం, బొనరించి సదాశివుండు నొగి వారలచే
తను బూజితుఁ డై వారలు, గన నంతర్ధానుఁడయ్యెఁ గౌతుక మొప్పన్. 735

వ. అంత. 736

తే. తివుట వారలు రుద్రోపదిష్ట మైన, యచ్యుతస్తవము జపించు చయుతసంఖ్య

వత్సరము లుగ్రతపము దుర్వారవారి, మధ్యమునఁ జేయుచున్న సమయము నందు. 737

నారదుఁడు ప్రాచీనబర్హికి జ్ఞానమార్గమును దెలియఁజేయుట

వ. ఘనకర్మాసక్తచిత్తుం డైయున్న ప్రాచీనబర్హికడకు నధ్యాత్మవేదియుం గృపా భవు నైననారదుండు ననుదెంచి యారాజునకు జ్ఞానబోధంబు సేయుకొఱకు నతనితో ని ట్లనియె రాజా యీకర్మంబునం జేసి యెట్టిశ్రేయస్సు నభిలషించు చున్నవాఁడ వట్టియనిష్టనిరసనంబు నభీష్టప్రాప్తికరంబు నయినశ్రేయం బీకర్మంబు వలన లభింప దనినం బ్రాచీనబర్హి నారదున కి ట్లనియె. 738

సి. అనఘ మునీంద్ర మహాభాగ యేను గర్మాపహతజ్ఞాని నగుచు మోహ
మెఱుఁగంగ లే నైతి నిట్టినా కిప్పుడు గడువిమలంబును గర్మబంధ
నాశకంబును నగుజ్ఞానోపదేశంబు గావింపు మతిదయాకార కూట
ధర్మంబు లగుగేహాతతుఁ డందుఁ జెంది జాయాతనూజాతధనాదికములె

తే. భూరిపురుషార్థములుగాఁగ బుద్ధిఁదలఁచు,మతిహీనుండు సంసారమార్గములను
దగఁబరిభ్రామ్యమాణుఁడై యొగిసిమోక్ష పదమునొందంగఁజాలఁడు భవ్యచరిత.

క. అనవుఁడు నతఁకి నతఁడును, ననఘా యీయధ్వరంబులందును గృపమా
లిననీచే విశసింపం, జని కూలినపశుల వేలసంఖ్యలఁ గనుమా. 740

వ. కావునం బశుప్రాతంబులఁ ద్వదీయవైశసంబును స్మరించుచున్న వై లోహాయం త్రమయశృంగంబులచేత నెప్పుడు నీవు పరలోకంబు నొందెద వప్పుడ నిన్ను హింసింతు మని భవదీయమృతికి నెదురుచూచు చున్న విట్టిసంకటంబు నొందం గలనీకు నిస్తారకం బయినయొక్కయితిహాసంబు గల దెఱింగింతు విను మని యి ట్లనియె. 741

పురంజనోపాఖ్యానము

సి. భూమీశ వినవయ్య పూర్వకాలమున బురంజనుం డనునొక్కరాజు గలఁడు
అతనికి విజ్ఞాతుఁ డనువేఱఁ దగినవిజ్ఞాతచేష్టితుఁ డగుసఖుఁడు గలఁడు
ఆపురంజనుఁడు పురాన్వేషి యై ధరాచక్రంబుఁ గలయంగ సంచరించి
తన కనురూప మై పెనుపొందుపుర మెందు వీక్షింపఁజాలక విమనుఁ డగుచు

తే. నేపురము లుర్విఁ బొడగనె నాపురములు
గామములఁ గోరుతనకు నక్కామములను
బొందఁటకు వానిని ననర్హాములుగఁ దనము
నమునఁ దలఁచి యొకానొకనాఁ డతండు. 742

వ. చను చున్నసమయంబున హిమవత్పర్వతదక్షిణసానువులందు. 743

సి. వరనవద్వారకవాటగవాక్షతోరణదేహళిగోపురముల నొప్పి
ప్రాకారయంత్రవప్రప్రతోళిపరిఖాట్టాలకోపవనాళిఁ దనరి
సౌవర్ణరౌప్యాయసఘనశృంగంబుల రమణీయవివిధగేహముల మించి

రథ్యాసభాచత్వరధ్వజక్రీడాయతనసుచైత్యాపణతతిఁ దనర్చి

తే. మరకతస్ఫటికవిద్రుమమణివినూత్న, మౌక్తికాయుతఖచితహర్మ్యములు గలిగి
విద్రుమద్రుమవేదుల వెలయు నొక్క, పురముఁ గనె భోగవతి కెనఁబోలుదాని.

వ. ఇట్లు గనుంగొని యనంతరంబ ముందటం బురబాహ్యాంతరంబున దివ్యద్రుమ లతాకుంజపుంజంబును సముదనదద్విహంగమత్తమధుకరకులకోలాహలసంకుల జలాశయశోభితంబును హిమనిర్ఝరబిందుసందోహపరిస్పందకందళిత మందమ లయ మరుదుచ్చలితప్రవాళవిటపనళినీతటంబును బౌంథజనమనోరంజనాహ్వాన బుద్ధి జనకకలహంసరాజకీరకోకిలాలాపవిరాజమానంబును మునివ్రతనానావిధ వనమృగవ్రాతబాధారహితంబును నైనపురబాహ్యోద్యానవనంబునందు యా దృచ్ఛికంబుగ నేకైకశతనాయకం బైనయనుచరదశకంబును బంచమస్తకసర్వ ప్రతీహారుండును దోడరఁ జనుదెంచు చున్న భర్త్రన్వేషిణియుం గామరూపి ణియు నవోఢయు నయినయట్టి. 745

సీ. ఘనసమవిన్యస్తకర్ణకుండలరుచుల్ గండభాగంబుల నిండి పర్వ
దమిస్రైకులసిరిఁ దటమటింపఁగఁ జాలుమెఱుఁగుఁగన్నులు దలఁ దిరిగి రాఁగ
జఘనసంకలితపిశంగినీవీద్యుతి కనకకాంచీకుచిఁ గరము పెనుపఁ
జరణసరోజభాసురచలన్నూపురఝణఝణధ్వని నర్మసరణిఁ జూప

తే. లలితయౌవనలక్ష్మీవిలాసభాసు, రోదయవ్యంజితప్రభాయుక్తపీన
సమనిరంతరకుచకుట్మలముల వ్రీడఁ, జెంది పయ్యెదఁ గప్పు బాలేందుముఖిని.

వ. మఱియును బాలయు సుదతియు గజగామినియు నయిన యొక్కప్రమదోత్త మంగాంచి. 747

క. తరమిడి ప్రేమోద్గము మై, మరువిండ్లం బోలుకన్బొమలు గలతరుణీ
సరసాపాంగవిలోకన, శరపరివిద్ధాంగుఁ డగుచు జనవిభుఁ డనియెన్. 748

క. ఎవ్వరిదానవు జనకుం, డెవ్వఁడు పే రేమి భృత్యు లీపది యొక రిం
దెవ్వరు సతు లెవ్వరు మఱి, యివ్వనమున నుండఁ గార్య మెద్ది మృగాక్షీ. 749

క. భవదీయపురస్సరుఁ డగు, పవనాశనుఁ డెవ్వఁ డతికృపామతి నాకున్
వివరింపు మనుచు వెండియు, భవశేషణఁ జూచి ధరణిధవుఁ డిట్లనియెన్. 750

సీ. తరళాక్షి పతి యగుధర్తు నన్వేషింపఁ జరియించు హ్రీ యనుసతివొ కాక
రుద్రు నన్వేషించురుద్రాణివో కాక బ్రహ్మను వెదకుభారతివొ కాక
నారాయణుని భక్తిఁ గోరి యన్వేషించునిందిరవో కాక యొవ్వ రీవు
త్వత్పాదకామనత్వమునను సంప్రాప్తసకలకాముం డగుసరసు నెట్టి

తే. వాని వెదకెదు తరుణీ భవత్కరాగ్ర, పద్మకోశం బ దెక్కడఁ బతితమయ్యె
నాకు నెఱిఁగింపఁదగుదు వివేకచరిత, యనినృపాలుఁడు మఱియు నిట్లనియె సతికి.

క. కరమొప్పఁగ నీ వీటు భూ, చర వగుటను హ్రీవి శివవు శారదవును సా

గరకన్యవుఁ గా కుండుటఁ, దరుణీ పొడగంటి నని పదంపడి పలికెన్. 752

సీ. మొనసి యదభ్రకర్ముఁడ నైనచేత నిపుణ పాలిత మైనయీపురంబు
సరసిజోదరునిభుజాపాలితోదా త్తలలితవైకుంఠ మలంకరించు
నిందిరాసుందరిచందంబునను నీ వలంకరింపఁ గడంగు పంకజాక్షి
యది గాక తావకీనాపాంగరుచిమోహితాంతరంగుండ నై నట్టినన్ను

తే. మహితసవ్రీడభావసస్మందహాస, చారువిభ్రమభూలతాప్రేరితుఁడుగఁ
దనరుభగవంతుఁ డగునట్టిమనసిజుండు, పడఁతియుడుగక పీడింపఁదొడఁగె నిపుడు.

వ. కావున. 754

చ. తరుణి సుతారలోచనయుతంబును మంజుసుధాసమానభా
సురమృదువాక్యయుక్తమును శోభితకోమలలంబమానసుం
దరచికురాభిరామము సుదారము నైనభవన్ముఖాబ్జముఁ
సురుచిరలీల నెత్తి ననుఁ జూడుము సిగ్గును జెంద నేటికిన్. 755

వ. అని యిన్విధంబున నధీరుం డై పలుకుపురంజనుం జూచి యాప్రమదోత్తమ
వీరమోహిత యై సస్మితానన యగుచు నానందంబు నొంది యిట్లనియె. 756

క. పురుషవర నాకు నీకును, గురువును నామమును గులముఁ గోరి యెఱుఁగ నీ
పురమున నుండుదుఁ గా కీ, పురమును నిర్మించినట్టిపురుషు నెఱుంగన్. 757

క. వీరలు నాసఖు లీలల,నారత్నము లార్యవినుత నాచెలు లీవృ
ద్ధోరగ మే నిద్రింపఁగ, ధీరత మేల్కాంచి పురము ధృతిఁ బాలించున్. 758

వ. వెండియు ని ట్లనియె. 759

సీ. మనుజనాయక నీవు మద్భాగ్యవశమున నిటకు నేతెంచితి విపుడు నీకు
మంగళం బగు నీవు మహితేంద్రియగ్రామభోగ్యంబు లగుకామపుంజములను
నర్థి సంపాదింతు వనఘాత్మ యీనవద్వారప్రయుక్త మై తనరుపురము
నీవు గైకొని యేలు నీకంటె దీనికి నధిపుఁ డన్యుండు లేఁ డనఘ యిందు

తే. మదుపనీతము లైనకామముల ననుభ,వింపఁగా సమాశత మధిష్ఠింపు మెలమిఁ
గోరి నీకంటెఁ బ్రియులు నెవ్వారునాకు, నరసిచూడఁగ మనుజేంద్రయదియుఁగాక.

వ. మఱియు రతిజ్ఞానవిహీనుండు నకోవిదుండు నిహాపరచింతాశూన్యుండుఁ బశుప్రా
యుండుఁ ద్వదన్యుండు నైనవాని నెవ్వనివరియింతు గృహస్థాశ్రమమందు ధర్మా
ర్థకామమోక్షప్రజానందంబులును యశంబును యతివేద్యంబులుగాని రజస్తమో
విహీనపుణ్యలోకంబులును గలుగుఁ బితృదేవర్షిమర్త్యభూతగణంబులకుం దనకు
నీలోకంబున గృహస్థాశ్రమంబు సర్వహేమార్థం బయినయాశ్రమం బంద్రు
గావున వదాన్యుండవు వీరవిఖ్యాతుండవుఁ బ్రియదర్శనుండవు స్వయంప్రాప్తుం
డవు నయి భోగిభోగసదృశభుజాదండంబులచే నొప్పుభవాదృశుం దగిలి
మాదృశ యగుకన్య వరియింపకుండునే యని వెండియు. 761

క. కరుణారసపరిపూర్ణ, స్ఫురితస్మితరుచివిలోకపుంజముచేతం
గరమర్థి దీనజనభయ, హరణుఁడ వై సంచరింపు మఖిలజగములన్. 762

క. అని యాగతిఁ బలికిన యా,వనజాక్షిఁ బురంజనుండు వరియించి ముదం
బున ననోన్యప్రీతిం, దనరుచుఁ దత్పురము సొచ్చి ధన్యుం డగుచున్. 763

చ. శతసమకాల మప్పురి నజస్రము భూరిసమస్తసౌఖ్యసం
గతులఁ దనర్చి వందిజనగాయకసద్వినుతోరుగానమో
దితమతి నొప్పి సుందరసతీజనసేవితుఁ డై నృపాలకో
చితలలితస్థలంబుల వసించుచుఁ గ్రీడను సల్పు చుండఁగన్.

క. నరనాథుఁడు లోకభయం,కరగతి వర్తించుగ్రీష్మకాలము దోఁపం
దరళలహరీమనోహర, వరహ్రదినిసలిలమందు వసియించెఁ దగన్. 765

వ. ఇట్లు వసియించి కతిపయదినంబు లగుసమయంబున. 766

సీ. అవనీశ్వరోత్తమ యప్పురంబున నాల్గువంకల నున్నగవఁకులు వినుము
తూర్పుదిక్కునను నైదును దక్షిణోత్తరంబుల రెండుఁ బశ్చిమంబునను రెండుఁ
గాఁగ నాతొమ్మిదిగవఁకుల నుపరిదిక్కున నేడుఁ గ్రిందిదిక్కునను రెండు
నయి యుండు మఱి వానియందుఁ బృథగ్విధవిషయగత్యర్థ మై వెలయునీశ్వ

తే. రుం డొకం డరయఁ గలండు రూఢిఁ దత్పురంబుఁ బాలించునట్టిపురంజనుండు
నాపురద్వారనవకంబు నందులోన, నర్థిఁ బ్రాగ్ద్వారపంచకమందు వరుస. 767

వ. ఖద్యోతయు నావిర్ముఖియు ననునామంబులు గలద్వారయుగంబున ద్యుమత్స
ఖుం డై విభ్రాజితాఖ్యజనపదంబును బొందు వెండియు నళినియు నాళినియు
ననుపేళ్లు గలవాకిళ్లు రెంటియందు నవధూతసఖుం డై సౌరభరూపంబు లయిన
విషయంబులం బొందు మఱియు ముఖ్యనామకం బైనప్రధానప్రాగ్ద్వారంబున
రసజ్ఞవిపణాన్వితుం డై యాపణబహూదనంబు లనువిషయంబుల నొందుఁ బిత్ర
హూనామకం బయినదక్షిణద్వారంబున శ్రుతధరాన్వితుండై దక్షిణపాంచాలం
బనురాష్ట్రంబు నొందు దేవహూనామకం బయినయుత్తరపువాకిట శ్రుతధరా
న్వితుం డై యుత్తరపాంచాలం బనురాష్ట్రంబు నొందు వెండియుం బడమటి
వాకిళ్లు రెంటియందు నాసురీనామకం బైనవాకిట దుర్మదసమేతుం డై గ్రామక
నామకం బైనవిషయంబును నిర్వృతినామకం బయినవాకిటియందు లుబ్ధకయు
క్తుం డై వైశసం బనువిషయంబు నొందు చుండు వెండియుం బురంజనుం డప్పు
రంబునం బౌరజనంబులందు నిర్వాక్పేశస్కరు లన నిద్ద ఱింధులు గలరు వారల
చేత గమనకరణంబు లనుక్రియల నొందుచు నంతగిపురగతుం డగునప్పుడు
విషూచీసమన్వితుం డై జాయాత్మజోద్భవంబు లైనమోహప్రసాదహర్షంబుల
నొందు చుండు నవ్విధంబునం గర్మాసక్తుండుఁ గామాత్మకుండు నై బుద్ధి యను
మహిషిచేత వంచితుం డయ్యె నక్కామినియు. 768

సీ. పానంబు సేసినఁ దానుఁ బానము సేయుఁ గుడిచిన, దానును గుడుచు మఱియు
భక్షింపఁ దానును భక్షించు నడచిన నడచును నవ్విన నవ్వు నేడ్వ
నేడుచుఁ బాడినఁ బాడు విన్నను వినుఁ జూచినఁ జూచుఁ గూర్చున్న నుండు
దుగిలింప దీనుఁ డై దుగిలించు నిలిచిన నిలుచు నిద్రింపంగ నిద్ర వోవు

తే. ముట్టినను ముట్టు మూర్ఖాత్మ మూరుకొనును
బలుకఁ బలుకును బవళింపఁ బవ్వళించు
హర్షమును బొంద నాత్మను హర్ష మొందు
మోదమును బొంద దానును మోద మందు. 769

వ. ఇవ్విధంబున నతండు మహిమోన్నిద్రలబ్ధుండును వంచితస్వభావుండును నై పారవశ్యంబునంజేసి యజ్ఞుండును నితరేచ్ఛానిరహితుండును నై క్రీడామృగంబుచాడ్పున వర్తించుచు నాపురంబునఁ గాపురం బుండఁ గొన్నిదినంబుల కాపురంజనుం డొకానొకదినంబున ధనుర్ధరుం డై. 770

సీ. పంచాశ్వయుక్తంబుఁ బంచబంధనముఁ జక్రద్వితయమును యుగద్వయంబు
నాశువేగంబు నేకాక్షంబుఁ గూబరద్వయముఁ బతాకాత్రితయయుతంబు
నేకరశ్మియుతంబు నేకసారథికంబు సప్తవరూథంబు స్వర్ణభూష
మును బాచవిక్రమమును నేకనీడంబుఁ బ్రకటపంచప్రహరణము నయిన

తే. రథము గాంచనరచితవర్మము ధరించి, విలసదక్షయతూణీరకలితుఁ డగుచుఁ
గడఁక దీపింప నెక్కి యేకాదశప్ర, సంఖ్యసేనాసమేతుఁ డై సరభసముగ. 771

వ. పురంబు వెడలి పంచప్రస్థం బనువనంబునకుం జని యందు విడువ రానిమహిషిని విడిచి మృగయాసక్తుం డై దృప్తుం డగుచు ధనుర్బాణంబులు ధరియించి సంచరించుచు నాసురవర్తనంబునం దగిలి ఘోరాత్ముండు నదయుండు నై నిశాత సాయకంబులచేత నమ్మృగవ్రాతంబులం బరిమార్చి రాజులకు మృగయావినోదంబు విహితానుష్ఠానం బగు చుండ నాసురవృత్తి యెట్లయ్యె ననియంటి వేని నిది రాగప్రాప్తం బగుటను విహితంబు గాదు వినుము శ్రాద్ధాదులందే ప్రఖ్యాతశ్రాద్ధదివసంబులయందే రా జైనవాఁడే మేధ్యంబు లయినపశువులనే వనంబునందే యథోపయుక్తంబుగానే వధియింపం జను ననునియమమాత్రంబు గలదు గావున జ్ఞాని యైనవిద్వాంసుం డాచరింపండు గాక యాచరించినం గర్తానుష్ఠానజనితం బయినజ్ఞానంబునంజేసి యందుఁ బొరయం డట్లుగాక నియమోల్లంఘనంబునం గర్తాచరణుం డగువాఁ డభిమానంబు నొంది కర్మబద్ధుం డై గుణప్రవాహపతితుండును నష్టప్రజ్ఞుండును నై యధోగతిం గూలు నిట్లగుటం జేసి సాధుజనులకు సర్వప్రకారంబుల నాసురవృత్తి మానం దగు ననివెండియు నిట్లనియె నంతం బురంజనుం డవ్వనంబున. 772

క. వరచిత్రపక్షసునిశిత, శరములచే శశ వరాహ చమరీ రురు కా

సర గవయ శల్య హరిణే, కరి హరి వృక పుండరీక కపి ఖడ్గములన్. 773

వ. వధియించి మఱియును. 774

సీ. వరుస మేధ్యామేధ్యవనమృగంబుల ఘృణ సన దుస్సహక్రీడ సంహరించి
శ్రమయుక్తుఁ డై వేఁట సాలించి మరలి మందిరమున కర్థి నేతెంచి యందు
సముచితస్నానభోజనకృత్యములు దీర్చి యతిపరిశ్రాంతి శయానుఁ డగుచుఁ
బరిమళమిళితధూపవ్రాతవాసితసర్వాంగుఁ డగుచు స్రక్చందనములు

తే. వివిధభూషణచేలముల్ వెలయఁ దాల్చి
తుష్టుఁడును హృష్టుఁడఁ కా మఱి ధృష్టుఁ డై య
నన్యజాకృష్టచిత్తుండు నై రతిప్ర
సంగకౌతుక మాత్మను దొంగలింప. 775

వ. అంత స్వకీయప్రాణవల్లభ యగుమహిషియందు మనంబు నునిచిన నావరారో
హయు గృహమేధినియు నయినగృహిణిం గానక విమనస్కుం డై నిజాంతఃపుర కామినులం గనుంగొని యిట్లనియె. 776

క. రామాజనసంఘములా, రా మానతీలలామ రామామణి నా
రామకృప వడసి మెలఁగుదు, రా మానుగఁ గుశలమా పరామర్శింపన్. 777

ఉ. సారవివేకలార గృహసంపద లీయెడఁ బూర్వరీతిచే
నారయఁగా రుచింపవు గృహస్థునకుం గృహమందు మాత గా
నీ రమణానుకూలరమణీమణియై తనరారుభార్య గా
నీ రుచి నొందకున్నఁ గన నేర్చునె తద్గృహమేధి సౌఖ్యముల్. 778

వ. అదియునుం గాక. 779

క. పొగ డొందుజనని గానీ, తగవున వర్తించునట్టిదయితయ కానీ
తగ నుండనిగృహమున నుం, టగుఁ జక్రవిహీనరథమునం దుం టరయన్. 780

వ. కావున. 781

చ. తలకొని నాకుఁ దాను సుపథంబునఁ బ్రజ్ఞ జనింపఁజేసి సం
చలదురుదుర్భరవ్యసనసాగరమగ్నుఁడ నైననన్ను ని
శ్చలమతి నుద్ధరించి యనిశంబును మత్ప్రియ యైనభార్య యే
వలనఁ జరించు చున్న దనివారణ నా కెఱిఁగింపరే దయన్. 782

క. అనవుడు విని యక్కాంతలు, జనపతి కిట్లనిరి రాజసత్తమ యిటిగోఁ
దనకొంగైనను బఱపుగ, నొనరింపక నేలఁ బొరలుచున్నది వగలన్. 783

తే. ఏమికతమున నున్నదో యెఱుఁగ మేము, నీవు సూడు మటన్న నాభూవరుండు
నేలఁ బడి పొర లెడుభార్యఁ బోలఁజూచి, మనములో దుఃఖితాపంబు మల్లడింప. 784

వ. అంత. 785

ఆ. జలజనేత్ర ప్రణయసంజాతరోషభా, వమున నయినయట్టివక్రదృష్టి

జనవిభుండు సూచి యనునయకోవిదుఁ, డగుచు నప్పయోరుహాక్షిఁ జేరి. 786

క. పొలఁతుకఁ దనయుత్సంగం,బుల నిడి తత్పాదయుగళమును నంటుచు మం
జులస్నిగ్ధభాషణముల నా, లలనామణిఁ జూచి పలికె లాలన మొప్పన్. 787

చ, రమణిరొ భృత్యులందు నపరాధము గల్గిన నాయకుల్ స్వప
క్షీముఁ దలపోసి యుగ్రతరశాసనముం దెగి చేయ రట్లు గా
క మనములోనికిన్కఁ దమకంబున నాజ్ఞ యొనర్చిరేని ని
క్కముగ ననుగ్రహించుటయ కాక తలంపఁగ నాజ్ఞ సేయుటే. 788

క. కమలానన బాంధవక్ష్యత్యముఁ దలఁపక రోషచిత్తుఁ డగుకుటిలాత్ముఁ
డు సమదామర్షుఁడు నీతిఁ క్రమరహితుఁడు నైనబాలుఁ గా నెన్నఁదగున్. 789

వ. అని వెండియు ని ట్లనియె సుదతీ హృదయేశ్వరి వైననీవు. 790

మ. సరసోదారసుధారసోపమవచశ్చాతుర్యసౌభాగ్య మై
హరినీలోపమకోమలాలకయుతం బై విభ్రమభ్రూలతా
పరిజుష్టస్మితసవ్యలోకనము నై భాసిల్లుయుష్మన్ముఖాం
బురుహంబుఁ భవదీయదాసునకుఁ బూఁబోఁడీ కృపం జూపవే. 791

క. వినుఁ వీరపత్ని నీయొడ, ననయంబును బ్రాహ్మణులును హరిభక్తులుఁ ద
క్కినను నితరు లెగ్గు సేసిన, వనితా శిక్షింతు నెంతవారల నయినన్. 792

క. ఈయుల్లోకములందును, నామనమున రోష మొదవినఁ భయరహితుం
డై మదిలోఁ బరితోషము, తో మెలఁగెదువానిఁ గానఁ దోయజనేత్రా. 793

సీ. ఇందీవరేక్షణ యే నెందు భవదీయతిలకవిరహితము మలినయుతము
హర్షశూన్యంబు మనోప్రకాశకము నై యత్యమర్షయుతంబు నయినముఖము
గళితాశ్రు బిందుసంకలితసంచితశోభమానపీన స్తనమండలమును
రమణీయతాంబూలరాగవిహీన మైనట్టిసుపక్వబింబాధరంబుఁ

తే. గాఁగ ని ట్లుంట కిపు డేమికతము నాకు, నర్థి నెఱిఁగింపవే మృగయాతిసక్తి
నబల నీ కెఱిఁగింపక యరిగినట్టి, తప్పు సైరించి కావంగఁ దగుదు నేను. 794

క. వనితాజనపరవశుఁ డై, మనసిజశరబాధ్యమానమానసుఁ డగువా
నిని దగఁ గర్తవ్యార్థము,లను భజియింపక తొలంగులలనలు గలరే. 795

వ. అనుచుం దదీయవిభ్రమవశంగతుం డై పలికిన విని. 796

క. కంజాతపత్రనేత్ర పు,రంజనుదెస రోష ముడిగి రమణీయశ్రీ
మంజులమృదూక్తుల మనము, రంజించుచుఁ బలికె సదనురాగ మెలర్పన్. 797

వ. అంత. 798

సీ. అమ్మహాదేవి నెయ్యంబున మంగళస్నాతయై మృదులవస్త్రములు గట్టి
స్రక్చందనాదిభూషణములు ధరియించి కమనీయమోహనాకార యగుచుఁ
బతికడ నిలిచిన నతఁడు సంతుష్టాంతరంగుఁ డై యభ్యంతరమున నుండి

యనోన్యసరసగాఢాలింగనంబులు గావించి గోప్యవాక్యములచేత

తే. నతఁడు ప్రమదాపరిగ్రహావ్యసనమునను
గడఁక నపకృష్టఘనవివేకంబు గలిగి
పగలు రే యని ప్రొద్దు లేర్పఱుప రాక
యెనసి యాయుర్వ్యయంబు దా నెఱుఁగఁ డయ్యె. 799

వ. మఱియు నతం డున్నద్ధమదుండును మహామనుండును నహ్నాశయాశయానుం డును మహిషీభుజోపధానుండును నై యజ్ఞానాభిభూతుం డగుటం జేసి స్వరూపభూతపరమపురుషార్థంబు నెఱుంగక నిజరుహిషియె పరమపురుషార్థంబుగాఁ దలంచుచు రమించుచుం గామకశ్మలచిత్తుం డైనయతనికి నవయౌవనం బైన కాలంబు క్షణార్థంబునుం బోలె గతం బయ్యె నంత. 800

క. విశదయశోజలనిధి యా, శశిముఖి యగుభార్యవలన సమ్మతి నేకా
దశశతపుత్రుల రణక, ర్కశదేహులఁగాంచి కౌతుకంబున మఱియున్. 801

క. గురుశీలాదార్యగుణో, త్తరలను సల్లలితగుణకదంబలఁ బ్రియల
వరకులపావనల దశో, త్తరశతదుహితలను గాంచెఁ దత్సతివలనన్. 802

వ. ఇట్లు పుత్రపుత్రికాజనంబులం గని యున్నంత. 803

క. విను మాతనియాయువులో, నను నర్ధం బరిగె నంత నరపతికులవ
ర్ధను లగుసుతులకుఁ బరిణయ, మొనరించెఁ సదృశలయిన యువిదలతోడన్.

క. నరనాథుఁ డాఁడుబిడ్డల, వరరూపవయోవిలాసవైభవములచే
బరఁగిననిజతనయల సమ, వరులకు సంప్రీతితో వివాహము చేసెన్. 805

వ. అట్లు వివాహంబులు గావించి యున్నసమయంబున. 806

క. విను తత్సుతు లొకొ్కకనికి, ననయముఁ బాంచాలదేశమందులఁ బౌరం
జనకులవర్ధను లగుచున్, జనియించిరి నూర్వు రేసి శౌర్యబలాఢ్యుల్. 807

ఆ. అనఘు యట్టిరిక్థహారులు గేహకో, శానుజీవయుతులు నయినయట్టి
నందనాదులందుఁ జెందినమమత ని, బద్ధుఁ డయ్యె నంతఁ బార్థివుండు. 808

చ. తిర మగునిష్ఠతో నతఁడు దీక్షితుఁ డై పశుమారకంబులున్
సరవి భయంకరంబు లగుసన్మఖముల్ దగఁ జెక్కు సేసి యా
దరమున నీవునుంబలెను దత్తదనూనఫలాప్తికాముఁ డై
సురపితృభూతసంఘము నసూయ దనర్ప భజించె భూవరా. 809

వ. ఇట్లాత్మహితంబు లైనకర్మంబులయం దనవహితుండును గుటుంబాసక్తమాన సుండును నై యున్నయతనికి విరోధి యై ప్రియాంగనాజనంబులకు నప్రియం బగుకాలంబు సంభవించినం జండవేగవిఖ్యాతుం డనుగంధర్వాధీశుండు షష్ట్యుత్తరశతత్రయసంఖ్యాకు లైనగంధర్వులును నందఱ గంధర్వీజనంబు లును సితాసితవర్ణంబులు గలిగి మిథునీభూతు లగుచు ననుగమింపం జను

దెంచి స్వపరిభ్రమణంబుచేతనే సర్వకామంబుల నిర్మితం బగునాపురంబు
నిరోధించిన నప్పుడాచండవేగానుచరులైనగంధర్వ లాపురంజనుపురంబు వ్యా
కులత్వంబు నొందించుచు నపహరింప నుపక్రమించు సమయంబునఁ బురంజనపు
రాధ్యక్షుండైనప్రజాగరుం డనువాఁడు వింశత్యుత్తరసప్తశతంబులైనగంధర్వ
గంధర్వీజనంబుల నివారించి బలవంతుం డై సంవత్సరశతంబు యుద్ధంబు
గావించి యొక్కరుం డయ్యు నప్పెక్కండ్రతో నిట్లు పోరి క్షీణుం డైనంబునం
జనుండు దాన నిలిచి తత్పురంబున నల్పసుఖంబు లనుభవించుచు బాంచాల
దేశంబులందు నిజపార్శ్వదులచేత నానీతంబు లైనపదార్థంబుల నొందుచుం
గామినీజనసమేతుం డై భయపర్యాలోచనంబు సేయ నేరక రాష్ట్రపురబాంధవ
సమేతుం డై యార్తి నొంది చింతాక్రాంతు డై యుండె నంత. 810

క. అనయంబుఁ గాలపుత్రిక, యనునొకకామిని వరేచ్ఛ నఖిలజగంబుం
దనయంతఁ గలయఁ దిరుగుచుఁ, జని చని యొకనాఁడు రాజసత్తమ వింటే.

సీ. అనఘాత్మ రాజర్షి యైనయయాతికుమారకుం డయినట్టిపూరుచేత
వరియింపఁగాఁ బడి వల నొప్ప నతనికి వర మిచ్చి దౌర్భాగ్యవశత నొంది
ప్రఖ్యాతి గనుట దుర్భగ యనుపేరను బరఁగునక్కాంత నేపురుషవరుఁడు
వరియింపఁ డయ్యె నాతరుణియు నొకనాఁడు గరమొప్ప బ్రహ్మలోకముననుండి

తే. వసుధ కేతెంచి విను బృహద్వ్రీతుఁడ సయిన
నన్ను వరియింపఁ గోరి మనమునఁ గామ
శరవిమోహిత యై వేఁడఁ గరము నేను
సమ్మతింపక యున్న రోషమున నలిగి. 812

వ. ఇట్లను ముసీంద్రా మదీయాశావిముఖుండ వైననీకు నేకత్రావస్థానంబు లేక
యుండుం గాక యని శపించి విహతసంకల్ప యై మదుపదేశంబునం జని యవ
నేశ్వరుండును భయనామకుండును నయినవానిం గదిసి యిట్లనియె. 813

క. అవనీపతి భయనామక, యవనకులాధీశ్వరుండ పగునినుఁ బతిఁ గాఁ
దవిలి వరింపఁగ వచ్చితి, సవినయముగ వినుము భూతసంకల్పమునన్. 814

వ. కలుగుమత్కామితంబు వృథ గాదు లోకంబున వేదంబులందు దేయగ్రాహ్య
రూపం బై నవస్తువు యాచ్యమానం బగు చుండ నెవ్వం డొసంగం డెవ్వండిందు
దీయమానం బగు చుండం గోరం డట్టివీర లిద్దఱును జడస్వభావు లని సత్పు
రుషులు శోకంబు నొందుదురు గావున నిన్ను భజియించుచున్ననన్నుం గరు
ణార్ద్రచిత్తుండ వై భజియింపు మిట్టియార్తానుకంపయుఁ బురుషధర్మం బని పలి
కిన నక్కాలపుత్రికవచనంబులు విని యవనేశ్వరుండు దేవగుహ్యచికీర్ష వగు
దానిం గనుంగొని మందస్మితవదనుం డగుచు నిట్లనియె. 815

క. విను తరుణి యాచ్యమానం, బనఁ దగునీలోకమందు నత్యశుభపు స

జ్జనముల కసమ్మతవు నగు, నిను నభినందింప కుండ్రు నెటే నెవ్వారున్. 816

వ. కావున నేను జ్ఞానదృష్టిం జేసి నీకుం బతినిరూపణంబు సేసెద నది యెట్లనిన మదీయసేనాసాహాయ్యంబు వడసి ప్రజానాశం బొనరించునట్టినీ వవ్యక్తగతి వై కర్మనిర్మితం బైనలోకంబు ననుభవింపు మీప్రజ్వారుం డనువాఁడు నాకు సహోదరుండు నీవు మదీయభగినిని మీయిద్దఱు గూడి యీలోకంబునందు నవ్యక్తుండును భీమసైనికుండును నై యేను వర్తింతు ననిన నాభయనామకుం డయినయవనేశ్వరునిదిష్టకారు లైనసైనికులు ప్రజ్వారకాలకన్యాయుక్తులై భూమండలంబెల్లఁ దిరుగుచు నొక్కనాఁ డతివేగంబున భౌమభోగాఢ్యంబును జరత్పన్నగపాలితంబును నయినపురంజనపురంబు నావరించి యున్నంత స్వాభీ భూతుం డయినపురుషునకు నిస్సారత్వంబు గలిగించునట్టికాలకన్యక బలా త్కారంబున నాపురంజనపురంబు ననుభవించె నట్లు కాలకన్యకోపభుజ్య మానం బైనపురంబు సర్వద్వారంబులందును సర్వతోధికంబుగా నయ్యవనులు ప్రవేశించి తత్పురంబు సమస్తంబును బీడింప నిట్లు పురంబు ప్రపీడ్యమాన మగు చుండ నభిమాని యైనపురంజనుండు. 817

సీ. అనఘు లొంతయు మమతాకులచిత్తుఁ డై బహువిధభూరితాపములఁ బొందె
ఘనకుటుంబియుఁ గాలకన్యోపగూఢుండు నష్టసంపదుఁడు వినష్టమతియు
విషయాత్మకుండును వినిహతైశ్వర్యుండుఁ గృపణుండు సాల నకించనుండు
నగుపురంజనుఁడు శోకావిలభావుఁ డై గంధర్వయవనసంఘములచేత

తే. నోజ నెడి వికలత నొందు నైజపురముఁ
దవిలి ప్రతికూలురును ననాదరణయుతులు
నయినపుత్రులఁ బౌత్రుల ననుచరులను
సచివపౌరోహితుల నిజసతినిఁ జూచి. 818

వ. మఱియు గాలకన్యాగ్రస్తుం డయినతన్ను ను నరిదూషితంబు లైనపాంచాల బలంబులసుం జూచి యపారచింత నొంది తత్ప్రతీకారంబు సేయ నెఱుంగక కాలకన్యాపహృతవీర్యంబు లయినం గామంబుల నభిలషించు దీనుండును విగ తాత్మగతికుండును స్నేహంబునం జేసి పుత్రదారోపలాలనపరుండును నై కాల కన్యోపమర్దితంబును గంధర్వయవనాక్రాంతంబును నైనపురంబు విడువ నిచ్ఛ లేకయు విడువ నుపక్రమించె నప్పుడు. 819

క. అనఘూ భయనామాగ్రజుఁ డనఁ, గలప్రజ్వారుఁ డపుడ యరుదెంచి పురం
బును సకలంబును భయశా,మునికిం ద్రీతిగ దహించె మునుకొని యంతన్. 820

వ. అట్లు పురంబు దహ్యమానం బగుచుండఁ బౌరభృత్యవర్గాదిసమన్వితుండును గౌటుంబికుండును బుత్రాదిసమన్వితుండును యవనోపరుద్ధాలయుండును గాల కన్యాగ్రస్తుండును నయినపురంజనుం డప్పురంబునందుఁ బ్రజ్వారసంస్పృష్టుం

డై యనుతాపంబు నొంది తత్ప్రపాలనంబునందు సమర్థుండు గాక పురుకృ
చ్ఛ్రరువేషథుం డయి యం దుండ నశక్తుం డయ్యె నంత. 821

క. దవశిఖియుతతరుకోటర, నివసితపన్నగముఁబగిది నిజపురి వెడలం
దివురుచు నతఁడు శిథిలదవ, యవుఁడును గంధర్వగణనిహతశౌర్యుండున్. 822

సీ. అయి చాల ఘురఘుర మనుశబ్ద మడరంగ మనమునఁ జింతానిమగ్నుఁడగుచుఁ
గొడుకులఁ గోడండ్రఁ గూఁతుల నల్లుర మనుమల నాప్తుల ననుచరాళి
ననయంబు నల్పమాత్రావశిష్టం బైనగృహకోశనివహపరిచ్ఛదముల
మసలునహంకారమమకారములఁజేసి మతిహీనుఁ డగుచు నెమనములోనఁ

తే. గడఁకఁదలఁచుచు విప్రయోజనమునఁ దాను,గటకటాయిట్లుపరలోకగతుఁడనైన
నిట్టిభార్య యనాథయై యీకుమార,చరుల నేరీతిఁబ్రోచునో యరసి యనుచు.

వ. మఱియు ని ట్లని తలంచు.

సీ. పడఁతి యే మును భుజింపక భుజింపదు నేను నిద్ర వోవక మఱి నిద్ర వోదు
నేను నీ ళ్లాడక నీ ళ్లాడ నొల్లదు పదరి యేఁ గోపింప భయము నొందు
భర్జించినను మాఱుపలుకక వా యెఱుఁగు బుద్ధిహీనుఁడ నైనబుద్ధి నెప్పు
లలి మీఱి నిట్టికళత్రంబుతో నేను గడఁగి దేహాంతరగతుఁడ నైన

తే. ననయమును దాను బుత్రిణి యగుటఁజేసి
యాత్మశోచిని యగుచు గృహస్థధర్మ
మాచరించుచు నుండునో యనుగమనము
సేయునో యని మనమునఁ జింత నొంది. 825

క. తనపుత్రులుఁ దనపౌత్రులు, ననయముఁ దాఁ జనినయెడ నిరాశ్రయు లగుచున్
వననిధిమధ్యంబున నవి,సినకలముంబోలె నెట్లు జీవించెదరో. 826

క. అని యివ్విధమునఁ కృపణుని, యనువున ఘనదుఃఖవిహ్వలానర్హుం డ
య్యెను దుఃఖించుపురంజను, ననయముఁ గొనిపోవ నిశ్చితాత్ముం డగుచున్.

క. చనుదెంచెను భయనాముం, డనువాఁ డప్పుడు పురంజనాఖ్యుఁడు పెలుచన్
వినుతాత్మ పశువుభంగిని, మనము గలఁగ యవననీయమానుం డయ్యెన్. 828

వ. అనుచరవర్గంబు భృశాతురులును దుఃఖితులు నై వెనుచను చుండ నుపరుద్ధం
బగుభుజంగమం బప్పారంబు నెపుడు వానె నప్పు డాపురంబు పురంజనుం బాసి
విశీర్ణం బై ప్రకృతిం బొందె బలవంతుం డయినయవనునిచేత బలాత్కారంబున
విక్పృష్యమాణుం డైనపురంజనుండు దమగపిహితుం డై పూర్వసుహృత్తగు
సఖు నీశ్వరు నెఱుంగ కుండె నంతం బరలోకగతుం డైనపురంజనుం గదిసి
పూర్వంబున నదయుం డైనయతనిచేత హింసింపంబడినయజ్ఞపశువులు క్రోధో
ద్రేకంబునఁ గుఠారంబుల నతని నఱకె నివ్విధంబునఁ బ్రమదాసంగదోషధూషి
తుండును నపారతమోనిమగ్నుండును నష్టజ్ఞానుండును నయి పురంజనుం డనేక

కాలంబు పరలోకంబున నార్తి ననుభవించి తద్భార్య యైనప్రమదోత్తమం
జిత్తంబున నశ్రాంతంబును దలంచు చుండం దదీయసంస్మరణంబునంజేసి తరు
వాతిజన్మంబున విదర్భరాజగృహంబునం బ్రమదోత్తము యై జన్మించె నంత. 829

సీ. అవనీశ వీర్యపణాత్త యైనట్టివైదర్భిని మలయకేతనుఁ డనంగఁ
బరపురంజయుఁ డైనపాండ్యభూమీశుండు దారుణసంగరస్థలమునందు
శక్తి ననేకరాజన్యుల నిర్జించి పరిణయంబయ్యె నాగురుభుజుండు
నావిదర్భాత్మజయం దసితేక్షణ యైనకూఁతును ద్రవిడాధినాథు

తే. లైనకొడుకుల నేడ్వుర నర్థిఁ గనియె, వారలకు నెల్ల నొక్కొక్కవరుస నమ్ర
దార్ఢ్యదసుతులు సంజాతులైరి యతని, సుతధృతవ్రత నాయగస్త్యుండు వరించె.

క. అతఁ డాకన్యవలనను, జతురుం డై యిద్మవాహజనకుఁ డగుదృఢ
చ్యుతుఁడనుమునీంద్రుఁ గనియెను, మతినంతవిరక్తుఁడగుచు మలయధ్వజుండున్

తే. శ్రాతలంబెల్ల నిజతనూజాతులకును, బంచి యిచ్చి సరోజాక్షిపాదపంక
జార్చనాయత్తుఁ డగుచుఁ గులాద్రి కరుగ, నంత మదిరాక్షి సతి యగునావిదర్భి,

తే. కడఁక గృహాములు నఖిలభోగములు విడిచి
చంద్ర వెనుచనుచంద్రికచందమునను
భక్తి దభుకొత్తఁ బాండ్యభూపాలుఁ డయిన
మలయకేతను వెనుకొని మగువ సనియె. 833

వ. ఇట్లు భర్తృపత్ని వెంట రాఁ జని యందుఁ జంద్రమసాతామ్రపర్ణినవోదక లను
నదులపుణ్యజలంబుల సుస్నాతుఁ డయి ప్రక్షాళితబాహ్యాభ్యంతరమలుండును
గందమూలఫలబీజపుష్పపర్ణతృణతోయాహారుండు నై కాయకర్శనం బైనతపం
బాచరించుచు శీతోష్ణనర్షవాతంబులు క్షుత్పిపాసలుఁ బ్రియాప్రియంబులు
సుఖదుఃఖంబులు ననుద్వంద్వంబుల సముదర్శనుం డై జయించి తపోవిద్యాయ
మనియంబులంజేసి పక్వకషాయుం డై బ్రహ్మంబునందు నిజాత్మ ననుసంధించి
విజితేంద్రియప్రాణచిత్తుం డై స్థాణువుంబోలె దివ్యవర్షశతంబు దపంబు సేసి
భగవంతుం డయినవాసుదేవునియందుఁ బ్రీతి వహించుచు నన్యం బెఱుంగక
వర్తించుచుఁ దన్ను స్వప్నమందు మమేదం శిర శ్ఛిన్న మితి యనుప్రతీతియం
దుంబోలె వ్యతిరిక్తునిఁగా వ్యాపకునిఁగా నతద్గకరణవృత్తిసాక్షినింగా నెఱిఁగి

సీ. సాక్షాత్కృతుండును సర్వేశ్వరుండును భగవంతుఁడును గృపాపరుఁడు నైన
హరి యనులోకైకగురునిచే నుక్త మై సర్వతోముఖమును స్వప్రకాశి
తము నగుమహితబుద్ధజ్ఞానదీపప్రభాతతిచేఁ బరబ్రహ్మమందుఁ
దన్నును దనయందుఁ దగఁ బరబ్రహ్మంబు నెనయఁ గన్గొనుచు దగ్ధేంధనాగ్ని

తే. భంగి నేషణములఁ బెడబాసి భూరి, వ్యసనసాగరసంసృతివలనఁ జాల
నుపరతుం డయ్యె నామహితోన్నతుండు, నవనినాయక వినుము మప్పుడతనిభార్య

క. పతిదైవతశీల సమం,చితవేణీభూతచికుర చీరాంబర సు
వ్రతచర్యాసౌమాంగి వి,గతదోష విదర్భరాజకన్యక యచటన్. 836

తే. కమలలోచన నిఖిలభోగములఁ దొఱఁగి, మలయకేతనుఁ బరమధర్మజ్ఞుఁ జేరి
నిరుపమైకపతివ్రతానియమమొప్ప, సాధ్వి యై భక్తిఁ బరిచర్య సలుపుచుండె.

క. విమలమతి నిజేశుసమీ,పమునఁ సతి ధూమరహితపవమానసఖా
గ్రమున వెలుఁగొందుకీలవి,ధమునఁ బ్రకాశించుచుండెఁ దద్దయు వేడ్కన్. 837

క. సతి దనప్రాణేశ్వరుఁ డుప,రతుఁ డగుట మనంబులో నరయకయె పూర్వ
స్థితి నుపచారక్రియ లం,చితమతిఁ గావింపఁ దలఁచి చిరతరభక్తిన్. 839

క. అనుపమసుస్థిరనియమా,సనుఁ డగునిజనాథు డాయఁ జని పూర్వగతిఁ
వినమిత యై సతి తత్పద, వనజము లర్చించునపుడు వరుపాదములన్. 840

క. విను మూహ్యత లేకున్నను, గని యూథభ్రష్టహరిణికైవడి సతి నె
మ్మనమున బెగడుచు దీనత, ననయంబును బంధురహిత యై శోకించెన్. 841

చ. అనయము నిట్లు శోకవిపులాశ్రుపయఃకణసిక్తమానిత
స్తనయుగ యై వియోగపరితాపమునఁ హృదయంబు మాఁడ శో
భనలలితాధరోష్ఠనవపద్మము గందఁగ సుస్వరంబుగా
వనజదళాక్షి యేడ్చె ననివారణఁ దద్విపినాంతరంబునన్. 842

ఉ. హా సరనాథ హా సుమహితాత్మక హా గుణశాలి యింక నం
భోనిధి మేఖలాకలితభూమి యథార్థికరాజచోరపీ
డానిరతిం గృశింప నకటా తగునయ్య యుపేక్ష సేయ శో
భానయశాలి నీవు పరిపాలన సేయుదు లెమ్ము భూవరా.

చ. అని విలపించుచుఁ సరసిజాక్షి నిజేశుపదారవిందముల్
దననిటలంబు సోఁకఁ బరితాపమునం బడి బిట్టు చాల రో
దన మొనరించుచుం దగిలి దారువులం జితిఁ బేర్చి యందులోఁ
బెను పగుతత్కళేబరముఁ బెట్టి శిఖిం దరికొల్పి యిమ్ములన్. 844

క. తా ననుగమనము సేయం, బూనుటయును నంతలోనఁ బూర్వసఖుఁడు వి
జ్ఞానస్వరూపకుండును, నైనథరాదివిజుఁ డొక్కఁ డబలం గనుచున్. 845

క. చనుదెంచి యత్తలోదరి, సునయోక్తుల ననునయించుచుం దగ ననియెఁ
వనితా నీవెవ్వతె వె,వ్వనిదాన వితం డెవండు వగచెద వేలా. 846

క. అని యడిగి వెండియును ని, ట్లనియెను నీసృష్టిపూర్వమందును నీవె
వ్వనితోడసఖ్యసౌఖ్యము, లనవరతము ననుభవించి తట్టిసఖుండన్.

క. న న్నెఱుఁగుదేని మనమున, న న్నెఱుఁగక యున్న నైన నలినదళాక్షీ
నన్నుఁ బూర్వసఖుఁ గా, నెన్నం గలదాన వైన నెఱుఁగవె చెపుమా. 848

వ. కావున నీవును నేనునుం బూర్వంబునందు మానసనివాసుల మైనహంసల మె

యుండి గృహంబుఁ బాసి సహస్రవత్సరంబులు సుఖుఁ డై వర్తించునంత నీవు
ననుం బాసి భౌమభోగరతుండ వై పదంబు నిచ్చగించుచు మహీమండలంబు
గలయం గ్రుమ్మరునప్పు డొక్కకామినీనిర్మితంబుం బంచారామంబు నవద్వార
సమేతంబు నేకపాలకంబుఁ ద్రికోష్ఠంబు షట్కులంబుఁ బంచవిపణంబుఁ బంచ
ప్రకృతియు స్త్రీనాయకంబు నైనయొక్కపురంబు వొడగంటి వది యెట్టి దనినం
బంచారామంబు లనం బంచేంద్రియార్థంబులు నవద్వారంబు లన నాసికాది
ద్వారంబు లేకపాలకం బనం ప్రాణపాలనంబు త్రికోష్ఠంబు లనం నేజోభిన్నం
బులు షట్కులంబు లన నింద్రియసంగ్రహంబు విపణంబు లనఁ గర్మేంద్రియం
బులు పంచప్రకృతి యనం బంచభూతంబులు ప్రకృతి యనుకామిని యన బుద్ధి
నిట్టిపురంబునం ప్రవిష్టుం డైన పురుషుం డంగనాపరతంత్రుఁడు నజ్ఞుండు నైన
నీవ యప్పురంబునం గామినీసంస్పృష్టుండ వై రమియించుచుఁ దత్సంగమంబున
నష్టస్మృతి వై వైదర్భీజనసంభావితసుఖాభావంబు లగుదుఃఖంబులచే నిట్టి
పాపిష్ఠం బైనదశం బొందితివి గావున. 849

సీ. నీవు వైదర్భివి గావు వీరుఁ డితండు వివరింపఁగాఁ గాఁడు విభుఁడు నీకు
నొగి మున్ను పురమున నుపరుద్ధుఁ జేసినయాపురంజనపతి వరయఁ గావు
మఱియు నీ వన్యసీమంతిని యనియును జర్చింపఁగాఁ బూర్వజన్మమందు
బురుషుండ వనియును బుద్ధిఁ దలంచుట యరయంగ నీయుభయము నసత్య

తే. మింకయును మాయకీన వై యెసఁగుమాయఁ
జేసి కల్పిత మయ్యెఁ జర్చింప మనము
పూర్వమున హంసలమ యని పూని యెఱుఁగఁ
బలికితిఁ దెలియ మనలరూపంబుఁ జూడు. 850

వ. ఏనే నీవు గాని యన్యుండవు గావు నీవే నేఁ గాని యన్యుండం గా ని ట్లని
యెఱుంగుము విద్వాంసులు మనయిద్దఱయందు నంతరంబు నీక్షింపరు పుర
షుండు దను నొక్కనినె యాదర్శచక్షువులందు భిన్నరూపునిఁగాఁ దలంచు
చందంబున మనయిద్దఱికిని భేదంబు గలిగినయట్లు తోఁచు నని యివ్విధంబున
నతం డతనిచేత నీవు పూర్వంబున మదీయసఖుండ వైనహంస వని తెలుపంబడి
స్వస్థుం డై తద్వియోగనష్టం బైనజ్ఞానంబు గ్రమ్మఱం బొందె నని చెప్పి నార
దుండు ప్రాచీనబర్హిం జూచి యీయథార్థతత్త్వంబు రాజకథావిషంబున
నీకు నెఱిఁగించితి ననిన. 851

క. విని భూమీశుఁడు నారద,ముని కను భవదీయవచనములు సూరులు ద
క్కను గర్మమోహితుల మై, వనరెడునే మెట్లు దెలియువాఁకము చెపుమా.

వ. అనిన యోగీంద్రుండు రాజేంద్రున కి ట్లనియె నరేంద్రా యేమికతంబున నాత్మచేత
నేకద్వ్యాత్రిచతుష్పాదంబును బహుపాదంబును నపాదంబు నగుచుఁ బురంజను

దేహంబు ప్రకటం బగుచుండు నాకతంబునం బురంజనుండును బురుషుం డయ్యో నట్టిపురుషునకు నామక్రియాగుణంబుల విజ్ఞాతుండుగాకుండుటంజేసి యవిజ్ఞాత శబ్దంబునం జెప్పంబడుసఖుం డీశ్వరుండు పురుషుండు సాకల్యంబునంజేసి దేహ పరిగ్రహంబు సేయ నిచ్ఛించునప్పుడు నవద్వారకలితంబును ద్విహస్తచరణ యుక్తంబును నయినపురం బేది గల దదియ లెస్స యని తలంచి యప్పురంబను దేహంబునందుఁ బురుషుం డింద్రియంబులంజేసియేబుద్ధి నధిష్ఠించి : విషయంబుల ననుభవించు నహంకారమమకారంబులకు నేబుద్ధితత్త్వంబు గారణం బగు నట్టి బుద్ధి ప్రమదోత్తమ యనంబడు దానికి సఖులు జ్ఞానకర్మకారణంబు లైనయిం ద్రియగుణంబులు సఖీజనంబులు దదీయవృత్తులు పంచముఖోరగం బనం బంచ వృత్తి యైప్రాణంబు నేకాదశమహాభటులన బృహద్బలుండు నుభయేంద్రియ నాయకుండు నైన మనంబు నవద్వారసమేతం బైన యప్పురంబు చుట్టివచ్చిన పాంచాలదేశంబు లనం బంచవిషయంబులు నవద్వారంబు లన నక్షినాసికా కర్ణముఖగుదశిశ్నంబులు నందు నక్షినాసాస్యంబు లైదునుం బ్రాగ్ద్వారపురస్కృ తంబులు దక్షిణోత్తరకర్ణంబులు దక్షిణోత్తరద్వారంబులు గుదశిశ్నంబులు పశ్చిమ ద్వారంబు లందు నేకస్థలనిర్మితంబు లయినఖద్యోతావిర్ముఖులు నేత్రంబులు విభ్రాజితం బన రూపంబు ద్యుమంతుం డనం జక్షురింద్రియంబు నళినీనాళిను లన నాసికాద్వారంబులు సౌరభం బనం గంధంబు నవధూత యన ఘ్రాణేంద్రి యంబు ముఖ్య యన నాస్యంబు విపణం బన వాక్కు రసజ్ఞుం డన రసం బాప ణం బన వ్యవహారంబు బహూదనం బన వివిధాన్నంబు పితృహువన దక్షిణ కర్ణంబుదేవహువన నుత్తరకర్ణంబు చండవేగుం డనం గాలోపలక్షకం బైనసంవ త్సరంబు గంధర్వ లన దివంబులు గంధర్వీజనంబు లన రాత్రులు పరీవర్తనంబన నాయుర్హారణంబు గాలకన్యక యన జర యవనేశ్వరుం డన మృత్యు వతనిసైసి కు లన నాధివ్యాధులు ప్రజ్వారుం డనం బ్రాణిహింసయందు శీఘ్రవేగంబు గలిగి శీతోష్ణభేదంబులం ద్వివిధం బైనజ్వరంబు దక్షిణపాంచాలం బనం బితృ లోకప్రాపకంబును బ్రవృత్తిరూపకంబు నైనశాస్త్రం బుత్తరపాంచాలం బన దేవలోకప్రాపకంబు నివృత్తిసంజ్ఞికంబు నయినశాస్త్రంబు శ్రుతధరుం డన శ్రో త్రంబు నాసురీనామకం బనం బశ్చాద్ద్వారం బైనమేఢ్రంబు గ్రామకం బన సురత సుఖంబు దుర్మదుం డన గుహ్యేంద్రియంబు నిర్ఋతినామకం బైనపశ్చిమద్వా రం బన గుదంబు వైశసం బన నరకంబు లుబ్ధకుం డనం బాయువు నంధు లన హస్తపాదంబు లంతగిపురం బన హృదయంబు విషూచి యన మనం బని వెండి యు నిట్లనియె. 853

సీ. అనఘాత్మ వినుము జాయాత్మజు లనుగుణాక్తం బగు మఱి బుద్ధితత్త్వ మర్థి
వెలయ నేయేగతి వికృతి నేయంబడు నేయే తెఱంగుల నింద్రియములు

వికృతిని బొందు నావిధమునఁ దద్గుణాన్వితుఁడును వరుసఁ దదవ్యక్తులకును
ఘనుఁడు నుపద్రష్టయును దగునాత్మయుఁ దదవ్యక్తులును బలాత్కారమునను

తే. ననుకరింపంగ నర్థిఁ జేయంగఁబడుట
ననయమును నాత్మమహిషిని ననుసరించు
టయు నెఱుఁగఁ జెప్పి యిట్టు లనియెను మతీయు
జనవరేణ్యునితో యోగిసత్తముండు. 854

వ. మతీయు నరదం బనదేహంబు దురంగంబు లన నింద్రియంబు లీషాద్వయం బన సంవత్సరంబునుం దత్కృతవయస్సును జక్రద్వయం బనం బుణ్యాపాపకర్మద్వయంబు వేణుత్రయం బన గుణత్రయంబు పంచబంధనం బనం బంచప్రాణంబులు రశ్మి యన మనంబు సారథి యన బుద్ధి రథికోపవేశస్థానం బన హృదయంబు గూబరంబు లన శోకమోహంబులు పంచప్రహరణంబు లనం బంచేంద్రియార్థప్రక్షేపంబు పంచవిక్రమం బనం గర్మేంద్రియంబులు సప్తవరూథంబు లన ధాతువులు హైమోపస్కరం బన రజోగుణం బక్షయతూణీరం బన ననంతవాసనాహంకారోపాధి యేకాదశచమూపతి యన నేకాదశేంద్రియం బైనమనం బాసురీవృత్తి యనం బాహ్యవిక్రమంబు పంచేంద్రియంబులచేత మృగయావినోదంబుచందంబున హింసాదులం జేసి విషయంబు లనుభవించుటయ మృగయాచరణం బీవిధంబున నుండ జీవుండు దేహంబున స్వప్నసుషుప్తిజాగ్రదవస్థలయందు నాధ్యాత్మికాధిదైవికాధిభౌతికంబు లైనబహువిధదుఃఖంబులం జేసి క్లేశంబుల ననుభవించుచు నజ్ఞానావృతుం డయి వర్షశతంబు నిర్గుణుం డయ్యును బ్రాణేంద్రియమనోధర్మంబులం దనయందు నధ్యవసించి కామలవంబుల ధ్యానంబు సేయుచు నహంకారమమకారసహితంబుగాఁ గర్మాచరణంబు సేయుచుండు. 855

క. పురుషుఁడు నిజప్రకాశతఁ, బరఁగియు నలఘుఁడు బరుండు భగవంతుండున్
గురుఁడును నగునయ్యాత్మను, బరువడి నెఱుఁగంగ లేక ప్రకృతిగుణములన్. 856

క. వినుమెపుడు దగులు నప్పుడ, యెనరంగ గుణాభిమానియును గర్మవశుం
డనఁ దగునాపురుషుఁడు దా, ఘన మగు త్రైగుణ్యకర్మకలితుం డగుచున్. 857

సీ. ధృతి నొప్పుచున్న సాత్త్వికకర్మమునను ప్రకాశభూయిష్ఠలోకముల భూరి
రాజసప్రకటకర్మమున దుఃఖోదర్కలోలక్రియాయాసలోకములను
గైకొని తామసకర్మంబునను దమశోకమోహోత్కటలోకములను
బొందుచుఁ బుంస్త్రీనపుంసకమూర్తుల దేవతిర్యఙ్మర్త్యభావములను

తే. గలుగుఁ గర్మానుగుణములుగాఁగ జగతిఁ, బుట్టి చచ్చుచుఁ గ్రమ్మఱఁ బుట్టు చిట్లు
దివిరి కామాశయుం డైనదేహి యొప్పు, నున్న తానతపదముల నొందు చుండు.

వ. అని మతీయు నిట్లనియె. 859

ము. ఎనయఁ జుత్పరిపీడఁ గుంది శునకం బింటింటికిం బోవఁ బూ
నినఁ దద్దైవిక మైనదండహతి గానీ కాక చౌర్యాన్న మై
ననుఁ గానీ తగఁ బొందుచందంబున నెన్నఁ దైవయోగంబుపెం
పున నీజీవుఁడు దాఁ బ్రియాప్రియములం బొందుం ద్రిలోకంబులన్. 860

చ. గొనకొని యిట్టిదుఃఖములకుం బ్రతికారము మానవేంద్ర క
ల్గిన విను తత్ప్రతిక్రియ నకించిన వృత్తిఁ జనుండు మస్తకం
బున నిడుమోపు మూఁపునను బూనినఁ దద్భరదుఃఖ మాత్మఁ బా
యనిగతి జీవుఁడుం ద్రివిధ మై తగుదుఃఖముఁ బాయఁ డెన్నఁడున్. 861

క. ఘనదుఃఖ హేతుకర్మం,బును దత్ప్రతికారకర్మమును నివి మాయా
జననము లగుటను బురుషుఁడు, గనుఁ గలలోఁ దోఁచినట్టికలచందమునన్.

వ. సవాసనోచ్ఛేదకంబు గా దని వెండియు ని ట్లనియె. 863

సీ. నరనాథ వినుము స్వప్నంబుచందంబున నజ్ఞానవిలసితం బగుటఁజేసి
తివిరి మిథ్యాభూతదేహాదికమునకు నరయ నివర్తనాయాస మేటి
కని యంటివేనిని నర్థంబు లేకున్న నర్థి సోపాధికం బైనమనము
వాంఛతో స్వప్నము వర్తింపఁ బురుషునిఁ బూని జాగ్రద్బోధచేనుపాధి

తే. చెడక స్వాప్నికసంసృతి విడువనట్లు, తత్త్వవిజ్ఞానమున నవిద్యానివృత్తి
దారదేహాదికనివృత్తి దగులకున్నఁ, దివుట సంసృతి దాని వర్తింప కుండు.

చ. ఘనపురుషార్థభూత మనఁగాఁ దగునాత్మకు నేనిమిత్త మై
యొనర ననర్థహేతువన మూలాఁనుసంసృతి సంభవించు న
ట్లనయముఁ దన్నిమిత్తపరిహారక మర్థి జగద్గురుండు నాఁ
దనరినవాసుదేవపదతామరసస్ఫుటభక్తి యూరయన్. 865

క. పూనినతద్భక్తి సమి,చీనగతిం దెలియ ననఘు చిరవైరాగ్య
జ్ఞానజనక మగుభక్తిని, దానము గోవిందవరకథాశ్రయ మయగున్. 866

వ. కావున నది తత్కథాకర్ణనగాననిరతుండు విశ్వాససంయుక్తుండు నైనవానికి
సంభవించు మఁతీయును. 867

క. ధర సాధులు విమలాంతఃకరణులు భగవద్గుణానుకథనశ్రవణ
స్ఫురితస్వాంతులు ననఘులు, వరధిషణులు నైనభాగవతజనులసభన్. 868

క. సరసోదారమహత్త్వము,ఖరితము లగుమధువిరోధికమనీయగణో
త్కరసురుచిరచరితామృత, పరిపూరితవాహినులను బరమప్రీతిన్. 869

క. మనమలరఁగ శ్రోత్రాంజలు,లను బానము సేయుపుణ్యులకు జుత్తృష్ణా
ఘనభయశోకవిమోహము, లనయంబును సోఁకకుండు నవనీనాథా. 870

వ. కావున నిట్టిభాగవతసహవాసంబు లేక తనంతన భగవద్భాగవతగుణాభివర్ణన
కథానుచింతనాదులయందుం బ్రవర్తించిన నాలస్యాదిదోషంబు లొంది యీజీవ

లోకంబు సహజతుథాదికంబున నుపద్రుతం బై సర్వేశ్వరకథామృతవాహిని
యందు రతిం జేయ దిది నిశ్చితం బని మతి నిట్లనియె. 871

సీ. పద్మసంభవుఁడును భవుఁడును మనుకులసమితి దక్షాదిప్రజాపతులును
నైష్ఠికు లైనసనకముఖ్యమునులుఁ బులస్త్యుండు భృగువుఁ బులహుఁడుఁగ్రతువు
నత్రి మరీచియు నంగిరసుండు నరుంధతీవిభుఁడును రూఢి మెఱయ
బహుపుణ్యులే కడపల గాఁగఁ గలబ్రహ్మవాదులు నందఱు వాక్కులకును

తే. నెనయ నీశ్వరులై యుండియును సమగ్ర,మతిఁ దపోయోగవిద్యాసమాధివరవి
చారు లై యుండియును సర్వసాక్షియైన, యీశ్వరునివెదకియుఁ గాన రిద్ధచరిత. 872

వ. అది యెట్లంచేని. 873

మ. ఘనవిస్తార మపార మవ్యయ మనంగా నొప్పువేదంబు దా
మనువర్తించుచు మంత్రయుక్తి వివిధం బైనట్టిదేవాఖ్యలో
భనసామర్థ్యముచేత నింద్రముఖరూపం బిష్టదైవంబుగాఁ
గని వేడ్కఁ భజియించువారలు గనంగా నేర్తురే యీశ్వరున్. 874

క. విను మాత్మభావితుం డన, నెనసినభగవంతుఁ డెప్పు డెవ్వనిఁ గరుణం
దనరుచు ననుగ్రహించును, మనుజేశ్వర యపుడ వాఁడు మహితాత్మకుఁ డై.

క. ధీరత నీలోకవ్యవ,హారంబును వైదికంబు ననఁ దగుకర్మా
చారములందు వినిష్ఠిత, మై రూఢిఁ దనర్చు బుద్ధి నర్థిఁ విడుచున్. 876

సీ. కావున రాజేంద్ర నీవును బరమార్థరూపంబు లగుచుఁ బ్రరోచమాన
ములును గర్ణప్రియంబులును నస్పృష్టవస్తువులును నైనయీవివిధకర్మ
ములయందుఁ బురుషార్థబుద్ధి గావింపకు మతిఘనస్వాంతు లైనట్టివారు
పరఁగుజనార్దనప్రతిపాదకం బైనశ్రుతి గర్మపర మని జూపుచుండు

తే. వారు వేదజ్ఞు లనఁదగువారు గారు, రూఢి మతివారు నిత్యస్వరూపభూత
మైనయీయాత్మతత్త్వంబునలరువేవ, కలితతాత్పర్యమని యాత్మఁదెలియలేరు.

వ. కావునం బ్రాగగ్రంబు లైనదర్భలచేత సకలక్షితిమండలాస్తరణంబు గావించి
యహంకారయుక్తుండవు నవినీతుండవు నై పెక్కుపశువులఁ జంపనే కాని కర్మ
స్వరూపంబును విద్యాస్వరూపంబును నెఱుంగ వాకర్మవిద్యాస్వరూపంబు లెట్టి
వనిన సర్వేశ్వరపరితోషకం బేది యదియ కర్మం బాసర్వేశ్వరునియందు
నేమిట మతి సంభవించు నదియ విద్య యతండే దేహులకు నాత్మయు నీశ్వరుండు
నగు చుండుఁ గావునఁ బురుషులకు శ్రేయకరం బైనయాశ్రయంబు దత్పాద
మూలంబ యతండు ప్రియతముండును సేవ్యమానుండును నగుచుండ ననుమా
త్రం బయినదుఃఖంబు లే దట్టియాభగవత్స్వరూపం బెవ్వం డెఱుంగును వా
డు విద్వాంసుండును గురుండును హరియు ననిచెప్పి వెండియు నిట్లనియె.

క. అవనీశ యీవిధంబున, భవదీయప్రశ్న మిట్లు పరిహృత మయ్యెం

దవిలి యిఁక నొక్కగోప్యము, వివరించెదఁ జిత్తగింపు విమలచరిత్రా. 879

సీ. లలి సుమనోవాటికలయందు నల్పప్రసూనమరందగంధానుమోద
సంచారియును మృగీసహితముఁ దన్ని వేశితచిత్తమును మధువ్రతనినాద
మేదురశ్రవణానుమోదితమును బురోభాగచరన్నిజప్రాణహారి
దీపితవృకగణాధిష్ఠితమును లుబ్ధకక్రూరఘనసాయకప్రభిన్న
తే. పృష్ఠభాగంబునై తగ నెదను మృత్యు,భీతి వాటిల్ల నొండు దప్పింప వెరవు
గాన కడవిఁ జరించుమృగంబుపగిది, భూవరోత్తమ వినవయ్య పురుషుఁ డెపుడు.

వ. అంగనానివాసంబులయందు క్షుద్రతమం బగుకామ్యకర్మపరిపాకజనితం బైన జిహ్వోపస్థాది కామజనితసుఖలేశంబుల నన్వేషించుచుఁ గామినీయుక్తుండును దన్ని వేశితమానసుండును నతిమనోహరవనితాజనాలాపశ్రవణ తత్పరచిత్తుండును బ్రత్యక్షంబున వాయుర్హరణకారణాహోరాత్రాదికాలవిశేషగణనాపరుండును గాక పరోక్షంబునం గృతాంతశరనిర్భిన్నగాత్రుండును నగుచు నీజీవుండు విహరించు చుండుం గావున నీవు నీజీవుని మృగచేష్టితునిఁగా విచారించి శ్రోత్రాదులం దున్నశబ్దాదులంబోలె బాహ్యవృత్తు లగుశ్రోతస్త్వార్తాదిరూపకర్మంబులను హృదయంబునందు నియమించుచు నసజ్జనయూథవార్తాసహితం బైనగృహాశ్రమంబు విడువుము సకలజీవాశ్రయుం డైనయీశ్వరుని భజియింపు మిట్లు సర్వతోవిరక్తుండవు గమ్మని నారదుండు వలికినం బ్రాచీనబర్హి యిట్లనియె.

క. మునివర భగవంతుండవు, ననుపమవిజ్ఞాననిధివి ననఁదగునీచే
తను వివరింపంగాఁ దగి, యొనసినయీయాత్మతత్త్వ మిట నాచేతన్. 882

వ. శ్రుతంబును విచారితంబును నయ్యేఁ గర్మనిష్ఠు లగునుపాధ్యాయు లైనవార లీయాత్మతత్త్వంబు నెఱుంగ రెఱింగిరేని నుపదేశింపరు కావునఁ దత్కృతం బయినమహాసంశయంబు నీచేత నివృత్తం బయ్యె నని వెండియు నిట్లనియె.

సీ. అనఘాత్మ యేమిటియందు నీయింద్రియవృత్తులు దగఁ బ్రవర్తింపకుండు
టనుజేసి బుషులైన ఘనముగ మోహింతు రట్టియర్థమునందు నాత్మసంశ
యము గల్గుచున్నది యది యెట్టి దనినను బురుషుఁ డేయేదేహమునను జేసి
కర్మముల్ సేసి తత్కాయంబు నీలోకమందునే విడిచి తా నన్యదేహ
తే. మర్థితో ఘటియించి లోకాంతరమును
బొంది తత్కర్మఫలమును బొందు ననుచు
ప్రకటముగ వేదవేత్తలు వలుకు చుందు
రన్న నది యెట్లు విన నుపపన్న మగును. 884

వ. అదియునుం గాక యాచరితం బైనకర్మంబు తత్క్షణంబ వినష్టం బగుటం జేసి దేహాంతరలోకాంతరభావి యయినఫలం బెట్లు సంభవించు ననిన ప్రాచీనబర్హికి నారదుం డిట్లనియె నరేంద్రా స్వప్నావస్థయందు లింగశరీరాధిష్ఠాత యైనజీవుండు

జాగ్రద్దేహాభిమానంబు విడిచి తాదృశంబ కాని యతాదృశంబ కాని యైన శరీరాంతరంబు నొంది మనంబునందు సంస్కారరూపంబున నాహితం బైన కర్మంబు ననుభవించుచందంబునం బురుషుం డేలింగశరీరంబునంజేసి కర్మంబు నాచరించు నాలింగశరీరంబున లోకాంతరంబున దేహవిభేదంబు నొందక తత్ఫలం బనుభవించు నదియునుంగాక దానప్రతిగ్రహాదులయందు స్థూలదేహంబు నకుం గర్తృత్వంబు గలదంటివేని నహంకారమమకారయుక్తుం డైనపురుషుండు మనంబునంజేసి యేయే దేహంబు పరిగ్రహించు నాయాదేహంబున సిద్ధంబైన కర్మం బాజీవుం డనుభవించు నట్లు గాకున్నఁ గర్మంబు పునర్భవకారణం బగుట యుపపన్నంబుగా కుండుఁ గావున మనఃప్రధానం బైనలింగశరీరంబునకే కర్తృత్వం బుపపన్నం బగు నని వెండియు నిట్లనియె. 885

క. ఈతి నుభయేంద్రియకర్మ, స్థితు లనుభవ మందఁబడినచిత్తముపగిదిఁ
ధృతిఁ జిత్తవృత్తులను ల,ఈత మగుఁ దత్పూర్వదేహాకృతకర్మంబుల్. 886

వ. అది యెట్లనిన నీదేహంబునంజేసి యేరూపంబు నేప్రకారంబున నెప్పు డెచ్చట నగు నది యననుభూతంబును నదృష్టంబును నశ్రుతంబును నై యుండు నట్టిది యొకానొకకాలంబున వాసనాశ్రయుం డయినపురుషునకుఁ దదనుభవాదియుక్తం బగుపూర్వదేహంబున ననుభూతంబును దృష్టంబును శ్రుతంబును నని విశ్వసింపు మీమనంబున ననుభూతార్థంబు గోచరింపఁ జాల దీమనంబు పురుషులకు శుభాశుభనిమిత్తంబు లైనపూర్వాపరదేహంబులం బ్రకాశింపం జేయుచుండు నీమనంబునందు నదృష్టంబు నశ్రుతంబు నైనయర్థంబు స్వప్నాదికమందుం దోఁచు నంటివేని నది దేశకాలక్రియాశ్రయం బని తలంపం దగు నీసమస్తవిషయంబులుఁ గ్రమానురోధంబున మనంబునంజేసి భోగ్యంబు లగు నని మఱియు నిట్లనియె. 887

చ. సుమహితశుద్ధసత్త్వగుణశోభితమున్ సరసీరుహోదరో
త్తమగుణచింతనాపరము ధన్యము నైనమనంబునందు భూ
రమణ సుధాంశునందు నుపరాగమునన్ దివిఁ దోఁచురాహుచం
దమునను గోచరం బగు నుదారత నీయఖిలప్రపంచమున్. 888

వ. అని వెండియు నిట్లనియె లింగదేహమునకుఁ గర్తృత్వభోక్తృత్వంబులు స్థూలదేహద్వారకంబు లగుటంజేసి స్థూలదేహవినాశంబు గలుగఁ జీవునకుఁ గర్తృత్వభోక్తృత్వంబులు లే కుండుటంజేసి ముక్తి గలుగు నంటివేని నీస్థూలదేహసంబంధంబు జీవునియందు బుద్ధిమనోమోహార్థగుణవ్యూహరూపాదిలింగశరీరభంగపర్యంతంబు గలుగు చుండును సుషుప్తిమూర్ఛలయందు నిష్టవియోగాదిదుఃఖమండు నహంకారంబు గలిగి యుండు నది యింద్రియోపహతిం జేసి యమావాస్యయందలిచంద్రుండునుం బోలెఁ దరుణపురుషునకు

గర్భబాల్యావస్థలయందు నింద్రియపాష్కల్యంబు లే కుండుటం జేసి యేకా
దశేంద్రియస్ఫురణసమర్థం బయినయహంకారంబు గర్భాదులకుఁ బ్రకాశిం
పనిచందంబునం దోఁప కుండుఁ గావున స్థూలదేహావిచ్ఛేదకంబు లేకుండుటం
జేసి వస్తుభూతార్థంబు లే కున్న నీసంసారంబు విషయంబులయం దాసక్తుం
డగుజీవునకు స్వాప్నికానర్థాగమనంబునుం బోలె నివర్తింప దీతీరునఁ
బంచతన్మాత్రాత్మకంబును త్రిగుణాత్మకంబును షోడశవికారాత్మవిస్మృతంబును
నయినలింగశరీరంబు నధిష్ఠించి చేతనాయుక్తుం డైనజీవుం డని చెప్పంబడు
మతీయును. 889

సీ. తివిరి యప్పురుషుండు దేహంబుననుజేసి యనయంబుఁ బెక్కుదేహాంతరముల
నంగీకరించుచు నవి విసర్జించుచు సుఖదుఃఖభయమోహశోకములను
బొలుపొందుతద్దేహములనె పొందుచు నుండు నది యెట్టు లన్నను నగ్రభాగ
తృణ మూఁది మఱి పూర్వతృణపరిత్యాగంబు గావించు తృణజలూకయునుబోలె
ఆ. జీవుఁ డవనిఁ గొంత జీవించి మ్రియమాణుఁ, డగుచు నొండుదేహ మర్థిఁ జెంది
కాని పూర్వ మైనకాయంబు విడువఁడు, గాన మనమె జన్మకారణంబు. 890

తరలము. నరవరో త్తమ యట్లు గాన మనంబె జీవులకెల్ల సం
సరణకారణ మట్టికర్మవశంబునఁ సకలేంద్రియా
చరణుఁ డౌట నవిద్య గల్గును సంతతంబు నవిద్యచేఁ
బరఁగుటఁ బహుదేహకర్మనిబంధముల్ గలుగుం జుమీ. 891

చ. వినుమది గాన భూవర యవిద్య లయించుట కై రమాపతిఁ
ఘనజననస్థితిప్రళయకారణభూతునిఁ బద్మపత్త్రలో
చనుఁ బరమేశు నీశ్వరుని సర్వజగంబుఁ దదాత్మకంబుగాఁ
గనుఁగొనుచుం దదీయపదకంజము లర్థి భజింపు మెప్పుడున్. 892

క. అని యీగతి భగవంతుం, డనఘుఁడు భాగవతముఖ్యుఁ డగునారదుఁ డా
ఘనునకు జీవేశ్వరగతి, ఘనకృప నెఱిఁగించి సిద్ధగతిఁ జనినయెడన్. 893

సీ. రాజర్షి యైనట్టిప్రాచీనబర్హి దాఁ దగఁ బ్రజాపాలనార్థంబు సుతుల
ధరకు నియోగించి తపము సేయుటకునై కపిలాశ్రమంబున కపుడు వోయి
యచ్చట నియతి నేకాగ్రచిత్తుండును ముక్తసంగుండును భూరిధైర్య
యుక్తుండు నగుచు సద్భక్తియోగంబున ననఘు గోవిందపదారవింద
తే. చింతనామృతపానవిశేషచిత్తుఁ, డగుచు విధిరుద్రముఖ్యుల కందరాని
యవ్యయానందమయపద మందు నప్పు,డనుచు మైత్రేయముని విదురునకుఁ జెప్పి.

వ. వెండియు ని ట్లనియె నిట్లు ముకుందయశంబునం జేసి భువనపావనంబు మనశ్శుద్ధి
కరంబు సరోత్కృష్టఫలప్రదాయకంబు దేవర్షి వర్యముఖవినిస్రుతంబు నైన
యీయథార్థాత్మపారోక్ష్యంబు నెవ్వండు పఠియించు నెవ్వఁడు విను నట్టివారు

లింగశరీరవిధూననంబు గావించి ముక్తసమస్తబంధు లయి విదేహాకైవల్యంబు
నొంది సంసారంబునందుఁ బరిభ్రమింప రనిన మైత్రేయునకు విదురుం డి
ట్లనియె. 895

క. మునినాథ ప్రచేతసు లా,ఘన మగురుద్రోపదిష్టకమలోదరకీ
ర్తనమున నేగతిఁ బొందిరి, వనజాక్షుఁడు సంతసింప వా రనఘాత్మా. 896

ప్రచేతసులతపంబునకు భగవంతుండు మెచ్చి వరంబు లిచ్చుట.

తే. కడఁగి మతీవారు యాదృచ్ఛికతను జేసి,హరికి నిత్యప్రియుండగుహరునిఁగాంచి
యతనివలనియనుగ్రహమంది మోక్ష,మందిరనిచెప్పి తది నిశ్చయంబు మతీయు.

క. హరిదర్శనపూర్వం బిహ, పరలోకములందు నానృపాలతనయు లం
దిరి యేఫలముల నందఱు, నిరతి నెఱిఁగింపుమన మునివరుఁడు వలికెన్. 898

క. విను జనకాదేశము ముద,మునఁ దాల్చి నృపాత్మజులు సముద్రోదరమం
దనుపమజపయజ్ఞంబున, నొనరఁ దపం బూని ముదము నొందుచు నుండన్.

క. పదివేలేఁడులు నిష్ఠను, వదలక తప మాచరింప వారల కర్థిన్
సదయాంతరంగుఁ డభయ,ప్రదుఁడు సనాతనుఁడు నైనపద్మోదరుఁడున్. 900

క. అనుపమశాంతము లగునిజ, తనురశ్ములచే నృపాలతనయతపోవే
దనలు శమింపఁగఁ జేయుచు, ననయముఁ బ్రత్యక్షమయ్యె సచ్యుతుఁ డంతన్.

సీ. ఘనమేరుశృంగసంగతనీలమేఘంబునెఱి గరుడస్కంధనివసితుండుఁ
గమనీయనిజదేహకాంతివిపాటితాభీలాఖలాశాంతరాళతముఁడు
సుముహితాస్త్రాయుధసుమనోమునీశ్వరసేవకపరిజనసేవితుండు
మండితకాంచనకుండలరుచిరోపలాలితవదనకపోలతలుఁడుఁ
తే. జారునవరత్నదివ్యకోటీరధరుఁడుఁ, గౌస్తుభప్రవిలంబమంగళగళుండు
లలితపీతాంబరప్రభాలంకృతుండు, హారకేయూరవలయమంజీరయుతుఁడు.

క. లలితాయతాష్టభుజమం,డలమధ్యస్ఫురితరుచివిడంబితలక్ష్మీ
లలనాకాంతిస్ఫూర్తా, కలితలసద్వైజయంతికాశోభితుఁడున్. 903

క. సురగరుడయక్షకిన్నర, నిరుపమగేయమహాననిఖలాశాసం
భరితయశోమహనీయ, స్ఫురణుఁడు నగునప్రాణపురుషుం డెలమిన్. 904

క. కరుణావలోకనంబుల, నిరవొంద నృపాలసుతుల నీక్షించి రమా
వరుఁ డంబుదగంభీరమ,ధురభాషలఁ బలికెఁ బ్రియము దూఁకొనుచుండన్.

తే. తాపసోత్తము లగుప్రచేతసులు వేడ్క, వినుఁడు మీరలు సౌహార్దమున నభిన్న
ధర్మ లగుట భవత్సౌహృదమున కేను, జాలఁ బరితోష మందితి సమత నేఁడు.

క. అనయమును మీమనోరథ, మెనరింతు నెఱుంగఁ బలుకుఁ డుత్తము లగుమి
మ్మనుదినము నెవ్వఁడు సుఖశ,యనుఁ డై మదిలోనఁ దలఁచునానరుఁ డెపుడున్.

క. భ్రాతృజనసౌహృదంబును, భూతదయాగుణము విమలబుద్ధియు సుజన

ప్రీతియుఁ గల్గి సుఖించును, వీతసమస్తాఘుఁ డగుచు విశ్వములోనన్. 908

వ. మఱియు రుద్రగీతం బయినమదీయ స్తవం బెవ్వ రనుదినంబునుస్తోత్రంబు సేయుదురు వారల కభిమతవరంబులు శోభనకరం బగుప్రజ్ఞయు నిత్తు మీరలు ముదన్వితులై జనకాదేశం బంగీకరించుటం జేసి మీకీర్తి లోకంబుల విస్తరిల్లు మీకు ననూనబ్రహ్మగుణుండు నాత్మసంతతిం జేసి లోకత్రయపరిపూర్ణగుణాకరుండు నైనపుత్రుండు సంభవింపం గలండు కండుమహామునితపోవినాశార్థంబుగా నింద్రునిచేతఁ బ్రేషిత యగుప్రమ్లోచ యనునప్సరస గర్భంబు దాల్చి యమ్మునీంద్రుని వీడొకని దివంబునకుం జనుసమయంబునం బ్రసూత యై తత్పుత్రిని వృకుంబులందుఁ బెట్టి చనిన. 909

పీ. ఆశిశు వపుడు పేరాఁకలిచేఁ గుంది హావిచ్చి బిట్టు వాపోవు చుండ
నాలించి యటకు రా జైనసోముఁడు వచ్చి వలనొప్ప నవసుధావర్షి యైన
యాత్మీయతర్జని నర్థిఁ బానమ్ము సేయింపంగఁ బెరింగి యయ్యిందువదనఁ
గన్య వరారోహఁ గడఁక మారిష యనుచెలువఁ బుణ్యుండు ప్రాచీనబర్హి

తే. యన్న ృపునిచేఁ బ్రజావిసర్గావసరము
నందుఁ వేడ్కఁ దదాదిష్టు లైనమీర
లందఱును నెయ్యమున వివాహంబు గండ
యని సరోరుహానయనుఁ డి ట్లనియె మఱియు. 910

వ. అనఘోత్తులారా యభిన్నధర్మశీలు రయినమీకు నందఱకు నాసుమధ్య యైన కన్య యభిన్నధర్మశీలయు భవదర్పితాశయయు నయినభార్య యగు మీర లప్రతిహతతేజస్కులై దివ్యవర్షసహస్రంబులు భౌమదివ్యభోగంబులు మదను గ్రహు లై యనుభవించెద రంత నాయందులభక్తింజేసి నిర్మలాంతఃకరణు లై యాభోగంబులు నిరయప్రాయంబులు గాఁ దలంచి మదీయస్థానంబు నొందెద రని వెండియు ని ట్లనియె. 911

చ. అరయ గృహస్థు లయ్యను మదర్పితకర్ములు నస్మదీయసుం
దరచరితామృతశ్రవణతత్పదమానసయాతయామములుఁ
సరసగుణాఢ్యు లై తనరుసాధుల కీగృహముల్ దలంప దు
ష్కరభవబంధహేతువులు గావు నృపాత్మజులార యెన్నఁడున్. 912

వ. అది యె ట్లంటి రేని. 913

చ. అనుపమబ్రహ్మవాదు లగునంచితయోగిజనానుగీయమా
ననిజకథాసముత్సుకుఁ డనం దగునేను మదీయులం దనూ
తనముగ నుండుఁ గావున నుదారత వారికి నీగృహాపళుల్
ఘనభవబంధహేతువులు గా విది యంతయు నిక్క మారయన్. 914

క. సరసుఁడ నగుననుఁ బొందిన, పురుషులు ఘనశోకమోహమోదంబులఁ బొం

దరు గావున నెనయఁగను ద్రి, పురుషాధీశ్వరుఁడ బ్రహ్మభూతుఁడ నగుదున్.

వ. అని యిట్లు వలుకు చున్నపురుషార్థభాజనుం డగుజనార్దను దర్శించి తద్దర్శన విధ్వస్తరజస్తమోగుణు లయినప్రచేతసులు. 916

చ. కరసరసీరుహాంబు లెసకం బెసఁగఁ ముకుళించి గద్గద
స్వరములఁజేసి యి ట్లనిరి సర్వశరణ్య నగణ్య నిందిరా
వరు నజితుఁ గుణాఢ్య ననవద్యచరిత్రుఁ బవిత్రు నచ్యుతుం
బరుఁ బరమేశు నీశు భవబంధవిమోచనుఁ బద్మలోచనున్. 917

సీ. కేశవ సంతతక్లేశనాశనుఁడవు గురుసన్మనోవాగగోచరుఁడవు
నిర్దమనోరథహేతుభూతోదారగుణనామముఁడవు సత్త్వగుణుఁడ వఖిల
విశ్వోద్భవస్థితివిలయార్థధృతనిత్యవిపులమాయాగుణవిగ్రహుఁడవు
మహితాఖిలేంద్రియమార్గనిరధిగతమార్గుఁడ వతిశాంతమానసుండవు

తే. తవిలి. సంసారహరిమేధస్కుఁడవును, దేవదేవుఁడవును వాసుదేవుఁడవును
సర్వభూతనివాసివి సర్వసాక్షి, వైనినీకు నమస్కార మయ్య కృష్ణ. 918

వ. మఱియును. 919

ఉ. తోయరుహోదరాయ భవదుగ్రహరాయ నమో నమః పరే
శాయ సరోజకేసరపిశఙ్గవినిర్మలదివ్యభర్మవ
స్త్రాయ పయోజసన్నిభపదాయ సరోరుహమాలికాయ కృ
ష్ణాయ పరాపరాయ సుగుణాయ సురారిహరాయ వేధసే. 920

వ. అని విసుతించి. 921

చ. కమలదళాక్షి దుగ్ధలయకారణ మై తగుతావకీనరూ
పము ననివార్యదుర్భరవిపద్దశ దుగ్ధము నొందుమాకు నీ
సుమహితసత్కృపాగరిమఁ జూపుటకంటె ననుగ్రహంబు లో
కమునఁ దలంప నొం డొకటి గల్గునె భక్తఫలప్రదాయకా. 922

ఉ. భూరిశివేతరాపహవిభూతిసమేత మహత్త దీనర
క్షారతి నొప్పునీవు చిరకాలమునఁ సుఖవృత్తి వీరు మా
వార లటంచు బుద్ధి ననవద్య తలంచినయంతమాత్ర స
త్కారమె చాలు న ట్లగుట గా కిటు సన్నిధి వైతి వీశ్వరా. 923

చ. అరయఁగ ముద్రభూతహృదయంబులయందుల నంతరాత్మ వై
తిరముగ నుండునీవు భవదీయపదాంబురుహద్వయార్చనా
పరమతు లైనమాకును శుభప్రదభూరిమనోరథంబు లీ
వెఱుఁగవె భక్తలోకహృదయేప్సితదాయక ముక్తినాయకా. 924

సీ. అయినను విను సరోజాయతలోచన వరమోక్షమార్గప్రవర్తకుఁడవుఁ
బురుషార్థభూతవిస్తరుఁడవు నగునీవు దగిలి ప్రసన్నుఁడ వగుట మాకు

నర్థి మనోభీష్ట మైనవరం బయ్యె నైనను నాథ పరాపరుండ
వైన ని న్నొకవరం బర్థింతు మనిసను భువిఁ దావకీనవిభూతు లెన్న
తే. నంత మెఱుఁగంగ రాని ననంతుఁ డనుచుఁ
బలుకుదురు నిన్ను నది గాన పరమపురుష
యేవరం బని కోరుదు మేము దప్పి
గొన్న బాలకుఁ డబ్ధినీ ళ్లెన్ని గ్రోలు. 925

వ. ఇదియునుం గాక. 926

ఉ. పూని భవత్పదాంబురుహమూలనివాసుల మైనమేము మే
థానిధి నీవిలోకనముఁ దక్కఁగ నన్యముఁ గోర నేర్తుమే
మానితపారిజాతకుసుమస్ఫుటనవ్యమరందలుబ్ధశో
భానయశాలి యైనమధుపంబు భజించునె యన్యపుష్పముల్. 927

చ. హరి భవదీయమాయ ననయంబును జెందిననేము నిచ్చలుం
గర మనురక్తి నేది తుదగా భవకర్ముల మై ధరిత్రిపైఁ
దిరుగుదు మంతదాఁక భవదీయజనంబులతోడసంగతిఁ
గురుమతి జన్మజన్మములకుఁ సమకూరఁగఁ జేయు మాధవా. 928

మ. కమలాధీశ్వర తావకీనవరభక్తవ్రాతసంసర్గలే
శముతోడఁ సరిగాఁ దలంప మెలమిఁ స్వర్గాపవర్గాదిసౌ
ఖ్యము లన్నఁ విను మానుషంబు లగునీకామంబునం జెప్ప నే
ల మునీంద్రస్తుతపాదపద్మ సుజనాలాపానుమోదాత్మకా. 929

వ. మఱియు భగవద్భక్తసంగంబులయందుఁ దృష్ణాప్రశమనంబు లైనమృష్టకథలు
చెప్పఁబడుటచేత భూతంబులయందు వైరంబును నుద్వేగంబును లేకుండు నని.

చ. వనముల ముక్తసంగు లగువారు నుతింపఁ దనర్తు వీవు గా
వున నిలఁ బుణ్యతీర్థములఁ బోలఁ బవిత్రము సేయఁ బూని య
ర్థిని బదఁపాయ లై ధరఁ జరించుభవత్పదభక్తసంగమం
బనుపమభూరిసంసృతిభయస్థునిబుద్ధి రుచింప కుండునే. 931

వ. కావున. 932

చ. వనరుహపత్రలోచన భవత్సఖుఁ డైనసుధాంశుమౌళితో
డినిమిషమాత్రసంగతిఁ గడింది ప్రణంబును దుశ్చికిత్సము
న్ననఁ దగుజన్మరోగమున కర్మిలి వైద్యుఁడ వైననిన్ను నే
మనయముఁ జూడఁగంటిమి కృతార్థుల మై తగ మంటి మీశ్వరా. 933

వ. దేవా మదీయస్వాధ్యాయాధ్యయనంబులును గురుప్రసాదంబును విప్రవృద్ధాను
వర్తనంబును నార్యజననమస్కరణంబును సర్వభూతానసూయయు నన్నవిరహి
తంబుగా ననేకకాలం బుదకంబులయందు సుతప్తం బయినతపంబు సేయుటయు

నివి యన్నియును బురాణపురుషుండ వైనభవదీయపరితోషంబుకొఱకు నగుం
గాక యని విన్నవించెద మని వెండియు నిట్లనిరి. 934

మ. మనుపద్మాసనధూర్జటిప్రముఖధీమంతుల్ తపోజ్ఞానస
త్త్వనిరూఢిం దగువారు నీమహిమముఁ వర్ణింపఁ బారం బెఱుం
గనివా రయ్యును నోపినంత వినుతుల్ గావింతు రట్లౌట నే
మును నిన్నర్థి నుతింతు మీళ వరదా బుద్ధ్యాదిమూలంబుగన్. 935

వ. అని మఱియు సముండవు నాదిపురుషుండవుఁ బరుండవు శుద్ధుండవు వాసుదేవుం
డవు సత్త్వమూర్తివియు భగవంతుండవు నైననీకు నమస్కరించెద మని యిట్లు
ప్రచేతసులచేత నుతింపంబడి శరణ్యవత్సలుం డగుహరి సంతుష్టాంతరంగుండై
వారలకోరినయట్ల వరంబు లిచ్చిన. 936

తరలము. అనయ మాన్యపనందనుల్ ముదమార సన్నుతిఁ జేయఁగా
మనములోఁ బరితోష మంది రమాహృదీశుఁడు భక్తపా
లనకరుండు తదీయదర్శనలాలసాత్మకు లాత్మలం
దనివి సాలక చూడ నాత్మపదంబు కేఁగె రయంబునన్. 937

వ. తదనంతరంబ ప్రచేతసులు భగవదాజ్ఞ శిరంబుల ధరియించి సముద్రసలిల
నిర్గతు లయి. 938

క. భూరిసమున్నతి నాక, ద్వారనిరోధంబు గాఁగఁ దగఁ బెరిఁగినమా
భూరుహసంఛన్నాఖిల, ధారుణి నీక్షించి రాజతనయులు వరుసన్. 939

చ. ఘనకుపితాత్ములై విలయకాలభయంకరహవ్యవాహలో
చనుగతి నుగ్రులై ధరణిచక్రము నిర్వసుధారుహంబు గా
ననయముఁ జేయఁ బూనిన జనాధిపసూనులమోములందుఁ దా
మనలసమీరముల్ జనన మంది కుజంబులఁ గాల్పఁ జొచ్చినన్. 940

క. నలినభవుఁ డామహీజ, ప్రళయముఁ గని వచ్చి ధరణిపాలతనూజా
తుల మధురోక్తుల నుపశాం,తులఁ గావించుచును సయము దూఁకొనఁ బలికెన్. 942

వ. అట్లు పలికి వారల నుపశమితక్రోధులం జేసినయనంతరంబ. 942

సీ. అవశిష్టధరణీరుహంబులు భయ మంది తివిరి చతుర్ముఖాదేశమునను
మారిష యసుసతీమణిఁ దమకూఁతును నాప్రచేతసులకు నర్థి నిచ్చె
నానరపాలకసూనులు దమ్మున కరయంగ ము న్నీశ్వరాపరాధ
మునఁ బ్రాప్త మైనట్టిజనపాలజన్మంబునకుఁ గారణం బైననలిననయన
తే. నాదరంబునఁ గమలజునాజ్ఞఁ జేసి, కడఁక దీపింప విధివత్పరిగ్రహమునను
వరుస నందఱుఁ గూడి వివాహ మైరి, గడప వచ్చునె దైవసంకల్ప మెందు. 943

క. కలదే జగతిం బదురు నృపుల కిల నొకభార్య యెందుఁ బొసఁగునె వినఁగా
నలినోదరుఘనమాయా, కలితాద్భుతములకు నతులు గావింపఁ దగున్. 944

న. అంతఁ జాక్షుషమన్వంతరంబున దైవచోదితుం డై యిష్టప్రజాసర్గంబు గావిం
చుచుఁ బ్రసిద్ధుం డైనదక్షుండు పూర్వదేహంబు గాలవిద్రుతం బగు చుండం
బ్రచేతసులకు నమ్లోచ యనుభార్యయందు సంభవించి నిజకాంతిఁజేసి సమ స్త
తేజోధనులతేజంబును బిహితంబుగాఁ జేయుచుఁ గర్మదాక్ష్యంబున దక్షుండను
నామంబు వహించి బ్రహ్మచేతం బ్రజాసర్గరక్షయందు నియోగింపంబడి మరీచ్యా
దులం దత్తద్వ్యాపారంబులందు నియోగించి యుండె నంత. 945

సీ. ఒనరఁ బ్రచేతసు లుత్పన్నవిజ్ఞాను లగుచు వేగంబ నారాయణోక్తిఁ
దలఁచుచుఁ నాత్మనందనుకడ నిజభార్య నిడి వనవాసు లై కడఁగి మున్ను
జాబాలి యనుమునీశ్వరుఁడు సిద్ధుం డైనభూరిపశ్చిమవార్ధితీరమునను
సర్వభూతాత్మవిజ్ఞానంబు గలయాత్మ ఘనవిమర్శకృతసంకల్పు లైరి
తే. యంత నచటికి సమ్మోద మతిశయిల్ల, నరసురాసురయక్షకిన్నరవరేణ్య
మానితోన్నతసంపూజ్యమానుఁ డైన, నారదుండు వివేకవిశారదుండు. 946

వ. చనుదెంచి నిర్జితప్రాణమనోవాగ్దర్శనులును జితాసనులును శాంతులును నస
మానవిగ్రహులును నిర్మలం బైనపరబ్రహ్మంబునందు నియోజితం బైనయంతఃక
రణంబును గలవారును నైనరాజనందనులకడ నిలిచిన. 947

క. చనుదెంచిననారదమునిఁ, గనుఁగొని నృపసుతులు లేచి కౌతుక మొప్పఁ
బ్రణమిత్తు లై సముచితపూ, జనములఁ బరితుష్టుఁజేసి సద్వినయమునన్. 948

చ. అనఘ మునీంద్రచంద్ర భవదాగమనంబు సమస్తలోకశో
భన మగు నస్మదీయ మగుభాగ్యవశంబున నేఁడు విశ్వపా
వన నినుఁ జూడఁ గంటి మనివార్యభవద్భ్రమణంబు లోకలో
చనుగతివోలెఁ బ్రాణులకు సర్వభయాపహరంబు గావునన్. 949

వ. అని మఱియు నిట్లనిరి. 950

సీ. అనఘాత్మ భగవంతు లైనకేశవవామదేవులచే నుపదిష్టమైన
యాత్మతత్త్వంబు గృహస్థుల మగుమాకు ననయంబు విస్మృతంబయ్యె నట్టి
కలితతత్త్వార్థప్రకాశకంబును భూరిఘోరసంసారాబ్ధితారకంబు
నై కర మొప్పారునాత్మతత్త్వను నేఁడు చిరదయామతిఁ బ్రకాశింపఁజేయు
తే. మని ప్రచేతసు లర్థిఁ బల్కినఁ జెలంగి, భగవదాయత్తచిత్తుండు భవ్యగుణుఁడు
నఖిలలోకవిహారుండు నైనయట్టి, నారదుఁడు వల్కె నారాకుమారులకును.

సీ. చర్చింప నరుల కేజన్మకర్మాయుర్మనోవచనంబుల దేవదేవుఁ
డఖిలవిశ్వాత్మకుం డైనగోవిందుండు విలసిల్లుభక్తి సేవింపఁబడెడు
నవియ పో జన్మకర్మాయుర్మనోవచనములను ధరణి నెన్నంగఁ దగును
వనరుహనాభ సేవారహితము లైనజననోపనయనదీక్షాకృతంబు
తే. లైనజన్మంబు లేల దీర్ఘాయు వేల, వేదచోదిత యగుకర్మవితతి యేల

జపతపశ్శ్రుతవాగ్విలాసంబు లేల, మహితనానావధానసామర్థ్యమేల. 952

వ. మఱియు హరివిరహితం బైనయింద్రియపాటవంబును నిపుణ యైనబుద్ధియుఁ బ్రాణాయామాదియోగంబును దేహాదివ్యతిరిక్తాత్మజ్ఞానంబును సన్న్యాసాధ్యయనంబులును దక్కినవ్రతవైరాగ్యాదిశ్రేయస్సాధనంబులును నేల సర్వేశ్వరుండును సమస్తశ్రేయస్స్వరూపుండును సమస్తశ్రేయోవధిభూతుండును సర్వభూతావాసుండును సర్వభూతాత్మప్రదుండును సర్వభూతప్రియుండును సర్వవ్యాపకుండునుం గావున. 953

మ. కమలాధీశ్వరుఁ బూజ సేయుట సమగ్రప్రీతిఁ బ్రాణోపహారము సర్వేంద్రియతృప్తి హేతువును సర్వక్ష్మాజమూలాభిషేకము శాఖాభుజపుష్టిదంబు నగురేఖ సర్వదేవార్చన
క్రమ మై యొప్పు ధరావరేణ్యసుతులారా బుద్ధి నూహించినన్. 954

వ. అదియునుం గాక. 955

క. పెను పగువర్షాకాలం,బున దిననాయకునివలనఁ బొడమినసలిలం
బనయముఁ గ్రమ్మఁజి గ్రీష్మం,బున సూర్యునియందు డిందుపోలిక మఱియున్.

క. ధరణిఁ జరాచరభూతము, లరయఁగ జనియించి యందె యడఁగినపగిదిన్
హరిచేఁ బుట్టినవిశ్వము, హరియందె లయంబు నొందు నది యెట్లన్నన్. 957

మ. అరు దౌనభ్రతమగ్రభల్ మును నభంబం దొప్పఁగాఁ దోఁచియున్
మరలం జూడఁగ నందె లేనిగతి బ్రహ్మాంబందు నీశక్తులుం
బరికింపం ద్రిగుణప్రవాహమున నుత్పన్నంబు లై క్రమ్మఱిన్
విరతిం బొందుచు నుండుఁ గావున హరిన్ విష్ణున్ భజింపం దగున్. 958

వ. మఱియును సమస్తదేహులకు నాత్మయు నిమిత్తభూతుండును నద్వితీయుండును శశ్వత్ప్రకాశుండును బ్రధానపురుషుండును స్వతేజోవిధ్వస్తగుణప్రవాహుండును మానసబుద్ధిసుఖేచ్ఛాద్వేషాదివికల్పరహితుండును సగుణుండును దేహాత్మభ్రమనివృత్త్యుపలభ్యుండును నాదిమధ్యాంతరహితుండును నిత్యానందస్వరూపుండును సర్వజ్ఞుండును బరమేశ్వరుండును నైననారాయణు నభేదబుద్ధిం జేసి భజింపుఁ డతండు సర్వభూతదయయు నెంతమాత్రంబు సంభవించు నంతమాత్రంబున సంతుష్టుం డగుటయు సర్వేంద్రియోపశాంతియును నీగుణంబులు గలిగినయెడ సంతుష్టుం డగు నని వెండియుం ని ట్లనియె. 959

చ. చతురత నట్టియీశ్వరుఁడు సజ్జనలోకనిరస్తసర్వకా
మితవిమలాంతరంగమున మిశ్రితభావనఁ జేసి సన్నిధా
పితుఁ డగుచుక్ దయాకరగభీరగుణంబులఁ జాల నొప్పి యా
శ్రితజనపారతంత్ర్యమును జేకొని పాయక యుండు నిచ్చలున్. 960

క. శ్రుతధనకులకర్మసమున్నతమదములఁ జేసి సజ్జనప్రతతికి సం

తతమును నె గ్గొసరించుకు, మతు లర్థిం జేయుపూజ మతిఁ గొనఁ డెందున్.

వ. అది యొ ట్లనిన. 962

సీ. వలనొప్పుఁ దను ననువ ర్తించునిందిరాకామినీమణిఁ దదాకాంక్షు లగుచు
ధృతి ననువ ర్తించు దేవేంద్రముఖ్యుల నే ననువ ర్తింప కెపుడు నాత్మ
నిత్యస్వతంత్రుని నిజభ క్తవరదుని దీనవత్సలు గుణాధీశు నజునిఁ
బురుషో త్తముని జగద్భరితు సర్వేశ్వరు నారాయణునిఁ జిదానందమయుని
తే. నజితు నచ్యుతుఁ బుండరీకాయతాక్షుఁ, దవిలి సేవింప కుండునే ధర రసజ్ఞుఁ
డైనపురుషుండు సమ్మోదితాత్ముఁ డగుచుఁ, జారుమతులార రాజకుమారులార.

వ. అని మఱియు నిట్లనియె భవదీయవంశధుర్యుండుఁ జిత్రరథుండు నగుధృవుండు సపత్నీమాతృవాగ్బాణభిన్నహృదయుం డై పంచవర్షార్భకుం డగుచుఁ దపోవనంబున కరుగునపుడు మార్గంబున నాచే నుపదిష్టం బైనక్రమంబున భగవంతుం డగుపుండరీకాక్షు నారాధించి యితరులచే నొంద రానిసరోత్తమం బగుపదంబు నొందెఁ గాన మీరును రుద్రోపదేశక్రమంబున సర్వభూతాంతర్యామియగునీశ్వరు భవచ్ఛేదంబున నై భజియింపుఁడు. 964

క. అని యివ్విధమున నారద,ముని రాజకుమారులకును ముదము దలిర్ప
వనజోదరుసచ్చరితము, వినిపించి సరోజభవునివీటికిఁ జనియెన్. 965

వ. ఇట్లు నారదుండు సనినయనంతరంబ. 966

చ. సరవరసందనుల్ గడఁక నారదవక్త్రవినిర్గతంబు సుం
దరమును మంగళావహము ధన్యము లోకమలాపహంబు నై
పరఁగినవిష్ణుసద్యశము భ క్తి నుతించి ముకుందచింతనా
నిరుపమభ క్తిఁ జెంది హరినిత్యపదంబును బొంది రున్నతిన్. 967

వ. అని మైత్రేయుండు విదురున కి ట్లనియె మహాత్మా నీవు నన్నడిగినప్రశ్నతోనారద సంవాదరూపం బైనహరికీ ర్తనంబు మనుపుత్త్రుం డైనయుత్తానపాదునివంశ ప్రకారంబును జెప్పితి నని వెండియు ని ట్లనియె నారదువలనం బ్రియవ్రతుం డాత్మవిజ్ఞానంబు నొంది మహీమండలంబుఁ బరిపాలించి యసంతరంబునఁ బుత్త్రులకు రాజ్యంబుఁ బంచి యిచ్చి పరలోకగతుం డయ్యె ననిన. 968

క. విని విదురుం డామునివరు, ఘనచరణము లాత్మ మస్తకంబున మధుసూ
దనుచరణాంభోరుహములు, మనమునఁ దగఁ దాల్చి పలికె మైత్రేయునితోన్.

క. మునినాథచంద్ర కరుణా, వననిధి నీచేత భక్తవత్సలుఁ డగునా
వనజాక్షుత త్త్వ మెఱిఁగితి, ననిఁ తత్పదములకు వినతుఁ డై వినయమునన్.

క. ఆమునిచే నామంత్రితుఁ, డై మనమున బంధుదర్శనాకాంక్షితుఁ డై
ధీయుతుఁ డైనవిదురుఁడు, సామజపురమునకుఁ జనియె సమ్మద మొప్పన్. 971

క. అని శుకుఁడు పరీక్షిత్తున, కనుకంపం జెప్పె నీయుపాఖ్యానంబున్

వినువాఁ డైశ్వర్యాయు,ర్ధనకీర్తిస్వస్తిగతులఁ దగఁ బ్రాపించున్. 972

క. అని శుకయోగి పరీక్షి,జ్జనపాలసుధాపయోధిచంద్రున కర్థిన్
వినిపించినకథ మోదం,బున సూతుఁడు శౌనకాదిమునులకుఁ జెప్పెన్. 973

చ. సరసవచోవిలాస గుణసాగర సాగరమేఖలామహీ
భరణధురంధర ప్రకటభవ్యభుజాభుజగేంద్ర రాజశే
ఖర ఖరదూషణప్రముఖగాఢతమఃపటలప్రచండభా
స్కర కరకంత కార్ముకవిఖండనఖేలన భక్తపాలనా. 974

క. శరవిదళితసారంగా, సరసదయాపాంగ భక్తజలధితరంగా
దురితధ్వాంతపతంగా, వరజనకసుతానుషంగ వననిధిభంగా. 975

మాలిని.—

సురవినుతవిదారీ సుందరీశంబరారీ, సరసవినుతసూరీ సర్వలోకోపకారీ
నిరుపమగుణహారీ నిర్మలానందకారీ, గురుసమరవిహారీ ఘోరదైత్యప్రహారీ.

గద్యము. ఇది శ్రీపరమేశ్వరకరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజ పాండిత్య పోతనామాత్య ప్రణీతం బయిన శ్రీమహాభాగవతం బనుమహా పురాణంబునందు స్వాయంభువమనువునకు నాకూతిదేవహూతిప్రసూతిప్రియ వ్రతోత్తానపాదులు జన్మించుటయు నందు నాకూతిని రుచిప్రజాపతికి నిచ్చుటయు నారుచిప్రజాపతికి నాకూతిదేవియందు శ్రీవిష్ణుమూర్త్యంశజుం డైనయజ్ఞుండును లక్ష్మీకళాంశజ యగుదక్షిణ యనుకన్యకయు నుద్భవించు టయు మనుపుత్రి యైనదేవహూతిని గర్దమున కిచ్చుటయుఁ బ్రసూతిం దక్షప్రజాపతి కిచ్చుటయుఁ బ్రసూతిదక్షులవలనం బ్రజాపరంపరలు గలుగు టయు మతీయుం గర్దమప్రజాపతి పుత్రికాసముదయంబును ఋత్రబ్రహ్మర్షుల కిచ్చుటయుఁ గర్దమపుత్రి యైనకళవలన మరీచికిఁ గశ్యపుం డనుపుత్రుండును బూర్ణిమ యనుకూఁతురుం బుట్టుటయును బూర్ణిమవలన గంగయు విరజుం డనెడుకుమారుండును జన్మించుటయుఁ గశ్యపప్రజాపతివలన నయినప్రజా పరంపరలచే ముల్లోకంబు లాపూర్ణంబు లగుటయు నత్రిమహాముని తపంబును నతనికి హరిహరబ్రహ్మలు ప్రత్యక్షంబగుటయు ననసూయాపాతివ్రత్య మాహాత్మ్యంబువలన ననసూయాత్రులకుం ద్రిమూర్తులకళాంశజు లయిన చంద్ర దత్తాత్రేయ దుర్వాసులజన్మంబును దక్షోత్తజలజన్మంబును భృగువు వలన ఖ్యాతి యనునంగనకు శ్రీమహాలక్ష్మి జన్మించుటయును భృగుపౌత్రుం డయినమార్కండేయుజన్మంబును ధర్మునకు మూర్తివలన నరనారాయణులు సంభవించుటయును సత్రయాగంబునందు దక్షుండు శివుని నిందించుటయును దక్షాధ్వరధ్వంసంబును బ్రహ్మచేఁ బ్రార్థితుం డై శివుండు దక్షాదుల ననుగ్రహించుటయును దక్షాదికృతశ్రీహరిస్తవంబును శ్రీహరి ప్రసన్నుం డై

దక్షునియజ్ఞంబు సఫలంబుగా ననుగ్రహించుటయును సతీదేవి హిమవంతునకు జనించి హరునకుం బ్రాపించుటయు నుత్తానపాదుని వృత్తాంతంబును ధ్రువోపాఖ్యానంబును ధ్రువుండు దండ్రిచేత నవమానితుండై నారదోపదేశంబున మధువనంబునకుం జని తపంబు సేయుటయును హరి ప్రసన్నుండై యతని మనోరథంబు లిచ్చుటయును నతండు మరలఁ బురంబునకు వచ్చుటయుఁ గుబేరానుచరులైనయక్షులతోడియుద్ధంబును ధ్రువుండు యజ్ఞంబులు సేయుచు రాజ్యభోగంబులం దనిసి తనయు నుల్కలునిం బట్టంబు గట్టి హరియనుగ్రహంబున ధ్రువపదవీతిని నిలుచుటయు నుల్కలుండు వత్సరుం డనుతనసుతునిఁ బట్టంబు గట్టి హరిం జేరుటయు వత్సరునివంశపరంపరయు నందు నంగునిసుతుం డయినవేనుకళేబరంబువ లక్ష్మీనారాయణులయంశంబున నర్చీయుఁ బృథుండును జన్మించుటయుఁ బృథుండు భూమిం గామధేనువుగాఁ దెలిసి నఖిలవస్తులుం బిదుక నియమించి సమస్థలిం జేసి యింద్రుండు వశవర్తియై యుండ బహుయజ్ఞంబులు నేసిన నతనికి హరి ప్రత్యక్షుం బగుటయు నథ్యాత్మప్రబోధంబును నింద్రునివలనఁ బాషండసంభవంబును నింద్రుని జయించిన విజితాశ్వుని నతనితమ్ములను బృథివీపాలనంబునకు నిలిపి పృథుండు నర్చియుం బరమపదప్రాప్తు లగుటయు వసిష్ఠశాపంబునకుఁ ద్రేతాగ్నులు విజితాశ్వునికిఁ దనయులై జనియించుటయుఁ బృథునిపౌత్రుం డయిన ప్రాచీనబర్హి రాజ్యంబును నతనియజ్ఞంబు లసంఖ్యాతంబులైన నారదుండు మాన్పం దలంచి పురంజనుకథ నాథ్యాత్మప్రపంచంబుగాఁ దెలుపుటయుఁ బ్రాచీనబర్హిసుతు లయిన ప్రచేతసులపదువురకు శ్రీమహాదేవుండు ప్రత్యక్షుంబై హరిస్తవం బుపదేశించుటయుఁ బ్రచేతసులతపంబునకు మెచ్చి హరి ప్రత్యక్షుం బగుటయు వారికి మోహవలన దక్షుండు పూర్వకాలంబున శివవిద్వేషప్రయుక్తశాపంబు నం బుత్రుండై జనియించుటయును బ్రచేతసులు ముక్తికిం జనుటయును విదురుండు మైత్రేయుని వీడ్కొని హస్తిపురంబున కరుగుటయు ననుకథలుగల చతుర్థస్కంధము.

ఓం తత్సద్బ్రహ్మార్పణ మస్తు.

శ్రీ ర స్తు.

శ్రీకృష్ణాయ నమః.



శ్రీమదాంధ్ర భాగవతము.

పంచమస్కంధము, ప్రథమాశ్వాసము



కర కరుణాసాగర
ప్రాకటలక్ష్మీకళత్ర భవ్యచరిత్రా
లోకాతీతగుణాశ్రయ
గోకులవిస్తార నందగోపకుమారా. 1

వ. సకలపురాణార్థజ్ఞానవిఖ్యాతుం డగుసూతుండు శౌనకాదిమహాములకు కిట్లనియె.

ప్రియవ్రతునిచరిత్రము

క. భూనాథుఁ డుత్తరాత్మజుఁ, డైనపరీక్షిన్న రేంద్రుఁ డభిమన్యుసుతుం
డానంద మంది ఘనసు,జ్ఞానుం డగుశుకునిఁ గాంచి సరసతఁ బలికెన్. 3

వ. మునీంద్రా పరమభాగవతుండు నాత్మారాముండునైన ప్రియవ్రతుండు గృహాం
బుననుండి యెట్లు రమించెఁ గర్మబంధంబు లయినపరాభవంబులు గలగృహాం
బులయందు ముక్తసంబంధు లైనపురుషులకు సంతోషంబుగానేర దుత్తమశ్లోకుం
డైనపుండరీకాక్షునిపాదచ్ఛాయంజేసి నిర్వృతచిత్తు లైనమహాత్ములు గుటుం
బంబునందు నిస్స్పృహత సేయుదురు గాన ప్రియవ్రతునికి సంసారంబునంఁ
దగులంబు గలుగు నెట్లు దారాగారసుతాదులందుఁ దగులంబు గలవానికి
నెట్లు సిద్ధి గలుగు శ్రీహరియం దస్ఖలితమతి యెట్లు గలుగు నీసంశయంబుఁ
దేటపఱుపు మని పరీక్షిన్న రేంద్రుఁ డడిగిన శుకయోగీంద్రుం డిట్లనియె. 4

క. హరిచరణాంబుజమకరం,దరసావేశితమనగిప్రథానుం డగుస
త్పురుషుఁ డొకవేళ విఘ్నముఁ,బొరసిన దనపూర్వమార్గమును విడువఁ డిలన్.

క. ధరణీవల్లభ విను మా, నరవరుఁడు ప్రియవ్రతుండు నారదమునిస
చ్చరణోపసేవఁ జెందుచు, నరుదుగ నథ్యాత్మ సత్క్రియాగంబందున్. 6

సీ. దీక్షితుం డై ధరిత్రీపాలనముఁ దండ్రి పనిచిన సుజ్ఞానభంగ మనుచు
నంగీకరింపమి నంతయుఁ దెలిసి పద్మాసనుఁ డతనికి నతులరాజ్య
మందుల మిక్కిలియాసక్తిఁ బుట్టింతు ననుచును దనచిత్తమందుఁ దలఁచి

తారకాపరివృతతారాధిపునిమాడ్క శ్రుతులతోఁ గూడి యచ్యుతవిభూతి

తే. హంసవాహనుఁ డగుచు సింద్రాదులెల్లఁ,గదిసి సేవింప బ్రహ్మలోకముననుండి
సన్తసనీంద్రులు దన్నుఁ బ్రశంససేయ, నల్లనల్లన యుడువీథి నరుగుదెంచె. 7

వ. మఱియు నాయాయిమార్గంబులయందు సిద్ధసాధ్యగంధర్వచారణగరుడకింపురు
షు లిరుదెసల స్తోత్రంబులు సేయు చుండ గంధమాదనద్రోణులం బ్రకాశంబు
నొందించుచు జనుదెంచినపద్మాసనునకు నారదుండు స్వాయంభువప్రియవ్రతుల
తోఁ గూడి ముకుళితకరకమలుండై యెదురు చనుదెంచి సంస్తుతి స్తుబకంబులం
బూజించిరి విరించి సంతసించి ప్రియవ్రతునిం జూచి నవ్వుచు ని ట్లనియె. 8

క. హరి నామముఖమున నీకును, గర మెఱిఁగింపంగఁ బనిచెఁ గావున నిదె సు
స్థిరమతి విను మంతయు శ్రీ, హరివాక్యముగా నెఱింగి యవనీనాథా. 9

ఆ. కోరి వేడ్క నీవు నారదుండును నేను, నందఱమును నీశ్వరాజ్ఞఁ బూని
యుడుగ కెపుడుఁ జేయ నున్నవారముగాన, నతనియాజ్ఞఁ దప్ప నలవిగాదు.

వ. మఱియు శ్రీహరియాజ్ఞను జీవుండు దపోవిద్యలను యోగవీర్యజ్ఞానార్థధర్మం
బులను దనచేత నొరులచేతం దప్పింప సమర్థుండుగాఁ డుత్పత్తిస్థితినాశంబులకు
శోకమోహభయసుఖదుఃఖంబులకు నీశ్వరాధీనుండ కాని జీవుండు స్వతం
త్రుండు గాఁడు శ్రీహరి వాగ్రూపంబు లయిన శ్రుతులందు గుణత్రయం బను
రజ్జువున బంధింపంబడినయస్మదాదులము ముకుఁద్రాటిచేఁ బశువు మనుష్యులకు
వశం బయినచందంబున నీశ్వరాజ్ఞం బ్రవర్తించు చుందుము నరుండు సుఖదుఃఖా
నుభవంబులకు నీశ్వరాధీనుండు నేత్రంబులు గలవానిచేతఁ దివియంబడిన
యంధుండునుంబోలె నీశ్వరుం డిచ్చినసుఖదుఃఖంబు లనుభవించుచున్న
వారము స్వప్నంబునం గన్నపదార్థంబు మేల్కాంచి మిథ్యగాఁ దలఁచిన
కరణి మోక్షార్థి యైనసుజ్ఞానవంతుండు ప్రారబ్ధసుఖదుఃఖంబు లనుభవించుచు
దేహాంతరారంభకకర్మంబులం జేయనొల్లఁడు వనవాసియైనను జితేంద్రియుండు
గాకుండెనేని గామాదిసహితుం డగుటంజేసి సంసారబంధంబులు సిద్ధించు గృ
హస్థాశ్రమంబందును జితేంద్రియుండై యాత్మజ్ఞానంబు గలపురుషునకు మోక్షం
బు సిద్ధించు శత్రువుల గెలువ నిశ్చయించినపురుషుండు దుర్గం బాశ్రయించి
శత్రువుల జయించినమాడ్కిని మోక్షార్థి యగు నీవును గృహాశ్రయుండ వగు
చు శ్రీనారాయణచరణారవిందంబు లనుదుర్గం బాశ్రయించి యరిషడ్వర్గంబుల
జయించి ముక్తసంగుండవై యీశ్వరకల్పితంబు లగుభోగంబుల ననుభవించి
ముక్తిం జెందు మనినఁ బ్రియవ్రతుండు త్రిభువనగురుం డయినచతురాననుని
వాక్యంబు లవనతమస్తకుండై బహుమానపూర్వకంబుగా నంగీకరించె నంత.

ఆ. సరసిజాసనుండు స్వాయంభువునిచేత, నధిక మైనపూజ లంది నార
దుండు నాప్రియవ్రతుండును జూడంగఁ, జనియెఁ దనదుపూర్వసదనమునకు.

ఆ. సత్యసంధుఁ డైనస్వాయంభువుం డను, మనువు బ్రహ్మచేత మన్ననఁ దగ
నంది యంత నారదానుమతంబునఁ, దనదుసుతుని రాజ్యమునను నిలిపె. 13

వ. ఇట్లు స్వాయంభువమనువు భూచక్రపరిపాలనంబునకుఁ బ్రియవ్రతునిఁ బట్టంబు గట్టి విషమంబు లగువిషయంబులవలన విముక్తుఁ డై వనంబునకుం జనియె నంత.

మ. ధరణీవల్లభుఁ డాప్రియవ్రతుఁడు మోదం బందుచుఁ లీల నీ
శ్వరవాక్యంబునఁ గర్మతంత్రపరుఁ డై సంగంబులం బాపు శ్రీ
హరిపాదాంబుజచింతనం దగిలి నిత్యానందముం బొంది దు
ర్భరరాగాదులఁ బాఱఁదోలి ప్రజలం బాలించె నత్యున్నతిన్. 15

వ. ఇట్లు ప్రియవ్రతుండు రాజ్యంబు సేయుచు విశ్వకర్మప్రజాపతిపుత్రిక యగు బర్హిష్మతి యనుదానిం బత్నిగాఁ బడసి యాసతివలన శీలవృత్తగుణరూపవీ ర్యౌదార్యంబులం దనకు సమాను లైనయాగ్నీధ్రేధ్మజిహ్వాయజ్ఞబాహు మహా వీరహిరణ్యరేతోఘృతపృష్ఠసవనమేధాతిథివీతిహోత్రకవు లనునామంబులు గల పుత్రదశకంబును ఊర్జస్వతి యనునొక్కకన్యకను గాంచె నందుఁ గవిమహా వీరసవనులు మువ్వురు బాలకు లయ్యు నూర్ధ్వరేతస్కులై బ్రహ్మవిద్యానిష్ణా తులై యుపశమనశీలు రగుచుం బారమహంస్యయోగం బాశ్రయించి సర్వ జీవనికాయావాసుండు భవభీతజనశరణ్యుండు సర్వాంతర్యామియు భగవం తుండు సగువాసుదేవుని చరణారవిందావిరతస్మరణానుగతపరమభక్తియోగాను భావంబున విశోధితాంతఃకరణు లగుచు నీశ్వరుతాదాత్మ్యంబు నొంది రంత. 16

సీ. వసుధేశ యాప్రియవ్రతుఁ డొండుకాంతయం దధికుల మన్వంతరాధిపతుల
మతియు నుత్తముఁడుతామసుఁడురైవతుఁడనుసుతులనుబుట్టించె సుమహితులను
మున్ను జన్మించినమువ్వురుపుత్రులు నవ్యయపదవికి నగుటయుఁను
నంతఁ బ్రియవ్రతుఁ డఖిలశాత్రవకోటిఁ దనబాహుబలముచేతను జయించి

తే. యతఁడు బర్హిష్మతీకాంతయందుఁ బ్రీతి, గలిగి యావనలీలావికాసహాస
హేలనాదులఁ జిత్తంబు గీలుకొల్పి, గతవివేకుఁడుంబోలె భోగములఁ బొందె.

వ. ఇట్లు ప్రియవ్రతుం డేకాదశార్బుదపరివత్సరంబులు రాజ్యంబు సేసి యొక్క నాఁడు మేరునగప్రదక్షిణంబు సేయుసూర్యునకు నపరభాగంబునం బ్రవర్తించు నంధకారంబు నివర్తింపం బూని భగవదుపాసనాజనితాతిపురుషప్రభావుం డై సవిత్రరథసదృక్షవేగంబు గలిగి తేజోమయం బైనరథంబు నారోహణంబు సేసి రాత్రుల నెల్ల దివంబు లొనర్తు నని సప్తవారంబులు ద్వితీయతపనుండునుం బోలె నరదంబు పఱపుటయు నారథనేమి మార్గంబులు సప్తసముద్రంబులును నామధ్యభూసంధులు సప్తద్వీపంబులు నయ్యె నందు. 18

సీ. వరుస జంబూప్లక్షవరకుశక్రౌంచముల్ శాకశాల్మలులు పుష్కరము ననఁగ
నలరునాద్వీపంబులందు జంబూద్వీప మొనరంగ లక్షయోజనము లయ్యె

నటయుత్తరోత్తరాయతసంఖ్యఁ దా ద్విగుణిత మయి యొండొంటి కతిశయిల్లు
ఘృతేక్షురససురాజ్యక్షీరదధ్యుదకంబులు గలుగుసాగరము లేడు

తే. ద్వీపపరిమాణములు గల్గి విస్తరిల్లు, సంధిసంధిని బరిఖలచందమునను
గ్రమము దప్పక యొండొంటిఁ గలయకుండు, సకలజీవుల కెల్ల నాశ్చర్యముగను.

వ. అట్టిద్వీపంబులయందు బరిపాలనంబునకుం బ్రియవ్రతుం డాత్మభవులు నాత్మ
సమానమానశీలులు నైన యాగ్నీధ్రేధ్మజిహ్వయజ్ఞబాహుహిరణ్యరేతోధృత
పృష్ఠమేధాతిథివీతిహోత్రుల నొక్కొకని నొక్కొకద్వీపంబునకుం బట్టంబు
గట్టి యూర్జస్వతి యనుకన్యకను భార్గవున కిచ్చిన నాభార్గవునకు నూర్జస్వతి
యందు నేవయాని యనుకన్యారత్నంబు జనించె నట్టిబలపరాక్రమవంతుం డైన
ప్రియవ్రతుండు విరక్తుం డై యొక్కనాఁడు నిజగురు వగునారదునిచరణాను
సేవానుపతితరాజ్యాదిప్రపంచసంసర్గంబుఁ దలంచి దుఖించి యి ట్లనియె. 20

సీ. అక్కట యే నింద్రియములచేఁ గట్టుగఁబడియుండి యందులఁ బాయ లేక
యజ్ఞానవిరచితం బగుసర్వవిషయము లనునంధకూపంబులందు నడఁగి
తరుణుల కే వినోదమృగంబ నై యుండి యవి యెల్ల నే నొల్ల ననుచు రోసి
హరికృపచే నప్పు డబ్బినయాత్మవిద్యను గల్గి తనవెంట నరుగుదెంచు

తే. కొడుకులకునెల్ల రాజ్యము గుదురుపఱిచి, తనదుపత్నులదిగనాడి ధనము విడిచి
హరివిహారంబు చిత్తంబునందు నిలిపి, పరఁగ నల్లన నారదపదవి కరిగె 21

వ. ఇట్లు దనరథమార్గంబులు సప్తద్వీపసాగరంబులుగాఁ జేసి సూర్యునకుఁ బ్రతి
సూర్యుం డై సరిద్గిరివనాదులచేత భూతలవర్తికొఱకుఁ బ్రతిద్వీపంబునకు
నవధులు గల్పించి ద్వీపవర్షనిర్ణయంబులం బుట్టించి పాతాళభూస్వర్గాది
సుఖంబులు నరకసమానంబులుగాఁ దలంచి విరక్తిం బొంది నిరంతరభగవద్ధ్యాన
విమలీకృతాశయుం డగుచు హరిభక్తిప్రియుం డయినప్రియవ్రతుచరిత్రంబు
లీశ్వరునకుఁ దక్క నన్యుల కెఱుంగఁ దరంబు గా దతనిమహిమంబులు నేఁడు
నుం గొనియాడుదు రని శుకుండు మఱియు ని ట్లనియె. 22

క. హరిసేవ నాప్రియవ్రతుఁ, డరయఁగఁ గైవల్యపదవి నందుట యరుదే
ధరఁ జండాలుం డైనను, హరినామస్మరణఁ జెందు నవ్యయపదమున్. 23

వ. అని పలికి శుకుండు మఱియు ని ట్లనియె. 24

మ. జనకుం డిట్లు విరక్తుఁ డైనను దదాజ్ఞం జేసి యాగ్నీధ్రుఁ డే
పున ధర్మప్రతిపాలనుం డగుచు జంబూద్వీపము న్నేలుచుం
దనసత్పుత్రులమాడ్క నెల్లప్రజలం దాత్పర్యచిత్తంబునఁ
ఘనతం బ్రోచె ననేకకాల మిలఁ బ్రఖ్యాతంబుగా భూవరా. 25

వ. ఇ ట్లాగ్నీధ్రుండు రాజ్యంబు సేయుచు నొక్కనాఁడు పుత్రకాముం డై మంద
రాద్రిసమీపంబున నఖిలోపచారంబుల నేకాగ్రచిత్తుండై యర్చించినం గమల

సంభవుండు సంతసిల్లి తనసమ్ముఖంబున సంగీతంబు సేయుపూర్వచిత్తి యసు
నప్సరోంగనం బంపుటయు నాయప్సరోంగన సనుదెంచి రమణీయనివిధనిబిడ
విటపివిటపసమాశ్లిష్ట సమీపసువర్ణలతికారూఢస్థలవిహంగమ మిథునోచ్చార్య
మాణషడ్జాదిస్వరంబులచే బోధ్యమానసలిలకుక్కుటకారండవబకకలహంసాది
విచిత్రకూజితసంకులంబు లయిననిక్కలోదకకమలాకరంబులు గలతదాశ్రమ
వనోపవనంబునందు విహరించుచు విలాసవిభ్రమగతివిశేషంబులం జలనంబు
నొందుస్వర్ణచరణాభరణస్వనం బన్నరదేవకుమారుం డాలించి యోగసమాధిం
జేసి ముకుళితనేత్రుండై యుండి యల్లన కను విచ్చి చూచి తనసమీపంబున
మధుకరాంగనయుంబోలెఁ బుష్పాఘ్రాణంబు సేయుచు దేవమానవులమనో
నయనంబుల కాహ్లాదంబుఁ బుట్టించుచున్నగతి విహారవినయావలోకనసుస్వరా వ
యవంబుల మన్మథశరపరంపరల నొందించుచు ముఖకమలవిగళితామృతసమాన
హాసభాషణామోదమదాంధంబు లయినమధుకరమిథునంబుల వంచించి శీఘ్ర
గమనంబునం జలించుకుచకచమేఖలలు గలదేవిం గనుంగొని చిత్తచలనంబు
నొంది మన్మథపరవశుం డై జనునిచందంబున నిట్లనియె. 26

క. సతి నీ వెవ్వతె వీపర్వతమున కేమేనిఁ గోరి వచ్చినవనదే
వతవో శారదవో రతి, పతి పంచినమాయవో తపస్సారమవో. 27

ఉ అంగజుఁ డెక్కు డించినశరాసనమున్ ధరియించి యంత నా
యంగజువేట మానవమృగావళిఁ జూచుచు నున్నదానవో
రం గగునీనిజాకృతితెఱం గెఱుఁగంగ నిజంబు వల్కుమా
యంగన నిన్నుఁ గన్గొనినయంత ననంగుఁడు సందడించెడున్. 28

క. పొలుపగు చున్నవిలాసం,బుల నంగజు బాణములను బోలెడినీచం
చలసత్కటాక్షవీక్షణ,ముల నెవ్వని నింతి చిత్తమునఁ గలఁచెదవే. 29

చ. చెదరఁగ వేనములో సదువుశిష్యులపై దగఁ బుష్పసృష్టిస
మ్మదమున నంతలోఁ గురియుమాడ్కిని మన్మథసామగానముల్
సదివెడుశిష్యులో యనఁగ షట్పదపంక్తులుసేరి మ్రోయఁగాఁ
బదపడి మీఁద రాఁగ గచభారమునందుల జాఱుక్రొవ్విరుల్. 30

క. అందియలు డిండిమంబుల, చందమునం బాదపంకజంబులయందున్
అందంద మ్రోయుచును నా, డెందంబునఁ దగిలి సందడించెడిఁ దరుణీ. 31

క. పాయక కదంబపుష్ప, చ్ఛాయం గలవస్త్రకాంతి సల్లెడుఁ గంటే
యాయెడ నితంబరోచులు, గాయుచు నెడతెగక తటిమి కప్పెడుఁ దన్వీ. 32

క. నిరతము నీతనుమధ్యముఁ, గర మురుదుగ నరసి చూడఁ గానంబడ దీ
కరికుంభంబులఁ బోలెడి, గుచకుచముల నెట్లు నిలుపుకొంటి లతాంగీ. 33

క, పొంకము లగుకుచములపైఁ, గుంకుమపంకంబుఁ బూసికొని వాసనలం

గొంకక వెదచల్లెడునీ, బింకం బగుచన్నుదోయి పెంపో సొంపో. 34

శా. ఏలోకంబుననుండి వచ్చితివి నీ విచ్చోటికిఁ మున్ను నే
నేలోకంబునఁ జెప్పఁ జూప నెఱుఁగ నీసుందరాకారము
నీలాలిత్యము లీవినోదములు నీ కిట్లొప్పునే కామినీ
భూలోకంబున కెట్లు వచ్చితివి నాపుణ్యం బగణ్యంబుగన్. 35

క. హాసావలోకనంబుల, భాసిల్లెడునీముఖంబు పలుమఱు నిపుడే
యాసలు పుట్టింపఁగ నే, నాస గొనెద నిన్నుఁ జూచి యంబుజనేత్రా. 36

ఆ కందులేనియిందుకళ మించి నెమ్మోము, కాంతియుక్త మగుచుఁ గానిపించెఁ
గాన విష్ణుకలయుఁ గాఁబోలు ననినామ,నంబునందుఁ దోఁచె నళిననేత్ర 37

మ. పటుతాటంకరథాంగయుగ్మమునకుం బల్మాఱు భీతిల్లుచు
న్నటనం బండెడుగండుమీనములతో నాసన్ననీలాలకో
త్కటభృంగావళితో ద్విజావళి లసత్కాంతిఁ విడంబించుమా
ఱుట కాసారముఁ బోలె నెమ్మొగము డారంజిల్లు నత్యున్నతిన్. 38

చ. కరువలిఁ బాయువస్త్రమును గట్ట నెఱుంగవు చూడ్కి దిక్కులం
బరపుచుఁ జంచరీకములభాతిఁ జెలంగెడు కందరంబునం
బొరలెడుముక్తకేశభరముం దుఱుమంగఁ దలంప విప్పు డి
ట్లురదుగ రత్నకందుకవిహారము సల్పెడుసంభ్రమంబునన్. 39

వ. మఱియు నిట్లనుఁ దపోధను లగువారలతపంబులను నీరూపంబున నపహ్నవించిన
దాన వీచక్కఁదనం బేమితపంబున సంపాదించితివి నాతోడం గూడి తపంబు
సేయుము సంసారంబు వృద్ధిఁ బొందం జేయుము పద్మాసనుండు నాకుం బ్రత్య
క్షుం బై నిన్ను నిచ్చినవాఁడు గావున నిన్ను విడువం జాలను నీసఖీజనంబులు
నావాక్యంబులకు ననుకూలింతురు గాక నీవు చనుచోటికి నన్నుం దోడ్కొని
చను మని స్త్రీలకు ననుకూలంబుగాఁ బలుక నేర్చిన యాగ్నీధ్రుండు పెక్కుభం
గులం బలికిన నాపూర్వచిత్తియు నతని యనునయవాక్యంబులకు సమ్మతించి వీర
శ్రేష్ఠుం డగునారాజనయ్యనిబుద్ధిరూపశీలౌదార్యవిద్యావయశ్శ్రీలచేఁ బరాధీన
చిత్త యగుచు జంబూద్వీపాధిపతి యగునారాజశ్రేష్ఠునితోడం గూడి శత
సహస్రసంవత్సరంబులు భూస్వర్గభోగంబు లనుభవించె నంత నాగ్నీధ్రుం డా
పూర్వచిత్తివలన నాబి కింపురుష హరివర్షేలావృత రమ్యక హిరణ్మయ కురు
భద్రాశ్వ కేతుమాల సంజ్ఞలు గలకుమారులఁ బ్రతిసంవత్సరంబు నొక్కొక్క
నిఁగఁ దొమ్మండ్రం గాంచె నంత నాపూర్వచిత్తి యాయర్భకుల గృహంబున
విడిచి యాగ్నీధ్రుం బాసి బ్రహ్మలోకంబునకుం జనిన నాయాగ్నీధ్రపుత్రులు
మాతృసామర్థ్యంబునంజేసి స్వభావంబునన శరీరబలయుక్తు లగుచుఁ దండ్రి
చేత ననుజ్ఞాతులై తమనామంబులఁ బ్రసిద్ధంబు లయినజంబూద్వీపవర్షంబులం

బాలించు చుండి రంత నాగ్నీధ్రుండు నాపూర్వచిత్తివలనం గామోపభోగం
బులం దృప్తిం బొందక పూర్వచిత్తిం దలంచుచు వేదోక్తంబు లగుకర్మం
బులం జేసి తత్సలోకం బగుబ్రహ్మలోకంబునకుం జనియె నిట్లు దండ్రి
పరలోకంబునకుం జనిన నాభిప్రముఖు లగునాగ్నీధ్రకుమారులు దొమ్మండ్రును
మేరుదేవియుఁ బ్రతిరూపయు నుగ్రదంష్ట్రయు లతయు రమ్యయు శ్యామయు
నారియు భద్రయు దేవియు ననునామంబులు గలమేరుపుత్రిక లగుతొమ్మండ్రు
కన్యకలను వివాహం బై రంత. 40

భగవంతుఁ డగునారాయణుండు ఋషభావతార మెత్తుట.

ఆ. నరవరేణ్యుఁ డైననాభి సంతానార్థ, మంగనయును దాను యజ్ఞపురుషుఁ
డయినవాసుదేవు నతులభక్తిశ్రద్ధ,లను జెలంగి పూజ లొనరఁ జేసి. 41

వ. మఱియుం బ్రవర్గ్యసంజ్ఞకంబు లగుధర్మంబులు శ్రద్ధావిశుద్ధద్రవ్యదేశకాల
మంత్రర్త్విగ్దక్షిణావిధానయోగంబులం బరమేశ్వరుని మెప్పించిన నెవ్వరికిం
బ్రసన్నుండు గానిపుండరీకాక్షుండు భక్తవత్సలుం డై సురుచిరావయవంబు
లతో యజనశీలం బయిసయాతనిహృదయంబునందుఁ బాయనిరూపంబు గలిగి
మనోనయనానందకరావయవంబులు గలతనస్వరూపం బాతనికిఁ జూపం దలంచి.

సీ. అంత నావిష్కృతకాంతచతుర్భుజంబులును బీతాంబరంబును వెలుంగ
శ్రీవత్సకౌస్తుభశ్రీరమాచిహ్నంబు లురమందు రమ్యమై యిరవుపడఁగ
శంఖచక్రగదాంబుజాతఖడ్గాదిదివ్యాయుధంబులు సేతులందు మెఱయ
నతులితనవరత్నహాటకాంకితనూత్నఘనకిరీటద్యుతుల్ గడలుకొనఁగఁ

తే. గర్ణకుండలకటిసూత్రకనకరత్న,హారకేయూరవరనూపురాధిభూష
ణముల భూషితుఁ డైనశ్రీనాయకుండు, దంపతులకప్పుడెదురఁ బ్రత్యక్షమయ్యె.

తే. ఇట్లు ప్రత్యక్ష మగుపరమేశ్వరునకుఁ, బెన్నిధానంబుఁ గనుఁగొన్న పేదమాడి
హర్షమున ఋత్విగాదికు లవనతాస్యు, లగుచు నభినుతి సేసి రిట్లనుచు నపుడు.

క. పరిపూర్ణుఁడ వై యుండియు, మఱవక మాపూజ లెల్ల మన్నింతువు నీ
చరణారవిందసేవయు, ధరఁ బెద్దలు వినిచినటులు దగఁ జేసెద మా. 45

క. ఏ మిపుడు సేయుసంస్తుతి, నీమహిమ నెఱింగి కాదు నిరతముఁ బెద్దల్
దా మెది యుపదేశించిరొ, యీమతమునఁ బ్రస్తుతింతుమయ్య మహాత్మా. 46

వ. మఱియు నీవు సంసారాసక్తమతి గలిగినవారికి వశ్యుండవు గా వీశ్వరుండవును
బ్రకృతిపురుషవ్యతిరిక్తుండవును బరమపురుషుండవును నయిననిన్నుఁ బొందని
ప్రపంచాంతర్గతంబు లయిననామరూపంబులు గలయస్మదాదులచేత నిరూపింప
నశక్యం బగు సర్వజీవులం జెందినదురితసంఘంబుల నిరసించుస్వభావంబు గల
నీయుత్తమగుణంబులయందు నేకదేశంబుగాని సర్వగుణనిరూపణంబు సేయ
శక్యంబు గా నేరదు నీభక్తులు మిక్కిలి భక్తిం జేసి సంస్తుతించుగద్దదాక్షరంబు

లను సలిలశుద్ధపల్లవతులసీకళదూర్వాంకురంబులను సంపాదించినపూజను సంతసిల్లెడినీకు బహువిధద్రవ్యసంపాదనంబు గలిగి విభవయుక్తంబు లయిన యశ్వమేధాదులును దృప్తికరంబులు గా నేరవు స్వభావంబున సర్వకాలంబు లందును సాక్షాత్కరించి యఖిలయంబై వర్తించుచు నశేషపురుషార్థస్వరూపంబు బరమానందరూపంబు నైనవాఁడ వగుటంజేసి యజ్ఞాదులయందు నీకుఁ దృప్తి లేక యున్న నస్మదాదులకోరికల నాసాదించుకొఱకు యజ్ఞాదుల నొసరింతు మని మతియు ని ట్లనిరి. 47

క. బాలిశుల మగుచు మిక్కిలి, మే లెఱుఁగనిమమ్ము నీవుమించినదయచేఁ
బాలించి యిత్తు వెప్పుడుఁ, జాలఁగ నిహపరములందు సకలసుఖములున్. 48

ఆ. ఇపుడు మేము నీకు నిష్టంబు లగుపూజ, లాచరి పకున్న నైన నధిక
మయినసీమ్యపాకటాక్షవీక్షణములఁ, జక్కఁ జూచి తగఁ బ్రసన్నుఁ డగుచు. 49

క. వర మీయఁ దలఁచి మమ్ముం, గరుణించితి గాక నిన్నుఁ గను గొనుటకు నై
యరసి నతింపఁగ మాకుం, దర మగునే వరద నీరదశ్యామాంగా. 50

వ. మతియు నిస్సంగు లై నిశితజ్ఞానంబునంజేసి దోషరహితు లై భగవత్స్వ
భావులు నాత్మారాములు నగుమునులకు స్తుతియింపఁ దగిఁగుణంబులు గల
వాఁడ వగుచుండియుఁ బ్రసన్నుండవు స్ఖలనక్షుతపతనజృంభణాదిసరవస్థ
లందును జ్వరమరణాపదుద్దేశలందును వినశుల మగుమాకుఁ గల్మషనాశకరంబు
లయినభవద్దివ్యనామంబులు మానచనగోచరంబు లగుం గాక మతియు
నీరాజర్షి పుత్రకాముం డై నీతోడ సమానుం డయినకుమారునిం గోరి
కామంబుల స్వర్గాపవర్గంబుల నీ నోపిననినుం బూజించి ధనకాముం డైనవాఁడు
ధనవంతునిం జేరి తుషమాత్రం బడిగినచందంబున మోక్షనాథుండ వైననీవలన
సంతానంబు గోరుచున్నవాఁడు జయింప రానినీమాయచేత నెవ్వండు
మోహంబు నొంది విషయాసక్తుండుగాక యుండు నర్థకాములము మదాంధు
లము నగుమేము నిన్ను నాహ్వానంబు సేసినయపరాధంబు సర్వాత్మకుండ
వగుటంజేసి సాహ్యంబుచే మన్నింపం దగుదువు మమ్ము దయఁ జూడు మని
ప్రణమిల్లిన సర్వేశ్వరుండు వర్షాధిపతి యగునాభిచేతను ఋత్విక్కులచేతను
వంద్యమానుం డై దయాకలితుం డగుచు ని ట్లనియె. 51

క. మునులార వేఁడవాక్యము,లను బ్రస్తుతి సేసి సర్వలక్షణముల నా
కెన యగుపుత్రుని ని మ్మని, వినఁ బలికితి రిపుడు మిగుల వేడుకతోడన్. 52

క. నాకాపిలోకములలో, నాకుఁ సరివచ్చునట్టినందను నెటు నా
లోకింప లేరు గావున, నాకుఁ సరి నేన కా మనమున నెఱుఁగుఁడీ. 53

వ. అదియునుం గాక భూసురోత్తములు నాముఖం బగుటంజేసి విప్రవాక్యంబుం
దప్పింప రాదు మీరు నాయీమకుమారు నడిగితిరి గావున నాబిపత్ని యగు

మేరుదేవియందు నేన పుత్రుండనై జనియించెద నని పలికి పరమేశ్వరుం డాగ్నీ
ధ్రీయపత్ని యగుమేరుదేవి సూచు చుండ నాయజ్ఞంబున నంతర్ధానంబు నొంది
యానాభిమీఁదిదయంజేసి దిగంబరులును దపస్వులును జ్ఞానులును నూర్ధ్వరే
తస్కులును నగునైష్ఠికులకు యోగధర్మంబుల నెఱింగింపం దలంచి పుండరీ
కాక్షుండు నాభిపత్ని యగుమేరుదేవిగర్భాగారంబునం బ్రవేశించె నంత. 54

ఆ. మేరుదేవియందు మేరుధీరుం డగు, హరి సమస్తలక్షణాన్వితుండు
శమదమాదిగుణవిశారదుం డుదయించె, సకలజనుల కపుడు సంతసముగ. 55

ఆ. ధవళకాంతియుక్తిఁ దనరుదేహంబును, మహితబలపరాక్రమంబు వీర్య
మును దలంచి చూచి జనకుండు పేరిడె,సుతుని ఋషభుఁ డనుచు సొంపుతోడ. 56

క. ధరణీసురులును మంత్రులుఁ, బరివారము హితులుఁ బ్రజలు బాంధవులును సు
స్థిరమతి నాబాలకునిం, గర మనురాగమున రాజుఁ గాఁ జూచి రిలన్. 57

క. పురుహూతుఁ డతనిమహిమలు, సరగున విని చిత్తమునకు సహ్యము గామిం
బరికించి ఋషభుఁ డేలెడి, ధరణి ననావృష్టి మిగుల దట్టము సేసెన్. 58

ఆ. అది యొఱింగి ఋషభుఁ డంతట యోగమా,యాబలంబుకతన నఖలరాజ్య
మందుఁ గురియఁజేసె నత్యంతసంపూర్ణ, వృష్టి దినదినంబు వృద్ధిఁ బొంద. 59

వ. ఇట్లు ఋషభుండు పురందరుండు సేయుదౌష్ట్యంబునకు నవ్వి యజనాభం బను
తనమండలంబు సుభిక్షంబుగాఁ జేసి నాభియుం దనకోరినచందంబుఁ బుత్రుండు
జనియించి వర్ధిల్లుటకు సంతసిల్లి తనచేత నంగీకరింపంబడునరలోకధర్మంబు
గలపుండరీకాక్షునిమాయావిలసితంబునంజేసి బాలక నాతండ్రి యని మోహం
బున నుపలాలించుచుఁ బ్రజానురాగంబున సర్వసమ్మతుం డయినపుత్రుని
సమయసేతురక్షణంబునకుఁ బూజ్యం బయినరాజ్యంబునం దభిషిక్తుం జేసి
భూసురులకుఁ బ్రధానవర్గంబునకు నప్పగించి మేరుదేవిం గూడి నరనారాయణ
స్థానం బయినబదరికాశ్రమంబునకుం జని యచ్చట మహాయోగసమాధిచే
నరనారాయణాఖ్యుండుఁ బురుషోత్తముండు నగువాసుదేవు నారాధించి క్షీణ
దేహుం డై యానాభి హరితాదాత్మ్యంబు నొందె నంత. 60

చ. సరసత నేనృపాలకునిజన్మమునందును భూసురోత్తముల్
సరసిజనాభునిం దగఁ బ్రసన్నతఁ బెట్టిన నంత మెచ్చి యా
శ్వీరుఁడు దనంత గర్భమున వచ్చి తినూభవుఁ డై జనించె నా
నరపతి నాభికిఁ సరి యనం దగునే నరనాథ యన్యులన్. 61

వ. అంత. 62

సీ. భూవరుఁ డగఋషభుఁడు దనరాజ్యంబుఁ గర్మభూమిఁగ నాత్మఁ గాంచి జనుల
కందఱికిను బ్రియం బగునట్లు కర్మతంత్రం బెల్లఁ దెలుపంగఁ దలఁచి కర్మ
ములు సేయుటకు గురువులయొద్ద వేదంబు సదివి వారలయనుజ్ఞను వహించి

శతమన్యుఁ డిచ్చినసతిజయంతీకన్యఁ బరిణయం బై యట్టిపడఁతివలన

తే. భరతుఁ డాదిగ సుతుల నూర్వురను గాంచె, నట్టిభరతునిపేరను నవనితలము
పురవరాశ్రమగిరితరుపూర్ణ మగుచు, నమరి భారతవర్ష నామమున మించె. 63

వ. ఆనుహాభారతవర్షంబునందుఁ దమతమపేరం బరఁగుభూములకుం గుశావర్తే
లావర్త బ్రహ్మావర్తార్యావర్త మలయకేతు భద్రసే నేంద్రస్పృ గ్వీదర్భ కీకటు
లనుతొమ్మండ్రు కుమారులను దక్కుం గలతొంబండ్రు పుత్రులకుఁ బ్రధానులం
జేసె నంతం గవి హ ర్యంతరిక్ష ప్రబుద్ధ పిప్పలాయ నావిర్హోత్ర ద్రమిళ
చమస కరభాజను లనువారు దొమ్మండ్రును భాగవతధర్మప్రకాశకు లైరి భగ
వన్మహిమోపబృంహితంబు లగువారలచరిత్రంబులు ముంద రెఱిఁగించెదఁ
దక్కినయెనుబదియిద్దఱుకుమారులు పిత్రాదేశకరులు నతివినీతులు మహాశ్రో త్రి
యులు యజ్ఞశీలురుఁ గర్మనిష్ఠులు నయినబ్రాహ్మణో త్తము లైరి ఋషభుండు
స్వతంత్రుండై సంసారధర్మంబులం బొరయక కేవలానందానుభవుం డయినయీ
శ్వరుండై యుండియుఁ బ్రాకృతుండునుంబోలెఁ గాలానుగతంబు లగుధర్మంబుల
నాచరించుచు ధర్మప్రవర్తకులకు సముండును నుపశాంతుండును మైత్రుండునుగా
రుణికుండును నై ధర్మార్థయశఃప్రజానందామృతావరోధంబుచే గృహస్థాశ్రమం
బులం బ్రజల నియమించుచుఁ గొంతకాలంబు నీతిమార్గంబుదప్పక ప్రజాపాలనం
బు సేయుచు వేదరహస్యంబు లగుసకలధర్మంబులును స్వవిదితంబులై నను బ్రాహ్మ
ణోపదేశపూర్వకంబుగా ద్రవ్యదేశకాల వయశ్శ్రద్ధర్త్విగ్విధోద్దేశోపచితంబులు
గ నొకొక్కక్రతువును శతవారంబు యథావిధిగఁ జేసి సుఖం బుండె నంత.

క. జనవర ఋషభునిరాజ్యం,బున నైహికఫలముఁ గోరుపురుషుని నొకనిం
గనుఁగొనఁ నెఱుంగ మెన్నఁడు, నిజతేజం డతనిమహిమ లేమని చెప్పన్. 65

ఋషభుండు పుత్త్రులకు నీతి యుపదేశించుట

సీ. ఆఋషభుండు రాజ్యంబు నేయుచునుండి యంతట నొక్కనా ఁడాత్మయందు
దలపోసి భూలోకఫల మపేక్షింపక మోహాంబు దిగనాడి పుత్త్రులకును
దనరాజ్యమెల్ల నప్పనచేసి వెనువెంటఁ గొడుకులు మంత్రులుఁ గొలిచి రాఁగ
నల్లన యరిగి బ్రహ్మావర్తదేశంబునందుల నపుడు మహాత్ము లయిన

తే. యట్టిమునిజనసమ్ముఖంబందుఁ జేరి, దనదుపుత్త్రుల నందఱి దాయఁ బిలిచి
పరమపుణ్యుండుఋషభుండు ప్రణయ మొప్ప,హర్ష మందుచునప్పుడిట్లనుచుఁ బలికె.

ఆ. తనయులార వినుఁడు ధరలోనఁ బుట్టిన, పురుషులకును శునకములకు లేని
కష్టములను దెచ్చుఁ గాన కామంబుల, వలన బుద్ధి సేయ వలపు మీరు. 67

చ. నరులకు నేతపంబున ననంతసుఖంబులు గల్గు చుండు శ్రీ
కరమతి నాతపంబుఁ దగఁ గైకొని చేసిన బ్రహ్మసౌఖ్యముం
దిరముగఁ గల్గు వృద్ధులను ధీనులఁ బ్రోవుఁడు దుష్టవర్తనన్

జరగుచు నుండు కాముకులసంగతిఁ బోకుఁడు మీఁద మే లగున్.

వ. మఱియు నంగనాసక్తు లగుకాముకులసంగంబు నిరయరూపం బయినసంసారం బగు మహత్సంగంబు మోక్షద్వారం బగు నట్టిమహత్తు లెవ్వ రనిన శత్రు మిత్రవివేకంబు లేక సమచిత్తులును శాంతులును గ్రోధరహితులును సకలభూత దయాపరులును సాధువులును నగువారలు మహత్తు లనంబగుదు రట్టిమహత్తులు నాయందలిస్నేహంబె ప్రయోజనంబుగాఁ గలిగి యుండుటంజేసి విషయవార్తా ప్రవృత్తు లగుకుజనులందుఁ దమదేహగృహమిత్రదారాత్మజాదులందుఁ బ్రీతి లేక యుండుదురు విషయాసక్తుఁ డయినవాఁడు వ్యర్థకర్మంబులం జేయు నట్టి దుష్కృతకర్మంబులం జేయువాఁ డెప్పుడును బాపకర్ముం డగుచుం క్లేశదం బగు దేహంబు నొందు చుండుఁ గావునఁ బాపమూలంబు లయినకామంబులు గోరకుఁ డీజ్ఞానం బెంతకాలంబు లేక యుండు నంతకాలంబు నాత్మతత్త్వం బెఱుం గంబడ దాతత్త్వం బెఱుంగ కుండుటంజేసి దేహికి దుఃఖం బధికంబై యుండు లింగదేహం బెంతదడ వుండు నంతదడవును మనంబు కర్మవశంబై జ్ఞానవంతంబు గాక యవిద్యం బాయ కుండు శరీరంబు గర్మమూలం బగుటవలనఁ గర్మంబులు సేయఁ జనదు వాసుదేవుం డగునాయందుఁ బ్రీతి యెంతదడవు లేక యుండు నంతదడవును దేహధర్మంబులు బాధించు విద్వాంసుఁ డైనను దేహేంద్రి యాదులయందుఁ బ్రీతిసేసిన మిథునీభావసుఖప్రధానం బగుగృహాశ్రమంబు నంగీకరించి స్వరూపస్మృతిశూన్యుం డై మూఢుం డగుచు నందు సంసారతా పంబులఁ బొందుఁ బురుషుండు స్త్రీతోడంగూడి యేకీభావంబు నొందుట దనకు హృదయగ్రంథి యై యుండు నందు జనునకు గృహక్షేత్రసుతాప్తవిత్తంబు లందు నేను నాయది యనియెడిమోహంబు గలుగు నట్టిస్త్రీపురుషమిథునీ భావంబుచే సంతానంబు గలుగు నాసంతానకారణంబున గృహక్షేత్రవిత్తా దులు సంపాదింపంబడు నందు మోహం బధికం బగుటంజేసి మోక్షమార్గంబు దవ్వగు నిట్లు సంసారంబునం దుండియు మనంబున నెప్పుడు ముక్తిచింతం జేయు నప్పుడు సంసారంబునుం బాయు మోక్షోపాయంబులు పరమగురుండ నైననా యందుల భక్తిసేయుటయు విగతతృష్ణయు ద్వంద్వాతితిక్షయు సర్వలోకంబులం దుల జంతువ్యసనాపగతియు నీశ్వరవిషయజ్ఞానాపేక్షయుఁ దపంబును విగ తేచ్ఛయు మత్కృతకర్మంబులు మత్కథలు వినుటయు ననన్యై వంబు గా నెఱుంగుటయు నస్మద్గుణకీర్తనంబులును నిర్వైరత్వసామ్యోపశమంబులును దేహగేహంబులందు నాత్మబుద్ధిజిహాసయు నథ్యాత్మయోగంబును నేకాంతసేవ యుఁ బ్రాణేంద్రియాత్మలఁగెలుచుటయుఁ గర్తవ్యాపరిత్యాగంబును సచ్ఛ్రద్ధయు బ్రహ్మచర్యంబును గర్తవ్యకృత్యంబులందులనప్రమత్తుండగుటయు వాఙ్మనయ నంబును సర్వంబునన్న కాఁ దలంచుటయు జ్ఞానంబును విజ్ఞానవిజృంభితం బైన

యోగంబును ధృత్యుద్యమంబును సాత్త్వికంబును నాదిగాఁ గలతెఱంగులచేత
లింగదేహంబు జయించి దేహి గుశలుం డగుచు నుండ వలయు. 69

ఆ. అరయఁ గర్మరూప మగునవిద్యాజన్య, మైనహృదయబంధనాదిలతల
నప్రమత్తయోగ మనుమహాచ్ఛురికచే, ద్రెంపవలయు నంతఁ దెంపుతోడ.

ఆ. ఒనర నిట్లు యోగయుక్తుండు గురుఁ డైన, భూపుఁ డైన శిష్యపుత్రవరుల
యోగయుతులఁ జేయ నొప్పగా వలయును, గర్మపరులఁ జేయఁగాదు కాదు.

సీ. జనులెల్ల నర్థవాంఛలఁ జేసి యత్యంతమూఢులై యైహికంబును మనంబు
లందును గోరుదు రల్పసౌఖ్యములకు ననోన్యవైరంబు లంది దుఃఖ [నొంత
ములఁబొందుదురుగాన మునుకొనిగురుఁడైనవాఁడు మాయామోహావశుఁడు
జడుఁడు నైనట్టియాజంతువునందును దయ గల్గి మిక్కిలి ధర్మబుద్ధిఁ

ఆ. గన్నులున్నవాఁడు గాననివానికిఁ, దెరువుఁ జూపినట్లు దెలియఁ బలికి
యతులమగుచు దివ్య మైనయామోఘమార్గంబుఁ జూపవలయు రమణతోడ.

వ. మఱియుఁ బితృగురుజననీబంధుపతిదైవతంబులలో నెవ్వరైనను సంసారరూప
మృత్యురహితం బైనమోక్షమార్గంబుఁ జూప కుండిరేని వా రెవ్వరును హితులు
గానేరరు నాదుశరీరంబు దుర్విభావ్యంబు నాదుమనంబు సత్త్వయుక్తం
బును ధర్మసమేతంబును బాపరహితంబు నగుటంజేసి పెద్దలు నన్ను ఋషభుం
డంద్రుగావున శుద్ధసత్త్వమయంబైనశరీరంబునం బుట్టిన కుమారు లైనమార
లందఱును సోదరుండును మహాత్ముండును నగ్రజుండును నైనభరతు నన్నెకాఁ
జూచి యక్లిష్టబుద్ధిచే భజింపుం డదియ నాకు శుశ్రూషణంబు ప్రజాపాలనంబు
సేయుట మీకును బరమధర్మం బని మఱియు ని ట్లనియె. 73

సీ. భూతజాలములందు భూజముల్ వర్ష్ములు భూరుహములకంటె భోగికుఁ
భోగిసంతతికన్న బోధనిష్ఠులు బోధమాన్యులకన్నను మనుజవరులు
వీరికన్నను సిద్ధవిబుధగంధర్వులు వారికన్నను సురల్ వారికన్న
నింద్రాదిదేవత లిందఱికన్నను దక్షాదిసన్ముఖుల్ దలఁప నెక్కు

తే. డంతకన్నను భర్తృ డాయభవుకన్న, గమలభవుఁ డెక్కు డాతనికంటె విష్ణు
డధికుఁ డాతఁడు విప్రుల నాదరించుఁ, గాన విప్రుండు దైవంబు మానవునకు.

క. భూసురులకు సరి దైవం, బీసచరాచరమునందు నెఱుఁగను నాకున్
భూసురులు గుడుచునప్పటి, యాసంతోషంబు దోఁప దగ్నులయందున్. 75

సీ. మంగళం బైనబ్రహ్మస్వరూపంబును వేదరూపంబు ననాదిరూప
మగుచున్నయాదుదేహము బ్రాహ్మణోత్తముల్ ధరియింతు రెప్పుడుఁ దత్త్వబుద్ధి
శమదమానుగ్రహ సత్యతపస్తితిక్షులు గల్గువిప్రుండు సద్గురుండు
గాన మిక్కిలి భక్తి గల్గి యకించను లైభూసురుల దేహములవలన

తే. నందుచుండును నాదుదేహంబు గాఁగ, నెఱిఁగి వరులగువిప్రులనెల్ల భక్తిఁ

బూజసేయుటయే నన్నుఁబూజసేయు, టనుచు వినిపించి మతీయునిట్లనుచుఁబలికె

క ఈతెఱఁగు దెలిసి భూసుర, జాతిం బూజించునట్టిజనుఁడును మాయా
తీతుండై నిక్కంబుగ, భూతలమున మోక్షమార్గమును బొడగాంచున్. 77

వ. ఇట్లు సదాచారు లగునుమారులకు లోకానుశాసనార్థం బాచారంబు లుపదే
శించి మహాత్ముండును బరమసుహృత్తును నగుభగవంతుండు ఋషభాపదేశం
బునం గర్మత్యాగంబు సేసి యుపశమశీలు రగుమునులకు భక్తిజ్ఞానవై రాగ్య
లక్షణంబులు గలపారమహంస్యధర్మం బుపదేశింపఁ గలవాఁ డగుచుఁ బుత్ర
శతంబునం దగ్రజుండును బరమభాగవతుండును భగవజ్జనపరాయణుండును
నగుభరతుని ధరణీపాలనంబునకుఁ బట్టంబు గట్టి తాను గృహాముండె దేహమా
త్రావలంబనంబు సేసి దిగంబరుండై యున్మత్తాకారుం డగుచుంబ్రకీర్ణకేశుండై
యగ్నుల నాత్మారోపణంబు సేసి బ్రహ్మావర్తదేశంబును బాసి జడాంధబధిర
మూకపిశాచోన్మాదులుం బోలె నవధూతవేషంబునొంది జనులకు మాఱుపలు
కక మౌనవ్రతంబునం బురగ్రామాకర జనపదాశ్రమ శిబిర వ్రజఘోషసార్థ
గిరి వనాశ్రమాకులయందు వెంటఁ జనుదెంచుదుర్జన తాడన నానమాన
మేహననిష్ఠీవన పాషాణపాంసుప్రక్షేపణపూతివాతమరుక్తులం బరిభూతుం
డయ్యును గణనం బెట్టక వనమదేభంబు మక్షికాదికృతోపద్రవంబునుంబోలెఁ
గైకొనక దేహాభిమానంబునం జిత్తచలనంబు నొందక యేకాకియై చరియించు
చుండ నతిసుకుమారంబు లగుకరచరణోరస్థ్నలంబులు విపులంబు లగుబా
హ్వాంసకంధరవదనాద్యవయవవిన్యాసంబులుం గలిగి ప్రకృతిసుందరం బగుచు
స్వతిస్నిగ్ధదరహాసరుచిరముఖారవిందంబై నవనళినదళంబులం బోలి శిశిరకనీ
నికలం జెలువొంది యరుణాయతంబు లగుననయనంబులచే నొప్పి యసూయాధి
కంబు లగుకపోలకర్ణకంఠనాసాగండంబులచేఁ దేజరిల్లుచు నిరూఢస్మితవదన
విభ్రమంబులం బ్రకాశించుతనదివ్యమంగళవిగ్రహంబుచేఁ బురసుందరులమనం
బుల కత్యంతమోహంబు గలుగఁ జేయుచు.

ఆ. ధూళిచేత మిగుల ధూసరితంబునై, జడలు గట్టి కడుఁ బింగవర్ణ
ము నగు కేశపాశమును వెలిఁగించుచు, నితరు లెవరుఁ దన్ను నెఱుఁగకుండ.

క. అవధూతవేషమున ని, ట్లనఘ మలినంబు లైనయవయవములతోఁ
దవిలి చరించుచు నుండును, భువి భూతాక్రాంతుఁ డయినపురుషునిమాడ్కిన్.

ఆ. జనుల కిట్లు యోగసంచార మెల్ల వి,రుద్ధ మనుచు నాత్మబుద్ధిఁ జూచి
యజగరంబుమాడ్కి నవనిపై నుండె బీ,భత్సకర్మమునకుఁ బాలుపడుచు. 81

వ ఇట్లు బీభత్సరూపంబు వసుంధరం బడియుండి యన్నంబు భుజింపుచు నీరు
ద్రావుచు మూత్రపురీషంబులు విడుచుచు నవి శరీరంబుననంటఁ బొనలుచుండు
మతీయుఁ దత్పురీషసౌగంధ్యయుక్తంబగువాయువు దశదిశలఁ దశయోజన

పర్యంతంబుఁ బరిమళింపం జేయుచుండ గోమృగకాకచర్యలం జరియించుచు భగవదంశం బైనఋషభుండు మహానందంబు ననుభవించుచుఁ దనయందు సర్వభూతాంతర్యామి యగువాసుదేవునిం బ్రత్యక్షంబుగాఁ గనుంగొనుచు సిద్ధిం బొందిన వైహాయస మనోజవ పరకాయప్రవేశాంతర్ధాన దూరగ్రహణ శ్రవణాధియోగసిద్ధులు దమంత వచ్చినం గైకొనక యుండె ననిపలికిన శుక యోగీంద్రునకుం బరీక్షిన్న రేంద్రుం డిట్లనియె.

క. మునివర యోగజ్ఞానం,బునఁ జెఱుపంబడ్డకర్మములు గలపెద్దల్
గనియుండెడి యైశ్వర్యం,బును ఋషభుం డెఱిఁగి యేల పొందక యుండెన్. 83

వ. అనిన శుకుం డిట్లనియె.

మ. ధరణీవల్లభ నీదువాక్యములు తథ్యం బింతయుం దప్ప దె
ట్లరయ వన్యమృగంబు పట్టువడి తా నావేళ నాలుబ్ధకుఁ
ధర వంచించినమాడ్కి నింద్రియములఁ దండించి చిత్తంబు ని
ర్భరకామాదుల కాస యిచ్చుఁ గడుసంరంభంబుతోఁ గ్రమ్మఱన్. 85

క. చిరకాలతపము నైనను, హరియింపఁగ నోపుఁ జిత్త మని పెద్దలు న
మ్మరు జారులకుఁ జారిణి, కరణిని నడరించు మనసు కామాదులకున్. 86

క. కామక్రోధాదికముల్, భూమీశ్వర కర్మబంధములు మఱియును జే
తోమూలము లగుటను దా, రీమహిలో మనసు నమ్మ రెప్పుడుఁ బెద్దల్. 87

సీ, అడిగాన యొన్నఁడు నైశ్వర్యములను జేపట్టఁ జూడఁడు లోకభవ్యులైన
వారలచే నభివందనంబులు వొంది వెలయంగ నవధూతవేషభా
షణంబుల నెఱిఁగికొనఁగ రానిభగవత్స్వరూపంబు గలిగి యూరూపమందుఁ
బరమయోగధ్యానపరులకు నెల్ల దేహత్యాగసమయంబు నంతలోనఁ

తే. జూపుచుండియు దేహంబుఁబాపనిచ్చ,గించె నచ్చట దివ్యయోగీంద్రుఁ డాద్యుఁ
డతులదివ్యప్రకాశకుఁడమరగురుఁడు, పరమపురుషుండు ఋషభుండుపార్థివేంద్ర.

వ. అంతవిముక్తలింగుండును భగవంతుండును నగుఋషభుండు మనంబున దేహాభిమానంబు విసర్జించి కులాలచక్రంబు గులాలునిచేత భ్రమియింపంబడి విసృష్టం బయ్యి భ్రమించుగతిం బ్రాచీనసంస్కారవిశేషం బగునభిమానాభాసం బున దేహచలనాదికంబుల నొప్పియుండియు యోగమాయావాసనచే యుక్తుం డయ్యి మఱియు నాఋషభుం డొక్కదినంబునం గోంకణవంకకుటకంబులను దక్షిణకర్ణాటకదేశంబులకు యదృచ్ఛం జని కుటకాచలోపవనంబున నిజాస్య కృతశిలాకబళుం డగుచు నున్మత్తునిచందంబున వికీర్ణకేశుండు దిగంబరుండునై సంచరింప వాయువేగవిధూతరేణుసంఘృష్టసంజాతం బగు నుగ్రదావానలంబు తద్వనంబు దహింప నందు దగ్ధుం డయ్యె నంత నతనికృత్యంబులు తద్దేశవాసు లగుజనంబులు సెప్ప నర్హాన్నామకుం డగుతద్రాష్ట్రాధిపతి విని నిజధర్మంబులం

బరిత్యజించి స్వదేశస్థులతోడం గూడి దా నాయాచారంబుల నంగీకరించి యధ
ర్మబహుళం బగుకలియుగంబున భవితవ్యతచే విమోహితుం డై మనుజుల నస
మంజసం బగుపాషండమతాభినివేశులం జేసె మఱియును గలియుగంబునందు
మనుజాధములు దేవమాయామోహితు లై శాస్త్రోక్తశౌచాచారంబులు విడిచి
నిజేచ్ఛం జేసి దేవతాహేళనంబులు సేయుచు నస్నానాచమనాశౌచకే
శోల్లుంచనాదికాపవిత్రవ్రతంబులం జేయుచు నధర్మబహుళం బగుకలియుగం
బునం జెఱుపంబడ్డబుద్ధిధర్మంబులు గలిగి వేదబ్రాహ్మణయజ్ఞపురుషుల దూషిం
చుచు లోకంబులం దమతమమతంబులకుం దామె సంతసిల్లుచు నవేదమూలం
బగుస్వేచ్ఛం జేసి ప్రవర్తించి యంధపరంపరచే విశ్వాసంబు సేసి తమంతన యంధ
తమసంబునం బడుచు నుండుదు రీబుషభునియవతారంబు రజోవ్యాప్తు లగు
పురుషులకు మోక్షమార్గంబు నుపదేశించుటకు నయ్యో నదియునుం గాక స్వప్త
సముద్రపరివృతంబు లగునీభూద్వీపవర్షంబులందలిజనంబులు దివ్యావతార
ప్రతిపాదకంబు శుద్ధంబు నగునెవ్వనికృత్యంబులు గీర్తింతురు మఱియు నెవ్వని
యంశంబున నతికీర్తిమంతుం డగుప్రియవ్రతుండు గలిగె నెందు జగదాద్యం
డగుపురాణపురుషుం డవతారంబు నొంది కర్మహేతుకంబు గాని మోక్ష
ధర్మంబుం దెలిపె వెండియు నెవ్వండు యోగమాయాసిద్ధుల నసద్భూతంబు
లగుటంజేసి నిరసించె నట్టిబుషభునితోడఁ దత్సిద్ధికృతప్రయత్నులగునితర
యోగీశ్వరులు మనోరథంబున నైన నెట్లు సరి యగుదు రిట్లు సకలవేద
లోక దేవబ్రాహ్మణులకు గోవులకుం బరమగురుండు భగవంతుండు నగుబుష
భునిచరిత్రంబు వినినవారలదుశ్చరితంబులు దొలంగు మంగళంబులు సిద్ధించు
మిక్కిలిశ్రద్ధతో నెవ్వండు విను వినిపించు వానికి హరిభక్తి దృఢంబగు నట్టి
హరిభక్తితాత్పర్యంబునం బెద్దలు భాగవతు లగుటంజేసి సంప్రాప్తసర్వపురు
షార్థు లగుచు వివిధవృజినహేతుకం బగుసంసారతాపంబును బాసి యవిర
తంబుఁ దద్భక్తియోగామృతస్నానంబు సేసి పరమపురుషార్థం బయినమోక్షం
బును జెందుదు రని సప్తద్వీపంబులవారు నేఁడునుం గొనియాడు చుండుదురు.

ఆ. యాదవులకు మీకు నత్యంతకులగురు, వైనకృష్ణుఁ డెవఁట నైనఁ గలఁడు
కొలుచువారికెల్ల సులభుఁ డై మోక్షంబు, నిచ్చుఁ జింతనేయ నేల నీకు. 90

సీ. నిత్యానుభూత మానిజకృపలాభనివృత్త మై తగుమహాతృష్ణ గలిగి
యతులితవిపులమాయారచితం బైనలాభంబునకుఁ దగులంబు లేని
మతి గల్గి లోకుల నతివేడ్కఁ గరుణించి యభయదానం బిచ్చి యందఱి కిల
నవ్యయం బై దివ్య మై మహానంద మై యత్యంతసేవ్య మై యతుల మైన

తే. తనదులోకంబు సూపంగఁ దగినయట్టి
మోక్షమార్గంబు నెఱిఁగించి ముక్తదేహుఁ

డగుచుఁ దాదాత్మ్యశ మొందెఁ బ్రత్యక్షవిష్ణు
వైనబుషభుండు జనులకు నద్భుతముగ. 91

భరతోపాఖ్యానము.

మ. భరతుం డంత ధరాతలంబుఁ గడఁకం బాలించుచుఁ ధారుణీ
శ్వరచంద్రుం డగువిశ్వరూపునకు మఁ సంజాత యై యుండి ని
ర్భరకాంతిఁ విలసిల్లుపంచజనివేరం గల్గుకాంతామణిం
గర మర్థిఁ ధరఁ బెండ్లియాడె శుభలగ్నఁబందు భూవల్లభా. 92

వ. అట్లు వివాహితుం డై యాపంచజనివలన నహంకారంబునం బంచతన్మాత్రలు జనించినతెఱంగున సుమతి రాష్ట్రభృత్సేనర్మ నాచరణ ధూమ్రకేతువు లను నేవురుపుత్రులం బుట్టించె నటము న్నజనాభం బనువేరం బరఁగువర్షంబు భరతుండు పాలించుకతంబున భారతవర్షంబు నా బరఁగె నంత. 93

క. భరతుఁడు నిజపిత లేలిన, కరణిని గర్మములు నెల్లఁ గైకొని ప్రజలఁ
హరిఁ పసి నొందుచు నేలెను, ధరణీసురవరులు వొగడ ధరణీనాథా. 94

సీ. భగవంతుఁ డగుజగద్భరితు నల్పంబులు నధికంబు లైనపెక్కధ్వరముల
దర్శపూర్ణిమలచేఁ దగను జాతుర్మాస్యముల నగ్నిహోత్రమువలనఁ గడఁకఁ
బశుసోమములచేతఁ బలుమాఱుఁ బూజించి వేదోక్త మైనయాచమలకర్మ
ములఁ గల్గుధర్మంబుఁబరుఁపోత్తమార్పణంబుగఁ జేయుచును మఖంబులను మంత్ర
తే. ములను బలికెడునాదైవములను శ్రీశు
నవయవంబులు గాఁగ భూధవుఁడు ప్రేమ
ననుదినంబును బాయక ఘనత దలఁచి
యఖిలరాజ్యానుసంధానుఁ డగుచు నుండె. 95

క. ఈరీతిఁ గర్మసిద్ధుల, నారయ నత్యంతశుద్ధ మగుచిత్తముతో
నారాచపట్టి భరతుఁడు, ధారుణిఁ బాలించె నధికధర్మాస్వతుఁడై. 96

వ. మఱియు నాభరతుండు శ్రీవత్సకౌస్తుభవనమాలాలంకృతుండును సుదర్శనా
ద్యాయుధోపలక్షితుండును నిజభక్తజనహృదయారవిందనివాసుండును బరమ
పురుషుండును నైనవాసుదేవునియందు నధికభక్తి ననుదినంబును జేయుచు నేఁ
బదిలక్షలవేలేండ్లు రాజ్యంబునేసి పితృపితామహాద్యాయాతం బగునాధనం
బును యథార్హంబుగఁ బుత్రులకుఁ బంచి యిచ్చి బహువిధసంపదలు గలగృహం
బును బాసి పులహాశ్రమంబున కరిగె నంత. 97

సీ. ఏయాశ్రమంబున నిందిరాధీశ్వరుఁ డచ్చటివారల నాదరించి
ప్రత్యక్షమున నుండుఁ బాయక యెప్పుడు నట్టిరమ్యం బైనయాశ్రమమున
నిలిచి సాలగ్రామములు గలగండకీనది యెందు నెంతయుఁ గడిసి యుండు
నచ్చోట నేకాకి యగుచును భరతుండు బహువిధనవపుష్పపల్లవముల

తే. నతులతులసీదళంబుల నంబువులను, గందమూలాదిఫలములఁ గంజములను
ఘనత నర్పించి నిచ్చలుఁ దనివిలేక, సేవసేయుచునుండె నాశ్రీపు హరిని. 98

వ. దానంజేసి విగతవిషయాభిలాషుండై శమదమాదిగుణంబులు గలిగి యథేచ్ఛం
జేసి యొడతెగకపరమపురుషునిపరిచర్యాభక్తిభరంబున శిథిలీకృతహృదయగ్రంథి
గలిగి సంతోషాతిశయంబునం బులకితాంగుండు నానందబాష్పనిరుద్ధావలోక
నయనుండు నగుచు నిజస్వామి యైనహరిచరణారవిందానుధ్యానపరిచితభక్తి
యోగంబునం బరమానంద గంభీరహృదయం బనునమృతహ్రదంబున నిమగ్నుం
డగుచుఁ దా నపుడు పూజించుపూజ నెఱుంగక యిట్లు భగవద్వ్రితంబు ధరి
యించి యేణాజినవాసస్త్రిషవణస్నానంబుల నార్ద్రికుటిలకపిశవర్ణజటాకలాపం
బులు గలిగి మార్తాండాంతర్గతుం డయినపరమేశ్వరుని హిరణ్మయపురుషునిం
గాఁ దలంచుచు నిట్లనియె. 99

సీ. కర్మఫలంబులఁ గడఁక నిచ్చుచు మనోవ్యాపారమున నిట్టియఖిలలోక
ములఁ జేసి యాలోకములకు నంతర్యామియగుచుఁ బ్రవేశించి యంతమీఁద
నానందరూప మైనట్టిబ్రహ్మముఁ గోరుచున్నజీవునిఁ దనలోని యోగ
శక్తిచేఁ దగ ననిశంబుఁ బాలనసేయుచుండి యంతటను మార్తండమధ్య
ఆ. వర్తి యగుచు నిట్లు వఱలుచు జగముల, యందు నుండి ప్రకృతిఁ బొంద కంత
నతులదివ్యమూర్తియైనయానందరూ,పమును శరణ మొందె భరతవిభుఁడు.

వ. అంత నాభరతుం డొక్కనాఁ డామహానదిం గృతాభిషేకుండయి ముహూర్త
త్రయం బంతర్జలంబులందుఁ బ్రణవోచ్చారణంబు సేయుచుండుసమయంబున
నిర్భరగర్భిణియగునొక్కహరిణి జలార్థిని యై యొంటి జలాశయసమీపంబునకు
వచ్చి జలపానంబు సేయునెడ నాసమీపంబున మృగపతి గర్జించి లోకభయం
కరంబుగ నాదంబుసేయ నాహరిణి స్వభావంబున భీత యగుటంజేసి బెగ్గడిలి హరి
విలోకనవ్యాకులచిత్తయై దిగ్గననదరి గగనంబునకునెగిరి యుగతతృష యగుచు
నది నుల్లంఘించునెడ నధికభయంబునంజేసి యాగర్భంబు యోనిద్వారంబున
గళితంబై జలంబులం బడియె నాహరిణి యుల్లంఘనాదిభయంబునంజేసి తత్తీరం
బున నుండుగిరిదరిం బడి శరీరంబుఁ బాసె నంత నాహరిణపోతంబు జలంబులం
దేలు చున్న భరతుండు గను విచ్చి చూచి కరుణార్ద్రచిత్తుం డై మృతజనని
యగు నాహరిణపోతంబును దనయాశ్రమంబునకుం గొంపోయి మిక్కిలిప్రీతి
సేసి యుపలాలనంబుసేయుచుండఁ బోషణపాలనప్రీణనలాలనానుధ్యానంబుల
భరతునకు నాత్మనియమంబు లైనయష్టాంగయోగంబులును బరమపురుష
పూజాపరిచర్యాదులు నొక్కొక్కటిగఁ గ్రమక్రమంబునం గొన్నిదినంబులకు
సమస్తంబును నుత్పన్నంబయ్యె నంత.

క. ఘనతపము చలన మొందుట,యును భరతుం డెఱుఁగ కాత్మ యోగంబునఁ జ

య్యనఁ బాసె హరిణపోతముఁ, దనమదిలో నిల్పి ప్రీతి దప్పక పలికెన్. 102

ఉ. అక్కట తల్లిఁ బాసి హరిణార్భక మాప్తులు లేమిఁజేసి యే
దిక్కును లేక యున్న నిటఁ దెచ్చితి నాయెడ నీమృగార్భకం
బెక్కుడు ప్రేమ సేసి చరియించుచు నున్నది నాదుసన్నిధిన్
మక్కువచేసి దీనిఁ గడుమన్ననలం దగఁ బ్రోతు నెంతయున్. 103

క. శర ణని వచ్చినజంతువుఁ, గరుణం గను విచ్చి చూచి కాచినఁ బుణ్యం
బరయఁగ నధికం బని ముఁ, కరమెఱిఁగించిరి మునీంద్రగణములు ప్రేమన్.

వ. అని యిట్లు హరిణపోతంబు దనయాశ్రమంబున నత్యాసక్తిం జేసి యాసనశయ
నాటనస్నానసమీక్షణ కుసుమఫలపలాశమూలోదకాహరణ దేవపూజాజపా
దులయెడం దనయొద్దన యునిచికొనుచు వృకసాలావృకాదిక్రూరమృగంబుల
వలని భయంబున వనంబుల వెనువెంటఁ దిరుగుచు నధికప్రణయభరపరీతహృద
యుం డగుచు నతిస్నేహంబునం జేసి కొంతసేపు స్కంధంబుల వహించుచు మఱి
కొంతదడ వురంబున సుత్సంగంబున నుంచికొని లాలించుచు సంతసంబు నొందు
మఱియు నాభరతుండు నిత్యనైమిత్తికాదిక్రియాకలాపంబు నిర్వర్తించు
నెడ నంత నంత లేచి హరిణకుణకంబుఁ జూచుచుఁ గించిత్స్వస్థహృదయుం డై
దాని నాశీర్వచపరంపరల నభినందించుచుఁ జుంబనాదులం బ్రీతిసేయుచు నతిమో
హంబునం బెంచు చుండునెడ. 105

చ. గురువులు వాఁతి బిట్టుఱికి కొమ్ములఁ జిమ్ముచు నంత నంత డ
గ్గఱుచును గాలు ద్రవ్వుచు నఖంబుల గీఱుచు గాసిసేయుచు
న్నొగ్గుచు థారుణీశ్వరునియూరువులఁ శయనించి యంతలో
నఱిడ మొక్కుచుం బొదలి యాడుచు నాహరిణంబు లీలతోన్. 106

తే. గరిమ నీగతి మెల్లన కెరలు వొడిచి, చెలఁగి యాడంగ భరతుండుచిత్తమందు
సంతసిల్లుచునుండె నాశ్రమముఁబాసి, హరిణడింభక మంతలో సురిఁగి చనిన.

వ. భరతుం డంతం దన్మృగశాబకంబు గానంబడమికి వ్యాకులితచిత్తుం డగుచు
నష్టధనుండునుంబోలె నతిదీనుండై కరుణతోడం గూడి తద్విరహవిహ్వలమతి
యై దానిన తలంచుచు నతిశోకంబుతో మనంబున దుఃఖించి యిట్లనియె. 108

తే. హరిణపోతంబ నీకు వనాంతమందుఁ
గ్రూరమృగబాధ లేకుండఁ గోరుచుండఁ
దలఁగి పోయితె యనుచుఁ జిత్తంబునందు
రాజవృషభుఁడు భరతుఁ డారాట మంది. 109

తే. తల్లి చచ్చినహరిణపోతంబు వచ్చి, పుణ్యహీనుండ నగునన్నుఁ బొంది పానె
నేమి నేయుదు నే నింక నెట్లు గందుఁ, జేరి యేరీతిఁ గాంచి రక్షించుకొందు.

క. కట్టా యాయాశ్రమమునఁ, బుట్టినతృణచయము మేసి పొదలినహరిణం

బిట్టట్టుఁ దిరుగుచుండఁగఁ, బట్టి మృగేంద్రుండు గొట్టి బాధించె నొకో. 110

వ. ఇట్లు భరతుండు హరిణకుణక క్షేమంబు గోరుచు నెప్పుడు వచ్చి నన్ను సంతోషపఱచు నానాప్రకారంబు లైనతనగతులచేత నన్ను నెప్పుడానందంబు నొందించు ధ్యానసమాధి నున్నప్పుడు నన్నుఁ గొమ్ముల గోఁకుచు నుండునట్టివినోదంబు లెప్పుడు గనుఁగొందు దేవపూజాద్రవ్యంబులు ద్రొక్కి మూర్ఖినినం గోపించి చూచినం గుమారుండునుంబోలె దూరంబునకుం జని నిలిచి మరల నేఁ బిలిచిన వెనుక నిలిచి యుండు నిట్టిమెలఁకువస్వభావంబులు గలుగుట యెట్లు లీభూదేవి యెంతతపంబు చేసినదియో యా హరిణపాదస్పర్శంబులం బవిత్రమైనభూమి స్వర్గాపవర్గకాము లైనమునులకు యజ్ఞార్హాయగు నట్టిహరిణ పోతంబు నెట్లు గనుఁగొందు నదియునుంగాక భగవంతుం డగుచంద్రుండు మృగపతిభయంబున మృతజననియు స్వాశ్రమపరిభ్రష్టంబు నైనమృగశాబకంబును గొనిపోయి పెంచుచున్నవాఁడో మున్ను పుత్రవియోగతాపంబునం జంద్రకిరణంబులం బాపుదు నిపుడు హరిణపోతంబు దనశరీరస్పర్శంజేసి చంద్రకిరణంబులకన్న నధికం బగుచుం బుత్రవియోగతాపంబు నివర్తింపఁ జేసె ననుచుం బెక్కుభంగుల హరిణనిమిత్తంబులైనమనోరథంబులచేతం బూర్వకర్మవశంబున యోగభ్రష్టుం డగుభరతుండు భగవదారాధనంబువలన విభ్రంశితుం డగుచు నితరజాతిం బుట్టినహరిణపోతంబుమీఁదిమోహం బగ్గలం బగుచుండ నుండెనని పలికి శుకయోగీంద్రుండు మఱియు ని ట్లనియె. 111

సీ. జననాథ మున్ను మోక్షవిరోధమని పాయఁగా రానిపుత్రాదికంబునెల్లఁ
బాసి తపస్వి యై భరతుండు హరిణశాబకపోషణంబునఁ బాలనమున
నతిలాలనప్రీణనానుషంగంబుల మూషకబిల మతిరోషమునను
సర్పంబు సొచ్చినచందంబునను యోగవిఘ్నంబు మిక్కిలి విస్తరిల్లఁ

ఆ. గాన యెంత వానికైనను గాలంబు, గడవ రాని నట్లు గాక పోదు
పరమమునుల కైనఁ బాయవు కర్మంబు, లొరు లనంగ నెంత నరవరేణ్య. 112

వ. ఇట్లు భరతుండు మృగవియోగతాపంబు నొందు చుండునెడ నామృగశాబకంబు సనుదెంచిన సంతసిల్లు చుండె నంత నొక్కనాఁడు.

ప. భరతుం డల్లన యంత్యకాలము వెసం బ్రాపింపఁగా నప్పుడా
హరిణంబుం గడుభక్తిఁ బుత్రుగతి నత్యాసక్తి వీక్షింప నా
హరిణంబుం దనయాత్మలో నిలిపి దేహం బంతటం బాసి తా
హరిణీగర్భమునన్ జనించి హరిణం బై యొప్పెఁ బూర్వస్మృతిన్. 114

వ. ఇట్లు భరతుండు హరిణీగర్భంబునం బుట్టియు భగవదారాధనసామర్థ్యంబునం దనమృగత్వకారణంబుఁ దెలిసి కడుం దాపంబు నొందుచు ని ట్లనియె. 115

ఉ. రాజులు ప్రస్తుతింప సురరాజసమానుఁడ నై తనూజుల

రాజులఁ జేసి తాపసులు రాజబుషీంద్రుఁ డటంచుఁ బల్కఁగాఁ
దేజము నొంది యాహరిణదేహమునందలి ప్రీతిఁ జేసి నా
యోజ సెడంగ నేఁ జెపితి యోగిజనంబులలోన బేల నై. 116

వ. ఇట్లు శ్రీహరిశ్రవణమననసంకీర్తనారాధనానుసరణాభియోగంబులంజేసి యహా
న్యసకలయామం బగుకాలంబు గలనాకు హరిణపోతస్మరణంబుకతంబున యోగ
విఘ్నంబు ప్రాప్తం బయ్యె మోక్షదూరుఁడ నైతి నని నిగూఢనిర్వేదుం డగుచుఁ
దల్లిం బాసి క్రమ్మఱ నుపశమశీలమునిగణసేనితం బయి భగవత్క్షేత్రం బైన
సాలతరునిబిడతమగ్రామసమీపపుల స్త్యపులహాశ్రమంబునకుం గాలాంజనపర్వ
తంబువలనఁ జనుదెంచి యందు మృగదేహత్యాగావసానంబు గోరుచు సంగంబు
విడిచి యేకాకి యగుచు శుష్కపర్ణ తృణవీరుదాహారుం డై మృగత్వనిమిత్తం
బగునానదీతీర్థంబునందు నవసానంబు గోరుచుఁ దత్తీర్థోదకక్లిన్నం బగుచు
నుండుశరీరంబు విడిచె నని శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రునకు వినిపించి
మఱియు ని ట్లనియె. 117

భరతుండు హరిణజన్మంబు విడిచి బ్రాహ్మణుం డై జనించుట.

సీ. హరిణదేహముఁ బాసి యంతనాంగిరసాహ్వయుండుశుద్ధుఁడుఁబవిత్రుండుఘనుఁడు
శమదమఘనతపస్స్వాధ్యాయనిరతుండు గుణగరిష్ఠుఁడు నీతికోవిదుండు
నైనబ్రాహ్మణునకు నాత్మజుం డై పుట్టి సంగంబువలనను జకితుఁ డగుచుఁ
గర్మబంధంబుల ఖండింపఁ జాలునీశ్వరుని నచ్యుతు నజు శ్రవణమనన

తే. ములను హరిచరణధ్యానములను విష్ణు, భయమునను జేసిమనముందుఁ బాయనీక
నిలిపిసంస్తుతిసేయుచు నిలిచియుండె, భరితయశుఁ డైనభరతుండు పార్థివేంద్ర. 118

వ. ఇట్లాంగిరసుండు ప్రథమభార్యయందుఁ బుత్రనవకంబును గనిష్ఠభార్యయందు
స్త్రీపురుషుల నిద్దఱను గలుగంజేసిన నందుఁ బురుషుండు పరమభాగవతుం
డును రాజర్షిప్రవరుండును నుత్కృష్టమృగశరీరుండునుం జరమశరీరంబునం
బ్రాప్తవిప్రశరీరుండును నగుభరతుండయ్యెనతండాజన్మంబున నన్యజనసంగంబు
జన్మపరంపరలకుఁ గారణం బని యత్యంతభయంబు నొంది కర్మబంధవిధ్వంసన
శ్రవణస్మరణాదుల శ్రీహరియనుగ్రహంబునం బూర్వజన్మపరంపరల సంస్మరిం
చుచుఁ దనస్వరూపంబు నున్మత్తజడాంధబధిరరూపంబుల లోకులకుం జూపు
చుండె నంత. 119

మ. జనకుం డాంగిరసుండు నాత్మజుని వాత్సల్యంబునం బెంచుచుం
దనరం జౌలముఖాగ్ర్యకర్మములచేత సంస్కృతుం జేసి పా
యనిమోహంబున నిచ్చలుం గడఁక శౌచాచారముల్ నెప్పినన్
ఘనుఁ డాభాగవతుం డసమ్మతిని దత్కర్మంబులం గైకొనెన్. 120

వ. ఇట్లు బ్రాహ్మణకుమారుండు గర్మంబులయందు నిచ్చ లేక యుండియును బిత్రు

నియోగనిర్బంధంబునంబితృసన్నిధియుండె యసమీచీనంబుగావ్యాహృతిప్రణవశిరస్సహితం బగునట్లు గాయత్త్రీమంత్రోపదేశంబు నొంది చైత్రాదిచతుర్మాసంబుల సమవేతంబుగ వేదంబుల నధ్యయనంబు సేయుచుండె జనకుం డాత్మజునిశిష్టాచారంబుచే శిక్షింపవలయు ననులోకాచారంబు ననువర్తించి యాత్మభూతుం డగునాత్మజునందు నభినివేశితచిత్తుం డగుచు శౌచాచమనాధ్యయనవ్రతనియమగుర్వనలశుశ్రూషణాదికంబు లనభియుక్తంబు లయినం బుత్రునిచేనొనరింపించుచు నప్రాప్తమనోరథుం డయ్యె నంత. 121

క. ఈరీతిని గొడుకున కా,చారంబులు గఱపి చింత సద్గృహమున సం
సారి యగుచుండి విప్రుడు, బోరన దేహంబుఁ బాసి పోయినమీఁదన్. 122

ఆ తల్లి తండ్రితోడఁ దా నగ్నిఁ జొచ్చిన, నతనిమహిమ లెఱుఁగ కంతలోన
సనతితల్లికొడుకు లవినీతు లగుచును, శాస్త్రవిద్య లతనిఁ జదువ నీక. 123

వ. ఇట్లు బ్రాహ్మణకుమారుని సనతితల్లికొడుకులు వేదవిద్యలవలనం బాపి గృహకర్మంబుల నతని నియమించిన.

క. ధరణీసురోత్తముఁడు దా, నరుదుగఁ దమవారు నెప్పినవి యెల్లను నే
మఱు కందుఁ బ్రీతి నేయక, నిరతము గృహకర్మ మట్లు నెఱపుచు నుండెన్. 125

వ. ఇట్లు గృహకర్మప్రవర్తనుం డగుచు నుండ మూఁగు లగుశ్వపాత్పశువులచే నున్మత్త జడ బధిర యని యాహ్వాయమానుం డగునపుడు తదనురూపంబు లగు సంభాషణంబుల నొనర్చుఁ బరేచ్ఛాయదృచ్ఛలం జేసి విప్రివేతనయాచ్ఛాదుల వలన నియుక్తకర్మంబులం బ్రవర్తించుచు. 126

తే. అతులమృష్టాన్న మైనఁ గదన్నమైన
నెద్ది వెట్టిన జిహ్వకు హితముగానె
తలఁచి భక్షించుఁగా కొండు దలఁచి మిగులఁ
బ్రీతి నేయఁడు రుచులందుఁ బెంపుతోడ. 127

వ. ఇటీయు నావిప్రుం డాత్మనిత్యానందసుఖలాభంబు గలిగి సుఖదుఃఖంబుల యందు దేహాభిమానంబు నేయక శీతోష్ణవాతవర్షాతపంబులకు నోడి వైచీరగప్పక వృషభంబునుంబోలెఁ బీనుండును గఠినాంగుండును నగుచు స్థండిలశాయి యై రజస్తమటలంబునం గప్పంబడినదివ్యమాణిక్యంబునుం బోలె ననభివ్యక్తబ్రహ్మవర్చసుండై మలినాంబరపరీతకటితటుండు నతిమహీయస్తయజ్ఞోపవీతుండు నగుటంజేసి యజ్ఞజనంబు లతండు బ్రాహ్మణాభాసుండు మందుండు నని పలుక సంచరించు చుండం గర్మమూలంబునం బరులవలన నాహారంబు గొనునపుడు దమవారునువ్యవసాయకర్మంబునందు నియమించిన క్షేత్రవిహితసమవిషమన్యూనాధికంబుల నెఱుంగక ప్రవర్తిల్లుచు నూఁక తవుడు తెలికపిండి పొట్టుమాఁడు ద్రబ్బెడ యాదిగాఁ గలద్రవ్యంబులయందు నమృతంబుపగిది రుచిసేసి

భక్షించుచుం జేనికావలి యుండునెడ నొక్కనాఁడు. 128

వృషలరాజభృత్యులు కాళిబలికి భరతునిఁ గొంపోవుట

క. పురిలోన వృషలపతి దా, నరుదుగ సంతానకాముఁడై వేడుకతోఁ
బురుషుఁ డగుపశువుఁ గాళికిఁ, దఱుముక కొనిపోవఁ బశువు దలఁగిన భృత్యుల్.

ఆ. అరసి కాన లేక యారాత్రి వీరాస,నమునఁ జేనికాపు విమలబుద్ధి
నెసఁగు విప్రయోగి నీతినిఁ బొడగాంచి, పశువు మంచి దనుచుఁ బట్టి రతని.

క. ఆరీతిని భూసురవరు, నారయ నాకాళికాగృహమునకు భృత్యుల్
బోరనఁ గొని చని సల్పిరి, చారుతరాభ్యంజనాదిసంస్కారంబుల్. 131

వ. ఇట్లభ్యంజనాదికృత్యంబులు దీర్చి నూతనవసనంబు గట్టనిచ్చి గంధపుష్పా
భరణాక్షతాలంకృతునిం జేసి మృష్టాన్నంబులు భుజియింపంబెట్టి ధూపదీపమా
ల్యలాజకిసలయాంకురఫలోపహారాదులు సమర్పించి మహావాద్యఘోషంబుల
తోడ నాపురుషపశువుం గాళికాదేవిసమ్ముఖంబున నాసీనుం గావించి యావృ
షలపతి పురుషపశువురక్తంబున భద్రకాళి సంతోషపెట్టుం దలంచి. కాళికా
మంత్రాభిమంత్రితంబు నతికరాళంబు నైనఖడ్గం బంది నిజాభీష్టసిద్ధికి హింసింపం
దలంచిన. 132

సీ. సర్వభూతములకు సఖుఁడును బ్రహ్మభూతాత్ముఁడు నిర్వైరుఁ డయినబ్రహ్మ
సుతునితేజం బంత: జూడ దుస్సహ మైన భయముఁది వడఁకుచు భద్రకాళి
క్రోధంబు మిన్నుడిగొనఁగ హుంకారంబు సలుపుచు నట్టహాసంబు సేసి
పాపాత్ములును దౌష్ట్యపరులును రాజసతామసకర్మసంధాను లగుచు

తే. విప్రవరు నట్లు హింసించువృషలపతిని, భృత్యవర్గంబు దోఁదలల్ పృథ్విఁ గూల్చి
యపుడు వృషలాధిపునిశిరమంది లీలఁ, బాడి యాడుచు నందంద క్రీడ సలిపె.

క. ధరలోన నెవ్వరేనిని, ధరణీసురవరుల కెగ్గు దగఁ దలఁచిన వా /
రరయఁగఁ జెడుదురు నిక్కము, వారి ధరణీసురవరేణ్యులం దుండుటచేన్.

వ. మఱియును. 135

ఉ. అచ్చట విప్రసూనుఁడు భయం బొకయించుక లేక చంపఁగా
వచ్చినవారియందుఁ గరవాలమునందును గాళియందుఁ దా
నచ్యుతభావ ముంచి హృదయంబునఁ బద్మదళాక్షు నెంతయున్
మచ్చికతోడ నిల్పి యనుమానము నొందక యుండె నెంతయున్. 136

వ. మఱియు నావిప్రవరుండు చండికాగృహంబు వెలువడి క్రమ్మఱిం జని కావలి
యుండు నెడ. 137

సీ. అంతటఁ గొన్నిహాయనములు సన సింధుభూపాలనము సేయుభూవరుండు
ధీరత నిక్షుమతీతీరమున నున్నకపిలమహాముని గాంచి తత్త్వ
విజ్ఞాన మెఱిఁగెడువేడ్కతోడుత శిబికారోహణము సేసి యరుగుచుండ

నాలోన నాశిబికావహు లాచేనఁ గాపున్న విపు్రనిఁ గాంచి తెచ్చి
తే. శిబిక మోపింత మీతనిచేత నసుచుఁ, బట్టి మూఁపున బల్లకిఁ బెట్టి మోపు
మనుచు మోపించునంత ధరామరుండు, శిబికమూఁపున నిడి యందుఁ జింతలేక.
క. తనమనసుకొలఁది నప్పుడు, మునుకొని యట్లప్రయత్నమున నడవఁగ నా
జనపతి నిమ్మోన్నత మై, చనుట యెఱిఁగి శిబిక మోచుజనులకు ననియెన్.
ఆ. మీర లిప్పు డిచటఁ జేరి మిక్కిలి ప్రయ,త్నంబుతోడఁ దగిలి నడచుచుండ
విషమమగుచు గమనవేగంబు నను బాధఁ, బెట్టుచున్నదనిన బెత్తలనిరి. 140
వ. దేవా యీవిషమగమనంబు మీవలన నైనది గా దీతురీయవాహకుండు సుఖ
గమనంబుగా నడవ నేరండు వీనితోడ మేము నడవనేర మనిన రహూగణుం
డనునారా జుపాసితవృద్ధజనుం డైనను బలాత్కారంబునం బుట్టినకోపంబునం
గోపించి విమర్శ దప్పి నీయు గప్పిననిప్పునుంబోలె నెయుంగ రానిబ్రహ్మతేజంబు
గలబ్రాహ్మణునికిం గంటకంబుగా నిష్ఠురవాక్యంబుల ని ట్లనియె. 141
చ. అలసితి వెంతయుఁ ముసలి వాఁకట డస్సితి వెన్ను మిక్కిలిం
బలుచన యున్న దీశిబిక భారము దూరము మోసి తేగతిఁ
నిలిచెదవంచు భూవరుఁడు నిష్ఠురముల్ దగఁ బల్క నాయెడం
బలుకక మోసె నాశిబిక బ్రాహ్మణవర్యుఁడు పార్థివేశ్వరా. 142
వ. అప్పు డావిప్రవరుండు దనకుం గడపటిశరీరం బయినకళేబరంబునందు నహం
కారమమకారంబులం బొంద నీక మిథ్యాజ్ఞానరహితుం డై బ్రహ్మభూతుం డై
మౌనవ్రతంబున నాశిబిక మోచు చున్నవిషమగమనంబుఁ జూచి యతికుపితుం
డగుచు నాభూవరుండు వెండియు ని ట్లనియె 143
సీ. ఓరిదుర్మద విన రోరిజీవన్మృత నాయాజ్ఞఁ దప్పించి నడిచె దీవు
ఈవక్రమార్గంబు లిన్నియు విడిపించి నడపింతు నిన్ను సన్మార్గమందు
నని రాజగర్వాంధుఁ డగుచు గుణత్రయంబున వృద్ధిఁ బొందినభూవరుం డ
బద్ధప్రలాపముల్ వల్కుచుండినఁ జూచి శమదమాదులచేఁ బ్రశస్తుఁ డగుచు
తే. జగతి బ్రహ్మస్వరూప మై సకలభూత,ములకు నత్యంతహితుఁ డైనభూసురుండు
యోగినర్తన దెలియ లేకున్న రాజు,నంత వీక్షించి యల్ల ని ట్లనుచుఁ బలికె.

భరతుండు రహూగణునిమాటలకుఁ బ్రత్యుత్తరంబు లిచ్చుట

వ. నరేంద్రా నీవు నెప్పినది సత్యంబు భారం బీశరీరంబునకే కాని నాకుం గలుగ
నేరదైనను శ్లోల్యకార్శ్యంబులు వ్యాధులు నాధులు తూత్తృష్ణలు నిచ్ఛావిరోధ
భయంబులు జరామరణంబులు రోషనిద్రాజాగరణంబులు నహంకారమమకార
మదశోషణాదులును దేహంబుతోడన జనియించుంగాని నాకుం గలుగనేరవు
జీవన్మృతుండ నేన కాదాద్యంతంబులు గలుగుటంజేసి యందలియందును గలిగి
యుండు స్వామిభృత్యసంబంధంబులు విధికృతంబు లగుచు వ్యవహారంబులం

జేసి శరీరంబులకుం గలుగుంగాని జీవునికి లేకయుండు నదియునుంగాక రాజాభిమానంబున నీవు నన్నాజ్ఞాపించెదవేనిం బ్రమత్తుండ వైననీకుం బూర్వస్వభావంబె ట్లుండె నట్లు గాక యేనేమి సేయుదు నెఱింగింపు మున్మత్తమూకాంధజడులుంబోలె సహజస్వభావంబునుం బొందిననాయందు నీశిక్ష యేమిలాభంబుఁ బొందింప నేర్చు నదియునుంగాక స్తబ్ధుండు మత్తుండు నైననాకు నీశిక్ష వ్యర్థంబగు నని పలికి యుపశమశీలుం డైనమునివరుండు పూర్వకర్మశేషంబునం గల్గు భారవాహకత్వంబుం దఁగం ద్రోయుటకు భారంబు వహించి శిబి మోచుచుం జనునెడ నారాజవల్లభుండు దత్త్వజ్ఞానాపేక్షితుండై చనియెడివాఁ డగుటం దనహృదయగ్రంథివిమోచకంబులును బహుయోగగ్రంథసమ్మతంబులును నగుబ్రాహ్మణవాక్యంబులు విని యాశిబిక దిగ్గన డిగ్గ నుతికి యావిప్రునికి సాష్టాంగదండప్రణామంబు లాచరించి సర్వగర్వపరిత్యక్తుం డై ముకుళితహస్తుండగుచు నిట్లనియె. 145

సీ ధరణీసురులలోనఁ దలఁప నెవ్వఁడవు నీ వవధూతవేషి వై యవనియందు
నేమిటి కై చరియింపంగ వచ్చి తిచట నొక్కఁడవు నొంటి సనుట నేఁడు
ననుఁ గృతార్థునిఁ జేయ ననుకూలుఁడగుచున్న యట్టియాకపిలమహాముసీంద్రుఁ
డవొ నీమహత్త్వంబు దవిలి విచారింప నెఱుఁగక చేసితిఁ గరుణఁ జూడు

తే. తప్పు సైరింపు నే యమదండమునకు, హరుసిరూలంబునకు వజ్రాయుధమున
కనలచంద్రార్కధనదశస్త్రాస్త్రములకు, వెఱవ విప్రుని కేమది వెఱిచినట్లు. 146

వ. మతీయు నిస్సంగుండ వయి జడుండునుంబోలె నీకూఢవిజ్ఞానంబు గలిగి చరియించుచు నున్నవాఁడవు నీవచనంబులు యోగశాస్త్రసమానంబు లై వాఙ్మానసంబులకు నభేద్యంబు లయి యున్నవే నవ్విష్ణుకళావతీర్ణుండు సాఙ్ఖ్యాచార్యుఁడు నగుకపిలమహాముని వలన బ్రహ్మవిద్య దెలియంగోరి చను చున్నవాఁడ నీవు లోకనిరీక్షణార్థం బవ్యక్తలింగుండ వై చరియించు చున్నకపిలమహాముసీంద్రుండవు గాఁబోలుదువు మఁదుం డైనగృహస్థుండు యోగీశ్వరచరిత్రంబు లెట్టు లెఱుంగనేర్చుఁ గర్మవశంబున దృష్టం బై భ్రాంతి వహించుచు నడచుచున్న యీయాశ్రమంబు నాకునుంబోలె నీకు నగు నని తోఁచు చున్న దది యెట్లనిన ఘటంబులేక జలంబు దేనేరనితెఱుఁగున లేనిది గలుగనేరదు గావునం బ్రమాణమూలం బయినలోకవ్యవహారంబు సత్పథంబున సమ్మతం బై యుండుటం జేసి నీ వాడువాక్యంబులు నాకు సమ్మతంబు గానేర వని సింధుదేశాధీశ్వరుండు విని పించిన నావిప్రుండు లోకవ్యవహారంబునకు నిత్యత్వం బౌపాధికం బగుఁ గాని నిత్యంబు గా నేర దని దృష్టాంతనిదర్శనంబుగా నిట్లనియె.

సీ. పావకశిఖలచే భాండంబు డాఁ దప్త మగుఁ దప్తఘటముచే నందు నున్న
జలము తపించు నాజలముచేఁ దండులంబులు తప్త మొంది యప్పుడు విశిష్ట

మైనయన్నం బగు నాచందమునను దా దేహేంద్రియంబులఁ దెలివితోడ
నాశ్రయించుక యున్నయట్టిజీవునకు దేహంబునఁ బ్రాణేంద్రియాదికమున
ఆ. జరుగుచుండు నిట్లు సంసారఘటశిక్ష, రక్షకుండు నయినరాజు దుష్ట
కర్మములకుఁ బాసి కంజాక్షపదసేవఁ, జేసె నేని భవముఁ జెందకుండు. 148
ఆ అనుచు థారుణీసురాత్మజుఁ డీరీతిఁ, బలుకుటయును రాజు పరిణమించి
వినయవాక్యములను వినుతించి క్రమ్మఱఁ, బణ్యుఁ డైనసింధుభూవరుండు. 149
వ. మహాత్మానేను రాజ ననియెడియభిమానమదాంధుండనై మహాత్ములం దిరస్క
రించిన నన్నుఁ గరుణింపుము నీ వార్తబంధుండవు నీకృపాదృష్టిం జేసి మహా
త్ములనవమానంబు సేసినదురితంబువలన విముక్తుండ నయ్యెద విశ్వాసుహృత్త
వైన నీకుం గోపంబు గలుగనేర దసమర్థ లయినమాబోఁటివారలు మహా
జనావమానంబున శిక్షింపఁ బ్రశంతురు గావున నీవు దయాళుండ వయి నన్ను
మన్నింపుమనిన నావిప్రుం డిట్లనియె. 150
క. కడువేడ్క నీవు విద్వాంసుఁడ వై యుండియును మిగులఁ జోద్య మవిద్వాం
సుఁడుఁబోలెను బలికెద వి,ప్పుడు మేలనవచ్చుఁ గొంత పురుషులలోనన్.
ఆ. పరఁగఁ బెద్ద లీప్రపంచ మంతయుఁ దథ్య, మనరు నీవు తథ్య మనుచుఁ బలికి
తట్లు గాన నిన్ను నధికుండ వని పల్క, రాదు నాకుఁ జూడ రాజచంద్ర 152
సీ. యజ్ఞాదికములందు నామ్నాయములయందుఁ దఱుచుగాఁ దత్త్వవాదంబు లేదు
స్వప్నంబునందుఁ సౌఖ్య మాకారంబునందుల నిత్యమై యంత లేని
యట్టిచందమున వేదాంతవాక్యంబులు తత్త్వంబు నెఱిఁగించి తలఁగుఁగాని
నిత్యంబు లైయుండ నేరవు పురుషునిచిత్తంబు గుణములఁ జెంది యెంత
తే. కాల ముండును మఱి యంతకాలమందు, నరయ విజ్ఞానకర్మేంద్రియములచేత
మరగి ధర్మంబులను నధర్మంబులట్లు, దగిలి పుట్టించుచుండు నత్యంతమహిమ.
వ. మఱియు ధర్మాధర్మవాసనాయుక్తంబు విషయానురక్తంబు నైనచిత్తంబు గుణ
ప్రవాహంబులచేత వికాసంబు నొంది దేవతిర్యఙ్మనుష్యరూపంబు లయిన
దేహంబులం బుట్టించుచుఁ గాలప్రాప్తంబు లైనసుఖదుఃఖతదుభయఫలంబుల
ననుభవించుచు ననవరతంబు జీవునికిం బ్రత్యక్షుం బగుచు స్థూలసూక్ష్మరూపం
బుల నుండు స్వాంతంబు గుణరహితం బైన ముక్తికారణం బగు ఘృతవర్తులు
గల దీపంబు సధూమశిఖలం బుట్టించు ఘృతవర్తులు నాశంబు నొందినస్వరూ
పంబుఁ బొందు నీతెఱంగున మనంబు గుణకర్మానుబంధం బైనజన్మాదులం బుట్టించు
గుణకర్మంబులం బాసెనేనిం బరతత్త్వంబు నొందు జ్ఞానేంద్రియంబు లే
నను విషయంబులమీఁదఁ దోఁచు బుద్ధు లేనును నభిమానంబును ననునేకా
దశవృత్తులం గూడినమనంబు జీవునికి నసంఖ్యంబు లయినజన్మంబుల బొందించు
మనోవృత్తుల నతిక్రమించిన జీవుండు పరంజ్యోతి యైననారాయణస్వరూపంబు

గా నెఱుంగుము స్థావరజంగమంబు లయినజీవులకుం బరుండు ప్రాణం బై
యున్నచందంబున నీశ్వరుండు సర్వభూతాంతర్యామి యగుచు జీవాత్మస్వరూ
పంబున నుండు జీవాత్ముండు జ్ఞానోదయంబునం జేసి మాయ నెంతకాలంబు
గెలువ కుండు నంతకాలంబు ముక్తసంగుండు గాఁ డరిషడ్వర్గంబును జయించి
పరతత్త్వంబు నెఱింగిన నీశ్వరుం డగుఁ జిత్తం బెంతకాలంబు విషయాసక్తం
బగునంతదడవు సంసారచక్రంబునందు సంచరించుం గావున మహావీరుం డైనను
దనకు శత్రు వైనమనంబు నప్రమత్తుండయి యిచ్ఛానిహారంబున జరగనీక
పరమగురుం డైనశ్రీహరిచరణోపాసనాస్త్రంబునం జిత్తంబు గెలిచినం బర
తత్త్వంబు నొందు నని విప్రుండు వలికిన నతనివహినకు వెఱఁ గంది బ్రాహ్మణు
నకు నమస్కారంబు సేయుచు భూవరుం డిట్లనియె 154

ఉ. కారణవిగ్రహంబు నురుకాయము నీయవధూతవేషమున్
భూరిఫరామరత్వమును బూర్వసమాగమ మాత్మభావమున్
జారువిహార మత్యతులశాంతిగుణంబు గూఢవర్తనం
బారయఁ గల్గుసీకు ననయంబును మ్రొక్కెద బెక్కుభంగులన్. 155

మ. జ్వరితార్తుం డగురోగి కౌషధ మతీష్టం బైనచందంబునన్
ధరలో నాతపతప్తదేహి గడుశీతం బైనతోయంబునన్
గరిమం గోరినరీతి నెంతయు నహంకారాహివక్షుండ నై
పరఁగుటన్ నాకును నీవచోమృతము దప్పక మందు వే యున్నదే. 156

ఆ విప్రవర్య నేను వేడ్కతో నాసంశయంబు లెల్ల నిన్ను నడిగి తెలియఁ
దలఁచి యున్నవాఁడఁ దప్పక యొజ్జగింపు,ముచితవృత్తిఁ దత్త్వయోగమెల్ల.

వ. అని యడిగినమాకాజునకు విప్రుం డిట్లనియె. 158

తే. కావవచ్చినఫలములు కర్మమూల,ము లగుటఁ జేసి సంసారములను జిత్త
మెపుడువర్తించుచుండఁగా నెఱుఁగలేవు,తత్త్వయోగంబుమిగులనిత్యంబటంచు.

వ. మఱియు నీవసుంధర నున్నచరణాంబులకు నెక్కుడు జంఘ లామీఁద జానువు
లాపాడవున నూరువు లందులకు నుపరిప్రదేశంబున మధ్యం బటమీఁద నుర
మందులకు నెక్కున కంఠం బటమీఁద స్కంధం బందుల దారు వాదారువున
శిబిక శిబికయందు రాజ ననియెడియభిమానంబు గలిగి నీవున్నవాఁడవిట్టిశోచ్య
లై కష్టదశం బొందినజనుల దయలేఁ నిగ్రహించి నీవు ప్రజాపాలనంబు సేయు
చున్నవాఁడ ననుగర్వంబున మావంటిమహాత్ములసభలలోనం బూజ్యండవుగా
కయున్నవాఁడ వీస్థావరజంగమంబులకు నివాసస్థానంబు వసుంధర యైనచంద
మున సత్క్రియలచేత నెఱుఁగం దగినజగత్కారణం బైనతత్త్వంబు నెఱింగిం
చెదఁ బరమాణుసముదయం బీధరిత్రి యైనచందంబున నవిద్యామనంబులచేతం
గల్పితం బయినకృశస్థూలబృహదణుసదసజ్జీవాజీవద్రవ్యస్వభావాశేయ కాలనా

మబుద్ధిరూపం బైనమాయచే జగత్తు రెండవది యై కల్పింపంబడియె బాహ్యాభ్యంతరంబులం గలిగి స్వప్రకాశంబై భగవచ్ఛబ్దవాచ్యంబును విశుద్ధంబును బరమార్థంబును జ్ఞానరూపంబును నైనబ్రహ్మం బొకటియ సత్యంబు జగత్తసత్యంబగు నని పలికి మఱియును. 160

సీ. ధరలోన బ్రహ్మంబుఁ దపమున దానంబులను గృహధర్మంబులను జలాగ్ని
సోమసూర్యులచేత శ్రుతులచే నైనను బరమభాగవతులపాదసేవఁ
బొందినమాడ్కిని బొందంగ రాదని పలుకుదు రార్యులుఁ బరమమునులు
ఘనతపోబాహ్యసౌఖ్యములకు విముఖులు నై పుణ్యులు హరిగుణానువాద

తే. మోక్షితాత్తులు నగుబుధపాదసేవ, ననుదినంబును జేసిన నంతమాఁద
మోక్షమార్గంబునకును బద్ధాంజునందుఁ, బట్టుపడియుండు నెప్పుడుఁ బరఁగబుద్ధి.

వ. నరేంద్రా యేను బూర్వంబున భరతుం డనురాజను సర్వసంగపరిత్యాగంబు సేసి భగవదారాధనంబు సేయుచు మృగంబుతోడిస్నేహంబుకతన మృగంబ నై పుట్టియు నందును హరిభక్తి దప్ప కుండినకతంబున నిప్పుడు మనుష్యుండ నై మనుష్యసంసర్గంబును బాసి యేకాకి నై చరియించు చున్నవాఁడ నరుండు వృద్ధసంసేవం జేసి సంసారమోహంబును బాసి హరిధ్యానకథలచే లబ్ధజ్ఞానుండై పుండరీకాక్షునిం బూజించుచుం బరలోకంబునుం బొందు నని పలికి విప్రేంద్రు మఱీకు ని ట్లనియె. 162

సీ. ధరణిశ మాయచేతను దాఁటఁగా రానిపదమునఁ బెట్టంగబడ్డజీవుఁ
డెలమిమై గుణకర్మములఁ జేయుచును లాభ మాశించి తిరుగుజేహరిమాఁడ్కి
ఫల మపేక్షించుచుఁ బాయక జీవ్రంపు సంసారగహనఁంచాటి యగుచు
ననవరతమి నుంపు నామహాననమంపుఁ గామలోభాదితస్కరులు గూడి

తే. ధరణి విజితేంద్రియుఁడుగానినరునిఁబట్టి, ధర్మ మనియెడియామమాధనమునెల్ల
నపసి గొనిపోవుచుంపుదు గనుదినంబుఁ, గాన సంసారవంపు నాకాంక్షవలదు.

క. అరయఁగ సంసారాటవిఁ, దరలక యాపుత్రమిత్రదారాదు లం
బరఁగుచు నుండెడుమృగములు, పరువడి నరబస్తములను భక్షించు వడిన్. 164

తరలము. మలసి సంపృతిఘోరకాననమంపిరంబుల నెల్లచోఁ
జెలఁగి గుల్మలతాతృణాదులచేత గహ్వర మైనని
శ్చలసికుంజములందు దుర్జనసంజ్ఞలం గలమట్టుకం
బులనిరోధము దన్ను సోఁకినఁ బొందుచుండు విపద్దశన్. 165

ఆ. మఱియు నీగృహస్థమార్గంబునం దెల్ల, విషయములకు బొంచి శిశ్వమెల్లఁ
గడఁకతోడ నిట్లు గంధర్వనగరంబుఁ, గాఁ దలంచి మిగుల మోదమందు 166

ఆ. మఱచి కాననమునఁ గొఱవిదయ్యముఁగాంచి, యగ్నిఁగోరివెంటనరుగుమాడ్కిఁ
గాంచనంబు గోరి కలవారియిండ్లపం, చలను దిరుగు నరుఁడు చలనమంది. 167

ఆ. బహుకుటుంబియగుచు బహుధనాపేక్షచే, నెండమావులంగనియేఁగుమృగము
కరణిఁ బ్రేమఁజేసి పరువులు వాఱుచు, నొక్కచోట నిలువకుండు నెపుడు.

ఆ. మఱియు నొక్కచోట మత్తుఁడై పవనర, జోహళాతుఁ డగుచుఁ జూపుదప్పి
దిక్కులుంగ కొంఘదిశ కేఁగుపురుషుని, కరణిఁ దిరుగు నరుఁడు నరవరేణ్య

వ. మఱియు నొక్కచోట నులూకధ్వన్లీస్వనంబులతోడ సమానంబు లయినశత్రు
రాజితిరస్కారంబులకు దుఃఖపడుచు నొక్కచోట క్షుత్తార్దితుండై యపుణ్య
ఫలవృక్షంబుల నాశించుమాడ్కిఁ బాపకర్ములు ద్రవ్యహీనులు నగువారి నాశ్ర
యించుచు నొక్కయెడం బిపాసాతురుం డై జలహీనం బయిననదికిఁ జనినరీతి
నిహపరదూరు లైనపాషండుల సేవించుచు మఱియు నొక్కప్రదేశంబునందగ్ని
చేతం దప్తుం డయినవాఁడుదావాగ్నిం జేరి వ్యర్థ నొందురీతి నన్యార్థి యగుచు
దాయాదులం జేరి దుఃఖించుచు మఱియు నొక్కచోటఁ బరబాధంజేసి మున్ను
కానక రాజ్యాభిలాషం బ్రాణసఖు లైనపితృపుత్రభ్రాతృజ్యేష్ఠులనైనను వధి
యించుచు మఱియు శూరులచేతం గొట్టునడి సర్వధనంబును బోనాడి చింతా
పరవశుండై దుఃఖించుచు నున్నంత గంధర్వనగరప్రాయం బైనసంసారసుఖంబు
ననుభవించి మోదించుచు మఱియును నగారోహణంబు సేయు నరుండు
గంటకపాషాణాదులవలనం బాదపీడితుం డగుచు దుఃఖించుచందంబున
గృహాశ్రమోచితమహానుష్ఠానంబునకు నుపక్రమించి వ్యసనకంటకశర్కరా
పీడితుం డైదుఃఖించుచు నొక్కచోట జఠరాగ్ని పీడితుం డై కుటుంబంబు
మీఁద నాగ్రహించుచు వనంబున నజగరగృహీతుం డై నిగీర్ణుం డైనచందం
బున రాత్రిగృహాటవియందు నిద్రాపరవశుం డై యెఱుంగక వర్తించుచు మఱి
యును వనంబునఁ దృణచ్ఛన్నకూపపతితుం డగుచు సర్పదష్టుం డైనతెఱంగున
సంసారియై దుర్జనులచేత వ్యథితహృదయుం డగుచు నంధుం డై యజ్ఞానాంధ
కూపంబునం బడుచు నొక్కయెడ జుంటితేనియకు నై మక్షికాబాధ నత్యంత
దుఃఖితుం డయినమాడ్కిని సంసారకాముం డై పరదారద్రవ్యాభిలాషి
యగుచు భూపాలకులచేత నైనను గృహపతిచేత నైన దాడితుం డయి
నరకంబునం బడుచు యావనంబున సంపాదించినద్రవ్యంబులు పరులచేతం
బోనాడినవిధంబున శీతవాతాద్యనేకప్రయాసలబ్ధం బైనధనంబు వోనాడి
సంసారియతిచింతాక్రాంతుండైయుండు మఱియును వనంబునలుబ్ధకులు సంస్పృష్టం
బయినయల్పామిషంబునకు ననోన్యవైషమ్యంబునం గలహించినవిధంబున
సంసృష్టవ్యవహారి యై యల్పద్రవ్యంబులకుం బోరాడు చుండు నని భూపాలు
నకు విప్రుండు సంసారాటవితెఱుం గెఱిఁగించి వెండియు ని ట్లనియె. 170

ఆ. ఆల్పధనుఁడు విశ్రమాస్థానములఁ దృష్టిఁ, బొంద కొరులధనముఁ బొందఁగోరి
యరిగి వారివలన నవమానములఁబొంది, యధిక మైనదుఃఖ మనుభవించు. 171

ఆ. అంతఁ గొంద ఱల్ల ననోన్యవిత్తాది, వినిమయమునఁ గడుఁ బ్రవృద్ధమైన
వైరములను బొంది పోరాట మొందదు, రాత్మచింత లేక యనుదినంబు. 172

సీ. సంసారమార్గసంచారుఁడై యధికప్రయాసంబునన గూర్చునర్థములను
విహరించుచును గొంద ఱిహలోకఫలములఁ గోరుచు మోక్షంబు గోర కంతఁ
జెడిపోవుచుఁదు రెప్పుడు గాని యందుకుఁ గడపటియోగంబుఁ గానలేరు
మానవంతులు నసమానశౌర్యులు నగువారు మిక్కిలి యైనవైరబుద్ధి

తే. నాహవంబున మడియుదు రంతెకాని, మోక్షమార్గంబు గానరు మూఢవృత్తి
ననుచు సంసారగహనవిహారమెల్లఁ, దెలిపి బ్రహ్మజ్ఞ నినయె ధాత్రీసురుండు.

వ. మఱియుం గాలచక్రనియంత్రితుం డైనచక్రాయుధుఁ డంగొల్వక కాకగృధ్రబక
సమానులైనపాషండులతోడిసఖ్యంబునం జేసి వారలచేత వంచితుం డై బ్రా
హ్మణకులంబునం జేసి శ్రౌతస్మార్తకర్మానుష్ఠానపరుం డై విషయసుఖంబులందుఁ
దగులువడి కాలంబుతుద నెఱుంగక వృకోంబులుంబోలె నైహికార్థంబుల
యందుఁ దృష్ణ గలిగి మైథుననిమిత్తంబు సుతదారాదులయందు స్నేహంబు
సేయుచుఁ బథికుండు మాతంగంబులయందు భయంబున దీర్ఘనిమ్నకూపంబు
నం బడినతెఱంగున సంసారమృత్యుగజభయంబున గిరికందరప్రాయం బయిన
యజ్ఞానతమంబునం బడుంగావున మాయచేత సంసారమార్గంబై నరాజభావంబు
విడిచి సర్వభూతమైత్రి గలిగి జితేంద్రియుండ వైజ్ఞానాసిచే మార్గంబు కడ
పలగను మని పలికిన భూపాలుం డిట్లనియె. 174

క. అక్కట మానుషజన్మము, పెక్కువయై యుండు నెపుడ భేదమతిం బెం
పెక్కినయోగిసమాగమ, మక్కజమునఁ గలిగెనేని నిఖలాత్ములకున్. 175

క. ధరణీసురవర నీశ్రీ, చరణాంబుజయుగళరేణుసంస్పర్శను నా
దురితంబు లడఁచె నింతట, హరిభక్తియు నంతకంత కధికం బయ్యెన్. 176

వ. మఱియు విప్రవరులయందు యోగేశ్వరు లవధూతవేషంబునం జరియించు
చుందురు గావున విఘ్నులు పిన్న పెద్దల లనక యందఱకు నమస్కారం బని స్తుతి
యించిన నాయోగేశ్వరుండును సింధుపతికిఁ గరుణాన్వితుం డగుచుఁ దత్త్వజ్ఞా
నంబుపదేశించి యారాజుచేత వందితచరణుం డై పూర్ణార్ణవంబుసుంబోలె
సంపూర్ణకరుణారసపూరపూరితస్వాంతుం డై వసుంధరం జరియించు చుండె
సింధుభూపతియును సుజనసమాగమంబున లబ్ధతత్త్వజ్ఞానం డయి దేహాత్మ
భ్రమంబాసె నని పలికిన శుకయోగీంద్రునకుం బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె.

చ. అరయఁగ మత్కీకంబు వినతాత్మజుఁ గూడఁగ లేనిరీతి యీ
భరతునిసచ్చరిత్రములు ప్రస్తుతి సేయఁగ నీవసుంధరఁ
నరపతు లెల్ల నోపరు మనంబున నైనను నెంచ నింక నా
భరతునిపుణ్యవర్తనముఁ బ్రస్తుతి సేయఁగ నాకు శక్యమే. 178

వ. నరేంద్రా భరతుండు సుతదారరాజ్యాదులను బూర్వకాలంబునంద విడిచి భగవత్పరుం డగుచు యజ్ఞరూపంబును ధర్మస్వరూపంబును సాంఖ్యయోగం బును బ్రకృతిపురుషస్వరూపంబును నైనవారాయణునకు నమస్కారం బనుచు మృగరూపంబును బాసె నట్టిభరతునిచరిత్రం బెవ్వరు సెప్పిన నెవ్వరు వినిన నట్టివారలఁ బుండరీకాక్షుండు రక్షించు నాయురభివృద్ధి యగు ధనధాన్య సమృద్ధియు నగు చుండ స్వర్గోపభోగంబులం బొందుదు రని. 179

మ. నరదేవాసురయక్షరాక్షసమునీంద్రస్తుత్య దివ్యాంబరా
భరణాలంకృత భక్తవత్సల కృపాపారీణ వైకుంఠమం
దిర బృందావనభాసురప్రియ ధరిత్రీనాథ గోవింద శ్రీ
కర పుణ్యాకర వాసుదేవ త్రిజగత్కల్యాణ గోపాలకా. 180

క. పరమపదవాస దుష్కృత, హర కరుణాకర మహోత్స హాతదితిసుత భా
సురగోపికామనోహర, సరసిజదళనేత్ర భక్తజననుత గాత్రా. 181

మాలిని —

సరసహృదయవాసా చారులక్ష్మీవిలాసా
భరితశుభచరిత్రా భాస్కరాబ్జారినేత్రా
నిరుపమఘనగాత్రా నిర్మలజ్ఞానపాత్రా
గురుతరభవదూరా గోపికాచిత్తచోరా. 182

గద్యము. ఇది సకలసుకవిజనానందకర బొప్పనామాత్యపుత్ర గంగనార్యప్రణీత మైనశ్రీమహాభాగవతపురాణంబునందుఁ బ్రియవ్రతనిసుజ్ఞానదీక్షయు బ్రహ్మ దర్శనంబును నాగ్నీధ్రాదులజన్మంబును నుత్తమతామసరైవతులజన్మంబును బ్రియవ్రతుండు వనంబునకుం జనుటయు నాగ్నీధ్రుం డప్సరసం బరిగ్రహిం చుటయు వర్షాధిపతులజన్మంబును నాగ్నీధ్రుండు వనంబునకుం జనుటయును నాభిప్రముఖుల రాజ్యంబును నాభియజ్ఞంబును ఋషభునిజన్మంబును ఋషభుని రాజ్యాభిషేకంబును భరతునిజన్మంబును ఋషభుండు దపంబునకుఁ జనుచు సుతులకు నతులజ్ఞానం బుపదేశించుటయు భరతునిపట్టాభిషేకంబును భర తుండు వనంబునకుఁ జనుటయు భరతుండు హరిణపోతంబునందలిప్రీతిం జేసి హరిణగర్భంబున జనియించుటయు మరల విప్రసుతుండై జనియించుటయు విప్రుండు చండికాగృహంబున బ్రదికి వచ్చుటయు సింధుపతివిప్రసంవాదంబును ననుకథలు గలపంచమస్కంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ ర స్తు

శ్రీకృష్ణాయ నమః.



శ్రీమదాంధ్ర భాగవతము.

పంచమస్కంధము, ద్వితీయాశ్వాసము

కాంతాహృదయప్రియ
లోకాలోకప్రచారలోకేశ్వర సు
శ్లోక భవభయనివార
గోకులమందార నందగోపకుమారా. 1

వ. సకలపురాణార్థజ్ఞానవిఖ్యాతుం డయినసూతుం డిట్లనియె. 2

క. మునులార బాదరాయణి, యనఘాత్మకుఁ డైనయుత్తరాత్మజునకు స
ద్వినయోక్తి భరతుచరితము, వినిపించుచు మతీయు నిట్లు వినిపించెఁ దగన్.

ఆ. పార్థివేంద్ర యట్లు భరతాత్మజుం డైన, సుమతి ధర్మవర్తనమునఁ దిరుగ
నది యెఱింగి దుష్టు లైనపాషండులు, దమమతంబు మిగులఁ దలఁచి పొగడి 4

క. ధరణీవల్లభ నిన్నును, నిరతంబును బుద్ధదేవునిం గొలిచినయా
తెఱఁగునఁ గొలిచెదమని భా,సుమతి బోధించి రఘుకు సుమతిం బ్రీతిన్. 5

వ. ఇట్లు పాషండబోధితుం డైనసుమతి ధ్రువసేనయందు దేవతాజిత్తనుపుత్రుండు జనించె వానికి దేవద్యుమ్నుం డనుసత్పుత్రుం డాసురియం దుదయించె నమ్మహత్తునకు ధేనుమతియందుఁ బరమేష్ఠి జనియించె నతనికి సువర్చలయందుఁ బ్రతిహర్తయు దమవాఁడు సుతుం డయ్యె నప్పరమపురుషుండు సకలజనులకు బ్రహ్మోపదేశంబు సేసి తాను శుద్ధాత్ముం డై హరిస్మరణ సేయుచు యజ్ఞకరణనిపుణులగు ప్రతిహర్త ప్రస్తోత యుద్గాత యనుసత్పుత్రులం గాంచె నాప్రతిహర్తకు స్తుతియందు వోమభూమనామకపుత్రద్వయం బుత్పన్నం బయ్యె నందు భూమునకు ఋషికుల్యయందు నుద్గీథుం డనుసుతుండు జనియించె నతనికి దేవకుల్యయందుఁ బ్రస్తోత గలిగె నాప్రస్తోతకు వరరుత్సయందు విభుం డను తనయుం డుద్భవించె నతనికి భారతియందుఁ బృథుషేణుం డుదయించె నతనికి నాకూతియందు నక్తుం డు గలిగె నానక్తునకు రాజర్షిశ్రేష్ఠుం డగుగయుం డను మహాకీర్తిసంపన్నుం డుదయించె. 6

వ. అట్టిగయునివలన నఖిలజీవులఁ బ్రోవఁ, దలఁచి సాత్త్వికప్రధాన మయిన
యట్టిమేను దాల్చి యాత్మతత్త్వజ్ఞానుఁ, డగుచు నుండె హరి నిజాంశమునను.

వ. ఇట్టిమహానీయసుగుణాకరుం డగుగయునిగాథానువర్ణనంబు పురావిదు లగు
మహాత్ములచే నీతెఱంగున నుతింపంబడు చున్నది సావధానమనస్కుండ వై
యాలకింపు మని యిట్లనియె. 9

సీ. ధర్మమార్గంబున ధారుణీజనులను బ్రేమతోఁ బోషణప్రేషణోప
లాలనశాసనలక్షణాదులచేతఁ బోషించుచును యజములను యజ
పురుషు నీశ్వరుఁ జిత్తమున నిల్పి సేవించి స్వాంతమం దున్నయీశ్వరునిఁ గాంచి
యఖిలజీవతతికి నానంద మొసఁగుచు నిరభిమానతమెయి ధరణి నేలె

ఆ. సత్యకుండు మిగులు సత్సేనయందును, ధర్మకుండు యజ్ఞకర్మమందు
గయుఁడు వసుధలోనఁ గంజాక్షుఁడే కాని,మానవుండు గాఁడు మానవేంద్ర.

వ. అట్టిమహాపురుషగుణగణపరిపూర్ణుం డగుగయునికి దక్షకన్యక లగు శ్రద్ధామై
త్రీదయాదులు దమయంతన వచ్చి కోరిక లొసంగ నతనిప్రజలకు వసుంధర
కామధేను వై పిదుక వేదంబులు సకలకామంబుల నిచ్చు చుండ సంగరంబున
భంగంబు నొందనరాజు లప్పనంబు లొప్పనంబు సేయ విప్రులు ధర్మం బాఅవ
పాలు పంచి యిడ నిరంతరసోమపానంబును శ్రద్ధాభక్తియోగంబులుఁగలిగి
యెవర్చుయజ్ఞంబుల నింద్రాదిదేవతలు దృప్తులైయజ్ఞఫలంబుల నొసంగ బ్రహ్మాది
తృణగుల్మలతాపర్యంతంబు సకలలోకంబులవారినిం దృప్తిం బొందించుచు
శ్రీహరిం దృప్తిఁ బొందఁ జేయుచు గయుండు పెక్కుకాలంబు రాజ్యంబు సేసె
నట్టిగయునికి జయంతియందుఁ జిత్రరథస్వాత్యసరోధను లనుముప్పురు గొడు
కులు పుట్టిరి నాచిత్రరథునికి నూర్ణయందు సమ్రాట్టును వానికి నుత్కళ
యందు మరీచియు నామేటికి బిందుమతియందు బిందుమంతుండును నాబిందు
మంతునకు సరఘుయందు మధువును మధువునకు సునసయనుదానియందు
వీరవ్రతుండును నావీరవ్రతునకు భోజయందు మన్యుప్రమన్యువు లనునిరువు
రును నందు మన్యువునకు సత్యయందు భువనుండును నతనికి దోషయందుఁ
ద్వష్టయు నాత్వష్టకు విరోచనయందు విరజుం డనువాఁడును జనియించి రంత
విషూచియందు. 10

క ఆవిరజున కుదయించిరి, భూవినుత జితారిలోకపుత్రశతంబుల్
ఆవల నొకకన్యకయును, నావేళ సమస్తజనులు హర్షం బందన్. 11

క. ఘనుఁడు ప్రియవ్రతువంశం, బునకుం దుద యై విరజుఁడు భూపతివంశం
బును దా నలంకరించెను, వినుమింద్రావరజుఁ డయినవిష్ణునిమాడ్కిన్. 12

క. అని పలికిన శుకయోగిం, గనుఁగొని యభిమన్యుసుతుఁడు గడుమోదముతో
వనజదళాతునిమహిమలు, విని సంతస మంది యనియె వేడుక మతియున్. 13

వ. మునీంద్రా సూర్యరశ్మి యెందాఁకం బ్రవర్తిల్లు నక్షత్రయుక్తం బైనచంద్రకిర
ణంబు లెంతమేరఁ దిరుగు నంతదూరంబు ప్రియవ్రతునిరథనేమిఘట్టనలచేతస ప్త
ద్వీపంబులును సప్తసముద్రంబులు నయ్యె నని పలికితి వాద్వీపసముద్రంబుల
పరిమాణంబులు సవిస్తరంబులుగా నెఱిఁగింపుము గుణమయంబును స్థూలరూ
పంబును నయినశ్రీహరిశరీరం బగునీలోకంబునందు నిలిపినచిత్తం బగుణంబును
సూక్ష్మంబును నాత్మజ్యోతియు బ్రహ్మంబును నైనవాసుదేవునియందు నిల్పిం
గావున ద్వీపవర్షాదివిస్తారంబు వినిపింపు మసిన శుకయోగీంద్రుం డి ట్లనియె. 14

క. ధరణీవల్లభ వినుఁ శ్రీ, హరిమాయాగుణవిభూతు లగుజలనిధులుం
బరఁగినదీవులు వర్షము, లరయంగాఁ గొలఁది వెట్ట నలవియె జగతిక్. 15

ఆ. తెలిసినంత నేను దెలిపెద సంక్షేప,మునను జిత్తగించి వినుము దెలియ
ననుచుఁ జెప్పఁదొడఁగె నభిమన్యుసుతునకు, నింపుగాను శుకమునీంద్రుఁ డిట్లు.

శుకయోగి యుపదేశరూపమునఁ దెల్పుభూగోళనిర్ణయము

వ. నరేంద్రా జంబూద్వీపంబు భూపద్మంబునకు మధ్యప్రదేశంబున లక్షయోజనం
బులవెడల్పు నంతియనిడుపునుం గలిగి కమలపత్రంబుసుంబోలె వర్తులాకారం
బయి నవసహస్రయోజనపరిమితాయామంబు గలనవవర్షంబులు నష్టమర్యా
దాగిరులునుం గలిగి విభక్తం బయి యుండు నందు మధ్యవర్షం బిలావృతవర్షం
బగు నందు మధ్యమప్రదేశంబున సువర్ణమయం బయి. 17

క. భూపద్మమునకు మేరువు, దీపించుచుఁ గర్ణికాకృతిని బెం పగుచుం
బ్రాపై కులగిరిరాజు గఁ, జూపట్టును సురగణాళి చోద్యం బుదన్. 18

సీ. మఱియును నామేరుగిరి లక్షయోజనోన్నత మగుచుండి యానడిమిదళము
విదిత మై పదియాఱువేలయోజనములు నంతియ పాఁతు నై యతిశయిల్లు
నామూఁడ విస్తార మరయ ముప్పదిరెండువేలయోజనముల వెలసి యుండు
నాగిరి కుత్తరంబందు నీలశ్వేతశృంగపర్వతములు నింగి ముట్టి

ఆ. యుండు రెండువేలయోజనంబులదాఁక, బఱపు గలిగి పూర్వపశ్చిమాయ
తంబు దక్షిణోత్తరంబును విస్తార, మగుచు మిగుల రమ్య మై నరేంద్ర. 19

వ. ఇట్లు పూర్వపశ్చిమంబులు లవణసాగరాంతంబు లై యున్నసీమాపర్వతంబుల
యందు నీలశ్వేతశృంగవత్పర్వతంబులు నిడివిని యథాక్రమంబుగ దశమాంశ
న్యూనప్రమాణయోజనంబులు గలవిగా నుండు వీనిమధ్యప్రదేశంబున రమ్యక
హిరణ్మయకురువర్షంబులు లనునామంబులు గలవర్షంబు లుండు వానివిస్తారం
బులు నవసహస్రయోజనంబులు గలిగి లవణసముద్రాంతంబు లై క్రమంబున
నీలాదిపర్వతదీర్ఘపరిమాణంబుల నుండు నిలావృతవర్షంబునకు దక్షిణంబున
నిషధహేమకూటహిమవత్పర్వతంబు లనుసీమాపర్వతంబులును బూర్వపశ్చిమం
బులు నిడుపును దక్షిణోత్తరంబులు విశాలంబును నగుచు నానీలాదిపర్వతంబుల

తీరున నుండు నాగిరులమధ్యప్రదేశంబున హరివర్ష కింపురుషవర్ష భారతవర్ష
బు లనునామంబులు గలవర్షంబు లుండు నాయిలావృతవర్షంబునకుఁ బశ్చిమం
బున మాల్యవత్పర్వతంబును బూర్వభాగంబున గంధమాదనంబును సీమాపర్వ
తంబులు పూర్వపశ్చిమంబులు నిడుపును దక్షిణోత్తరంబులు విశాలంబును నగు
చు నీలపర్వతనిషధపర్వతంబులం గదిసి ద్విసహస్ర యోజనంబులవిస్తారంబై యుం
డు మాల్యవత్పర్వతంబు పశ్చిమసముద్రాంతంబై కేతుమాలవర్షంబును గంధమా
దనపర్వతంబునకుఁ బూర్వభాగంబున సనుద్రాంతంబగుచు భద్రాశ్వవర్షంబును
మేరువునకుం దూర్పున మందరపర్వతంబును దక్షిణంబున మేరుమందరపర్వ
తంబులును బడమటిపార్శ్వంబులను త్తరమునం గుముదపర్వతంబులు ననునామం
బులుగలిగి యయుత యోజనోన్నతంబు లయి మేరునగం బనువధ్యోన్నత
మేధిస్తంభంబునకుం జతుర్ముఖంబుల హ్రాస్వస్తంభములుం బోలె నుండు నాచతు
స్తనంభంబులయందును బర్వతశిఖరంబుల వెలుఁగొందుకేతువులునుంబోలెఁ
జూతజంబూకదంబన్యగ్రోధంబు లనువృక్షరాజంబులు గ్రమంబున నొండొంటికి
నేకాదశశత యోజనాయతంబును శత యోజనవిస్తారంబును గలిగియుండు
మఱియు నాపర్వతశిఖరంబులం గ్రమంబునం బయోమధ్వికురసమృష్టజలంబులు
గలిగి శత యోజనవిస్తారంబు లయినసరోవరంబులు దేజరిల్లు నందు సుస్నాతు
లగువారలకు నయోగైశ్వర్యంబులు స్వభావంబునం గలుగు మఱియు నందన
చైత్రరథవైభ్రాజసర్వతోభద్రంబు లనునామంబులు గలదేవోద్యానంబు
లాపర్వతశిఖరంబుల వెలుఁగొందు చుండు నందు దేవతాగణంబులు దేవాంగ
నలం గూడి గంధర్వులగీతనృత్యంబులు గనుంగొనుచు విహరింతు రంత. 20

ఉ. మందరపర్వతంబుతుది మామిడిపం డ్లమృతోపమాన మై
మందరశైలశృంగసుసమానము లై గిరిమీఁద వ్రాల మా
కందఫలామృతంబు గలఁగంబడి జాఱి మహాప్రవాహ మై
యం దరుణోదనామముల నద్భుత మై విలసిల్లు నెంతయున్. 21

చ. కడుమధురంబుగ సురభిగంధముచే నరుణప్రకాశత
వడిగొని మందరాచలము వ్రంతలచెంతల జాఱి యంతలోఁ
దొడితొడి నాయిలావృతముఁ ద్రోచుచు వింతగఁ బూర్వవాహి యై
యడరుఁ దరంగసంతతుల నందఱి నచ్చటఁ జేయు ధన్యులన్. 22

ఆ. ఆనదీజలంబు లాడిన యచ్చటి, యంబికానుచరులయంగగంధ
మంది పవనుఁ డంత మనుజేశ పదియోజ, నములు సుట్టు: బరిమళముల నింపు.

ఆ. మేరుమందరములమీఁద జంబూఫలం, బులు మహాగజోపములుగ వ్రాలి
యవిసి యంతఁ దద్రసామృతం బల్లన, యమ్మహానగంబుసందుఁ బొడమి. 24

క. అనుపమ మగుజంబూనది, యనుపేరను వెలసి లీల నరుగుచు నంతన్

ఘనత నిశావృతవర్షము, పనుపడఁ దడపుచును ధరణిఁ బ్రవహించుఁ దగన్.

ఉ. ఆనవినీటఁ దోఁగి పకనై యటు మృత్తనిలార్కసంగతిం
బూని కడుఁ బాకమునఁ బొందుచు శుద్ధసువర్ణజాతిజాం
బూనదనామ మొంది సురముఖ్యుల కెల్లను భూషణార్హమై
మానుగ వన్నె మించి కడు మంచిదియై విలసిల్లు నెంతయున్. 26

వ. మఱియు సుపార్శ్వనగాగ్రంబునందుఁ బంచవ్యామపరీణాహబంధురంబు లగు నైదుమధుధారాప్రవాహంబులు పంచముఖంబులు వెడలి సుపార్శ్వనగశృంగం బులం బడి యిలావృతవర్షంబుపశ్చిమభాగంబుఁ దడపుచుం బ్రవహించు నా తేనియ ననుభవించువారలముఖమారుతసుగంధంబు శతయోజనపర్యంతంబుఁ బరిమళించు.

సీ. కుముదపర్వతశిఖాగ్రమున నుత్పన్నమై కనుపట్టువటతరుస్కంధమునను
నుదయించు నట్టిపయోఘధిఘృతమధుగుడవిశిష్టాన్నంబు లుడుగ కెపుడు
నంబరశయ్యాసనాభరణాదివస్తువులఁ గోరికలు దీర్చుచును గుముద
పర్వతాగ్రంబునఁ బడి యిలావృతవర్షమునజనులకు నెల్లభోగ్యములను
ఆ. వదల కొసఁగు వారివళిపలితంబులు, దలఁగు దుష్టగంధములును బాయు
మరణభయము మునిమి పొరయ దెన్నఁడును శీ,తోష్ణబాధ సెందకుండు నధిప. 29

ఆ. దేవదానవులును దివ్యమునీంద్ర గం,ధర్వ లాది గాఁగ దగిలి యాశ్ర
యించి యుందు రాగిరీంద్రమూలమునందు, హర్షమంది ఘనవిహారలీల.

వ. నరేంద్రాకురంగ కురర కుసుంభ వైకంకత త్రికూట శిశిర పతంగ రుచక నిషధ శితివాస కపిల శంఖాదు లయినపర్వతంబులు మేరుపర్వతకర్ణికకుఁ గేసరంబు లై పరివేష్టించి యుండు నామేరునగేంద్రంబునకుఁ బూర్వభాగంబున జఠర దేవకూటంబులును బశ్చిమంబునం బవనపారియాత్రంబులు ననుపర్వతంబులు నాలుగు నొండొంటికి దక్షిణోత్తరంబుల నష్టాదశసహస్రయోజనంబులనిడు పును బూర్వపశ్చిమంబుల ద్విసహస్రయోజనంబులవెడల్పును నగుచు దక్షి ణంబునఁ గైలాసకరవీరంబులు నుత్తరంబునఁ ద్రిశృంగమకరంబు లనునామం బులు గలపర్వతంబులు నాలుగును బూర్వపశ్చిమంబుల నష్టాదశసహస్రయోజ నంబులనిడుపును దక్షిణోత్తరంబుల ద్విసహస్రయోజనంబులవెడల్పు నగుచు నగ్నిపురుషునకుం బ్రదక్షిణం బగుచున్న పరిస్తరణంబులచందంబున మేరువు నకుం బ్రదక్షిణంబుగా నష్టనగంబులు నిలిచి యుండు మేరుశిఖరంబున దశ సహస్రయోజనంబులనిడుపు నంతియవిస్తారంబు నగుచు సువర్ణమయం బైన బ్రహ్మపురంబు దేజరిల్లు చుండు నాపట్టణంబునకు నష్టదిక్కులయందును లోక పాలురపురంబు లుండు. 30

క. పరమేష్ఠిపట్టణంబున, హరి మున్ను త్రివిక్రమణము లందఁ సర్వే

శ్వరచరణాగ్రనఖాహతిఁ బరువడి నూర్ధ్వాండ మంతఁ బగిలె నరేంద్రా. 31

వ. ఇట్లు చరణనఖస్పర్శంజేసి భేదింపంబడ్డయూర్ధ్వకటాహవివరంబువలన నంతఁ
ప్రవేశంబు సేయు చున్న బాహ్యజలధార శ్రీహరిపాదస్పర్శం జేయుచుఁ జను
దెంచి సకలలోకంబులదురితంబులు వాపుచు భగవత్పాది యనుపేరం దేజ
రిల్లుచు దీర్ఘకాలంబు స్వర్గంబున విహరించుచు విష్ణుపదంబున నుత్తానపాద
పుత్రుండును బరమభాగవతుండును నైనధ్రువుండు దనకులదేవత యైనశ్రీహరి
పాదోదకంబుఁ బ్రతిదినంబును భక్తియోగంబున నిమీలితనేత్రుండై యానంద
బాష్పంబులఁ రోమాంచితగాత్రుం డై యత్యాదరంబున నేఁడును శిరం
బున ధరియించు చున్నవాఁ డతనికి నధోభాగంబున నుండుమండలాధిపతు
లైనసప్తర్షులును హరిపాదోదకప్రభావంబు నెఱింగి తాము పొందుతపస్సిద్ధి
యాకాశగంగాజలంబుల స్నాతు లగుటయే యని సర్వభూతాంతర్యామి యగు
నీశ్వరునియందు భక్తిసలిపి యితరపదార్థాపేక్షసేయక మోక్షార్థి ముక్తిమా
ర్గంబు బహుమానంబు సేయుతెఱఁగున బహుమానయుక్తంబుగాఁ దమజటా
జూటంబులయందు నేఁడును ధరియించు చుండుదురు. 32

సీ. అంత నసంఖ్యంబు లైనదివ్యవిమానసంకులంబుల సువిశాల మైన
దేవమార్గంబున దిగి వచ్చి చంద్రమండలముఁ దోఁచుచు మేరునగశిఖాగ్ర
మునను నాబ్రహ్మదేవునిపట్టణమునకు వచ్చి యందులఁ జతుర్ద్వారములను
వరుసతో దీర్ఘప్రవాహంబు లగుచును బ్రవహించి యమలప్రభావములను

ఆ. నరుగు లవణసాగరాంతంబులుగ నాల్గు, మోములందు నాల్గునామములను
దన్నుఁ గన్నవారిఁ దనవారిఁ దోఁగిన, వారికెల్ల నమృతవారి యగుచు. 33

వ. ఇట్లు సీత యనుపేర విసుతి నొందినయమ్మహానదీప్రవాహంబు బ్రహ్మసదనపూ
ర్వద్వారంబున వెడలి కేసరాచలయంబుఁ దడుపుచు గంధమాదనాద్రికిం జని
భద్రాశ్వవర్షంబుం బావనంబు సేయుచుఁ బూర్వలవణసాగరంబునం బ్రవే
శించుఁ జతుఃవనుపేరం దేజరిల్లెడుదీర్ఘప్రవాహంబు పశ్చిమద్వారంబున వెడలి
మాల్యవత్పర్వతంబు నుత్తరించి కేతుమాలవర్షంబుం బవిత్రంబు సేయుచుఁ
బశ్చిమలవణార్ణవంబునం గలయు భద్ర యనుపేర వెలుఁగొందినయతులప్ర
వాహం బుత్తరద్వారంబున వెడలి కుముద నీల శ్వేతాఖ్యపర్వతశిఖరంబులం
గ్రమంబునం బ్రవహించుచు శృంగనగరంబునకుం జని మానసోత్తరంబు లగు
నుత్తరకురుభూములఁ బవిత్రంబు సేయుచు నుత్తరలవణసాగరంబుఁ జేరు నలక
నంద యనం బ్రఖ్యాతి గాంచినయమ్మహానదీప్రవాహంబు బ్రహ్మసదనదక్షిణ
ద్వారంబున వెడలి యత్యంతదుర్గమంబు లైనభూధరంబులఁ గడచి హేమ
కూటహిమకూటనగంబుల నుత్తరించి యతివేగంబునఁ గర్మక్షేత్రం బగుభారత
వర్షంబుఁ బావనంబు సేయుచు దక్షిణలవణాంబుధిం గలయు నంత. 34

సీ. జగతిలో మేరు వాదిగఁ బర్వతములకుఁ బుత్రిక లైవట్టిపుణ్యతీర్థ
ములు వేలసంఖ్యలు గలవు జంబూద్వీపమందు భారతవర్ష మరయఁ గర్మ
భూమి దక్కినవర్షముల దివంబుననుండి భువికి వచ్చినవారు పుణ్యశేష
ములు భుజించుచు నుండ్రు భూస్వర్గ మనఁ దగునావర్షముల నుండునట్టివార
ఆ. లయుతసంఖ్యవత్సరాయువు లయుతమా,తంగబలులు దేవతాసమాను
లతులవజ్రదేహు లధికప్రమోదితు, లప్రమత్తు లార్య లనఘు లధిప. 35

వ. మఱియు సుఖానందంబున మోక్షంబు నైనం గైకొనక సకృత్ప్రసూతు లగుచు ననవరతంబును ద్రేతాయుగకాలంబు గలిగి ప్రవర్తింతు రీయష్టవర్ష బులయందు దేవతాగణంబులు దనుభృత్యకర్మంబు లత్యుపచారంబులు సేయు చుండ నెల్ల ఋతువులయందుం గిసలయకుసుమఫలభరితంబు లైనలతాదుల శోభి తంబు లగువనంబులు గలవర్షనిధిగిరిద్రోణులయందును వికచవివిధనవకమలామో దముదిత రాజహంస కలహంసలుగల సరోవరంబులయందును జలకుక్కుట కారండవ సారస చక్రవాకాదివినోదంబులుగలిగి మత్తాళిఝుంకృతిమనోహరంబు లై నానావిధంబు లైనకొలంకులయందును దేవాంగనలకామోద్రేకజంబు లయినవిలాసహాసలీలావలోకనంబులం దివియంబడినమనోదృష్టులు గలిగి విచిత్ర వినోదంబులం దగిలి యిచ్ఛావిహారంబులు సలుపుచుండుదురు. 36

క. ఈనవవర్షంబులయం, దానారాయణు డు వచ్చి యనవరతము లో
కానుగ్రహమునకై సు,జ్ఞానం బీఁ దలఁచి లీలఁ జరియించుఁ దగన్. 37

సీ. వసుధ నిలావృతవర్షాధిపతి యైనపురహరుం డావర్ష మున వనంబు
నందు నుండుటకు నాయంబికాశాపవశంబున నాఁటస్థలములందు
నెవ్వరు వచ్చిన నింతు లై యుందు రావనమందుఁ బార్వతి యనుదినంబు
నంగనాజనసహస్రార్బుదంబులతోడ నసమలోచనుఁ గొల్చు నతులభక్తి
ఆ. నట్టిశివునిఁ గోరి యాయిలావృతవర్ష మునఁ జరించుజనులు మోదమునను
గదిసి తత్ప్రికాశకము లైనమంత్రములఁ బూజసేసి తలఁతు రెపుడు. 38

క. భద్రాశ్వవర్షమందుల, భద్రశ్రవుఁ డనెడిపేరఁ బరఁగుచుఁ దపనీ
యాద్రిసమధైర్యుఁ డగుచు స,ముద్రాంతం బైనజగతిఁ బొలుపుగ నేలున్. 39

క. ఆనరవరునకుఁ బ్రియతముఁ, డైనహయగ్రీవమూర్తి ననవరతంబున్
ధ్యానస్తోత్రజపాను,ష్ఠానాదులఁ బూజ సేసి సజ్జను లంతన్. 40

ఆ. తత్ప్రికాశకృత్ప్రిథానమంత్రార్థసం,సిద్ధిఁ జేసి ముక్తిఁ జెంది రప్పు
డట్టివర్షమందు నాహయగ్రీవునిఁ, దలఁచి, కొలిచి మిగుల ధన్యు లగుచు. 41

సీ. హరివర్షపతి యైనహరి సనిశంబు నందున్నజనులు మహాత్ము లయిన
దైత్యదానవకులోత్తములు ప్రహ్లాదాదివృద్ధులఁ గూడి సంప్రీతితోడ
సుస్నాతు లై భక్తిఁ జూచుచు నుందురు రమ్యదుకూలాంబరములు దాల్చి

తత్పత్రికాశకమంత్రతంత్రజపస్తోత్రపఠన సుధ్యానతత్పరప్రధాన

తే. మైనసత్పూజలను జేసి యచలబుద్ధి, శ్రీనృసింహునిఁ జేరి పూజించి యతని
కరుణ నొందుచు నతులప్రకాశు లగుచు, భుక్తిముక్తులఁగైకొందురుభూపవర్య.

వ. మఱియుఁ గేతుమాలవర్షంబునందు భగవంతుండు శ్రీదేవికి సంతోషంబు
నొసఁగుటకుఁ గామదేవరూపంబున నుండు నమ్మహాపురుషుని యస్త్రతేజఃప్ర
కాశంబునఁ బ్రజాపతిదుహిత లగు రాత్ర్యధిదేవతలగర్భంబులు సంవత్సరాం
తంబున నిర్జీవంబు లై స్రవించు నాకామదేవుండును దనగతి విలాసలీలావిలో
కనసుందరభ్రూమండలసుభగవదనారవిందకాంతులం జేసి శ్రీరమాదేవిని రమిం
పం జేయు భగవన్మాయారూపిణి యగుశ్రీదేవియు బ్రజాపతిపుత్రికలుఁను బుత్రు
లు నైనరాత్రులం బగళ్లుం గూడి కామదేవుని స్తోత్రపఠనపూజాధ్యానాదులం
బూజించు చుండు మఱియును. 43

క. విమలమతిఁ జిత్తగింపుము, రమణీయం బైనవిమలరమ్యక మనువ
ర్షమునకు నధిదేవత దా, నమరంగా మత్స్యరూపుఁ డగుహరి దలఁపన్. 44

ఆ. అట్టివర్షమునకు నధిపతియగు చున్న, మనువు పుత్రపౌత్రమంత్రివరులఁ
గూడి మత్స్యమైనకుంభినీధరుఁ జిత్త, మతులభక్తియుక్తి హత్తఁ గొలుచు. 45

ఆ. తత్పత్రికాశకృత్పత్రిధానమంత్రస్తోత్ర, ములను ధర్మకర్మములను హోమ
ములను జనులు సేసి పుణ్యు లై భుక్తిము,క్తులను బొందు చుందు రెలమితోడ.

క. వినుము హిరణ్మయవర్షం,బునకుం గూర్మావతారమును దాల్చినయా
వనజోదరుఁ డధిదేవత, యనఘుఁడు పితృపతి మహత్తుఁ డర్యముఁడు నృపా .47

క. ఆవర్షమందు నర్యముఁ, డావర్ష జనంబుఁ గూడి హరిఁ జిత్తములో
భావించి సంస్తవంబులు, గావించుచు భుక్తి ముక్తి గాంతురు గడఁకన్. 48

క. ఉత్తరకురుభూములఁ దను, హత్తుకొని వరాహదేవుఁ డధిపతి యైనఁ
సత్తుగ భూపతి యతనిం, జిత్తములో నిలిపి పూజ సేయుచు నుండున్. 49

క. ఆవర్షమందులను బ్రజ, లావిపులవరాహమూర్తి ననవరతంబుఁ
సేవించి కొలిచి సంస్తుతిఁ, గావించుచుఁ గాంతు రంతఁ గైవల్యంబున్. 50

క. అరయఁగ సీతాలక్ష్మణ, పరివృతుఁ డై వచ్చి రామభద్రుఁడు గడిమిం
బరఁగు నధిదేవతగఁ గిం,పురుషమహావర్ష మునకు భూపవరేణ్యా.

ఆ. అట్టిరామభద్రు నంజనీసుతుఁడు గిం,పురుషగణముఁ గూడి పూజ సేసి
తత్పత్రికాశకప్రధానమంత్రస్తోత్ర, పఠనములను దగ నుపాస్తి సేయు. 52

సీ. భారతవర్షాధిపతి యైనబదరికాశ్రమమున నున్ననారాయణుండు
భూనాథ యామహత్తుని నారదాదులు భారతవర్షంబుప్రజలఁ బ్రేమఁ
బాయక చేరి యుపాస్తి సేయుచు సాంఖ్యయోగంబు నుపదేశ ముచితవృత్తి
నిండి యందఱును గృతార్థు లై యట్టినారాయణదేవు నారాధనంబు

ఆ. సేసి యాత్మఁ జాలఁ జింతించి తత్ప్రకా,శకము లయినమంత్రసంస్తవములఁ
బూజ సేసి ముక్తిఁ బొందుచు నుండుదు, రచల మైనభక్తి ననుదినంబు. 53

క. భారతవర్షమునందుల, సారాంశము లైనపుణ్యశైలంబులు గం
భీరప్రవాహములుఁ గల, వారయ నెఱిఁగింతు వాని నవనీనాథా. 54

వ. మలయపర్వతంబును మంగళప్రస్థంబును మైనాకంబును ద్రికూటంబును ఋషభ పర్వతంబును గూటకంబును గోల్లంబును సహ్యపర్వతంబును వేదగిరియును ఋశ్యమూకపర్వతంబును శ్రీశైలంబును వేంకటాద్రియును మహేంద్రంబును వారిధరంబును వింధ్యపర్వతంబును శుక్తిమత్పర్వతంబును ఋక్షగిరియును బారియాత్రంబును ద్రోణపర్వతంబును జిత్రకూటంబును గోవర్ధనాద్రియును రైవతకంబును కుకుంభంబును నీలగిరియును గోకముఖంబును నింద్రకీలంబును రామగిరియును నాదిగాఁ గలపుణ్యపర్వతంబు లనేకంబులు గల వాపర్వతపుత్రిక లైనచంద్రపటయుఁ దామ్రపర్ణియు నవటోదయుఁ గృతమాలయు వైహాయసియుఁ గావేరియు వేణియుఁ బయస్వినియుఁ బయోదయు శర్కరావర్తయుఁ దుంగభద్రయుఁ గృష్ణవేణియు భీమరథియు గోదావరియు నిర్వింధ్యయుఁబయోష్ణియుఁ దాపియు రేవానదియు శిలానదియు సురనదియుఁ జర్మణ్వతియు వేదస్మృతియు ఋషికుల్యయుఁ ద్రిసమయుఁ గౌశికియు మందాకినియు యమునయు సరస్వతియు దృషద్వతియు గోమతియు సరయువును భోగవతియు సుషమయు శతద్రువును జంద్రభాగయు మరుద్వృధయు వితస్తయు నసిక్నియు విశ్వయు ననునీరుహానదులును సింధుశోణంబు లనునదంబులు నిట్టిమహాప్రవాహంబు లీభారతవర్షంబునఁ గల వందు సుస్నాతు లైనమానవులు ముక్తిం జెందుదురు మఱియు నీభారతవర్షంబున జన్మించినపురుషులు శుక్లలోహితకృష్ణవర్ణరూపంబు లగుత్రివిధకర్మంబునం జేసి క్రమంబుగ దేవమనుష్యనరకగతు లనుత్రివిధగతులం బొందుదురు వినుము రాగద్వేషాదిశూన్యుండు నవాఙ్మనసగోచరుండు ననాథారుండు నగుశ్రీవాసుదేవమూర్తియందుఁ జిత్తంబు నిలిపి భక్తియోగంబున నారాధించెడు మహాత్ము లవిద్యాగ్రంథిదహనంబు గావించుటం జేసి పరమభాగవతోత్తములు పొందెడు నుత్తమగతిం జెందుదురు కావున భారతవర్షంబు మిగుల నుత్తమం బని మహాపురుషు లిట్లు స్తుతించు చుండుదురు. 55

ఉ. భారతవర్ష జంతువుల భాగ్యము లే మని చెప్పవచ్చు నీ
భారతవర్షమందు హరి పల్మఱుఁ బుట్టుచు జీవకోటికిఁ
ధీరతతోడఁ దత్త్వ ముపదేశము సేయుచుఁ జెల్మి నేయుచు
న్నారయ బాంధవాకృతిఁ గృతార్థులఁ జేయుచు నుండు నెంతయున్. 56

క. తనజన్మకర్మములనుం, గొనియాడెడివారి కెల్లఁ గోరిన వెల్లం
దనియఁగ నొసఁగుచు మోఁదుం, బనయముఁ గృపసేయుఁ గృష్ణుఁ డవనీనాథా.

వ. ఇట్లు భారతవర్షంబునందులజనంబులకు నెద్దియు నసాధ్యంబు లేదు నారాయణ స్మరణంబు సకలదురితంబుల నడంచుఁ దన్నామస్మరణరహితంబు లైనయజ్ఞతపో దానాదుల దురితంబుల నడంప లేవు బ్రహ్మకల్పాంతంబు బ్రదికెడియితరస్థానం బునం బునర్జన్మభయంబున భీతిల్లుచు నుండుటకన్న భారతవర్షంబునందు తృణ మాత్రంబు మనంబున సర్వసంగపరిత్యాగంబు సేసినపురుషశ్రేష్ఠునకు శ్రీమన్నారాయణపదప్రాప్తి యతిసులభంబుగ సంభవించుఁ గావున నట్టియుత్తమం బగునీభారతవర్షంబె కోరు చుండుదురు వటీయు నెక్కడ వైకుంఠునికథావాస న లేకుండు నేదేశంబున సత్పురుషు లైనపరమభాగవతులు లేకుండుదు రేభూ మిని యజ్ఞేశ్వరునిమహోత్సవంబులు లేక యుండు నది సురేంద్రలోకం బైన నుండఁ దగదు జ్ఞానానుష్ఠానద్రవ్యకలాపంబులచేత మనుష్యజాతిం బొంది తపంబున ముక్తిం బొందకుండెనేని మృగంబులమాడ్కి నతండు దనకుం దానె బంధనంబు నొందుభారతవర్షంబునందుఁ బ్రజలచేత శ్రద్ధాయుక్తంబుగా ననుష్ఠింపంబడినయజ్ఞంబులయందుఁ వేల్పంబడుహవిస్సులను బెక్కునామంబులం బుండరీకాక్షుం డంశ తనమీఁదిభక్తి యధికంబుగాఁ జేయునట్టిభారతవర్షంబు నందలిప్రజలమీఁదం గరుణించి సర్వేశ్వరుం డితరసౌఖ్యంబుల నొసంగుచుం డు జంబూద్వీపంబున సగరాత్మజు లశ్వమేధాశ్వంబు నన్వేషింపం బూని భూ ఖననంబు సేయుటంజేసి స్వర్ణప్రస్థ చంద్రశుక్లావర్తన రమణక మందేహా రుణ పాంచజన్య సింహళ లంకాద్వీపంబు లన నెనిమిదియుపద్వీపంబులు గలిగె.

సీ. లక్షయోజనము ల లవణాబ్ధిపరివృత మగుచు జంబూద్వీప మతిశయిల్లు
విను రెండులక్షలవిస్తృతముగను బ్లక్షద్వీప ముండు నాక్షీరసాగ
రముఁ జుట్టి యందుల రమ్యమై యొప్పెడువృక్షంబు ప్లక్షంబు విదితముగను
దనరు నాద్వీపంబు దరునామమహిమచే మిగులఁ బ్లక్షం బన మించి రహిని

ఆ. నందు సంచరించునట్టివారల కగ్ని, దేవుఁ డమరునాదిదేవతయుగ
నందులోన నాప్రియవ్రతపుత్రుండు, నిద్మజిహ్వుఁ డగు మహీవరుండు. 59

వ. నరేంద్రా యాయిధ్మజిహ్వుం డాప్లక్షద్వీపంబు నేడువర్షంబులుగ విభజించి యందు నావర్షనామధారులుగా నుండుతనపుత్రు లగు శివ యశస్య సుభద్ర శాంతక్షేమాభయామృతు లనియెడునేడుగుర నేడువర్షంబుల కధిపతులంగా వించి తపంబునకుం జనియె నావర్షంబులయందు మణికూట వజ్రకూటేంద్రసేన జ్యోతిష్మద్ధూమ్రవర్ణ హిరణ్యగ్రీవ మేఘుమాలంబు లనునామంబులు గలసప్తకుల పర్వతంబులును నరుణయు సృమణయు నాంగిరసియు సావిత్రియు సుప్రభాత యు బృతంభరయు సత్యంభరయు నన సప్తమహానదులును నానదులయందు సుస్నాతు లగుచు గతపాపు లైనహంస పతంగోర్ధ్వాయన సత్యాంగు లనునా మంబులు గలచాతుర్వర్ణ్యంబును గలిగి యుండు నందుఁ బురుషులు సహస్ర

వత్సరజీవులును దేవతాసములును దృష్టిమాత్రంబునం గ్లమస్వేదాదిరహితం బగునపతోత్కాదనంబు గలవార లగుచు వేదత్రయాత్మకుండును స్వర్గద్వార భూతుండును భగవత్స్వరూపియు నగుసూర్యుని వేదత్రయమ్మున సేవింపుదురు ప్లక్షద్వీప బాదిగా మీఁదటిద్వీపపంచకంబునందలిపురుషులకు నాయురింద్రియ పటుత్వంబులును దేజోబలంబులును దోడనె జనియించు చుండు. 69

క. ప్లక్షద్వీపము ద్విగుణిత, లక్షేక్షురసాబ్ధి సుట్టిరా విలసిల్లు
న్నిక్షురసోదద్విగుణం, బక్షయముగ శాల్మలీమహాద్వీప మిలన్. 61

వ. అందు శాల్మలీవృక్షంబు ప్లక్షాయామం బై తేజరిల్లు నావృక్షరాజంబునకు నధోభాగంబునం బత్త్రిరాజుగా నుండుగరుత్మంతుండు నిలుకడగా వసించు నాశాల్మలీవృక్షంబుపేర నాద్వీపంబు శాల్మలీద్వీపం బని విలసిల్లు నాద్వీప పతి యైనప్రియవ్రతాత్మజుం డగుయజ్ఞబాహువు దనపుత్త్రు లగుసురోచన సౌ మనస్య రమణక దేవబర్హ పారిబ ర్హాప్యాయ నాభిజ్ఞాతు లనియెడు వారిపేర నేడువర్షంబుల నేర్పఱిచి యావర్షంబులయం దేడ్వురఁ గుమారుల నభిషిక్తులం జేసె నావర్షంబులయందు స్వరస శతశృంగ వామదేవ కుముద ముకుంద పుష్పవర్ష శతశ్రుతు లనుపర్వతసప్తకంబును ననుమతియు సినీవాలియు సరస్వ తియుఁ గుహువును రజనియు నందయు రాకయు ననుసప్తమహానదులును గల వందు శ్రుతధర విద్యాధర వసుంధ రేధ్మధర సంజ్ఞ లగునావర్ష పురుషులు భగ వత్స్వరూపుండు వేదమయుండు నాత్మస్వరూపుండు నగుసోముని వేదమంత్రం బులచే నారాధింపుదు రాద్వీపంబు లక్షచతుష్టయపరిమితయోజనవిస్తృతం బయినసురాసముద్రంబుచే నావృతం బై తేజరిల్లు నందు. 61

సీ. భూనాథ యాసురాంభోధికిఁ జుట్టుగా నుండుకుశద్వీప ముర్వీమీఁదఁ
దోరమై తా ద్విచతుర్లక్షయోజనంబులను విస్తార మై పొలుపు మిగుల
నందుఁ గుశస్తంబ మనిశంబు దేవతాకల్పితం బైనట్టికాంతిచేత
దిక్కులు వెలిగించు ద్వీపంబునకుఁ దనపేరను సత్కీర్తి పెంపుసేయు

తే. నట్టిదీవికి నధిపతి యగుప్రియవ్రతతనయుండుహిరణ్యరేతసుఁ డనం ద
నరెడిభూపతి తనసుతనామములను, వర్షములు సేసె నత్యంతహర్షమునను. 63

వ. ఇట్లు హిరణ్యరేతసుండు వసుదాన దృఢరుచి నాభిగుప్త సత్యవ్రత విప్ర వామ దేవు లనునామంబులు గలపుత్త్రులనామంబుల సప్తవర్షంబులం గావించి యా కుమారుల నందు నిలిపి తాను దపంబునకుం జనియె నావర్షంబునందు బభ్రు చతుశ్శృంగ కపిల చిత్రకూట దేవానీ కోర్ధ్వరోమ ద్రవిణంబు లనునామం బులు గలసప్తగిరులును రసకుల్యయు మధుకుల్యయు శ్రుతివిందయు మిత్రవింద యు దేవగర్భయు ఘృతచ్యుతియు మంత్రమాలయు ననుసప్తమహానదులును గల వానదీజలంబులఁ గృతమజ్జను లగుచు భగవంతుం డగుయజ్ఞపురుషునిఁ

గుశలకోవిదాభియు క్తకు లకులనుసంజ్ఞలుగలవరపురుషు లారాధించుచుందురు.

సీ. ఆకుశద్వీపంబు నరికట్టుకొని యుండు నెనిమిదిలక్షలఘనఘృతాబ్ధి
యాఘృతసాగరం బవ్వల పోడశలక్ష యోజనముల లలితమగుచు
నుండుఁ గ్రౌంచద్వీప ముర్వీశ యందు మధ్యప్రదేశంబున నట్టిదీవి
పేరుగాఁ దనపేరఁ బెద్దగాఁ జేసినక్రౌంచాద్రి గల దానగంబు మున్ను

ఆ. షణ్ముఖుండు దివ్యశరమున ఘుననితం,బంబు మాయ నేయఁ బాలవెల్లి
గరిమఁ దడుపుచుండు వరుణుండు రక్షింప, నందు మిగుల భయమునొందకుండె.

వ. నరేంద్రా యాక్రౌంచద్వీపపతి యగుఘృతపృష్ఠుండు దనకుమారులనా పేళ్లుగల
యామోద మధువహా మేఘపృష్ఠ సుదామ ఋషిజ్య లోహితార్ణ వన
స్పతు లనువర్షంబుల కభిషిక్తులం జేసి పరమకల్యాణగుణయుక్తుం డయినశ్రీ
హరిచరణారవిందంబుల సేవించుచుం దపంబునకుం జనియె నావర్షంబులయందు
శుక్ల వర్ధమాన భోజ నోపబర్హా ణానంద నందన సర్వతోభద్రంబు లనుసప్త
సీమాపర్వతంబులును నభయయు నమృతౌఘయు నార్యకయుఁ దీర్థవతియుఁ
దృప్తిరూపయుఁ బవిత్రవతియు శుక్లయు ననుసప్తనదులును గల వందులఁ బవి
త్రోదకంబు లనుభవించుచు గురు ఋషభ ద్రవిణక దేవక సంజ్ఞలు గలిగి వరుణ
దేవుని నుదకాంజలులం బూజించుచున్న చాతుర్వర్ణ్యంబు గలిగియుండు. 66

సీ. జగతీశ వినుము క్రౌంచద్వీపమును జుట్టి యుండు పోడశలక్ష యోజనముల
విస్తార మై పాలవెల్లియందునను శాకద్వీప మతులప్రకాశ మొందు
దండిమై ముప్పదిరెండులక్షల యోజనములవిస్తార మై యవరి యుండు
నందులశాకవృక్షామోద మాద్వీపమును సుగంధంబునఁ బెనఁగఁజేసి

తే. యంతఁ దనపేర దీవి ప్రఖ్యాత మగుటఁ, జేసి యందుల మిగులఁ బ్రసిద్ధికెక్కి
నందు మేధాతిథియుఁ గర్తయగుచునుండెఁ, దవిలి వేఱుకఁదనదునందనులఁజూచి.

వ. మతీయు నాప్రియప్రతపుత్రుం డయినమేధాతిథి దనపుత్రులపేరం గలపురో
జవ మనోజవ పవమాన ధూమ్రానీక చిత్రరథ బహురూప విశ్వాచారంబు
లనుసంజ్ఞలు గలసప్తవర్షంబులయందు వారలకుఁ బట్టంబు గట్టి శ్రీహరిపాద
సేవ సేయుచుఁ దపోవనంబునకుం జనియె నాశాకద్వీపంబునందు నీశానోరు
శృంగ బలభద్ర శతకేసర సహస్రస్రోతో దేవపాల మహానసనామంబులు
గలసీమాగిరులును నన ఘాయు ర్ధోభయస్పృ ష్టఃపరాజిత పంచపరీ సహ
స్రస్రుతి నిజధృతు లనుసప్తనదులును గల వానదీజలంబు లుపయోగించి యచ్చ
టివారలు ప్రాణాయామంబుసేసి విధ్వస్తరజస్తమోగుణు లయి పరమసమాధిని
వాయురూపం బైనభగవంతుని సేవింతురు ఋతవ్రత సత్యవ్రత దానవ్రత
సువ్రత నామంబులు గలచాతుర్వర్ణ్యం బందుఁ గలిగి యుండు. 68

సీ. అట్టిశాకద్వీప మరిట్టి తత్ప్రమాణంబున దధిసముద్రంబు వెలుఁగు

నందుకుఁ బావృతం బయి పుష్కరద్వీప మిలఁ జతుష్షష్టిలక్షలవిశాల
మ్మహాద్వీపమం దయుతకాంచనపత్త్రము లగ్గి కమలగర్భునకు నాస
నం బగుపంకేరుహాం బుండు నాద్వీపమధ్యంబునను నొక్కమానసో త్త
రం బనంగఁ బర్వతం బుండుఁ దనకుఁ బూ,ర్వాపరముల నుండునట్టివర్ష
ములకు రెంటి కట్లునిలిచినమర్యాద, నగ మనంగఁ జాలఁ బొగడ నెగడు. 69

వ. ఇట్లు దనకు లోపలి వెలుపలివర్షంబులు రెంటికి మర్యాదాచలంబునుంబోలె
నున్నమానసో త్తరపర్వతం బయుతయోజనవిస్తారంబును నంతియయూన్నత్యంబు
నుం గలిగి యుండు నానగంబునకు నలుదిక్కులయందు నాలుగులోకపాలుర
పురంబు లుండు నామానసో త్తరపర్వతంబుతుద సూర్యరథచక్రంబు సంవత్స
రాత్మకం బయి యహోరాత్రంబులయందు మేర్పుప్రదక్షిణంబు సేయు నందు
నాపుష్కరద్వీపాధిపతి యగువీతిహోత్రుండు రమణకధాతకనామంబులు గల
పుత్త్రుల నిరువుర వర్షద్వయంబునం దభిషిక్తులం జేసి తాను బూర్వజు లేగిన
తెఱంగున భగవత్కర్మశీలుం డగుచుఁ దపంబునకుం జనియె నంత. 70

క. మనుజేశ్వర యావర్షం, బున నప్పుడు సంచరించుపురుషులు పద్మా
సనునిఁ దగఁ గార్మికారా,ధనసేయుదు రచలబుద్ధితాత్పర్యమునన్. 71

క. ధరణీవల్లభ వినుపు,ష్కర మనుద్వీపమున లేరు చాతుర్వర్ణ్యుల్
పరగఁగ భేదము లేకే, సరసత సము లగుదు రందు సకలజనములున్. 72

వ. మతీయు పుష్కరద్వీపంబు చతుష్షష్టిలక్షయోజనవిస్తారం బై నశుద్ధోదకసము ద్ర
ముద్రితం బగు చుండు నవ్వల లోకాలోకపర్వతం బుండు శుద్ధోదకసముద్ర
లోకాలోకపర్వతంబులనడుమ రెండుకోట్లయోజనవిస్తారం బయిననిర్జనభూమి
దర్పణోదరసమానం బై దేవతావాసయోగ్యంబుగా నుండు నాభూమిం జేరిన
పదార్థంబు మరలఁ బొందఁ నశక్యంబుగా నుండు నటమీఁద లోకాలోకపర్వతం
బెనిమిదికోట్లయోజనంబులు సువర్ణభూమియు సూర్యాదిధ్రువాంతంబు లగు
జ్యోతిర్గణంబులమధ్యంబున నుండుటంజేసి లోకాలోకపర్వతం బనం దగి యుం
డుఁ బంచాశత్కోటియోజనవిస్తృతంబగుభూమండలమానంబునకుఁదురీయాం
శప్రమాణంబు గలయాలోకాలోకపర్వతంబుమీఁద నఖిలజగద్గురు వగుబ్రహ్మ
చేఁ జతుర్దిశలయందు ఋషభపుష్కర చూడ వామ నామపరాజిత సంజ్ఞలు
గలదిగ్గజంబులు నాలుగును లోకరక్షణార్థంబు నిర్మితం బై యుండు మతీయును.

సీ. తనదువిభూతు లై తనరినయాదేవబృందతేజశ్శౌర్యబృంహణార్థ
మై భగవంతుండు నాదిదేవుండును నైనజగద్గురుం డచ్యుతుండు
సరిలేనిధర్మవిజ్ఞానవైరాగ్యాదు లయినవిభూతుల నలరి యున్న
యట్టివిష్వక్సేనుఁ డాదిగాఁ గలుగుపార్షదులతోఁ గూడి ప్రశస్త మైన
తే. నిజపరాయుధదోర్దండనిత్యసత్త్వుఁ, డగుచు నాపర్వతంబుపై నఖిలలోక

రక్షణార్థంబుకల్పపర్యంత మతఁడు, యోగమాయావిరచితుఁ డై యొప్పుచుండు.

వ. ఇట్లు వివిధమంత్రగోపనార్థం బానగాగ్రంబున నున్నభగవంతుండు దక్క లోకాలోకపర్వతంబునకు నవ్వల నొరులకు సంచరింప నశక్యం బయియుండు బ్రహ్మాండంబునకు సూర్యుండు మధ్యగతుండై యుండు నాసూర్యునకు నుభయ పక్షంబులయందు నిరువదేనుకోట్లయోజనపరిమాణంబున నండకటాహం బుండు నట్టిసూర్యునిచేత నాకాశదిక్స్వర్గాపవర్గంబులును నరకంబులును నిర్ణయింపం బడు దేవతిర్యఙ్మనుష్యనాగపక్షితృణగుల్మలతాదిసర్వజీవులకును సూర్యుం డాత్మయగుచు నుండు. 75

క. కర మనురాగంబున నీ, ధరణీమండలముసంవిధానం బెల్ల
న్నెఱిఁగించి నింతియ కా, దెఱిఁగించెద సర్గమాన మెల్ల నరేంద్రా. 76

భగణవిషయము.

ఆ. కమలజాండమధ్యగతుఁ డైనసూర్యుండు, భరిత మైన యాతపంబుచేత
మూఁడులోకములను ముంచి తపింపంగఁ, జేసి కాంతి నొందఁజేయుచుండు.

వ. అట్టి భాస్కరుం డుత్తరాయణ దక్షిణాయన విషువు లనునామంబులు గల మాంద్యతీవ్రసమానగతుల నారోహణావరోహణస్థానంబులయందు దీర్ఘహ్రస్వ సమానంబులుగాఁ జేయు చుండు. 78

ఆ. మేషతులలయందు మిహిరుం డహోరాత్ర,ముందుఁ దిరుగుసరువిహారములను
బరఁగఁగ వృషభాదిపంచమాసముల నొక్కొక్కగడియ రాత్రి దక్కి నడచు.

ఆ. మించి వృశ్చికాదిపంచమాసముల నొ,క్కొక్కగడియ రాత్రి నిక్కి నడచు
దివములందు నెల్ల దిగజాఱు నొక్కొక్క, గడియ నెలకుఁ దత్ప్రకారమునను.

వ. మఱియు నివ్విధంబున దివసంబు లుత్తరాయణదక్షిణాయనంబుల వృద్ధిక్షయం బుల నొంద నొక్కయ రాహోత్రంబున నేకపంచాశదుత్తరనవకోటియోజనం బుల పరిమాణంబు గలమానసోత్తరపర్వతంబున సూర్యరథంబు దిరుగు చుండు నామానసోత్తరపర్వతంబునందుఁ దూర్పున దేవధాని యనునింద్రపురంబును దక్షిణంబున సంయమని యనుయమనగరంబును బశ్చిమంబున నిమ్లోచని యను వరుణపట్టణంబును నుత్తరంబున విభావరి యనుసోమునిపుటభేదనంబును దేజరిల్లు చుండు నాపట్టణంబులయందుఁ నుదయమధ్యాహ్నాస్తమయనిశీథంబు లనియెడు కాలభేదంబులను భూతప్రవృత్తినివృత్తినిమిత్తం బచ్చట జనులకుఁ బుట్టించు చుండుసూర్యుం డెపు డింద్రనగరంబుననుండి గమనించు నదియాదిగాఁ బది యేనుగడియలను రెండుకోట్లముప్పదియేడులక్షలడెబ్బదియైదువేలయోజనంబు లు నడచు నివ్విధంబున నింద్రయమవరుణపురంబులమీఁదఁజంద్రాదిగ్రహనక్ష త్రంబులం గూడి సంచరించుచుఁ బండ్రెండంచులు నాఱుగమ్ములును మూఁడు దొలులుం గలిగి సంవత్సరాత్మకం బయి యేకచక్రం బయినసూర్యరథంబు

ముహూర్తమాత్రంబున ముప్పదినాలుగులక్షలు నెనమన్నూఅయోజనం
బులు సంచరించు. 81

సీ. ఇనురథంబున కున్నయిరు సొక్కటియ మేరుశిఖరంబునందును జేరి యుండు
నొనరఁ జక్రము మానసోత్తరపర్వతం బందులఁ దిరిగెడు నారథంబు
నిరుసున నున్న రెండిరుసులు దగులంగఁ బవనపాశంబుల బద్ధ మగుచు
ధ్రువమండలంబునందుల నంటి యుండఁగా సంచరించుచునుండు సంతతంబు

తే. నట్టియరదంబు ముప్పదియాఱులక్ష, లందు నంటినకాఁడియు నన్ని యోజ
నములవిస్తారమైతురంగములకంధ, రములఁదగులుచువెలుఁగొందు రమణతోడ.

వ. ఆరథంబునకు గాయత్రీచ్ఛందం బాదిగా సప్తచ్ఛందంబులు నశ్వంబులై సంచ
రించు భాస్కరునకు నగ్రభాగంబున నరుణుండు నియుక్తుండై రథంబు గడపు
చుండు వెండియు నంగుష్ఠపర్వమాత్రశరీరంబులు గలయఱువదివేలవాలఖిల్యా
ఖ్యు లగుబుషివరులు సూర్యునిముందట సౌరసూక్తంబుల స్తుతియింప మఱియు
ననేకమునులును గంధర్వకిన్నరకింపురుషనాగాప్సరఃపతంగాదులును నెలనెల
వరుసక్రమంబున సేవింపం దొమ్మిదికోట్లునేఁబదియొకలక్షయోజనంబుఁ బరిమా
ణంబు గలభూమండలంబునం బొకట్టణంబున సూర్యుండు రెండువేలయే బది
యోజనంబులు సంచరించుచు నొకయహోరాత్రంబునందె యీభూమండలం
బంతయు సంచరించు ననిన శుకయోగీంద్రునకుఁ బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె.

క. మునివర మేరుధ్రువులకు, నొనరఁ బ్రదక్షిణము దిరుగుచుండెడునజుఁ డా
యినుఁ డభిముఖుఁడై రాసుల, కనుకూలత నేఁగునంటి వది యెట్లొప్పున్.

క. అని పలికినభూవరునిం, గనుఁగొని శుకయోగి మిగులఁ గరుణాన్వితుఁ డై
మనమున శ్రీహరిఁ దలఁచుచు, వినుమని క్రమ్మఱఁగ నిట్లు వినిపించెఁ దగన్.

వ. నరేంద్రా యతివేగంబునం దిరుగుచుండుకులాలచక్రంబునందుఁ జక్రభ్రమణంబు
నకుఁ వేఱైనగతి నొంది బంతి సాగితిరిగెడుపిపీలికాదులచందంబున నక్ష త్ర
రాసులతోడం గూడినకాలచక్రంబు ధ్రువమేరువులం బ్రదక్షిణంబు దిరుగునపు
డా కాలచక్రంబువెంట సంచరించుసూర్యాదిగ్రహంబులకు నక్షత్రాంతరంబుల
యందును రాశ్యంతరంబులయందును నుసికిగలుగుటంజేసి సూర్యాదిగ్రహంబు
లకుఁ జక్రగతిస్వగతులవలన గతిద్వయంబుగలుగుచుండుమఱియునాసూర్యుం
డాదినారాయణమూర్తి యగుచు లోకంబులయోగక్షేమంబులకువేదత్రయాత్మ
కం బై కర్మసిద్ధినిమిత్తం బై దేవర్షిగణంబులచేత వేదాంతార్థంబున ననవర
తంబు వితర్క్యమాణం బగుచున్న తనస్వరూపంబును ద్వాదశవిధంబులుగ
విభజించి వసంతాదిఋతువుల నాయాకాలవిశేషంబులయందుఁ గలుగఁజేయు
చుండు నట్టిపరమపురుషునిమహిమ నీలోకంబున మహత్తు లగుపురుషులు దమ
తమవర్ణాశ్రమాచారంబులచొప్పున వేదోక్తప్రకారంబుగా భక్త్యతిశయంబున

నారాధించుచు జేమంబు నొందుచుండు రట్టియాదినారాయణమూర్తి జ్యోతిశ్చక్రాంతర్వర్తియై స్వకీయతేజఃపుంజదీపితాఖిలజ్యోతిర్గణంబులు గలవాఁడై ద్వాదశరాసులయందు నొకసంవత్సరంబున సంచరించుచుండు నట్టియాదిపురుషనిగమనవిశేషకాలంబును లోకు లయినబుతుమాసపక్షతిథ్యాదులచే వ్యవహరించుచుందురు మఱియు నప్పరమపురుషుం డారాసులయందు షష్ఠాంశసంచారంబునొందినసమయంబును బుతు వని వ్యవహరింపుదు రారాసులయందు నర్ధాంశసంచారమ్మున రాశిషట్కభోగంబొందినతఱి యయనం బని చెప్పుదురు సమగ్రంబుగా రాసులయందు సంచారమొందినయెడల నట్టికాలంబును సంవత్సరంబని నిర్ణయింపుందు రిట్టిసమగ్రరాశిసంచారంబునందు శీఘ్రగతి మందగతి సమగతు లనియెడు త్రివిధగతివిశేషంబులవలన వేఱుపడెడునావత్సరంబును సంవత్సరంబు పరివత్సరం బిడావత్సరం బనువత్సరం బిద్వత్సరం బని పంచవిధంబులఁ జెప్పుదురు చంద్రుండు నీతెఱంగున నాసూర్యమండలంబుమీఁద లక్ష యోజనంబులనుండి సంవత్సరపక్షరాశినక్షత్రభుక్తులు గ్రహించుచు నగ్రచారియై శీఘ్రగతిం జరించునంత వృద్ధిక్షయరూపంబునం బితృగణంబులకుఁ బూర్వాపరపక్షంబులచేత నహోరాత్రంబులఁ గలుగఁజేయుచు సకలజీవ ప్రాణం బై యొక్కనక్షత్రంబు త్రింశన్ముహూర్తంబు లనుభవించుచు పోడశకళలు గలిగి మనోమయాన్నమయామృతమయదేహుం డై దేవపితృమనుష్యభూతపశుపక్షిసరీసృపవీరుత్పభృతులకుఁ బ్రాణాప్యాయనశీలుం డగుటంజేసి సర్వసమ్మం డనం బడు. 86

క. చందురునకు మీఁ దై యా,నందంబున లక్ష యోజనంబులఁ దారల్
గ్రందుకొని మేరుశైలం, బంది ప్రదక్షిణము దిరుగు నభిజిత్ప్రముతోన్. 87

సీ. అటమీఁదఁ దారల కన్నిటి కుపరి యై రెండులక్షల శుక్రుఁ డుండి భాస్కరునిముంపఱి బిఱుఁదనుసామ్యమ్మునఁ శీఘ్రసంచారములనుభాస్కరునిమాడ్కిఁ జరియించుచుండును జనులకు ననుకూలుఁ డై వృష్టినొసఁగుచు నంతనంతఁ జతురత వృష్టివిష్కంభకగ్రహాంతి నొసరించువారల కొసఁగు శుభము

తే. లుండునామీఁదసౌమ్యుండు రెండులక్ష,లనుజరించుచు రవిమండలంబుఁబాసి
కానఁబడినను జనులకుక్షామడాంబ, రాదిభయములఁ బుట్టించు నతులమహిమ.

సీ. ధరణితనూజుఁ డంతటిమీఁద రెండులక్షలనుండు మూఁడుపక్షముల నొక్కరాశి దాఁటుచు నుండుఁ గ్రమమున ద్వాదశరాసులు భుజియించు రాజసమున వక్రించియైన నవక్రత నైనను దఱుచుగాఁ బీడలు నరుల కొసఁగు నంగారకునిపెంకి కావల రెండులక్షలయోజనంబుల ఘనత మించి

ఆ. యొక్కరాశినుండి యొకొక్కవత్సరం, బనుభవించుచుండు నమరగురుఁడు
వక్రమందు నైన వసుధామరులకును, శుభము నొసఁగు నెపుడు నభినవముగ.

క. సురగురునకు మీఁ దై భా,స్కరసుతుఁ డిరులక్షలను జగములకుఁ బీడల్
జరపుచుఁ ద్రింశన్మాసము, లరుదుగ నొక్కొక్కరాశియందు వసించున్. 90

క. ప్రాకటముగ రవిసుతునకు, నేకాదశలక్షలను మహీసురులకు నీ
లోకులకు మేలు గోరుచు, జోకగ మునిసప్తకంబు సొంపు వసించున్. 91

క. మునిసప్తకమున కెగువం, దనరుచు నామీఁదఁ ద్రియుతదశలక్షలఁ బెం
పున శింశుమారచక్రం, బనఁగా నిన్నిటికి నుపరి యగుచుండు నృపా. 92

సీ. ఆశింశుమారాఖ్య మగుచక్రమున భాగవతుఁ డైనధ్రువుఁ డింద్రనగ్నికశ్య
పప్రజాపతియమప్రముఖులతోఁ గూడి బహుమానముగ విష్ణుపదములఁ జేరి
కణఁకచిచ్ఛలుఁ బ్రదక్షిణముగాఁ దిరుగుచుఁ జెలఁగియుండును గల్పజీవియగుచు
ననఘుఁ డుత్తానపాదాత్మజుఁ డార్యుఁడు నయినయాధ్రువునిమహత్త్వమెల్లఁ

తే. దెలిసి వర్ణింప బ్రహ్మకు నలవి గాదు, నే నెఱింగినయంతయు నీకు మున్న
తెలియఁ బలికితిఁ గ్రమ్మఱఁ దలఁచికొనుము, జితరిపువ్రాత శ్రీపరీక్షి న్నరేంద్ర.

వ. మఱియు నాధ్రువుండు గాలంబుచేత నిమిషమాత్రం బెడలేక సంచరించు
జ్యోతిర్గ్రహనక్షత్రంబులకు నీశ్వరునిచేత ధాన్యాక్రమణంబునఁ బశువులకై
యేర్పఱిచిన మేధిస్తంభంబుతెఱంగున మేటిగాఁగల్పింపంబడిప్రకాశించుచుండు
గగనంబునందు మేఘుంబులును శ్యేనాదిపక్షులును వాయువశంబునం గర్షసార
థులై చరించుతెఱంగున జ్యోతిర్గణంబులును బ్రకృతిపురుషయోగగ్రహీ
తాశులై కర్మనిమిత్తగతి గలిగి వసుధరం బడకుందురు. 94

క. పొందుగ జ్యోతిర్గణముల, నందఱి నాశింశుమారమండల నుఁడం
గొందఱు దఱచుగఁ జెప్పుచు, నుందురు వినిపింతు విను మనూనచరిత్రా. 95

క. తలక్రిం దై వట్రువ యై, సలలిత మగుశింశుమారచక్రమునందుఁ
నెలకొని పుచ్ఛాగ్రంబున, నిలిచి ధ్రువుం డుండు నెపుడు నిర్మలచరితా. 96

వ. మఱియు నాశింశుమారచక్రపుచ్ఛంబునఁ బ్రజాపతియు నగ్నింద్రధర్మ్ములును
బుచ్ఛమూలంబున ధాతృవిధాతలును గటిప్రదేశంబున ఋషిసప్తకంబును దక్షి
ణావర్తకుండలీభూతభూతశరీరంబునకు నుదగయననక్షత్రంబులును దక్షిణపా
ర్శ్వంబున దక్షిణాయననక్షత్రంబులును బృష్ఠంబున దేవమార్గంబును నాకాశ
గంగయు నుత్తరభాగంబునఁ బునర్వసుపుష్యంబులు దక్షిణభాగంబున నార్ద్రా
శ్లేషలును దక్షిణవామపాదంబుల నభిజిదుత్తరాషాఢలును దక్షిణవామనాసారం
ధ్రంబులశ్రవణపూర్వాషాఢలును దక్షిణవామలోచనంబుల ధనిష్ఠామూలలును
దక్షిణవామకర్ణంబుల మఘూదగ్భాద్రనక్షత్రంబులును వామపార్శ్వంబున దక్షిణా
యనంబును దక్షిణపార్శ్వంబునఁ గృత్తికాదినక్షత్రత్రయంబును నుత్తరాయ
ణంబును వామదక్షిణస్కంధంబుల శతభిషజ్జ్యేష్ఠలును నుత్తరహనువున నగ
స్త్యుండును నపరహనువున యముండును ముఖంబున నంగారకుండును గుహ్యం

బున శనైశ్చరుండును మేషరాశిం బున బృహస్పతియును వటుండున నాదిత్యుండును
నాభిని శుక్రుండును మనంబునఁ జంద్రుండును స్తనంబుల నాశ్వినులును బ్రాణా
పానంబుల బుధుండును గళంబున రాహువును సర్వాంగంబులఁ గేతుగ్రహం
బును రోమంబులఁ దారలును నుండు నది సర్వదేవతామయం బైనపుండరీ
కాక్షుని దివ్యదేహంబు ధ్రువునింగా నెఱుంగుము 97

సీ. ఇట్టిదివ్యశరీర మెవ్వఁడు ప్రతిదినంబందు సంధ్యాకాల మతులభక్తి
మనమందు నిలిపి యేమఱక మిక్కిలిప్రయత్నంబున నియతుఁ డై తత్త్వబుద్ధి
మౌనవ్రతంబునఁ బూని వీక్షించుచు నీసంస్తనంబు దా నెంతొప్రేమ
జపియించి కడుఁబ్రశస్తునుమఁనీంద్ర సేవ్యమును జ్యోతిస్స్వరూపమునవెలుఁగు

ఆ. విపులశింశుమారవిగ్రహంబునకు వం,దనము వందనంబు లనుచు నిలిచి
సన్నుతించెనేని సకలార్థసిద్ధులఁ, బొందు మీఁద ముక్తిఁ జెందు నధిప. 93

క. ఇనమండలంబునకుఁ గ్రిం,దను దశసాహస్రయోజనంబుల స్వర్భా
నునిమండలంబు గ్రహ మై, ఘనముగ నపసవ్యమార్గగతి నుండు నృపా. 99

క. అనురాధము: డగురాహువు, బిసరుహసంభవునివరము పెంపున నెంతో
పస యగునమరత్వంబున, నసమానం బైనగ్రహవిహారముఁ బొందెన్. 100

సీ. జననాథ రాహువుజన్మకర్మంబులు వినిపింతు ముందఱ విస్తరించి
యయుతయోజనవిస్తృతార్కమండలము ద్విషట్సహస్రవిశాలచంద్రమండ
లముఁ బర్వకాలంబులను ద్రయోదశసహస్రవిశాల మై మీఁద రాహు గప్పు
నది చూచి యుపరాగ మనుచును బలుకుదు రెల్లవారును స్వధర్మేచ్ఛ లగుచు

ఆ. నంతలోన నినశశాంకమండలములఁ, గరుణఁ బ్రోవఁ దలఁచి హరిసుదర్శ
నంబు వచ్చు ననుభయంబున నైదాఱు,గడియలకును రాహు నడిఁకి తొలఁగు.

క. నరవర యారాహువునకు, సరసత నాక్రింద సిద్ధచారణవిద్యా
ధరు లయుతయోజనంబులఁ, దిరముగ వసియించి లీలఁ దిరుగుదు రచటన్. 102

క. పరికింప సిద్ధవిద్యా,ధరులకుఁ బదివేలుక్రిందఁ దరలక యక్షుల్
మఱియును భూతప్రేతలు, చరియింతురు రాక్షసులు పిశాచులు గొలువన్. 103

ఆ. వారిక్రిందఁ దగిలి వాయువశంబున, మలయుచుండు మేఘమండలంబు
మేఘమండలంబు మీఁ దగుచుండు భూ,మండలంబు క్రింద నుండు నధిప. 104

వ. అట్టిభూమండలంబుక్రింద యోజనాయుతాంతరంబున నండకటాహమామంబు
గలిగి క్రమంబున నొండొంటికి గ్రిం దగుచు నతల వితల సుతల రసాతల
తలాతల మహాతల పాతాళలోకంబు లుండు నట్టిబిలస్వర్గంబులయందు నుపరి
స్వర్గంబున కధికం బైనకామభోగంబుల నైశ్వర్యానందంబులను సుసమృద్ధ
వనోద్యానక్రీడావిహారస్థానంబుల ననుభవించుచు దైత్యదానవకాద్రవేయాది
దేవయోషలునిత్యప్రముదితానురక్తు లగుచుఁ గళత్రాపత్యసుహృద్బంధుదాసీ

దాసపరిజనులతోఁ జేరుకొని మణిగణఖచితంబు లగునతిరమణీయగృహంబుల
యందు నీశ్వరునివలనం జేటు లేనికాయంబులు గలిగి వివిధమాయావిశేష
వినిర్మిత నూతనకేళిసదనవిహరణమండపవిచిత్రోద్యానాదులయందుఁ గేళీవినో
దంబులు సలుపుచుఁ జరియింతు రంత. 105

సీ. అట్టిపాతాళంబులందును మయకల్పితము లగుపుటభేదనములయందు
బవంచరత్ననిర్మితప్రాకారభవనగోపురసభాచైత్యచత్వరవిశేష
ములయందు నాసురాదులమిథునములచే శుకపికశారికానికరసంకు
లముల శోభిల్లుకృత్రిమభూములను గలగృహములచే నలంకృతము లగుచుఁ

ఆ. గుసుమచయసుగంధికిసలయస్తబకసం, తతులచేత ఫలవితతులచేత
నతులరుచిరనవలతాంగనాలింగిత, విటపములను గలుగువిభవములను. 106

వ. మఱియు మానసేంద్రియంబుల కానందకరంబు లైనానావిధజలవిహంగమ
మిథునంబులు గలిగి నిర్మలజలపూరితంబు లై మత్స్యకులసంచారక్షుభితంబు
లైనకుముదకువలయకహ్లారలోహితశతపత్రాదికంబులఁ దేజరిల్లెడుసరోవరంబులు
గలయుద్యానవనంబులయందుఁ గృతనికేతను లై స్వర్గభూముల నతిశయించిన
వివిధవిహారంబులు గలిగి యహోరాత్రాది కాలవిభాగభయంబులు లేక
మహాహిప్రవరు లయిన శేషాదులశిరోమణిదీధితులచే నంధకారోపద్రవంబు
లేక యెల్లప్పుడు దివసాయమానంబుగా నుండు నాలోకంబునందు నఖిలజనులు
దివ్యౌషధిరసరసాయనంబుల ననవరతంబు నన్నపానంబులుగా నేనించుటం జేసి
యచ్చటివారలకు నాధివ్యాధులును వలితపలితంబులును జరారోగంబులును
శరీరవైవర్ణ్యంబులును స్వేదదౌర్గంధ్యంబులును గలుగక పరమకల్యాణమూర్తు
లగుచు హరిచక్రభయంబు దక్క నన్యం బగుమృత్యుభయంబు నొందక
యుండు రదియునుం గాక. 107

తే. అట్టిపాతాళలోకంబునందు విష్ణు, చక్ర మెప్పుడేనిని బ్రవేశంబు నొందు
నప్పుడెల్లను దైత్యకులాంగనలకు, గర్భసంపద లందంద కరఁగుచుండు. 108

చ. అతలమునందు నమ్మయునిమాత్మజుఁ డైనబలాసురుండు స
మ్మతిఁ జరియించు షణ్ణవతిమాయలఁ గూడి వినోద మందుచుం
గుతలమునందు నేఁడు నొకకొంతఱు నచ్చటిమాయఁ జెంది సం
తతముఁ జరించు చుండుదురు దప్పక మోహనిబద్ధచిత్తు లై. 109

వ. అట్టిబలునియావలింతలను సైరిణులు కామినులు పుంశ్చలు లనుస్త్రీగణంబులు
జనియించి కాకామినీజనంబులు పాతాళంబుఁ బ్రవేశించినపురుషునికి హాటక
రసం బనియెడుసిద్ధరసగుటిక నిచ్చి రససిద్ధునిం గావించి యతనియందు స్వావిలా
సావలోకనానురాగస్మితసల్లాపోపగూహనాదుల నిచ్ఛానిహారంబులు సలుపు
చుండ నాపురుషుండు మదాంధుం డై తానే సిద్ధుండ ననియును నాగాయుత

బలుండ ననియును దలంచి నానావిధరతిక్రీడలఁ బరమానందంబు నొందు
చుండు. 110

సీ. హాటకేశ్వరుఁ డైనయంబికాధీశుండు వితలంబునందుల వేడ్క నిలిచి
తనదుపార్షదభూతతతులతో బ్రహ్మసర్గోపబృంహణమున నొక్కచోటఁ
బార్వతీసంభోగపరుఁ డగుచుండఁగా వారలవీర్యంబువలనఁ బుట్టి
నట్టిది హాటకి యనియెడునది మనిలాగ్నులు భక్షించి యంద నుమియ

తే. నదియు హాటక మనుపేర నతిశయిల్లి, వన్నె మీఱుచు శుద్ధసువర్ణమయ్యె
నాసువర్ణంబు నాలోకమందు నున్న, జనుల కెల్లను వినుతభూషణము లయ్యె.

సీ. ఆక్రింద సుతలంబునందు మహాపుణ్యుఁ డగువిరోచనపుత్రుఁ డైనయట్టి
బలిచక్రవర్తి యాపాకశాసనునకు ముద మెసంగఁగఁ గోరి యదితిగర్భ
మున వామనాకృతిఁ బుట్టి యంతటఁ ద్రివిక్రమరూపమునను లోకత్రయంబు
నాక్రమించినదానవారాతిచేత ముందటన యీఁబడినయింద్రత్వ మిట్లు

ఆ. గలుగువాఁడు పుణ్యకర్మసంధానుండు, హరిపదాంబుజార్చనాభిలాషుఁ
డగుచు శ్రీరమేశునారాధనముసేయు, చుండు నెపుడు నతిమహోత్సవమున

వ. నరేంద్రా సకలభూతాంతర్యామియుఁ దీర్థభూతుండును నయినవాసుదేవుని
యందుఁ జిత్తంబు గలిగి యిచ్చినభూదానంబునకు సాక్షాత్కరించిన మోక్షంబు
ఫలం బగుం గాని పాతాళస్వర్గరాజ్యంబులు ఫలంబులు గానేర వయిన నెవ్వరికిని
మోక్షంబుసాక్షాత్కృతంబు గా కుండుటంజేసి లోకప్రదర్శనార్థంబు పాతాళ
స్వర్గరాజ్యంబుల నిచ్చె మృతపతనప్రస్ఖలనాదులందును వివశుం డైనయెడల
నామస్మరణంబు సేయుపురుషుండు గర్భబంధంబువలన విముక్తుం డగుచు సుజ్ఞా
నంబునం బొందు నట్టివాసుదేవుం డాత్మజ్ఞానప్రపోషణంబు సేయు మాయా
మయంబు లైనభోగైశ్వర్యంబుల నెల్ల నెట్లొసంగు నన వలదు భగవం
తుండు యాజ్ఞచేసి సకలసంపదలఁ జేకొని శరీరమాత్రావశిష్టునిం జేసి వారుణ
పాశంబులం గట్టి విడిచినప్పుడు బలీంద్రుం డిట్లనియె. 113

సీ. పరమేశ్వరునకు నెప్పటిపదార్థములందు దృష్ణ లేకుండుట దెలిసినాఁడ
నింద్రాదులెల్ల నుపేంద్రునిఁ బ్రార్థించి యడిగిరి గాని శ్రీహరికిఁ గోరి
కలు లేవు మిక్కిలి గంభీర మగుమహాకాలస్వభావంబు గలుగుచుండు
నరయంగ మన్వంతరాధిపత్యమును లోకత్రయంబును నెంత గాన తలఁప

ఆ. మత్పితామహుండు మానవంతుండు ప్రహ్లాదవిభునిఁ జూచి హర్షమంది
యెద్ది యైన గోరు మిచ్చెద ననుటకు, నంతలోన నీశ్వరాజ్ఞఁ దెలిసి. 114

వ. ఇట్లు కృతార్థుం డై పిత్ర్యం బయినరాజ్యంబు నొల్లక పరమేశ్వరుదాస్యంబ
కోరె నాప్రహ్లాదచరిత్రకథనావసరమున నీతండ్రికిని నీకును విశేషంబుగా నే
పురుషుండు భగవదనుగ్రహంబుఁ బొంద నోపునని పుండరీకాక్షుం డానతిచ్చిన

వాక్యంబులు వక్ష్యమాణగ్రంథంబున విస్తరించెద నాబలిచక్రవర్తిగృహద్వా
రంబున నఖిలలోకగురుం డయిన శ్రీమన్నారాయణుండు గదాపాణియును నిజ
జనానుకంపితుండును శంఖచక్రాద్యాయుధధరుండును నగుచు నిప్పుడును దేజ
రిల్లుచుండు నట్టిబలిద్వారంబున లోకంబుల గెలువ నిచ్చగొన్నదశగ్రీవుం డుల్లం
ఘితశాసనుం డై ప్రవేశంబు గావింప నయోన్యాదిపురుషుండు దనపాదాంగుష్ఠం
బున యోజనాయుతాయుతంబులం బాఱం జిమ్మె వినుము. 115

క. ఆసుతలమునకుఁ గ్రిందై, భాసిల్లుఁ దలాతలంబు ప్రభువందు మయుం
డాసురపురనిర్మాతగ, వాసిగఁ బొగడొంది యేలు వసుధాధీశా. 116

చ. పురహనుచే రమేశ్వరుఁడు భూతహితార్థముగాఁ బుర్త్రయం
బరుదుగ నీఱు సేసె శరణాగతు నాముయుఁ గాచి యెంతయుం
గరుణఁ దలాతలంబునకుఁ గర్తగ నిల్పిన నున్నవాఁడు శ్రీ
ధరునిసుదర్శనంబునకుఁ దప్పి విముక్తభయుండు గాఁ దగన్. 117

క. తలఁపఁగ నాక్రింద మహాతలమునఁ గద్రూవధూటితనయులు సర్పం
బులు గలవు పెక్కుశిరములు, నలరంగాఁ గ్రోధవశగణావళి యనఁగన్. 118

వ. మఱియును గుహక తక్షక కాళియ సుషేణాదిప్రధాను లయినవార లతులశరీ
రంబులు గలిగి యాదిపురుషునివాహనం బైనపతగరాజభయంబున ననవరతంబు
సుద్వేజితు లగుచు స్వకళత్రాపత్యసుహృద్బాంధవసమేతు లయి యుండుదు
రాక్రింద రసాతలంబున దైత్యులు దానవులు నగునివాతకవచకాలకేయులను
హిరణ్యపురనివాసు లగుదేవతాశత్రువులు మహాసాహసులును దేజోధికులును
నగుచు సకలలోకాధీశ్వరుం డైన శ్రీహరితేజంబునం బ్రతిహతు లై వల్మీకంబు
నందు నడంగి యున్నసర్పంబులచందంబున నింద్రదూత యగుసమచేఁ జెప్పఁ
బడెడు మంత్రాత్మకవాక్యంబులకు భయంబు నొందు చుండుదురు. 119

క. ఇందుకులోద్భన వినుమా, క్రిందటిపాతాళమునను గ్రీడించుచు నా
నందము నొందుచు నుండును, సందడిఁబడి నాగకులము చతురతతోడన్. 120

వ. ఇట్లు వాసుకిప్రముఖు లైనశంఖ కుళిక మహాశంఖ శ్వేత ధనంజయ ధృతరా
ష్ట్ర శంఖచూడ కంబళాశ్వతర దేవదత్తాదు లయినమహానాగంబు లై దా
తెడు పది నూఱు వేయి శిరంబులు గలిగి ఫణామణికాంతులంజేసి పాతాళ
తిమిరంబును బాపు చుండుదురు. 121

సీ. పాతాళలోకంబుపాతున శేషుండు వెలయంగ ముప్పదివేలయోజ
నంబులవెడలుపునను దోఁకఁ జుట్టగాఁ జుట్టుక యుండు విష్ణునిమహోగ్ర
మైన శరీరంబు దానై యనంతాఖ్యసంకర్షణుం డుండు సతతంబు
నట్టియనంతనామాభిధానునిమస్తకమునసిద్ధార్థంబుకరణి ధరణి
ఆ. యంత నావిభుండు నఖిలలోకంబుల, సంహరింపఁ గోరి చండకోప

వశత సృజనఁజేయు వరుస నేకాదశ, రుద్రమూర్తు లనెడురౌద్రమతుల 122

ఆ. అట్టిరుద్రమూర్తు లతులత్రినేత్రులు, నఖిలశూలహస్తు లగుచు నుండు
రందు నున్న ఫణికులాధిపుల్ శేషుని, పాదపంకజముల భక్తిఁ జేరి. 123

ఆ. నమ్రులగుచు ననుదినంబును మౌళిర,త్నములచేతఁ గడుముదంబు నొంది
ఓరికలు దలిర్ప నీరాజనంబుల, నిచ్చుచుందు రెపుడు మచ్చికలను. 124

వ. మఱియు నాసంకర్షణమూర్తిం జేరి నాగకన్యకలు కోరికలు గలవార లగుచు నొప్పెడిశరీరవిలాసంబులంజేసి యగరుచందనకుంకుమపంకంబులను లేపనంబులు సేయుచు సంకర్షణమూర్తిదర్శనస్పర్శనాదుల నుద్భోధితమకరధ్వజావేశితచిత్తంబులు గలిగి చిఱునవ్వు లొలయ నధిక్షాభిలాషంజేసి స్మితావలోకనంబుల సవ్రీడితలై యవలోకించు చుండ ననంతగుణంబులు గలయనంతదేవుం డుపసంహరింపంబడినక్రోధంబు గలిగి లోకంబులకు క్షేమంబు గోరుచు సురాసురసిద్ధగంధర్వవిద్యాధరమునిగణంబు లనవరతంబు ధ్యానంబు సేయ సంతతసంతోషాతిశయంబున మ్రోగన్ను వెట్టుచు సలలితగీతవాద్యంబుల నానందంబు నొందుచుఁ దనపరిజనంబుల నతిస్నేహంబున నవలోకించుచు నవతులసీగంధపుష్పరసామోదిత మధుకరవ్రాతమధురగీతంబులు గలవైజయంతీవనమాలికల ధరియించుచు నీలాంబరధరుండును హలధరుండును నగుచు నితండు మహేంద్రుండో హరుండో యనుచు జనంబులు వలుకు చుండఁ గాంచనాంబరధరుండై మముముక్షువులు ధ్యానంబులు సేయ నధ్యాత్మవిద్యాయుక్తం బయినయానంద హృదయగ్రంథిని భేదించునట్టిశేషుని స్వాయంభువుం డగునారదుండు తుంబురుప్రభృతు లగుఋషిశ్రేష్ఠులతోఁ జేరుకొని కమలాసనునిసభాస్థానంబునందు నిట్లు స్తుతియించు చుండు. 125

సీ. ఓలిమై నెవ్వనిలీలావినోదముల్ జన్మసంరక్షణక్షయములకును
హేతువు లగుచుండు నెవ్వనిచూపుల జనియించె సత్త్వరజస్తరుంబు
లెవ్వనిరూపంబు లేక మై బహువిధంబులను జగత్తులఁ బ్రోచుచుండు
నెవ్వనినామంబు లెఱుఁగక తలఁచినయంతన దురితంబు లడఁగుచుండు

తే. నట్టిసంకర్షణాఖ్యుండు నవ్యయుండు, నైనశేషుని వినుతి సేయంగఁ దరమె
తలఁప నెప్పుడు వాఙ్మనంబులకు నింక, మూఁడులోకంబులందును భూతతతికి.

ఆ. మఱియుఁ బెక్కుగతుల మాబోఁటివారలఁ,బ్రోవఁ దలఁచి శేషమూర్తిసాత్త్వి
కస్వభావ మొందెఁ గడఁకతో నట్టిశే,షునకు మ్రొక్కుచుందు ననుదినంబు.

వ. మఱియు నాశేషుని నెవ్వండేని నాకస్మికంబుగ నయినను నాస్తం డగుచు నయినను స్మరించినమాత్రన యఖిలపాపంబులం బాసి సకలశ్రేయస్సులం బొందు నట్టిశేషునినే ముముక్షువు లాశ్రయించి ధ్యానం బొనర్చి భవబంధనిర్ముక్తు లగుదు రతనిఘణంబులయందు భూగోళం బణుమాత్రం బగుచు

నుండు నతనిమహామహిమలు గణుతింప సహస్రజిహ్వాలు గలపురుషుం డైన నోపండని పలుకుచుండు రాయనంతుండు పాతాళంబుననుండి సకలలోకహితార్థంబు భూమిని ధరియించు నని లోకతిర్యఙ్మానుష్యగతులను లోకస్థితియును శుకయోగీంద్రుండు వినిపించి యింక నేమి వినిపింతు నెఱింగింపు మనినం బరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రున కిట్లనియె. 128

క. మునివర లోకచరిత్రం, బనుపమము మహావిచిత్ర మగునట్లుగ నా
కును వినిపించితి వంతయుఁ, బసుపడి నాచిత్తమందుఁ బాయక నిలిచెన్. 129

వ. అనిన శుకయోగీంద్రుం డిట్లనియె. 130

ఆ. జంతు జాలములకు శ్రద్ధలు త్రిగుణాత్మకములు గాన వారికర్మగతుల
తారతమ్యములును దగిలి యిన్నియు వివిధంబు లగుచు సంతతంబు నుండు.

వ. నరేంద్రా ప్రతిషిద్ధలక్షణం బగునధర్మం బాచరించునరునిశ్రద్ధ విపరీతంబుగాఁ బ్రవర్తిల్లు నట్టివానికిఁ గలిగెడికర్మఫలంబును విపరీతంబుగానె యుండుం గావున ననాద్యవిద్యాకామప్రవర్తనలవలనఁ బెక్కుతెఱంగులఁ గలిగెడుకర్మగతుల సంగ్రహంబుగ నెఱింగించెద ననిన శుకునితోఁ బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె.

ఆ. మునివరేణ్య నరకములు ముజ్జగంబుల, యందొ యంతరాళమందొ వెలినొ
యదియుఁ గాక దేశమం దుండుభూవిశేషములయందొ తెలుపు సంతసమున.

వ. అనిన శుకయోగీంద్రుం డిట్లనియె. 134

శుకయోగి పరీక్షిత్తునకుఁ దెలిపెడినరకలోకవర్ణనము

క. ఎడతెగక ముజ్జగంబుల, కడపల నయ్యామ్యదిశను గదలక నిలుచుం
గడుఘోరములుగ నరకము, లడరంగా నంతరాళమందుల నధిపా. 135

వ. మతీయును దక్షిణంబున నగ్నిష్వాత్తాదిపితృగణంబులు దమగోత్రజాలకు మేలు గలుగుటకొఱకు సత్యంబు లగునాశీర్వాదంబుల నొసంగుచుండుదు రచ్చటి పితృపతి యగుయమనుండు దనలోకంబునకుం జనుదెంచుజంతువులకర్మంబులకుం దగినఫలంబుల నిచ్చి శిక్షించుచు నుండు నందుఁ దామిస్రంబును నంధతామిస్రంబును రౌరవంబును మహారౌరవంబును గుంభీపాకంబును గాలసూత్రంబును నసిపత్రవనంబునుసూకరముఖంబును నంధకూపంబును గ్రిమిభోజనంబును సందంశంబును దప్తోర్మియు వజ్రకంటకశాల్మలియు వైతరణియుఁ బూయోదంబును ప్రాణరోధంబును విశసనంబును లాలాభక్షంబును సారమేయాదనంబును నవీచిరయంబును రేతఃపానంబును ననునేకవింశతిమహానరకంబులును మతీయును శూకరకర్దమంబును రక్షోగణభోజనంబును శూలప్రోతంబును దందశూకంబును నవటనిరోధనంబును నపర్యావర్తనంబును సూచీముఖంబును ననసప్తవిధనరకంబులతోడం గూడి యష్టావింశతినరకంబులు గలవని కొందఱు నొడువుదు రందు.

క. పరపుత్రకళత్రంబులఁ, బరికింపక యపహసించుపాపాత్ముఁడు దు

క్కరపాశబద్ధుఁ డై యమ, పురుషులచే నధికబాధఁ బొందుచు నుండున్. 137

వ. మఱియు నవ్విధంబున బాధితుం డగుచుఁ దామిస్రనరకంబునం బడి యనశ
నాద్రిపాతన దండతాడన తర్జనాదిబాధలం జెంది కడుభయంబున మూర్ఛలం
బొందు చుండు. 138

క. పరకాంత నెవ్వఁడేనిం,బురుషుం డుండంగ మొఱఁగి పొందిన యమకిం
కరు లతనిఁ బట్టి వడిఁ ద, త్తఱమునఁ బడ వైతు రంధతామిస్రమునన్. 139

వ. నరేంద్రా యెవ్వఁడేనిం గుటుంబపోషణార్థంబు పరులకు ద్రోహంబు సేయు
నానరుండు రౌరవనరకంబునం బడు నెవ్వం డిహలోకంబునందు స్వేచ్ఛావిహా
రంబున సంచరించుచుఁ బరోపద్రవపరాఙ్ముఖంబు లయియుండుపశుపక్షిమృగా
దుల బాధించు నాయామృగంబులు రురురూపంబులఁ దాల్చి యట్టిపాపజనుల
నానావిధయాతనల సాధించుటంజేసి రౌరవమహారౌరవనరకంబు లనం బడు
నెవ్వండేని దేహపోషణార్థంబు మూషకాదుల బిలనిరోధంబు సేసి వధించు
నానిష్కరుణుం డైనపురుషుని గుంభీపాకనరకంబులయందుఁ గలతప్తతైలం
బులం బెక్కుబాధలం బొందింతురు. 140

సీ. తల్లిదండ్రులకును ధరణీసురులకును నహితంబు సేసినయట్టివాఁడు
కాలసూత్రం బనుకడుఁదీవ్రనరకంబునందును నందంద యయుతయోజ
నాయతపాత్రాదులందుల సూర్యుఁ డామోద గ్రిందను.వహ్ని మిగుల మండ
నత్యంతతృట్పిపాసాదులచేతను బాధితుం డగుచుండుఁ బాయ కెపుడుఁ

ఆ. బకువు వెట్టుచున్నఁ బడి యున్న నిలిచినఁ, గదలకున్నఁ జాల నొదిగియున్న
బాధఁ బొందుచుండుఁ బశురోమముల లెక్క, వరుస నపరిమేయవత్సరములు.

వ. మఱియు వేదమార్గంబు విడిచి పాషండమార్గంబు లాచరించుపురుషుని నసిపత్ర
వనంబునందు యమకింకరులు తఱిట్లు నడుచుచుఁ బరిహసించుచుం దోలునెడ
నాయసిపత్రంబు లిరుగెలంకుల శరీరంబుఁ ద్రెంచుచుండ నడుగడుగున బిట్టు
మొఱవెట్టుచుండ బాధించు చుండుదురు. 142

క. దండింపఁ దగనివారల, దండించిన విప్రవరులతనువులు ముట్టిం
దండించిన దుస్తతులం, దండింతురు కాలసూత్రనరకములందున్. 143

ఆ. మఱియు నట్టిదుష్టమానవుఁ గింకరుల్, విఱిచి చెఱకుఁగోల విఱిచినట్లు
బాధ పెట్టుచుండఁ బడి మూర్ఛఁ జెందుచు, మొఱలు వెట్టుచుండు భూపవర్య.

వ. నరేంద్రా యెవ్వండేని నీశ్వరకల్పితవృత్తి గలజంతువుల హింసించు నట్టివాని
నంధకూపం బనునరకంబున బడవైచిన నందు నతండు దొల్లి తాను జేసినభూత
ద్రోహంబున నచ్చట వివిధక్రూరపక్షిమృగపశుసర్పమశకమత్కుణమక్షికాదుల
చేత హింసం బొందుచు మహాంధకారంబునందు నిద్రానుభవసుఖలేశంబును
లేక కుశరీరంబునందులజీవుండునుంబోలె మృతప్రాయుం డైయుండు నంత. 145

క. తనకలిమి నెవ్వఁడేనిం, దనబాంధవవరులఁ గూడి గుడువక తా
నును వాయసంబు భక్షిం,చినమాడ్కిం దిన్నవాని శీఘ్రమె యచటన్. 146

క. క్రిమిభోజన మనియెడినర,కమునం బడి క్రిములె కూడుగాఁ గుడుచుచుఁదాఁ
గ్రిమి యగుచు లక్షపరిమా,ణము గలక్రిమిగుండమందు నాఁటుక యుండున్.

వ. మఱియు నీభూలోకంబున నెవ్వఁడేని నవిపన్నుం డై చౌర్యవృత్తిచే బ్రాహ్మ
ణాదులహిరణ్యరత్నాదిద్రవ్యంబు లపహరించు నట్టిపురుషుని నగ్నివర్ణంబు
లగునయఃపిండంబుల నగ్నితప్తంబు లగుశూలంబుల నతనిశరీరంబునం దివియు
చుండుదురు మఱియును మదనాతురు లగుచు స్త్రీపురుషు లగమ్యాగమనంబు
సేసిరేని నట్టివారిని యమలోకంబున నతితీక్ష్ణకశాతాడితులం జేసి యగ్ని
మయంబు లయినయుక్కుప్రతిమల నాలింగనంబు సేయించుదురు. 148

ఆ. సర్వజంతుజాలసంగమ మొందెడు, వానిఁ బట్టి కట్టి వజ్రదంష్ట్ర
కములు గలుగునట్టిఘనతరశ్వాల్మలీ, తరువులందుఁ జేర్చి దంతు రెపుడు. 149

ఆ. పార్థివేంద్ర నరుఁడు పాషండదర్మనుఁ, డగుచు ధర్మమార్గ మడఁచెనేని
వాఁడు నరకమందు వైతరణీనది, నుడుగ కెపుడుఁ బొరలి పడుచునుండు.

వ. మఱియు నట్టివైతరణీనదియందు జలగ్రాహంబులు దిగిచి భక్షింపం బ్రాణంబులు
నిర్గమింపఁ దనపాపంబు లుచ్చరించుచు విణ్మూత్రపూయశోణితకేశనఖాస్థి
మేదోమాంసవసావాహినియందుఁ దప్తం డగుచు నుండు విప్రుండు శూద్ర
కామినులం బొంది శౌచాచారంబులం బాసి గతలజ్జుం డై పశువుంబోలెఁ జరి
యించెనేని నతండు నరకంబునుం బొంది యందుఁ బూయవిణ్మూత్రలాలాశ్లేష్మ
పూర్ణార్ణవమందు ద్రొబ్బంబడి యతిబీభత్సతంబు లగునాద్రవ్యంబుల భుజి
యించుచుండు. 151

క. శునకములఁ బెంచి యెవ్వం, డనయంబును వేఁట సలిపి యూత్సాహముగా
వనమృగములఁ జంపును నా, మనుజాధము నస్త్రములను మర్దింతు రొగిన్. 152

ఆ. జృంభణమున నెవఁడు దంబార్థమైపశు,వులను జంపి జన్నములను జేయు
వానిఁ బట్టి యమునివారలు గోయుచు, నుందు రెపుడు మిగుల సంబడిలుచు.

వ. కామమోహితుం డై యెవ్వండేనిఁ దనభార్యచేత రేతఃపానంబు సేయించు
నాపాపాత్ముని రేతోహ్రదంబునం ద్రోచి యా రేతంబునె పానంబు సేయింపు
దురు రాజపుత్రులైనను జోరు లైనను ధనికులగ్రామంబుపైఁ బడి యందు గృహ
దాహంబు సేయువారలను విషాదులవలన నన్యులఁ జంపెడువారలను వజ్ర
దంష్ట్రలు గలవింశత్యుత్తరసప్తశతశునకంబు లెడతెగక తిగిచి భక్షించుచుండు.

సీ. లంచంబుఁ గొని సాక్షి వంచించి యనృతంబు పలికెడుపాపాత్ముఁ బట్టి కట్టి
యంత మానక వీచి యనునరకమునందు శతయోజనోన్నతశైలశిఖర
మునఁ దలక్రిందుగా ననిచి యధోముఖంబుగఁ బడద్రొబ్బిన బొబ్బ లిడుచుఁ

గల్లోలములు లేనికమలాకరముఁబోలెఁ జదరమై యున్న పాషాణముందుఁ

తే. బడినయంతన దేహంబు పగిలి పెక్కు,తునుకలై పాసి యది గూడికొనుచునుండ
దండియాకులతను బొందుచుండుఁగాని, చావు లేకుండు నాదుష్టజంతువునకు.

ఆ. సోమయాజిభార్యఁ గామించి పొందిన, వానిఁ గపటమద్యపానసోమ
పాన మనుదినంబు బానంబుసేయువి, ట్టిత్రియులను బట్టి సంభ్రమమున. 156

ఆ. ఱొమ్మున్ ద్రొక్కిమోము జీమ్మనట్టుగ మోఁది,యనలముఖమునందు నగ్నివర్ణ
ముగను గాఁచి వక్త్రమున నిండఁగా నుక్కు, నీరు వోతు రేచి నిష్మరముగ.

వ. రుతీయు నీచవర్ణంబు నిగ్గ సలుపుచుఁ దపోదానవిద్యాచారంబులఁ బెద్దల కవ
మానంబు సేయువాఁడు క్రూరకర్మం బనునరకంబునందు నధోముఖుం డగుచు
బాధలం బొందు స్త్రీపురుషు లెవ్వరేని శరీరరక్షణార్థంబు పశువుల మాన
వుల బలి యిచ్చిరేని వారల నిరయంబునందు యమకింకరులు సురియలం దునిమి
తద్రక్తంబు పానంబు సేయుచుం బాతాము చుందురు గ్రామారణ్యంబుల
యందు జంతువుల శూలప్రోతంబులం గావించి హింసించుచు హర్షించుచున్న
వారలను శూలసూత్రం బనునరకంబునందు శూలప్రోతులం జేసిన తుత్పిపా
సాపరవశు లగుచుండఁ గంకగృధ్రాదులు దీక్ష్ణతుండాగ్రంబులం దిగిచి భక్షిం
చుచుండు మఱియు ధూర్తస్వభావంబునం జంతుపీడనంబుఁ గావించెడు పాపా
త్ముల దందశూకం బనునరకంబునందు వైవ నైదునేమముఖంబులసర్పంబులు
గఱచుచుండు. 158

ఆ. ఎనయ దొడ్డిలోన నిండ్లలో నైనను, బశుపతంగహరిణపంక్తి నెల్లఁ
బట్టి హింససేయుపాపాత్ము విషసహ్మ, ధూమశిఖల ద్రొబ్బుదురు నృపాల. 159

క. తనయింటికి వచ్చినమను,జని నతిథిం గ్రోధదృష్టిఁ జూచినవానిం
గనుఁగవల వజ్రదంష్ట్రలఁ, దనరినయాకంకగృధ్రతతి భక్షించున్. .60

మ. ధనవంతుం డగుమానవుండు గడఁకన్ ధర్మోపకారంబులన్
ఘనతం జేయక యుండెనేని యమలోకంబందు సూచీముఖం
బనునాదుర్గతిఁ బట్టి త్రోచి యిది గా పై యున్నభూతం బట
న్నును బాశంబులఁ బట్టి కట్టి వడితో నొప్పింతు రత్యుగ్రు లై. 161

ఆ. నరపరేణ్య యిట్టినరకముల్ యమలోక, మందుఁ గలవు మఱి సహస్రసంఖ్య
లందు శమనదూత లనిశంబు బాధింతు, రవని ధర్మదూరు లయినవరుల. 162

ఆ. ధర్మవంతులెల్లఁ దప్పక స్వర్గంబు, నందు భోగసమితిఁ బొందుచుందు
రెలమిఁ బుణ్యపాపముల శేషములవల్లఁ, బుట్టుచుందు రవని బుణ్యచరిత. 163

వ. నరేంద్రా మోక్షమార్గంబు మున్నె వినిపించితి నిప్పుడు నీ కెఱింగించిన వెల్లను
బ్రహ్మాండకోశంబునం జతుర్దశకోశంబులు గల వని పురాణంబులు పలుకుచుండు
నట్టిబ్రహ్మాండంబు శ్రీమన్నారాయణుని స్థూలశరీరం బగుటంజేసి బ్రహ్మాండం

బెవ్వారు వర్ణింతు రెవ్వారు విందురు వారలకు సకల శ్రేయస్సులుం గలుగు నీశ్వరస్థూలశరీరంబుఁ దెలిసినవారికి శ్రద్ధాభక్తులం జేసి స్థూలదేహంబు నెఱుంగవచ్చు భూద్వీపవర్ష సరిదద్రినభస్సము ద్రపాతాళదిబ్బరక తా రా గ ణ లోకసంస్థితం బయి సకలజీవనికాయ్యం బై యద్భుతం బైనశ్రీహరిస్థూల శరీరప్రకారంబు వినిపించితి నని. 164

చ. జలజభవాది దేవమునిసన్నుతతీర్థపదాంబుజాత ని
ర్మలనవరత్నమూపురవిరాజిత కౌస్తుభభూషణాంగ యు
జ్జ్వలతులసీకురంగమదవాసనవాసితదివ్యదేహ శ్రీ
నిలయశరీర కృష్ణ ధరణీధర భానుశశాంకలోచనా. 165

క. శ్రీతరుణీహృదయస్థిత, పాతకహర సర్వలోకపావన భువనా
తీతగుణాశ్రయ యతివి,ఖ్యాతసురార్చితపదాబ్జ కంసవిదారీ. 166

మత్తకోకిలము—

దండితారిసమూహా భక్తనిధాన దానవిహార మా
ర్తాండమండలమధ్యసంస్థిత తత్త్వరూపగదాసికో
దండశంఖసుదర్శనాంక సుధాకరార్కసునేత్ర భూ
మండలోద్ధరణార్తపోషణ మత్స్యదైత్యనివారణా. 167

గద్యము ఇది శ్రీసకలసుకవిజనానందకర బొప్పనామాత్యపుత్ర గంగనార్యప్రణీతం బైన శ్రీమద్భాగవతమహాపురాణంబునందు భరతాత్మజుం డైనసుమతికి రాజ్యా భిషేకంబును బాషండదర్శనంబును సుమతిపుత్రజన్మవిస్తారంబును గయుని చరిత్రంబును గయునిసంస్తుతియు భూద్వీపవర్ష సరిదద్రినభస్సముద్రపాతాళ దిబ్బరకతారాగణసంస్థితియు ననుకథలు గలపంచమస్కంధంబునందు ద్వితీయా శ్వాసము.

శ్రీకృష్ణాయ నమ:



శ్రీమదాంధ్ర భాగవతము.

ష ష్ఠ స్క ం ధ ము

వత్సాంకితకౌస్తుభస్ఫురితలక్ష్మీచారువక్షస్థల
శ్రీవిభ్రాజితు నీలవర్ణ శుభ రాజీవాతు ం గంజాతభూ
దేవేంద్రాదిసమస్తదేవమకుటోద్దీప్తోరురత్నప్రభా
వ్యావిద్ధాంఘ్రిసరోజు నచ్యుతు: గృపావాసుం బ్రశంసించెదన్. 1

ఇష్టదేవతాది ప్రార్థనము

ఉ. నిండుమతిం దలంతు ం గమనీయభుజంగమరాజమండలీ
మండనుం జంద్రఖండపరిమండితమస్తకుం దారవల్లికా
పాండురవర్ణుం జండతరభండను హేమగిరీంద్రచారుకో
దండు మహేశు గంధగజదానవభంజను భక్తరంజనున్. 2

ఉ. హంసతురంగముం బరమహంసము నంచితదేవతాకులో
త్తంసము నాగమాంతవిదితధ్వీపపుణ్యగమావతంసముం
గంసజిఘూంసునంశమును గర్భ్బరసూత్రసమావృతాంసముం
హింస నడంచు బ్రహ్మము సహీనశుభంబులకై భజించెదన్. 3

ఉ. మోదకహస్తునిం సమదమూషకవాహను నేకదంతు లం
బోదరు నంబికాతనయు నూర్జితపుణ్యు గణేశు దేవతా
హ్లాదకరిష్టు దంతిముఖు నంచితభక్తఫలప్రదాయకుం
మోదముతోడ హస్తములు మోడ్చి భజించెద నిష్టసిద్ధికిన్. 4

ఉ. కల్లతనంబు గాక పొడగట్టినపూర్వపురీతి నేడు నా
యుల్లమునందు నుండుము సమున్నతతేజముతోడ భక్తి రం
జిల్లినచూపు గూడ విధిం జెందినప్రోడ బుధాళినీడ మా
తల్లి దయామతల్లి ప్రణతద్రుమకల్పకవల్లి భారతీ. 5

క. విలసత్కంకణరవరవ, కలితం బగునభయవరదకరముల బెరయం
జెలరేఁగి భక్తులకు నల, కలుముల దయసేయుజలధికన్యకఁ దలఁతున్. 6

క. కాళికి బహుసన్నుతలో, కాళికిఁ గమనీయవలయకరకీలితకం
కాళికిఁ దాపసమానస, కేళికి వందనము సేసి కీర్తింతు మదిన్. 7

వ. అని యిష్టదేవతాప్రార్థనంబు సేసి. 8

చ. పరమసమాధిధుర్యుఁ బటు పావనకర్మవిధేయు దేవతా
వరనరవంద్యు సద్విమలవాక్యు జనార్దనకీర్తనక్రియా
భరణసమర్థు వేదచయపారగు భవ్యుఁ త్రికాలవేది భా
సురమతిఁ గొల్చుటొప్పు బుధశోభితుఁ బుణ్యుఁ బరాశరాత్మజున్. 9

క. వ్యాసుఁడు భగవత్ప్రవసం,వాసుం డాగమపురాణపరవిష్ణుకథా
వాసుఁడు నిర్మలకవితా,భ్యాసునిపదపద్మయుగము భావింతు మదిన్. 10

సీ. వరకవితోద్రేకి వాల్మీకిఁ గొనియాడి భాగవతార్థవైభవము: బలుకు
శుకమంజులాలాపు శుకయోగిఁ బ్రార్థించి బాణమయూరులప్రతిభ నొడివి
భాససౌమిల్లికభారవిమాఘులఘనసుధామధురవాక్యములఁ దలఁచి
కాళిదాసుఁ గవీంద్రకల్పవృక్షముఁ గొల్చి నన్నపాచార్యవర్ణనలఁ బొగడి

తే. వెలయఁ దిక్కనసోమయాజుల భజించి, యెల్లనామాత్యభాస్కరు నిచ్చఁగొల్చి
సుకవిసోమని నాచనసోము నెఱిఁగి, కవిమనోనాథు శ్రీనాథు ఘనత మెచ్చి.

ఉ. ఎమ్మెలు సెప్ప నేల జగ మెన్నఁగఁ బన్నగ రాజశాయికిన్
సొమ్ముగ వాక్యసంపదలు సూఱలు నేసినవాని భక్తిలో
నమ్మినవాని భాగవతనైష్ఠికుఁ డై తగువానిఁ బేర్మితో
బమ్మెరపోతరాజుఁ గవిపట్టపురాజుఁ దలంచి మ్రొక్కెదన్. 12

వ. అని సకలసుకవినికరంబులకు ముకుళితకరకమలుండ నై. 13

ఉ. ఎయ్యది కర్మబంధములు నెల్ల హరించు విభూతికారణం
బెయ్యది సన్మునీంద్రులకు నెల్లఁ గవిత్వసమాశ్రయంబు ము
న్నెయ్యది సర్వమంత్రముల నేలిన దెయ్యది మోక్షలక్ష్మిరూ
పెయ్యది దానిఁ బల్కెద సుహృద్యము భాగవతాఖ్యకుంత్రమున్. 14

వ. అని శ్రీమహాభాగవతపురాణంబునందు షష్ఠస్కంధం బాంధ్రభాష రచియింపం
బూని యీకృతికిం బతిగా నెద్దేవుండు గలం డని వితర్కించి నాకుం గవిత్వ
మహత్త్వంబు సంప్రాప్తం బగుకాలంబు దలంచి నారాయణుండె దైవం బని
యితఁగి మనోరథంబు సఫలం బయ్యె నని యీకృతిఁ గృష్ణార్పణంబు చేసితి
నది యిట్లనిన నేను విద్యాభ్యాసంబునం దగిలి కొండొక నై యుండ నొక్క
నాఁడు దివంబున. 15

చ. కలితవిశేషవస్త్రములు గట్టి హిమాంబుసుగంధచందనం
బలఁది వినూత్నభూషణము లారఁగఁ దాల్చి వినోదలీల నిం
పులమృదుశయ్య నిద్ర దగఁ బొందినచోఁ గనుపట్టుఁ బల్మఱుం
దలమునఁ గమ్ముకొమ్మెఱుఁగుదండము రూపున నిల్చుపోలికన్. 16

సీ. ఉరవడిఁ బ్రాగ్దిశ నుదయించుమార్తాండకోటిబింబచ్ఛాయ గూడినట్లు

హరిహరబ్రహ్మాలయాత్మలలో నుబ్బి కరుణ యొక్కట మూర్తి బెరసినట్లు
ఖరకరకరతీవ్రగతిని గరంగుచు హేమాద్రి చెంతఁ బెల్లెగసినట్లు
ఫణిరాజఫణరాజిమణిగణవిస్ఫూర్తి సుషిరంపువెలి దలచూపినట్లు
తే. లుట్టిపడ్డట్లు కట్టెట్టి నూఁదినట్లు, తేజ మెసఁగంగ నామ్రోల దివ్యవాణి
పూని సాక్షాత్కరించి సంపూర్ణదృష్టిఁ, జూచి యి ట్లని పలికె మంజులముగాను.
ఉ. ఆటలు బాటలుం జదువు లద్భుతముల్ విన నొప్పువాద్యముల్
సాటి దలంప రానిబలుసాములు మున్నగువిద్య లెల్ల నీ
కాటలుఁ బాట లయ్యె విను మన్నిటికిఁ మెఱుఁ గిడ్డభంగి నా
చాటునఁ జాటుకారపదసాధుకవిత్వముఁ జెప్ప మింపుగన్. 18
వ అని యానతిచ్చుజగన్మాతృకృపావలోకనసుశ్లోకుండ నై యే నొక్కశ్లోకంబు
నాఱణంబ నుడివితి నది యెట్టి దనిన. 19
శ్లో.హంసాయ సత్త్వనిలయాయ సదాశ్రయాయ
నారాయణాయ నిఖలాయ నిరాశ్రయాయ
సత్సంగ్రహాయ సగుణాయ సదీశ్వరాయ
సంపూర్ణపుణ్యపతయే హరయే నమస్తే. 20
వ. ఈశ్లోకం బద్దేవి యంగీకరించె నంత మేలుకాంచి యానందభరితుండ నై నాఁట
నుండి చంద్రానుగత యగుచంద్రికయుంబోలె నారాయణాంకితం బయినకవిత్వ
తత్త్వజ్ఞానంబు గోచరం బయ్యె దానికి ఫలంబుగా గోపికావల్లభుని నుల్లం
బున నిడుకొని. 21
ఆ. పలుకఁగలిగె మొదల భాగవతార్థంబు, భర్త కృష్ణుఁడయ్యె భాగ్యమొదవె
నమృతరసముఁ గోర నలరుచింతామణి, పాత్ర సంభవించుభంగి నిపుడు. 22
ఆ. భాగవతము దేటపఱుప నెవ్వఁడు సాలు, శుకుఁడు దక్క నరునిసఖుఁడుదక్క
బుద్ధి దోఁచినంత బుధులచే విన్నంత, భక్తి నిగిడినంత పలుకువాఁడ. 23
ఉ పుట్టిననాఁటనుండియును బుట్టద యెట్టియదట్టు నైనఁ జే
పట్టి నుతింపఁ జిత్తము శుభం బగు మద్వరవాక్యసీమకుం
బట్టము గట్టినాఁడ హరిఁ బాయక తత్కథనామృతంబు నే
నట్టిపడంగఁ జెప్పుదు బుధోత్తము లానుఁడు శ్రోత్రపద్ధతిన్. 24
వ. అని. 25
సీ. శ్రీవత్సగోత్రుండు శివభక్తియుక్తుఁ డాపస్తంబసూత్రుఁ డపారగుణుఁడు
నేర్చారిశాసనుం డెట్టినప్రెగ్గడపుత్రుండు వీరన పుణ్యమూర్తి
కాత్మజాం డగునాదయామాత్యునకుఁ బోలమాంబకునందను లమితయశులు
కసువనామాత్యుండు ఘనుఁడు వీరనమంత్రి సింగధీమణియు నంచితగుణాఢ్య
తే. లుద్భవించిరి తేజంబు లూర్జితముగ, బోది మూర్తిత్రయం బన శుభ్రకీర్తిఁ

బరఁగి రందులఁ గసువన ప్రభువునకును, ముమ్మడమ్మనుసాధ్వీయిమ్ములను వెలసె.

ఉ. ఆడదు భర్తమాట కెదు రాడదు వచ్చినవారి వీడఁగా
నాడదు పెక్కుభాష లెడనాడదు వాకిలి వెల్లి కల్ల మా
ట్లాడదు మిన్న కేని సుగుణావళి కిందిర గాక సాటి యే
చేడియ లేదు చూరికుల శేఖరకస్వయముమ్మడమ్మకున్. 27

క. ఆకసువయమంత్రికిఁ బుణ్యాకల్పశుభాంగి ముమ్మడమ్మ మఁము న్న
వ్యాకులచిత్తుల నిరువుర, శ్రీకరగుణగణులఁ బుణ్యశీలురఁ గాంచెన్. 28

క. అంగజసమలావణ్యశు,భాంగులు హరిదివ్యపదయుగాంబుజవిలస
ద్భృంగాయమానచిత్తులు, సింగయ తెలగయలు మంత్రి శేఖరు లనఁగన్. 29

క. అం దగ్రజుఁడ శివపూ,జం దనరినవాఁడ విష్ణుచరితామృతని
ష్యందిపటువాగ్విలాసా,నందోచితమానసుండ నయకోవిదుఁడన్. 30

వ. తావునం గృష్ణపాదారవిందసందర్శనాదర్శితలాయమానచిత్తుండ నయి. 31

షష్ఠ్యంతములు

క. శ్రీపతికి మత్పతికి నుత, గోపతికిఁ ద్రిలోకపతికి గురుజనపదసం
తాపనివారణమతికిని, బ్రాపితసనకాదితతికి బహుతరధృతికిన్. 32

క. హరికి గురుకలుషకుంజర, హరికి బలాభీలహరికి నంతస్థ్సితగ
హ్వారికి నరహరికి రతీత, కరికిఁ గరాగ్రస్థగిరికి ఘనతరకీరికిన్. 33

క. గుణికి సమాశ్రితచింతా,మణికి మహేంద్రాదిదివిజమండలచూడా
మణికిఁ బ్రకల్పితశయ్యా,ఫణికి నురోభాగకౌస్తుభ ప్రియమణికిన్. 34

క. కంసాసురసంహరున, కంసాంచితకర్ణకుండలాభరణునకున్
హింసాపరపరమస్తక, మాంసకరాళితగదాభిమతహస్తనకన్. 35

క. వరయోగిమానసాంతగ,కరణసుధాంభోధిభావకల్లోలలస
త్పరతత్త్వశేషశాయికిఁ, జిరదాయికి సకలభక్తచింతామణికిన్. 36

వ. సమర్పితంబుగా నాయొనర్పం బూనినషష్ఠస్కంధంబునకుఁ గథాప్రారంభ
క్రమం బెట్టి దనిన హరిచరణస్మరణపరిణామవినోదు లయినశౌనకాదులకు నిఖిల
పురాణేతిహాసనిర్ణయవిఖ్యాతుం డైనసూతుం డిట్లనియె. 37

క. శ్రీరమణీరమణకథా, పారాయణచిత్తుఁ డగుచుఁ బరికెఁ బరీతో
ద్భారమణుఁ డాదరంబున, సూరిజనానందసాంద్రు శుకయోగీంద్రున్. 38

సీ. షడ్గుణైశ్వర్యశాశ్వతమూర్తి వయినట్టిమునినాథ దయతోడ ముక్తిపదము
మున్నుగా నేమార్గమున వినిపించితి వారయ నపవర్గభూరిమహిమఁ
గ్రమయోగసంభవబ్రహ్మంబుతోఁ గూడ ననువొంద నగు నని వినుతి కెక్క
మతియు సత్త్వరజస్తమఃప్రభావంబులఁ గడిఁది యై యున్నట్టికర్మచయము

తే. నప్పటప్పటి కడఁగని యట్టిప్రకృతి, గలుగుపురుషనిభోగార్థఘటనదేహా

కారణారంభరూపమార్గంబు మొదలు, మాటిమాటికి నన్నియుఁ దేటపడఁగ.

వ. మఱియు ననేకపాపలక్షణంబు లగునానావిధనరకంబులును వాని కాద్యంతంబులును స్వాయంభువసంబంధి యగుమన్వంతరంబును బ్రియవ్రతోత్తానపాదుల వశంబును దచ్చరిత్రంబును ద్వీపవర్షసముద్రాదినదున్నదార్శిన వనస్పతులును భూమండలసంస్థాపనంబును వానిపరిమాణంబును జ్యోతిశ్చక్రచలనప్రకారంబును విభుం డయినపరమేశ్వరుం డెవ్విధంబున నిర్మించె నావిధం బంతయు నెఱిఁగించినాఁడ విప్పుడు. 40

ఆ. కడిఁది వేదనలకుఁ గారణం బై యుండు, గుఱుతు లేనినరకకూపరాశి
పాలుగాక నరుఁడు బ్రతికెడుమార్గంబు, పరమపుణ్య తెలియఁబలుకవయ్య. 41

వ. అనినం బరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుం డి ట్లనియె. 42

క. కట్టా త్రికరణ మెఱుఁగక, పుట్టినదురితముల నపుడ పొలియింపనియా
కట్టిఁడి దేహం బుడిగినఁ, గొట్టాడును బిట్టు నరకకూపంబులలోన్. 43

ఉ. కావునఁ గాలకింకరవికారము గానకమున్న మృత్యుదు
ర్భావనఁ జిత్తముఁ వెడఁగుపాటును జెందకమున్న మేనిలో
జీవము వెల్లుచుండఁ దనచెల్వము దప్పకమున్న పన్నుగాఁ
బావనచిత్తుఁ డై యఘముఁ బాయుతెఱం గొనరింపఁగాఁ దగున్. 44

క. కాలం బెడ గని పాపము; మూలముఁ జెఱుపంగవలయు మును రోగములం
దేలినదోషము నెఱుఁగుచు, వాలాయము దాని నడఁచువైద్యునిభంగిన్. 45

సీ. అగవుఁడు నాతని కనియె భూకాంతుండు కనుకలి వినుకలి గలిగినట్టి
పాపము దనకు నొప్పనిదని కని చాలఁ బరితప్తుఁ డయ్యెఁ గ్రమ్మఱి నొనర్చు
మూఢాత్మునకు దోషమోచనం బెయ్యది యారయ నెఱిఁగింపు మదియుఁగాక
కలుష మొక్కొక్కచోటఁ గావించునొకచోటఁ గావింపకుండుఁ దత్కర్మ మెఱిఁగి

ఆ. యిట్టిజనుఁడు పుణ్య మేరీతిఁ జేసిన, నది ఫలింప నేర దని తలంతు
సలిలమందు మేనిమలినంబు వోకుండ, గజము స్రుంకువెట్టుగతియుఁబోలె. 46

వ. అనిన శుకుం డి ట్లనియె. 47

క. కర్మము గర్మముచేతను, నిర్మూలము గాదు తెలియ నేరక తా నే
కర్మము సేసినఁ దత్ప్రతి, కర్మం బొనరింప వలయుఁ గలుషవిదూరా. 48

క. హితవు గలకుడుపు మఱి రు,గ్వితతులఁ బొడమంగ నీనివిధమున నతిస
ద్వ్రితుఁ డైనవాఁడు నిర్మల, మతిచే నఘరాశి నెల్ల మట్టము సేయున్. 49

చ. తపమున బ్రహ్మచర్యమున దానమునన్ శమసద్దమంబులన్
జపమున సత్యశౌచముల సన్నియమాదియమంబులం గృపా
నిపుణులు ధర్మవర్తనులు నిక్కము హృత్తనువాక్యజంపుఁ బా
పపుగుది ద్రుంతు రగ్ని శతపర్వవనంబుల నేర్చుకైవడిన్. 50

వ. అదియునుం గాక. 51

ఉ. కొందఱు పుణ్యవార్తనులు గోపకుమారపదారవిందజా
నందమరందపానకలనారతషట్పదచిత్తు లౌచు గో
విందపరాయణుల్ విమలవేషులు దోష మడంతు రాత్మలం
జెందినభక్తిచేత రవి చేకొని మంచు నడంచుకైవడిన్. 52

క. హరిభక్తిచేతఁ గొందఱు, పరిమార్తురు మొదలు ముట్ట పాపంబుల ని
ష్ఠురతరకరముల సూర్యుం, డరుదుగఁ బెనుమంచుఁ బించ మడఁచినభంగిన్. 53

క. దంతిపురనాథ వినుమొక, మంతన మెఱిఁగింతు శమదమంబులు నంహో
వంతు శుభవంతుఁ జేయవు, కంతునిగుభక్తి ముక్తిఁ గలిగించుగతిన్. 54

సీ. హరికి నర్థముఁ బ్రాణ మర్పితంబుగఁ జేయువానికైవల్య మెవ్వనికి లేదు
వనజలోచనుభక్తవరుల సేవించినవానికైవల్య మెవ్వనికి లేదు
వైకుంఠనిర్మలవ్రతపరుం డైనట్టివానికైవల్య మెవ్వనికి లేదు
సరసిజోదరుకథాశ్రవణలోలుం డైనవానికైవల్య మెవ్వనికి లేదు

తే. లేదు తపముల బ్రహ్మచర్యాదినియతి, శమదమాదుల సత్యశౌచముల దాన
ధర్మఖముల సుస్థిరస్థాన మైన, వైష్ణవజ్ఞానజనితనిర్వాణపదము. 55

తే. అరయ నెన్నఁడుఁ జేటు లేనట్టిముక్తి, వర్ష్మిలోకమందు నెవ్వరికిఁ గలదు
సాధులును బుణ్యశీలురు సజ్జనులును, హరిపరాయణతత్పరు లయినఁ గాక. 56

క. అరుదుగ నరహరిభక్తిం, బొరయనియాపురుషసుకృతపుంజంబులు వే
మఱుఁ బుణ్యుఁ జేయనేరవు, నరవర మధుఘుటమునఁ బెక్కునదులుంబోలెన్. 57

చ. సతతమునఁ గృష్ణపాదజలజంబులయందు మనంబు నిల్పుసు
వ్రతులుఁ దదీయశుద్ధగుణరాగులుఁ గాలునియుగ్రపాశసం
హతుల ధరించుతత్సుభటకోఘములం గలలోనఁ గాన రే
గతులను దుష్టకర్మములు గైకొని వారలఁ జెంద నేర్చునే 58

వ. కావున నీయర్థంబునకుం బురాతనం బగునొక్కయితిహాసంబు గల దది విష్ణు
దూతయమదూతసంవాదం బనంబడు దాని నెఱింగింతు నాకర్ణింపుము. 59

అజామిళోపాఖ్యానము

సీ. నరనాథ వినుము కన్యాకుబ్జపురమునఁ గలఁడు బ్రాహ్మణుఁ డజామిళుఁ డనంగఁ
బాతకుం డతులనిర్భాగ్యుం డవజ్ఞుండు నష్టసదాచారి కష్టరతుఁడు
జూదంబులందు దుర్వాదంబులందును శౌర్యంబునందు మచ్చరము గలిగి
తొ త్తాత్మపత్నిగా మత్తుఁ డై వరియించి కొడుకులఁ బదుగురఁ బడసి చాల

ఆ. మోహజలధిలోన మునిఁగి ముచ్చట దీఱి, బాలలాలనాదిలీలఁ దగిలి
పెద్దకాల మతఁడు పెంపార సుఖియించి, ఫలితమెల్ల వదలి పతితుఁ డయ్యె.

సీ. నిర్మలం బనఁ జాల నెఱియుచిత్తం బన నల్లనివెండ్రుకల్ దెల్ల నయ్యెఁ

దగుమోహపాశబంధంబు జాతీనమాడ్కిఁ బొదలినయంగముల్ వదలివ్రేలె
నింద్రియంబులకోర్కులీక నొల్ల ననుభంగి నుడుగక తలసాల వడఁకఁజొచ్చెఁ
దమకంబుప్రాయంబుఁ దగిలిపోయినమాడ్కి లోచనంబులమాడ్కి నీచమయ్యె

ఆ. వగరు పుట్టె నంతఁ జెగలె దంతంబులు, నుక్కసయును దగ్గుఁ బిక్కటిల్లె
శిరసు నొవ్వఁదొడఁగెఁ జెవరె మనం బంతఁ, గడిఁది యైనముప్పికాలమునకు.

ఆ. ఎనయ నతని కెనుబదెనిమిదివర్షంబు, లంత నరుగుటయును భ్రాంతుఁ డగుచుఁ
గోరి పిన్నకొడుకు నారాయణాఖ్యుండు, బాలుఁ డగుట మిగుల భక్తిఁజేసి.

క. తనసతియుఁ దానుఁ గూరిమి, మనమునఁ బెనఁగొనఁగ నక్కుమారుని ననిశం
బును ముద్దుసేయుచుండెను, జనవర వాత్సల్య మాత్మ సందడిగొనఁగన్. 63

క. బాలుని ముగ్ధవచోఁబుజు, ఫాలుని నిజజనకబంధుపరిణామకళా
శీలుని లోలతఁ గనుకొని, యాలరిబ్రాహ్మణుఁడు నందితాత్ముం డగుచున్. 64

క. అత్యంతపానభోజన, కృత్యంబులఁ బొత్తు గలిగి క్రీడలఁ దత్పాం
గత్యంబు వదల కాగత, మృత్యువుఁ గాన నేరఁ డయ్యె మిక్కిలి జడుఁ డై.

తే. తెలియ కీరీతి నతఁడు వర్తించుచుండ, భయద మగుమృత్యుకాలంబుప్రాప్తమైన
భూరివాత్సల్యవృత్తినప్పుత్రుఁదలఁచి,యాత్మఁ బ్రలపించె నారాయణా యటంచు. 67

వ. అప్పుడు.

క. కింకరుల ధర్మరాజవ,శంకరుల దురంతమరితసరుధికజననా
శంకరుల సకలలోకభ,యంకరులం గనియె నింద్రియాకులుఁ డగుచున్. 68

క. ఘాతుకుల దండచండిత, పాతకుల మహోగ్రకర్మభరనిష్కరుణా
జాతకుల: బ్రేతనాయక, దూతకసంతతుల నతఁడు దూరమునందున్. 69

మ. కనియెన్ బ్రాహ్మణుఁ డంత్యకాలమున వీఁకన్ రోషనిష్ఠ్యూతులన్
ఘనపీనోష్ఠనికాసవక్త్రవిలసద్ఘర్ఘోణపేతులన్
జనసంత్రాసకరోద్యతాయతసుపాశశ్రేణికాహేతులన్
హననవ్యాప్తివిభీతులన్ మువుర నాత్మానేతలన్ దూతలన్. 70

వ. ఇట్లతినికృతతుండగండాభోగవిభాగవిషమవిస్ఫుత్తనేత్రులు నతిపుష్టనిష్ఠురతను
యష్టిసంవేష్టితమహోర్ధ్వరోములు నభ్యస్తసమస్తజీవాపహరణకరణప్రశస్త
హస్తనిన్యస్తసాశథారులు నగుయమభటుల మువ్వురం గనుంగొని యజామి
ళుండు వికలేంద్రియుండును వికంపితప్రాణుండును వికృతలోచనుండును విహ్వ
లాత్మకుండును నై.

క. దూరమున నాడుబాలుఁడు, బోరనఁ దనచిత్తసీమఁ బొడగట్టిన నో
నారాయణ నారాయణ, నారాయణ యనుచు నాత్మనందను నొడివెన్. 72

చ. మరణపువేళ నద్దనుజరుద్దనుసంస్మరణంబు సేయఁ ద
త్పరిసరవర్తి లాత్మపరిపాలకునామము నాలకించి ని

భ్రుకుటిభయంకరాస్యులు సుభీషణదీర్ఘనఖాంకురాయుధుల్
ఖరతరభాషులు వికటకల్పితవేషుల దీర్ఘరోషులన్ 73

క. దాసీభర్తనజామిళ, భూసురుఁ దత్తనువువలన బోరన వెలికిం
దీసినయమభటులఁ దొలఁగఁ, ద్రోసిరి శ్రీనరునికూర్మిదూతలు కడిమిన్. 74

విష్ణుదూతయమదూతలసంవాదము

వ. ఇట్లు విష్ణుదూతలవలన నిర్ధూతప్రయత్నులై యమదూత లిట్లనిరి. 75

క. ఎవ్వనివాకలు మాతోఁ, జివ్వకుఁ గత మేమి యిట్లు చిక్కినవానిం
గ్రొవ్వున విడిపించితి రిఁక, నవ్వులకో జమునిశాసనంబులు జగతిన్. 76

వ. అదియునుం గాక.

సీ. ఎవ్వరు మీరయ్య యీభవ్యరూపముల్ గన్నుల కద్భుతక్రమ మొనర్చె
దివిజులో భువిజులో దేవతాప్రవరులో సిద్ధులో సాధ్యులో చెప్పరయ్య
దళితపాండురపద్మదళదీర్ఘ నేత్రులు వరపీతకౌశేయవాసు లరయ
గండమండలనటత్కుండలద్వయులును బటుకిరీటప్రభాభాసితులును

తే. భూరిపుష్కరమాలికాచారువక్షు, లమితకోమలనవయౌవనాధికులును
బాహుకేయూరమణిగణభ్రాజమాన, ఘనచతుర్భుజు లభ్రసంకాశరుచులు. 78

క. ధనువులు నిషంగచయములుఁ, గనదంబుజశంఖచక్రఖడ్గగదాసా
ధనములు ధరియించినమీ, తనువులు లోకముల కద్భుతం బొనరించెన్. 79

క. శాంతంబు లయినమీతను, కాంతులు జగములను దిశలఁ గలిగినబహుళ
ధ్వాంతములఁ బాఱఁ దోలుచు, సంతస మొనరించె నిపుడు సర్వంకషమై. 80

వ. ఇట్లఖిలలోకానందకరకర్మాకారులు నఖిలవిభ్రాజమానతేజోదుర్ని రీక్ష్యమాణులును నిఖిలధర్మపాలురును నగుమీరు ధర్మపరిపాలుర మస్ము నడ్డపెట్టం గతంబేమి యనిన వారు ధర్మరాజానుచరులు గా రనుతలంపున ముందస్మితకందళిత ముఖారవిందు లయి గోవిందునికందువమందిరంబు కావలివారలు వారివాహ గంభీరనిర్ఘోషపరిపోషణంబుల ని ట్లనిరి. 81

ఉ. మీరు పరేతనాయకుని మేలిమిదూత లటేనిఁ బల్కుఁడా
తోరపుఁబుణ్యలక్షణము దుష్కృతభావము దండకృత్యముల్
బీరముతోడ నీతని కభీష్టనివాసము నోలి దండ్యు లై
వ్వారలొ సర్వభూతములొ వా రొకకొందఱు పాపకర్ములో. 82

వ. అనిన యమభటు లి ట్లనిరి. 83

క. వేదప్రణిహితమే యను, మోదంబుగ ధర్మ మయ్యె మున్ను తదన్యం
బేది యగు నది యధర్మం, బౌదియు హరిరూపు వేద మని వినుకతనన్. 84

సీ. ఎవ్వనిచేఁ దన యిరవొందు త్రిగుణస్వభావ మైనట్టియీప్రాణిచయము
లనుగుణనామక్రియారూపములచేత నేర్పడుగతిఁ దాన యెఱుఁగఁబడును

నర్మ్యము డనలంబు నాకాశమును బ్రభంజనుఁడు గోచయమును శశధరుండు
సంధ్యలు దివములు శర్వరీచయములుఁ గాలంబు వసుమతీజాలములును

తే. దేహధారికి సాక్షు లై తెలుపుచుండ, దండనస్థానవిధము సద్ధర్మగతియుఁ
దగులుమీ రీక్రమానురోధనముసేసి, యఖిలకర్తలు దండాస్థలరయ నెపుడు.

తే. కోరికర్మంబునడపెడువారికెల్లఁ, గలితశుభములు నశుభముల్ గలుగుచుండు
నరయఁగా దేహి గుణసంగి యైనయపుడె, పూని కర్మంబుసేయక మానరాదు.

క. ప్రకృతమునఁ దా నొనర్చిన, సుకృతము దుష్కృతము నెంత చూడఁగ నంతే
వికృతి గని యనుభవించును, నకృతమతిం దత్ఫలంబు నతినిపుణుండై. 87

వ. మఱియు వినుండు జన్మంబు శాంతఘోరమూఢగుణంబులచేత నైనను సుఖ
దుఃఖగుణంబులచేతనైనను ధార్మికాదిగుణంబులచేతనైనను సకలభూతంబులు
త్రైవిధ్యంబు నేప్రకారంబునం బొందు నాప్రకారంబున జన్మాంతరంబునం
బొందుచుండు దేవుండైనయమఁడు సర్వజీవాంతర్యామియై ధర్మాధర్మయుక్తం
బైనపూర్వరూపంబుల విశేషరూపంబులచేతం జూచుచుండి వానికనురూపం
బులఁ జింతించుచుండు నవిద్యోపాధిజీవుండు తమోగుణయుక్తుం డైప్రాచీన
కర్మంబులచేత నేర్పడినవర్తమానదేహంబు నే నని తలంచుచుండి నష్టజన్మస్మృతి
గలవాఁ డై పూర్వాపరంబు లెఱుంగం జాల కుండు మఱియుఁ గర్మేంద్రియంబుల
చేతఁ గర్మంబులం జేయుచుండి జ్ఞానేంద్రియంబులచేతఁ దమోవిషయంబు లైన
శబ్దస్పర్శరూపరసగంధంబుల నెఱుంగుచుండి పదియాఱవది యైనమనంబుతోఁ
గూడి పదియేడవవాఁ డగుచుండి షోడశోపాధ్యంతర్గతుండై యొక్కరుం డైన
జీవుండు నర్వేంద్రియవిషయప్రతిసంధానంబుకొఱకు జ్ఞానేంద్రియకర్మేంద్రియ
మనోవిషయంబులఁ బొందుచుండి షోడశకళలు గలిగి లింగశరీరం బనం బరఁగి
గుణత్రయకార్యంబనునిమిత్తంబున హర్షశోకభయంబుల నిచ్చుచున్నసంసా
రంబు ధరియించుచుండు విజితషడ్వర్గుం డైనదేహికర్మంబు లొల్లనిబుద్ధి నెఱిం
గియు వినియుఁ గర్మంబులు సేయుచుండి తనసంచాకకర్మంబునం జుట్టుకొన్నపసిరి
కాయపురువునుంబోలె నిర్గమోపాయంబెఱుంగక నాశంబు నొందుచుండు వర్త
మానవసంతాదికాలంబు భూతభావివసంతాదికాలయోగ్యం బైనపుష్పఫలాదు
లు తత్కాలజ్ఞాపకంబు నెట్లుసేయునట్లుభూతభావిజన్మంబులకు ధర్మాధర్మంబులు
నిదర్శనంబులు సేయుచుండు నొక్కనరుండు నొకక్షణంబును గర్మంబు సేయ
కుండువాఁడు లేఁడు పూర్వసంస్కారంబులు గలగుణంబులచేతఁ బురుషుండవ
శుండు గావున బలిమిఁ గర్మంబు సేయింపం బడుచుండు నవ్యక్తనిమిత్తంబు
నొంది తదనురూపంబు లైనస్థూలసూక్ష్మశరీరంబులు మాతాపితృసదృశంబు
లగుచుండు నిట్టివిపర్యయంబు పురుషునికిఁ బ్రకృతిసంగమంబునం గలుగు

చుండు నాప్రకృతి పురాణపురుషుం డైనయప్పరమేశ్వరుని సేవించినం దలంగు చుండు. 88

సీ. కావున నితఁడు సత్కర్మవర్తనమున భూదేవకులమునఁ బుట్టినాఁడు
దాంతుఁ డై శాంతుఁ డై ధర్మసంశీలుఁ డై సకలవేదంబులఁ జదివినాఁడు
అనయంబు గురువుల నతిథులఁ బెద్దలఁ జేరి శుశ్రూషలఁ జేసినాఁడు
సర్వభూతములకు సమబుద్ధి యై చాల బహుమంత్రసిద్ధులఁ బడసినాఁడు

తే. సత్యభాషణనియమంబు జరపినాఁడు, నిత్యనైమిత్తికాదుల నెరపినాఁడు
దండిలోభాదిగుణములఁ దరపినాఁడు, మంచిగుణములు తనయందు మరపినాఁడు.

క. సతతాచారసమంచిత, మతి యై సుజ్ఞానమునకు మురగెడుతఱి నా
యతగతి నాతని కంగజ,మత మై నవయౌవనాగమం బెడసొచ్చెన్. 90

సీ. కడకంట యౌవనగర్వంబు వొడగట్టె మదిలోన నుద్రేకమదము డొల్లఁ
గడు మేనఁ గామవికారంబు దలచూపె ముఖమునఁ జిఱునవ్వు మొలకలెత్తె
నతిపుష్టి నిష్ఠురం బయ్యె దేహం బెల్లఁ గచభారమున నెఱికప్పు మెఱసెఁ
గటిభారమున నూరుకాండములు జిగి మీఱె బాహుశాఖలు దీర్ఘభంగిఁదోఁచె

ఆ. సురము విపులమయ్యె నుల్లసద్వరకాంతి, పూర మంగకమునఁ బొందుపడియె
భూరితేజుఁ డయినభూసురాన్వయునకు, నభినవైకయౌవనాగమమున. 91

క. హృదయమునఁ బొడమియౌవన, మదము వెలిం దోఁచుభంగి మానితరుచిఁ ద
ద్వదనమున నూఁగుమీసలు, వొదలుచుఁ గప్పడరి చూడఁ బొంకం బయ్యెన్. 93

వ. మఱియును.

క. తమ్మివిరిమీఁద వ్రాలిన, తుమ్మెదపంక్తియునుబోలెఁ దోరపులీలం
గ్రమ్ముకొని విప్రతనయుని, నెమ్మొగమునఁ గానఁబడియె నెఱిమీసంబుల్. 94

వ. అంత ననంగబ్రహ్మతంత్రంబునకు వసంతుం డొనర్చునంకురార్పణారంభంబునుం బోలె లలితకిసలయవిసరప్రసార భాసుర బహుపాదపాదిపురోపవన పవనజవన ప్రభావపరికంపిత విటవిటీజనహృదయ ప్రఫుల్లపల్లవభల్లంబును ననూన ప్రసూన నిర్భరగర్భవిర్భూత సురభిపరాగపటల పటఘటితనభోమండలంబును నమంద నిష్యంద మరందబిందుసందోహ కందళిత చిత్తముత్తమధుపసంకులయుం కారముఖరితసకలదిఙ్మండలయంబును నిరంతరధారాళరసభరితపరిపక్వఫలాను భవప్రభవసమ్మోదవాదశుకప్రముఖపతంగకోలాహలంబును నై మధుమాసంబు సర్వజనమనోహరంబును నై నిఖిలవనపాదపంబుల నలంకరించె నయ్యవసరం బున నజామిళుండు పితృనిర్దేశంబునం గుశసమిత్పుష్పఫలార్థంబు వనంబున కరిగి తిరిగివచ్చుసమయంబున నొక్కలతాభవనంబున. 95

క. బద్ధానురాగ యై స్మర,యుద్ధంబున కలరుబుద్ధి నురుకామకళా
సిద్ధ యగువృషలితోఁ బ్రియ,వృద్ధిం దగఁ గూడి యున్నవిటునొరుఁ గాంచెన్.

క. భటునిఁ రతిశాస్త్రకళా,ర్భటునిఁ వరయౌవనానుభవమదవిభవో
ద్భటునిఁ సురతేచ్ఛాసం,ఘటునిఁ విగతాంబరోరుకటునిఁ వీటునిన్. 97

శా. హాలాఘూర్ణితనేత్రతో మదనతంత్రారంభసంరంభతో
ఖేలాపాలనయోగ్యభూవిభవతోఁ గీర్ణాలకాజాలతో
హేలాలింగనభంగివేషవతితో నిచ్ఛావతీమూర్తితోఁ
గేళిం దేలుచు నున్నవానిఁ గనెఁ బుంఖీభూతరోమాంచుఁ డై. 98

క. కలికి వరుమచనకదనపుఁ, బలుకులకలకలము బెడఁగువడు మేఖలము
వ్యాలరవళిఁ దగిలి గతిగొనఁ, గలకంఠి రతంబు సలుపుగమకముఁ గనియెన్. 99

క. కవకవ నై పదనూపుర, రవరవ లాగుబ్బికొన్న రతిపతిగతులం
జివచివ నై వీటు చెవులకు, రవళిఁ రతిసల్పురతులరవరవ గనియెన్. 100

చ. కురు లళికంబుపై నెగయఁ గ్రొమ్ముడి వీడఁగ గుబ్బదోయిపై
సరములు చౌకళింపఁ గటిసంగతి మేఖల తాళగింప స
త్కరవరకంకణావళులు గర్జిలఁ గౌ నసియాడ మీఁదు గా
మరునివినోదముల్ సలిపె మానిని యౌవనగర్వరేఖతోన్. 101

క. మవ్వపుసుకుమారాంగిని, జవ్వని నుపగూహనాదిసముచితరతుల
నివ్వటిలుదానిఁ గని మది, నువ్వి ళ్లూరంగ మన్మథోద్దీపనుఁ డై. 102

తరలము. బహుళదృప్తరిపాకమోహనిబద్ధుఁ డౌచు మనంబులో
సహజకర్మము వేదశాస్త్రము సాత్త్వికంబుఁ దలంచి త
న్నిహితచిత్తము వట్టి పట్టఁగ నేరఁ డయ్యె సదామనో
గహనమందు మరుండు పావకుకైవడిం జరియింపఁగాన్. 103

శా. ఆలీలావతిగండపాళికలపై హాసప్రసాదంబుపై
నాలోలాలకపంక్తిపై నళికపై నాకర్ణదృగ్భాతిపై
హేలాపాదికుచద్వయోరుకటిపై నిచ్చల్ పిసాళింపఁగా
జాలిం బొందుచు నాత్మఁ గుందుచు మనోజాతానలోవేతుఁ డై. 104

తే. మఱి కులాచారవర్తన మాటుచేసి, పరఁగుపిత్రర్థములు దానిపాలుచేసి
సాధులక్షణగుణవృత్తిఁ జాలుచేసి, లోలలోచనపఁ జెంది లోలుఁ డయ్యె. 105

క. శ్యామను సుమాస్త్రఖేలన, కామను సుగుణాభిరామఁ గమనీయగుణ
స్తోమ నిజభామ నొల్లక, ధామమున సటించెఁ గ్రించుఁదనమున జడుఁ డై. 106

ఉ. బంధులఁ దిట్టి సజ్జనుల బాధలఁ బెట్టి యనాథకోటిఁ బెం
బండెలు సుట్టి యీరములు వట్టి పథంబులు గొట్టి దిట్ట యై
నిందల కోర్చి సాధులకు నిందితుఁ డై గడియించువిత్తమా
సుందరి కిచ్చి మచ్చిగలు సొం పెదఁ గూర్చి వసించెఁ దత్కృపన్. 107

సీ. సముచితశ్రుతిచర్చఁ జర్చింప నొల్లక సతికుచద్వయచర్చఁ జర్చసేయుఁ

దర్కకర్కశపాశతర్కంబు గా దని కలికితోఁ బ్రణయతర్కంబు సేయు
స్మృతిపదవాక్యసంగతి గాక తత్సతిపదవాక్యసంగతి పరఁగఁ జేయు
నాటకాలంకారనైపుణం బుడిగి తన్నాటకాలంకారపాటిఁ దిరుగుఁ
తే. బరఁగఁ జిరకాల మీరీతిఁ బాపనీయతి, రమణ దాసీకుటుంబభారము వహించి
యదికుటుంబినిగాఁగఁబాపాత్ముఁ డగుచు, నశుచియునుదుష్టవర్తనుఁడై మెలంగె.
క. అటు గాన పాపకర్మునిఁ, గుటిలుని సుజనార్థ ధూర్తుఁ గ్రూరుని నే మా
రటమునఁ గొని యేఁగెద మం,తట దండమువలన నితఁడు ధన్యత నొందున్.
వ. ఇట్లు వలుకు చున్న యమదూతల వారించి నయకోవిదు లైనభగవద్భూత
లి ట్లనిరి. 110
క. అవురా ధర్మవివేక, శ్రవరులపస గానఁబడియెఁ బాపము పుణ్యో
ద్భవుల యదండ్యులదండన, వివరం బొనరింపఁబడియె విధి యెఱుఁగమిచేన్.
చ. సములును సాధులుఁ విహితశాసనులుఁ సుదయాళురుఁ శుభో
త్తమగుణు లైనయట్టితలిదండ్రులు బిడ్డల కెగ్గు సేయుచోఁ
గ్రమమున వార లెవ్వరికిఁ గైకొని కుయ్యిడఁ జాలువారు సం
భ్రమమున మామనంబులఁ దిరంబుగఁ జర్చ యొనర్చి చూడుఁడా. 112
ఆ. ఎఱుక గలుగునాతఁ డేది యొనర్చిన, నది యొనర్థ రితరు లైనవార
లతఁడు సత్య మిట్టి దనిరేని లోకంబు, దత్ప్రవర్తనమునఁ దగిలి యుండు. 113
ఆ. నెమ్మిఁ దొడలమీఁద నిద్రించుచెలికాని, నమ్మఁదగినవాఁడు నయము విడిచి
ద్రోహబుద్ధిఁ జంపఁ దొడరునే యెం డైనఁ, బ్రీతి లేక ధర్మభూతలార. 114
ఆ. చిత్త మెల్ల నిచ్చి చెలితనంబున వచ్చి, నచ్చి కలయ మెచ్చి నమ్మువానిఁ
గరుణగలుగువాఁడు కడుసౌమ్యుఁ డగువాఁడు, చింతసేయ కెట్లు సెఱుప నేర్చు.
వ. అదియునుం గాక. 116
ఉ. ఈతఁడు కోటిసంఖ్యలకు నెక్కుడుపుట్టువులందుఁ జెంది యా
యాతము లైనపాపనివహంబుల నన్నిటిఁ బాఱఁదోలి ప్ర
ఖ్యాతమతిఁ మహామరణకాలమునఁ హరిపుణ్యనామసం
భూతసుధామయాద్భుతవిభూతికరాక్షరసంగ్రహంబునన్. 117
సీ. బ్రహ్మహత్యానేకపాపాటవుల కగ్నికీలలు హరినామకీర్తనములు
గురుతల్పకల్మషక్రూరసర్పములకుఁ గేకులు హరినామకీర్తనములు
తపనీయచౌర్యసంతమసంబునకు సూర్యకిరణముల్ హరినామకీర్తనములు
మధుపానకిల్బిషమదనాగసమితికిఁ గేసరుల్ హరినామకీర్తనములు
తే. మహితయోగోగ్రనిత్యసమాధివిధుల, నలరు బ్రహ్మాదిసురులకు నందరాని
భూరినిర్వాణసామ్రాజ్యభోగభాగ్య, ఖేలనంబులు హరినామకీర్తనములు. 118
సీ. ముక్తికాంతైకాంతమోహనకృత్యముల్ గేలిమై హరినామకీర్తనములు

సత్యలోకానందసౌభాగ్యయుక్తములై హరినామకీర్తనములు
మహితనిర్వాణసామ్రాజ్యాభిషిక్తములై హరినామకీర్తనములు
బహుకాలజనితతపఃఫలసారములై హరినామకీర్తనములు

తే. పుణ్యమూలంబు లనపాయపోషకంబు, లభిమతార్థంబు లజ్ఞానహరణకరము
లాగమాంతోపలబ్ధంబు లమృతసేవ, లార్తశుభములు హరినామకీర్తనములు.

క. కామంబు పుణ్యమార్గ, స్థేమంబు మునీంద్రసాంద్రచేతస్సరసీ
ధామంబు విష్ణునిర్మల, నామంబుఁ దలంచువాఁడు నాథుఁడు గాఁడే. 120

క. డెందంబు పుత్రువలనం, జెందిన దని తలఁప వలదు శ్రీపతిపే రే
చందమున నైనఁ బలికిన, నందకధరుఁ డందుఁ గలఁడు నాథుం డగుచున్. 121

ఆ. బిడ్డవేరు వెట్టి పిలుచుట విశ్రామ, కేలి నైన మిగుల గేలి నయినఁ
బద్యగద్యగీతభావార్థముల నైనఁ, గమలనయనుఁ దలఁప గలుషహరము. 122

ఉ. కూలినచోటఁ గొట్టుపడి కుందినచోట మహోజ్ఝరాదులం
బ్రేలినచోట సర్పముఖపీడల నందినచోట నార్తులై
తూలినచోట విష్ణు భవదూరునిఁ బేరొక్కనిఁ దేని మీఁద న
క్కాలునియాతనావితతిఁ గానరు పూనరు దుఃఖభారముల్ 123

సీ. అతిపాపములకుఁ బ్రయత్నపూర్వకముగఁ దనుపాపముల కమితంబుగాఁగ
సన్మునివరులచే సంపాద్యమై యుండు నిర్మలం బగుపాపనిష్కృతములు
గ్రమరూపమున నుపశమనంబు లగుఁ గాని తత్పాపచయమును దలఁప లేవు
సర్వకర్మంబుల సంహార మొనరించి చిత్తంబునకుఁ దత్త్వసిద్ధి నొసఁగు

ఆ. నొనర నీశునేవ యోగిమానససరో, వాసునేవ హేమవాసునేవ
వేదవేద్యనేవ వేదాంతవిభునేవ, పరమపురుషపాదపద్మసేవ. 124

క. హరి నెఱుఁగనియాబాలుఁడు, హరిభక్తులతోడఁ గూడి హరి యనువాఁడున్
సరియై దోషము లడఁచును, గరువలితో నగ్ని దృణము గాల్చినభంగిన్. 125

ఉ. ఆరయ వీర్యవంత మగునౌషధ మెట్లు యదృచ్ఛ గొన్నఁ ద
చ్చారుగుణంబు రోగములఁ జయ్యనఁ బాపెడుమాడ్కిఁ బుణ్యవి
స్ఫారుని నంబుజోదరునిఁ బాయరుఁ డజ్ఞుఁ డవజ్ఞఁ బల్కినన్
వారక తత్ప్రభావము ధ్రువంబుగ నాత్మగుణంబుఁ జూపదే. 126

క. ధృతి దప్పినతఱిని బురా,కృతమునఁ గా కెట్లు దోఁచుఁ గేశవుఁడు మదిన్
మితి లేనిజగముఁ దాల్చిన, యతఁ డొక్కనిమనములోన నడఁగెడువాఁడే.

మ. నిరతం బై నిరవద్య మై నిఖిలచిన్నిర్మాణ మై నిత్య మై
నిరహంకారగుణాఢ్య మై నియమ మై నిర్దోష మైనట్టి శ్రీ
హరినామస్మరణామృతం బితఁడు ప్రత్యక్షంబు సేవించెఁ దా
మరణాంతంబున నిట్టిసజ్జనునిధర్మం బేల వ్యర్థం బగున్. 128

వ. అని యిట్లు భగవద్భూతలు భాగవతధర్మంబు నిర్ణయించి బ్రాహ్మణుని నతిఘోరంబయిన యామ్యపాశబంధనిర్ముక్తునిం గావించి యమభటులవలనియిడుటువాపి రంత నాయమదూత లాభగవద్భూతలసంభాషణప్రభావంబునఁ దమమనంబుల శాంతి నొంది భగవత్తత్త్వజిజ్ఞాసు లయి చేయునది లేక నిరాకృతులై యమలోకంబునకుం జని పితృపతికి సర్వంబును నెఱింగించి రంత. 129

క. అతఁడును బాశచ్యుతుఁ డై, గతభయుఁ డై ప్రకృతి నొంది కడునుత్సవసం
గతిఁ జూచి మ్రొక్కి మదిలో, నతులితముఁ గ మొదవి పొదలి హరిదాసులకున్.

ఆ. నిలిచి కేలు మొగిచి పలుక నుచ్యోగించి, చెలఁగు చున్నలోనితలఁపు దెలిసి
చక్రధరునికూర్మిసహచరు లరిగి ర,చ్ఛృణ్యు లగుచు దేవదేవుకడకు. 131

క. వేదత్రయసంపాద్యము, మోదంబు గుణాశ్రయంబు మొగి భగవద్ధ
ర్మాదేశం బగుతద్భట,వాదంబు నజామిళుండు వదలక వినుచున్. 132

క. శ్రీమన్నారాయణపద, తామరసధ్యానసలిలధౌతమహాఘు
స్తోముం డై సద్భక్తికి, ధామం బగుచుండెఁ దెలిసి తత్క్షణమాత్రన్. 133

క. బరవసమున నరికట్టిన, దురితంబులఁ దలఁచి తలఁచి తుదిఁ దాపమునన్
హరి నీకు నాశ్రయించుచుఁ, బరితాపము నొంది పలికె బ్రాహ్మణుఁ డంతన్.

సీ. వృషలియం దనురాగవృద్ధి బిడ్డలఁ గని కులము గోదావరిఁ గూలఁ ద్రోచి
రచ్చల కెక్కి పెఁరజ్జుఁ జేఁతల సరివారిలోపలఁ దలవంపు చేసి
కట్టిఁడిముదుక నై కర్మబంధంబులపుట్ట నై నిందలప్రోవ నగుచుఁ
దరుణులరోఁతలఁ దవిలి భోగించిన కడిఁదినాజన్మంబు గాలిపోయెఁ

ఆ. జదువు చట్టుపడియె శాస్త్రంబు మన్నయ్యె, బుద్ధి పురువుమేసెఁ బుణ్య మడఁగె
నీతి మట్టువడియె నిర్మలజ్ఞానంబు, ముట్ట నుడిగె బోధ మూరిఁ బోయె. 135

క. చిక్కనిచక్కనిచన్నుల, మక్కువయిల్లాలి విడిచి మాయలు గలయీ
వెక్కసపుమద్యపానపు, డొక్కసం దగిలి దుర్వ్యటుఁడ నై చెడితిన్. 136

ఉ. అక్కట ఘోరదుష్కృతమహానలకీలలు నన్ను ముట్టి పే
రు క్కడఁగింప కిట్లు ధృతి నుండఁగ నిచ్చె నహో దురాత్మునిఁ
గ్రక్కునఁ దల్లిదండ్రుల నకల్మషచిత్తులఁ బెద్దలఁ మ తే
దిక్కును లేనివారిఁ బలుత్రిక్కులఁ బెట్టుచుఁ బాఱిఁ దోలితిన్. 137

క. అకృతజ్ఞుఁడ నై విడిచితిఁ, బ్రకృతిం గలబంధువులను బాల్యమున నన్
వికృతిఁ గన కుండఁ బెంచిన, సుకృతుల మజ్జనకవరుల శోభనకరులన్. 138

వ. అప్పుడు. 139

ఆ. పెక్కుపాతకముల భృశదారుణం బైన, దొడ్డనరకమందుఁ బడ్డనన్ను
నాపదలకుఁ బాపి యరికట్టి రక్షించి, రిట్టిధర్మపురుషు లెందువారొ. 140

శా. చోద్యం బై కలవోలె నీక్షణమునం జూడంగఁ బ్రత్యక్ష మై

వేద్యం బయ్యెను నన్ను నీడ్చినమహావీరుల్ భృశోదగ్ర లా
యుద్యోగంబులవారు పాశధరు లీయుత్సాహముల్ మాని సం
పాద్యానేకవికారరూపకుటిలప్రఖ్యాతు లెం దేగిరో. 141

ఉ. దారుణపాశబంధనవిధానములక నరకార్ణవంబులోఁ
గూరిననన్ను నేఁడు సెడ కుండ నొనర్చినపుణ్యమూర్తు లం
భోరుహనేత్రు లుజ్జ్వలనభోమణితేజులు లోచనోత్సవుల్
చారుదయాసమంచితవిచారులు నల్వురు నెందు నేఁగిరో. 142

మ. నను రక్షించినపుణ్యవంతులు గనన్నాళీకపత్త్రాక్షు లం
జనసంకాశులు శంఖచక్రధరు లాజానూరుబాహుల్ స్మితా
ననులాలంబితకర్ణవేష్టనసువర్ణచ్ఛాయదివ్యాంబరుల్
ఘనకారుణ్యరసైకపూర్ణులు సమగ్రస్ఫూర్తి నెం దేఁగిరో. 143

వ. పాతకుండ నగునాకు నవ్విబుధోత్తమదర్శనంబు పురాకృతం బగుమదీయపుణ్య
విశేషంబునం గాని పొంద శక్యంబు గాదు తత్సందర్శనం బాత్మకు నతిసుప్రస
న్నంబయి యొప్పె నట్లు గా కుండెనేనిఁ గలుషవర్తనంబున వృషలీభర్త నై
యుండి మృతిఁ బొందు చున్ననాదుజిహ్వాకు శ్రీమన్నారాయణనామగ్రహ
ణంబు సంభవింప నేరదు మఱియును. 144

ఆ. పాతకుండ జడుఁడ బ్రహ్మఘాతుకుఁడను, మానలోభమోహమత్సరుండ
నాకు నెట్లు దొరకు నారాయణునిదివ్య,నామవిమలకీర్తనంబు మదికి. 145

సీ. దారుణమోహాంధకారపూరితుఁడను హరివిస్మయస్మరణార్హమతినె
పంచమహాతీవ్రపాతకోపేతుఁడ హరివిస్మయస్మరణార్హమతినె
కౌటిల్యకితవవికారపారీణుండ హరివిస్మయస్మరణార్హమతినె
యఖిలదుఃఖైకఘోరార్ణవమగ్నుండ హరివిస్మయస్మరణార్హమతినె

తే. నిందలకునెల్ల నెలవైననిర్గుణుండ, మందభాగ్యుండ నే నేడ మధువిదారి
దివ్యగుణనామకీర్తన తెఱఁగ చేడ, పూర్వసుకృతంబు లేకెట్లు వొందఁగలుగు.

వ. అని వితర్కించి. 147

మ. యతచిత్తేంద్రియసూరుతుండ నగుచుఁ యత్నం బొనర్తుఁ హరి
వ్రతసంపత్తికిఁ బుణ్యవృత్తికిఁ జిదావాసోన్ముఖాసక్తికిఁ
యుతనిర్వాణపదానురక్తికి సుఖోద్యోగక్రియాశక్తికిఁ
ధృతిలబ్ధోత్తమమూర్తికిఁ సకలధాత్రీధుర్యసద్భక్తికిన్. 148

క. విడిచితి భవబంధంబుల, నడఁచితి మాయావిమోహ మైనతమంబు
నొ్నడిచితి నరివర్గంబుల, గడచితి నాజన్మదుగ్ఖకర్ణవమున్. 149

క. దోషిద్రూపంబున నను, నేషణముఖగహ్వరమున నెగ్రింగి కడుఁ
ద్వేషమున గోతి సేసిన, దోషద యగునాత్మమాయఁ దొలఁగం గంటిన్. 150

వ. అని యిట్లు వైష్ణవజ్ఞానదీపం బాత్మస్నేహంబునం దోఁచిన నాబ్రాహ్మణుండు. 151

మ. భగవద్ధర్మపరాయణోత్తములసంభాషైకమంత్రంబులన్
మిగులన్ జ్ఞానము వుట్ట మోహభవసమ్మిశ్రాత్మబంధంబులం
దెగ ఖండించి సబంధుమిత్రసుతపత్నీమోహవిభ్రాంతుఁడై
జగతీనాథు రమేశుఁ గృష్ణుని దయైశ్వర్యంబులం గోరుచున్. 152

క. హరిభక్తులతో మాటలు, ధర నెన్నఁడు జెడనిపుణ్యధనములమాటల్
వరముక్తికాంతతేటలు, నరిషడ్వర్గంబు సొరనియరు దగుకోటల్. 153

సీ. అనుచు నాబ్రాహ్మణుం డతితత్త్వవేది యై భవబంధములనెల్లఁ బాఱఁదోలి
మొనసి గంగాద్వారమున కేగి యచ్చటఁ బ్రబ్బినదేవతాభవనమందు
నాసీనుఁ డై యోగ మాశ్రయించి చెలంగు దేహేంద్రియాదులఁదెరువువలనఁ
దనుఁ బాపుకొని పరతత్త్వంబుతోఁ గూర్చి మానుగా యోగసమాధి చేత

ఆ. గుణగణంబుఁ బాసి కొమరొప్పినభగవ, దనుభవాత్మయందు నాత్మఁ గలిపి
రమణఁ దన్ను మొదల రక్షించినట్టియా,పురుషవరులఁగాంచి పొసఁగ మ్రొక్కి.

వ. అట్లజామిళుండు యోగమార్గంబున దేహంబు విడిచి పుణ్యశరీరుం డై యగ్ర
భాగంబునం బ్రాగుపలబ్ధు లైనమహాపురుషకింకరులం గాంచి సమంచితరోమాం
చితచలచ్ఛటాపింజరితస్వేదబిందుసందోహమిషనిష్యందమహానందవల్లి కామతల్లి
కాంకురసంకులపరిశోభితతనుండును హర్షనికర్షమాణమానసోద్యోగయోగ
ప్రభావోత్సాహవిస్మయమందస్మితకందళితముఖారవిందుండును నిఖిలజగజ్జేగీయ
మానాఖండశుభప్రదశుభాకారసందర్శనసమాసాదిత కుతూహలమానసుండును
నై ప్రణామంబు లాచరించుచు భాగీరథీతీరంబునఁ గళేబరంబు విడిచి తత్క్షణంబ
హరిపార్శ్వవర్తు లైనదాసవరులస్వరూపంబుఁ దాల్చి యావిష్ణుసేవకులతోడం
గూడి దివ్యమణిగణఖచితంబై సువర్ణమయం బైనయసమానవిమానం బెక్కి
నిఖిలానందభోగభాగ్యానుభవాకుంఠితం బైనవైకుంఠనగరంబునకు శ్రీమున్నా
రాయణపదారవిందసేవాచరణపరిణామస్థితికిం జనియె నిట్లు విప్లావితసర్వధర్మం
డైనదాసీపతి గర్హితకర్మంబులచేతఁ బతితుండును హతవ్రతుండును నై నరకం
బునం గూలుచుండి భగవన్నామగ్రహణంబున సద్యోముక్తుం డయ్యెఁ గావున.

క. కర్మంబు లెల్లఁ బాయను, మర్మము దెలుపంగ లేదు మధురిపుపేరే
వేర్మని నొడువుటకంటెను, దుర్మదమున జిత్త మెన్నిత్రోవలఁ జన్నన్. 156

ఉ. పాండవవంశపావన నృపాలక యీయితిహాస మెవ్వఁడే
నొండొకభక్తిలేక వినునోర్పు మెయిం బఠియించు నాతఁ డు
ద్దండత ముక్తికామినికిఁ దానక మై దనుజారిలోకమం
దుండు మహావిభూతి యమదూతలచూడ్కి కగోచరాకృతిన్. 157

తే. ఆరయఁ బుత్రోపచారిత మైనవిష్ణు, నామ మవసానకాలంబుననుఁ భజించి

భార్గవనిలయంబుఁ జేరె నజామిళుండు, నిట్లు సద్భక్తిఁ బలికిన నేమి చెప్ప. 158

క. కోరినవారల కెల్లను, జేరువ కైవల్యపదము శ్రీవరుని మదిం
గోరనివారల కెల్లను, దూరము మోక్షాప్తి యొన్నిత్రోవల నైనన్. 159

వ. అనినం బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె మునీంద్రా యాజ్ఞాభ్రష్టుం డై యమధర్మ రాజు శ్రీనిష్ణునిర్దేశకులచే విహతు లైనభటులచేత వర్ణింపంబడిననారాయణుని నామప్రభావం బాకర్ణించి వారల కేమనియె మఱియు నెన్నఁడేని యమదండంబు విఫలం బై పోయినఱెఱుంగు గల దేని విన వలయు నీసందేహంబుఁ బాప మహాత్మా నీవు దక్కఁ దక్కినవారలు సమర్థులుగా రని తలంచు చున్నవాఁడఁ జిత్తంబున బ్రసాదాయత్తంబుగా భవదీయవచనసుధాధారలం బ్రసాదింప వలయు ననిన శుకుం డిట్లనియె. 160

క. శ్రీకృష్ణభటులచేత ని,రాకృతు లై యామ్యభటులు యమునకు నాత్మ
స్వీకృతవిప్రకథాక్రమ, మాకర్ణిత మొఱ్ఱె లిడియ నెఱిఁగింతుఁ దగన్.

తే. చేరి త్రైవిధ్యమున మించుజీవతతికిఁ, గర్మఫలములఁ దెలిపెడుకారణంబు
లగుచు శిక్షించువార లీయవనిమీఁద, దేవయొందఱుగలరయ్య తెలియవలయు.

క. దక్షిణదిశాధినాయక, శిక్ష దగం జేయువారు శీతిఁ బెక్కండ్రే
నీక్షయమును నక్షయమును, సాక్షాత్తుగ నెందు రెండు సంపన్న మగున్. 163

తే. దట్ట మైనట్టి కర్మబంధములనెల్ల, నాజ్ఞ వెట్టిడువారు పెక్కైనచోట
నకట శాస్త్రకృత్వ ముపచార మయ్యెఁగాదె, శూరు లైనట్టిమండలేశులకుఁబోలె.

ఉ. కావున నీవ యొక్కఁడవ కర్తవు మూఁడుజగంబులందు సం
భావితభూతకోటిఁ బరిపాకవశంబున శిక్ష సేయఁగా
నీవరశాసనం బఖిలనిర్ణయ మై తనరారు చుండ నేఁ
డీవలఁ గ్రహ్మజెంప మఱి యెవ్వఁడు శక్తుఁడు ధర్మపాలనా. 165

క. చండకరతనయ యొరులకు, దండధరత్వంబు గలదె తగ జగమున ను
ద్దండధరవృత్తి నొత్తిలి, దండింతువు నిన్ను దండధరుఁ డని పొగడన్. 166

సీ. ఇట్టినీదండంబ యీమూఁడుజగములఁ దెగువమై నేఁడు వర్తిల్లుచుండ
మనుజలోకంబున మహితాద్భుతాకారసిద్ధుల మిగులఁ బ్రసిద్ధు లైన
వారు నల్వారు వేగ వచ్చి నిర్దేశంబు భంగించి మమ్మంత చెంగఁ దోలి
నీశాసనంబున నే మిడ్చికొని వచ్చుక్రూరచిత్తునిఁ బుచ్చికొని యదల్చి

తే. పాశబంధంబు లీసున బట్టిత్రెంచి, బలిమి మిగులంగ మమ్మును బాఁదిదోలి
యిచ్చఁ జనినారు వారు దా మెచటివార, లాదరమ్మున మాకు నేఁ డానతిమ్ము.

వ. అని రని మఱియు శుకుం డిట్లనియె నట్లు దూతలు పరితాపసమేతు లై పలికిన దండధరుండు పుండరీకాక్షునిచరణకమలంబులు దనమానసంబున సన్నిహితంబు లుగఁ జేసికొని వందనం బాచరించి పరమభక్తిపరుం డై వారల కిట్లనియె. 168

సీ. కలఁడు మదన్యుండు ఘనుఁడొక్కఁ డతఁ డెందు వెలికిఁ గానఁగ రాక విశ్వమెల్ల
నతి లీలమై మహాద్భుతసమగ్రస్ఫూర్తి నుండును గోక నూ లున్న భంగి
దా మెనఁ బశువులు దగిలి యుండెడుమాడ్కి నామసంకీర్తనస్థేమగతుల
విహరించు నెవ్వఁడు విలసితవత్సాజ లెవ్వనిపదముల నివ్వటిల్లుఁ
ఆ. గనుట మనుట చనుట గల్గు నెవ్వనిలీల, లందు లోక మెనయియందుఁ బొందు
నెన్నఁబడును బుడమి నెవ్వనినామముల్, గర్మబంధనములపేర్మి నడఁచు. 169

తరలము. వినుఁడు నేను మహేంద్రుఁ డప్పతి వీతిహోత్రుఁడు రాక్షసుం
డనిలుఁ డర్కుఁడు చంద్రుఁడుం గమలాసనుండు మరుద్గణం
బును మహేశుఁడు రుద్రవర్గము భూరిసంయమిసిద్ధులుఁ
మొనసి కన్గొనఁ జాల నెవ్వనిమూర్తి విశ్రుతకీర్తియై. 170

క. సత్త్వేతరగుణపాశవ, శత్వంబునఁ బొంద వీరు జలజాక్షుసదై
కత్వంబు గాన నోపరు, సత్త్వప్రాథాన్య లితరజనములతరమే. 171

చ. అభవు నమేయు నవ్యయు ననంతు ననారతుఁ బూని మేనిలో
నుభయము నై వెలుంగుపురుషోత్తముఁ గానరు చిత్తకర్మవా
గ్వైభవగరిష్ఠు లై వెదకి వీఱిడిప్రాణులు సర్వవస్తువుల్
శుభగతిఁ జూడ నేర్చి తనుఁ జూడఁగ నేరనికంటిపోలికన్. 172

చ. పరమని భక్తలోకపరిపాలనశీలుని దుష్టలోకసం
హరుని పతంగపుంగవవిహారునికూరిమిదూత లామనో
హరులు సురేంద్రవందితులు నాహరిరూపగుణస్వభావు లై
తిరుగుచు నుందు రెల్లెడలఁ దిక్కులఁ దేజము పిక్కటిల్లఁగన్. 173

ఉ. లెక్కకు నెక్కు వై కసటు లేనిమహాద్భుతతేజ మెల్లెడం
బిక్కటిలం జరింతు రతిభీమబలాఢ్యులు విష్ణుదూత లా
చక్కనిధర్మశాంతు లతిసాహసవంతులు దేవపూజితుల్
గ్రిక్కిఱియ జగంబునను గేశవసేవకరక్షణార్థ మై. 174

క. నావలనను మీవలనను, దేవాసురగణముపలనఁ ద్రిజగంబులలో
నేవగలఁ బొంద కుండఁగఁ, గావం గలవారు పుడమిఁ గలవైష్ణవులన్. 175

క. భగవత్ప్రణిహితధర్మం, బగపడ దెవ్వారిమతికి ననిమిషగరుడో
రగసిద్ధసాధ్యనరసుర, ఖగతాపసయక్షదివిజఖచరుల కైనన్. 176

క. ఎన్నఁడుఁ దెలియఁగ నేరరు, పన్నగపతిశాయితత్త్వభావము మేనం
గన్నులవేల్పును డాపలఁ, జ న్నమరినవేల్పు ముదుక చదువులవేల్పున్. 177

సీ. వరమహాద్భుత మైనవైష్ణవజ్ఞానంబుఁ దిరముగా నెవ్వరు దెలియఁగలరు
దేవాదిదేవుండు త్రిపురసంహరుఁ డొండెఁ గమలసంభవుఁ డొండెఁ గార్తికేయ
కపిలనారదులొండె గంగాత్మజుండొండె మనువొండె బలియుండె జనకుఁడొండెఁ

బ్రహ్లాదుఁ డొండె నేర్పాటుగా శుకుఁడొండె భాసురతరమతి వ్యాసుఁ డొండెఁ
తే. గాక యన్యులతరమె యీలోకమందు, నీసుబోధంబు సద్బోధ మీపదార్థ
మీసదానందచిన్మయ మీయగమ్య, మీవిశుద్ధంబు గుహ్యంబు నీశుభంబు
క. ఈపన్నిద్దలు దక్కఁగ, నోపరు త కొ్కరులు దెలియ నుపనిషదుచిత
శ్రీపతినామమహాద్భుత, దీపితభాగవతధర్మదివ్యక్రమమున్. 179
తే. ఏది జపియింప నమృతమై యెసఁగుచుండు, నేది సద్ధర్మపథ మని యెఱుఁగఁదగిన
దదియె సద్భక్తియోగంబు నావహించు, మూర్తిమంతంబు దా హరికీర్తనంబు.
తే. కంటిరే మీరు సుతులార కమలనేత్రు, భవ్య మగునామకీర్తనఫలము నేఁడు
దవిలి మృత్యువుపాశబంధములవలన, జాణతనమున నూడె నజామిళుండు. 181
ఊ. ఏటికి జాలిఁ బొంద నరు లీక్రియఁ గృష్ణునికీర్తనంబు పా
పాటవులక్ దహింపఁ గల దౌటకు సందియ మేల యిప్పు డీ
తూఁటరి దోసకారి పెనుదోసి యజామిళుఁ డంత మొందుచుం
బాటిగ విష్ణునామసుతుఁ బల్కుచుఁ గేవలముక్తి కేగఁడే. 182
క. ఇంతయును దథ్య మని మది, నింతయుఁ దెలియంగ లేరు హీనాత్ములు దు
ర్దాంతతరఘటితమాయా, క్రాంతాత్యంతప్రకాశ గౌరవజడు లై. 183

మంగళమహాశ్రీవృత్తము—

ఈవిధమునఁ బిబుధు లేకతమచిత్తముల నేకతము లేక హరి నీశుఁ
భావమున నిల్పి తగుభాగవతయోగపరిపాకమున నొందుదురు వారిం
దేవలదు దండనగతిం జనదు మాకు గుతీతింప నఘముల్ దలఁగు మీఁదఁ
శ్రీవరునిచక్రము విశేషగతిఁ గాచు సురసేవితులు ముక్తిఁ గడుఁ బెద్దల్. 184
ఉ. ఎవ్వరు సిద్ధసాధ్యఖచరేశలసత్పరిగీతగాథలం
దెవ్వరు ముక్తిభోగతల హేమమనోహరచంద్రశాలలం
దెవ్వరు శంఖచక్రగురు హేతిగదారుచిరోగ్రపాణు లా
మవ్వపురూపవంతు లసమానులు వో ధరలోనివైష్ణవుల్. 185
సీ. శ్రుత్యంతవిశ్రాంతమత్యనుక్రమణీయభగవత్ప్రసంగతుల్ భాగవతులు
సనకాదిమునియోగిజనసదానందైకపరమభాగ్యోదయుల్ భాగవతులు
కృష్ణపదధ్యానకేవలామృతపానపరిణామయుతులు శ్రీభాగవతులు
బహుపాతకానీకపరిభవప్రక్రియాపరుషోగ్రమూర్తులు భాగవతులు
తే. భావతత్త్వార్థవేదులు భాగవతులు, బ్రహ్మవాదానువాదులు భాగవతులు.
సిరులు దనరంగ నెన్నఁడుఁ జేటు లేని, పదవి నొప్పారువారు వో భాగవతులు
క. అది గాన విష్ణుభక్తులఁ, గదియఁగఁ జన వలదు మీరు కరివరదులస
త్పదపద్మవినతి విముఖులఁ, దుది నంటఁగఁ గట్టి తెండు ధూర్తులు వారల్. 187
సీ. ఎకసక్కెమున కైన నిందికారణునిఁ బలుకంగ లేనిదుర్భాషితులను

గలలోన నైన శ్రీకాంతునిసత్పాదకమలముల్ సూడనికర్మదృశుల
నవ్వుచు నైనఁ గృష్ణప్రశంసకుఁ జెవిఁ దార్పనేరనిదుష్కథాప్రణుల
యాత్రోత్సవంబుల నైన నీశునిగుడిత్రోవఁ ద్రొక్కఁగ లేనిదుష్పదులను
ఆ. బరమభాగవతుల పాదధూళి సమస్త, తీర్థసార మనుచుఁ దెలియలేని
వారి వారివారి వారిఁ జేరినవారిఁ, దొలుతఁ గట్టి తెండు దూతలార. 188

ఆ. ఎల్లపాపములకు ని ల్లైనయింటిలో, బద్ధతృష్ణ లగుచు బుద్ధి దలఁగి
పరమహంసకులము మఱి దప్పి వర్తించు, ధూర్తజనులఁ దెండు దూతలార.

ఆ. అరయఁ దనదుజిహ్వ హరిపేరు నుడువదు, చిత్త మతఁపాపచింతఁ జనదు
తలఁపఁ దమకు ముక్తి తంగేటిజొన్నకో, సకలవిష్ణుభక్తులకునుబోలె. 190

ఆ. పద్మనయనుమీఁదిభక్తియోగం బెల్ల, ముక్తియోగ మనుచు మొద లెఱుంగు
వారి వారివారి వారిఁ జేరినవారి, త్రోవఁ దలఁపవలదు దూతలార. 191

వ. అని పలికె నని చెప్పి మఱియు శుకుం డిట్లనియె శ్రీకృష్ణనామకీర్తనంబు జగన్మంగళం బనియును జగన్మోహనం బనియును జగజ్జేగీయమానం బనియును నిఖిలపాపైకనిష్కృతి యనియును నిఖిలదుఃఖనివారణం బనియును నిఖిలదారిద్ర్యనిర్మూలనం బనియును నిఖిలమాయాగుణవిచ్ఛేదకం బనియును నుద్దామంబులగు హరివీర్యంబుల నాకర్ణించువారలచిత్తంబు లతినిర్మలంబు లగుభంగిం దక్కిన వ్రతాచరణంబులం గా వనియును శ్రీకృష్ణపదపద్మంబులు హృత్పద్మంబుల నిలుపువార లన్యపాపకర్మంబు లగునవిద్యావ్యసనంబులం బొరయనేర రనియును నిజస్వామి యైనయమధర్మరాజుచేతఁ గీర్తింపంబడిన భగవన్మహత్త్వంబు నాకర్ణించి విస్మితు లై కాలకింకరులు నాఁటనుండియు వైష్ణవజనంబులం దేఱిచూడ వెఱతురు నరేంద్రా పరమగుహ్యం బగునీయితిహాసంబును బూర్వకాలంబున సకలవిజ్ఞానగోచరుం డైనకుంభసంభవుండు సకలదుఃఖవిలయంబును సకలపుణ్యనిలయంబును నైనమలయంబునఁ బురాణపురుషుం డైనపురుషోత్తము నారాధనంబు సేయుచుండి నా కెఱిఁగించె నని చెప్పిన విని విస్మయానందహృదయుం డై పరీక్షిజ్జనపాలుం డిట్లనియె. 192

క. స్వాయంభువమనువేళల, నోయయ్య సురాసురాండజోరగనరవ
ర్గాయతసర్గము దెలిపితి, పాయక యది విస్తరించి పలుకం గదవే. 193

క. ఉత్తరకొడు కిట్లడిగిన, నుత్తరమును నమ్మునీంద్రుఁ డుత్తమచేతో
వృత్తి ముదమంది పలికెను, దత్తరపా టుడిగి వినుఁడు తాపసవర్యుల్. 194

సీ. వాని ప్రచేతసుపుత్రులు పదుగురు ప్రాచీనబర్హిష్ప్రాఖ్య గలుగు
వారు మహాంభోధివలన వెల్వడి వచ్చి తగ వృక్షవృత మైనధరణిఁ జూచి
మేదినీజములపై మిక్కిలి కోపించి మదిలోన దీపితమన్యు లగుచు
వక్త్రంబులను మహావాయుసంయుత మైనయనలంబుఁ గల్పించి యవనిజనులఁ

తే. బెల్లు వడఁ గాల్పఁ దొడఁగినఁ దల్లడిల్లి, వారికోపంబు వారించువాఁడ పోలెఁ
బలికెఁ జంద్రుండయోమహాభాగలార, దీనమగువృక్షములమీఁదఁ దెగుటదగునె.

తే. మొదల వర్షిష్ణు లగుమిమ్ము సదయహృదయు
లగు ప్రజాపతు లనుచు సర్వాత్ముఁ డనియె
నట్టిమీరు ప్రజాసృష్టి కైనవార
లీవనస్పతితతుల దహింపఁదగునె. 196

సీ. ఆదికాలంబున నాప్రజాపతిపతి గ్రైనలోకేశ్వరుం డచ్యుతుండు
పద్మనేత్రుఁడు వనస్పతుల నోషధిముఖ్యజాతంబు నిషము నూర్జంబుఁ గోరి
కల్పించె నందు ముఖ్యం బైనయన్నంబు నచరంబు లైనట్టి యపద మెల్ల
బాదచారులకును బాల్వెట్టి యిరుగాళ్లు చేతులు గలిగినజీవతతికి

తే. పాణు లొగి లేనియాచతుష్పాత్తు లెల్ల,నన్నముగఁ బూని కావించె నదియుఁగాక
యామహాభాగుఁ డచ్యుతుఁ డాదరమున, మీకుననఘాఖ్యవిఖ్యాతి జోకపఱిచె.

క. నిజముగ దేవాధీశ్వరుఁ, డజుఁడు ప్రజాసర్గమునకు ననఘుల మిమ్ముల్
సృజియించె నిట్టివారికిఁ, గుజదహానము సేయ నెట్లు గోరిక వొడమెన్. 198

చ. సతతమహత్త్వసత్త్వగుణసత్పురుషస్మృతి బొందరయ్య మీ
పితరులునుం బితామహులుఁ బెద్దలు నెన్నఁడుఁ బొందనట్టిదు
ష్కృతమత మైనకోపమునఁ గిల్బిషభావము మానరయ్య సం
భృతకరుణావలోకమున భీతతరుప్రకరంబుఁ జూచుచున్. 199

ఉ. తప్పక యర్భకావళికిఁ దల్లియుఁ దండ్రియు నేత్రపంక్తికిక్
దెప్పలు నాతికిం బతియు దేఁడు ప్రజావలి కెల్ల నర్థి కిం
పొప్ప గృహస్థు మూఢులకు నుత్తము లెన్న సమస్తబాంధవుల్
ముప్పునఁ గావ లేనికడుమూర్ఖులు గారు నిజాలచుట్టముల్. 200

సీ. అఖిలభూతముల దేహాంతస్థనుగునాత్మయీశుఁడచ్యుతుఁడని యెఱుఁగవలయు
నెఱిఁగి సర్వం బైనయిందిరారమణు లోఁజూపులఁ దనివిగాఁ జూడవలయుఁ
జూచినచిద్రూపశుద్ధాత్ము లగుమిమ్ము నెరసినవేడ్కతో నిచ్చ మెచ్చు
మెచ్చిన సర్వాత్ము మీ రెఱింగినచోటఁ గోపగుణంబులఁ బాపవలయుఁ

ఆ. బాపి దగ్ధశేషపాదపజాలంబు, చియ్య మెసఁగ బ్రదుక నియ్యవలయు
ననఘులార మీర లస్మదీయప్రార్థ,నంబు పరఁగఁ జేకొనంగవలయు. 201

క. ఇదె వృక్షసముద్భవ యగు, మదిరేక్షణ నాప్సరసిఁ గుమారిక నిత్తున్
వదలక పత్నిఁగఁ జేకొని, ముద మందుఁడు పాదపముల మోసము వాయన్.

వ. అని యి ట్లామంత్రణంబు సేసి మారిష యనుకన్యకను వారల కిచ్చి చంద్రుండు
సనియె నప్పుడు. 203

క. వారలు పర్యాయంబున, నీరేజముఖిఁ వరించి నెఱి రమియింపఁ

ధీరుఁడు ప్రాచేతసుఁ డై, వారక దక్షుండు పుట్టె వనజజసముఁ డై. 204

క. ఎవ్వనిసంతానంబులు, నివ్వటిలెఁ వసుధ నెల్ల నెఱి నావఱకుం
డెవ్వలన జగములన్నిటఁ, బ్రవ్వ జలము నిలిపినట్లు ప్రజఁ బుట్టించెన్. 205

ఉ. వారనివేడ్కతో దుహితృవత్సలదక్షుఁడు దక్షుఁ డాత్మలోఁ
గోరి సృజించెఁ గొన్నిటి నకుంఠితవీర్యముచేతఁ గొన్నిటిన్
బోరన ఖేచరంబులను భూచరముఖ్యవనేచరంబులన్
నీరచరవ్రజంబు రజనీచరజాలదివాచరంబులన్. 206

క నరసురగరుడోరగకి,న్నరదానవయక్షపక్షినగవృక్షములం
దర మిడి సృష్టి యొనర్చెను, దిరముగ దక్షప్రజాపతి విత్తకీర్తిన్. 207

క. బహువిధముల బహుముఖముల, బహురూపము లైనప్రజలబహులోకములన్
బహుళముగఁ జేసి మఱిలో, బహుమానము నొందఁ డయ్యెఁ బ్రఖ్యాతముగన్.

తే. ఆప్రజాసర్గబృంహితం బయినజగము
దక్షుఁ డీక్షించి మదిలోనఁ దాప మొంది
మఱియు జననంబు నొందించుమతము రోసి
పరమపురుషుని నాశ్రయింపంగఁ దలఁచె. 209

వ. ఇట్లు దక్షప్రజాపతి ప్రజాసర్గంబు చాలక చింతించి మంతనంబున లక్ష్మీకాంతుని సంతుష్టస్వాంతుం జేయువాఁ డై. 210

క. మోదం బై పరిదూషిత, ఖేదం బై శాబరీద్ధకిలికించితదృ
గ్భేదం బై బహుసోఖ్యా,పాదం బై యొప్పువింధ్యపాదంబునకున్. 211

వ. ఇట్లు వింధ్యపాదంబున కరిగి యం దఘమర్షణం బనుతీర్థంబు సర్వదురితహరం బయి యొప్పుదాని ననుసవనంబు సేనించి యతిఘోరం బైనతపంబు సేయుచు హరిం బ్రసన్నుంజేసి హంసగుహ్యం బను స్తవరాజంబున నిట్లని స్తుతియించె.

దక్షకృతహంసగుహ్యస్తవరాజము

తే. పరమునికి వందన మొనర్తుఁ బరిఢవించి
ము న్నవితథానుభూతికి మ్రొక్కికొందు
మెఱయ గుణములఁ దేలునిమి త్తమాత్ర
బంధు వైనట్టివానికిఁ బ్రణతు లిడుదు. 213

ఆ. తవిలి గుణులచేతఁ దత్త్వబుద్ధులచేత, నిగిడి కానరాని నెలవువాని
మొదలఁ దాన కలిగి ముక్తిమానావధి, రూప మైనవాని ప్రాపుఁ గందు. 214

ఆ. ఎల్లతనువులందు నిరవొంది తనతోడఁ, బొందుసేసినట్టిపొందుకానిఁ
బొందు వొందలేఁడు పురుషుండు గుణము నా, గుణినిబోలునట్టిగుణి భజింతు.

ఉ. పూని మనంబునుం దనువు భూతములుఁ మఱి యింద్రియంబులుం
బ్రాణములుఁ వివేకగతిఁ బాయక యన్యము దమ్ము నెమ్మెయిం

గానఁగనేర వాగుణనికాయములం బరికించునట్టి ని
ర్వానుగతుఁ సమస్తహితు నాదిమపూరుషు నాశ్రయించెదన్. 216

వ. మఱియు ననేకవిధనామరూపనిరూప్యం బగుమనంబునకు దృష్టస్మృతులనాశంబు వలనఁ గలిగెడునుపశామం బగుసమాధియందుఁ గేవలజ్ఞానస్వరూపంబునఁ దోచునిర్మలప్రతీతిస్థానం బైనహంసస్వరూపికి నమస్కరింతుఁ బారువందు నతి గూఢం బైనవీతిహోత్రుని బుద్ధిచేతం బ్రకాశంబు నొందించుభంగి బుద్ధి మంతులు హృదంతరంబున సన్నివేశుం డయినపరమపురుషుని నాత్మశక్తిప్ర యంబుచేతం దేజరిల్లఁజేయుదు రట్టిదేవుండు సకలమాయావిచ్ఛేదకంబయిన నిర్వాణసుఖానుభవంబునం గూడి యుచ్చరింపం గొలంది గానిశక్తి గలవిశ్వ రూపుండు నాకుం బ్రసన్నుం డగుం గాక వాగ్బుద్ధీంద్రియమానసంబులచేతం జెప్పను నిట్టి దని నిరూపింపను నలవి గాక యెవ్వనిగుణరూపంబులు వర్తించు నెవ్వండు నిర్గుణుండు సర్వంబు నెవ్వనివలన నుత్పన్నం బగు నెవ్వనివలన స్థితిం బొందు నెవ్వనివలన లయం బగు నట్టిపరాపరంబులకుం బరమం బై యనన్యం బై ప్రాక్సిద్ధంబై సర్వవ్యాపకంబై యాదికారణం బైయున్నబ్రహ్మంబు నాశ్ర యింతు నెవ్వనిప్రభావంబు మాటలాడెడువారలకు వాదంబు సేయువారలకు వివాదసంవాదస్థలంబు లగుచు నప్పటప్పటికి మోహంబు నొందించు చుండు నట్టియనంతగుణంబులు గలమహత్తునకుం బ్రణామంబు సేయుదు నస్తి నాస్తి యను వస్తుద్వయనిష్ఠలం గలిగి యొక్కటన యుండి విరుద్ధధర్మంబులుగఁ గనం బడునుపాసనాశాస్త్రసాంఖ్యశాస్త్రంబులకు సమంబై వీక్షింపఁ దగినపరమంబు నాకు ననుకూలం బగుం గాక యెవ్వఁడు జగదనుగ్రహంబుకొఱకు జన్మ కర్మంబులచేత నామరూపంబు లెఱుంగంబడ కుండియు నామరూపంబులు గలిగి తేజరిల్లు నట్టియనంతుం డయిన భగవంతుండు ప్రసన్నుం డగుం గాక యెవ్వండు జనులకుఁ బురాకృతజ్ఞానపదంబులచేత నంతర్గతుం డై మేదినిం గలుగుగంధాది గుణంబుల నాశ్రయించినవాయువుభంగి మెలంగు చుండు నాపరమేశ్వరుండు మదీయమనోరథంబు సఫలంబు సేయుం గాక యనుచు భక్తిపరవశుం డయి యుక్తివిశేషంబున స్తుతియించు చున్న దక్షునికి భక్తవత్సలుం డైనశ్రీవత్స లాంఛనుండు ప్రాదుర్భవంబు నొందె నప్పుడు. 217

సీ. భర్మాచలేంద్రప్రపాతద్వయంబునఁ గలిగిననీలంపుగను లనంగ
మొనసి తార్క్ష్యనియిరుమూఁపుపై నిడినట్టిపదములకాంతులు పరిఢవిల్లఁ
జండదిగ్మండలశుండాలకరములకైవడి నెనిమిదికరము లమరఁ
జక్రకోదండాసిశంఖనందకపాశచర్మగదాదుల సరవిఁ బూని

ఆ. నల్లమేను మెఱయ నగుమొగం బలరంగఁ, జల్లచూపు విబుధసమితిఁ బ్రోవఁ
బసిఁడికాసెఁ బూని బహుభూషణకిరీట, కుండలములకాంతి మెండుకొనఁగ.

సీ. కుండలమణిదీప్తి గండస్థలంబులఁ బూర్ణేందుకాగంబుఁ బొందుపఱుప
దివ్యకిరీటప్రదీప్తు లంబరమాసతీకిఁ గౌసుంభవస్త్రంబు గాఁగ
వక్షస్థలంబుపై వనమాలికాశ్రీలు శ్రీవత్సకౌస్తుభశ్రీల నొఱయ
నీలాద్రిఁ బెనఁగొని నిలిచినవిద్యుల్లతలభాతిఁ గనకాంగదములు మెఱయ

ఆ. నఖిలలోకమోహనాకారయుక్తుఁ డై, నారదాదిమునులు సేరి కొలువఁ
గదిసి సురలు వొగడ గంధర్వకిన్నర, సిద్ధగానరవము చెవుల నలర. 219

క. సర్వేశుఁడు సర్వాత్ముఁడు, సర్వగతుం డచ్యుతుండు సర్వమయుం డై
సర్వంబుఁ జేరి కొలువఁగ, సర్వగుఁ డై దక్షునకుఁ బ్రసన్నుం డయ్యెన్. 220

వ. ఇట్లు ప్రసన్నుం డయినసర్వేశ్వరుని సర్వంకషంబును మహాశ్చర్యధుర్యంబును నయి తేజరిల్లుదివ్యరూపంబుఁ గాంచి భయంబును హర్షంబును విస్మయంబును జిత్తంబున ముప్పిరిగొని చొప్పు దప్పింపం దెప్పిఱి కప్పరపాటునం బుడమిపై నిడుసాఁగిలం బడి దండప్రణామంబు లాచరించి కరకమలంబులు మొగిడ్చి సెల యేఱులతొట్టునఁ గొట్టువడి యిట్టట్టుఁ బట్టుసాలక నిట్టవొడిచి మున్నీరు దన్ని నిలిచినపెన్నీరనుంబోలె సర్వాంగంబులుం దొంగలింపఁ జిత్తంబు నాత్మా యత్తంబునేసి పిక్కటిల్లినసంతోషంబుచేత భగవంతుం బలుకను నత్యంతమంగళ సందోహోపాదకంబు లైనతన్నామంబు లుగ్గడింపను నతినిర్మలంబు లయినతదీయ కర్మంబులు దడవను విబుధహర్షకరంబు లైనతత్పౌరుషంబులు వొగడను నాత్మీయమనోరథంబు వాక్రువ్వను నోపక ప్రజాకాముం డయి యూర కున్న ప్రజాపతిం జూచి సర్వజీవదయాపరుండును సర్వసత్త్వహృదంతరస్థుండును సర్వ జ్ఞుండును గావున నతనిభావంబు దెలిసి జగన్నాథుం డార్తపోషణంబు లైన భాషణంబుల ని ట్లనియె. 221

క. మెచ్చితిఁ బ్రాచేతస తప, మిచ్చట ఫలసిద్ధి యయ్యె ని ట్లతిభక్తిఁ
హెచ్చగుమద్వరవిభవము, నచ్చుపడం బొంద నెవ్వఁ డర్హుఁడు జగతిన్. 222

ఆ. తపము సాలు నింకఁ దగ భూతతతికి వి,భూతు లొనరుఁ గాక పొందుపడఁగ
నిదియ సుమ్ము మాకు నిచ్చలోఁ గలకోర్కి,పొసఁగ నీవువలనఁ బొందుపడియె.

వ. వినుము బ్రహ్మయు భర్గుండును బ్రజాపతులును మనువులును నింద్రులును నిఖిల భూతంబులకు భూతిహేతువు లయినమద్భూతివిభవంబులు మఱియు నాకు యమనియమాదిసహితసంధ్యావందనాదిరూపం బగుతపంబు హృదయంబు సాంగజపవద్ధ్యానరూపం బగువిద్య శరీరంబు ధ్యానాదివిషయపుంవ్యాపారంబు గా నుండుభావనాదిశబ్దవాచ్యం బగుక్రియ యాకృతి క్రతుజాతంబు లంగం బులు ధర్మం బాత్మ దేవతలు ప్రాణంబులు నిగమంబు మత్స్వరూపంబు జగదుత్పత్తికి నాదియందు నే నొక్కండన తేజరిల్లు చుంటి బహిరంతరంబుల వే ఱొక్కటి లేక సుషుప్త్యవస్థయందు సర్వంబు లీనం బగుటంజేసి సంజ్ఞామా

త్రుండును నవ్యక్తుండును గా నుండుజీవునిభంగి నొక్కండన యుండుదు ననం
తుండ నై యనంతగుణ:బులు గలమాయాగుణంబువలన గుణవిగ్రహం బగు
బ్రహ్మాండంబును నయోనిజుండు స్వయంభువు నగు బ్రహ్మయును నుదయించిరి
మదీయవీర్యోపబృంహితుం డయి మహాదేవుం డగునా బ్రహ్మ యసమర్థుండునుం
బోలె నకృతార్థ మ్మన్యమానమనస్కుం డయి సృజింప నుద్యమించుతఱిం దపం
బాచరింపు మని నాచెత బోధితుం డై ఘోరం బైనతపం బాచరించి తొలుత
సృష్టికర్తృత్వంబు వహించినమిమ్ము సృజియించె నంతఁ బంచజనప్రజాపతితనూజ
యగుయసిక్ని యనుపేరిట వినుతి నొంది యున్నయిక్కన్యకను నీ కిచ్చితి దీనిం
బత్నిఁ గాఁ గైకొని మిథునవ్యవాయధర్మంబు గలవాఁడ వై మిథునవ్యవాయ
ధర్మంబు గలయీనాతియందుఁ బ్రజాసర్గంబు నతివిపులంబుగఁ గావింపం గల
వాఁడవు మఱియు నీకుఁ బిదప నీక్రమంబున నిఖిలప్రజలును మన్మాయామోహి
తు లయి మిథునవ్యవాయధర్మంబునఁ బ్రజావృద్ధి నొందించి మదారాధనపరులై
యుండఁ గలవా రని పలికి విశ్వభావనుం డైనహరి స్వప్నోపలబ్ధార్థంబునుం
బోలె నంతర్ధానంబు నొందె నప్పుడు దక్షుండు విష్ణుమాయోపబృహితుం డై
పాంచజని యగుననిక్నియందు హర్యశ్వసంజ్ఞల వినుతిఁ జెంది యున్న
యయుతసంఖ్యాపరిగణితులై నపుత్రులం గాంచె నప్పు డాధర్మశీలు లైనదాక్షా
యణులు పితృనిర్దేశంబునం బ్రజాసర్గంబుకొఱకుఁ దపంబు సేయువారై పశ్చిమ
దిశకుం జని యచ్చట సింధుసముద్రసంగమంబున సమస్తదేవమునిసిద్ధగణసేవి
తంబై యుపస్పర్శనమాత్రంబున నిర్ధూతకల్మషులను నిర్మలచిత్తులనుం జేయు
చున్న నారాయణనసర స్సనం బరఁగుతీర్థరాజంబున నవగాహనంబుసేసి నిర్మలాంత
రంగు లై పరమహంసధర్మంబునందు నుత్పన్నమతు లై ప్రజాసర్గంబుకొఱకుఁ
దండ్రియనువ్రతంబున నుగ్రతపంబు సేయు చుండ వారికడకు నారదుండు వచ్చి
యి ట్లనియె. 224

సీ. మీ రతి మూఢులు మీఁదటిగతి గాన రెన్నంగఁ బసిబిడ్డ లన్నలార
పుడమి దా నింతని కడఁ బరికింపరు ప్రజలఁ బుట్టింప నేప్రతిభ గలదు
అచ్లైన నొక్కమహత్తుఁడు పురుషుండు బహురూపములు గలభామ యొకతె
పుంశ్చలి గర్భంబుఁ బురణింప నుభయప్రవాహంబు గలనది వఱలఁ గదల

ఆ. నంచయొగటి యిరువదై దింటిమహిమలఁ, గలిగి యుండు తెరువు గానరాక
వజ్రనిబిడ మగుచు వరుసఁ దనంతన, తిరుగుఁ గాష్ఠబిలము వేటపడఁగ. 225

క. వినుఁ డందుల ననురూపము, ననువొందఁగ నెఱుఁగ కాత్మ నాత్మగురూక్తిం
గొనసాగించెద మను మి, మ్మన నేమియు లేదు మూఢు లని తెలిసి తగన్.

వ. అని నారదుండు బోధించిన హర్యశ్వులు సహజబుద్ధిచేత నారదవాక్యంబులఁ
దమలో ని ట్లని వితర్కించిరి. 227

తే. సారిది క్షేత్రజ్ఞుఁడన నతిసూక్ష్మబుద్ధి, నరయ నజ్ఞానబంధనం బగుచు లింగ
దేహ మన నెద్ది గలదది దెలియకున్నఁ, గలదె మోక్షంబు దుష్కర్మగతులచేత.

తే. కలఁడు జగదేకసన్నుతకారణుండు,స్వామిభగవంతుఁడభవుండుస్వాశ్రయుండు
పరముఁ డాతనిఁ జూడక బ్రహ్మకైనఁ, గలుగునే ముక్తిపదము దుష్కర్మగతుల.

ఆ. పురుషుఁ డెట్టులేనిఁ బూని బిలస్వర్గ, గతుఁడుఁబోలె వర్తకంబు మాను
నట్టిబ్రహ్మ మెఱుఁగనయ్యకు స్వర్భోగ, కర్మగతుల నేమి గానఁబడును. 230

శా. తన్నిష్ఠాగతి లేనివానికి నసత్కర్మప్రచారంబుచే
మున్నేమయ్యెడి నాత్మబుద్ధి గుణసమ్మోహంబునం దోఁచుచుఁ
వన్నెల్ వెట్టుక వింతబాగులతఱిక్ వర్తించుదౌర్గణ్యసం
పన్నశ్రీయునుబోలె నెల్లగతులం బ్రఖ్యాత మై యుండఁగన్. 231

సీ. అనువొంద సృష్టి నవ్యయముగఁ జేయుచుఁ బ్రచురప్రవాహసంపతితమైన
నెఱియఁ గూలం బనునిర్గమస్థానంబునందు వేగము గలక్రందుమాయ
గదలి యహంకారగతివశంబునఁ జాల వివశుఁ డై బోధకు విపరి యైన
వానికి నీరీతి వలవంత కర్మప్రచారంబులను మీఁదఁ జక్క నైన

ఆ. జన్మమరణముఖ్యజాడ్యంబుతోఁ బాసి, నిఖిలసౌఖ్యపదవి నెఱిసి కమ్ర
మార్గమైనయట్టిమహనీయధామంబుఁ, జిత్త మార నెట్లు సేరఁ గలఁడు. 232

తే. దానిసంసర్గగుణములు దప్పి నడచు, కుత్సితపుభార్యఁ జేకొన్నకుమతివోలెఁ
దివిరి సుఖదుఃఖములఁ గూడి తిరిగి జీవ, రూప మెఱుఁగనివానికిఁ బ్రాపుగలదె.

మత్తకోకిలము. పంచవింశతితత్త్వరాశి కపారదర్పణమయ్యుఁ దాఁ
గొంచె మే పురుషుండు తత్త్వముఁ గోరి పట్టఁగ నేర కే
మంచుఁ గించు దలంచువాఁడు కదధ్వకర్మము సేయఁగా
మంచిలోకము వాని కేటికి మానుగా సమకూరెడిన్. 234

క. బంధానుమోక్షణక్రమ, సంధానైశ్వర్యధుర్యశాస్త్రసమగ్ర
గ్రంథంబు మాను చిద్రూ, పాంధునకును గర్మగతుల నగునే శుభముల్. 235

మత్తకోకిలము. మూఢ నీజగమంతయుఁ వెసఁ జుట్టిపట్టుక లీల నే
జోడు లేక రయంబునం గుడిసుట్టునట్టిస్వతంత్రముం
గూడి యుండినకాలచక్రముఁ గోరి చూడనివాని కే
జాడఁ గల్గును గర్మసంగతిఁ జారుమోక్షపదం బిలన్. 236

ఆ. జన్మహేతు వైనజనకునిర్దేశంబు, తనకుఁ జేయరాని దనుచుఁ దెలిసి
గుణమయప్రవృత్తిఘోరాధ్వనిశ్వాస, నిరతుఁడగుచుఁ జేయ నేరఁడతఁడు.

వ. అని తమలో వితర్కించి యాకుమారు లప్పుడు.

సీ. వినవయ్య భూపాల మునివరేణ్యనిమాట లనువొందఁ దలపోసి వినయమలర
వలగొని యతనికి వందనంబు లొనర్చి తిరిగి యొన్నఁడు రానితెరువు వట్టి

చయ్యన నేఁగిరి సహజసత్త్వబ్రహ్మమయ మైనపంకజనయనుపాద
పద్మమరందంబు పానంబు సేయుచు మత్తిల్లి నిలిచినమానసాళి

ఆ. పరిణమింప విష్ణుఁ బాడుచుఁ దత్కీర్తి, సరణి మ్రోయుమహతి సంఘటించి
నారదుండు గుణవిహారదుం డెందేనిఁ, జనియెఁ దన్ను జగము సన్నుతింప. 239

క. అప్పుడు దక్షుఁడు దనయులుఁ, దప్పి మహాపథము గనుటఁ దగ నారదుఁడే
చెప్పినఁ గప్పినశోకము, ముప్పిరిగొని చిత్తవృత్తి మూరింబోవన్ఁ 240

చ. అడలుచునున్న వచ్చి కమలాసనుఁ డూఱడిలంగఁ బల్కి ముఁ
పడసినలీలఁ బుత్రుల నపారగుణాఢ్యులఁ గాంచు చున్న నా
పడఁతుకయందుఁ బల్వురను బన్నుగఁ దా శబళాశ్వసంజ్ఞలఁ
బెడఁ గగువారిఁ బుణ్యములఁ బేర్చినవారి సహస్రసంఖ్యలన్. 241

క. పుట్టించిన జనకునిమది, బుట్టినతలఁ పెఱిఁగి వారు పూనికఁ బ్రజలం
బుట్టించువ్రతముఁ గైకొని, గట్టిగఁ దప మాచరింపఁగాఁ జనిరి వెసన్. 242

వ. ఇట్లు శబళాశ్వులు ప్రజాసర్గంబుకొఱకుఁ దండ్రిపంపునం దపంబు సేయువారై
యేతీర్థంబు తీర్థరాజం బై సకలతీర్థఫలంబుల నాలోకనమాత్రంబున ననుగ్ర
హించుచు సకలపాపంబుల నిగ్రహించు నేతీర్థప్రభావంబున నగ్రజన్ములు ఫల
సిద్ధిం బొందుదు రట్టినారాయణసర స్సనుపుణ్యతీర్థంబునకుం జని తదుపస్పర్శ
మాత్రంబున నిర్ధూతమలాశయులై. 243

శా. బ్రహ్మేంద్రాదులు నంద నేరనిపరబ్రహ్మంబుఁ జింతించుచుఁ
బ్రహ్మానందముఁ బొంది జిహ్వికలపై బ్రహ్మాణ్యమంత్రంబులఁ
బ్రహ్మలోకనవాంఛతో నిలుపుచుఁ బ్రహ్మం బితండంచు ముఁ
బ్రహ్మజ్ఞానగురుఁ హరిం దపమునం బాటించి రబ్జాలకుల్. 244

సీ. ఏకపాదాంగుష్ఠ మిలమీఁద సవరించి నిశ్చలకాయు లై నిక్కి నిలిచి
కరములు గీలించి సరవి మీఁదికి నెత్తి గురుతుగాఁ బెనుబయల్ గుట్టి పట్టి
నిడివిగాఁ గ్రూర మై నిగిడినచూడ్కులఁగడుఁదీవ్రభానునిఁ బొడిచి పట్టి
వడిఁ గొంతకాలంబు వాయువు భక్షించి యంతనుండియు నిరాహారు లగుచు

ఆ. సకలలోకములకు సంహారకరమును, బేర్చి దేవతలకు భీతికరముఁ
గాఁగ ఘోరతపముఁ గావింపఁ దొడఁగిరి, మహితచిత్తు లక్కుమారవరులు.

నారదుఁడు శబళాశ్వులకు నివృత్తిమార్గంబు నుపదేశించుట

వ. ఇట్లతిభయంకరం బైనతపంబు సేయుచు నెడతెగక భగవన్మంత్రంబులు నొడు
వుచుఁ బ్రజాసర్గకాము లై యున్నయచ్చిన్ని బాలురకడకు నారదుండు సనుదెంచి
పూర్వవిధంబునం బలుకుచు నిట్లనియె భ్రాతృవత్సలు లై యున్నమీరలు వేదాం
తసారం బొలుకు చున్నవచనంబు లాచరించి తోఁబుట్టువులు సనినమార్గం
బునఁ జనుం డెవ్వరేనిం దమయగ్రజులు సన్నమార్గంబునం దామునుం దప్పక

వర్తింతురేని నట్టివారిని విశేషధర్మం బెఱింగినవాఁ రండ్రు సతతంబును బుణ్య బంధువు లైనదేవతలం గూడి సుఖం బుండుం డని పల్కి నారదుండు సనియె వారలును సర్వకర్మంబులయందు నిర్మోహితు లై పరమపదంబునకు నాస్పదంబు లయినదేవర్షి వాక్యంబుల నాశ్రయించి. 246

ఉ. అప్పుడు లజ్జతోడ శబళాశ్వులు పూర్వజు లేఁగినట్టియా
చొప్పున నెన్నఁడుం దిరిగి చూడనిత్రోవ విశేషపద్ధతిం
దప్పక పోయిరయ్య గుణధాములు నేఁడును మళ్లఁ రేమి నేఁ
జెప్పెదఁ గాక రాక కడసేరిన రాత్రులఁబోలి భూవరా. 247

క. దక్షున కాకాలంబున, లక్షిత మై యుండెఁ బెక్కులాగుల నుత్పా
తక్షోభంబులు వానికి, రూక్షవ్యథ నొంది యాపురుషనాశంబున్. 248

క. నారదకృతమని యెఱిఁగి మ,హారోషముతోడ నేఁగి యాతనిఁ గని దుగ్ధ
ఖారూఢచిత్తుఁ డై మది, నూఱడిఁపం దెరువు లేక యుగ్రుం డగుచున్. 249

ఆ. మోము జేవుఱింప ముడివడ బొమదోయి, చూపువెంట మంట సుడిగొనంగఁ
బెదవు లదరఁ బండ్లు పెటపెటఁ గొఱుకుచు, దక్షుఁ డాగ్రహించి తపసిఁ బలికె.

చ. నెఱియఁగ సాధురూపమున నీ వతిబాలుర కాత్మజాలికిం
గఱకున భిక్షుమార్గ మగుకందువ సెప్పితి వేల ధూర్తవై
మఱుఁగక యుండ వచ్చునె కుమారుల నీదురితంబు వొందఁ ని
న్నొఱలఁగఁ ద్రోతు నాదుసమదోగ్రమహాగ్రహశాపవహ్నులన్. 251

దక్షుండు నారదుని శపియించి ప్రజాసర్గం బొనరించుట

వ. అది యెట్లంటేని దేవర్షిపితృఋణంబులు దీర్పక కర్మవిచారంబు సేయనిబాలుర మనంబులకు నైహికేచ్ఛలయందు నైరాశ్యంబు గలుగఁజేసి నివృత్తిమార్గం బుపదేశించి వారలకు నుభయలోకములయందుఁ జెందఁ గల్గ్రేయోహాని నొనర్చితి విట్టిపాతకంబున భాగవతోత్తములలో లజ్జాహీనుండ వై యశోహా నిం బొంది చరింపుదు గాక నిరపరాధు లై వైరంబు లేనినాపుత్రులపట్ల ద్రోహ కృత్యంబొనర్చిననీవ్రు దప్పఁ దక్కినభాగవతోత్తములు సకలభూతానుగ్రహ పరవశులు గావున నిరంతరంబును లోకసంచారి యైననీకు నేలోకంబునను నునికిపట్టు లే కుండుంగాక యని నిర్దయుండై శాపం బిచ్చె నంత నారదుండు తత్కోపవాక్యంబుల కలుగక యట్ల కా నిమ్మని సమ్మతించి చనియె నిట్టిశాంత భావం బెవ్వనివలనం గలుగు నతండు సర్వాతీతుం డయినసర్వేశ్వరుం డనం బడు మఱియు దక్షుండు దనమనోరథంబు విఫలం బగుటంజేసి యతిదుర్ఘటిత మనస్కుండై పొగులు చున్నఁ బితామహుండు సనుదెంచి మఱియుఁ బ్రజా సర్గోపాయం బుపదేశించిన నాప్రజాపతి ప్రియభామ యైనయసిక్నియందుఁ బితృ వత్సల లైనపుత్రికల నటువదుండ్రం బుట్టించి వారిలో ధర్మునకుం బదువురను

కశ్యపునకుం బదుమువ్వురను జంద్రునకు నిరువదేడ్వురను భూతునకు నాంగిర సునకుఁ గృశాశ్వునకు నిద్దఱేసిచొప్పున నార్వ్వురను దార్క్ష్యం డనునామాంత రంబుఁ దాల్చినకశ్యపునకు మరలఁ గడమనలువురను నీక్రమంబున నిచ్చె వారి నామంబు లాకర్ణింపుము. 252

ఆ. ఎట్టిపుణ్యవతులో యీచేడియలు నెప్ప, సవతు లేనియట్టి సవతు లయ్యుఁ
గడుపు వడసి రెట్టికడుపునఁ బుట్టిరో, కడిఁది త్రిజగమెల్లఁ గడుపు గాఁగ. 253

వ. వారలెవ్వరనిన భానువులంబయుఁ గకుప్పూజామియు విశ్వయుసాధ్యయుమరుత్వ తియువసువు ముహూర్తయు సంకల్పయుననం బదుగురుధర్మునకుఁబత్నులై కొడు కులంబడసిరి వారలెవ్వరంటేని భానువునకు వేదబుషభుండువుట్టె నతనికి నింద్ర సేనుండుదయించె లంబకు విద్యోతుండుగలిగె నతనికి స్తనయిత్నువు లనువారు వుట్టిరి ककుబ్దేవికి సంకుటుండు వుట్టె సంకుటునకుం గీటకుండు వుట్టెఁ గీటకునకు దుర్గాభిమానిను లయినదేవతలు జన్మించిరి జామిదేవికి దుర్గభూముల కధిష్ఠాన దేవతలు జనియించిరి వారికి స్వర్గుండును నందియు జన్మించిరి విశ్వ యనుదా నికి విశ్వేదేవగణంబు జనియించె వార లపుత్రకు లనం బరఁగిరి సాధ్య యను దానికి సాధ్యగణంబులు వుట్టె వానికి నర్థసిద్ధియనువాఁడు వుట్టె మరుత్వతి యను దానికి మరుత్వతుండు జయంతుం డనువార లుదయించి రందు జయంతుండు వాసుదేవాంశజుండై నయుపేంద్రుం డనంబడి వినుతినొందె ముహూర్త యను దానికి సకలభూతంబులకు నాయూకాలంబుం గలిగెడునాయూఫలాఫలంబుల నిచ్చుమాహూర్తికు లనియెడుదేవగణంబులు వుట్టిరి సంకల్ప యనుదానికి సం కల్పుం డుదయించె నాసంకల్పునకుఁ గామునుండు జనియించె వసు వనుదానికి ద్రోణుండును ప్రాణుండును ధ్రువుండును రక్కండును నగ్నియు దోషుండును వస్తువును విభావసువును నన నెనమండ్రు వసువు లుదయంబు నొంది రందు ద్రోణునకు నభిమతి యనుభార్యయందు హర్ష శోకభయాదులు వుట్టిరి ప్రాణు నకు భార్య యైనయూర్జస్వతియందు సహుండును నాయువును బురోజవుం డును ననువారు గలిగిరి ధ్రువునకు భార్య యగుధరణియందు వివిధు లగుపురు లనువారు జనించి రక్కనికి భార్య యగువాసనయందుఁ దర్షాదు లుదయించి రగ్నికి భార్య యైనవసోర్ధారయందు ద్రవిణకాదులు వుట్టిరి మఱియుఁ గృత్తి కలకు స్కందుండు గలిగె నాస్కందునకు విశాఖాదు లుదయించిరి దోషు నకు శర్వరి యనుభార్యయందు హరికళ శింశుమారుం డుదయించె వస్తువునకు నాంగిరసయందు విశ్వకర్మ యనుశిల్పాచార్యుం డుదయం బందె నావిశ్వకర్మకు నాకృతి యనుసతియందుఁ జాక్షుషుం డనుమనువు జనియించె నామనువువలన విశ్వులు సాధ్య లనువారలు వుట్టిరి విభావసునకు నుష యనుభార్యయందు వ్యుష్టియు రోచియు నాతపుండును జనించి రందు నా

తపునికిఁ బంచయామము ండనుదివసాభిమానదేవత జనియించె శంకరాంశజుం
డైనభూతునకు సురూప యనుభార్యయందుఁ గోట్లసంఖ్యలై నరుద్రగణంబు లుద
యించిరి మఱియు రైవతుండు నజుండుభవుండు భీముండువాముండు నుగ్రుండు
వృషాకపియు నజైకపాత్తు నహిర్బుధ్న్యుండు బహురూపుండు మహాంతుండు
ననువారలును రుద్రపారిషదులును నతిభయంకరు లయినప్రేతలును వినాయకు
లును బుట్టి రంగిరసుం డనుప్రజాపతికి స్వధ యనుభార్యయందుఁ బిత్రృగణం
బులు వుట్టిరి సతి యనుభార్యకు నథర్వవేదాభిమానదేవతలు వుట్టిరి కృశా
శ్వునకు నర్చి యనుభార్యయందు ధూమ్రకేతుం డనుపుత్రుం డుదయించె వేద
శిరునకు ధిషణ యనుభార్యయందు దేవలుండును వయునుండును మనువునుం
బుట్టిరి తార్క్ష్యునకు వినత కద్రువ పతంగి యామిని యన నలువురు భార్య
లందుఁ బతంగికిఁ బక్షులు వుట్టె యామినికి శలభంబులు వుట్టె వినతకు సాక్షా
త్కరించినయజ్ఞాధిపతికి వాహనం బయినగరుడుండును సూర్యునకు సారథి
యైనయనూరుండును జనియించిరి కద్రువకుఁ బెక్కుతెఱంగు లగుభుజంగము
బులు వుట్టెఁ జంద్రునకుఁ గృత్తికాదినక్షత్రంబులు భార్య లయినను వారలయం
దుఁ జంద్రుండు రోహిణియందుమాత్రముమోహితుం డగుటంజేసి దక్షశాపం
బున క్షయరోగగ్రస్తుం డై సంతానంబు వడయ నేరఁ డయ్యె నంత దక్షప్రసా
దంబున క్షయపీడితంబు లగుపోడశకళల మరలం బొందె మఱియును. 254

సీ. కామితప్రదుఁ డైనకశ్యపుకౌఁగిట ముచ్చట దీర్తు రేముద్దరాండ్రు
అఖిలలోకములకు నవ్వలై జగమెల్లఁ బూజింప నుందు రేపువ్వఁబోండ్లు
బలియురై పుత్రులు పౌత్రులు త్రిజగంబు లేలంగఁజూతు రేయిందుముఖులు
ముంగొంగుపసిఁడి యై మూల్గుపుణ్యంబుల విఱ్ఱవీఁగుదు రెట్టివింతరాండ్రు
తే. వారి కలగంపకడుపుల నేరుపఱుప, నరిది బిడ్డలఁ బడసిన బిరుదుసతుల
నామములు నన్యాయంబులు నీనునంబు, పూనఁజెప్పుదు వినవయ్య మానవేంద్ర.

తరలము. అదితియుఁ దితి గాష్ఠయుఁ దను వయ్యరిష్టయుఁ దామ్రయు
న్నదనఁ గ్రోధవశాఖ్యయుఁ సురసాఖ్యయుఁ సురభిఁ మునిఁ
మొదలుగాఁ దివియు న్నిళాఖ్య సుముఖ్య యాసరమాదిగా
ముదిత లెన్నఁగఁ గన్నసంతతి ముజ్జగంబుల భూవరా. 256

సీ. చాలంగఁ దివికిని జలచరనబులు వుట్టె మఱి శ్వాపదులు సరమకును బ్రజలు
సురభికి మహిషాదిసురభులు జనియించెఁ దామ్రకు శ్యేనగృధ్రములు గలిగె
మునికి నప్సరసలమూఁకలు జనియించె నిళ గనె భూరుహాములను గ్రోధ
వశ కుద్భవిల్లె దుర్వారసర్పంబులు సరి యాతుధానులు సురస కరయ
తే. నుప్పతిల్లిరి గంధర్వ లొక్కమొగిన,రిష్టకు సుతుల్ దనువునకుఁ ద్రిదశరిపులు
పదియునెనమండ్రునైనట్టివిదితబలులు, వారినామాన్వయంబులఁగోరి వినుము.

వ. ద్విమూర్ధుండును శంబరుండును నరిష్టుండును హయగ్రీవుండును విభావసుం
డును నయోముఖుండును శంకుశిరుండును స్వర్భానుండును గపిలుండును నరు
ణియుఁ బులోముండును వృషపర్వుండును నేఁచక్రుండును ననుతాపకుండును
ధూమ్రకేశుండును విరూపాక్షుండును దుర్జయుం డగునిప్రచిత్తియు ననువా
రలు వీరలలోన స్వర్భానునకు సుప్రభ యనుకన్యక వుట్టె దాని నముచి వివా
హం బయ్యె వృషపర్వునకు శర్మిష్ఠ యనుకూఁతురు వుట్టె దాని నహుష
పుత్రుం డైనయయాతి పెండ్లి యయ్యె వైశ్వానరునకు నుపదానవి హయ
శిరస పులోమ కాలక లనునలువురుపుత్రిక లుదయించి రందు నుపదానవి
హిరణ్యాక్షునకుం బట్టి యయ్యె హయశిరసను గ్రతువు వివాహం బయ్యె
పులోమకాలక లనునిర్వురను గశ్యపప్రజాపతి చతుర్ముఖనివాక్యంబునఁ గై
కొనియె నాయిరువురకును సమరకోవిదు లయినదానవులు పౌలోమకాలకేయు
లనం బుట్టిరి మఱియు నాయిరువురకు నఱువదివేలరాక్షసులు జన్మించిరి వారు
యజ్ఞకర్మంబులకు విఘాతుకు లై వర్తింప వాని నింద్రునకుం బ్రియంబుగా నీ
పితామహుం డగునర్జునుండు వధించె మఱియు విప్రచిత్తి సింహిక యనుదాని
యందు రాహుప్రముఖంబుగాఁ గల కేతుశతంబును బడసె వారలు గ్రహత్వం
బుఁ గైకొనిరి మఱియుం బురాణపురుషుం డైనశ్రీమన్నారాయణుండు దన
యంశంబునఁ బరమభాగ్యవతి యయినయదితిగర్భంబున నుదయించె నాయదితి
వంశంబును విదితంబుగ వినిపించెద సావధానుండ వయి వినుము వివస్వం
తుండును నర్యముండును బూషుండును ద్వష్టయు సవితయు భగుండును
ధాతయు విధాతయు వరుణుండును మిత్రుండును శక్రుండును నురుక్రముండును
ననుసుతులు జన్మించి రందు వివస్వంతునకు శ్రాద్ధదేవుం డనుమనువు సంజ్ఞా
దేవియందు నుదయించె మఱియు యముండు యమియు ననునిరువురు మిథు
నంబుగా నుదయంబు నొందిరి వెండియు నాసంజ్ఞాదేవి బడబాస్వరూపంబు
నొంది యశ్వినీదేవతలం గనియె ఛాయాదేవియందు శనైశ్చరుండును సావర్ణి
యనుమనువును దపతి యనుకన్యకయుం బుట్టి రాతపతిని సంవరణుండు వరి
యించె నర్యమునకు మాతృక యనుపత్నియందు జ్వరణు లుదయించిరి వారి
మూలంబున మనుష్యజాతి యీలోకంబున స్థిరంబుగా నుండునట్లు బ్రహ్మదేవుని
చేఁ గల్పింపంబడెఁ బూషుండు భర్గునిఁ జూచి దంతంబులు వివృతంబులుగా నగిన
నతండు క్రోధించి దంతంబు లూడ నడిచిన నాఁటనుండియు భగ్నదంతుం డయి
యనపత్యుం డయి పిష్టాదులు భక్షించుచుండెఁ ద్వష్టకు వైశ్వానుజ యైనరచన
యనుకన్యకకు నధికబలాఢ్యుం డగువిశ్వరూపుండు వుట్టె నంత నాదేవతలు బృ
హస్పతి గోపించి తలంగి పోయినం దమకు నావిశ్వరూపుని నాచార్యునింగా
వరియించి రని చెప్పిన విని శుకయోగీంద్రునకుం బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె.

సీ. అరయంగ మోగీంద్ర యద్భుతం బయ్యెడు సురలపై నేటికి సురగురుండు
గోపించె నీతండు గురుభావమున దేవతల కేమియాపదఁ దలఁగఁజేసె
నెఱిఁగింపు మనవుడు నింద్రుండు త్రిభువనైశ్వర్యమదంబున సత్పథంబు
గానక వసురుద్రగణములు నాదిత్యమరుదశ్వి దేవాదిమండలములు
తే. సిద్ధచారణగంధర్వజిహ్మగాది, సురలు మునులు రంభాదిసుందరాంగు
లాడఁ బాడంగవినుతిసేయంగఁ గొలువ, మ్రొక్కభద్రాసనంబుననుక్కుమీఱి.

సీ. నిండుపున్నమనాఁడు గండరించినచంద్రమండలశ్రీలతో మాఱుమలయ
భద్రవిద్యోతాతపత్రంబు గ్రాలుచు మిన్నేటితఱఁగల మెలుపుగొలుపఁ
గళితదివ్యాంగనాకరతలచాతుర్య చామీకరశ్రేణి జాడపడఁగఁ
జింతామణిస్ఫుటకాంతరత్నానేకఘటితసింహాసనాగ్రంబునందు
తే. మూరు పీఠంబుపై శచి యుండ నుండి, వరుస దిక్పాలకాదిదేవతలు గొలువ
సాటి సెప్పంగరానిరాజసముతోడ, నింద్రుఁ డొప్పారె వైభవసాంద్రుఁడగుచు.

వ. అయ్యనసరంబున. 261

క. గురుతరధర్మక్రియ నయ, గురుఁడు మరున్మంత్రవిషయగురుఁడు వచశ్రీ
గురుఁడు సమస్తామరగణ, గురుఁడు గురుం డరుగుదెంచెఁ గొల్వ్యానకు నృపా. 262

చ. అమితతపఃప్రభావుఁ గరుణాత్ముని గీష్పతిఁ జూచి రాజ్యదు
ర్దమమదరేఖ నింద్రుఁడు వృథా తనగద్దియ లేవ కుండె నె
య్యమున నెదురొక్కనం జనక యాసన మీయక గౌరవోపచా
రములఁ బ్రసన్నుఁ జేయక తిరంబుగ దివ్యసభాంతరంబునన్. 263

క. అప్పుడు సురపతిగన్నులఁ, గప్పినసురరాజ్యమదవికారంబునకుం
జప్పుడు సేయక గృహామున, కప్పుణ్యుఁడు దిరిగి పోయె నతిఖిన్నుం డై. 264

చ. ఎఱుఁగమిఁ జేసినట్టిగురు హేళన మంత నెఱింగి యింద్రుఁ డ
చ్చెరువడి భీతి నొంది యతిచింతితుఁ డై తలపోసి పల్కె న
ప్పరమపవిత్రు లోకనుతభవ్యచరిత్రు విశేషపాదపం
కరుహముఁ బూజ సేయక యకర్మముఁ జేసితి నల్పబుద్ధినై. 265

క. త్రిభువనవిభవమదంబున, సభలో మద్గురువునకుఁ బ్రసన్ననకు లస
త్ప్రభువునకు నెగ్గు సేసితి, శుభములు దొలఁగంగ నే నసురభావమునన్. 266

ఆ. పారమేష్ఠ్య మయినపదవి నొందినభూపు, లెట్టివారి కైన లేవ వలదు
విబుధు లిట్లు సెప్పువిధ మెన్న వారలు, ధర్మవేత్తలనుచుఁ దలఁపఁబడరు 267

ఆ. కుపథవర్తు లగుచుఁ గుత్సితదుర్వచో, నిపుణులయినవారు నియతి దెలిసి
తొలఁగ లేక వా రధోగతిఁ బడుదురు, తప్పు లేక రాతి తెప్పభంగి. 268

ఉ. కావున లోకవందితుఁడు గార్యవిచారునియింటి కేఁగి త
త్పావనపాదపద్మములపై మకుటంబు ఘటిల్ల మ్రొక్కి స

తేనవ యొనర్చి చిత్తము వశించి ప్రసన్ను నొనర్తు నంచు న
ద్దేవవిభుండు వోయె నతితీవ్రగతిన్ గురుధామసీమకున్. 269

సీ. ఈరీతిఁ దనయింటి కేతెంచుదేవతాపతిరాక యీబృహస్పతి యెఱింగి
యథార్థాత్మమాయచే నడఁగి యదృశ్యుఁ డై పోయె నప్పుడు దేవపుంగవుండు
సకలంబుఁ బరికించి జాడఁ గానక గురుఁ జింతించి తలపోసి చిన్నవోయెఁ
బోయినవిధ మెల్ల దాయలు రాక్షసవీరులు వేగులవారిబలనఁ

తే. దెలిసి మిక్కిలి తమలోనఁ దెలివినొంది, యందఱును గూడి భార్గవునాశ్రయించి
తత్కృపాదృష్టిఁ దమశక్తి దట్ట మైన, దేవతలమీఁదిదాడికిఁ దెరువువెట్టి. 270

దానవులు దేవతలతో యుద్ధము సేసి దేవతల నోడించుట.

క. ధూర్తులు సమస్తకిల్బిష, మూర్తులు వరధర్మకర్మ మోచితమార్గా
వర్తులు దుర్నయనిర్మిత, కీర్తులు దానవులు సనిరి గీర్వాణులపై. 271

స్రగ్ధర. దండిం గోదండ కాండోద్ధతరథహయవేదండతండంబుతోడ
దండెత్తెఁ మెండుగా నద్దనుజనికరముల్ దైవవర్గంబుమీఁదం
జండబ్రహ్మాండభేదోద్యచ్ఛ్రియజయరవముల్ సర్వదిక్క్షోభగా ను
ద్దండప్రఖ్యాతలీలం దలపడిరి సుఁడీ దర్పులై వారితోడన్. 272

చ. మదమున దేవదానవులు మచ్చరముల్ గడుఁ బిచ్చలింప సం
పదలను గోరి పోరునెడ భార్గవమంత్రకళావిశేషు లై
యదరులు వాఱునస్త్రముల నార్చి మహాసుర లేచి యేసి పెం
గుదలుగఁ గ్రువ్వ దేవతలు కోల్తల కోర్వక పాఱి రయ్యెడన్. 273

ఆ. దనుజవీరు లేయుదారుణదివ్యాస్త్ర, దళితసేహు లగుచుఁ దలలు వీడ
నోడి పాఱి రద్భుతోపేతబలు లైన, త్రిదశవరులు బిట్టు దిట్టినట్లు. 274

క. ఒకమొగము గాక దివిజులు, తికమకగొని వైరులెల్ల దీకొనఁ దమ్ముం
బికపిక లై నకనక లై, లుకలుకఁ బరువెత్తి రోడి లోఁగొనుభీతిన్. 275

చ. దనుజులగర్వరేఖఁగొను దానవవీరులయంపజోకయుఁ
మనుజవిశేషభోజనులమచ్చరికంబు నిశాటకోటియే
చినబలశౌర్యముం దమకు సిగ్గును హాని మహాభయంబు ని
ర్ఘృణతను జేయునుమ్మలికఁ గోల్తల కోర్వక పాఱి రార్తు లై. 276

క. అమరులు విసృష్టదానవ, సమరులు శరభిన్న దేహసంతాపగుణ
భ్రమరులు దైత్యకిరాతక, చమరులు కమలజునికడకుఁ జనిరి భయార్తిన్. 277

ఉ. ధాతకు దేవతావిభవధాతకుఁ బుణ్యజనానురాగసం
ధాతకు సర్వలోకహితదాతకు వైదికధర్మమార్గని
ర్ణేతకు నుల్లసద్భవనేతకు సర్వజగజ్జయాంగజ

భార్గితకుఁ బుణ్యమోగిజనభావవిజేతకు మ్రొక్కి రయ్యెడన్. 278

క. ఆఖండలుండు మొదలుగ, లేఖానీకముల బ్రహ్మ లేనగవున ని
త్యాఖండసత్కృపారస, శేఖరవాక్యముల వారిసేదలు దేర్చెన్. 279

వ. ఇట్లు బ్రహ్మదేవుండు దేవేంద్రప్రముఖు లయినదేవతల కనుకంపాతిశయవిభ
వంబున నభయం బొసంగి యిట్లనియె. 230

ఉ. నెట్టన పాపకర్మమున నేరమిఁ జేసితి రేమి సెప్ప మీ
పుట్టిననాఁటనుండియును బుద్ధులు సెప్పి జగంబు లేలఁగాఁ
బట్టముఁగట్టి పెంచినకృపానిధి బ్రహ్మకళావిధిజ్ఞుఁ జే
పట్టక గుట్టు జాతి సిరిపట్టునఁ దొట్టినపొట్టక్రొవ్వునన్. 281

వ. బ్రహ్మోత్తముం డైనబ్రాహ్మణు నాచార్యుం గైకొనక గురుద్రోహంబు సేసితిరి
తద్దోషం బిపుడు మీకుఁ జేసేత శత్రుకృతం బై యనుభవింపం జేసె నతిబల
వంతు లయినమిమ్ము నతిక్షీణు లయినరాక్షసులు జయించుట దమయాచార్యుం
డైనశుక్ర నారాధించి తన్మంత్రప్రభావంబునఁ బునర్లబ్ధవీర్యు లై యిప్పుడు
మదీయం బయిననిలయంబు నాక్రమింపంగలవారు నై మదోద్రేకంబున నెదురు
లేక వర్తిల్లు చున్నరక్షోనాయకులకుం ద్రిదివంబుఁ గొనుట తృణప్రాయం
బభేద్యమంత్రబలంబు గలభార్గవునకు వారు శిష్యు లగుటంజేసి విప్రగోవింద
గవేశ్వరానుగ్రహంబు గలవారలకుఁ దక్కం దక్కినరాజుల కరిష్టం బగుం
గావున మీరిప్పుడు త్వష్ట యనుమనుపుత్రుం డగువిశ్వరూపుం డనుమునిం
నిశ్చలతపోమహత్త్వసత్త్వస్వభావుం డతని నారాధించిన మీకు నభీష్టార్థంబుల
నతండు సంఘటిల్లఁ జేయు నెట్టిదుర్ధశల నైన నడంచు నని చెప్పిన దిక్పాలకా
దులు డెందంబులు డిందుపడి కమలగర్భుని వీడ్కొని విశ్వరూపుకడకుం జని
యిట్లనిరి. 282

తే. అన్న మేలగు నీకు నిన్నడుగఁ గోరి
వచ్చినారము భవదీయవనమునకును
దండ్రులకు నేఁడు సమయోచితంబు లైన
కోర్కి లొడఁగూడఁ జేసి చేకొనుము యశము. 283

క. సుతులకుఁ బితృశుశ్రూషణ, మతిపుణ్యము సేయుచుండు నాత్మజులు గుణో
న్నతి బ్రహ్మచారు లైనను, మతిలో గురుసేవకన్న మఱియుం గలదే. 284

వ. అదియునుం గాక. 285

సీ. అరయ నాచార్యుండు పరతత్త్వరూపంబు దండ్రి దలంపఁగ ధాతరూపు
రూపింప భ్రాత మరుత్పతిరూపంబు దెలియంగఁ దల్లి భూదేవిరూపు
భగిని కరుణరూపు భావంబు ధర్మస్వరూపంబు దా నర్థిరూపు మొదల
నభ్యాగతుఁడు మున్న యగ్నిదేవునిరూపు సర్వభూతములుఁ గేశవునిరూపు

ఆ. గానఁ దండ్రివేగ కడు నార్తు లగుపిత్ర, జనుల మైనమమ్ముఁ జల్లఁ జూచి
పరభయంబు వాపి నిరుపమం బగుతపో, మహిమచేత మెఱసి మనుపవయ్య.

వ ఇప్పుడు బ్రహ్మనిష్ఠుండ వైనని న్నాచార్యునిగావరియించి భవదీయతేజోవిశే
షంబుచేత వైరివీరులం బరిమార్చెద మాత్మీయార్థం బయినయవిష్ణపాదాభి
వందనంబు నిందితంబు గాదని వేదవాక్యంబు గలదు గావున నీకు నమస్కా
రించుచున్న దేవతలం గైకొని పౌరోహిత్యంబు సేయుమనినం బ్రహసితవద
నుం డై యమ్మునీశ్వరుం డి ట్లనియె.

తే. బ్రహ్మతేజంబు వోయెడిప్రార్థనంబు, ధర్మగుణగర్హితం బని తా నెఱింగి
సొరిది ననుబోఁటితపసి యీసురలచేతఁ, బ్రకటమధురోక్తినేటికిఁ బలుకఁబడియె. 289

వ. విశేషించి.

క. గురుధనముఁ గూర్ప నేటికి, గురుశిక్షం దగిలి మంత్రకోవిదు లై స
ద్గురుధర్మనిరతులేనిఁ, గురువులకును శిష్యవరులె కూర్చినధనముల్. 290

సీ. అరయ నకించను లైనట్టివారికిఁ దగుశిలోంఛనవృత్తి ధనము సుమ్ము
దానిచే నిర్వర్తితప్రియసాధుసత్క్రియ గలవారలై ప్రీతి నొంది
రది గాన సద్గర్హితాచార మైనయాచార్యత్వ మిపుడు మాశాసనమునఁ
గైకొంటి గురువులకామంబు ప్రాణార్థవంచనములు లేక వడి నొనర్తు

ఆ. ననుచు విశ్వరూపుఁ డనియెడిమునిప్రతి, జ్ఞోక్తిఁ బలికె వారి నూఱడించి
మహిత మైనతత్సమాధిచే గురుభావ, మమరఁ జేసె దేవసమితి కపుడు. 291

క. భార్గవవిద్యాగుప్త, స్వర్గశ్రీద్విగుణదనుజసమృధికసంప
ద్వర్గముల విష్ణుమాయా, నర్గళగతిఁ దెచ్చి యింద్రునకు నిచ్చె నృపా. 292

క. ఏవిద్యచేత రక్షితుఁ. డై వజ్రి దురంబులోన నసురులఁ ద్రుంచెఁ
భావింప నట్టివిద్యను, శ్రీవరమాయాయుతంబుఁ జెప్పెను హరికిన్. 293

ఉ. నావుడుఁ బాండవాన్వయుఁడు నమ్మినభక్తి జగన్నివాసు రా
జీవదళాక్షుఁ గృష్ణుఁ డనచిత్తమునన భజియించి పల్కఁ నో
దేవగణార్చితాంఘ్రియుగదివ్యమునీశ్వర విశ్వరూపుఁ డ
ప్పావన మైనవిద్య సురపాలున కేక్రియ నిచ్చెఁ జెప్పవే. 294

ఉ. ఎందును రక్షితుం డగుచు నింద్రుఁడు లీలయపోలె వైరిసే
నం దునుమాడి దేవతలు నమ్మి సుఖింపఁగ నిష్టసంపదం
జెంది సమస్తలోకములఁ జేకొని యేలె మునీంద్ర దాని నే
విందు సుఖంబుఁ గందు నిఁక వీనులు సంతస మందఁ బల్కవే.

శ్రీమన్నారాయణకవచప్రారంభము.

క. వరనారాయణకవచము, నరిభీకరవజ్రకవచ మాశ్రితసంప
త్పరిణామకర్మసుచము, పురుహూతున కెట్లు మౌని బోధించెఁ దగన్. 296

వ. అనినం బరీక్షిజ్జనపాలునకు మునినాథుం డి ట్లనియె. 297

సీ. వినవయ్య నరనాథ మునినాథుఁ డింద్రున కనువొంద నారాయణాఖ్య మైన
కవచంబు విజయసంకల్పంబు నప్రమేయస్వరూపంబు మహాఫలంబు
మంత్రగోప్యము హరిమాయావిశేషంబు సాంగతతోడ నెఱుంగఁజేసె
దాని నే వినిపింతుఁ బూని తదేకాగ్రచిత్తంబుతోడుతఁ జిత్తగింపు

తే. మొనర ధౌతాంఘ్రిపాణియై యుత్తరంబు, ముఖముగాను త్తమాసనమునవసించి
కృతనిజాంగకరన్యాస మతిశయిల్ల, మహితనారాయణాఖ్యవర్మము నొనర్చె.

వ. ఇట్లు నారాయణకవచంబు ఘటియించి పాదంబులను జానువులను నూరువులను నుదరంబునను హృదయంబునను నురంబునను ముఖంబునను శిరంబునను నిట్లష్టాంగంబులం బ్రణవపూర్వకం బైనయష్టాక్షరీమంత్రరాజంబు విన్యాసంబు సేసి ద్వాదశాక్షరవిద్యచేతం గరన్యాసంబు సేసి మంత్రమూర్తియై భగవచ్ఛబ్ద వాచ్యం బైనప్రణవాదియకారాంతమగుమహామంత్రంబుచేత నంగుళ్యంగుష్ఠ పర్వసంధులయందు న్యసించి మఱియు హృదయంబున నోంకారంబు వికారంబు మూర్ధంబున షకారంబు భ్రూమధ్యంబునందు ణకారంబు శిఖయందు వేకారంబు నేత్రంబులయందు నకారంబు సర్వసంధులయందు మఱియు నస్త్రము నుద్దేశించి మకారంబు నుపన్యసించెనేని మంత్రమూర్తి యగు మఱియును నస్త్రాయ ఫట్టనుమంత్రంబున దిగ్బంధనంబు సేసి పరమేశ్వరునిం దనభావంబున నిల్పి విద్యామూర్తియుఁ దపోమూర్తియు నగుషట్శక్తిసంయుతం బయిననారాయణ కవచాఖ్య మైనమంత్రరాజంబు నిట్లని పఠియించె. 299

చ. గరుడునిమూఁపుపైఁ బదయుగంబు ఘటిల్లఁగ శంఖచక్రవ
ర్మరుచిరశార్ఙ్గఖడ్గశరరాజితపాశగతాధిసాధనో
త్కరనికరంబు లాత్మకరకంజములఁ ధరియించి భూతిసం
భరితమహోష్ణబాహుఁడు కృపామతితోఁ ననుఁ గాచుఁ గావుతన్. 300

ఆ. ప్రకటమకరవరుణపాశంబులందుల, జలములందు నెందుఁ బొలియకుండఁ
గాచుఁగాక నన్ను ఘనుఁ డొక్కఁ డైసట్టి, మత్స్యమూర్తి విద్యమానకీర్తి.

క. వటుఁడు సమాశ్రితమాయా, నటుఁడు బలిప్రబలశోభనప్రతిఘటనో
ద్భటుఁడు త్రినిక్రమదేవుఁడు, చటులస్థలమందు నన్ను సంరక్షించున్. 302

చ. అడవుల సంకటస్థలుల నాజిముఖంబుల నగ్నికీలలం
దెడరుల నెల్ల నాకు నుతి కెక్కఁగ దిక్కగుఁ గాక శ్రీనృసిం
హుఁడు సురశత్రుయూథపవధోగ్రుఁడు విస్ఫురితాట్టహాసవ
క్త్రుఁడు ఘనదంష్ట్రపావకవిధూతదిగంతరుఁ డప్రమేయుఁడై. 303

చ. అరయఁగ నెల్లలోకములు నంకిలి నొంద మహార్ణవంబులో
నొరగి నిమగ్న మైనధర నుద్ధతిఁ గొమ్మున నెత్తినట్టియా

కిరిపతి యగ్నికల్పుఁ డురుఖేలుఁడు నూర్జిత మేదినీమనో
హారుఁడు కృపావిధేయుఁడు సదాధ్వముల న్ననుఁ గాచుఁ గావుతన్. 304

క. రాముఁడు రాజకులైకవి, రాముఁడు భృగుసత్కులాభిరాముఁడు సుగుణ
స్తోముఁడు ననుఁ రక్షించును, శ్రీమహితోన్నతుఁడు నద్రిశిఖరములందున్. 305

సీ. తాటక మర్దించి తపసిజన్నముఁ గాచి హరువిల్లు విఱిచి ధైర్యమున మెఱసి
ప్రబలు లైనట్టివిరాధకబంధోగ్రఖరదూషణాదిరాక్షసులఁ దునిమి
వానరవిభు నేలి వాలిఁ గూలఁగ నేసి జలరాశిగర్వంబుఁ జక్కఁజేసి
సేతువు బంధించి చేరి రావణకుంభకర్ణాదివీరులఁ గడిమిఁ ద్రుంచి

తే. యలవిభీషణు లంకకు నధిపుఁ జేసి
భూమిసుతఁ గూడి సాకేతపురమునందు
రాజ్యసుఖములు గైకొన్న రామవిభుఁడు
వరుస ననుఁ బ్రోచుచుండుఁ బ్రవాసగతుల. 309

వ. మఱియు నఖిలప్రమాదంబు లైనయభిచారకర్మంబువలన నారాయణుండును
గర్వంబువలన నరుండును యోగభ్రంశంబువలన యోగనాథుం డయినదత్తా
త్రేయుండును గర్మబంధంబువలన గణేశుండైనకపిలుండును గామదేవునివలన
సనత్కుమారుండును మార్గంబుల దేవహేళనంబు సేయుటవలన శ్రీహయగ్రీవ
మూర్తియును దేవతానమస్కారతిరస్కారదేవపూజాచ్ఛిద్రంబులవలన నార
దుండును నశేషనిరయంబులవలనఁ గూర్మంబును నపథ్యంబువలన భగవంతుం
డైనధన్వంతరియును ద్వంద్వంబువలన నిర్జితాత్ముం డైనఋషభుండును జనాప
వాదంబువలన నగ్ని దేవుండును జననమరణాదులంగలుగఁ జేయుకర్మంబులవలన
బలభద్రుండును గాలంబువలన యముండును సర్పగణంబులవలన శేషుండును
నప్రబోధంబువలన ద్వైపాయనుండును బాషండసమూహంబువలన బుద్ధదేవుం
డును శనైశ్చరునివలనఁ గల్కియు నై ధర్మరక్షణపరుం డయినమహావతారుండు
నన్ను రక్షించుంగాతఁ బ్రాహ్మమధ్యాహ్నాపరాహ్ణ సాయంకాలంబులను ప్రదో
షార్ధరాత్రాపరరాత్రప్రత్యూషానుసంధ్యలను ప్రభాతంబుననుఁ గదాద్యాయు
ధంబుల ధరియించి కేశవనారాయణ గోవింద విష్ణు మధుసంహార త్రివిక్రమవా
మన హృషీకేశ పద్మనాభ శ్రీవత్సధామ సర్వేశ్వరేశ జనార్దన విశ్వేశ్వరకాల
మూర్తులనునామరూపంబులు గలదేవుండు నన్నురక్షించుంగాక ప్రళయకాలా
నలాతితీక్ష్ణసంభ్రమభ్రమణనిర్వక్రవిక్రమవక్రీకృతదనుజచక్రం బైనసుదర్శన
నామచక్రంబ మహావాయుప్రేరితుండై హుతాశనుండు నీరసతృణాటవులభస్మీ
భూతంబు సేయుభంగి భగవత్ప్రియుక్తంబవై మదైర్వరిసైన్యంబుల దగ్ధంబు
గావింపుము జగత్సంహారకాలపటుఘటితచటులమహోత్పాతగర్జారవతర్జన
దశదిశాభివర్జితఘనఘనాంతర నిష్ప్రతత నిష్ఠుర కోటిశతకోటిసంస్పర్శస్ఫుర

ద్విస్ఫులింగనిర్గమానర్గళ భుగభుగాయమాన మూర్తివిస్ఫూర్తి నారాయణకర కమలవర్తి గదాయుధోత్తము మదీయవైరి దండోపదండంబుల భండనంబునం జండగతిం బిండిపిండిగాఁ గూశ్మాండ వైనాయకయక్షరక్షోభూతగ్రహంబులు చూర్ణంబులుగాఁ గొండొకవినోదంబు సలుపుము దశేంద్రంబ వైనపాంచజన్యం బ సర్వలోకజిష్ణుం డైనశ్రీకృష్ణునినిఖలపుణ్యైకసదనవదననిష్ఖ్యాతనిశ్శ్వాసా ధరవేణుపరిపూరితంబవై యున్మత్తభూతప్రేతపిశాచ విప్రగ్రహాది క్రూరదుర్గ్రి హంబులు విద్రావణంబులుగా నస్మత్పరవీరమండలంబులగుండియలతోఁ దదీయ మానినీదుర్భరగర్భంబులు గర్భస్థార్భకనిర్భేదంబులుగా నవియ బ్రహ్మాండభాండ భీకరం బయినభూరినాదంబున మోదింపు మతితీవ్రథారాదళితనిశాతకోటి కఠోరకంఠకరాళరక్తధారాఢ్యత మలీమసవిసరంబ వైన నందకమహాసిశేఖరంబ జగధీశప్రేరితంబ వై మద్విద్విషద్వ్యూహంబుల మెండు గండికండలుగఁ జెండి చెండాడుము నిష్కళంకనిరాతంకసాంద్రచంద్రమండలపరిమండిత సర్వాంగలక్ష్మ ణవిచక్షణధర్మనిరతంబ వైనచర్మంబ దుర్మద మదైవ్వరిలోకభీకరాలోకంబులను సమాకులనిబిడనీరంధ్రనిష్ఠురతమగిపటలపటుఘటనంబులం గుటిలపఱుపుము నిఖలపాపగ్రహంబులవలనను సకలనరమృగసర్పక్రోడభూతాదులవలనను నగు భయంబులు భగవన్నామరూపయానదివ్యాస్త్రంబులవలనం బొంద కుండుఁగాక బృహద్రథంతరాదిసామంబులచేత స్తోత్రంబుసేయంబడుచున్న ఖగేంద్రుండురక్ష ణదక్షుం డై నన్ను రక్షించుఁ గాక శ్రీహరినామరూపవాహనదివ్యాయుధపార్ష దోత్తమప్రముఖంబు లస్మదీయబుద్ధీంద్రియమనఃప్రాణంబుల సంరక్షించు భగ వంతుం డయినశేషుండు సరోవ్యపద్రవంబుల నాశంబు సేయు జగదైక్యభావం బయినథ్యానంబు గలవానికి వికల్పరహితుం డై భూషణాయుధలింగాఖ్య లగు శక్తులం దనమాయచేత ధరియించి తేజరిల్లుచుండు లక్ష్మీకాంతుండు వికల్ప విగ్రహంబులవలన నన్ను రక్షించుఁ గాక లోకభయంకరాట్టహాసభాసుర వదన గహ్వరుం డగుచు సమస్తతేజోపహరణధురీణ తేజఃపుంజసంజాతదివ్యనృసింహావ తారుం డగునప్పరమేశ్వరుండు సర్వదిగ్భాగంబులవలన సమస్తబహిరంతరంబుల వలన నన్ను రక్షించుచుండుఁ గాతమని నారాయణాత్మకకవచప్రభావం బితిహాస రూపంబున నింద్రుండు దెలిసికొని థ్యానంబు సేసి తద్విద్యాధారణమహిమ వలన నరాతుల నిర్జించెం గావున నెవ్వరేని నిర్మలాత్ము లగువార లేతద్విద్యా ధారణు లై యనుదినంబును బఠియించిన నతిఘోరరణంబుల నత్యుత్కటసంక టంబులను సర్వగ్రహనిగ్రహకర్మమారణకర్మాదిదుష్కర్మజన్యక్లేశంబులను వదలి యవ్యాకులమనస్కులై విజయంబు నొందుదురు మఱియును సర్వరోగంబులకు నగమ్యశరీరు లై సుఖంబు నొందుదురు రదియునుం గాక. 307

సీ. అతిభక్తిఁ గౌశికుం డనుబ్రాహ్మణుఁడు దొల్లియీవిద్య ధరియించి యెలమిమించి

మరుభూమియందు నిర్మలచిత్తుఁడై యోగధారణంబున బిట్టు తనువువిడిచె
దానిపై నొకఁడు గంధర్వనరేణ్యుండు చిత్రరథాఖ్యుఁ డజేయుఁ డొంటి
చదలఁ జనంగఁ దచ్ఛాయ తదస్థిపైఁ గదిసిన నాతఁడు గళవళించి
ఆ యునిదపిండుతోడ నవవిమానముతోడఁ, దనదువిద్యతోడ ధరణిఁ ద్రెళ్లి
తివిచి లేవలేక తికమక గుడువంగ, వాలఖిల్యమౌని వానిఁ జూచి. 308

క. నారాయణకవచసమా,ధారణపుణ్యాస్థి దీని దగ్గఱ నీకుం
గూరెడినె విష్ణుభక్తుల, వారక చేరంగ నెట్టివారికిఁ దరమే. 309

ఇంద్రవజ్రము. సంధించి నీయంగకసంధు లెల్లఁ, బంధించి తన్మంత్రబలంబుపేర్మి
న్నందంబు మాన్పింపఁ దదన్యమేసి, సింధుప్రవాహోన్నతిచేతఁ దీరున్. 310

వ. కావున నీపుణ్యశేల్యంబులు భక్తియుక్తుండ వై కొనిపోయి ప్రాఙ్ముఖంబునఁ
బ్రవహించెడుసరస్వతీజలంబుల నిక్షేపణంబు సేసి కృతస్నానుండవై యాచమ
నంబు సేసిన నీసర్వాంగబంధనంబు లుడుగు ననిన నతం డట్ల చేసి తనవిమానం
బెక్కి నిజస్థానంబున కరిగెం గావున. 311

క. అనుదినము దీని నెవ్వారు, వినిరేనిఁ బఠించిరేని విస్మయ మొదవఁ
ఘనభూతజాల మెల్లను, మునుకొని వారలను గాంచి మ్రొక్కుచు నుండున్.

ఆ. విశ్వరూపువలన నైశ్వర్యకరమైన, యిట్టివిద్యఁ దాల్చి యింద్రుఁ డపుడు
మూఁడులోకములకు మూఁద లైనట్టిశ్రీ, ననుభవించి మించె నధికమహిమ. 313

సీ. భూపాల యావిశ్వరూపున కరు వైనతలలు మూఁ డనువొందఁ గలిగి యుండు
సొరిది సురాపాన సోమపానంబులు నన్నాద మనఁగను నమరవరుల
తోఁ గూడి భుజియించి తూఁగొని వారితో యజ్ఞభాగంబు ప్రత్యక్ష మొంది
కైకొనుచుండి దుష్కర్ముఁ డై యాయజ్ఞభాగంబు రాక్షసప్రవరులకును
ఆ దల్లిమూఁదఁ గలుగుతాత్పర్యవశమున, దివిజవరుల మొఱఁగి తెచ్చి యిచ్చు
నది యెఱిఁగి యింద్రుఁ డతిభీతచిత్తుఁ డై, తనకుఁ గానియతనితలలు ద్రుంచె.
క. భాసురుఁ డనక మహోత్సాహ,గ్రేసరుఁ డన కతఁడు పూర్వకృతగర్హగతిఁ
వేసరుఁ డనక మహేంద్రుఁడు, భూసురుతల లపుడు రోషమునఁ దెగనడిచెన్.

వ. ఇట్లయింద్రుండు క్రోధంబు సహింపంజాలక విశ్వరూపుతలలు ఖడ్గంబునం దెగ
నడిచిన సోమపానంబుసేయుశిరంబు గపింజలం బయ్యె సురాపానంబు సేయు
శిరంబు గలవింకం బయ్యె నగ్నంబు భక్షించుశిరంబు తిత్తిరి యయ్యె నిట్లు
త్రివిధపక్షిస్వరూపంబు దాల్చి బ్రహ్మహత్య యేతెంచి యింద్రునిఁ జుట్టుకొని
తమ్ముఁ బరిగ్రహింపు మని నిర్బంధింప నపు డింద్రుం డతిభీతచిత్తుం డై త్రిలోక
నాయకుం డైనఁ దానిం దప్పించుకొనఁజాలక యంజలి యొగ్గి యమ్మహా
దోషంబుఁ గైకొని తద్దోషం బొక్కసంవత్సరం బనుభవించి యంతం బాపు
కొనువాఁ డై భూజలవృక్షస్త్రీలం బ్రార్థించి మద్దురితంబు చతుర్విధంబులం

బుచ్చికొనుం డనిన భూమి తనయందుఁ జేయంబడినఖాతంబు తనంతన పూఁడు నట్టివరంబును జలంబు సర్వంబు దనయందుఁ బ్రక్షాళితం బైనం బావనం బగు నట్టివరంబును వృక్షంబులు ఛేదింపంబడి పునర్ప్రరోహంబు గలుగువరంబును స్త్రీ లెల్లపుడుం దమకుఁ గామసుఖంబు గలుగునట్టివరంబును గోరిన నతం డట్ల కానొసంగిన నతనిదుష్కృతంబు ధరణి యిరిణవిధంబునను నుదకంబు బుగ్గవ ఫేనరూపంబునను మహీరుహంబులు నిర్యాసభావంబునను నింతులు రజోవికారంబునను నిట్లు చతుర్భాగంబులం బంచికొని రంత. 316

వృత్రాసురవృత్తాంతము

మ. హతపుత్రుం డగువిశ్వరూపజనకుం డాత్వష్ట దుర్గిఖాయతో
ద్ధతరోషానలదహ్యమానుఁ డగుచుం దా నింద్రు పై మారణ
క్రతుహోమం బొనరింప నందుఁ బొడమెం గల్పాంతకాకారవి
శ్రుతకీలానలనిష్ఠురేక్షణగుణద్భుభ్వంత్రిలోకోగ్రుఁ డై. 317

సీ. యుగముద్రుం గెడునాఁడుజగములుఁ వొలియించు నంతకుమూర్తిపై నింతయగుచు
బఱపును బొడువును బ్రతిదినంబును నొక్కశరపాత మంగంబు విరివి గొనుచుఁ
గడుదగ్ధశైలసంకాశదేహమునందుఁ గరము సంధ్యారాగకాంతి చెరయ
మునుగాఁకరాగిచేఁగనుమించుమించులఁగఱకుమీసలుఁగచాగ్రములు మెఱయఁ

తే. జండమార్తాండమండలోగ్ర, చటులనిష్ఠురలోచనాంచలవిధూత
దశదిశాభాగుఁ డుజ్జ్వలతరకరాళ, భిదురసునిశితదంష్ట్రోరువదనగుహుఁడు. 318

ఉ. నింగికి నేలకుం బొడవు నిచ్చల మై శిఖలందు బర్వను
త్తుంగతరాగ్నిజాలములఁ దొట్రిలుచుఁ గ్రహపంక్తి జాఱి ని
స్సంగకరాళఘాతఘనసచ్ఛృణిమండలచండశూల ము
ప్పొంగుచుఁ గేల లీలఁ గొని భూమి చలింపఁగ పోలి యాడుచున్. 319

సీ. వదలక విరివిగా వదనంబుఁ దెఱచుచు నాకాశ మంతయు నప్పళించుఁ
గడనాల్క నిగిడించి గ్రహతారకంబుల నయ మెల్ల దిగజాఱి నాకి విడుచు
నలవోకయునుబోలె నట్టహాసము సేసి మెఱసి లోకము లెల్ల మ్రింగ జూచుఁ
దనరుదిగ్దంతిదంతములు నెక్కలు వాఱి నుగ్రదంష్ట్రలు ద్రిప్పి నుక్కు మిగిలి

తే. త్వష్టబలితంపుఁ దపమునఁ బుష్టి నొంది, యఖిలలోకంబు లెల్లఁ దా నాక్రమించి
వృత్రనామాఖ్యదేవతాశత్రుఁడగుచు, దారుణాకారుఁడఖిలదుర్దముఁడు మెఱసె.

మత్తకోకిలము. అట్టివృత్రునిమీఁద దేవత లల్కతోఁ బెనుమూఁక లై
చుట్టి ముట్టి మహాస్త్రవిద్యలు సూపి యేపున నేయ నా
గొట్టువీరుఁడు వార లేసినక్రూరశస్త్రము లన్నియుం
జుట్టి పట్టుక మ్రింగి శూరత జోక నార్చె మహోగ్రుఁ డై. 321

భక్షితదివ్యాస్త్రుం డగు, రక్షోనాయకుని నమరరాజప్రముఖుల్

వీక్షింప వెఱచి పఱచిరి, రక్షకుఁ డింతించికొనుచు రయ మెప్పారన్. 322

వ. ఇట్లు సర్వసాధనంబులతోడ సాధుజనంబుల వృత్రాసురుండు మ్రింగిన నచ్చెరు వడి చేయునది లేక తత్తేజోవిశేషవిభవంబునకు భయంబు నొంది కందినడెందం బున గుందుచుం బురందరప్రముఖు లార్తరక్షకుం డగుపుండరీకాక్షునకుం గుయ్యిడువార లై. 323

లయగ్రాహి. వీఁడు కడు దుర్దముఁడు వాఁడిమనకైదువులు
పోఁడి సెడఁగా మెసవి యీడు గనకున్నాఁ
డేడ బ్రదు కింకఁ బెనుగీడు వొడమెఁ మనకుఁ
దోడుపడ నొక్కరుఁడు లేఁడు హరి దక్కఁ
వేఁడుదము శ్రీధరునిఁ గూడుదము సద్భటులఁ
బాడుదము గీతముల జాడపడు నంతఁ
వీఁడు నెమ్రోవ దయతోడ నెఱిఁగించు ఘనుఁ
డోడక సురాలయము పాడువడ దింకన్. 324

క. అని తలపోయుచుఁ దమలో, మునుకుచుఁ దికమకలు గొనుచు మురరిపుకడకుం
గునుకుచుఁ గునుకుచు నేఁగిరి, ఘనరాక్షసుఁ గన్నకన్నుఁగవ బెగ్గిలఁగన్. 325

వ. ఇట్లు భయార్తు లై యమర్త్యవ్రాతంబు సని చని ముందట నభంగభంగరంగ దుత్తుంగడిండీరమండలసముద్ధం డాడంబరవిడంబితనారాయణనిరంతరకీర్తిలతా కుసుమగుచ్ఛస్వచ్ఛంబును నవవరతగోవిందచరణారవిందసేవాసమాకులకలిత ఫలితమహాపుణ్యఫలాయమాన సముద్దీపితావర్తవర్తితదక్షిణావర్తరుచిరశంఖ మండలమండితంబును నతినిష్ఠురకఠినపాఠీనపృథురోమరాజీవశకులతిమితిమింగిల కర్కటకమకరకచ్ఛపముకరనక్రవక్రగ్రహగ్రహణ ఘుమఘుమాయమానదారుణ గమనవిషమిత విషమతరంగఘట్టనఘట్టిత సముద్భూత శీకరనికరనీరంధ్ర తారకిత తారాపథంబునుమహోచ్ఛ్రియశిలోచ్చయశిఖరాగ్రప్రవహితదుగ్ధనిర్ఝరసహ్యా ర్జితపురాణపురుషవిశుద్ధశుద్ధాంత విహరణధురీణనవసుధాధౌతధాత్ర్యధగర్ధగా యమానరమ్యహార్మ్యనిర్మాణకర్మఠంబును నతిపవిత్రగుణ విచిత్రనిజకళత్రప్రేమా నందసందర్శితముకుంద పరిస్రవదంతరంగకరుణారస పరిమిళితభావబంధురవిద్రు మవల్లీమతల్లికాంకురశోభితంబును బ్రసిద్ధసిద్ధరసాంబువాహ సంగమసముత్థిత గంభీరఘోషపరిపూరితసకలరోదోంతరాళంబును సముద్రమేఖలాఖిలప్రదేశ విలసితనవీనదుకూలాయమానంబును హరిహరప్రముఖదేవతానిచయపరిలబ్ధా మృతమహైశ్వర్యదానధౌరేయమహాని ధానంబునుఁ వైకుంఠపురపౌరవారమనో హరకామ్యఫలఫలిత మందార పారిజాత సంతాన కల్పవృక్ష హరిచందనఘనవనా నుకూలకూలంబును నై యొప్పుచుఁ గుబేరభాండాగారంబునుంబోలెఁ బద్మమ హాపద్మశంఖముకరకచ్ఛపముకుందకుందనీలవరసమగ్రం బై విష్ణుకరకమలంబునుం

బోలె సుదర్శనావర్తప్రగల్భంబై కైలాసమహీధరంబునుంబోలె నమృతకళాస్థాన
శేఖరపదార్పణంబై యింద్రవైభవంబునుం బోలెఁ గల్పవృక్షకామధేనుచింతా
మణిజనితవిశేషం బై సుగ్రీవసైన్యంబునుంబోలె నపరిమితనిబిడహరిసంచారం
బై నారాయణోదరంబునుంబోలె నిఖిలభువనభారభరణసమర్థంబై శంకరుజటా
జూటంబునుంబోలె గంగాతరంగిణీసమాశ్రయంబై బ్రహ్మలోకంబునుంబోలెఁ
బరమహంసకులసేవ్యం బై పాతాళలోకంబునుంబోలె ననంతభోగిభోగ
యోగ్యంబై నందనవనంబునుంబోలె నైరావతమాధవీరంభాదిసంజననకారణం
బై సౌదామినీనికరంబునుంబోలె నభ్రంకషం బై విష్ణునామకీర్తనంబునుంబోలె
నిర్మలస్వభావంబై క్రతుశతగతుండునుంబోలె హరిపదభాజనం బై యొప్పా
చున్నదుగ్ధవారాశి డాసి శ్వేతద్వీపంబున వసియించి యందు సకలదిక్పాల
కాదిదేవతలు దేవదేవు నాశ్రయించి యిట్లని స్తుతియించి రంత. 326

సీ. పంచమహాభూతపరినిర్మితం బైనముజ్జగంబుల కెల్ల నొజ్జ యైన
బ్రహ్మయు నేమును బరఁగ నందఱుఁ గూడి యెవ్వనికై పూజ లిత్తు మెపుడు
నట్టిసర్వేశ్వరుం డాగమవినుతుండు సర్వాత్మకుఁడు మాకు శరణ మగును
అతిపూర్ణకాము నహంకారదూరుని సమునిఁ శాంతునిఁ గృపాస్పదుని గురుని

తే. మాని యన్యుని సేవింపఁ బూనునట్టి, కపటశీలుని నతిపాపకర్మబుద్ధి
శునకవాలంబు వట్టుక ఘనతరాబ్ధిఁ, దరియఁ జూచుటగాదె తాఁ దామసమున.

చ. ఉదకమయంబునఁ వసుధ నోడఁగఁజేసి తనర్చుకొమ్మునఁ
వదలకే యంటఁ గట్టి మనువల్లభుఁ గాచినమత్స్యమూర్తి స
మ్మదమున మమ్ముఁ బ్రోచు ననుమానము మానఁగ వృత్రుచేతియా
పద దొలఁగించి నేఁడు సురపాలురపాలితిభాగ్యదైవ మై. 328

మత్తకోకిలము. రంతుసేయుచు వాతధూతకరాళభంగురభంగదు
ర్దాంతసంతతసాగరోదకతల్ప మొంది వసించు బ
ల్మంతవానిని బొడ్డుఁదమ్మిని నాఁచి కాచిననేర్పరిం
తంతవాఁ డనరానియెంటరి యాచరించు మమున్ గృపన్. 329

తే. దేవతల మైనమే మిట్టిదేవదేవు, సర్వలోకశరణ్యుని శరణు సొచ్చి
బలిత మైనట్టివీనియాపదలఁ బాసి, మాఱి శుభములఁ జేకొనువార మిపుడు.

వ. ఇట్లు స్తుతియించు చున్న దేవతలకు భక్తవత్సలుం డైనవైకుంఠుండు ప్రసన్నుం
డయ్యె నప్పుడు. 331

సీ. తగుశంఖచక్రగదాధరుం డగువాని శ్రీవత్సకౌస్తుభశ్రీలవానిఁ
గమనీయమాణిక్యఘనకిరీటమువాని దివ్యవిభూషణదీప్తివాని
మండితకేయూరకుండలంబులవాని సిరి యురస్థలమునఁ జెలఁగువానిఁ
దనుఁబోలు సేవకతండంబు గలవాని జిలుఁ గైనపచ్చనివలువవానిఁ

ఆ. దెల్లదమ్మివిరులఁ దెగడుకన్నులవాని, నవసుధాద్రవంపునవ్వువానిఁ
గనియె వేల్పుపిండు కప్పరపాటుతోఁ, గన్నులందు నున్నకఱవు దీఱ. 332

సీ. తనసేవకులలోనఁ దడఁబడురూపంబు శ్రీవత్సకౌస్తుభశ్రీలఁ దెలుప
వికచాబ్జములతోడ వీడ్వడుకన్నులకడలు దైవాతెమకరుణఁ దెలుప
నెల్లలోకములకు నిల్లైనభాగ్యంబుఁ గాఁపురం బుండెడు కమల దెలుప
మూఁడుమూర్తులకును మొదలైనతేజంబు థాతఁ బుట్టించినతమ్మి దెలుప

ఆ. బుద్ధిఁ బోల్పరానిపుణ్యంబుఁ దత్పాద, కమలజనిత యైనగంగ దెలుప
నప్రమేయుఁ డభవుఁ డవ్యక్తుఁ డవ్యయుఁ, డాదిపురుషుఁ డఖిలమోది యొప్పె.

వ. ఇట్లు జగన్మోహనాకారుండైననారాయణునికృపావలోకనాహ్లాదస్వభావచరితుఁడై
సాష్టాంగదండప్రణామంబు లాచరించి ఫాలభాగపరికీలితకరకమలు లైయిట్లనిరి.

ఆ దుర్గమంబు లయినస్వర్గాదిఫలములఁ, బుట్టఁ జేయఁ జాలునట్టిగుణము
గలిగి మెలఁగుచున్నఘనుఁడవైనట్టినీ, కరయ మ్రొక్కువార మాదిపురుష.

సీ. దండంబు యోగీంద్రమండలనుతునకు దండంబు శార్ఙ్గకోదండునకును
దండంబు మండితకుండలద్వయునకు దండంబు నిష్కరభండునకును
దండంబు మత్తవేదండరక్షకునకు దండంబు రాక్షసఖండనునకు
దండంబు పూర్ణేందుమండలముఖునకు దండంబు తేజగ్గప్రచండునకును

తే. దండ మద్భుతపుణ్యప్రధానునకును, దండ ముత్తమవైకుంఠధామునకును
దండ మాశ్రితరక్షణతత్పరునకు, దండ మురుభోగినాయకతల్పునకును. 336

ఉ. చిక్కిరి దేవతావరులు చిందఱవందఱ లైరి ఖేచరుల్
స్రుక్కిరి సాధ్యసంఘములు సోలిరి పన్నగు లాజిభూమిలో
మ్రక్కిరి దివ్యకోటి గడుమ్రగ్గిరి యక్షులు వృత్రుచేత నీ
చిక్కినవారి నైన దయ సేయుము నొవ్వక యుండ నోహరీ. 337

క. మొదలాఱినరక్కసులకు, మొదలై మా కాపదలకు మూలం బగుచుం
దుద మొదలు లేనిరక్కసు, తుది చూఁపగదయ్య తుదకుఁ దుది యైనహరీ.

తే. అకట దిక్కులకెల్ల దిక్కైనమాకు, నొక్కదిక్కును లేదు కా లూఁదనైన
దిక్కు గావయ్య నేఁడు మాదిక్కుఁ జూచి, దిక్కు లేకున్నవారలదిక్కు నీవ.

క. నీదిక్కు గానివారికి, నేదిక్కును లేదు వెదక నిహపరములకుఁ
మోదింపఁ దలఁచువారికి, నీదిక్కే దిక్కు సుమ్ము నీరజనాభా. 340

తే. అరయ మాతేజములతోడ నాయుధములు
మ్రింగి భువనత్రయంబును మ్రింగుచున్న
భీకరాకారు వృత్రునిఁ బీఁచ మడఁచి
యెల్లభంగుల మాభంగ మిఁగు మభవ. 341

ఆ. పరమపురుష దుఃఖభంజన పరమేశ, భక్తవరద కృష్ణ భవవిదూర
జలరుహాక్ష నిన్ను శరణంబు వేఁడెద, మభయమిచ్చి కావవయ్య మమ్ము. 342

వ. మఱియును భగవన్నారాయణ వాసుదేవ యాదిపురుష మహానుభావ పరమ మంగళ పరమకల్యాణ దేవ పరమకారుణికు లయినపరమహంస లగుపరివ్రాజ కులచేత నాచరితంబు లగుపరమసమాధిభేదంబులం బరిభావితపరిస్ఫుటం బయిన పరమహంసధర్మంబుచేత నుద్ఘాటితం బగుతమగికవాటద్వారంబున నపావృతం బయిన యాత్మలోకంబున నుపలబ్ధమాత్రుండవై నిజసుఖానుభవుండవై యున్న నీ వాత్మసమవేతంబు లై యపేక్షింపంబడనియాశరీరంబులకు నుత్పత్తి స్థితిలయ కారణుండ వై యుండుదువు గుణసర్గపతితుండ వై యపరిమితగుణగణంబులు గల నీవు దేవదత్తునిమాడ్కిఁ బారతంత్ర్యంబున స్వకుశలాకుశలఫలంబుల ననుభవింతువు షడ్గుణైశ్వర్యసంపన్నుండ వైననీ వాత్మారామస్వభావుండ వయి యపరిమితగుణగణంబులు గలిగి యాశ్వరాహ్వయానవగాహ్యమాహా త్మ్యంబందు నర్వాచీనవికల్పవితర్కవిచారప్రమాణాభాసంబు లగుకుతర్క శాస్త్రంబులఁ గర్కశంబు లయినప్రజ్ఞలు గలిగి దురవగ్రహవాదు లైన విద్వాంసుల వివాదానవసరంబులయందు నుపరతంబు లగునస్తినాస్తిత్వాది వాక్యంబుల సమస్తమాయామయుండ వై నిజమాయచేతఁ గానంబడక యుక్తి గోచరుండ వై సమవిషమరూపంబులఁ బ్రవర్తింతువు దేవా రజ్జుఖండంబు నందు సర్పభ్రాంతి గలుగున ట్లొండుద్రవ్యంబున ద్రవ్యాంతరభ్రాంతి గలుగు చుండు సర్వేశ్వర సర్వజగత్కారణరూపంబ వైననీవు సర్వభూతప్రత్యగాత్మ వగుటంజేసి సర్వగుణావభాసోపలక్షితుండవై కానంబడుచుందువు లోకేశ్వరా భవన్మహిమమహామృతసముద్రవిప్రుట్సకృత్స్నానమాత్రంబున సంతుష్టచిత్తు లై నిరంతరసుఖంబున విస్తారితదృష్టశ్రుతవిషయసుఖలేశాభాసు లైనపరమభాగవ తులు భవచ్చరణకమలసేవాధర్మంబు విడువరు త్రిభువనాత్మభవన త్రివిక్రమ త్రినయన త్రిలోకమనోహరానుభావ భవదీయవైభవవిభూతిభేదంబు లైనదను జాదులకు ననుపక్రమసమయం బెఱింగి నిజమాయాబలంబున సురనర మృగ జలచరాదిరూపంబులు ధరియించి తదీయావతారంబుల ననురూపం బైనవిధం బున శిక్షింతువు భక్తవత్సలా భవన్ముఖకమలనిర్గతమధురవచనామృత కళా విశేషంబుల నిజదాసుల మైనమాహృదయతాపం బడంగింపుము జగదుత్పత్తి స్థితిలయకారణప్రధానదివ్యమాయావినోదవర్తి వై సర్వజీవనికాయంబులకు బాహ్యాభ్యంతరంబులయందు బ్రహ్మప్రత్యగాత్మస్వరూపప్రధానరూపంబులదేశ కాలదేహావస్థానవిశేషంబులఁ దదుపాదానానుభవంబులు గలిగి సర్వప్రత్యయ సాక్షి వై సాక్షాత్పరబ్రహ్మస్వరూపుండ వై యుండెడినీకు నేమని విన్నవించు వారము జగదాశ్రయం బై వివిధవృజినసంసారపరిశ్రమోపశమనం బైనభవ

దీయ దివ్యచరణశతపలాశచ్ఛాయ నాశ్రయించెద మని పెక్కువిధంబుల
వినుతించి యి ట్లనిరి. 343

క. తేజంబు నాయువును వి,భ్రాజితదివ్యాయుధములుఁ బరువడి వృత్రుం
డాజిముఖంబున మ్రింగెను, మూజయ మిం కెందుఁ జెప్పుమా జగదీశా. 344

వ. అని యి ట్లతిమనోహరచతురవచనంబుల భక్తిపరవశు లయి వినుతిసేయు
చున్న దేవతలం జూచి యప్పరమేశ్వరుం డమృతప్రాయంబు లగుగంభీరభాష
ణంబుల ని ట్లనియె. 345

క. మదుపస్థానం బగుమీ, సదమలసుజ్ఞానమునకు సంతోషమునం
బొదలె మదిఁ బ్రీతి నొందితి, వదలక నాభక్తి వొడమి వ్యర్థం బగునే. 346

వ. మఱియును బ్రీతుండ నైననాయందు భక్తులకుం బొందరానియర్థంబు లేదు
విశేషించి నాయందు నేకాంతమతి యైనతత్త్వవిదుం డన్యంబులం గోర కుండు
గుణంబులయందుఁ దత్త్వజ్ఞానగోచరుం డైనవాఁడు విషయనివృత్తచిత్తుం డై
సంసారమార్గంబు నిచ్ఛింపండు కావున మీకు శుభం బయ్యెడు దధీచి యను
ఋషిసత్తముండు గలం డతనిశరీరంబు మద్విద్యాతిశయమహత్త్వంబుననుదేజో
విశేషంబునను సారవంతంబై యున్నయ దతని నడిగి తచ్ఛరీరంబుఁ బుచ్చి
కొనుం డతండు పూర్వకాలంబున నశ్విదేవతలకు నశ్వశిరోనామం బను బ్రహ్మ
స్వరూపంబగునిష్కళంకం బయినవిద్య యుపదేశించిన వారలు జీవన్ముక్తత్వంబు
నొందిరి మఱియుఁ ద్వష్టృపుత్రుం డయినవిశ్వరూపునకు మదాత్మకం బయిన
యభేద్యకవచంబు నిచ్చెఁ గావున నతం డతివదాన్యుం డశ్వినీదేవతలచేత
యాచింపంబడి దేహంబు వంచింపక మీ కిచ్చు నతని శల్యంబులు విశ్వకర్మనిర్మి
తంబులై శతధారలు గలయాయుధశ్రేష్ఠం బయి మత్తేజోపబృంహితం బయి
వృత్రాసురశిరోహరణకారణం బయియుండు దానంజేసి మీరు పునర్లబ్ధతేజో
స్త్రాయుధసంపదలు గలిగి వెలింగెదరు విశేషించియు మద్భక్తవరు లయినవార
లెలోకంబుల నెవ్వరికి నజయ్యులు గావున మీకు భద్రం బయ్యెడుమని
యాదేశించి భూతభావనుండై నభగవంతుం డదృశ్యుం డయ్యె నప్పుడు దేవతలు
దధీచిమునికడకుం జని యశ్వినీదేవతలం బురస్కరించుకొని యి ట్లనిరి. 347

ఆ. దేహి సుఖము గోరి దేహంబు ఘటియించు, దేహి విడువలేఁడు దేహ మెపుడు
దేహి యస్మదీయదేహంబుకొఱకు నై, దేహ మీఁగదయ్య దేవతలకు. 348

ఉ. ఎక్కడ నెల్లలోకముల నెవ్వరు గోరనికోర్కి నేఁడు మా
తెక్కలిపాటు నై తివిరి దేహము వేఁడఁగ వచ్చినార మే
మెక్కడ తీవ్రకర్మగతి యెక్కడ దైవకృతంబు గాక యీ
రొక్కపుదాన మీవరుస రోయక వేఁడుదురే జగంబులన్. 349

క. నీచగతి యొల్లభంగుల, యాచన యని తెలిసి తగని దడుగుదురేనిఁ

యాచకవర్గములోపల, నీచకు లనఁబడరె యెంతనేర్పరు లైనన్. 350

క. అడుగంగ రానివస్తువు, లడుగరు బతిమాలి యెట్టియర్థులు నిను నే
మడిగితిమి దేహ మెల్లను, గడు నడిగెడువారి కేడ కరుణ మహాత్మా. 351

ఉ. నావుడు నాదధీచియు మనంబున సంతస మంది నవ్వి సం
భావితవాక్యపద్ధతులఁ బల్కుచు ని ట్లనెఁ జేర్తితోడ నో
దేవతలార ప్రాణులకుఁ దెక్కలిమృత్యుభయంబు పూను టే
భావములం దలంపరు కృపామతి నెన్నఁడు మీమనంబులన్. 352

ఆ. ఎలమి బ్రదుక నిచ్చ నెనసినవారికి, దేహ మెల్లభంగిఁ దీపు గాదె
యచ్యుతుండు వచ్చి యర్థించెనేనిని, దన్ను నిచ్చునట్టిదాత గలఁడె. 353

వ. అదియునుం గాక. 354

సీ. అర్థంబు వేఁడెడునర్థులు గలరు గా కంగంబు వేఁడెడియర్థి గలఁడె
తగుఁగోరికల నిచ్చుదానశీలుఁడు గల్గుఁ దనదేహ మీనేర్చుదాత గలఁడె
యీ నేర్చువాఁడు దన్నిచ్చిన రోయక చంపెడునట్టియాచకుఁడు గలఁడె
చంపియుఁ బోవక శల్యంబు లన్నియు నేఁటి పంచుకపోవువారు గలరె

ఆ. రమణ లోక మెల్ల రక్షించువారికి, హింస సేయుబుద్ధి యెట్టు వొడమె
భ్రాంతి యైనయట్టిప్రాణంబుపైఁ దీపు, తమకుఁ బోలె నెదిరిఁ దలఁప వలదె. 356

వ. అనిన దేవత లి ట్లనిరి. 356

తే. సర్వభూతదయాపరస్వాంతులకును, బుణ్యవర్తను లగుమిమ్ముబోఁటివారి
కమితసత్కీర్తికాముల కలఘుమతుల, కియ్యరానిపదార్థంబు లెవ్వి గలవు. 357

ఆ. అడుగరానిసొమ్ము నడుగ రా దని మానఁ, డడుగువానిమాట లడుగ నేల
భ్రాంతి నడుగుచోటఁ బ్రాణంబు లేనిని, నిచ్చువాఁడు దాఁపఁ డిచ్చుఁగాని.

వ. అని పరసంకటంబు దలంపక నిలింపులు గార్యపరతఁ బవినయవాక్యపరంపరలఁ
బ్రార్థించిన నతండు దరహాసితభాసితవదనుండై యఖిలలోకధర్మం బెఱింగియు
నొక్కింతకాలంబు ప్రతివాక్యం బిచ్చితి దీని సహింపం దగుదురు మీయట్టివార
లకుం బ్రియం బగునేని నెప్పుడైన విడువం దగినశరీరంబు విడుచుట యేమిదు
ర్లభం బధ్రువం బైనయీదేహంబుచేతం గీర్తిసుకృతంబుల నెవ్వం డార్జింప
కుండు నతండు పాషాణాదులకంటె నతికఠినుండు మీయట్టిపుణ్యశ్లోకులచేతఁ
గాంక్షింపఁబడినయీశరీరం బప్రమేయధర్మార్జితం బేదేహంబుచేత సకలభూతం
బులు శోకానుభవంబున శోకించు హర్షానుభవంబున హర్షించు నట్టిమహాకష్టచై
న్యాకరం బైనయీశరీరంబు గాక శునక సృగాలాదులపాలు గాకుండ మేలయ్యె
నని నిశ్చితాత్ముండయి దధీచి దత్త్వావలోకనంబుచేత నిరసితబంధనుండై బుద్ధీం
ద్రియమానసంబులతోఁ గూడినక్షేత్రజ్ఞునిఁ బరబ్రహ్మస్వరూపం బైనభగవంతు
నందు నేకీభూతంబుసేసి యోగజ్ఞానంబున శరీరంబు విడిచె నప్పు డింద్రుం

డతనిశల్యంబుల విశ్వకర్మనిర్మితం బై నిశితశతధారాసమావృతం బై వెలుంగు వజ్రాయుధంబు గైకొని భగవత్తేజోపబృంహితుం డయి యైరావతారూఢుం డై సకలదేవోత్తమ గరుడగంధర్వఖచరకిన్నరకింపురుషసిద్ధనిద్యాధర పరిసేవితుం డై సకలమునిజనంబులు వినుతింపఁ ద్రిలోకహర్ష కారి యై భగవదనుగ్రహసం ప్రాప్తమహోత్సాహవికసితవదనారవిందుం డై వృత్రాసురుపై నడచె నప్పుడు.

ఉ. వృత్రుఁడు మానవాన్వయపవిత్రుఁడు లోకజిఘాంసకక్రియా
సూత్రుఁడు విగ్రహగ్రహణసుస్థిరవాక్యవివేకమానచా
రిత్రుఁడు దేవతోరగదరీకృతవక్త్రుఁడు రోషదూషితా
మిత్రుఁడు శత్రురాక గని మిక్కిలి యైనయుగాంతకాకృతిన్. 360

క. మెండు గలదనుజనాయక, మండలములు గొల్వ నడచె మహితోద్ధతి వే
దండములనడుమఁ జనునడ, గొండయునుంబోలె నిబిడగోపోద్ధతుఁ డై. 361

క. కాలగళుఁ డడరి కడునడిఁ, గాలునిపైఁ గవయుమాడ్కి ఖరతరరవసం
చాలితపూర్వదిగంతరుఁ, డై లీల మహేంద్రుమీఁద నతఁ డరిగె నృపా. 362

వ. ఇట్లు రుద్రగణంబులు మరుద్గణంబులు నాదిత్యగణంబులు నశ్వినీదేవతలుఁ బితృదేవతలు విశ్వేదేవులు వహ్ని యమ నైరృతి వరుణ వాయు కుబేరేశానాదులు సిద్ధసాధ్యకిన్నరకింపురుషగరుడగంధర్వభేచరప్రముఖంబు లగునింద్రసైన్యంబులతోడ నముచియు శంబరుండును ననర్వుండును ద్విమూర్ధుండును వృషభుండును నంబరుండును హయగ్రీవుండును శంకుశిరుండును విప్రచిత్తియు నయోముఖుండును బులోముండును వృషపర్వుండును హేతియుఁ బ్రహేతియు నుత్కటుండును ధూమ్రకేశుండును విరూపాక్షుండును గపిలుండును విభావసుండును నిల్వలుండును బల్వలుండును దందశూకుండును వృషధ్వజుండును గాలనాభుండును మహానాభుండును భూతసంతాపనుండును వృకుండును సుమాలియు మాలియు మున్నగుదైతేయదానవయక్షరాక్షసాద్యసంఖ్యంబు లగువృత్రాసురుబలంబు లంతంతం దలపడి సమరంబు సేసి రప్పుడు. 363

చ. అసురులకుఁ సురావలికి నయ్యె సమారణ మప్పు డొండొరుల్
ముసల గదాసి కుంత శర ముద్గరతోమర భిండిపాల ప
ట్టిస పటుకూల చక్రముల శేవలు సూపి యదల్చి యార్చుచుఁ
మసలక కప్పి రస్త్రముల మార్కొని మంటలు మింట నంటఁగన్. 364

క. ఒండొరులఁ గడవ నేసిన, కాండము లాకాశపథముఁ గప్పి మహోల్కా
దండంబు లొలసి నిష్ఠుర, భండనముఖ మెప్పుఁ జూడఁ బ్రళయోచిత మై.

చ. సురవరు లేయుబాణములు సూడ్కి కగోచర మై నభస్థలం
బటిముటిఁ గప్పి రేసి దివసాంతముఁ జేసినలీల నాసురే
శ్వరబలయూథవీరులును సాయకపంక్తులచేత వాని రూ

పఱి శతధూళిఁ జేసి పఱి పైనతపుఁ బొనరించి రార్చుచున్. 366

చ. సమరమదాంధులై సురనిశాచరవీరులు సైనికాంఘ్రిసం
క్రమితమహీపరాగములు గ్రమ్మిన నుమ్మలికంపుఁజీకటుల్
దమకనుదోయి కడ్డముగఁ దారొక్కానినం జలమూఁది పోరి రా
క్రమితనిజాంతకంగపరిఘుట్టితరోషమహాగ్ని పెంపునన్. 367

క. అతిగళితరక్తధారా, ప్లుతములతోఁ గానఁబడిరి సైనికులు మహో
ద్ధతరోషవహ్నికీలలు, వితతం బై పెల్లగిల్లి వెడలెడిభంగిన్. 368

సీ. శవణించుశింజినీటంకారరవములు భటసింహనాదంబుఁ బరిభవింప
భీషణోత్తమహయహేషావిఘోషంబు గరిబృంహితస్ఫూర్తిఁ గ్రందుకొలుప
సమరనిశ్శంకాంకశంఖనినాదంబు నేమిస్వనంబుల నిహ్వానింపఁ
దుముల మై చెలఁగెడుదుందుభిధ్వానంబు లట్టహాసంబుల నాక్రమింప

తే. ఘటితశస్త్రాస్త్రనిష్ఠురఘట్టనోత్థ, ఖరకఠోరోరువిస్ఫులింగంబు లడరి
దివ్యకోటీరమణిఘృణి ధిక్కరింప, సమర మొనరించి రసురులు సమరవరులు.

వ. ఇట్లు ప్రళయసంరంభవిజృంభితసముత్తుంగరంగత్తరంగితభైరవారావనిష్ఠ్యూత నిష్ఠురమహార్ణవంబునుంబోలె యుగాంతసంక్రాంతరుంధ్రాపవనపరికంపితదీర్ఘ నిర్ఘాతనిబిడనిష్ఠురనీరదంబులుంబోలె నుభయసైన్యంబులుం గలసి సంకులసమ రంబు సలుపుసమయంబున యుగాంతక్రతాంతసకలప్రాణిసంహారకారణలీలయుం బోలెఁ బదాతిరాహుత్తగజారోహకరథికమహారథిక వీరు లొండొరులు చండగ తిం గాండంబులు పఱిపుచు గదలం జదుపుచుఁ గత్తులఁ గత్తళంబులఁ జినుఁగం బొడుచుచు నడిదంబుల నడుచుచుఁ గుంతంబులం గ్రుచ్చుచుఁ గుఠారంబుల వ్రచ్చుచు ముసలంబుల మోఁదుచు ముద్గరంబులం బొఁదుచుఁ జక్రంబులం ద్రుం చుచు సబళంబుల నొంచుచు సురియల మెఱుముచు శూలంబులఁ దుఱుముచు వాజుల కుటీకియు వాలంబుల నటీకియుఁ దొడలు తుండించియుఁ దొండంబులు ఖండించియు మెడ లెడయించియు మెదళ్లు గెడయించియు నడుములు ద్రుం చియు నాసికలు ద్రెంచియుఁ బదంబుల విటీచియుఁ బార్శ్వంబులం జెటీచియు గజంబులఁ బటీపియు గాత్రంబుల నుటీపియుఁ గుంభంబులఁ బగిలించియుఁ గొమ్ముల నగిలించియు హస్తంబులఁ ద్రెంచియు నంగంబులఁ జించియు రథం బుల నలియించియు రథికులం బొలియించియు సారథులం జంపియు సైంధవం బుల దంపియు శిరంబుల నొగిలించియు సీసకంబు లగిలించియు ఛత్రంబుల నుఱుమాడియుఁ జామరంబులం దుఱుమాడియు సైన్యంబులఁ జదిపియు సాహా సుల మెదిపియు నడుములు ద్రుంచియు మఱియును బరస్పరగుణవిచ్ఛేదనంబును ననోన్యకోదండఖండన పటుత్వంబులు నుభయసైంధవధ్వజసారథిరథికరథిక లనంబును నొండొరుల పాదజానుజంఘూహస్తుస్తకనిర్దళనంబును రక్తమాంస

మేదగిపంకసంకలితసమరాంగణంబును నై యతిఘోరభంగిం బెనంగి రప్పుడు.

చ. సముజయముఁ సమాపజయసామ్యపరిశ్రమముఁ సమోహువి
క్రమము సమాస్త్రశస్త్రబలగర్వము నై కడుఘోరభంగి నా
నముచివిరోధిసైన్యగణనాథులతోడ నిశాచరేశ్వరో
త్తములు దురంబు సేసి రొగిఁ దారొఁకొని వృత్రబలంబుప్రాపునన్. 371

వ. అప్పుడు. 372

లయగ్రాహి.—

మొత్తముగఁబాఱు పెనునెత్తురుమహానదులఁ దత్తఱముతోనుఱికికుత్తుకలు మోవం
జిత్తముల నుబ్బి వెస నెత్తుకొనుభూతముల నత్తుకొని శాకినులు జొత్తిలెడిమాంసం
బుత్తలముతో మెసఁగినృత్తములు సేయుమదమత్తఘనడాకినులు వృత్తగతిఁబ్రేవుల్
బిత్తరములందిగిచిమెత్తమెదడుల్మానసి గుత్తగొనుచుండభయవృత్తిఁ గలనొప్పెన్.

వ. ఇట్లు దేవదానవులు నర్మదాతీరంబునఁ గృతయుగంబునం దలపడి త్రేతాయు
గంబు సొచ్చునంత కాలంబుఁ బోరు దారుణంబుగాఁ జేయుచుండ నంత వృత్రా
సురుభుజబలంబుపెంపునఁ దెంపుసేసి కంపింపక నిలింపులపై రక్కసులు గుంపు
లై సొంపుఁ బెంపుఁ జూపి మహావృక్షపాషాణగిరిశిఖరంబులు వర్షించిన. 374

మ. గిరిపాషాణమహీజముల్ గురియఁగా గీర్వాణు లన్నింటి ని
ష్ఠురనారాచపరంపరల్ వఱిపుచుం జూర్ణంబుఁ గావింప ని
ర్భరలీలం దమచేయుసత్త్వములు దోర్భంగంబు లై పోవఁగాఁ
దెరలక రాక్షసయోధవీరులమదోద్రేకంబు సంఛిన్న మై. 375

క. ప్రచురముగ రాక్షసావళి, ఖచరులపై నేయునిబిడకాండావళి దు
ర్వచనుఁ డెడనాడుమాటలు, సుచరిత్రునియందుఁబోలెఁ జొరవయ్యె నృపా. 377

వ. అప్పుడు.

వనమయూరము.—

అంత సుర లేయుసిబిడాస్త్రములపాలై, పంతములుదక్కి హతపౌరుషముతో ని
శ్చింతగతి రక్కసులు సిగ్గుడిగి భూమిం, గంతుగొని పాఱిరపకారపరు లార్వన్.

క. కొండలఁ బోలెడురక్కసు, లొండొరులం గడవఁ బాఱి రుక్కటి పటుకో
దండముఖసాధనంబులు, భండనమున వైచి దివిజపతు లార్వ్నంగన్. 379

వ. ఇట్లు సమరతలంబు వాసి తనప్రాపు మాసి తీసి పఱిచు చుండుదండనాయకులం
జూచి యకుటిలమతిం బకపక నగి వృత్రాసురుం డిట్లనియె. 380

ఉ. ఱుల్లకవృత్తి మిగా కగునె శూరుల కిమ్మెయిఁ గీర్తిభోగముల్
గొల్లగఁ జేయుచావు మదిఁ గోరినవారల కైనఁ గల్గునే
తల్లడ మంది యీసమరధర్మము మాని తలంగఁ బాడియే
మల్లుఁడు దుర్దమప్రథనమత్తుఁడు వృత్రునిప్రాపెఱుంగరే. 381

క. చావు ధ్రువ మైనప్రాణికిఁ, జావులు రెం డరసికొనుఁడు సమరమునందుఁ
భావింప యోగమందును, జావంగా లేనిచెడుగుచావుం జావే. 382

వ. అని వాసుదేవ తేజోవిశేషవిశేషితులై దవానలకీలలంబోలె వెలుంగుచు వెఱచి వెన్నిచ్చి పాఱెడునసురుల వెనుకొని తఱుముసురవీరులం జూచి హుంకరించి స్వర్గానుభవంబున నిచ్చ లేకుండెనేని మదవలోకనస్పర్శనమాత్రంబు ముందర నిలుతురుగాక యని యేచి కల్పాంతానల్పఘనఘనాటోపంబునుంబోలెఁ గఠోర కంఠహుంకారతర్జనంబులఁ గర్జిల్లుచుఁ బ్రళయకాలపవనపరిభాసితమహాశిఖ శిఖావళులఁ దృణీకరించుకుటిలావలోకనంబుల నాలోకించుచుం గాలపరిపక్వ లీలాలోలుం డయినశూలిపోలిక నాభీలమూర్తియై సకలజీవభారభరణదుర్భర భగ్నబ్రహ్మాండభాండమహాథ్వానంబుగా నాస్ఫోటించిన 383

ఉ. కూడె జగంబు లన్నియును గ్రుంకిరి సూర్యతురంగ లద్రులూ
టూడె నభస్థలం బగలె సంబుధు లింకె సుడుగ్రవాళి ప
ట్టూడె వడిఁ దిశల్ వగిలె నుర్వర క్రుంగె నజాండభాండ మ
ల్లాడె విధాత బెగ్గడిలె నార్చుచు వృత్రుఁడు బొబ్బ వెట్టినన్. 384

లయగ్రాహి.—

కూలిరి వియచ్చరులు సోలిరి దిశాధిపులు వ్రాలిరమరప్రజముదూలిరురగేంద్రుల్
వ్రేలిరి మరుత్తు లెద జాలిగొని రాశ్వీనులు కాలుడిగిరుద్రులవలీలఁ బడి రార్కి
వ్రేలిరి దినేశ్వరులు కీలెడలినట్లు సురజాలములు పెన్నిదురపా లగుచు ధారా
భీలగతితోడఁ దమకేలిధనువుల్ విడిచి నేలఁబడి మూర్ఛలను డేలిరి మహోత్సా. 385

వ. ఇట్లు కఠోరకంఠనాదం బొనర్చిన నశనిపాతంబునం గూలుప్రాణిచయంబుభంగి నంగంబు లెఱుంగక రణరంగంబునం బడి బిట్టు మూర్ఛిల్లినదివిజరాజసైన్యం బుల వృత్రాసురుండు సంగరరంగదుర్దముండై మహీవలయంబు పదాహతంబుల గడగడ వడంక నిశితశూలంబుఁ గేల నంకించుచు మదించినభద్రమాతంగంబు కమలవనంబు సొచ్చి మట్టి మల్లాడువిధంబున నివ్వాలితాత్ముండయి తనపదతలం బులరూపంబులు మాయం జమురుచు వెక్కసంబుగఁ గ్రీడించువానిం గని వజ్ర వజ్రశతోపమనిష్ఠురగదాదండం బాభీలభంగిఁ బ్రలయకాలమార్తాండచండపరి వేషఘోరంబుగాఁ ద్రిప్పి వైచిన. 386

మ. అది మింటం బెనుమంట లంటఁ బఱి పై యాభీలవేగంబునం
గదియ వచ్చిన లీల వామకరసంక్రాంతంబు గావించె బె
ట్టిదుఁ డై చేరి సురారి దానిఁ గొని కాఱిన్ శౌరిపాతంబులం
జదియ మోఁదె గజేంద్రమస్తకము నుత్సాహైకసాహాయ్యుఁ డై. 387

ఆ. అగ్గజంబు కులిశహతిఁ గూలుకులమహీ, ధ్రంబుఁ బోలె రక్తధార లురల
మస్తకంబు వగిలి మదమఱి జిరజిరఁ, దిరిగి భీతితోడఁ దెరలి పఱిచె. 88

ఉత్సాహము. గజము దెరలి దాని కొఱలి కంప మొంది పాఱఁగా
భజన నింద్రుఁ డంకుశమునఁ బట్టి బిట్టు నిల్పుచుఁ
నిజసుధారసైకపాననిర్ణయార్ద్రికరమునఁ
బుజాత మీఱు నిమిరె నదియు రీతి మెఱసి క్రమ్మఱన్. 389

వ. ఇవ్విధంబున నైరావతంబును నేద దేర్చుచు నెదుర నిలుచున్న భిదురపాణిం
గని తోఁబుట్టువుఁ జంపినతెంపుఁ దలంచి మోహశోకంబున విపర్యాసంబుగా
నవ్వుచు నాహవకామ్యార్థియై వృత్రుం డిట్లనియె. 390

శా. నాకుం బెద్దయు నీకు సద్గురువు దీనవ్రాతరక్షుఁ శుభా
లోకుం జంపితి విట్లు పాపమతి వై లోభంబుతో నియ్యెడఁ
లోకుల్ నవ్వఁగ మద్భజాపటిమకుఁ లోనైతి వీకూలమం
దాకంపింపఁగ నిన్ను గ్రుచ్చి ఋణముక్తాత్ముండ నై పేర్చెదన్. 391

క. ఎట్టితులు వయినఁగానీ, నెట్టన తనబ్రదుకుకొఱకు నీవలె గురువుం
జుట్టమును బుణ్య బ్రాహ్మణుఁ, బట్టి వధింపంగఁ గలఁడె పశువుంబోలెన్. 392

చ. దయయును సత్యముఁ విడిచి ధర్మము మాని యశంబుఁ బాసి శ్రీ
జయములఁ బాఱఁ దోలి పురుషత్వము గానక లోకనిందితా
హ్వాయుఁ డగువానిచావునకు నార్యులు గుందుదురే సృగాలముల్
ప్రియమున నంటునే శివముఁ బ్రేలక చేరునె కంకగృధ్రముల్. 393

క. నిక్కమగుపాపములచేఁ జిక్కితివి నిశాతశూలశిఖరాగ్రమునఁ
మక్కించి నీదుమాంసము, నక్కలుఁ గుక్కలును జేరి నమల నొనర్తున్. 394

ఉ. దిక్కొని నీకు నేఁ డిచట దిక్కని వచ్చినవారు గల్గి రే
నేకమతిం బిశాచముల కెల్లను దృప్తిగ మన్నిశాతశూ
లైకమహాగ్నికీలల ననేకవిధంబుల సోమయాజినై
మేకలఁ జేసి వ్రేల్చెద నమేయమదోద్ధతి వ్రాలి యియ్యనిన్. 395

క. కాక ననుఁ గులిశధారల, దిక్కొన నిర్జింపఁ గలిగితేనిని భూతో
ద్రేకంబు సేసి శూరుల, ప్రాకటపదపద్మధూళిభాగం బగుదున్. 396

సీ. సందేహ మేటికి జంభారి వేవేగ భిదురంబు వ్రేయు మాభీలభంగి
నతిలోభి నడిగినయర్థరాశియుఁబోలెఁ గడన లేనిది వృథగాదు సుమ్ము
మురమర్దనునితేజమున నాదధీచివీర్యాతిశయంబున నధిక మయిన
యది గాన హరిచే నియంత్రితోన్నతుఁడ వై గెలుపుము శత్రుని గీటడంచి

ఆ. యెందుఁ గలఁడు విష్ణుఁ డందు జయశ్రీలు,పొందుగాఁగ వచ్చిపొందుచుండుఁ
గాన భక్తవరదు కమలాక్షు సర్వేశు, పదములందు మనముఁ జుదిలపఱుతు.

వ. ఇపుడు వజ్రధారలం ద్రెంపఁబడినవిషయభోగంబులు గలవాఁడ నయి శరీరంబు
విడిచి భగవద్ధామంబు నొందెద నారాయణునిదాసుండ నైననాకు స్వర్గమర్త్య

పాతాళంబులం గలసంపద్భోగంబులు నిచ్చగింపఁబడవు త్రైవర్గికాయాస రహితం బయినమహైశ్వర్యంబు ప్రసాదించుం గావున ననుపమేయం బయిన భగవత్ప్రసాదం బన్యుల కగోచరం బద్దేవునిపాదైకమూలంబుగా నుండుదాసులకు దాసానుదాసుండ నగుచున్నవాఁడ నని యప్పరమేశ్వరు నుద్దేశించి. 398

చ. అరయఁగ భక్తపాలనము లైనభవద్గుణజాల మాత్మసం
స్మరణము సేయ వాక్కు నిను సన్నుతి సేయ శరీర మెల్ల గిం
కరపరివృత్తి సేయ మదిఁ గాంక్ష యొనర్చెఁ గాని యొల్ల నే
నరిది ధ్రువోన్నతస్థలము నబ్జజుపట్టణ మింద్రభోగమున్. 399

ఉ. ఆఁకలి గొన్నక్రేపులు రయంబున నీఁకలు రానిపఱులుఁ
దీఁగొని తల్లికిఁ మఱి విదేశగతుం డగుభర్త కంగజ
వ్యాకులచిత్త యైనజవరాలును దత్తఱి మందుభంగి నో
శ్రీకర పంకజాక్ష నినుఁ జేరఁగ నామది గోరెడుం గదే. 400

క. నాకును సఖ్యము పుణ్య, శ్లోకులతోఁ గాని తత్త్వశూన్యులు సంసా
రైకవిమోహులతోడం, గాకుండ నొనర్పుమయ్య కంజదళాక్షా. 401

మహాస్రగ్ధర. హరిపై సర్వాత్మపై నత్యగణితగుణుపై నంతరంగంబు సర్వ
సరి మే నుప్పొంగఁ జావుఁ జయమును సరిగా సంతసం బంచుఁ భీ
కరుఁ డై కాలాగ్నివోలెం గనలుచుఁ గవిసెఁ గర్వాదుర్వారుఁ డై దు
ర్భరలీలఁ భూమి కంపింపఁగ దిశ లద్రువఁ భండనోద్దండవృత్తిన్. 402

క. దొరఁకొని ప్రళయోదకమున, హరిపైఁ గైటభుఁడు గవియు హంకారమునఁ
సురనాథుమీఁద వృత్రాసురుఁడు మదోద్వృత్తి నడచె శూలాయుధుఁ డై. 403

శా. కల్పాంతాగ్నియుఁబోలె నుల్కఁ లెగయంగాఁ ద్రిప్పుచుఁ దీన నో
యల్పా చావు మటంచు శూలము రయం బారంగఁ బై వైచినం
బోల్పం గోటిరవిప్రకాశత దివిం బోవంగ వీక్షించి యా
వేల్పుల్ పొంగఁగ వజ్రధారఁ దునిమెఁ విన్నాణ మొప్పారఁగన్. 404

ఆ. శూల మప్పు డతఁడు స్రుక్కక ఖండించి, పూని తోన కదిసి భుజముఁ ద్రుంచె
నసుర గనలి యేకహస్తుఁ డై పరిఘుంబు,గొని మహేంద్రుఁ గిట్టి హానువు లడిచె. 405

వ. ఇట్లు ప్రళయకాలభీషణపరివేషపోషంబుగా రోషంబునం బరిఘుంబుఁ ద్రిప్పి కుప్పించి గజకుంభస్థలంబు భగ్నంబు నేసి యింద్రుహనుప్రదేశంబును నిష్కరాహతి నొప్పించిన. 406

క. గజము మద ముడిగి తిరుగుచు, గుజగుజ నై గీఁక పెట్టుఁ గులిశము నేలఁ
భజన చెడి విడిచె నింద్రుఁడు, గజిబిజితో బెగడె నసురకడిమి జగంబుల్. 407

క. గరుడుఁడు వొదివిననాగము, కరణిఁ వృత్రాసురేంద్రుకడిమికి లో నై
తిరుగుడు వడ్డహరిం గని, పురపుర నాహా యటంచుఁ బొగిలె జగంబుల్. 408

వ. అప్పుడు. 409

ఆ. గజముపాటు సూచి కడు దీనగతిఁ జూచి, పరికరంబు జాఱి పడుటఁ జూచి
యుద్ధధర్మ మెఱిఁగి యున్న శత్రునిఁ జూచి,సిగ్గుతోడ వజ్రి శిరము వాంచె. 410

వ. ఇట్లు యుద్ధంబున శత్రుసన్నిధిం గరంబు జాఱి పడినవజ్రంబుఁ బుచ్చికొనక నివ్వెఱపడి లజ్జించి యున్న పాకశాసనుం జూచి వృత్రుం డి ట్లనియె. 411

క. దురమునఁ గైదువు వదలిన, శర ణన్నను వైరిజనులఁ జంపరు వీరుల్
వెఱఁగంద నేల కులిశమ, కర మరుదుగఁ బుచ్చికొనుము కాచితి నింద్రా.

సీ. వజ్రంబుఁ గైకొని వైరి నిర్జింపు మి ట్లడలంగ వేళ గా దమరనాథ
యమరదేహాధీను లైనమూర్తులకెల్ల నీశు లక్ష్మీశు సర్వేశుఁ బాసి
కడతేఱ జయములు గల్గునె యిం దైనఁ దలపోసి చూడుమా తత్త్వబుద్ధి
నీలోకపాలకు లెవ్వనివశగతి వలఁ బడ్డపనులవర్తనమునఁ
తే. జిక్కి చేష్టలు సేయుచుఁ జింత గాంతు, రట్టిమృత్యుబలంబుల నాత్మజయము
తమదిగాఁ గోరి యజ్ఞానతంత్రు లగుచుఁ, గమలలోచనులీలావికారములను.
తే. మెఱయ యంత్రమయం బైనమృగముభంగి, దారునిర్మిత మైనట్టితరణిపోల్కి
శక్ర యెఱుఁగుమ యీభూతజాలమెల్ల, దళితపంకేరుహాక్షతంత్రంబుగాఁగ.

వ. మఱియు భూతంబులచేతను నింద్రియంబులచేతను నవశుం డైనపురుషుండు ప్రకృతిచేత వేఱుసేయఁబడినయాత్మం బరమేశ్వరానుగ్రహంబువాసిసుఖయించుచుండు నవిద్వాంసుం డైనవాఁ డనవరతంబుఁ దన్ను స్వతంత్రుంగాఁ దలంచుచుండు భూతంబులవలన భూతంబులు పుట్టుచుండు నాభూతంబులు భూతంబులచేత భక్షింపంబడుచుండుఁ బురుషున కాయువు శ్రీయును గీర్తియు నైశ్వర్యంబును మొదలయినవి యనుభవింప నెంతకాలంబు ప్రాప్తం బంతకాలంబు నివసించుఁ బ్రాప్తంబుదీఱినఁ బురుషుండు జాలిం బొందిన నవి యుండకపోవుచుండుం గావున గుణంబును నవగుణంబునుఁ గీర్త్యపకీర్తులును జయాపజయంబులును సుఖదుఃఖంబులును జావుబ్రదుకులును సమయంబులయి కలుగుచుండునజ్ఞానియైనవానికి సత్త్వరజస్తమోగుణంబులు గలిగియుండునట్టివానికి గుణమయంబులైనయింద్రియాదులే యాత్మ యని తోఁచుచుండుం గావున వాఁ డాగుణంబులచేత బద్ధుం డగు నాగుణంబులకు సాక్షిమాత్రం బగుశరీరంబు వే ఱని యెవ్వఁ డెఱుంగ నోపు వాఁ డాగుణంబులచేత బద్ధుండు గాఁడు గావున గుణంబులును గుణియును భోక్తయును భోగ్యంబును జయంబును నపజయంబును హర్తయును హన్యంబును నుత్పత్తిస్థితిలయకర్తయై సరోత్కృష్టుం డైన యప్పరమేశ్వరుండెకాని యన్యంబునులే దిప్పు డొక్కహస్తంబు నాయుధంబునుంబోయినను భవత్ప్రాణాపహరణంబునకు సమర్థుండ నగుచున్న నన్నుం జూడుమని వృత్రాసురుండు మఱియు ని ట్లనియె. 415

తే. వాహనంబులు సారెలు వాఁడిశరము,లూర్జితాటోపము లసువులె యొడ్డనములు
గాఁగఁబోరెడునీదూర్తతకర్మమందు,నెసఁగజయమును నపజయ మెన్నఁ డెఱుఁగు.

చ. అనవుడు వృత్రునూటలకు నద్భుతమంది సురేంద్రుఁ డెంతయుం
దనమదిఁ గుత్సితం బుడిగి దైవముగా నతనిం దలంచి కై
కొనియెఁ గరంబునఁ దిగువఁ గూలినవజ్రము నప్పు డాత్మలోఁ
దనరె జగంబు లన్నియు ముదంబునఁ బొందిరి ఖేదరావళుల్. 417

క. రాహుగ్రహవక్త్రగుహా, గేహాంతము వాసి వచ్చి కిరణావళి స
ద్బాహుళ్య మొప్ప వెలిఁగెడు, సాహరిదశ్వుండుఁబోలె హరి యొప్పె నృపా.

వ. ఇట్లు కరకలితవజ్రాయుధరుజ్మండలమండితదిజ్మండలుం డయి జంభారి గంభీర
వాక్యంబుల విస్మయమందస్మితముఖారవిందుం డయి వృత్రున కిట్లనియె. 419

క. ఓదానవేంద్ర నీమతి, వేదాంతముఁబోలెఁ దత్త్వవిజ్ఞానకళా
మోదము నీ వతిభక్తుఁడ, వాదిమపురుషునకు హరికి నబ్జాతునకున్. 420

ఉ. లోకము లెల్ల నిండి తనలోనుగ సర్వముఁ జేసి ప్రాణులఁ
దీకులఁ బెట్టి యొల్లెడలఁ దీపులు సూపెడివిష్ణుమాయ నేఁ
డేకమతిం దలంచి తిది యేల మహాసురరూపు మాని సు
శ్లోకుఁ బురాణపూరుషుని శోభనమూర్తి ధరింపు మింపునన్. 421

ఉ. ఏనియమంబు సల్పితివొ యెట్టిమహాతప మాచరించితో
పూని రజోగుణాభరతిఁ బొందిననీమతి శాంతిదాంతిస
మ్మానసమానసానుభవసత్తమరాళుఁ డరోవభావస
మ్మానుఁ డమేయుఁ డాదనుజమర్దనుభక్తి పొసంగె నెంతయున్. 422

క. నారాయణరూపామృత, పారావారమునఁ దేలుభక్తుఁడు దా భూ
దారకృతఖాతకోదక, పూరంబుల నేల తృప్తిఁ బొందు మహాత్మా. 423

వ. ఇట్లు వలుకు చున్న యింద్రు నుపలక్షించి వృత్రాసురుం డాయోధనదుర్ధర్షణ
సంఘర్షమాణమానసుండై వైరిం బురికొల్పుకొని వామహస్తంబునం బరిఘుంబుఁ
ద్రిప్పుచు నుప్పరంబునకు గుప్పించుచు బ్రహ్మాండకర్పరంబు నిష్ఠుర్భైరవారావం
బునం బగిలించుచు సముత్తుంగమత్తమాతంగపుంగవంబు వృషభంబుపైఁ గవి
యుభంగి సురవృషభు పేరురం బుపలక్షించి భీషణాశనినిపాతవేగంబునం గొట్టిన
నింద్రుండు కులిశధారల నప్పరిఘుంబుఁ దునిమి తోడనశేషఫణావిశేషభాసురం
బయినబాహుదండంబు ఖండించె నప్పుడు వృత్రుండు భిన్నబాహుద్వయమూ
లుండై రక్తధారలం దోఁగుచు వజ్రిచేతఁ బటుహతంబై దివంబుననుండి జాఱు
చున్నకులపర్వతంబునుం బోలెఁ జూపట్టి ప్రళయకాలసంహారనిటలచ్ఛటచ్ఛటా
ర్భటకఠోరకీలాభీలాగ్ని సమానక్రూరకుటిలనిరీక్షణదుర్నిరీక్షుం డయి భూనభో
మండలంబులఁ గ్రిందిమీఁదిదౌడల హత్తించి నభోమండలంబునుంబోలెఁ దుది

మొద లెఱుంగ రాక వికృతంబుగా వక్త్రంబు దెఱచి మందరమథనరుథ్యమాన విషధరజనితవిషవిషమజిహ్వాభీలం బగునాలుక నభంబు నాకుచుఁ గాలసంహార కారణుం డయినకాలునిభుజదండమండితం బగుదండంబును బోనిదంష్ట్రలచేత జగత్త్రయంబును మ్రింగెడువాఁడునుంబోలె నతిమాత్రమహాకాయుండయి పర్వతంబులం దలంగ మీటుచు నడగొండయుంబోలెనభోభాగభూభాగంబుల నాక్రమించి యప్పుడు. 424

ఉ. కాలమునాఁటిమృత్యువుముఖంబునఁబోలెను విస్ఫులింగముల్
గ్రాలఁగ దేవసంఘములు గంపము నొంద జగంబు లెల్ల నా
హాలులితారవం బెసఁగ నభ్రగజంబును నాయుధంబుతో
నాలుకఁ జుట్టిపట్టి సురనాథుని మ్రింగె మహాద్భుతాకృతిన్. 425

ఆ. లోకమెల్ల నపుడు సీకాకుపడెఁ దమం, బడరె నుడుగణంబు లవనిఁ బడియె
సోనవాన గురిసె సూర్యచంద్రాగ్నుల, రశ్మి లడఁగె దిశలు రభసమయ్యె. 426

వ. అప్పుడు. 427

ఉ. కందఁడు భీతిఁ గుందఁడు ప్రకంపన మొందఁడు పెద్దనిద్దురం
జెందఁడు తత్తఱింపఁడు విశేషముఁ జొప్పడువైష్ణవీజయా
నందపరైకవిద్యను మనంబునఁ దాల్చుచు నుండెఁ గాని సం
క్రందనుఁ డానిశాచరునిగర్భములో హరిరక్షితాంగుఁ డై. 428

వ. ఇట్లు కపటరూపశ్రీనారాయణకృపాపాలితుం డై యోగబలంబున బలభేది యతనియుదరంబు వజ్రాయుధంబున భేదించి యైరావణసహితుం డై వెడలి యతని కంధరంబు దెగనడువ వజ్రంబుఁ బ్రయోగించిన నతినిష్ఠురవేగంబున వృత్రహరణార్థంబుగం దిరుగుచు సూర్యాదిగ్రహనక్షత్రంబులకు దక్షిణోత్తరగతిరూపం బయినసంవత్సరసంధియందు నహోరాత్రమధ్యంబున వృత్రశిరంబు పర్వతశిఖరంబునుంబోలెఁ ద్రుంచి కూలం ద్రోచె నప్పుడు. 429

మ. మొరసెన్ దుందుభు లంబరంబునఁ గడున్ మోదించి గంధర్వులున్
సురలున్ సాధ్యులు సిద్ధులున్ మునివరుల్ సొంపార వృత్రఘ్ను భీ
కరతేజోవిభవప్రకాశకరవిఖ్యాతైకమంత్రంబులం
దిరమొప్పం బఠియించుచుం గురిసి రెంతేఁ గ్రొత్తపూసోనలన్. 430

ఆ. ఏమి సెప్ప నప్పు డింద్రారితనువున, నొక్కదివ్యతేజ ముబ్బి వెడలి
లోక మెల్లఁ జూడ లోకులు సూడ నీ,లోక మరసి విష్ణులోన సొచ్చె. 431

వ. ఇట్లు లోకభీకరుం డైన వృత్రాసురుండు గూలిన నఖిలలోకంబులుఁ బరితాపంబులుడిగి సుస్థితిం బొందె దేవర్షి పితృగణంబులు దానవులతోడం గూడి యింద్రునకుం జెప్పక తమతమస్థానంబులకుం జని రనిన విని పరీక్షిన్న రేంద్రుండు శుకయోగీంద్రున కిట్లనియె. 432

ఆ. ఏమికారణమున నింద్రుతోఁ బలుకక, సురలు వోయి రట్టిసురగణంబు
లెందుచేత సుఖముఁ జెందిరి వజ్రికిఁ, జేటు గలుగు చెట్లు సెప్పవయ్య 433

వ. అనిన శుకుం డి ట్లనియె వృత్రపరాక్రమచకితు లయిననిఖిలదేవతలును మహర్షి గణంబులును మున్ను వృత్రవధార్థం బింద్రునిం బ్రార్థించిన నతండు బ్రహ్మహత్యకుం జాలక తొల్లి విశ్వరూపునిం జంపినపాపంబు స్త్రీలయందును భూమియందును జలంబులందును ద్రుమంబులండును విభజించి పెట్టితి నిపు డీహత్య యేరీతిం బాపుకొనువాఁడ నా కశక్యం బని మహర్షు లశ్వమేధయజ్ఞంబు సేయించి యజ్ఞపురుషుం డయినశ్రీనారాయణదేవుని సంతుష్టునిం జేసి యీహత్యం బాపం గలవారము స్వభావంబున బ్రాహ్మణ పితృ గోమాతృ సజ్జనహంత లైనవార లేదేవునిం గీర్తించి శుద్ధాత్ము లగుదు రద్దేవుని నశ్వమేధమహామఖంబున శ్రద్ధాన్వితుండ వై సేవించిన నీకు ఖలుం డైనయిద్దురాత్ముని హింసించిన హత్య యేమి సేయం గల దని యొడంబఱిచిన నింద్రుండు వల్లె యని యవ్విధంబున మార్తునిం బరిమార్చి బ్రహ్మహత్యం బొంది యప్పాపంబు భరియింపనోపక దుర్దశం బొందె నప్పుడు. 431

సీ. పాపంబుఁ జండాలరూపంబు గలదాని ముసిమిచే నొడ లెల్లఁ గదలుదాని
క్షయకుష్ఠరోగసంచయకృతం బగుదాని నురుర క్తపూరంబుఁ దొరఁగుదాని
నరసినవెండ్రుకల్ నెరసినతలదాని నటఁ బోకు పోకుండు మనెడుదానిఁ
గదురుకంపునఁబ్రేవు లదరఁజేసెడుదానిఁ దా నెందుఁ బాఱినఁ దఱుముదాని

ఆ. నాగుణంబు లెల్ల భోగింప కేరీతి, నరుగ నెంతవాఁడ వనెడుదాని
బిట్టు దిరిగి చూచి భీతిల్లి సిగ్గుతో, దేవనాయకుండు దెరలి పఱచె. 435

వ. ఇట్లతివికృతత్వంబుతో బ్రహ్మహత్య వెనుతగుల నింద్రుండు సభోభాగభూభాగ దిగ్భాగంబు లెల్లం దిరిగి చోరం దెరువు లేక దీర్ఘనిర్ఘాతాటోపనిశ్శ్వాసదూషితుం డై యాశాన్యభాగంబునకుం బఱచి యద్దైసనమేయపుణ్యాగణ్యం బయినమానస సరస్సునం బ్రవేశించి యం దొక్కకమలనాళంబు సొచ్చి యందుఁ దంతువులం గలసి రూపంబు లేక యలబ్ధభోగుం డై బ్రహ్మహత్యావిమోచనంబుఁ జింతించి కొనుచు సహస్రవర్షంబు లుండె నాచండాలియు నది పరమేశ్వరదిగ్భాగం బగుటంజేసి యందుం జొరరాక కాచియుండె నంతకాలంబుఁ ద్రిదివంబున నహుషుండు విద్యాబల తపోబల యోగబలంబులం బాలించుచుండి సంపదైశ్వర్యమదాంధుండై యింద్రపత్నింగోరి యింద్రుండు వచ్చునం దాక నాకుం బత్నివి గమ్మనిన నాశచీదేవి బృహస్పతిప్రేరితయై బ్రహ్మర్షివాహ్యశిబిక నెక్కివచ్చి నన్ను భోగింపుమనిన నతం డట్లచేసి కుంభసంభవశాపహతుం డై యజగరయోనియందుఁ బుట్టినంత నింద్రుండు బ్రహ్మర్షిగణోపహూతుండై త్రిదివంబునకు వచ్చె నంతగాలంబు నారాయణచరణారవిందధ్యానపరుండై యుండుటంజేసియుఁ దద్ధికాధినాథుం

డైన శంకరుచేత రక్షింపఁబడ్డవాఁడైయుండుటం జేసియుఁ దద్దోషబలంబు దఱిఁగి సహస్రాక్షుం బీడింప లే దయ్యె నప్పు డింద్రుండు నిజైశ్వర్యంబునుం బొంది బ్రహ్మర్షిపరివృతుం డై మహాపురుషారాధనంబు సేసి హయమేధాధ్వరంబునకు దీక్షఁ గైకొని బ్రహ్మవాదులచేత యజనంబు సేయింపఁబడుచున్న వాఁడయి సర్వ దేవతామయుం డైననారాయణుం బరితృప్తుం జేసి మించు విరియించుమూర్తాం డునిచందంబునఁ ద్వాష్ట్ర(ష్ట్ర)వధరూపపాపంబు నాశంబు నొందించి సకలదివిజయక్ష గంధర్వసిద్ధమునిజనసంస్తూయమానుం డయి త్రిభువనైశ్వర్యభోగభాగ్యం బులం గయికొనియె నప్పుడు. 436

చ. సతతమరీచిముఖ్యమునిసంఘము చేత యథోచితంబుగాఁ
గృతఘనవాజిమేధమునఁ గేశవు నీశుఁ బురాణపూరుషున్
హితు జగదీశు యజ్ఞపతి నిష్టఫలప్రదు నంతరంగసం
గతు భజియించి వజ్రి గతకల్మషుఁ డై నెగడెన్ మహీశ్వరా. 437

సీ. మతియుఁ బుట్టింపంగ మనసు వెట్టినయట్టిక్రూరకర్మాంభోధికుంభజుండు
అంగారములు సేయ నాహుతిఁ గన నోపుబహుపాపకాననపావకుండు
కందక దిగ మ్రింగి గట్టునఁ ద్రేపంగఁ గల్మషగరళగంగాధరుండు
ఘనగుహాంతరములఁ గాలూననియ్యనికలుషదుస్తరతమోగ్రహావిభుండు

ఆ. సకలముక్తిలోకసామ్రాజ్యసమధిక, సహజభోగభాగ్యసంగ్రహైక
కారణాప్రమేయకంజాక్షుసర్వేశ, కేశవాదినామకీర్తనంబు. 438

సీ. అఖిలదుఃఖైకసంహారాదికారణం బఖిలార్థసంచయాహ్లాదకరము
విమలభక్త్యేకవిభవసందర్శనం బనుపమభక్తవర్ణనరతంబు
విబుధహర్షానేకవిజయసంయుక్తంబు గ్రస్తామరేంద్రమోక్షక్రమంబు
బ్రహ్మహత్యానేకపాపనిస్తరణంబు గమనీయసజ్జనకాంక్షితంబు

తే. నైనయీయితిహాసంబు నధికభక్తి, వినినఁ జదివిన వ్రాసిన ననుదినంబు
నాయురారోగ్యవిజయభాగ్యాభివృద్ధి, కర్మనాశము సుగతియుఁ గల్గు ననఘ.

సీ. నావుడు యోగీంద్రనామనం బీవృత్ర వివరంబు నీచేత విన్న మొదలు
కడు నద్భుతంబునఁ గళవళం బందెడుఁ గొఱలు రజస్తమోగుణములందు
వర్తించునీపాపవర్తికి నేరీతి మాధవపదభక్తి మది వసించె
సత్త్వస్వభావు లై సమబుద్ధు లై తపోనియమప్రయత్నులై నిష్ఠచేత

తే. నిర్మలాత్మకు లైనట్టినిర్మలపరుల, కమరులకుఁ బుణ్యమునులకు నంబుజాక్షు
భూరికైవల్యసంప్రాప్తిమూల మైన, భక్తి వీనికిఁ బోలె నేర్పాటు గాదు. 440

సీ. భూస్థలిఁ గలరేణువులకన్న దట్ట మై కడు నొప్పుజీవసంఘములు గలవు
ఆజీవములలోన నరయ ధర్మాయతమతి వసించినవారు మనుజజాతి
యామనుష్యులలోనఁ గామంబుఁ బెడఁబాసి మోక్షార్థులగువారు మొదల నరిది

మోక్షమార్గం బొత్తమూలంబుగా నుండువారిలో ముక్తులు లేరు తఱచు.

తే. ముక్తులై నట్టివారిలో యుక్తిఁ దలఁపఁ, జాల దుర్లభుఁ డమితప్రశాంతిపరుఁడు
పరమసుజ్ఞాననిరతుండు భద్రగుణుఁడు, రమణ శ్రీవాసుదేవపరాయణుండు.

తే. సకలలోకోపకారి దుస్సంగతుండు, వృత్రుఁ డేక్రియ సుజ్ఞానవేది యయ్యె
సమరమునఁ బౌరుషంబుచే నమరవిభుని, నెట్లు మెప్పించె దీని నాకెఱుఁగఁ జెపుము.

చిత్రకేతూపాఖ్యానము

వ. అని పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రు నడిగె ననిసూతుండు శౌనకాదిమునులకుం జెప్పి మఱియు నిట్లనియె నట్లు గజపురవల్లభుండు సంప్రశ్నంబు సేసిన బాదరాయణి హరిస్మరణశ్రద్ధాపరుం డయి యిట్లనియెఁ దొల్లి కృష్ణద్వైపాయన నారద దేవల మహాగులు నా కెఱింగించినయితిహాసంబు గలదు దాని నెఱిం గించెద సావధానుండ వై యాకర్ణింపుము. 443

చ. అమితవిభూతిఁ జాల నమరాధిపుఁ బోలుచు శూరసేనదే
శములకు భర్త యై ప్రజలు సంతస మందఁగ సార్వభౌముఁ డై
ఱిమ దమ కెల్లకాలమును గామదుహంబు గఁ జిత్రకేతునా
మమునఁ బ్రసిద్ధి కెక్కి గుణమండనుఁ డంచితకీర్తికాముఁ డై. 444

సీ. మానితతారుణ్యమదనతురంగులు కందర్పవిజయైకఖడ్గలతలు
మదనసమ్మోహనమంత్రాధిదేవతల్ పంచశరీముఖుబందెకత్తె
లసమాస్త్రుఁ డఖిలంబు నడకించుబొమ్మలు నాత్మసంభవునికట్టాయితములు
పుంజ్రేఱుకోదండుభూరి తేజంబులు శంబరవిద్వేషిసాయకములు

తే. నాఁగఁ బొలుపారునొకకోటినలినముఖులు, దనకుఁ బత్నులుగాఁగనత్యంతవిమల
కీర్తివైభవసన్నార్గవర్తి యగుచు, జగతిఁ బాలించుచుండె నాజనవిభుండు. 445

తే. కలిమి వేవేలుభార్యలు గలిగియుండి, పరఁగ సంతతి యొక్కఁండుఁ బడయలేక
చిత్తమునఁజాలఁబాయని చింత వొడమి, బడలఁజొచ్చెను వేసవిమడువుఁబోలె.

ఉ. రూపము సత్కళాపము మరుత్పతిభోగము యౌవనంబు సం
దీపితచారువర్తనము దిగ్విజయంబును సత్యముఁ జగ
ద్వ్యాపితకీర్తియుఁ సతులు వైభవముఖ్యము లెల్ల మాన్పఁగా
నోపక యుండె నానృపతి నొందినసంతతి లేనిదుఃఖమున్. 417

వ. ఇట్లు సంతతి లేక యతిదుఃఖమానసుం డయినయాన రేంద్రునిమందిరంబున కంగి రసుం డనుమహాముని వచ్చి యతనిచేత నతిథిసత్కారంబులు వడసి కుశలం బడిగి రాజ్యంబు భవదధీనంబ కదా పృథివ్యప్తేజోవాయ్వాకాశమహదహం కారంబు లనియొడియేడింటిచేత రక్షింపఁ బడ్డజీవుండునుంబోలె నమాత్యజనపద దుర్గద్రవిణసంచయదండమిత్రంబు లనెడిసప్తప్రకృతులచేత రక్షితుండవై ప్ర కృతిపురుషులయందు భారంబు వెట్టి రాజ్యసుఖంబు లనుభవింతువు గదా మఱియు

దారప్రజామాత్యభృత్యమంత్రిపౌరజానపదభూపాలురు నీకు వశవర్తులు గదా సర్వంబునుం గలిగి సార్వభౌముండ వైననీవదనంబున విన్నఁదనంబు గలిగి యున్నయది కతం బేమి యనిన నామునిప్రవరునకు నతం డిట్లనియె మీతపో బలంబున మీకు నెఱుంగ రానియదియుం గలదే యని తలవంచి యూరకున్న నతనియభిప్రాయం బెఱింగి యాభగవంతుం డైనయంగిరసుండు దయాళుం డై పుత్రకామేష్టి వేల్చి యజ్ఞశేషం బతనియగ్రమహిషి యయినకృతద్యుతి కిచ్చి నీకుం బుత్రుండు గలిగెడి నతనివలన సుఖదుఃఖంబు లనుభవింపంగల వని చెప్పి యమ్మహాత్ముండు సనియె నాకృతద్యుతి యనుదేవి గర్భంబు ధరియించి నవమాసం బులు నిండినం గుమారునిం గనియె నాకాలంబున రాజును సమస్తభృత్యామాత్యజనంబులు బరమానందంబుఁ బొంది రప్పుడు చిత్రకేతుండు కృతస్నానుం డై సకలభూషణభూషితుండై సుతునకు జాతకర్మంబు నిర్వర్తించి బ్రాహ్మణులకు నపరిమితహిరణ్యరజతదానంబులును వస్త్రాభరణంబులును గ్రామంబులును గజం బులును వాహనంబులును ధేనువులును నాజేసియర్బుదంబులద్రవ్యంబును దానంబుసేసి ప్రాణిసముదయంబునకుం బర్జన్యుండునుంబోలెఁ దక్కినవారలకు నిష్టకామంబులు వర్షించి పరమానందహృదయుండై యుండెఁ గుమారుండును మాతృపిత్రబంధుజనంబులకు సంతోషంబు సేయుచు దినదినప్రవర్ధమానుం డై పెరుఁగుచుండె నంతఁ బుత్రమోహంబునం గృతద్యుతియందు బద్ధానురాగుం డై మహీధవుండు వర్తించుచుండం దక్కినభార్యలు సంతానసంతోషవికలలై యీమోహంబునకుం గారణంబు పుత్రుండ యని యీర్ష్యంజేసి దారుణచిత్తలై కుమారునకు విషం బిడిన సుఖనిద్రితుండునుంబోలె బాలుండు మృతిఁ బొందెనప్పుడు వేగుటయుదాది బోధింపం జని యాకుమారునివికృతాకారంబుఁ జూచి విస్మయశోకభయార్తయై పుడమిం బడి యార్తధ్వనిం జేసెనప్పుడు. 448

తరలము. పుడమి నిట్టకనిల్వునం బడి పొక్కుచుం గడు దీనయై
యడఁకు వేమియు లేకవాక్కుల నావు రంచు విలాపమం
దెడరు దోఁప భృశాతురోన్నతి నేడ్చినన్ విని భీతితోఁ
గడుపు బిట్టవియంగ భూపతికాంత గ్రక్కున నేఁగుచున్. 449

ఆ. బాలుఁ డొక్కరుండు పరిణామశీలుండు, వంశకర్త తపసివరమునలనఁ
బుట్టి మిన్న కట్లు పొలిసి యున్నట్టియా,కొడుకుఁ జూచి తల్లియడలఁ జొచ్చె.

ఉ. కుంకుమరాగరమ్యకుచకుంభములం గడుఁ గజ్జలంబుతోఁ
బంకిల మైన బాష్పములపాల్పడ మజ్జన మాచరించుచుం
గంకణపాణిపల్లవయుగంబున వక్షము మోఁదికొంచు నా
పంకరుహాక్షి యేడ్చెఁ బరిభావితపంచమసుస్వరంబునన్. 451

క. ఆయార్తరవమునకు భూ, నాయకుఁడు భయంబు నొంది నయ ముడిగి సుతుఁ

డాయఁగ వేగంబునఁ జని, పాయనిమోహంబుతోడ బాలునిమీఁదన్. 452

స్రగ్విణి.వ్రాలి యోపుత్ర నీవార్త దంభోళియై,కూలఁగావ్రేయ కీకొల్ది న న్నేటికిఁ
జాలి నొందించె నాజాడ యిం కెట్టిదో,తూలుమీతల్లికిఁ దుగిళ మెట్లాఱునో.

వ. అని తల మొల యొఱుంగక పలవించుచు భృత్యామాత్యబంధుజనంబులంగూడి
యడలుచు నున్న యారాజుదుగిళం బెఱింగి యంగిరసుండు నారదునితోడం
గూడి చనుదెంచి మృతుం డైనపుత్రునిపదతలంబున మృతుండునుంబోలెఁ బడి
యున్న యారాజుం గనుంగొని యి ట్లనియె. 454

సీ. నీకు వీఁ డెవ్వఁడు నీ వెవ్వనికి శోకసంతాప మందెదు సార్వభౌమ
పుత్రమిత్రాదులు పూర్వజన్మంబున నెవ్వనివారలో యొఱుఁగఁ గలవె
మొదల నదీవేగమున నాడ కాడకు సికతంబు గూడుచుఁ జెదరు చుండు
నారీతిఁ బ్రాణుల కతికాలగతిచేతఁ బుట్టుట చచ్చుట పొసఁగు చుండుఁ

ఆ గాన భూతములకుఁ గలుగు భూతంబులు, మమతతోడ విష్ణుమాయఁజేసి
దీని కడల నేల ధృతిఁ దూలఁగా నేల, బుద్ధిఁ దలఁప వలదె భూతసృష్టి. 455

వ. ఋతీయు నేము నీవును దక్కినవారలును ప్రవర్తమానకాలంబునం గలిగిన
జన్మంబు కొంది మృత్యువువలన విరామంబునొందం గలవార మై యిపుడ లేక
పోవుదుము చావుపుట్టువులకు నిక్కువంబు లేదీశ్వరుండు దననీయచేత భూత
జాలంబుపలనం భూతంబులం బుట్టించు వాని నాభూతంబులచేతన రక్షించు
వాని నాభూతంబులచేతన హరించు స్వతంత్రంబు లేనితనసృష్టిచేత బాలుండు
నుంబోలె నపేక్ష లేక యుండు దేహి యైన పితృదేహంబుచేత దేహి యైనపుత్ర
దేహంబు మాతృదేహంబువలనం గలుగు చుండు నాప్రకారంబున బీజంబువలన
బీజంబు పుట్టుచుండ దేహికి నివి శాశ్వతంబై జరుగుచునుండుఁ బూర్వకాలంబున
సామాన్యవిశేషంబులు సన్మాత్రం బైనవస్తువులం దేవిధంబునం గల్పింపంబడియె
నాప్రకారంబున దేహంబునకు జీవునకు ననోన్యవిభాగంబు పూర్వకాలంబున
నజ్ఞానకల్పితం బయ్యె జన్మఫలంబులను జూచు చున్నవారికి దహనక్రియల నగ్ని
పెక్కురూపంబునం గానంబడుభంగి నొక్కం డైనజీవుండు పెక్కుభంగుల
వెలుంగు చుండు నివి యన్నియు నాత్మజ్ఞానంబు సాలక దేహి దేహసంయోగంబు
స్వప్నంబునందు భయావహం బైనప్రయోజనంబు నడుపుచుండి మేల్కాంచి
యాస్వప్నార్థం బైనప్రయోజనంబు దనది గాదని యొఱుంగుభంగి జీవుండే
తానని జ్ఞానగోచరుం డైనవాఁ డెఱుంగుం గావున నన్నియును మనోమాత్రం
బని తెలిసి మోహితమంబు వాసి భగవంతుం డైనవాసుదేవునియందుఁ జిత్తంబు
పెట్టినిర్మలాత్మకుండ వగుమని బోధించినఁ జిత్రకేతుండు లేచి వారల కి ట్లనియె.

సీ. యతివేషములు వూని యతిగూఢగతి నిందు నేతెంచినట్టిమీ రెవ్వరయ్య
కడఁగి నఁ బోలిన గ్రామ్యబుద్ధుల నెల్ల బోధింప వచ్చినపుణ్యమతులొ

రమణఁ గుమారనారదబుషభాదులొ దేవలాసితు లనుధీరమతులొ
వ్యాస వసిష్ఠ దుర్వాసొ మృకండుజ గౌతమ శుక రామ కపిలమునులొ

తే. యాజ్ఞవల్క్యుండుఁ దరణియు నారుణియును,జ్యవన రోమశులాసురి జాతుకర్ణ
దత్త మైత్రేయ వరభరద్వాజ బోధ్య,పంచశిఖులొ పరాశరప్రభృతిమునులొ.

క. వీరలలో నెవ్వరు సుర, చారణగంధర్వసిద్ధసంఘంబులలో
వారలొ యాసుజ్ఞానము, కారణ మై యెవరియందుఁ గలదు తలంపన్. 458

క. పొందుగ గ్రామ్యపశుత్వముఁ, బొంది మహాశోకతమముఁ బొందిననాకున్
ముందఱ దివ్యజ్ఞానముఁ, జెందించినవారి మిన్నుఁ జెప్పుఁడు తెలియన్. 459

వ. అనిన నంగిరసుం డిట్లనియె నేను బుత్రకాంక్షి వైననీకుఁ బుత్రుం బ్రసాదిం
చినయంగిరసుండ నితండు బ్రహ్మపుత్రుం డయిననారదభగవంతుండు దుస్తరం
బైనపుత్రశోకంబున మగ్నుండ వైననిను ననుగ్రహించి పరమజ్ఞానం బుపదే
శింప వచ్చితిమి నీదుగిఖం బెఱింగి పుత్ర నిచ్చితిమేనిఁ బుత్రవంతు లైనవారి
తాపంబు నీచేత ననుభవింపంబడు నీప్రకారంబున లోకంబున సతులును గృ
హంబులును సంపదలును శబ్దాదు లయినవిషయంబులును రాజ్యవైభవంబును
జంచలంబులు మఱియు రాజ్యంబును భూమియును బలంబును ధనంబును భృ
త్యామాత్యసుహృజ్జనంబులును మొదలైనవి శోక మోహ భయ పీడలం జేయు
చుండుఁ గాని సుఖంబుల నీ నేరవు గంధర్వనగరంబునుం బోలె స్వప్నలబ్ధ
మనోరథంబునుంబోనియర్థంబుఁ బాసి కానంబడుచు మనోభవంబు లయిన
యర్థంబులం గూడి స్వార్థంబు లై కానంబడ నేరవు కర్మంబులచేత థ్యానంబులు
నేయు చుండుమనంబులు నానాకర్మంబు లగుచునుండు నీదేహిదేహంబు ద్రవ్య
జ్ఞానక్రియాత్మకంబై దేహికి వివిధక్లేశసంతాపంబులం జేయుచుండుంగావున నీవు
నిర్మలం బయినమనంబుచేత నాత్మగతి వెదకి ధ్రువం బయినపదవి నొందు మనియె
నప్పుడు నారదుం డిట్లనియె నుపనిషద్గోప్యం బగునే నిచ్చుటుంట్రం బెవ్వం
డేని సప్తరాత్రంబులు పఠియించు నతండు సంకర్షణుం డైనభగవంతునిం జూచు
నెవ్వనిపాదమూలంబు సర్వాశ్రయం బై యుండు నట్టిశ్రీమన్నారాయణుని
పాదంబులు సేవించి యీమోహంబు వదలి యతిశీఘ్రంబున నుత్తమపదంబు
నొందు మిప్పు డకుటుమారునకును నీకును బ్రయోజనంబు గలదేనిం జూడు మని
నారదుండు మృతబాలకుని కళేబరంబుఁజూచి యీజీవుండ నీకు శుభంబయ్యెడు
మిందుఁ బ్రవేశించి మీతల్లిదండ్రుల బంధుజనులం జూచి వీరలదుగిఖంబు
లార్చి యీకళేబరంబునందుఁ బ్రవేశించి యీయుశ్వేషంబు ననుభవించి పిత్ర
ధీనం బైనరాజ్యాసనంబునం గూర్చుండు మనిన నబ్బాలుం డిట్లనియె. 460

తే. కర్మవశమున నెందు సుఖంబు లేక, దేవతిర్యఙ్మనుజయోనులఁ దిరుగునాకు
వెలయ నేజన్మమందునొ వీరు తల్లి, దండ్రు లయినారు చెప్పవే తాపసేంద్ర.

తే. బాంధవజ్ఞాతిసుతులును బగతు రాత్మ, వరు లుదాసీనమధ్యస్థవర్గములును
సరవిఁగనుచుందురొక్కొక్కజన్మమునను, నెఱయఁ బ్రాణికి నొకవావి నిజముగలదె.

తే. రత్నములు హేమములు ననురాగలీల
నలరునమ్మిక నీవల నావల నగు
భంగి నరులందు జీవుండు ప్రాప్తుఁ డగుచు
నెలమిఁ దిరుగుచు నుండుఁ దా నెందుఁ జెడఁడు.

సీ. ఒక్కఁడై నిత్యుఁ డై యొక్కఁడఁ గడలేక సొరిది జన్మాదుల శూన్యుఁ డగుచు
సర్వంబునం దుండి సర్వంబుఁ దనయందు నుండంగ సర్వాశ్రయుం డనంగ
సూక్ష్మమై స్థూలమై సూక్ష్మాధికములకు సామ్యమై స్వప్రకాశమున వెలిఁగి
యఖిలంబుఁజూచుచు నఖిలప్రభావుఁడై యఖిలంబుఁ దనయందు నడఁచికొనుచు

తే. నాత్మమాయాగుణంబుల నాత్మమయము
గాఁగ విశ్వంబుఁ దనసృష్టి ఘనతఁ జెందఁ
జేయు చుండును సర్వసంజీవనుండు
రమణ విశ్వాత్ముఁ డయిననారాయణుండు. 464

క. సతు లెవ్వరు సుతు లెవ్వరు, పతు లెవ్వరు మిత్రశత్రుబంధుప్రియసం
గతు లెవ్వరు సర్వాత్మక, గతుఁడై గుణసాక్షి యైనఘనుఁ డొక్కనికిన్. 465

చిత్రకేతుండు తపు బాచరించి భగవత్ప్రసాదంబు నొందుట.

వ. మఱియు సుఖదుఃఖంబులం బొందక సర్వోదాసీనుండై పరమాత్మయై యుండు
నప్పరమేశ్వరరూపుండ నయిననాకును మీకు నెక్కడిసంబంధంబు మీకు
దుఃఖంబునకుం బని లే దని పలికి యాజీవుండు వోయినం జిత్రకేతుండును
బంధువులు నతివిస్మితచిత్తులై శోకంబులు విడిచి మోహాంబులం బాసి యమునా
నదియందు నక్కమారునకు నుత్తరకర్మంబులు నిర్వర్తించి చిత్రకేతుండు
గాఢపంకంబునం బడి వెడలినయేనుంగునుం బోలె గృహాంధకూపంబునందుండి
వెడలి కాళిందీనదికిం బోయి యందు విధిపూర్వకంబుగఁ గృతస్నానుండై మా
నంబుతోడ నారదునకు నమస్కరించిన నతండు ప్రసన్నుండై భగవన్మంత్రంబు
విధిపూర్వకంబుగా నతనికి నుపదేశించి యంగిరసుతోడం గూడి బ్రహ్మలోకంబు
నకుం జనియెఁ జిత్రకేతుండును నారదోపదేశమార్గంబున నిరాహారుండై సమాధి
నియతుం డై నారాయణరూపం బయినయాత్మవిద్య నారాధించి సప్తరాత్రం
తంబున నప్రతిహతం బయినవిద్యాధరాధిపత్యంబును భాస్వద్రత్నదివ్యవిమా
నంబునుం బడసి నారాయణానుగ్రహంబును బొంది మనోగమనంబునం ద్రిజ
గంబులం జరియించు చుండఁ గొన్ని దినంబులకు నొక్కచోట. 466

సీ. తారహారపటీరధవళదేహమువాని రమణీయనీలాంబరంబువాని
మణికిరీటస్ఫురన్మస్తకంబులవానిఁ గంకణకేయూరకరమువానిఁ

గర్భరమయదీప్తకటిసూత్రములవానిఁ దరళయజ్ఞోపవీతములవాని
నతిసుప్రసన్నవక్త్రాంబుజంబులవానిఁ దరుణవివృత్తనేత్రములవాని

ఆ. సిద్ధమండలంబు సేవింపఁ బుణ్యప్ర, సిద్ధి వెలసినట్టి యిద్ధచరితుఁ
బద్మలోచనునకుఁ బాదపీఠం బైన, ఘనునిఁ బన్న గేంద్రుఁ గాంచె నతఁడు.

ఆ కన్నమాత్ర నతఁడు కల్మషంబులఁ బాసి, విమలచిత్తుఁ డగుచు విశదభక్తి
నిట్టిరోమములకుఁ బట్టగు చానంద, బాష్పనేత్రుఁ డగుచుఁ బ్రణుతి సేసె.

క. సంతోషాశ్రులచేత న, నంతునిఁ బరిషిక్తుఁ జేసి యతఁడు ప్రమోదం
బెంతయు నరికట్టిన నొక, కొంతయుఁ బలుకంగ లేక కొండొకవడికిన్. 469

చ. మది నొకయింతమాత్రన సకుంబుగఁ జేయుచు బాహ్యవర్తనం
గదిసిన యింద్రియంబుల నొకంతకుఁ దెచ్చి మనంబు వాక్కునుం
గుదురుగఁ ద్రోచి తత్త్వమునఁ గూర్చుచు శాశ్వతవిగ్రహంబు నా
సదయుఁ బ్రశాంతు లోకగురు సన్నుతి సేయఁ దొడంగె నిమ్ములన్. 470

క. అజితుఁడ వై భక్తులచే, విజితుఁడ వైనాఁడ విపుడు వేడుక వారల్
విజితులు నీచేఁ గోర్కులు, భజియింపనివారు నిన్నుఁ బడయుదురె హరీ. 471

ఉ. నీవిభవంబు లీజగము నిండుట యుండుట నాళి మొందుటల్
నీవిమలాంశజాతములు నెమ్మి జగంబు సృజించువార లో
దేవ భవద్గుణాంబుధులతీరముఁ గానక యీశబుద్ధితో
వావిరిఁ జర్చసేయుదురు వారికి వారలు దొడ్డవార లై. 472

క. పరమాణువు మొదలుగఁ గొని, పరమము దుదిగాఁగ మధ్యపరికీర్తనచే
స్థిరుఁడవు త్రయీవిదుఁడ వై, సరి సత్తాద్యంతమధ్యసదృశగతుఁడ వై. 473

తే. ఊర్వి మొదలైననేడు నొండొకటికంటె, దశగుణాధిక మై యుండుదానినండ
కోశమందురు నాయండకోటియెవ్వఁడందునణుమాత్రమగుననంతాఖ్యుఁడతఁడు.

వ. మఱియు నొక్కచోట విషయతృష్ణాపరు లైననరపశువులు పరతత్త్వంబ వైన
నిన్ను మాని యైశ్వర్యకాము లై తక్కినదేవతల భజియింపుదురు వా రిచ్చు
సంపదలు రాజకులంబునుంబోలె వారలం గూడి నాశంబునం బొందు చుండు
విషయకాములేని నిన్ను సేవించినవారు వేఁచినవిత్తనంబునుంబోలె దేహాంతరో
త్పత్తినొందకుండుదురు నిర్గుణుండవై జ్ఞానవిజ్ఞానరూపంబు నొందియున్న నిన్ను
గుణసమేతునింగా జ్ఞానులు భావింపుదురు నీభజనం బేరూపున నయిన మో
క్షంబు ప్రసాదించు జితమతి వైననీవు భాగవతధర్మం బేప్రకారంబున నిర్ణ
యించితి వాప్రకారంబున సరోత్కృష్టుండ వయిననిన్ను సనత్కుమారాదులు
మోక్షంబుకొఱకు సేవించు చున్నా రీభాగవతధర్మంబునందు జ్ఞానహీనుం
డొక్కండును లేఁ డన్యకామ్యధర్మంబునందు విషమబుద్ధిచేత నేను నీవు నాకు
నీకు నని వచియించు చున్నవాఁ డధర్మనిరతుం డై యుయించు చుండు స్థావర

జంగమ్రప్రాణిసమూహంబునందు సకుంబైనభాగవతధర్మంబుల వర్తించు చున్న మనుజునికి భవద్ధర్మనంబువలనఁ బాపంబు క్షీయించుట యేమిచిత్రం బిపుడు భవత్పాదావలోకనంబున నిరస్తాశయములుండ నైతి మూఢుండ నయిననాకుఁ బూర్వకాలంబున నారదుం డనుగ్రహించి భగవద్ధర్మంబు దయసేసె నది నేఁడు నాకు వరదుండ వైననీకతంబున దృష్టం బయ్యె ఖద్యోతంబులచేత సూర్యుండు గోచరుండు గానిమాడ్కి జగదాత్మకుండ వైననీమహత్త్వంబు మనుజులచేత నాచరింపంబడి ప్రసిద్ధంబైనదిగా దం దుత్పత్తిస్థితిలయకారణుండవై భగవంతుండ వైననీకు నమస్కరించెద నని మతీయును. 475

తే. అరయ బ్రహ్మాదు లెవ్వని ననునయించి, భక్తియుక్తుల మనమునఁ బ్రస్తుతింతు రపని యొవ్వనితలమీఁద నావగిండఁ, బోలు నావేయుశిరములభోగిఁ గొల్తు.

క. ఈవిధమున విసుతింపఁగ, నావిద్యాధరులభర్త కనియెు ననంతుం డోవిమలబుద్ధి నీదగు, ధీవిభవంబునకు మెచ్చితిం బ్రియ మారన్. 477

ఆ. అరయ నారదుండు నంగిరసుండును, దత్త్వ మెసఁగినారు దానికతన నన్నుఁ జూడఁగల్గె నాభక్తి మదిఁ గల్గె, నాపథంబు నీకు నమ్మఁ గలిగె. 478

సీ. పూని నారాయణంబు భూతజాలంబులు భూతభావనుఁడ నేఁ బొందువడఁగ బ్రహ్మంబు మతీయు శబ్దబ్రహ్మమును శాశ్వతం బైనతనువులు దగిలె నాకు నఖిలలోకములందు ననుగతం బై యుండులోకంబు నాయందు జోఁక జెందు నుభయంబు నాయందు నభిగతంబైయుండు నభిలీనమయ్యె నయ్యుభయమందు

తే. వెలయనిద్రించువాఁడాత్మ విశ్వమెల్లఁ, జూచిమేల్కాంచితానొక్కచోటివానిఁ గా వివేకించుమాడ్కి నీజీవితేశ, మాయ దిగనాడి పరమధర్మంబుఁ దెలియు.

ఆ. నిద్ర వోవువేళ నిరతుఁడై దేహి దా, నెట్టిగుణముచేత నింద్రియములఁ గడచినట్టిసుఖముఁ గను నట్టిబ్రహ్మంబు, గడిమి మీఱియ నన్నుఁగా నెఱుంగు.

ఆ. స్వప్నమందు నెట్లు సంచార మొనరించు, మేలుకాంచి దృష్ట మోలి నెఱుఁగు నుభయ మెఱుఁగునట్టియుత్తమజ్ఞానంబు, తత్త్వ మట్టి దైనతలఁపు నేను. 481

సీ. అరయంగ నెవ్వని కలవి గానట్టియీసలలితమానుషజాతిఁ బుట్టి యాత్మతత్త్వజ్ఞానహతుఁ డైనవానికిఁ గలుగునె యొందు సుఖం బొకింత వెలయఁ బ్రవృత్తినివృత్తిమార్గంబుల సుఖదుఃఖచయముల సొరిదిఁ దెలిసి పనిచెడిసంకల్పఫలమూలమునఁ బాతి కడు సుఖదుఃఖమోక్షములకొఱకు

ఆ. దంపతిక్రియామతంబు వర్తింతురు, జానమోక్ష మేల దక్కి యుండు నఖిలదుఃఖహేతు వయినయీకర్మంబు, నెఱిఁగి నన్నుఁ దలఁప రిచ్చలోన.

వ. మతీయు విజ్ఞానాభిమాను లయినమనుష్యులకు నతిసూక్ష్మం బయిన యాత్మగతి నిజస్థానత్రయలక్షణంబునఁ జతుర్థాంశంబు నెఱిఁగి యైహికాముష్మికవిషయం బులచేతను వివేకబలంబులచేతను నియుక్తుం డై జ్ఞానవిజ్ఞానసంతృప్తుం డైనపురు

షుండు నాకు భక్తుం డగు నీవిధంబులు గలవారలు యోగనైపుణబుద్ధిగలవా
రలు నై స్వార్థం బయినయాత్మచేతం బరమాత్మను దెలియు చుందురు నీవు నీక్ర
మంబున మద్భక్తిశ్రద్ధాపరుండవై విజ్ఞానసంపన్నంబు లైనవాక్కులచేత నన్ను
స్తోత్రంబుసేసి ముక్తుండ వైతి వని యాశేషభగవంతుండు విద్యాధరపతియైన
చిత్రకేతుం బలికి యతని కదృశ్యుం డై పోయె నేదిక్కున సర్వాత్మకుం
డైనయనంతుం డంతర్ధానంబునొందె నాదిక్కునకు విద్యాధరభర్త నమస్కరించి
గగనచరుం డై చని లక్షలసంఖ్య లైనదివ్యవర్షంబు లవ్యాహతబలేంద్రియుం
డై పరమయోగిపురుషులును దివ్యమునీంద్రులును సిద్ధచారణగంధర్వులును
వినుతి సేయం గులద్రోణాదిశైలంబులను రమ్యప్రదేశంబులను సంకల్పసిద్ధప్రదే
శంబులను వినోదించుచు శ్రీనారాయణదత్తం బగుదివ్యవిమానంబునందుఁ జరి
యించుచు నుండి. 483

ఖా. ఆడించుక హరిదివ్యనాటకగుణవ్యాపారనృత్యంబులం
బాడించుక జలజాతనేత్రబిరుదప్రఖ్యాతగీతంబులం
గూడించుక సతతంబు జిహ్వలతుదిక గోవిందనామావళుల్
క్రీడం గిన్నరయక్షకామినులచేఁ గృష్ణార్పితస్వాంతుఁ డై. 484

సీ. వాసించు నాత్మఁ బో వైష్ణవజ్ఞానంబు నాశించు భాగవతార్చనంబు
భూషించు నేప్రొద్దుఁ బుండరీకాక్షుని భాషించు హరికథాప్రౌఢి మెఱసి
ఘోషించు హరినామగుణనికాయంబులు పోషించుఁ బరతత్త్వబోధ మరసి
సేవించు శ్రీకృష్ణసేవకనికరంబు సుఖమునఁ జేయు నీశునకు బలులు

తే. పాడుఁ బాడించు వైకుంఠభర్త నటన, రూపవర్తనగుణనామదీపితోరు
గీతజాతప్రబంధసంగీతవిధులఁ, గేశవప్రీతిగాఁ జిత్రకేతుఁ డపుడు. 485

చిత్రకేతుం డీశ్వరధిక్కారంబున గౌరిచే శాప మొందుట

మ. హరిఁ గీర్తించుచు నల్లనల్ల మదిలో నబ్జాక్షు సేవించుచుం
బరమానందము నొందుచుక జగములం బ్రఖ్యాతి వర్తించుచుక
సురరాజోపమమూర్తి యప్సరగణముల్ సొంపార విద్యాధరా
ప్సరసల్ గొల్వఁగఁ బాడఁగా సితగిరిప్రాంతంబున న్నేఁగుచుక. 486

ఖా. ఆవిద్యాధరభర్త గాంచె హరసీహారామ్యతాహాసముక
శ్రీవిభ్రాజితముక నిరస్తగిరిజాసేవాగతాయాసముక
దేవానీకవికాసముక శుభమహాదేవాంఘ్రిసంవాసముక
భూవిఖ్యాతవిలాసముం ద్రిభువనీపూతంబుఁ గైలాసమున్. 487

క. ఆరజతభూధరంబున, నీరేజభవామరాదినికరము గొల్వం
బేరోలగమున నుండిన, గౌరియుతుఁ డయినహారునిఁ గనియెఁ నరేంద్రా. 488

సీ. తననిజరూప మింతయు నున్కి డెలియక వాదంబు సేసెడువేదరవముఁ

గరుణావలోకనాకాంక్షితు లై యున్న బ్రహ్మాదిసనకసంప్రణుతిరవము
సారశివానందసల్లాపముల నొప్పుప్రమథగణాళియార్భటరవంబు
డమరుమృదంగాదిధమధ్వనితోడిపటుభృంగినాట్యవిస్ఫారవము.
తే. మానుగాఁ జామరలు వీచుమాతృకాది, కామినీజనమహితకంకణరవంబు
మెండుఁజెలఁగంగఁ గన్నులపండువయ్యెఁ, గొండరాచూలిపెనిమిటి నిండుకొల్వు.

వ. ఇట్లు బ్రహ్మాదిసురనికరసేవితుం డై యూరుపీఠంబున నున్నభవానిం గౌఁగిటం జేర్చికొని యొడ్డోలగంబున నున్నపరమేశ్వరుం జూచి చిత్రకేతుండు పకపక నగి యద్దేవి వినుచుండ ని ట్లనియె. 490

సీ. కొమరొప్పఁగా లోకగురుఁడును గడలేనిధర్మస్వరూపంబుఁ దాన యగుచు
జడలు ధరించియు సరిలేనితపమునఁ బొడ వైనయాయోగిపుంగవులును
బ్రహ్మవాదులుఁ గొల్వ భాసిల్లుకొల్వులో మిథునరూపంబున మెలఁతతోడఁ
బ్రాకృతుండునుబోలె బద్ధానురాగుఁ డై లాలితుం డయ్యె నిర్లజ్జత నిట
ఆ. నకట ప్రకృతిపురుషుఁ డైన దా నేకాంత, మందు సతులతోడ నలరుఁ గాని
యిట్లు ధర్మసభల నింతులతోఁ గూడి, పరిఢవింపలేఁడు భ్రాంతి నొంది. 491
క. అన విని సర్వేశ్వరుఁ డా, తని నేమియు ననక నవ్వెఁ దత్సభవారుం
గనుఁగొని యూరక యుండిరి, మనుజేశ్వర యీశుధైర్యమహిమ మెట్టిదియో. 492

వ. ఇట్లు దనపూర్వకర్మకేషంబున నింద్రియజయుండ నని పుట్టినయహంకారంబున జగద్గురువుం బెక్కుప్రల్లదంబులాడుచున్నచిత్రకేతుం జూచి భవాని యి ట్లనియె.
క. మముబోఁటిలజ్జ లుడిగిన, కుమతులకుం గర్త యగుచుఁ గోపింపంగా
నమితజ్ఞానిపుణుం డగు, శమనుండా నేఁడు వీఁడు జగముల కెల్లన్. 494
క. భృగునారదకపిలాదులు, నిగమాంతజ్ఞులును యోగనిర్ణయనిపుణుల్
త్రిగుణాతీతు మహేశ్వరు, నగ రెన్నఁడు వారు ధర్మనయ మెఱుఁగరొకో.

సీ. ఎవ్వనిపదపద్మ మింద్రాదివిబుధులచూడాగ్రపంక్తులనీడఁ జూచు
నెవ్వనితత్త్వం బ దెనయంగ బ్రహ్మాదియోగివిమానసపం క్తినోలలాడు
నెవ్వనిరూపంబు నేర్వాటు గానక వేదంబు లందంద వాద మడరుచు
నెవ్వనికారుణ్య మిలోకముల నెల్లఁ దనిపి యెంతయు ధన్యతములఁ జేయు
తే. నట్టిసర్వేశుఁ బాపసంహారు ధీరు, శాశ్వతైశ్వర్యు నాత్మసంసారు నీశు
నెగ్గు పల్కినపాపాత్ముఁ డెల్లభంగి, దండనార్హుండు గా కెట్లు దలఁగఁగలఁడు.
తే. నిఖలలోకాశ్రయంబు సన్నిహితసుఖము, సకలభద్రైకమూలంబు పొదుసేవ్య
మైనకంజాతపాదపద్మార్చనంబు, ననుసరింపంగ ఖలుఁడు వీఁ డర్హుఁ డగునె.497
వ. కావున నోరి దురాత్మక యీపాపంబునం బాపస్వరూపం బైనరాక్షసయోనిం బుట్టు మని శపించి యింతనుండి మహాత్ములకు నవజ్ఞ సేయ కుండు మని పలికినఁ జిత్రకేతుండు విమానంబు డిగ్గి వచ్చి యద్దేవికి దండప్రణామంబు లాచ

రించి కరకమలంబులు దోయిలించి యి ట్లనియె నోజగన్నాతా భవచ్ఛాప
వాక్యంబు లట్ల కైకొంటిఁ బ్రాచీనకర్మంబులం బ్రాప్తం బైనసంసారచక్రంబుచేత
నజ్ఞానమోహితు లై తిరుగు చున్నజంతువులకు సుఖదుఃఖంబులు నైజంబు లై
ప్రవర్తిల్లుచుండు నిందులకుఁ బరతంత్రు లైనవా రాత్మపరసుఖదుఃఖంబులకు
నెవ్వరుకర్త లీగుణంబు నిమిత్త మై శాపానుగ్రహంబులును స్వర్గనరకంబులును
సుఖదుఃఖంబులును సమంబులు భగవంతుం డొక్కండ తనమాయచేత జగం
బులు సృజియించుచు వారివారికి బంధాదిరాగంబులు గలుగం జేయుచుఁ
దాను వానికి లోనుగాక నిష్కళుం డై యుండు నీవిధంబునం బుట్టు
చున్న నరునకుం జతుర్బంధుశత్రుమిత్రోదాసీనత్వంబు లెక్కడివి వారివారి
కర్మవశంబునం బరమేశ్వరుండు కల్పించుచు సర్వసముం డై యుండు నప్పర
మేశ్వరునకు సుఖదుఃఖంబులచేత రాగంబు లేదు రాగానుబంధం బైసరోషం
బును లే దతనిమాయాగుణవిసర్గంబు జంతువులకు సుఖదుఃఖంబులను బంధ
మోక్షంబులను గల్పించుచుండుం గావున నీకు నమస్కరించుచున్న నన్ను నను
గ్రహింపుము శాపభయశంకితుండం గాను జగన్నాతవై ననిన్నుఁ బలికినదోషంబు
నకు శంకించు చున్నవాఁడ నని దండప్రణామంబు లాచరించి పార్వతీపరమేశ్వ
రులం బ్రసన్నులం జేసి తనవిమానం బెక్కి చనియె నప్పుడు పరమేశ్వరుండు
బ్రహ్మాదిదేవర్షిదైత్యదానవప్రముఖగణంబులు వినుచుండఁ బార్వతి కిట్లనియె
నీకు నిప్పుడు దృష్టం బయ్యెఁ గదా నారాయణదాసదాసానుచరులనిస్పృహా
భావంబు హరితుల్యార్థదర్శను లై నిస్పృహులు లైనభాగవతులకు స్వర్గాపవర్గ
నరకభేదభావంబులు లేవు ప్రాణులకు దేహసంయోగంబువలన నారాయణలీలం
జేసి యుండి ద్వంద్వాదిసుఖదుఃఖంబు లాత్మయందు నజ్ఞానంబున భేదంబు
సేయం బడియె నిట్టివిపర్యయంబు భగవంతుం డయినవాసుదేవునిభక్తి గల
వారిం జెందవు మటీయును. 498

ఉ. నేనుఁ గుమారనారదులు నీరజగర్భుఁడు దేవసంఘముల్
మానితయోగివర్యమునిమండల మిట్లగువార మందఱున్
దానవవిద్విడంశజనితంబుల మయ్యెఁ దదీయతత్త్వముం
గానఁగ నేర మీశు ఘనగర్వమునం దలపోసి చూచుచున్. 499

క. ఆతనికిం బ్రియుఁ డప్రియుఁ, డే లేఁజగున లేఁడు నిఖిల మెల్లను దా నై
భూతములకాత్మ యగుటయు, భూతప్రియుఁ డొక్కఁ డాదిపురుషుఁడు తన్వీ.

ఆ. అరయఁ జిత్రకేతుఁ డతిశాంతుఁ డతిలోక, సమ్ముఁడు విష్ణుభక్తిసంగతుండు
నితని నేమి సెప్ప నీశుండ నగునేను, నువిద యచ్యుతప్రియుండఁ జుమ్మి. 501

క. కావున భగవద్భక్తుల, భావమునను విస్మయంబు పని లేదు మహా
ధీవిభవశాంతచిత్తులు, పావనపరతత్త్వనిపుణభవ్యులు వారల్. 502

వ. అనిన విని యద్రినందన విస్మయంబు మాని శాంతచిత్త యయ్యె నట్లు పరమ
భాగవతుం డయినచిత్రకేతుం డద్దేవికిఁ బ్రతిశాపం బియ్య సమర్థుం డయ్యును
మరల శపింపక యతిశాంతరూపంబున శాపంబు శిరంబున ధరియించె నిట్టిసాధు
లక్షణంబులు నారాయణపరాయణు లయినవారలకుం గాక యొరులకుం గలుగ
నేర్చునే యట్లు శాపహతుం డయినచిత్రకేతుండు త్వష్ట సేయుయజ్ఞంబున
దక్షిణాగ్నియందు దానవయోనిం బుట్టి వృత్రాసురుం డన విఖ్యాతుం డయి
భగవద్జ్ఞానపరిణతుం డయ్యెం గావున. 503

సీ. నరనాథ యీవృత్రునకు రాక్షసాకృతి గలిగినయీపూర్వకారణంబు
చిరపుణ్యుఁ డయినట్టిచిత్రకేతుమహానుభావంబు భక్తితోఁ బరఁగ విన్న
చదివినవారికి సకలదుష్కర్మముల్ శిథిలంబు లై కడుఁ జెవరిపోవు
సకలవైభవములు సమకూరుఁ దనయంతఁ దొల్లాడుకోర్కలతోడఁ గూడి
ఆ. నిర్మలాత్ములగుచు నిత్యసత్యజ్ఞాన, నిరతు లగుచు విగతదురితు లగుచు
బంధుమిత్రపుత్రపౌత్రాదులను గూడి, యనుభవించుచుందు రధికసుఖము.

సవిత్రృవంశప్రవచనాదికథ

సీ. వినవయ్య నరనాథ విశదంబుగాఁ ద్వష్టృవంశంబు సెప్పితి వానివెనుక
సవిత్రుండు పృశ్నియు సావిత్రి వ్యాహృతి యనుభార్యలందు నింపారువేడ్క
నగ్నిహోత్రంబుల నరయంగఁ బశుసోమపంచయజ్ఞంబులఁ బరఁగఁ గనియె
భగుఁడు సిద్ధిక యనుభార్యకు మహిమానుభవుల విభవులఁ దాఁబడసె మువురఁ
ఆ. దనయ నొకతెఁ గాంచెఁ దదనంతరమున నా, తరళనేత్ర సద్వ్రితస్వధామ
పుణ్యశీల సుగుణపూరితచారిత్ర, యఖిలలోకపూజ్య యాశిషాఖ్య. 505

వ. మఱియు ధాతకుఁ గలకుహూసినీవాలీరాకానుమతు లనియెడునలువురుభార్య
లలోఁ గుహూదేవి సాయ మనుసుతునిం గాంచె సినీవాలి దర్శాఖ్యునిం బడసె
రాక ప్రాతరాఖ్యునిఁ గాంచె ననుమతి పూర్ణిమాఖ్యునిఁ గనె విధాత క్రియ
యనుభార్యయందు నగ్నిపురీష్యాదులంగనియె వరుణునకుఁ జర్షణి యనుభార్య
యందుఁ బూర్వకాలంబున బ్రహ్మపుత్రుం డయినభృగువును వల్మీకంబునం జని
యించినవాల్మీకియు నుదయించిరి మిత్రావరుణులకునూర్వసియందు శేతఉద్దమం
బైనదానిఁ గుంభంబునం బ్రవేశింపఁ జేయ నందు నగస్త్యుండును వసిష్ఠుండును
జనియించిరి ప్రత్యేకంబ మిత్రునకు రేవతియందు నుత్సర్గసంభవు లైనయరిష్ట
యుఁ బిప్పలుండును ననువారలు జనియించిరి శక్రునకుఁ బౌలోమియందు జయం
తఋషభవిదుషు లన ముగ్గురు పుట్టిరి వామనుం డయినయురుక్రమదేవునకుఁ
గీర్తియనుభార్యయందు బృహచ్ఛ్లోకుండు పుట్టె నాబృహచ్ఛ్లోకునకు సౌభగా
దులు పుట్టిరి మఱియు మహానుభావుం డయినకశ్యపప్రజాపతికి నదితియందు
శ్రీమన్నారాయణుం డవతరించినప్రకారంబు వెనుక వివరించెద దితిసుతులైన

దైతేయులవంశంబుసెప్పెద నేదైతేయవంశంబునందైనను బ్రహ్లాదబలులు పరమ భాగవతులై దైత్యదానవవందితులై వెలసిరి దితికొడుకులు హిరణ్యకశిపు హిరణ్యాక్షులు లనఁ బ్రసిద్ధినొంది రందు హిరణ్యకశిపునకు జంభాసురతనయయైన దత్తకుఁ బ్రహ్లాదానుహ్లాదసంహ్లాదహ్లాదులనునలుగురుగొడుకులును సింహికయను కన్యకయు జన్మించి రాసింహికకు రాహువు జనియించె నా రాహువుశిరం బమృత పానంబు సేయ హరి దనచక్రంబునం ద్రుంచె సంహ్లాదునకు గతి యనుభార్య యందుఁ బంచజనుండు పుట్టె హ్లాదునకు దమని యనుభార్యయందు వాతాపిల్వ లులు పుట్టిరి వారల నగస్త్యుండు భక్షించె ననుహ్లాదునకు సూర్మ్యయనుభార్య యందు బాష్కలమహిషులు గలిగిరి ప్రహ్లాదునకు దేవి యను భార్యయందు విరోచనుండు పుట్టె నతనికి బలి జన్మించె నాబలికి నశన యనుభార్యయందు బా ణుండు జ్యేష్ఠుండు గా నూర్వురు గొడుకులు పుట్టి రాబలీప్రభావంబు వెనుక వివరించెద బాణాసురుండు పరమేశ్వరు నారాధించి ప్రమథగణంబులకు ము ఖ్యం డయ్యె మఱియు నాదితిసగోత్రానంబు లగుమరుత్తు లేకోనపంచాశత్సంఖ్య గలవార లందఱు ననపత్యు లై యింద్రునితోఁ గూడి దేవత్వంబు నొంది రనిన విని పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రున కి ట్లనియె. 506

ఆ. ఏమికారణమున నింద్రునికిని మరు, చ్చయము లాప్తు లగుచు శాంతి నొంది
రరయఁ దత్సమానులగుచు వర్తించిరి, దీని వినఁగ వలయుఁ దెలుపవయ్య. 507

వ. అనిన శుకుం డి ట్లనియె. 508

సీ. నరనాథ వినుతనందను లందఱు నమరేంద్రుచే హతులగుచు నుండఁ
గోపశోకంబులఁ గ్రుళ్లుచుఁ దనలోన మండుచు దితి చాల మఱుఁగఁ దొడఁగె
భ్రాతృహంతకుఁ డతిపాతకుం డీయింద్రుఁ జంపక నాకేల సొంపు గలుగు
వీని భస్మము సేయువానిఁ గా నొకసుతుఁ బడసెద ననిచాల భర్తఁ గోరి

ఆ. ప్రియముసేయఁ దొడఁగెఁ బెక్కుభావంబుల, భాషణముల నధికపోషణముల
భక్తియుక్తిచేతఁ బరిచర్యగతిచేత, సుతులచేత నతులరతులచేత. 509

చ. కలికికటాక్షవీక్షణవికారములన్ హృదయానురాగసం
కలితవిశేషవాగ్ఝరగర్జనలన్ లలితాననేందుమం
డలపరిశోభితావృతవిడంబితసస్మితసుప్రసన్నతా
ఫలరుచిరప్రదానముల భామిని భర్తమనంబు లోఁగొనెన్. 510

తే. అఖిలమోహంగినకశ్యపునంతవాని, హితవు తలకెక్కరతులసంగతులచేత
నవశుఁ గావించె వ్రేల్మిడి నబ్జవదన, పతుల భ్రమియింప నేరనిసతులు గలరె.

క. ఏతలఁ పెఱుఁగక నిలిచిన, భూతంబులఁ జూచి ధాత పురుషులమనముల్
భీతి గొలుపంగ యువతి, వ్రాతంబు సృజించెఁ బతులు వారలకరుదే. 512

వ. ఇట్లు నిజసతిచేత·నుపలాలితుం డై కశ్యపప్రజాపతి యాసతికిం బరమప్రీతుండై

యిట్లనియె నోతన్వీ నీకుఁ బ్రసన్నుండనైతి వరంబు గోరు మిచ్చెద నాథుండు ప్రసన్నుం డైన స్త్రీలకుం గోరిక సంభవించుట కేమి కొఱంత సతికిం బతియె దైవంబు సర్వభూతంబులమానసంబులకు వాసుదేవుండె భర్త నామరూప వికల్పితు లైనసకలదేవతామూర్తులచేతను బురుషులచేతను భర్తృరూపధరుం డయిన భగవంతుండుఁ సేవింపంబడు చుండు విశేషించిస్త్రీలచేతఁ బతిరూపంబున భజియింపంబడుఁ గావునం బతివ్రత లైనసుందరులు శ్రేయస్కామలై యేక చిత్తంబున నాత్తేశ్వరుం డయిన యప్పరమేశ్వరుని భర్తృభావంబున సేవించు చుండుదు రేనును నీ కీభావంబున వరదుఁడ నైతి దుశ్శీల లయినవనితలకుం బొందరానివరంబు నీ కిచ్చెద వేఁడు మనిన నాకశ్యపుసకు దితి యిట్లనియె.

ఆ. వరము గోర నాకు వరదుండవేనిని, నింద్రుఁ ద్రుంచునట్టియిద్ధబలుని
నమిత తేజుఁ దనయు నమరత్వసంప్రాప్తు, నెందుఁ జెడనివాని నిమ్ము నాఁక. 514

వ. అనవుడు. 515

క. ఉట్టిపడునట్టివర మీ, కట్టిఁడి న న్నెట్టు వేఁడెఁ గటకట యనుచున్
మిట్టిపడి యతఁడు మదిలోఁ, బుట్టినతల్లడముతోడఁ బొక్కుచు నుండెన్. 516

చ. ప్రకృతిని గర్భశోమున బద్ధుఁడ నైతిఁ గ దయ్య నేఁడు నే
వికటసతీస్వభావమున వేదుఱుగొల్పినమాయ నింద్రియా
ధికమతి యైనవాఁడు దన తెంపునఁ జిత్తము వెచ్చపెట్టి పా
తకములఁ గూల కున్నె నను దైవము నవ్వదె లోలితాత్మునిన్. 517

సీ. ఖండశర్కరతోడఁ గలహించుపలుకులుఁ బద్మవిలాస మేర్పఱచుమోమునుఁ
దుహినాంశుకళలతోఁదులదూఁగుచెయ్యిఱుఁ జెమటిఁగ్రొన్నెత్తురు సేయుమేను
నిలువెల్లఁ గరఁగించునేర్పులయింపులుఁ బువ్వుల కరుదైనప్రోది నేఁత
తమకంబు రెట్టించుతరితీపుతలఁపులు నెనసినమదిలోనియిచ్చగింత

ఆ. గలిగి కఱవ నున్న కాలాహిపోలికిఁ, జెలఁగు చున్నసతులచిత్తవృత్తిఁ
దెలియవశమె యెంతధృతి గలవారికి, నాక కాదు నిఖిలలోకములకు. 518

ఆ. కోరి సతుల కెల్లఁ గూర్చువా రెవ్వరు, పతుల నైన సుతుల హితుల నైన
బలిమిఁ జేసి యైనఁ బరహస్తమున నైన, హింస పఱతు రాత్మహితముఁ గొఱకు.

వ. అని చింతించి దీనికి నేమని ప్రతివాక్యం బిచ్చువాఁడ మద్వచనం బెందునమో ఘంబు త్రిలోకపరిపాలనశీలుం డయినభిదురపాణి వధార్హుండె యేను దీనికి నైనది యొకటి గల్పించెద నని దితిం జూచి యో తనుమధ్య నీకు నట్ల దేవ బాంధవుం డయినయింద్రహంత యగుపుత్రుండు గలిగెడు నొక్కసంవత్సరంబు వ్రతంబునం జరియింపుము దానిప్రకారం బెల్ల నేను జెప్పెద వినుమెల్లజీవుల వలన హింసాభావంబు లేక యతిధ్వనివాక్యంబు లుడిగి కోపంబు మాని యనృతంబులు వలుకక నఖరోమచ్ఛేదనంబు సేయక యస్థికపాలాదు లైనయమం

గళంబుల సంటగ నదీతటాకాదులన కాని ఘటోదకకూపోదకంబుల స్నా
నంబు సేయక దుర్జనసంభాషణంబు వర్జించి కట్టినతోకను ముడిచినపువ్వులను
గ్రహ్మణి ధరియింపక భోజనంబులయందు నుచ్ఛిష్టాన్నంబును జండికానివేదితా
న్నంబును గేశకునక మార్జారకంక క్రిమిపీలికాదివిదూషితాన్నంబును సామి
షాన్నంబును వృషలాహృతాన్నంబును ననునీపంచవిధనిషిద్ధాన్నంబులువర్జించి
దోయిట నీళ్లుద్రావక సంధ్యాకాలంబుల ముక్తకేశి గాక మితభాషిణి యై
యలంకారవిహీనగాక వెలుపలం దిరుగక పాదప్రక్షాళనంబు సేసికొనికానిశయ
నింపక యార్ద్రపాదయై పవ్వళింపక పశ్చిమశిరస్కయయ్యును నగ్నయయ్యును
సంధ్యాకాలంబుల నిద్రింపక నిత్యంబును ధౌతవస్త్రంబులు గట్టి శుచియై సర్వ
మంగళసంయుక్తయైప్రాతఃకాలంబునఁ దూర్పు మొగం బై లక్ష్మీనారాయణుల
నారాధించి యావాహనార్ఘ్యపాద్యోపస్పర్శనవాస ఉపవీతభూషణపుష్పధూప
దీపోపచారాద్యుపచారంబుల నర్చించి హవిశ్శేషంబు ద్వాదశాహుతులవేల్పించి
ప్రణామంబు లాచరించి భగవన్మంత్రంబును దశవారంబు లనుసంధించిస్తోత్రం
బు సేసి గంధపుష్పాక్షతంబుల ముత్తైదువులం బూజించి పతిని సేవించి పుత్రం
గుఱిగతుం గా భావించి యివ్విధంబున మార్గశీర్ష శుద్ధప్రతిపదారంభంబుగా
నొక్కసంవత్సరంబు సలిపి యాద్వాదశమాసాంత్యదివసంబున విధ్యుక్తంబుగా
నుద్యాపనంబు సేయ వలయు నీ వీపుంసవనం బనియెడివ్రతంబు ద్వాదశమాస
పర్యంతం బేమఱక సల్పిన నీవు గోరినకుమారుండు గలిగెడు మనిన సేవించుచు
వ్రతంబుతోడనె గర్భంబు ధరియించి వ్రతంబు సలుపుచు నుండ నింద్రుండు
మాత్రభిప్రాయం బెఱింగి యాయమ్మ నహారహంబును రహస్యంబున సేవించుచు
వ్రతంబునకుం దగినపుష్పఫలసమిత్కుశపత్రాంకురంబులు మొద లయినవస్తు
వితతిం ద్రికాలంబులం దెచ్చి యిచ్చుచుఁ బుండరీకంబు హరిణికిం బొంచియున్న
భంగి నాయమ్మవ్రతభంగంబునకై కాచి శుశ్రూష సేయుచు నాయమ్మధరియించిన
తేజోవిశేషంబునకు బెగ్గలించుచుఁ గృశించుచు నుండె నంత నొక్కనాఁడు.

సీ. వామాక్షి యనుదినవ్రతధారణోన్నతపరిచర్యవిధులచే బడలి యలసి
యొంటి సంధ్యావేళ నుచ్ఛిష్టయై పదప్రక్షాళనాదులఁ బాసి మఱచి
తనకర్మమోహంబు దవిలి నిద్రింపంగ నింద్రుండు సయ్యన నెడరు గాంచి
యోగమాయాబలోద్యుక్తుఁ డై యాయింతియుదరంబుఁ జొరఁబడి యుగ్రుఁ

తే. దివిరి చేదీప్యమాన మై తేజరిల్లు [డగుచు
నర్భకుని వజ్రధారల నడిచె నేడు
దునుకలుగ వాఁడు దునిసియుఁ దునుక దునుక
చెడక యొక్కొక్కబాలుఁ డై చెలఁగు చున్న. 521

క. వా రేడ్వురగుచుఁ గుయ్యిడ,నోరి యఱవ కనుచుఁ ద్రుంచె నొక్కొక్కనినా

శూరుం డేడ్గురఁ దునుకలు, గా రయమున వారు సెడక ఖండితు లయ్యున్.

క. ఖండము లన్నియు నందఱుఁ
జండాంశుసమప్రకాశశాశ్వతు లగుచున్
మొండుకొని నిల్చి యని రా
ఖండలునకుఁ గరుణ వుట్టుగతి మతిఁ దోఁపన్. 523

వ. అందఱు ముకుళితకరకమలు లై నీకుం దోడంబుట్టువులము మమ్ము హింసింపం బనిలేదు నీకుం బారిషదుల మై మరుద్గణముల మై నిన్ను సేవించెదము మమ్ము రక్షింపు మనిన నారాయణప్రసాదంబునం జెడనిమరుద్గణంబులపలుకులకుం గృపాళుండై యింద్రుండు వారల సహోదరులంగాఁ గైకొని మఱి హింసింపక మానె నశ్వత్థామశరాగ్నివలన నారాయణకీర్తుండ వయిననీవునుంబోలెఁ గులశథారల శకలంబు లయినకుమారుం డన్నిరూపంబు లై సంవత్సరంబునకు నొక్కింత కడమగా హరిం బూజించినవాకు గావున నింద్రుతోడం గూడ నేకోనపంచాశద్దేవత లయినమరుద్గణంబులు దితిగర్భంబు వెలువడి రంత దితి మేల్కాంచి యనలప్రకాశులై యింద్రుతోడం గూడి వెలుంగు చున్నకుమారులం జూచి సంతోషింపక యింద్రుం జూచి నీకు మృత్యురూపం బయినపుత్రుం గోరి దుస్తరం బయినవ్రతంబు సలిపితి సంకల్పించినపుత్రుం డొక్కరుం డీసప్తసప్తసంఖ్య గల కుమారు లగుట కేమికతంబు నీ వెఱింగినభంగిన తథ్యంబు వలుకు మనిన నింద్రుం డిట్లనియెఁ దల్లీ భవదభ్యర్థితంబుఁ జింతించి సమయవిచ్ఛేదనంబున గర్భంబుఁ జొచ్చి పాపచిత్తుఁడ నై వజ్రధారల గర్భంబు విదళనంబు నేసిన నాశకలంబులు సెడక మహాశ్చర్యంబుగా నివ్విధంబునం గుమారు లైరి మహాపురుషపూజాసంసిద్ధి కార్యానుషంగి గా కుండునే భగవదారాధనంబు గోరికలఁ బాపియెవ్వరు గావింతురు వారిహపరంబుల సర్వార్థకుశలు లగుదు రమ్మహాపురుషవ్రతసముత్పన్న తేజంబు నడంప నెవ్వం డోపుఁ గావున దుర్మదంబున బాలిశస్వభావుండనై దోషంబు నేసినన్నాదౌర్జన్యకర్మంబు సహింపఁ దల్లికన్న నెవ్వరు సమర్థులు పాపాత్ముండ నగునన్నుం గావుము నేను వీరలతోడివాఁడ నని నిష్కపటంబుగాఁ బ్రార్థించిన నద్దేవి యట్ల కాక యని శాంతచిత్త యయ్యె నింద్రుండును వారలం గూడి త్రిదివంబునకుం బోయి సోమపానహవిర్భాగంబులు వారలకుం బంచి పెట్టి కూడి సుఖం బుండె నని చెప్పి పరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుండు వెండియు నిట్లనియె. 524

క. హరి వరదుఁ డయినవ్రత మఁట, హరియంశజు లగుచు నెగడునమరులజన్మ
స్మరణం బఁట పఠియించిన, నరయఁగ నురుదీర్ఘపాపహర మగు టరుదే 525

వ. అనివిష్ణుకథాశ్రవణకుతూహలాయమానమానసుం డైనశౌనకాదిమహాముఁనులకు సూతుండు సెప్పెనని శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రునకుఁ జెప్పెననుటయు.

క. రాజీవరాజపూజ్య, శ్రీజితగోపీకటాక్షసేవాంతరవి
భ్రాజితమూర్తి మదోద్ధత, రాజకులోత్పాద రామరాజాఖ్యనిధీ. 527

తరలము. మురవిదారణ ముఖ్యకారణ మూలతత్త్వవిచారణా
దురితతారణ దుఃఖవారణ దుర్మదాసురమారణా
గిరివిహారణ కీర్తిపూరణ కీర్తనీయమహారణా
ధరణిధారణ ధర్మతారణ తాపసస్తుతిపారణా. 528

తోటకము. కరుణాకర శ్రీకర కంబుకరా, శరణాగతసంగతజాడ్యహరా
పరిరక్షితశిక్షితభక్తమురా, కరిరాజశుభప్రద కాంతిధరా. 529

గద్యము. ఇది శ్రీసకలసుకవిజనమిత్ర శ్రీవత్సగోత్రపవిత్ర కసువయామాత్యపుత్ర బుధజనప్రసంగానుషంగ సింగయనామధేయ ప్రణీతం బైన శ్రీమహాభాగవత పురాణంబునందు నజామిళోపాఖ్యానంబును ప్రచేతసులఁ జంద్రుం డామంత్ర ణంబు సేయుటయు దక్షోత్పత్తియుఁ బ్రజాసర్గంబును దక్షుండు శ్రీహరింగూర్చి తపంబునేయుటయు నతనికినప్పరమేశ్వరుండు ప్రత్యక్షం బగుటయు హర్యశ్వ శబళాశ్వులజన్మంబును వారలకు నారదుండు బోధించుటయు నారదువచనప్ర కారంబున వారు మోక్షంబునొందుటయుఁ దదవృత్తాంతంబు నారదువలన విని దక్షుండు దుఃఖాక్రాంతుం డగుటయుఁ బదనంతరంబ బ్రహ్మవరంబున దక్షుండు శబళాశ్వసంజ్ఞుల సహస్రసంఖ్యాకు లగుపుత్రులం గాంచుటయును సృష్టినిర్మా ణేచ్ఛానిమిత్తంబున దక్షుపంపున వార లగ్రజన్ములు సిద్ధింబొందినతీర్థరాజం బైన నారాయణసరస్సునకుం జనుటయు వారికి నారదభగవంతుండు బ్రహ్మజ్ఞానంబు నుపదేశించుటయు వారు పూర్వజు లేగినప్రకారంబున మోక్షంబు నొందు టయుఁ దదవృత్తాంతంబును దక్షుండు దివ్యజ్ఞానంబున నెఱింగి నారదోపదిష్టం బని తెలిసి నారదునిశపియించుటయు నారదుండు దక్షుశాపంబు ప్రతిగ్రహించు టయు దక్షునకు మరల బ్రహ్మవరంబున సృష్టివిస్తారంబుగొఱకుఁ గూఁతు లఱు వంద్రు జనియించుటయు నందుఁ గశ్యపునకు నిచ్చినపదుమువ్వురవలన సకల లోకంబులు నిండుటయు దేవాసుర నర తిర్యగ్జాతి మృగ ఖగాదులజన్మంబులును దేవేంద్రతిరస్కారంబున బృహస్పతి యథాత్మమాయచేతం గాన రాకుండు టయుఁ దదవృత్తాంతంబు రాక్షసులు విని శుక్రోపదిష్టు లై దేవతలపై నెత్తి వచ్చుటయు దేవాసురయుద్ధంబును నాచార్యతిరస్కారంబున దివిజరాజపలాయ నంబును బలాయమాను లైన దేవతలు బ్రహ్మసన్నిధికిం జనుటయును బ్రహ్మ వాక్యంబునఁ ద్వష్ట్రకుమారుం డయినవిశ్వరూపు నాచార్యునిం గా దేవతలు వరించుటయును విశ్వరూపుప్రసాదంబున నింద్రుండు నారాయణవర్మం బను మంత్రకవచంబు ధరియించి రాక్షసుల జయించుటయుఁ బరోక్షంబున రాక్ష సులకు ననుకూలుం డయినవిశ్వరూపు నింద్రుండు వధించుటయు విశ్వరూప

వధానంతరంబున నింద్రునకు బ్రహ్మహత్య సంప్రాప్తం బయిన నింద్రుండు స్త్రీభూ
జలద్రుమంబులయందుఁ బంచి పెట్టుటయు విశ్వరూపుండు హతుం డగుటకుఁ
ద్వష్ట కోపించి యింద్రవధార్థంబు మారణహోమంబు సేయ వృత్రాసురుండు
జనించుటయు వృత్రాసురయుద్ధంబునఁ బరాజితు లై యింద్రసహితు లయిన
దేవతలు శ్వేతద్వీపంబునకుం జనుటయు నందు శ్రీహరి ప్రసన్నుం డయి
దధీచివలన భిదురంబు గైకొన నుపదేశించుటయు నింద్రుండు వజ్రాయుధంబున
వృత్రుని సంహరించుటయు నింద్రుండు బ్రహ్మహత్యాపీడితుం డయి మానస
సరస్సు ప్రవేశించుటయును నహుషుండు శతాశ్వమేధంబులం జేసి యింద్రాధి
పత్యంబు వడయుటయు నహుషుం డగస్త్యశాపంబున సురరాజ్యచ్యుతుం డై
యజగరయోనిం బుట్టుటయు నింద్రాగమనంబును నశ్వమేధంబును నింద్రుండు
మరలఁ ద్రిలోకాధిపత్యంబు వడయుటయును జిత్రకేతూపాఖ్యానంబును
మరుద్గణంబులజన్మప్రకారంబును ననుకథలు గలషష్ఠస్కంధము.

శ్రీకృష్ణాయ నమః.



శ్రీమదాంధ్ర భాగవతము.

స ప్త మ స్క ం ధ ము

మద్విఖ్యాతిలతా
క్రామితరోదోంతరాళ కమనీయమహా
జీమూతతులితదేహా
శ్యామలరుచిజాల రామచంద్రనృపాలా. 1

వ. మహనీయగుణగరిష్ఠు లగునమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీ
సమేతుం డయినసూతుం డిట్లనియె నట్లు ప్రాయోపవిష్టుం డయినపరీక్షిన్న రేం
ద్రుండు శుకయోగీంద్ర నవలోకించి. 2

నారాయణునివైషమ్యాభావమును దెలుపుట

సీ. సర్వభూతములకు సముఁడు నెచ్చెలి ప్రియుం డైనవైకుంఠుఁ డనంతుఁ డాద్యుఁ
డింద్రునికొఱకు దైత్యేంద్రుల నేటికి విషమునికైవడి వెదకి చంపె
నసురులఁ జంపంగ నమరులచేఁ దన కయ్యెడిలాభ మెంతైనఁ గలదె
నిర్వాణనాథుండు నిర్గుణుం డగుతన కసురులవలనిభయంబుఁ బగయుఁ
ఆ. గలుగనేర దట్టిఘనుఁడు దైత్యులఁ జంపి,సురలఁ గాచుచునికి చోద్య మనుచు
సంశయంబు నాకు జనియించె మునినాథ,ప్రజ్ఞ మెఱసి తెలియఁ బలుకవయ్య. 3

వ. అనిన శుకుం డిట్లనియె. 4

శా. నీసంప్రశ్నము వర్ణనీయము గదా నిక్కంబు రాజేంద్ర ల
క్ష్మీసంభావ్యనిసచ్చరిత్రము మహాచిత్రంబు చింతింపఁ ద
ద్దాసాఖ్యానము లొప్పు విష్ణుచరణధ్యానప్రధానంబు లై
శ్రీసంధానము లై మునీశ్వరవచోజేగీయమానంబు లై. 5

క. చిత్రంబులు త్రైలోక్యప,విత్రంబులు భవలతాలవిత్రంబులు స
న్మిత్రంబులు మునిజనవన, చైత్రంబులు విష్ణుదేవుచారిత్రంబుల్. 6

వ. నరేంద్రా కృష్ణద్వైపాయనునకు నమస్కరించి హరికథనంబులు సెప్పెద వినుము వ్యక్తుండు గాక గుణంబులు లేక ప్రకృతిం జెందక భవంబుల నొందక పర
మేశ్వరుండు దనమాయవలన నయినగుణంబుల నావేశించి బాధ్యబాధకత్వం

బుల నొందు నతండు గుణరహితుండు సత్త్వరజస్తమంబులు ప్రకృతిగుణంబు లాగుణంబులకు నొక్కొక్కకాలంబున హానివృద్ధులు గల వాయీశ్వరుండు సత్త్వంబున దేవఋషులను రజోగుణంబున నసురులను దమోగుణంబున యక్షరక్షోగణంబులను విభజించె సూర్యుండు పెక్కెడలం గానంబడియు నొక్కరుం డయినతెఱంగునఁ దద్విభుండును సర్వగతుం డయ్యును భిన్నుండు గాఁడు తత్త్వవిదు లయినపెద్దలు దమలోనం బరమాత్మస్వరూపంబున నున్న యీశ్వరు నవ్విధంబున నెఱుంగుదురు జీవాత్మకుఁ బరుం డైనసర్వాత్మయుండు దనయాయచేత విశ్వంబు సృజియింపం గోరి రజంబును గ్రీడింపం గోరి సత్త్వం బును నిద్రింపం గోరి తమంబును నుత్పాదించి చర మైనకాలంబును సృజియించు నాకాలంబున సర్వదర్శనుం డయినయీశ్వరుండును గాలాహ్వాయుండును నై హరి సత్త్వగుణం బయినదేవానీకంబునకు వృద్ధియు రజస్తమోగుణు లయిన రాక్షసులకు హానియుం జేయు చుండు. 7

క. జననాయక యీయర్థము, ఘనయశుఁ డగుధర్మజునకుఁ గ్రతుకాలమునన్
ముని నారదుండు సెప్పెను, వినిపించెద వినుము చెవులు విమలత నొందన్. 8

వ. మున్ను ధర్మరాజు సేయురాజసూయయాగంబున బాలుం డైనశిశుపాలుండు హరిని నిందించి నిశితనిర్వక్రచక్రధారాదళితమస్తకుం డయి తేజోరూపంబున వచ్చి హరిదేహంబు సొచ్చినం జూచి వెఱఁగుపడి ధర్మజుండు సభలో నున్న నారదునిం జూచి యి ట్లనియె. 9

ఆ. ఎట్టివారికైన నేకాంతులకు నైన, వచ్చి చొరఁగ రానివాసుదేవు
తత్త్వమందుఁ జేదిధరణీశుఁ డహితుఁ డై, యెట్లు సొచ్చె మునివరేణ్య నేఁడు. 10

ఉ. వేనుఁడు మాధవుం దెగడి విప్రులు దిట్టిన భగ్నుఁ డై తమో
లీనుఁడు గాఁడె తొల్లి మదలిప్తుఁడు చైద్యుఁడు పిన్ననాఁటనుం
డేనిని మాధవున్ విన సహింపఁడు భక్తివహింపఁ డట్టివాఁ
డేనిబిడప్రభావమున నీపరమేశ్వరునందుఁ జొచ్చెనో. 11

మ హరి సాధింతు హరిన్ గ్రసింతు హరిఁ బ్రాణాంతంబు నొందింతుఁ దా
హరికిన్ వైరి నటంచు వీఁడు పటురోషాయత్తుఁ డై యెప్పుడుం
దిరుగుం బ్రవ్వదు నోరు వ్రీలి పడ దాదేహంబు దాహంబుతో
నరకప్రాప్తియు నొందఁ డేక్రియ జగన్నాథుం బ్రవేశించెనో. 12

వ. అదియునుంగాక దంతవక్త్రుండును వీఁడును నిరంతరంబు గోవిందునింద సేయు దురు నిఖిలజనులు సందర్శింప నేఁడు వీనికి విష్ణుసాయుజ్యంబు గలుగుట కేమి హేతువు వినిపింపుము పవనచలితదీపశిఖయునుంబోలె నాహృదయంబు సంచ లించు చున్న దనిన ధర్మనందనునకు నారదుం డి ట్లనియె దూషణభూషణతిర స్కారంబులు శరీరంబునకుం గాని పరమాత్మకు లేవు శరీరాభిమానంబునం జేసి

దండవాక్పారుష్యంబులు హింస యై తోఁచుతెఱంగున నేను నాయది యని యెడు వైషమ్యంబును భూతంబులకు శరీరంబునంద సంభవించు నభిమానంబు బంధంబు నిరభిమానుం డై వధించినను వధంబు గాదు కర్తృత్వ మొల్లని వానికి హింసయు సిద్ధింపదు సర్వభూతాత్మకుం డైనయీశ్వరునికి వైషమ్యంబు లేదు గావున. 13

ఆ. అలుక నైనఁ జెలిమి నైనఁ గామంబున,నైన బాంధవమున నైన భీతి
నైనఁ దగిలి తలఁప నఖిలాత్ముఁ డగుహరిఁ, జేర వచ్చు వేఱు సేయఁ డతఁడు.

ఈ. నైవైరానుబంధనంబునఁ, జేరినచందమున విష్ణుఁ జిరతరభక్తిం
జేరఁగ రా దని తోఁచును, నారాయణభక్తియుక్తి నాచిత్తమునన్. 15

క. కీటకముఁ దెచ్చి భ్రమరము, పాటవమున బంభ్రమింప బ్రాంతం బై త
త్కీటకము భ్రమరరూపముఁ, బాటించి వహించుఁ గాదె భయయోగమునన్.

వ. ఇవ్విధంబున. 17

శా. కామోత్కంఠత గోపికల్ భయమునం గంసుండు వైరక్రియా
సామగ్రిన్ శిశుపాలముఖ్యనృపతుల్ సంబంధు లై వృష్ణులుం
బ్రేమన్ మీరలు భక్తి నేము నిడె చక్రిం గంటి మె ట్లైన ను
ద్దామధ్యానగరిష్ఠుఁ డైన హరిఁ జెందన్ వచ్చు ధాత్రీశ్వరా. 18

శ్రీహరిద్వారపాలకులకు సనకాదులవలన శాపంబు గల్గుట

వ. మఱియుం బెక్కండ్రు కామద్వేషభయస్నేహనేవాతిరేకంబులఁ జిత్తంబు హరి పరాయత్తంబుగాఁ జేసి తద్గతిం జెంది హరి నుద్దేశించి క్రోధాదు లైనయేనింటి లోపల నొక్కటి యైన వెన్నునికి లేనినిమిత్తంబున నతండు వ్యర్థుం డయ్యె మీ తల్లి చెలియలికొడుకు లయినశిశుపాలదంతవక్త్రులు దొల్లి విష్ణుమందిరద్వార పాలకులు విప్రశాపంబునఁ బదభ్రష్టు లై భూతలంబునఁ జన్మించి రనిన విని యుధిష్ఠిరుండు నారదున కిట్లనియె. 19

మ. అలుగం గారణ మేమి విప్రులకు మున్నావిప్రి లెవ్వారు ని
శ్చలు లేకాంతులు నిర్జితేంద్రియులు నిస్సంసారు లీశానువ
ర్తులు వైకుంఠపురీనివాసు లన వింఁతఁ వారి కెబ్భంగి నీ
ఖలజన్మంబులు వచ్చె నారద వినం గౌతూహలం బయ్యెడిన్. 20

వ. అనిన నారదుం డిట్లనియె నొక్కనాఁడు బ్రహ్మమానసపుత్రు లైనసనకసనంద నాదులు దైవయోగంబున భువనత్రయంబునందును సంచరించుచునై దాఱేండ్ల ప్రాయంపుబాలకులభావంబున దిగంబరు లయి హరిమందిరంబునకు వచ్చి చొచ్చునెడ మొగసాల నున్నపురుషు లిరువురు వారలం జూచి. 21

క. డింభకుల నసర్గళవి, స్రంభకుల రమాధినాథసల్లాపసుధా
రంభకుల ముక్తమానస, దంభకులం జూడఁగ నీక తఱిమి రధీశా. 22

క. వారించినతమకంబున, వారించుక నిలువ లేక వడిఁ దిట్టిరి దౌ
వారికుల నసుర యోని న, వారితు లై పుట్టుఁ డనుచు వసుధాధీశా. 23

వ. మతీయు నా పిన్న పెద్దలు వారలం జూచి మీర లీయెడ నుండ నర్హులు గారు నారాయణచరణమూలంబు విడిచి రజస్తమోగుణు లైన రాక్షసయోనిం బుట్టుం డని శపియించిన వారు నాశాపవశంబునఁ బదభ్రష్టులై కూలుచు మొఱ లిడిన నమ్మహాత్ములు దయాళువు లై క్రమ్మఱం గరుణించి మూఁడుజన్మంబులకు వైరంబున భగవత్సన్నిధానంబు గలిగెడు మని నిర్దేశించి చని రివ్విధంబున శాపహతు లై హరిపార్శ్వచరు లైనపురుషు లిరువురు హిరణ్యకశిపు హిరణ్యాక్షు లన దితికి జన్మించి రందుఁ గనిష్ఠుం డైనహిరణ్యాక్షుని హరి వరాహ రూపంబున సంహరించె నగ్రజుం డయిన హిరణ్యకశిపుండు నరసింహమూర్తి యయినశ్రీహరిచేత విదళితుం డయ్యె నతనికొడుకు ప్రహ్లాదుండు దండ్రిచేత హింసితుం డయ్యెను నారాయణపరాయణుం డై శాశ్వతుం డయ్యె రెండవ భవంబునఁ గైకసి యనురాక్షసికి రావణకుంభకర్ణు లయి సంభవించిన విశ్వంభరుండు రఘుకులంబున రాఘవుం డయి యవతరించి వారల వధియించె నమ్మహాత్మునిపరాక్రమంబులు మార్కండేయఋషినలన నెఱింగెదవు తృతీయజన్మంబుల మీతల్లి చెలియలికి శిశుపాలదంతవక్త్రు లన నుద్భవించి. 24

శా. వక్రత్వం బెటు లేక పాయనిమహావైరంబుతో నిత్యజా
తక్రోధస్మరణంబులన్ విదళితోద్య త్పాపసంఘాతు లై
చక్రచ్ఛిన్నశిరస్కులై మునివచశ్శాపావధిప్రాప్తులై
చక్రిం జెందిరి వారు పార్శ్వచరు లై సారూప్యభావంబునన్. 25

వ. అనిన విని ధర్మనందనుం డి ట్లనియె. 26

క. బాలున్ హరిపదచింతా, శీలున్ సుగుణాలవాలు శ్రీమన్నేథా
జాలున్ సంతోషింపక, యేలా శిక్షించె రాక్షసేంద్రుం డనఘా 27

క. పరిభూతవ్యథనంబులు, నిరుపమసంసారజలధినిర్మథనంబుల్
నరకేసరికథనంబులు, పరిరక్షితదేవయక్షఫణిమిథునంబుల్. 28

వ. మునీంద్రా వినిపింపు మనిన నారదుం డి ట్లనియెఁ గమలోదరుచేతం దనసహోదరుండు హతుం డయ్యె ననివిని హిరణ్యకశిపుండు రోషశోకదందహ్యమానమానసుం డయి ఘూర్ణిల్లుచు నాభీలదావదహనజ్వాలాకరాళంబు లయిన విలోకనజాలంబుల గగనంబునం బొగ లెగయ నిరీక్షించుచుఁ దటిల్లతాంకురసంకాశధగద్ధగితదంతసందష్టదశనచ్ఛదుండును నదభ్రభయంకరభ్రుకుటితఫాలభాగుండును నిరంతరాక్రాంతదురంతవైరవేగుండును నై మహాప్రభాజాలజటాలం బగుశూలంబుఁ గేల నందుకొని సభామండపంబున నిలువంబడి త్రిమస్తక త్రిలోచన శకుని శంబర శతబాహు నముచి హయగ్రీవ పులోమ విప్ర

చిత్తిప్రముఖు లైనదైత్యదానవుల నాలోకించి యి ట్లనియె. 29

శా. నాకుం దమ్ముఁడు మీకు నెచ్చెలి రణన్యగ్రైకదక్షుండు బా
హాకుంఠీకృతదేవయక్షుఁడు హిరణ్యాక్షుండు వానిఁ బహా
సౌకర్యాంగము దాల్చి దానవవధూసౌకర్యముల్ నీఱు గా
వైకుంఠుండు వధించి పోయె నఁట యీవార్తాస్థితిఁ వింటిరే. 30

చ. వనముల నుండుఁ జొచ్చు మునివర్గములోపల ఘోణి గాఁడు సం
జనన మెఱుంగ రెవ్వరును జూడ యొకింతయు లేదు తన్ను డా
సిన మఱి డాయు వెంటఁ బడి చిక్కక చిక్కఁడు వీని నొక్కకీ
లున మన మెల్లఁ లోఁబడక లోఁబడఁ బట్టుకొనంగ వచ్చునే. 31

సీ. భుజశక్తి నాతోడఁ బోరాడ శంకించి మున్నీట మునిఁగిన మునుఁగుఁ గాక
యలయించి పెనఁగునాయచలసంభ్రమమున కెఱుఁగి వె న్నిచ్చిన నిచ్చుఁగాక
జగడంబు సైఁపక సౌకర్యకాంక్షి యై యిలక్రింద నీఁగిన నీఁగుఁ గాక
క్రోధించి యటు గాక కొంతపౌరుషమున హరిభంగి నడరిన నడరుఁ గాక

ఆ. కఠినశూలధారఁ గంఠంబు విదళించి, వానిశోణితమున వాఁడి మెఱసి
మత్సహోదరునకు మహిఁ దర్పణము సేసి, మెఱసి వత్తు మీకు మేలు దెత్తు. 32

క. ఖండితమూలద్రుమమున, నెండినవిటపములభంగి నితఁడు వడిన నా
ఖండలముఖ్యులు వడుదురు, భండనమున నితఁడు దమకుఁ బ్రాణము లగుటన్. 33

సీ. పొండు దానవులార భూసురక్షేత్రసంగత యైనభూమికి గములు గట్టి
మఖతపస్స్వాధ్యాయమౌనవ్రతస్థుల వెదకి ఖండింపుఁడు విష్ణుఁ డనఁగ
ననుఁ డొక్కఁడు లేఁడు యజ్ఞంబు వేదంబు నతఁడె భూదేవక్రియాదిమూల
మతఁడె దేవర్షిపిత్రాదిలోకములకు ధర్మాదులకు మహాధార మతఁడె

తే. యేస్థలంబుల గోభూసురేంద్రవేద, వర్ణధర్మాశ్రమంబులు వరుస నుండు
నాస్థలంబుల కెల్ల మీ రరిగి చెఱచి, దగ్ధములు సేసిరండు మీదర్ప మొప్ప. 34

వ. అని యిట్లు నిర్దేశించిన దివిజమర్దననిర్దేశంబులు శిరంబుల ధరియించి రక్క
సులు పెక్కండ్రు భూతలంబునకుం జని. 35

సీ. గ్రామ పుర క్షేత్ర ఖర్వట ఖేట ఘో షారామ నగ రాశ్రమాదికములు
గాలిచి కొలఁకులు గలఁచి ప్రాకారగోపురసేతువులు ద్రవ్వి పుణ్యభూజ
చయములు ఖండించి సౌధప్రపాగేహపర్ణశాలాదులు పాడు చేసి
సాధుగోబ్రాహ్మణసంఘంబులకు హింస గావించి వేదమార్గములు చెఱచి

ఆ. కుతల మెల్ల నిట్లు కోలాహలంబుగా, దైత్యు లాచరింప దల్లడిల్లి
నష్టమూర్తు లగుచు నాకలోకముమాసి, యడవులందుఁ జొచ్చి రమరవరులు. 36

వ. అంత హిరణ్యకశిపుండు మగిడితుండై మృతుండయినసోదరునకు సుదకప్రదా
నాదికార్యంబు లాచరించి యతనిబిడ్డల శకుని శంబర కాలనాభ మదోత్కట

ప్రముఖుల నూఱడించి వారలతల్లితోఁ గూడ హిరణ్యాక్షునిభార్యల నందఱ
రావించి తమతల్లి యైనదితి నవలోకించి యిట్లనియె. 37

శా. నీరాగారనివిష్టపాంథుల క్రియన్ నిక్కంబు సంసారసం
చారుల్ వత్తురు గూడి విత్తురు సదా సంగంబు లే దొక్కచో
శూరుల్ వోయెడిత్రోవఁ బోయెను భవత్సూనుండు దల్లీ మహా
శూరుం డాతఁడు తద్వియోగమునకున్ శోకింప నీ కేటికిన్. 38

సీ. సర్వజ్ఞుఁ డీశుండు సర్వాత్ముఁ డవ్యయుం డమలుండు సత్యుఁ డనంతుఁ డాద్యుఁ
డాత్మరూపంబున సర్వాంతమును దనమాయాప్రవర్తనమహిమవలన
గుణములఁ గల్పించి గుణసంగమంబున లింగశరీరంబు లీలఁ దాల్చి
కంపితజలములోఁ గదలెడిక్రియఁ దోఁచుపాదపంబులభంగి భ్రామ్యమాణ

ఆ. చక్షువుల ధరిత్రి చలిత యై కానంగఁ, బడినభంగి వికలభావరహితుఁ
డాత్మమయుఁడు కంపితాంతరంగంబునఁ, గదలినట్ల తోఁచుఁ గదలకుండు. 39

బాలవేషము దాల్చిన యముండు దెలిపెడు సుయజ్ఞోపాఖ్యానము

వ. అవ్వా యివ్విధంబున లక్షణవంతుండు గానియీశ్వరుండు లక్షితుం డై కర్మ
సంసరణంబున యోగవియోగంబుల నొందు సంభవవినాశశోకవివేకావివేక
చింతాస్మరణంబులు వివిధంబు లీయర్థంబునకుఁ బెద్దలు ప్రేతబంధుయమసంవాదం
బనునితిహాసంబు నుదాహరింతురు వినుండు చెప్పెద నుశీనరదేశంబునందు
సుయజ్ఞుం డనురాజు గలం డతండు శత్రువులచేత యుద్ధంబున నిహతుం డయి
యున్నయెడ. 40

సీ. చిరఁగినబహురత్నచిత్రవర్మముతోడ రాలినభూషణరాజితోడ
భీకరబాణనిర్భిన్నవక్షముతోడఁ దటుచుఁగాఁ జెడుశోణితంబుతోడ
నిమిషహీనం బైననేత్రయుగ్మముతోడ భూరజోయుతముఖాంబుజముతోడఁ
గీర్ణమై జారినకేశబంధముతోడ రయరోషదంష్ట్రాధరంబుతోడ

ఆ. దునిసి పడినదీర్ఘధోర్దండములతోడ, జీవరహితుఁ డగునుశీనరేంద్రు
జుట్టి బంధుజనులు సొరిది నుండఁగ భయా, క్రాంత లగుచు నతనికాంతలెల్ల.

శా. స్రస్తాకంపితకేశబంధములతో సంచిన్నహారాళితో
హస్తాబ్జంబులు సాఁచి మోఁదికొనుచున్ హా నాథ యంచున్ బవా
ప్రస్తావోక్తులతోడ నేడ్చిరి వగం బ్రాణేశుపాదాలపై
నస్తోక స్తనకుంకుమారుణవికీర్ణాస్రంబు వర్షించుచున్. 42

మ. అనఘా నిన్ను నుశీనరప్రజల కర్థానందసంధాయిఁగా
మును నిర్మించినబ్రహ్మ నిర్దయత నున్మూలించెనే వీరికిం
దనయశ్రేణికి మాకు దిక్కు గలదే ధాత్రీశ నీబోఁటికిం
జనునే పాసి చనంగ భ్రాతృజనులన్ సన్మిత్రులం బుత్రులన్. 43

మ. జనలోకేశ్వర నిన్నుఁ బాసిన నిమేషంబుల్ మహాబ్దంబు లై
చను లోకాంతరగామి వై మరల కీచందంబునఁ నీవు వో
యిన మే మెట్లు చరింతు మొల్లము గదా యీలోకవృత్తంబు నేఁ
డనలజ్వాలలఁ జొచ్చి వచ్చెదము నీయంఘ్రిద్వయిం జూడఁగన్. 41

వ. అని యిట్లు రాజభార్య లారాజశవంబు డగ్గఱి విలపింపం బ్రొద్దు గ్రుంకెడుసమ
యంబున వారలవిలాపంబులు విని బ్రాహ్మణబాలకుం డై యముండు సనుదెంచి
ప్రేతబంధువులం జూచి యిట్లనియె. 45

ఉ. మచ్చిగ వీరికెల్ల బహుమాత్రముఁ జోద్యము దేహి పుట్టుచుం
జచ్చుచు నుండఁ జూచెదరు చావక మానెడువారిభంగి నీ
చచ్చినవాని కేడ్చెదురు చావునకొల్లక డాఁగ వచ్చునే
యెచ్చటఁ బుట్టె నచ్చటికి నేఁగుట నైజము ప్రాణికోటికిన్. 46

క. జననీజనకులఁ బాసియు, ఘనవృక్షములబాధ వడక గడుఁ బిన్నల మై
మనియెద మెవ్వఁడు గర్భం, బున మును పోషించె వాఁడె పోషకుఁ డడవిన్.

క. ఎవ్వఁడు సృజించుఁ బ్రాణుల, నెవ్వఁడు రక్షించుఁ ద్రుంచు నెవ్వఁ డనంతుం
డెవ్వఁడు విభుఁ డెవ్వఁడు వాఁ, డివ్విధమున మనుచుఁ బెనుచు హేలారతుఁ డై.

ఆ. ధనము వీథిఁ బడిన దైవవశంబున, నుండుఁ బోవు మూల నున్న నైన
నడవి రక్ష లేనియబలుండు వర్థిల్లు, రక్షితుండు మందిరమునఁ జచ్చు.

క. కలుగును మతి లేకుండును, గలభూతము లెల్లఁ గాలకర్మవశము లై
నిలఁబడుఁ బ్రకృతిం దద్గుణ, కలితుఁడుగాఁ డాత్మమయుఁ డగమ్యుఁడు దలఁపన్.

సీ. పాంచభౌతిక మైనభవనంబు దేహంబు పురుషుండు దీనిలోఁ బూర్వకర్మ
వశమున నొకవేళ వర్తించు దీపించుఁ దజి యైన నొకవేళఁ దలఁగి పోవుఁ
జెడెనేని దేహంబు సెడుఁగాని పురుషుండు సెడఁ డాతనికి నింతసేటు లేదు
పురుషునికిని దేహపుంజంబునకు వేఱు గాని యేకత్వంబు గాన రాదు

ఆ. దారువుల వెలుంగుదహనునికైవడిఁ, గాయములఁ జరించుగాలిభంగి
నాళలీన మైననభముచాడ్పున వేఱు, దెలియవలయు దేహి దేహములకు. 51

వ. అని మతీయు ని ట్లనియె. 52

సీ. భూపాలకుఁడు నిద్రవోయెడి నొం డేమి విలపింప నేటికి వెల్లులార
యెవ్వఁడు భాషించు నెవ్వఁ డాకర్ణించు నట్టివాఁ డెన్నఁడో యరిగినాఁడు
ప్రాణభూతుం డైనపవనుఁ డాకర్ణింప భాషింప నేరఁడు ప్రాణిదేహ
ములకు వేఱై తాను ముఖ్యుఁడై యింద్రియవంతుఁడై జీవుండు వలనుమెఱయఁ

ఆ. బ్రాభవమున భూతపంచకేంద్రియమనో, లింగదేహములను లీలఁ గూడు
విడుచునన్యుఁ డొకఁడువిభుఁడు దీనికి మీరు,వొగుల నేల వగలఁ బొరల నేల.

క. ఎందాఁక నాత్మ దేహము; నొందెడు నందాఁకఁ గర్మయోగము లటపై

జెందవు మాయాయోగ, స్పందితు లై రిత్త జాలిఁ బడ నేమిటికిన్. 54

మ. చెలులుం దల్లులుఁ దండ్రు లాత్మజులు సంసేవ్యుల్ సతుల్ చారుని
ర్మలగేహాంబు లటంచుఁ గూర్తురు మహామాయాగుణభ్రాంతు లై
కలలోఁ దోఁచినయర్థముల్ నిజములే కర్తానుబంధంబులం
గలుగుఁ గ సంగము లేక మానుఁ బిదపం గర్తాంతకాలంబునన్. 55

వ. మఱియు మాయాగుణప్రపంచంబు నెఱింగెడుతత్త్వజ్ఞులు నిత్యానిత్యంబులం
గూర్చి సుఖదుఃఖంబులం జెంద రజ్ఞులు గొందఱు యోగవియోగంబులకు
సుఖదుఃఖంబుల నొందుదురు తొల్లి యొక్కమహాగహనంబున విహంగంబు
లకు నంతకభూతుం డైనయెఱుకు గలఁ డతం డొక్కనాఁడు ప్రభాతంబున
లేచి వాటం బైనవేఁటతమకంబున.

క. వల లురులు జిగురుఁగండెలుఁ,జలిదియుఁ జిక్కంబు ధనువు శరములు గొనుచుం
బులుఁగులఁ బట్టెడువేఁడుక, నలుకుడు వెడలంగఁ గదలి యడవికిఁ జనియెన్. 58

వ. ఇట్లడవికిం జని తత్పరిదేశంబునందు. 59

క. కట్టలుకఁ దడుకుచాటునఁ, బిట్టల నురిగోలఁ దిగిచి బిఱుసున తెక్కల్
వట్టి విఱిచి చిక్కములోఁ, బెట్టుచు విహరించె లోకభీకరలీలన్. 60

వ. మఱియు నానావిధంబు లగుశకుంతంబుల నంతంబు నొందించుచు సకలపక్షి
సంహారసంరబ్ధకుం డైనలుబ్ధకుండు దనముందటఁ గాలచోదితం బై సంచరించు
చున్నకులింగపక్షిమిథునంబు గనుంగొని యందుఁ గులింగి నురిం దిగిచి యొక్క
చిక్కంబులో వైచినం జూచి దుఃఖించి కులింగపక్షి యిట్లనియె. 61

చ. అడవుల మేఁత మేసి మన మన్యుల కెన్నఁడు నెగ్గు సేయ కి
క్కడ విహరింప నేఁడకట కట్టిఁడిబ్రహ్మ కిరాతుచేతిలోఁ
బడు మని వ్రాసెనే నుదుటఁ బాపపుదైవముకంటి కింతయొ
క్కుడుబరు వయ్యెనే బ్రదుకు గోమలి యే మన నేర్తుఁ జెల్లరే. 62

క. ఒకమాటు మనల నందఱిఁ, బ్రకటించి కిరాతువలలఁ బడఁ జేయక ని
న్నొకటిక వలఁ బడఁ జేసిన, వికటీకృతదక్షు మైనవిధి నే మందున్. 63

ఉ. తెక్కలు గావు పిల్లలకు తేపటనుండియు మేఁత గానమిం
కొక్కుచుఁ గూఁటిలో నెగసి పోవఁగ నేరవు మున్ను తల్లి యీ
దిక్కున నుండి వచ్చు నని త్రిప్పనిచూడ్కుల నిక్కి నిక్కి న
ల్దిక్కులుఁ జూచు చున్న వటదినత నెట్లు భరింతు నక్కటా. 64

వ. అని యివ్విథంబున. 65

క. కుంఠితనాదముతోడను, గంఠము శోషింప వగచుఖగమును హాననో
త్కంఠుం డైనకిరాతుఁ డ,కుంఠితగతి నేసె నొక్కకోలం గూలన్. 66

క. కాలము వచ్చిన శబరుని, కోలను ధరఁ గూలె ఖగము ఘోషముతోడం

గాలము డాసిన నేలం, గూలక పో వశమె యెట్టిగుణవంతులకున్. 66

ఉ. కావున మీఁటు చచ్చుతఱిఁ గానరు చచ్చి ధరిత్రిఁ బడ్డథా
త్రివిభుదేహాముం గదిసి దీనత నేడువ నేల పొండు చిం
తావతులార వత్సరశతంబుల కైన నిజేశుచక్రకిం
బోవుట దుర్లభంబు మృతిఁ బొందినవారలు చేర వత్తురే. 67

వ. అని యిట్లు కపటబాలకుండై క్రీడించు చున్న యమునియుపలాలనాలాపంబులు విని సుయజ్ఞునిబంధువు లెల్ల వెఱఁగుపడి సర్వప్రపంచంబు నిత్యంబు గాదనిత లంచి శోకింపక సుయజ్ఞునికి సాంపరాయికకృత్యంబులు సేసి చని రంత నంతకుం డంత ర్హితుం డయ్యె నని చెప్పి హిరణ్యకశిపుండు దనతల్లిని దమ్మునిభార్యలం జూచి యిట్లనియె. 68

క. పరు లెవ్వారు దా మెవ్వారు, పరికింపఁగ నేక మగుట భావింపరు త
త్పరమజ్ఞానము లేమిని, బరులును నే మనుచుఁ దోఁచుఁ బ్రాణుల కెల్లన్. 69

వ. అని తెలియం బలికిన హిరణ్యకశిపునివచనంబులు విని దితి కొడండ్రునుం దానును శోకంబు మాని తత్త్వవిలోకనంబు గలిగి లోకాంతరగతుం డైనకొడుకునకు వగవక చనియె నని చెప్పి నారదుండు ధర్మనందనున కిట్లనియె. 70

క. అజరామరభావంబును, ద్రిజగద్రాజ్యంబు నప్రతిద్వంద్వము దో
ర్విజితాఖిలళోత్రవమును, గజరిపుబలమును హిరణ్యకశిపుఁడు గోరున్. 71

వ. ఇట్లు గోరి మందరాచలద్రోణికిం జని యందుఁ గాలిపెనువ్రేల నేల నిలువంబడి యూర్ధ్వబాహుం డయి మిన్ను సూచుచు వాఁడిమయూఖంబులతోడి ప్రళయ కాలభానుండునుంబోలె దీర్ఘసటారుణప్రభాజాలంబులతోడ నెవ్వరికిం దేతి చూడ రాక పరమదారుణం బైనతపంబు సేయు చుండె నిర్జరులు నిజస్థానం బుల నుండి రంత. 72

మ. అదరెం గుంభిని పాత్ర యై కలఁగె నే డంభోనిధుల్ కూరకల్
పెదరెన్ సగ్రహసంఘ మై దిశలు విచ్ఛిన్నాంత మై మండెఁ బె
ల్లదరెన్ గుండెలు జంతుసంహతికి నుగ్రాచారద్రై త్యేంద్రమూ
ర్ధదిశోధ్మాతసధూమ హేతిపటలోదంచ త్తపోవహ్ని చేన్. 73

వ. ఇట్లు త్రైలోక్యసంతాపకరం బైనదైత్యరాజతపోవిజృంభణంబు సైరింపక నిలిం పులు నాకంబు విడిచి బ్రహ్మలోకంబునకుం జని లోకేశ్వరుం డయినబ్రహ్మకు వినతు లయి యి ట్లని విన్నవించిరి. 74

క. దితికొడుకుతపము వేఁడిమి, నతితప్తుల మైతి మింక నలజడి నమరా
వతి నుండ వెఱతు మెయ్యది, గత మాకును దేవదేవ కారుణ్యనిధీ. 75

కా. శంకాలేశము లేదు దేవ త్రిజగత్సంహారమున్ దేవతా
సంకోచంబును వేదశాస్త్రపదవీసంక్షేపమున్ లేక యే

వంక లేక నటంచు దుస్సహతపోవ్యాపృత్తి చిత్తంబులో
సంకల్పించె నిశాచరుండు ప్రతిసంస్కారంబు చింతింపవే. 76

శా. నీ వేరీతిఁ దపోబలంబున జగన్నిర్మాణముం జేసి యీ
దేవాధీశులకంచె నెక్కుడుసిరిం దీపించి తిబ్బంగిఁ దా
నీవిశ్వంబుఁ దపస్సమాధినుహిమ్మ హింసించి వే ఱొక్కవి
శ్వావిర్భావకరత్వశక్తి మదిలో నర్థించినాఁ డీశ్వరా. 77

వ. అదియునుంగాక కాలాత్మకు లగుజీవాత్మల కనిత్యత్వంబు గలుగుటంజేసి తపో
యోగసమాధిబలంబునం దనకు నిత్యత్వంబు సంపాదింతు నని తలంచినాఁ డని
మఱియు ని ట్లనిరి. 78

మ. భవదీయం బగునున్నతోన్నతమహాబ్రహ్మైకపీఠంబు సం
స్తవనీయం బగుభూతియుఁ విజయముఁ సౌఖ్యంబు సంతోషముఁ
భువనశ్రేణికి నిచ్చుదైత్యునితపస్సాఫల్యనివాఁచి యో
భువనాధీశ్వర కావవే భువనముల్ పూర్ణప్రసాదంబునన్. 79

బ్రహ్మదేవుండు హిరణ్యకశిపునకు వరంబు లిచ్చుట

వ. అని దేవతలు విన్నవించిన స్వయంభూతుండును భగవంతుండును నైననలు
మొగంబులవేల్పుప్రోడ భృగుపతిప్రాదులతోడ మందరపర్వతంబునకు వచ్చి
యందునియమయుక్తుండును బిపీలికావృతమేదోమాంసచర్మరక్తుండును వల్మీక
తృణవేణుపటలపరిచ్ఛన్నుండును మహాతపఃప్రభావసంపన్నుండును నై నీరం
ధ్రనిబిడనీరదనికరనివిష్టనీరజబంధుండునుంబోలె నివసించియున్న నిర్జరారాతిం
జూచి వెఱఁగుపడి నగుచు ని ట్లనియె. 80

మత్తకోకిలము. ఓసురారికులేంద్ర నీక్రియ నుగ్రమైనతపంబు మ్రొ
చేసి చూపినవారు లే రిఁకఁ జేయువారును లేరు నే
నీసమాధికి మెచ్చితిఁ విను నీయభీష్టము లిత్తు నా
యీపు మేటికి లెమ్ము లెమ్ము మహత్త కోరుము కోరికల్. 81

శా. దంశవ్రాతములుం బిపీలికలు మేదఃక్రవ్యరక్తంబులఁ
సంశీర్ణంబులు సేసి పట్టి తినఁగా శేషాస్థివశిష్టుండ వై
వంశచ్ఛన్నతృణావళీయుతమహావల్మీకమం దింద్రియ
భ్రంశం బింతయు లేక నీకు నిలువం బ్రాణంబు లె ట్లుండెనో. 82

ఉ. ఉత్సుకతఁ జలాన్నమున నొల్లక యీక్రియ నూఱుదివ్యసం
వత్సరముల్ శరీరమున వాయువులఁ నిలుపంగ వచ్చునే
యుత్సవ మయ్యె మాకు మము నుగ్రతపంబున గెల్చి తీవు నే
వత్సలతఁ నినుం గడియ వచ్చితిఁ గోరిక లెల్ల నిచ్చెదన్. 83

వ. అనిపలికి వనమతీకాపిపీలికాభక్షితం బైనరక్తోవిభునిదేహంబుమీఁదం గమం

డలుజలంబులు ప్రోక్షించిన నద్ధానవేంద్రుండు కమలాసనకరకమలకమనీయ కనకమయ దివ్యామోఘకమండలునిర్గత నిర్మల నీరధారాబిందుసందోహసంసిక్త సకలాంగుం డయి తపంబు సాలించి సాంద్రకీచకసంఘాతసంచాలితవామలూరు మధ్యంబు వెలువడి మహాప్రభావబలసౌందర్యతారుణ్యసహితుండును వజ్ర సంకాశదేహుండును దప్తసువర్ణవర్ణుండును నై నీరసేంధననికరనిర్గతవహ్ని యనుంబోలె వెలుంగుచుం జనుదెంచి. 84

మ. దివిజానీకవిరోధి మ్రొక్కఁ గని వాగ్దేవీమనోనేతకున్
సవిశేషోత్పనసంవిధాతకు నమత్సంత్రాతకున్ సత్తపో
నివహాభీష్టవరప్రదాతకు జగన్నిర్మాతకున్ ధాతకున్
వివిధప్రాణిలలాటలేఖనమహావిద్యానుసంధాతకున్. 85

వ. ఇట్లు దైత్యేశ్వరుండు దివి నున్నహంసవాహనునకు ధరణీతలంబున దండప్రణామంబు లాచరించి సంతోషబాష్పసలిలసంవర్ధితపులకాంకురుం డై యంజలి సేసి కంజగర్భునిమోఁద దృష్టి యిడి గద్గదస్వరంబున ని ట్లని వినుతించె. 86

సీ. కల్పాంతమున నంధకారసంవృత మైనజగము నెవ్వఁడు దనసంప్రకాశమున వెలిఁగించుచు మూఁడుభంగుల రజస్సత్త్వతమోగుణసహితుఁ డగుచుఁ గల్పించు రక్షించుఁగడపటఁ బ్రహరించు నెవ్వఁ డాద్యుఁడు సర్వహేతువగుచు శోభితుం డై స్వయంజ్యోతి యై యొక్కట విలసిల్లు నెవ్వఁడు విభుత మెఱసి
ఆ. సమయ మయిన మానసప్రాణబుద్ధీంద్రి, యములతోడ నెవ్వఁ డలఘునహిమ నడరు నట్టిసచ్చిదానందమయునకు, మహితభక్తి నే నమస్కరింతు. 87

వ. దేవా నీవు ముఖ్యప్రాణం బగుటంజేసి ప్రజాపతివి మనోబుద్ధిచిత్తేంద్రియంబులకు నధీశ్వరుండవు మహాభూతగణంబులకు నాధారభూతుండవు త్రయీతనువు సంగ్రతువులు విస్తరింతువు సకలవిద్యలు నీతనువు సర్వార్థసాధకులకు సాధనీయుండ వాత్మనిష్ఠాగరిష్ఠులకు ధ్యేయం బగునాత్మవు కాలమయుండ వై జనులకు నాయుర్నాశంబు సేయుదువు జ్ఞానవిజ్ఞానమూర్తి వాద్యంతరహితుండవంతరాత్మవు మూఁడుమూర్తులకు మూలం బగుపరమాత్మవు జీవలోకంబునకు జీవాత్మవు సర్వంబును నీవ నీవు గానిది లేశంబును లేదు వ్యక్తుండవు గాక పరమాత్మ వై పురాణపురుషుండవై యనంతుండ వై నీవు ప్రాణేంద్రియమనోబుద్ధిగుణంబుల నంగీకరించి పరమేష్ఠిపదవిశేషంబున నిలిచి స్థూలశరీరంబునం జేసి యింతయుం బ్రపంచింతువు భగవంతుండ వై నన్నీకు మ్రొక్కెద నని మఱియు ని ట్లనియె. 88

క. కోరినవారలకోర్కులు, నేరుపుతో నిచ్చి మనుప నీక్రియ నన్యుల్
నేరరు కరుణాకర నే, గోరెద నీ విచ్చెదేనిఁ గోరిక లభవా. 89

కాఁగాలిం గుంభిని నగ్ని నంబువుల నాకాశస్థలిఁ దిక్కులఁ

రేలఁ ఘస్రములం దనుగప్రబలభూరిగ్రాహరక్షోమృగ
వ్యాళాదిత్యనరాదిజంతుకలహావ్యాప్తి సమస్తాస్త్రశ
స్త్రాళి మృత్యువు లేనిజీవనము లోకాధీశ యిప్పింపవే. 90

వ. అని మఱియు రణంబులందుఁ దన కెదురు లేనిశౌర్యంబును లోకపాలుర
నతిక్రమించుమహిమయును భువనత్రయజయంబును హిరణ్యకశిపుండు గోరిన
నతని తపంబునకు సంతోషించి దుర్లభంబు లయినవరంబు లన్నియు నిచ్చి కరు
ణించి విరించి యిట్లనియె. 91

శా. అన్నా కశ్యపపుత్ర దుర్లభము లీయర్థంబు లెవ్వారికిఁ
ము న్నెవ్వారలుఁ గోరఁ రీవరములఁ మోదించితిఁ నీయెడఁ
నన్నుం గోరిన వెల్ల నిచ్చితిఁ బ్రవీణత్వంబుతో బుద్ధిసం
పన్నత్వంబున నుండుమీ సుమతి వై భద్రైకశీలుండ వై. 92

వ. అని యిట్లమోఘంబు లయినవరంబు లిచ్చి దితినందనుచేతం బూజితుం డై
యరవిందసంభవుండు బృందారకసందోహవంద్యమానుం డగుచు నిజమందిరం
బునకుం జనియె నివ్విధమ్మున నిట్లింపారాతి వరపరంపరలు సంపాదించుకొని. 93

క. సోదరుఁ జంపినపగకై, యాదర మించుకయు లేక యసురేంద్రుఁడు కం
జోదరుపై వైరము దు, ర్వాదరతుం డగుచుఁ జేసె మనుజాధీశా. 94

సీ. ఒకనాఁడు గంధర్వయూథంబుఁ బరిమార్చు దివిజుల నొకనాఁడు దెరలఁదోలు
భుజగుల నొకనాఁడు భోగంబులకుఁ బాపు గ్రహముల నొకనాఁడు గట్టివైచు
నొకనాఁడు యక్షుల నుగ్రత దండించు నొకనాఁడు విహగుల నొడిసిపట్టు
నొకనాఁడు సిద్ధుల నోడించి బంధించు మనుజుల నొకనాఁడు మద మడంచుఁ
తే. గడిమి నొకనాఁడు కిన్నరఖచరసాధ్య, చారణప్రేతభూతపిశాచవన్య
సత్త్వనిర్ణాశధరాదుల సంహరించు, దితితనూజుండు దుస్సహతేజుఁ డగుచు. 95

క. అట్టిళ్లతోడఁ గోటలఁ, గట్టలుకం గూలఁ ద్రోచి క్రవ్యాదులతోఁ
జుట్టు విడిసి దిక్పాలుర, పట్టణములు గొనియె నతఁడు బలమున నధిపా. 96

క. కృశ లై సంప్రాపితదు, ర్దశ లై సర్వంకషోగ్రదైతేయాజ్ఞా
వశలై నిశలును దివములు, దిశ లెల్లను గట్టు వడియె దీనత ననఘా. 97

వ. మఱియు నద్దానవేంద్రుండు విద్రుమసోపానంబులును మరకతమణిమయప్ర
శంబులును వైదూర్యరత్నస్తంభసముదయంబులును జంద్రికాసన్నిభస్ఫటిక
సంఘటితకుడ్యంబులును బద్మరాగపీఠకనకకవాటగేహళీవిటంకవాతాయనంబు
లును విలంబమానముక్తాఫలదామవితానశోభితధవళపర్యంకంబులును వివిధ
విచిత్రవిమానంబులును నిరంతరసురభికుసుమఫలభరితపాదపమహోద్యానంబు
లును హేమారవిందసౌగంధికబంధురసరోవరంబులును రమణీయరత్నప్రాసాద
విశేషంబులును మనోహరపరిమళశీతలమందమారుతంబులును మృదుమధుర

నినదకీరకోకిలకులకోలాహలంబులును గలిగి విశ్వకర్మనిర్మితం బై త్రైలోక్య
రాజ్యలక్ష్మిశోభితం బైనమహేంద్రభవనంబు సొచ్చి. 98

మ. దితిపుత్రుండు జగత్త్రయైకవిభుఁ డై దేవేంద్రసింహాసనో
ద్ధతుఁ డై యుండ హరాచ్యుతాంబుజభవుల్ దప్పంగ భీతిఁ సమా
గతు లై తక్కినయట్టికిన్నరమరుద్గంధర్వసిద్ధాదు లా
నతు లై కానిక లిచ్చి కొల్తు రతనిఁ నానాప్రకారంబులన్. 99

శా. ఏదిక్పాలురఁ జూచి నేఁ డలుగునో యేదేవు బంధించునో
యేదిగ్భాగముమీఁద దాఁడి చనునో యేప్రాణులం జంపునో
యీవాఁ డెవ్వఁడు దిక్కు లొండొరులు దా రింద్రుండు లాస్థానభూ
వేదిఁ మెల్లన నిక్కి చూతురు భయావిర్భూతరోమాంచు లై. 100

సీ. కోలాహలము మాని కొలువుండీ సురలార తలఁగి దీవింపుఁడీ తపసులార
ఫణు లెత్తకుఁడు నిక్కి పన్నగేంద్రములార ప్రణతులై చనుఁడి దిక్పాలులార
గానంబు సేయుఁడీ గంధర్వవరులార సందడిఁ బడకుఁడీ సాధ్యులార
యాడుఁడీ నృత్యంబు లప్సరోజనులార చేరిక మ్రొక్కుఁడీ సిద్ధులార

తే. శుద్ధకర్పూరవాసితసురభిమధుర, భవ్యనూతనమై రేయపానజనిత
సుఖవిలీనత నమరారి సొక్కినాఁడు, శాంతి లే దంద్రు నిచ్చలుఁ జారు లధిప.

శా. లీలోద్యానలతానివాసములలో లీలావతీయుక్తుఁ డై
హేలాపానవివర్ధమానమదలోలావృత్తతామ్రాక్షుఁ డై
కేళిం దేలఁగ నేనుఁ దుంబురుఁడు సంగీతప్రసంగంబులన్
వాలాయంబుఁ గరంగఁ జేయుదుము దేవద్వేషి నుర్వీశ్వరా. 102

క. యాగములు బుధులు ధరణీ, భాగములం జేయు చుండఁ బఱతెంచి హవి
ర్భాగములు దాన కైకొనుఁ, జాగింపఁడు దైత్యుఁ డమరసంఘుంబునకున్. 103

సీ. సకలమహాద్వీపసహితవిశ్వంభరాస్థలిని దున్నక పండు సస్యచయము
కామధేన్వాదులకరణి నర్థులు గోరకోర్కెలు గగనంబు గురియు చుండు
వననిధు లేడును వాహినీసందోహములును వీచుల రత్నములు వహించు
నుర్వీరుహంబులు నొక్కకాలంబున నఖిలర్తుగుణముల నతిశయిల్లు

తే. నంబుసంపూరితద్రోణు లగుచు నొప్పుఁ, బర్వతంబులు సర్వదిక్పాలవివిధ
గుణము లెల్లను దానెకైకొనుచు దైత్య, విభుఁడు త్రైలోక్యరాజ్యసంవృద్ధినుండ.

వ. ఇట్లు సకలదిక్కులు నిర్జించి లోకైకనాయకుం డై తనయిచ్ఛాప్రకారంబున
నింద్రియసుఖంబు లనుభవించుచుం దనియక శాస్త్రమార్గంబు నతిక్రమించి
విరించివరజనితదుర్వారగర్వాతిరేకంబున సుపర్వారాతి యైశ్వర్యవంతుం డై
పెద్దకాలంబు రాజ్యంబు సేయునెడ. 105

ఉ. ఎన్నఁడు మాకు దిక్కు గల దెన్నఁడు దైత్యనిబాధ మాను మే

మెన్నఁడు వృష్టిఁ బొందఁ గల మెవ్వరు రక్షకు లంచు దేవతా
కిన్నర సిద్ధ సాధ్య ముని ఖేచరనాయకు లాశ్రయించి రా
పన్నగతల్పు భూరిభవబంధవిమోచనుఁ బద్మలోచనున్. 106

వ. ఇట్లు దానవేంద్రునియుగ్రదండంబునకు వెఱచి యనన్యశరణ్యు లై రహస్యం
బున నందఱుం గూడికొని. 107

ఉ. ఎక్కడ నున్నవాఁడు జగదీశ్వరుఁ డాత్మమయుండు మాధవుం
డెక్కడి కేఁగె శాంతులు మునీశులు భిక్షులు రారు క్రమ్మఱిం
దిక్కుల నెల్ల నెక్కుడు తుదిం జొర దిక్కగు నట్టిదిక్కు లై
మ్రొక్కెద మేము హస్తయుగముల్ ముకుళించి మదీయరక్షకున్. 108

వ. అని మఱియు నాహారనిద్రలు మాని చిత్తంబులు పరాయత్తంబులు గా నీక
సమాహితబుద్ధులై భగవంతుండును మహాపురుషుండును మహాత్ముండును విశుద్ధ
జ్ఞానానందమయుండును నైనహృషీకేశునకు నమస్కరించుచున్నయెడ మేఘ
రవసమానగంభీరనినదంబున దిశలు మ్రోయించుచు సాధులకు నభయంబు
గావించుచు దృశ్యమానుండు గాక పరమేశ్వరుం డైనహరి యిట్లనియె. 109

మ. భయముం జెందకుఁ డయ్య నిర్జరవరుల్ భద్రంబు మీ కయ్యెడ్ల
జయము లాభము భూతసంతతికి మత్సందర్శనప్రాప్తి న
వ్యయ మై చేరు నెఱుంగఁడు దితిసుతవ్యాపారభాషావిప
ర్యయముల్ కాలము గూడఁ జంపెదఁ జనుం డందాఁక మీత్రోనలన్. 110

ఆ. శుద్ధసాధులందు సురలందు శ్రుతులందు, గోవులందు విప్రకోటియందు
ధర్మపదవియందుఁ దగిలి నాయందు వాఁ, డెన్నఁ డలుగు నాఁడె హింస నొందు. 111

క. కన్నకొడుకు శమదమసం, పన్నుఁడు నిర్వైరుఁ డనక ప్రహ్లాదుని వాఁ
డెన్నఁడు రోషంబున నా, పన్నత నొందించు నాఁడె పట్టి వధింతున్. 112

శా. వేధోదత్తవరప్రసాదగఁర్వ వీఁ డింతవాఁ డై మిమ్ము
బాధం బెట్టుచు నున్నవాఁ డని మదిఁ భావింతు భావించి నే
సాధింపం దఱి గాదు కావునఁ గడుఁ సైరించితిఁ మీఁదటఁ
సాధింతుఁ సురలార నేఁడు చనుఁడా శకింప మీ కేటికిన్. 113

వ. అని యిట్లు దనుజమర్దనుండు నిర్దేశించిన నిలింపులు గుంపులు గొని మ్రొక్కి
రక్కసుండు ప్రగ్గుట నిక్కం బని తమతమదిక్కులకుం జనిరి హిరణ్యకశిపునకు
విచిత్రచరిత్రులు నలువురు పుత్రు లుద్భవించి రందు. 114

ప్రహ్లాదచరిత్రము

సీ. తనయందు నఖిలభూతములందు నొకభంగి సమహితత్వంబున జరగువాఁడు
పెద్దలఁ బొడగన్న భృత్యునికైవడిఁ జేరి నమస్కృతుల్ సేయువాఁడు
కన్నదోయికి నన్యకాంత లడ్డంబైన మాతృభావను సేసి మరలువాఁడు

తల్లిదండ్రులభంగి ధర్మవత్సలతను దీనులఁ గావఁ జింతించువాఁడు

తే. సఖులయెడ సోదరస్థితి జరుపువాఁడు,దైవతము లంచు గురువులఁ దలఁచువాఁడు
లీలలందును బొంకులు లేనివాఁడు, లలితమర్యాదుఁ డైనప్రహ్లాదుఁ డధిప. 116

వ. మఱియును.

సీ. ఆకారజన్మవిద్యార్థవరిష్ఠుఁ డై గర్వసంస్తంభసంగతుఁడు గాఁడు
వివిధమహానేకవిషయసంపన్నుఁ డై పంచేంద్రియములచేఁ బట్టువడఁడు
భవ్యవయోబలప్రాభవోపేతుఁ డై కామరోషాదులఁ గ్రందుకొనఁడు
కామినీప్రముఖభోగము లెన్ని గలిగిన వ్యసనసంసక్తి నావంకఁ బోఁడు

ఆ. విశ్వమందుఁ గన్నవిన్నయర్థములందు, వస్తుదృష్టిఁజేసి వాంఛ యిడఁడు
ధరణినాథ దైత్యతనయుండు హరిపర, తంత్రుఁడై హతాన్యతంత్రుఁ డగుచు.

ఆ. సద్గుణంబు లెల్ల సంఘంబు లై వచ్చి, యసురరాజతనయునందు నిలిచి
పాసి చనవు పిఱ్ఱు: బాయనివిధమున, నేఁడుఁ దగిలి యుండు నిర్మలాత్మ. 118

మ. పగవారైనసురేంద్రులక్ సభలలోఁ బ్రహ్లాదసంకాశులక్
సుగుణోపేతుల నెందు నే మెఱుఁగ మంచుక్ వృత్తబంధంబులం
బొగడం జొత్తురు సత్కవీంద్రులక్రియక్ భూనాథ మీఁబోటిస
ద్భగవద్భక్తులు దైత్యరాజతనయుం బొటించి కీర్తింపరే. 119

క. గుణనిధి యగుప్రహ్లాదుని, గుణము లనేకములు గలవు గురుకాలమునక్
గణుతింప నశక్యంబులు, ఫణిపతికి బృహస్పతికిని భాషాపతికిన్. 120

వ. ఇట్లు సద్గుణగరిష్ఠుం డయినప్రహ్లాదుండు భగవంతుం డయినవాసుదేవుని
యందు సహజసంవర్ధమాననిరంతరధ్యానరతుం డై. 121

సీ. శ్రీవల్లభుఁడు దన్నుఁ జేరినయట్లునఁ జెలికాండ్ర నెవ్వరిఁ జేర మఱచు
నసురారి దనమ్రోల నాడినయట్లున నసురబాలురతోడ నాడ మఱచు
భక్తవత్సలుఁడు సంభాషించినట్లువఁ బరభాషలకు మాఱుపలుక మఱచు
సురవంద్యుఁ దనలోనఁ జూచినయట్లునఁ జొక్కి సమస్తంబుఁ జూడ మఱచు

తే. హరిపదాంభోజయుగచింతనామృతమున, నంతరంగంబు నిండినట్లున నతఁడు
నిత్యపరిపూర్ణుఁ డగుచు నన్నియును మఱచి,జడత లేకయునుండును జడునిభంగి.

కా.పానీయంబులు ద్రావుచుం గుడుచుచుక్ భాషించుచుక్ హాసలీ
లానిద్రాదులు సేయుచుం దిరుగుచుక్ లక్ష్మించుచుక్ సంతత
శ్రీనారాయణపాదపద్మయుగళీచింతామృతాస్వాదసం
ధానుం డై మఱచెక్ సురారిసుతుఁ డేతద్విశ్వముక్ భూవరా. 123

సీ. వైకుంఠచింతావివర్జితచేష్టుఁ డై యొక్కఁడు నేడుచు నొక్కచోట

నశ్రాంతహరిభావనారూఢచిత్తుఁ డై యుద్ధతుఁ డై పాడు నొక్కచోట
విష్ణుఁ డింతియ కాని వేఱొండు లేదని యొత్తిలి నగుచుండు నొక్కచోట
నలినాక్షుఁ డనునిధానముఁ గంటి నేనని యుబ్బి గంతులు వైచు నొక్కచోటఁ

ఆ. బలుకు నొక్కచోటఁ బరమేశుఁ గేశవుఁ, బ్రణయహర్ష జనితబాష్పసలిల
మిళితపులకుఁ డై నిమీలితనేత్రుఁ డై, యొక్కచోట నిలిచి యూరకుండు.

వ. ఇట్లు పూర్వజన్మపరమభాగవతసంసర్గసమాగతం బైన ముకుందచరణారవింద
సేవాతిరేకంబున నఖర్వనిర్వాణభావంబు విస్తరించుచు నప్పటప్పటికి దుర్జనసంసర్గ
నిమిత్తంబునం దనచిత్తం బన్యాయత్తంబు గానీక నిజాయత్తంబు సేయుచు
నప్రమత్తుండును నంసారనివృత్తుండును బుధజనవిధేయుండును మహాభాగధే
యుండును సుగుణమణిగణగరిష్ఠుండును బరమభాగవతశ్రేష్ఠుండును గర్భబంధ
లతాలవిత్రుండును బవిత్రుండును నైనపుత్రునియందు విరోధించి సురవిరోధి
యనుకంప లేక చంపం బంపె నని పలికిన నారదునకు ధర్మజుం డిట్లనియె. 125

శా. పుత్రుల్ నేర్చిన నేరకున్న జనకుల్ పోషింతు రెల్లప్పుడున్
మిత్రత్వంబున బుద్ధి నెప్పి దురితోన్మేషంబు వారింతురే
శత్రుత్వంబు దలంప రిట్టియెడ నాసోజన్యరత్నాకరుం
బుత్రక లోకపవిత్రఁ దండ్రి నెగులుం బొందింప నెట్లోర్చెనో. 126

ఉ. బాలుఁ బ్రభావిశాలు హరిపాదపయోరుహచింతనక్రియా
లోలుఁ గృపాళు సాధుగురులోకపదానతఫాలు నిర్మల
శ్రీలు సమస్తసభ్యనుతశీలు విఖండితమోహవల్లికా
జాలు నదేల తండ్రి వడిఁ జంపఁగఁ బంపె మునీంద్ర చెప్పవే. 127

వ. అనిన నారదుం డిట్లనియె. 128

శా. లభ్యం బైనసురాధిరాజపదమున్ లక్ష్మింపఁ డశ్రాంతమున్
సభ్యత్వంబున నున్నవాఁ డబలుఁ డై జాడ్యంబుతో వీఁడు వి
ద్యాభ్యాసంబునఁ గాని తీవ్రమతి గాఁ డంచున్ విచారించి వై
త్యభ్యం డొక్కదినంబునం బ్రియసుతున్ వీక్షించి సోత్కంఠుఁ డై. 129

క. చదువనివాఁ డజ్ఞుం డగుఁ, జదివిన సదసద్వివేకచతురత గలుగుం
జదువఁగ వలయును జనులకుఁ, జదివించెద నార్యలొద్దఁ జదువుము తండ్రీ.

వ. అని పలికి యసురలోకపురోహితుండును భగవంతుండును నయినశుక్రాచార్య
కొడుకులఁ బ్రచండవితర్కులఁ జండామర్కుల రావించి సత్కరించి యిట్లనియె.

శా. అంధప్రక్రియ నున్నవాఁడు పలుకం డస్మత్ప్రితాపక్రియా
గంధం బించుక లేదు మీరు గుడువుల్ కారుణ్యచిత్తుల్ మనో
బంధుల్ మాన్యులు మాకుఁ బెద్దలు మముం బాటించి యీబాలకున్
గ్రంథంబుల్ చదివించి నీతికుశలుం గావించి రక్షింపరే. 132

వ. అని పలికి వారలకుఁ బ్రహ్లాదు నప్పగించి తోడ్కొని పొం డనిన వారును దనుజరాజకుమారునిం గొనిపోయి యతనికి సవయస్కు లగుసహాధ్యాయుల నసుర కుమారులం గొందఱుం గూర్చి. 133

ఉ. అంచితభక్తితోడ దనుజాధిపుగేహసమీపముం బ్రవే
శించి సురారిరాజసుతుఁ జేకొని శుక్రకుమారకుల్ పఠిం
పించిరి పాఠ యోగ్యములు పెక్కులు శాస్త్రము లాకుమారుఁ డా
లించి పఠించె నన్నియుఁ జలింపనివైష్ణవభక్తిపూర్ణుఁ డై. 134

క. ఏపగిది వారు సెప్పిన, నాపగిదిం జదువుఁ గాని యట్టి ట్టని యా
క్షేపింపఁడు తా నన్ని యు, రూపించిన మిథ్య లని నిరూఢమనీషన్. 135

శా. అంతం గొన్నిదినంబు లేఁగిన సురేంద్రాగాతి శంకాన్విత
స్వాంతుం డై నిజనందనున్ గురువు లేజాడఁ బఠింపించిరో
భ్రాంతుం డేమి పఠించెనో పిలిచి సంభాషించి విద్యాపరి
శ్రాంతిం జూచెదఁ గాక నేఁడని మహాసౌధాంతరాసీనుఁ డై. 136

ఉ. మోదముతోడ దైత్యకులముఖ్యుఁడు రమ్మని చీరఁ బంచెఁ బ్ర
హ్లాదకుమారకున్ భవమహార్ణవతారకుఁ గామరోషలో
భాదివిరోధివర్గపరిహారకుఁ గేశవచింతనామృతా
స్వాదకఠోరకుం గలుషజాలమహోగ్రవనీకుఠారకున్. 137

వ. ఇట్లు చారులచేత నాహ్వానమానుం డై ప్రహ్లాదుండు చనుదెంచిన 138

శా. ఉత్సాహప్రభుమంత్రశక్తియుతమే యుద్యోగ మూహాఢ్యసం
పత్సంపన్నుఁడ వైతివే చదివితే వేవంబులున్ శాస్త్రముల్
వత్సా రమ్మని చేరఁ జీర్చి కొడుకున్ వాత్సల్యసంపూర్ణుఁ డై
యుత్సంగాగ్రముఁ జేరి దానవవిభుం డుత్కంఠ దీపింపఁగన్. 139

క. అనుదినసంతోషణములు, జనితశ్రమతాపదుఃఖసంశోషణముల్
తనయులసంభాషణములు, జనకులకుం గర్ణయుగళసద్భూషణముల్. 140

వ. అని మఱియు: బుత్రా నీ కెయ్యది భద్రం బై యున్నది సెప్పు మనినఁ గన్న తండ్రికిఁ బ్రియనందనుం డి ట్లనియె. 141

ఉ. ఎల్లశరీరధారులకు నిల్లను-చీఁకటినూతిలోపలం
ద్రెళ్లక వీరు నే మనుమతిభ్రమణంబున భిన్న లై ప్రవ
ర్తిల్లక సర్వము న్నతనిదివ్యకళామయ మంచు విష్ణునం
దుల్లముఁ జేర్చి తా రడవి నుండుట మేలు నిశాచరాగ్రణీ. 142

వ. అని కుమారుం డాడినప్రతిపక్షానురూపంబు లయిన సల్లాపంబులు విని దాన వేంద్రుండు నగుచు ని ట్లనియె. 143

క. ఎ ట్లాడిన న ట్లాడుదు, రిట్టి ట్టని పలుక నెఱుఁగ రితరుల శిశువుల్

దట్టించి యొవ్వ రే మని, పట్టించిరో బాలకునకుఁ బరపక్షంబుల్. 144

శా. నాకుం జూడఁగఁ జోద్య మయ్యెఁడిఁ గదా నాతండ్రి యీబుద్ధి దా
నీకుఁ లోపలఁ దోఁచెనో పరులు దుర్నీతుల్ పఱింపించిరో
యేకాంతంబున భార్గవుల్ పలికిరో యీదానవశ్రేణికిఁ
వైకుంఠుండు కృతాపరాధుఁ డతనిఁ వర్ణింప నీ కేటికిన్. 149

మ. సురలం దోలుటయో సురాధిపతులఁ స్రుక్కించుటో సిద్ధులం
బరివేధించుటయో మునిప్రవరులఁ బాధించుటో యక్షకి
న్నరగంధర్వవిహంగనాగపతులఁ నాశంబు నొందించుటో
హరి యంచుఁ గిరి యంచు నేల చెడ మోహాంధుండ వై పుత్రకా. 146

వ. అనినఁ దండ్రిమాటలకుఁ బురోహితు నిరీక్షించి ప్రహ్లాదుం డిట్లనియె మోహ
నిర్మూలనంబు సేసి యొవ్వనియందుఁ దత్పరు లయి యొఱుక గలపురుషులకుం
బరులు దా మనియెడుమాయాకృతం బయినయసద్గ్రాహ్యం బగుభేదంబు
గానంబడ దట్టిపరమేశ్వరునకు నమస్కరించెద. 147

శా. అజ్ఞుల్ గొందఱు నేము దా మనుచు మాయం జెంది సర్వాత్మకుం
బ్రజ్ఞాలభ్య దురన్వయక్రమములఁ భాషింపఁగా నేర రా
జిజ్ఞాసాపథమందు మాధులు గదా చింతింప బ్రహ్మాదివే
దజ్ఞుల్ తత్పరమాత్ము విష్ణు నితరుల్ దర్శింపఁగా నేర్తురే. 148

తే. ఇను మయసాంతసన్నిధి నెట్లు భ్రాంత,మగు హృషీకేశుసన్నిధినావిధమునఁ
గరఁగుచున్నదిదైవయోగమునఁజేసి, బ్రాహ్మణోత్తమ చిత్తంబుభ్రాంతమగుచు.

సీ. మందారమకరందమాధుర్యమునఁ దేలుమధుపంబు వోవునే మదనములకు
నిర్మలమందాకినీవీచికలఁ దూఁగురాయంచ చనునె తరంగిణులకు
లలితరసాలపల్లవఖాది యై చొక్కుకోయిల చేరునే కుటజములకుఁ
బూర్ణేందుచంద్రికాస్ఫురితచకోరకం బరుగునే సాంద్రనీహారములకు

తే. నంబుజోదరదివ్యపాదారవింద, చింతనామృతపానవిశేషమత్త
చిత్త మేరీతి నితరంబుఁ జేర నేర్చు, వినుతగుణశీల మాటలు వేయు నేల.

వ. అనిన విని రోషించి రాజసేవకుం డైనపురోహితుండు ప్రహ్లాదుం జూచి తిర
స్కరించి యిట్లనియె. 151

ఉ. పంచశరద్వ్యయస్కుఁడవు బాలుఁడ వించుక గాని లేవు భా
షించెదు తర్కవాక్యములు చెప్పినశాస్త్రములోనియర్థ మొ
క్కించుక యైనఁ జెప్ప వసురేంద్రునిముందట మాకు నోఁదలల్
వంచుకొనంగఁ జేసితివి వైరివిభూషణ వంశదూషణా. 152

చ. తనయుఁడు గాఁడు శాత్రవుఁడు దానవభర్తకు వీఁడు దైత్యచం
దనవనమందుఁ గంటకయుతక్షితిజాతముభంగిఁ బుట్టినాఁ .

డనవరతంబు రాక్షసకులాంతకుఁ బ్రస్తుతి సేయుచుండు దం
డనమునఁ గాని శిక్షలకు డాయఁడు పట్టుఁడు కొట్టుఁ డుద్ధతిన్. 153

క. ఈపాపనిఁ జదివింతుము, నీపాదము లాన యింక నిపుణతతోడం
గోపింతుము దండింతుము, కోపింపకు మయ్య దనుజకుంజర వించే. 154

వ. అని మఱియు నారాచపాపనికి వివిధోపాయంబులం బురోహితుండు వెఱిపుఁ
జూపుచు రాజసన్నిధిం బాపి తోడుకొని పోయి యేకాంతంబున. 155

క. భార్గవనందనుఁ డతనికి, మార్గము చెడకుండఁ బెక్కుమాఱులు నిచ్చల్
వర్గత్రితయము చెప్పె న,నర్గళ మగుమతివిశేష మమర నరేంద్రా. 156

వ. మఱియు గురుండు శిష్యునకు సామదానభేదదండోపాయంబు లన్నియు నెఱిం
గించి నీతికోవిదుం డయ్యె నని నమ్మి నిశ్చయించి తల్లికి నెఱింగించి తల్లిచేత
నలంకృతుం డయినకులదీపకు నవలోకించి. 157

ఉ. త్రిప్పకు మన్న మామతము దీర్ఘము లైనత్రివర్గపాఠముల్
దప్పకు మన్న నేఁడు మనదైత్యవరేణ్యనిమ్రోల నేము ముం
చెప్పిననీతి గాని మఱి చెప్పకు మన్న విరోధినీతులన్
విప్పకు మన్న దుష్ట మగువిష్ణుచరిత్రకథార్థజాలముల్. 158

వ. అని బుజ్జగించి దానవేశ్వరునిసన్నిధికిం దోడితెచ్చిన. 159

సీ. అడుగడ్డునకు మాధవానుచింతనసుధామాధుర్యమున మేను మఱిచువాని
నంభోజగర్భాదు లభ్యసింపఁగ లేనిహరిభక్తి పుంభావ మైనవాని
మాతృగర్భము సొచ్చి మున్నది మొదలుగాఁ జిత్తమచ్యుతుమీఁదఁ జేర్చువాని
నంకించి తనలోన నఖలప్రపంచంబు శ్రీనిష్ణుమయ మని చెలఁగువాని

తే. వినయకారుణ్యబుద్ధివివేకలక్ష, ణాదిగుణముల కాటపట్టయినవాని
శిష్యబుధలోకసంభావ్యఁజిరిగురుఁడు, ముందటికిఁ ద్రొబ్బితండ్రికిమ్రొక్కుమనుచుఁ

క. శిక్షించితి మన్యము లగు, పక్షంబులు మాని నీతిపారగుఁ డయ్యెన్
రక్షోవంశాధీశ్వర, వీక్షింపుము నీకుమారువిద్యాబలమున్. 161

వ. అని పలికిన శుక్రకుమారకువచనంబు లాకర్ణించి దానవేంద్రుండు దనకు దండ
ప్రణామంబు సేసి నిలుచున్నకొడుకును దీవించి బాహుదండంబు సాఁచి ది
గ్గన డగ్గఱిం దిగిచి గాఢాలింగనంబుసేసి తనతొడలమీఁద నిడుకొని చుంచు
దువ్వి చుబుకంబుఁ బుడికి చెక్కిలి ముద్దుగొని శిరంబు మూర్కొని ప్రేమాతి
రేకసంజనితబాష్పసలిలబిందుసందోహంబుల నతనివదనారవిందంబు దడుపుచు
మందమధురాలాపంబుల నిట్లనియె. 162

శా. చోద్యం బయ్యెడి నింతకాల మరిగెఁ శోధించి యే మేమి సం
వేద్యాంశంబులు చెప్పిరో గురువు లేవెంటం బఠింపించిరో

విద్యాసార మెఱుంగఁ గోరెద భవద్విజ్ఞాతశాస్త్రంబులో
బద్యం బొక్కటి సెప్పి సార్థముగఁ దాత్పర్యంబు భాషింపుమా. 163

శా. నిన్నుఁ మెచ్చురు నీతిపాఠమహిమఁ నీతోడిదై తాఁ కార్యభుల్
గన్నా రన్నియుఁ జెప్ప నేర్తురు గదా గ్రంథార్థముల్ దమ్ము లై
యన్నా యెన్నఁడు నీవు నీతివిదుఁ డౌదంచుఁ మహావాంఛతో
సున్నాఁడఁ నను గన్నతండ్రి భవదీయోత్కర్షమున్ జూపవే. 164

వ. అనినం గన్నతండ్రికిఁ బ్రియనందనుం డయినప్రహ్లాదుం డి ట్లనియె. 165

క. చదివించిరి నను గురువులు, చదివితి ధర్మార్థముఖ్యశాస్త్రంబులు నేఁ
జదివినవి గలపు పెక్కులు, చదువులలో మర్మ మెల్లఁ జదివితిఁ దండ్రీ. 166

మ. తనుహృద్వాభపల సఖ్యముఁ శ్రవణముఁ దాసత్యముఁ వందనా
ర్చనములఁ సేవయు వాత్మలో నెఱుకయుఁ సంకీర్తనల్ చింతనం
బనునీతొమ్మిదిభక్తిమార్గముల సర్వాత్ముఁ హరిఁ నమ్మి స
జ్జనుఁ డై యుండుట భద్ర మంచుఁ దలఁతుఁ సత్యంబు దైత్యోత్తమా. 167

శా. అంధేందూదయముల్ మహాబధిరశంఖారావముల్ మూకస
ద్గ్రంథాఖ్యానములు నపుంసకవధూకాంక్షల్ కృతఘ్నావలీ
బంధుత్వంబులు భస్మహావ్యములు లుబ్ధద్రవ్యముల్ క్రోడస
ద్గంధంబుల్ హరిభక్తివర్జితులరిక్తవ్యర్థసంసారముల్. 168

సీ. కమలాతు నర్చించు కరములు కరములు శ్రీనాథు వర్ణించు జిహ్వా జిహ్వా
సురరక్షకునిఁ జూచుచూడ్కులు చూడ్కులు శేషశాయికి మ్రొక్కుశిరము శి
విష్ణు నాకర్ణించువీనులు వీనులు మధువైరిఁ దవిలినమనము మనము [రము
భగవంతు వలగొనుపదములు పదములు పురుషోత్తమునిమ్రోఁది బుద్ధి బుద్ధి

తే. దేవదేవునిఁ జింతించుదినము దినము, చక్రహస్తునిఁ బ్రకటించుచదువు చదువు
కుంభినీధవుఁ జెప్పెడిగురుఁడు గురుఁడు, తండ్రి హరిఁ జేరుమనియెడితండ్రి తండ్రి.

సీ. కంజాతునకుఁ గానికాయంబు కాయమే పవనగుంఫితచర్మభస్త్రి గాక
వైకుంఠుఁ బొగడనివక్త్రంబు వక్త్రమే ఢమఢమధ్వనితోడిడక్క గాక
హరిపూజనము లేనిహస్తంబు హస్తమే తరుశాఖనిర్మితదర్విగాక
కమలేశుఁ జూడనికన్నులుకన్ను లే తనుకుడ్యజాలరంధ్రములు గాక

ఆ. చక్రిచింత లేనిజన్మంబు జన్మమే, తరళసలిలబుద్బుదంబు గాక
విష్ణుభక్తిలేనివిబుధుండు విబుధుఁడే, పాదయుగముతోడిపశువు గాక. 170

సీ. సంసారజీమూతసంఘంబు విచ్చునే చక్రిదాస్యప్రభంజనము లేక
తాపత్రయాభీలదావాగ్ను లాఱునే విష్ణుసేవామృతవృష్టి లేక
సర్వంకషాఘౌఘజలరాసు లింకునే హరిమనీషాబడబాగ్ని లేక
ఘనవిపద్గాఢాంధకారంబు లడఁగునే పద్మాక్షనుతిరవిప్రభలు లేక

తే. నిరుపమాపునరావృత్తినిష్కళంక, ముక్తినిధి: గానవచ్చునే ముఖ్యమైన
శార్ఙ్గకోదండచింతనాంజనము లేక, తామరసగర్భనకు నైన దానవేంద్ర. 171

వ. అని యివ్విధంబున వెఱపు మఱపు నెఱుంగక యులుకు, సెడి పలికెడి కొడుకు
నుడువులు చెవులకు ములుకులక్రియ నొదవినఁ గటము లదరఁ బెదవులం
గఱచుచు నదరిపడి గురుసుతునిం గనుంగొని వినతకథనంబులు గఱపినాఁడ
వని దానవేంద్రుం డిట్లనియె. 172

చ. పటుతరనీతిశాస్త్రచయపారగుఁ జేసెద నంచు బాలు నీ
వటు గొనిపోయి వానికి ననర్హము లైనవిరోధిశాస్త్రముల్
కుటిలతఁ జెప్పినాఁడవు భృగుప్రవరుండ వటంచు నమ్మితిం
గటకట బ్రాహ్మణాకృతివి గాక యథార్థపు బ్రాహ్మణుండవే. 173

క. ధర్మేతరవర్తనులును, దుర్మంత్రులు నైనజనుల దురితము లొందున్
మర్మములు గలఁచి కల్మష,కర్మల రోగములు పొందుకైవడి విప్రా. 174

వ. అనిన రాజునకుఁ బురోహింతుం డిట్లనియె. 175

ఉ. తప్పులు లేవు మావలన దానవనాథ విరోధిశాస్త్రముల్
చెప్పము క్రూరు లై పరులు సెప్పరు మీచరణంబులాన సు
మ్మెప్పుడు మీకుమారునకు నింతయు నైజమనీష యెవ్వరుం
జెప్పెడిపాటి గాదు ప్రతిచింతఁ దలంపుము నేర్పుకైవడిన్. 176

క. మిత్రులము పురోహితులము, పాత్రుల మేమదియుఁ గాక భార్గవులము నీ
పుత్రుని నిటువలెఁ జేయఁగ, శత్రులమే దైత్యజలధిచంద్రమ వింటే. 177

వ. అనినగురునందనుం గోపింపక దైత్యవల్లభుండు గొడుకు నవలోకించి యిట్లనియె.

క. ఒజ్జలు సెప్పనియీమతి, మజ్జాతుఁడ వైననీకు మతి యెవ్వరిచే
నుజ్జాత మయ్యె బొలక, తజ్జనులం బేరుకొనుము తగ నామ్రోలన్. 179

వ. అనినఁ దండ్రికిఁ బ్రహ్లాదుం డిట్లనియె 180

ఉ. అచ్చపుఁజీకటిం బడి గృహవ్రతు లై విషయప్రవిష్టు లై
చచ్చుచుఁ బుట్టుచుఁ మరలఁ జర్వితచర్వణు లైనవారికిం
జెచ్చెరఁ బుట్టునే పరులు సెప్పిన నైన నిజేచ్ఛ నైన నే
మిచ్చిన,నైనఁ గానలకు నేగిన నైన హరిప్రబోధముల్. 181

ఉ. కాననివాని నూఁతగొని కాననివాఁడు విశిష్టవస్తువుల్
గాననిభంగిఁ గర్మములు గైకొని కొందఱు కర్మబద్ధు లై
కానరు విష్ణుఁ గొంద ఱిటఁ గందు రకించనవైష్ణవాంఘ్రిసం
స్థానరజోభిషిక్తు లగుసంహృతకర్ములు దానవేశ్వరా. 182

కా. శోధింపం బడె సర్వశాస్త్రములు రమానాథ వే యేటికిఁ
గాథల్ మాధవశేముషీతరణిసాంగత్యంబునం గాక దు

శ్రేష్ఠ దాఁటఁగ వచ్చునే సుతవధూమీనోగ్రవాంఛామద
క్రోధోల్లోలవిశాలసంసృతిమహాఘూర్ణామితాంభోనిధిన్. 183

వ. అని పలికినకొడుకును ధిక్కరించి మక్కువ సేయక రక్కసులజేఁడు దనతొడల
పై నుండ నీక గొబ్బున దిగద్రొబ్బి నిబ్బరం బగుకోపంబు దీపింప వేఁడిచూపుల
మింట మంట లెగయ మంత్రులం జూచి యిట్లనియె. 184

శా. క్రోడం బై పినతండ్రిఁ జంపె ననిఁ తాఁ గ్రోధించి చిత్తంబులో
వీడం జేయఁడు బంటుభంగి హరికిఁ విద్వేషికిఁ భక్తుఁ డై
యోడం డక్కట ప్రాణవాయువులు వీఁ డొప్పించుచున్నాఁడు నా
తోడఁ వైరము పట్టి నిట్టిజనకద్రోహిఁ మహిం గంటిరే. 185

వ. అని చాటుసవీరుల నీక్షించి యిట్లనియె. 186

హిరణ్యకశిపుండు ప్రహ్లాదుని విపిధోపాయంబుల హింసించుట

శా. పంచాబ్దంబులవాఁడు తండ్రి నగునాపక్షంబు నించించి య
తిఁంచిద్భీతియు లేక విష్ణు సహితుం గీర్తించు చున్నాఁడు వ
ల్లంచుం జెప్పిన మానఁ డంగమునఁ బుత్రాకారతఁ వ్యాధి జ
న్మించెఁ వీని వధించి రండు దనుజుల్ మీమీపటుత్వంబులన్. 187

శా. అంగవ్రాతములోఁ జికిత్సకుఁడు దుష్టాంగంబు ఖండించి శే
షాంగశ్రేణికి రక్ష సేయుక్రియ నీయజ్ఞుం గులద్రోహి దు
స్సంగుం గేశవపక్షపాతి నధమున్ జంపించి వీరవ్రతో
త్తుంగఖ్యాతిఁ జరించెదం గులము నిర్దోషంబు గావించెదన్. 188

క. హంతవ్యుఁడు రక్షింపను, మంతవ్యుఁడు గాఁడు యమునిమందిరమునకున్
గంతవ్యుఁడు వధమున కుప, రంతవ్యుం డనక చంపి రం డీపడుచున్. 189

వ. అని దానవేంద్రుం డానతిచ్చిన వాఁడికోఱలు గలరక్కసులు పెక్కండ్రు శూల
హస్తు లై పక్షంబులు దెఱచికొని యుబ్బి బొబ్బ లిడుచు ధూమసహితదావ
దహనంబునుంబోలెఁ దామ్రసంకాశంబు లయినకేశంబులు మెఱయ భేదన
వాదనచ్ఛేదనంబులు సేయుచు. 190

ఉ. బాలుఁడు రాచబిడ్డఁడు కృపాళుఁడు సాధుఁడు లోకమాన్యసం
శీలుఁడు వీఁ డవధ్యుఁ డని చిక్కక స్రుక్కక క్రూరచిత్తు లై
శూలముఖం దదంగముల సుస్థిరు లై ప్రహరించి రుగ్రవా
చాలత నందఱుక్ దివిజశత్రుఁడు వల్దనఁ డయ్యె భూవరా. 191

చ. పలువురు దానవుల్ పొడువ బాలునిదేహము లేశమాత్రమున్
నొల్లియదు లోపలఁ రుధిర ముబ్బదు కందదు శల్యసంఘమున్
నలియదు దృష్టివైభవము నష్టము గాదు ముఖేందుకాంతియుం
బొలియదు నూతనశ్రమము పుట్టదు పట్టదు దీనభావమున్. 192

ఉ. తన్ను నిశాచరుల్ పొడువ దైత్యకుమారుఁడు మాటిమాటి కో
పన్నగశాయి యోదనుజభంజన యోజగదీశ యోమహా
పన్నశరణ్య యోనిఖిలపావన యంచు నుతించుఁ గాని తాఁ
గన్నుల నీరు దేఁడు భయకంపసమేతుఁడు గాఁడు భూవరా. 193

ఉ. పాఱఁడు లేచి దిక్కులకు బాహువు లొడ్డఁడు బంధురాజిలోఁ
దూఱఁడు ఘోరకృత్య మని దూఱఁడు తండ్రిని మిత్రవర్గమున్
జీరఁడు మాతృసంఘము వసించుసువర్ణగృహంబులోనికిం
దాఱఁడు కావరే యనఁడు తాపము నొందఁడు కంటగింపఁడున్. 194

వ. ఇట్లు సర్వాత్మకం బై యిట్టి దట్టి దని నిర్దేశింప రానిపరబ్రహ్మంబు దాన యై
యమ్మహావిష్ణునియందుఁ జిత్తంబుఁ జేర్చి తన్మయుఁ డయి పరమానందంబునం
బొంది యున్న ప్రహ్లాదునియందు రాక్షసేంద్రుండు దనకింకరులచేతం జేయించు
చున్న మారణకర్మంబులు పాపకర్మనియందుఁ బ్రయుక్తంబు లైనసత్కారంబు
లుంబోలె విఫలంబు లగుటం జూచి. 195

ఉ. శూలములక నిశాచరులు స్రుక్కక దేహము నిగ్రహింపఁగా
బాలుఁడు నేలపైఁ బడఁడు పాఱఁడు చావఁడు తండ్రి నైనసా
పాలికి వచ్చి చక్రధరుపట్టము మానితి నంచుఁ బాదముల్
ఫాలము సోఁక మ్రొక్కుఁ డనపాయత నొందుట కేమి హేతువో. 196

వ. అని శంకించుచు. 197

సీ. ఒకమాటు దిక్కుంభియూథంబుఁ దెప్పించి కెరలి డింభకునిఁ ద్రొక్కింపఁ బంపు
నొకమాటు విషభీకరోరగశ్రేణులఁ గదుపడి నర్భకుఁ గఱవఁ బంపు
నొకమాటు హేతిసంఘోగ్రానలములోన విసరి కుమారుని వ్రేయఁ బంపు
నొకమాటు కూలంకషోల్లోలజలధిలో మొత్తించి శాబకు ముంపఁ బంపు

ఆ. విషముఁ బెట్టఁ బంపు విదళింపఁగాఁ బంపు, దొడ్డకొండచఱులఁ ద్రోయఁబంపుఁ
బట్టి కట్టఁ బంపు బాధింపఁగా బంపు, బాలుఁ గినిసి దనుజపాలుఁ డధిప. 198

సీ. ఒకవేళ నభిచారహోమంబు సేయించు నొకవేళ నెండల నుండఁ బంచు
నొకవేళ వానల నుపహతి నొందించు నొకవేళ రంధ్రంబు లుక్కఁ బట్టు
నొకవేళఁ దనమాయ నొదవించి బెగడించు నొకవేళ మంచున నొంటి నిలుపు
నొకవేళఁ బెనుగాలి కున్ముఖుఁ గావించు నొకవేళఁ బాఁతించు నుర్వియందు

తే. నీరు నన్నంబు నిడనీక నిగ్రహించుఁ
గశల నడిపించు ఱువ్వించు గండశిలల
గదల వ్రేయించు వేయించు ఘనశరములఁ
గొడుకు నొకవేళ సమరారి క్రోధి యగుచు. 199

వ. మఱియు ననేకమారణోపాయంబులఁ బొపరహితుం డైనపాపని రూపుమాప
లేక యేకాంతంబున దురంతచింతాపరిశ్రాంతుం డయి రాక్షసేంద్రుఁడు దన

మనంబున. 200

ఉ. ముంచితి వార్ధులక్ గదల మొత్తితి శైలతటంబులందు ద్రో
బ్బించితి శస్త్రరాజిఁ బొడిపించితి మీఁద నిభేంద్రపంక్తి జో
ప్పించితి ధిక్కరించితి శపించితి ఘోరదవాగ్నులందుఁ ద్రో
యించితిఁ బెక్కుపాట్ల సలయించితిఁ జావఁ డి దేమి చిత్రమో. 201

చ. ఎఱుఁగఁడు జీవనౌషధము లెవ్వరు భర్తలు లేరు బాధలం
దరలఁడు నైజతేజమునఁ దథ్యము జాడ్యము లేదు మిక్కిలిక్
మెఱయుచు నున్నవాఁ డొకనిమేషము ధైన్యము నొందఁ డింక నే
తెఱఁగునఁ ద్రుంతు వేసరితి దివ్యము వీనిప్రభావ మెట్టిదో. 202

వ. అదియునుం గాక తొల్లి శునశ్శేఫుం డనుమునికుమారుండు దండ్రిచేత యాగ
పశుత్వంబునకు దత్తుం డయి తండ్రి తనకు నపకారి యని తలంపక బ్రదికిన
చందంబున. 203

క. ఆగ్రహమున నేఁ జేసిన, నిగ్రహములు పరులతోడ నెఱి నొకనాఁడున్
విగ్రహము లనుచుఁ బలుకఁ డ,నుగ్రహములుగా స్మరించు నొవ్వఁడు మదిలోన్.

వ. కావున వీఁడు మహాప్రభావసంపన్నుండు వీని కేమును భయంబు లేదు వీని
తోడివిరోధంబునం దనకు మృత్యువు సిద్ధించు నని నిర్ణయించి చిన్నవోయి
ఖిన్నుండై ప్రసన్నుండు గాక క్రిందుసూచుచు విషణ్ణుం డై చింతనంబు సేయు
చున్న రాజునకు మంతనంబునఁ జండామర్కు లి ట్లనిరి. 205

శా. శుభ్రఖ్యాతివి నీప్రతాపము మహాచోద్యంబు దైత్యేంద్ర రో
షభూర్యుగ్మవిజృంభణంబున దిగీశవ్రాతముం బోరులక్
విభ్రాంతంబుగఁ జేసి యేలితి గదా విశ్వంబు వీఁ డెంత యీ
దభోగ్యక్తుల్ గుణదోషహేతువులు చింతం బొంద నీ కేటికిన్. 206

శా. వక్రుం డైనజనుండు వృద్ధగురుసేవంజేసి మేధానయో
పక్రాంతిన్ విలసిల్లు మీఁదట వయఃపాకంబుతో బాలకున్
శక్రద్వేషణబద్ధుఁ జేయుచు మదిం జాలింపుమీ రోషమున్
శుక్రాచార్యులు వచ్చునంత కితఁడున్ సుశ్రీయుతుం డయ్యెడున్. 207

వ. అని గురుపుత్రులు పలికిన రాక్షసేశ్వరుండుగృహస్థు లైనరాజులకుం నుపదేశింపఁ
దగినధర్మార్థకామంబులు ప్రహ్లాదునకు నుపదేశింపుం డని యనుజ్ఞ సేసిన వారు
నతనికిఁ ద్రివర్గంబు నుపదేశించిన నతండు రాగద్వేషంబులచేత విషయాసక్తు
లైనవారలకు గ్రాహ్యంబు లైనధర్మార్థకామంబులుఁ దనకుం గ్రాహ్యంబు లని
యును వ్యవహారప్రసిద్ధికొఱకైనభేదంబు గాని యాత్మ భేదంబు లే దనియును
ననర్థంబులయం దర్థకల్పన సేయుట దిగ్భ్రమం బనియును నిశ్చయించి గురూప
దిష్టశాస్త్రంబులు మంచి వని తలంపక గురువులు దమగ్రహాభిప్రాయానుసారంబు

లకుం బోయినసమయంబున. 208

క. ఆటలకుఁ దన్ను రమ్మని, పాటించి నిశాటసుతులు భాషించిన దో
షాటకులేంద్రకుమారుఁడు, పాటవమున వారిఁ జేరిఁ ప్రజ్ఞాన్వితుఁ డై. 209

క. చెప్పఁ డొకచదువు మంచిది, చెప్పెడిఁ దగులములు చెవులు చిందఱి గొనఁగా
నెప్పుడు మనమొడ నొజ్జలు, చెప్పెద నొకచదువు వినుఁడు చిత్తము లలరన్. 210

వ. అని రాజకుమారుండు గావునఁ గరుణించి సంగడికాండ్రతోడ నగియొడిచందం
బునఁ గ్రీడ లాడుచు సమానవయస్కు లైనదైత్యకుమారుల కెల్ల నేకాంతం
బున ని ట్లనియె. 211

ఉ. బాలకులార రండు మనప్రాయపుబాలురు గొంద ఱుర్వికై
గూలుట గంటిరే గురుఁడు క్రూరుఁ డనర్థచయంబునందు దు
శ్శీలత నర్థకల్పనముఁ జేసెడి గ్రాహ్యము గాదు శాస్త్ర మే
మే లెఱిఁగించెదఁ వినిన మీకు నిరంతరభద్ర మయ్యెడిన్. 212

వ. వినుండు సకలజన్మంబులందును ధర్మాచరణకారణం బయినమానుషజన్మంబు
దుర్లభం బందుఁ బురుషత్వంబు దుర్గమం బదియు శతవర్షపరిమితం బైనజీవిత
కాలంబున నియతం బై యుండు నందు సగ మంధకారబంధురం బయి రాత్రి
రూపంబున నిద్రాదివ్యవహారంబుల నిరర్థకం బయి చనుఁ జిక్కినపంచాశ
ద్వత్సరంబులందును బాల్యకైశోరవయోవిశేషంబుల వింశతిహాయనంబులుగడ
చుఁ గడమనుప్పదియబ్దంబులు నింద్రియంబులచేతఁ బట్టునడి దురవగాహంబు
లయినకామక్రోధలోభమోహమదమత్సరంబు లనుపాశంబులం గట్టువడి విడి
వడ సమర్థుండు గాక ప్రాణంబులకంటె మధురాయమాన మైనతృష్ణకు లో నై
భృత్యతస్కరవణిక్కర్మంబులఁ బ్రాణహాని యైన నంగీకరించి పరార్థంబుల నర్థిం
చుచు రహస్యసంభోగ చాతుర్యసౌందర్యవిశేషంబుల ధైర్యవల్లికాలవిత్రంబు
లయినకళత్రంబులను మహానీయమంజులమధురాలాపంబులు గలిగి వశు లయిన
శిశువులను శీలవయోరూపధన్యలగుకన్యలనువినయవివేకవిద్యాలంకారులయిన
కుమారులను గామితఫలప్రదాత లగుభ్రాతలనుమత్ప్రేమదైన్యజనకులయిన
జననీజనకులను సకలసౌజన్యసింధువు లయినబంధువులను ధనకనకవస్తువాహన
సుందరంబు లయినమందిరంబులను సుకరంబు లైనపశుభృత్యనికరంబులను వంశ
పరంపరాయత్తంబు లయిన విత్తంబులను వర్జింప లేక సంసారంబు నిర్జించు
నుపాయంబుఁ గానక తంతువర్ధంబున నిర్గమద్వారశూన్యం బయినమందిరంబుఁ
జేరిచిక్కువడి వెడలెడిపాటవంబు చాలక తగులుపడుకీటకంబుచందంబున గృహా
స్థుండు స్వయంకృతకర్మబద్ధుండై శిశ్నోదరాదిసుఖంబులఁ బ్రమత్తుం డయి నిజ
కుటుంబపోషణపారవశ్యంబున విరక్తిమార్గంబుఁ దెలియ నేరక స్వకీయపరకీయ
భిన్నభావంబున మోహకారంబునం బ్రవేశించుం గావునఁ గౌమారసమయంబున

మనీషాగరిష్ఠుం డై పరమభాగవతధర్మంబు ననుష్ఠింపవలయు దుఃఖంబులు వాంఛితంబులు గాక చేకుఱుభంగి సుఖంబులును గాలానుసారంబు లై లబ్ధంబులగుం గావున వృథాప్రయాసంబున నాయుర్వ్యయంబు సేయం జనదు హరిభజనంబున మోక్షంబు సిద్ధించు విష్ణుండు సర్వభూతంబులకు నాత్మేశ్వరుండు ప్రియుండు ముముక్షు వైనదేహికి దేహసానపర్యంతంబు నారాయణచరణారవిందసేవనంబు కర్తవ్యంబు. 213

సీ. కంటిరే మనవారు ఘనులు గృహస్థు లై విషలు లై కైకొన్న వెట్టితనము
భద్రార్థు లై యుండి పాయరు సంసారపద్ధతి నూరక పట్టువడిరి
కలయోనులం దెల్ల గర్భాద్యవస్థలఁ బురుషుండు దేహి యై పుట్టుచుండుఁ
దన్నెఱుంగఁడు కర్మతంత్రుఁ డై కడపట ముట్టఁడు భవశతములకు నయిన

ఆ దీన శుభము లేదు దివ్యకీర్తియు లేదు, జగతిఁ బుట్టి పుట్టి చచ్చి చచ్చి
పొరల నేల మనకుఁ బుట్టని చావని, త్రోవ వెదకికొనుట దొడ్డబుద్ధి. 214

శా. హాలాపానవిజృంభమాణమదగర్వాతీతదేహోల్లస
ద్బాలాలోకనశృంఖలానిచయసంబద్ధాత్ముఁ డై లేశమున్
వేలానిస్సరణంబు గానక మహావిద్వాంసుఁడుం గామినీ
హేలాకృష్టకురంగశాబక మగుఁ బో నస్థితిఁ వింటిరే. 215

ఆ. విషయసక్తు లైనవిబుధాహితులతోడి, మునికి వలదు ముక్తిమార్గవాంఛ
నాదిదేవు విష్ణు నాశ్రయింపుఁడు ముక్త, సంగజనులఁ గూడి శైశవమున. 216

వ. కావున విషయంబులఁ జిక్కువడినరక్కసులకు హరిభజనంబు శక్యంబు గాదు రమ్య మయ్యును బహుతరప్రయాసగమ్య మని తలంచితిరేనిఁ జెప్పెద సర్వభూతాత్మకుండై సర్వదిక్కాలసిద్ధుండై బ్రహ్మ కడపలగాఁ గలచరాచరస్థూలసూక్ష్మజీవసంఘంబులందును నభోవాయుకుంభినీసలిలతేజంబు లనియెడుమహాభూతంబులయందును భూతవికారంబు లయినఘటపటాదులయందును గుణసామ్యం బయినప్రధానమందును గుణవ్యతికరం బైనమహత్తత్త్వాదియందును రజస్సత్త్వతమోగుణంబులయందును భగవంతుం డవ్యయుండీశ్వరుండు పరమాత్మ పరబ్రహ్మ మనియెడువాచకశబ్దంబులు గల్గి కేవలానుభవానందస్వరూపకుండు నవికల్పితుండు ననిర్దేశ్యుండు నయినపరమేశ్వరుండు త్రిగుణాత్మకంబై నతనదివ్యమాయచేత నంతర్హితైశ్వర్యం డై వ్యాప్యవ్యాపకరూపంబులం జేసి దృశ్యుండును ద్రష్టయు భోగ్యుండును భోక్తయు నయి నిర్దేశింపం దగి వికల్పితుండై యుండుఁ దత్కారణంబున నాసురభావంబు విడిచి సర్వభూతంబులందును దయాసుహృద్భావంబులు కర్తవ్యంబులు దయాసుహృద్భావంబులు గల్గిన నధోక్షజుండు సంతసించు ననంతుం డాద్యుండు హరి సంతసించిన నలభ్యం బెయ్యది యులేదు జనార్దనచరణసరసీరుహాయుగళస్మరణసుధారసపానపరవశులమైతిమేని

మనకు దైవవశంబున నకాంక్షితంబు లై సిద్ధించుధర్మార్థకామంబులు కాంక్షి
తం బై సిద్ధించు మోక్షం బననేల త్రివర్గంబును నాత్మవిద్యయుం దర్క-దండనీతి
జీవికాదు లన్నియుఁ ద్రైగుణ్యవిషయంబు లయినవేదంబులవలనం బ్రతిపాద్యం
బులు నిస్త్రైగుణ్యలక్షణంబునం బరమపురుషుం డైనహరికి నాత్మసమర్పణంబు
సేయుట మేలు పరమాత్మతత్త్వజ్ఞానోదయంబునం జేసి స్వపరభ్రాంతి సేయక
పురుషుండు యోగావధూతత్వంబున నాత్మవికల్పభేదంబునం గలలోఁ గన్నవి వే
షంబులభంగిం దథ్యం బనక మిథ్య యని తలంచు ననీ మజేయుఁ బ్రహ్లాదుం
డి ట్లనియె. 217

మ. నరుఁడుం దానును మైత్రితో మెలఁగుచుఁ నారాయణుం డింతయుఁ
వరుసఁ నారదసంయమీశ్వరునకుఁ వ్యాఖ్యానముం జేసె ముఁ
హరిభక్తాంఘ్రిపరాగశుద్ధతను లేకాంతుల్ మహాకించనుల్
పరతత్త్వజ్ఞులు గాని నేరరు మదిఁ భావింప నీజ్ఞానమున్. 218

వ. తొల్లి నేను దివ్యదృష్టి గలనారదమహాముని వలన సవిశేషం బయినయాజ్ఞానం
బును బరమభాగవతధర్మంబును వింటి ననిన వెఱఁగుపడి దైత్యబాలకు లద్దనుజ
రాజకుమారున కి ట్లనిరి. 219

ఉ. మంటిమి గూడి భార్గవకుమారకులొద్ద ననేకశాస్త్రముల్
వింటిమి లేఁడు సద్గురుఁడు వే ఱొకఁ డెన్నఁడు రాజశాల ము
క్కంటికి నైన రాదు చొరఁగా వెలికిం జన రాదు నీకు ని
ష్కంటకవృత్తి నెవ్వఁడు ప్రగల్భుఁడు సెప్పె గుణాఢ్య చెప్పుమా. 220

క సేవింతుము నిన్నెప్పుడు, భావింతుము రాజసనుచు బహుమానములం
గావింతుము తెలియము నీ, కీనింతమతిప్రకాశ మేక్రియఁ గలిగెన్. 221

వ. అని యిట్లు దైత్యనందనులు దన్నడిగినఁ బరమభాగవతకులాలంకారుం డైన
ప్రహ్లాదుండు సగి తనకుఁ బూర్వంబు వినంబడిననారదుమాటలు దలంచి
యి ట్లనియె. 222

శా. అక్షీణోగ్రతపంబు మందరముపై నర్థించి మాతండ్రి శు
ద్ధక్షాంతిం జని యుండఁ జీమగమిచేతఁ భోగిచందంబునఁ
భక్షింపంబడెఁ బూర్వపాపములచేఁ బాపాత్మకుం డంచు ముఁ
రక్షస్సంఘముమీఁద నిర్జరులు సంరంభించి యుద్ధార్థు లై. 223

శా. ప్రస్థానోచితభేరిభాంకృతులతోఁ బాకారియుం దారు శా
ర్దస్థైర్యంబుల నేఁగుదెంచినఁ దదీయాటోపవిభ్రాంతు లై
స్వస్థామల్ దిగనాడి పుత్రధనయోషామిత్రసంపత్కళా
ప్రస్థానంబులు డించి పాఱి రసురుల్ ప్రాణావనోద్యుక్తు లై. 224

మత్తకోకిలము. ప్రల్లదంబున వేల్పు లుత్థలిఁ బాఱి రాజనివాసముం

గొల్లవెట్టి సమస్తవిత్తమునుఁ గ్రూరతం గొనిపోవఁగా
నిల్లు సొచ్చి విశంకుఁడై యమరేశ్వరుం డదలించి మా
తల్లిఁ దాఁ జెఱపట్టి సిగ్గునఁ దప్తయై విలపింపఁగాన్, 225

వ. ఇట్లు సురేంద్రుండు మాతల్లిం జెఱిగొని పోవుచుండ నమ్ముగుద కురరి యను పులుఁగుక్రియ మొఱ లిడినఁ దెఱువున దైవయోగంబున నారదుండు పొడగని యి ట్లనియె.

ఉ. స్వర్భవనాధినాథ సురసత్తమ వేల్పులలోన మిక్కిలిఁ
నిర్భరపుణ్యమూర్తివి సునీతివి మానినిఁ బట్టి నేల యీ
గర్భిణి నాతురఁ విడువు కల్మషమానసురాలు గాదు నీ
దుర్భరరోషమునఁ నిలుపు దుర్జయుఁ డైననిలింపవైరిపై. 223

వ. అనిన వేల్పుఁదపసికి వేయిగన్నులవర యి ట్లనియె.

ఉ. అంతనిధాన మైనదివిజాధిపువీర్యము దీనికుక్షిఁ న
త్యంతసమృద్ధి నొందెడి మహోత్తక కావునఁ దత్ప్రసూతిప
ర్యంతము బద్ధఁ జేసి జనితార్భకు వజ్రముధారఁ ద్రుంచి ని
శ్చింతుఁడ నై తుదిఁ విడుతు సిద్ధము దానవరాజవల్లభన్. 229

వ. అని పలికిన వేల్పుఁదెనికిం దపసి యి ట్లనియె. 230

శా. నిర్భీకుండు ప్రశస్తభాగవతుఁడున్ నిశ్చేష్టి జన్మాంతరా
విర్భూతాచ్యుతపాదభక్తిమహిమావిష్టుండు దైత్యాంగనా
గర్భస్థుం డగుబాలకుండు బహుసంగ్రామాద్యుపాయంబులన్
దుర్భేద్యంబునఁ బొంది చావఁడు భవద్దోర్దర్పవిభ్రాంతుఁ డై. 231

వ. అని దేవముని నిర్దేశించిన నతనివచనంబులు మన్నించి తానును హరిభక్తుండు గావున దేవేంద్రుండు భక్తిబాంధవంబున మాయవ్వను విడిచి వలగొని సుర లోకంబునకుం జనియె మునీంద్రుండును మజ్జననియందుఁ బుత్రికాభావంబు నేసి యూఱడించి నిజాశ్రమంబునకుం గొనిపోయి నీవు పతివ్రతవు నీయుదరంబునఁ బరమభాగవతుం డయినప్రాణి యున్నవాఁడు తపోమహాత్మ్యంబునం గృతార్థుం డై నీ పెనిమిటి రాఁగలం డందాఁక నీవిక్కడ నుండు మనిన సమ్మతించి.

శా. యోషారత్నము నాథదేవత విశాలోద్యోగ మాతల్లి ని
శ్శేషమ్యంబున నాథురాక మదిలో వాంఛించి నిర్దోష యై
యీషద్భీతియు లేక గర్భపరిరక్షేచ్ఛన్ విచారించి శు
శ్రూషల్ సేయుచు నుండె నారదునకున్ సువ్యక్తశీలంబునన్. 233

వ. ఇట్లు దనకుఁ బరిచర్య సేయుచున్నదైత్యరాజకుటుంబినికి నాశ్రితరక్షావిశారదుం డైననారదుండు నిజసామర్థ్యంబున నభయం బిచ్చి గర్భస్థుండ నైననన్ను నుద్దే శించి ధర్మతత్త్వంబును నిర్మలజ్ఞానంబును నుపదేశించిన నమ్ముద్దియ దద్దయుం

చెద్ద కాలంబునాఁటివినికి గావున నాఁడుది యగుటంజేసి పరిపాటి దప్పి సూటి
లేక మఱిచె నారదుండు నాయెడఁ గృప గలనిమి త్తంబున. 234

క. వెల్లిగొని నాఁటనుండియు, నుల్లసితం బైనదైవయోగంబున శో
భిల్లెడు మునిమతమంతయు, నుల్లంబున మఱుపు పుట్ట దొకనాఁ డైనన్. 235

ఆ. విసుఁడు నాదుపలుకు విశ్వసించితిరేని, సతుల కయిన బాలజనుల కయినఁ
దెలియవచ్చు మేలు దేహాద్యలంకార, దళననిపుణ మైనతపసిమతము. 236

వ. అని నారదోక్తప్రకారంబున బాలకులకుఁ బ్రహ్లాదుం డిట్లనియె నీశ్వరమూర్తి
యైనకాలంబునంజేసి వృక్షంబు గలుగు చుండ ఫలంబునకు జన్మసంస్థానవర్ధ
నాపక్షీణత్వపరిపాకనాశంబులు ప్రాప్తంబు లైన తెఱంగున దేహంబునకుంగాని
షడ్భావవికారంబు లాత్మకు లే వాత్మ నిత్యుండు క్షయరహితుండు శుద్ధుండు
క్షేత్రజ్ఞుండు గగనాదులకు నాశ్రయుండుఁ గ్రియాశూన్యుండు స్వప్రకాశుండు
సృష్టిహేతువు వ్యాపకుండు నిస్సంగుండుఁ బరిపూర్ణుండు నొక్కఁడు నని
వివేకసమర్థంబు లగునాత్మలక్షణంబులు పండ్రెండు నెఱుంగుచు దేహాదులందు
మోహజనకంబు లగునహంకారమమకారంబులు విడిచి పసిండిగనులు గలనెల
వున విభాగ్యజమానకనక లేశంబు లైనపాషాణాదులందుఁ బుట్టంబు పెట్టి వహ్ని
యోగంబునఁ గరంగ నూది హేమకారకుండు పాటవంబున హాటకంబుఁ
బడయుభంగి నాత్మకృతకార్యకారణంబుల నెఱిం గెడినేర్పరి దేహంబునం దాత్మ
సిద్ధికొఱకు నయినయుపాయంబునంజేసి బ్రహ్మభావంబు బడయు మూలప్రకృ
తియు మహదహంకారంబులును బంచతన్మాత్రంబులు నివి యెనిమిదియుం
బ్రకృతు లనియు రజస్సత్త్వతమంబులు మూఁడును బ్రకృతిగుణంబు లనియును
గర్మేంద్రియంబు లయినవాక్పాణిపాదపాయూపస్థంబులును జ్ఞానేంద్రియంబు
లైనశ్రవణనయనరసనాత్వఘ్రాణంబులును మనంబును మహీసలిలతేజోవాయు
గగనంబులును నివి పదాఱును వికారంబు లనియును గపిలాదిపూర్వాచార్యుల
చేతఁ జెప్పం బడియె సాక్షిత్వంబున నీయిరువదేఁటిని నాత్మ గూడి యుండుఁ
బెక్కంటికూటువ దేహ మదియు జంగమస్థావరరూపంబుల రెండువిధంబు
లయ్యె మూలప్రకృతి మొద లయినవర్గంబునకు వేఱై మణిగణంబులం జొచ్చి
యున్నసూత్రంబుచందంబున నాత్మ యిన్నింటియందునుం జొచ్చి దీపించు
నాత్మకు జన్మస్థితిలయంబులు గల వంచు మిథ్యాతత్పరులు గాక వివేకశుద్ధమైన
మనంబునం జేసి విచారించి దేహంబునం దాత్మ వెదకవలయు నాత్మకు నవస్థలు
గలయ ట్లుండుఁ గాని యవస్థలు లేవు జాగరణస్వప్నసుషుప్తు లనువృత్తు లెవ్వని
చేత గంధాశ్రయుండయినవాయువునెఱిం గెడుభంగిం ద్రిగుణాత్మకంబు లయి
కర్మజన్యంబు లయ్యినబుద్ధిభేదంబుల నాత్మ నెఱుంగం దగు నని చెప్పి. 237

సీ సంసార మిది బుద్ధిసాధ్యము గుణకర్మగణబద్ధ మజ్ఞానకారణంబు
కలవంటి దింతియ కాని నిక్కము గాదు సర్వార్థములు మనస్సంభవములు
స్వప్నజాగరములు సమములు గుణశూన్యుఁ డగుపరమునికి గుణాశ్రయమున
భవవినాశంబులు పాటిల్లిన ట్లుండుఁ బట్టి చూచిన లేవు బాలురార

తే. కడఁగి త్రిగుణాత్మకము లైనకర్మములకు,జనకమై వచ్చునజ్ఞానసముదయమును
ఘనతరజ్ఞానవహ్నిచేఁ గాల్చి పుచ్చి, కర్మవిరహితు లై హరిఁ గనుట మేలు

వ. అది గావున గురుశుశ్రూషయు సర్వలాభసమర్పణంబును సాధుజనసంగమం
బును నీశ్వరప్రతిమాసమారాధనంబును హరికథాతత్పరత్వంబును వాసుదేవుని
యందలిప్రేమయు నారాయణగుణకర్మనామకీర్తనంబును వైకుంఠచరణకమల
ధ్యానంబును విశ్వంభరమూర్తివిలోకనపూజనంబును మొద లయినవిజ్ఞాన
వైరాగ్యలాభసాధనంబు లైనభాగవతధర్మంబులపై రతి గలిగి సర్వభూతంబుల
యందు నీశ్వరుండు భగవంతుం డాత్మ గలం డని సమ్మానంబు సేయుచుఁ గామ
క్రోధలోభమోహామదమాత్సర్యంబుల గెలిచి యింద్రియవర్గంబును బంధించి
భక్తి సేయుచుండ నీశ్వరుం డయినవిష్ణుదేవునియందలిగతి సిద్ధించు. 239

సీ. దనుజారిలీలావతారంబులందలిశౌర్యకర్మంబులు సద్గుణములు
విని భక్తుఁడగువాఁడు వేడ్కతోఁ బులకించి కన్నుల హర్షాశ్రుకణము లొలుక
గద్గదస్వరముతోఁ గమలాక్ష వైకుంఠ వరద నారాయణ వాసుదేవ
యనుచు నొత్తిలిపాడు నాడు నాక్రోశించు నగుఁజితనముసేయు నతి యొనర్చు

తే. మరలుకొనియుండుఁదనలోన మాటలాడు, వేల్పుసోఁకినపురుషునివ్యత్తిఁ దిరుగు
బంధములఁబాసియజ్ఞానపటలిగాల్చి, విష్ణుఁబ్రాపించుఁ దుది భక్తివివశుఁ డగుచు.

వ. కావున రాగాదియుక్తమనస్కుం డయినశరీరికి సంసారచక్రనివర్తకం బయిన
హరిచింతనంబు బ్రహ్మమందలినిర్వాణసుఖం బెట్టి దట్టి దని బుధులు దెలియు
దురు హరిభజనంబు దుర్గమంబు గాదు హరి సకలప్రాణిహృదయంబులయందు
నంతర్యామి యై యాకాశంబుభంగి నుండు విషయార్జనంబుల నయ్యెడిది లేదు
నిమిషభంగురప్రాణు లయినమర్త్యులకు మమకాస్పదంబులును జంచలంబు
లును నైన పుత్రమిత్రకళత్రపశుభృత్యబలబంధురాజ్యకోశమణిమందిరమంత్రి
మాతంగమహీప్రముఖవిభవంబులు నిరర్థకంబులు యాగప్రముఖపుణ్యలబ్ధంబు
లైనస్వర్గాదిలోకభోగంబులు పుణ్యానుభవక్షీణంబులు గాని నిత్యంబులు గావు
నరుండు విద్వాంసుండ నని యభిమానించి కర్మంబు లాచరించి యమోఘంబు
లయినవిపరీతఫలంబుల నొందుఁ గర్మంబులు గోరక చేయవలయుఁ గోరి చేసిన
దుఃఖంబులు ప్రాపించుఁ బురుషుండు దేహంబుకొఱకు భోగంబుల నపేక్షించు
దేహంబు నిత్యంబు గాదు తోడ రాదు మృతం బయినదేహమును శునకాదులు
భక్షించు దేహి కర్మంబు లాచరించి కర్మబద్ధుం డయి క్రమ్మఱిం గర్మానుకూలం

బయినదేహంబుఁ దాల్చు నజ్ఞానంబునంజేసి పురుషుండు కర్మదేహంబుల విస్తరించు నజ్ఞానతంత్రంబులు ధర్మార్థకామంబులు జ్ఞానలభ్యంబు మోక్షంబు మోక్షప్రదాత యగుహరి సకలభూతంబులకు నాత్మేశ్వరుండు ప్రియుండు దనచేత నయినమహాభూతంబులతోడ జీవసంజ్ఞితుఁ డయి యుండు నిష్కాముఁ డై హృదయగతుం డయినహరిని నిజభక్తిని భజింప వలయు. 241

క. దానవదైత్యభుజంగము, మానవగంధర్వసురసమాజములో ల
క్ష్మీనాథుచరణకమల, ధ్యానంబున నెవ్వఁ డయిన ధన్యత నొందున్. 242

క. చిక్కఁడు వ్రతములఁ గ్రతువులఁ, జిక్కఁడు దానముల శౌచశీలతపములం
జిక్కఁడు యుక్తిని భక్తిని, జిక్కినక్రియ నచ్యుతుండు సిద్ధము సుండీ. 243

క. చాలదు భూదేవత్వము, చాలదు దేవత్వ మధికశాంతత్వంబుం
జాలదు హరి మెప్పింప వి, శాలోద్యములార భక్తి చాలినభంగిన్. 244

ఆ. దనుజభుజగయక్షదైత్యమృగాభీర, సుందరీవిహంగశూద్రశబరు
లైన బాపజీవు లైన ముక్తికిఁ బోదు, రఖిలజగము విష్ణుఁడనుచుఁ దలఁచి.

క. గురువులు దమకును లోఁబడు, తెరువులు సెప్పెదరు విష్ణుదివ్యపదవికిం
దెరువులు సెప్పరు చీఁకటిఁ, బరువులు పెట్టంగ నేల బాలకులారా. 246

క. తెం డెల్లపుస్తకంబులు, నిం డాచార్యునకు మరల నేకతమునకుఁ
రండు విశేషము సెప్పెదఁ, బొం డొల్లనివారు కర్మపుంజముపా లై. 247

క. ఆడుదము మనము హరి రతిఁ, బాడుద మేప్రొద్దు విష్ణుభద్రయశంబుల్
వీడుదము దనుజసంగతిఁ, గూడుదము ముకుందభక్తికోటిక సూటిన్. 248

క. విత్తము సంస్కృతిపటలము, వ్రత్తము కామాదివైరివర్గంబుల నేఁ
డిత్తము చిత్తము హరికిని, జొత్తము నిర్వాణపదము శుభమగు మనకున్.

వ. అని యిట్లు ప్రహ్లాదుండు రహస్యంబున నయ్యెలవేళల రాక్షసకుమారులకు నప
వర్గమార్గం బెఱిఁగించిన వారును గురుశిక్షితంబు లైనచదువులు చాలించి నా
రాయణభక్తి చిత్తంబులం గీలించి యుండుటం జూచి వారలయేకాంతభావంబు
దెలిసి వెఱచి వచ్చి శుక్రనందనుండు శక్రవైరి కిట్లనియె. 250

శా. రక్షోబాలుర నెల్ల నీకొడుకు చేరం జీరి లోలోన నా
శిక్షామార్గము లెల్లఁ గల్ల లని యాక్షేపించి తా నందఱిక్
మోక్షాయత్తులఁ జేసినాఁడు మనకుఁ మోసంబు వాటిల్లె నీ
దక్షత్వంబునఁ జక్కఁ జేయ వలయుఁ దై తేయవంశాగ్రణీ. 251

క. ఉల్లసితవిష్ణుకథనము, లెల్లప్పుడు మాకుఁ జెప్పఁ డీగురుఁ డని న
న్నుల్లఁఘించి కుమారకు, లొల్లరు చదువంగ దానవోత్తమ వింటే. 252

క. ఉడుగఁడు మధురిపుకథనము, విడివడి జడుపగిదిఁ దిరుగు వికసనమున నే
నొడివిననొడువులు నొడువఁడు, దుడుకనిఁ జదివింప మాకు దుర్లభ మధిపా.

క. చొక్కపురక్కసికులమున, వెక్కురు జన్మించినాఁడు విష్ణునియందున్
నిక్కపుమక్కువ విడువం, డెక్కడిసుతుఁ గంటి రాక్షసేశ్వర వెట్టిన్. 254

వ. అని యిట్లు గురుసుతుండు చెప్పినఁ గొడుకువలనివిరోధవ్యవహారంబులు కర్ణ
రంధ్రంబుల ఖడ్గప్రహారంబు లయి సోఁకిన బిట్టు మిట్టిపడి పాదాహతం బైన
భుజంగంబుభంగిఁ బవనప్రేరితం బైనదవానలంబుచందంబున దండతాడితం
బయినకంఠీరవంబుకైనడి భీషణరోషరసావేశజాజ్వల్యమానచిత్తుండును బుత్ర
సంహారోద్యోగాయత్తుండును గంపమానగాత్రుండును నరుణీకృతనేత్రుండును
నై కొడుకును రప్పించి సమ్మానకృత్యంబులు దప్పించి నిర్దయుం డై యశని
సంకాశభాషణంబుల నదల్చుచు. 255

శా. సూనుశ్శాంతగుణప్రధాను నతిసంశుద్ధాంచితజ్ఞాను న
జ్ఞానారణ్యకృశాను నంజలిపుటీసంభ్రాజమానుఁ సదా
శ్రీనారాయణపాదపద్మయుగళీచింతామృతాస్వాదనా
ధీనుఁ ధిక్కరణంబు సేసి పలికెఁ దేవాహితుం డుగ్రతన్. 256

సీ. అస్మదీయం బగునాదేశమునఁ గాని మిక్కిలి రవి మింట మెఱయ వెఱచు
నన్నికాలములందు ననుకూలుఁ డై కాని విద్వేషి యై గాలి వీవ వెఱచు
మత్ప్రితాపానలమండీకృతార్చి యై విచ్చలవిడి నగ్ని వెలుఁగ వెఱచు
నతితీక్ష్ణ మైనసా యాజ్ఞ నుల్లంఘించి శమనుండు ప్రాణులఁ జంప వెఱచు

తే. నింద్రుఁ డొదల నామ్రోల నెత్త వెఱచు, నమరకిన్నరగంధర్వయక్షవిహగ
నాగవిద్యాధరావలి నాకు వెఱచు, నేల వెఱవవు పలువ నీ కేది దిక్కు. 257

శా. ప్రజ్ఞావంతులు లోకపాలకులు శుంభద్వేషు లయ్యున్ మదీ
యాజ్ఞాభంగము సేయ నోడుదురు రోషాపాంగదృష్టిన్ వివే
కజ్ఞానచ్యుత మై జగత్త్రితయముం గంపించు నీ విట్టిచో
నాజ్ఞోల్లంఘున మెట్లు సేసితివి సాహంకారతన్ దుర్మతీ. 258

శా. కంఠక్షోభము గాఁగ నొత్తిలి మహాగాఢంబుగా డింభ వై
కుంఠుం జెప్పెదు దుర్జయుం డనుచు వైకుంఠుండు వీరవ్రతో
త్కంఠాబంధురుఁడేని నే నమరులన్ ఖండింప దండింపఁగాఁ
గుంఠీభూతుఁడు గాక రా వలదె మద్భోరాహవక్షోణికిన్. 259

శా. ఆచారోక్తము గాక బాలురకు మోక్షోక్తిఁ బుట్టించి నీ
వాచాలత్వముఁ జూపి విష్ణు నహితున్ వర్ణించి మద్దైత్యవం
శాచారంబులు నీవు సేసితివి మూఢాత్ముం గులద్రోహి నిన్
నీచుం జంపుట మేలు చంపి కులమున్ నిర్దోషముం జేసెదన్. 260

క. దిక్కులు గెలిచితి నన్నియు, ది క్కెవ్వఁడు రోరి నీకు దేవేంద్రాదుల్
దిక్కులరాజులు వే ఱొక, ది క్కెఱుఁగక కొలుతు రితఁడె దిక్కని నన్నున్.

క. బలవంతుఁడ నే జగముల, బలములతోఁ జనక వీరభావమున మహా
బలుల జయించితి నెవ్వని, బలమున నాఁడెదవు నాకుఁ బ్రతివీరుఁడ వై. 262

వ. అనినఁ దండ్రికి మెల్లన వినయంబునఁ గొడు కిట్లనియె. 263

క. బలయుతులకు దుర్బలులకు, బల మెవ్వఁడు నీకు నాకు బ్రహ్మాదులకున్
బల మెవ్వఁడు ప్రాణులకును, బల మెవ్వం డట్టినిభుఁడు బల మసురేంద్రా. 264

క. దిక్కులు కాలముతో నే, దిక్కున లే కుండుఁ గలుగు దిక్కుల మొద లై
దిక్కు గలలేనివారికి, దిక్కయ్యెడువాఁడు నాకు దిక్కు మహత్తా. 265

సీ. కాలహేపంబులఁ గ్రమవిశేషంబుల నలఘుకృతాశ్రయుం డయిననిభుఁడు
సత్త్వబలేంద్రియసహజప్రభావాత్ముఁ డై వినోదంబున నఖిలజగముఁ
గల్పించు రక్షించు ఖండించు నవ్యయుం డన్నిరూపములందు నతఁడు గలఁడు
చిత్తంబు సమముగాఁ జేయుము మార్గంబుఁ దప్పి వర్తించుచిత్తంబుకంటె

తే. వైరు లెవ్వరు చిత్తంబు వైరి గాక, చిత్తమును నీకు వశముగాఁ జేయవయ్య
మదయుతాసురభావంబు మానవయ్య, యయ్యనీమ్రోలమేలాడరయ్యజనులు. 266

ఉ. లోకము లన్నియుఁ గడియలోన జయించినవాఁడ వింద్రియా
నీకమునఁ జిత్తముఁ గొలువ నేరవు నిన్ను నిబద్ధుఁ జేయు నీ
భీకరశత్రు లార్వురఁ బ్రభిన్నులఁ జేసినఁ బ్రాణికోటిలో
నీకు విరోధి లేఁ డొకఁడు నేర్పునఁ జూడుము దానవేశ్వరా. 267

క. పాలింపుము శేముషి ను, న్మూలింపుము కర్మబంధముల సమదృష్టిం
జాలింపుము సంసారముఁ, గీలింపుము హృదయమందుఁ గేశవభక్తిన్. 268

వ. అనినఁ బరమభాగవతశేఖరునకు దోషాచరశేఖరుం డిట్లనియె. 269

క. చంపినఁ జచ్చెద ననుచును, గంపింపక యోగిపలున కరినోక్తుల నగ్
గుంపించెదు చావునకుం, దెంపరి వై పదరువాని తెఱఁగునఁ గుమతీ. 270

శా. నాతోడం బ్రతిభాష లాడెదు జగన్నాథుండు నాకంటె నీ
భూతశ్రేణికి రాజు లేఁ డొకఁడు సంపూర్ణప్రభావుండు మ
ద్భీతిం జంపిన మున్న నే వెదకితిం బల్మాఱు నారాయణుం
డేతద్విశ్వములోన లేఁడు మఱి వాఁ డెందుండురా దుర్మతీ. 271

క. ఎక్కడఁ గలఁ డేక్రియ నే, చక్కటి వర్తించు నెట్టిజాడను వచ్చుం
జక్కడుతు నిన్ను విష్ణునిఁ, బెక్కులు ప్రే లెదవు వానిభృత్యునిపగిదిన్. 272

వ. అనిన హరికింకరుండు శంకింపక హర్షపులకాంకురసంకలితవిగ్రహుండై యాగ్ర
హంబు లేక హృదయంబున హరిం దలంచి నమస్కరించి బాలవర్తనంబున
నర్తనంబు సేయుచు నిట్లనియె. 273

మ. కలఁ డంభోధి గలండు గాలిఁ గల ఁడాకాశంబునం గుంభినిం
గలఁ డగ్నిన్ దిశల్లం బగల్లు నిశలన్ ఖద్యోతచంద్రాత్మలం

గలఁ డొంకారమునం ద్రిమూర్తులఁ ద్రిలింగవ్యక్తులం దంతటం
గలఁ డీశుండు గలండు తండ్రి వెదకంగా నేల నీయాయెడన్. 274

క. ఇందుఁ గలఁ డందు లేఁ డని, సందేహము వలదు చక్రి సర్వోపగతుం
డెం దెందు వెదకి చూచిన, నందందే కలఁడు దానవాగ్రణి వింటే. 275

వ. అని యివ్విధంబున. 276

ను. హరి సర్వాకృతులం గలం డనుచుఁ బ్రహ్లాదుండు భాషింప స
త్వరుఁ డై యొందును లేఁడు లేఁ డని సుతుఁ డైత్యుండు తర్జింప శ్రీ
నరసింహాకృతి నుండె నచ్యుతుఁడు నానాజంగమస్థావరో
త్కరగర్భంబుల నన్ని దేశముల నుద్దండ ప్రభావంబునన్. 277

వ. అయ్యవసరంబున నద్దానవేంద్రుండు. 278

క. డింభక సర్వస్థలముల, నంభోరుహనేత్రుఁ డుండు ననుచు మిగుల సం
రంభంబునఁ బలికెద వీ, స్తంభంబునఁ జూపఁ గలవె చక్రిఁ గిక్రిన్. 279

క. స్తంభమునఁ జూపవేనిం, గుంభిని నీశిరముఁ ద్రుంచి గూల్పఁగ రహా
రంభమునఁ వచ్చి హరి వి, స్రంభంబున నడ్డపడఁగ శక్తుం డగునే 280

వ. అనిన భక్తవత్సలునిభటుం డిట్లనియె. 281

శా. అంభోజాసనుఁ డాది గాఁగఁ దృణపర్యంతంబు విశ్వాత్మఁ డై
సంభావంబున నుండుఁ ప్రోడ విపుల స్తంభంబునం దుండఁ డే
స్తంభాంతర్గతుఁ డయ్యె నుండుటకు నేసందేహమ్ము లేదు ని
ర్దంభత్వంబున నేఁడు గానఁబడఁ బ్రత్యక్షస్వరూపంబునన్. 282

వ. అనిన విని కరాళించి గ్రద్దన లేచి గద్దియ డిగ్గనుఱికి యొఱఁ బెట్టినఖడ్గంబు పెఱకి
కేల నమర్చి జళిపించుచు మహాభాగవతశిఖామణి యైన ప్రహ్లాదుని ధిక్కరించుచు.

ము. విసరా డింభక మూఢచిత్త గరిమ్ణ విష్ణుండు విశ్వాత్మకుం
డని భాషించెద వైన నిందుఁ గలఁడే యంచున్ మదోద్రేకియై
దనుజేంద్రుం డటుచేఁ వ్రేసెను మహోదగ్రప్రభాశుంభమ్ము
జనదృగ్భీషణదంభమ్ము హరిజనుస్సంరంభమ్ము స్తంభమున్. 284

శ్రీహరి నరసింహరూపంబున స్తంభంబునం దావిర్భవించుట.

వ. ఇట్లు దానవేంద్రుండు పరిగృహ్యమానవైరుండును వైరానుబంధజాజ్వల్యమాన
రోషానలుండును రోషానలజంఘన్యమానవిజ్ఞానవినయుండును వినయగాంభీర్య
ధైర్యజేగీయమానహృదయుండును హృదయచాంచల్యమానతామసుండును
దామసగుణచంక్రమ్యమాణస్థైర్యుండునునై విస్రంభంబున హుంకరించి బాలుని
ధిక్కరించి హరి నిందుఁ జూపు మని కనత్కనకమణిమయకంకణక్రేంకారశబ్ద
పూర్వకంబుగా దిగ్దంతిదంతభేదనపాటవప్రశస్తం బగుహస్తంబున సభామండప
స్తంభంబుఁ ద్రేసిన ద్రేటుతోడన దశదిశలను మిడుంగుఱుళ్ళు చెదరం జిటిలిపెటిలి

పడి బంభజ్యమానం బగునమ్మహా స్తంభంబువలనఁ బ్రళయవేళాసంభూతసప్త
స్కంధబంధురసమీరణసంఘటితఘోరజోఘుష్యమాణమహావలాహకవర్గనిర్గత
నిబిడనిష్ఠురదుస్సహానిర్ఘాతసంఘనిర్ఘోషనికాశంబు లైనచటచ్చటత్చటత్చటధ్వని
ప్రముఖభయంకరారావపుంజంబులు జంజన్యమానంబులయి యొగసి యాకాశ
కుహరాంతరాళంబు నిరవకాశంబుసేసి నిండినం బట్టసాలకదోధూయమానహృ
దయంబు లయినపరవశంబు లైనపితామహామహేంద్రవరుణవాయుశిఖిప్రముఖ
చరాచరజంతుజాలంబులతోడ బ్రహ్మాండకటాహంబు పగిలి పరిస్ఫోటితంబు
గాఁ బ్రఫుల్లపద్మయుగళసంకాశ భాస్వర చక్ర చాప హల కులిశ జలచర రే
ఖాంకితచారుచరణతలుండును జరణచంక్రమణఘనవినమితవిశ్వవిశ్వంభరాభార
ధారేయ దిక్కుంభికుంభీనసకుంభినీధర కూర్మకులశేఖరుండును దుగ్ధజలధిజాత
శుండాలశుండాదండమండితప్రకాండ ప్రచండమహోరుస్తంభయుగళుండును
ఘణఘణాయమాన మణికింకిణీగణ ముఖరితమేఖలావలయ వలయితపీతాంబర
శోభితకటిప్రదేశుండును నిర్జరనిమ్నగావర్తవర్తుల కమలాకరగంభీరనాభివివరుం
డును ముష్టిపరిమేయవినుతతనుతరస్నిగ్ధమధ్యుండును గులాచలసానుభాగసదృశ
కర్కశవిశాలవక్షుండును దుర్జనదనుజభటధైర్యలతికాలవిత్రాయమాణరక్షో
రాజవక్షోభాగవిశంకటక్షేత్రవిలేఖనచుంచులాంగలాయమానప్రతాపజ్వలన
జ్వాలాయమాన శరణాగతనయనచకోర చంద్రరేఖాయమాణ వజ్రాయుధప్రతి
మానభాసమాననిశాతనఖరతరముఖనఖరుండును శంఖచక్రగదాఖడ్గకుంతతో
మరప్రముఖ నానాయుధమహిత మహోత్తుంగమహీధరశ్యేంగసన్నిభవీరసాగర
వేలాయమానమాలికావిరాజమాననిరర్గళానేకనతభుజార్గళుండును మంజుమం
జీరమణిపుంజరంజిత మంజులహారకేయూర కంకణకిరీటమకరకుండలాది భూషణ
భూషితుండును త్రివళీయుతశిఖిశిఖరాభపరిణద్ధబంధురకంధరుండును ప్రకంపన
కంపితపారిజాతపాదపల్లవప్రతీకాశకోపావేశ సంచలితాధరుండును శరత్కాల
మేఘజాలమధ్యధగద్ధగాయమాన తటిల్లతాసమాన దేదీప్యమానదంష్ట్రాంకురుం
డును గల్పాంతకాలసకలభువనగ్రసనవిలసనవిజృంభమాణసప్తజిహ్వాజిహ్వాతులిత
తరలతరాయమాణ విభ్రాజమాన జిహ్వుండును మేరుమందరమహాగుహాంత
రాళవిస్తారవిపులవక్త్రనాసికావివరుండును నాసికావివరనిస్సరన్నిబిడనిశ్శ్వాస
నికరసంఘట్టనసంక్షోభితసంతప్యమానసప్తసాగరుండును బూర్వపర్వతవిదీర్ణత
మానఖద్యోతమండలసదృక్షసమంచితలోచనుండును లోచనాంచలసముత్క్షి-
ప్యమాణవిలోలకీలాభీలవిస్ఫులింగవితానరోరుధ్యమాన తారకాగ్రహమండలుం
డును శక్రచాపసురుచిరోదగ్రమహాభ్రూలతాబంధబంధురభయంకరవదనుండు
ను ఘనతరగండశైలతుల్యకమనీయగండభాగుండును సంధ్యారాగరక్తధారా
ధరమాలికాప్రతిమమహాభ్రంకషతంతన్యమానపటుతరసటాజాలుండును సటా

జాలసంచాలనసంజాతవాతడోలాయమానవైమానికవిమానుండును నిష్కం
పిత శంఖవర్ణమహార్ణవకర్ణుండును మంథదండాయమాననుందరవసుంధరాధర
పరిభ్రమణవేగసముత్పద్యమాన వియన్మండలమండితసుధారాశికల్లోల శీకరా
కార భాసురకేసరుండును బర్హిఖ్యశిశిరకిరణమయూఖగౌరతనూరుహుం
డును నిజగర్జానినద నిర్ధళిత కుముద సుప్రతీక వామ నైరావణ సార్వభౌమ
ప్రముఖదిగిభ రాజకర్ణకోటరుండును ధవళధరాధరదీర్ఘదురవలోకనీయ
దేహుండును దేహప్రభాపటలనిర్ధూయమానపరిపంథి యాతుధాననికురుంబ
గర్వాంధకారుండును బ్రహ్లాదహిరణ్యకశిపురంజనభంజననిమిత్తాంతరంగబహి
రంగ జేగీయమాన కరుణావీక్షరససంయుతుండును మహాప్రభావుండును నయిన
శ్రీనృసింహదేవుం డావిర్భవించినం గనుంగొని. 285

క. నరమూర్తి గాదు కేవల, హరిమూర్తియుఁ గాదు మానవాకారముఁ గే
సరియాకారము నున్నది, హరిమాయారచిత మగు యథార్థము చూడన్. 286

ఉ. తెంపున బాలుఁ డాడినసుధీరత సర్వగతత్వముం బ్రతి
ష్ఠింపఁ దలంచి యిందు నరసింహశరీరముఁ దాల్చి చక్రి శి
క్షింపఁగ వచ్చినాఁడు హరిచే మృతి యంచుఁ దలంతు నైన నా
సొంపును బెంపు నందఱును జూడఁ జరింతు హరింతు శత్రువున్. 287

నృసింహమూర్తి హిరణ్యకశిపుతోఁ బోరి వధించుట

వ. అని మెత్తంబడనిచిత్తంబున గద యెత్తికొని తత్తఱంబున నార్చుచు నకుంఠిత
కంఠీరవంబు డగ్గఱుగంధసింధురంబు చందంబున నక్తంచరకుంజరుండు నరసింహ
దేవున కెదురు నడచి తదీయదివ్యతేజోజ్వాలసన్నికర్షంబునం జేసి దవానలంబు
డగ్గఱినఖద్యోతంబునుం బోలెఁ గర్తవ్యాకర్తవ్యంబులు దెలియకనిర్ధతప్రభుం
డయి యుండె నప్పుడు. 283

మ. ప్రకటం బై ప్రళయావసానమున ముఁ బ్రహ్మాండభాండావరో
ధక మై యున్నతమిస్రముఁ జగము నుత్పాదించుచోఁ ద్రావి సా
త్త్వికతేజోనిధి యైనవిష్ణునెడ నుద్దీపించునే నష్ట మై
వికలం బై చెడుఁ గాక తామసులప్రావీణ్యంబు రాజోత్తమా. 284

వ. అంత నద్దానవేంద్రుండు మహోద్దండం బగుగదాదండంబు గిరగిరం ద్రిప్పి నర
మృగేంద్రుని వ్రేసిన నతండు దర్పంబున సర్పంబు నొడిసిపట్టు సర్పపరిపంథి
నేర్పున దితిపట్టిం బట్టికొనిన మిట్టిపడి దట్టించి బిట్టుకిట్టులుక నయ్యసురవరుండు
దృఢబలంబున ని ట్టట్టు నిడిసి పట్టు దప్పించుకొని విడివడి దిటవు దప్పక
కుప్పించి యుప్పరం బెగసి వివాంగకులరాజచరణనిర్ధళితభుజంగంబు లెఱుంగునం
దల్పంగ నుఱికి తనభుజాటోపంబున నరకంఠీరవుండు కుతితుం డయ్యెడి నని
తలంచి కలంగక చెలంగుచుఁ దన్ను నిబిడనీరదనీరంధ్రులమాటున నిలింపులు

గుంపులు గొని డాఁగి మూఁగి క్రమ్మఱి నాత్మీయజీవనశంకాకళంకితు లై మంత
నంబులఁ జింతనంబులు సేయుచు నిరిక్షింప నత్యుగ్రనఖదంష్ట్రాతివిశేషం బుప
లక్షించి ఖడ్గవర్మంబులు ధరియించి భూనభోభాగంబుల వివిధవిచిత్రలంఘనా
లాఘవంబులం బరిభ్రమణభేదంబులం గరాళవదనుం డయి యంతరాళంబునఁ
దిరుగుసాళువపుడేగచందంబున సంచరించిన సహింపక. 290

సీ. పంచాననోద్ధూతపావకజ్వాలలు భూనభోంతర మెల్లఁ బూరితముగ
దంష్ట్రాంకురాభీలధగధగాయితదీప్తి నసురేంద్రనేత్రము లంధములుగఁ
గంటకసన్నిభోత్కటకేసరాహతి నభ్రసంఘము భిన్న మై చలింపఁ
బ్రళయాభ్రచంచలాప్రతిమభాస్వరము లై ఖరనఖరోచులు గ్రమ్ముదేర
తే. సటలు జళిపించి గర్జించి సంభ్రమించి, దృష్టి సారించి బొమలు బంధించి కెరలి
జిహ్వ యాడించి లంఘించి చేత నొడిసి, పట్టె నరసింహుఁ డాదితిపట్టి నధిప
క. సరకు గొనకు లీలాగతి, సురగేంద్రుఁడు మూషకంబు నొడిసినపగిదిఁ
నరకేసరి దను నొడిసిన, సురవిమతుఁడు ప్రాణభీతి సుడివడియె నృపా. 292
క. సురరాజవైరి లోఁబడెఁ, బరిభావితసాధుభక్తపటలాంహనకుఁ
నరసింహునకు నుదంచ, త్ఖరతరజిహ్వానకు నుగ్రతరరంహనకునఁ. 293
వ. అంత. 294
మ. వివిధగేంద్రుం డహి వ్రచ్చుకైవడి మహోద్వృత్తిఁ నృసింహుండు సా
గ్రహుఁ డై యూరువులందుఁ జేర్చి నఖసంఘాతంబులఁ వ్రచ్చె దు
స్సహు దంభోళికఠోరదేహు నచలోత్సాహుఁ మహాబాహు నిం
ద్రహుతాశాంతకభీకరుఁ ఘనకరుఁ దైత్యన్వయశ్రీకరున్. 295
శా. చించుఁ హృత్కమలంబు శోణితము వర్షించుఁ ధరామండలిం
ద్రించుం గర్కశనాడికావళులు భేదించుఁ మహోవక్షమున్
ద్రుంచుఁ మాంసము సూక్ష్మఖండములుగా దుష్టాసురుఁ వ్రచ్చి ద
ర్పించుం బ్రేవులు కంఠమాలికలు గల్పించుఁ నఖోద్భాసి యై. 296
సీ. వటుఁగ వాటంబు వ్రక్కలు సేయుచో ఘనకుఠారంబులకరణి నొప్పు
గంభీరహృదయపంకజము భేదించుచోఁ గుద్దాలములభంగిఁ గొమరుమిగులు
ధమనీవితానంబు దవిలి ఖండించుచోఁ బటులవిత్రంబులపగిది మెఱయు
జఠరవిశాలాంత్రజాలంబుఁ ద్రెంచుచోఁ గ్రక్కచసంఘంబులగరిమఁ జూపు
తే. నంకగతుఁ డైనదైత్యుని నాగ్రహమున, శస్త్రచయముల నొంపక సంహరించి
యమరునరసింహునఖరంబు లతివిచిత్ర, సమరముఖరంబు లై యుండె జనవరేణ్య.
క. స్ఫురితవిబుధజనముఖములు, పరివిదళితదనుజనివహపతితనుముఖముల్
గురురుచిజితశిఖిశిఖములు, నరహరిఖరనఖము లమరు నతజనసఖముల్ 298
వ. ఇట్లు కేవలపురుషరూపంబును మృగరూపంబునుం గానినరసింహరూపంబున

రేయునుం బవలునుం గానిసంధ్యాసమయంబున నంతరంగంబును బహిరంగం
బునుం గానిసభాద్వారంబున గగనంబును భూమియునుం గానియూరుమధ్యం
బునఁ బ్రాణసహితంబును బ్రాణరహితంబులును గానినఖంబులం బ్రలోక్య
జనహృదయభల్లుం డయినదైత్యవల్లునివధియించి మహాదహనకీలాభీలదర్శనుం
డును గరాళవదనుండును లేలిహానభీషణజిహ్వుండును శోణితపంకాంకితకేస
రుండును నైప్రేవులు కంఠమాలికలుగ ధరించి కుంభికుంభవిదళనంబు సేసి చను
దెంచుపంచాననంబునుంబోలె దనుజకుంజరహృదయకమలవిదళనంబు సేసి
తదీయ రక్తసిక్తంబు లైననఖంబులు సంధ్యారాగరక్తచంద్ర రేఖలచెలువు
వహింప సహింపక లేచి తనకట్టెదుర నాయుధంబు లెత్తుకొని తత్తఱంబున
రణంబునకు నురవడించురక్కసులం బెక్కుసహస్రంబులంజక్రాడికనిర్వక్రసాధ
నంబుల నొక్కనిఁ జిక్కకుండం జక్కడిచె నివ్విధంబున. 299

శా. రక్షోవీరుల నెల్లఁ ద్రుంచి రణసంరంభంబు చాలించి దృ
ష్టిక్షేపంబు భయంకరంబు గ సభాసింహాసనారూఢుఁ డై
యక్షీణాగ్రహుఁ డై నృసింహుఁడు కరాళాస్యంబుతోఁ నొప్పెఁ దత్
వీక్షింపం బలికింప నోడి యితరుల్ విభ్రాంతులై డాఁగఁగన్. 300

క. సురచారణవిద్యాధర, గరుడోరగయక్షసిద్ధగణములలో నొ
క్కరుఁ డైన డాయ వెఱచును, నరహరి నయ్యవసరమున నరలోకేశా. 301

క. తర్షంబుల నరసింహుని, హర్షంబులఁ జూచి నిర్జరాంగనలు మహో
త్కర్షంబులఁ గుసుమంబుల, వర్షంబులు గురిసి రుత్సవంబుల నధిపా. 302

వ. మఱియు నయ్యవసరంబున మింట ననేకదేవతావిమానంబులును గంధర్వ
గానంబులును నప్సరోగణనర్తనసంవిధానంబులును దివ్యకాహళభేరిపటహాముర
జాదిధ్వానంబులును బ్రకాశమానంబు లయ్యె సునందకుముదాదు లయినహరి
పార్శ్వచరులును మహేశ్వర విరించి మహేంద్రపురస్సరు లగుత్రిదశకిన్నర
కింపురుష పన్నగ సిద్ధసాధ్య గరుడ గంధర్వచారణ విద్యాధరాదులును బ్రజా
పతులును నరకంఠీరవదర్శనోత్కంఠ లయి చనుదెంచి.

బ్రహ్మాదిదేవతలు శ్రీనృసింహదేవుని వేర్వేఱ స్తుతించుట.

క. కరకమలయుగళకీలిత, శిరు లై డగ్గఱిక భక్తిఁ జేసిరి బహుసం
సరణాబ్ధితరికి నఖరికి, నరభోజనహస్తిహరికి నరకేసరికిన్. 304

వ. ఆసమయంబున దేవత లందఱు వేఱువేఱ వినుతించి రందుఁ గమలాసనుం డి
ట్లనియె.

మ. ఘనలీలాగుణచాతురిన్ భువనముల్ గల్పించి రక్షించి భే
దనముం జేయుదురంతశక్తికిఁ ననంతజ్యోతికిం జిత్రవీ
ర్యనిధా నిత్యపవిత్రకర్మునికి నే నుత్కంఠతో నవ్యయా.

త్తునికిఁ వందన మాచరించెదఁ గృపాముఖ్యప్రసాదార్థినై. 306

వ. రుద్రుం డిట్లనియె. 307

చ. అమరపరేణ్య మీఁదట సహస్రయుగాంతకుఁ నాఁడు గాని కో
పమునకు వేఱ గాదు సురబాధకుఁ డైనతమస్వినీచరుఁ
సమరమునఁ వధించితివి చాలుఁ దదాత్మజుఁ డైనవీఁడు స
ద్విమలుఁడు నీకు భక్తుఁడు పవిత్రుఁడు గావుము భక్తవత్సలా. 308

వ. ఇంద్రుఁ డిట్లనియె.

సీ. ప్రాణిసంఘములహృత్పద్మమధ్యంబుల నివసించి భాసిల్లునీవ యెఱుఁగు
దింతకాలము దానవేశ్వరుచే బాధపడి చిక్కియున్న యాపన్నజనుల
రక్షించితివి మమ్ము రాక్షసేశ్వరుఁ జంపి క్రతుహవ్యములు మాకుఁ గలిగెమరల
మంటిమి నీసేవ మఱగినవారలు కైవల్యవిభవంబు కాంక్ష సేయ

ఆ. రితరసుఖము లెల్ల నిచ్చుగింపఁగ నేల, యస్థిరంబు లివి యనంతభక్తిఁ
గొలువనిమ్ము నిన్ను ఘోరదైత్యానీక, చిత్తభయదరంహ శ్రీనృసింహా. 310

వ. ఋషు లిట్లనిరి. 311

మ. భవదీయాదరలీల లోకముల నుత్పాదించి రక్షింప నేఁ
డవి దైత్యేశునిచేత భేదితము లై హ్రస్వంబు లై యుండ నీ
యవినీతుఁ నరసింహరూపమున సంహారంబు నొందించి వే
దవిధిం గ్రమ్మఱ నుద్ధరించితిగదా ధర్మానుసంస్థాయి వై. 312

వ. పితృదేవత లిట్లనిరి. 313

శా. చండక్రోధముతోడ దైత్యుఁడు వడిఁ శ్రద్ధంబులఁ మత్సుతుల్
పిండంబుల్ సతిలోదకంబులుగ నర్పింపంగ మా కీక యు
ద్దండత్వంబునఁ దాన కైకొను మహోదగ్రుండు వీఁ డిక్కడఁ
ఖండింపంబడె నీనఖంబుల నుతుల్ గావింతు మాత్తేశ్వరా. 314

వ. సిద్ధు లిట్లనిరి. 315

క. క్షుద్రుం డై యణిమాదిక, సిద్ధులు గైకొనినదైత్యుఁ జీరితివి మహా
యుద్ధవు నీకృప మాకును, సిద్ధులు మరలంగఁ గలిగె శ్రీనరసింహా. 316

వ. విద్యాధరు లిట్లనిరి. 317

క. దానవునిఁ జంపి యంతర్ధానాదికవిద్య లెల్ల దయతో మరలం
గా నిచ్చితివి విచిత్రము, నీనిరుపమవైభవంబు నిజము నృసింహా. 318

వ. భుజంగు లిట్లనిరి. 319

క. రత్నములను మఱ్ఱొంతా, రత్నంబుల బుచ్చికొన్న రక్కసునురమున్
యత్నమున వ్రచ్చివైచితి, పత్నులు రత్నములుఁ గలిగి బ్రదికితి మిఁకా. 320

వ. మనువు లిట్లనిరి. 321

క. దుర్ణయుని దైత్యుఁ బొరిగొని, వర్ణాశ్రమధర్మసేతువర్గము మరలం
బూర్ణము నేసితి వేమని, వర్ణింతుము కొలిచి బ్రదుకువారము దేవా. 322

వ. ప్రజాపతు లి ట్లనిరి. 323

మ. ప్రజలం జేయుటకై సృజించితి మముం బాటించి దైత్యాజ్ఞ చేఁ
బ్రజలం జేయక యింతకాలము మహాభారంబుతో నుంటి మీ
కుజనుఁ వశమునఁ జిరి చంపితివి సంకోచంబు లే కెల్లచోఁ
బ్రజలం జేయుచు నుండువారము జగద్బ్రాయమాణోదయా. 324

వ. గంధర్వు లి ట్లనిరి. 325

క. ఆడుదుము రేయుఁ బగలుం, బాడుదుము నిశాటునొద్ద బాధించు దయం
జూడఁడు నీచే జమునిం, గూడె మహాపాతకునకుఁ గుశలము గలదే. 326

వ. చారణు లి ట్లనిరి. 327

క. భువనజనహృదయభల్లుఁడు, దివిజేంద్రవిరోధి నేఁడు దెగ నీచేతఁ
భవరోగనివర్తక మగు, భవదంఘ్రియుగంబుఁ జేరి బ్రదికెద మీశా. 328

వ. యతు లి ట్లనిరి. 329

ఉ. భ్రంశము లేనినీభటుల భంగవిముక్తుల మమ్ము నెక్కొని
సంశయవృత్తి దిక్కులఁ బ్రచారము సేయుచు నుండు వీఁడు ని
స్త్రింశమతోడ వీనిఁగడ తేర్చితి వాపద మాన నోచితు
ర్వీంశతితత్త్వశాసక త్రివిష్టపముఖ్య జగన్నివాసకా. 330

వ. కింపురుషు లి ట్లనిరి. 331

క. పురుషోత్తమ నేరము కిం, పురుషుల మల్పులము నిన్ను భూషింపఁగ దు
ష్పురుషుఁ సకలసుజనహృత్పురుషుం జంపితివి జగము బ్రదికె సధీశా. 332

వ. వైతాళికు లి ట్లనిరి. 333

క. త్రిభువనశత్రుఁడు పడియెను, సభలందును ముఖములందు జగదీశ్వర నీ
శుభగీతములు పఠించుచు, నభయుల మై సంచరింతు మార్తశరణ్యా. 334

వ. కిన్నరు లి ట్లనిరి. 335

క. ధర్మము దలఁపఁడు లఘుతర, కర్మము సేయించు మమ్ముఁ గలుషాత్మకు దు
ష్కర్మునిఁ జంపితి వున్నత, శర్ముల మై నీదుభక్తి సలిపెదము హరీ. 336

వ. విష్ణుసేవకు లి ట్లనిరి. 337

ఉ. సంచితవిప్రలాపమునఁ జండనిశాచరుఁ డైనవీని శి
క్షించుట కీడు గాదు కృప సేసితి వీశ్వర భక్తితోడ నే
వించుటకంటె వైరమున వేగమ చేరఁగ వచ్చు నిన్ను నీ
యంచితనారసింహతను వద్భుత మాపదఁ బాసి రందఱున్. 338

వ. ఇట్లు బ్రహ్మరుద్రేంద్రసిద్ధసాధ్యపురస్సరు లైన దేవముఖ్యు లందఱు నెడ గలిగి

యనేకప్రకారంబుల వినుతించి రందు రోషవిజృంభమాణుం డయిననరసింహదేవునిడగ్గఱఁ జేర వెఱచి లక్ష్మీదేవిం బిలిచి యి ట్లనిరి. 339

క. హరికిం బట్టపుదేవివి, హరిసేవానిపుణమతివి హరిగతివి సదా
హరిరతివి నీవు సని నర, హరిరోషము డింపవమ్మ హరిపరమథ్యా. 340

వ. అనిన నియ్యకొని మహోత్కంఠతోడ నాకలకంఠకంఠి నరకంఠీరవునియుపకంఠంబునకుం జని. 341

సీ. ప్రళయార్కబింబంబుపగిది నున్నది గాని నెమ్మోము పూర్ణేందునిభము గాదు
శిఖిశిఖాసంఘంబుచెలువు సూపెడుఁ గాని చూడ్కి ప్రసాదభాసురము గాదు
వీరరౌద్రాద్భుతావేశ మొప్పెడుఁ గాని భూరికృపారసస్ఫూర్తి గాదు
భయదదంష్ట్రాంకురప్రభలు గప్పెడుఁ గాని దరహసితాంబుజాతంబు గాదు
తే. కఠినఖరనారసింహవిగ్రహము గాని, కామినీజనసులభవిగ్రహము గాదు
విన్నదియుఁగాదు తొల్లి నేవిష్ణువలనఁ, గన్నదియుఁగాదుభీషణాకార మనుచు. 342

క. పలికెదనని గమకముఁ గొనుఁ, బలికినఁ గడు నలుగు విభుఁడు ప్రతివచనములం
బలుకఁ డని నిలుచు శశిముఖి, బలువిడిహృదయమునఁజనవుభయమును గదురన్. 343

వ. ఇట్లు నరహరిరూపంబు వారిజనివాసిని వీక్షించి శంకించి శాంతుం డైనవెనుక
డగ్గఱెద ననిచింతించు చున్న వారిజసంభవుం డద్దేవునిరోషంబు నివారింప
నితరుల కలవి గా దని ప్రహ్లాదుం జేరి యి ట్లనియె. 344

క. తీండ్రమగు రోషమున మీ, తండ్రినిమిత్తమునఁ జక్రి దారుణమూర్తిన్
వేండ్రము విడువఁడు మెల్లన, తండ్రీ శీతలునిఁ జేసి దయ నేయ గడే. 345

వ. అనిన నౌఁగాక యని మహాభాగవతశేఖరుం డయినబాలకుండు కరకమలంబులు
ముకుళించి మందగమనంబున నమందనినయుఁడనేకంబుల నరసింహదేవునిసన్నిధికిం జని పాష్టాంగదండప్రణామంబు చేసిన భక్తపరాధీనుం డగునయ్యాశ్వీరుం
డాలోకించి. 346

ఉ. ప్రాభవ మొప్ప నుత్కటకృపామతి యై కదియంగఁ జేరి సం
శోభితదృష్టిసంఘములఁ జూచుచు బాలునిమాలియందు లో
కాభినుతుండు పెట్టె నసురాంతకుఁ డుద్భటకాలసర్పభీ
తోభయదానహస్తము ననర్గళమంగళహేతుహస్తమున్. 347

వ. ఇట్లు హరికరస్పర్శనంబున భయవిరహితుండును బ్రహ్మజ్ఞానసహితుండును బులకితదేహుండును సముత్పన్న సంతోషబాష్పసలిల ధారాసమూహుండును
భ్రమాతిశయగద్గదభాషణుండును వినయవివేకభూషణుండు నేకాగ్రచిత్తుండును భక్తిపరాయత్తుండును నయి యద్దేవునిచరణకమలంబులు దనహృదయంబున నిలిపికొని కరకమలంబులు ముకుళించి యిట్లని వినుతించె. 348

ప్రహ్లాదుఁడు నరసింహమూ ర్తిని స్తుతించుట.

మ. అమరుల్ సిద్ధులు సంయమీశ్వరులు బ్రహ్మాదుల్ సతాత్పర్యచి
త్తములన్ నిన్ను బహుప్రకారముల నిత్యంబున్ విచారించి పా
రము ముట్టన్ నుతి సేయ నోప రఁట నేరన్ స్తనూజుండ గ
ర్వముడో ద్రిక్తుఁడ బాలుఁడన్ జడమతిన్ వర్ణింప శక్తుండనే 349

మ. తపమున్ వంశమునుఁ దేజమున్ శ్రుతము సౌందర్యంబు నుద్యోగమున్
నిపుణత్వంబుఁ బ్రతాపపౌరుషములున్ నిష్ఠాబలప్రజ్ఞలున్
జపహోమంబులుఁ జాల వీశ్వర భవత్సంతుష్టికై దంతియూ
థపుచందంబున భక్తి సేయ వలయుం దాత్పర్యసంయుక్తుఁ డై 350

మ. అమలజ్ఞానసుదానధర్మరతిసత్యక్షాంతినిర్మత్సర
త్వములన్ యజ్ఞతపోనసూయలఁ గడున్ దర్పించుథాత్రీసురో
త్తముకంటెన్ శ్వపచుండు ముఖ్యుఁడు మనోర్థప్రాణవాక్కర్మముల్
సమతన్ నిన్ను నయించెనేని నిజవంశశ్రీకరుం డౌఁ దుదిన్. 351

సీ. అజ్ఞుండు నేసినయపరాధములను జేపట్టుఁ డీశ్వరుఁడు కృపాళుఁ డగుటఁ
జేఁట్టు నొకచోట సిద్ధ మీశ్వరునకు నర్థంబు లేకుండు నతఁడు పూర్ణుఁ
డైన నర్థము లీశ్వరార్పణంబులు గాఁగఁ జేయుట ధర్మంబు సేసెనేని
నద్దంబుఁ జూచిన నళికలలామంబు ప్రతిబింబితం బగుపగిది మరల

తే. నర్థములు దోఁచుఁ గావున నధికబుద్ధి, భక్తి సేయుంగ వలయును భక్తి గాని
మెచ్చుఁడర్థంబులొసఁగెడు మేరలందుఁ, బరమకరుణుండు హరిభక్తిబాంధవుండు.

క. కావున నల్పుఁడ్ర సంస్తుతిఁ, గావించెద వెఱపు లేక కలనేరుపునన్
నీవర్ణనమున ముక్తికిఁ, బోవు నవిద్యను జయించి పురుషుఁ డనంతా. 353

సీ. సత్త్వాకరుఁడ వైనపర్వేశ నీయాజ్ఞ శిరములు నిడుకొని చేయువారు
బ్రహ్మాదు లమరులు భయ ముందుచున్నారు నీభీషణాకృతి నేఁడు సూచి
రోషంబు మాను నీరుచిరవిగ్రహములు కల్యాణకరములు గాని భీతి
కరములు గావు లోకములకు వృశ్చికపన్నగంబులభంగి భయముఁ జేయు

తే. నసుర మర్దించితివి సాధుహర్ష మయ్యె, నవతరించినపని దీఱె నలుక యేల
కలుషహారివి సంతోషకారి వనుచు, నిన్నుఁ దలఁతురు లోకులు నిర్మలాత్మ.

మ. ఖరదంష్ట్రాభృకుటీసటానఖయు నుగ్రధ్వానయుఁ గ్తకే
సరయుఁ దీర్ఘతరాంత్రమాలికయు భాస్వన్నేత్రయు నైనననీ
నరసింహాకృతిఁ జూచి నే వెఱవఁ బూర్ణక్రూరదుర్వారదు
ర్భరసంసారదవాగ్నికిఁ వెఱతు నీపాదాశ్రయుం జేయువే. 355

వ. దేవా సకలయోనులందును సుఖయోగదుఃఖసంయోగసంజనితం బైనశోకా
నలంబున దందహ్యమానుండ నై దుఃఖనివారకంబు గానిదేహాద్యభిమానంబున

మోహితుండ నై పరిభ్రమించు చున్న యేను నాకుం బ్రియుండవు సఖుండవుఁ బరదేవతవు నైననీ వగుబ్రహ్మగీతంబు లయినలీలావతారకథావిశేషంబులఁ బఠియించుచు రాగాదినిర్ముక్తుండ నై దుఃఖపుంజంబులఁ బరియించి భవదీయచరణ కమలస్మరణసేవానిపుణు లైనభక్తులం జేరియుండెద బాలునిఁ దల్లిదండ్రులును రోగిని వైద్యదత్తం బయినయౌషధంబును సముద్రంబున మునింగెడివాని నావ యును దగ్గొరులు రక్షింప నేరనితెఱంగున సంసారతాపతంతప్యమానుండై నీ చేత నుపేక్షింతు డయినవాని నుద్ధరింప నీవుదక్క నన్యుండు సమర్థుఁడు గాఁడు జగంబుల నెవ్వండేమికృత్యంబునెవ్వనిచేతం బ్రేరితుండై యేయింద్రియంబులం జేసి యేమిటికొఱకు నెవ్వనికిసంబంధియై యేకస్థలంబున నేసమయంబునం దేమిరూపం బున నేగుణంబున నపరం బైనజనకాదిభావంబు నుత్పాదించి పరం బయినబ్ర హ్మాదిభావంబున రూపాంతరంబు నొందించునట్టినివిధప్రకారంబు లన్నియు నిత్య ముక్తుండవు రక్షకుండవునై ననీవ నీయంశం బైనపురుషునికి నీయనుగ్రహంబునఁ గాలంబుచేతం బ్రేరితయై కర్మమయంబును బలయుతంబును బ్రధానలింగంబును నైనమనంబును మీమాయ సృజియించు నవిద్యార్పితవికారంబును వేదోక్తకర్మ ప్రధానంబును సంసారచక్రాత్మకం బైనయీమనమున నిన్ను సేవింపక నియ మించి తరియింప నొక్కండును సమర్థుండు లేఁడు విజ్ఞాననిర్జితబుద్ధిగుణుండవు నీవు నీవలన వశీకృతకార్యసాధనశక్తి యైనకాలంబు మాయతోడం గూడ పోడశవికారయుక్తం బయినసంసారచక్రంబుఁ జేయుచుండు సంసారదావద హనతంతప్యమానుండ నగునన్ను రక్షింపుము. 356

సీ. జనులు దిక్పాలురసంపదాయుర్విభవములు గోరుదురు భవ్యంబు లనుచు
నవి యంతయును రోషహాసజృంభిత మైనమాతండ్రి బొమముడిమహిమఁ జేసి
విహతంబు లగు నట్టివీరుండు నీచేత నిమిషమాత్రంబున నేఁడు మడిసెఁ.
గావున ధ్రువములు గావు బ్రహ్మాదుల శ్రీవిభవంబులు జీవితములుఁ

తే. గాలరూపకుఁ డగునురుక్రమునిచేత, విదళితము లగు నిలుసవు వేయు నేల
యితరమేనొల్లనీమీఁదియెఱుకగొంత, గలిగియున్నదినొలుతుఁగింకరుఁడనగుచు. 357

మత్తకోకిలము. ఎండమావులవంటిభద్రము లెల్ల సార్థము లంచుమ
ర్త్యుండు రోగనిధానదేహముతో విరక్తుఁడు గాక యు
ద్దండమన్మథవహ్ని నెప్పుడుఁ దప్తుఁ డై యొకనాఁడుఁ జే
రండు పారము దుష్టసౌఖ్యపరంపరాక్రమణంబునన్. 358

ఉ. శ్రీమహిళామనోహరసరోరుహగర్భుల కైన నీరుహో
ద్దామకరంబుచే నభయదానము సేయవు నేను బాలుఁడం
దామసవంశసంభవుఁడ దైత్యుఁడ నుగ్రరజోగుణుండ ని
స్సీమదయం గరాబ్జము శిరస్సుఁ జెర్చుట చోద్య మీశ్వరా. 359

వ. మహాత్మా సుజను లయినబ్రహ్మాదులందును దుర్జను లైనమాయందును సేవాను రూపంబుగం బక్షోపక్షంబులు లేక కల్పవృక్షంబుచందంబున ఫలప్రదానంబు సేయుదువు కందర్పసమేతం బగుసంసారకూపంబునం గూలుచున్న మూఢజను లం గూడి కూలెడినేను భవదీయభృత్యుం డగునాకుని యనుగ్రహంబునం జేసి నీకృపకుం బాత్రుండ నైతి నన్ను రక్షించి సుజ్ఞానము నధిష్ఠించుట న్యాయందులఁ బక్షపాతంబు గాదు దుష్టనుజసంహారంబును శిష్టభృత్యమునిజన రక్షాప్రకారంబును నీకు నైజగుణంబులు విశ్వంబు నీవ గుణాత్మకం బయిన విశ్వంబు సృజియించి యందుం బ్రవేశించి హేతుభూతగుణయుక్తుండవై రక్షక సంహారకాదినానారూపంబుల నుండుదువు సదసత్కారణకార్యాత్మకం బయిన విశ్వంబునకుం బరమకారణంబు నీవ నీమాయచేత వీఁడు దా ననియెడుబుద్ధి వికల్పంబు దోఁచుఁ గాని నీకంటెకొం డెద్దియు లేదు బీజంబునందు వస్తుమాత్ర భూతసౌక్ష్మ్యంబును వృక్షంబునందు నీలత్వాదినర్ణంబునుం గలుగు తెఱంగున విశ్వంబునకు నీయంద జన్మస్థితిప్రకాశనాశంబులుం గలుగు నీచేత నయిన విశ్వంబు నీయంద నిలుపుకొని తొల్లిప్రళయకాలపారావారంబునఁబన్న గోద్ర పర్యంకంబునఁ గ్రియారహితుండ వై నిజసుఖానుభవంబు సేయుచు నిద్రితుని భంగి యోగనిమీలితలోచనుండవై మెలంగుచుఁ గొంతకాలంబునకునిజకాల శక్తిచేతం బ్రేరితంబు లై ప్రకృతిధర్మంబు లయినసత్త్వాదిగుణంబుల నంగీకరించి సమాధి చాలించి వెలుంగుచున్న నీనాభియందు వటబీజంబువలన సుద్భవించు వటంబు తెఱంగున నొక్కకమలంబు సంభవించె నిట్టికమలంబువలన నాల్గు మోములబ్రహ్మ జన్మించి దిశలు వీక్షించి కమలంబునకు నొం డయినరూపంబు లేకుండుటఁ జింతించి జలాంతరాళంబుఁ బ్రవేశించి జలంబులందు నూఱువిశ్వ వత్సరంబులు వెదకి తనజన్మంబునకు నుపాదానకారణం బైననిన్ను దర్శింప సమర్థుండు గాక మగిడి కమలంబుకడకుం జని విస్మయంబు నొంది చిరకాలంబు నిర్భరతపంబు సేసి పృథివియందు గంధంబు గనుచందంబునఁ దనయందు నానాసహస్రవదన శిరోనయన నాసాకర్ణవక్త్రభుజకరచరణుండును బహువిధా భరణుండును మాయాకలితుండును మహాలక్షణలక్షితుండును నిజప్రకాశదూ రీకృతతముండును బురుషోత్తముండును నయిననిన్ను దర్శించె నయ్యవసరంబున.

క. ఘోటకవదనుఁడ వై మధు, కైటభులం ద్రుంచి నిగమగణముల నెల్లం
బాటించి యజున కిచ్చిన, కూటస్థుండ వీశ్వరుండవు కోపిదవంద్యా. 361

వ. ఇవ్విధంబున గృతత్రేతాద్వాపరంబు లనుమూఁడుయుగంబులందును దిర్య జ్ఞానవమునిజలచరాకారంబుల నవతరించి లోకంబుల నుద్ధరించుచు ధరించుచు హరించుచు యుగానుకూలధర్మంబులం బ్రతిష్ఠించుచు నుండుదువు దేవా యవధరింపుము. 362

సీ. కామహర్షాదిసంకలిత మై చిత్తంబు భవదీయచింతనపదవి సొరదు
మధురాదిరసముల మగి చొక్కుచు జిహ్వా నీవర్ణనమునకు నిగుడ నీదు
సుందరీముఖము లఁ జూడఁ గోరుచుఁ జూడ్కి తావకాకృతులపైఁ దగులువడదు
వివిధదుర్భాషలు వినఁ గోరువీనులు వినవు యుష్మత్కథావిరచనములు

తే. ఘ్రాణ మురవడిఁ దిరుగు దుర్గంధములకు
దవులు గొలుపదు వైష్ణవధర్మములకు
నడఁగి యుండవు కర్మేంద్రియములు పురుషుఁ
గలఁచు సవతులు గృహమేధిఁ గలఁచునట్లు. 363

వ. ఇవ్విధంబున నింద్రియంబులచేతం జిక్కువడి స్వకీయపరకీయశరీరంబులందు మిత్రామిత్రభావంబులు సేయుచు జన్మమరణంబుల నొందుచు సంసారవైతరణీ నిమగ్నం బయినలోకంబు నుద్ధరించుట లోకసంభవస్థితిలయకారణుండ వైన నీకుం గర్తవ్యంబు భవదీయసేవకుల మయినమాయందుఁ బ్రియభక్తు లయిన వారల నుద్ధరింపుము. 364

మ. భగవద్దివ్యగుణానువర్తనసుధాప్రాప్తైకచిత్తుండ నై
చెగడక సంసరణోగ్రవైతరణికిఁ భిన్నాత్ము లై తావకీ
యగుణస్తోత్రపరాఙ్ముఖత్వమున మాయాసౌఖ్యభావంబులఁ
సుగతిం గాననిమూఢులం గని మదిఁ శోకింతు సర్వేశ్వరా. 365

వ. దేవా మునీంద్రులు నిజవిముక్తకాము లయి విజనస్థలంబులం దపంబు లాచరింతురు కామురత్వంబు నొల్లక యుండువారికి నీకంటె నొండు శరణంబు లేదు గావున నిన్ను సేవించెదఁ గొందఱు కాముకులు కరద్వయకండూతిచేతం దనియనిచందంబునఁ దుచ్ఛం బయి పశుపక్ష్యుక్రిమికీటసామాన్యం బయినమైథునాదిగృహమేధిసుఖంబులం దనియక కడపట నతిదుఃఖపంతు లగుదురు నీప్రసాదంబు గలసుగుణుండు నిష్కాముం డయి యుండు మౌనవ్రతజపతపశ్చర్యాధ్యయనంబులును నిజధర్మవ్యాఖ్యానవిజనస్థలనివాససమాధులును మోక్షహేతువు లగునైన నివి పదియు నింద్రియజయంబు లేనివారికిభోగార్థంబులయి విశ్రమించువారికి జీవనోపాయంబు లయి డాంబికులకు వార్తాకరంబు లయి యుండు సఫలంబులు గావు భక్తిలేక భవదీయజ్ఞానంబు లేదు రూపరహితుండ వైననీకు బీజాంకురంబులకైవడిఁ గారణకార్యంబు లయిన సదసద్రూపంబులు రెండును బ్రకాశమానంబు లగు నారెంటియందును భక్తియోగంబున బుద్ధిమంతులు మథనంబున దారువులందు వహ్నిం గనియెడు తెఱంగున నిన్నుఁ బొడగందురు పంచభూతతన్మాత్రంబులును బ్రాణేంద్రియంబులును మనోబుద్ధ్యహంకారచిత్తంబులును నీవ సగుణంబును నిర్గుణంబును నీవ గుణాభిమాను లయిన జన్మమరణంబుల నొందువిబుధు లాద్యంతంబులు గానక నిరుపాధికుండ వైన

నిన్నెఱుంగరు తత్త్వజ్ఞులయినవిద్వాంసులు వేదాధ్యయనాదివ్యాపారంబులు మాని వేదాంతప్రతిపాద్యుండవగునిన్ను సమాధివిశేషంబుల నెఱింగి సేవింతురది గావున. 366

సీ. నీగృహాంగణభూమి నిటలంబు మోవంగ మోదించి నిత్యంబు మ్రొక్కఁడేని
నీయుంగళ స్తవనికరవర్ణంబులు పలుమాఱు నాలుకఁ బలుకఁడేని
నీయధీనములుగా నిఖిలకృత్యంబులు ప్రియభావమున సమర్పింపఁడేని
నీపదాంబుజముల నిర్మలహృదయుఁ డై చింతించి మక్కువఁ జిక్కఁడేని
తే. నిన్నుఁ జెవులార వినఁడేని నీకు సేవ,సేయ రాఁడేని బ్రహ్మంబు జెందఁ గలఁడె
యోగి యైనఁ దపోవ్రతయోగి యైన, వేది యైన మహాతత్త్వవేది యైన. 367

వ. కావున భవదీయదాస్యయోగంబు కృపసేయు మని ప్రణతుం డైన ప్రహ్లాదుని వర్ణనంబులకు మెచ్చి నిర్గుణుం డైనహరి రోషంబు విడిచి యి ట్లనియె. 368

శా. సంతోషించితి నీచరిత్రమునకున్ సద్భద్ర మాఁ గాక నీ
యంతర్వాంఛితలాభ మెల్లఁ గరుణాయత్తుండ నై యిచ్చెదం
జింతం జెందకు భక్తకామదుఁడ నే సిద్ధంబు మర్లోకమ్మెఁడన్
జంతుశ్రేణికి నన్నుఁ జూచినఁ బునర్జన్మంబు లే దర్భకా. 369

ఆ. సకలభావములను సాధులు విద్వాంసు, లఖిలభద్రవిభుఁడ నైననన్నుఁ
గోరుఁ గాని మ్రుటంచుఁ గోరుదు రిచ్చెదఁ, గోరు మెద్ది యైనఁ గుఱ్ఱి నీవు. 370

వ. అని పరమేశ్వరుండు ప్రహ్లాదునియందుఁ గలసకామత్వంబుఁ దెలియుకొఱకు వంచించి యి ట్లానతిచ్చిన నతండు నిష్కామముం డైనయేకాంతి గావునఁ గామంబు భక్తియోగంబునకు నంతరాయం బని తలంచి యి ట్లనియె నుత్పత్తి మొదలు కామాద్యనుభవాసక్తి గలనాకు వరంబు లిచ్చెద ననివంచింప నేల సంసారబీజంబునకు హృదయబంధకంబు లయినకామంబులకు వెఱచి ముముక్షుండ నై నేమంబుకొఱకు నేమంబున నిన్నుం జేరితిఁ గామంబులును నింద్రియంబులును మనశ్శరీరధైర్యంబులును మనీషాప్రాణధర్మంబులును లజ్జాస్మరణ లక్ష్మీసత్యతేజోవిశేషంబులును నశించు లోకంబులందు భృత్యకామలయి రాజులసేవింతురు రాజులుం బ్రయోజనంబు లర్థించి భృత్యులకు నర్థంబు లొసంగుదు రవ్విధంబునం గాదు నాకుం గామంబు లేదు నీకుం బ్రయోజనంబు లే దయినను దేవా వరదుండవయ్యెద వేనిఁ గామంబులు వృద్ధి బొందనివరంబు కృపసేయుము కామంబులు విడిచినపురుషుండు నీతోడ సమాన విభవుం డగు నరసింహ పరమాత్మ పురుషోత్తమ యని ప్రణవపూర్వకంబుగా నమస్కరించిన హరి యి ట్లనియె. 371

సీ. నీయట్టిసుజ్ఞాననిపుణు లేకాంతులు గోర్కులు నాయందుఁ గోర నొల్ల
రట్లైనఁ బ్రహ్లాద యసురేంద్రభర్త వై సాగి మన్వంతరసమయ మెల్ల

నిఖిలభోగంబులు నీవు భోగింపుము కల్యాణబుద్ధి నాకథలు వినుము
సకలభూతములందు సంపూర్ణుఁ డగునన్ను యజ్ఞేశు నీశ్వరు నాత్మ నిలిపి
ఆ. కర్తచయములెల్ల ఖండించి పూజన, మాచరింపు మీశ్వరార్పణముగ
భోగంబుల నశించుఁ బుణ్యంబు వ్రతములఁ, బాపసంచయములు పాయునిన్ను.
వ. మఱియు నటమీఁద గాలవేగంబునం గళేబరంబు విడిచి త్రైలోక్యవిరాజ
మానంబును దివిజరాజసేవ్యమానంబును బరిపూరితదశదిశంబును నైన
యశంబుతోడ ముక్తబంధుండ వై నన్ను డగ్గఱెదవు వినుము. 373
ఆ. నరుఁడు ప్రియముతోడ నాయవతారంబు, నీయుదారగీతనికరములను
మానసించునేని మఱి సంభవింపఁడు, కర్మబంధచయముఁ గడచి పోవు. 374
వ. అనినఁ బ్రహ్లాదుం డిట్లనియె. 375
సీ. దంష్ట్రివై తొల్లి సోదరుని హిరణ్యాక్షు నీవు చంపుటఁజేసి నిగ్రహమున
మాతండ్రి రోషనిర్మగ్నుఁ డై సర్వలోకేశ్వరుఁ బరము నిన్నెఱుఁగ లేక
పరిపంథిపగిది నీభక్తుండ నగునాకు నపకారములు సేసె నతఁడు నేఁడు
నీశాంతదృష్టిచే నిర్మలత్వము నొందెఁ గావునఁ బాపసంఘంబునలనఁ
తే. బాసి శుద్ధాత్మకుఁడు గాఁగ భవ్యగాత్ర, వరము వేఁడెద నా కిమ్ము వనజనేత్ర
భక్తసంఘాతముఖపద్మపద్మమిత్ర, భక్తకల్మషవల్లికాపటులవిత్ర. 376
వ. ఆనిన భక్తవత్సలుం డిట్లనియె. 377
మ. నిజభక్తుండవు నాకు నిన్నుఁ గనుటఁ నీతండ్రి త్రిస్సప్తపూ
ర్వజులం గూడి పవిత్రుఁ డై శుభగతిఁ వర్తించు విజ్ఞానదీ
పజితానేకభవాంధకారు లగుమద్భక్తుల్ వినోదించుదే
శజనుల్ దుర్జను లైన శుద్ధులు సుమీ సత్యంబు దైత్యోత్తమా. 378
సీ. ఘనసూక్ష్మభూతసంఘాతంబులోపల నెల్లవాంఛలు మాని యివ్వ రయిన
నీచందమున నన్ను నెఱియ సేవించిన మద్భక్తు లగుమరు మత్పరులకు
గుతిసేయ నీవ యోగ్యుఁడ వైతి విటమీఁద వేదచోదిత మైనవిధముతోడఁ
క్షత్తంబు నామీఁదఁ జేర్చి మీతండ్రికిఁ బ్రేతకార్యములు సంప్రీతిఁ జేయు
తే. మతఁడు రణమున నేఁడు నాయంగమర్మ,నమున నిర్మలదేహుఁడై నవ్యమహిమ
నపగతాఖిలకల్మషుఁ డై తనర్చి, పుణ్యలోకంబులకు నేఁగుఁ బుణ్యచరిత. 379
వ. అని యిట్లు నరసింహదేవుం డానతిచ్చిన హిరణ్యకశిపునకుం బ్రహ్లాదుండు పర
లోకక్రియలునేసి భూసురోత్తములచేత నభిషిక్తుం డయ్యి నయ్యెడం బ్రసాద
సంపూర్ణముఖుం డైన శ్రీనృసింహదేవునిం జూచి దేవతాప్రముఖసహితుం
డైన బ్రహ్మదేవుం డిట్లనియె. 330
సీ. దేవదేవాఖిలదేవేశ భూతభావన వీఁడు నాచేత వరము వడసి
మత్సమృష్టజనులచే మరణంబు నొందక మత్తుఁ డై సకలధర్ములుఁ జెఱిచి

నేఁడు భాగ్యంబున నీచేత హతుఁ డయ్యెఁ గల్యాణ మమరె లోకముల కెల్ల
బాలు నీతని మహాభాగవతశ్రేష్ఠు బ్రదికించితివి మృత్యుభయముఁ బాపి

తే. వరము కృప సేసితివి మేలు వారిజాక్ష, నీనృసింహావతారంబు నిష్ఠతోడఁ
దగిలి చింతించువారలు దండధరుని, బాధ నొందరు మృత్యువుబారిఁ బడరు.

వ. అనిన నరసింహదేవుం డిట్లనియె. 332

శ. మన్నించి దేవశత్రుల, కెన్నఁడు నిటువంటివరము లీకుము పాపో
త్పన్నులకు వరము లిచ్చుట, పన్నగముల కమృత మిడుట పంకజగర్భా. 333

వ. అని యిట్లానతిచ్చి బ్రహ్మాదిదేవతాసమూహంబుచేఁ బూజితుండై భగవంతుం
డైనశ్రీనృసింహదేవుండు తిరోహితుం డయ్యెఁబ్రహ్లాదుండును శుక్రాదిమునీంద్రసహితుం
డై దైత్యదానవరాజ్యంబునకుం బ్రహ్లాదుం బట్టంబు గట్టి యతనిచేతఁ బూజి
తుండై దీవించె నంత నీళానాదినిఖలదేవతలు వివిధంబు లగునాశీర్వాదం
బులచేత నాప్రహ్లాదునిఁ గృతార్థుం జేసి తమ్మిచూలిని ముందట నిడుకొని నిజ
స్థానంబులకుఁ జని రిట్లు విష్ణుదేవుండు నిజపార్శ్వచరు లిరువురు బ్రాహ్మణశాపం
బునఁ జేసి బ్రథమజన్మంబున దితిపుత్రులైనహిరణ్యాక్షు హిరణ్యకశిపులను వరా
హనారసింహరూపంబుల నవతరించి వధియించె ద్వితీయభవంబున రాక్షస
జన్మంబు దాల్చిన రావణకుంభకర్ణులను శ్రీరామరూపంబున సంహరించెఁ దృతీయ
జన్మంబున శిశుపాలదంతవక్త్రు లను పేరులం బ్రసిద్ధినొందినవారలను శ్రీకృష్ణ
రూపంబున ఖండించె నివ్విధంబున మూఁడుజన్మంబుల గాఢవైరానుబంధం
బున నిరంతరసంభావితధ్యానులై వారలు నిఖిలకల్మషవిముక్తులై హరిం గదిసి
రని చెప్పి నారదుం డిట్లనియె. 334

ఉ. శ్రీరమణీయ మైననరసింహవిహారము నింద్రశత్రుసం
హారముఁ బుణ్యభాగవతుఁ డైననిశాచరనాథపుత్రసం
చారము నెన్నఁ డైన సువిచారత విన్నఁ బఠించినఁ శుభా
కారముతోడ నేభయముఁ గల్గనిలోకముఁ జెందు భూవరా. 385

మ. జలజాతప్రభవాదులుఁ మనములోఁ జర్చించి భాషావళిం
బలుకఁ లేనిజనార్దనాహ్వాయపరబ్రహ్మంబు నీయింటిలోఁ
జెలియై మేనమఱంది యై సచివుఁ డై చిత్తప్రియుం డై మహా
ఫలసంధాయకుఁ డై చరించుటలు నీభాగ్యంబు రాజోత్తమా. 386

త్రిపురాసురసంహారము

క. బహుమాయుఁ డైనమయుచే, విహతం బగుహరునియశము విఖ్యాతజయా
వహముగ నీభగవంతుఁడు, మహితాత్ముఁడు మున్నొనర్చె మనుజవరేణ్యా.

వ. అనిన ధర్మనందనుం డి ట్లనియె. 388

క. ఏకర్మంబున విభుఁ డగు, శ్రీకంఠునియాశ మయునిచే సుడివడియెన్
వైకుంఠుఁ డెవ్విధంబునఁ, గైకొని తత్కీర్తి చక్కఁగా నొనరించెన్. 389

వ. అనిన నారదుం డి ట్లనియె. 390

క. చక్రాయుధబలయుతు లగు, శక్రాదుల కోహటించి శ్రమమున నసురుల్
సక్రోధంబుగ నరిగిరి, విక్రమములు మాని మయుని వెనుకకు నధిపా. 391

వ. ఇట్లు రక్కసులు దనవెనుకఁ జొచ్చిన మాయానిలయుండును దుర్జయుండును నైనమయుండు దనయోగబలంబున నయోరజతసువర్ణమయంబు లై యెవ్వరికిని లక్షింప రానిగమనాగమనంబులును వితర్కింప రాని కర్కశపరిచ్ఛదంబులును గలిగినత్రిపురంబుల నిర్మించి యిచ్చిన నక్తంచరు లందఱు నందుఁ బ్రవేశించి కామసంచారు లై పూర్వవైరంబుఁ దలంచి సనాయకంబు లయిన లోకంబుల నస్తోకం బయిననిజబలాతిరేకంబున శోకంబు నొందించిన. 392

క. లోకాధినాథు లెల్లను, శోకాతురు లగుచు శరణు సొచ్చిరి దుష్టా
నీకవిదళనాకుంఠక, శ్రీకంఠక భువనభరణచిత్తోత్కంఠక్. 393

వ. ఇట్లు సకలలోకేశ్వరుం డగుమహేశ్వరుం జేరి లోకపాలకులు ప్రణతు లై పూజించి కరకమలంబులు ముకుళించి. 394

క. త్రిపురాలయము లగుదానవు, లపరాజితు లగుచు మాకు నశ్రాంతంబున్
వపురాదిపీడఁ జేసెద, రపరాధికులను వధింపు మగజాధీశా. 395

క. దీనులము గాక యుష్మద, ధీనుల మై యుండు మేము దేవాహితదో
ర్లీనుల మైనారము బల, హీనుల మగుమమ్ముఁ గావు మీశాన శివా. 396

వ. అనిన భక్తవత్సలుం డగుపరమేశ్వరుండు శరణాగతు లైనగీర్వాణుల వెఱవకుండని దుర్వారబలంబున బాణాసనంబుఁ గేల నందికొని యొక్కదివ్యబాణంబు సంధించి త్రిపురంబులపయి నేసిన మార్తాండమండలంబున వెలువడు మయూఖజాలంబులచందంబునఁ దదాబ్జాంబువలన జేదీప్యమానంబు లై యనేక బాణసహస్రంబులు సంభవించి భూనభోంతరాళంబులు నిండి మండి తెప్పలుగాఁ గుప్పలుగొని త్రిపురంబులపయిఁ గప్పె నప్పుడు తదాబ్జపావక హేతిసందోహ దందహ్యమాను లై గతాసు లైనత్రిపురపురనివాసులం దెచ్చి మహాయోగి గ్రైవమయుండు సిద్ధరసకూపంబున వైచిన 397

క. సిద్ధామృతరసమహిమను, శుద్ధమహావజ్రతుల్యశోభితతను లై
వృద్ధిం బొందిరి దానవు, లుద్ధతనిర్ఘాతపావకోపము లగుచున్. 398

క. కూపామృతరససంగతి, దీపితు లై నిలిచి యున్న దేవాహితులన్
రూపించి చింత నొందెను గోపధ్వజుఁ జూచి చక్రి కుహనాస్వీకుఁ డై. 399

శా. ఉత్సాహంబున నొక్కపాఁడిమొదవై యూథంబు ఘ్రాణించుచున్

వత్సం బై తనవెంట బ్రహ్మ నడవఁ వైకుంఠుఁ డేతెంచి యు
ద్యత్సత్త్వంబునఁ గూపమధ్యరసముం ద్రావఁ విలోకించుచుం
దత్సౌభాగ్యనిమగ్నుఁ లై మఱచి రాదైత్యుల్ నివారింపఁగన్ 400

వ. ఇట్లు విష్ణుండు మోహనాకారంబున ధేను వయి త్రిపురమధ్యకూపా
మృతరసంబు ద్రావిన నెఱింగి శోకాకులచిత్తు లయినరసకూపపాలకులం జూచి
మహాయోగిస్వైనమయుండు వెఱఁగుపడ వైవగతిం జింతించి శోకింపక యిట్లనియె.

ఆ. అమరు లైన దనుజు లైనను నరు లైన, నెంతనిపుణు లైన నెవ్వ లైన
దైవికార్థచయముఁ దప్పింపఁగా లేరు, వలదు దనుజులార వగవ మనకు. 402

వ. అని పలికె నంత విష్ణుండు నైజంబులైన ధర్మజ్ఞాన విద్యా తపో విర క్తి సమృద్ధి
క్రియాశక్తివిశేషంబుల శంభునికిఁ బ్రాథాన్యంబు సమర్పించి రథసూతకేతువర
బాణాసనప్రముఖసంగ్రామసాధనంబులు సేసినం గైకొని 403

మ. శరి యై కార్ముకి యై మహోకవచియై సన్నాహి యై వాహి యై
సరథుం డై సనియంత యై సబలుఁ డై సత్కేతనచ్ఛత్రుఁ డై
పరమేశుం డొకబాణముఁ విడిచెఁ దద్బాణానలజ్వాలలం
బురముల్ గాలె చటచ్చటధ్వని నభోభూమధ్యముల్ నిండఁగన్. 404

వ. ఇట్లు హరుండు దురవగాహంబు లైనత్రిపురంబుల నభిజిత్సుహూర్తంబున భస్మం
బు సేసి కూల్చిన నమరగరుడగంధర్వసిద్ధసాధ్యయక్షవల్లభులు వీక్షించి జయ
జయశబ్దంబులు సేయుచుఁ గుసుమవర్షంబులు వర్షించిరి ప్రజలు హర్షించిరి
బ్రహ్మాదులు కీర్తించి రప్సరసలు నర్తించిరి దివ్యకాహళదుందుభిరవంబులును
మునిజనోత్సవంబులును బ్రచురంబు లయ్యె నిట్లు విశ్వజనీనం బగుత్రిపురా
సురసంహారంబున నఖిలలోకులును సంతసిల్లియుండ నయ్యవసరంబున.

ఆ. తృణకణములభంగిఁ ద్రిపురంబుల దహించి,పరమఁడవ్యయుండు భద్రయశుఁడు
శివుఁడు పద్మజాదిజేగీయమానుఁ డై, నిజనివాసమునకు నెమ్మిఁ జనియె. 406

వ. ఇట్లు నిజమాయావిశేషంబున మర్త్యలోకంబున విడంబించు చున్నవిష్ణునిపరా
క్రమవిధానంబులు మునిజనవంద్యమానంబు లై సకలలోకకల్యాణప్రదానంబు
లై యుండు ననిన విని నారదునకు ధర్మనందనుం డిట్లనియె.

నారదుండు ధర్మరాజునకు వర్ణాశ్రమధర్మంబులు దెలుపుట.

సీ. అనఘాత్మ సకలవర్ణాశ్రమాచారసమ్మతధర్మ మెయ్యది మానవులకు
నేధర్మమున నరుం డిష్టవిజ్ఞానము భక్తియుఁ బ్రాపించుఁ బద్మజునకు
సాక్షాత్సనాతనుండవు సర్వజ్ఞుఁడవు నీకుఁ నెఱుఁగ రానిది ధర్మ మంత లేదు
నారాయణపరాయణస్వాంతు లనఘులు శాంతులు సదయులు సాధువృత్తి

ఆ. మెఱయుచున్నఘనులు మీవంటివా రెద్ది, పరమధర్మ మనుచు భక్తిఁ దలఁతు
రట్టిధర్మరూప మఖిలంబు నెఱిఁగింపు, వినఁగ నిచ్ఛ గలదు విమలచరిత 408

వ. అనిన నారదుండు ధర్మరాజుం జూచి దాక్షాయణియందు నిజాంశంబున నవతరించి భువనశోభనంబుకొఱకు బదరికాశ్రమంబునఁ దపోనిరతుం డయియున్న నారాయణునివలన సనాతనం బగుధర్మంబు వింటి నది సెప్పెద సకలవర్ణంబులజనులకు సత్యంబును దయయును నుపవాసాదితపంబును శౌచంబును సైరణయు సదసద్వివేకంబును మనోనియమంబును బహిరింద్రియజయంబును హింసలేమియు బ్రహ్మచర్యంబును దానంబును యథోచితజపంబును సంతోషంబును మార్దవంబును సమదర్శనంబును మహాజనసేవయు గ్రామ్యంబు లయిన భోగములు మానుటయు నిష్ఫలక్రియలు విడుచుటయు మితభాషిత్వంబును దేహంబు గానితన్ను వెదకికొనుటయు ననోన్నదకంబులు ప్రాణులకుం బంచియిచ్చుటయుఁ బ్రాణులందు దేవతాబుద్ధియు నాత్మబుద్ధిం జేయుటయు శ్రీనారాయణస్మరణకీర్తనశ్రవణ సేవార్చనననమస్కారదాస్యాత్మసమర్పణసఖ్యంబు లనియెడిత్రింశల్లక్షణంబులు గలుగ వలయు నందు సత్కులాచారుం డయి మంత్రవంతంబు లైనగర్భాధానాదిసంస్కారంబు లవిచ్ఛిన్నంబులుగాఁ గలవాఁడు ద్విజుండు ద్విజానకుయజనయాజనాధ్యయనాధ్యాపనదానప్రతిగ్రహంబులనుషట్కర్మంబులు విహితంబులు రాజనకుఁ బ్రతిగ్రహవ్యతిరిక్తంబు లయినయజనాదికర్మంబు లయిదును బ్రజాపాలనంబును బ్రాహ్మణులు గానివారి వలన దండశుల్కాదులు గొనుటయు . విహితకర్మంబులు వైశ్యునికిఁ గృషి వాణిజ్య గోరక్షణాదికర్మంబులును బ్రాహ్మణకులానుసరణంబును విహితంబులు శూద్రునకు ద్విజశుశ్రూష సేయ వలయు. 409

సీ. వినుకర్షణాదికవృత్తికంటెను మేలు యాచింప నొల్లనియట్టివృత్తి
ప్రాప్తంబుఁ గైకొని బ్రదుకుకంటెను లెస్స యనుదినంబును ధాన్య మడిగికొనుట
యాయవారముకంటె నధికకళ్యాణంబు పతితయైన్నలధాన్యభక్షణంబు
శిలవృత్తికంటెను శ్రేయ మాపణములఁ బడ్డగింజలు దిని బ్రదుకుఁ గనుట

ఆ. యెడరుచోట నృపతి కీనాల్గునృత్తులుఁ, దగుఁ బ్రతిగ్రహంబు దగదు తలఁప
నాపదవసరములఁ నధముఁ డెక్కువజాతి, వృత్తి నున్న దోషవిధము గాదు.

వ. వినుము శిలవృత్తియు నుంఛవృత్తియు ఋత మనియు నయాచితవృత్తి యమృత మనియు నిత్యయాచ్ఞావృత్తి మృత మనియుఁ గర్షకవృత్తి ప్రమృత మనియు నెన్నుదు రట్టివృత్తుల జీవించుట మేలు వాణిజ్యంబు సత్యానృత మనియు శ్వవృత్తి నీచసేవ యనియుఁ బలుకుదురు సర్వేవమయుండు బ్రాహ్మణుండు క్షత్రియుండు బ్రాహ్మణక్షత్రియులకు నీచసేవనంబు కర్తవ్యంబు గాదు. 411

క. దమమును శౌచముఁ దపమును, శమమును మార్దవముఁ గృపయు సత్యజ్ఞాన
క్షమలును హరిభక్తియు హ, ర్షము నిజలక్షణము లగ్రజాతికి నధిపా. 412

ఉ. శౌర్యము దానశీలముఁ బ్రసాదము నాత్మజయంబుఁ దేజమున్
ధైర్యము దేవభక్తియును ధర్మము నర్థముఁ గామమున్ బుధా
చార్యనుకుందసేవలును సత్కృతియుం బరితోషణంబు స
ద్వీర్యము రక్షణంబుఁ బృథినీవర శేఖర రాజచిహ్నముల్ 413

క. ధర్మార్థకామవాంఛయు, నిర్మలగురుదేవవిప్రనివహార్చనముల్
నిర్మదభావముఁ బ్రమదము, శర్మకరత్వమును వైశ్యజనలక్షణముల్. 414

ఉ. స్తేయము లేనివృత్తియు శుచిత్వము సన్నుతిఁయున్ నిజేశులన్
మాయలు లేక డాయుటయు మంత్రము సెప్పక పంచయజ్ఞముల్
సేయుటయున్ ధరామరులసేవయు గోవులరక్షణంబు న
న్యాయము లేమియున్ మనుజనాథ యెఱుంగుము శూద్రధర్మముల్. 415

సీ. నిలయము పాటించి నిర్మలదేహ యై శృంగార మేప్రొద్దుఁ జేయవలయు
సత్ప్రియాలాపచతురయై ప్రాణేశుచిత్తంబు ప్రేమ రంజింప వలయు
దాక్షిణ్యసంతోషధర్మ మేథాదుల దైవత మని ప్రియుఁ దలఁప వలయు
నాథుఁ డేపద్ధతి నడచు నాపద్ధతి నడచి సద్బంధుల నడప వలయు

ఆ. మార్దవమునఁ బతికి మజ్జనభోజన, శయనపానరతులు జరప వలయు
విభుఁడు పతితుఁ డైనవెలఁది పాతివ్రత్య,మహిమఁ బుణ్యఁ జేసి మనుపవలయు. 416

క. తరుణి దనప్రాణవల్లభు, హరిభావముగా భజించి యతఁడును దానుక్
సిరికైవడి వర్తించును, హరిలోకమునందు సంతతానందమునన్. 417

క. ఉపవాసంబులు వ్రతములుఁ, దపములు వేయేల భర్తదైవత మని ని
ష్కపటతఁ గొల్చినసాధ్వికి, నృపవర దుర్లభము లేదు నిఖిలజగములన్. 418

వ. మఱియు సంకరజాతు లయినరజక చర్మకారక నట బురుడ కైవర్తక మేద భిల్లు రగునంత్యజాతు లేడ్వురకును జండాల పుల్కస మాతంగజాతులకును సాయాకులాగతంబు లయినవృత్తులఁ జౌర్యహింసాదులు వర్జించి సంచరింప వలయు మానవులకుఁ బ్రతియుగంబున నైసర్గికంబు లైనధర్మంబులు రెండు లోకంబులందును సుఖకరంబు లని వేదవిదు లైనపెద్దలు సెప్పుదురు కారుకారున దున్నెడుక్షేత్రంబు లావు సెడు నందుఁ జల్లినబీజంబులు నిస్తేజంబు లై యుండి లెస్సగ నంకురింపవు నిరంతరక్షుతధారావర్షంబున దహనంబునకు దాహకత్వంబు లేక శాంతిం జెందు నందు వేల్చినహవ్యంబులు ఫలింపవు తద్విధంబున ననవరతకామానుసంధానంబునఁ గామోన్ముఖంబైనచిత్తంబు కామంబులం దనిసి నిష్కామం బై విరక్తి నొందుం గావున సత్త్వస్వభావంబుతోడ సెప్పుడుఁ దప్పక నిజవంశానుగతవిహితధర్మంబున వర్తించు నరుండు మెల్లన స్వాభావికకర్మపరత్వంబు విడిచి ముక్తి నొందు జాతిమాత్రంబునఁ బురుషునికి వర్ణంబు నిర్దేశింపం బని లేదు. శమదమాదివర్ణలక్షణవ్యవహారంబులఁ గన

వలయు ననీ మఱియు నారదుం డిట్లనియె. 419

క. క్రమమున వర్ణంబులచి, హ్నాము లెల్లను జెప్పఁబడియె నాశ్రమములధ
ర్మము లెఱిఁగించెద నన్నియు, సమదాహితహృదయకూల సదమలశీలా. 420

వ. వినుము బ్రహ్మచారి మౌంజీకౌపీనయజ్ఞోపవీతకృష్ణాజినపలాశదండకమండలు
ధరుండును సంస్కారహీనశిరోరుహుండును దర్భహస్తుండును శీలప్రశస్తుం
డును మౌనియు నై త్రిసంధ్యంబును బ్రహ్మగాయత్రి జపియించుచు సాయం
ప్రాతరవసరంబుల నగ్నిపావక గురుదేవతోపాసనంబులు సేయుచు గురుమంది
రంబునకుం జని దానునిచందంబున భక్తివినయసౌష్ఠవస్యంబులుగలిగి వేదంబులు
చదువుచు నధ్యయనోపక్రమావసానంబుల గురుచరణాంబులకు నమస్కరించుచు
రేపుమాపును విహితగృహంబుల భిక్షించి భైక్షంబు గురువునకు నివేదించి
యనుజ్ఞగొని మితభోజనంబు గావించుచు విహితకాలంబుల నుపవసించుచు నం
గనలందు నంగనాసక్తులందుం బ్రయోజనమాత్రభాషణంబు లొనర్చుచు గురు
పరాంగనలవలన నభ్యంగకేశప్రసాధనశరీరమర్దనమజ్జనరహస్య యోగంబులు
వర్జించుచు గృహంబున నుండక జితేంద్రియత్వంబున సత్యభాషణుం డయి
సంచరింప వలయు 421

ఆ. పొలఁతి దానవహ్ని పురుషుఁ డాజ్యఘటంబు, కరఁగ కుండ రాదు కదిసెనేని
బ్రహ్మయైనఁ గూఁతుఁ బట్టక మానఁడు, వడుగు కింతిపాత్తు వలదు వలదు. 422

వ. వినుము స్వరూపసాక్షాత్కారంబున దేహి బహిరింద్రియాదికం బయినయింత
యు నాభాసమాత్రంబుగా నిశ్చయించి యొందాఁక జీవుండు స్వతంత్రుండయిన
యీశ్వరుండు గా కుండు నంతదడవు నంగన యిది పురుషుండ నే ననియెడిబుద్ధి
మానుట కర్తవ్యంబు గాదు బ్రహ్మచారి యతిగృహస్థులం దెవ్వఁ డైనఁ జిత్తంబు
పరిపక్వంబు గాక యద్వైతానుసంధానంబు సేసిన మూఢుం డగుం గావున
రహస్యంబునఁ బుత్రిక నై నం డాయ కుండ వలయు. 423

చ. శిరమున మేన సంస్కృతులు సేయుక చందనభూషణాద్యలం
కరణము లెల్ల మాని ఋతుకాలమునఁ నిజభార్యఁ బొందుచుం
దరుణులఁ జూడఁ బొలుక ధృతవ్రతుఁ డై మధుమాంసవర్జి యై
గురుతరవృత్తితో మెలఁగు కోవిదుఁ డొక్కఁ గృహస్థు భూవరా. 424

వ. మఱియు ద్విజుండు గృహస్థుం డై గురువులవలన నుపనిషదంగసహితం బైన
వేదత్రయంబును బఠియించి నిజాధికారానుసారంబుగ నర్థవిచారంబు సేసి తన
బలంబుకొలంది గురువులకు నభీష్టంబు లొసంగి గృహంబున నొండె వనంబున
నొండె నైష్ఠికత్వంబు నాశ్రయించిప్రాణులతోడ: జీవించుచు గురువునందు నగ్ని
యందు నాత్మయందు సర్వభూతంబులందు నచ్యుతదర్శనంబు సేయుచు నింద్రియ
వ్యసనాదిమగ్నుండు గాక యెటుక గలిగి వర్తించుచుఁ బరబ్రహ్మంబు నొందు.

క. వినుము వనప్రస్థునకుఁ, ము నికథితము లైననియమములు గల వాఁడొ
ప్పున వనగతుఁడై మెలఁగెడి, ఘనుఁడు మహర్లోకమునకు గమనించు నృపా.

వ. అటమీఁద గృహస్థాశ్రమంబు విడిచి వనంబునకుం జని దున్నక పండెడినీవారా
దికంబు లగ్నిపక్వంబు సేసి యొండె నామంబులు సేసి యొండె నరక్షపక్వంబు
లైనఫలాదు లొండె భక్షించుచు వన్యవిహారంబుల నిత్యకృత్యంబు లయినచరు
పురోడాశంబు లొనర్చుచుఁ బ్రతిదినంబును బూర్వసంచితంబులు పరిత్యజించి
నూతనద్రవ్యంబులు సంగ్రహించుచు నగ్నిహోత్రకుఁ బర్ణశాల యైనఁ బర్వతకం
దరం బయిన నాశ్రయించుచు హిమ వాయు వహ్ని వర్షాతపంబులకు సహిం
చుచు నఖశ్మశ్రుకేశతనూరుహంబులు ప్రసాధితంబులు సేయక జటిలుండై వసి
యించుచు దండాజినకమండలువల్కలపరిచ్ఛదంబులు ధరియించి పండ్రెండు లైన
నెనిమి దైన నాలు గైన రెండు లైన నొకవత్సరం బయినఁ దపఃప్రయాసంబున
బుద్ధినాశంబు గా కుండ మునివై చరించుచు దైవవశంబున జరారోగంబుల
చేతఁ జిక్కి నిజధర్మానుష్ఠానసమర్థుండు గానిసమయంబున నిరశనవ్రతుఁ డయి
యగ్నుల నాత్మారోపణంబులుసేసి సన్న్యసించి యాకాశంబునందు శరీరరంధ్రంబు
లును గాలియందు నిశ్శ్వాసంబును జేజంబులోపల నూష్మంబును జలంబుల రసం
బును ధరణియందు శల్యమాంసప్రముఖంబులును వహ్నియందు వక్తవ్యంబు
తోడ వాక్కును నింద్రనియందు శిల్పంబుతోడఁ గరంబులును విష్ణునియందు
గతితోడఁ బదంబులును బ్రజాపతియందు రతితోడ నుపస్థంబును మృత్యువందు
విసర్గంబుతోడఁ బాయువును దిక్కులందు శబ్దంబుతోడ శ్రోత్రంబును
వాయువందు స్పర్శంబుతోడఁ ద్వక్కును సూర్యనియందు రూపంబుతోడఁ
జక్షువులును సలిలంబులందుఁ బ్రచేతస్సహిత యయినజిహ్వయు క్షితియందు
గంధసహితం బయినఘ్రాణంబును జంద్రునియందు మనోరథంబులతోడ మనం
బును గని యైన బ్రహ్మయందు బోధంబుతోడ బుద్ధియు రుద్రునియం దహంకా
రంబుతోడ మమత్వంబును క్షేత్రజ్ఞునియందు సత్త్వంబుతోడఁ జిత్తంబును
బరంబునందు గుణంబులతోడ వైకారికంబును డిందించి యటమీఁదఁ బృథివిని
జలంబునందును జలంబును జేజంబునందును జేజంబును వాయువునందును
వాయువును గగనంబునందును గగనంబును నహంకారతత్త్వంబునందును నహం
కారంబును మహత్తత్త్వంబునందును మహత్తత్త్వంబును బ్రకృతియందును
బ్రకృతి నక్షరుం డైనపరమాత్మయందును లయంబు నొందించి చిన్మాత్రావశే షి
తుం డయిన క్షేత్రజ్ఞుని నక్షరత్వంబున నెఱింగి ద్వ్యయరహితుం డై దగ్ధకాష్ఠం
డైనవహ్నిచందంబునఁ బరమాత్మ యైననిర్వికారపరబ్రహ్మంబునందు లీనుండు
గావలయు. 427

క. అనఘ వనప్రస్థుం డై, చని తద్ధర్మంబు లిట్లు సలుపుచు మతియ్

మనె నేని సన్న్యసింపం, జను నటమీఁదటను ముక్తసంగత్వమునన్. 428

ప. ఇట్లు వానప్రస్థాశ్రమంబుజకపి సన్న్యసించి దేహమాత్రావశిష్టుండును సర్వభూత నిరపేక్షుండును భిక్షుండును నిరాశ్రయుండును నాత్మారాముండును సర్వభూత సమ్ముండును శాంతుండును సమచిత్తుండును నారాయణపరాయణుండును నై కౌపీనం బనునాచ్ఛాదనమాత్రం బైనవస్త్రంబు ధరియించి దండాదివ్యతిరిక్తం బులు విసర్జించి యాత్మపరంబులు గాని శాస్త్రంబులు వర్జించి గ్రహనక్షత్రాది విద్యల నభ్యసింపక భేదవాదంబు లైనతర్కంబులు తర్కింపక యొందును బక్షుక రింపక శిష్యులకు గ్రంథంబులు వంచించి యుపన్యసింపక బహువిద్యల జీవింపక మత్తాదివ్యాపారంబుల నుల్లసిల్లక పెక్కుదినంబు లొక్కయెడ వసింపక యూహార నొక్కొక్కరాత్రి నిలుచుచుఁ గార్యకారణవ్యతిరిక్తం బైనపరమాత్మయందు విశ్వంబు దర్శించుచు సదసన్మయం బైనవిశ్వంబునందుఁ బరబ్రహ్మం బయినయాత్మ నవలోకించుచు జాగరణ స్వప్న సంధిసమయంబుల నాత్మనిరీక్షణంబు సేయుచు నాత్మకు బంధమోక్షణంబులు మాయామాత్రంబులుగాని వస్తుప్రకారంబున లేవనియును దేహంబునకు జీవితంబు ధ్రువంబు గాదనియును మృత్యువు ధ్రువం బనియును నెఱుంగుచు భూతదేహంబులసంభవనాశంబులకు మూలం బయినకాలంబుఁ బ్రతీక్షించుచు నివ్వితంబున జ్ఞానోత్పత్తిపర్యంతంబుఁ జరియించి యటమీఁద విజ్ఞానవిశేషంబు సంభవించినఁ బరమహంసుం డై దండాదిచిహ్నంబులు ధరియించి యొండె ధరియింపక యొండె బహిరంగవ్యక్తచిహ్నుండు గాక యంతరంగవ్యక్తం బైనయాత్మానుసంధానంబు గలిగి మనీషియై బాహ్యానుసంధానభావంబున మనుష్యులకుఁ దనవలన నున్నత్త బాల మూకులతెఱంగుఁ జూపు చుండ వలయును. 429

ప్రహ్లాదాజగరసంవాదము

క. మునివల్లభుఁ డజగరుఁ డను, సునయుండు హిరణ్యకశిపుసూనుండును మున్నొనరించినసంవాదము, విను మీయర్థంబునందు వెలయు నరేంద్రా. 430

వ. తొల్లి భగవత్ప్రియుం డయినప్రహ్లాదుండు కతిపయామాత్యసమేతుం డయి లోకితత్త్వంబు నెఱింగెడికొఱకు లోకంబుల సంచరించుచు నొక్కనాఁడు కావేరితీరంబున సహ్యపర్వతతటంబున ధూళిధూసరితంబు లయినకరచరణాద్యవయవంబులతోడ గూఢం బైననిర్మలతేజంబుతోఁ గర్తాకారవచోలింగవర్ణాశ్రమాదుల నెవ్వరికి నెఱుంగఁ బడ నేల నిద్రించుచు నజగరవ్రతధరుం డైన మునిం గని డాయంజని విధివత్ప్రీకారంబున నర్చించి మునిచరణంబులకు శిరంబు మోపి మ్రొక్కి యతనిచరిత్రంబు దెలియ నిశ్చయించి యిట్లనియె.

సీ. భూమి నుద్యోగి యై భోగి యై యుండెడి
నరునికైవడి మునినాథ నీవు

ఘనశరీరము దాల్చి కదలవు చిత్ర ము
దగ్ధయుక్తునకుఁ గాని ధనము లేదు
ధనవంతునకుఁ గాని తగుభోగములు లేవు
భోగికిఁ గాని సంపూర్ణ మైన
తనువు లే దుద్యోగధనభోగములు లేక
నేల నూరక వడి నిద్ర వోవు
ఆ. నీకు నెట్లు గలిగె నిరుపమదేహంబు
సముఁడ వార్యుఁడవు విశారదుఁడవు
బుద్ధినిధివి జనులఁ బొగడవు దెగడవు
నిద్ర ప్రతిదినంబు నిలుప నేల. 432

వ. అని యిట్లు ప్రహ్లాదుం డడిగిన వికసితముఖుం డయి మునీంద్రుండు తదీయమధు
రాలాపసుధారసప్రవాహంబులు కర్ణంబులఁ బరిపూర్ణంబు లైన నతని నవలో
కించి యి ట్లనియె. 433

సీ. ఆంతరంగికదృష్టి నంతయు నెఱుఁగుదు
వార్యసమ్మతుఁడ వీ వసురవర్య
విశ్వజంతువుల ప్రవృత్తినివృత్తుల
ఋణములు నీయెఱుంగనివి లేవు
భగవంతుఁ డగుహరి పాయక నీమనో
వీథి రాజిల్లుచు వెలుఁగుఁ జేని
క్రమమున బహుళాంధకారంబుఁ బరిమార్చుఁ
బరమసాత్త్వికుఁడవుఁ భద్రబుద్ధి
ఆ. వైననీవు నన్ను నడిగెదు గావున, విన్నధర్మ మెల్ల విస్తరింతు
నిన్నుఁ జూడఁ గలిగె నీతోడిమాటల, నాత్మశుద్ధి గలిగె ననఘచరిత. 434

వ. వినుము ప్రవాహకారిణి యై విషయంబులచేతం బూరింప రానితృష్ణచేతం బడి
కర్మంబులఁ బరిభ్రామ్యమాణుండ నైననేను నానావిధయోనులందుఁ బ్రవే
శించుచు వెడలుచు నెట్టకేలకు మనుష్యదేహంబు ధరియించి యందు ధర్మంబున
స్వర్గద్వారంబును నధర్మంబున శునకసూకరాదితిర్యగ్జంతుయోనిద్వారంబుల
నొంది క్రమ్మఱ మనుష్యుం డై పుట్టనలయు ననివివేకించి సుఖరహితమగిఖ
మోక్షణంబులకొఱకు ధర్మంబుసేయుదంపతులవ్యవహారంబు గని సర్వక్రియా
నివృత్తి గలిగినజీవుండు స్వతంత్రుఁ డై ప్రకాశించు ననినిర్ణయించి భోగంబులు
మనోరథజాతమాత్రంబులు గాని శాశ్వతంబులు గా వని పరిత్యజించి నివృత్తుండ
నై యుద్యోగంబు లేక నిద్రించుచుఁ బ్రారబ్ధభోగంబుల ననుభవించుచు
నుండుచు నివ్విధంబునఁ దనకు సుఖరూపం బైనపురుషార్థంబు దనయందుఁ

గలుగుట యెటుంగక పురుషుండు శైవాలజాలనిరుద్ధంబు లైనశుద్ధజలంబుల విడిచి యొండమావులు జలంబు లని పాఱెడుమూఢునివడువున సత్యంబు గాని దైన్యతంబుఁ జొచ్చి ఘోరసంసారచక్రపరిభ్రాంతుం డై దైవతంత్రంబు లైన దేహాదులచేత నాత్మకు సుఖంబును దుఃఖనాశంబునుం గోరుచు నిరీశుం డైన వానిప్రారంభంబులు నిష్ఫలంబు లగు నదియునుంగాక మర్త్యునకు ధనంబు ప్రాప్తం బయిన నది దుఃఖకరంబు గాని సుఖకరంబు గాదు లోభవంతు లయిన ధనవంతులు నిద్రాహారంబులులేక రాజచోర యాచక శత్రుమిత్రాదిసర్వస్థలంబు లందును శంకించుచు దానభోగంబులు మఱచి యుండుదురు ప్రాణార్థవంతు లకు భయంబు నిత్యంబు శోకమోహభయక్రోధరాగశ్రమాదులు వాంఛా మూలంబులు వాంఛ లే కుండ వలయును. 435

మ. సరఘుల్ గూర్చినతేనె మానవులకుఁ సంప్రాప్త మైనట్లు లో
భరతుల్ గూర్చినవిత్తముల్ పరులకుం బ్రాపించుఁ బ్రాప్తాశియై
తిరుగం బోనిమహోరగంబు బ్రదుకుఁ దీక్షాంగ మై యుండియుం
జిరకాలంబును వానివర్తనములం జింతించి యేకాంతి నై

క. అజగరమును జుంటీఁగయు
నిజగురువులుగాఁ దలంచి నిశ్చింతుఁడ నై
విజనస్థలిఁ గర్మంబుల
గజిబిజిలే కున్నవాఁడ గౌరవవృత్తిన్. 437

సీ. ఆజినవల్కలదుకూలాంబరంబులు గట్టి యైనఁ గట్టక యైన నలరు చుందు
నాందోళికారథహాయనాగముల నెక్కి యైన నెక్కక యైన నరుగుచుందుఁ
గర్పూరచందనకస్తూరికాలేప మైన భూరజమైన నలఁదు చుందు
భర్మశయ్యల నైనఁ బర్ణశిలాతృణభస్మంబులం దైనఁ బండు చుందు
ఆ. మానయుక్త మైన మానహీనం బైనఁ, దీయ నైన మిగులఁ దిక్త మైనఁ
గుడుతు సగుణ మైన గుణవర్జితం బైన, నల్ప మైనఁ జాల నధిక మైన. 438

క. లే దని యొవ్వరి నడుగను
రా దని చింతింపఁ బరులు రప్పించినచోఁ
గా దని యెద్దియు మానను
ఖేదము మోదమును లేక క్రీడింతు మదిన్. 439

క. నిందింపఁ బరుల నెన్నఁడు, వందింప ననేకపీడ వచ్చిన మది నా
క్రందింప విభవముల కా, నందింపఁ: బ్రకామవర్తనంబున నధిపా. 440

వ. ఇట్లు గోరిక లేక యొక్కసమయంబున దిగంబరుండ నై పిశాచంబుచందంబున వర్తించుచుఁ బెక్కుదినంబులంగోలెఁ బెనుఁబాఁపవర్తనంబుఁ గైకొని నిమీలిత లోచనత్వంబున నేకాంతభావంబున విష్ణునియందు వికల్పంబును భేదగ్రాహక

చిత్తవృత్తులఁ జిత్తంబు నర్థరూపపరిభ్రమంబు గలమనంబునందు మనంబును నహంకారంబునందు నహంకారంబును మాయయందు మాయను నాత్మానుభూతియందు లయంబు నొందించి సత్యంబు దర్శించుచు విరక్తినొంది సాధు భవంబున నాత్మస్థితుండ వై యుండుదు నీవు భగవత్పరుండవు గావున రహస్యం బైనపరమహంసధర్మంబు స్వానుభవగోచరం బైనతెఱంగున నీకు హృద్గోచరం బగునట్లు సెప్పితి ననిన విని. 441

క. ఘను నజగరమునివల్లభు
దనుజేంద్రుఁడు పూజసేసి తగ వీడ్కొని నె
మ్మనమున సంతోషించుచుఁ
జనియెఁ నిజగేహమునకు శశికులతిలకా. 442

వ. అనిన యుధిష్ఠిరుం డిట్లనియె. 443

క. ననుబోఁటిజడగృహస్థుఁడు, మునివల్లభ యిట్టిపదవి మోదంబున నే
యనువునఁ జెందును వేగమ, వినిపింపుము నేఁడు నాకు విజ్ఞాననిధీ. 444

వ. అనిన నారదుం డిట్లనియె గృహస్థుం డయినవాఁడు వాసుదేవార్పణంబు గా గృహోచితక్రియ లనుసంధించుచు మహామునుల సేవించి వారలవలన నాధ్యాణదివ్యావతారకథాశ్రవణంబు సేయుచు నయ్యెవిహితకాలంబుల శాంతజనులం గూడి మెలంగుచుఁ బుత్రమిత్రకళత్రాదిసంగంబులు గలలవంటి వనియెఱుంగుచు లోపల నాసక్తి లేక సక్తునికైవడి వెలుపలఁ బురుషకారంబులొనర్చుచుఁ దగులంబు లేక విత్తంబు లిచ్చి జనక సుత సోదర సఖి జ్ఞాతిజనుల చిత్తంబులు సమ్మదాయత్తంబులు గావించుచు ధనధాన్యనిధానదైవలబ్ధంబుల వలన నభిమానంబుమాని యనుభవించుచు గృహక్షేత్రంబులఁ జొచ్చి యుదరపూరణమాత్రంబుల దొంగిలినవాని దండింపక భుజగ మృగ మూషక మర్కట మక్షికా ఖరోష్ట్రంబుల హింసింపక పుత్రులభంగి నీక్షించుచు దేశకాలదైవంబులకొలందిని ధర్మార్థకామంబులఁ బ్రవర్తించుచు శునకపతితచండాలాదులకైన భోజ్యపదార్థంబులు దగినభంగి నిచ్చుచు నిజవృత్తిలబ్ధంబు లగునశనాదులచేత దేవ ఋషి పితృ భూత మానవుల సంతర్పించుచుఁ బంచమహాయజ్ఞావశేషంబుల నంతర్యామిపురుషయజనంబును నాత్మజీవనోపాయంబును సమర్థించుచు నుండవలయు. 445

ఆ. జనకగురుల నైనఁ జంపు నర్థమునకై
ప్రాణ మైన విడుచు భార్యకొఱకు
నట్టిభార్యఁ బురుషుఁ డతిథిశుశ్రూష సే
యించి గెలుచు నజితు నీశు నైన. 446

ఆ. పరముఁ డీశ్వరుండు బ్రాహ్మణముఖమున, నాహరించి తుష్టుఁ డయినభంగి

నగ్నిముఖమునందు హావ్యకవ్యాసులు గొని, యైనఁ దుష్టి నొందఁ డనఘచరిత.

వ. కావున గృహస్థుండు బ్రాహ్మణులందును దేవతలందును మర్త్యపశుప్రముఖ జాతులందును నంతర్యామియు బ్రాహ్మణాననుండును నైనక్షేత్రజ్ఞునందు నయ్యై కోరికలు సమర్పించి సంతర్పణంబు సేయ వలయు భాద్రపదంబునఁ గృష్ణ పక్షంబులందును దక్షిణోత్తరాయణంబులందును రేయింబగలు సము మైన కాలంబులందును వ్యతీపాతంబునందును దినక్షయంబులందును సూర్యచంద్ర గ్రహణంబులందును శ్రవణద్వాదశియందును వైశాఖశుక్లతృతీయయందును కార్తికశుక్లనవమియందును హేమంతశిశిరంబులలోన నాలు గష్టకలందును మాఘశుక్లసప్తమియందును జన్మనక్షత్రంబులతోడం గూడినపున్నమలందును ద్వాదశితోడంగూడినయుత్తరాత్రయశ్రవణానూరాధలందును నుత్తరాత్రయ సహితంబు లయినయేకాదసులయందును జన్మనక్షత్రయుక్తదివసంబులందును మఱియుఁ బ్రశస్తకాలంబులందును జనకజనకబంధుజనులకు శ్రాద్ధంబులును జప హోమస్నానవ్రతంబులును దేవబ్రాహ్మణసమారాధనంబులును నాచరింప వల యు భార్యకుఁ బుంసవనాదికంబును నపత్యంబునకు జాతకర్మాదికంబును దనకు యజ్ఞదీక్షాదికంబును ప్రేతజనులకు దహనాదికంబును మృతదివసంబున సాంవత్స రికంబును జరప వలయు. 443

మ. వినుమే దేశములఁ దయాగుణతపోవిద్యాన్వితం బైనవి
ప్రనికాయంబు వసించు నేస్థలములఁ భాగీరథీముఖ్యవా
హిను లుండుఁ హరిపూజ లెయ్యెడల భూయిష్ఠప్రకారంబులం
దనరుఁ భూవర యట్టిచోటులఁ దగుఁ ధర్మంబులం జేయఁగన్. 449

క. హరియందు జగము లుండును
హరిరూపము సాధుపాత్రమం దుండు శివం
కర మగుపాత్రము గలిగిన
నరయఁగ నదిపుణ్యదేశ మనఘచరిత్రా. 450

వ. మఱియుఁ గురుక్షేత్రంబును గయాశీర్షంబును బ్రయాగంబును బులహాశ్ర మంబును నైమిశంబును ఫాల్గునంబును సేతువును బ్రభాసంబును గుశస్థలి యును వారణాసియు మధురాపురియును బంపాబిందుసరోవరంబులును నారా యణాశ్రమంబును సీతారామాశ్రమంబును మహేంద్రమలయాదు లైన కులాచలంబులును హరిప్రతిమార్చనప్రదేశంబులును హరిసేవాపరు లైనపరమ భాగవతులు వసించెడుపుణ్యక్షేత్రంబులును శుభకాముం డైనవాఁడు సేవింప వలయు. 451

ఆ. భూవరేంద్ర యిట్టిపుణ్యప్రదేశంబు
లందు నరుఁడు సేయునట్టిధర్మ

మల్ప మైన నది సహస్రగుణాధిక
ఫలము నిచ్చు హరికృపావశమున. 452

వ. వినుము చరాచరం బయినవిశ్వ మంతయు విష్ణుమయం బగుటంజేసి పాత్రనిర్ణ
యనిపుణు లైనవిద్వాంసులు నారాయణుండు ముఖ్యపాత్రం బని పలుకుదురు
దేవఋషులును బ్రహ్మపుత్రు లైనసనకాదులును నుండ భవదీయరాజసూయం
బున నగ్రపూజకు హరి సమ్మతుం డయ్యె ననేకజంతుసంఘాతసంకీర్ణం బైన
బ్రహ్మాండపాదపంబునకు నారాయణుండు మూలంబు తన్నిమిత్తంబున నా ల
యణసంతర్పణంబు సకలజంతుసంతర్పణం బని యెఱుంగుము ఋషినరతిర్య
గమరశరీరంబులు ఫురంబులు వానియందుఁ దారతమ్యంబులతోడ జీవరూపం
బున భగవంతుం డయినహరి వర్తించుటంజేసి పురుషుఁ డనఁ బ్రసిద్ధుం డయ్యె
నందుఁ దిర్యగ్జాతులకంటె నధికత్వంబు పురుషునియందు విలసిల్లుటంజేసి పురు
షుండు పాత్రంబు పురుషులలోన హరితను వైనవేదంబును ధరించుచు సంతోష
విద్యాతపోగరిష్ఠుం డైనబ్రాహ్మణుండు పాత్రంబు బ్రాహ్మణులలోన నాత్మజ్ఞాన
పరిపూర్ణుం డయినయోగి ముఖ్యపాత్రం బని పలుకుదురు పరస్పరపాత్రంబులకు
సహింపనిమనుష్యులకుఁ బూజనార్థంబుగాఁ ద్రేతాయుగంబునందు హరిప్రతి
మలు గల్పింపంబడియెఁ గొందఱు ప్రతిమార్చనంబు సేయుదురు పాత్రపురుష
ద్వేషు లైనవారలకు నట్టి ప్రతిమార్చనంబు ముఖ్యార్థప్రదంబు గాదు
మందాధికారులకుఁ బ్రతిమార్చనంబు పురుషార్థప్రదం బగును. 453

ఆ. అఖిలలోకములకు హరి దైవతము చూడ
హరికి దైవతము ధరాధినాథ
పదపరాగలేశపంక్తిచేఁ ద్రైలోక్య
పావనంబు సేయు బ్రాహ్మణుండు. 454

వ. అట్టి బ్రాహ్మణజను లందుఁ గర్మనిష్ఠులు దపోనిష్ఠులువేదశాస్త్రనిష్ఠులు జ్ఞాన
యోగనిష్ఠులు నైకొందఱు వర్తింతు రందు జ్ఞాననిష్ఠునికి ననంతఫలకామి యైన
గృహస్థుండు పితృజనుల నుద్దేశించి కవ్యంబులును దేవతల నుద్దేశించి హవ్యం
బులును బెట్టుట ముఖ్యంబు నైవకార్యంబునకు నిరువుర నైన నొకరి నైనఁ
బిత్ర్య కార్యంబునకు మువ్వుర నైన నొకరినైన భోజనంబు సేయింపవలయు ధన
వంతున కైనను శ్రాద్ధవిస్తారంబు కర్తవ్యంబు కాదు దేశకాలప్రాప్తకందమూల
ఫలాదికం బయినవారి నైవేద్యంబున విధిచోదితప్రకారంబుగా శ్రద్ధతోడఁ
బాత్రంబునందుఁ బెట్టినయన్నంబు కామదం బయి యక్షయఫలకారి యగుధర్మ
తత్త్వవేది యైనవాఁడు శ్రాద్ధంబులందు మాంసప్రదానంబు సేయక భక్షింపక
చరింపవలయుఁ గందమూలాదిదానంబున నయ్యెడిఫలంబు పశుహింసనంబున
సంభవింపదు ప్రాణిహింస సేయక వర్తించుటకంటె మిక్కిలి ధర్మంబు లేదు యజ్ఞ

విదు లైనప్రౌఢలు నిష్కామము లయి బాహ్యకర్మంబులు విడిచి యాత్మజ్ఞాన
దీపంబులందుఁ గర్మమయంబు లయినయజ్ఞంబుల నాచరింతురు. 455

క. పశువులఁ బొరిగొని మఖములు
విశదములుగఁ జేయుబుధుని వీక్షించి తమఁ
విశసనము సేయునో యని
క్రశిమఁ బెగడొందు భూతగణము నరేంద్రా. 456

వ. ఆవి గావున ధర్మవేది యయినవాఁడు వైవస్వతంబు లయినకందమూలాదికం
బులచేత నిత్యనైమిత్తిక క్రియలఁ జేయ వలయు నిజధర్మబాధకం బయినధర్మం
బును బరధర్మప్రేరితం బయినధర్మంబును నాభాసధర్మంబును బాషండధర్మంబును
గపటధర్మంబును ధర్మజ్ఞుం డయినవాఁడు మాన వలయు నైసర్గికధర్మంబు
దురితశాంతిసమర్థం బగు నిర్ధనుండు ధర్మార్థంబు యాత్ర సేయుచు నైనధనంబు
గోర వలవదు జీవనోపాయంబునకు నిట్టట్టుఁ దిరుగక కార్పణ్యంబు లేక జీవించు
మహాసర్పంబు తెఱంగున సంతోషంబున నాత్మారాముండై యొద్దియుంగోరక
బ్రదికెడిసుగుణునికిం గలసుఖంబు కామలోభంబుల దశదిశలం బరిధావ
నంబు సేయువానికి సిద్ధింపదు పాదరక్షలు గలవానికి శర్కరాకంటకాదులవలన
భయంబు లేక మెలంగ నలవడుభంగిఁ గామంబులవలన నివృత్తిగలవానికినెల్ల
కాలంబును భద్రం బగు నుపస్థమునకును జిహ్వాచైన్యంబునకును బురుషుండు
గృహపాలకశునకంబుకైవడి సంచరించుచు సంతుష్టి లేక చెడు సంతోషి గాని
విప్రునివిద్యాతపోవిభవయశంబులు నిరర్థకంబు లగు నింద్రియలోలత్వంబున
జ్ఞానంబు నశించు సకలభూలోకభోగంబులుభోగింపియు దిగ్విజయంబు సేసియు
బుభుక్షాపిపాసలవలనఁ గామపారంబును హింసవలనఁ గ్రోధపారంబును
జేరుట దుర్లభంబు సంకల్పవర్జనంబునఁ గామంబును గామవర్జనంబునఁ గ్రోధం
బును నర్థానర్థదర్శనంబున లోభంబును నద్వైతానుసంధానంబున భయంబును
నాత్మానాత్మవివేకంబున శోకమోహంబులును సాత్త్వికసేవనంబున దంభంబును
మౌనంబున మోగాంతరాయంబును శరీరవాంఛ లేమిని హింసయు హితా
చరణంబున భూతజం బయిన దుఃఖంబును సమాధిబలంబున దైవికవ్యథయుఁ
బ్రాణాయామాదికంబున మానసవ్యథయు సాత్త్వికాహారంబున నిద్రయు
సత్త్వగుణంబున రజస్తమంబులును నుపశమంబున సత్త్వంబును గురుభజన
కుశలుఁ డై శీలంబున జయింపవలయు. 457

క. హరిమహిమ దనకుఁ జెప్పిన
గురువుఁ నరుఁ డనుచుఁ దలఁచి కుంఠితభక్తిం
దిరుగుపురుషశ్రమ మెల్లను
గరిశౌచమువ్రియ నిరర్థకం బగు నధిపా. 458

ఉ. ఈవనజాతనేత్రుఁ బరమేశు మహాత్ముఁ బ్రధానపూరుషున్
దేవశరణ్యు సజ్జనవిధేయు ననంతుఁ బురాణయోగిసం
సేవితపాదపద్ముఁ దమచిత్తములన్ నరుఁ డంచు లోకు లి
చ్ఛావిధిఁ జూచు చుండుదురు సన్మతి లేక నరేంద్రచంద్రమా. 459

వ. వినుము షడింద్రియంబులలోన నొకటియంసుఁ దత్పరు లై యిచ్ఛాపూరణ
విధానంబులఁ జరితార్థుల మైతి మనువారలు ధారణాభ్యాససమాధియోగంబుల
సాధింప లేరు కృషిప్రముఖంబులు సంసారసాధనంబులు గాని మోక్షసాధనం
బులు గావు కుటుంబసంగంబునఁ జిత్తవిక్షేపం బగుఁ జిత్తనిజయప్రయత్నంబున
సన్న్యసించి సంగంబు వర్జించి మితం బయినభిక్షాన్నంబు భక్షించుచు
శుద్ధవివిక్తసమప్రదేశంబున నొక్కచో నాసీనుం డై సుస్థిరత్వంబునఁ బ్రణ
వోచ్చారణంబు సేయుచు రేచక పూరక కుంభకంబులఁ బ్రాణాపానంబుల నిరో
ధించి కామహతం బయినచిత్తంబునఁ బరిభ్రమణంబు మాని కామవిసర్జనంబు
నేసి మరలునంతకు నిజనాసాగ్రనిరీక్షణంబు సేయుచు నివ్విధంబున యోగా
భ్యాసంబు సేయువానిచిత్తంబు కాష్ఠరహితం బయినవహ్ని లెఱుంగున శాంతిం
జెందుఁ గామాదులచేత వేధింపంబడక ప్రశాంతసుస్థవృత్తం బయినచిత్తంబు
బ్రహ్మసుఖసమ్మగ్నంబున లీనం బై మఱియు నెగయ నేరదు. 460

మ. ధరణీదేవుఁడు సన్న్యసించి యతి యై ధర్మార్థకామంబులం
బరివర్జించి పునర్వికల్పమునఁ దత్ప్రారంభి యౌ నేని లో
భరతిం గ్రక్కినకూడు మంచి దనుచున్ భక్షించి జీవించుదు
ర్మరుచందంబున హాస్యజీవనుఁ డగున్ నానాప్రకారంబులన్. 461

క. మలమునఁ గ్రిమియును బడుక్రియ
నిలఁబడుకొడ లాత్మ గాదు హేయం బనుచుం
దలఁతురు తజ్జులు పొగడుదు
రలసత నొడ లాత్మ యనుచు నజ్ఞు లిలేశా. 462

ఆ. వ్రతము మానఁ దగదు వడుగుఁగుఱ్ఱనికిని
గ్రియలు మానఁ దగదు గృహగతునికిఁ
దపసి కూర నుండఁ దగదు సన్యాసికిఁ
దరుణితోడిపొత్తు దగదు తగదు. 463

MORIA MANUSCRIPTS
D. TIRUPATI
Accc. No.

సి. రథము మే నెల్ల సారథి బుద్ధి యింద్రియ
గణము గుఱ్ఱములు పగ్గములు మనము
ప్రాణాదిదశవిధపవనంబు లిరుసు ధ
ర్మాధర్మగతులు రథాంగకములు

బహుళతరం బైనబంధంబు చిత్తంబు
శబ్దాదికములు సంచారభూము
లభిమానసంయుతుం డయినజీవుండు రథి
ఘనతర ప్రణవంబు కార్ముకంబు
తే. శుద్ధజీవుండు బాణంబు శుభద మైన
బ్రహ్మ మంచితలక్ష్యంబు పరులు రాగ
భయమద ద్వేషశోకలోభ ప్రమోహ
మానమత్సరముఖములు మానవేంద్ర. 464

వ. ఇట్లు మనుష్యశరీరరూపం బయినరథంబు దనవశంబు సేసికొని మహాభాగవత చరణకమలసేవానిశితం బయినవిజ్ఞానఖడ్గంబు ధరియించి శ్రీమన్నారాయణకరుణావలోకనబలంబున రాగాదిశత్రునిర్మూలనంబు గావించి ప్రణవబాణాసనంబున శుద్ధజీవశరంబును సంధించి బ్రహ్మ మనియెడుగుఱియందుఁ బడవేసి యహంకార రథికుండు రథికత్వంబు మాని నిజానందంబున నుండ వలయు నట్టివిశేషంబు సంభవింపనిసమయంబున బహిర్ముఖంబు లయినయింద్రియషూటకంబులు బుద్ధి సారథిసహితంబు లై స్వాభిమానరథికునిప్రమత్తత్వంబు దెలిసి ప్రవృత్తి మార్గంబు నొందించి విషయశత్రుమధ్యంబునం గూల్చిన. 465

ఆ. విషయశత్రు లెల్ల విక్రాంతితోడ సా,రథిసమేతుఁ డయినరథికుఁ బట్టి
యుగ్రతిమిరమృత్యుయుత మగుసంసార, కూపమధ్యచుండుఁ గూల్తు రథిప. 466

వ. వినుము వైదికకర్మంబు ప్రవృత్తంబును నివృత్తంబును నన రెండుదెఱంగులయ్యె నందుఁ బ్రవృత్తంబునఁ బునరావర్తనంబును నివృత్తంబున మోక్షంబును సిద్ధించుఁ బ్రవృత్తకర్మంబులోన నిష్టాపూర్తంబు లన రెండుమార్గంబులు గల వందు హింసాద్రవ్యమయకామ్యరూపంబు లయినదర్శ పూర్ణమాస పశు సుత వైశ్వదేవ బలిహరణప్రముఖంబు లైనయాగాదికంబు లిష్టంబులు దేవతాలయ వన కూప తటాకప్రముఖంబులు పూర్తంబులు ప్రవృత్తకర్మంబున దేహాంబు విడిచి దేహాంతరారంభంబున దేహి హృదయాగ్రంబున వెలుంగు వానితోడ నింద్రియంబులుం గూడ భూతసూక్ష్మయుక్తుం డై ధూమ దక్షిణాయన కృష్ణపక్ష రాత్రి దర్శంబులవలన సోమలోకంబుఁ జేరి భోగావసానంబున విలీనదేహుం డై వృష్టిద్వారంబునఁ గ్రమంబున నోషధిలతాన్నశుక్లరూపంబులం బ్రాపించి భూమియందు జనించు నిది పునర్భవరూపం బయినపిత్ర్యమార్గంబు నివృత్తకర్మనిష్ఠుం డయినవాఁడు జ్ఞానదీప్తంబు లయినయింద్రియంబులందుఁ గ్రియాయజ్ఞంబుల యజించి యింద్రియంబుల దర్శనాదిసంకల్పమూలం బయిన మనంబునందు వికారయుక్తం బయినమనంబును వాక్కునందు విద్యావిలక్షణ యయిన

వాక్కు-ను వర్ణసముదాయంబునందు వర్ణసముదాయంబును నకారాదిస్వర త్రయాత్మకం బయిన యోంకారంబునందు నోంకారంబును బిందువందు బిందువును నాదంబునందు నాదంబును బ్రాణంబునందుఁ బ్రాణంబును బ్రహ్మమందు నిలుప పలయును దేవమార్గం బయినయుత్తరాయణ శుక్లపక్ష దివా ప్రాహ్ణ పూర్ణిమా రాకలవలన సూర్యద్వారంబున బ్రహ్మలోకంబునందుఁ జేరి భోగావ సానంబున స్థూలోపాధి యైనవిశ్వుం డై సూక్ష్మంబునందు లయించి సూక్ష్మోపాధి యైనతైజసుం డై సూక్ష్మంబును గారణంబునందు లయించి కారణోపాధి యైన ప్రాజ్ఞుం డై కారణంబును సాక్షిస్వరూపంబునందు లయించి తుర్యుం డై సూక్ష్మ లయంబునందు శుద్ధాత్ముం డై యివ్విధంబున ముక్తుం డగును. 467

ఆ. అమరనిర్మితంబు లై యొప్పుపితృదేవ
సరణు లెవ్వఁ డెఱుఁగు శాస్త్రదృష్టి
నట్టివాఁడు దేహి యై మోహమున నొందఁ
డతిశయించు బుద్ధి నవనినాథ. 468

వ. వినుము దేహాదులకుఁ గారణత్వంబున నాదియందును నవధికత్వంబున నంతమం దును గలుగుచు బహిరంగంబున భోగ్యంబును నంతరంగంబున భోక్తయుఁ బరంబున నపరంబును జ్ఞానంబున జ్ఞేయంబును వచనంబున వాచ్యమును నప్రకా శంబునఁ బ్రకాశంబును నైనవస్తువునకు వేఱొండు లేదు ప్రతిబింబాదికంబు వస్తుత్వంబునఁ జేసి వికల్పితం బై తలంపంబడుభంగి నైంద్రియకం బైనపర్వంబును నర్థత్వంబున వికల్పితం బయి తోఁచుంగాని పరమార్థంబు గాదు దేహాదికంబులు మిథ్యాత్మకంబులు వానికి హేతువు లయినకృతిప్రముఖంబులును మిథ్యాత్మ కంబు లగుట సిద్ధంబు పరమాత్మకు నవిద్యచేత నెంతదడవు వికల్పంబు దోఁచు నంతదడవును భ్రమంబునుం దోఁచు నవిద్యానివృత్తియైన సర్వంబును మిథ్య యయి శాస్త్రవిధినిషేధంబులు గలలోపల మేలుగన్న తెఱం గగు భావాద్వైత క్రియాద్వైతద్రవ్యాద్వైతంబులు మూఁడు గల వందుఁ బటతంతున్యాయం బునఁ గార్యకారణంబులందు వస్తువొక్కటి యై యుండు ననియెఱిఁగి యేకత్వా లోచనంబు సేసి వికల్పంబు లేదని భావించుట భావాద్వైతంబు మనోవాక్కా యకృతంబు లైనసర్వకర్మంబులను ఫలభేదంబు సేయక పరబ్రహ్మార్పణంబు సేయు టక్రియాద్వైతంబు పుత్రమిత్రకళత్రాదిసర్వప్రాణులకుం దనకును దేహంబునకుం బంచభూతాత్మకత్వంబున భోక్త యొక్కరుం డనుపరమార్థత్వంబున నర్థకామం బులయెడ నైక్యదృష్టిం జేయుట ద్రవ్యాద్వైతంబు నేర్పున నాత్మతత్త్వానుభవం బున నద్వైతత్రయంబును విలోకించి వస్తుభేదబుద్ధియుఁ గర్మభేదబుద్ధియు స్వకీయపరకీయబుద్ధియు స్వప్నంబులుగాఁ దలంచి మునియైనవాఁడు మాన వలయు. 469

క. వాదములు వేయు నేటికి
వేదోక్తవిధిం జరించువిబుధుఁడు గృహమం
దాదరమున నారాయణ
పాదంబులు గొలిచి ముక్తిపదమున కేగున్. 470

శా. భూపాలోత్తమ మీరు భక్తిగరిమఁ బ్రార్థింప సరోజేక్షణ
శ్రీపాదాంబుజయుగ్మముఁ నియతు లై సేవించి కాదే మహో
గ్రాపత్సంఘములోనఁ జిక్కక సమస్తాశాంతరస్థిత లై
యే పారంగ మఖంబు సేసితిరి దేవేంద్రప్రభావంబునన్. 371

నారదుని పూర్వజన్మవృత్తాంతము

వ. వినుము పోయినమహాకల్పంబునందు గంధర్వులలోన నుపబర్హణుం డనుపేర గంధర్వుండ నైననేను సౌందర్యమాధుర్యగాంభీర్యాదిగుణంబుల సుందరులకుఁ బ్రియుండ నై క్రీడించుచు నొక్కనాఁడు విశ్వసృష్ట లైన బ్రహ్మలు దేవసత్ర మనియెడియాగంబులోన నారాయణకథలు గానంబు సేయుకొఱకు నప్పరో జనులను గంధర్వులనుం జీరిన. 472

ఆ. క్రతువులోని కేఁగు గంధర్వగణముతోఁ
గలసి పోయి విష్ణుగాథ లచటఁ
గొన్ని పాడి సతులఁ గూడి మోహితుఁడ నై
తలఁగి చనితి నంత ధరణినాథ.

క. వారిజగంధులపొత్తున, వారిం గైకొనక తలఁగి వచ్చిన బుద్ధిం
వా రెఱిఁగి శాప మిచ్చిరి, వారింపఁగ రానిరోషవశమున నధిపా. 474

ఆ. పంకజాక్షు నిచటఁ బాడక కామినీ
గణముఁ గూడి చనినకల్మషమున
దగ్ధకాంతి వగుచు ధరణీతలంబున
శూద్రజాతిసతికి సుతుఁడ వగుము. 475

వ. అని యిట్లు విశ్వసృష్టలు శపించిన నొకబ్రాహ్మణదాసికిఁ బుత్రుండ నై జన్మించి యందు బ్రహ్మవాదు లయిన పెద్దలకు శుశ్రూష సేసినభాగ్యంబున నిమ్మహా కల్పంబునందు బ్రహ్మపుత్రుండ నై జన్మించితి. 476

ఆ. కౌశలమున మోక్షగతికి గృహస్థుఁ డే
ధర్మమాచరించి తగిలి పోవు
నట్టిధర్మ మెల్ల నతివిశదంబుగాఁ
బలుకఁబడియెఁ నీకు భవ్యచరిత.

మ అఖిలాధారుఁ డజాదిదుర్లభుఁడు బ్రహ్మం బైనవిష్ణుండు నీ
ముఖముం దర్శితుఁ డై నివాసగతుఁ డై మర్త్యాకృతిఁ సేవ్యుఁ డై
సఖి యై చారకుఁ డై మనోదయితుఁ డై సంబంధి యై మంత్రి యై
సుఖదుం డయ్యె భవన్మహామహిమ దాఁ జోద్యంబు ధాత్రీశ్వరా. 478

వ. అని యిట్లు నారదుండు సెప్పినవృత్తాంతం బంతయు విని ధర్మనందనుండు ప్రేమ
విహ్వలుఁ డై వాసుదేవుని బూజించె వాసుదేవధర్మనందనులచేతఁ బూ
జితుఁ డై నారదమునియు దేవమార్గంబునం జనియె నని శుకయోగీంద్రుండు
పాండవపౌత్రునకుం జెప్పె నని సూతుండు శౌనకాదులకుం జెప్పిన. 479

క. రాజీవసదృశలోచన, రాజీభవాదిదేవరాజీవినుత వి
ద్యాజితకీర్తిలతావృత, రాజీవభవాండభాండ రఘుకులతిలకా. 480

మాలిని.—
ధరణిదుహితృరంతా ధర్మమార్గానుగంతా
నిరుపమనయకాంతా నిర్జరారాతిహంతా
గురుబుధసుఖకర్తా కుంభినీచక్రభర్తా
సురభయపరిహర్తా సూరిచేతోవిహర్తా. 481

గద్యము. ఇది శ్రీసరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాం
డిత్య పోతనామాత్యప్రణీతం బయినశ్రీమహాభాగవతం బనుమహాపురాణంబు
నందు ధర్మనందనునకు నారదుండు హిరణ్యాక్షహిరణ్యకశిపులపూర్వజన్మ
వృత్తాంతంబు సెప్పటయు హిరణ్యకశిపుదితిసంవాదంబును సుయజ్ఞోపాఖ్యానం
బును యమపల్లాపంబును బ్రహ్మవరలాభగర్వితుం డైనహిరణ్యకశిపుచరిత్రం
బును బ్రహ్లాదవిద్యాభ్యాసకథయును బ్రహ్లాద హిరణ్యకశిపులసంవాదంబును
బ్రహ్లాదువచనంబు ప్రతిష్ఠింప హరి నరసింహరూపంబున నావిర్భవించి హిరణ్య
కశిపుని సంహరించి ప్రహ్లాదునకు నభయం బిచ్చి నిఖిలదేవతానివహ ప్రహ్లాదాది
స్తూయమానుం డై తిరోహితుం డగుటయుఁ ద్రిపురాసురవృత్తాంతంబును
నీశ్వరుండు త్రిపురంబుల దహించుటయు వర్ణాశ్రమధర్మవివరణంబును బ్రహ్లా
దాజగరసంవాదంబును స్వధర్మప్రవర్తకుఁ డగుగృహస్థుండు ముక్తుం డగు
మార్గంబు నారదుండు ధర్మజునకుఁ దెలుపుటయు నారదునిపూర్వజన్మవృత్తాం
తంబును ననుకథలు గలసప్తమస్కంధము 482

మనము పొందేటువంటి పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA105B155
పుస్తకం పేరు	శ్రీమదాంధ్రభాగవతము01
తారీఖు	31 December 2025
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	675
పెద్ద సైజు పేజీలు	NO
కొంత పేజీలు	2,3,88A,270B
లేని పేజీలు	269, 276 NO
తయారు చేసినది	వేదవ్యాసుడు
పేజీలు విడదీసినది	NO
మ్యాపు చేసినది	
పరీక్ష చేసినది	SARANYA
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పంపినది	ఎలాది